ఔచిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యన్యజీవితం' అని ఆలంకారికుడైన క్షేమేంద్రుని సిద్ధాంతం. తిక్కన గుణాల్లో మెచ్చుకోదగింది కౌనిత్యం, ఆనంద వర్ధనుని అభిప్రాయం ప్రకారం 'చక్కని ఔచిత్యంగల కావ్యం రసోవనిపత్తు. ఈ దృష్టితో చూస్తే తిక్కన భారమంతా ఒక రసోపనిషత్తు. తిక్కన రసపోషణ విధానం ప్రధానంగా ఔచిత్యం మీదనే ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు

రెండు మూడు సన్నివేశాల్ని పరిశీలించండి.

(1) విరాట నగరానికి వెళ్ళేటపుడు ద్రౌపది మార్గాయసంతో నడువలేను అన్నపుడు ధర్మరాజు.. ఆదేశానుసారం అర్జునుడు పుప్పుకోమలిని తెస్తాడు. ఆ సందర్భంలో కుసుమ కోమలి అయిన ద్రౌపదిని వర్ణించడం ఎంతో ఔచిత్యంగా ఉంది.

(2) కీచకుడు సైరంధ్రిని చూచి విరహంతో వేగిర పోతూ ఉంటే సుదేష్ణ సైరంధ్రిని మదిర కోసం పంపుతుంది. మదిరాపాన చిత్తుడైన కీచకుడు సైరంద్రిని 'మదిరాక్షి' అని సంబోధించడం ఔచిత్య వంతంగా ఉంది.

(3) కిచకుని వధించడానికి వెళుతున్న భీముని ద్రౌపదీ రమణుడు అని సంబోధించడం! ఔచిత్య గుణాన్నే వ్యక్తం చేస్తుంది. (i) అనౌచిత్యాన్ని పరిహరించడం:

తిక్కన ఔచిత్య పోషణ కోసం మూలాన్ని అతిక్రమించి రచించిన భాగాలు అతని భారతంలో చాలా ఉన్నాయి.బృహన్నలను ఉత్తరకు సంగీత నాట్యాల్ని నేర్పడానికి నియోగించే ముందు అతడు నిజంగా నపుంసకుడా లేదా పుంసకత్వం కలవాడా అనే సంగతి కొందరి స్త్రీల చేత ఆయా పరీక్షా విధుల పరీక్ష చేయించి విరటుడు తన సందేహాన్ని

తీర్చుకొన్నట్లు సంస్కృత భారతంలో ఉంది. అందులో "పరీక్ష్య వాదం ప్రమదాభిరాకువై, అపుంస్త్వమష్యస్య నిశమ్యవ స్థిరమ్" అని చాలా మొరటుగా అనౌచిత్యంగా ఉన్న విషయాన్ని. తిక్కన ఔచిత్య వంతంగా. సున్నితంగా కాలా రచించాడు.

"అనుడు విషణ్ణ మైన హృదయంబున గౌరవమొంద నైపుణ్యంబున నుచితంబమైనరసి పొచ్చెము లేమిఁదదీయ సేవగై కొనుటకు "శ్చయించి తనకూతు విరాటుడు పిల్వబుచ్చెనర్తనమునకై బృహన్నలకుఁ దత్పరతం దగ నప్పగింపగన్"

ద్రౌపది విరటుని సభ ప్రవేశించి కీచకుని వల్ల తనకు కలిగిన భంగపాటును చెప్పుకొనే సందర్భంలో మూలభారతంలో ధర్మా ధర్మ స్వరూపాల్ని తన భర్తల ప్రాదవాన్ని. తన తండ్రి కార్యాన్ని విపులంగా వర్ణించడం బ ఈ ప్రసంగం కథా గమనానికి, పాత్ర పోషణకు ఆ గోదంగా భావించి ఉచితజ్ఞుడైన తిక్కన ఈ అనుచిత ప్రసంగాన్ని విడిచిపెట్టి ద్రౌపది తన టను ధీర చెప్పినకొనినట్లు రచించాడు.

కీచకున్ని రహస్యంగా చంపాలని ద్రౌపది భీమునితో చెప్పినట్లు మూలంలో ఉంది. కానీ దీనికి విరుద్ధంగా భీమ కీచకుల యుద్ధం అట్టహాసాది గర్జనలతో ఉపద్రవకరంగా వర్ణించబడింది. తిక్కన పూర్వాపర సందర్భవైరుధ్యం కలుగకుండా ఉండేటట్లు రహస్య యుద్ధానికి కారణాల్నికూడా చూపి ఉచితంగా ఇలా వర్ణించాడు.. "తన యగపాటారు లెఱుదురని సూతుడు సమయ భంగమగుటకు భీముండును గొంకుటుఁ జప్పుడు సేయని గూఢ విమర్దన ప్రహారములఁదగన్" (విరాట 2-345)

ఈ సందర్భంలో తిక్కన ప్రదర్శించిన ఔచిత్యం ఎంతో ప్రశంసనీయంగా ఉంది. (II) చిత్యాన్ని ఆదరించడం:వ్యాసుడు చెప్పిన భావాల్ని కొన్నింటిని తిక్కన పరమ విధేయతతో అనువదించిన భాగాలు కూడా అతని భారతంలో ఉన్నాయి. అజ్ఞాత వాసం చివర ధర్మరాజు నిరటునకు కృతజ్ఞత చెప్పే సందర్భంలో మూలంలో "గర్భవాస ఇవప్రజాः" అనే ఉపమానం వాడబడింది.

దాని ఔచిత్యాన్ని గ్రహించిన తిక్కన."చాలదుస్తరమైన యజ్ఞాతవాసవత్సరంబు భవద్ధర్భవాస గుర్తి వలనఁగడిపితి మతి సుఖావాప్త చిత్త

వృత్తి నేము నిర్భయలమై విందులట్లు

(విరాట 5-344)

అని గర్భవాస పదాన్ని వదలకుండా అందంగా అనువదించాడు.

(III) వృత్తివిష్టమైన ఔచిత్యం:

ద్రౌపది కీచకునితో తన పతుల పరాక్రమాదుల్ని వర్ణిస్తూ చెప్పిన కింది కార్ఢుల వృత్తంలోని తిక్కన వృత్తనిష్టమైన ఔచిత్యాన్ని చూడండి

"దుర్యోరోద్యమ బాహు విక్రమ రసాస్తోక ప్రతాపస్ఫుర ధ్గర్వాంధ ప్రతి వీర నిర్మథన విద్యాపారగుల్ మత్పతుల్

గీర్వాణాకృతు లేవు దిషు నిను దోర్లీలన్ వెసన్ గిట్టి గం

ధర్వుల్ మానముఁ బ్రాణముంగొనుట తథ్యం దిమ్మొయి కిచకా" (విరాట 255) కీచకుని బెదిరించడానికి ఉద్దేశించి ద్రౌపది తన ఆంతర్యానికి దూకుడుగా చెప్పిన

ఈశార్దులవృత్తం ఎంతో సముచితంగా ఉంది. సంజయుని పక్షపాత వృత్తికి కోపం వచ్చిన ధర్మరాజు సంజయునితో స్వపక్ష సామర్థ్యాన్ని తెలియజేస్తూ చెప్పిన కింద స్రగ్ధరావృత్తం రౌద్రరసాభివ్యక్తికి చక్కని నిదర్శనం

"గాండివ జ్యర వంబుత్కటమయి పెలుచంగ్రమ్మినస్ భీము బాహా దండం బేపారి శుంభద్గద జడియుచు రౌద్రంబుగాఁ దోచినన్ వే దండ ద్వందంబు మార్కొందరిని కవలు మాద్యద్ధతించాఁకినం నా కుండ బోకుండఁ గౌరవ్యలకు వశమె బిట్టుల్కి మూర్చిల్ల కుండన్

(ఉద్యోగ 1-323)

(iv) రసోచిత పదగుంఫనం:

కవి బ్రహ్మ కవితా శిల్పానికి ప్రాణ సమానమైంది రసోచిత పదగుంఫనం. శబ్ద విన్యాస సరణిని బట్టి ఒక కవి శైలి భావస్ఫోరకమో, కర్ణపేయమో, బుద్ధి గమ్యమో అయి ఉంటుంది. ఈ గుణాలు సందర్భాన్ని బట్టి ఒక్కోసారి సమ్మిళితంగా కూడా ఉండవచ్చు. ప్రధానంగా ఏదో ఒక గుణం ఒక్కొక్క కవి శైలికి ఆత్మ ధర్మంగా ఉంటుంది.

ఈ ప్రమాణాన్ని బట్టి తిక్కన శైలి బుద్ధి గమ్యం అని చెప్పవచ్చు. అంతేకాదు తిక్కన శైలి రసోచితమైంది. నాటకీయమైంది కూడా. ఆలంకారికులు కావ్య గుణాలుగా పేర్కొన్నవాటిలో అర్థవ్యక్తి (proprity) సమ్మితత్వం (peecision) సంక్షేపం (Brevity) సమత (Balance) మొదలైన లక్షనాలన్నీ బుద్ధిగమ్యమైన శైలికి లక్షణాలు. కేవలం కర్ణపేయాలైన గుణాల్ని తిక్కన ఎక్కడా ఆదరించలేదు. భావస్ఫోరకం, బుద్ధిగమ్యాలైన గుణాలలో సందర్భోచితంగా ఒక్కోడానికి ప్రాధాన్యమిచ్చి హృదయార్పతను, బుద్ధి వికాసాన్ని సమంగా కలిగిస్తాడు. కాబట్టి ఔచిత్య పాలనం తిక్కన రచనలో ప్రతి వాక్యంలోను ప్రస్ఫుటంగా కన్పిస్తుంది.

తిక్కన రౌద్ర భయానక రసాల్ని వర్ణించేటపుడు దానికి అనుకూలంగా దీర్ఘ సమాసాల్ని

వాడుతాడు.

"భీష్మద్రోణ కృపాది ధన్వినికరాభీలంబు దుర్యోధన

గ్రీష్మాదిత్య పటు ప్రతాప విసరాకీర్ణంబు శత్రాస్తజా లోపస్పార చతుర్విధోజ్వల బలాతు గ్రంబుధ గ్రధ్వజా

వ్యత్యా కలితంబు సైన్యమిదియే (జేరంగ శక్తుండనే" (విరాట 1-164) పై పద్యం సమాన జటిలమై, పురుషాక్షర ఘటితమై అచ్చటి రసాన్ని చక్కగా వ్యక్తం చేస్తున్నది.

శృంగార కరుణాది రసాల్ని వర్ణించేటపుడు తిక్కన రచన అలతి యలతి తెలుగు పదాలతో హృద్యంగా ఉంటుంది.

"ఇది కడుముద్దరాలు పను లేమియుఁ జేయంగ నేర దెంతయున్

మృదువాక కిడు పాటునకు మేకొనఁజాల దుదాత్త చిత్త యెం

టి దిరుగు దాని కోర్వ దొకటించనుఁదా సవరించు చొప్పెటం

గదు తగ నొడ్లనుం గొలువగా వెరవెమ్మెయిఁ గల్గు నక్కటా" (విరాట 1-103, తిక్కనా కవితా శిల్పాన్ని అర్థం చేసుకోవడానికి పరిణతమైన హృదయం అవసరం. ఒక భావాన్ని శబ్ద గతంగా వస్తువు నుంచి ఊహింపజేసినట్లైతే అది ఉత్తమ శిల్పం అవుతుంది.. పొద్దుడు దేవదత్తాన్ని పూరించినపుడు కలిగిన సంక్షోభాన్ని తిక్కన కింది విధంగా వర్ణించాడు. "కలఁగెం బోయతి సప్తకంబు గిరివర్గం బెల్ల నూటా సం

చలతం బొందె వసుంధరావలయ మాశాచక్రమల్లాడెఁగొం

చల మందెంద్రిదశేంద్రు పట్టణము పాతాళంబు ఘూర్తిల్లెనా

కుల మయ్యెన్ గ్రహతారకాకులము సంక్షోభించెనవ్వేదమున్" (విరాట 4172)

పై పద్యంలోని వస్తు పరికరాల నుంచి మధుర విన్యాసంతో కూడిన విశిష్ట భావాల్ని విశదీకరించాడు.. తిక్కన భాషా ప్రయోగ వైభవం, పదబంధ విన్యాసప్రాభవం అపూర్వం. తిక్కన భారతంలో

ఆనాటి విశిష్ట వ్యావహారికాలైన పదాల్ని మధురంగా ఉపయోగించాడు.

ఉదా: కొట్టిన తిండివాడు, పల్లాయనంబువారు, చిడిముడిపడు, చిదురు పాలు మొదలైనవి. తిక్కన ఉపమాధ్యలంకారాల్లో జాతీయమైన పదబంధశోభ చక్కగా కన్పిస్తుంది. ఉదా: మడుగు చీరయందు మసీదాకినట్లు. పాలలో పడిన బల్లి విధంబున, పగయ గలిగెనేని పామున్నయింటిలోనున్నయట్లు, నేవోసిన యగ్నిభంగి, విధిసేసిన గతి బడయక యుండ శివునకు వశమే. మంటలో మిడుతులు జొచ్చినట్లయిన, కంటికి రెప్పయుబోటి.

భారతాంధ్రీకరణలో తిక్కన రెండోవాడు. అయినప్పటికీ తెలుగు సాహిత్యంతో ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించాడు. అతని కవితా శిల్పం అనన్యసామాన్యం అతని అమృత లేఖిని ఆంధ్రావళికి మోదాన్ని కలిగించింది. అనడంలో సందేహం లేదు.

పెద్ద ప్రశ్నలు:

1. ఎక్కువ భారత రచనకు ఉత్తమాధికారి ఎట్లు?

2. తిక్కన నాటకీయతను గురించి రాయండి.

3. తిక్కన రసాభ్యుచిత బంధాన్ని తెలియజేయండి.

చిన్న ప్రశ్నలు:

1. తిక్కన నానా సాభ్యుదయోల్లాని

2. తిక్కన రసోచిత పదగుంఫనం.

ఆధార గ్రంధాలు :

1. తెలుగు సాహిత్య సమీక్ష -ఆచార్య జి. నాగయ్య

2. ఆంధ్రసాహిత్య సంగ్రహ చరిత్ర 1. శ్రీ వారణాసి వేంకటేశ్వరులు.

3. ఆంధ్ర సాహిత్య చరిత్ర -ఆచార్య పింగళి లక్ష్మీకాంతం.

శివ కవి యుగ- తిక్కన యుగాలలోని ఇతర కవులు:

శివకవియుగంలోని ఇతర శివకవులు ఆంధ్రదేశంలో శైవమత ప్రచారానికి తమ జీవితాన్ని అంకితం చేసిన శైవాచార్యుల్లో శ్రీపతి పండితుడు, మల్లికార్జున పండితుడు, మంచన పండితుడు ముఖ్యులు. వీరికే పండిత త్రయం అని వ్యవహారం.

1. శ్రీపతి పండితుడు

పాల్కురికి సోమనాథుడు తన అనుభవసారంలో శ్రీపతి ప్రశంసించాడు. ఇతడు బ్రహ్మవాదులైన వైదిక బ్రాహ్మణులకు ప్రధానమైన అగ్నిహోత్రాన్ని కొంగులో మూటగట్టి శైవమతాన్ని ప్రతిష్ఠించాడు. అంతేకాదు బ్రహ్మ సూత్రాలకు శివపరంగా సంస్కృతంలో భాష్యం రాశాడు. దీనికే శ్రీకర భాష్యం అని పేరు పెట్టినట్లు చెబుతారు. శ్రీకర భాష్యానికే శివభక్తి దీపిక' అని పేరు ఉన్నట్లు తెలుస్తుంది. శివభక్తి దీపిక అనే గ్రంథం శ్రీపతి పండితుడు రాసిన తెలుగు కృతి అనేవాళ్ళూ లేకపోలేదు. పై చెప్పిన ఒక గ్రంథం తప్ప శ్రీపతి పండితుడు రాసిన ఇతర రచనలు ఏవి లభించలేదు.

వంక మంచన పండితుడు:

బసవ పురాణం 6వ ఆశ్వాసంలో శివలెంక మంచన కథ ఉంది. అతడు కాశీ క్షేత్రంలో ఎశిర స్వామి చెంత ఉండేవాడని, ముప్పూటట తన ప్రిళ్ళను శివునికి అర్చిస్తూ _పొంచు చుండేవాడట. శ్రతిస్మృతి పురాణ శాస్త్ర సహితంగా పండితుల్ని ఒడించి శివమహత్యాన్ని కన్నడ సాహిత్యంలో కూడా అతని ప్రసక్తి ఉంది. ఇతడు రాసిన కృతులు ఏఏ లభించలేదు.

3. మల్లికార్జున పండితుడు:

అతనికి పండితారాధ్యుడుని పేరు. గొప్ప పండితుడు బసవనకు సమకాలికుడు. బసవ పురాణ కర్త అయిన పాల్కురికి సోమనాథుడు ఇతని చరిత్రని కూడా రాశాడు. ఇతడు ఆరాధ్య బ్రాహ్మణుడు, గోదావరి మండలంలోని ద్రాక్షరామ క్షేత్రనివాసి. ఇతడు కోటిపల్లి ఆరాధ్యదేవుని శిష్యుడు, అపార మహిమాన్వితుడు

పండితారాధ్యుడు సంస్కృతాంధ్ర కర్ణాటభాషల్లో గొప్ప పండితుడు. ప్రశస్త కవి కూడా. ఇతన్ని శివకవి అని, కవి ముల్లుడని పాల్కురికి సోమనాథుడు పేర్కొన్నాడు. రుద్ర మహిమ, పంచగద్యలు, అమరేశ్వరాష్టకం, గుణ సహస్రమాల, లింగోద్భవగద్యలు అనేవి పండితారాధ్యుని సంస్కృత రచనలు, బసవగీతం, ప్రభులింగస్తోత్రం అనే రెండు పండితారాధ్యుని కన్నడ రచనలు. అతని తెలుగు రచనల్లో ముఖ్యమైంది "శివతత్త్వ సారం"

శివతత్త్వసారం వీరశైవ మత గ్రంథాల్లో ప్రామాణికమైంది; ప్రాథమికమైంది కూడా. ఇందులో 439 కందపద్యాలున్నాయి. శివతత్త్వ సారంలో శివుని లీలలు, శివభక్తుల మహత్త్వచర్యలు, శివదీక్ష, పాశుపత శైవసిద్ధాంతాలు శివదీక్షితులు పాటించాల్సిన ఆచార వ్యవహారాలు చక్కగా వర్ణించబడ్డాయి. తెలుగులో శతక కవిత్వానికి శివతత్త్వ సారాన్ని తొలి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. కానీ శతకానికి ఉండాల్సిన మకుట నియమంకానీ, సంఖ్యానియమంగానీ ఇందులో లేదు. శివ ఇజా, రుద్రా, మహేశా అనే సంబోధనలతో కూడిన కంత పద్యాలున్నాయి. 191 పద్యాలకు మకుటాలే లేవు. పర్వత వర్ణన, 'మల్లికార్జున శతకం' అనే రెండింటిని కూడా మల్లికార్జున పండితుడు రచించినట్లు తెలుస్తుంది.

4. యధావాక్కుల అన్నమయ్య

ఇతడు తెలుగులో పరేశ్వర శతకాన్ని రచించాడు. ఇతడు గోదావరి మండలంలోని పట్టిన గ్రామవాస్తవ్యుడు వీరభద్ర స్వామి ఇతని అలవేల్పు. యథావాక్కుల అన్నమయ్య

క్షేత్రాల యాత్రకు వెళ్లి తిరిగి వస్తూ పల్నాడు ప్రాంతంలోని చిట్టి పారం దగ్గర కృష్ణాగర్ తీరంలో ఉన్న విశ్వామిత్ర ఆశ్రమం అనబడే పత్రశాల అనే చోట మల్లేశ్వర స్వామి వర్ల కొంత కాలం అక్కడే ఉండి సరేశ్వర శతకాన్ని రచించాడు. ఇతడు ఒక్కొక్క పద్యాన్ని ఒక తాళ పత్రంపై రాసి దాన్ని కృష్ణార్పణం చేస్తూ ఏటికి ఎదురీది వచ్చిన దానే్న స్వీకరిస్తూ, ఒక పత్రం రాకపోయే సరికి కంఠానికి గండకత్తెర తగిలించుకొన్నాడట. ఆ సమయంలో ఒక గోపాలుడు వచ్చి నకు ఏటిలో దొరికిన తాటాకును యిచ్చాడట. అందులో ఉన్న పద్యం తనది కాకపోయినప్పటికీ సరేశ్వర అనే మకుటం ఉండడం వల్ల భగవద్విలాసమని దాన్ని స్వీకరించాడని ఒక కథ ప్రచారంలో ఉంది.

సరేశ్వర శతకం, సర్వలక్షణ సంపన్నమైన శతకం. అందులో 142 మత్తేభ, శార్దూల వృత్తాలు ఉన్నాయి. 'సరేశ్వరా' అనే మకుట నియమం ఉన్నప్పటికి ఇందులోని పద్యాలు కేవలం శతకాల్లో లాగా ముక్తకాల్లా కాకుండా కొన్ని శీర్షికలతో ఉన్నాయి.

అన్నమయ్య సాత్వికభక్తుడు. ఆరాధ్య సంప్రదాయానికి చెందినవాడు. మంచి భావనంపన్నుడు. ఇతని కవితా పాటవం భక్తి విశేషం మెచ్చదగింది.

5. చక్రపాణి రంగనః

ఇతడు మొట్టమొదట వైష్ణవుడైనప్పటికీ తర్వాత అభిమానంతో శైవాన్ని స్వీకరించాడు.

ఇతడు శ్రీశైల మార్గంలో పోతూ మల్లికార్జున స్వామిని దర్శించకపోవడం వల్ల నయన నష్టం

కల్గిందట. తర్వాత మల్లికార్జున స్వామి ప్రసాదం వల్ల. పాల్కురికి సోమనాథుని దయవల్ల

తిరిగి కన్నుల పొందాడని ప్రతీతి.

చక్రపాణి రంగన శివదీక్షను పొందిన తర్వాత తెలుగులో అనేక గ్రంథాల్ని రచించాడు. అందులో నయన రగడ. నమశ్శివాయ రగడలు ముఖ్యమైనవి. నయన రగడ 342 పాదాలు గల కృతి. దీనికే శివభక్తి దీపిక' అని పేరు. ఇందులో ప్రతిపాదం చివర 'కంటి' అనే మాట ఉంది.

నమశ్శివాయ రగడలో శివమంత్ర వర్ణన ఉంది. దీనిలో ప్రతిపాదం చివర 'నమశ్శివాయ'' అని ఉంది. ఇది 108 పాదాలు గల కృతి.

చక్రపాణి రంగన వీరభద్ర విజయం, శరభరీలలు, శ్రీ గిరివాథ విక్రమం అనే వాటిని, శ్రీశైల మల్లికార్జుని పేరుతో 8వేల పద్యాలు గల గ్రంథాన్ని, వేయి పాదాలు గల దండకాన్ని.

ఒక తారాధనిషి 100 తోట వృత్తాన్ని రగడలు 1000 మత్తకోకిలల్ని, 600 PM పదార్థ మంజరుల్ని 500 కంద పద్యాల్ని, 36 గద్యాన్ని రచించినట్లు ప్రతీతి. కానీ నేడు

లభించడం లేదు. తిక్కన యుగంలోని ఇతర కవులు:

1. మూల ఘటిక కేతన

తిక్కన సమకాలికులలో మూల ఘటిక కేతన - (క్రీ|| శ|| 1200-1280) ముఖ్యుడు. 14 తండ్రి మారయే తల్లి సంకమాంబ, ప్రోలనార్యుడు అన్న. వెలనాటి చోడులు దుండి నాకు బండారు కేతన బావమరిది. కేతన వేంగీ దేశంలోనే వెంటిరాల గ్రామాధిపతిగా ఉండి తర్వాత నెల్లూరు చేరి తిక్కన సాహచర్యంతో ప్రసిద్ధికెక్కాడు. దండి సంస్కృతంలో ఫో ''దశకుమార చరిత్ర' అనే గద్యకావ్యాన్ని కేతన చంపూకావ్యంగా రచించి తిక్కనకు అంకితమిచ్చాడు. ఇదే

కాకుండా 'ఆంధ్రభాషాభూషణం' విజ్ఞానేశ్వరీయం అనే రెండు గ్రంథాల్ని కూడా 14 రచించాడు.

దండి దశకుమార చరిత్ర సంస్కృతంలో సుప్రసిద్ధమైన ఎనిమిది ఉద్యాసాలు గల గద్యకావ్యం. పదలాలిత్యంతో, మనోహరమైన వర్ణనలతో, సజీవమైన పాత్రలతో, సమకాలీన జీవితాన్ని చిత్రించే ఘట్టాలతో, హాస్య, వ్యంగ సంభాషణలతో రసోచితమైన కథతో సాగిం అందులో దశకుమారుల సాహస కృత్యాలు, వాళ్ళ ప్రేమ వృత్తాంతాలు చక్కగా వివరించబడినాయి. దండి దశకుమార చరిత్రను కేతన 12 ఆశ్వాసాల కావ్యంగా సుమారు 1525 గర్భ

పద్యాల్లో రసవత్తరంగా అనువదించాడు. తెలుగు కథాకావ్యాల్లో కేతన 'దశకుమార చరిత్ర

మొట్టమొదటిగా చెప్పుకోవచ్చు.

'ఆంధ్రభాషాభూషణం' తెలుగులో తెలుగు భాషకు కేతన. 196 పద్యాల్లో చెప్పిన మొట్టమొదటి స్వతంత్ర వ్యాకరణ గ్రంథం. విజ్ఞానేశ్వరీయం 3 ఆశ్వాసాల ధర్మశాస్త్రగ్రంథం. ఇందులో మొత్తం 433 పద్యాలున్నాయి.

తెలుగులో తొలి కథా కావ్యాన్ని రచిం గమే కాకుండా మొట్టమొదటి లక్షణ గ్రంథాల్ని.. ధర్మ శాస్త్రాన్ని రచించిన మహానుభా" డు సీతన 2. మార

మార్కండేయ పురాణ గ్రంథకర్త మండన "శ్రీ మదుభయ కవిమిత్ర తిక్కన సోమయా ప్రసాద లజ సరస్వతీ పాత్ర. తిక్కనామాత్య పుత్ర" అనే మార్కండేయ పురాణంలోని గద్యాన్ని

బట్టి మారన తిక్కనా మాత్యునకు పుత్రుడు. ఉభయ కవి మిత్రుడైన తిక్కన సోమయాజికి శిష్యుడు అని తెలుస్తుంది. మార్కండేయ పురాణం. ప్రథమాంధ్ర మహా పురాణం. తాను తెనిగించిన మార్కండేయ పురాణాన్ని కాకతీయ చక్రవర్తి రెండవ ప్రతాప చుంద్ర దేవుని క్రీ.శ. 1295 - 1323) సేనాని అయిన నాగయగన్ననికి అంకితమిచ్చాడు. అష్టాదశ పురాణాల్లో మార్కండేయ పురాణం ఏడవది. మహాభారతంలో సంపూర్ణం

కాకుండా సంశయాస్పదాలైన కథల్ని మార్కండేయ పురాణం వివరిస్తుంది. పరమ

విజ్ఞానాశ్రయమైనట్టి కథను చెప్పాలని కృతిపతి అయిన గన్నయసేనాని మారనను కోరగా.

'అఖిలహితమ్ము'గా తనకు తెలిసిన పద్ధతిలో మారన మార్కండేయ పురాణాన్ని ఎనిమిది

ఆశ్వాసాలలో 2547 గద్య పదాలతో చెప్పాడు.

ధర్మసందేహ నివృత్తికి నిలయమైంది ఈ పురాణం. ఇందులో హరిశ్చంద్ర వృత్తాంతం, వరూధిని ప్రవరుల గాథ, మదాలసా, కువలయాశ్వుల కథ, బహుళాశ్వ చరిత్ర, రుచి ప్రజాపతి కథ, మానినీ రాజవర్తనుల కథ, మరుత్తు వృత్తాంతం మొదలైన ఉపఖ్యానాలు ఎన్నో ఉన్నాయి. ఇందులోని వరూధినీ ప్రవరుల గాథే అల్లసాని పెద్దన మనుచరిత్ర కథకు మూలమైంది. ఇందులోని హరిశ్చంద్ర కథను స్వీకరించే శంకరకవి, గౌరన మొదలైనవారు హరిశ్చంద్ర నలోపాఖ్యానాల్ని రచించారు. ఇలా మార్కండేయ పురాణం అనేక కావ్యాలకు కథా భిక్షను పెట్టిందనడంలో సందేహం లేదు.

3. మంచన:

మంచన 'కేయూరబాహు చరిత్ర'ను రచించాడు. ఇది నాల్గు ఆశ్వాసాలు రసవత్కావ్యం. మంచన తన కేయూరబాహు చరిత్రను వెలనాటి చోళ రాజామాత్యుడైన నండూరి గుండ మంత్రికి అంకితమిచ్చాడు. నండూరి గుండమంత్రి ధనదపుర నివాసి. అతని ఇష్టసఖుడైన మంచన కూడా ఆ ప్రాంతపువాడు కావచ్చు. సంస్కృతంలోని దృశ్యకావ్యాన్ని తెలుగులో శ్రవ్యకావ్యంగా అనువదించడంలో కేయూర బాహు చరిత్రే మొట్టమొదటిది.

మంచున తన కృతి భర్తను గురించి పలు విషయాల్ని తెలిపాడు. గుండమంత్రి కళావిదుడు. ధార్మికుడు నిరంతర సరసకవితా గోష్ఠిప్రియుడు, నీతి విద్యావిహారుడు, సరవ లిపులు చదవడంలో రాయడంలో నిపుణుడు సకల భాషా వేత్త అని ప్రశంసించాడు.

మన పంచతంత్ర హితోపదేశ నుంచి కొన్ని కథల్ని గ్రహించి తన కాలంలో జనసామాన్యంలో వాడుకలో ఉన్న కొన్ని నీతి కథల్ని సేకరించి మొత్తం 22 కథల్ని కేయూర

బాహు చరిత్రలో చేర్చాడు. అంతేకాదు మరి కొన్ని కథల్ని కల్పించి ప్రధాన సంబందం లేకపోయినప్పటికీ ఆ పిట్ట కథల్ని మూలకథతో ముడి పెట్టాడు. అతి సంగ్రహకథల్ని చెప్పడంలోను, మూలంలోని కొన్ని సంగ్రహకథల్ని సందర్భోచితంగా పెంచడంలోనూ మంచనది అం చేయి.

మంచన కవిత్వం సలక్షణం, సరసం. అతని పదభావ సంపద. రచనాప్రౌఢము, ధారా కర్ణి చెప్పుకోదగ్గవి. అతని శైలి సరళమైన కథాకథన పద్ధతికి చెందింది.

బద్దెన చిన్న సామంత రాజు. అతడు క్రీ.శ. 1261 ప్రాంతానికి చెందినవాడు. కమలాసన విరుదాంకితుడైన బద్దెన తిక్కనకు సమకాలికుడని ప్రతీతి.

బద్దెన 'నీతిశాస్త్ర ముక్తావళి' అనే రాజనీతి గ్రంథాన్ని రచించాడు. అందులో 162 పద్యాలు ఉన్నాయి. రాజనీతి పద్ధతి, మంత్రి పద్ధతి, ఉపాయపద్ధతి మొదలైన వాటికి సంబంధించిన నీతి బోధకాలైన పద్యాలు అందులో ఉన్నాయి.

బద్దెన సుమతి శతకాన్ని కూడా రచించినట్లు మానవల్లి రామకృష్ణ కవిగారు చెప్పారు. భీమన్న అనే కవి సుమతి శతకాన్ని చెప్పినట్లు దాని చివర చెప్పబడింది. నేడు ఆచా గోపాలంలో బహుళ ప్రచారం పొందిన సుమతి శతకం బద్దెన రాసిన సుమతి శతకమో కాదో నిరూపించడానికి తగిన ఆధారాలు లేవు..

నీతి శాస్త్ర ముక్తావళిని బట్టి చూస్తే డైన శైలి రమ్యంగా, మృదువుగా చక్కని లోకోక్తులతో ఉపమానాలతో ఒప్పుతూ ఉంది.

5. కృష్ణమాచార్యులు:

కృష్ణమాచార్యులు తెలుగులో మొట్టమొదటి వచన కావ్య కర్త. అతని పదనాలకు సింహగిరి ''నరహరి వచనాలు' అని పేరు. ఈ వచనాలకు సంకీర్తనలు అని. పదాలని, తాళ గంధి చూర్ణికాలని పేర్లు ఉన్నాయి. తర్వాత కాలంలో వీటికి 'విన్నపాలు' అనే పేరు కూడా కలిగింది.

కృష్ణమాచార్యుడు క్రీ.శ. 13వ శతాబ్ది ఉత్తరార్ధాన పుట్టి 14వ శతాబ్ది పూర్వార్ధకందాక జీవించినట్లు తెలుస్తుంది. కృష్ణమాచార్యుడు చతుర్లక్ష వచనాల్ని రచించినట్లు చెబుతారు. కానీ అవి ఏవీ మనకు ఈనాడు లభించడం లేదు.

వైష్ణవ మతాచార్యుడైన కృష్ణమాచార్యుల సింహగిరి నరహరి వచనాలకు సంస్కృతంలో.. రామానుజుడు రచించిన శ్రీరంగ గిద్య, శరణాగతి గద్య, వైకుంఠ గద్యలే మార్గ దర్శకాలని తెలుస్తుంది.

ఈ వచనాలకు ఛందో నియమం లేదు పరిణామ నియమం కూడా లేదు. కవిగారి మనస్సును బట్టి, రచన సాగుతుంది. వచనం 'దేవా' అనే సంబోధనతో ప్రారంభం అవుతుంది. చివర కూడా సంబోధనే ఉంది. ఈ సంబోధన వచనాలన్నింటికీ ఒకే రకంగా లేదు. 'అనాధపతీ' స్వామి 'సింహగిరి నరహరీ' 'నమో నమో' 'దయానిధి' అనే మకుటాలే ఎక్కువ వదనాల్లో కన్పిస్తుంది. వస్తువులో ఒక వచనానికి మరో వచనానికి సంబంధం లేదు. కాబట్టి స్తోత్ర -రూపంలో ఉన్న ఈ వచనాల్ని ముక్తకాలనవచ్చు. తెలుగులో స్తుతి వచనాలు రాయడంలో కృష్ణమాచార్యుడే మొట్టమొదటి వాడు తాళ్ళపాక పెద తిరుమలయ్య. అన్నమాచార్యుడు, పోతన లాంటి వారు కృష్ణమాచార్యుని రచన పద్ధతిని, భావాల్ని అనుసరించి రచనలు చేసినట్లు తెలుస్తుంది.

6. కాచవిభుడు, విట్టల నాథుడు:

వీళ్ళు 14వ శతాబ్ది పూర్వార్ధానికి చెంది సోదర జంట కవులు, రంగనాథ రామాయణ కర్త అయిన గోనబుద్ధారెడ్డి కుమారులు.. వీళ్ళు తండ్రిలాగే ఉత్తర కాండను ద్విపద రూపంలో రచించి అతనికే అంకితం చేశారు. వీళ్ళు బహు పురాణజ్ఞులు. బహు కళాన్వితులు, కవిరాజభోజులు. కాచవిభుడు, విట్టలనాథులు తమ తాత పేరు కోన గన్న క్షితీంద్రుడని వారి రామాయణంలో చెప్పారు. గోనబుద్ధ భూపతి మాత్రం తన తండ్రి పేరు విట్టలక్ష్మీనాథుడని మాత్రం చెప్పాడు. గోన గన్న క్షితీంద్రునికే విట్టల రాజనే పేరు ఉంది అని చెప్పడానికి ఆధారాలు లేవు.

ఈ సోదర జంట కవులు తమ తండ్రి ప్రతిన నెరవేర్చడానికి వాల్మీకి రచన అనుకొన్న దంతావదిలి పెట్టకుండా చివర దాకా చెప్పారు. తిక్కన నిర్వచనోత్తర రామాయణంలో వదలి పెట్టిన చివరి భాగాలైన రామనిర్యాణం మొదలైన విషయాన్నే కాకుండా మధ్యలో కొన్ని కథల్ని కూడా విపులంగా చెప్పారు.

ఎఱ్ఱాప్రెగ్గడ . "రచనలు - కవిత్వం"

డా|| ఎస్. రాజేశ్వర

-ప్రవేశిక ఎఱ్ఱన జననం, వంశం, జన్మస్థలం, అతని బిరుదులు, రచనలు, వాటి పూర్వాపరాలు, రచనల వైశిష్ట్యం, ప్రబంధ పరమేశ్వరుని సూక్తి వైచితరి, మొదలైన విషయాల గురించిన చర్చ ఈ పాఠంలో ఉంటుంది.

ఎఱ్ఱన జననం:

రెడ్డి రాజులు రాజ్యం స్థాపించిన తర్వాత ప్రోలయ వేమారెడ్డి 1325 నుండి 1353వ సంవత్సరం వరకు రాజ్యపాలన చేశాడు. ఆ రాజు ఆస్థానంలో ఉన్న కవియే ఱ్ఱాప్రగడ. దేశ

చరిత్రలో "రెడ్డియుగము" ఆవిర్భవించినట్లే వాఙ్మయ చరిత్రలో 'ఎక్కాప్రెగ్గడ యుగము' ఆవిర్భవించింది. 'ఎఱ్ఱన తిక్కన నిర్యాణము జరగటానికి సుమారు పది సంవత్సరాలకు పూర్వం అనగా 1280 ప్రాంతంలో జన్మించి, 1360 వరకు జీవించి యుండును' అని పింగళి లక్ష్మీకాంతంగారు తన సాహిత్య చరిత్రలో నిర్ధారించారు.

శ్రీ సూర్యసుకవి సంభవుడు, ప్రబంధ పరమేశ్వరుడు శంభుదాస లక్షణాభిధేయుడు ఎఱ్ఱన కవి. ఎఱ్ఱన ఆపస్తంభ సూత్రుడు, శ్రీవత్స గోత్రుడు, నియోగి బ్రాహ్మణుడు. ఎఱ్ఱన తండ్రి సూరన్న. ఉభయ భాషా కవిత్వాలలో ప్రౌఢ శబ్దార్థ యోగ జ్ఞాన సిద్ధిలో ఘనుడు. ఎఱ్ఱన తాత 'ఎజపోతసూరి'. ఇతడు కూడా గొప్ప ప్రజ్ఞాపచిత్రుడు. వెలనాటి చోడుల వల్ల ఎన్నో సత్కారాలు పొందాడు. తాత పేరే ఎఱ్ఱనకు పెట్టడం జరిగింది.

జన్మస్థలం:

కాకినాడులోని కరాపర్తి గ్రామంలో ఉండే ఎఱ్ఱన కుటుంబం ఎనో కారణాల వల్ల ఆ ఊరు విడిచిపెట్టి పాకనాడు లోని గుడ్లూరుకు వచ్చి స్థిరపడింది. ఇది మన్నేరు వొడ్డున ఉంది. ఆ ఊళ్ళో నీలకంఠేశ్వరస్వామి ఆలయం ఉంది. క్రీ.శ. 1300 ప్రాంతంలో ఈ ప్రదేశము కాకతీయుల సామ్రాజ్యంలో ఉండేది. ఇది అద్దంకి సీమలో చేరిన భాగం. ఆనాడు అద్దంకి

నామంకరాన్ని రెడ్లు పరిపాలిస్తూ ఉండేవారు. ఎఱ్ఱన తాను నివశిస్తున్న గుడ్లూరులోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి మీద కొన్ని పద్యాలను బాల్యంలోనే చెప్పినాడు. తాత వైష్ణవుడు. తండ్రి ఆరాధ్యశైవుడు, ఎఱ్ఱన శంభుదాసుడు. ఆయన రచించిన కావ్యాలన్నీ విష్ణుకథాత్మకాలే. మత సహితకు ఇది నిదర్శనం.

బిరుదులు:

ఎఱ్ఱనకు "ప్రబంధ పరమేశ్వరుడు, శంభుదాసుడు" అని రెండు బిరుదులు ఉన్నాయి. మొదటిది కవికావ్య రచనా సామర్థ్యాన్ని రెండోది అతని భక్తి తత్పరతను తెల్పుతున్నాయి. ఎఱ్ఱన రచనలు- పూర్వావరాలు:

రామాయణము, హరివంశము, భారతారణ్యపర్వశేషము, నృసింహ పురాణము అనేవి ఎఱ్ఱన కృతులు. ఇందులో రామాయణము అలభ్యము. తక్కినవి మూడు లభ్యాలు. ఎఱ్ఱన కవి సర్పగా రూఢమను ఛందో గ్రంథాన్ని కూడా రచించినట్లు కస్తూరి రంగ కవి 'ఆనందరంగరాట్ఛందమున' ఉదహరించిన కొన్ని పద్యాలను బట్టి తెలుస్తోంది. కానీ దీనికి స్పష్టమైన ఆధారాలు కనబడటం లేదు. పై నాలుగు కృతులు ఎఱ్ఱన రచించినట్లుగా స్పష్టమైన ఆధారాలు ఉన్నా ఏది ముందో ఏది వెనుకో అన్న విషయంలో సంధిగ్ధత ఉంది. ఇందుకు స్పష్టమైన చారిత్రకాధారాలు లభ్యం కాకపోవడం వల్ల కేవలం ఊహ ద్వారా నిరూపించవలసి ఉంది.

హరివంశావతారికలో రామాయణ రచనా ప్రసంగం ఉంది. ప్రోలయవేమారెడ్డి ఎఱ్ఱనచే రామాయణాన్ని చెప్పించుకొని 'కృతిపతిత్వం' వలన అత్యుత్తమ ఖ్యాతిచెంది' అంతటితో తనివి చెందక హరివంశం రచింపమని అర్థించినట్లు ఓ పద్యం ఉంది. ఎఱ్ఱన రామాయణ, హరివంశాలను రచించిన ప్రోలయ వేమారెడ్డికి అంకితం ఇచ్చాడు.

నృసింహపురాణ అవతారికలో భారతారణ్య పర్వశేషరచనా ప్రసంగం ఉంది.. "ఉన్నత సంస్కృతాది చతురోక్తి పథంబులఁగా వ్యకర్తవై (శుఁ డనంగ నరణ్య పర్వశే నయమంభాషసుజనోత్సవ మొప్పగ నిర్వహించి తా నన్నయ భట్ట తిక్కకవినాథుల కెక్కిన భక్తి పెంపునన్"

లోని త కాబట్టి హరివంశానికి పూర్వరచన రామాయణమని, కృసింహ పురాణానికి పూర్వ రచన భారతారణ్య పర్వశేషమని స్పష్టమవుతోంది కానీ ఈ రెండు జంటలలో ఏది ముందే రూడి గా చెప్పలేము. దీనికి ఊహలే ఆధారంగా రెండు వాదాలు బయలు దేరాయి. భారతారణ్య పర్వశేషం నృసింహపురాణాలు రచించిన తర్వాత ఎఱ్ఱన రామాయణం, హరివంశం రచించినాడన్నది మొదటివాదం. దీనికి ఆద్యులు దివాకర్ల వెంకటావధాని, నిడదవోలు వెంకటరావు, ఆరుద్ర ప్రభృతులు. ఎఱ్ఱన రామాయణ, హరివంశాలను రచించిన తర్వాత భారతారణ్య పర్వశేషం. నృసింహ పురాణం రచించాడన్నది రెండవ వాదం. దీనికి ఆద్యులు పింగళి లక్ష్మీ, జి. నాగయ్య మొదలైన వారు, మొదటి వాదం :

1. నృసింహ పురాణావతారికలో

"మించిన వేడ్క రీములకు మిక్కుటమై మధువృష్టిగ

రాయంచలు 'కూయఁగ్రొంచమును నావలఁగూయఁ

గడంగు భంగి నేనును గాంక్ష ిఁ జేసితిన్" అన్న పద్యం ఉంది. "మధుమాసం రాగానే రాయంచలు మధురంగా కూస్తున్నాయి. అదివిని క్రొంచపక్షులు మేమెందుకు కూయగూడదు' అనుకొని అవి చూస్తున్నాయట. ఆ విధంగా మహాకవులు కావ్యాలు రచించి యశస్సును ఆర్జించినట్లుగా నేను ప్రయత్నిస్తున్నానని కవి వ్యక్తం చేసి యున్నాడు. దీనినాదారం చేసుకొని దివాకర్ల వెంకటావధాని ఎఱ్ఱన నృసింహపురాణాన్ని హరివంశం కన్న ముందు రచించి ఉండవచ్చునని ఇది అతని కవితా ప్రారంభ దశను సూచిస్తున్నదని భావించాడు. ఇతని ఉద్దేశం ప్రకారం అరణ్య పర్వశేషం నృసింహపురాణం రచించిన తర్వాత ఎఱ్ఱన రామాయణం, హరివంశాలను రచించినట్లు స్పష్టమవుతోంది.

2. చదలవాడ మల్లన విప్రనారాయణ చరిత్రలో ఎఱ్ఱన రచనలను గూర్చి స్తుతిస్తూ : "ప్రతిభతో నారణ్యపర్వశేషముఁ జెప్పఁగవులఁజెవుల

పండువులుగా" అన్న పద్యములో అరణ్య పర్వశేషము, రామాయణము, నృసింహ పురాణం, హరివంశం ఎఱ్ఱన రచించినట్లు పేర్కొన్నాడు. దీనిని బట్టి హరివంశము ఎఱ్ఱన చివరి రచన అని, అరణ్య పర్వశేషము మొదటి రచన అని నిడదవోలు వెంకటరావు స్పష్టీకరించాడు.

3. మరికొందరు అరణ్య పర్వాతంలో "గుడ్లూరు నెలవుగ గుణ గరిష్ఠత నొప్పును ధన్యుడు ---- ---ఎఱ్ఱానార్యుడు: అరణ్య పర్వశేషము పూరించే" అని ఉండడాన్ని బట్టి ఎఱ్ఱన అద్దంకిలో ప్రోలయ వేమారెడ్డి ఆస్థానంలో ప్రవేశించక పూర్వమే స్వగ్రామమైన గుడ్లూరులో ఉన్నప్పుడు అరణ్య

పర్వశేపాన్ని రచించాడని ఇదే ప్రథమ రచన అని చెపుతున్నారు.

ఈ మూడు కారణాలను బట్టి అరణ్య పర్వశేసము నృసింహపురాణాలను రచించిన తర్వాతనే ఎఱ్ఱన రామాయణ, హరివంశములను రాసి ఉంటాడని వీరి వాదన. అయితే ఈ వాదనలు అంత ఉక్తి యుక్తంగా లేవు.

1. ఎఱ్ఱన నృసింహ పురాణావతారికలో వినయ పూర్వకంగా తనను తక్కువ చేసుకుని రాసుకున్న పద్యాన్ని బట్టి అది అతని ప్రారంభదశగా గుర్తించడం తగదు. ఇది కవి నిరహంకృతిని, సహజ వినయ సంపదలను స్పష్టంగా చేస్తుంది. అవతారికలోనే. తన తాతగారు తన గురించి చేసిన ప్రశంసలో తనకు గల నానాశాస్త్ర పరిజ్ఞానాన్ని. సహజ పరిణత సిద్ధమైన ప్రబంధ రచనా ప్రావీణ్యాన్ని ఉగ్గడించుకొని ఉన్నాడు. ఇవి కవి యొక్క ప్రతిభను తెలియజేసేవి.

తిక్కన కూడా సర్వచనోత్తర రామాయణంలో కంటే భారత రచనాదిలో "నాచేర్చిన రంగా అంటూ తన గురించి వినయంగా చెప్పుకున్నాడు. దీనినాధారంగా తిక్కన భారతాన్ని రచించిన తర్వాత నిర్వచనోత్తర రామాయణం రచించాడని చెప్పలేం కదా! వినయ సంపద వయస్సు మీరిన వారికి ఉన్నతంగా వయస్సులో ' ఉన్నవారికి ఉండదు. కాబట్టి ఎఱ్ఱన తన గురించి తక్కువగా చెప్పుకోవడం వినయమే తప్ప ప్రాథమికత్వం కాదు.

2. చదలవాడ మల్లన పద్యం ప్రకారం 'అరణ్య పర్వశేషం మొదటి రచన' అనడం కూడ అంత ఉక్తి యుక్తంగా లేదు. ఎందుకంటే మల్లన ఈ పద్యాన్ని ఎఱ్ఱనను స్తుతించే ధ్యేయంతో రాసాడే తప్ప ఎఱ్ఱన రచనలను చారిత్రిక క్రమంలో చెప్పాలన్న నియమంతో స్పష్టకరించలేదు. కాబట్టి ఈపద్యం ఆధారంగా ఎఱ్ఱన అరణ్య పర్వశేషాన్ని ప్రథమంగా రచించడని చెప్పలేము..

3. ఎఱ్ఱన గుడ్లూరులో ఉన్నపుడు అరణ్య పర్వశేషం రచించాడని అదే అతని ప్రథమ రచన అనడం కూడా సమంజసంకాదు. ఎఱ్ఱన గుడ్లూరును వదలి అద్దంకిలో నివాసం ఏర్పడను కున్నప్పటికీ తన స్వగ్రామం అయిన గుడ్లూరును పేర్కొనడం వింతకాదు. ఉద్యోగరీత్యా ఏ

ప్రదేశంలో ఎంతకాలం ఉన్నా తన ఊరి పేరు చెప్పవలసి వచ్చినపుడు చిన్ననాటి స్వగ్రామాన్నే పేర్కొనడం సహజం. కాబట్టి ఈ మూడు ఆధారాలు నిరాధారాలు.

రెండవ వారం:

ఎఱ్ఱన ప్రారంభ రచన రామాయణమని, అరణ్య పర్వశేషం కాదనే వారు తమ వాదనకు కొన్ని ఆధారాలు చూపించారు.

1. బిరుదును బట్టి చూస్తే:

నృసింహపురాణ అవతారికలో "ఉన్నత సంస్కృతాంధ్ర చతులోకి పదంబుఁ గావ్యకర్త యెన్నికమై ప్రబంధ పరమేశుడనంగ నరణ్య పర్వశేషాన్వయ మాంధ్రభాష సుజనోత్సవ మొప్పగా అన్న పద్యం ఉంది. దీని ప్రకారం ఎఱ్ఱన నృసింహపురాణ రచనాకాలం నాటికే "ప్రబంధ పరమేశ్వరుడని" ప్రసిద్ధికెక్కి ఉన్నాడు. ఈ బిరుదు కేవలం అరణ్యపర్వం రచించడం వల్ల వచ్చి ఉండదు. ఇంతకు పూర్వమే స్వతంత్రము, ప్రౌఢము అయిన కావ్యములు రచించి ఉండాలి. అపుడే ఆ బిరుదుకు ఆయన అర్హుడు. అటువంటి ఉద్గ్రంథాలు రామాయలు. హరివంశాలై ఉండాలి. రచనా విధానాన్ని బట్టి చూసినా ఆ బిరుదుకు అర్హతనిచ్చేవి ఆ రెండు గ్రంథాలే. అరణ్యపర్వశేషము ఇందుకు చాలదు. కాబట్టి అరణ్య పర్వము, నృసింహపురాణాలు. రామాయణ, హరివంశాల తర్వాత రచింపబడ్డది అని స్పష్టమవుతోంది.

సామాజిక పరిస్థితి:

2. ఆనాటి సామాజిక పరిస్థితిని గమనిస్తే తిక్కన అంతటి మహాకవి వదిలిపెట్టిన భారత అరణ్య పర్వశేషాన్ని ప్రాథమిక రచనగా చేపట్టేందుకు ఆత్మజ్ఞుడైన ఏకవి సాహసించడు. నన్నయ అరణ్య పర్వభాగమును రాస్తూ మధ్యలోనే మృతి చెందడం వల్ల ఆనాడు కవిలోకంలో దానిని స్పృశించుట అశుభమనే భీతికలదట శకునాలను స్వప్నాలను దివెనలను, శాసనాలను, శుభాశుభ సూచకాలుగా నమ్మే ఆకాలంలో ఎఱ్ఱన కవిత్వం నేర్చిన

తొలిరోజుల్లోనే అరణ్య పర్వ శేషాన్ని మొదటి రచనగా స్వీకరించి ఉంటాడను కోవడం అసంగతం. ఒక వంక నన్నయ భారతం, ఇంకొక వంక తిక్కన భారతం రసతరంగములైన మహాసముద్రాలవలె ఘోషిస్తుండగా నడుమ ఒక జల సంధిని త్రవ్వి రెండు సముద్రాలను ఏకార్ణవంగా రూపొందించుటకు సిద్ధ హస్తుడుకాని ఏకవి ప్రయత్నించడు. ఇందుకు ఆనాటి కవులు కూడా ఆమోదించరు.

3. అర్హతను బట్టి ఆలోచిస్తే:

హరివంశం భారతానికి పరిశిష్ట భాగం. ఈ పురాణంలో ఉన్న హరివంశ పర్వము. భవిష్య పర్యము అనే రెండు పర్వాలు చేరినపుడే భారతం శతపర్వ సంయుతమవుతుందని పర్వసంగ్రహ

ప్రకరణంలో నన్నయే చెప్పాడు. నన్నయ, తిక్కనలు రచించిన భారతం. నూరింటిలో 98 పర్వాలతో ముగిసింది. ఎఱ్ఱన భారతగోపురానికి శిఖర ప్రాయమైన ఆరెండు పర్వాలను రచించిన తర్వాత నడుమ అరణ్య పర్వంలో మిగిలిపోయిన భాగాన్ని చేపట్టి ఉంటాడు. హరివంశ రచనతో ఆయనకు మహాభారత క్షేత్ర ప్రవేశార్హత పొందానన్న ధైర్యవిశ్వాసాలు కలిగి ఉంటాయి.

4. కవిస్తుతిని గమనిస్తే

ఎఱ్ఱన హరివంశంలో పూర్వకవిస్తుతిలో నన్నయకు తిక్కనకు చెరొక సమస్కార పద్యాన్ని రాసాడు. నృశింహ పురాణంలో ఇరువురినీ ఒకే పద్యంలో సన్నుతించాడు. అమహా కవులిద్దరినీ విడివిడిగా ప్రత్యేక పద్యాల్లో సమస్కరించాలన్న బుద్ధి ప్రాథమికునికే ఉంటుంది. ఆపై అతడింకొక కావ్యం రాసేటప్పుడు ప్రత్యేక పూజ పూర్వమే జరిగింది కదా అన్న నిబ్బరంతో వారిరువురను ఒకే పద్యంలో స్తుతించాడు.

5. కాకితాలను పోల్చిచూస్తే :

మొదటి జంట రామాయణ, హరివంశాలు నరాంకితాలు. అనగా ప్రోలయ వేమారెడ్డికి అంకితం చేయబడ్డవి. రెండవ జంట భారత నృసింహ పురాణాల్లో, మొదటిది స్వార్థ నిరపేక్షమైన నిష్కామకర్మ. రెండవది పారమార్థిక చింతతో చేసిన ఈశ్వరార్పణము అనగా అహోబిల నృసింహస్వామికి అంకితం చేయబడింది. రచన స్వభావాన్ని బట్టి చూస్తే రాజాశ్రయాన్ని, ధనార్జనను ఆశించి రచించిన జంట మొదటిదనీ ఐహిక భోగచింతలేని పారమార్థిక దృష్టితో రచించినది రెండవ జంట అనీ విశదమగు చున్నది అంటారు పింగళి లక్ష్మీకాంతం.

రామాయణం లభించలేదు కాబట్టి తక్కిన గ్రంథాలను పరిశీలనా బుద్ధితో చదివితే హరివంశపు శైలికంటే భారత శైలి. దాని కంటే నృసింహపురాణశైలి మేల్తరంగా ఉన్నాయి. కవి ప్రౌఢతకిది నిదర్శనం. వాక్, మానస వ్యాపారాలు కవికి పరిపక్వదశలో లభిస్తాయి. 39 స్థితిలో రాయబడిన గ్రంథం నృసింహ పురాణమనీ అనటానికి అందులోని ఏ పర్వమైనా దృష్టాంతంగా నిలబడుతుంది. కాబట్టి ఆధారాల వల్ల రామాయణ, హరివంశాలు రచింపబడిన తర్వాతనే ఎఱ్ఱన, భారత, నృసింహపురాణాలను రచించి చరితార్థుడయ్యాడని భావించవచ్చు.

ఎఱ్ఱన రచనల వైశిష్ట్యం :

1. రామాయణము :

ఈ గ్రంథము అప్పుడు అలభ్యము గణవనంపు వెంక తన ప్రయోగరత్నాకరంలో "ఎఱ్ఱాప్రెగ్గడ సంక్షేప రామాయణం నుండి" అని ఒక పద్యాన్ని ఉదహరించాడు.

"ఆ దశంథ సూనుండు ఏ

_యోధి జలంబింకఁ జేసి యొక శరమునఁ గ్ర

వ్యాద విభుఁదునిమి సీతను మోదంబునఁ జేకొని కవిపుంగవు తోడన్"

దీనిని బట్టి ఎఱ్ఱన సంపూర్ణ రామాయణాన్ని కాక ఏవో కొన్ని పద్యాలలో రామాయణాన్ని సంక్షిప్తంగా రచించాడన్న అనుమానం కలుగుతుంది. కానీ అటువంటి సంక్షిప్త రచనను ప్రోలయ వేమారెడ్డికి అంకితం ఇవ్వడం, దాని వలన అతడు 'అత్యుత్తమ ఖ్యాతిచెందితినని మురిసి పోవడం జరగదు. ఇటువంటి సంక్షిప్త రచనను కవి హరివంశంలో గొప్పగా పేర్కొనడం కూడా అసంగతమే. కాబట్టి ఎఱ్ఱన సంక్షేప రామాయణాన్ని కాక సంపూర్ణ రామాయణాన్ని ప్రోలయ వేమారెడ్డికి అంకితం ఇచ్చాడు. అందుకతడు సంతృప్తుడై హరివంశం కూడా రచించి మని అర్థించడం జరిగింది. అంతేకాక చదలవాడ మల్లయ్య కవి తన విప్రనారాయణ చరిత్రములో తన వంశ కర్తయైన ఎఱ్ఱనను ప్రశంసిస్తూ "పల్కిక భవునచో వైఖరి రామాయణంబు నాంధ్రప్రబంధంబు జేసె" అని కొడియాడాడు. ఈ ఆధారాలను బట్టి ఎఱ్ఱన వాల్మీకిని అనుసరించి సంపూర్ణ రామాయణం రచించాడని స్పష్టమవుతుంది.

కూచి మంచి తిమ్మకవి తన "సర్వలక్షణ సార సంగ్రహం"లో ఎఱ్ఱాప్రెగడ రామాయణంలోనివి అని 3 పద్యాలను ఉదహరించాడు. ఆ పద్యాలు కథలో ప్రత్యేకంగా ఏదో ఒక ప్రకరణానికి సంబంధించినవి కాక వికీర్ణములై ఉన్నాయి. వాటి అర్థాన్ని పరిశీలించి ఏ పద్యము రామాయణంలోని ఏప్రకరణంలోరాయబడి ఉండునో ఊహించి విమర్శకులు వాటిలో కొన్ని బాలకండలోనివిగా నిర్ణయించారు.

ఎఱ్ఱన రామాయణం పూర్తిగా రాసినా అది నష్టమైపోయింది. క్రీ.శ. 1756 ప్రాంతంలో

జీవించిన కూచి మంచి తిమ్మకవి కాలందాకా రామాయణ ప్రతులు దేశంలో ఉండేవి

వానిలో తొమ్మిది పద్యాలను కూచిమంచి తిమ్మకవి ఉదహరించాడు. వేటూరి ప్రభాకర శాస్త్రి ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలోని ఒక సంకలన గ్రంథం నుండి 28 పద్యాలు సేకరించాడు.

ఈ పద్యాల్ని భాస్కర రామాయణం, భారతారణ్య పర్వంలోని రామ కథ. భాగవతంలో ఉన్న రాము చరిత్ర, మొల్ల రామాయణం, రామాభ్యుదయం మొదలైన రామాయణాలన్నింటితోను పోల్చి చూసాడు. ఈ పద్యాలు వాటిలో ఎక్కడా కనబగలేదు. తద్వారా వీనిని ఈనాడు మనకు అలభ్యమైన ఎర్రన రామాయణంలోనివి అని ధృవీకరించాడు. ఎఱ్ఱన రామాయణం, భాస్కృత రామాయణం కంటే మేల్తరమైన రచన అని అంగీకరించారు. అయితే భాస్కర రామాయణంలో అమూల్యమైన అంశాలు చేర్చడం చేత ప్రజారంగజమైనది. సామాన్య ప్రజలను మెప్పించే వింతలు, విశేషాలు, లేకపోవటం చేత ఎఱ్ఱన రామాయణం భాస్కర రామాయణం వలె లోకంలో ప్రచురమైలేదు.

2. హరివంశము :

ఎఱ్ఱన హరివంశమును రచించి ప్రోలయ వేమారెడ్డికి అంకిత మిచ్చాడు. అవతారికలో వేమారెడ్డి వంశము, బంధువులు, వారి ఘనకార్యములు, విజయములు, వారి విరధర్మకార్యాలు మొదలైనవి సంగ్రహంగా వర్ణించబడి ఉన్నాయి.

నిజానికి హరివంశం రచించక పోతే భారత రచన పూర్తికాదు. హరివంశం భారతానికి పరిశిష్టము ఆది పర్వం మొదలగుకొని స్వర్గారోహణ పర్వం వరకు గల గ్రంథం 'భారతమని హరివంశంతో కలిసిన గ్రంథం 'మహాభారతమనీ' వేటూరి శివరామశాస్త్రి వివరించారు. నన్నయ తన పర్వాను క్రమణికలో 'హరివంశంబు భవిష్యత్పర్వంబును శత పర్వంబులు కలిగిన భారతాన్ని 'పేర్కొన్నాడు. 'ఆంధ్రమహాభారతమని' తన గ్రంథానికి పేరు పెట్టుకొనిన నన్నయ బ్రతికి ఉండి ఉంటే 98 పర్వాలనేకాక, హరివంశం, భవిష్య పర్వాలను రచించి 'శతపర్వ సంయుతంగా' చేసి ఉండేవాడు. తిక్కన భారతం ఆ నూరింటిలో 98 పర్వాలతో ముగిసింది. ఎఱ్ఱన హరివంశాన్ని రచించి భారతాన్ని శత పర్వ సంయుతంగా చేశాడు. నన్నయ, తిక్కనల మధ్య అసంపూర్ణంగా ఉన్న అరణ్య పర్వశేషాన్ని కూడా పూరించి, ఆంధ్రులకు నన్నయ అందించాలనుకున్న 'ఆంధ్రమహాభారతాన్ని' బహూకరించాడు.

హరివంశంలో రెండు భాగాలున్నాయి. పూర్వభాగంలో 9 ఆశ్వాసాలలో 2044 గద్య పద్యాలు, ఉత్తర భాగంలో 10 అశ్వాసాలలో 2660 గద్య పద్యాలు ఉన్నాయి. మొత్తం గద్య

పద్యాల సంఖ్య 4704, ఇందులో పర్వ విభాగం లేదు. ఇప్పుడున్న సంస్కృత హరివంశ ప్రతులను బట్టి చూస్తే ఎఱ్ఱన మూలంలో ఉన్న ప్రభావతీ ప్రద్యుమ్నో పాఖ్యానము, హంపడి భకోపాఖ్యానము', ఆంధ్రీకరించక వదిలి వేసినట్లు తెలుస్తుంది. "ఎఱ్ఱనకు లభించిన మూల ప్రతి ఎట్టిదో నిర్ధారణ చేయనిది అతడేమైన వదిలినది లేనిది తెల్చుటకు వీలు లేదు. ఇతడు ప్రధాన కథలు వదిలే వాడు కాడు" అని నోరినంసింహ శాస్త్రి తెలుగు భాషా సమితి వారి విజ్ఞాన సర్వస్వంలో అన్నారు.

నన్నయ భట్టు తిక్కన కవినాథులు చూపిన త్రోవ పావనం బెన్న అని ప్రాచీనుల మార్గాన్నే తాను మెచ్చి అనుసరిస్తున్నట్లు ఎఱ్ఱన హరివంశంలో తెలిపాడు. కాని నన్నయ. తిక్కనాదుల కంటే ఎఱ్ఱన అనువాద పద్ధతిలో ఒక విశేషమున్నది. 'అతని హరివంశంలో మూలాతిరిక్తములై, సర్వతంత్ర స్వతంత్రములై కన్నడు విశేషాంశాలన్నీ కథా సంవిధానమునకై అతడు స్వయంగా చేసిన మార్పులు కావు. ఆ కథా సంబంధమైన గ్రంథాల నుండి ఏర్చి కూర్చిన చేర్పులు. అందుకు ఉదాహరణ ఎఱ్ఱన ఎంతో సహజంగా వర్ణించిన కృష్ణుని బాలక్రీడలు,

'పాలు పారఁగా బోరగిలి పాన్పు నాల్గు మూలలకును వచ్చును మెలఁగి మెలగి. లలిఁగ పోలంబులు గిలి గిలి గింతలు పుచ్చిన వ్రేంపఁ గలకల నవ్వి నవ్వి ముద్దులు దొలఁకాడ మ్రోఁకాల ఁగేలను దడవుచు నెందును దారితావి నిలుచుండఁబెట్టి యంగుళు లూఁతే సూపగాఁ బ్రీతిఁ దప్పుడుగులు పెట్టి పెట్టి

యుల్లసిల్లెఁ గృష్ణుడుశైశ వోత్యముల ఇందు శ్రీకృష్ణుడు తెలుగు పసిబిడ్డగా కనిపిస్తాడు. చిన్నపిల్లలు చేసే చిన్ని చిన్ని ముచ్చట్లను ఎంతో మనోహరంగా వర్ణించాడు ఎఱ్ఱన. గోపాలకులు సకుంటుంబంగా వ్రేపల్లె వీడి బృందావనానికి వలపోవడం, బృందావనంలో మందలకు దొమ్మ గాళ్లు, మున్నగు వ్యాధులు రావడం ఇత్యాది వృత్తాంతాలను ఎఱ్ఱన తనకు గల జానపద జీవిత పరిజ్ఞానంతో, అచ్చమైన తెలుగు దనం ఉట్టిపడేట్లు సహజంగా వర్ణించాడు. "బండ్లే మెట్టింపుపై బరువు లెక్కింపు మీదలను బూను

నాయితము సేయు ముదుసర్ల నాఁడు వారి గుంప మోపులు ముందర గదలు మనుము"

ఎఱ్ఱనకు ఒక ఊరు నుంచి మరో ఊరు వలస వెళ్ళడం బాగా అనుభవం. వేగినాడులో కరపర్తి నుంచి గుడ్లూరు. అక్కడ నుంచి చెదలవాడ, అక్కడ నుంచి అద్దంకి మారాడు. ఒ అనుభవంతో వ్రేపల్లె నుండి బృందావనానికి వెలసవెళ్లే గోకులాన్ని అద్భుతంగా పై గర్యంలో వర్ణించాడు. కాళ్లలో నేతిని పోసి, క్రొత్త గోనియల బియ్యం, వడ్లు నొడివారట, చాపలు, మంచాలు బండ్ల మీద కట్టి త్రాళ్ళు, తలుగులు, కవ్వములు, కొడవళ్ళు, కత్తులు, అన్నీ తీసుకొని బయలు దేరారట. ముదుసళ్ళు, ఆడువారిని, గంపమోపుల వారిని ముందే బయలు దేరమన్నారట. లావుమనుషులు ముందు నడువగా, వారి వెంట బండ్లు, తక్కిన ప్రజలు నడిచారు ఇలా కోలాహలంగా మంద అంతా కదిలింది.

ఎఱ్ఱన వర్ణనలలో సంపూర్ణ చిత్రం కళ్ళ ముందు నిలుస్తుంది. సూక్ష్మాంశాలు సైతనం వదలరాయన. శ్రీకృష్ణుని బాలక్రీడలు, జల క్రీడలు ఇందుకు నిదర్శనం, నిరాడంబర దాంపత్య జీవితం, గోపికా యశోదల సంవాదము, యశోద గోపాలుని మందలించడం ఇత్యాది సాంసారిక సన్నివేశాలలో ఎఱ్ఱన హరివంశము పోతన భాగవతము కంటె గుణోత్తరముగా కన్పిస్తుంది. 3. అరణ్య పర్వశేషము:

నన్నయ ఆంధ్ర మహాభారతాన్ని శతపర్వసంయుతంగా రచింపదలచి, ప్రారంభించిన ఆదిపర్వము, సభాపర్వము, అరణ్య పర్వము నాల్గవ ఆశ్వాసములోని శరత్కాల వర్ణన వరకు మాత్రమే రచించి పరమ పదించాడు. ఆ తరువాత తిక్కన అరణ్య పర్వశేష భాగాన్ని వదిలి. విరాట పర్వ మాదిగా పదునైదు పర్వాలను రచించి భారతాన్ని పూరించాడు. ఎఱ్ఱన అరణ్య పర్వశేషాన్ని రచించి, భారతాన్ని సంపూర్ణంగా ఆంధ్రులకు అందించాడు. అయితే అరణ్య పర్వశేషాన్ని ఎఱ్ఱన రచించలేదని కొందరు. కేవలం శిథిలభాగాన్ని మాత్రమే పూరించాడని కొందరు వాదించారు.

అరణ్య పర్వశేషము- ఎఱ్ఱన కర్తృత్వము :

అరణ్య పర్వశేష కర్తృత్వంలో అభిప్రాయ భేదాలు ఏర్పడడానికి కారణం ఆగ్రంథంలో ఎఱ్ఱన పేరు లేకపోవడమే! అరణ్య పర్వము నాల్గవ ఆశ్వాసము 142వ పద్యము తరువాత - కానవచ్చేవి 'ఇక్కడ నుండి ఎఱ్ఱాప్రెగ్గడ కవిత్వము " అను శీర్షిక కొన్ని రాత ప్రతుల్లో కానరాదు. అదేవిధంగా పర్యాంతంలో". గుడ్లూరు నెలవుగ గుణ గరిష్ఠత నొప్పు ధన్యుడు :

దద్రచనయకానారణ్య పర్వశేషము పూరించె ిగవీంద్ర కర్ణపుట పేయముగానో" అనే పద్యాలు

కూడా కొన్ని రాతప్రతుల్లో లేవు. ఇది ప్రక్షిప్త భాగమని తేదప్పుడు మాళ్లయ్య అభిప్రాయ పడినాడు.

కాని శీరిక, పరాంతంలోని పద్యాలు రెండూ కొన్ని రాత ప్రతుల్లో కానరాక పోవడానికి కరాగణం - అవి కథా భాగాలు కాకపోవడమే. అదీగాక ప్రతులు రాసుకొనే రాయసకాండ్రు వాటిని వదిలి ఉండవచ్చును. అరణ్య పర్వాంతంలోని పద్యాలు ఎఱ్ఱన కృతాలే అని వాటి శైలిని బట్టి విమర్శకులు నిర్ధారించారు. ఎఱ్ఱన నన్నయ పేరుమీదనే స్వార్థరహితంగా అరణ్య పర్వశేషాన్ని రచించాడు. గ్రంధారంభంలోనూ, ఆశ్వాసాంత గద్యల్లోను తన పేరు చెప్పుకొన కున్నా, పర్వాంతంలో మాత్రము "ఎఱ్ఱన. -అరణ్య పర్వశేషము పూరించే అని స్పష్టీకరించు కున్నాడు. ఈ ఆధారమే కాక సృసింహపురాణావారికలో "వరబంధ పరమేశుఁడనంగ నరణ్య సర్వశేపోన్నయ మంధ్రభాష సుజనోత్సవ మొప్పఁగ నిర్వహించిననట్లు ఎఱ్ఱన చెప్పుకున్నారు. 'ఉన్నయము' అనగా ఉద్ధరణము, పూరణము అను అర్థాలు ఉన్నాయి. ఈ మాటకు కడముట్ట చెప్పుట' అనే అర్థం కూడా సిద్ధాంతం కొముది. అమరము వంటి నిఘంటువుల్లో ఉంది. ఎఱ్ఱన వంశీయుడైన చదలవాడ మల్లన కూడా ఎఱ్ఱన అరణ్య పర్వశేషాన్ని రచించినట్లు చెప్పి ఉన్నాడు. ఈ ఆధారాలను బట్టి ఎఱ్ఱన అరణ్య పర్వశేషాన్ని రచించాడనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే కొందరు "ఎఱ్ఱన అరణ్య పర్వశేషము పూరించె" అనే పద్యాల ఆధారంగా ఎఱ్ఱన, నన్నయ అరణ్య పర్వాన్ని పూర్తిగా రాసాడని, కాలవశాన కొంత భాగం శిథిలం కాగా ఎఱ్ఱన నడమ నడమ పదాలు పద్యాలతో శిథిల భాగాన్ని పూర్తి కావించాడని నడకుదుటి వీరరాజు ఈ వాదాన్ని ప్రచారం చేసాడు. అరణ్య పర్వశిపము శిథిల పూరణమా? స్వతంత్ర రచనా? అన్న విషయాన్ని చర్చించవలసిన అవసరం ఉంది.

1. పూర్వ కవులు అభిప్రాయం:

1. తిక్కన మూడు కృతులాంధ్ర కవిత్వ విశారదుండు విద్యాదయితుండొ వచ్చె మహితాత్ముడు నన్నయభట్టు దక్షతన్" అని విరాట పర్వం ఆదిలో చెప్పి ఉన్నాడు. 2. మారన "భారత సంహితమ్మున ద్రి పర్వము లెవ్వడొనరెచ్చెనట్ట నన్నయ భట్టు

గొలెచ్చెదన్" అని మార్కండేయ పురాణావతారికలో చెప్పి ఉన్నాడు.

3. ఎఱ్ఱనకు సన్నిహిత కాలం వాడైన శ్రీనాథుడు భీమేశ్వర పురాణంలో నన్నయ, తిక్కలను, "నెట్టుకొని కొలుతు నన్నయ తిక్కన సోమయాజికిన్" అని భారత కర్తలను

ప్రస్తుతించి ఆ వరుసలో ఎఱ్ఱన పేరైన స్మరింపలేదు. వీని ఆధారంతో ఎఱ్ఱన అరణ్య పర్వశేషాన్ని రచించలేదని, నన్నయ రచించిన భాగం శిథిలమై పోగా కేవలం ఎఱ్ఱన

పూరించాడని వాదించారు. అయితే నన్నయత్రి పర్వము లొనర్చెస్" అని తిక్కన మారకలు చెప్పడం స్థూలాభిప్రాయమే కాని, సూక్ష్మంగా పరిశీలించి చెప్పింది కాదు..

శ్రీనాథుడు కేవలం భీమేశ్వర పురాణంలో ఎఱ్ఱనను స్మరించక పోయినంతమాత్రాన నన్నయ, తిక్కనలే భారతాన్ని రచించినట్లుగా భావించనక్కరలేదు. భీమేశ్వర పురాణానికి పూర్వరచనమైన "శృంగారనైషధము" లోను కవులిరువురితో కలిపి "కవిత్రయము" అనే అర్థం స్ఫురించేటట్లు స్తుతించాడు. "ధీరమతి నన్నపార్యుని దిక్కయజ్వ శంభుదాసుని ాగరమర్ది సన్నుతించి" అన్న పద్యం ఇందుకు ఉదాహరణ.

శ్రీనాథునికి సమకాలికుడైన జక్కన తన 'విక్రమార్క చరిత్రలో ప్రబంధ పరమేశ్వరుడు

అరణ్య పర్వశేషకర్త అని స్పష్టంగా చెప్పాడు.

ఎఱ్ఱన రచించిన అరణ్య పర్వ శేషభాగంలో చాలా పద్యాలు నన్నయ రచించిన

పూర్వభాగంలోని పద్యాలను పోలి ఉన్నాయి. అంతేకాక ఈ రెండు భాగాల్లోని శైలికని భేదం

లేదు. కాబట్టి అరణ్య పర్వాన్ని అంతటినీ నన్నయే రచించాడని కొందరి వాదన. నిజానికి

ఎఱ్ఱన బుద్ధిపూర్వకముగా ఆ భాగము నన్నయ రచనలాగే ఉండాలని అనుకరించడం

వల్ల

శైలి ఒకే విధంగా ఉండటం జరిగింది. అయితే ఈ అనుకరణ శబ్దసంబంధమే కానీ భావ

సంబంధి కాదు. కాబట్టి అరణ్య పర్వంలోని రెండు భాగాల్లో ఉన్న పోలిక పదాల కూర్పులో

మాత్రమే కానీ భావగతితో సంబంధం లేదు. నన్నయ కర్ణ జనన వృత్తాంతంలో కర్ణుడు

సద్యోగర్భమున జనించాడని రచించాడు. ఎఱ్ఱన అరణ్య పర్వశేషంలో కుంతి అతనిని వది

మాసాలు మోసి ప్రసవించినట్లు రచించాడు. ఒకే విషయంలో భిన్న అభిప్రాయాలుండటానికి

కారణం భిన్న కవులు ఒకే విషయాన్ని రచించడమే.

3. మధ్యాక్కరలు :

ఎఱ్ఱన తన హరివంశములో ఎక్కడా మధ్యాక్కర పద్యాలు రాయలేదు. భారతంలో నన్నయచే రచించబడిన భాగంలో మాత్రమే జట్టి పద్యాలు ఉన్నాయి. కాబట్టి వాటి ఉనికి వల్ల శేషభాగము నన్నయ రచించపబడినది అని కొందరి వాదన.

తన ఇతర గ్రంథాల్లో మధ్యాక్కరలు రాయని ఎఱ్ఱన ఈ శేషభాగంలో రాయడానికి కారణం "తద్రచన యకాన్" అనగా అది నన్నయ రచనగా కనబడేట్లు చేయరం కోసమే.. అయితే నన్నయ, ఎఱ్ఱన మధ్యాక్కరల్లో కొంత భేదముంది.

నన్నయ మధ్యాక్కరలో అయిదవ గణాధ్యక్షరానికి యతి కలదు. "ధూ పాల నీకు నిక్కోమని యందు బుట్టిన సుతుడు" (నన్నయ భారత భాగము) ఎఱ్ఱన మధ్యాక్కరలో నాల్గవ గణాధ్యక్షరమునకు యతి కలదు.

"అసదృశ తేజుడు బ్రాహ్మణుఁ నీకు సహితుఁడై కడగి" (ఎఱ్ఱన జరణ్య పర్వశేషము) ఈ భావమే ఎఱ్ఱన అరణ్య పర్వశేషాన్ని పూరించలేదనీ, రచించాడనీ స్పష్టీకరిస్తూంది. మధ్యాక్కర ఎక్కడా రాయని ఎఱ్ఱన ఇక్కడ రాయడం 'తద్రచనయకాన్' అని అనిపించడానికి మరియతిస్థానము మార్చి రాయడానికి కారణం

"తత్కవితారీతియుఁ గొంతదోవ" అని అర్థం చేసుకోవాలి.

4. సీస పద్యములు :

మధ్యాక్కరల్లోనే కాక సీస పద్య రచనల్లో కూడా నన్నయ. ఎలకు కొంత భేదముంది. నన్నయ సీస పద్యాల్లో కొన్ని నియమాలనేర్పాటు చేసుకొని వానికి ద్రంశము కలుగకుండా రచించాడు. కానీ అరణ్య పర్వశేషంలోని సీస పద్యాల్లో అనియమోల్లంఘనం జరిగినది. ఇది ఎఱ్ఱన కృతమే అనడానికి ఇది మరొక ఆధారం.

అరణ్య పర్వశేషము- రచనా వైశిష్ట్యం :

నన్నయ అరణ్య పర్వంలో మూడాశ్వాసాలు పూర్తిగా రచించి, నాల్గవ ఆశ్వాసంలో 142 పద్యాల వరకు రచించాడు. ఆయన రచించిన ఆఖరి పద్యం "శారద రాత్రులుజ్వల లసత్తర తారక హారపంక్తులం ------" అనేది ఇక్కడి నుండి అసంపూర్ణంగా మిగిలిపోయిన భాగాన్ని వదిలి తిక్కన 'విరాటపర్వం'తో మొదలు పెట్టాడు. అరణ్య పర్వశేషాన్ని ప్రారంభించిన విఱ్ఱన మొదటి మూడాశ్వాసాలు రాజరాజనరేంద్రునికి అంకితమైనవి కావడం వల్ల తాను పూర్తి చేయబోయే ముడున్నర ఆశ్వాసాలు అతనికే అంకిత మిచ్చి నన్నయ పేరు మీద ప్రకటించ దలిచాడు. ఇది నన్నయ పట్ల ఆయనకున్న భక్తిని, భారతం సంపూర్ణంగా విరాజిల్లాలనే ఆకాంక్షను చాటుతున్నాయి.

స్ఫురదరుణాంశురాగరుచి అన్న పద్యంతో ఎఱ్ఱన అరణ్య పర్వం బెళ్లవ అశ్వాసం మధ్య నుంచి ప్రారంభించారు. "ఏదేని కావ్యాన్ని ప్రారంభించేటపుడు శ్రీకారం చుట్టి రాయడం తెలుగు సాంప్రదాయం, ఇంకొకరి కావ్యము పూరిస్తున్నా 'ఆశీర్నమస్క్రియా వస్తు నిర్దేశాలలో ఏ ఒక్కటైన చేసి ముందుకు సాగే అవకాశం అక్కడలేదు. అయినా ఎఱ్ఱన, 'సరస్వతీగీత' అనే ఘట్టంలో "జంబన వాంబుజోజ్జ్వల కరాంబుజ శారదచంద్ర చంద్రికా సమం గృపజూడు భారతీ" అనే పద్యంతో దైవ ప్రార్థన చేసి రచన ప్రారంభించాడని, ఇది మూలంలో లేదని ఆరుద్ర తన సమగ్రాంధ్ర సాహిత్యంలో తెలిపారు.

ఎఱ్ఱన భారతభాగంలో మూడున్నర ఆశ్వాసాలలో 46 ఘట్టాలు ఉన్నాయి. చతుర్థాశ్వాసంలో 9. పంచమాశ్వాసంలో 12, వస్తాశ్వాసంలో 14, సమస్తమాశ్వాసంలో 11 ఉన్నాయి. ఎఱ్ఱన నే మహాభారత గద్యలో ఇచ్చిన ఈ విషయాల పట్టికలో ఇరవై మాత్రమే భారత వ్యక్తులకు సంబంధించిన సూటి కథాభాగాలు, మగితావి ధర్మరాజు పురాణ కాలక్షేపానికి చెందినవి. ఎఱ్ఱన మొత్తం 1595గద్య పద్యాలతో భారత శేషాన్ని పూరించాడు. ఇందులో మొదటి

భాగంలో నన్నయ శైలి, రెండవ భాగంలో క్రమంగా తిక్కన శైలి కనబడతాయి. 4. నృసింహపురాణము :

ఈ గ్రంథానికి 'నృసింహపురాణము' అనే పేరు లోకమిచ్చిందే కానీ కవి పెట్టింది కాదు. ఎఱ్ఱన దీనిని "లక్ష్మీ నరసింహావతారంబను పురాణ కథకు ప్రారంభం బెట్టిదనిన" అని వస్త్యంతముల తరువాతను పేర్కొన్నాడు. వీనిని బట్టి " లక్ష్మీనరసింహావతారము" అనే పేరే ఎఱ్ఱన ఈ గ్రంథానికి పెట్టినాడని స్పష్ట కోంది. కానీ 'నృసింహపురాణమనే పేరు స్థిరపడింది.

నృసింహావతార కథ బ్రహ్మాండ పురాణం నుండి గ్రహించినదే కాక తాను పెద్దల నుండి విన్న అంశాలను కూడా ఇందు పొందు పర్చినట్లుగా కవి చెప్పుకున్నాడు. బ్రహ్మాండాది. పురాణోక్తమయిన నరసింహావతార కథను అనుసరించి ఆహోబిల క్షేత్ర మహాత్మ్యమును వర్ణించే 5 ఆశ్వాసాల స్వతంత్ర్య ప్రబంధంగా దీనిని విమర్శకులు గుర్తించారు.

శ్రీనరసింహావతారానికి రంగస్థల అహోబిలము అవడం వల్ల గ్రంథం తుదిభాగంలో ఆక్షేత్ర సంస్థాపనం మహత్యం కొంత చెప్పబడింది. దీనిని బట్టి ఇది పాండురగ మహాత్మ్యాదుల వలె కేవల క్షేత్ర మహాత్మ్యమని పరిగణింపరాదు. నృసింహావతారానికి కారణ భూతమైన ప్రహ్లాద చరిత్రయే ఇందు కావ్య వస్తువు. ఐనా ప్రహ్లాద చరిత్ర మాత్రమే ఇందు కలదు. కాబట్టి

ప్రహ్లాద రక్షణ రూపమైన నృసింహావతారమే ఇందు ప్రభాతి వృత్తము అయినది ఈ శాన్యంలో కార్యకారణ విబద్ధత, ఏస్యైక్యము, ప్రబంధోచితములైన అష్టాదశ వర్ణనల్లోని పెక్కు, వర్లగలు కావ్యాంగాలుగా అలంకరింప బడ్డాయి..

బ్రహ్మాండాది. పురాణాల్లోని విషయాన్ని తీసుకొని 5 ఆశ్వాసాల్లో 804 గద్య పద్యాల్లో ఎత్తైన ఈ గ్రంథాన్ని రచించాడు. ఈ కావ్యంపై ననెచోడుని కుమార సంభవ ప్రభావం కన్పిస్తుంది. చిన్న కథను స్వీకరించి విపులమైన వర్ణనలతో ప్రబంధంగా రాసారు. సముద్ర వర్ణన (12 పద్యాలు) వైకుంఠ పురవర్ణన (13వ) నగరి వర్ణన (6వ) బ్రహ్మణాధిక్య వరగ (5వ) హిరణ్యకశిపుని తపోవర్ణన (11గద్య పద్యాలు) వసంత వర్ణన (16వ) వెన్నెల. వేసవి వర్ణనలు (245) అహోబిలక్షేత్ర మహిమ (38ప) ఈ ప్రబంధంలో కనబడతాయి.

ఎఱ్ఱన ప్రహ్లాదుడు, పోతన ప్రహ్లాదుడికి మూలమైనాడు. ఈ కన్నలిద్దరి వలన నరసింహావతారం. ప్రహ్లాద కథ ఆంధ్రదేశానికి అత్యంత ఆదరణీయాలైనాయి. పోతన ఎఱ్ఱనను ఎక్కడెక్కడ అనుసరించాడో విపులంగా వేలూరి శివరామశాస్త్రి చెప్పాడు. "కమలాక్షునర్చించు కరములు కరములు, శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ" .....

తండ్రి! హరిజేరు మనియెడి తండ్రి తండ్రి "భా.గ. 7-169) ఈ పద్యం పోతన భాగవతంలోనిది. దీనికి ఎఱ్ఱన పద్యాలు రెండు మూడు తోడ్పడ్డాయి. హరిభక్తుల తపము తపము హరిభక్తుల జపముజపము" అనే పద్యం, "వాసుదేవుని పాదవన రుహంబుల భక్తి తగదను తండ్రియు దండ్రిగాడు" అనే నిషేద రూపమగు పద్యం పోతనకు ఉపకరించాయి.

నృసింహ పురాణం చిన్నదే అయినా ఇందులోని కవిత్వం గొప్పది ఎఱ్ఱన భావుకతకు గొప్ప నిదర్శనం. వస్తైక్యము, వర్ణనా బాహుళ్యం, రసపోషణం అనే ప్రబంధ లక్షణాలు నృసింహ పురాణంలో ప్రస్ఫుటంగా ఉన్నాయి. పురాణేతిహాసాలు అనువదింపబడుతున్న నృసింహపురాణ కాలంలో, ప్రబంధ లక్షణ శోభితమై వెలసిన మహాకావ్యం ఈ కావ్యం రచనతో ఎఱ్ఱనకు ప్రబంధ పరమేశ్వరుడన్న చిరుడు సార్థక మయింది. ప్రబంధ పరమేశ్వరుడు :

ఎఱ్ఱన యుగం బిరుదులకు, ప్రయోగాలకు కవితాస్ఫూహకు, నవ్యచైతన్యానికి పేరు పొందింది. ఎఱ్ఱన ఆశ్వాసాంత గద్యల్లో తనను 'శంభుదాసునిగా" చెప్పుకొని గురుభక్తిని, శివభక్తిని ప్రకటించాం తప్ప చిరుదుల జోలికి పోలేదు. అయినా ఆయన తాత ఎఱపోతన నూరి 'ప్రబంధ పరమేశ్వరుడు

ఎఱ్ఱనను పొగిడాడు. ఆ తర్వాత అందరూ ఎఱ్ఱనను 'ప్రబంధ పరమేశ్వరుడిగా గుర్తించారు. గౌరవించారు. బిరుదును పరోక్షంగా చెప్పుకొని ఔచిత్యాన్ని పాటించిన వాడు ఎఱ్ఱన.

ప్రక్రియకు అనువైన రచనా బంధం ప్రసిద్ధంగా రాణించేట్లు ప్రపందించటం ప్రబంధ పరమేశ్వరత్వం, ఎఱ్ఱన పురాణ శైలి రాయగలడు. కావ్య శైలి కూర్చగలడు. ప్రబంధశైరి ప్రదర్శించగలడు. ఎఱ్ఱన బహురూప ఆనాటి ప్రజలకు గొప్ప వైచిత్రి. అపూర్వం అందుకే వారి బిరుదుతో సత్కరించారు.

ఎఱ్ఱన హరివంశంలో 'పురాణ కవితాశైలి'ని ప్రదర్శించాడు. ఇందులోని వస్తువు ఇతిహాసం, దీన్ని కథా కథన పద్ధతిలో రచించాడు. 'అరణ్య పర్వశేషము'లో 'కావ్య కవితాశైలిని ప్రదర్శించాడు. ఇందులోని వస్తువు ఇతిహాసం. ఉభయ పద్ధతిలో అనగా కథనపద్ధతి, వర్ణన పద్ధతిలో దీన్ని రచించాడు. దీనిలోని వస్తువు పురాతన వస్తువు. దీనిని వర్ణణాత్మక పద్ధతిలో రచించాడు. ప్రబంధ పరమేశ్వరుడనే బిరుదు ఎఱ్ఱనకు, హరివంకంతో వచ్చినా, అరణ్య పర్వశేషంతో ధ్రువపడింది. నృసింహ పురాణంతో ఉన్నత స్థాయికి చేరింది. ప్రబంధ పరమేశ్వరుని సూక్తి వైచిత్రి

హృదయాహ్లాదాన్ని, ఆశ్చర్యాన్ని కలిగించే చమత్కార రచన ఎఱ్ఱనలో ఉంది. అతని రచనల్లో సూక్తి వైచిత్రి నానా రకాలుగా వ్యక్తమవుతున్నది.. శ్రీనాథుడు "పరిఢవింతు ప్రబంధ పరమేశ్వరుని దేవ, సూక్తి వైచిత్రి నొక్కొక్క మాటు .అని పేర్కొన్నాడు. బక్కన. "చిత్ర కవిత్వ వాగ్వి భవబ్బంధింతు" డన్నారు. చింతలపూడి ఎల్లనార్యుడు", మృదు మధుర వచసింద"గా భావించాడు. ఇవన్నీ ఎఱ్ఱన కవితా గుణాలకు

తదనంతర కవులు ఇచ్చిన ప్రశంసలు ఎఱ్ఱన తన కవితా గుణంగా పేర్కొన్న "చతురోక్తి

పదంబులనే శ్రీనాథుడు 'సూక్తి వైచిత్ర' గాను జక్కన 'శబ్దవైచిత్ర' గాను పేర్కొన్నాడు.

ఏదైనా ఒకనీతినో, ధర్మాన్నో, న్యాయాన్ని సూటిగా సూత్రప్రాయంగా చెప్పినపుడు వాటిని సూక్తులని వ్యవహరించటం పరిపాటి. కాని కవిత్వంలో సూక్తి అనే పదానికి అర్థం అనంతం. , 'మనోజ్ఞంగా చెప్పబడిన మాట సూక్తి"రుచిరమై చమత్కారయుక్తమైన కూర్చు కూడా సూక్తి" అవుతుంది. సూక్తి వైచిత్రి అనగా భావనా శక్తిచే మనసును ఆకట్టుకుని మధుర చతురోక్తులచే లోకోత్తర చమత్కారము నిర్వహించి, హృదయ వికాసమును కల్గించుటయే' అని

విమర్శకులు నిర్వచించారు. ఉక్తి విశేషమే కావ్యమని ప్రాచీనాలంకారికుల మతము ఎఱ్ఱన ఉన్నత

సంస్కృతోత్తులతో 'చతురోక్తి పరంబు'లతో కావ్యాన్ని రచించినట్లు సూచించాడు. సూలభమైన

జాతీయాలతో, నుడికారాలతో, కూడి మనోజ్ఞమైన తెలుగు వారి సంభాషణా ధోరణిని స్ఫురింపజేసే

రచనకే ఎఱ్ఱన 'చేతుల్లోకి వదంబు' అని వ్యవహరించి ఉండవచ్చును. ఎఱ్ఱన రచనల్లో మూడు రకాల 'ఉక్తులు' కన్పిస్తున్నాయి. 'హరివంశంలో వృద్యోక్తులు, అరణ్య పర్వశేషంలో చతురోక్తులు. కృసింహపురాణంలో మదురోక్తులు ఉన్నాయని జి.వి. సుబ్రహ్మణ్యం చెప్పాడు.

హరివంశంలో 'శ్రీకృష్ణుని బాల్యక్రీడలు' వర్ణించే చోటు శైలి ఉదాత్తమైన హృర్యోక్తి మయం. "పాలు పాఠఁగా బోరగిలి పొన్ను నాల్గుమూ

లలకును వచ్చును మెలిఁగి మెలగి"

అరణ్య పర్వశేషంలో 'సావిత్ర్యుపాఖ్యానం"లో చుతుల్లో నిండిన శైలి రమణీయం.

"కన్నులు వచ్చి యెల్లికలు గద్దెని వృద్ధ నరేంద్రుఁడాత్మకుం" అనే పద్యంలో అంధుడైన అశ్వపతికి కన్నులు వచ్చాయి. చుట్టూ కలయజూడగా కుమారుడు కన్పించడు. అపుడా వృద్ధుని బాధ ఎఱ్ఱన అద్భుతంగా వ్యక్తపరిచాడు. అదే విధంగా నన్నయ, కుంతి కంటే ఎఱ్ఱన కుంతి భిన్నంగా కన్పిస్తుంది. ఆమె సూర్యునితో పలికిన పలుకులు

చతురోక్తికి నిదర్శనములు, ఇక నృసింహ పురాణంలో మధురోక్తి గుంఫనంతో అద్భుత రచనా నైపుణ్యాన్ని సంపాదించాడని ఎఱ్ఱన తాతగారి నోట చెప్పించుకున్నాడు.

"క్రైస్తవ కుంకుమద్రవనిపిస్త భుజాంతర భాగ విస్తుర" అనే పద్యంలో ఉదాత్త విభావ

వర్ణనలలో ఎఱ్ఱన సంస్కృత పదగుంఫనం ప్రదర్శించాడు. సంస్కృత ఆంధ్రోక్తులను పరిమళింప

చేయడమే ఆయన స్వభావం.

ఎజపోతనూరి ఎఱ్ఱన కవితలోని 'మధురోక్తి గుంభన' మును కూడా పేర్కొన్నాడు. నృసింహపురాణంలో హిరణ్యకశిపుని తపము చెఱుపి రమ్మని అప్సరసలను పంపే సందర్భంలో ఇంద్రుడు వారితో పలికిన పలుకుల్లోని మధురోక్తిని ఈ క్రింది పద్యం తెలుపుతుంది.

కేవలం పద్యాల్లోనే కాక గద్యంలో కూడా హృద్యమైన రచనచేయగణ ఈజీర్ణడు ఏ 'ఉదగ్ర భోగి భోగ మహాశ్వేత శయనీయంబునఁ గమనీయ

హిమశైల శృంగ సంగీతంబగు

అత్యాదిగ సుమారు 88 వచన పాదాలలో నారాయణుని చరణాల నుండి శిరస్సు వరకూ గల సకలావయవాలను, ఆభరణాలను, ఆయుధాలను, చేష్టలను ఎఱ్ఱన సాలంకారంగా భావ గంభీరంగా, ప్రౌఢ ప్రబంధ శైలిలో వర్ణించాడు.

ఈ విధంగా ఎఱ్ఱన 'చతురోక్తి పదంబు' లతో కావ్యాన్ని రచించి తన భావనాశక్తి చే పాఠకుల మనస్సు నాకట్టుకొని లోకోత్తర చమత్కారము నిర్వహించి హృదయ వికాసాన్ని కలిగించారు. ఇదే అతని సూక్తి వైచిత్రి.

ఎఱ్ఱన కవిత్వంలో కవి ప్రౌఢోక్తులుగా కానవచ్చే చతుర మధురోక్తులే ప్రబంధ యుగంలో స్వతంత్ర ప్రతిపత్తిని గడించి వక్రోక్తి, అతిశయోక్తి, సహోక్తి, వినోక్తి, సమాసోక్తి, స్వభావోక్తి, వ్యాజోక్తి మొదలైన భగ్యంతరాలను పొంది అలంకృతోక్తులుగా రకరకాల పోకడలు పోయాయి. తరువాతి కవులకు ఈ విధంగా మార్గదర్శకుడయ్యాడు. కాబట్టి ఎఱ్ఱన యుగకర్త' కాగలిగాడు.

చదవదగిన గ్రంథాలు:

1. తెలుగు సాహిత్య సమీక్ష జి. నాగయ్య

2. ఆంధ్ర సాహిత్య చరిత్ర- పింగళి లక్ష్మీకాంతం. 3. సమగ్ర ఆంధ్ర సాహిత్యం ఆరుద్ర.

ప్రశ్నలు:

1. ఎఱ్ఱన రచనల పూర్వాపరాలను పరిశీలించండి..

2. ఎఱ్ఱన అరణ్య పర్వశేషాన్ని పూరించాడా' చర్చించండి.

3. ఈ క్రింది వానిని వివరించండి.

1. రామాయణం

2. హరివంశం

4. ప్రబంధ పరమేశ్వరుడు 5. ఎబ్బన సూక్తి వైచిత్రి.

3. నృసింహ పురాణం

నాచన సోమనాథుడు నవీన గుణ సనాధత్వం

డా|| ఎస్. రాజేశ్వరి

ప్రవేశిక : నాచన సోముని జననం, వంశం, జన్మస్థలం, ఇతని బిరుదులు, రచనలు, రచనల వైశిష్ట్యం, విశేషాంశాలు, ఎఱ్ఱన సోమనల హరివంశం. తులనాత్మక పరిశీలన నాచన సోమన బిరుదులు సామంజస్యం మొదలైన అంశాల గురించిన చర్చ ఈ పాఠంలో ఉంటుంది.

నాచన సోముని జననం :

కాకతీయ సామ్రాజ్య పతనానంతరం, తురుష్కుల పాలైపోయినదే పోగా మిగిలిన ఆంధ్రభాగంలో అద్దంకిలో రెడ్డి రాజ్యం, చకొండలో వెలమ రాజ్యం, విజయనగరంలో విజయనగర సామ్రాజ్యం స్వతంత్రంగా వెలసినాయి. వీటిలో రెడ్డిరాజ్య స్థాపన తర్వాత సుమారు పది సంవత్సరాలకు విద్యారణ్య యతీంద్రుల ఆశీస్సులతో హరిహరరాయ, బుక్క రాయలనే సోదరులు తుంగభద్రా తీరంలో విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు. ఈ రాజ్యమే క్రమక్రమంగా దక్షిణ భారత దేశమంతటా వ్యాపించి విజయనగర మహా సామ్రాజ్యమైనది.

రెడ్డి రాజ్యానికి ప్రథమాన కవి ఎఱ్ఱాప్రెగడ అయినట్లు, విజయనగర సామ్రాజ్యానికి ప్రథమ కవి నాచన సోమనాథుడు అని చెప్పవచ్చును. నాచనసోముని కాలాన్ని గురించి పండితుల్లో భేదాభిప్రాయాలున్నాయి. బుక్కరాయలు పెంచుకలదిన్నె అనే గ్రామాన్ని నాచన సోమునికి అగ్రహారంగా ఇచ్చినట్లు ఒక శాసనం ఉంది. అది పెంచుకల దిన్నె శాసనం'. ఇది 1344 నాటి దాన శాసనం. ఈ దాన శాసనం ఆధారంగా సోముని కాలం, వంశం, జీవించిన ప్రదేశం, ఆశ్రయమిచ్చిన రాజు గురించి వివరాలు తెలుస్తున్నాయి. ఆ ప్రకారంగా క్రీ.శ. 1340 ప్రాంతంలో నాచన సోమన ఉత్తర హరివంశాన్ని రచించాడని, అతని కాలం 1300 నుంచి 1380 మధ్య ఉండవచ్చని విమర్శకులు నిర్ధారించారు. కాగా ఎఱ్ఱన కంటే సోమన సుమారు ఇరవై సంవత్సరాలు చిన్నవాడని సమకాలీకుడని ఊహించారు.

'ఆపస్తంబ సూత్రుడు, భారద్వాజ గోత్రుడు, యజుశ్శాఖా బ్రాహ్మణుడు, నాచన వంశాంబుధి చంద్రుడు నాచన సోముడు అని పెంచుకల దిన్నె శాసనంలో ఉంది. ఇంతకు మించి నాచన

సోముని తల్లిదండ్రులు, స్వగ్రామం మొదలైన విషయాలు ఆ శాసనంలో లేవు. అందువల్ల సోముని గురించి సంపూర్ణమైన వివరాలు లభ్యం కావడం లేదు. అయితే అతని రచనలోని మాండలికాన్ని బట్టి, పెంచుకల దిన్నె కడప ప్రాంతంలో ఉండడాన్ని బట్టి అతడు రాయలసీమ. ప్రాంతం వాడని కొంత మంది నిర్ధారించారు.. బిరుదులు:

నాచనసోమన 'ఉత్తర హరివంశాన్ని' రచించాడు. ఆ గ్రంథం ఆశ్వాసాంత గద్యంలో

అతను తన గురించి, తన కవితా గుణాల గురించి చెప్పుకున్నాడు. "శ్రీమత్సకల భాషా

భూషణ, సాహిత్య రస పోషణ, సంవిధాన చక్రవర్తి, సంపూర్ణ కీర్తి, నవీన గుణ సనాధ, నాచన

సోమనాథ ప్రణీతంబైన ఉత్త హరివంశంబు" ఇందులోని బిరుదులన్నీ ఆయన కావ్య ప్రతిభను

తెలుపుతున్నాయి. అవేకాక పెంచుకలదిన్నె శాసనంలో కూడా నాచన సోముని గుణాలను

తెలిపే విశేషణాలు ఉన్నాయి. "సకలాగమ వేదియును అష్టాదశ పురాణాభి ర్ధార్థ వేరియును

అష్టభాషా కవిత్వ శ్రీయుతుడును, విశేషించి మహా కవియు సకలా గమవేదియు నగు

సోమయాఖ్యునకు. ' అని ఆ శాసనంలో ఉంది. ఇందులోని విశేషాణాలు సోమన పాండిత్యాన్ని

తెలిపేవి. ఈ రెండు ఆధారాల నుంచి నాచన సోముని గురించి తెలిపే సాహిత్య విషయాలను

బేరీజు వేయవచ్చు.

1. సకలాగమవేది

2. అష్టాదశ పురాణాల అభిజ్ఞాతార్థవేది

3. అష్టభాషా కవిత్వ శ్రీయుతుడు

4. శ్రీకాశీ విజిత సంపద గలవాడు. 5. సకల భాషా భూషణుడు

6. సాహిత్య రస పోషణుడు

7. సంవిధాన చక్రవర్తి

8. సంపూర్ణ కీర్తి

9. నవీన గుణ సనాథుడు.

ఈ పట్టిక వల్ల నవ విశేషణాలున్న వాడు నాచన సోమనాథుడు అని తెలుస్తోంది. వీనిలో 1 నుంచి 5 వరకు ఉన్నవి సోమన పాండిత్య ప్రకర్షణకు నిదర్శనాలు, 6 నుంచి 9 దాకా ఉన్నవి అతని కవిత ప్రజ్ఞకు దర్పణాలు, వీనిలో సంపూర్ణ కీర్తి అనే విశేషణాన్ని తీస్తే మిగిలిన మూడు సోమనకు ఉన్న బిరుదులుగా గుర్తించవచ్చు. అవి ఆయనే స్వయంగా తన

కవిత్వాన్ని గురించి చెప్పుకున్నవి.

సాహిత్య రసపోషణుడు, సంవిధాన చక్రవర్తి. నవీన గుణ సనాథుడు అనే మూడు

బిరుదులు ఆయనకున్నట్లు స్పష్టమవుతుంది. వాచన సోమన రచనలు- వైశిష్ట్యం:

లాక్షణికులు, సంకలన కర్తలు ఉదహరించిన పద్యాన్ని బట్టి, వాచన సోముని కృతులు 3 ఉన్నట్లుగా ఆరుద్ర నిర్ధారించారు. అవి- ఉత్తర హరివంశం. అది పురాణం లేదా ఆదిత్య పురాణం, వసంత విలాసం. ఈ మూడింటిలోనూ ఉత్తర హరివంశం' మాత్రమే నేడు లభ్యమవుతోంది. తక్కిన రెండూ అలభ్యాలూ, వానిలోనివి అని చెప్పబడుతున్న పద్యాలు కొన్ని మాత్రమే లభ్యమవుతున్నాయి.

నాచన సోముని కవితా యశస్సుకు కారణ భూతమైనది ఉత్తర హరింవంశము. ఇతడు హరివంశాన్ని 'పూర్వ హరివంశము, 'ఉత్తర హరివంశము' అనే పేర్లతో రచించాడని అందులో మొదటిది లుప్తమై పోగా ఉత్తర హరివంశము మాత్రమే మిగిలిందని కొందరంటారు. వారి

ఊహకు ఆధారాలివి: 1. ఉత్తర హరివంశంలో ఇష్టదేవతాస్తుతి, అవతారికా భాగములు లేవు.

2. కథా ప్రారంభంలో ఉన్న "హరివంశ ప్రథమ కథాం

తరమునఁగల మితలెల్లఁ దప్పకమదిలోఁ

దిరమయ్యెఁగర మీదలి.. * ఈ పద్యం పూర్వభాగాన్ని స్మరింపజేసేదిగా ఉంది. కానీ ఈ ఉత్తులంతే బలమైనవి కావు. ఎందుకంటే ఈ గ్రంథానికి అవతారిక అనావశ్యకమని, ఇది తిక్కన కవిత భారతానికి పరిశిష్ట భాగంగా గ్రహించాలని కవి భావించినట్లు గద్య పంక్తులున్నాయి.

"ఇది శ్రీమదుభయ కవిమిత్ర కొమ్మనామాత్య, పుత్రబుధా రాధ్య విరాజ తిక్కన సోమయాజి ప్రణితంబైన శ్రీ మహా భారత కథానంతరంబున శ్రీ మత్సకల భాషా భూషణ ..... సోమనాథ ప్రణితంబైన యుత్తర హరివంశంబునందుఁ బ్రథమాశ్వాసము" ఈ గద్యం ప్రకారం. 'తిక్కన రచించిన భారతానికి పూరణంగా తన గ్రంథాన్ని భావించాలని కవి మనోభావం. పక్కన తన భారతాన్ని హరిహరనాథునికి అర్పించినట్లే తాను కూడా ఆదేవ దేవునికే తన గ్రంధాన్ని అంకితమిచ్చారు. అటువంటప్పుడు ఈ గ్రంథానికి అవతారిక జనాపశ్యకమని భావించటం సహజమే.

3. పూర్వాంధ్ర లక్షణ కర్తలు హరివంశము అని సోమన గ్రంధాన్ని వ్యవహరించియున్నారు.

సోమన హరివంశాన్నంతా పూర్తి రాసి ఉంటే అందులోని రెండు భాగాలకు పూర్వభాగం, ఉత్తర భాగం అనే పేర్లు పెట్టియుండాలి. కానీ పూర్వహరివంశం, ఉత్తర హరివంశం అని పేర్లుపెట్టి ఉండడు. "హలపాణి మహిమను చెప్పంగలవారెవ్వరు"... అన్న పద్యంలో తాను

కృష్ణావతార మహిమలు కొన్నే చెప్పదలచితిననీ తాను చెప్పక విడిచిన వాటిని ఇతర పురాణకథల వలస తెలిసికోవాలని కవి ఈ పద్యంలో చెప్పినట్లు తెలుస్తోంది. హరివంశోత్తర భాగంలో కృష్ణునకు సంబంధించిన కొన్ని కథలనే చెప్పి ఉండడం చేత సోమనాథుడు తన గ్రంథానికి ఉత్తర హరివంశం అని పేరు పెట్టాడు. పూర్వభాగం రచింపలేదని చాలామంది అభిప్రాయం. పూర్వభాగంలో బాలకృష్ణ లీలాకథనం కాక తక్కిన భాగమంతా నీరసంగా పౌరాణిక విషయాలతో నిండి ఉంటుంది. సాహిత్య రసపోషణ అనిపించుకున్న సోమన ఆ నీరస ఘట్టాన్ని రచించి. మన ఈతని చిత్తప్రవృత్తి కూడా వాటిని అంగీకరించదు. ఉత్తర హరివంశంలోని కథాంశం:

నాచన సోమన హరివంశం నుండి శ్రీకృష్ణునకు సంబంధించిన రససమంచితములయిన ఆరు కథల్ని గ్రహించి ఉత్తర హరివంశం' అనే పేరుతో ఆరాశ్వాసముల ప్రబంధాన్ని రచించాడు.

ప్రథమాశ్వాసం

ద్వితీయాశ్వాసం

విప్రకుమార రక్షణ, రుక్మిణి పుత్రదానం చేయమనడం, కృష్ణుని తపోయాత్ర, ఘంటాడి కర్ణుడి కథ. శివకేశవుల సమాగమము.

తృతీయాశ్వాసము

చతుర్థాశ్వాసము

హంసడిభకోపాఖ్యాన బాణాసురవృత్తాంతం

పంచమాశ్వాసము

కృష్ణుడు సంతానార్థియై కైలాసమున శివునిచే వరము .

పొందుట, పౌండ్రక వాసుదేవుని దాడి, సంకుల సమరం.

ఉషా పరిణయం సంస్కృత హరివంశంలోని చాలా విషయాలను సోమన అనువదించలేదు. సంస్కృత హరివంశంలో మూడు పర్వాలున్నాయి. హరివంశ పర్వంలో సృష్టి ప్రకారం, మన్వంతరాలు, సూర్యవంశ వృత్తాంతాలు ఉంటాయి. 'విష్ణు పర్వం'లో శ్రీకృష్ణుని చరిత్ర సంపూర్ణంగా ఉంటుంది. ఇందులో రెండు భాగాలు. పూర్వభాగం పారిజాతాపహరణం దాకా ఉంది. ఉత్తర భాగం ఉషా పరిణయం దాకా ఉంది. ఇక మూడవ పర్వమైన 'భవిష్య పర్వం'లో చాలా గాథలు ఉన్నాయి. ఇందులో జమేదయ వంశవర్ణన, భూతోత్పత్తి ప్రకారం, యజ్ఞ కర్మఫలం, మధుకైటభ సంహారం, అవతార ప్రశంస, శ్రీకృష్ణుని కైలాస యాత్ర, ఘంటాకర్ల వృత్తాంతం, పౌండ్రక వాసుదేవుని కథ, హంసడిభకోపాఖ్యానం ఉన్నాయి. సోమన ఉత్తర హరివంశం అని పేరు పెట్టినా ఇందులో జరాసంధుడు, మధుర మీద దండెత్తడం, రుక్మిణీ పరిణయం, పారిజాతాపహరణం తెనిగించలేదు. పురాణమంతా అనువదించకుండా కొద్దిపాటి కథలు మాత్రమే తీసుకొని ప్రబంధాలు రచించడం ఇతనితోనే మొదలయింది.

రచనా వైశిష్ట్యం :

నాచన సోముని తెలుగు కవులలో ఉత్తమోత్తమ వర్గంలో ఒకనిగా విమర్శకులు పేర్కొంటారు. తిక్కనకు సాటిరాగల కవి ఇతనొక్కడే అని వారిలో కొందరి అభిప్రాయం. తిక్కన వలె ఇతడు కూడా గ్రంథాన్ని హరిహరనాథునికి అంకితం చేయడమే కాకుండా రచనలో కూడా. తిక్కనను అనుపరించాడు.

1. తిక్కనవలె ఇతడు అలతి అలతి పదాలతో అర్థవంతమయిన మహాకావ్యాలను రాయగలడు. 2. రెండు మూడు వాక్యాలతో పాత్రల స్వరూప స్వభావాల్ని సునాయాసంగా చిత్రింపగలడు.

3. యుద్ధాలను, రాయబారాలను నడపడంలో తన లోకానుభవాన్ని, నీతి విశారదను వ్యక్తపరచగలడు.

4. భావాన్ని అనుసరించి భాషా గతిని మార్చగలడు. 5. జాతీయాల కోసం లోకవ్యవహార భాషనే ఎక్కువగా వాడగలడు.

ఈ లక్షణాల వలన నాచన సోముని తిక్కనకు సాటి అని విమర్శకులు నిర్ణయించారు. సోమన నింసార్థాన్ని కూడా ఉక్తి వైచిత్రితో సుందరంగా చేయగలరు. ప్రతి పద్యంలోనూ ఏదో ఒక కావ్యగుణం వ్యక్తమవుతూ ఉంటుంది. ఇది ఈతని విశిష్టత. ఈతని భావానికి తీవ్రమయిన పరుగే కాని మంద గమనం లేదు. ఇతనిది ఉద్రిక్త స్వభావం. అది తన రచనలో కూడా కనిపిస్తుంది. పుత్రబిక్ష కోసం వచ్చిన బ్రాహ్మణుడు శ్రీకృష్ణునితో నీవు నేడు రాక రేవు వచ్చిన యెడల 'ఆశిశువింతలో మాడిననేమి సేయుదువు? మంత్రపు నీళ్ళు సల్లవచ్చెదే?" అని అనుటలో ఆ బ్రాహ్మణుని దుఃఖమే కాక కవి ఉద్రిక్త స్వభావం కూడా కనిపిస్తుంది.

ప్రథమాశ్వాసంలోని 'నరకాసురోపాఖ్యానం' తక్కిన కథలకంటే ఉత్తమోత్తమంగా ఉంది.

దాని తరువాత పేర్కొనదగినది 'హంస డింభకోపాఖ్యానం.

నరకుని కథలో ఊర్వశీ నరకాసుర సంభాషణం తిక్కన రంభారవాణ సంవాదానికి ప్రతిబింబం. ఈ కథలో ఇరువురూ దేవవేశ్యలే అయినా వారికి కొంత భేదముంది. రంభ కంటే ఊర్వశి చాకచక్యం గలది. ఆమె నరకునితో చాకచక్యంగా సంభాషించి అతనికి చిక్కకుండా తప్పించుకోవడమేగాక కపటోపాయంతో ఆ రాక్షసుని ఆత్మ వినాస హేతువయిన కార్యానికి పురి గొల్పింది. హవిర్భాగ హరణార్థమై ఋషులను భాదించుటయే కృష్ణుని నరక సంహార సంకల్పానికి ప్రథమ కారణం. నరకాసురోపాఖ్యానంలో ఊర్వశి నటించిన ఈ రంగమే ప్రాణవంతమైన ప్రథమ ఘట్టం. రెండవది సత్యభామ నరకునితో యుద్ధం చేయుట. కృష్ణుడిచ్చిన విల్లును తీసుకొని ఉదరముపై నిల్చి నానేర్చు చూడుమని ప్రియునిపై ఒక చూపు, నాళ్లు చూడమని రిపుపై ఒక చూపు విసురుతూ ప్రణయ రసాసారము శౌర్య రసాసారము మేళవించి భయంకర రూపద్వయాన్ని ఏకత్ర మేళవించి ప్రదర్శించడం సోమన రూపచిత్ర కౌశలమే. ఇది అతని "సాహిత్య రసపోషణం" బిరుదును సార్థకం చేసే

గుణాల్లో ఒకటిగా పేర్కొనదగినది. ఈ ఘట్టం భాగవతంలో పోతనకు అనుకరణ ప్రాయం అయినది.

హంస డింభకోపాఖ్యానం వీరరస ప్రధానమైన ఒక ప్రత్యేక కావ్యంగా పేర్కొనదగిన

ఉపాఖ్యానం. సోమన ఇక్కడే తిక్కన యుద్ధ వర్ణనలకు ప్రతిచాయలుగా యుద్ధ వర్ణనం చేశాడు. జనార్ధనుని రాయభారం భారతంలోని సంజయ రాయభారానికి సోదరప్రాయమనదగింది.

సోమన ప్రాంతమందున్న శుద్ధ మాండలికి పదాల్ని బహుళంగా వాడాడు. అది అతని ప్రాంతీయాభిమానానికి నిదర్శనం. సంస్కృత పద ప్రయోగంలో కూడా మారుమూల ప్రయోగించడం, వాక్యయోజనలో వింతలు, విశేషాల్ని కల్పించడం అతని పాండిత్యానికి దర్శనం.

నరకాసురుని చేతిలో పరాజితుడైన యముడు వెనుదిరిగి చూడకుండా పారిపోవుటను సోమన 'ఇట్టిక నూడిన వాడిపోకను ఉపమానంగా తీసుకున్నాడు. ఇట్టిక సూడిన వాడనగా, అటు యానమునకు నిప్పు పెట్టినవాడు. వాడు నిప్పు పెట్టి వెనుదిరిగి చూడకుండా పోవుట ఆచారం. ఈ ఉపమానం అందంగా ఉంది. కానీ విప్పి చెప్పిన కానీ బోధపడదు. సోమన పాండిత్యానికి, ఊహకు నిదర్శనమిది...

వేల పంటలఁ గొయ్యలు చెప్పుఁగాదొ? ఇది ఒక అర్థాంతర వ్యాసం. పండిన చేసు కోసిన తరువాత. నేలమీద మిగిలిన మొదలి భాగాలను 'కొయ్యలు' అని రాయలసీమ ప్రాంతంవారంటారు. కోస్తాలో 'మోడులు' అంటారు. చేను బాగా పండితే మోడు లావుగానూ, వంటకుంటే మోడు సన్నగానూ ఉంటుంది. జానపద జీవితం నుండి ఈ తీసుకోవడం, అందులోనూ మాండలిక పదాల్ని గ్రంధస్తం చేయడం అతని ప్రాంతీయాభిమానాన్ని నిదర్శనం. ఇటువంటివే ఎన్నో జాతీయాలు, సామెతలు, పదబంధాలు మాండలికమైనవి ఉన్నాయి. ఎంత దరిగిన మిరియాలు జొన్నలంత చేయవా, కొర్రెవ్వడింటి కంబముస్సేన్, శిరసుండగా మోశాలను సేనలు పెట్టుట చిమచిటుకనుట, పారెడు బండ్లకు గాళ్ళు సావగా, చిట్టణాలకు తనగుడి, నాలుక ఆడని పాట, జుక్కాకులో రాయడం వంటి పలుకుబళ్ళు ఎన్నో ఇతర రచనలో లభిస్తాయి. ఈ విధంగా సోమన రచనలో పాండిత్య ప్రకర్షికాక,

స్వచ్ఛమైన రాయలసీమ మాండలికత కూడా ఉండడం అతని నవీన గుణానికి రసదృష్టి నిదర్శనం.

ఎఱ్ఱన సోమనల హరివంశం తులనాత్మక పరిశీలన:

సోమన ఉత్తర హరివంశంలోని ప్రధాన రసవంతమైన కథలు నరకాసురవధ, శ్రీకృష్ణుడు మృతుడైన బ్రాహ్మలు బాలుని బ్రతికించుట, శ్రీకృష్ణుడు సంతానార్థియై కైలాసమునకేగి శివునిచే వరము పొందుట, పౌండ్రక వాసుదేవుని సంహారం, హంసడిభకోపాఖ్యానం, ఉషాపరిణయం అనే ఆరింటిలో ఒక్క హంస డింభకోపాఖ్యానం తప్ప తక్కిన కథలైదును ఎఱ్ఱన హరివంశం ఉత్తర భాగంలోనివే. ఎఱ్ఱన, సోమనల గ్రంధాలకు మూలం ఒకటే అవడం వల్ల అనువాద తారతమ్మ పరిశీలనకు హేతువు అయ్యింది..

అనువాద తారతమ్యం:

నన్నయ తిక్కనాదుల ప్రాచీనుల మార్గాన్నే తాను అనుసరిస్తున్నట్లు ఎఱ్ఱన చెప్పాడు.

అరణ్య పర్వశేసంలో ఎఱ్ఱన మూలాన్ని అనుసరించినా హరివంశంలో కొంత స్వేచ్ఛను తీసుకున్నారు. శ్రీకృష్ణుని బాల్య క్రీడలు, గోపాలకుల జీవితం, నీలాసుందరి పరిగాయం మొదలయినవి అమూలకాలు, అనువాదంలో ఎఱ్ఱన మూలంలోని కొన్ని భాగాల్ని వదిలాడు. హంస డింభకోపాఖ్యానం,

ప్రభావతీ ప్రత్యమ్నం, పట్టరవధ ఇత్యాది కథల్ని అనువదించలేదు. పారిజాతాపహరణాన్ని

సంగ్రహించాడు. అమూలకాల్ని తెచ్చాడు. ఈ విధంగా అనువాదంలో ఔచిత్యాన్ని పాలించాడు. సోమన సర్వతంత్ర స్వతంత్రుడు అయినా ఒక నిర్ణీత ధ్యేయంతో ఉత్తర హరివంశాన్ని రచించాడు. తన కావ్యంలో శ్రీకృష్ణుడు నాయకుడు. అతని దుష్ట శిక్షణ, శిష్టరక్షణాది రూపమైన విశ్వశ్రేయాన్ని వర్ణించేది ఉత్తర హరివంశం. ఈ ధర్మానికి వెలితియైన కథలు, ఎంత మనోహరంగా ఉన్నా వాటిని అనువదించలేదు. ప్రధానమైన

ఇతిహాస ఘటనల్ని, తత్వోపదేశ విషయాల్ని. ప్రాచీన, ధర్మాల తత్త్వ విషయాల్లోనూ సోమన మూలానుసారంగా అనువదించాడు. అంతేగాక మూలంలోని సూచనప్రాయంగా ఉన్న సంఘటననుగానీ, శ్లోకాన్ని గానీ, వాక్యాన్ని గానీ ఆధారంగా గ్రహించి దానికి విపులాకృతిని ఇచ్చాడు. ఈ విధంగా సోమన ఔచిత్యవంతంగా మూలాన్ని అనువదించాడు.

ఎఱ్ఱన కుదింపు సోమన వినతరింపు:

1. ఊర్వశీ నరకాసుర సంభాషణము రసాభాస సల్లాపం. దీనిని ఎఱ్ఱన హరివంశంలో రెండు పర్వాలలో గంభీరంగా మధురంగా సంక్షేపించాడు. "వరుణుంబోలతి నరపుంజడిసితినా అని సంక్షిప్తంగా వర్ణించారు. ఈ ఘట్టాన్ని సోమన 25 పద్యాల్లో సంవిధాన చాతుర్యంతో విస్తరించి చూపినాడు. ఉత్తర హరివంశంలోని ఊర్వశీ నరకాసుర సంభాషణం జరగడమే యుద్ధానికి ఆధారభూతమైన ఘట్టం. అందుకని సోమన విస్తరించాడు. అయితే ఇది రషాభావ ఘట్టం. అందువల్లే ఎఱ్ఱన సంక్షేపించాడని విమర్శకుల అభిప్రాయం కానీ ఈ ఘట్టాన్ని సోమన విస్తరించి సంకాసురున్ని ఆత్మ వినాశ హేతువయిన కార్యానికి పురిగొల్పడాన్ని చక్కగా రచించాడు. ఊర్వశి నటించిన ఈ రంగమే ప్రాణవంతమయిన ప్రథమ ఘట్టం.

ప వృత్తాంతంలో నరకుడు వేసిన బాణం వలస కృష్ణుడు సూక్చపోక అపుడు సత్యభామ వరకునితో యుద్ధం చేయుట ఇందలి రెండవ ఘట్టము. ఈ కాలగర్భంలో సత్యభామను సోమనాథుడు ఈ విధంగా గర్జించాడు.

"అరిఁబామన్ హరిఁజూచఁ జూచుకములం చందండమందారకే

సరమాలామకరంద బిందు సలిలస్యందంబు లందంబులై

తొరుగంబయ్యెద కొంగొకింత దొలఁగం దోడ్తో శరాసారమున్

దరహాసామృత పూరముం గరియుచుం దన్వంగి కేళిగతిన్"

నాచన సోమనాథుడు ఈ పర్వంలో సత్యభామయందు మనోహర భయంకర రూప ద్వయాన్ని ఏకత్ర మేళవించి ప్రదర్శించినాడు. ఈ రూప చిత్రణ వల్లనే సోమనాథుని 'సాహిత్య రనపోషణ' బిరుదు. సార్థకమవుతోంది. నాచన సోమునిపై పద్యభావాన్ని పోతన భాగవతంలో ఈ విధంగా అనువదించి యున్నాడు.

"పరుఁజూచున్ వరుఁజూచు నొంప నలరింపన్ లోషరాగోదయా వింత భ్రూకుటి మందహాసములతో వీరంబు శృంగారమున్ జనగన్ గన్నుల గొంపు సొంపు బరగన్ జండాస్త్ర సందోహమన్ నరసాలోక సమూహమున్ జంద్రాస్య హేలాగతిన్"

ఎఱ్ఱన విస్తరణ - సోమన కుదింపు

ఎఱ్ఱన హరివంశం ఉషాపరిణయకథలో ఉత్తమ పవిత్ర శృంగార మూర్తిని దర్శించి ప్రదర్శించాడు. నూతన దంపతులైన ఉషా అనిరుద్ధుల ప్రథమ సమాగమంలో వారి ప్రణయ మాధుర్యాన్ని అతి సుకుమారంగా. నాగరికంగా ఎఱ్ఱన చిత్రించాడు. "కలలోన నొండొరుఁ గలసిన యప్పటి యానంద పూర్ణ ధన్యత్వములును" అనే పద్యంలో విపులీకరించాడు ఎఱ్ఱన.

ఈ భాగాన్నే సోమన సంక్షేపించిన ఉపాకన్య 'కలలోఁగుమారుఁడొకఁడేమో చేసి నందాల్ని పెంపేదన్ దిగ్గన మేలు కాంచి".... అంటూ వంక డు.

'ఏమో చేసి' అని సోమన ఒక్క మాటలో బ్రిజ్ విషయాన్ని ఎఱ్ఱన విస్తరించి రచించాడు. 'కలలోన నయ్యంతి గదిని మోమున నవ్వుగడ కొత్త దియ్యని పలుకు వలికి" 7 వ ఆశ్వాసంలో 96 నుంచి 99 పద్యాల వరకు ఈ భాగమే విస్తరించియుంది.

తపు పుట్టిన ముగ్గురు మగబిడ్డలు పుట్టుకతోనే మరణించగా ఈసారి కాన్పునల పాల కృష్ణునితో మొర పెట్టుకుంటూ బ్రాహ్మణుడు భోదించడాన్ని సోమన కరుణ రసపూరితంగా వర్ణించాడు. "తడియెత్తు చీరతో దారి కొలిగిఁ జేర్చి చూపంగఁగన్నాథ జూడనైతి".... అంటూ బ్రాహ్మణుని వేదన కరుణారసాత్మకంగా ఉంది.

ఉటాథలబద్ధుడగు బాలకృష్ణుడు రోటిని జమిరి ముద్దుల నడుమ ఈడ్చుకొనిపోగా ఈ చెట్లు కూలినవి. అప్పుడు కొందరు గోపికలు సంభ్రాంతలై పారివచ్చి యశోదతో వర్ణించే విధానాన్ని ఎఱ్ఱన ఎంతో రసవంతంగా వర్ణించాడు. "ఎక్కడి బిడ్డ నీకు విటులెంతయుఁగ

డి వేయుగంబులం" అన్న పద్యం ఇందుకు నిదర్శనం.

ఉత్తర హరివంశంలో అనిరుద్ధుడు చిత్రరేఖచే అపహరింపబడగా అతని ఆడువారు. 'చెంగమ్మ విరులలోఁజించు తేనెలుచోలి, గన్నుల భాష్పాంబు కణములడం' అన్న పద్యంలో దుఃఖించడాన్ని సోమన కరుణారసదృక్పథంతో రచించాడు.

పై పద్యాల్లోని ఏడుపు సన్నివేశము ఎఱ్ఱన సోమనల రసదృష్టికి తార్కాణం. సోమన పద్యంలో చమత్కారం ఎక్కువగానూ, ఎఱ్ఱన పద్యంలో సంక్రమం ఎక్కువగానూ కనిపిస్తుంది. యశోద వెంటనే ఎఱ్ఱన కూడా పరుగులెత్తినట్లు పాఠకులను కూడా పరుగులెత్తించినట్లు ఉంది. సోమన పద్యమందలి "చెందమ్మి విరులలోఁ జిందు తేనెలు మొదలయిన భావాలు ఉదారములు మరియు చమత్కార జనకములు,

దండయాత్రలు, నగర సంరక్షణలు ద్వంద యుద్ధములు మొదలయినవి మరియు సేవాకార్య వర్ణనలు చేయుటలో సోమన దిట్ట. ఇతను నాగరాజన మర్యాదలెరిగిన మేటి. ఇతను వర్ణించు వేట, వనవిహారం, ద్యూత క్రీడలు అందుకు తార్కాణం. రాజాస్థాన ప్రవేశమున్ననూ ఎఱ్ఱను నగర జీవితం కంటే జానపద జీవితాన్ని చిత్రించాడు. గోకుల జీవితం, పశుకాపరుల పల్లీయుల పొట్లు, వారి విహారాలు, వలసలు మొదలయినవన్నీ ఎఱ్ఱన హరివంశంలో అద్భుతంగా చిత్రించబడినవి.

ఈ విధంగా ఎఱ్ఱన, పోమనల భారతమ్యం నిర్ణయం చేయుటకు వారి వారి పద్యాలను పోల్చిచూచుట చాలదు. ఒక చోట ఒకరి పద్యం, వేరొకచోట ఇంకొకరి పద్యం మేల్తరంగా ఉంటాయి. కాబట్టి కవితా సృష్టికి మూలభూతమైన కర్తృమనోధర్మము, చిత్తసంస్కారము, అంతరచ్ఛక్షి ప్రమాణములుగా గ్రహించి ఎఱ్ఱన, సోమనాథుల కవితా తారతమ్యము

చేయాలని పింగళి లక్ష్మీకాంతంగారు వివరించారు. సోమన రసభావము, ఆవేశము విశృంఖల విహారం చేస్తుంది. ఎఱ్ఱన భావం సత్యసంయమితమైనది. ఎఱ్ఱన కలిగించే పారవశ్యం కొన్ని ఘట్టాలకు మాత్రం పరిమితం. సోమన కలిగించే ఆశ్చర్యం ప్రతిపద్యంలోను కానదగును. యుద్ధతి వర్ణనల్లో సోమన పై చేయి. జనజీవిత చిత్రణలో ఎఱ్ఱనది పైచేయి. ఎఱ్ఱనకున్న' ప్రశాంత కథనం, మనోనిగ్రహం ఇక్కడ కనిపిస్తాయి. ఎఱ్ఱన తెలుగులో వ్యాసవాల్మీకాది ఆర్షకవి వర్గంలోనివాడు. సోమన లౌకిక ప్రబంధ కర్తల వర్గంలోనివాడు.

సోమన కలిగించే హృదయ విస్తృతిని కొందరతని రచనకు 'ఒహో' అని ఆశ్చర్య చకితులయిరి. ఎఱ్ఱన కలిగించే పరమానుభూతిని బట్టి మరికొందరతని రచనను 'ఆహా' అని పారవశ్య భావాన్ని పొందారు. కాబట్టి ఇద్దరూ నేర్పుగల కవులే, ఒక్కొక్కరి వేర్పు ఒక్కోచోట ప్రదర్శితమవుతుంది.

నాచన సోమన చిరుదులు - సామంజస్యం :

నవవిశేషణాలున్నవాడు నాచన సోమనాథుడు. వీనిలో కొన్ని పాండిత్యానికి నిదర్శనాలయితే, కొన్ని కవిత్వానికి నిదర్శనాలు. సోమన బిరుదులుగా ప్రఖ్యాతి పొందినవి - 'సంవిధాన చక్రవర్తి': 'నవీన గుణ సనాథుడు', 'సాహిత్య రసపోషణ'. ఈ బిరుదులు ఆయనకుండడంలోని సామంజస్యాన్ని పరిశీలించడమే ఇక్కడి ధ్యేయం.

సంవిధాన చక్రవర్తి :

నాచన సోముని బిరుదాలలో ప్రక్రియ పద్య రచనకు పనికివచ్చేది 'సంవిధాన చక్రవర్తి సంవిధాన అనగానే ముందుగా అందరి దృష్టి కథా సంవిధానం మీద పడుతుంది. అది వస్తు సంవిధానాన్ని, ప్రక్రియ నిర్మాణాన్ని నిర్ణయిస్తుంది. ఉత్తర హరివంశంలో కూర్చబడిన కథల క్రమం మీద చాలామంది చాలా రకాలుగా చర్చించినారు.

సంస్కృత హరివంశంలో ఉన్న కథలు చాలా భాగం ఇందులో చేరలేదు. ఉన్న కథలు కూడా వెనుక ముందులుగా ఉన్నాయి. సంస్కృత హరివంశంలో హంసక కథ గ్రంథాంతమందు ఉంటే ఇందులో చతుర్థాశ్వాసంలో ఉంది. సంస్కృతంలో హంసడిభక కథకు మిక్కిలి పూర్వంలో ఉన్న బాణాసురకథ తెలుగులో కట్టకడపట ఉంది. మూలంలో నుండి కొన్ని కథలను మాత్రమేతీసుకుని సోమన తర్వాత ప్ర రచనకు మార్గదర్శకంగా ఈ హరిసంక్షాన్ని రచించాడని వేటూరి ప్రభాకరశాస్త్రి గారి అభిప్రాయం. సోమన హరివంశంలోని భవిష్యపర్వ కథలనే ఎన్నుకొని తన గ్రంథాన్ని రచించాడు. ఇందులో దుక్మిణి కళ్యాణం, పారిజాతాపహరణాదులను రసవంతంగా రాయదగినవయినా ఎందుకో స్వీకరించలేదు అంటారు ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి.

సోమన సంస్కృత హరివంశంలోంచి కొన్ని కథలే తీసుకోవడానికి, తీసుకున్న వానినయినా వరుసగా ఉంచకపోవడానికి రసవంతమయిన కథల్ని వదిలివేయడానికి గల కారణాలేమిటో చాలామందికి అంతుబట్టలేదు. వీటికి సమాధానం దొరికితేనే నాచనసోముని సంవిధాన చక్రవర్తిత్వం తేటపడుతుంది. ఈ కారణాలను చర్చించి సోముని సంవిధానత్వాన్ని ఈ విధంగా స్పష్టం చేశాడు జి.వి. సుబ్రమణ్యంగారు.

నాచనసోముని సంవిధాన చారుత్యం వల్ల తెలుగులో 'వంశకథా కావ్యము' అని పిలువదగిన ప్రక్రియ ప్రభవించింది. అది కథాకావ్య ప్రక్రియలో ఒక విశిష్ట ప్రయోగం. దాని స్వరూప స్వభావాలను సంభావించగలిగితే అందులోని సంవిధాన నైపుణ్యం అవగతం కావడమే కాకుండా. ఈ కథలను అదే క్రమంలో ఎందుకు అమర్చవలసి వచ్చిందో స్పష్టమవుతుంది. అటువంటి సంవిధానం తెలుగు కావ్యాలలో మరలా జరగకపోవడం వల్ల ఈ నాటికి సోమన చక్రవర్తిగానే మిగిలిపోయాడు.

ఎఱ్ఱన రచించిన హరివంశం పురాణైశైలిలో రచింపబడినా, స్వరూపానికి ఇతిహాసం. వంశానుచరితం దాని ప్రధాన లక్షణం. అందులో ఒక వంశంలోని ఇన్ని తరాలు వర్ణింపబడాలనే నియమం ఉండదు. ప్రసిద్ధ రాజుల నగలు ప్రవాహతుల్యంగా సాగవచ్చు. అయితే వంశకర్త అయిన ఒక మహితాత్ముని చరిత్ర విస్తృతంగా వివరింపబడవచ్చు. ఈ లక్షణాలను అనుసరించి యదువంశంలోని శ్రీకృష్ణుని చరిత్ర విస్తారంగా ఎఱ్ఱన హరివంశంలో వర్ణించబడింది. నాచన సోమన ఎఱ్ఱనలాగా ఇతిహాసాన్ని నిర్మించబునలేదు. 'వంశ కథా కావ్యం'గా దానిని మలచదలచుకున్నాడు. అంటే సోమనకు మూల హరివంశం సామగ్రి గనిలాంటిది. అందులో నుండి కావలసిన కథలను తీసుకుని తన

ప్రక్రియకనుగుణంగా అతడు నిర్మించుకొంటాడు. ఎత్తైన హరివంశానికి, సోమన ఉత్తర హరివంశానికి ప్రక్రియపరమయిన సారూప్యం లేదు.

"వంశకథా కావ్యం" ముఖ్యంగా మూడు తరాల కథయై ఉండాలి. వంశం పుత్ర, పౌత్రాభివృద్ధిగా ముందుగా సాగాలి. అందువలన ఒక మహాపురుషుడు తన వంశ గౌరవాన్ని రక్షించుకుంటూ పౌత్రుని వివాహాన్ని స్వయంగా జగత్ప్రసిద్ధంగా చేసి, ప్రపౌత్ర ముఖదర్శనం చేయగలిగితే

తీసుకుని సోమన తర్వాత ప్ర రచనకు మార్గదర్శకంగా ఈ హరిసంక్షాన్ని రచించాడని వేటూరి ప్రభాకరశాస్త్రి గారి అభిప్రాయం. సోమన హరివంశంలోని భవిష్యపర్వ కథలనే ఎన్నుకొని తన గ్రంథాన్ని రచించాడు. ఇందులో దుక్మిణి కళ్యాణం, పారిజాతాపహరణాదులను రసవంతంగా రాయదగినవయినా ఎందుకో స్వీకరించలేదు అంటారు ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి.

సోమన సంస్కృత హరివంశంలోంచి కొన్ని కథలే తీసుకోవడానికి, తీసుకున్న వానినయినా వరుసగా ఉంచకపోవడానికి రసవంతమయిన కథల్ని వదిలివేయడానికి గల కారణాలేమిటో చాలామందికి అంతుబట్టలేదు. వీటికి సమాధానం దొరికితేనే నాచనసోముని సంవిధాన చక్రవర్తిత్వం తేటపడుతుంది. ఈ కారణాలను చర్చించి సోముని సంవిధానత్వాన్ని ఈ విధంగా స్పష్టం చేశాడు జి.వి. సుబ్రమణ్యంగారు.

నాచనసోముని సంవిధాన చారుత్యం వల్ల తెలుగులో 'వంశకథా కావ్యము' అని పిలువదగిన ప్రక్రియ ప్రభవించింది. అది కథాకావ్య ప్రక్రియలో ఒక విశిష్ట ప్రయోగం. దాని స్వరూప స్వభావాలను సంభావించగలిగితే అందులోని సంవిధాన నైపుణ్యం అవగతం కావడమే కాకుండా. ఈ కథలను అదే క్రమంలో ఎందుకు అమర్చవలసి వచ్చిందో స్పష్టమవుతుంది. అటువంటి సంవిధానం తెలుగు కావ్యాలలో మరలా జరగకపోవడం వల్ల ఈ నాటికి సోమన చక్రవర్తిగానే మిగిలిపోయాడు.

ఎఱ్ఱన రచించిన హరివంశం పురాణైశైలిలో రచింపబడినా, స్వరూపానికి ఇతిహాసం. వంశానుచరితం దాని ప్రధాన లక్షణం. అందులో ఒక వంశంలోని ఇన్ని తరాలు వర్ణింపబడాలనే నియమం ఉండదు. ప్రసిద్ధ రాజుల నగలు ప్రవాహతుల్యంగా సాగవచ్చు. అయితే వంశకర్త అయిన ఒక మహితాత్ముని చరిత్ర విస్తృతంగా వివరింపబడవచ్చు. ఈ

లక్షణాలను అనుసరించి యదువంశంలోని శ్రీకృష్ణుని చరిత్ర విస్తారంగా ఎఱ్ఱన హరివంశంలో వర్ణించబడింది. నాచన సోమన ఎఱ్ఱనలాగా ఇతిహాసాన్ని నిర్మించబునలేదు. 'వంశ కథా కావ్యం'గా దానిని మలచదలచుకున్నాడు. అంటే సోమనకు మూల హరివంశం సామగ్రి గనిలాంటిది. అందులో నుండి కావలసిన కథలను తీసుకుని తన ప్రక్రియకనుగుణంగా అతడు నిర్మించుకొంటాడు. ఎత్తైన హరివంశానికి, సోమన ఉత్తర హరివంశానికి ప్రక్రియపరమయిన సారూప్యం లేదు.

"వంశకథా కావ్యం" ముఖ్యంగా మూడు తరాల కథయై ఉండాలి. వంశం పుత్ర, పౌత్రాభివృద్ధిగా ముందుగా సాగాలి. అందువలన ఒక మహాపురుషుడు తన వంశ గౌరవాన్ని రక్షించుకుంటూ పౌత్రుని వివాహాన్ని స్వయంగా జగత్ప్రసిద్ధంగా చేసి, ప్రపౌత్ర ముఖదర్శనం చేయగలిగితే లౌకికంగా అతడు సంశోద్ధారకుడవుతాడు. వంశాభ్యుదయంతోబాటు, ధర్మభ్యుదయా కూడా సాధిస్తే అతడు పురుషార్థ సాధకుడైన జటువంటి వస్తుధర్మాన్ని వంశాభ్యుదయందాడు. ధర్మభ్యుదయాన్ని కూడా సాధిస్తే అతడు పురుషార్థ సాధకుడైనట్లే. ఇటువంటి వస్తు ధర్మాన్ని నాచన సోముని ఉత్తర హరివంశ కావ్యప్రక్రియను బట్టి భావించడానికి వీలౌతున్నది. యాదవవంశంలో శ్రీకృష్ణుడు మహాపురుషుడు అవతారమూర్తి. ఆయన సత్పుత్రులతో, పౌత్రులతో పెంపొందే తన వంశంలో స్వయంగా మనుమని పెండ్లిచేసి లౌకిక ధర్మాన్ని, దుష్టశిక్షణను. శిష్టరక్షణను ప్రదర్శించి తన దివ్యత్వాన్ని చాటాలి. అలా లౌకిక పౌర లౌకిక ధర్మాల సంగమ తీర్థంగా వంశకథా కావ్యం వెలుగొందాలని సోమన ఒక అపూర్వ కథాకావ్య ప్రణాళికను సిద్ధం చేసుకున్నాడు. స్వప్రయత్నంతో దానిని సాధించాడు.

ప్రథమాశ్వాసంలో శ్రీకృష్ణుడు నరకాసురుణ్ణి సంహరించాడు. విష్ణువుకు భూదేవి వలన కలిగిన సంతానం నరకుడు, విష్ణువు యొక్క అవతారమే శ్రీకృష్ణుడు. అంటే సొంత కొడుకును చంపు కోవడంతో కావ్యకథ ప్రారంభమవుతుందన్నమాట. ఇది పరితలలో భావివంశ వృత్తాంతం మీద ఉత్కంఠ పెంపొందింపజేయును, హరి తన కొడుకును చంపడానికి గల కారణాన్ని ఈ కథలో భూదేవితో ఇలా పేర్కొంటాడు. "దుష్ట సంతానం వలన కలిగింది వంశవృద్ధి కాదు". పుత్రులు దుష్టులయితే దండింపదగినవారే. అందువల్ల లోకకంటకుడయిన దుష్ట పుత్రుడిని సంహరించి హరి లోకానికి పాతాన్ని కలిగించాడు. విశ్వశ్రేయస్సూత్రం వంశకథా కావ్య ప్రథమ సూత్రంగా సోమన సంవిధానం చేశాడు. స్వీయదుష్ట సంతానాన్ని శిక్షించిన హరి అన్యవంశాలలో జన్మించిన లోకకంటకులను సంహరించడంలో వెనుకాడడన్నమాట. హింస డిభకాదులను దుష్టశిక్షణ ధర్మాన్ని అనుసరించే వధించాడని స్పష్టమవుతున్నది. దుష్టుడయిన నరకాసురుని సంహరించిన చేతులతోనే కృష్ణుడు మృతుడయిన బ్రాహ్మణు బాలకునికి ప్రాణదానం చేశాడు. ఇది అతని

శిష్టవం శర్వనైక శిలానికి చక్కని ఉదాహరణము. నరకాసురుని వధా వృత్తాంతం ముగిసిన వెంటే ఈ కథను అనుసంధించడం ద్వారా సోమన ఔచిత్యం స్పష్టమవుతుంది. ఆ తరువాత కృష్ణుడు స్వీయ వంశాభివృద్ధికి బీజాత్మకమయిన సంతానలబ్ధికి ప్రయత్నించే కథార్ధాలను అభివర్ణించడం సార్థకం.

నరకాసురుని కథను మొదట నిలపడంతో సోమన మరొక శిల్ప సూత్రాన్ని పాటించవలసి వచ్చింది. కావ్యం ప్రారంభించే నాటికి శ్రీకృష్ణుడు వివాహితుడు. అందువలన రుక్మిణి కల్యాణగాథ అప్రస్తుతమైపోయింది. పారిజాతాపహరణ వృత్తాంతం' వంశాభివృద్ధికి ప్రత్యక్షంగా సంబంధించకపోవడం చేత అవసరం లేకపోయింది. వంశోద్ధారకుడయిన పుత్రుని కనడంతో తండ్రి బాధ్యత తీరలేదు. వంశపరంపరాగతంగా వస్తున్న ఆస్తిపాస్తులను రక్షించి వాటిని కొడుకులకు, మనుషులకు అందించి పోవాలి. ఇది తన ధర్మం. ఈ దృష్టితో తృతీయ చతుర్థాశ్వాసాలను సమన్వయించుకోవాలి కన్నకొడుకునను, మనుమలకోసం కొరకరాని కొయ్యలయిన శత్రువులను త్రుంచి శ్రీకృష్ణుడు వంశగౌరవాన్ని కాపాడుకున్నాడని ఇందులోని ప్రతిధ్వని.

బాణాసుర వృత్తాంతానికి పూర్వమే హంస డిభకోపాఖ్యానం ఉండడానికి కారణం . హంసడి భకోపాఖ్యానంలో కృష్ణుడు బాలురైన ప్రద్యుమ్నాదులతో కలిసి ఆటలాడుతున్నట్లు చెప్పబడింది. బాణాసుర వృత్తాంతం నాటికి ప్రద్యుమ్నాదులు పెద్దవారు కావడమే కాకుండా వారి తనయులైన అనిరుద్ధాదులు యువకులైనట్లు తెలియుచున్నది. కాబట్టి సంస్కృత హరివంశంలో ఉన్నట్లు బాణాసుర వృత్తాంతం తరువాత హంస భకోపాఖ్యానం ఉండడం సబబు కాదు. హంసడిభకోపాఖ్యానం కృష్ణుని తనయులను పేర్కొన్నది. బాణాసుర వృత్తాంతం మనుమలను పేర్కొన్నది. కాబట్టి ఈ వరుసే సమంజసం.

శ్రీకృష్ణుడొక కథలో తండ్రి అయ్యారు. చివరి కథలో తాత కావడమే గాకుండా మనుమని రక్షించి పెండ్లిచేసి వంశగౌరవాన్ని నిలుపుకున్నాడు. సోమన రచన ఇంకా కొనసాగియుంటే కృష్ణుడు ముత్తాత అయి ఉండేవాడు. మొత్తానికి మూడు తరాల కథను ముప్పెటగా అల్లి ముచ్చటైన వంశకథా కావ్యాన్ని నిర్మించి నాచనసోమన 'సంవిధాన చక్రవర్తి' అయినాడు. నవీన గుణ సనాథుడు:

నవీన గుణసనాథుడు అనే ఓం లో 'నవీనగుణం అంటే ఒక 'వినూత్న స్వభావం' అని తెలియుచునదే కానీ దాని పేరుగాని, తీరుగానీ స్పష్టపరచబడలేదు. అది ఊహక్కు.

వదిలిపెట్టబడింది. అందువల్ల ఎందరో విమర్శకులు రకరకాలుగా ఈ బిరుదును వ్యాఖ్యానించారు. వానలో రాళ్ళపల్లి అనంతకృష్ణగారి వ్యాఖ్యానం కొంత సమంజసంగా ఉంది 'నాచనసోమన సంస్కృత వాఙ్మయంలోని ప్రాచీనమయిన భావ పద్ధతిని వదలి వస్తు పద్ధతిని, అంతకన్నా నవీనమయిన శబ్దార్థ రచనా పద్ధతిని తెలుగు భాషలో ఎక్కువ ప్రచారానికి ప్రయత్నించి. తరువాతి వారికి మార్గదర్శకుడయ్యాడు. ఇదే అతని నవీనగుణసనాధ బిరుదానికి మూలం అంటారు ఆయన. ఈ వ్యాఖ్యానాన్ని సమర్థించి, మరింత విపులీకరించి సిద్ధాంతీకరణ చేసినవారు. జి.యస్. సుబ్రమణ్యం.

నవ్యత నాలుగంశాలలో గోచరిస్తుంది. 1. వస్తువు 2. ప్రక్రియ 3. రసపోషణ 4.రచన. ఉత్తర హరిపటాకంలోని కథలన్నీ మూలంలోనే కాబట్టి వస్తువులో కొత్తదనం లేదు. కథలనెన్నుకోవడంలోనూ, వాటిని వంశకథాకావ్యం అనే వినూత్న ప్రక్రియా ప్రయోగానికి అనువుగా అమర్చడంలోనూ కొత్తదనం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. అయితే ఈ అంశాన్ని 'సంవిధాన చక్రవర్తి'అనే బిరుదులోనే సూచించారు. కవి రసపోషణను 'సాహిత్య రసపోషణ' బిరుదుద్వారా వ్యక్తం చేశాడు. ఇకపోతే మిగిలింది రచన. 'నవీన గుణ సనాధ' బిరుదం దానికి సంబంధించినదై ఉండాలి. అంటారు జి.వి. సుబ్రమణ్యం.

ఒక కవి కవిత్వంలో కొ విశిష్ట స్వభావం గోచరిస్తున్నదంటే దాని వెనుక ఆ కవి సాహిత్య దృక్పథమో, సాహిత్య దర్శనమో బలమైన కారణంగా ఉంటుందని సత్యాన్ని గమనిస్తే చమత్కారంగా చెప్పుటయే ముఖ్య లక్షణంగా ఉన్న వాచనసోముని సాహిత్య దర్శనం ఏది? అన్న ప్రశ్న సాహిత్య విమర్శకుల ఎదుట నిలుస్తుంది.

సంస్కృత సాహిత్య ప్రస్థానాలలో చమత్కార ప్రస్తానం ఒకటి. సహృదయుల హృదయాల్లో ఆనందలహరిని పొందింపజేసేది. చమత్కారం. కావ్యంలో గుణాలు, రీతులు, వృత్తులు, రసాలు, పాకాలు, శయ్యలు అన్నీ చమత్కారాన్ని కలిగించే కారణాలే. చమత్కార ప్రాధాన్యాన్ని -బట్టి కావ్యాలను 3 రకాలుగా విభజింపవచ్చు. 1. చమత్కార వాక్యాలు. ఇవి శబ్ద సౌందర్యంచేత చమత్కారాన్ని కలిగిస్తాయి. 2. చమత్కారేతర కావ్యాలు వ్యంగం అప్రధానంగా, వాచ్చచాతుర్యం ప్రధానంగా చమత్కారాన్ని కలిగిస్తాయి. 3. చమత్తాకరతను కావ్యాలు, వ్యంగ్య చమత్కారంతో కూడిన రచనలు.

ఈ మూడు విధాల చమత్కారాలను సోమన తన కావ్యాలలో ప్రదర్శించి చూపాడు. అయితే చమత్కారాన్ని అర్థవైచిత్రితో కంటే శబ్ద సౌందర్యంతో కల్పించడంలోనూ, వ్యంగ్య వైభవంతో కంటే వాచ్చచాతుర్యంతో సంభాషణలు నడపడంలోనూ, రచనలో అర్థంకంటే

శబ్దాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వడంలోనూ ఆయన వాగ్వృత్తి ప్రసరించింది. చమత్కార ప్రాస్థానం అత్యంత నవీన సిద్ధాంతం కావడం వలన నాచనసోముని కావ్యమార్గం నవీన గుణం కావడంలో ఆశ్చర్యంలేదు. చమత్కార దర్శనం చేసిన సహృదయులు సోముని నవీన గుణాన్ని గుర్తించగలరు. అతడిని నవీన గులు సనాధునిగా గౌరవంచగలరు.

రాళ్ళపల్లివారన్నట్లు ప్రాచీనులలో భావానికి అర్థ రచన బంటు, తరువాతి వారిలో అర్థరచనకు భావంబంటు, అర్థంలో లాగా శబ్దంలోనూ భావాన్ని బంటుగా చేసినవాడు నాచన సోమన.

చెప్పవలసిన మాటలెల్ల సాధ్యమయినంత వరకు ఏదో చమత్కారంగా చెప్పటమే అతని శైలిలో ముఖ్య లక్షణం.

సాహిత్య రసపోషణుడు:

సాహిత్య రసపోషణ అనే బిరుదు సార్థకాన్ని గురించి చాలామంది చాలారకాలుగా చర్చించారు. ఇది ప్రత్యేకించి చెప్పుకోదగ్గ బిరుదుకాడని కొందరు వాదించారు. "సాహిత్య రసమన్నా. కావ్య తనమన్నా ఒకసేవాడా? ఏ పేరు పెట్టి పిలిచినా శృంగాది రస పోషణయేనా? ఇంతకంటే విశిష్టమయిన అర్థమును ఆ బిరుదు ఇస్తుందా" అని చర్చించారు. కొందరు సాహిత్య రసపోషణ అనేది ఒకటే ఒక బిరుదా లేక "సాహిత్య రసపోషణ సంవిధాన చక్రవర్తి" అనేది మొత్తంగా ఒక బిరుదా అన్న వాదాన్ని ఉన్న వాదాన్ని లేవదీశారు ఇంకొందరు. వీటన్నిటినీ పరిశీలించి నాచన సోమనకు 'సాహిత్య రసపోషణ' అన్న బిరుదు ఉండడంలో గల సామంజస్యాన్ని పరిశీలించారు జి.ఎస్. సుబ్రమణ్యం గారు.

ఉత్తర హరివంశాన్ని కావ్యంగా భావించి నాయకరస సమన్వయంతో రసపోషణను సమీక్షించవచ్చు. 'ఉత్తర హరివంశంలో ధీరోదాత్తుడైన నాయకుడు శ్రీకృష్ణుడు. అంగితనము వీరము, అంగము శృంగారము. కానీ రసప్రాధాన్యాన్ని చెప్పవలసివచ్చినప్పుడు వీర, శృంగారాలలో రెంటినీ సమ ప్రాధాన్యంతో పోషించాడు కవి' అంటారు. యశోదారెడ్డి.

ఇందులో చర్చనీయాంశం ఒకటి ఉంది. ఉత్తర హరివంశంలో నాయకుడు శ్రీకృష్ణుడు అనడంలో ఎవరికీ సందేహం లేదు. అయితే అందులోని వస్తువు కథా కావ్య ప్రవృత్తికి అనుకూలమయినది కాదు. రనకావ్య నిర్మితికి సంబంధించినది కాదు. అందులో ఆరు కథలున్నాయి. ఆరుకథల్లో ఆరు అంగిరసాలుంటాయి. అనుకుంటే కావ్యానికంతా ఒక అంగిరసం ఉండాలన్న నియమం వర్తించదు. అంటే పై విమర్శలో అంతర్లీనంగా కథలు వేరయినా కథా నాయకుడు ఒకటే అనే స్పృహ గోచరిస్తుంది. కానీ కథలు వేరయినా కావ్యమొక్కటే అనే అన్వయం సమర్థించడం లేదు. కథా కావ్యానికి ఒక ఆరంభం. ఒక నిర్వహణం కలిగియున్న వస్తువును ఒకదాన్ని సమగ్రంగా సాంగంగా నిర్వహించడం రసకావ్యంలో పాటించే విధానం. కథా కావ్యంలో ఆ లక్షణం సహజంగా ఉండదు. అయితే ఉత్తర హరివంశం దశకుమారచరిత్ర వలె కథా కావ్యం కాదు, ఇది వంశ కథాకావ్యం దీనిలో వంశకర్తయైన శ్రీకృష్ణుడు దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధర్మాలను ఆచరిస్తూనే లౌకిక వంశ కథా కావ్యాన్ని ముందుకు తీసుకొని వెళ్ళడమే. కాకుండా తత్వాలానికి తానే కర్తగా భోక్తగా నిలిచాడు. అందువలన ఒక్కొక్క కథలో ఒక్కొక్క

అంగిరసమున్నా అవన్నీ ఒకే నాయకుని ఆశ్రయించి ఉండడం చేత రసకావ్య స్ఫూర్తిని పరితకు కలిగిస్తూంటాయి. ఒక కథలో వీరం, మరొక కథలో శృంగారం ప్రధాన రసాలుగా ఉంటే అవన్నీ ఒకే నాయకుని పరంగా జన్యించడం కుదరకపోవచ్చు. నిజానికి ఇటువంటి చిక్కులేకుండా కథాకావ్య ప్రక్రియలో వంశకథా కావ్య ప్రయోగాన్ని నిర్వహించడమే నాచన సోముని రసపోషణ శిల్పమని నిస్సంశయంగా చెప్పవచ్చు.

కావ్యరచనా సమర్థుడగు కవి చేతబడుటచే ఇందు ప్రతి కథయు వీరరసాత్మకమే అయియున్నది. ఇది యొక రససంవిధాన శిల్పము, ఇతి వృత్తములోలేని యైక్యత రసమునందధికముగ గోచరింపజేయునట్టిదది. ఇది సంవిధాన చక్రవర్తికొక లక్షణమేమో! సాహిత్య రసపోషణ

సామర్థ్యమేమో అంటారు జి.వి. సుబ్రమణ్యం. పురాణ వస్తువును కావ్య వస్తువుగా మార్చటంలో కాస్తాంశాలను వదలి రహంశాలను పెంచిపోషించేవాడు. సాహిత్య రసపోషణుడు' అంటారు పింగళి లక్ష్మీకాంతంగారు. కావ్యంలో రసభావ ప్రతీతి వలన కలిగే రసాన్నే కాక రచనవలన కూడా శ్రోత లేదా సామాజికుడు పొందే రసాన్ని కూడా వివేచించారు పాటిబండ మాధవశర్మగారు. స్థాయి భావమే రసంగా పర్వసించేది. కావ్యరసమనీ అది 'తిక్కన రసమార్గమని, ఈ రసంతోబాటు రచన వలన కలిగే రసాన్ని కూడా విశేషంగా పోషిస్తే సాహిత్య రసమనబడుతుందని అది నించన సోముని మార్గమని విశ్లేషించారు. ఆయన

చమత్కార మార్గంలో సాహిత్య యాత్ర సాగించి, నూత్న ప్రక్రియను నవీన పద్ధతిలో నడిపించి, వంశకథా కావ్యానికి రససమన్వయ దృష్టినిచ్చి చివరకు సంవిధాన సామర్థ్యంతో గమ్యాన్ని సాధించి, ఆ మార్గంలో అతనే చక్రవర్తి అనిపించుకున్నాడు నాచన సోమనాథుడు. చదువదగిన గ్రంథాలు:

1.

ఆంధ్ర సాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మీకాంతం.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు.

2. తెలుగు సాహిత్య సమీక్ష, మొదటి సంపుటం ఆచార్య జి. నాగయ్య. నవ్య పరిశోధక ప్రచురణలు - తిరుపతి,

2. సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు ఆచార్య జి.వి. సుబ్రమణ్యం. తెలుగు అకాడమి, హైదరాబుడు, 1991

Unit -2

శ్రీనాథుడు

రచనలు అనువాద విధానం

ప్రవేశిక శ్రీనాథుడు రచించిన కృతులను పరిచయం చేయడం...

రచన: డా॥డి. మహాలక్ష్మమ్మ

శ్రీనాథుని కృతులుగా చెప్పబడే మరుత్త రాట్చరిత్ర, శాలివాహన సప్తశతి, పండితారాధ్య చరిత్ర, శృంగార నైవిధం, హరవిలాసం, భీమేశ్వర పురాణం, క్రీడాభిరామం, కాశీఖండం, శివరాత్రి మహాత్మ్యం, పల్నాటి వీరచరిత్రల గురించి విషయ వివరణం. ఇతర రచనలు : నందనందన చరిత్ర. దనంజయ విజయం, కాటమరాజు కథ (లభ్యం),

వల్లభాధ్యుదయం స్వతంత్ర రచనలు ఇవన్నీ అలభ్యాలు. శాసనాలు : కొండవీటి వేమారెడ్డి ఆస్థానంలో వుండి 18 సం॥ల పాటు విద్యాధికార పదవి నిర్వహించి 12 శాసనాలను ఆంధ్రంలో రచించాడు.

చాటువులు : శ్రీ నాథుని చాటువులు కోకొల్లలు.

శ్రీనాథుడి కృతులు వివరణ:

చిన్నారి పొన్నారి చిఱుత కూఁకటి నాఁడు

రచయించితి మరుత్తరాట్చరిత్ర

నూనూగు మీసాల నూత్న యౌవనమున

శాలివాహన సప్తశతి నుడివితి సంతరించితి నిండు జవ్వనంబున యందు

హరనైషధ కావ్యమాంధ్రభాష

క్రీడ నిర్ఝర వయఃపరిపాకమున

కొనియాడితే భీమనాయకుని మహిమ

తేగి, బ్రాయ మింతకు మిగులగై వ్రాలకుండ కాశికా ఖండమును మహాగ్రంధమేను

దెనుగుఁ జేసేదఁ గర్నాట దేశ కటక తన రచనలను కొన్నింటిని కాశీఖండం ఆరంభంలో శ్రీనాథుడు చెప్పుకున్నాడు.

పద్మ వనహేళీ శ్రీనాథ భట్ట సుకవి" పద్యంలో

ఎ) మరుత్తరాట్చరిత్ర:

మరుత్తరాట్చరిత్ర శ్రీనాథుని తొలికావ్యం. ఈ కావ్యాన్ని "చిన్నారి పొన్నారి చిరుత కూకటినాడు" రచించినట్టు కాశీ ఖండం ఆరంభంలో రాశాడు. శృంగార నైషద కృతిపతి అయిన మామిడి సింగ మంత్రి అన్న అయిన 'వేమనకు' ఇది అంకితమిచ్చాడు. మార్కండేయ పురాణంలోని మరుత్తరాజు కథను కావ్యంగా రచించాడు. ఇది నేడు అలభ్యం. 13901400 మధ్య ప్రాంతంలో శ్రీనాథుడు ఈరచన గావించి వుండవచ్చు. భీమేశ్వర పురాణంలో "నవమరుత్తు చరిత్రంబు" అని ఉంది కానీ అందులో తొమ్మిది మంది మరుత్తులు లేరు కాబట్టి 'నవ' శబ్దం. సంఖ్యార్థకం కాదు. 'నవ' అంటే 'నూతన' అనే అర్థంగా గ్రహించవచ్చు. మార్కండేయ పురాణ అంతర్గతమైనటువంటి ఉపాఖ్యానాన్ని గ్రహించి స్వతంత్ర కావ్యంగా శ్రీనాథుడు ఈ రచన చేసి వుండవచ్చు.

బి) శాలివాహన సప్తశతి :

శ్రీనాథుడు "నూనూగు మీసాల నూత్న యౌవనమున నుడివి'న కృతి యిది. అంటే సుమారు పదహారు సంవత్సరాల ప్రాయంలో దీన్ని రచించి వుంటాడు. హాలుడు క్రీ.శ. 1వ శతాబ్దంలో ప్రాకృతంలో రాసిన గాథాసప్తశతిలోని నూరు గాథలకు పెదకోమటి వేమారెడ్డి 'సప్తశతీసారటిక' రాసాడు. అతడిని మెప్పించి, అతని సభలో ప్రవేశించడానికి శ్రీనాథుడు | శాలివాహన సప్తశతనిని పూర్తిగా పద్య రూపంలో తెనిగించి వుండవచ్చు. ఈనాడీకృతి అలభ్యం. కానీ క్రీడాభిరామంలో కన్పించే రెండు పద్యాలకు వేటూరి ప్రభాకర శాస్త్రి గారు మూలగాథలను గుర్తించి చూపారు. ఇవి శ్రీనాథుడు తెలుగు శాలివాహన సప్తశతిలోనివై వుండవచ్చునని తెలిపారు. వాటిలో ఒక పద్యమిది --గీ మాఘమాసంబు పులివలె మలయుచుండ బచ్చడం లమ్మ కొన్నాఁడు పసరమునకు

ముదిత చన్నులు పొగలేని మురుమములు

చలికి నొఱుగోయ కేలుండు సైరికుండ క్రీడాభిరామం ప.262 ఈ రెండూ కాక ఈ క్రింది పద్యం కూడా సప్తశతిలోనిదిగా లక్షణ గ్రంథాల్లో ఉదహరించారు. వారణసేయఁ దావి గొనవా నవవారిజ మందుఁదేఁటి గ్రా వ్వారుచునంట నీ వెఱుఁగవా ప్రియాహాతెఱగంటి గంటి తె వ్వారికిఁ గెంపురాదు తగవామగవారల దూర నీ విభుం డారసి నీ నిజం బెఱుగునంతకు నోర్వునెచ్చెలీ!

శ్రీనాథుని సప్తశతిలోని పద్యాలను చెప్పబడే లభించిన మూడు పద్యాల్లోనూ శృంగార రస ప్రాధాన్యత కన్పిస్తూ వుంది. కేవలం ఈ మూడు పద్యాల ఆధారంగా ఇది శృంగార రస భూయిష్టమైన రచనగా పలువురు పేర్కొన్నారు..

సి) పండితారాధ్య చరిత్ర:

పాల్కురికి సోమనాథుడు ద్విపదలో రచించిన పండితారాధ్య చరిత్ర ఆధారంగా శ్రీనాథుడు పద్యరూపంలో పండితారాధ్య చరిత్ర రచించి వుండవచ్చు. శ్రీనాథుడు దీన్ని శృంగారనైషద కృతి పతి అయిన 'మామిడి సింగన మంత్రి' అన్న అయిన 'ప్రెగడయ్యకు' అంకితమిచ్చాడు.

కంఠ జగము నుతింపఁగఁ జెప్పితి

ప్రెగడయ్యకు, నా యనుంగుఁ బెద్దనకు (గృతుల్ నిగమార్థపర సంగ్రహ

మగు నాయారాధ్య చరిత మాదిగఁబెక్కుల్ (శృం. వై. (1-14)

శృంగార నైషధంలోని పై పద్యాన్ని బట్టి పండితారాధ్య చరిత్ర శృంగార నైషధానికి ముందే రచింపబడి వున్నది. ఊహించవచ్చు. ఈ గ్రంథం నేడు అలభ్యం.

డి) శృంగార నైషధం

శ్రీనాథుడు నిండు జవ్వనంలో గాఢ మైన హర్షనైషధ కావ్యాన్ని ఆంధ్రభాషలో

సంతరించాడు. దీనికి శృంగార నైషధము నామకరణం చేసి పేదకోమటి వేమారెడ్డి మంత్రి

[2:35 pm, 05/05/2023] .: ల వ్యవస్థ భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాల నుంచి పాతుకుపోయింది. వ్యక్తుల వ్యవస్థ అనీ, వర్ణ వ్యవస్థ అనే భారవదు సుమలజాన్ని అగ్రయాల వారు చిన్న చిన్నం చేశారు. వాళ్ళ సాక్షం కోసం సమాజాన్ని వారికి అనుకులంగా మర్చుకున్నారు మేం చెప్పిన సింగాన్ని అందరూ ఆదరించారులని శాపించారు. సమంతాన్ని బ్రహ్మణ, క్షత్రియ, వెన్న మందులు అని నాలుగు వర్గాలుగా వర్గీకరించారు. పైమూరు చలంగారు నుదుల ని చారికీచంగా చూశారు. కనీసం ముందున్న మనిషఘు చూడలేక పోయారు మూడు వర్గాలవారికి స్నెరలు చేయడం కుంద్రుల ప్రభాకని అయింది.

సమాజం సమానీతల్ని ప్రాచీన కాలంగా వచ్చిన బాకం చెద్ధం, జీవం, శైవం, వస్తువు వంటి మూలాలు నిరసించాయి. మధ్యయుగంగా వచ్చిన భ్య ప్రమాలు తీవ్రంగా ఖండించాయి. బ్రహ్మని, జనికి అన్నాక మంది మేధావులు, కర్యను కారులు ఎదురు తిరిగారు. సమా 2004 తనకు గౌరవ మర్యాదలు. తనంటూ అనేక కులాలు సంఘుంవారు పొడులు చేశారు కులాల వరక అవసరం అని నొక్కి చెప్పారు.

బిసి కులాల వారు ఈ పరిమాణాన్ని ఆహ్వానించారు. బి.సి కులు చెప్పకొని పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. భారత దేశం మురళిమిషన్, మండల కమిషన్ వచ్చాయి. బి.సి.లు రాజాముగా ఎదిగారు ఆంధ్రప్రదేశ్, మిసరీ, త్తరప్రదేఖ రాష్ట్రాలో బి.సి.లీ ప్రజలు పట్టం కట్టారు. బిసిలు లేకపోత రాజ్యాధికారం వాడని అన్ని పార్టీలు గ్రహించాయి.

బి.సి సాహిత్యం 1950 తన కవిత్యం, పాటలు, కథలు

నవలలు, వర్మ మొద్దున రూపాల్లో ముందుకు వచ్చింది బిసి

లగూర్చి రాసిన పనులో చెప్పుకోదగ్గవారు ఎంటూ వున్నారు. ఆంధ్రప్రదేశ్ అప్పు సాంబశివరావు నాయకత్రం మహాజన ఫ్రింట్ ఏర్పడింది. తర్వాత 93 కులంల మహాజన ప్రింట్ పేరులో కాసాని

[2:46 pm, 05/05/2023] .: జ్ఞానేశ్వర్ 200 24 ముందుకు వచ్చారు ప్రస్తుతం బి.సి కులులు 12. నాకు రాదేమంగానే కాక (అన్నీ రూమ్లల్లో దూసుకు పోతున్నారు పై పరిమాణాల నేపథ్యంగా బిసిల సాహిత్యం తెలిపెళ్లి వచ్చింది.

ప్రారంభంగ వస్తే, వచే, చేసి మొజెస్ అందురు దళ అని కాఫీఎం గారు అభిప్రాయపడ్డారు. ఈ ఆధిప్రాయలు అన్ని బడు వర్గాలవారు బట్టినారు అదే దక్పడంత కవితా సంపుటాలు. విద్యానాలు జా విక్రయ్య ఎవరు జంతులు అనే దానిపై తరాలు మొదలు పెట్టారు. కాగా దత సాహిత్యం దలతుకే రాసుకోని నిబడు పెట్టారు ప్రత్యకంగా వేరైనది పచనగా చేసి సాహిత్యం వనుకోచ్చింది

దెనపల్లి మస్తాన్ రావ్ సంపాద కవితరణ విలువ "రటిక గీతాలు" సంకలనంలో (97 నుండి 19 మధ్య కాలలో బడిక్కివారు జీవితానికి సంబంధించి కవితలు కవితలున్నాయి. వద్ర, గేయ, వచన, రూపా వున్నాయి ఏ సడలనం కానుగంటి నాగయ్య పెట్టి బ్రతుకు" మా బాబు" రంజక ప్రధ "పీడిత రంద, నల్లపాటి నారాయణ అవు రణమునకుతో" ఆదిన వెంకటేశ్వరావు "ముకలుగు" డా" కత్తి పద్మా రావు చాకిరి విరుడు ? తా|| నరసింహం "చేసితే" లాంటి కవితలు చేటుచేసుకున్నాయి.

భారాల (శ్రీనివాసరావుగారు" కుంపటి" కవిత గ్రామా సమాడు కంసాలి జీవితంలో భాగంగా తను ఊపిరి చిత్తుల్లని సనంతా కుషల్లోకి కదిలె కాని పనిముట్లు తయారుకానని తన ఆపాధి పుస్తంచేశారు. తిండికాక అప్పులు చేసి ఆత్మ హక్కలు చేసుకుంటన్న కంసాం దీవినాన్ని మందరపు హైనునరి"్యూయలరీ షాప్ కవిశ

కక్కుర్ ప్రసాద్" ఎంతగాయం కనిపించను" అన్నే పురసామి వేగుల గూడు" కవితనూ ప్రసాద్ మూక్తి "తారణీనులు వేగు" కవికలోనూ బి.సి.కుల చేసినా చిత్రీకరించారు.

140

[2:50 pm, 05/05/2023] .: స్త్రీవాదం - నిర్వచనం - తారక నేపథ్యం. వంద సంవత్సరాల క్రితం గురజాడ పరికిన "ఆధునీక మహిళలు భారతదేశ చరిత్రను విరగలిస్తారు. అన్ని

మాటలు ఈనాడు. స్త్రీవాద రచయిత్రులు నిజం చేస్తున్నారు. చరిత్రను జగరాద్ధాం" అని స్త్రీలుంటు నారు ఈ పరిణామా హర్షించ దగ్గది ఆహ్వానించదగ్గది.

ప్రాచీన సాహిత్యం స్త్రీలను గ్రామ సంపన్న సంపన్నలుగా తీరుస్తుకు బానిసలుగా తయారు చేస్తారు. ప్రబంధాలలో స్త్రీని గు విధ వస్తువుగా అంగతి బొమ్మగా చిత్రించారు. భక్తిగాంద్రములో కవులుస్తీ ది నాందర్రాన్ని అడిగా వర్ణించారు. స్త్రీని కేవలం ఒక మీరు వస్తువుగా మాత్రమే పరలించారు. పెద్దన, వరూధిని, తిమ్మన, సత్యభామ, నిగమశర్మ లాంటి సజీని పాత్రలు కూడా అక్కడక్కడ మనకు కలిపిస్తాయి దక్షిణాంధ్ర వాల్ల ముగకాలలో స్త్రీ పరిస్థితి మరీ దిగ జారిపోయింది. వేమన మంత్రం స్త్రీకి మ నమస్కార ఇతిగా చిత్రించారు. వితులని, గమ్యాలులని దయ

బట్టలవాడలో ఏమంత్రం వెనుకందు వేనులేదు. తెలుగు సాహిత్యంశాస్త్రీ మొట్టమొదటి బిక్షా కంకండి కట్టుకున్న మహాన్నత ముక్తి కందుకూరివారు స్త్రీలకు ప్రత్యేకంగా పత్రికలు స్థాపించి గురతాడ వారి సాహిత్యం లో తిని మహాన్నరమైన స్థానం వీరి స్త్రీలందరు. మంచినవారు. చలరాశారు. స్త్రీ కుండా మనిషి అని ఆమెకు కూడా రంగు రుచి, వాసన కావలసి = వుంటుంది. అని గుర్తించాలి. అంటూ తికి శరీరం ఉంది. వారికి వ్యాయమం ఇవ్వాలి. ఆమెకు మెదడు ఉంది. దానికి అనుభవం ఇవ్వాలి అని చలంగారు అంటారు.

అభ్యుదయ సాహిత్యంలోను, విప్లవ సాహిత్యంలోను స్త్రీ సమస్యల గురించి జరీ భ్యాయాలు శక్రమాల గూర్చి తమ కవితల్లో వ్యక్తం చేశారు. సధుని సమూజంలో స్త్రీల పట్ల సానుభుంది మెలగడమేకాక స్త్రీ సమస్యన్న రుపురుపాలని ఉద్దేశంలో వచన కవిత రాస్తున్నవారు. ఎందు వున్నారు.

స్త్రీ పెరుత తమ స్త్రీయమైన కావాన్ని దక్షిన గనతకోట్లుంది వారికీ చుంకుంది. ప్రాచీన సాహిత్యర్యను స్త్రీలుములత్వం రాయడం మనకు అట్టిముంది అని పరుషాణ కావ్యాన్ని పరిరేశించిన స్త్రీ మూర్తి కమంతి ఆకులి అన్న పరిధమ్మగారు ఆధునిక సాహిత్య ప్రక్రియలన్నింటిలోను స్త్రీ పరుపులు అంటు చేసుక్కోవడం ఎంతో పర్వపక దాయకమైన విషయం ఎంతోమంది

[3:42 pm, 05/05/2023] .: మామిడి సింగనకు అంకివిచ్చారు. ఈ తకు మూలం భారత అరణ్య పర్వంలోని నలోపాఖ్యానం. అయితే శృంగార నైషధంలో నలదమయంతుల ప్రణయగాధ

మాత్రమే వుంది. ఉత్తర కథ శ్రీ పొద్దను రాయలేదు. 36 వర్ణనాత్మకంగా సాగి ప్రధానమైన పురాణాన్ని రసాత్మకంగా వర్ణించడంలో

శ్రీనాథుడు కృత్యుడైనాడు. వైపె రచన గురించిన శ్రీనాథుడు అవతారికలో

"పనిపడి నారికేల ఫలపాకము సంఖ్యమైన భట్టహ

చుని కవితాను గుంభములు సోమరిపోతులు కొందజయ్యలౌ నని కొనియాడ నేర రదియట్టిద, లే జవరాలు చెక్కుగీ

కైన వసవలు బాలకుడు డెందమునం గరగంగ నేర్చునే" అని వివరించాడు.

శ్రీ హద్దుని రచనల కంటే అన్ని విధాలా ఉత్తమమైన కాళిదాసు కావ్యాలుండగా శ్రీనాథుడు శ్రీహద్దుని వైషరాన్నే ఎందుకు చేపట్టాడని పలువురు సంశయాన్ని కనపరిచారు. ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు ఇందుకు మూడు కారణాలు చూపించారు..

మొదటి కారణం

కృతి భర్త అయిన మామిడి సంగనా మాత్యుడు

"శ్రీహర్ష సుకవి కవితా

వ్యాహార కథా సుధారసాస్వాద సుఖ

శ్రీ హర్షోదయ నిత్యస

మహిత మహితాంత రంగు"డు .

కనుక ఆ కృతి భర్త కోరిన మీదట అతనికి అభిమాన పాత్రమైన నైషధీయ చరిత్రను శ్రీనాథుడు శృంగార నైషధమనే పేరుతో ఆంధ్రీకరించాడు.

రెండో కారణం

పెద కోమటి వేమారెడ్డి ఆ స్థానంలో వామన భట్ట బాణుడనే సంస్కృత కవి సంస్కృతంలో నలాభ్యుదయమనే పేరుతో నిషద రాజ చరిత్రను రచించాడు. వామనుడు ఈ రచనలో తన

178

[3:42 pm, 05/05/2023] .: పాండిత్యాన్ని ఎంత ప్రదర్శించినా శ్రీ హర్షుని నైషధముండగా రాణించదు. మామిడి సింగనాయుడు వామనుని సంస్కృత గ్రంథం కంటే శ్రీ హర్షుని నైషధాన్నే ఆంధ్రభాషలో రచించడం ప్రతిష్ఠాకరమని భావించాడు. శ్రీనాథుడు ఇందుకు అంగీకరించి రచించాడని ఊహించవచ్చు.

మూడో కారణం

అనువాదమంటే కేవలం మూల విధేయత పాటించడం కాదు. స్వతంత్రించి స్వీయ ప్రదర్శన మూలానికి వన్నె పెట్టగలననే విశ్వాసంతో శ్రీనాథుడు హర్షనైధ కావ్యానువాదానికి పూనుకొని వుండవచ్చు.

ఇ) హరవిలాసం :

శ్రీనాథుడు శృంగార నైషధానికి, భీమేశ్వర పురాణానికి మధ్య కాలంలో హరవిలాసాన్ని రచించి వుండవచ్చు. హరవిలాసాన్ని శ్రీనాథుడు తన బాల్ల సఖుడైన అవచి తిప్పయ శెట్టికి ఇంకితమిచ్చాడు. శ్రీనాథుని ఇతర కృతులతో ఈ రచనను పోల్చి చూస్తే అతని ఇతర రచనలలో వుండే నానా శాస్త్ర పరిజ్ఞానం, శబ్దగాంభీర్యం ఇందులో లేవు. హరవిలాస కావ్యం సమ సంస్కృతాంధ్ర పదలామంయ, ప్రసన్నత, సుబోధకత ఇందులో కన్పిస్తాయి. కావ్యం రసవత్తరం. ఈ హరవిలాసం అధిక భాగం శ్రీనాథుని స్వతంత్ర్య కావ్యమని చెప్పుకోవచ్చు. ఇది ఏడు ఆశ్వాసాల గ్రంథం.

చిరుతొండనంబి కథ, గౌరీకల్యాణం, దారుకవావన విహారం, హాలాహల భక్షణం. కిరాతార్జునీయం వంటి కథలు ఇందులో వర్ణించబడ్డాయి. వీనిలో చిరుతొండనంబి కథ బసవపురాణంలో వుంది. శివభక్త ప్రభోధాత్మకమైన ఈ కావ్యం శ్రీనాథుని ఈశ్వరార్చన కళాశీలతకు నిదర్శనం. ఈ కావ్యంలో నన్నయ భట్టు ఉభయ వాక్రాడి, తిక్కన నాటకీయత రెండూ కన్పిస్తాయి. శ్రీనాథుని ఇతర రచనల కంటే హరవిలాసం, సులభశైలిలో ద్రాక్షపాఠంలో రచింపబడిన మనోహరమైన రసవత్తర కావ్యరాజమని చెప్పుకోవచ్చు.

ఈ భీమఖండం (భీమేశ్వర పురాణం)

భీమఖండానికి 'భీమేశ్వర పురాణం" అనే పేరు కూడా వుంది. దీనిని శ్రీనాథుడు "ప్రౌఢ నిర్భర వయః పరిపాకమున" రచించాడు రాజ మహేంద్రవరాన్ని పరిపాలించిన వీరభద్రారెడ్డి మంత్రికి బంధువు అయిన బెండపూడి అని యామాత్యుడికి అంకితమిచ్చాడు. భీమేశ్వర పురాణం

[3:43 pm, 05/05/2023] .: ద్రాక్షారామ భీమేశ్వరుని లీలలను వర్ణించే ఆరు అశ్వాసాలు రసవత్ప్రబంధం. దీని రచనా కాలం సుమారు 1425-35 కావచ్చు.

ఈ భీమేశ్వర పురాణానికి మూలం స్కాంద పురాణంలోని అంతరతమైన గోదావరి ఖండం అని శ్రీనాథుడు చెప్పాడు. కానీ సంస్కృత రచన అలభ్యం, సంస్కృతంలో కన్పించే 'భీమఖండం' దీనికి మూలం కాదని, అది తెలుగు భీమఖండానికి సంస్కృతీకరణ అయివుంటుందని పరిశోధకులు అభిప్రాయం.

భేమేశ్వర పురాణం ముఖ్యంగా క్షేత్రమాహాత్మ్య ప్రబోధ కావ్యం. దాక్షారామ భీమేశ్వర

ప్రభావాన్ని శ్రీనాథుడు పునరుక్తి లేకుండ తనదైన వ్యక్తిత్వాన్ని ప్రకటిస్తూ రమ్యంగా రచించాడు.

ఉ) కాశీఖండం :

"ప్రాయమింతకు మిగుల గై వ్రాలకుండ" శ్రీనాథుడు రచించిన ప్రౌఢకావ్యం కాశీఖండం. స్కాంద పురాణంలోని కాశీఖండానికి అది అనువాదం. ఏడు ఆశ్వాసాలు గల ఈ కావ్యాన్ని రాజమహేంద్ర పాలకుడైన వీరభద్రారెడ్డికి అంకితం ఇచ్చాడు. దీనిని 1435 తర్వాత 1445 ప్రాంతంలో రచించి వుంటాడని చరిత్రకారుల అభిప్రాయం.

వింధ్య పర్వత విజృంభణ, అగస్త్యుడు వింధ్య పర్వత గర్వమణచి దక్షిణ దేశయాత్ర చేయుట, వ్యాసుడు కాశిని ఎడబాయుట, గుణనవిధి కథలు రసవత్తరమైనవి. సంస్కృత కాశీఖండం పురాణైకదేశం. సులభ గ్రాహ్యమైంది. శ్రీనాథుడు ప్రౌఢ తరమైన కావ్యశైలిలో, చమత్కార విలసితంగా ఆంధ్రత్వం ఉట్టిపడేటట్లు కాశీఖండాన్ని రచించాడు. కాశీ ఖండమయః పిండమ్" అనే నానుడి తెలుగు కాశీఖండాన్ని బట్టి ఏర్పడుతుందని నిడుదవోలు వేంకటరావుగారి అభిప్రాయం. (కాశీ ఖండం పీఠిక, వావిళ్ళప్రతి 1958) శ్రీనాథుని శివభక్తి తత్పంతకి కాశీఖండం పరాకాష్ఠనందుకొన్నది.

ఉ) శివరాత్రి మహాత్మ్యం:

శ్రీనాథ కృతమైన కావ్యాలలో కాశీఖండం పిదప రచించిన గ్రంథం శివరాత్రి మహాత్మ్యం. ఇది శ్రీనాథుని తుది రచనగా పేర్కొనవచ్చు. ఈ గ్రంథ రచనాకాల విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. రాజమహేంద్రవరంలో వీరభద్రారెడ్డిపాలన అంతరించిన తర్వాత శ్రీనాథుడు పలనాటి సీమలో పర్యటించి మనశ్శాంతికై శ్రీశైలం వెళ్ళాడు. అక్కడ శ్రీగిరి మల్లిఖార్జున, భ్రమరాంబలను సేవించిన తర్వాత ఆ మఠాధిపతి అయిన శాంత భిక్షావృత్తియతీశ్వరుని

ఆనతిపై శివరాత్రి మహాత్మ్యాన్ని రచించి, ముమ్మడి శాంతయ్యకు అంకిత మిచ్చార కావ్యాన్ని శ్రీనాథుడు తన దశలో 1445 ప్రాంతంలో రచించి వుంటాడు. శివరాత్రి మహాత్మ్యం అయినాశ్వాసాల కావ్యం. దీనికి సుకుమార చరిత్ర అనే పేరు కూడా ఉంది. ఈ కావ్యంలో లింగోద్భవం, సుకుమార చరిత్ర, యమభటుల, ప్రమథుల

వాగ్వివాదం, యముని కైలాసయాత్ర అనే నాలుగు విషయాలు ప్రధానాంశాలు.

స్కాంద పురాణంలోని ఈశానసంహిత శివరాత్రి మహాత్మ్యానికి మూలం. ఇందులో నిర్జీవంగా వున్న సుకుమారుని కథను గ్రహించి శ్రీనాథుడు పాత్రచిత్రణ సజీవంగా చేసి రసవత్తరంగా విపులీకరించాడు. నిజంగా శివరాత్రి మహాత్మ్యం ఈశానసంహితకు ఆంధ్రీకరణం కాదు. అనుకరణ

శివరాత్రి మహాత్మ్య రచన పట్ల శ్రీనాథుడికి శ్రద్ధ లేదు. ధనాన్ని ఆశించో, స్నేహితుడైన కృతిపతి కోరిక తీర్చాలనో రచించిన రచన ఇది. "ఆయన పేరు మీద లభించినదన్న గౌరవం తప్ప దానికి వేరే ఘనత లేదు" అని ఆచార్య పింగళి లక్ష్మీకాంతం గారు చెప్పిన మాటలు యథార్థం.

ఋు) పలనాటి వీర చరిత్ర :

తెలుగులో మొట్టమొదటి వీరగాథాకావ్యంగా పల్నాటి వీర చరిత్రను పేర్కొనవచ్చు. ఇది శ్రీనాథుని రచనా? కాదా? అనే విషయంపై అనేక వాదోపవాదాలున్నాయి. గ్రంథ సాక్ష్యాన్ని

బట్టి శ్రీనాథుడే ఈ రచన గావించి వుంటాడని అనేకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ గ్రంథంలో దోషాలు అనేకం ఉండడం వల్ల ఇది శ్రీనాథుని రచన కాదని పండితులు అభిప్రాయపడుతున్నారు. ఈ గ్రంథంలో దోషాలు అనేకం ఉండడం వల్ల ఇది శ్రీనాథుని రచన కాదని పండితులు అభిప్రాయపడుతున్నారు. వీరి గీతాలు పెచ్చగుంట్లవారు పాడినందువల్ల మారి వుండవచ్చునని కొందరి అభిప్రాయం. ఈ ద్విపద కావ్యం పామరజన రంజకమైంది. బుర్రకథల రూపంలో బహుళ ప్రచారం పొందింది.

"గౌరీ మనోహర గంగోత్తమాంగ

నాగ కంకణ శివ నంది వాహనుడు

ఇది బ్రహ్మనాయుడు చేసి శివ స్తోత్రం. ఈ స్తోత్రం శ్రీనాథుడు రచించిందేనని

పడుతున్నది.

181

[3:43 pm, 05/05/2023] .: శ్రీనాథుడు క్రీ.శ. 1420 ప్రాంతంలో దీన్ని రచించి ఉండవచ్చు. పలనాటి పోరు. గురజాల యుద్ధం, అలరాజు రాయబారం. బాలచంద్రుని యుద్ధం, బ్రహ్మన్నయుక్తి వంటి రసవత్తర ఘట్టాలతో ఈ కావ్యం మనోహరంగా వుంది. పల్నాటి వీర చరిత్ర అనువాదం కాదు శ్రీనాథుడి స్వతంత్రచన. ప్రజల వ్యవహారంలోని గాథను మంజరీ ద్విపదలో కావ్యంగా రచించి శ్రీనాథుడు తన జాత్యాభిమానాన్ని, దేశీయాభిమానాన్ని చాటుకొన్నాడు. అనాటి చరిత్రకు, రాజకీయ, సాంఘిక పరిస్థితులకు ఇది దర్పణం వంటిది..

పల్నాటి వీర చరిత్రలో శ్రీనాథ కృతమైన బాలచంద్ర యుద్ధాన్ని అక్కిరాజు ఉమాకాంతం గారు విపులంగా పీఠికలో ప్రచురించారు. విశాలాంధ్ర ప్రచురణాలయం వారు పింగళి లక్ష్మీకాంతం గారి వీఠికతో పల్నాటి వీర చరిత్రను సమగ్రంగా ముద్రించారు.

క్రీడాభిరామం క్రీడాభిరామం శ్రీనాథుని రచన కాదని, వినుకొండ వల్లభరాయలు రచించాడని కర్తృత్వవివాదాలున్నాయి. శ్రీనాథుడే రాసి పల్లభరాయల పేరు పెట్టాడని మరికొందరి వాదన. క్రీడావిషయాలతో నిండిన వీధి రూపకానికి సన్నిహితంగా ఉన్న రచన క్రీడాభిరామం. రావిపాటి త్రిపురాంతకుని ప్రేమాభిరామానికి ఈ క్రీడాభిరామం స్వేచ్ఛానువాదం.

క్రీడాభిరామంలో కాముకుడైన గోవింద మంచన శర్మ అనే బ్రాహ్మలు యువకుడు నాయకుడు. కామ మంజరి అనే వితంతు యువతి నాయిక. వీళ్ళిద్దరూ ఒకరిపట్ల ఒకరు అనురక్తులు. గోవింద మంచన శర్మను అతని స్నేహితుడైన టిట్టిభ పెట్టి అనే వైశ్యయువకుడు ఏకశిలానగరానికి తీసుకొని వచ్చి ఆ పురంలోని విశేషాలు అతనికి చూపిస్తూ ఆదినమంతా గడిపారు. మధ్యాహ్నవేళ వాళ్ళిద్దరు పూటకూటింట్లో భూజించారు. ఒక రూక షడ్రపోసేతమైన మృష్టాన్నం లభించేదని చెప్పే పద్యం వుంది.

ఉ] కప్పురే భోగి వంటకము కమ్మని గోధుమ పిండి వంటయున్

గుప్పెడు పంచదారయును క్రొత్తగా ాగాచిన యాలనే పెన ర్పప్పును త్రొమ్మ నల్లన ాటి పండ్లును నాలుగు నైదు నంజులున్ లప్పుల తోడ గ్రొంత్తెరగు లక్ష్మణ వజ్జల ఇంట రూకకున్ క్రీడా 166, ఆ దినం మిత్రులిద్దరు వేకువ వేళ మొదలు రాత్రి వరకు చూచిన వింతలు, వినోదాలు ఈ క్రీడాభిరామంలో ప్రధానంగా వర్ణించబడ్డాయి. ఇవన్నీ అశ్లీలంగా కన్పిస్తాయి. కాబట్టి

182

[3:44 pm, 05/05/2023] .: శ్రీనాథుని వంటి మహాశివభక్తుడు దీన్ని రచించి ఉండడని కొందరి అభిప్రాయం. ఏది ఈ గ్రంథమే లేకుంటే కాకతీయ యుగం నాటి నాగరికత, సామాజిక, ఆర్థిక సాయ్యతి పరిస్థితులు మనకు తెలిసి వుండేవి కావు తెలుగులో లక్షణ యుక్తమైన కూడా క్రీడాభిరామమే. ఇతర రచనలు:

జానపదులకు ఉత్సాహ ఉద్వేగాలను పెంపొందించే 'కాటమరాజు కథను శ్రీనాథుడు ద్విపదలో రచించినట్టు గుర్రం కొండ భక్తవత్సలకవి రాసిన 'పద్యకాటమరాజుకథ' అవతారిక వల్ల తెలుస్తున్నది. కానీ శ్రీనాథుని ద్విపద కాటమరాజు కథ నేడు అలభ్యం.

దంతులూరి బాపిరాజు మూర్తి, త్రయోపాఖ్యానంలో తన తాత అయిన గన్న నరపతి "శ్రీనాథుని కవీంద్రునిచే ధనుంజయ విజయం సత్కావ్యాన్ని మందికొనియెనని తెల్పినాడు. ధనుంజయ విజయం కూడా ఈనాడు అలభ్యంబు.

శ్రీనాథుడు కామశాస్త్రంలో ఏదో ఒక గ్రంథాన్ని రచించినట్టు నెల్లూరి శివరామకవి తమ ''కామ కళానిధి'లో ప్రస్తావించాడు. శ్రీనాథుని నంద నందన చరితలోనివి అని ఒకడే రెండు పద్యాలు ఆనంద రంగ రాబృందంలో, ప్రయోగ రత్నాకరంలో ఉదహరించబడ్డాయి. శ్రీనాథుడు 'మానసోల్లాసం' కూడా రచించాడు అని అంటారు కానీ అవన్నీ నేడు అలభ్యం. రాజశావనాలు:

శ్రీనాథుడు కొండవీడును పరిపాలించిన పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలో 18 సంవత్సరాలు విద్యాధికారిగా వుండి రాజభోగాలు అనుభవించాడు. కొండవీటి రాజాస్థానంలో శ్రీనాథుడు గ్రంథాలు రచించాడో లేదో తెలీదు కాని శాసన కర్తగా అతడు కొన్ని శాసనాలను రచించాడు. ఆకాలంలో శాసన రచనలు కూడా గ్రంథ రచనలుగానే గౌరవింపబడేవి. శ్రీనాథుడు రచించిన ఉపలభ్య శాసనాల వివరాలు చాగంటి శేషయ్య తెలిపారు సంస్కృతాంధ్ర భాషల్లో శ్రీనాథుడు రాసిన శాసనాల్లో 12 లభ్యమౌతున్నాయి..

శ్రీనాథుని చాటువులు :

శ్రీనాథుని చమత్కారానికి, లోకానుశీల, అంకితకి, జీవిత విధానానికి అర్థం వస్తే. చాటువులు చాలా వున్నాయి. వీటిని వేటూరి ప్రభాకరశాస్త్రి గారు ప్రచురించారు. శ్రీనాథుని చాటువుల్లో ఆనాటి సాంఘిక రాజకీయ విషయాలెన్నో మనకు తెలుస్తాయి. ఉదాహరణకు

[3:45 pm, 05/05/2023] .: శ్రీనాథుడు పలనాటిని గురించి వర్ణించిన చాటు పద్యాలలో ఆనాటి దృశ్యాలు ఈనాడు. కొన్ని చోట్ల మనకు కన్పిస్తాయి. కొండ వీటిలో రాజభోగాలనుభవించిన శ్రీనాథునికి పల్నాడు. రుచింపలేదు. "చిన్న చిన్న రాళ్లు చిల్లరదేవుళ్ళు. నాగులేటి నీళ్ళు నా పరార్లు సజ్జ జొన్న కూళ్లు సర్పంబులును వేళ్లు, పల్లెనాటి సీమ పల్లెటూళ్ళు" అని వాటిని పేర్కొన్నాడు. అక్కడ మంచి నీళ్ళకు కూడ కరువే. గంగను నెత్తికెక్కించుకొనిన పరమేశ్వరుని చమత్కారంగా అధిక్షేపిస్తూ 'సిరిగల వానికి జెల్లును, దరుణులు బదియారువేల దగ బెండ్లాడన్, దిరిపెమున సిద్ధరాండ్రా, పరమేశా గంగ విడుపు పార్వతి చాలున్.

యిటువంటి చాటువులెన్నో శ్రీనాథుడివిగా లోక ప్రసిద్ధాలు. ఈ విధంగా శ్రీనాథుడు తెలుగులో అనేక కావ్యాలను రచించాడు. భీమేశ్వర పురాణం, కాశీఖండం భక్తి ప్రధాన కావ్యాలే అయినా రక్తి స్పర్శ లేకుండా పోలేదు. శ్రీనాథునితోనే కథా ప్రాధాన్యం తగ్గిపోయి రస ప్రధానమైన రచనలు వెలువడ్డాయని చెప్పవచ్చు. శృంగార నైషధం, హరవిలాసం ఈ విధమైనవే.

శ్రీనాథుని అనువాద విధానం:

శ్రీనాథుడు శృంగార నైషధాన్ని ఆంధ్రీకరించిన విధానాన్ని వివరించడం. ప్రవేశిక అనువాద విధానంలోని లక్షణాలను పరిచయం చేసి, శ్రీనాథుని అనువాద పద్ధతిని శృంగార నైషధకావ్యానువాదం ఆధారంగా తెలియజేయడం.

ఆంధ్రసాహిత్య చరిత్రలో అనువాదయుగం అనదగిన మొదటి ఐదు శతాబ్దాల చరిత్రలో తుది మలుపు శ్రీనాథ యుగం. అనువాద పద్ధతికి పరిపార్శతతో పాటు భరత వాక్యాన్ని గూడా పాడిన సాహితీ నాయకుడు శ్రీనాథుడు. అదేవిధంగా స్వతంత్ర కావ్య రచనకు నాందీ వాక్యం పలికింది కూడా ఈ కవివరేణ్యుని ప్రబంధ పూర్వ యుగమే.

సంస్కృత సాహిత్యంతో, సంస్కృత కవులతో, సాహితీ రచనలో స్పర్ధ వహించిన కాలమది కాబట్టి శ్రీనాథుని అనువాదాలలో యథామ ల స్వేచ్ఛాను వాదాలు రెండూ ఉన్నాయి.

శృంగార నైషధము:

శ్రీనాథుడు నిండు జవ్వనంలో కంబైన హర్షనైషధ కావ్యాన్ని ఆంధ్రభాషలో

సంకరించిన మహాకావ్యం శృంగార నైషధంగా సంతరించాడు. పెదకోమటి వేమారెడ్డి మంత్రి అయిన మామిడి సింగనకు ఇది సంగీతం చేశాడు.

184

[3:45 pm, 05/05/2023] .: సంస్కృతంలో శ్రీహర్షుని నైషధీయ చరితం 22 సరలలో, 2800 శ్లోకాలతో గూడిన గ్రంథం. కానీ శ్రీనాథుని అనువాదం వివాహ పర్యంతం 8 ఆశ్వాసాల ప్రబంధం, ఇందులో సుమారు 1300 గద్య పద్యాలున్నాయి. శ్రీ హర్షుడు చింతామణి మంత్రోపాసకుడు. శ్రీనాథుడు బ్రహ్మాదత్త వరప్రసాదుడు.

శ్రీనాథుని నైషథాంధ్రీకరణ విధానం:

శ్రీనాథుడు శృంగార నైషధానువాద పద్ధతిని గురించి గ్రంథాంతంలో "అశేషమనీష హృదయంగమంబుగా శబ్దంబనుసరించి, అభిప్రాయాన్ని గుర్తించి, భావంబుపలకించి, రసంబు పోషించి, అలంకారంబు భూషించి, ఔచిత్యం ఆదరించి, అనౌచిత్యం పరిహరించి మాతృకానుసారంగా ఆంధ్రీకరించానని చెప్పుకున్నాడు.

శృంగార నైషధం మనిషి హృదయంగమంబుగా ఉంది. మూలంలోని అనౌచిత్యాన్ని. పునరుక్తిని పరిహరించడం, దీర్ఘ వర్ణనలను సంగ్రహపరచడం అనేవి శ్రీనాథుడు తన కావ్యాన్ని హృదయంగమము గావించడానికి పాటించిన నియమాలలో ముఖ్యమైనవి. ఇవి మాతృకానుసరణలు గావు స్వతంత్రాలు, శ్రీనాథుడు కావ్యానువాదానికి గురువు. అతని అనువాదం పూర్తిగా మూలవిధేయం కాదు అలాగని మూల భిన్నమూ కాదు.

అనువాద పద్ధతిలో శ్రీనాథుడు పాటించిన అనువాద లక్షణాలను సోదాహంణంగా,

సంగ్రహణంగా పరిశీలిద్దాం.

(అ) శబ్దంబనుసరించుట;

శ్రీనాథుడు తన శృంగార నైషధంలో శ్రీహర్షుడు ప్రయోగించి శబ్దాలనే కొన్నింటిని అవసరమున్నంతవరకూ, చమత్కారం కొరకు అనుసరించాడు. మూలంలోని పద, సమాన విధేయమైన రచన ఇది.

నైషధీయ చరిత్రలో హర్షుడు సంస్కృత వ్యాకరణంలోని విషయాలను, పారిభాషిక పదాలను వాడి చక్కని కల్పనలు చేసాడు.

ఉదా: హంస దమయంతిని చూసానని నలునితో చెప్పే సందర్భంలో

శ్లో॥ "సరసీః పరిశీలితం మయా గమికర్మాకృతనైకనీవృతా. అతిధిత్వమనాయి సాదృశోః సదసత్సంశయాగోచరోదరి - నైషధకావ్యమ్. 2-40

185

[3:45 pm, 05/05/2023] .: అని హంస దమయంతిని వర్ణించింది. ఇందులో "గమికర్మాకృత నైకనిపుతా" 'సరసత్సంశయగోచరోదరీ' అనే రెండు శాబ్దికమైన అపూర్వ ప్రయోగాలు. కాబట్టి శ్రీనాథుడు

ఆమూల శబ్దాలనే పునరుక్తార్థానికి అంగీకరించి ఇలా అనుసరించాడు. మృదురీతిం బ్రతి వాసరంబు గమకర్మాభూత నానావదీ

నద కాంతార పురీ శిలోచ్చయుడవై వైద్భుతశ్రీజిత త్రిదివంబైన విదర్భదేశమున నారి రత్నముం గాంచితిన్ సదసత్సంశయగోచరోదరి, శరత్సంపూర్ణ చంద్రానన్ - (2-20) (అ) అభిప్రాయం గుర్తించుట:

మూలంలో స్పష్టంగా లేని విషయాన్ని గూడా శ్రీనాథుడు గుర్తించి, అభిప్రాయాలను స్పష్టపరచి, మూలానికి మెరుగుపెట్టి అనువదించాడు.

హంస దమయంతిని ఆకర్షించి ఆమెను దూరంగా తీసుకుపోయింది. ఆమె సౌందర్యం నలుడిని మాత్రమే చేపట్టగలది అనే విధంగా నలుడి ప్రసక్తి తీసుకువచ్చింది. ఆ సందర్భంలో హంస దమయంతితో అన్న మాట.

"విధిం వభూదృష్టి సపుచ్ఛమేవ, తద్యానయోగ్యోనలకేరి యోగ్యామ్ త్వన్నామ వర్ణా ఇవ కర్ణపీతా, మయాస్య సంక్రీడతి చక్రి చక్రే - నైషధ కావ్యమ్, 3-50

శ్రీనాథుడు మూలశ్లోకంలోని భావాన్ని తెలుగుతనం మూర్తీభవించే నుడికారంతో చక్కగా

స్పష్టీకరించాడు.

శ్రీనాథుని పద్యం:

'అడిగితి నొక్కనాడు కమలాసనుతేరికి వారువంబనై నడచుచు' నుర్వీలో నిషధనాథుని కెవ్వతె యొక్కో భార్యయు య్యెడునని చక్ర ఘోషమున "నించుకయించుకగాని యంతయే ర్వడ వినునైతి, నీ వనుచు బర్కిన చందము దోచె మానిని, శృం. వై. 2-58

మూలంలో బ్రహ్మ పలుకులు యానయోగ్యాలుగా వున్న ఇతర హంసల కూతలతో తనకు సరిగా వినబడలేదని హంస దమయంతితో చెప్పినట్లున్నది. శ్రీనాథుడు 'చక్రఘోషమున'..

[3:45 pm, 05/05/2023] .: అనగా చక్రాల ధ్వని అని మరొక అర్థాన్ని కూడా స్ఫురింపజేసి మూలానికి వన్నె పెట్టాడు. అనేక హంసలు యానం సహించినట్లు చెప్పటానికన్నా తానొక్కడే బ్రహ్మరథాన్ని లాగుతున్నట్లు చెప్పడం యుక్తమే కాక ఘనత కూడా!

(ఇ) భావంబువలక్షించడం:

శ్రీనాథుడు మూలంలోని భావం కన్నా అనువాదంలోని భావం స్పష్టంగా వన్నె తెచ్చేటట్టు ఆంధ్రీకరించాడు. కొన్ని చోట్ల మూలభావాన్ని పెంచి రసపరిపోషణ నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. ఉదా : నలుడు హంసను పట్టుకొన్నప్పుడు తనను దండిస్తారనే భీతితో హంస పలికిన

పలుకులు గమనిద్దాం.

మదేశపుత్రా జననీ జరాతురా

నవ ప్రసూతి ర్వరటా తపస్వినీ గతి స్తయో రేప జనన్త మరియ

స్నే హెూ విధేత్వాం కరుణారుణద్ధినో."

---నైష 1-135.

ఈ చిన్న సంస్కృత శ్లోకాన్ని, శ్రీనాథుడు కరుణ రసాస్థావితంగా సినపద్యంలో తీయని తెలుగు పలుకులతో స్వాభావికంగా పెంచి అనువదించాడు.

నీ తల్లి మదేక పుత్రక పెద్ద కన్నులు

గానదిప్పుడు మూఁడు కాళ్లముసలి

ఇల్లాలు గడు సాధ్వియేమియు నెఱుఁగదు.

పరమ పాతివ్రత్య భవ్యచరిత

వెనుక ముందలేరు నెనరైన చుట్టాలు

లేవడి యెంతేని జీవనంబు

కానక కన్న సంతానంబు శిశువులు

జీవన స్థితికి తావలంబు

187

[3:46 pm, 05/05/2023] .: 3. A. I

కృపదిలంపఁగదయ్య యా న్నపవరేణ్య యభయమివయ్య యోతుహినాంశువంశ ! కాపగదవయ్య యద్ధార్థి కల్పశాఖి! నిగ్రహింపకుమయ్య యో నిషధరాజ! కృష్ణానై 1-109

(ఈ) అలంకారంబు భూషించుట:

రచనలో కొత్త అలంకారాలను చొప్పించి మూలంలో లేని రసవద్భావన కావ్యానికి కల్పించాడు. శ్రీనాథుడు

ఉదా|| దమయంతికి హంస చెప్పిన నలవర్ణన...

శ్లో ॥ "యశో యదస్యాజని సంయుగేపు కండూల భావం భజతాభుజేన హేతోర్గుణాదేవ దిగా పగాళి కూలంకషత్వం వ్యసనం తదీయమ్"

అని మూలశ్లోకంలో కీర్తి దిబ్బదీతటములు మాత్రం చెప్పబడినాయి. దీనిని శ్రీనాథుడు అనువాదంలో హేతూత్ప్రేక్షరూపకంచే ఇనుమడించి కీర్తి ప్రభావాన్ని అధిగమింపచేసాడు.

"రణ కండూభర దుస్సహంబయిన యా రాజన్య దేవేంద్రుద క్షిణ బాహాగ్రమునన్ జనించిన మహాకీర్తి ప్రవాహంబుగా

రణ సంక్రాంత గుణానుషంగముననో ప్రస్నితదిజ్మత్త వా

రణ గండస్థల కుంభకూలములతో రాయుంది వారాత్రముల్.

(ఉ) అనౌచిత్యంబు పరిహరించుట

దమయంతి వద్ద హంస చేసే నలవర్ణనల్లో రంభ, ఇతర అప్సరసలు, త్రిమూర్తుల భార్యలు, వారితో సమాన ప్రతిపత్తి గల శచీదేవి కూడ నలుని గుణాలను విని చాపల్యం పొందినట్లు

మూలంలో ఉంది. శ్రీనాథుడు జగన్మాతలకు ఈ దోషం ఆపాదించకుండా ఆ విషయాలు పరిహరించి, దేవలోక స్త్రీ అయినా హ్యా కాబట్టి రంభ విషయాన్ని మాత్రమే తెనిగించాడు.

188

[3:46 pm, 05/05/2023] .: ఇందులో తెలుగు దమయంతి పల్కులలోని గాంభీర్యం సంస్కృత దమయంతిలో లేదు. నెయ్యి విలువ గల వస్తువైనా నీరు లాగా దాహం తీర్చలేదు. పైగా దాహం ఎక్కువౌతుంది. అదేవిధంగా దిక్పాలకులు గొప్పవారైనా వారి కథలు వినడానికి తన కిష్టం లేదని దమయంతి అన్నది. మూలంలో

'పాల వలన కాని తేనె వలన గాని' అనే భావాన్ని పరిహరించి

'ఆల్యసామ్యం' తెచ్చి ఔచిత్య సంపదకు సొంపు చేకూర్చాడు శ్రీనాథుడు.

(ఎ) రసంబు పోషించుట:

ఆలంబన విభావాలైన నాయికా నాయకుల, సహజోద్దీపన విభావములైన యౌవన భూషణ చేష్టల, తటస్థోద్దీపన విభావాలైన మలయానిల, చంద్రాదుల, సాత్విక భావాలైన స్తంభాదులు. సంచారీ భావాలైన నిర్వేదారుల, స్థాయి భావాలైన రత్యాదుల వర్ణనం రసపోషణగా చెప్పవచ్చు.

శ్రీహర్షుని కృంగార నైషధంలో అంగిరసం శృంగారం. అంగిరసం కరుణ. హర్షనైషధంలోని శృంగారం శ్రుతి మించింది. శ్రీనాథుని శృంగార నైషధంలోని శృంగారం శ్రుతి సవరించింది. *ఆస్తి వాష్య భార మస్తి కొతుకం సాప్తి ఘర్మ జలమస్తివే పథు అస్తి భీతి రతమస్తి వాంఛితం ప్రాపదప్తి సుఖమన్తి పీడనమ్' (18 స.62)

సీ॥ పతి పాణి పల్లవచ్యుత నీవి బంధన

వ్యగ్ర బాలాహస్త వనరుహంబు

ధవకృతాధరబింబ దశ నక్షతి వ్యధా

భుగ్నలీలావతీ భ్రూలతంబు

ధరణి నాయక భుజా పరిరంభ మండలీ

గాఢ పీడిత వధూఘన కుచంబు

పరసఖాంకుర పృదు వ్యాపార పులకిత

నీరజాక్షినితం బోరు యుగళి

యస్తి వామ్య భార మస్తి కౌతూహలం

బస్తి ఘర్మ సలిల మస్త్ కంప

మస్తి భీతి యన్తి హర్ష మస్తి వ్యధం

బస్తి వాంఛమయ్యె నపుడు రతము"

(7 -177వ)

189

[3:46 pm, 05/05/2023] .: అందులో తెలుగు దమయంతి పల్కులలోని గాంభీర్యం సంస్కృత దమయంతిలో లేదు. -నెయ్యి విలువ గల వస్తువైనా నీరు లాగా దాహం తీర్చలేదు. పైగా దాహం ఎక్కువౌతుంది. అదేవిధంగా దిక్పాలకులు గొప్పవారైనా వారి కథలు వినడానికి తన కిష్టం లేదని దమయంతి. అన్నది మూలంలో

పాల వలన కాని తేనె వలన గాని' అనే భావాన్ని పరిహరించి 'అజ్యసామ్యం' తెచ్చి ఔచిత్య సంపదకు సొంపు చేకూర్చాడు శ్రీనాథుడు. (ఎ) రనంబు పోషించుట:

ఆలంబన విభావాలైన నాయికా నాయకుల, సహజోద్దీపన విభావములైన యౌవన భూషణ చేష్టలు, తటస్థోద్దీపన విభావాలైన మలయానిల, చంద్రాదుల, సాత్విక భావాలైన స్తంభాదుల సంచారీ భావాలైన నిర్వేదాదుల, స్థాయి భావాలైన రత్యాదుల వర్ణనం రసపోషణగా చెప్పవచ్చు. శ్రీహర్షుని శృంగార నైషధంలో అంగిరసం శృంగారం. అంగీరసం కరుణ. హర్షనైషధంలోని శృంగారం శ్రుతి మించింది. శ్రీనాథుని శృంగార నైషధంలోని శృంగారం శ్రుతి సవరించింది.

"అస్తి వామ్య భార మస్తి కౌతుకం సాప్తి ఘర్మ జలమస్తివే పథు

ఆస్తి భీతి రతమస్తి వాంఛితం ప్రాపదప్తి సుఖమస్తి పీడనమ్' (18 స. 621)

పతి పాణి పల్లవచ్యుత నీవి బంధన వ్యగ్ర బాలాహస్త వనరుహంబు ధపకృతాధరబింబ దశ నక్షతి వ్యధా భుగ్నలీలావతీ భ్రూలతంబు ధరణి నాయక భుజా పరిరంభ మండలీ గాఢ పీడిత వధూఘన కుచంబు పరసఖాంకుర మృదు వ్యాపార పులకిత వీరజాక్షినితం బోరు యుగళి యన్తి వామ్య భార మస్తి కౌతూహలం బస్తి ఘర్మ సలిల మస్తి కంప మస్తి భీతి యన్తి హర్ష మస్తి వ్యధం బస్తి వాంఛమయ్యె నపుడు రతము"

(7 ఆ 177 ప)

190

[3:46 pm, 05/05/2023] .: లేదు.

తుంది.

యంతి

పై సీసం శ్లోకానికి శబ్దానుసరణం. ఘట్టానికి అభిప్రాయ ఘటనం గల రసపోషణం. ఏ కథాగతిలో శ్రీనాథుడు చేసిన మార్పు:

దమయంతీ స్వయంవరానికి ముందు భీమరాజు తన కులదైవమైన విష్ణుని ప్రార్థించగా. ఆదేవుని ఆదేశం చేత సరస్వతి స్వయంవరానికి విచ్చేసిన రాజులను దమయంతికి వర్ణించిన చెప్పినట్టు మూలంలో ఉంది. ఈ కల్పనకు శ్రీహర్షుని గల విష్ణుభక్తి కారణమని తెలుస్తున్నది. ఈ కల్పనలో ఔచిత్యం లేదు. కాబట్టి శ్రీనాథుడు అనువాదంలో విష్ణుస్తోత్రానికి భీమరాజే స్వయంగా సరస్వతీదేవిని స్తుతించగా ఆమె అనుగ్రహించి రాజకుమారుల్ని గురించి చెప్పడానికి స్వయంవర మండపానికి వచ్చిందని మార్చాడు. శ్రీనాథుడు సరస్వతీ దేవి స్తోత్రానికి దండకాన్ని ప్రయోగించాడు. అందులోనూ ప్రయుక్తమైన 'ర' గణాన్ని ప్రయోగించాడు. ఈ దండకంలో శ్రీనాథుడు "సోమసిద్ధాంత కాంతాననాయై' అనే చతుర్యంత విశేషణాన్ని ప్రయోగించాడు. సోమ సిద్ధాంతానికి వ్యాఖ్యానాన్ని రాసింది మామిడి సింగన. శృంగార నైషధాన్ని మామిడి సింగవకే అంకితమిచ్చినందువల్ల పైన చెప్పిన స్తుతి ఆయనకు సంతోషం కల్గించి వుండవచ్చు. ఐ) (ఎ) అశేష మనీష్ హృదయంగమంబుగ రచించడం : వర్ణనా కౌశలం :

శ్రీనాథుడు అశేష మనీష హృదయంగమంబుగా శృంగార నైషధాన్ని రచించాడు. వర్ణనా కౌశలం దీనికి వన్నెతెచ్చింది. గ్రంథారంభంలో శ్రీనాథుడు చేసిన నల వర్ణన:

తపనీయ దండైక ధవళాతపత్రితో దండ తేజః కీర్తి మండలుండు

నిర్మల నిజకథా నిమిషకల్లోలిని క్షాళితాఖిల జగత్కల్మషుండు

విතత నవ ద్వయ ద్వీపనానాజయ శ్రీవధూటి సమాశిష్టభుజుఁడు

నిఖిల విద్యానటీ నృత్త రంగస్థలా.

యత నాయమాన జిహ్వాస్థలుండు

191

దుల.

"చ్చు.

లోని

[3:46 pm, 05/05/2023] .: ప్రస్తుతింపంగఁడగు 'ముచ్చ'ట కఠోర

చటుల గుణ టంక్రియా ఘనస్తనిత ఘోష

చాప నీరద భవశం సార శమిత బలవదహిత తేబోదవానలుఁడు నలుడు'

o. 1-46

ఈ విధంగా శ్రీనాథుని వర్ణనా విన్యాసం ప్రబంధ బంధురమై ఒప్పారింది. తైల, ఋత, వసంత, పుత్రోదయ వర్ణనలు తప్ప మిగిలిన ప్రబంధోచిత అష్టాదశ వర్ణనలన్నీ శృంగార వైపధంలో ఉన్నాయి.

(బి) మధుర భావ సౌందర్యం :

నలుడు దేవదూతగా వచ్చి ఇంద్రాదులలో ఒకనిని నరించమని దమయంతికి తెల్పాడు.

అప్పుడామె దుఃఖిస్తూ

'నీ చరితంబు చూడ నతి నిష్ఠుర మయ్యెడు లోక పాలదు.

ర్వాచక సూచి కాంకుర పరంపర (దూర్చెదు మాటిమాటికిన్

నా చెవులందు నీకు (దగునా యిటు సేయఁగఁ దప్పనంటి బా ధా చరణంబు నైజమేకదా తలపోయఁ గృతాంత దూతకున్ శృంనై. 481

ఈ సందర్భానికి మూల శ్లోకమివిధంగా ఉన్నది. "విధంది తా దుష్కృతి ఏం మయ శ్రుతిం దిగింద్ర దుర్వానికి సూచి పంచియైన

యమదూతకు బాధను ఆచరించడం సహజం. యముడి కోసం దూతగా వచ్చిన నలుడు కూడా కృతాంత దూత అయ్యాడు. మూలంలో లేని ఈ భావ సౌందర్యాన్ని శ్రీనాథుడు అనువాదంలో కల్పించాడు.

పైవిధంగా శృంగార నైషధాంద్రీకరణ పద్ధతి స్వతంత్రతా స్వతంత్రంగా నడిచింది. శ్రీహర్షుని నైషధీయ చరిత్రకు అనువాదమే అయినా శ్రీనాథుని స్వతంత్ర ధోరణికన్పడుతున్నది. ఈ రకమైన కావ్యాను పద్ధతి అతని యుగంలోని చాలామంది కవులకు మార్గదర్శకమైంది.

ఈ పాఠంలో నేర్చుకున్న ముఖ్య విషయాలు:

(1) గ్రంథంలోని ప్రాధాన్యతను బట్టి అనువాదంలో మూడు పద్ధతులు ఉన్నాయని తెలుసుకున్నాం.

[3:47 pm, 05/05/2023] .: (2) శ్రీనాథుడు భావానువాద పద్ధతిని అనుసరించాడు. అంటే మూలంలో ఉన్న భావానికి అనుగుణమైన భావాన్ని మాత్రమే తన రచనలో చోటు చేసుకునే విధంగా అవసరమని తోస్తే స్వతంత్ర రచన గావించాడు.

(3) శ్రీనాథుడు తన శృంగార నైషధ కావ్య ఉపసంహారంలో అశేష మనీష హృదయంగమంబుగా శబ్దాన్ని అనుసరించి, అభిప్రాయాన్ని గుర్తించి, భావం ఉపలక్షించి, రసాన్ని పోషించి, అలంకారం భూషించి, ఔచిత్యం ఆచరించి, అనౌచిత్యం పరిహరించి, మాతృకాను సారంగా ఆంధ్రీకరించానని పేర్కొన్నాడు.

(4) మూలంలో ఆశయాలు స్పష్టంగా లేనప్పుడు శ్రీనాథుడు వాటిని గుర్తించి మూలానికి

మెరుగులు పెట్టే అనువాద పద్ధతిని

పాటించాడు.

(5) అవసరమైన సందర్భాల్లో భావాన్ని స్పష్టీకరించి రసపరిపోషణ నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. (6) పురాణ భిన్నమైన కావ్యానువాద పద్ధతికి శ్రీనాథుడే గురువు.

(7) స్వతంత్ర కావ్య రచన కంటే అధికంగా అనువాద సాహిత్యాన్ని నిర్వహించిన కవి శ్రీనాథుడే అనువాద, అనుకరణ, అనుసరణ విధానాలన్నిటిలోనూ శ్రీనాథునిరి అందెవేసిన

చెయ్యి.

రా దగిన ప్రశ్నలు :

(1) శ్రీనాథుని కృత్యాలను సమీక్షించండి

శ్రీనాథుని శృంగార నైషధ ఆంధ్రీకరణ విధానాన్ని వివరించండి?

(3) శ్రీనాథుని ఒక్కొక్క గ్రంథం మీద లఘు సమీక్షలు. ఆధార గ్రంథాలు :

(1) తెలుగు సాహిత్య సమీక్ష - జి. నాగయ్య (మొదటి భాగం)

(2) తెలుగు సాహిత్య చరిత్ర - కొర్లపాటి శ్రీరామమూర్తి (రెండోభాగం) (3) తెలుగు సాహిత్య చరిత్ర -

ద్వా.నా. శాస్త్రి,

193

[3:47 pm, 05/05/2023] .: PAPER-III

LESSON -15

పోతన భాగవతం భక్తితత్త్వ కవిత్వం

డా|| డి. మహాలక్ష్మమ్మ

ప్రవేశిక : పోతన స్వవిషయాలు - భాగవత అనువాద విధానం

కవితా రీతులు..

"ఒనరన్ నన్నయ తిక్కనాది కవురీయుర్వీం బురాణావళుల్ తెనుగుం జేయుచు మత్ప్రరాకృత శుభాధిక్యంబు దానెట్టిదో తెను గుంజేయరుమున్ను భాగవతమున్ దీనిం దెలిగించినా జననంబున్ సఫలంబుఁ జేసెద పునర్జన్మంబు లేకుండ గాన్ (1 స్కం. 21 పు

అంటూ తన రసవత్కవితావేశంతో భాగవతాన్ని రచించి తెలుగు సంస్కృతిని, సాహిత్యాన్ని ప్రభావితం చేసిన మహాకవి 'బమ్మెరపోతన'. భగవదను గ్రహంతో లభించిన కావ్య కళను అపార సాధనతో ఉపాసించినవాడు పోతన. ఈతని కృతి భాగవతం, అవతారికలో నన్నయ, తిక్కనాది కవులు భాగవతాన్ని తెలుగులోకి అనువదించకపోవడం తన పూర్వ జన్మ సుకృతమని, జన్మ సాఫల్యం కోసం తాను భాగవతాన్ని తెనిగిస్తున్నట్లు చెప్పుకున్నాడు.

శ్రీ ఉన్నవ లక్ష్మీ నారాయణ గారు "తిక్కన ఆంధ్రకవులలో సూర్యుని వంటి వాడని, పోతన చంద్రుని వంటివాడని' చెప్పారు. అది అక్షరసత్యం. వీరిద్దరూ ఆంధ్రలోకానికి రెండు వెలుగులు, పోతన రసమూర్తి అయిన శ్రీ కృష్ణతత్త్వాన్ని అనితర సాధ్యంగా కవితీ్వకరించి, ఆంధ్రుల మనోలోకంలో అద్భుతమైన పరివర్తన కల్గించాడు. కృష్ణతత్వం వంగదేశంలో చైతన్యసామిచే ప్రబోధింప బడింది. చైతన్యుని కంటే సుమారు 50 సం॥లు పూర్వుడు పోతన.. కాబట్టి సంగదేశంలో కంటే ముందే ఆంధ్ర దేశంలో కృష్ణతత్త్వ విషయ విజ్ఞానం అందిందని చెప్పుకోవచ్చు.

ఈ విధమైన ఘనతను ఆంధ్రదేశానికి తెచ్చిపెట్టిన పోతన జీవిత విశేషాలను, అతను రచించిన గ్రంథాలను పరిశీలించి చూద్దాం.

పోతన కాలంలో 1420-1480 అని చరిత్రకారులు భావించారు. అతని జన్మస్థానం ఓరుగల్లు సమీపంలో ఉన్న బమ్మెర అని కొందరు భావిస్తే, మరికొందరు కడప జిల్లాలోని

[3:47 pm, 05/05/2023] .: ఒంటిమిట్ట అని భావించారు. అయితే ఎక్కువమంది సాహిత్య కారులు మొదటి ప్రతిన విశ్వసిస్తున్నారు. పోతన తల్లి లక్కమాంబ, తండ్రి కేసన పోతనది కౌండిన్య గోత్రం అం సూత్రం. ఇతడు శ్రీనాథుని సమకాలికుడు, ఇతనికి, శ్రీనాథునికి మధ్య బంధుత్వాలు ఈ కథలు ప్రచారంలో ఉన్నప్పటికీ అందులో భేదాభిప్రాయా. భోగినీ దండకం, వీరభ్యం విజయం, నారాయణ శతకం, శ్రీమదాంధ్ర భాగవతం అనేవి పోతన రచనలు: వీరభద్ర విజయం :

అతి పోతన బాల్య రచన అని ప్రథమ గ్రంథం అని గ్రంథావతారికను బట్టి తెలుస్తున్నది. "ఏమి కథ యొనర్చి యిలలోన సత్కీర్తిదనరవచ్చు" అని పోతన ఆలోచించే సమయంలో

"పిన్నవాడవు కావు, బెక్కు సంస్కృతులను

వినినివాడనవియు వెఱపుమాను

మత్ప్రసాద దివ్యమహిమ చేనెంతైన

కవిత చెప్ప లవు గలదు నీకు" అని తనను ప్రోత్సహించిన తన గురువు పట సోమశేఖరుని ఆదేశంపై పోతన ఈ వీర భద్ర విజయాన్ని రచించాడు.

ఈ వీరభద్ర విజయానికి మూలం 'వాయుపురాణం' ఇది నాలుగు ఆశ్వాసాల కావ్యం -2 కావ్యరచనలో పోతన ననె్నచోడుని, పండితారాధ్యుని అనుసరించాడు. అయితే భాగవతంలో ఉన్న పరిణతి గాని, కవితా మాధ్యుర్యం గాని, కథా కథన ప్రౌఢిగాని యిందులో కానరాని

వీరభద్ర విజయంతో పోతన పేరు లేదు కానీ గ్రంథాంతంలో దీనిని పోతన రచించిన..

తెలిపే పద్యమొకటుంది. ఆ పద్యమిది

'భాగవత ప్రబంధ మతి భాసురతన్ రచియించి దక్షదు

ర్యాగ కథా ప్రసంగమున నల్పవచస్కుడ నైతి తన్నిమి.

త్రాగత వక్తదోష పరిహారముకై యజనైక శైవ శా

సాగమ వీరభద్ర విజయంబు రచించెద వేడ్క నామదిన్!

భాగవత రచనాంతరం శివనిందా పాప పరిహారార్థం పోతన ఈ గ్రంథాన్ని రచించాడు. విశ్వసింపదగిన విషయం కాదు. పోతన శ్రీ రామభక్తుడు, శ్రీరామ ప్రసాద లబ్ధ విల

195

[3:49 pm, 05/05/2023] .: విలాసుడు. ఈ గ్రంథంలో వీరభద్ర వర ప్రసాదం చేత కవిత్వం అభినట్లు చెప్పబడింది. భాగవతంలో ఉన్న పరిణతిగాని, కవితామాధుర్యం కాని, కథాకథన ప్రౌడిగాని, వీరభద్ర విజయంలో కనపడవు. వీరభద్ర విజయంలోను, భాగవతంలోను వర్ణించిన వంశవర్ణనలు పరస్పరం సంవదించడం లేదు. పైన పేర్కొన్న కారణాలను బట్టి వీరభద్ర విజయం పోతన రచన కాదని, ఎవరో రచించి అతని పేరు పెట్టి ఉంటారని పలువురు అభిప్రాయ పడ్డారు.

I. భోగినీ దండకం :

భోగినీ దండకంలో పోతన పేరు లేదు. కానీ గ్రంథాంతంలో దీనిని పోతన రచించినట్లు తెలిపే పద్యమొకటున్నది.

"పండిత కీర్తనీయుడగు బమ్మెర పోతన యా సుధాంశు మా ర్తాండ కులాచలాంబునిధి తారకమై విలసిల్ల భోగినీ దండకము రచించి బహుదాన విహర్తకు రావు సింగభూ మండల భర్తకున్ విమత మానవ నాథ మదాపహర్తకున్!

సర్వజ్ఞ సింగభూపాలుని, గోపాల దేవోత్సవ క్రీడలో భోగిని అనే ఒక వేశ్య యువతి చూచి వలచి చివరకు అతన్ని చేరుకోవడమే అందులోని ఇతివృత్తం. పోతన సింగభూపాలుని ఆస్థాన కవి కాదు. తన కృతిని నరాంకితం చేయనని ప్రతిజ్ఞ పట్టిన పోతన వంటి మహాభక్తుడు. సింగభూపాలుని భోగకాంతపై దండకం రాయడం అసంగతమని, ఈ విధంగా పోతన వ్యక్తిత్వానికి కళంకాన్ని తెవడం తగదని చాగంటి శేషయ్య ప్రభృతులు వాదించారు. కానీ ఇతర కవులకు సాధ్యంకాని అను ప్రాసాలంకారం ఈ దండకంలో ప్రతి పంక్తిలోను పరిస్పటమౌతున్నది. గ్రంథాంత పద్యంలోని జనుప్రాస కూడా పోతన సంవిధానాన్ని పోలి ఉంది. భోగినీ దండకంలోని రచన ప్రౌఢమై, స్వతంత్రమై రమణీయంగా ఉంది. పోతన

భాగవతంలోని పద్యాల ఇందులో కన్పించడం వల్ల భోగినీ దండకం పోతన కృతమే అని చెప్పవచ్చు. పోలికలు

భోగిని దండకం రచనా కాలం నాటికి పోతన భోగియే, భాగవత రచనా కాలం. నాటికతడు పరిణత వయస్కుడై తన వ్యక్తిత్వాన్ని నిలుపుకొని యోగి అయినాడు. కాబట్టి రచన పోతన కీర్తి గౌరవాలను భంగకరం కాదు సామాన్యంగా నగణ ద్వయంపై ఇష్టం

196

[3:49 pm, 05/05/2023] .: వచ్చినన్ని తగణాలను రాయడం సంస్కృత దండకాల్లో కనబడుతుంది. కానీ పోతన ఎర్రనను అనుసరించి చండకాన్ని పూర్తిగా తగణంలోనే రాశాడు. పోతన భోగినీ దండకమే లభ్యమైన మొదటి దండకం. ఇతని దండకం ప్రభావం వల్లే అనంతర కాలంలో గణప వరపు వేంకటకవి విద్యావతీ దండకం, నుదురుపాటి సాంతకవి చంద్రాననాదండకం వంటి దండకాలు అనేకం రచింపబడ్డాయి.

Till నారాయణ శతకం

నారాయణ శతకం తాళపత్ర ప్రతులలో శతకాంత గద్యం కాని, కవిని గూర్చిన పద్యంకాని లేదు. కాబట్టి అది పోతన రచన కాదని కొందరు సంశయాన్ని వ్యక్తం చేశారు. 'నారాయణా' అనే మకుటంతో 103 పద్యాలు గల శతకమిది. "హరభజియించు హస్తములు హస్తములు - " మొదలైన పద్యాలలోని శైలి పోతన భాగవత పద్యాలను తలపిస్తున్నది. నారాయణ శతకంలోని కృష్ణ కర్ణామృతం, సర్వేశ్వర శతకాలలోని పద్యాలకు అనుకరణ ప్రాయాలైన పద్యాలు అనేకం ఉన్నాయి.

iv. ఆంధ్ర భాగవతం :

పోతనకు ఆచంద్రతారార్కం కీర్తిని తెచ్చిపెట్టిన రచన శ్రీ మదాంధ్ర భాగవతం. వేద వ్యాసుని సంస్కృత భాగవతం మాధారంగా దీనిని పోతన తెలుగులో రచించాడు. దీనికి 'హయగ్రీవ బ్రహ్మ విద్య' అనే మరొక పేరుంది.

కర్తృత్వ నిర్ణయం :

12 స్కంధాలు గల ఆంధ్ర మహాభాగవతంలో 5, 6, 11, 12 స్కంధాలు తప్ప, మిగిలిన ఎనిమిది పోతన కృతాలు. ఇక మిగిలిన నాలుగు ఎవరు రచించారో పరిశీలిద్దాం.

5వ స్కంధాన్ని గంగన రెండు ఆశ్వాసాలలో రచించాడు. మొదటి ఆశ్వాసంలో భరతుడి కథలో దాదాపు 20 చిన్న కథలు, 2వ ఆశ్వాసంలో భౌగోళిక, ఖగోళ శాస్త్ర విషయాలకు సంబందించి 6 కథలున్నాయి. ఆరవ స్కంధం ఏల్చూరి సింగనచే రాయబడినది 40 కథలున్నాయి. ఇతడు 6వ స్కంధం మొదట్లో పోతనను ఈ క్రింది పద్యంలో ప్రత్యేకంగా స్తుతించాడు.

"ఎమ్మెలు సెప్పనేల జగమెన్న ంగఁ బన్నగ రాజశాయికి

సొమ్ముగ వాక్య సంపదలు నూఖలు చేసిన వాని భక్తిలో నమ్మిన వాని భాగవత నైష్ఠికుడై తగు వాని (నేర్మితో బమ్మెర పోతరాజుకు గని పట్టపు రాజు (దలంచి మ్రొక్కెదన్! (- షష్ఠ స్కంధం. ప. 12)

197

[3:52 pm, 05/05/2023] .: ఈ స్తుతి గురుస్తుతి వంటిది.

ఇక మిగిలిని 11, 12 స్కంధాలను సుమారు 180 గద్య పద్యాలతో సంగ్రహపరచి వెలిగందల నారయ రచించాడు. ఈ విధంగా భాగవతం నలుగురితో రచింపబడడానికి గల కారణాలు అనేకం లోకంలో

ఉన్నాయి. రాచకొండ వెలము రాజైన సింగ భూపాలుడు పోతన భాగవతాన్ని తనకు అంకితం ఇవ్వలేదనే కోపంతో భూమిలో పాతిపెట్టించాడని, ఆ కారణంగా భాగవతంలో కొంత భాగం లోపిస్తే దానిని తర్వాత తక్కిన కవులు పూరించారని అభిప్రాయపడ్డారు. ఈ కథ విశ్వసనీయం కాదు.. ఈ కట్టుకథ ఎప్పటినుండి లోకవ్యవహారంలో ఉందోగాని, 18వ శతాబ్దంలో కూచిమంచి తిమ్మకవి పై విషయాన్ని గ్రంధస్తం చేశాడు.

సర్వజ్ఞ బిరుదాంకితుడు, కవి పండిత పోషకుడు, మహా విద్వాంసుడు, సరసుడు అయిన సింగభూపాలుడు ఈ నీచ కార్యానికి పాల్పడి ఉండునా? అదే జరిగి ఉండినట్లయితే రుక్మాంగర చరిత్ర రాసిన పోతన కుమారుడైన మల్లన ఈ విషయాలను తెలిపి ఉండడా? లో పించిన భాగాలను తానే పూరించే వాడు గదా! అలాగే పోతన మునిమనుమలు, జంటకవులు అయిన కేసన, మల్లనలు, కలిసి రాసిన ద్రాక్షాయని పరిణయం, విష్ణు భజనానందం అనే గ్రంధంలోనైనా భాగవత శిధిలితను గూర్చి ఒక్క మాటైన చెప్పి ఉండరా? అదే విధంగా పోతన సోదరి అయిన ఎల్లమ్మ భర్త అజ్జరపు పేరయ లింగకవి తాను రాసిన 'ఒడయనంబి విలాసం'లో అయినా కనీసం భాగవత శిధిలతను గురించి చెప్పి ఉంటాడు కదా? కాబట్టి ఈ కథ నమ్మశక్యం కానిదని తెలుస్తున్నది.

అలాగే పోతన తన గ్రంథాన్ని దేవతార్చన పీఠాన నెలకొల్పి పూజించాడు. ఆదున పరమపదించిన తర్వాత పుత్రుడు అవి చూడగా, అందులో నాలుగు స్కంధాలు లోపించి. ఉండినవట. అపుడు పోతన శిష్యులైన గహయాదులు దానిని పూరించారట. ఇది మరొక కట్టుకథ కాబట్టి ఇది కూడా నిజం కాదు. సింగభూపాలుని తదనంతరం రాజ్యం మహమ్మదీయం వశమైంది. అది తెలంగాణాలో విప్లవ కాలం ఈ విపలవ ప్రభావం వల్లే 4 స్కంధాలు లోపించాయని మల్లంపల్లి సోమశేఖర శర్మగారు ఊహించారు. వీరి అభిప్రాయాన్ని వేటూరి

ప్రభాకరశాస్త్రి గారు సమర్థించారు. పోతన భాగవతాన్ని రచింపదలచుకొని తాను గ్రంథ రచనను ప్రారంభించి. తొలి నాలుగు స్కంధాలను రచించి వెనుక భక్తి రస ప్రధానమైన 7, 8, 9, 10 స్కంధాలను

[3:54 pm, 05/05/2023] .: UB

రచించదలచి, మధ్య సంధాలలో పంచమ స్కంధం గంగనకు, షష్ఠమ స్కంధం సింగనకు ఇచ్చి రచించమని చెప్పి ఉండవచ్చు. దశమ స్కంధాంతం వచ్చేసరికి "పోతనకు చాలా కాలం పట్టడం వల్ల ఏకాదశ ద్వాదశ స్కంధాలు తన శిష్యుడైన వెలిగందల నారయకు ఇచ్చి ఉండవచ్చు" అని నిడుదవోలు వేంకటరావు గారు వివరించగా, ఖండవల్లి లక్ష్మీరంజనం గారు దీనిని సమర్థించారు. ఈ వాదనను సమర్థిస్తూ పింగళి లక్ష్మీకాంతం గారు, దీనికి ఉపపత్తిగా, ఆధునిక యుగంలో సైతం దేవి భాగవతాన్ని రచించిన తిరుపతి వేంకట కవులు తొమ్మిదవ స్కంధాన్ని కవిమిత్రులచే రాయించి విషయాన్ని ఉద్ఘాటించారు.

సకల పురుషార్థ సారభూతమై ఉన్న సంస్కృత భాగవతాన్ని తెనిగిస్తూ, దాని ప్రశస్తిని పోతన ఈ విధంగా కొనియాడాడు.

"భాగవతము తెలిసి పలుకుట కష్టంబు

శూలికైన దమ్మి చూటికైన విబుధ జనుల వలన విన్నంత కన్నంత

తెలియ వచ్చినంత దేట పరుతు"

భాగవతం - భక్తితత్త్వం :

"భగవంతం ప్రతికృతం ఆయంగ్రంథ: భాగవత తదిదం భాగవతమ్" అనగా భగవంతుని పురస్కరించుకొని రచింపబడిన గ్రంథం భాగవతం. వేద, పురాణ, బ్రహ్మసూత్ర, మహాభారత ప్రతి పాదితార్థం యొక్క జీవన సారం భాగవతం, 'విద్యావతం భాగవతే పరీక్షా" అని లోకంలో ఒక నానుడి విష్ణుభక్తి ప్రతిపాకత్వమే భాగవత విశిష్టత. శ్రీ కృష్ణావతార కథనమే దాని పరమలక్ష్యం ఈ విషయాన్ని పోతన ఈ క్రింది పద్యంలో ప్రతిపాదించాడు.

"లలిత స్కంధము గృష్ణమూలము శుకాలాపాధి రామంబు మం

జులతా శోభితమున్ సువర్ణ సుమనస్సు జ్ఞేయమున్ సుందరో జ్వల వృతతంబు మహాఫలంబు విమల వ్యాసాల వాలంబునై

వెలయున్ భాగవతాఖ్య కల్పతరు వుర్విన్ సద్వి శ్రేయమై' (భాగవతం 1-22) మహాభక్తుడు అయిన పోతన అన్యమత విద్వేషికాడు.

199

[3:54 pm, 05/05/2023] .: 'చేతులారంగ శివునిఁ బూజింపఁడేని, నోరు నొవ్వంగ హరికీర్తి నుడువఁడేని

దయము సత్యంబులోనుగాఁదపలడేని

గలుగ నేటికిఁ దల్లుల కడుపు చేటు అనే పద్యంలో (భాగవతం 1-44) శివకేశవులయందు తనకు గల సమాన భక్తి తాత్పర్యాలను పోతన వెల్లడించాడు. దీని వల్ల ఇతని దృష్టిలో శివకేశవ భేదం లేదనే విషయం స్పష్టమౌతున్నది.

రామకృష్ణనామాలకు పోతన దృష్టిలో భేదం లేదు. శ్రీ కృష్ణ భగవానుని లీలలను వర్ణించిన భాగవతాన్ని పోతన శ్రీరామ చంద్రుని కంకిత మిచ్చాడు. "నాచిత్తంబున శ్రీ రామ చంద్రుని సన్నిధానంబు కల్పించుకొని"అని భాగవత కథారంభం చేసిన పోతన "హరికి నంద గోకుల విహారికి" అని కృష్ణుని పరంగాను, స్కంధాది సంభోదన పద్యాలను రామనామాంకితంగాను రచించాడు.

పోతన భాగవతంలో శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం అనే తొమ్మిది భక్తి మార్గాలను తెలిపాడు ఏ భావాన్ని ఆశ్రయించి అయినా ముక్తి పొందవచ్చునని ఈ క్రింది పద్యంలో స్పష్టం చేశాడు.

'కామోత్కంఠత గోపికల్ భయమునం గంసుడు వైర క్రియా సామగ్రిన్ శిశుపాల ముఖ్య నృపతుల్ సంబంధులై వృష్ణులుం బ్రేమన్ మీరలు భక్తి నేమునిదె చక్రం గంటి మఖ్తైనను ధ్దామద్యాన గరిష్టుఁడైన హరిఁజెందన్ వచ్చు ధాత్రీశ్వరా! (భాగ. 7-18)

పోతన తన మొదటి కృతులను ఇచ్చి రాజులను ఆశ్రయించి ఉండడం చేత సరస్వతీ దేవీ బాధపడి చలితురాలై విలపించి తనను పరులకు విక్రయింపవలదని కోరగా పోతన

సరస్వతికి అభయహసతమొసగినట్లు ఈ క్రింది పద్యం వలన తెలుస్తుంది. "కాటుక కంటి నీరు చనుగట్టు పయింబడ నేల యేడ్చెదో కైటభదైత్య మర్దనుని గాదిలి కోడల! యో మదంబు ! యో హాటక గర్భురాణి! నిను నా కటికిం గొని పోయి యల్ల క ర్ణాట కిరాట కీచకుల కమ్మ. ద్రి శుద్ధిగ నమ్మ భారతీ"

200

[3:55 pm, 05/05/2023] .: UB

ఇది పోతన దయార్ద్రహృదయాన్ని వివరిస్తుంది.

కవిబ్రహ్మ తిక్కన రచనలో నాటకీయ విన్యాసమెంత పుష్కలంగా అడుగడుగునా గోచరిస్తుందో, అదే విధంగా పోతన రచనలో కూడా భావకవితా స్ఫూర్తి అంత బంధురంగా ప్రతి పద్యపాదంలోను కన్పిస్తుంది.

భీష్ముని భక్తిని తెలియజేస్తూ చెప్పిన "కుప్పించి యెగసినఁ గుండలంబుల కాంతి - దేవుండు దిక్కునాకు", అనే పద్యం భక్తి రసానికి చక్కని తార్కాణం.

పోతన సృష్టించిన ప్రహ్లాదుడు మరి ఏ కవికి అందని అద్భుత సృష్టి స్మరణ మాత్రాన వివశుడై, నిరంతరం భక్తి రసపానమున ఉన్మత్తుని వలే ప్రహ్లాదుడు భాగవతంలో చరిస్తాడు. విష్ణువు ఉనికిని గురించి అడిగిన తండ్రి హిరణ్యకశిపునికి ప్రహ్లాదుడు -

"ఇందుగలడందు లేడను

సందేహము వలదు చక్రి సర్వోపగతుం

డెందెందు వెదకిజూచిన

అందందే గలడు దానవాగ్రణి వింటే" అనే పగ్యం ద్వారా చెప్పిన సమాధానం పరిశీలిస్తే, ప్రహ్లాదుని పాత్రను పోతన ఎళ అద్భుతంగా సృష్టించాడో

అర్థమౌతుంది.

"కలడందురు దీనుల యెడ

గలడందురు పరమయోగి గణముల పొలం

గలఁ డందురన్ని దిశలను

గలఁడు కలండనెడు వాఁడు గలఁడో లేఁడో"(భాగ 8’86)

అని భగవంతుడున్నాడో, లేదో అని సందేహించే కరిరాజుకు ఆ సందేహం ఇండేంత వరకు భగవత్ సాక్షాత్కారం జరగలేదు. చివరకు గజేంద్రుడు - "లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె ప్రాణంబులున్ భావుల్లపెను మాన్చవచ్చి తనువున్ డస్సెస్ క్రమం వియ్యఎస్ నీవేతప్పనితః పరం బెఱుఁగ మన్నింపదగున్ దీను విస్ రావే యీశ్వర కావవే వరద, సంరక్షింపు భద్రాత్మకా

201

[3:55 pm, 05/05/2023] .: అని ఆక్రోశించి చేసుకున్న ఆత్మనివేదనకు కరిగిన దీన బాంధవుడు అర వదలి -

"సిరికిం జెప్పడు శంఖ చక్రయుగముం జేదోయి సంధింపడే పరివారంబున జీర డభ్రగపతిం బన్నింపబాకర్ణికాల

తర ధమ్మిల్లము చక్క నొత్తడు వివాద ప్రాతిత శ్రీకుచో పరిచేలాంచలమైన వీడడు గజ ప్రాణావనోత్సాహియై" కదలివచ్చాడు. ఇందులో పరమాత్మను చేరుటకై జీవుడు అనుభవించు ఆరాటాలలోని దశ విధాలను పోతన చక్కగా చిత్రించాడు. పై పద్యం సంస్కృతాంధ్ర పద భరితమైన రచనకు ఉదాహరణం:

గజేంద్ర సుత్తె రూపంలో పోతన రచించిన పద్యాలు అతని మహోన్నత భక్తికి నిలయాలు ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై యెవ్వని యందు డిందుఁ బరమేశ్వరుఁ డెవ్వఁడు మూలకారణం. బెవ్వఁడనాది మధ్యలయుఁ డెవ్వడు సర్వము దానయైన వార

డెవ్వఁడు వాని నాత్మ భవునీశ్వరునే శరణంబు వేఁడెదన్" నిరంతర భగవదర్చనం, భక్తులతో సాంగత్యం. భూతదయ కలిగి ఉండడమే భక్తి అని పోతన ఆశయం. (భాగ. 8-73)

కం. నీ పాద కమల సేవయు

నీ పాదార్చకులతోడి నెయ్యము నితాం

భూతదయయును

తాపస మందార నాకు దయ చేయగదే!

ఈ విధమైన భక్తి భావంతో విద్యుక్త ధర్మాన్ని పాటించాలి. అది నిష్కామ కర్మయోగం ఆ.వె తంత్రుఁ డగుచుఁ గమలాకుఁ గొల్చుచు

సుభయ నియత వృత్తి నుండెనేని జెడును కర్మమెల్ల శిథిలమై మెల్లన

ప్రబలమగుచు విష్ణుభక్తి చెడడు. (8 స్కం. 126 ప.)

202

.

[3:55 pm, 05/05/2023] .: అని గజేంద్ర మోక్షణ కథను ఆధారంగా చేసుకొని భక్తితత్త్వాన్ని ఉపదేశించాడు. పోతన రంతిదేవుని చరిత్రలో భక్తితో పాటు భూతదయను చూపించాడు.

'అన్నము లేదు కొన్ని మధురాంబువులున్నవి త్రోవ నున్న రా వున్న శరీరధారులకు నా పద వచ్చిన వారి యూపదల్ గన్నన మాన్చి వారికి సుఖంబులు సేయుట కన్న నొందుమే లున్నదె నాకు దిక్కు పురుషోత్తముఁ డొక్కడ ముమ్మో పుల్కసా

(భాగవతం 96499

అలాగే హనుమంతుడు దాన్యభక్తికి, ఉద్ధవారునారులు సఖ్యభక్తికి, కౌసల్యా, దేవకి, యవోదలు వాత్సల్యభక్తికి, బలి, విభీషణాదులు ఆత్మనివేదనా పూరితమైన భక్తికి, సనత్కుమార యాజ్ఞ

వలాదులు తన్మయతాసక్తి భక్తికి, గోపికలు రూపాసక్తి, రుక్మిణీ సత్యభామలు కాంతాసక్తి భక్తికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

పైన పేర్కొన్న దాన్యవాత్సల్యాదు లన్నిట్లోనూ పరమాత్మ జీవిత్మ మధ్య కొంత ఎడముంది. ప్రయభావంతో ఈశ్వరుని ఆరాధించిన జీవి ప్రియుని కౌగిట్లో ఆత్మార్పణం చేసుకొనే ప్రేయసివలే భగవద్రైక్యం పొందగలడు, దీన్నే మధుర భక్తి అంటారు. భాగవతంలో గోపికలది ఈ విధమైన మధుర భక్తి కావడం వల్ల ఇది సరోత్తమమైంది.

భాగవత శృంగార భగవన్నిష్టమైన ప్రేమ శృంగారం. భక్తితో కలిగే దివ్యానందాన్ని, ఏకాగ్ర పారవశ్యాన్ని పోతన ఈ క్రింది పద్యంలో తీర్చి దిద్దాడు.

"ఒక్క లతాంగి మాధవుని యుజ్వల రూపముఁ జూడ్కి తేవలం

జిక్కఁగఁ బట్టి హృతముఁ జేసి వెలిం జనకుండ నేత్రముల్ గ్రక్కున మూసి మేనఁబులకంబులు గ్రమ్మఁగఁ గౌగిలించుముం బొక్కములైనలో చవుల జొక్కుచునుండెను యోగి కైవడిస్) (భాగ 1965

పైన వివరించిన భక్తి మార్గాలు వేరైనా. ప్రాప్యస్థానమొక్కటే కాబట్టి భాగవతం అద్వైత పరమైంది మాత్రమే గాదు విశిష్టాద్వైత పరమైంది కూడ. భాగవతంలోని భక్తి జ్ఞాన నిరూఢమైన భక్తి.

203

[3:56 pm, 05/05/2023] .: తెలుగు సాహిత్యంలో అనన్య సామాన్యమైన ప్రజాదరణ గల ఏకైక భక్తి కావ్యం శ్రీమదాంధ్ర మహాభాగవతం, మహాభాగవతంలో పోతన మృదు మధుర పద గుంఫనం చదివి ఆనందించవసిందేగానీ కొనయాడతీరం కాదు..

పలికెడిది భాగవతమట

పలికించెడువాడు రామభద్రుండటనే

పలికిన భవహరమగునట

పలికెద వేరొండు గాధ పలుకగనేలా.

అని శ్రీరామ చంద్రుడే తన నోటభాగవతాన్ని పలికించాడని చెప్పుకున్న పోతన. సహజ పాండిత్యం గలవాడు. ఈ విధంగా భగవదను గ్రహానికి పాత్రుడై భాగవతాన్ని రచించి ఆంధ్రకవుల్లో పూజ్యస్థానాన్ని అలంకరించినవాడు పోతన, పోతనా కవితారీతులు:

పోతన మహాభక్తుడు, భావలోలుడు, మధుర కవితా నిర్మాణ చతురుడు. తెలుగు సాహిత్యంలో

నాటికీ, నేటికీ, ప్రజాదరణ పొందిన ఏకైక భక్తి సాహిత్యం పోతన రాసిన భాగవతం. ఈ శ్రీ

మదాంధ్ర మహాభాగవతం 12 స్కంధాల గ్రంథం. భారతం, రామాయణం వలె భాగవతం

కూడా బహు కర్తృత్వానికి పాత్రమైంది. భాగవతంలో 5వ స్కంధాన్ని గంగన, 6వ స్కంధాన్ని.

11,12 స్కంధాలను వెలిగందల నారయ రచించారు. మిగిలిన భాగాలను పోతనే రచించారు.

శ్రీనాథుని కవిత్వంలో భక్తి, శృంగారాలు భక్తి ప్రధానంగా తెలుగోల వెలువడిన ఉద్గ్రంథాలలో

పోతన భాగవతమే సర్వోత్కృష్టమైంది.

పోతన భాగవతానికి మూలం వ్యాసుడు రచించిన సంస్కృత భాగవతం. పోతన భాగవతాన్ని శ్రీరామ చంద్రుడికే అంకిత మిచ్చాడు. ఆ శ్రీరామచంద్రుడే తన చేత రాయించినట్లు చెప్పడం వల్ల ఈ గ్రంథం పరమ పవిత్రమైంది., అంతేగాక ఏ కవిత్వంలో పొందలేని కవితామాధుర్యాన్ని పోతన రచనల్లో గమనించగలం. ఈ ప్రసాద గుణం కావ్యమంతటాకన్పిస్తుంది. కావ్యం. ద్రాక్షాపాకంతో నిండి ఆ పాత మధురమైన కవితామృతంతో పండిత, పామరుల ప్రశంసలకు నోచుకుంది. మోక్షానికి సులభమార్గం భక్తి అని తెలియజేసే గ్రంథమిది. కాబట్టే ఆంధ్ర భాగవతానికి ఉన్న ప్రశస్తి సంస్కృత భాగవతానికి లేదనడంలో అతిశయోక్తి లేదు.

భాగవత అవతారికలో పోతన తన కవితా గుణాలను ఈ విధంగా చెప్పాడు -

204

[3:56 pm, 05/05/2023] .: కొందఱుకుఁ దెనుఁగు గుణమగుఁ

గొందఱుకును సంస్కృతంబు గుణమగు రెండుం

గొందఱుకు గుణములగునే

నందఱ మెప్పింతుఁ గృతుల సయ్యె యెడలన్ (స్కం. ప. 20)

అని పలికాడు. చెప్పినట్లుగానే పోతన కవితా విషయంలో తాను చేసిన ప్రతిజ్ఞను శ్లాఘనీయంగా నిర్వహించి అజరామరకీర్తి గడించాడు.

అనువాదం:

భారతానువాదం వలే భాగవతానువాదం కూడా స్వతంత్రమైంది. వ్యాస భాగవతాన్ని (మూలాన్ని) ఆధారంగా చేసుకొని పోతన భాగవతాన్ని భక్త్యావేశంతో మనకందించాడు. పోతన భాగవతంలో కొన్ని చోట్ల ఆమూలక కల్పనలు, కొన్ని చోట్ల కథామాత్ర ప్రాధాన్యం, కొన్ని చోట్ల శ్లోకానువాదం, కొన్ని చోట్ల భాగవత వ్యాఖ్యాన పంక్తుల అనువాదాలు ఉన్నాయి. పోతన 3 అనువాద విషయంలో శ్రీధర వ్యాఖ్యను కూడా ఆధారంగా తీసుకొని అద్వైత పరంగా భాగవతాన్ని అనువదించాడు. కాబట్టి మూలగ్రంథం కంటే అనువాదం మూడింతలు పెరిగింది.

ఉదా: మూలంలో ప్రహ్లాదుడు నవవిధ భక్తులను గురించి చెప్పిన శ్లోకాలు రెండు. కానీ ఈ శ్లోకాలను పోతన, అనువాదంలో ఐదు పద్యాలకు పెంచాడు.

మ.

తను హృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా ర్చనముల్ సేవయు నాత్మలో సుఱుకయున్ సంకీర్తనల్ చితంనం బను నీ తొమ్మిది భక్తి మార్గముల సర్వాత్మున్ హరిన్ నమ్మి స జనుడై యుండుట భద్రమంచుఁ దలతున్ సత్యంబు డైత్యోత్తమా!

(75320-1763.)

అని యథాతథంగా అనువదించి కూడా తనవి తీరక (1) అంధేం దూదయముల్ ..

(2) కమలాక్షు నర్చించు రకములు కరములు...

సంసారముల్

(3) కంజాక్షునకు గాని కాయంబు కాయమే

(4) సంసార జీమూత సంఘంబు

పశువుగాక

మొదలైన పద్యాలలో కూడా భక్తి విషయాలను ప్రకటించాడు..

205

తండ్రి తండ్రి

[3:57 pm, 05/05/2023] .: రస పారవశ్యం వల్ల. వర్ణనా ప్రియత్వం వల్ల పోతన చాలా చోట్ల మూలకథను పెంచి రాశాడు. సప్తమ, అష్టమ, దశమ స్కంధాల్లో ఈ విధంగా స్వతంత్రంగా పెంచి రాశాడు. మూలంలోని అర్థ సౌందర్యానికి పోతన శబ్ద సౌందర్యాన్ని జోడించి రచించాడు.

చానునావతార ఘట్టంలో పోతన అసాధారణమైన కవిత్వ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. త్రుడు చేసిన హిత బోధను లక్ష్యపెట్టక బలి చక్రవర్తి తన ధన్యత్వాన్ని కొనియాడుకొన్న ఈ మంచి పద్యం మూలంలో లేదు..

'ఆదిన్ శ్రీసతి కొప్పుపై దనువుపై నంసోత్తరీయంబుపైఁ బాదాలంబుల పైఁ గవోల తటిపైఁ బాలిండ్లపై నూత్న మ రాధం జెందు కరంబు క్రిందగుట మీదై నాకరం బుంట మేల్ గాదే రాజ్యము గీజ్యమున్ సతతమే కాయంబు నాపాయమే.' భాగ 8-596

ఇందులో బలి చక్రవర్తి ఆలచోనా వైఖరిని పోతన రసోచితంగా, మధుర భావ యుక్తంగా కావించి చిత్రీకరించాడు బలిదానాన్ని గ్రహించి వామనుడు త్రివిక్రముడై తన మూర్తిని

విశ్వవ్యాపకంగా పెంచేటప్పుడు పోతన రాసిన ఈ క్రింది రెండు పద్యాలు అతని శిల్ప చెపుణ్యానికి, ప్రతిభకు నిదర్శనాలు

ఇంతింతై వటుఁడంతయై మఱియుఁదానింతై నభోవీథిపై

నంతై తోయదమండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై నం చంద్రుని కంతయై ధ్రువునిపై నంతై మహర్వాటిపై నంతై సత్య పదోన్నతుండగుచు బ్రహ్మాండాంత సంవర్థియై రవిబింబల బుపమింపఁ బాత్రమగు ఛత్రంబై శిరోరత్నమై శ్రవణాలంకృతియై గళాభరణమై సౌ వర్ణ కేయురమై ఛవి మత్కంకణమై కటిస్థలి నుదం చద్ధంటయై నూపుర ప్రవరంబై పదపీఠమై వటుండు దా బ్రాహ్మాండమున్ నిండుచోన్.

- భాగ 8-626, 627

వామనుని మహాద్భుతాకారాన్ని రెండు పద్యాలలో ప్రస్ఫుటంగా చిత్రించి పోతన పాఠకులను సగీతార్థులను చేసాడు భగవద్గీతలోని విశ్వరూప సందర్శన ఘట్టాలలో కూడా ఈ విధమైన టత్వానికి రూపకల్పన లేదు అమూలకమైన ఈ విధమైన పద్యాల వల్లే భాగవతం తెలుగు

నిత్యస్మరణ పాత్రమైంది.

206

[3:57 pm, 05/05/2023] .: B

గజేంద్ర మోక్ష ఘట్టం కేవలం భక్తి ప్రేతమే కాదు, అత్యుత్తమ కవితా భరితం కూడ. వైకుంఠపురంలో, నగరిలో, అమూల సౌధంలోపల, మందారవనంలో, సెలయేటి పక్కనున్న కలువతిన్న దగ్గరకు పోతన పాఠకులను తీసుకెళ్ళాడు. లక్ష్మీనారాయణులు రసవత్తరమైన | స్థితిలో ఉండగా గజేంద్రుని మొర వినబడిబడి రమావినోదం పటాపంచలై ఆపన్న

ప్రసన్నత మూర్తీభవించింది. సిరికిన్ జెప్పక, శంఖచక్రయుగమున్ చేదాయి సంధింపక, లక్ష్మీదేవి పైట చెంగు పట్టుకొనే విష్ణువు సంరంభంతో 'గజ ప్రాణావనోత్సాహియై' బయలుదేరాడు. ఆ సంరంభమంతా పోతన భావించి చిత్రించినదే. పోతన తాను ఊహించిన సరంఖాతీశయాన్ని పాఠకుల హృదయాల్లో చక్కగ ప్రతిఫలింప చేసాడు.

అతి సున్నితమైన మానసికావస్థలను చిత్రించడం, పాతర హృదయాన్ని తనదిగా చేసుకొని దానికి సరిపడేటట్లు భావాలను ప్రకటించడం అనేవి పోతన కవితా విశేషాలు. అతిమనోహరమైన ఈ క్రింది పద్యాలను పరిశీలిద్దాం.

'ఘనుడా భూసురఁడేగెనో నడుమ మార్గశ్రాంతుడై చిక్కెనో విని కృష్ణుండిది తప్పుగాఁ దలచెనో విచ్చేసెనో యీశ్వరుం డను కూలింపఁ దలంచునో తలఁపడో యార్యా మహాదేవియున్ నేను రక్షించి నెఱుంగునే యెఱుఁగదో నాభాగ్యమెట్లున్నదో.

-భాగ. దశ. పూ. భా. 1729

కనే పాత్ర హృదయంలో ప్రవేశించి పై రీతిలో పల్కించినాడనిపిస్తుంది. రుక్మిణి విషయ విశ్వాసాన్ని పోతన చక్కగా ప్రదర్శించి చూపాడు ఈ పద్యంలో

దశమ స్కంధంలో రాసక్రీడా సందర్భంలో గల రసగుళికలని చెప్పుకోదగిన పెక్కు పద్యాలకు మూలం లేదు.

భాగవతంలో రసరంజితాలైన సన్నివేశాలు చాలా ఉన్నాయి. అశ్వత్థామ నిరపరాధులైన ఉపపాండవులను నిద్రలో చంపాడు. అతనిని పాండవులు బంధించి తెచ్చి ద్రౌపది ముందుంచారు. తన పుత్రులను చంపిన అశ్వత్థామను పరుష వాక్యాలతో చిత్రహింస చేయక ద్రౌపది తల్లివలే మృదువుగా కరుణరసోపేతంగా ఈ విధంగా మందలించింది.

.: భూసురుఁడవు బుద్ధి దయా, భాసురుఁడవు శుద్ధ వీర భష్ సందోహా గ్రేసురుఁడవు శిశుమారణ, మాసుర కృత్యంబు ధర్మమగునే తండ్రి. ఉద్రేకంబున రారు శస్త్రధరులై యుద్ధావనిన్ లేరు కిం చిద్రోహంబును నీకుఁ జేయరు బలోత్సేకంబుతోఁ జీఁకటిన్ భద్రాకారులుఁ బిన్నపాపల రణపౌఢ క్రియా హీనులన్ -భాగ 1-161,162

నిద్రాసక్తుల సంహరింప నకటా నీ చేతులెట్లాడెనో. ఈ మాటల్లోని మార్దవం పోతన హృదయ మార్దవానికి ప్రతిరూపం.

శృంగార వీర రసాధి దేవత అయిన సత్యభామ నరకునితో యుద్ధం చేసే దృస్యం అమూలకమైంది. నాచన సోముని ఉత్తర హరివంశం నుండి దీనిని సూచన ప్రాయంగా గ్రహించి పోతన పరమాద్భుతంగా ప్రదర్శించాడు.

పరుఁజూచున్ వరుఁజూచునొప నలరింపన్ రోషరాగోదయా విరత భ్రూకటి మందహాసములతో వీరంబు శృంగారమున్ బరగం గన్నులఁ గొంపు సొంపుఁ బరఁగం జండాస్త్ర సందోహమున్ సరసాలోక సమూహమున్ నెఱపుచుం జంద్రాస్య హేలాగతిన్

-భాగ, దశ. ఉ.భా. 178

ఇది పోతన రసావేశ వైదుష్యానికి, వర్ణనాసక్తికి, పద్యరచనా కౌశలానికి నిదర్శనం. ప్రసన్న మధురమైన భావ నైపుణ్యం, శ్రవణానందకరమైన శబ్ద సంధానం, రసం ప్రధానమైన పద్యరచన అనేవి పోతన కవితా గుణాలు. ఇవి ఆ తర్వాతి ప్రబంధ కవులకు మార్గదర్శకాలు

ఈ విధంగా పోతన కవిత్వం లలితమైన పదాలతో సంస్కృతాంధ్ర పద మిళితమై

మందార మకరంద మాధుర్యాలను ఒలికిస్తున్నది. దీనికి తోడు వీనుల విందైన శబ్దాలంకారాలను జోడించి భక్తి మార్గాన్ని తన కవిత్వం ద్వారా చూపించాడు పోతన. (ఎ) క.

లేమా దనుజుల గెలువఁగ

లేమా నీవేల కడఁగి లేచితివిటురా

లే! మాను, మానవేనిన్

లే, మా విల్లందికొనుము లీలంగేలన్. (దశమ ఉత్తర 172 ప

రామున్ చేదళ జలద

శ్యామున్ సుగుణాభిరాము సర్వేభవ సు

త్రామున్ దుష్టనిశాట వి

రామున్ పొమ్మనియె పంక్తిరథుఁడడవికిన్ (స్కం 106)

ఈ విధమైన యమకాలు, అనుప్రాసలు పోతన భాగవతంలో కోకొల్లలు.

(బి) అనుపాన

"అడిగెదనని కడుపడి జను నడిగిన తనుముగుడ నుడవడని నడ యుడుగ వడపడ జిడిముడి తడబడ, నడుగిడు నడుగిడదు జడిమ నడుగిడు నెడలన్" ఇందులోని అనుప్రాసలు పోతన భాగవతంలో కోకొల్లలు.

(సి) లాటానుప్రాసం:

"కమలకు నర్చించు కరములు కరములు,

శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ..... (భాగవతం 7-169)

(డి) అంత్యప్రా

'కమనీయ శుభగాత్రుఁగంజాత దళనేత్రు, వసుధాకళత్రుఁబావనచరిత్రు' భాగ, దశ. ఉ.

ఛా. 358

అచ్చతెలుగు పద రచన:

తెలుగు పలుకుబడులతో అలరారుతూ పోతన శైలి కొన్ని చోట్ల తిక్కనను గుర్తికు

తెస్తుంది.

ఉదా: సి. పాలమున్నీటి లోపలి మీఁద మిగడ

మిసిమి జిడ్డున జేసి మేనవడసి క్రొక్కారు మెఱుఁగుల కొలన క్రొత్త ళుకులు

మెఱుఁగు సేసి

శ్రీ కృష్ణ బలరాము క్రీడాభివర్ణన చేస్తూ తెలుగుదనం గుప్పించారు. పోతన..

'బాలురకుఁ బాలు లేవని, బాలెంతలు మొదలు పెట్టఁబక బకనగి యీ

బాలుండాలను సేయుచు కాలకు గోవులను విడిచె సంభోజాక్షి! (భాగ, దశ, పూ. భా. 303). ఈ విధంగా తన ప్రతిజ్ఞకు తగినట్లు సంస్కృతాంధ్ర సమ్మేళనాలతో సంస్కృత భాగవతాన్ని

పనాజీలో మలచాడు.

కావ్యం ధ్వని ప్రధానంగా ఉండాలని ఆలంకారికుల అభిమతం, భగవంతుని స్వరూపాన్ని యజేసే ఈ క్రింది పద్యాన్ని గమనించండి -

ఒరులుగారు నాకు ఒరులకునే నౌదు. నొంటివాఁడఁ జుట్ట మొకఁడు లేఁడు సిరియుఁ దొల్లి గలదు చెప్పెద నా కెరికి సుజనులందుఁ దఱుచుఁ జొచ్చియందు

ఇది బలిచక్రవర్తి దగ్గరకు యాచకుడిగా వచ్చిన వటువు విషయమే అయినా అవతాంమూర్తి. అయిన వానమునివి యధార్థ వాక్కులు. ఈ ప్రపంచమంతా ఈ పరమాత్మునిదే. అందరూ అతనివారే. అతనికి స్వరభేదం లేదు. పూర్వమున్న అవతారంలో లక్ష్మి ఉంది గదా! భక్తుల హృదయ పీఠంపై భగవంతుడు నివసించడం యధార్థం. అతడు సర్వాంతర్యామి.

ఇందుకలడు. అందులేడు అనే సందేహం వద్దు. 'ఈశావాస్యమిదగుం సర్వం' అని ఇందులోని ధ్వని

రసపోషణ:

పోతన రస పరిపోషణలో సిద్ధహస్తుడు శ్రీ మద్భాగవతం నవరసాలకు నిలయం. పోతన

ఏ సన్నివేశాన్ని వర్ణించినా అది రసవత్తరంగానే ఉంటుంది. ఉదా: సత్యభామ నరకాసురునితో యుద్ధం చేసే ఘట్టంలో శృంగార వీర రసాలను ఏ

విధంగా మేళవించాడో పరిశీలిద్దాం.

రాకేందు బింబమై రవిబింబమై యొప్పు

నీరజాక్షణ మొగంబు

కదర్పకేతువై ఘన ధూమ కేతువై

బోడి చేలాంచలంబు భావజు పరిధియై ప్రళయార్కు పరిధియై మెఱయు నాకృష్ణమై మెలత చాప మమృత ప్రవాహమై యనల సందోహమై

తనరారు నింతి సందర్శనంబు

ఆ.వె. హర్షదాయియై మహారోప దాయి యై పరఁగు ముద్ధరాలి బాణవృష్టి హరికి నరికిఁ జూడ నందంద శృంగార ఇందులో శృంగార వీర రసాల సమ్మేళనం చక్కగా వర్ణింపబడింది.

వీర రసములో విస్తరిల్ల

భావ శబలత

బాలుని నోట్లో విశ్వరూపాన్ని గన్న యశోద పొందిన విస్మయాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. భక్తికి, కవిత్వానికి భావం ముఖ్యం. వాటి సరస సమ్మేళనమే ఈ శబలత.

"కలయో వైష్ణవ వాయయో ఇతర సంకల్పార్థమో సత్యమో తల పన్నెరక యున్న దాన యశోదా దేవి గానో పర స్థలమో బాలకుడెంత యాతని ముఖస్థంబై య జాండంబు ప్ర

జ్వలమై యుండుట కేమి హేతువొ మహాశ్చర్యంబు చింతింపగన్" ఈ విధంగా పద్యమంతా ఉల్లేఖాలతో ఉండడమే గాక వైష్ణవ మాయ, సత్యం, అజాండం ప్రజ్వలమై ఉండడం ధ్వని గర్భితాలవడం ఆశ్చర్యం. మధుర ప్రేమ:

భక్తి, మధుర భక్తి, కృష్ణతత్వం పోతన భాగవతంలో చక్కగా వ్యక్తమయ్యాయి. భాగవతంలోని మధుర సన్నివేశాలలో రసాక్రీడ ఘట్టం అపూర్వం. ఇందులో చూపబడిన గోపికల భక్తి

మధుర భక్తి ఆత్మార్పణ తత్త్వం. జయదేవుడు మొదలైనవారు తామే రాధగా భావించుకుని శ్రీ కృష్ణ పరమాత్ముని ఆరాధించారు. ఈ రకమైన భక్తిని మధురభక్తి అంటారు. పోతన ఈ ఘట్టాన్ని ఆ రకమైన భక్తి భావం ఉట్టిపడేటట్లు రచించాడు. జగమంతా కృష్ణమయమే. శ్రీకృష్ణుని వెతుకుతూ గోపికలు :

6. నల్లనివాడు పద్మనయనంబుల వాడు కృపారసంబు పై జల్లెడువాఁడు మౌళి పరిసర్పిత పించమువాడు నవ్వురా జిల్లెడు మోమువాఁడొకడు చెల్వల మానధనంబు దోచెనో మల్లియలార! మీ పొదల మాటన లేఁడు గదమ్మ చెప్పరే? (10 స్కం - 1010

అని మల్లియలను ప్రశ్నించిన తీరు రమణీయం. భగవంతునిపై గల ఈ రీతిని మధురభక్తి

అని కొందరు ఆలంకారికులు అంగీకరించారు. భక్తికి రస గౌరవాన్ని కల్పించిన ఖ్యాతి పోతనకు దక్కింది. అదే విధంగా ప్రజారంజకంగా జీవితంలోని విభిన్న సన్నివేశాలలో అలవోకగా చెప్పి సమన్వయించుకో గలిగిన రసఖండాలు - పోతన భాగవతంలో కోకొల్లలు.

భావానికి సారళ్యం, పద్యానికి నాదత్వం, శబ్దార్థాలంకారాలకు సమప్రాధాన్యం, మృదువైన సాహిత్యానికి మధుర భక్తి రసాయనం. భావుకులకు అపరిమితమైన భావనా పాండిత్యం, ఆంధ్ర సాహిత్యానికి ఒక అపూర్వ వేదాంతసారస్యాన్ని సంతరించి రసవత్తరమైన రచన. పెట్టింది. పోతనార్యుని భక్తి

'వేదకల్ప వృక్ష విగళితమై శుక, ముఖ సుధాద్రవమున మొనసియున్న భాగవత పురాణ ఫలరసాస్వాదన, పదవిఁగనుడు రసిక భావ విధులు'

అని పోతన పలికాడు. భావకవితా స్ఫూర్తి, శ్రుతిలయాన్వితం. గీతి గుణ మాధుర్యం | మొదలైన వాటి వల్లే భాగవతానికి సార్వజనీనత సిద్ధించి పోతన పేరు ఆచంద్రతారార్కం | నిలిచేలా చేసింది.

శ్రీనాథుడు

రచనలు అనువాద విధానం

ప్రవేశిక శ్రీనాథుడు రచించిన కృతులను పరిచయం చేయడం...

రచన: డా॥డి. మహాలక్ష్మమ్మ

శ్రీనాథుని కృతులుగా చెప్పబడే మరుత్త రాట్చరిత్ర, శాలివాహన సప్తశతి, పండితారాధ్య చరిత్ర, శృంగార నైవిధం, హరవిలాసం, భీమేశ్వర పురాణం, క్రీడాభిరామం, కాశీఖండం, శివరాత్రి మహాత్మ్యం, పల్నాటి వీరచరిత్రల గురించి విషయ వివరణం. ఇతర రచనలు : నందనందన చరిత్ర. దనంజయ విజయం, కాటమరాజు కథ (లభ్యం),

వల్లభాధ్యుదయం స్వతంత్ర రచనలు ఇవన్నీ అలభ్యాలు. శాసనాలు : కొండవీటి వేమారెడ్డి ఆస్థానంలో వుండి 18 సం||ల పాటు విద్యాధికార పదవి నిర్వహించి 12 శాసనాలను ఆంధ్రంలో రచించాడు.

చాటువులు : శ్రీ నాథుని చాటువులు కోకొల్లలు.

శ్రీనాథుడి కృతులు వివరణ:

చిన్నారి పొన్నారి చిఱుత కూఁకటి నాఁడు

రచయించితి మరుత్తరాట్చరిత్ర

నూనూగు మీసాల నూత్న యౌవనమున

శాలివాహన సప్తశతి నుడివితి సంతరించితి నిండు జవ్వనంబున యందు

హరనైషధ కావ్యమాంధ్రభాష

క్రీడ నిర్ఝర వయఃపరిపాకమున

కొనియాడితే భీమనాయకుని మహిమ

175

రవి అనే

"ల్చండి.

తేగి, బ్రాయ మింతకు మిగులగై వ్రాలకుండ కాశికా ఖండమును మహాగ్రంధమేను

దెనుగుఁ జేసేదఁ గర్నాట దేశ కటక తన రచనలను కొన్నింటిని కాశీఖండం ఆరంభంలో శ్రీనాథుడు చెప్పుకున్నాడు.

పద్మ వనహేళీ శ్రీనాథ భట్ట సుకవి" పద్యంలో

ఎ) మరుత్తరాట్చరిత్ర:

మరుత్తరాట్చరిత్ర శ్రీనాథుని తొలికావ్యం. ఈ కావ్యాన్ని "చిన్నారి పొన్నారి చిరుత కూకటినాడు" రచించినట్టు కాశీ ఖండం ఆరంభంలో రాశాడు. శృంగార నైషద కృతిపతి అయిన మామిడి సింగ మంత్రి అన్న అయిన 'వేమనకు' ఇది అంకితమిచ్చాడు. మార్కండేయ పురాణంలోని మరుత్తరాజు కథను కావ్యంగా రచించాడు. ఇది నేడు అలభ్యం. 13901400 మధ్య ప్రాంతంలో శ్రీనాథుడు ఈరచన గావించి వుండవచ్చు. భీమేశ్వర పురాణంలో "నవమరుత్తు చరిత్రంబు" అని ఉంది కానీ అందులో తొమ్మిది మంది మరుత్తులు లేరు కాబట్టి 'నవ' శబ్దం. సంఖ్యార్థకం కాదు. 'నవ' అంటే 'నూతన' అనే అర్థంగా గ్రహించవచ్చు. మార్కండేయ పురాణ అంతర్గతమైనటువంటి ఉపాఖ్యానాన్ని గ్రహించి స్వతంత్ర కావ్యంగా శ్రీనాథుడు ఈ రచన చేసి వుండవచ్చు.

బి) శాలివాహన సప్తశతి :

శ్రీనాథుడు "నూనూగు మీసాల నూత్న యౌవనమున నుడివి'న కృతి యిది. అంటే సుమారు పదహారు సంవత్సరాల ప్రాయంలో దీన్ని రచించి వుంటాడు. హాలుడు క్రీ.శ. 1వ శతాబ్దంలో ప్రాకృతంలో రాసిన గాథాసప్తశతిలోని నూరు గాథలకు పెదకోమటి వేమారెడ్డి 'సప్తశతీసారటిక' రాసాడు. అతడిని మెప్పించి, అతని సభలో ప్రవేశించడానికి శ్రీనాథుడు | శాలివాహన సప్తశతనిని పూర్తిగా పద్య రూపంలో తెనిగించి వుండవచ్చు. ఈనాడీకృతి అలభ్యం. కానీ క్రీడాభిరామంలో కన్పించే రెండు పద్యాలకు వేటూరి ప్రభాకర శాస్త్రి గారు మూలగాథలను గుర్తించి చూపారు. ఇవి శ్రీనాథుడు తెలుగు శాలివాహన సప్తశతిలోనివై వుండవచ్చునని తెలిపారు. వాటిలో ఒక పద్యమిది --

176

గీ మాఘమాసంబు పులివలె మలయుచుండ బచ్చడం లమ్మ కొన్నాఁడు పసరమునకు

ముదిత చన్నులు పొగలేని మురుమురములు

చలికి నొఱుగోయ కేలుండు సైరికుండ క్రీడాభిరామం ప.262 ఈ రెండూ కాక ఈ క్రింది పద్యం కూడా సప్తశతిలోనిదిగా లక్షణ గ్రంథాల్లో ఉదహరించారు. వారణసేయఁ దావి గొనవా నవవారిజ మందుఁదేఁటి గ్రా వ్వారుచునంట నీ వెఱుఁగవా ప్రియాహాతెఱగంటి గంటి తె వ్వారికిఁ గెంపురాదు తగవామగవారల దూర నీ విభుం డారసి నీ నిజం బెఱుగునంతకు నోర్వునెచ్చెలీ!

శ్రీనాథుని సప్తశతిలోని పద్యాలను చెప్పబడే లభించిన మూడు పద్యాల్లోనూ శృంగార రస ప్రాధాన్యత కన్పిస్తూ వుంది. కేవలం ఈ మూడు పద్యాల ఆధారంగా ఇది శృంగార రస భూయిష్టమైన రచనగా పలువురు పేర్కొన్నారు..

సి) పండితారాధ్య చరిత్ర:

పాల్కురికి సోమనాథుడు ద్విపదలో రచించిన పండితారాధ్య చరిత్ర ఆధారంగా శ్రీనాథుడు పద్యరూపంలో పండితారాధ్య చరిత్ర రచించి వుండవచ్చు. శ్రీనాథుడు దీన్ని శృంగారనైషద కృతి పతి అయిన 'మామిడి సింగన మంత్రి' అన్న అయిన 'ప్రెగడయ్యకు' అంకితమిచ్చాడు.

కంఠ జగము నుతింపఁగఁ జెప్పితి

ప్రెగడయ్యకు, నా యనుంగుఁ బెద్దనకు (గృతుల్ నిగమార్థపర సంగ్రహ

మగు నాయారాధ్య చరిత మాదిగఁబెక్కుల్ (శృం. వై. (1-14)

శృంగార నైషధంలోని పై పద్యాన్ని బట్టి పండితారాధ్య చరిత్ర శృంగార నైషధానికి ముందే రచింపబడి వున్నది. ఊహించవచ్చు. ఈ గ్రంథం నేడు అలభ్యం.

డి) శృంగార నైషధం

శ్రీనాథుడు నిండు జవ్వనంలో గాఢ మైన హర్షనైషథ కావ్యాన్ని ఆంధ్రభాషలో

సంతరించాడు. దీనికి శృంగార నైషథము నామకరణం చేసి పేదకోమటి వేమారెడ్డి మంత్రి

శ్రీనాథ యుగం- సంధియుగం ఇతర కవులు

రాష్ట్ర డి. మహాలక్ష్మమ్మ

ప్రవేశిక సంధి యుగాన్ని గురించి పరిచయం చేయడం సంధి వివరణ పురాణాలకు ప్రబంధాలకు మధ్య కాలాన్ని శ్రీనాథ యుగ మనడానికి గల కారణాలు సంధియుగంలో తెలుగు సాహిత్య రంగంలో జరిగిన మార్పుల స్థూల విశ్లేషణ - శ్రీనాథుని యుగంలోని ఇతర కవులు.

సంధి యుగం- శ్రీనాథుడు:

సాహిత్య చరిత్రలో రెండు భిన్న ప్రకృష్ణ యుగాల మధ్య ఉభయ లక్షణాలు కలిగిన యుగాన్ని సంధి యుగమంటారు. (Period of Transition) పురాణ, ప్రబంధ యుగాల కలయిక 15వ శతాబ్దంలో అంటే శ్రీనాథయుగంలో జరిగిందని చెప్పుకోవచ్చు. శ్రీనాథ యుగానికి పూర్వం పురాణ రచనకు ప్రాముఖ్యం ఉండేది. పురాణాల పర్యంతరం ప్రబంధ రచనకు అంకురార్పణ జరిగింది. శ్రీనాథ యుగం పురాణాలకు ప్రబంధాలకు నడిమియుగం

శ్రీనాథుడు రసాత్మకమైన రచనాకారుడుగా మహాకవిగా, మార్గదర్శిగా వెలిగిన కాలమే సంధియుగం. అనంత కాలవాహిని ప్రగతి పథంలోని ఏకోత్తర దశలను గుర్తించి అందుకోవడం ఈ యుగంలోనే జరిగింది. పాత ప్రక్రియలను అనుకరించి, అధిగమించి కొత్త రీతులు ప్రవేశించిన యుగం సంధియుగం.

15వ శతాబ్దం సాహిత్య రంగంలో జీవ భూతమైన మలుపు తెచ్చింది ఆ యుగానికి యుగకర్తగా చెప్పుకోదగిన కవి శ్రీనాథుడు కాబట్టే ఆ యుగానికి ఆ మహాకవి పేరే సార్థకమైంది. ఈ యుంగలో తెలుగు సాహిత్యంలో పలుమార్పులు, చేర్పులు, కూర్చులు అడిగారు. అది సహజ లక్షణం. వీటివల్ల సాహిత్యం భిన్నరీతిలో పరిణతి చెందుతుంది సాహిత్యం ఒక్కో దశలో పొందే మార్పుని మనం మలుపుగా భావించవచ్చు మలుపులు సాహిత్యానికి జీవ

జవసత్త్వాలను ప్రసాదిస్తాయి. అలాకాకుండా పాత పద్ధతిలోనే కొనసాగితే మోతాదు ఎక్కువై విసుగు పుట్టి, కవిత్వ నీరసం అవుతుంది. ఈ యుగంలో జరిగిన మలుపు పురాణాలను గౌరవిస్తూ కావ్య కవితకు శ్రీకారం చుట్టడం, ఆదరించడం వంటివి చెప్పదగ్గ విశేషాలు కావ్య

కవితను ఆదరిస్తూ ప్రబంధ కవితకు రాజమార్గం చూపిన కవిరాజు శ్రీనాథ కవి సార్వభౌముడనేది పలువురి అభిప్రాయం. ఆంధ్ర కవితారంభం ఎప్పుడు జరిగిందనేది గ్రహిస్తే, అది ఏవిధంగా మలుపులు పొందిందో గ్రహించగలం. సర్వజన సమ్మతం, సర్వాంగ సంపూర్ణం, సర్వలక్షణ భరితం, సర్వ విధానుకరణ యోగ్యాలైన కవితా కళారూపాలుగా భిన్న రసవత్తర ప్రక్రియా భేదాలు ఏర్పడ్డాయి. అవి

సంస్కృత, ప్రాకృతాల్లోనే గాక సోదర భాషల్లో కూడా 11 శతాబ్దం నాటికే విస్తరించి ఉండగా,

మన సారస్వతం నన్నయతో మొదలై పురాణ ప్రక్రియగానే ప్రారంభమైంది.

పురాణం, ఇతిహాసం ఈ రెండే లౌకిక సారస్వతానికి ఆరంభమైన ప్రక్రియలు. అవే తెలుగు సాహిత్యానికి ఆయువు పట్టు. అందువల్ల తెలుగు సాహిత్యం అనేక దశలను క్రమంగా పొందవలసి వచ్చింది. నన్నయతో ప్రారంభమైన పురాణరీతి తిక్కన, ఎఱ్ఱన వరకు సాగి భారతం పురాణంగా వెలిసింది. రంగనాథ రామాయణం లాంటి రామాయణ రచనలు వచ్చాయి. వీటిలో స్వతంత్ర కల్పనలు చోటు చేసుకున్నాయి.

కాలనుగుణంగా నన్నయను అనుసరించే తిక్కన, ఎఱ్ఱన అనువాదాన్ని నిర్వహించారు. నిర్వచనోత్తర రామాయణం, నృసింహపురాణం, ఉత్తర హరివంశం కొంత భిన్నంగా కన్పిస్తాయి. నన్నెచోడుడు, పాల్కురికి సోమన. మల్లికార్జునులు శైవ సాహిత్యాన్ని సృష్టించారు. రంగనాథ భాస్కర రామాయణాలు పురాణ ఫక్కీలోనే వెలువడినాయి. ఇంతటితో నాలుగు శతాబ్దాల కాలం ముగిసింది. ఆయా ప్రక్రియా లక్షణాలు నానాటికి కలగాపులగంగానే ఉంటూ వచ్చాయి. అన్ని ప్రక్రియలు అప్పటికి పేరుకు ప్రబంధాలుగానే చెలామణి అయ్యాయి. యుగ నిర్ణయం:

కొంత మంది సాహిత్య చరిత్రకారులు శ్రీనాథ యుగాన్ని పురాణయుగంగానే పేర్కొన్నారు. కానీ పింగళి లక్ష్మీకాంతం మొదలైనవారు దీనిని శ్రీనాథ యుగంగా సూచించినా. ఆరుద్ర "రెడ్డిరాజులు - పద్మనాయకుల యుగంగా" మార్చారు.

ఎర్రన నృసింహ పురాణ రచన 14 శతాబ్దానికి పరిమితమైంది. శ్రీకృష్ణ దేవరాయల పట్టాభిషేకం 1509లో జరిగింది. ఇక శ్రీనాథ జీవిత కాలం 1388 - 1486గా నిర్ణయింపబడింది. శ్రీనాథునికి బాల్యం 14 శతాబ్దాంతంలో గడిచి, సాహిత్య జీవితం 15 శతాబ్దంలో నిండింది. అతని బహుముఖ రచనలు, అంకితాలు, దేశాటనలు, బిరుదులు, సన్మానాలు ఆంధ్ర సాహిత్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించవచ్చు.

4 16వ శతాబ్దం సంధి కాలమా? కాదా అని పరిశీలిస్తే తెలుగు సాహిత్యాన్ని సూలంగా ఐదు భాగాలుగా విభజించవచ్చు. 1. పురాణాలు 11వ శతాబ్దం నుండి 16 కళాబ్దం వరకు వున్నవని చెప్పుకోవచ్చు. కావ్యాలు 15వ శతాబ్దంలో ప్రబంధాలు 16-17 శతాబ్దాలలో వచ్చాయి. యక్షగానాలు 18, 19 శతాబ్దాలలో, 20 శతాబ్దంలో ఆధునిక రచనలకి ప్రాతినిధ్యం శ్రీశ్రీ కలిగింది. పురాణాలు అధికశాతం అనువాదాలు కేవలం పురాణ కావ్య రచనా పద్ధతి పోతనది. అయినా శ్రీనాథుడు 15 వ శతాబ్దంలో యుగకర్త అయినాడు. శ్రీనాథుని రచనలు: ప్రక్రియ ననుసరించి, పురాణ, కావ్య, ప్రబంధాలుగా చెప్పబడ్డాయి.

శ్రీనాథుని కాలంలోనే పిల్లల మర్రి పినవీరస, శృంగార శాకుంతలం రచించాడు. అక్కడ విక్రమార్క చరిత్ర, అనంతుని భోజరాజీయం, గౌరన, శంకర కవులు హరిశ్చంద్రోపాఖ్యానాలు, తుదకు పంచ సంధి సమన్వితమైన నంది మల్లన ఘంట సింగన ప్రభోద చంద్రోదయం ప్రబంధాలుగానే రచింపబడినాయి. కాబట్టి 15 శతాబ్దాన్ని ప్రబంధ పూర్వయుగమని అనడం ఎందుకు? ఇంకా ఆలోచిస్తే పురాణ, కావ్య, ప్రబంధాలకు నిర్ణీతమైన లక్షణాలున్నవా? నిర్దిష్టంగా సమన్వయం చేయవీలవుతుందా? అనేవి మనకు ఉదయించే ప్రశ్నలు.

కానీ పూర్వం నుంచి పరిశీలిస్తే ప్రబంధయుగంలో పురాణాలు లేవు. పురాణ ప్రతిరూపాలైన పాండురంగ మహాత్మ్యం వంటివి కన్పిస్తాయి. అనువాదాలు లేవు. శ్రీనాథ యుగంలో ఆ రెండు కలగలుపుగా వున్నాయి. కుమార సంభవం శైవమత ప్రభావ భరితమై మరుగున పడింది. ఎఱ్ఱన నృసింహ పురాణం, తిక్కన కావ్యాలు మరుగున పడ్డాయి.

శ్రీనాథుని సమకాలీన రచనలను పూర్వకాలయుగానికి శ్రీనాథుని సమకాలీన యుగానికి, ప్రబంధ యుగానికి పోల్చి పరిశీలిద్దాం.

ఇతివృత్తాన్ని బట్టి కవిత్రయ రచనలు అనువాదాలు. శ్రీనాథునిని కొంతవరకు స్వతంత్ర రచనలు. సమకాలీన రచనలైన శృంగార శాకుంతలం, మనుచరిత్ర, పారిజాతాపహరణం, వసుచరిత్రలు స్వతంత్రాలన్నట్లు ఉన్నాయి. కాశీఖండం, భీమేశ్వర పురాణం, స్కాంద పురాణంలోని కథలు. ఇవి ఖండ పురాణ రచనలోకి వస్తాయి. జైమినీ భారతం, అశ్వమేధ పర్వం, పద్మపురాణోత్తర ఖండం, వసు చరిత్ర, పారిజాతాపహరణం పురాణంలోని ఖండాంతర్గతాలే. గ్రంధ పరిమితి:

గ్రంథ పరిమితిలో భారత రామాయణాలు విశాలమైన గ్రంథాలు, మూల నైషధ కావ్యం తెలుగులో అసలు రూపం నుంచి రెండో వంతు మాత్రమే అయింది. భోజ రాజీయం లాంటివి వెయ్యి పద్యాలకు పరిమితమయ్యాయి. మను, వసు చరిత్రలు అంతకన్నా చిన్నవి.

శ్రీ అష్టాదశ వర్ణనలు నామ మాత్రంగా రామాయణ, భారతాల్లో వున్నాయి. భీమ ఖండంలో మూలంగా లేని ఆంధ్రదేశ వర్ణన కాశీ ఖండం, భీమేశ్వర ఖండంలో సూర్యాస్తమయ, సూర్యోదయాల్ని విస్తృతంగా వర్ణించారు.

15వ శతాబ్ద సాహిత్యంలో శృంగారం ప్రాచుర్యం వహించింది. శ్రీనాథుని శాలివాహన సప్తశతి శృంగార భూయిష్టమైన రచన అని లభించిన పద్యాల ఆధారంగా తెలుస్తుంది. శ్రీనాథుడు శృంగార నైషధ కథను వివాహ పర్యంతం రచించి శృంగార ప్రాధాన్యతను సూచించాడు. హరవిలాసంలో పార్వతీ కళ్యాణ ఘట్టంలో శృంగారం ఉంది. శివరాత్రి మహాత్మ్యంలో తుచ్ఛ శృంగార ఛాయలు ఉన్నాయి. భీమేశ్వర పురాణంలో విట శృంగారం, క్రీడాభిరామంలో జానపద శృంగారం, కాశీ ఖండంలో వనదేవతను వర్ణించిన అంగాంగ వర్ణనా రూపమైన శృంగారం కనిపిస్తాయి. భక్తి రసాన్ని కూర్చిన భాగవత కారుడు పోతన రుక్మిణి వివాహ సందర్భంలో, రాస క్రీడ, భ్రమర గీతులలో సత్యభామా శృంగార వీర విహారాలు నడిపించారు.

ఈ విధంగా పరిశీలిస్తూ పోతే పురాణానువాదం శ్రీనాథుని చేతిలో స్వతంత్రమా అన్నట్లు రూపొందినట్లు తెలుస్తుంది. శ్రీనాథుని కవితా లక్షణాలలోని నవ్యతను తరువాత తరం వారు బాగా ఉపయోగించుకున్నారు. శ్రీనాథుని పద్య రచనా శిల్పం రాయల యుగ ప్రబంధాలలో రాటు దేలింది. అందువల్ల పూర్వ తరం వాళ్లకు తరువాత తరం వాళ్లకు మధ్యలో ఉండిన శ్రీనాథుడు విలక్షణ వ్యక్తి.

ఇతర కవులు:

1. జక్కన

ఇతడు విక్రమార్క చరిత్ర కర్త. ఇది ఎనిమిది ఆశ్వాసాల కథా ప్రబంధం. ఇందులో

గద్య పద్యాలున్నాయి. వెన్నెలకంటి సిద్ధయ మంత్రికి అంకితం చేశాడు. జక్కన ఈ

సిద్ధయ మంత్రి, అతని తండ్రి జన్నయ మంత్రి కర్ణాటక రాజ్యాన్ని పాలిస్తున్న దేవరాయల

వద్ద, మంత్రులై, నెల్లూరు మండలంలోని ఉదయగిరి ప్రాంతాన్ని పరిపాలించే

చామనామాత్యుని దగ్గర ఉద్యోగాన్ని నిర్వహించినట్లు విక్రమార్క చరిత్రలో చెప్పబడింది.

శ్రీనాథునకు కనకాభిషేకం చేసిన విజయ నగర ప్రభువు ఈ ప్రౌఢ దేవరాయలే. కాబట్టి జక్కన

శ్రీనాథునకు సమకాలికుడు.

విక్రమార్క చరిత్ర ప్రసిద్ధి గాంచిన విక్రమార్కుని పేరు మీద ఉన్నా కూడా ఇది చారిత్రక కావ్యం కాదు. విక్రమార్కుని సాహస కృత్యాలతో ఔదార్యాలతో కూడిన కథలతో ఈ గ్రంథం నిండి ఉంటుంది. ఇది సంస్కృతంకార న్న అక్రమార్కు, చరిత్రకు అనువాదం కాదు. అది చాలా వరకు స్వతంత్ర రచన. విక్రమార్క, చరిత్రలో జక్కన కల్పనా శక్తి, కథా కథన నైపుణ్యం, పునరుక్తి లేని వర్ణనా విన్యాసం, రమణీయమైన శయ్యా సౌభాగ్యం, కావ్య దాతుర్య విధానాలు గోచరిస్తాయి.

'చక్కన నీ వైదుష్యము, చక్కన నీ కావ్య రచన చాతుర్యంబుల్ , చక్కన నీ వాగ్వైఖరి, చక్కన నీ వంశ మహిమ జకలకన సుకవి, స్వాభావిక నవ కవితా, ప్రాభవముల నుభయ భాషఁ ప్రాథమఁ జెప్పన్ భూ భవనంబున సరిలే, భారతి నీవుఁ దక్క నన్నయ జక్కా!

విక్రమార్క చరిత్ర 4-23, 24

అని కృతి స్వీకర్త తనను పొగిడినట్లు జక్కన చెప్పుకొన్నాడు. విక్రమార్క చరిత్ర కథా కావ్యమైనా ప్రబంధ ధోరణిలో ఉంది. కావ్యారంభంలో మధురానగర వర్ణన 44 పద్యాల నిడివి కలిగి ఉంది. అందులోని వర్ణనలు సౌందర్యోపేతంగా చిత్రితమయ్యాయి. ఉదాహరణగా ఒక పద్యం -

"ఇంకని వారిధుల్, ధరణి నెవ్వరి వేఁడని యింద్రులెన్నడున్

బొంకని ధర్మనందనులు పొంకము గందని చంద్రబింబముల్

శంకర కంకలోఁబడని శంబర సూదను లాహపంబునన్

గొంకని పార్థులై నృపతి కుంజర సూనులు పొల్తురప్పురిన్ - విక్రమార్క చరిత్ర 1-72 మల్లన రాజశేఖర చరిత్ర కథకు మూలం జక్కన విక్రమార్క చరిత్రలోని రాజశేఖర కథ అని పల్లా దుర్గయ్య గారు విక్రమార్క చరిత్ర పీఠికలో తెలిపారు.

2. అనంతామాత్యుడు

శ్రీనాథ యుగంలో ప్రసిద్ధుడైన సమకాలిక కవి అనంతామాత్యుడు. అతడు 'భోజ రాజీయ' మనే కథా కావ్యాన్ని, 'ఛందోదర్పణ' మనే ఛందశ్శాస్త్రాన్ని, 'రసాభరణ' మనే అలంకార

కాస్త్రాన్ని రచించాడు. అనంతుడు రసాదం కొన్ని కొనికి డి. 14.34) ముగించినట్లు రాసుకొన్నాడు. కాబట్టి అనంతామాత్యుడు శ్రీనాథునికి సమకాలికుడే. (ఎ) భోజరాజీయం : అనంతుని ముత్తాత బయ్యన తిక్కయజ్వచే 'భవ్యభారతి' అనే బిరుదు పొందాడు. ఈతని తండ్రి తిక్కన విష్ణుభక్తుడు. అనంతామాత్యుడు తిరుమల నల్లాస్ గోవింద చక్రవర్తులచే సమాశ్రయం పొంది విష్ణుభక్తుడై అహోబల నృసింహదేవునికి భోజరాజీయాన్ని అంకితమిచ్చారు.

అనంతుడు వైష్ణవ ధ్యాన సమాహితాత్ముడు' వినయశీలుడు, మృదు స్వభావుడు, భోజరాజీయం ఏడు ఆశ్వాసాల కథా కావ్యం. భోజుడు చారిత్రక వ్యక్తి (1000 1055). అతడు ధారా నగరాన్ని రాజధానిగా చేసుకొని లాట దేశాన్ని పరిపాలించాడు. మహాకవులకు ఆశ్రయమిచ్చిన కవి పోషకుడు. భోజుడు స్వయంగా కవి, పండితుడు, భోజుడు స్వయంగా సంస్కృతంలో రామాయణ చంపువు, సరస్వతీ కంఠాభరణం, చారుచర్య మొదలైన 2) గ్రంథాలను రచించాడు. కానీ అనంతుని భోజ రాజీయంలో భోజునకు సంబంధించిన ఈ సారస్వత సామ్రాజ్య కథలేమీ లేవు. ఈ గ్రంథానికి ప్రస్తావన ప్రాయంగా భోజుని వృత్తాంత కల్పింపబడింది. 'రటి' అనే సిద్ధుడు భోజునికి ప్రసంగవశాన చెప్పిన కథలే భోజరాజీయంగా కూర్చబడ్డాయి. ఈ కథలన్నీ అనంతుని స్వకపోల కల్పితాలు. ఇవి మానవ జీవిత ధర్మాలకు ఉదాహరణగా చెప్పబడ్డాయి. అనంతుడు భోజరాజీయాన్ని గూర్చి చెబుతూ 'వివిధ కథా నూత్న రత్న భూషణ రామ" మని, నూతమైన "పురాతన కృతులట్ల సంతత శ్రవ్యమై బరగు"నని చెప్పుకొన్నాడు. కాబట్టి భోజ రాజీయం స్వతంత్ర కథా కావ్యమని చెప్పవచ్చు.

భోజరాజీయంలో దుష్టసతీ సత్పతుల చరిత్ర, చండాల దంపతుల చరిత్ర, పుష్పగంధి కథ, గోవ్యాఘ్ర సంవాద కథ వంటివి 17 కథలున్నాయి. అన్ని దానాల్లోనూ అన్నదానమే ఉత్తమమని, అతిధి పూజే సర్వదేవతా పూజయని, చేసే దానం అంతర శుద్ధితో చేయాలని, సత్యం, త్యాగం అనే సుగుణాలు క్రూర మృగాలనే రాక్షసులను కూడ హింసా విముఖుల్ని

చేస్తాయని, స్త్రీలకు పాతివ్రత్యమే సకలార్థప్రదమని, ఇటువంటి ధర్మాలను బోధించడానికే అనంతుడు ఈ కథలను కూర్చినాడు.

భోజరాజీయంలో కథా శిల్పం ఎక్కువ. వర్ణనలు తక్కువ. వర్ణనలలో భావన కంటే స్వాభావికతకు అనంతుడు ప్రాధాన్యమిచ్చాడు. ప్రజ్ఞామిళితమైన పాత్ర నిర్మాణానికే అతరు దృష్టి నిల్చాడు. చిన్న చిన్న ఉపాఖ్యానాలతో సుబోధకమైన భాషలో అర్థ గాంభీర్యాన్ని, శిల్ప . . . విన్యాసాన్ని ప్రకటించాడు. భోజరాజీయ రచనలో అనంతుడు ఒక వైపు నీతిని, మరొకవైపు శిల్ప సౌందర్యాన్ని నిల్పి, శిల్ప సౌందర్యం, ధర్మ సౌందర్యం కంటే వేరు కాదని తేల్చాడు. గోవ్యాఘ్ర సంవాదం ఈ కావ్యకథలలో మణిపూస వంటిది. అనంతుడు గోవును ఈ విధంగా... చిత్రించాడు.

'ఒక విప్రవర్యుని హొూమధేనువు నిత్యం సత్యవర్తిని సదాచారమూర్తి.

కలహంబునకుఁ బోదు కలిగినంతనె తుష్టి నొందు సందడి కోర్చు నుజ్జుసేయ వలవదు పిదుకుచో వరవృష్టి ధారల చెలువునఁ జన్నులు చేసి కురియుఁ దెవులెఱుంగదు బొమ్మ తీండ్రసాల గ గల్గి కురుమట్టమై చాలఁ గూడియుండు

-భోజ రాజీయం 4129

సంసార జీవితాన్ని, స్త్రీల సంభాషణ రీతుల్ని అనంతుడు మిక్కిలి నేర్చతో చిత్రించాడు. ఈ విషయంలో అనంతామాత్యుడు పింగళి సూరనకు మార్గదర్శకుడయ్యాడు.

అర్థసౌలభ్యం, రసోచిత శబ్ద ప్రయోగం. మంజుల పద మార్దవం, గాన మాధుర్యం. ధర్మోపదేశం వంటి మంచి గుణాలు అనంతామాత్యుని కవితాశైలిని గుంభనంగా ఉన్నాయి. కవితా గుణాన్ని ఇనుమడింపజేసే సామెతలు జాతీయాలు భోజరాజీయంలో ఎల్లెడల దర్శనమిస్తాయి.

(బి) ఛందోదర్పణం:

అనంతామాత్యుని మరొక రచన ఛందో దర్పణం. దీన్నే అనంతుని ఛందం అని అంటారు. ఇది నాలుగాశ్వాసాల ఛందో గ్రంథం. ఇందులో ఛందస్సును గురించిన విషయాలు విపులంగా, వ్యాకరణాన్ని గురించి కొద్దిగా చెప్పబడ్డాయి. ప్రథమాశ్వాసంలో గద్య, పద్య లక్షణాల వివరాలున్నాయి. గురువు, లఘువుల నిర్ణయం, గణ నిరూపణ, పరిగణన సంజ్ఞలు, ప్రాసయతి

విశేషాలు వివరించబడ్డాయి. ఉభయ భాషల గద్యపద్యా విధానాలు, 26 ఛందస్సు పేర్లు, వాటి జన్మ వృత్తాలు, వృత్తాలతో కలసిపోయిన అర్ధసమ వృత్తాలు, మాలావృత్తాలు, దండగ లక్షణాలు అన్నీ సమగ్రంగా రెండో ఆశ్వాసంలో తెలుపబడ్డాయి.

మూడవ అశ్వాసంలో జాతి లక్షణాలకు సంబంధించిన కందం, మాత్రా లక్షణ యుక్తాలైన గీతాలు, సీసాలు, ఉత్సాహ, తరువోజ, అక్కర, పట్వద, మంజరి, చౌపద రగడలు అనే చాటు కావ్య ప్రమాణాలును వర్ణించాడు. పట్వృత్యయాలు, సప్తమ ప్రత్యయాలైన సమవృత్తాలు, వర్తనీయాలైన దశ దోషాలు ఏర్పరచడం, అందులోనూ దోషరహితాలైన విషయాలను ప్రత్యేకించడం సంధి, సమాసాలు, అక్షర నిర్ణయం వాటిని గూర్చి ఆశ్వాసంలో చెప్పాడు. .
(సి) రసాభరణం:

ఇది నాలుగు ఆశ్వాసాల అలంకార శాస్త్ర గ్రంధం. ఆశ్వాసాంత గద్యలో 'రసాలంకారం' అని ఉన్నది. దీనికి మరో పేరు రసావరం, 344 గద్యపద్యాలు గల గ్రంథం ఇది. ఒకొలి ఆశ్వాసానికి ఒక్కొక్క' 'పేరుంది. మొదటిది సంజ్ఞా ప్రకరణం.

'ఆరయ సంజ్ఞా ప్రకరణ మీరీతి దనర్చి వెలయునిట రీత్యాది

స్వార ప్రకరణమును శృంగార ప్రకరణము నాయక ప్రకరణమున్' రసాధరణం పుట 7.

రస వివరణ స్పష్టంగా ఉండి, ఉదాహరణ ప్రాయంగా చెప్పడం వల్ల విన్నకోట పెద్దక కంటే అనంతునిదే పై చేయి అని రసాభరనానికి పీఠిక రాసిన కోపలి శివకామేశ్వర రావు

తెలిపాడు.

3. గౌరన

శ్రీనాథునికి సమకాలీకులైన కవులలో గౌరన ప్రముఖుడు, గౌరన పదునైదవ శతాబ్ది పూర్వార్ధం వాడు. (క్రీ.శ. 1380-1450) ద్విపద కావ్య రచనను పునరుద్ధరించినవాడు గౌరను గౌరన తెలుగులో నవనాథ చరిత్ర, హరిశ్చంద్రోపాఖ్యానం అనే రెండు ద్విపద కావ్యాలను, సంస్కృతంలో లక్షణ దీపిక అనే ఛందో గ్రంథాన్ని రచించాడు. గౌరన పెద తండ్రి పోతనామాత్యుడు రాచకొండ ప్రభువైన మదానాయకరాజు దగ్గర మంత్రిగా ఉండేవాడు.

గౌరన శివభక్తుడు. తన కావ్యాలన్నీ శ్రీశైల మల్లికార్జున దేవునికి అంకిత మిచ్చాడు. లక్షణ దీపికలో గౌరన సుమారు 50 ప్రామాణిక గ్రంథాలను సంప్రదించాడు. వివిధ వృత్తాలు

రాయగలిగిన శక్తి కలిగినా గౌరన ద్విపదలో ఈ కావ్యాలను రచించడంలో ప్రజలక, కావ్య అవగాహన కావాలనే సదుద్దేశం ఉన్నట్లు తోస్తూ ఉంది.

(ఎ) నవనాధ చరిత్ర :

నవనాథ చరిత్రను గౌరనకు పూర్వమే శ్రీగిరి కని పద్య ప్రబంధంగా రచించాడు. దాన్ని అనుసరించే గౌరన ఈ ద్విపద కావ్యాన్ని రచించాడు. నవనాథ చరిత్రలో తొమ్మిది మంది వ సిద్ధుల మహాత్మ్యం వర్ణించబడింది. నవనాథ సిద్ధుల్లో మీన నాథుడు అపార

మహిమాన్వితుడు శివ పార్వతుల కుమారుడట. అవిరళ యోగ విద్యాధికుడైన ఇతడు శివయోగులందరికి ఆరాధ్య దైవం. నవనాథ చరిత్ర అంతా ఇతని కథలో వ్యాప్తి చెందింది. శైవ యోగులలో సిద్ధ గురువైన గోరక్షుడు ఇతని శిష్యుడు.

జనసామాన్యంలో మిక్కిలి వ్యాప్తిలో ఉన్న సారంగధరుని కథ నవనాథ చరిత్రలో రెండోశ్వాసాలలో ఒక ప్రత్యేక కావ్యంలాగా రాసాత్మకంగా వర్ణింపబడింది. సారంగధరుని కద మాళవదేశంలో జరిగినట్టుగా చెప్పబడింది. తూర్పు చాళుక్య రాజైన రాజ రాజ నరేంద్రునికి ఈ కథకు సంబంధం లేదు. సారంగధరునికి చేతులు ఖండించబడినప్పుడు మీన నాథుడు రక్షించి 'చౌరంగి' అనే సిద్ధుడిగా మార్చాడు. ఈ నవనాథ చరిత్ర నుంచే సారంగధర కథను చేమకూర వేంకటకవి, బాణాల శంభుదాసుడు మొదలైన తెలుగు కవులు గ్రహించి ప్రత్యేక కావ్యాలుగా రాశారు.

నవనాథ చరిత్ర మూడో ఆశ్వాసంలోని 'పంచక పురోహితుని కథ' నీతి బోధకమై ప్రసన్నమైన హాస్యరస పరిపోషకంగా ఉంది. ఇందులోని కపోత వృత్తాంతం అద్భుత రసావిష్కరణకు. దోహదం చేసింది. నాల్గవ ఆశ్వాసంలో మీననాథుని పరకాయ ప్రవేశవృత్తాంతం ఉంది. ఐదవ కాశ్వాసంలో మీన నాథుడు తన శిష్యులైన సిద్ధ నాథులను శైవమత వ్యాప్తికై నానా దేశాలకు పంపడం వివరించబడింది. 'చౌరంగీ' మాత్రం గురువును వదిలిపెట్టి ఎక్కడికి పోకుండా ఉంటాడు. 'శీల నాగార్జునుడు అనే శిష్యుడు ఆంధ్రదేశానికి వచ్చాడు. వివిధ ఔషదాలను మణిమంత్రాలను, యోగ మర్మాలను, అణిమాది సిద్ధులను, రసవాదసార శాస్త్రాలను తన శిష్యులకు తెల్పి ఆంధ్రదేశంలో శైవ శక్తిని ప్రచారం చేశాడు.

క్రీ.శ. 15వ శతాబ్దం నాటి ఆంధ్ర దేవ సాంఘిక స్థితిగతులు తెలుసుకోవడానికి గౌరవం కావ్యం కొంత ఉపకరిస్తుంది. నవనాథ చరిత్రలో పశురోగ వివరణ చెప్పబడింది. "పిలవడ

మొలలో పెట్టుకున్న పిల్లగొలు, గొడ్డలి, బీరణాలు నింపిన తిత్తి, జింక కొమ్ము, జిల్లా చిక్కం ఉన్నాయి. " గొల్లపరికరాలు. ఇందులో గొల్ల వారికి సంబంధించిన విశేషాలు ఎక్కువగా

(బి) హరిశ్చంద్రోపాఖ్యానం:

గౌరన కవి రెండవ రచన హరిశ్చంద్రోపాఖ్యానం. హరిశ్చంద్రకథను కావ్య వస్తువుగా గ్రహించిన తెలుగు కవుల్లో మొదటివాడు గౌరన ఇతని ద్విపద హరిశ్చంద్రోపాఖ్యానాన్ని అనుసరించే అనేకమంది కవులు వివిధ ప్రక్రియల్లో హరిశ్చంద్ర కథను తమ మనసుకుతోచినట్లు రాశారు. గౌరన రాసిన హరిశ్చంద్రోపాఖ్యానికి, స్కాంద పురాణ కథకు దగ్గర సంబంధం ఉంది. హరిశ్చంద్రోపాఖ్యానం మూలకథకు కొంత కల్పించి, కొంత మార్పు చేసి రాయడం

వల్ల కూడా కథా ఔచిత్యం మెరుగుపడింది.

వేద పురాణంలోని నరమేధ వృత్తాంతం హరిశ్చంద్రుని శీలాన్ని, సత్య వ్రతాన్ని దెబ్బతీసేదిగా వుందని గౌరన దాన్ని పూర్తిగా వదిలేశాడు.

వేద పురాణాలలో లేని నక్షత్రకుని పాత్రను గౌరన సృష్టించాడు. విశ్వామిత్రుడు, చంద్రమతిని అమ్మగా వచ్చిన ధనం తన గురుదక్షిణకు చాలదని హరిశ్చంద్రుని కూడా అమ్మినట్లు మార్కండేయ పురాణంలో వుంది. ఈ విషయాన్ని గౌరన తొలగించాడు. నక్షత్రకుడు చంద్రమతిని అమ్మగా వచ్చిన ధనాన్ని తన బత్తెపు నెలవుగా గ్రహించి, ముని ఇవ్వవలసిన సొమ్ముకుగా రాజును.

అమ్మినట్లు గౌరన ఔచితీవంతంగా కల్పించాడు. మంగళ సూత్ర జ్ఞానం వల్ల చంద్రమతిని హరిశ్చంద్రుడు గుర్తించడం, చంద్రమతి మాడకై ఇంటికి పోవడం, శిశుహత్యానిందారోపణం, రాజదండన, హరిశ్చంద్రుని ఆజ్ఞానిర్వాహణం. అన్నీ గౌరన కల్పనలే.

హరిశ్చంద్రోపాఖ్యానం సత్యవీర రసస్ఫోరకంగా అనల్ప కల్పనా కవితా చమత్కృతి గల్గి కవులందరు శిరఃకంపంబుచేసేటట్లుగా వీనుల పండుగ్గా. అనన్య సామాన్య ప్రతిభతో ఒక ప్రబంధంగా తీర్చిదిద్దాడు.

గౌరన సులభమైన ద్విపద రీతిని చేపట్టి, పదాడంబరాన్ని వదిలి పెట్టి ప్రజ్ఞాపాండిత్య వైభవాన్ని ప్రదర్శించాడు. ఈ శైలి ఆ తర్వాత ద్విపద కావ్య కవులకే గాక పద్య ప్రబంధ కవులకు గూడా అనుసరణీయమైంది.

గౌరన కవిత్వంలో వాస్తవికత ఎక్కువ అతిశయోక్తుల జోలికి పోక గౌరన స్వభావోక్తులతో సమృద్ధిగా, సరసంగా వన్నివేశాలను వర్ణించారు. స్మశానంలోని భయంకర స్థితిని వర్ణించేటప్పుడు, కాలకాశికుడు. అప్పులెగవేసే పద్ధతులను తెల్పు సందర్భాన్ని, కలహకంఠి కలహవృత్తిని. _గయ్యాలితనాన్ని చిత్రించేటప్పుడు, లోహితుడు చనిపోయినప్పుడు చంద్రమతి దుఃఖించడం వంటి సన్నివేశాలు వాస్తవంగా చిత్రించబడ్డాయి. చండాలపతి వీరబాహుడు హరిశ్చంద్రుని కొనుగోలు చేయసిద్ధపడిన సందర్భంలో నరేంద్రుడు

కటకటపడి 'మాలవాడవు''నీవేమి కొనగలవు' అని వీర బాహుని నిందిస్తాడు. రాజును అదిక్షేపిస్తూ

వీర బాహుడు అనే మాటల్లో గౌరన చక్కని వ్యంగ్యాన్ని ప్రదర్శించాడు.

'మాటిమాటికి నన్ను మూలవాడంచు. నీకు రోయగనేల నీ తండ్రి కులము. నా కులంబును నొక్క నాణెమై యుండు నిప్పుడే చెట్లుంటినేమి?!

హరిశ్చంద్రోపాఖ్యానం, ద్వి. భా. పుట. 363. హరిశ్చంద్రుని తండ్రి త్రిశంకువు. అతడు వశిష్ఠుని శాపం వల్ల చండాలుడౌతాడు. అందువల్ల వీరబాహువి వలే హరిశ్చంద్రుడు కూడ చండాల పుత్రుడే. ఇది వాచ్యం వీర బాహుడు. వాస్తవంగా చండాలుడు కాడు. విశ్వామిత్రుడు ప్రార్థిస్తే ఆ రూపంలో వచ్చిన యముడు. యముడు సూర్యుని పుత్రుడు. హరిశ్చంద్రుడు సూర్యుని వంశంలో జన్మించినవాడు. దీనిని బట్టి ఇద్దరూ సూర్యకులానికి సంబంధించిన వారే. ఇది వ్యంగ్యం, వాచ్యార్థంలో నిందగా కనబడుతున్న మాటలు వ్యంగ్యార్థంలో అభినందనలుగా మారిపోయాయి.

ఈ విధంగా పదప్రయోగ నైపుణ్యంలోను, నాటకోచిత రచనలోను, భావాన్నత్యంలోను, మానసిక తత్వవివరణలోను గొరన తన ప్రజ్ఞను వెల్లడి చేసాడు. అందువల్లే అతనికి గల 'సరస సాహిత్య లక్షణ విచక్షణుడనే బిరుదు సారకమొవుతూ వుంది. 4. మడికి సింగన

మడికి సింగన పోతనకు పూర్వుడు పద్మ పురాణోత్తర ఖండాన్ని క్రీ.శ. 1420 ప్రాంతంలో రచించినట్లు చెప్పుకున్నాడు. సింగన తండ్రి జయ్యల మంత్రి రాజమహేంద్ర వరాన్ని పరిపాలించిన తొయ్యేట్ నపోతనరేంద్రుని మంత్రి. సింగన తాతగారైన అల్లాడ మంత్రి, తిక్కన సోమయాజి మనవరాలు కట్టాంబిక భర్త మడికి సింగన తనకు బంధువు, సన్నినాటిని (ఇప్పటి కరీంనగరు

జిల్లా పరిపాలించిన ముప్పయ భూపాలుని సచివుడు అయిన వెలిగందల కంగారు తాను రచించిన పద్మ పురాణోత్తర ఖండాన్ని, ద్విపద భాగవత దశమ స్కంధాన్ని అతకితమిచ్చాడ వర్మ పురాణోత్తర ఖండం:

పద్మ పురాణం 18 పురాణాలలో ఒకటి. శ్రీనాథుని తాత కమలనాభామాత్యురు ప పూర్వడాన్ని రాశాడు మడికి సింగన 'పద్మపురాణోత్త ఖండాన్ని' రాశార పద్మపురాణోత్తర ఖండం 11 ఆశ్వాసాల కావ్యం, ఆశ్వసాంత గద్యలో విషయ సూచన చర్మ పురాణ గాథలను వశిష్టుడు దిలీపుడికి చెప్పినట్టుగా ఉంది. ఇది వైష్ణవ మత ప్రతిపాదని గ్రంథం అందులో రామాయణ, ఎక్కువగా ఉన్నాయి. ఇందులో | చరిత్ర హృదయంగంగా చిత్రించబడింది. 3వ ఆశ్వాస్వంలో 67 పద్యాలున్నాయి. అహూ సంక్రందనం చిన్న ప్రబంధమని చెప్పవచ్చు. పురాణాన్ని కావ్యంగా మార్చే ప్రయత్నం మడికి సింగ చేయలేదు. కవితాస్పర్శ క్వాచిత్కం.

మార్కోదయ వర్ణన:

"కమలినీ ముఖ పద్మ కాంతి నివాళింప నేపారనెత్తిన దీపమనఁగఁ బూర్వ పర్వత శిరోభూషా విశేషమై చెలువారు గైరిక శిలయనంగ ప్రాచీదిశాపధూ పాల దేశంబున లలినొప్పు సింధూర తిలక మనఁగ జంభారి వారణ కుంభ మధ్యంబున కాసిల్లు చెంగల్వ బంతి యవఁగ మెజిసి చీకటి విరియించి మిన్ను ముట్టి చక్రవాకాళితాపము సంహరించి

కొలఁకులఁ దెలుపు లొసఁగి. తగణి యుదయాద్రి బోడ తెంచెం దతణంబ" (1 ఆశ్వా 117 ప

రామాయణం తర్వాత అంటే నుప్రాస అతిశయించి, పోతనకు మార్గదర్శకమైన గ్రంధం మడికి సింగన పద్మపురాణమే. పద్మపురాణోత్తర ఖండం కావ్య కళాఖండం గాదు..

పురాణ కథాఖండం. భాగవద దశమ స్కంధం:

ఇది ద్విపద కావ్యం. ఒక స్కంధమైన మొట్టమొదట భాగవత రచన చేసిన ఘనత మడికి సింగనదే. మడికి సింగన 'సలిలిత రసభావ శబ్ద గుంభనం'గా శ్రీకృష్ణుని లీలలను . వీనుల విందుగా రచిస్తానని గ్రంధావతారికలో తెల్పాడు. ఈ ద్విపద భాగవత దశమ స్కంధం పూర్తిగా లభించడం లేదు. మధురాకాండం, కళ్యాణ కాండం, జగదభిరక్ష కాండం అనే మూడు కాండాలు మాత్రమే లభించాయి. మడికి సింగన వర్ణనలు ఆర్వాచీన కవులకు ఆదర్శ ప్రాయాలైనాయి. మనోహర వర్ణనలో ఇంపును గూర్చు స్వభావోక్తులతో చక్కని తెలుగు నడకతో మడికి సంగిన ద్విపద భాగపత దశమ స్కంధాన్ని రచించాడు.

వాసిష్ఠ రామాయణం: ఇది వేదాంత ప్రబోధకమైన 5 ఆశ్వాసాల ప్రబంధం. దీన్నే యోగ వాసిష్ఠమని కూడా ఇంటారు. ఇది ఆహోబిల నృసింహస్వామికి అంకితమీయబడింది. సంస్కృతంలోని జ్ఞానవాసిష్టానికిది సంగ్రహరూపమైన ఆంధ్రీకరణం.

గురుకులం నుంచి సాకేతపురికి, వచ్చిన శ్రీరాముడికి చిఱుప్రాయంలోనే. సంసారం పై విరక్తి గలిగింది. విశ్వామిత్రుని కోరికపై వశిష్ఠుడు శ్రీరామునికి జ్ఞానబోధ చేయడం ఇందులోని ప్రధాన కథాంశం. ఇందులో వైరాగ్యం. ముముక్షువు. ఉత్పత్తి, స్థితి, ఉపశమనం. నిర్వాణం అనే ఆరు ప్రకరణాలున్నాయి. జటిలమైన ఆధ్యాత్మిక విషయాల్ని సింగన సున్నితమైన కవిత్వంలో సుబోధకంగా రచించాడు.

సకల నీతి సమ్మతం

మడికి సింగన రాసిన సకల నీతి సమ్మతం తెలుగులో మొట్టమొదటి సంకలన కావ్యం. మడికి సింగన తనకు పూర్వమున్న కామందకం, పంచతంత్రం. నీతిసారం, ముద్రామాత్యం, నీతి తారావళి, బద్దెననీతి, భారతం మొదలైన 17 గ్రంథాలనుండి రాజనీతి పద్యాలను. శాస్త్రవిషయిక పద్యాలను సేకరించి సకల నీతి సమ్మత సంకలనాన్ని కూర్చాడు.

239

'మదీయము' అని గ్రంథం మధ్యలో సింగన రాసిన పద్యాలు 39 లభిస్తున్నాయి. నగల నీతి సమ్మతం మూడాశ్వాసాల ప్రబంధం.

సకల నీతి సమ్మతం, జ్ఞాన వాసిష్ఠ రామాయణం తెలుగు శాస్త్ర వాఙ్మయ చరిత్రకు వెలుగురేఖలు..

5. దగ్గు పల్లి దుగ్గన

దుగ్గన (క్రీ.శ. 1465) కవి సార్వభౌముడైన శ్రీనాథునికి కూరిమి సేయుమరిది. పిల్లలు మర్రి పినవీరభద్రుడు శ్రీనాథునికి పరోక్ష శిష్యుడు ఉంటాడని ఊహించినా. దుగ్గన మాత్రం. ప్రత్యక్ష శిష్యుడే, శ్రీనాథుని ప్రసాదం వలనే తనకు కవిత్వం అలవడిందని నాసికేతోపాఖ్యానంలో చెప్పుకొన్నాడు.

దగ్గుపల్లి దుగ్గన కృతులు కాంచీ మహాత్మ్యం, నాసికేతోపాఖ్యానం మొదటిది అనుపలబ్ధం. రెండోది అసమగ్రలబ్ధం. కాంచీ మాహాత్మ్యాన్ని చందలూరి గంగయామాత్యుని కుమారుడైన దేవయామాత్యునికి అంకితం ఇచ్చినట్లు నాసికేతోపాఖ్యానం అవతారిక (1-20)ను బట్టి తెలుస్తున్నది.

నాసికేతోపాఖ్యానం శాంత రసంలో కూడిన జ్ఞానోపదేశకమైన కావ్యం. ఈ నాసికేతుని చరిత్ర కఠోపనిషత్తులోను, మహాభారతం అనుశాసనిక పర్వంలోనూ, వరాహపురాణంలోనూ ఉంది. దుగ్గన నాసికేతోపాఖ్యాన కథకు, వీటికి చాలా తేడా ఉంది. కర్మాచరణ కన్నా ఆత్మజ్ఞానమే శ్రేష్ఠమని నిరూపించడానికే ఈ కథ ఉద్దేశింపబడినది. భారతంలోని కథ గోదాన మహాత్మ్యం ప్రధానంగా చెప్పబడింది. కఠోపనిషత్తులోని కథ. దుగ్గన కథ ఆత్మతత్త్వ నిరూపణార్థం చెప్పబడ్డాయి.

ఉద్దాలకుడు తన కుమారుడైన నాసికేతునిపై కోపించి శపెంచడం, అతడు యమలోకాన్ని

సందర్శించుట అనేవి మూడిట్లోనూ సమానమే! దుగ్గన నాసికేతోపాఖ్యానంలో నాసికేతుని

అపూర్వ జననం, జననీ జనకుల అవిజ్ఞాత దాంపత్య సంబంధం, అతడు జననీ జనకులకు

స్వయంగా వివాహం చేయడం వంటి వృత్తాంతాలు అత్యద్భుతంగా సంధానింపబడ్డాయి. ఈ

విధమైన చిత్ర కథ ఆంధ్ర వాఙ్మయంలో మరొకటి లేదు. కథా నిర్వహణలో దుగ్గన చూపిన

కథా కౌశలం ప్రశంసింపదగింది. ముఖ్యంగా చంద్రావతి అడవుల పాలై తనకు వచ్చిన

నిష్కారణ నిందకు విలపించు సందర్భంలో, తృణబిందు ఋషి ఆమెను ఆదరించి ఆశ్రమానికి

చేర్చు సందర్భంలో దుగ్గన తిక్కన సోమయాజి రచించిన నిర్వచనోత్తర రామాయణంలోని

UB

సీతావనవాస ఘట్టాన్ని తన రచనకు మేలుబంతిగా మనోనేత్రాలు ఎదుట నిల్పుకొన్నట్లు తోస్తుంది. దగ్గుపల్లి దుగ్గన శ్రీనాథుని శిష్యుడైన అతని భావ గతినిగాని, శబ్దగతిని గాని నాసికోపాఖ్యాన రచనలో అనుసరించలేదు. దుగ్గునది పారమార్థిక పరాయణత్వంతో కూడిన శ్రమిసంపన్న

చిత్తవృత్తి. దుగ్గన శైలి సాధుతా సుందరం, ప్రసన్నతా మహితమైంది. యమలోకాన్ని వర్ణించడానికి, ఏయే పాపాలకు ఏయే శిక్షలు విధిస్తారో చెప్పడానికి పురాణ కర్తలు నాకేతోపాఖ్యానాన్ని గ్రహిస్తారు. దుగ్గన మాత్రం నిరంతరం బ్రహ్మచర్యం పనికిరాని మునులు సైతం గృహస్థాశ్రమం స్వీకరించాలని ప్రబోధించడానికి నాసికేతోపాధ్యాన కథను చెప్పాడు.

| | అసమగ్రమైన తృతీయాశ్వాసంలోని యమలోక వర్ణనం, శ్రీనాథుని శివరాత్రి మహాత్మ్యంలోని శివలోక వర్ణనకు సహోదరం, నాసికేతో ప్రాధ్యానం అనే గ్రంథాన్ని మిక్కలి మల్లిఖార్జునుడనే మరోకవి కూడా రచించాడు కానీ అది దుగ్గన కావ్యం ఎదుట నిలువజాలదు. నిల్చకూడదు. 6. దూబగుంట నారాయణ కవి

క్రీ.శ. 5వ శతాబ్దంలో విష్ణుశర్మ సంస్కృతంలో చిత్రవిచిత్రమైన కథలతో రాజనీతిని ప్రకటించే పంచతంత్రాన్ని రచించాడు. ఇది నీతి కథా సముచ్చయమనే విషయం లోకమెరిగిన సత్యం. నీతి కథలు పిల్లలకు సైతం సుభోదకంగా ఉండే శైలిలో ఉండడం సమంజసమని సంస్కృత పంచతంత్ర మూల కర్త ఆ గ్రంథాన్ని అందుకు అనుగుణమైన శైలిలో రాశారు. నారాయణ కవి దానిని తెనిగించి ఉదయ గిరి ప్రభువైన బసవరాజుకు అంకితమిచ్చాడు. బసవరాజు కటకాన్ని పరిపాలించే గజపతులకు సామంతుడు.

మడికి సింగన కాలానికి (క్రీ.శ. 1420) పూర్వమే తెలుగులో ఒక పంచతంత్రమున్నట్లు సింగన సంకలనం చేసిన సకల నీతి సమ్మతమనే గ్రంథంలో అతడు ఉదహరించిన పద్యాలను బట్టి తెలుస్తున్నది. ఆ గ్రంథం ఇప్పుడు అలభ్యం, లభ్యమైన పంచతంత్రాలలో నారాయణ కవి పంచతంత్రమే మొదటిది.

పంచతంత్రంలో మిత్రభేదం, సుహృల్లాభం. సంధి విగ్రహం, లబ్ధనాశం, అవిమృశ్యకారిత్వం అనే అయిదు విభాగాలున్నాయి. ఇందులోని పాత్రలన్నీ చాలా వరకూ పశుపక్ష్యాదులు, పేను మొదలుకుని సింహం వరకు అన్నీ రాజనీతిలో ఆరితేరినవే కథా కథన శిల్పం, సరళధారాళ శైలి ప్రబల హేతువులని చెప్పవచ్చు.

శ్రీనారాయణ కవి మూలంలో లేని వర్ణనలు కూడా కొన్ని చేసి గ్రంథానికి శోభ సమకూర్చాడు. అతడు చేసిన వర్ణనలు స్వాభావికంగా కథలో పొంది పొసగి ఉంటాయి. కోతుల

ర్ణించబడిన ఈ క్రింది పద్యం గమనించండి. నీ గుడియొక్క తరులపై గుప్పించునవియును

దరువులపై నుండి దాయునవియు

నురుతర శాఖల నూగాడు నవియును

బ్రాకారములు ప్రాకి పాఱుననియు

గోపురంబుల మీద గూర్చుండునవియును

గోళ్ల బ్రక్కలు వీపు గోకు వియు

నిక్కుచు బొమలెత్తి వెక్కిరించెడునవి.

మొండొంటితో బోరుచుండునవియు

|| ఇట్లు వానరయూథంబులిట్టునట్టు

సహజమగు చాపలంబున సంభ్రమింప వానిలోపలనొక వృద్ధ వానరంబు దూరముగ బాణి తాలధి ప్రేరణమున పంచతంత్రం

పశు పక్ష్యాదుల పాత్రలతో కవి మానవుల మనసులకు బాధ కలగకుండా నీతి ధర్మాలనే జీవిత ధర్మాలనే గాక జీవిత రహస్యాలను, రాజనీతి విశేషాలను కూడా బోధించాడు. నారాయణ కవి పంచతంత్రంలోని నీతి గమనింపదగింది.

పౌరుష జ్ఞాన కీర్తులఁ బరగెనేని

వాని సంపద యొక్క పూటయైనఁ జాలు సుదర పోషణ మాత్రకై యుర్వివిద గాకి చిరకాలమున నే కార్యమగును? -పంచతంత్రము

7. పిల్లల మర్రి పినవీరభద్రుడు

పిల్లల మర్రి పినవీర భద్రుడు (క్రీ. శ. 1480) శ్రీనాథుని వలే సమకాలిక కవుల మెప్పుపొందిన విద్వత్కవి. సరస్వతి కటాక్షాన్ని పొందిన మహాకవి పిల్లల మర్రి పినవీరన అతడు 'వాణి నా రాణి' అని చెప్పినట్లు ఒక ప్రతితి జనబాహుళ్యంలో ఉంది. ఆసేతుహిమాచలం పిన వీరభద్రుని వంటి కవి లేడని చెప్పటానికి 'వాణి నా రాణి' అనే కథను అతని వంశీయుడైన పెనుమళ్ల సోమనామాత్యుడు తన సీమంతినీ పరిణయంలో చెప్పుకున్నాడు.

పినవీరుడు పదహేనవ శతాబ్దం ఉత్తరార్ధంలోనివాడు. పినవీరన తల్లి నాగాంబ, తండ్రి దయామాత్యుడు. ఇతనిది శారదా పీఠమని ప్రసిద్ధికెక్కిన పండిత వంశం. భారతీ తీర్థం 5. యతీంద్రులు ఇతని గురువు. ఇతడు శృంగార శాకుంతలం అనే శృంగార రస ప్రబంధాన్ని. . జైమిని భ్రాంతమనే వీర రస కావ్యాన్ని రచించాడు. ఈ రచనలకు ముందే అవతార

దర్పణం, నారదీయ మహాపురాణం, మాఘ మహాత్మ్యం, మానసోల్లాస సారం అనే గ్రంథాలను కూడా రచించినట్లు శృంగార శాకుంతలం పీఠిక (1-23) లో పేర్కొన్నాడు. కానీ ఇవి అలభ్యాలు..

శృంగార శాకుంతలం :

శృంగార శాకుంతలం నాలుగు ఆశ్వాసాల ప్రబంధం. దీనిని పినవీరభద్రుడు వెన్నమాత్యునికి అంకితమిచ్చాడు. నైపథానికి శ్రీనాథుడు శృంగార నైషధమని పేరు పెట్టినట్లుగా వినవీరభద్రుడు తన గ్రంథానికి శృంగార కాంకులమని పేరు పెట్టడం వల్ల శ్రీనాథుని అనుకరించినట్లు తోస్తుంది.

"భారత ప్రోక్త కథ మూల కారణముగ

గాళిదాసుని నాటక క్రమము కొంత తావ కోక్తికి నభినవ శ్రీ వహింపఁ గూర్మఁ గృతి సేయు నాకు శాకుంతలంబు'

అని కృతిపతి కోరగా, వ్యాసభారతంలోని మూలకథను గాని, కాళిదాసు రచించిన అభిజ్ఞాను కాకుంతల నాటకాన్ని గాని యథాతథంగా గ్రహించకుండా పినవీరభద్రుడు రెండింటిని మిశ్రమం చేసి, తన బుద్ధి కౌశలాన్ని మేకలించి మృదు మధుర శృంగార రస ప్రబంధంగా శృంగార శాకుంతాలాన్ని రచించాడు.

శృంగార శాకుంతల పూర్వార్ధంలోని ఋషుల ప్రార్థన, దుష్యంతుని ఆశ్రమ ప్రవేశం. వృక్షల సేచనావసరంగా శకుంతలను దర్శించడం, కణ్వ మహర్షి సోమతీర్థ గమనం. అనసూయ ప్రియంవదల ఘటనా కుశలత, అంగుళీయక ప్రదానం మొదలైన రసవత్తరాలైన అంశాలను వినవీరభద్రుడు కాళిదాసు శాకుంతల నాటకం నుండి స్వీకరించాడు. కాళిదాసు నాటకంలోని విప్రలంభాత్మకమైన ఉత్తరార్ధం మాత్రం అతడు గ్రహించలేదు. భారతంలోని శకుంతలోపాఖ్యానాన్ని అనుసరించే పుత్ర సహితమైన శకుంతలకు రాజాస్థానంలో ధర్మ

సంయోగాన్ని కల్గించాడు. ఈ విధంగా శృంగార శాకుంతలంలోని ఇతివృత్తం కథావికాసంలో కాళిదాను నాటకాన్ని, తత్పరిణామంలో భారతాన్ని అనుసరించింది. భారతంలో సంగ్రహంగా ఉన్న కొన్ని కథా ప్రధానాలైన ఘట్టాలను, కాళిదాసు నాటకంలో లేని కొన్ని కథా ప్రధానాలైన ఘట్టాలను, కాళిదాసు నాటకంలో లేని కొన్ని సన్నివేశాలను పినవీరభద్రుడు సందర్భానుసారంగా విపులీకరించి శృంగార శాకుంతలాన్ని ప్రబంధంగా పరిణమింపజేసాడు. హస్తినాపుర వర్ణన, వేట వర్ణన, నాయక గుణ వర్ణన మొదలైనవి ప్రబంధ వర్ణనలకు ఉదాహరణలు.

కణ్వాశ్రమంలో ప్రవేశించిన దుష్యంతునికి శకుంతలే తన జన్మ వృత్తాంతాన్ని చెప్పినట్లు భారత కథలో ఉంది. కాళిదాసు దాన్ని చెలికత్తెచే చెప్పించాడు. స్త్రీల చేత చెప్పించడం ఉచితం కాదని పినవీరభద్రుడు శృంగార శాకుంతలంలో కణ్వుని శిష్యునితో చెప్పించాడు.

భారతంలో నాయికా నాయకుల శృంగార రసపోషణకు తగిన వైపల్యం లేదు. నాటకంలో ఉంది. కాబట్టి తన రచనకు అనుకూలంగా పూర్వరంగ కథను నాటకం నుండే గ్రహించాడు. ఉత్తర భాగకథను భారతం నుండే స్వీకరించాడు. దీనితో పాటు స్వీయ కల్పనలు చేసి శకుంతోలోపాఖ్యానికి నూతనత్వాన్ని కల్గించాడు. పిన వీరస ప్రబంధరీతికి అనుగుణంగా అనేక వర్ణనలు చేసి ప్రబంధమార్గానికి మిక్కిలి సన్నిహితుడయ్యాడు. హస్తినాపుర వర్ణనం. మృగయావర్ణనం, చంద్రస్తుతి మొదలైన వర్ణనలు తానే కల్పించాడు. ఉదాహరణ : కణ్వాశ్రమ వర్ణన

కా. వేదాధ్యాపకులైన రా చిలుకలన్ వేదాంత మీమాంసలన్ వాదంబిమ్మలఁజేయు శారికల దత్త్వం బిందు జూటుండుఁగా -నాదేశించు పురాణముల్ చదువు చక్రాంగంబులన్ సామముల్ నాదం బొందఁ బినాఁ బాడు నీశులన్ వందారుఁడై చూచుచున్

దుష్యంతుడు తన కలతకు కారణాన్ని విరూపకునికి చెప్పేటప్పుడు చేసిన శకుంతలా వర్ణన పినవీరభద్రుని భావనాశక్తిని, జలంకార ప్రియత్వాన్ని తెలియజేస్తుంది.

నిండుఁ బందురునకు నెత్తిమ్మ: వలపును వర్ణంపుఁ బొలువును వచ్చినేని.

కుంభములకు బంగారు తార్పుల యొప్పు శకటాంగముల విప్పు జరిగెనేని

యరటి కంబములకు గర్భంబు మునుడాలు: దూబరనముల మేలు దొరాకెనేని

సరసిజాతములకు జంత్రంబు పెంపును

జిగురాకు సొంపును జీరసని చపల లోచన మొగముతో సరియవచ్చు. ఎంతి పాలిండ్లదోయితో వీడువచ్చు. వనితయూరు ద్వయంబుతో నెనయవచ్చు. జంద్రముఖి పాదయుగముతో సవతువచ్చు.

ఇందులో శృంగారం చక్కగా పోషింపబడింది. క్వరర్వాశ్రమ సమీపంలో దుష్యంతుడు రాక్షసులతో చేసిన యుద్ధం, వేట వీర రౌద్ర రసాలకు ఆటపట్టులై రస పుష్టిని కల్గించాయి. ఈ విధమైన వర్ణనల్లో శ్రీనాథుని అనుకరిస్తూ పినవీరన కొన్ని వన్నెలు కూడా కల్పించాడు.

ఈ విధంగా పినవీరభద్రుడు కాళిదాసుని శిరీష కుసుమ కవితాలాలిత్యం చెడకుండా, వ్యాసభావానికి తన కవన మాధుర్యాన్ని, ప్రతిభాసాండిత్యాలను జోడించి శృంగార శాకుంతలాన్ని స్వతంత్ర కావ్యంగా రచించి, తన భావ నైపుణ్యంతో పెద్దనాది ప్రబంధ కవులకు మార్గదర్శకుడయ్యాడు.

(బి) జైమిని భారతం:

పిల్లల మర్రి పినవీరభద్రుని కృతులలో లభించిన రెండో కావ్యం జైమిని భారతం, ఈ జైమిని భారతం కి ఆశ్వాసాల ప్రబంధం జైమిని భారతం సాళువ నరసింహరాయలకు (1485

-93) అంకితం తన జైమిని భారత రచనా నైపుణ్యాన్ని నంసింహరాయలు నుతించినట్లు పినవీరభద్రుడు చెప్పుకున్నాడు.

'అల్లన విచ్చు చెంగలువలందు రజంబను కప్పురంబు పై జల్లగ జల్లనై వలచు సౌరభముల్ వెదజల్లు భావముల్

పల్లవ హస్త చన్నుగవ పయ్యెద జీబుగ దోచు ఛాతిగా బిల్లల మర్రి వీరన యభిజ్ఞుడు చెప్పగనేర్చుఁ గబ్బముల్ (- జై భా. 1-25)

భారతంలోని అశ్వమేధ పర్వకథ జైమిని భారతంలోని ఇతి వృత్తం. కురుక్షేత్ర యుద్ధం. తర్వాత ధర్మరాజు చేసిన అశ్వమేధ యాగాన్ని గురించి జైమిని అనే మహర్షి జనమేజయునికి చెప్పిన విషయం అందులో ముఖ్యమైంది. ధర్మరాజు అశ్వమేధ యాగాన్ని చేయవలచుట, భీమార్జునుల యాగాశ్వాన్ని సంరక్షించడం, అందులో భాగంగా దిగ్విజయ యాత్రలు చేయట అందులో వున్నాయి. ఇందులో ప్రధాన కథతో పాటు ఉపాఖ్యానాలలో శ్రీకృష్ణుని మహాత్మ్యం ప్రశంసింపబడింది. కుశలవోపాఖ్యానం, చంద్రహాస చరిత్ర, ప్రమీలార్జునీయం, బభ్రువాహనుని చరిత్ర, ఉద్దాలకుని చరిత్ర మొదలైన ఉపాఖ్యానాలు మహాభారతంలో లేనివి పినవీరస జైమిని భారతంలో ఉన్నాయి.

జైమిని భారతం ప్రారంభంలో ప్రౌఢశైలి కనిపించినా. ఆ తర్వాత్తర్వాత పినవీర భద్రుడు. రమ్యశైలిని పాటించాడు. తెలుగు పలుకు బడులను చక్కగా వాడాడు. శ్రీనాథుని వలె పిల్లల మర్రి పినవీరభద్రుడు కూడా ప్రబంధరీతికి మార్గదర్శకుడే.

8. కొరవి గోపరాజు

కొరవి గోపరాజును శ్రీనాథ యుగంలో చివరి దశాబ్దంలోని వాడుగా చెప్పుకోవచ్చు. ఆతర్వాత ప్రబంధయుగంగా పరిగణించిన 16వ శతాబ్దంలో కూడా ఇతడు కొంత కాలం జీవించి వుండవచ్చు. ఐనా ఆ శతాబ్దానికి ప్రబంధయుగమని పేరు తెచ్చి పెట్టిన ప్రబంధకపుల్లో ఇతడు చేరడు. కాబట్టి ఇతనికి శ్రీనాథ యుగంలో స్థానమివ్వడం ఉచితం. ఆ యుగంలో

ప్రతిష్ఠలైన కవుల్లో గోపరాజు ఒకడు. కొరవి గోపరాజు పూర్వకవి స్తుతిపరంగా దాసిన ఈ క్రింది పద్యంలో పినవీరనను పేర్కొనడం వల్ల వీల్లిద్దరు సమకాలికులని తెలుస్తుంది. గోపరాజు రచించిన గ్రంథం సింహాసన ద్వాత్రింశిక.

246

కొరవి గోపరాజు రచించిన సింహాసన ద్వాత్రింశిక 12 ఆశ్వాసాల సగపోని కథానా దీనిని గోపరాజు హరిహరనాథునికి అంకితమిచ్చాడు. జక్కన గ్రంథం లాగా . విక్రమార్కుని చరిత్రకు సంబంధించిందే అయినీ ఈ రెండింటికీ కొన్ని తేడాలున్నా....

- భోజుడు విక్రమార్కుని సింహాసనం అధిరోహించడానికి వచ్చినపుడు పొందంగాక ఇతడ్ని వారిస్తూ చెప్పిన 32 కథలు ఇందులో వర్ణింపబడ్డాయి. సింహాసన ద్వాత్రింశికలో భర్తృహరికి రాజ్యం సంక్రమించినట్లు, అతడు శీలవతి కాని భార్యతో వంచింపబడడం వల్ల వైరాగ్యాన్ని అవలంబించి రాజ్యాన్ని విక్రమార్కునికి సమర్పించి తపస్సుకు పోయినట్లు ఉంది. గోపరాజు తన సింహాసన ద్వాత్రింశికలో అనువాదమేనని

స

చేశారు.

"ఈ సరసాప్తి కావ్యమొక్కఁ డిమ్మాల సంస్కృత భాష వచ్చుగాని జేసిననట్ల వీఁడు మణి చేయుట యేటిది యంచుఁ జెప్పఁగా

జేసి నాధరంబురక చెకుఁడి విలుకాడు తూఁటుగా నేసిన నందెపాఱు మణి యేసిన వానిద సూటి గావునన్. సింహాసన ద్వాత్రి

గోపరాజు ద్వాత్రింశికకు సంస్కృతంలోని విక్రమార్కుని కథలు గల గద్య పద్యాత్మక ఆధారం కావచ్చునేమో అని కొందరి అభిప్రాయం. కానీ గోపరాజు మూలంలో లేని ఎన్నో

శాస్త్ర విషయాలకు ప్రవేశం కల్పించి, తనకు గల విజ్ఞాన పారంగత్వాన్ని ప్రదర్శించాడు. కావ్యంలో ఉపయోగించిన భాషను గూర్చి గోపరాజు క్రింది పద్యంలో వివరించాడు.

'తెనుగున దేటగాఁ గథలు దెల్పినఁ గావ్యము పొందులేదు మె తన వనవాలదండ్రు వికరంబుగ సంస్కృత శబ్దమూ లఁదఁ

ప్పిన నవి చర్చముండ్లనుచుఁ బెట్టరు వీనులఁ గావునన్ రుచుల్

దనరఁ దెనుంగు దేశియును దద్భవముం గలయంగఁజెప్పెదన్'.

(సింహాసన ద్వాత్రింశిక. 1-32)

అనర్గళమైన కవితాధార, కథారచనకు, మధురమైన భాష, వర్ణనల పొందిక సింహాసన ద్వాత్రింశికలో చెప్పుకోదగిన సుగంణాలు. ఈ సింహాసన ద్వాత్రింశిక సాంఘిక చరిత్ర రచనకు ఉపయోగపడే రసవత్తరమైన కథాకావ్యం.

కాళ్ళపాక అన్నమాచార్యుడు (క్రీ.శ. 14241503) :

తాళ్ళపాక కవులలో ప్రధముడు. ప్రసిద్ధుడు అయి. అన్నమాచార్యులు శ్రీ వేంకటేశ్వర స్వామి నందకాంశలో అవతరించాడని ప్రఖ్యాతి కలదు. అన్నమాచార్యులు తాళ్ళపాకకవుల వంశకర్త.

అన్నమయ్య కడప జిల్లా రాజంపేట తాలూకా తాళ్ళపాక గ్రామంలో జన్మించాడు. నారాయణ మూర్తి, లక్కమాంబ దంపతులకు 09-05-1408న జన్మించాడని శ్రీగారి పెద్ది రామ సుశర్మగారు అనేక ఆధారాలతో నిరూపించాడు. తెలుగులో మొట్టమొదటి వాగ్గేయకారుడైన

అన్నమయ్య 16వ ఏటనే శ్రీవేంకటేశ్వరుని సాక్షాత్కారం పొందిన "పదకవితాపితామహుడు". ఇతడు మొత్తం 32 వేల కిరతనలు రచించినా 13వేలు సంకీర్తనలు మాత్రమే లభ్యమౌతున్నాయి. నీటిని రాళపల్లి, వేటూరి ప్రభాకరశాస్త్రి మొదలైన వారు పరిష్కరించి స్వరపరిచారు. అన్నమయ్య శృంగార మంజరి వేంకటేశ్వర శతకం కూడా రచించినట్టు తెలుస్తోంది.

అన్నమయ్య కవితా విశేషాలు:

"పావనములు హరిభక్తి వి

భావనములు సర్వమంత్ర రహస్యో ద్భావనములు గాయకనిక

రావనములు తాళ్ళపాక అన్నయ పదములో

అని ప్రశంసించబడిన పదముల కర్త అన్నమయ్య. అన్నమాచార్యుడు సంస్కృతంలో శ్రీ వేంకటాచల మహాత్మ్యం, సంకీర్తనా లక్షణాలను రచించాడు. సంకీర్తనా లక్షణం నేడు అలభ్యం. జానపదుల బాణి :

అన్నమయ్య వివిధ జానపద గేయ లక్షణాలను క్షుణ్ణంగా వశం చేసుకొని తన మధుర భక్తి భావాలతో, ఆధ్యాత్మిక తత్త్వాలతో, మాకా బద్ధ ఛందస్సులో కీర్తనలు రచించాడు.

"సువ్వి సువ్వి సువ్వాల"

నవ్వుచు దేవకీనందను గంగా

కావిరి విరిసే కంసుడు గిని వావిరి పువ్వుల వానలు గురిసె"

వంటి సువ్వి పాటలు, పెండ్లి పాటలు, నివాళి పాటలు రచించాడు.

అన్నమాచార్యుడు రామాయణాన్ని "ప్రవిమల ద్విపద ప్రబంధ రూపమున నవముగా రచించాడు. ఇతడు వాల్మీకి రామాయణాన్ని సంకీర్తనాత్మకంగా తెలుగులో రచించినట్లు చిన్నన్న అన్నమాచార్య చరిత్రల పేర్కొన్నాడు. ఇది ద్విపద రామాయణం కంటే భిన్నమైంది. కానీ యివి నేడు అలభ్యం. అన్నమయ్య రచించిన శృంగార మంజలి అనే లఘుకృతి మంజరీ ద్విపదలో సాగింది. ఇది భక్తి ప్రధానంగా నడచిన రచన. అన్నమయ్య "శతకముల్ పది రెండు సకల భాషలను బ్రతిలేని నానా ప్రబంధముల్ చేసి" నాడని అన్నమాచార్య చరిత్రలో ఉంది. కానీ అతడు రచించిన శీతకాలంలో శ్రీ వేంకటేశ్వర శతకం ఒకటి మాత్రం లభిస్తున్నది. ఇందులో వెంకటేశ్వరా' అనే పద్యాంత సంబోధన ఉన్నది. ఇందులో ప్రతిసద్యం అలమేలు మంగ పరంగానే రచింపబడింది.

10. తాళ్ళపాక తిమ్మక్క

వాఙ్మయ చరిత్రలు రచించిన సాహితీ కారులు ఎక్కువ మంది రామాయణ కావ్యాన్ని రవించిన మొల్లను ప్రథమాంధ్ర కవయిత్రిగా పేర్కొన్నారు. కానీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారు. మొల్ల కంటే ముందే కవిత్వం చెప్పిన తొలి తెలుగు కవయిత్రి తాళ్ళపాక తిమ్మక్క అని తెల్పారు. ఈమె కృతి సుభద్రాకళ్యాణం.

తాళ్ళపాక తిమ్మక్క తాళ్ళపాక అన్నమాచార్యుని పెద్దభార్య, తిమ్మక్క రచన మంజరీ

ద్విదలో ఉంది. ఇది గేయ వాఙ్మయంలో చాలా ప్రసిద్ధిపొంది పాడుకోవడానికి వీలుగా ఉంది.

సుభద్రాకళ్యాణం పరిమాణంలో చిన్నదే అయినా గుణంలో గొప్పది. సుభద్రాకళ్యాణంలో ప్రాసనియమం మొదటి పాటింపబడింది. ఆ తర్వాతర ఎందువల్లో,

విడపబడింది.

"శ్రీ రమా వల్లభులు శ్రీకృష్ణులెలమి

ద్వారకా పట్టణము తమరేలు చుండ శ్రీకాంత పతి కృపను జెరిగి పెండవులు ప్రాకటంబుగ ద్రౌపదిని బెండ్లాడి.."

ఈ విధంగా కావ్యం ప్రారంభమవుతుంది. సుభద్రా కళ్యాణంలోని ముద్దులొలుకు రచనా సంవిధానానరిపై మోజుపడి చేమకూర వేంకటకవి యీ కవయిత్రి వాడిన కొన్ని పాదాలను

తన విజయ విభాసంలో వాడుకొన్నాడు. చేసుకూర వేంకటకవి అంతటి వానికి రచనా సౌందర్య సామగ్రిని అందించిన తాళ్ళపాక తిమ్మక్క సామర్థ్యం, నైపుణ్యం ప్రశంసనీయాలు. "నీలాల వంటి వా నెలత నెటి కురులు

వాలారు కొనగోళ్ళ పడి చిక్కుదీసె చుబుకంబు పైకెత్తి చూచి యొదార్చి

మక్కువనె యలరించె మగువ మ్మోము'

ఇలాంటి పాదాలు ఎంతో మనోహరంగా ఉంటాయి. చేమకూర వేంకటకవి అనుకరణాన్ని బట్టి ఈ కావ్యం 18వ శతాబ్దం వరకూ ప్రకాశమాన స్థితిలోనే ఉన్నట్లు చెప్పుకోవచ్చు. తాళ్ళపాక తిమ్మక్క శ్రీనాథుడు, పోతన వంటి మహాకవుల సమకాలీన గౌరవం పొందిన కవయిత్రి.

ముఖ్య ప్రశ్నలు :

1. 'సంధియుగం' అంటే ఏమిటో వివరించండి.

2. శ్రీనాథయుగాన్ని సంధియుగమనడానికి గల హేతువులను వివరించండి:

3. కింది కవులను గురించి రాయండి. 1. జక్క 2. అనంతామాత్యుడు 3. గౌరన 4. పినవీరభద్రుడు

5. దూబగుంట నారాయణ కవి

చదవదగిన గ్రంథాలు :

6. దగ్గుపల్లి దుగ్గన

7. అన్నమాచార్యులు,

1. ఆంధ్ర సమగ్రాంధ్ర సాహిత్యం. తొలి రాయల యుగం

2. నాగయ జి. తెలుగు సాహిత్య సమీక్ష. మొదటి సంపుటం.

3. శ్రీరామమూర్తి కొర్లపాటి. తెలుగు సాహిత్య చరిత్ర - శ్రీనాథ యుగం.

Unit 3

పదకవిత అనే మాటలో 'పదం, కవిత' రెండు శబ్దాలున్నాయి. పాడుకొనేందుకు అనువైందిపదమని, ఒక విషయాన్ని కప్పిపుచ్చుతూ చెప్పేది కవిత్వమని చెప్పుకోవచ్చు. మొత్తం మీద పదకవత అంటే "కవితాత్మకమైన పదం" అని అభిప్రాయం. ఈ పదకవితల్లో మార్మికత ఉంటుంది గానయోగ్యత ఉంటుందని

పదకవిత శబ్దంలోనిధ్వని. ఈ పదానికి కీర్తన, కృతి అనే పర్యాయపదాలు కూడా ఉన్నాయి. స్థూలదృష్టికి ఇవి సమానార్థకాలుగానే కనిపించినా సూక్ష్మంగా పరిశీలిస్తే వీటి

అర్థపరిధిలోనూ, స్వరూప స్వభావాల్లోనూ కొంత భేదం గోచరిస్తుందని అభిజ్ఞుల అభిప్రాయం. పదకవితను అధ్యయనం చేసేటప్పుడు.

పదం, కీర్తన, కృతి వంటి అంశాలమీద ఒక అవగాహన అవసరం.

1. పదం : తెలుగు దేశికవితా విభాగంలో మధుర కవితారీతికిచెందిన పదకవితలోని పదం అనే మాటకు సామాన్యార్థం పాట.

పదం అనేమాట ఒక పారిభాషిక శబ్దం. నిఘంటువుల్లోనూ, లక్షణ గ్రంధాల్లోనూ విమర్శకుల అభిప్రా

యాల్లోనూ పదానికి ఒకస్థానం ఉంది. 2. నిఘంటువుల్లో పదం : పదమనే మాటను నిఘంటుకారులు అనేకరకాలుగా నిర్వచించారు.

'సంగీత శబ్దార్థ చంద్రిక'లో పదశబ్దానికి ఈవిధంగా వివరణ ఇవ్వబడింది. నాయికానాయక లక్షణము కలిగి శృంగారరస ప్రధానమైనట్టి సంగీత రచనలకు పదములని పేరు. ఇందు పల్లవి, అనుపల్లవి, చరణములను విభాగములు గలిగియుండును,

దీనిలోని సంగీతము యొక్క నడక నెమ్మదిగను, ఆకర్షణీయముగ ఉండును. సాహిత్యము పాండితీ

ప్రతిభ గలిగి గంభీరమైన వేదాంతార్థము యిమిడిఉండును.

లఘుశబ్దార్థదీపికలోను, ఆంధ్రవాచస్పత్యములోను, వావిళ్ళవారి నిఘంటువులోను పదానికి ఇతర కర్ణాలతోపాటు పాట అనే అర్థం అవ్వబడింది. సూర్యరాయాంధ్ర నిఘంటువులో తదితరాలతోబాటు కీర్తన అనే అర్థం కూడా ఇవ్వబడింది. తెనుగు పర్యాయ పద

నిఘంటువులో పదానికి కీర్తనము, గాధ, గానము, ఆయన గీతము, గాయము, గీత, గేయము, పదము, పల్లాండు, ప్రగీతము అనే అర్థాలున్నాయి.

పదం అనే మాటకు పాట, కీర్తన అనే అర్థాలు అధికవ్యాప్తిలో ఉన్నట్టు ఈ నిఘంటువులను బట్టి గ్రహించవచ్చు.

లక్షణ గ్రంధాల్లో వదం నిఘంటుకారు లేకాక లాక్షణికులు కూడా పదాన్ని నిర్వచించారు.

భరతముని చాలాకాలం క్రితమే పదం అంటే ఏమిటో నిర్వచించాడు. స్వరతాళ పదాత్మకమైంది గాంధర్వమనీ, స్వరతాళాను భాషకమైన పదమే వస్తువని, అర్థసహితమైన

అక్షరాలతో కూడి ఉండేది పదమనీ ఈ పదం నిబద్ధం, అసిద్ధం అని రెండు విధాలని అవి అతాళం, సతాళం అని మరిరెండు విధాలని భరతముని అభిప్రాయం. నియతాక్షర సంబంధం కలిగి ఛందోయతి సమన్వితమై తాళపాదాలతో కూడి ఉండే పదం నిబద్ధమనబడుతుంది.

యతిపాద నియమం లేని అనియతాక్షర పదం అబద్ధమనబడుతుంది.

శృంగార పదమని, వైరాగ్యపదమని పదాన్ని రెండు రకాలుగా విభజించారు. ఈ శృంగార పదాల్లో గ్రామ్యోక్తులకు స్థానం ఉంది. అయితే వైరాగ్యపదాలు అలాగాక ఉదాత్తంగా ఉంటాయి. వీటినే ఆధ్యాత్మ పదాలంటారు. ఈపదాలు సంస్కృత, ప్రాకృత, దేశభాషల్లో చెప్పవచ్చు. వీటికి పద్యాల్లాగా యతిప్రాసలు. వర్తిస్తాయని భరతాదులో మతం.

సంగీత కళా ప్రదర్శినిలో అరపిరాల సత్యనారాయణమూర్తిగారు పదాన్ని ఈవిధంగా నిర్వచించారు. ఇది పల్లవి, అనుపల్లవి, చరణములను విభాగములు గలిగి పాండితీ ప్రతిభగల ఒక్క విధమగు రచన యగును. దీని నడక నెమ్మదిగను, ఆకర్షణీయముగాను వుండి వినువారి హృదయ కుహరములందు గాఢమైన నూతన భావములు రేకెత్తించు సాహిత్యము గలదిగా నుండును. మరియు నీసాహిత్యము గంభీరమైన వేదాంతార్థములతో నిమిడి యుండి, శృంగారరస ప్రధానమై నాయికానాయక లక్షణమునకు సంబంధించి

యుండును. అనుపల్లవి, చరణములందలి సాహిత్యము పల్లవి నందు కొనుటకు తగినట్లుగా ఉండును. అందు చరణములన్నియు ఒకేధాతుశైలిలో నుండి సాహిత్యమునకును, సంగీతమునకును సరయైన సామరస్యము తుదవంకు పోషింపబడి యుండును. పదములను పాడునపుడు సాహిత్యములోని శబ్దార్థములను చక్కగా నెఱిగి రసానుభావముతో చేకముగాను, రంజకముగాను గానము చేయుటయే సంప్రదాయమగును".

విమర్శకుల దృష్టిలో పదం సంగీత సాహిత్యాల్లో చక్కని పాండిత్యంతో ప్రసిద్ధారెక్కిన రాళ్ళపల్లి

అనంతకృష్ణశర్మగారు పదాన్ని ఈవిధంగా నిర్వచించారు. "శృంగారమయమై ఎక్కువగా విలంబకాలమందు, క్వచిత్తుగా మధ్యమకాలమందు నడచుచు పల్లవాను పల్లవములు మూడింటికి తక్కువకాని చరణములు కలిగి ప్రాచీన భక్తా రాగములలో చేయబడిన గేయరచనకు పదములని పేరు".

బాలాంత్రపు రజనీకాంతరావుగారు పదనిర్వచనం చేస్తూ ఇలా తెలియజేశారు. "పదముయొక్క మాతువు శృంగార రస

నాయికా నాయక లక్షణ వ్యవహరాదులతో పల్లవి వెంట అనుపల్లవి చరణ మాతువులు విలంబకాలముగా పాడదగినది. అనుపల్లవిలోను, మూడవ చరణమందును నాయకముద్రలు అనగా నాయక నామాంకితము ఉండవలెను. అనుపల్లవిలో నాయకముద్ర ఐచ్ఛికము. మొదట చరణధాతువు ప్రకారమే రెండవ, మూడవ చరణములు కూడా అనుసరించి ఉండాలి. కీర్తన శృంగారాత్మకమై పదంగా మారింది".

ఆచార్య సాంబమూర్తి గారు "Pada is a scholarly composition. The term pada is some times used

to signify devotional composition. It is only in the sense that we walk kannada padas of purandaradasa

The pada has the division; pallavi, Anupallavi, and charana. There may be three or more charanas. There are no sangatis and no tense samacharas. The music is slow and flows in natural manner. Its diction is simple" అని పేర్కొన్నారు.

పదం అనేది ఒక మనోహరమైన సంగీతాత్మక ప్రక్రియ. దీనికి రాగం, తాళం రెండు మూలద్రవ్యాలు! అని

ప్రదాన్ని

|గురించి కామిశెట్టి శ్రీనివాసులు శెట్టిగారు తెలియజేశారు.

కీర్తన ఆవాదనను చంమైన దివ్యక్తిని కీర్తించి పాడే గేయ విశేషాన్ని కీర్తన' అని స్థూలంగా

చెప్పుకోవచ్చు.

నిఘంటువుల్లో, లక్షణగ్రంథాల్లో కీర్తన చోటుచేసుకొంది. పండిత విమర్శకుల దృష్టిని పట్టుకుంది.

నిఘంటువుల్లో కీర్తన: కీర్తన శబ్దానికి నిఘంటుకారులు కూడా యధోచితంగా అర్థం చెప్పడానికి ప్రయత్నించారు. సంగీతశబ్దార్థచంద్రికలో కీర్తనను గురించిన వివరణ ఈవిధంగా ఉంది. సంగీత మాధుర్యమును బట్టి చేసిన విభాగములలో రెండవదియైన సంగీత రచనకు కీర్తనయని పేరు. ఇందులో సంగీతమునకంతగా ప్రాముఖ్యము లేక భక్తిరస ప్రధానమై యుండును".

ఉదా:- భద్రాచల రామదాసు కీర్తనలు, పురందరదాసు కీర్తనలు.

శబ్దార చంద్రికలో కీర్తన అంటే పాట, చెప్పుట అనే అర్థలున్నాయి.

తెనుగు పర్యాయపద నిఘంటువులో కీర్తనము, గాఢ, గానము, గాయము, గీతము, గీత, గేయము. పదము, పల్లాండు, ప్రగీతము అనేవి కీర్తనకు పర్యాయపదాలుగా కనిపిస్తాయి.

లక్షణగ్రంధాల్లో కీర్తన : నిఘంటువుల్లోనే కాక లక్షణగ్రంధాల్లో కూడా కీర్తనకు వివరణ కనిపిస్తుంది.

అరిపిరాల

సత్యనారాయణమూర్తిగారు తమ సంగీత కళాప్రదర్శనిలో కీర్తనను గురించి వివరించారు. "పల్లవి, అనుపల్లవి, చరణములను ముఖ్యాంగములు గలిగియుండు మాధుర్యమైన రచన కీర్తన అని

చెప్పబడును. అందుగల సాహిత్యము కేవలము భక్తిరసప్రధానమై యుండును. కృతికివలె కీర్తనకు కూడా పల్లవి, అనుపల్లవి చరణములు సాధారణముగా నుండును. అయితే కొన్ని కీర్తనలలో పల్లవి. చరణములు మాత్రమే ఉండుటకద్దు. శ్రీత్యాగరాజు దివ్యనామ సంకీర్తనలలో చాలావరకు ఈరకమునకు చెందినవిగానే చెప్పవచ్చును".

ప్రాచీనమైన కొన్ని కీర్తనలలో చరణము ఒకటిగానే ఉండి. ఆ చరణమునకు 4లేక12 ఆవర్తములు గలిగి ధాతుభేదము నొందియుండును. కృతులకంటే కీర్తనలు చాలా పురాతనమైనవి. ఇది మొట్ట మొదట సంస్కృతంలో మాత్రమే రచింపబడెను.

శ్రీనివాసయ్యంగారిచేత రచింపబడిన గాన భాస్కరములో కీర్తనను గురించి ఉంది. సర్వేశ్వరుని నామసంకీర్తనమును చేయుటకై ఒక ధాతకైదీని యనుసరించి వ్రాయబడియున్న

సాహిత్యము కీర్తనమనబడును.

కీర్తనలు అను పల్లవ చరణముల సహితమై ఉండవలయును. యతిప్రాసములు వృత్తములను కలిగియుండునటుల యుండుటయే శాస్త్ర సమ్మతము, పల్లవము ననుసరించి అనుల్లవమును. అనుపల్లవముననుసరించి చరణములును యుండవలయును.

పల్లవములు సాధారణముగ చోదనరూపముగను, సంబోధరూపముగ నుండును. పల్లవము నందుగల . యభిప్రాయము అనుపల్లవమునందు చక్కగను, చరణములందు విశదముగను తెలియుచుండును పల్లవము ఒక ఖండముగను, అనుపల్లవము రెండు ఖండములుగను, చరణములు నాలుగు ఖండములుగను యుండును. ఈలక్షణమునకు కొంచెము వ్యత్యాసమైన కీర్తన సాహిత్యములు కనపడుచున్నది. సాధారణముగ కీర్తనల యందు మూడు చరణములుండుట వాడుక. త్యాగయ్య. దీక్షితులు మొదలగు ఇటీవలి వాగ్గేయకారకుల కీర్తనలు కొన్నింటిలో ఒకేచరణము కనపడుచున్నది. ప్రాచీన కీర్తనలో 5,6,10,15 చరణములుగల

కీర్తనములున్నవి. కొన్ని కీర్తనములలో చదలుము యొక్క ఉత్తరఖండముల మధ్యకాలముగను, కొన్నింటిలో

అను పల్లవము యొక్క ఉత్తరభాగమును, చరణముల యొక్క ఉత్తర భాగములు మధ్యకాలముగను యుండును. కొన్నింటిలో అనుపల్లవ చరణాంతముల యందు ధాతువును మాత్రము ఉపయోగించి ఉన్నారు. ఇట్టి ధాతువులు చిట్టస్వరమనబడును". చిన తిరుమలయ్య"మహనీయంబగు సంగీత్ నామకపద సంప్రదా యంబెట్టిదనిన" అంటూ పదాన్ని గురించి వివరించారు. దీన్నిబట్టి సంకీర్తనకు, పదానికి ఆయన అభేదాన్ని పాటించినట్లు భోధపడుతుంది. విమర్శకుల వివరణలో కీర్తన: కీర్తనను గురించి కూడా పలువురు విమర్శకులు తమ అభిప్రాయాల్ని

వెలిబుచ్చారు.

శ్రీ సుబ్బరామ దీక్షితులు కీర్తనను ఈవిధంగా నిర్వచించారు. "కీర్తనము మాతువు దేవతాస్తుతిగాను, పల్లవి,అనుపల్లవి చరణాలతోను, మొదటి చరణపు కడపటిభాగము

అనుపల్లవి యొక్క ధాతువును అనుసరించి, తక్కిన రెండు చరణాలూ మొదటి చరణ ధాతువును అనుసరించి ఉంటాయి".

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు భక్తి ప్రధానములగు రామదాసు పాటలు వంటివి కీర్తనములు అనుచున్నాము" అని తెలియజేశారు.

ఆచార్యసాంబమూర్తిగారు కీర్తనను ఇలా నిర్వచించారు. "The Kirtana is a strictly sacred form its sahitya is of a devotional character, or it may relate to a puranic theme. It may also be in praise of great devotus[Bhaktas). Its musicas well as its rythm are simple".

డా||గల్లా చలపతిగారు సారంగపాణి పదాలకు రచించిన పీఠికలో పదం. కృతి, కీర్తనలను గురించి. చర్చిస్తూ కీర్తనను గురించి క్రింది విధంగా తెలియజేశారు. "కీర్తనలో సాహిత్యం భక్తి ప్రధానంగా ఉంటుంది. కీర్తనలోని వస్తువు పౌరాణికమైనదిగానూ, దైవాంకితంగానే గాక భగవర్భక్తుల స్తుత్యాత్మకంగా గూడా ఉంటుంది. ఇందలి సంగీతం సాహిత్యాన్నిమించకుండా దానికి లోబడే ఉంటుంది".

కృతి: కీర్తనను త్యాగరాజు కాలంనాటికి 'కృతి'అని వ్యవహరించారు. దీన్నిబట్టి కీర్తన యొక్క పరిణామక్రమమే కృతి అని చెప్పుకోవచ్చు. కృతి అనే శబ్దం వినగానే త్యాగరాజు కృతులు స్మృతిపథంలో మెదలడం సహజం. దీనిలో సాహిత్యం కంటే సంగీతం పాలు ఎక్కువ...

నిఘంటువుల్లో కృతి : నిఘంటువుల్లో కూడా కృతికి స్థానం కల్పించబడింది.

[4:12 pm, 05/05/2023] .: సంగీత శబ్దార్థ చంద్రికలో కృతికి ఇవ్వబడిన అర్థమిది. "సంగీతమాధుర్యమును బట్టి చేసిన ప్రధాన భాగములలో ముఖ్యమైన రచనలకు "కృతి అని పేరు" ఇందు ముఖ్యముగా సంగీతమునికే ఎక్కువ ప్రాముఖ్యము కలిగియుండును.

|| లక్షణ గ్రంధాల్లో కృతి 'సంగీత కళా ప్రదర్శిని'లో కృతిని సలక్షణంగా వివరించడం జరిగింది. "ఇది సంగీత మాధుర్యము కలిగిన ప్రధానమైన భాగములతో కూడిన ఒక ముఖ్యరచన యగును. ఆధునిక కాలములో గల సంగీత రచనలలో విశేషభాగము కృతులని

చెప్పుట నిర్వివాదాంశమైన విషయ మగును. కొందరు పండితులు కృతి, కీర్తన ఇవి రెండును సమానమని చెప్పుదురు. కాని సంగీతమునకు శేషప్రాముఖ్యమిచ్చు రచనలనే కృతులని చెప్పుట ఎంతయు సమంజసముగానుండును. ఏలననగా కృతులలోని సంగీతము అనేకమైన సంగతులతోను, గమకములతోను, తదితరశాస్త్ర సంబంధమైన సౌందర్యములతోను కూడియుండును. మరియు సాహిత్యము చాలవరకు తక్కువగానుండును. కృతికి ముఖ్యముగా 3 అంగములుండును. అవి పల్లవి, అనుపల్లవి, చరణములగును. ఈ చరణములు ఒకటి లేక అంతకంటే ఎక్కువగా నుండును. కొన్నిటిలో అముఖ్యంగములు కూడ కొన్ని ఉండును"...

విమర్శకుల వివేచనలో కృతి పదం కీర్తనలాగే కృతికి సంబంధించి పలువురు విమర్శకులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. "సంగీత రచనా ప్రధానములగు త్యాగయ్యగారి రచనల్లాంటి వానిని కృతులను చున్నాము", అని

రాళ్ళపల్లివారు తెలియజేశారు.

కీర్తన ధాతువులో సంగతుల విస్తృతితో కూడిన ప్రస్తారముతోడయి త్యాగరాజు నాటినుంచీ నెరవ కల్పనితో చిట్టస్వర కల్పనలతో మరింత పటిష్టమయి కీర్తనకు కృతి అనే వ్యవహారం వచ్చింది" అని బాలాంత్రపు రజనీకాంతరావుగారి అభిప్రాయం.

ఆచార్య సాంబమూర్తిగారు "In the Kriti the sahitya may be of a sacred of secular character and the words serve only as a vehicle for the singing of the music words are few. The music is complex and bristle with technical beauties. The charanas may have the some dhatu or different dhatus". అన్నారు.

డ్యాగల్లా చలవతిగారు "సాహిత్యం గౌణంగా, సంగీతం ప్రధానంగా ఉంటుంది. వాడిన మాటలు

సంగీత వాహికలుగా ఉంటాయి" అని కృతి ఆకృతిని ఆవిష్కరించారు.

పై వివరాలనుబట్టి పదం పద్యంకంటే భిన్నమైందని తెలుస్తుంది. తొలిరోజుల్లో 'పదం, కీర్తన, కృతి' సమానార్థకాలుగానే ఉండేవి. అన్నమయ్యనాటి శృంగార సంకీర్తన క్షేత్రయ్యనాటికి పదమనే పేరుతో స్థిరపడింది. అధ్యాత్మ సంకీర్తన త్యాగయ్యనాటికి'కృతి అనే పేరుతో రూఢికెక్కింది. వీటి నిర్మాణంలో ఇంచుమించుసారూప్యత | కనిపిస్తుంది. ఒక క్రమ పరిశ్రమం గోచరిస్తుంది.

పదకవితకు సంబంధించిన పదం, కృతి, కీర్తన అనే శబ్దాలను గురించి ఇంతవరకు విచారించాము. ఈ శబ్దాలను గురించి నిఘంటుకారులు ఏమిచెప్పారో లక్షణగ్రంధాల్లో ఏమిఉందో ఈ శబ్దాలమీద విమర్శకులు ఇచ్చిన వివరణ ఏమిటో తెలుసుకుందాం. లాక్షణికులు విమర్శకులు ఇచ్చిన వివరణలు పరీక్ష దృష్టితో మీకు అవసరం కాబట్టి వాటిని తగ్గించకుండా, విడగొట్టకుండా ఉన్నవి ఉన్నట్టే ఇవ్వడం జరిగింది. పరీక్షకోసం మీరు వ్యాసాలు తయారు చేసుకొనేటప్పుడు వాటిని అలాగే వాడుకొని మంచిమార్కులు పొందండి. ఈ పాఠానికి సంబంధించినంతవరకు పఠాన్ని గురించికాని, కీర్తనను గురించికాని, కృతిని గురించికాని షార్ట్క్వశ్చన్స్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. మూడింటిని కలిపి అడిగితే ఎస్సే క్వశ్చన్ వ్యాసమంతటినీ రాయాలి పార్టేక్వశ్చన్ ఇచ్చినప్పుడు ఏ విభాగాన్ని అడిగితే అవిభాగాన్ని మాత్రమే రాయాలి.

ఆధారగ్రంథాలు :

1. తెలుగులో పదకవిత

డా.ఎస్. గంగప్ప

2.ఆంధ్రవాగ్గేయకారుల రచనలపై తాళ్ళపాక అన్నమయ్యసాహిత్యప్రభావం- W.M.సీతాలక్ష్మి. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి Ph.D. పట్టం కోసం సమర్పించిన సిద్ధాంతవ్యాసం. శ్రీ

తెలుగులో పదకవితప్రియతమ విద్యార్థినీ విద్యార్థులారా! మనం ఇంతకు ముందు కన్నడంలో పదకవితను గురించి

తెలుసుకున్నాం.

ఇప్పుడు తెలుగు పదకవిత తీరు తెన్నులను పరిశీలిద్దాం. ఈ పాఠంలో మనం మాట్లాడుకోబోయే విషయాలు.

(1) పదం,

(2)

పదభేదాలు.

(3) అనిబద్ధ పద

(4) నిబద్ధ పదం

(5) పదకవిత ఆవిర్భావ వికాసాలు

(6) ప్రాచీన రూపాలు,

(7) ప్రస్తావన రూపాలు,

(8)

నన్నయ,

(9)

ననెన్నె చోడుడు,

(10) పాల్కురికి సోమనాథుడు.

(11) నాచన సోమనాథుడు,

(12) శ్రీనాథుడు,

[4:18 pm, 05/05/2023] .: (13)

గ్రంధస్థ రూపాలు,

(14) కృష్ణమాచార్యులు,

(15) యాగంటివారు

16) అన్నమయ్య,

(17) నారాయణతీర్థులు,

(18) యక్షగానాల్లో పదం.

(19)

క్షేత్రయ్య.

(20)

రామదాసు,

(21)

(22)

మునిపల్లె సుబ్రహ్మణ్య కవి,

తంజావూరులో పదకవిత,

(23)

పోతులూరి వీరబ్రహ్మం,

(24)

సారంగపాణి,

(25)

త్యాగరాజు,

(26) శ్యామాశాస్త్రి,

(27) ముత్తుస్వామి దీక్షితులు,

(28) పట్నం సుబ్రమణ్య అయ్యర్

(29)

హరికథలో పదకవిత,

,

(30) ఆధునిక యుగంలో పదకవిత,

(31)

ముగింపు.

1. వేదం : ఇతర భాషల సాహిత్యాలలో లాగే ఆంధ్ర సాహిత్యంలో కూడా పదం, పద్యం, వచనం: అనే స్థూల విభాగం కనిపిస్తుంది. పదం అంటే పాట అని స్థూలంగా చెప్పుకోవచ్చు. ఇది పాడుకునేందుకు అనువుగా ఉంటుంది. భావాలను బహిర్గతం చేసేందుకు బాగా ఉపయోగపడుతుంది. పాడేవ్యక్తి నానిక స్థితిని చక్కగా గ్రహించెట్టు చేస్తుంది...

2. వదభేదాలు: పదాన్ని రెండు విధాలుగా వర్గీకరించుకోవచ్చు. అవి 1. అనిబద్ధ పదం 2. నిబద్ధ పదం.

3. అనిబద్ధ పదం దీనికి నియమ నిబంతనలు ఉండవు. యతి ప్రాసలు ఉండవు. ఇతర లక్షణాలు ఉండవు. జానపదుల గుండె అడుగు పొంల నుంచి పైకి ఉబికి పరవళ్ళు తొక్కుతుంది. దీనకర్త ఎవరో తెలియదు. ఈ పదాన్ని ఆశువుగా కూడా పాడుకోవచ్చు.

4. నిబద్ధ వదం: దీనికి యతి ప్రాసలుంటాయి. ఇతర లక్షణాలు కూడా ఉంటాయి. జానపదసాహిత్యానికి మధ్యేమార్గంగా ఇది సాగుతుంది. అంటే జానపదసాహిత్య లక్షణాలు శిష్టసాహిత్య లక్షణాలు కూడా దీనిలో చోటు చేసుకుంటాయి. దీనిలో శృంగారం ఉంటుంది. వైరాగ్య ప్రబోధం ఉంటుంది. ఏదో ఒక ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని దీన్ని రచిస్తారు.

5. వెదకవిత ఆవిర్భావ వికాసాలు: ఏ ప్రక్రియమైనా హఠాత్తుగా సమగ్రరూపం దాల్చే అవకాశం లేదు. క్రమపరిణామం వల్లనే ఇది సాధ్యం. తెలుగు పదఃవితా వికాసంలో కూడా క్రమపరిణామం కనిపిస్తుంది. ఈ పదకవిత ఎప్పుడు పుట్టిందో, ఎలా పుట్టిందో మొదట ఎవ్వరి నోటి నుండి వెలుబడిందో. తెలుసుకునేందుకు ఇప్పటికీ ఆధారాలు లేవు.

పదం ప్రాచీనతను గురించి తెలియజేస్తూ ఆచార్య ఎస్. గంగప్పగారు ఈ విధంగా రాశారు.

ఏ సాహిత్యంలో చైనా పదపద్య కవితలలో పదమే మొదట ప్రారంభమైనదన్న సిద్ధాంతం సర్వజనామోదాన్ని "పొందిందని వ్యక్తమైంది. అదే రీతిగా తెలుగు సాహిత్యంలో పదమే ప్రథమంగా పుట్టింది. క్రీ.శ. 11వ శతాబ్దంలో నన్నయ భారతంలో తెలుగు కవిత్వం ప్రారంభమైనప్పటికీ, నన్నయ ఆదికవియైన సూఇంతకంట భిన్నమైన అసలు సిసలయిన తెలుగు కవిత ఒకటి ఉండాలనీ, అదే పదకవిత అనీ, దాన్ని దేశీ అవి అంటారని మనం మరువకూడదు".

శ్రీపాదగోపాల కృష్ణమూర్తిగారు కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వెలిబుచ్చారు.

Unit-3

[4:21 pm, 05/05/2023] .: ఏ వాఙ్మయంలో నైనా పాటలే ముందూ, పద్యాలు తర్వాతనూ కనుక తెలుగు లో నన్నయ గారికి ముందు పాటలు పుట్టి వుండాలి. రాజుల పోషణ గల సభా వాఙ్మయమే చాలామట్టుకు ఖిలమై పోగా, జానపదుల వర్ణింపు మీద ఆధారపడిన పాటలు ఎలాగ నిలబడగలవు".

ఆంధ్ర సాహిత్య చరిత్రకు అందని కాలంలోనే తెలుగుపదం తేజరిల్లినా పండితాదరణకు నోచుకోక

పోవడంవల్ల దాని అస్థిత్వం ప్రశ్నార్థకంగానే మిగిలింది. ప్రాచీనపదాల లక్ష్యాలు అక్షర బద్ధాలు కాకు

పరంపరా గతాలుగాక కాలగర్భంలో కలిసిపోయాయి.

6. ప్రాచీనరూపాలు: తెలుగుసాహిత్య ఆవిర్భావానికి ముందు వెలసిన కాసణాల్లో కూడా గేయంరూపాలు. దర్శనమిచ్చినట్టు పండిత విమర్శకులు భావించారు. వీటినే అందుబాటులో వున్న తెలుగు పదకవితా ప్రాచీనరూపాలని చెప్పవచ్చు.

పోట్లదుర్తి మాలెపాడు శాసనం(క్రీ.శ.610) గేయపద్ధతిలో రచింపబడిందని చేకుమళ్ళ కామేశ్వరరావు

నిరూపించాడు. గేయ ఛందో వాసనలున్న గద్యమయ శాసనాలనుబట్టి క్రీ.శ.6 శతాబ్దంలోనే క్లాసనాలను గేయాల్లో రచించేవారని ఊహింపవచ్చు. శాసనాలను బట్టి ఆనాటిగేయ స్వరూపం కొంతవరకు గోచరిస్తుంది. అక్షరబద్ధం కాలేదు. పరంపరానుగతంగా ఆగేయాలను పాడుకోవడం కూడా జరగలేదు. అందువల్ల అవి

7. ప్రస్తావనా పూపాలు: ప్రాచీన కాలంలోనే ఎన్నో గేయాలు వెలసినా వాటి లక్షణాలు

కాలగర్భంలో కలిసిపోయాయి. అయితే ప్రాచీనకవులు కొందరు వాటిని తమ కావ్యాల్లో ప్రస్తావించారు. వారి

ప్రస్తావనలను బట్టి ఆయా గేయాలను ఊహించుకోవచ్చు. వీటినే ప్రస్తావనారూపాలని పేర్కొనవచ్చు.

8. నన్నయ ఆనాడు వాడుకలో ఉన్న జానపద గేయాల్ని నన్నయ తనభారతంలో పేర్కొన్నాడు. వాటిలో "నాగీతాలు "వ్యాప్తిలో ఉన్నట్టు తెలుస్తుంది. బహుశ ఇవి ఆటవిక తెగలకు చెందిన నాగులు పాడుకొనే పాటలు కావచ్చు.

9. నన్నెచోడుడు నన్నెచోడుడు కమలార సంభవంలోని వివధ గేయాలను సందర్భోచితంగా ప్రస్తావించాడు. అంకమాలికలు, ఊయలపాటలు, ఆలతులు, గౌడుగీతాలు, దంపుడు పాటలు మొదలైన గేయాలను అతడు ప్రస్తావించాడు. దీన్నిబట్టి ఇప్పుడు పేర్కొన్న పాటలు నన్నెచోడుని కాలంనూటికే వ్యాప్తిలో ఉండేవని తెలుస్తూవుంది.

10. పాల్కురికి సోమనాథుడు నన్నెచోడుని తర్వాత పాల్కురుకి సోమనాధుని రచనల్లో

[4:21 pm, 05/05/2023] .: -గేయాల ప్రస్సావన ఎక్కువగా కనిపిస్తుంది.

ఆతత పురాతనభర్త గీతార్థ సమితియే మాతృకగా "తాను కావ్యం నిర్మించినట్టు సోమనాథుడు తెలి యజేశాడు. దీన్నిబట్టి ఆనాడు భక్తులు పాటలు కట్టి పాడుకొనే వాళ్ళని, భక్తుల కథలు కూడా పాటల్లో చోటు చేసుకునేవని తెలుస్తూ వుంది.

తనకాలంలో వ్యాప్తిలో వున్న పలురకాల పదాలను పాల్కురికి పేర్కొన్నాడు. అవి వైరాగ్యపదాలు.. పర్వతపదాలు, ఆనందపదాలు, శంకర పదాలు, నివాళీపదాలు, వాలేశుపదాలు, గొల్చిపదాలు, వెన్నెల పదాలు, సెబ్బ వర్ణన పదాలు, మంగిగణవర్ణన పదాలు.

11. నాచన సోమనాథుడు: నాచన సోమనాథుడు తన 'వసంత విలాసంలో జాజర పాటను ప్రస్తావించాడు. నేటి జాజర పాటలకిది మాతృక అని చెప్పవచ్చు. ఇప్పటికీ తెలంగాణాలో కాముని పున్నమి నాడు ఇలాంటి పాటలు పాడుకొనే అలవాటు ఉన్నట్టు తెలుస్తుంది.

12. శ్రీనాథుడు: కవిసార్వభౌముడైన శ్రీనాథుడు కూడా తన కావ్యాల్లో జానపద గేయ రూపాల్ని

ప్రస్తావించాడు. భీమఖండంలో 'వసంత ఋతు' వర్ణన లో

బాదుర (జాజగర) పాటల ప్రసక్తి కనిపిస్తుంది. దీన్నిబట్టి శ్రీనాథుని కాలంలో జాజర పాఠాలు

'చర్చ'గీతాల పేరుతో వ్యాప్తిలో ఉన్నట్టు తెలుస్తుంది.

13. గ్రంధ న రూపాలు: కృష్ణమాచార్యుని కాలం నుంచే మనకు గ్రంథస్తరూపాలు కనిపిస్తున్నాయి. తాటాకుల్లోనూ, రాగిరేకులోనూ, ప్రజల నాలుకల్లోనూ, పదిలంగా నివసిస్తూ

పరంపరానుగతంగా అవి మనకు అందు బాటులోకి వచ్చాయి. తెలుగు లో వివిధ వాగ్గేయ కారులు వెలయించిన పదకవితల రూపాలను పరిశీలిస్తే కాలక్రమేణ పదకవితలో వచ్చిన మార్పులు, స్పష్టమౌతాయి.

14. కృష్ణమాచార్యులు: క్రీ.శ.12వ శతాబ్దంలో వైష్ణవ భక్తుడైన కృపణమాచార్యులు రచించిన 'సింహగిరి నరహరి వచనములు'మనకు లభించే తొలి పద రచనగా చెప్పుకోవచ్చు. అయితే అవికూడా తాళబంధ ఛందోవిరహిత గేయగంధులుగా మాత్రమే కనిపిస్తున్నాయి. ఆ గేయ గంధం కూడా మనదాకా రాలేదు. కృష్ణమాచార్యుల వచనానికి అంగాలు రెండు 'పల్లవి, చరణం' కృష్ణమాచార్యులు తన వచనాలను సంకీర్తనలని వ్యవహరించి నట్లు తెలుస్తుంది.

15

[4:21 pm, 05/05/2023] .: తాళ్ళపాక చిన తిరుమలయ్య తన 'సంకీర్తనలక్షణం' అనే గ్రంథంలో కృష్ణమాచార్యుల వచనాలను చూర్ణాలని పేర్కొన్నాడు.

కృష్ణమాచార్యుల లభ్యమైన కృతులు వచన సంకీర్తనములు, తులసీమాహాత్మ్యము, నృసింహనామాలు, రామనామకీర్తనము, రామనామాలు. ఈతడు చాతుర్లక్ష వచనాలు రచించినట్లు తెలుస్తుంది. వీటికి వైష్ణవ మత సిద్ధాంత ప్రతిపాదకాలు, పురాణ సంబంధమైనవి, వేదాంత పరమైనవి, నీతి బోధన మైనవి అని నాలుగు విధాలుగా విభజించవచ్చు.

15. యాగంటి వారు: యాగంటివారి పదాల్లో కూడా పల్లవి. అను పల్లవి, చరణాలు కనిపిస్తాయి. పల్లవి నాలుగు పాదాల తోనూ, ఆనుంపల్లవి రెండు పాదాలతోనూ, చరణాలు నాలుగు పాదాలతోనూ సాగుతాయి. అను పల్లవి లోని తొలిపదం పునరావృత్తమౌతుంది. చివరి చరణంలో ముద్ర వుంటుంది.

16. అన్నమయ్య తొలి తెలుగు వాగ్గేయ కారుడైన అన్నమయ్య కాలంనాటికి సంకీర్తన సమగ్ర స్వరూపం సంతరించు కొంది. ఈయన కీర్తనల్లో పల్లవి రెండు ఖండాలుగా ఉంటుంది. అను పల్లని అనేది వేరే లేకుండా నాల్గోసి పాదాలు కలిగి మూడు చరణాలుంటాయి. కొన్ని సంకీర్తనల్లో మూడు కంటే ఎక్కువ చరణాలుండటం గమనించవచ్చు. చివరి చరణంలో

అంకితముద్ర ఉంది. జానపదుల బాణీలను దృష్టిలో ఉంచుకొని కూడా అన్నమయ్య రచనలు చేశాడు. ఈయన రచనల్లో ఆధ్యాత్మికభావాలూ ఉన్నాయి. శృంగార భావాలూ ఉన్నాయి. ఈ పదకవితా పితామహుడు సంస్కృతంలో సంకీర్తనాలక్షణం అనే గ్రంథం వెలయించడమే గాక దానికి లక్ష్యభూతాలైన 32 వేల కీర్తనలు రచించాడు.

పెద తిరుమలయ్య, చిన తిరుమలయ్య కూడా అన్నమయ్యనే అనుసరించి కీర్తనలు రచించారు. వీరి కీర్తనల్లో అన్నమయ్య సంకీర్తనల్లో లేని ప్రత్యేకత ఏదీ గోచరించదు.

17. నారాయణ తీర్థులు : తెలుగు పదకవితను ఆరాధించిన వారిలో అన్నమయ్య తరువాత పేర్కొనదగ్గ వాడు నారాయణతీర్థులు. నారాయణ తీర్థుల కృషిలో కీర్తన పొందిన మార్పులను తెలియజేస్తూ చాలాంత్రపు రజనీకాంతరావుగారిలా అన్నారు.

17 వశతాబ్దాలో అనగా నారాయణ తీర్థులు, రామదాసు, క్షేత్రయ్య అవతరించునాటికి సంకీర్తన వనము మూడు నవ్య మార్గములను తొక్కింది. నారాయణ తీర్థుల కృషిలో సంకీర్తనము ప్రధానముగా వ్యాత్మిక బోధను ఆదర్శముగా పెట్టుకొని, శృంగారమును ఔపచారికముగా ఉంచుకొని, ఒకప్రక్క నాట్యాభినయ ఇక్తములైన యక్షగానములకు ఉపాంగముగా ఔతూ ఇంకో పక్క భజనపద్ధతి ప్రాచుర్యానికి దారితీసింది. మన తరంగాల్లో స్వనామాంకిత ముద్ర కనిపిస్తుంది.

16

[4:22 pm, 05/05/2023] .: 18. యక్షగానూల్లో పదం : క్రీ.శ. 16,17 శతబ్దాలలో యక్షగానం ఒక ప్రత్యేక స్వరూపాన్ని సంతరించుకొని వెలుగులోకి వచ్చింది. పదకవిత ఇక్కడ పదంగా, దరువుగా, కీర్తనగా పల్లవించింది. ఈ పదంలో పల్లది, అనుపల్లవి, చరణాలు ఉంటాయి. నామాంకిత ముద్ర అనుపల్లవిలోనో, మూడవ చరణంలోనే ఉంటుంది. రెండు మూడు చరణాలు కూడా మొదటి చరణాన్నే అనుసరించి ఉంటాయి.

19. క్షేత్రయ్య : క్షేత్రయ్య కాలం నాటికి పదకవితకు పల్లవి, అనుపల్లవి, మూడు చరణాలుండే సంప్రదాయం వచ్చింది. ముద్ర పల్లవిలోనో, అనుపల్లవిలోనే కనిపిస్తుంది.

మాతు ధాతువులకు సమప్రాధాన్యం. వచ్చింది. శృంగారకీర్తనలు పదాలనీ ఈకాలంలో రూఢికెక్కాయి.

క్షేత్రయ్యపదాల్లో దేవతా సంబంధమైన శృంగారం ఉన్నప్పటికీ కొందరి రాజులమీద కూడా ఈయన శృంగార పదాలు రచించడం గమనార్హం. క్షేత్రయ్య రచించిన మువ్వగోపాల పదాలు ఎంతో ప్రసిద్ధివహించాయి.

20. రామదాసు : రామదాసు కాలంలో కీర్తన పండిత పామరజనరంజకమై భజన సంప్రదా

యంలో చోటు చేసుకొనేలా రూపం సంతరించుకొంది రామదాసు కీర్తనల్లో కూడా పల్లవి, అనుపల్లవి.

చరణాలుంటాయి. ఈయన కీర్తనల్లో స్వనామాంకిత ముద్రేకాక, దైవనామాంకిత ముద్రకూడా ఉండడం

విషం.

రామదాసు కీర్తనల్లో శృంగారం రేఖా మాత్రంగా ఉంది. ఆధ్యాత్మ భావసంపద అడుగడుగునా కనిపిస్తుంది.

21. మునిపల్లె సుబ్రమణ్య కవి తాళ్ళపాక అన్నమాచార్యుని కాలంలో రూపొందిన కీర్తన మునిపల్లె సుబ్రమణ్య కవి కాలం నాటికి కధాత్మకంగా పరిణమించింది. రామాయణం ఆరు కాండలు 104 కీర్తనలుగా ఆధ్యాత్మ రామాయణం అనే పేరుతో సుబ్రహ్మణ్య కవి రచించాడు.

తంజావూరు వరకవిత తంజావూరు రాజుల కాలం లోని తెలుగు పదకవిత మహోన్నత శిఖరాలను అదిష్టించినది. క్షేత్రయ్యకు ఆశ్రయమిచ్చిన విజయరాఘవ నాయకుడు కూడా

పదక రంగాజమ్మ మొ. కవయిత్రులు యక్షగానాల్లో పదకవితకు ప్రాధాన్యమిచ్చారు. విజయరాఘవ నాయకుడు కూడా యక్షగాన కర్త ఇతని ఆస్థాన విద్వాంసుడు. చతుర్దండి ప్రకాశిత కర్త అయిన వెంకటముఖి వాగ్గేయ కారాగ్రణి

తంజావూరు విజయరాఘవ నాయకుని ఆస్థానంలో పెద్దిరాను అనే పదకర్త ఉండేవాడు. గిరిరాజ కవి

17

[4:22 pm, 05/05/2023] .: ఘనం శీనయ్య, కాశీనాథయ్య, శ్రీనివాసయ్య, ఆదియప్పయ్య, మాశ్చ భూతయ్య మొదలైన పదకవులెందరో తంజావూరులో వెలిశారు.

23. పోతులూరి వీరబ్రహ్మం : పోతులూరి వీరబ్రహ్మం గారి చేతిలో పదకవిత కాలజ్ఞాన తత్వంగా పరిణమించింది. ఈయన గేయాల్లో పల్లవి ఒక పాదం తోనూ, అను పల్లవి రెండు పాదాలతోనూ ఉంటాయి. మూడుగానీ అంతకంటే ఎక్కువ కాని చరణాలు ఉంటాయి. ముద్ర స్వనామాంకితంగా ఉంటుంది.

కాలజ్ఞాన తత్వాలలో రానున్న కాలంలో జరగబోయే వైపరీత్యాలకు సంబంధించిన సూచన ఉంది.

వైరాగ్య ప్రబోధముంది. తత్వ రహస్య ప్రతిపాదన ఉంది.

దూదేకుల సిద్ధపు, ఈశ్వరమ్మ, మొదలైన వారందరూ తమ రచనల్లో బ్రహ్మంగారిని అనుకరించారు.

24. సారంగపాణి : సారంగపాణి పదాల్లో పల్లవి ఒక పాదంతోనూ, అను పల్లవి నాలుగు పాదాలతోనూ ఉన్నాయి. రెండు లేక మూడు పాదాలు కలిగిన చరణాలున్నాయి. సారంగపాణి పదాల్లో పలునామాలు కనిపిస్తాయి. గ్రామీణులు వాడుకొనే మాటలను వాడి

తనభాషకు విలక్షణతను కల్పించాడు, సారంగపాణి, ఇతని రచనలు కొన్నిటికి శృంగారం వస్తువైతే, మరికొన్నిటికి భక్తి వైరాగ్యాలు వస్తువులు,

25. త్యాగరాజు : తరువాత కీర్తన త్యాగరాజు కాలంలో కృతిగా వ్యవహరించ బడింది. గిరిరాజ కవి కాలం నాడు ప్రారంభమైన ఈ సంగీత ప్రధాన పరిణామం త్యాగరాజు కాలం నాటికి సమగ్ర స్థితికి వేరుకుంది. త్యాగరాజు కృతులలో మాతువు కంటే ధాతువు కే ప్రాధాన్యం ఎక్కువ. త్యాగరాజు అనేక వందల కృతులు రచించాడు. వీటిలో అత్యధిక భాగం రామభక్తి పూరితాలు. ఇవేకాక ప్రహ్లాదవిజయం అనే నాటకం నౌకాచరిత్రమనే గేయనాటకం, సీతారామ విజయమనే నాటకం త్యాగరాజు రచనలు.

26. శ్యామాశాస్త్రి: త్యాగరాజ స్వామి తరువాత పేర్కొన తగిన ప్రసిద్ధ వాగ్గేయకారుడు శ్యామశాస్త్రి, ఈయన కూడా అనేకకృతులు రచించాడు. వాటిలో సాహిత్యం పాలుకంటే సంగీతం పాలే హెచ్చు.

27. ముత్తు స్వామి దీక్షితులు ఆ తర్వాత పేర్కొనదగిన వాగ్గేయ కారుడు ముత్తుస్వామిదీక్షితులు. దీక్షితులు కూడా సంగీతానికి విశిష్ట సేవ చేశాడు. త్యాగరాజు. శ్యామశాస్త్రి వెలయించినట్లే కృతులనేకం వెలయించాడు. అవికూడ ధాతు ప్రధానంగానే సాగాయి. ఈ ముగ్గురు వాగ్గేయ కారులను త్రిమూర్తులనడం సంగీత సాంప్రదాయ జగత్తులో పరిపాటి.

[4:23 pm, 05/05/2023] .: 28. పట్నం సుబ్రమణ్య అయ్యర్ : పట్నం సుబ్రమణ్య అయ్యం అల్లానాలు జావళులు, ఎర్ణాలు చించాడు. వర్ణాల్లో సాహిత్యం తక్కువగా ఉంటుంది. ఉన్నదానికి కూడా ప్రాముఖ్యం తక్కువే. వర్ణాల్లో సంగీతానికి ప్రాముఖ్యం ఎక్కువ. భక్తిరసమైనా. శృంగారతనమైనా దీనిలో ప్రధానంగా ఉంటుంది.

పదం లాంటి సంగీత రచనే బావళి. మనసుకు ఉల్లాసాన్ని కలిగించే గ్రామ్యగానం దీనిలో ప్రధానమైంది. సంగీతం శక్తివంతంగాను, శృంగార ప్రధానంగానూ ఉంటుంది. నాయికా-నాయక ప్రణయం కేంద్రబిందువుగా జావళీ మధ్యమ గతిలో సాగుతుంది దీని ప్రయోజనం

వినోదం. తిల్లాన అన్యదేశీయమైన తిరితిల్లాన నుండి స్వీకరింపబడిన ఒకరకమైన సంగీతరచన. దీనిలో సంగీత స్వారస్యం ఎక్కువ. ఇది సజీవమైన సంగీతంతో మధ్యమకాలగతితో సాగుతుంది.

29. హరికథలో వదకవిత: హరికథలో "తోహరాలు" అనే ఆఖ్యాన గేయాలు ప్రముఖ్యపాత్ర వహించాయి. కథకుడు పాత్రల సంభాషణా సందర్భంలోనూ గేయాలు వాడడం పరిపాటైంది. స్తుతి సందర్భంలో కీర్తనల వాడకం కూడా లేకపోలేదు. ఈవిధంగా హరకథలో గేయం అనేక రూపాలతో చోటుచేసుకుంది.

30. ఆధునికయుగంలో పదకవిత: ఆధునిక యుగంలో పదకవిత ఛందో సహితంగానూ. ఛందోరహితంగానూ రూపుదిద్దుకుంది. ఛందోరహితమైన పదకవితలు కూడా ఏదోరకంగా ఛందస్సు ప్రభావానికి గురికావడం విశేషం. ఆధునిక యుగంలో లలితగీతాలు, సినిమాగీతాలు ప్రజా బాహుళ్యంలోకి వచ్చాయి. వీటిలో సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యం ఉండదు. జనసామాన్యాన్ని స్పందింపజేసే సాహిత్యముంటుంది. ఈ గేయాల్లో వస్తురీత్యాదైవభక్తి గేయాలు, దేశభక్తి గేయాలు, శృంగార గేయాలు, ప్రబోధ గేయాలు, ప్రకృతి గేయాలు అనే విభాగాలు కనిపిస్తాయి.

31. ముగింపు: ఈవిధంగా తెలుగు పదకవిత మొదట కేవలం నామమాత్రంగానూ తరువాత గోయగంధంతోను ఆ తరువాత సమగ్ర సంకీర్తనాస్వరూపంతో నుక్షేత్రయ్య కాలంలో పదం పేరుతోను త్యాగరాజాదుల కాలంలో కృతిగాను అనేక రూపాంతరాలు చెందింది.

మిత్రులారా! ఈపాఠం సుదీర్ఘంగా ఉందని మీకు అనిపిస్తూవుందికదూ, తెలుగు పదకవితకు సంబంధించిన అన్ని విషయాలను స్థూలంగానైనా మీకు తెలియజేయాలని ఇలా రాయడం జరిగింది. మీరు వ్యాసాన్ని తయారుచేసుకునేటప్పుడు తెలిసిన వారి సలహాతో తగిన విధంగా తయారు చేసుకోండి.

Unit 4

తాళ్ళపాక అన్నమయ్య జీవితవిశేషాలు - రచనలు.

విశ్వశ్రేయస్సును కోరే ఆధ్యాత్మచింతనకు నిలయం మనభారత భూమి. పరతత్త్వబోధనమే పరమావధిగా చేసుకొని ఎందరో మహనుభావులు ఈకర్మభూమిలో జన్మించారు. పరమాత్మతత్త్వాన్ని ప్రబోధించే మహానుభావుల ఉద్బోధలు నిత్యం ఈ వేద భూమిలో వినిపిస్తుంటాయి. కర్మ, భక్తి, జ్ఞాన యోగాలనే మూడు మార్గాలు ఆధ్యాత్మిక క్షేత్రంలో సుప్రసిద్ధాలు. అందులో భక్తి మార్గం విశేషవ్యాప్తి పొందింది. మన జాతి జీవన ప్రవాహంలో భక్తిమార్గాన్ని పదకవితద్వారా వ్యాప్తి చేసిన ఘనత పదకవులకు దక్కింది. వారిలో అగ్రగణ్యుడు తాళ్ళపాక అన్నమయ్య.

ఆంధ్రవాగ్గేయకారులో ప్రథముడు, అద్వితీయుడు తాళ్ళపాక అన్నమయ్య. కొండలమధ్యపుట్టి, కోనల్లో పేరిగి, కొండల రాయునిపై ఎక్కువ భక్తి నిల్పుకొన్నవాడు అన్నమయ్య నమ్ముకొన్న దేవుడు శ్రీవేంకటేశ్వరుడు - తెలుగువారి ఇలవేల్పు శ్రీ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేనోళ్ళ పొగడిన పరమభక్త శిఖామణి తాళ్ళపాక అన్నమయ్య. తన కీర్తనలద్వారా సామాన్యులకు కూడా మాన్యుడుగా అన్నమయ్య కన్పిస్తాడు. తెలుగుతనం ముమ్మూర్తుల మూర్తీభవించిన వ్యక్తి అన్నమయ్య. అదుకే తెలుగువారి ముద్దుబిడ్డ తాళ్ళపాక అన్నమయ్య.

దక్షిణ భారతదేశ వాగ్గేయకారుల్లో తాళ్ళపాక అన్నమయ్యకు ప్రత్యేక స్థానముంది. వాసిలోను, రాశిలోను > ఇతరులకు సాధ్యం కానన్నిరచనలు చేయడం, సంగీత, సాహిత్యాలను జోడు గుర్రాలుగా నడిపించడం, పదాలను శష్ట సాహిత్యానికి అనుగుణంగా రచించడమనేవి అన్నమయ్య సంకీర్తనల్లో ప్రత్యేక లక్షణాలు. అన్నమయ్య ఏభాషవాడినా, ఎలా వర్ణించినా భావాన్ని ఏ తీరులో చెప్పినా, ఏదేవునిస్తుతించినా అందులోమనకు గోచరించేది. భక్తితత్త్వం.

48

[4:24 pm, 05/05/2023] .: ఏవేల్పు సర్వేశుడే వేల్పు పరమేశు తేవేల్పు భువనైకహిత మనోభావాకుడు.

/ యేవేల్పు కడుసూక్ష్మమే వేల్చుకడుఘనము

ఆవేల్పు తిరువేంకటాద్రివిభుడు అని

తన్మయత్వంతో శ్రీ వేంకటేశ్వర స్వామిని పొగిడిన గొప్ప భక్తుడు తాళ్ళపాక అన్నమయ్య అన్నమయ్య అనతరణలో ఆంధ్రసాహిత్యాన భక్తకవిత్వం వెల్లివిరిసింది. తనకుపూర్వమున్న పురాగా పద్ధతినికాని, కావ్యాసు వాద విధానం కానీ స్వీకరించక సరికొత్తరీతిలో సంకీర్తనాసాహిత్యన్ని స్పష్టంచిన ప్రతిధిశాలి అన్నమయ్య - శ్రీ వేంకటేశ్వరుని ఆస్థానకవి యైన అన్నమయ్య రచించిన ఒక్కొకపదం ఒక్కొక్క ప్రబంధం

అన్నమయ్య కృంగార, ఆధ్యాత్మ సంకీర్తనలు మధుర వైష్ణవ ప్రబంధాలని పండితుల అభిప్రాయం. అల్పాక్షరాల్లో అనల్పార్థరచన చేసి వర్ణనా నైపుణ్యం ప్రదర్శించిన పదకవి అన్నమయ్య. ఈ సాహితీమూర్తిజీవిత రేఖలు, రచనలు ఈ వ్యాసంలో ప్రధానంగా పరిశీలించబడింది. వీటిని ప్రధానంగా అన్నమయ్య జననం బాల్యం, తిరుమల గమనం, స్వామిదర్శనం. వైష్ణవదీర్ష తాళ్ళపాక పునరాగమనం, వివాహం, శఠగోపయతి శిష్యరికం, రాజాశ్రయం, "సంతానం, శేషజీవితం మొదలగు శీర్షికల కింద వివరించడం జరిగింది.

అన్నమయ్య జీవితాన్ని తెలుసుకోవడానికి ఇతని మనుమడైన తాళ్ళపాక చిన తిరువేంగళనాధుడు చిన్నన్న రచించిన "అన్నమాచార్యజీవిత చరిత్రము ప్రధానమైన ఆధారం. తాళ్ళపాక చిన్నన్న తన అనుభవాలలో ఉన్న విషయాలు, ఇతరుల ద్వారా తెలుసుకొన్న విషయాల ఆధారంగా చేసికొని తాళ్ళపాక అన్నమయ్య జీవిత. విశేషాలు వివరించాడు. మనుమడే తాతగారి జీవితచరిత్ర రచించిన కీర్తి తెలుగు వాత్య చరిత్రలో తాళ్ళపాక చిన్నన్నకే దక్కింది. అనడం అతిశయోక్తి కాదు.

4. అగస్టిన్ : ఆ తర్వాత యూరోపియన్ దేశాలలో సాహిత్యవిమర్శ సన్నగిల్లింది. మతానికి ప్రాముఖ్యం పె సాహిత్యం మనిషిని ఉన్నత ఆధ్యాత్మిక స్థాయినుండి ప్రజలను దారితప్పిస్తుందనే అభిప్రాయం ఏర్పడింది. క్రీ. శతాబ్దానికి చెందిన సెయింట్ ఆగన్బెన్ సాహిత్యం మత ఆదర్శాలకు వ్యతిరేకమైందని, సాహిత్యం అసత్యాలు ప్రమోసాన్నీ వంచనను ప్రజలకు నేర్పుతుందని అభిప్రాయపడ్డాడు. ఇతని గ్రంథం "City of God". 5. ఫిలిఫి సిడ్నీ: ఆ తర్వాత పునరుజ్జీవనయుగానికి చెందిన సాహిత్యప్రతినిధి పిలిపిసి An Apology poetry అనే గ్రంథం రాశాడు. ఈయన ప్లేటో అరిస్టాటిల్ హొరేస్ విషయాలను సమీక్షించాడు.

6. జాన్ డ్రైవెన్ : ఆ తర్వాత సాహిత్య చర్చ ఫ్రాన్స్ ఇంగ్లండ్రుల మధ్య భిన్నపాయల్లో నడి - ఇంగ్లండుకు చెందిన జాన్ డ్రైడన్ (క్రీ.శ. 1631-1700) కవి విమర్శకుడు నాటకకర్త. ఆయన Delight chief, if not the only, end of poesy, instruction can be admitted but in the second place, for po only instructs as it delights" అన్నాడు. (కవిత్వానికి ఆనందం ఏకైక ప్రయోజనం కాకపోయినా అది ప్రూ ప్రయోజనం. ఉపదేశం గౌణమే గాని ప్రధానం కాదు. ఎందుకంటే కవిత్వం ఆనందం కలిగిస్తూ

ఉపదేశం చేసినది (డ్రైడన్ ఒక్కో సమాజానికి భాషకూ యుగానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుందనీ దాన్ని సాహిత్యం వ్యక్తీకరిస్తుంది. అభిప్రాయపడ్డాడు, ఏకాలపు సాహిత్య సిద్ధాంతాలు ఆకాలపు సాహిత్యం ఆధారంగా ఏర్పడాలిగాని, ఎప్పటి సాహిత్యం ' గురించో ఎప్పుడో ఏర్పడిన సిద్ధాంతాలనే పట్టుకొని వ్రేలాడకూడదని డ్రైడన్ అభిప్రాయం.

7. డా. జాన్సన్ : డ్రైడన్ తర్వాత పాశ్చాత్య సాహిత్య విమర్శకులలో పేర్కొనదగిన వ్యక్తి డా. జాన్సన్ (170g) 1784) ఈ కవి, స్వతంత్రమైన ఆలోచనలు చేశాడు. Poetry is metrical composition. It is the art of unita pleasure with truth by calling imagination to the help of reason and its essence is inventi (కవిత్వం ఛందోబద్ధమైన రచన. హేతువుతో భావనను జతచేసి సత్యానందాలను మిళితం చేసేకళ కవిత్వం. వా సారాంశం కొత్తదనం) అయితే జాన్సన్ కన్నాముందు ఫిలిపీ సిడ్నీ కవిత్వం ఛందోరహితంగా కూడా ఉండవచ్చు అభిప్రాయపడ్డాడు. భారతీయాలంకారికులలో దండి కూడా సాహిత్యం పద్యరూపంలోగానీ వచన రూపంలో ఉండవచ్చునన్నాడు. దండి దశకుమారచరిత్ర అనే గద్యకావ్యరచయిత అని గుర్తుపెట్టుకోవాలి.

8. వర్డ్స్ వర్త్ : పాశ్చాత్యదేశాల్లో పారిశ్రామిక విప్లవం తర్వాత (18వ శతాబ్దం) యూరోపియన్ రంగాలమీదలాగే కళాసాహిత్యరంగాల మీద కూడా ప్రభావం చూపింది. ఇంగ్లండులో రొమాంటిక్ యుగ ప్రారంభమైంది. అప్పటి నుంచి కవిత్వనిర్వచనాలు మారాయి. విలియం వర్డ్స్వర్త్, శామ్యుయెల్ కోలిరిజ్ 1794 Lyrical Ballods ప్రచురించారు. సామాన్యుల జీవితాన్ని వస్తువుగా తీసుకొని వర్ణించడం ప్రారంభించారు. భాష శక్తికి పెట్టపీట వేశారు. వర్డ్స్ వర్త్ కవితలో సామాన్య మానవులలో కంటే ఎక్కువ ఉత్సాహమూ హృదయసౌకుమార్యము సంవేదనా ఉంటాయంటాడు. ఈయన దృష్టిలో కవి అంటే సాటి మానవులతో ప్రసంగించేమనిషి"All good poetry is the spontaneous over flow of powerful feelings. It takes its origin fro emotion recollected in tranquility" అని కవిత్వాన్ని నిర్వచించాడు వర్డ్స్వర్త్, (అప్రయత్నంగా పొర్లుకొని వచే తీవ్రమైన భావోద్రేకం కవిత్వం. దానికి మూలం ఆవేశమని, ఆ ఆవేశం నెమ్మదిగా నెమరు వేసుకునేది). భావోద్రేకాలు మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడు నెమరువేసుకునే అనుభవాల మీద ఆధారపడి ఉంటాయని, అనుభవా నెమరు వేసుకునే క్రమంలో ప్రశాంతత తెరమరుగై గతానుభవం, స్మృతిలోకి వచ్చి కవిత్వావిర్భావాలి.

అనుకూల వాతావరణం ఏర్పడిందని ననర్స్ భావించాడు

. seo de stigon. Poetry is the anti theus of science having for its immediate pleasure, not truth" కోటి కవిత్వాన్ని నిర్వంచాను కవిత్వం సైన్నకు విరుద్ధమైన విశ్వప్రధాన ప్రయోజనం ఆనందం, సత్యప్రకటనవాడు), ఈ నిర్వచనం ప్రకారం కోటిరిత వ్యక్తంచేసిన ఇతర అభిప్రాయాల ప్రకారం కవిత్వం దానంతట అదొక స్వతంత్రమైన ప్రపంచం ఈయన సాహిత్యానికీ సమాజానికి మధ్య ఉండే సంబంధాన్ని గుర్తించలేదు. కవితను కవితగా చూడమంటాడు. ఈయన కవిత్వాన్ని గురించి ఇంకా ఇలా అన్నాడు. No man was even a great poet without being at the same time a profound philosopher. For poetry is the blossom and the fragrancy of all human knowledge, human thoughts human passions, emotions tanguage etc. (ఏ వ్యక్తి గొప్ప కట్టివేత్తకాకుండా గొప్ప కవికాలేదు. కవిత్వం మానవ విజ్ఞానం, మాడిన ఆలోచనలు అభిరుచులు అనుభవాలు భాషవంటి వాటి సారం పరిమళలు) కవిని గురించి, కవిత్వాన్ని గురించి అంతటి ఉన్నతాభిప్రాయం గల కోలిరిజ్ కవిత్వానికి ఆనందంతోనే ప్రమేయమని చెప్పడం విచిత్రమే ఈయన గ్రంథం.

10. మాథ్యూ ఆర్నాల్డ్: తర్వాత చెప్పుకోదగిన విమర్శకుడు మాథ్యూజర్నాల్డ్. ఈయన "Poetry is at bottom, a criticism of life" (కవిత్వం జీవిత విమర్శనం) అని చేసిన నిర్వచనం నేటికీ విలువైన కవిశ్వ నిర్వదనంగా నిలిచిపోయింది. ఈయన కవిగా గొప్ప నైతికవాది కవిని గురించి "The greatness of a poet tics in his powerful and beautiful application of ideas to life to tie question, how to live?" అని చెప్పాడు. (కవి గొప్పతనం తన భావాలను మనిషి జీవించడం ఎలా అనే జీవన ప్రశ్నకు శక్తిమంతంగా అందంగా అనుసంధానం చెయ్యడంలో దాగి ఉంది) ఈ మాటల్లో కవికుండవలసిన వస్తురూప సమన్వయ శక్తి ఎంతటిదో అర్థమౌతుంది. sode "Poetry is simply the most delightful and perfect form of utterance that human words can reach" అని కవిత్వం ఔన్నత్యాన్ని కీర్తించాడు (మానవుడు ఉపయోగించే పదాలకు సరైన ఉన్నతమైన రూపమే కవిత్వం) ఆర్నాల్డ్ కు కవిత్వజీవన శాశ్వతత్వంమీద అపారమైన నమ్మకం. జీవితంలో మతంస్థానాన్ని కవిత్వం - సాహిత్యం ఆక్రమిస్తుందని విశ్వసించాడు..

11. తర్వాతి వాళ్ళు పోటీ "Poetry is the languenge of imagination and the passions" (భావుకతా అభిరుచుల భాషే కవ్వితం) అని, జె.ఎస్. మిల్ "What poetry, but the thoughts and words in which emotions spontaneously embodies itself" (ఆకారాలలో స్వచ్ఛందంగా రూపుదాల్చిన భావాలు పదాలే కవిత్వం) అని, కార్లైల్ "Poetry is musical thought" (లయాత్మక భావనే కవిత్వం) అని నిర్వచించారు. ఇలా పాశ్చాత్యకవిపండితులు కవిత్వాన్ని అనుభూతి ఛందస్సు, భావుకత, అభివ్యక్తి, కల్పన, జీవితవిమర్శ, వంటి అంశాలు ఆధారంగా నిర్వచించారు. మళ్ళీ మనం మొదటికిపోయి అరిస్టాటిల్ అభిప్రాయాన్ని పరిశీలిద్దాల The poet, being an imitation like the painter or any other artist of that kind, must necessarily, when he imitates, have in view one of these three objects; he must represent things such as they were or are; or such as they are said to be and believed to be; or such as they should be" అని అరిస్టాటిల్ నిర్ధారించాడు. (చిత్రకారుడు లేదా అలాంటి కళా కారుడిలాగా కవి ఒక అనుకర్తగా తప్పనిసరిగా చెయ్యవలసినపని, ఈ మూడింటిలో ఏదో ఒకటి : 1. విషయాలు - వాస్తవాలు ఎలా ఉండేవో ఎలా ఉన్నాయో అలాగే చిత్రించడం. 2. అవి ఎలా ఉండాలనుకుంటున్నామో అలా చిత్రించడం. 3. అవి ఎలా ఉండాలో అలా చిత్రించడం.

భారతీయ అలంకారికులలో కావ్యఛందస్సును గురించి అంతగా చర్చ జరిగినట్లులేదు - ఎవరో దండిలాంటి. వాళ్ళు తప్ప ఇతరులు అంతగా పట్టించుకోలేదు. అయితే భారతీయాలంకారికులు కావ్య విభజన చేసినప్పుడు పద్య గద్య భేదాలను పేర్కొన్నారు గనక భారతీయాలంకారికుల దృష్టిలో కావ్యం ఛందస్సహితంగా గాని ఛందోరహితంగా గాని ఉండవచ్చని అభిప్రాయం కలుగుతుంది. ఆంగ్లవిమర్శకులలో కూడా ఈ రెండురకాల అభిప్రాయాలున్నట్లు

తెలుస్తున్నది అరిస్టాటిల్ of poetry bit a recognised adjivics అన్నాడు. (కవిత్వానికి ఛందసం ఒక అదనపు తొడుగా గారి అనివార్యం కాదు) కోటి "Poetry of the highest kind may exist అన్నాడు. ఛందస్సు లేకున్నా ఉత్తమ కవిత్వం రాణిస్తుంది.) జామ్స్ వల్ఫ్ మిల్ అనే మనస్తత్వ శాస్త్రవేత్త Ever since man her been all deep and sustained feeling has tended to express itself in rhythmic fanguage and the deeper the feeling the more characteristic and decided the rhythm" కితమూ నిర్భరమున భావావేశం ఎప్పుడూ బయాన్విత భాషలోనే స్వయం వ్యక్తమౌతుంది. భావమంత నిశితంగా ఉంటే లయాత్మకత కూడా అంతనిర్దిష్టంగా ఉంటుంది.yభారతీయాలంకారికులు

విమర్శకులు రావ్యాన్ని అనేక రకాలుగా విభజించారు. విశ్లేషించారు. వస్తువు, ఛందస్సు మాధ్యమం, అర్థం వంటి అంశాలు ప్రమాణంగా కావ్య విభజనచేశారు.

వస్తువును బట్టి భావ్య భేదాలు?

వస్తువును బట్టి కావ్యాన్ని మూడు విధాలుగా విభజించారు. వస్తువు అంటే ఇక్కడ చెప్పబడిన కథ అని అర్థం. ఈ దృష్టితో దాన్యం, ప్రఖ్యాతం, ఉత్పాద్యం లేదా కల్పితం. మిశ్రమం అని మూడురకాలు. ప్రఖ్యాతమంటే పురాణేతిహాసాలు గా ప్రసిద్ధి పొందినవి. భారత రామాయణ అష్టాదశపురాణాలు, ఉత్పాద్యాలంటే పురాణేతిహాసాలలో లేని కథను కల్పించి రాసినవి ఉదా: కళాపూర్ణోదయం (పింగళిసూరన), సంస్కృతంలో మృచ్ఛకటికం (శూద్రకుని నాటకం), | మిశ్రమకావ్యమంటే పురాణేతిహాసాల లోంచి కథను తీసుకొని సొంత కల్పనలు జోడించి రాయబడినది. అల్లసాని పెద్దన - మనుచరిత్ర (మార్కండేయపురాణ కథ) రామరాజభూషణుని వసుచరిత్ర (భారతకథ) మొ. ప్రాచీన తెలుగుకవులు | ప్రఖ్యాత మిశ్రమ కావ్యాలనే ఆమోదించారు. కల్పిత కావ్యాలను ఆదరించలేదు. పింగళి సూరన కళాపూర్ణోదయం " కావ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రామరాజ భూషణుడు వసుచరిత్రలో అభ్యంతరం చెప్పిన పద్యం ఇందుకు నిదర్శనం..

"కేవల కల్పనా కథలు కృత్రిమరత్నము; భార్య సత్కథల్

వావిరిపుట్టు రత్నము లవారిత సత్కవి కల్పనా విధూ

షావహపూర్వవృత్తములు స్థానల రీటిన జాతిరత్నముల్

కావున నిట్టి మిశ్రకథగా నొనరింపుము నేర్పుపెంపునన్"అని వసుచరిత్ర కావ్యస్వీకర్త రామరాజభూషణుని కోరాడు.

1.2.3. ఛందస్సును బట్టి కావ్యభేదాలు:

ఛందస్సును బట్టి కావ్యం గద్య కావ్యమని, పద్యకావ్యముని ఉభయకావ్యముని మూడు రకాలు. కేవలం గద్యంలో (వచనం) రాయబడింది గద్యకావ్యం. ఉదా : బాణుని కాదంబరి, దండి దశకుమారచరిత్ర, పద్యంలో మాత్రమేవచనం లేకుండా రాయబడింది పద్యకావ్యం. ఉదా: కాళిదాసు రఘువంశం, కుమారసంభవం, తెలుగులో తిక్కన రచించిన నిర్వచనోత్తరరామాయణం. పద్యమూ గద్యమూ కలిపి రాయబడింది చంపూకావ్యం. కవిత్రయ భారతం, తెలుగు ప్రబంధాలు వంటివి..

పద్యకావ్యం : రెండు రకాలు 1. నిబద్ధ కావ్యం. 2. అనిబద్ధ కావ్యం

నిబద్ధ కావ్యం మనుచరిత్ర, రామాభ్యుదయం, విజయవిలాసం, కాశీఖండం వంటివి. ఒక కథ గలిగి నాయికానాయకులుండి వర్ణనలతో వాళ్ళ జీవితం చిత్రింపబడితే అది నిబద్ధ కావ్యం. దీనినే భారతీయాలంకారికులు సర్గబంధమన్నారు. పురాణేతిహాసాలలో ఈ అంశాలున్నా, ఈ చర్చంతా పురాణేతిహాసాలలోంచి కథలు తీసుకొని రాసిన కావ్యాలకు సంబంధించిందే.

అనిబద్ధకావ్యం : ఒక నిర్దిష్టమైన కథకు ప్రాధాన్యమివ్వకుండా రాయబడిన కావ్యాలు అనిబరకావ్యాలు. ఇందులో వస్తువు ఉంటుంది గాని వస్వైక్యత ఉండదు. ఇది అనేక రకాలుగా ఉంది.

1.2 సాహిత్య హేతువులు, సాహిత్యప్రయోజనం-సంప్రదాయ శాస్త్రీయ దృక్పథాలు

ఉద్దేశం.

ఈ పాఠంలో మీరు రెండంశాలను గురించి తెలుసుకుంటారు. 1 ఒక సాహిత్యరచన ఏయే కారణాలచేత పుట్టుతున్నది. 2. ఒక సాహిత్య రచన వల్ల ఏయే ప్రయోజనాలు సిద్ధిస్తున్నాయి. ఈ రెండు అంశాలపట్ల మన ప్రాచీన అలంకారికులు, ఆధునిక రచయితలు విమర్శకులు ఏమన్నారు? సాహిత్యరచన చెయ్యాలనుకునేవారికి, సాహిత్య విమర్శ చెయ్యాలనుకునేవారికి ఈ రెండు అంశాలపట్ల- అవగాహన ఉండవలసిన అవసరం ఉంది. లేకపోతే రచన చేయాలనుకునేవారికి తాను ఏయే ప్రేరణలలో ఒక (రచన చేస్తున్నాడో, ఎందుకోసం రాస్తున్నారో స్పష్టత ఉండదు. ఇది తెలుసుకోవడమే ఈ పాఠంలో

హేతువు అంటే కారణం. ప్రకృతిలో ఏ సంఘటన గానీ హేతువు లేకుండా జరగదు. ఏ ఉద్యమంగానీ, ఏ మార్పుగానీ రావలసిన కారణాలు ఉంటేనే వస్తాయి. లేకపోతే రావు. నేలమీద పడిన గింజ భూమిసారం శీతోష్ణపరిస్థితులు అది మొలకెత్తడానికి అనుకూలంగా ఉండడంవల్లనే మొలకెత్తుతుంది. ఒక చెట్టునుంచి జరుగాని, పండుగానీ, పరిపక్వదశకు చేరుకున్న కారణంచేతనే నేల మీద రాలిపోతాయి. మన సమాజంలో క్రీ.శ. 19వ శతాబ్దంలోను 20వ శతాబ్దంలోను సంఘసంస్కరణ ఉద్యమం నడిచింది. అప్పుడు మన సమాజంలో నెలకొన్నమూఢవిశ్వాసాలను మూఢాచారాలను నిర్మూలించాలనే ఉద్దేశంతోను, ప్రజల్లో హేతువాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఉద్దేశంతోను, ఆ ఉద్యమం నడిచింది. అయితే మనం ఆలోచించాల్సింది ఏమిటంటే, ఆ ఉద్యమం అప్పుడే ఎందుకు వచ్చింది ? అని. అప్పటి మూఢవిశ్వాసాలు ముధావారాలు. అంతకుముందు కూడా ఉన్నాయి. కాని సంఘసంస్కరణోద్యమం అప్పట్లో రాలేదు. 19వ శతాబ్దంలోనే మొదలయ్యింది. ఎందుకు . ఆంగ్లపరిపాలన ప్రవేశపెట్టిన ఆంగ్లవిద్యావిధానం వల్ల ఆ విద్యావిధానంలోంచి కొత్త రకం మేధావులుపుట్టి మన దేశంలోని మూఢవిశ్వాసాలను, మూఢాచారాలను గుర్తించి వాటిని నిర్మూలించాలని భావించి ఉద్యమాలు నిర్వహించారు. ఆంగ్లవిద్య మనకు పరిచయం కాకముందు మన విశ్వాసాలు మన ఆచారాలు వెద్దవి అనే జ్ఞానం. మనకు కలగలేదని వేమన లాంటి కొందరికి తప్ప ఫ్రెంచి విప్లవం, పారిశ్రామిక విప్లవాల ఫలితంగా మానవుల ఆలోచనలు విప్లవాత్మకంగా మారిపోతున్నకాలంలో, ఆంగ్లవిద్య ద్వారా, మన విశ్వాసాలు ఆచారాలు మంచివికావు, వాటిలోంచి మనం బైటపడాలి అనిపించి భారతీయ మేధావులు సంఘసంస్కరణోద్యమాన్ని నడిపారు. ఇలాగే ప్రకృతిలో ప్రపంచంలో ప్రతీసంఘటనా,

ప్రతిసందర్భమూ హేతుబద్ధంగానే సంభవిస్తూఉంటుంది. యధాలాపంగా ఏదీ జరగదు. అలాగే కళలు సాహిత్యరంగంలో ఒక రచన పుట్టడానికీ, ఒక సాహిత్యోద్యమం రావడానికీ హేతువులుంటాయి.

ఎవరు ఏ పని చేసినా దానికొక ప్రయోజనం ఉంటుంది. ప్రకృతిలో సమాజంలో ప్రయోజన రహితంగా ఏదీ జరగదు. ఆ ప్రయోజనం వ్యక్తి గతమైంది. కావచ్చు. సామూహికమైంది కావచ్చు. మంచి ప్రయోజనం కావచ్చు. చెడ్డ ప్రయోజనంకావచ్చు. ఒక పనికి ఫలితం మాత్రం ఉంటుంది. అగ్నిప్రమాదంవల్ల, తుఫాను ఉప్పెనల కల్ల కలిగే ప్రయోజనం నిర్మూలనాత్మకం, వినాశనాత్మకమైంది. సకాలంలో అవసరమైనంతవరకు వర్షం పడితే పంటలు పండుతాయి. మనుషులు తిండితో సుఖపడతారు. చలికాలంలో మంట వేసుకుంటే శరీరం వేడెక్కి చైతన్యవంతమౌతుంది. ఎండకాలంలో చల్లదనం వల్ల శరీరం చల్లబడి తాపం తీరుతుంది. నేలమీద పడిన గింజ మొలకెత్తితే వృక్షసంపద పెరిగి ప్రకృతి శోభిస్తుంది. మనిషికి కావలసిన ఆహారం లభిస్తుంది. సంఘసంస్కరణ ఉద్యమం వల్ల మనం ఎక్కడున్నామో, ఎలా ఉన్నామో, మనం ఎలా ఆలోచించాలో, ఏయే పనులు చేయకూడదో తెలిశాయి. బాల్యవివాహాలు, కన్యాశుల్కనివాహాలు, అసమవివాహాలు, సతీసహగమనాలు, వంటివి తగ్గుముఖం పట్టాయి. మన ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. అలాగే సాహిత్య రచనలవల్ల కూడా సమాజానికి ప్రయోజనాలు

ఒనగూడుతాయి. పరిమిత వర్షం పల్లు అవసరానికి మించిన వర్షం వల్ల కలిగే ప్రయోజనంలో తేడా ఉన్నట్లే,మంచి సాహిత్యం పిల్ల వెద్ద సాహిత్యంవల్ల కలిగే ప్రయోజనంలోనూ తేడా ఉంటుంది. ఇప్పుడు ఏయే హేతువులు పల్ల సాహిత్యం పుట్టుతున్నదో, సాహిత్యంపట్ల ఏయే ప్రయోజనముండాలో, అలోచిద్దాం. మొదట సాహిత్యహేతువుల్ని గురించి, తర్వాత సాహిత్యప్రయోజనం గురించి తెలుసుకుందాం. ఒక్కో అంశాన్ని గురించి చెపట మన ప్రాచీన అలంకారులు ఏమన్నారో తెలుసుకొని, తర్వాత ఆధునిక రచయితలు విమర్శకులు ఏమన్నారో తెలుసుకుందాం..

1.3.2 సాహిత్య హేతువులు :: మన ప్రాచీన అలంకారికులు కవిత్వాన్ని గురించి చర్చిస్తూ మూడు కవిత్వహేతువులను (మనం సాహిత్య హేతువులంటున్నాం) పేర్కొన్నారు. అవి. 1. ప్రతిభ, 2. వ్యశ్పత్తి, 3. అభ్యాసం. ఈ మూడింటి ప్రాధాన్యం పట్ల అలంకారికులలో అభిప్రాయ భేదాలున్నాయి. మొదట ఈ మూడు హేతువులను అర్థం చేసుకొని, తర్వాత సాహిత్య సృష్టికి సంబంధించి ఆయా హేతువులు పాత్రను తెలుసుకుందాం..

ప్రతిభ :

ప్రతిభావంతుడు ప్రతిభాసంపన్నుడు వంటి మాటల్ని మనం వింటూ ఉంటాం. ఏదైనా ఒకపనిని అందంగా ఆకర్షణీయంగా ఉపయోగకరంగా యుక్తియుక్తంగా చేసే శక్తిగల వానిని ప్రతిభావంతుడు అంటాం. ఒకపనిని ఒక రకంగా చెయ్యవలసి ఉంటే మరో రకంగా చేసే వానిని లేదా ఒకపని చేసి వ్యతిరేక ఫలితం తెచ్చిన వానిని గురించి బొమ్మను చెయ్యబోయి కోతిని చేశాడు' అని అంటూ ఉంటాం. ఇతడు అప్రతిభుడు. అంటే ఒక పనిని సమర్థంగా నిర్వహించే శక్తిలేనివాడు అని అర్థం ప్రతిభ అంటే ఒకపనిని సమర్థవంతంగా సృజనాత్మకంగా నిర్వహించగలిగిన శక్తి "ప్రజ్ఞ నవనవోన్మేషాలినీ ప్రతిభా మతా" అని భట్టతోతుడు నిర్వచించాడు. ఎప్పటి కప్పుడు కొత్త కొత్తగా పుట్టుకొచ్చే ప్రజ్ఞయే ప్రతిభ అని అర్థం. అలాగే " ప్రతిభా అపూర్వ వస్తునిర్మాణ క్షమా ప్రజ్ఞ' 'అని అభినవగుప్తుడు నిర్వచించాడు. ఒక వస్తువును అపూర్వంగా ముందటి కవులకన్నా భిన్నంగా నిర్మించగలిగిన శక్తి ప్రతిభ అని అర్థం రచయిత రచనకు వస్తువు వెన్నుకోవడంలోను, ఆ వస్తువును

అందమైన కళాఖండంగా మలచడంలోను ప్రదర్శించే శక్తి ప్రతిభ ఈ ప్రతిభ లేకుండా రచన సాధ్యంకాదు. శ్రోత/ పాఠకుడు/పేక్షకుడు వంటి వాళ్ళ హృదయాలలో వస్తువుకు సంబంధించిన ముద్రను బలంగా వేసి వాళ్ళలో కదలిక తీసుకురాగలిగిన శక్తి .ఈ ప్రతిభ రెండు రకాలుగా ఉంటుందని జగన్నాథ పండితరాయలు అభిప్రాయం 1. అదృష్టం, 2 వ్యుత్పత్తి అభ్యాస జన్యం. దైవానుగ్రహంవల్ల, మహానుభావుల దయవల్ల కలిగే పుణ్యవిశేషం ద్వారా సిద్ధించేది అదృష్టజన్య ప్రతిభ, రచయిత లోకాను భవం ద్వారా శాస్త్రజ్ఞానం ద్వారా రచనాభ్యాసం ద్వారా సిద్ధించేది వ్యుత్పత్యభ్యాసజన్యం: అని జగన్నాథుని అభిప్రాయం మొల్లవంటి ప్రాచీన కవయిత్రులు, కవులు, ఆధునిక కాలంలోను కొందరు రచయితలు తమకు కవిత్వం చెప్పే శక్తి విభిన్న దేవతల అనుగ్రహం వల్లనే వచ్చిందని చెప్పుకునే ధోరణికి జగన్నాథుని అభిప్రాయాలు అద్దంపడతాయి. ఏమి చదువుకోని వ్యక్తి అలవోకంగా పాటలు పాడేస్తుంటారు. కథలు అల్లుతూ ఉంటాడు. అలాంటి శక్తివాళ్ళకు పూర్వజన్మ లోంచి సంక్రమించిందని భావిస్తుంటారు. ప్రతిభనే కట్టమంది. రామలింగారెడ్డి తన కవిత్వ తత్వవిచారమనే గ్రంథంలో భావనాశక్తి అన్నారు. "భావనాశక్తి యనగా విషయముల మనసులోని ప్రతిబింబించునట్లు చేయు సామర్థ్యము' అని వివరించారు.

రాజశేఖరుడనే అలంకారికుడు తన కావ్య మీమాంసలో శక్తి ప్రతిభ) భావయిత్రి, కారయిత్రి అని రెండు విధాలుగా ఉంటుందని, వస్తువు భావింపజేసేది బావయిత్రి, రచనను చెయ్యించేది కారయిత్రి అని పేర్కొన్నారు. సాహిత్యసృష్టికి ఈ హేతువు అతిముఖ్యమైనది. రచయిత మొదట తన రచనను గురించి భావిస్తారు. ఏ వస్తువును ఎన్నుకోవాలి, ఏ ప్రక్రియను స్వీకరించాలి. ఏ ఛందస్సును తీసుకోవాలి, పాత్రలు, వాటి నేపథ్యం, వర్ణనలు, భావచిత్రాలు - వీటన్నింటిని గురించి ముందే ఆలోచించుకోవడం భావయిత్రి, భావయిత్రి అంతరం, కారయిత్రి భాహిరం, ఇవి రెండ ఒక్కసారే జరగవు. వ్యవధానం కావాలి. ఆవేశం భావుకతల సంగమఫలితం కవిత్వం లేదా సాహిత్యం.

సాహిత్యం ద్వారా రచయిత సమాజ సౌందర్యకృష్టను తీర్చడానికి ప్రతిభ అత్యంతావశ్యకం. "రచయిత చైతన్యం కేవలం భౌతిక జగత్తును ప్రతిఫలించదు. దానిని సృష్టిస్తుంది" అంటూ లెనిన్ ఇది రచయిత ప్రతిభ ఫలితమే.

ప్రతిరచయితకు ఒక జీవితం ఉంటుంది. అతనొక కాలంలో ఒక స్థలంలో జీవిస్తూ జీవితానుభవాన్ని సంపాదిస్తారు. తన జీవన వృత్తి ద్వారా అన్ని అధ్యయనం ద్వారా గాని అనేక శాస్త్రవిషయాలను తెలుసు కుంటాడు. ఆర్థిక సాంఘిక రాజకీయ ధార్మికనీతి వంటి విషయాలను అర్థం చేసుకుంటాడు. సాహిత్య శాస్త్రాలను అధ్యయనం, -వైజ్ఞానిక శాస్త్రాధ్యయనం కూడా రచయితకు పరిచయమౌతాయి. అలాగే చాలా మంది రచయితలు తమకన్నా వచ్చిన సాహిత్యాన్ని అధ్యయనం చేసి ఉంటారు. భాషాపాటవం సంపాదించి ఉంటారు. వీటన్నిటి సమాహారాన్ని వ్యుత్పత్తి అంటారు. సాహిత్యహేతువుల్లో ఇది రెండవది దీనినే 'పాండిత్యం' అని కూడ అంటారు. పాండిత్యశబ్దాన్ని భాషాసాహిత్య పరిజ్ఞానానికే పరిమితం చేసి ప్రయోగిస్తారు. జీవనదృశ్యాలను సృజనాత్మకంగా భావించగలిగిన శక్తితో పాటు, ఆ దృశ్యతత్వాన్ని శాస్త్రబద్ధంగా విశిష్టమైన భాషలో అభివ్యక్తం వెయ్యగలగాలి. అందువల్ల ఇతర శాస్త్రాల పరిజ్ఞానం అవసరమౌతుంది. "లోక శాస్త్రకావ్యాద్యవేక్షణాత్" అని అలంకారికులన్నదందుకే. ఒక కళను సృష్టిస్తున్న వ్యక్తికి ఇతర కళలతో కూడా పరిచయముండాలని మరోచోట అనుకున్నాం. సజాతీయకళాపరిజ్ఞానం ఏ కళాకారుడికైనా తన కళలో సమగ్రతను సాధించడానికి దోహదం చేస్తుంది. దీనిని గురించి గుడ్ హార్ట్

రెండెల్ Some general knowledge of all the Art is soil in which particular knowledge in any one of them should be planted if it is to flourish and bear fruit 1.5 ఒక నిరిసించి ఫలించాలంటే ఆ ప్రత్యేకకళను సర్వకళాసామాన్య జ్ఞానమనే నేలలో నాటాలి, అంటారు. లోకాన్ని శాస్త్రాలను సాహిత్యాన్ని చదవడం ద్వారా లభించిన జ్ఞానం వ్యుత్పత్తి

. 'అని అభిజ్ఞాన శాకుంతల వ్యాఖ్యలో శ్రీనివాసాచార్యులు పేర్కొన్నారు. లోకచరిత్ర అంటే సమాజ

వ్యుత్పత్తి శ్లోక చారిత్ర శాస్త్రకావ్యార్యవేక్షణమ్ చరిత్ర. తక్కినవి మమ్మటుడు చెప్పినవే.

అధ్యాన ఉపదేశన కావ్యజ్ఞానం చ సమ్మతా

రచనకు రక్తమాంసాలు చేకూర్చడానికి ప్రతిభతోపాటు వ్యుత్పత్తి కూడా అవసరం. ఇది ఉన్నందు వలననే భారతంలో యుద్ధనీతి, రాజనీతి వంటివి చిత్రింపబడ్డాయి. నే నుభయకావ్య ప్రౌధిపాటించు శిల్పమునన్ పాదగుడన్

" అవి తిక్కన తన వ్యుత్పత్తిని చాటుకున్నాడు. మధ్యయుగ కవులకు అనేక భాషలు పరిచయమైనట్లు వాళ్ళ రచనలే.సాక్ష్యం చెబుతున్నాయి. వ్యుత్పత్తిని గురించి రామహుడు

పిశలో నాతద్వార్యం నస న్యాయో న సాకలా జాయతే యన్న బావ్యామత్ ధారో మహాన్ కవే"

" ఏరి కావ్యానికి అంగంగా ఉపయుక్తం కాదో అలాంటి శబ్దంలేదు, అర్థంలేదు, న్యాయం లేదు, కళలేదు. ఎంతటిదో కదా!" అన్నాడు.

""అభ్యాసం కూసువిద్య" అన్నారు మనప్రాచీనులు "అనగ ననగ రాగమతిశయిల్లుచు నుండు" అన్నాడు వేమన "సాధనమున సమకూరు పనులు ధరలోన అన్నది మరో సూక్తి

ఏదైనా పనిలో ఎవరైనా సమగ్రత సాధించాలంటే సాధన అవసరం. సాధన చేయకుండా ఎవరూ దేనిలోనూ నిపుణులు కాలేదు. చెక్కెక్కడం, ఈతకొట్టడం, మడకతో భూమిని దున్నడం, మోట తోలడం, వాహనాన్ని నడపడం, కుండవంటి వస్తువుల్ని తయారుచేయడం వంటివన్నీ హఠాత్తుగా ఒక్క క్షణంలో రావు. స్వయంగా గాని, ఇతరులు సహాయంతో గాని కొంతకాలం సాధన చేస్తే పరిపక్వత సిద్ధిస్తుంది. దీనినే అభ్యాసం అంటారు. సాహిత్య రచనలో కూడా ఈ అభ్యాసం అవసరం. గొప్పకవిత రాసేముందు, దానిని అనేక పర్యాయాలు రాసి రాసి నలిపేస్తారు.

చాలా నుంది కవులు, చాగంటి సోమయాజులు రాసి ప్రచురించిన దానికన్నా దాని చింపేసిన కథలెక్కువ అని తారు మంచి సాహిత్య సృష్టిలో అభ్యాసం కూడా ముఖ్యం. ఇక ఈ హేతువుల ప్రాముఖ్యాన్ని గురించి మన అలంకారికులేమన్నారో తెలుసుకుందాం. మన అలంకారికులలో ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం అనే మూడు హేతువులు ముఖ్యమని కొందరంటే, మరికొందరు ప్రతిభకి పట్టం కట్టారు.

"కావ్యం తు జాయతే జాతు కస్యచిత్ ప్రతిభావతః" అని భామహుడన్నారు. అంటే ప్రతిభావంతుడైన

ఒకానొకనికి మాత్రమే కార్యనిర్మాణం సాధ్యమౌతుందని అర్థం. నిర్మాణం అనేది ఒక ప్రత్యేక సామర్థ్యంతో సాధ్యమయ్యేపనీ, కావ్యానిర్మాణమైనా అంతే. పై వాక్యంలో కావ్యనిర్మాణానికి ప్రతిభ అత్యంత ఆవశ్యకమని చెప్పిన భామహుడు వ్యుత్పత్తిని గురించి ఇలా చెప్పారు.

* శబ్దాలిధేయ విజ్ఞయ కృత్వా తద్విదుపాసనామ్ విలోక్యాస్య నిబంధాంశ్చ కార్యం కావ్య క్రియాదరం".

శబ్దార్థసంబంధాలకు సంబంధించిన విజ్ఞానాన్ని సంపాదించి, విద్వాంసులను ఉపాసించి ఇతర రచనల్ని ,కావ్యాల్ని పరిశీలించి కావ్య రచనకు పూనుకోవాలి అని అర్థం. భామహుడు కావ్యాలంకారంలో ప్రతిభావ్యుత్పత్తులను రెంటినీ కావ్య సాహిత్య హేతువులుగా భావించాడు.

" కావ్యాదర్శం'లో మమ్మటుడు "కావ్య ప్రకాశం" లో కావ్య హేతువులను ఇలా పేర్కొన్నారు. నైసర్గికీ ద ప్రతిభా శ్రుతం బహునిర్మలమ్

అమందళాధియోగో స్వ్యా కారణం కావ్యసంపదః (దండి)

సహజ (విసర్గ) మైన ప్రతిభ, బహునిర్మలమైన పాండిత్యం వ్యుత్పత్తి, గొప్ప రచనా ప్రయత్నం ఈ

మూడూ కలిసి కావ్యలవరకు కారణం అని అర్థం. "శక్తినిపుణు లోక శాస్త్రసాచ్యార్యవేక్షణాత్

కావ్య్యా రిక్షయా - భ్యాస ఇతి హేతుస్తరుద్భవే" (మమ్మటుడు)

శక్తి (ప్రతిభ) లోకం, శాస్త్రం పూర్వసాహిత్యం వంటివాటిద్వారా సంపాదించిన నైపుణ్యం, కావ్యకళ తెలిసినవాళ్ళ ,ద్వారా చేసే అభ్యాసం, ఈ మూడు కలిసిన కావ్యహేతువు అని అర్థం. ఇలాగా మన పూర్వ అలంకారికులు మూడింటిని సాహిత్య హేతువుగా గుర్తించారు.

మన అలంకారికులు ప్రతిభాష్యత్పుత్తులలో ఏది ముఖ్యమైందో కూడా చర్చించారు. రాజశేఖరుడు. 'కావ్యమీమాంస'లో 'ప్రతిభావ్యుత్పత్తిమిధస్సమవేతే శ్రేయస్యా ఇతి యాయావరీయం" అన్నాడు. ప్రతిభావ్యుత్పత్తులు. ఒకదానితో ఇంకొకటి కలిసి కవికి ఉపయోగపడతాయని యాయావరీయుని (పూర్వ అలంకారికుడు) అభిప్రాయమని రాజశేఖరుడు చెప్పాడు. అంటే ప్రతివ్యుత్పత్తి రెండూ కలిస్తేనే రచనపుడుతుందని అర్థం. రాజశేఖరుడే ఆనందవర్ధనుని

-దృష్టిలో ప్రతిభే ముఖ్యహేతువని కూడా పేర్కొన్నాడు.

"ప్రతిభావ్యుత్పత్యో ప్రతిభా శ్రేయసీ' ఇత్యానంద. అంతేకాక "సాహి కవేరవ్యుత్పత్తికృతం దోషమశేషమాచ్ఛాదయతి తత్రాహ

అవ్యుత్పత్తి కృతదోషః శక్త్యా సంప్రియతే కవే: యస్యశక్తి కృతస్తస్య ఝడిత్యేవావభాసతే

అన్నది కూడా ఆనందవర్ధనుని అభిప్రాయమని రాజశేఖరుడు పేర్కొన్నాడు. ప్రతిభ వ్యుత్పత్తి కొరత వల్ల కలిగే దోషాన్ని పూర్తిగా కప్పిపెడుతుంది. ప్రతిభ లేకపోవడంవల్ల కలిగే దోషం వెంటనే స్పష్టంగా కనిపిస్తుంది. అని అర్థం. రాజశేఖరుడు మరొక అలంకారకుడైన మంగళుని అభిప్రాయాన్ని కూడా ఉదాహరించాడు.

వైదగ్ధహృతవిశారాం హేయా శబ్ద

"కవే స్వంద్రియతే- శక్తిః వ్యుత్పత్యా కావ్యవర్త్మని కవి ప్రతిభాహీనత వ్యత్పత్తి చేత కప్పిపుచ్చబడుతుంది. కాని, విదగ్ధులైనవారి హృదయాలకు కేవల

గుంఫనం హేయంగా కనిపిస్తుంది అని అర్థం.

ఇలా మన అలంకారికులలో కొందరు ప్రతిభ గొప్పదని మరికొందరు రెండూ సమానమని అభిప్రాయపడ్డారు. తెలుగులో తొలి ఆధునిక సాహిత్య విమర్శకుడుగా పేరుపొందిన కట్టమంచి రామలింగారెడ్డి కూడా ప్రతిభకే పెద్దపీటవేశారు "వ్యాకరణం యతిప్రాసములు అన్నియుఁదప్పక కుదిరినను భావనాశక్తి లేనియెడల నట్టిపాండిత్యము. జీవము లేని యాచారము బలె అడంబుగఁగాన్పించును".

మనప్రాచీన కవుల్లో కూడా భారతీయాలంకారికుల అభిప్రాయాలే ప్రతిధ్వనించాయి. నన్నయ్య భారతావతారికలో తనకుకొన్ని విశేషణాలు చేసుకున్నారు. అవి ఇవి 1. సకృతిభాభియోగ్యుడు, 2. బ్రహ్మండాది నానాపురాణ విజ్ఞాన నిరతుడు, 3. సంహితాభ్యాసుడు, 4. లోకజ్ఞుడు, తిక్కన విరాటపర్వం ప్రారంభంలో వ్యాసుని గురించి విద్వత్పంస్తవనీయ భవ్యకవితా వేశండు, విజ్ఞాన సంపద్విఖ్యాతుడు అని ప్రస్తుతించాడు. ఇలాంటి విశేషణాలన్నీ సాహిత్య సృష్టిలో ప్రతిభ, వ్యత్పత్తి, అభ్యాసాల ప్రాముఖ్యాన్నే తెలియజేస్తాయి..

ఇవన్నీ సాహిత్యహేతువులను గురించిన సంప్రదాయాభిప్రాయాలు. అయితే ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం, ఈ మూడు ఉన్నరచయితలే గొప్ప రచన చెయ్యగల రనడంలో ఎలాంటి సందేహమూ లేదు. అయితే ఒక గొప్ప రచన పుట్టడానికి ఈ మూడే మాత్రమే ఉంటే సరిపోతుండా!! ఇంకేమీ అక్కర్లేదా! అనే ప్రశ్నఉంది. ఒక గొప్ప రచన పుట్టడానికి కవికి ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం అర్హతలే కాని ఈ మూడు సర్వస్వం కాదు. ఇవి ఉంటూ సామాజిక పరిస్థితుల ప్రేరణకూడా ఉండాలి.

-సామాజిక పరిస్థితులే సాహిత్య సృష్టికి ప్రధాన హేతువులు, విభిన్నకాలాల్లో విభిన్న సామాజిక వస్తువులతో రచనలు రావడానికి కారణం ఆయా కాలాల సామాజికపరిస్థితులే. ఒక్కొక్క ప్రాంతం నుండి ఒక్కోరకమైన సాహిత్యం రావడానికి కూడా ఆయా ప్రాంతాల సామాజిక స్థితిగతులే కారణం, సామాజిక నేపథ్యం రచయితల్ని రచనకు ప్రేరేపిస్తే ప్రతిభావ్యుత్పత్త్యభ్యాసాలు గల రచయితలు రచనలు చేస్తారు. కూయడం చేతనా తుందని కోడి ఎప్పుడుకూస్తే అప్పుడు తెల్లవారదు. ఉదయం రాబోతుండగా కోడి కూస్తుంది. కోడి కూతవేయడానికి సమయం ప్రధాన ప్రేరణ. కూతచేసే శక్తి కూడా కోడికి ఉండాలనడంలో తిరుగు లేదు. ఒక సమస్య ఉన్నందువలననే మహాగ్రంధము రాదు. గొప్ప రచయిత ఉన్నందువలననే అది వచ్చును", 'వరవిక్రయ నాటక కాలమున కంటె 1922 వరకట్న పద్ధతి ఇప్పుడే ముమ్మరముగా నున్నను, 'వరవిక్రయ' నాటకస్థాయికయినను వచ్చు ఒక్క రచన కూడా ఇప్పుడు రాలేదే ? " అంటారు. సర్దేశాయి తిరుమల రావు, 'కన్యాశుల్క నాటక కళలో అంటే ఒక గొప్ప రచన రావడానికి అవసరమైన సామాజిక పరిస్థితులున్నా గొప్ప రచన రాలేకపోయిన సందర్భాలున్నాయని, అర్థం నశించిపోతున్న కన్యాశుల్క సమస్యను తీసుకొని గురజాడ రాసిన 'కన్యాశుల్య, నాటకానికున్నంత విలువ. విజృంభిస్తున్న వరకట్న సమస్యను తీసుకొని కాళ్ళకూరి నారాయణ రావు రాసిన 'వరవిక్రయము' నాటకం విఫలం

-కావడానికి ప్రతిభాదారిద్ర్యమే కారణం. అందువల్ల ఒక గొప్ప రచన పుట్టడానికి సామాజిక పరిస్థితి హేతువని, ప్రతిభ వ్యత్పత్తి అభ్యాసం రచయితల అర్హతలని అర్థంచేసుకోవాలి.

మార్క్సిజంలో సామాజిక అస్తిత్వం సామాజిక చైతన్యాన్ని నిర్ణయిస్తుంది అని ఒక సూత్రముంది. సాహిత్యం సామాజిక చైతన్యరూపం: దీని సృష్టికి విభిన్న కాలాల సామాజిక అస్తిత్వం ప్రేరకశక్తి సాహిత్యానికి సూత్రధారి సమాజమే. రచయిత పాత్రధారి. రచయిత నాలుక లేదా కలం సమాజం సాహిత్యంగా మారడానికి ఉపకరణం. ఉపకరణానికి సృజనాత్మకత ఉండాలి. ఈ సృజనాత్మకతను మళ్ళీ సమాజమే ఇస్తుంది. సామాజికం కానిదేదీ : కళారంగంలో సృజన ప్రక్రియలో ఉండదు. ప్రపంచం తనను తాను అందంగా పురోగామిగా మలచుకోడానికి విభిన్నకాలాల్లో తనదైన మార్గాన్ని తాననుసరిస్తుంది. స్థలకాలాలు వ్యవధులు అవధులు ప్రపంచ ప్రజలమధ్య వైవిధ్యాన్ని వైరుధ్యాలను కల్పించినా వాళ్ళు సృజనశీలం ఆయా వైవిధ్య వైరుధ్యాలను జీర్ణంచేసుకుంటూనే విశ్వజనీనం అవుతుంటుంది.

1.3.3 సాహిత్య ప్రయోజనం :

"సాహిత్య ప్రయోజనం అంటే సాహిత్యం నిర్వహించే సామాజిక పాత్ర అని త్రిపురనేని మ రావు అభిప్రాయం (సాహిత్యంలో వస్తు మానవుడు సృష్టించే వాటిలో ఏదీ ప్రయోజనరహితంగా ఉండదు. సాహిత్యమూ అంతే క్రీ.పూ. నా భరతుని నుండి నేటిదాకా ఎంతోమంది రచయితలు అలంకారికులు విమర్శకులు సాహిత్యప్రయోజనాన్ని గురించి

చర్చించారు. భరతుడు తన నాట్యశాస్త్రం నాట్యంలో ఏమేమి ఉంటాయో పేర్కొన్నాడు. "ఇది (నాట్యం) ఉపదేశాత్మకం కావడమేగాక, హితాన్ని, ధైర్యాన్ని, క్రీడను, ముఖాన్ని కలిగిస్తుంది. సర్వకర్మలతోను కూడి భావరసాలమూలంగా అందరికీ ఉపదేశజనకం అవుతుంది. దుఃఖార్తులకు, క్రమాస్తులకు, శోకార్తులకు విశ్రాంతిని కలుగజేస్తుంది. అంతేగాక పాఠాన్ని యశస్సును, ఆయువును, బుద్ధి వికాసాన్ని కలిగిస్తుంది. " ప్రాచీనాలంకారికులందరూ సాహిత్యానికి ప్రధానంగా రెండు ప్రయోజనాలను ఉద్దేశించారు. అనందం.-ఉపదేశం.

ధర్మార్దకాను మోక్షేసు వైలక్షణ్యం కళాసు చే

కరోతి కీర్తిం ప్రీతిం చ సాధుకావ్య నిషేవణమ్.

అని భామహుడు - కావ్యప్రయోజనాలను పేర్కొన్నారు. ధర్మ, అర్ధ, కామ, మోక్షాలనే చతుర్వరప్రాప్తి, కళావైదక్షణ్యం, ఆనందం, కీర్తి అన్నవి భామహుని దృష్టిలో కావ్య ప్రయోజనాలు, కావ్యంలోని వస్తువు ధర్మార్ధ కామమోక్షాలను చిత్రిస్తుంది. ఇవి పాఠకునికి అందుతాయి. పాఠకునికి వీటితో కావ్యంలోని వైఖ్యం తెలుస్తుంది. రచయితకు కీర్తి వస్తుంది. రచయితకు మంచి కావ్యం రాశానని ప్రీతి, పాఠకునికి మంచి కావ్యం

చదివానని ప్రీతి కలుగుతుంది. దండి కావ్యంలో ఆదిరాజయశోబింబం ప్రతిబింబిస్తుందన్నాడు. దండి దృష్టిలో సాహిత్యం వస్తు ప్రతిఫలను

ప్రయోజనం.

"కావ్యం యశసే - రకృతే, వ్యవహారవిదే శివేతరక్షతయే

పధ్య పరనిర్వృతయే కాంతాసమ్మిత తయోపదేశము

అని మమ్మటుడు కావ్యప్రకాశంలో కావ్యప్రయోజనాలను పేర్కొన్నాడు యశస్సు: ధనం, వ్యవహారజ్ఞానం, అమంగళపరిహారం, తక్షణ ఆనందం ఉపదేశం ఇవి మమ్మలుని దృష్టిలో కావ్యప్రయోజనాలు. భారతీయ జులంకారికులు మొదటి నుంచి ఆనందోపదేశాలను రెండింటినీ కావ్య ప్రయోజనాలుగా పేర్కొంటూ, వచ్చినా ఆనందవర్ధన. అభినవ గుప్తుల కాలానికి ఆనందమే ప్రధాన కావ్యప్రయోజనంగా నిలిచి పోయింది.. ఆనందవర్ధనుడు, సహృదయ జనమనఃప్రకాశమ్ ప్రధాన కావ్యప్రయోజనమన్నారు. ఆనందవర్ధనుని వ్యాఖ్యాత. అభినవగుప్తుడు "తధాసి ప్రీతిరేవు ప్రధానం" అని తేల్చి చెప్పాడు. అంతేకాదు. "చతుర్వర్ణవ్యుత్పత్తిరపి చ ఆనంద ఎవ పాఠ్యంతికం ఫలం" అని కూడా స్పష్టంచేశాడు. అంటే కావ్యప్రయోజనాలలో ప్రీతే ఆనందమే ప్రధానం) చతుర్విధపుదాషార్థాల జ్ఞానం కన్నా ఆనందమేముఖ్యమైన ఫలం అని అర్థం. ప్రాచీన ఆలంకారికులు చెప్పిన కావ్యానందం బ్రహ్మానందసహోదరం తైత్తరీయోపనిషత్తులోని ఆనందవల్లిలో ఆనందం మానుపానందం మొదలు బ్రహ్మానందందాకా పరివిధాలుగా విభజింపబడిందని, అటువంటి ఆనందాలలో మొదటిదైన మానుపానందం ఒక లక్షకోటి కోట్ల రెట్లు పెరిగితే బ్రహ్మానందమౌతుందని సన్నిధానం మార్యనారాయణశాస్త్రి నరసభూపాలీయవ్యాఖ్యానంలో వివరించారు. ఇలాంటి ఆనందం ఎంతమందికి కలుగుతుంది 7. అన్నది ఆధునికుల

ఆనందం ఉపదేశం - అనేవి పైకి సర్వజనామోదమైన ప్రయోజనాలుగానే కనిపిస్తున్నాయి. అయితే ప్రాచీనులు, చెప్పిన ఆనందం ఏది ? అది ఎవరి ఆనందం ? ప్రాచీనుల దృష్టిలో ఏది ఉపదేశం? అది ఎవరికి ఉపదేశం ? అన్న ప్రశ్నలు ఆధునికులకు కలుగుతున్నాయి.

సాహిత్యప్రయోజనాన్ని గురించి ప్రాచ్యుల లాగే పాశ్చాత్యులు గూడా ఆలోచించారు. క్రీ.పూ. 10వ శతాబ్దానికి చెందిన హోమర్ సాహిత్యం పాఠకుడికి ఉల్లాసాన్ని కలిగించాలన్నాడు. క్రీ.పూ. 8వ శతాబ్దానికి చెందిన హెసియాడ్

సాహిత్య విమర్శ

సాహిత్యం నీతి ప్రభోధం చెయ్యాలన్నాడు. ఆర్టిస్టాటిల్ నాటక సాహిత్యం ద్వారా భావోద్రేక ప్రక్షాళన జరిగి ప్రేళ్లకునిలో మానసిక శారీరక సమతుల్యత ఏర్పడుతుందని భావించాడు. హోరేస్ సాహిత్యం నాగరిక సమాజం ఏర్పడానికి జోహం చేస్తుందన్నారు. ఫిలిఫ్ సిడ్నీ సాహిత్యం నుంచి ఆనందోపదేశాలను ఆశించాడు. మొత్తంమీద ప్రావ్యపాశ్చాత్య అలంకారికుల విమర్శకులు ఆందోపదేశాలను సాహిత్యప్రయోజనాలుగా గుర్తించారు. కొందరు ఏదో ఒక దాని వైపు మొగ్గారు.

ప్రాచీన తెలుగు కవులు తమ కావ్యావతారికలలో సాహిత్యప్రయోజనాన్ని సూచించే మాటలు అన్నారు. కొన్నిటిని ఉదాహరించుకుందాం. నన్నయ్య భారతంలో అదిపర్వంలో ఉగ్రశ్రవసునితో శౌనకాది మహాములు తమకు

ఎలాంటి కథ కావాలో చెప్పిన సందర్భంలో ఈ పద్యం రచించాడు.

ఏయది హృద్య మపూర్వం :

చేయని యెఱ్ఱాని వినిన నెఱుకర్య సమగ్రం

మేయర్ యక్కరాయ వినగనిష్టము మాకున్

ఈ పద్యంలో సాహిత్యానికి హృద్య, జ్ఞానసమగ్రత, పాపప్రక్షాళన వంటివి కవి ఆశించిన ప్రయోజనాలు ఎర్రన నృసింహపురాణంలో వాల్మీకిని స్తుతిస్తూ

"భీసుల తేనెయై కురియ వింతుగు కావ్యరసంజలు గ్రోని య

మానవకోటికింబకు సమానత మానఁగ జేసి నెవ్వడ

వ్యానికి నీరులేరు మునివర్గము లోపల సమ్మహాళ్ళ

వేధానిధి వాద్యనాఘన కథానిధి కీర్తి ధురీణుగొల్చెదన్"

ఎర్రన పద్యంలో సాహిత్యం మానవసంస్కారాన్ని పెంచాలనే ప్రతిపాదన ఉంది. నన్నయ పోతనలు 'జగద్ధిత' 'శబ్దాన్ని వాడారు. నన్నయ్య ఆంధ్రశబ్దచింతామణిలో "విశ్వశ్రేయః కావ్యమ్" అన్నాడు. తిక్కన పోతనలు సాహిత్యరచన ద్వారా పునర్జన్మ రాహిత్యాన్ని ఆశించారు. ఇంకా ఇలాంటి అభిప్రాయాలెన్నో ఉన్నాయి.

ఆధునిక తెలుగురచయితలు, విమర్శకులు ప్రాచీనుల కన్నా ఉదాత్తమైన ఉన్నతమైన ప్రయోజనాలను సాహిత్యం నుండి ఆశిస్తున్నారు. గురజాడ అప్పారావు కన్యాశుల్యవివాహం వంటి అనైతిక విషయాలను ఎత్తిచూపి ఉత్తమనైతికవిలువల్ని

పెంపొందించడానికి కన్యాతులు నాటకం రచించినట్లు చెప్పుకున్నారు. ప్రాచీనుల ఉపదేశం, పాశ్చాత్యుల నీతి గురజాడ పేర్కొన్న నైతికత ఒకటికావు.

కొడవటిగంటి కుటుంబరావు "రచన ఎందుకు" అనే ప్రశ్నకు "ఒక వ్యక్తి తన పంచేంద్రియాల సహాయంతో తన మనస్సు సంపాదించిన జ్ఞానాన్ని ఇతరులకు సులువుగా అందజేయడానికి" అని సమాధానం చెప్పారు. సాహిత్యప్రయోజనం అనే గ్రంథంలో అంశే కొ.కు దృష్టిలో సాహిత్య ప్రయోజనం భావప్రచారం చేయడం, ఉపదేశం సాహిత్య ధర్మంగా ఆయన గుర్తించలేదు. ఉపదేశం కన్నా మించి సాహిత్యం మానవ సంస్కారంలో మార్పు తీసుకొనిరావాలని ఆయన అభిప్రాయం. పాఠకులకు వినోదం కలిగించడం సాహిత్య కర్తవ్యంకాదని వాళ్ళలో ఆలోచనలు రేకెత్తించడం ప్రధానమని కొ.కు అభిమతం.

ప్రపంచ ప్రసిద్ధి చెందిన రష్యన్ రచయిత మాక్సిం గోర్కీ "ఉద్దేశపూర్వకంగా గానీ అనుద్దేశపూర్వకంగా, గానీ సర్వకళలకీ వుండే ప్రయోజనం యేమిటంశే మానవుడిలో కొన్ని అనుభూతులని జాగృతం చేయ్యడం, ఒక ప్రత్యేకజీవిత దృగ్విషయం పట్ల ఒక ప్రత్యేక దృక్పథాన్ని పెంపొందించడం" అన్నారు 'గోర్కిసాహిత్య వ్యాసాలు'లో,

గోర్కీ అభిప్రాయం లాగే, ప్రసిద్ధ భారతీయ అభ్యుదయ రచయిత ప్రేంచంద్ అభిప్రాయాలు కూడా గమనించదగినవి. "మన సభ్యత సాహిత్యంమీదే ఆధారపడివుంటుంది. సాహిత్యం సామాజిక ఆదర్శాలకు | ప్రతిబింబం, జీవిత సమస్యలను పరిష్కరించటానికి జీవితాన్ని సుఖవంతంగాను అర్థవంతంగాను చెయ్యటానికి సాహిత్యం ఉపయోగపడటం కంశె ఎక్కువ ప్రయోజనం ఏమీ వుండదు." (ప్రేంచంద్ వ్యాసాలు)... చిస్తారు. భరతుడు క్రీ. మెదటి

ఇలాంటి అభిప్రాయాలన్నీ గమనించినపుడు సాహిత్యప్రయోజనాన్ని గురించి ఆధునికుల అభిప్రాయలు భిన్నంగా ఉన్నస్తుంది. సాహిత్యాన్ని సామాజిక చైతన్యరూపంగా భావించే ఆధునికులు సాహిత్యం మానవ జాతిని ఉన్నతపథంలోకి నడిపించే సాధనంగా భావించడంలో అసహజత్వనేమీ లేదు. సాహిత్యం మానవులలో భావపరివర్తన తీసుకొనిరావాలి. సమాజం పట్ల జాగృతిని కలిగించి సామాజిక మార్పునకు దోహదపడాలి. సాహిత్యం తనంతట తాను మార్పు తీసుకునిరారు. సామాజిక మార్పుకోసం ప్రయత్నించే శక్తులను, నడిచే ఉద్యమాలకు భావజాలాన్ని అందిస్తుంది.

సాహిత్యం మానవసంబంధాలలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కలిగించడానికి తన బాధ్యత నిర్వహిస్తుంది. సాహిత్యం ఆనందం కలిగిస్తుందని ఆమోదించినా, అది అలౌకికానందంకాదు. నిన్నటికన్నా నేను. నేటికన్నా రేపు, మనిషికి సుఖవంతమైన జీవితాన్ని ప్రతిపాదించడం ద్వారా ఆనందం కలిగిస్తుంది.""కళ జీవితాన్ని సౌందర్యాత్మకం. చెయ్యాలనే కోరికతో మొదలవుతుంది. ఇంటారు. పి.సి. గుప్త, సాహిత్యం సమాజం' అనే గ్రంథంలో అంతేకాదు కళాకారుడు తన కళ ద్వారా జీవితాన్ని ప్రభావితం చేస్తాడు, అని కూడా అంటారాయన మనిషిని స్వావలంబని చెయ్యడం కన్నా మించిన సాహిత్యప్రయోజనం లేదు. దీనికోసం సాహిత్యలు వర్తమాన సమాజాన్ని విశ్లేషించి వ్యాఖ్యానించి సూత్రీకరించి మనిషికి సామాజిక పరిజ్ఞానాన్ని కళాత్మకంగా అందిస్తుంది. పాఠకుని హృదయం మీద అనుభూతి ముదువు వెయ్యటం ద్వారా అతనిలో కదలిక తెస్తుంది.

సాహిత్యం జీవిత విమర్శ అనే నిర్వచనం ఉంది. ఈ నిర్వచనంలోని సాహిత్యప్రయోజనం దాగి ఉంది. జీవితాన్ని విమర్శించడమంటే, జీవితాన్ని తిట్టి వైరాగ్యాన్ని కలిగించడంకాదు. జీవితాన్ని వ్యాఖ్యానించి, దానిపట్ల విశ్వాసాన్ని అశను కల్పించడం మనిషిని జీవితంలోంచి పారిపోయేట్లు చేసేది లేదా మనిషిని అరాచకస్థితిలోకి నెట్టేది ఉత్తమ సాహిత్యంగారు. జీవితంలోంచి పరిగెత్తుకొని పోయే వానిని నిలబెట్టి జీవితంలోకి నెట్టడం ఉత్తమ సాహిత్య ప్రయోజనం,

సాహిత్యం సమాజంలో అధిక సంఖ్యాకుల ఆశలకు ఆశయాలకు ప్రాతినిధ్యం వహించాలి. అల్పసంఖ్యాకుల సుఖ సంతోషాలకు దర్శణంగా నిల్వచేసాహిత్యం ప్రజాసాహిత్యంగారు. దానికి ప్రజాప్రయోజనం ఉండదు. "ఆత్మ కోసం సాహిత్యం,రాజు కోసం సాహిత్యం ఆనందం కోసం సాహిత్యం, అనేది సంప్రదాయ దృక్పథం, సాహిత్యంకోసం సాహిత్యం, అందం ఆనందం కోసం సాహిత్యం, సౌందర్యం కోసం సాహిత్యం అనేది ఆధునికత ముసుగులోని సాంప్రదాయిక దృక్పథం, కళప్రజలకోసం.... మానవతా సహితమైన వర్ణరహిత సమాజధ్యేయంకోసం సాహిత్యం నిబద్ధం కావాలి. (త్రిపురనేని మధుసూదన రావు సాహిత్యంలో వస్తు శిల్పాలు)

"సాహిత్యం కేవలం మనోరంజనానికే పరిమితంగా వున్నంత వరకు జోలపాటలు పాడి నిద్రపుచ్చటానికి ప్రయత్నించినంతవరకు క్రియా శక్తి అవసరము వుండదు. అది ఒక ఉన్మాదం లాంటిది. కాని మనము సాహిత్యం కేవలం మనోరంజనానికి విలాసానికి అనుకోవటంలేదు. మనగీటురాయి మీద సాహిత్యానికి మెరుగు పెట్టాలి. దానిలో ఉన్నతభావాలు స్వతంత్రాలోచనలు, సౌందర్యారాధన, ఆత్మవికాసం, జీవితపుయధార్ధ సంఘటనలు నిండివుంటాయి. ఎక్కువగా నిద్రించటము మృత్యువుతో సమానము కదా!"

(ప్రేంచంద్ సాహిత్య వ్యాసాలు) సాహిత్యం అనందాన్ని కలిగించవలసిందే. ఉపదేశం చెయ్యవలసిందే. అయితే ఆనందోపదేశాలు మనిషిని సావావలంబునిగా చెయ్యడానికి గాని మనిషిని వాస్తవిక ప్రపంచం నుంచి దూరం చెయ్యడానికి కాదు. ఏ రచనా అందరికీ సమానమైన ఆనందాన్ని

కలిగించదు. కవి- రచయిత అభిప్రాయాలు వాటిని చిత్రించిన తీరు అందరినీ సమానంగా కదిలించవు. కాబట్టి రచయిత తాను కదిలించవలసింది ఎవర్నో నిర్ణయించుకోవాలి. ఉన్నత సమాజంలోకి మనుమల్ని తీసుకుపోయే సాహిత్యం నిజమైన ఆనందమిస్తుంది. ఉపదేశం చెయ్యడం ఆత్మగౌరవవిషయంగా భావించనవసరం లేదు. అసమసమాజంలో ఉపదేశం అవసరమైన వాళ్ళు ఎప్పుడూ ఉంటారు. సామాజిక చైతన్యం సాహిత్యానికి ఉన్నత ప్రయోజనంగా ఉండాలి. సామాజిక వ్యవస్థపట్ల పాఠకులకు, అవగాహన కల్పించి. సామాజిక మార్పునకు వాళ్ళను సంసిద్ధులను చెయ్యడం సాహిత్యప్రయోజనం, అనేక

[10:45 AM, 5/4/2023] nithishkumarreddykusam: వలచేతమైన మానవసంబంధాలలో సమన్వయాన్ని ప్రతిపాదించడం, అందుకు పాఠకుల్ని ఉమ్ముఖుల్ని చెయ్యడం సాహిత్య ప్రయోజనం కావాలి, పాఠకులను ఈ దిశలో నడిపిస్తూ రచయిత సృష్టించే. మనిషిని ప్రగతిశీల కర్తవ్యోష్యముని చెయ్యడం సాహిత్య పరమ ప్రయోజనం, ఆనందోపదేశాలను ఆహ్వానించవలసించే గతం: పల్ల వ్యామోహాన్ని కలిగించి మనిపిని వెనక్కి తిప్పడం సాహిత్యప్రయోజనం కాకూడదు. గత వర్తమానాల పట్ల విమర్శనాత్మక దృష్టిని భవిష్యత్తుపట్ల అతను కలిగించడం సాహిత్యం వల్ల కలగవలసిన ఉత్తమ ప్రయోజనం.

వలసిన పుస్తకాలు

1. సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి :లంకార సంగ్రహము.

2. పింగళి లక్ష్మీకాంతం : సాహిత్య శిల్పసమీక్ష

3. కె.వి.ఆర్. నరసింహం:సాహిత్యదర్శనము

4. కొడవటిగంటి కుటుంబరావు. సాహిత్య ప్రయోజనం

5. త్రిపురనేని మధుసూదనరావు: గోర్కీ సాహిత్యంలో వస్తుశిల్పాలు

6. పి.సి. గుప్త : Literature and society

క్రింది ప్రశ్నలకు లఘుసమాధానాలు రాయండి.

1. ప్రతిభ

2. వ్యుత్పత్తి - అభ్యాసం:

3. కావ్యహేతువుల్లో ముఖ్యమైనదేది?.

4. ఆధునికలు పేర్కొన్న కావ్యహేతువులు,

5. అలంకారికుల దృష్టిలో సాహిత్య ప్రయోజనం

6. ఆధునికుల దృష్టిలో సాహిత్య ప్రయోజనం.

క్రింది ప్రశ్నలకు సమగ్రసమాధానాలు రాయండి.

1. సాహిత్య ప్రయోజనాన్ని గురించి ప్రాచీనాధునిక సాహిత్యవేత్తల అభిప్రాయాలను విశ్లేషించండి. 2. ఏయే హేతువులు వల్ల సాహిత్యం ఉద్భవిస్తుందో తెలపండి.

3. మీరు చదివిన రచనలు ఆధారంగా సాహిత్య ప్రయోజనాన్ని నిరూపించండి.

4. మీరు చదివిన రచనలు ఆధారంగా ఏయే హేతువులు రచనా సృష్టికి దోహదం చేశాయో విశదీకరించండి.

unit - 1.3

సమాజ సాహిత్య సంబంధాలు

1.2.0 0: ఈ పాఠంలో సాహిత్యానికి సమాజానికి మధ్య ఉండే సజీవసంబంధాన్ని తెలుసుకుంటాం. ఈ అంశాన్ని అయిదారు ఉపవిభాగాలుగా చర్చించుకుంటాం..

1. సాహిత్యం సామాజిక జీవితానికి విమర్శనాత్మక సృజనాత్మక ప్రతిబింబం.

2. సమాజం సాహిత్యం నిరంతరం మార్పులకు లోనౌతూ ఉంటాయి.

3. సమాజంలో మార్పువచ్చిన మేరకే సాహిత్యంలో మార్పులు వస్తాయి.

4. ఒక్కోసారి సమాజ చైతన్యం కన్నా రచయిత చైతన్యం ముందుంటుంది.

5. సాహిత్యం సమకాలీన సమాజాన్ని సమర్థించేదిగానో, వ్యతిరేకించేదిగానో ఉంటుంది.

6. పునాది ఉపరితలం సిద్ధాంతం ప్రాతిపదికమీద సమాజ సాహిత్య సంబంధాలు విడదీయ రానివి,

7. సాహిత్యం తత్వం - భావప్రచారం.

ఉపోద్ఘాతం : సాహిత్యం మానవకార్యకలాపాల్లో అతిప్రాచీనరూపం. మనిషి ప్రకృతితో పోరాడే సమయంలో కలిగే ఆలోచనల్ని ఆకారాల్ని సాహిత్యం భాష ద్వారా వ్యక్తం చేస్తుంది. కళాకారుడు, శ్రామికుడు శాస్త్రజ్ఞుడు, ఈ ముగ్గురు సంస్కృతీనిర్మాతలని మాక్సింగోర్క్ (రష్యనైచయిత) అభిప్రాయపడ్డాడు. మనిషి శ్రమ ద్వారా తన సంస్కృతిని నిర్మించుకుంటూ వస్తున్నాడు. ఇందులో భాగం సాహిత్యం. మరో రకంగా రచయిత సమాజంతో చేసే సంభాషణ సాహిత్యం రచయితకు అర్థమైన సమాజానికి అక్షర రూపం సాహిత్యం. రచయిత తనను తాను ప్రపంచానికి తెలియపరచుకోవడమే సాహిత్యం. చలనంలో ఉండే మానవసంబంధాలకు సృజనాత్మక రూపం సాహిత్యం,

సాహిత్యం - సామాజిక జీవిత ప్రతిబింబం : విమర్శనాత్మకత, సృజనాత్మకత, సమాజంమంటే నిర్దిష్ట ఉత్పత్తి సంబంధాల్లో జీవించే వ్యక్తుల సమూహం. జీవితమంటే నిర్దిష్టకాలంలోని స్థలంలోని మానవసంబంధాలు. ఏ సమాజానికైనా ఒక చరిత్ర ఉంటుంది. ఆ చరిత్ర కొక గతి ఉంటుంది. ఆ గతిక రీతి ఉంటుంది. ఈ మొత్తాన్ని నిర్మించేది మనిషి మనిషి వ్యష్టిగా ఈ నిర్మాణాన్ని చెయ్యడు. సమష్టిగానే చేస్తాడు. మనిషి సమష్టిగా చేసే సమాజ నిర్మాణ చరిత్ర సాహిత్యంలో కళాత్మకంగా ప్రతిబింబిస్తుంది. సమాజ జీవితంలోని మానవసంబంధాలే సృజనాత్మకంగా సాహిత్యంలో ప్రతిబింబిస్తాయి. సమాజంలోని అనేక మంది మనుషుల జీవితం ప్రాతినిధ్యరూపంలో సాహిత్యంలో ప్రతిబింబిస్తుంది. సాహిత్యం సామాజిక జీవితానికి ప్రతిబింబంమంటే కేవల ప్రతిబింబంకాదు. అంటే అద్దంలో కనిపించే మనిషి ప్రతిబింబం వంటిది కాదు. అద్దానికి తనదైన వ్యక్తిత్వం లేదు. అందువల్ల అది మనిషి బింబాన్ని ఉన్నదున్నట్లు ప్రతిబింబిస్తుంది. సాహిత్యంలోకి వచ్చేసరికి సమాజ జీవితానికి రచనకు మధ్య రచయిత ఉన్నాడు, రచయితకు ఒక వ్యక్తిత్వముంటుంది. తన సమాజంతో అతనికి సామరస్యం ఉంటుంది. వైరస్యమూ ఉంటుంది. సమాజంలోని కులమతవర్గప్రాంతాదిభేదాలు రచయితకు ఉంటాయి. అవి రచయిత మీద ప్రభావం చూపుతాయి. అతని ఆలోచనల మీద సామాజిక వైరుధ్వాల ప్రభావం ఉంటుంది. ఆ ప్రభవాలలోంచే రచయిత సమాజాన్ని దర్శిస్తాడు. వాటి ప్రభావంతో రచయిత తన సమాజపరిణామాలను కొన్నిటిని ఇష్టపడతాడు. కొన్నిటిని వ్యతిరేకిస్తాడు. పైగా అతని కంటూ ఒక సౌందర్యదృష్టి ఉంటుంది. ఈ నేపథ్యంలోంచి రచయిత రచన చేస్తాడు గనక. సమాజం అతని సాహిత్యంలో అతను అనుకున్నట్లుగా అతను కోరుకున్నట్లుగా ప్రతిబింబిస్తుంది. అందుకే సాహిత్యం సామాజిక జీవితానికి విమర్శనాత్మక సృజనాత్మక ప్రతిబింబం అవుతుంది.

ఉప్పుకప్పురంబు నొక్క పోలికనుండు

చూడచూడ రుచుల జాడవేరు

పురుషులందు పుణ్యపురుషులు వేరయా

విశ్వదాభిరామ వినురవేమ,

వేమన తానుదర్శించిన సమాజాన్ని ఇలా పద్యంలో చెప్పాడు. మనుషులందరూ చూడడానికి ఒక్కే రకంగా కనిపిస్తున్నారు. కొందరు మంచిపనులు చేసి మంచివాళ్ళుగా ఉన్నారు. మంచివాళ్ళనిపించుకుంటున్నారు. మరికొందరు చెడ్డపనులు చేసి చెడ్డవాళ్ళుగా ఉన్నారు. చెడ్డవాళ్ళనిపించుకుంటున్నారు. అందరూ ఒకే జాతికి చెంది. ఒకే రకంగా ఉంటున్నా, అందరూ ఒకే రకం పనులు చెయ్యటం లేదు. ఉప్పు, కర్పూరం చూడ్డానికి ఒకే రకంగా ఉన్నా నాలుక మీద వేసుకుంటే రుచి వేరువేరుగా తెలిసినట్లు, మనుషులను కూడా తరచి చూస్తే రక రకాలుగా కనిపిస్తున్నారు. ఈ రకంగా సమాజాన్ని విమర్శించుకున్న వేమన "పురుషులందు పుణ్య పురుషులు వేరయా" అని ప్రకటించాడు. ఇలా అనడం విమర్శ అయితే, మనుషులలోని వైవిధ్యాన్ని ఉప్పు కర్పూరాలతో పోల్చడం కళాత్మకత,

అందుకే సాహిత్యం సామాజిక వాస్తవికతకు విమర్శనాత్మక కళాత్మక సృజనాత్మక ప్రతిబింబం అనడం,

భరత ఖండంబు చక్కని పాడియావు.

హిందువులు లేగదూడ లైయేడ్చుచుండ

తెల్లవారను గడుసరి గొల్లవారు

పితుకుచున్నారు మూతులు బిగియగట్టి

భారత దేశాన్ని ఆర్థికంగా దోపిడి చేసి భారతీయుల్ని కష్టాలపాలు చేసిన ఆంగ్లేయుల దమన నీతిని వర్ణిస్తూ చిలకమర్తిలక్ష్మీ నరసింహం రాసిన పద్యమిది. భారత దేశాన్ని ఆంగ్లేయ పాలకులు ఆర్థికంగా కొల్లగొట్టుతున్నారన్నది. ఇందులోని విమర్శనాత్మకత. భారత దేశాన్ని పాడియావు.... అని భారతీయుల్ని లేగదూడలని, ఆంగ్లేయులు దోచుకోవడం ఆ దూడలమూతులు బిగియ గట్టి పితకడంగా పోల్చి చెప్పడం సృజనాత్మకత లేక కళాత్మకత, సాహిత్యం సామాజిక జీవితానికి విమర్శనాత్మక సృజనాత్మక ప్రతిబింబం అంటే ఇలా ఉంటుంది.

అడిగిన జీతంబియ్యని

మిడిమేలపు దొరను గొల్చి మిడుకుట కంటెన్

వడిగలయెద్దుల గట్టుక

మడిదున్నక బ్రతుకవచ్చు మహిలో సుమతీ!

ఇది బద్దెన సుమతి శతకంలోని పద్యం. ఒక చిన్న ఉద్యోగి ఆవేదన ఇందులోని భావం. శ్రమకు తగిన ఫలితం దక్కక పోవడంవల్ల, ఆ ఉద్యోగి దొర దగ్గర పనిమానుకొని వ్యవసాయం చేసుకోవడం మంచిదంటున్నాడు. శ్రమకు తగిన ఫలితం కల్పించకపోవడం మీద విమర్శ ఉంది. ఉద్యోగం కన్నా వ్యవసాయం మేలన్నది ఇందులోని విమర్శ. సరైన జీతం ఇవ్వని వ్యక్తిని 'మిడిమేలపుదొర' అనడం, ఎద్దులతో వ్యవసాయం చేసుకోవడం మేలని ప్రత్యామ్నాయాన్ని నిష్ఠూరంగా ప్రతిపాదించడం, కందపద్యంలో అడిగిన, మిడికమేలపు, వడి, మడి - అన్న పదాలలో 'డ' ప్రాసస్థానంలో రావడం. ఇవన్నీ ఈ పద్యంలోని సృజనాత్మక కళాత్మక గుణానికి నిదర్శనాలు. ఇలా మనం కథానికల్ని, నవలల్ని, నాటకాల్ని కూడా పరిశీలించవచ్చు. పందొమ్మిదో శతాబ్దంనాటి అనేక మంది కన్యాశుల్క పీడిత స్త్రీలకు కన్యాశుల్క నాటకంలో పూటకూళ్ళమ్మ, బుచ్చమ్మ, మీనాక్షి, ప్రతినిధులు, శ్రీపాద రచించిన 'అరికాళ్ళ', కింది మంటలు' కథలో 'రుక్కమ్మ' 'ఇల్లు బట్టిన వెధవాడబడుచు' కథలో 'బుచ్చమ్మ' కూడా అలాంటి పాత్రలే.. 'తల్లి ప్రాణం' కథలో భద్రాంబ..... .." ఆడవాళ్ళ కష్టసుఖాలు మొగవాళ్ళకర్థం కావండి" అనడం నాటి పురుష సమాజం మీద స్త్రీలు చేసిన విమర్శ.

1.2.3. సమాజం, సాహిత్యం నిరంతరం మార్పులకు లోనౌతూ ఉంటాయి :

ప్రకృతి నిరంతరం మార్పులకు లోనౌతూ ఉంటుంది. ప్రకృతిలో భాగమైన మానవ సమాజం కూడా నిరంతరం మారుతూనే ఉంటుంది. మనం ఒక రాయిని గాని, ఇంటిలో కనిపించే ఏ వస్తువునైనా చూస్తే అవి మారనట్లు కనిపించవచ్చు. కాని అవి మారుతూనే ఉంటాయి. ఒక నదిలో రెండు సార్లు స్నానం చెయ్యడం సాధ్యంకాదు అన్నాడొక తత్వవేత్త, ప్రకృతి నిరంతరం ఆదిమ మానవుడు సంచార జీవి. స్థిరమైన కూడు, గూడు, గుడ్డ ఉండేవి కావు. పచ్చి మాంసం తినేవాడు. దిగంబరంగానే ఉండేవాడు. తర్వాత మాంసాన్ని కాల్చుకుని తినడం, మొలకు ఆకులు చుట్టుకోవడం, కొండ గుహల్లో చెట్టు తొర్రల్లో నివసించడం నేర్చుకున్నారు. మరికొంత కాలానికి మాంసాన్ని ఉడకబెట్టుకొని తినడం, బట్టకట్టుకోవడం, ఒక ఇంట్లో నివసించడం కనిపెట్టాడు. అంటే మనిషి ఎల్లప్పుడూ తన జీవితాన్ని సుఖంగా, అందంగా మార్చుకోడానికి ప్రయత్నం చేస్తున్నాడన్నమాట. సామాజిక వ్యవస్థ కూడా అంతే. పాలకులు పాలితులు లేరు ఒకప్పుడు. రాచరిక వ్యవస్థ ఏర్పడడం కన్నా ముందు గణవ్యవస్థ వంటివి అనేకం ఉన్నాయి. రాచరిక వ్యవస్థ తర్వాత, పెట్టుబడిదారీ వ్యవస్థ, ఆ తర్వాత సామ్యవాద వ్యవస్థ - ఇలా వ్యవస్థలు మారుతాయని సామాజిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ మార్పుల్ని కూడా మనం చూస్తున్నాం, ఒకప్పుడు గణ మన సమాజంలో కులాలు లేవు, తర్వాత కులాలు ఏర్పడ్డాయి. ఒకప్పుడు కులాలను ఆరాధించాం. ఇప్పుడు విమర్శించుకుంటున్నాం. ఒకప్పుడు ఆస్తి హక్కు లేదు, ఇప్పుడు ఆస్తి హక్కు ఉంది. ఒకప్పుడు స్త్రీ పెత్తనం చేసిన మాతృస్వామ్య వ్యవస్థ ఉండేది. అది నశించిపోయి మగవాడు పెత్తనం చేసే పురుషస్వామ్యసమాజం వచ్చింది. ఒకప్పుడు ప్రకృతి రహస్యాలు మనకు ఏమీ తెలియవు. ఇప్పుడు అనేకం తెలుసుకున్నాం. కాలి నడక నుంచి గాడిదలు, ఒంటెలు గుర్రాలమీద ప్రయాణించే దశ నుంచి విమానంలో ప్రయాణించే దశకు చేరుకున్నాం. ఈ మార్పులు అందరి జీవితాల్లో ఒకేసారిగా ఒకే రకంగా రావు రాలేదు. కాని స్థూలంగా సమాజం మాత్రం మారుతున్నది.

సామాజిక జీవితానికి సాహిత్యం ప్రతిబింబం, సమాజంలో ఉండే ఆర్థిక సంబంధాలు పునాది అయితే, రాజనీతి, మతం, తత్త్వ శాస్త్రం, న్యాయశాస్త్రం, సాహిత్యం వంటివి ఉపరితల అంశాలు. వీటిని సామాజిక చైతన్యరూపాలు అంటారు. ఇవి పునాదిని ప్రతిబింబిస్తూ ఉంటాయి. అంటే ఒక కాలంలో ఉండే సామాజిక వ్యవస్థను ఆ కాలంలో వచ్చే సాహిత్యం ప్రతిబింబిస్తుంది. సమాజంలో మార్పులు వచ్చినప్పుడల్లా సాహిత్యంలో మార్పులు వస్తాయి. అంటే రాచరిక వ్యవస్థలో రాచరికాన్ని ప్రతిబింబించే సాహిత్యం వస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించే సాహిత్యం వస్తుంది. రాచరిక వ్యవస్థలో భారత రామాయణాలు, ఆధునిక వ్యవస్థలో కన్యాశుల్కం మాలపల్లి వంటి రచనలు రావడానికి ఇదే కారణం. ఆధునిక కాలంలో భారత రామాయణాలు వచ్చినా అవి వ్యాసవాల్మీకుల రచనల్లాగే ఉండవు. కొన్నైనా అంతర్గత మార్పులతో వస్తాయి. వ్యాస భారతం ప్రాంతీయ భాషల్లోకి అనువాద మయినప్పుడు మార్పులు జరిగాయి.

రామాయణమూ అంతే. సాహిత్యంలో ఈ మార్పులు రావడానికి సమాజంలో వచ్చిన మార్పులే కారణం. 'కొన్ని ఉదాహరణలను పరిశీలిస్తే ఈ వాస్తవం అర్థమౌతుంది.

ఒకే కథ - భిన్న కాలాల్లో అనువాదం - మార్పు : వ్యాసభారతం, వాల్మీకి రామాయణం సంస్కృతంలోంచి ఇతర భారతీయ భాషల్లోకి విభిన్న కాలాల్లో అనేక రూపాల్లో అనువదింపబడ్డాయి. అయితే ఆ అనువాదాల్లో ఆయా కాలాల్లో సమాజాల్లో వచ్చిన మార్పులు ప్రతిబింబించాయి. సంస్కృత భారతం క్రీ.పూ. 14, 15 శతాబ్దాల్లో రాయబడినట్లు ఆధునిక చరిత్రకారులు. చెబుతున్నారు. దానిని క్రీ.శ. 11-14 శతాబ్దాల మధ్య కాలంలో కవిత్రయం (నన్నయ్య, తిక్కన, ఎర్రన) తెలుగు చేసారు. ఈ భారతంలోంచి ఒక్క ఉదాహరణ చూద్దాం. పాండవులు విరాట నగరంలో అజ్ఞాత వాసంలో, 'ఉన్నప్పుడు, కీచకుని బలవంతంమీద సుధేష్ణ సైరంధ్రి (ద్రౌపది)ని, కల్లు తీసుకొని రావడానికి అతని ఇంటికి పంపిస్తుంది. అక్కడికి వెళ్ళిన సైరంధ్రిని కీచకుడు బలాత్కరించబోతే ఆమె పరుగెత్తి విరాటరాజు కొలువులోకి వస్తుంది. కీచకుడు ఆమెను వెంబడించి, విరాటరాజు కొలువులోకి వచ్చి అవమానిస్తాడు. ధర్మరాజు ఆమెను ఓదార్చి పంపిస్తాడు. ఆమె అప్పటికి వెళ్ళిపోయి ఆ రాత్రి భీముని దగ్గరికి పోతుంది, కీచకుని చంపమని కోరడానికి. ఆ ఘట్టాన్ని వ్యాసుడు ఇలా చిత్రించాడు.

"తస్మిన్ జీవతి పాపి సేనావాహే మమద్విషి

తత్ కర్మ కృతవావద్య తస్మిన్ జీవతి పాపిష్ఠి సేనావాహే

మమద్విషి తత్ కర్మ కృతవావద్య కథం నిద్రాం నిషేషే”

యస్యాం భీమస్తథా శేతే మృగరాజ ఇవ శ్వసన్”

“అపాపిష్ఠినాడు, ఆ సేనాపతి, నా పగవాడు అంతటి పాపపుపని చేసినవాడు బతికుండగా నీకు నిద్ర ఎలా పట్టింది? అంటూ ఆ మానవతి, సింహంలాగా ఊర్పుపదులుతూ నిద్రిస్తున్న భీముని నివాసంలోకి ప్రవేశించింది.

ఉత్తిష్ఠోత్తిష్ఠ కిం శేషే భీమసేన యథామృతః

నామృతస్య హి పాపీయాన్ భార్యామాలభ్య జీవతి"

"భీమసేనా! లే! లే! చచ్చిన వానివలె ఏల నిద్రిస్తావు? చావని వాని భార్యను తాకి పాపిష్ఠివాడు జీవింపడు' 'అని తట్టి లేపుతుంది. పదహారు వందల సంవత్సరాల తర్వాత ఈ ఘట్టాన్ని అనువదించిన తీరు వేరుగా ఉంది. తిక్కన భారతంలో"నన్ను బరాభవించి సదసంబునకుంజని కీచకుండు

మున్నున్న తెఱంగు దప్పక సుభోచిత శయ్యను నిద్రసేయ

గన్నా మొగుడ్చు మాఱుటకు గారణమెయ్యది భీమసేన...." అంటూ "మంద మంద సంభాషణంబుల సంబోధించు పాంచాలిపాణిస్పర్శనంబున మేలుకొని 'యిది యెవ్వరు' నావుడు, 'నే' నను నమ్మానిని యెలుంగెఱింగి" ఇలాసాగుతుంది కథ. వ్యాసభారతంలో భీముని చచ్చినవానిలా గాపడున్నావే - అన్న సైరంధ్రి మాటలు తిక్కన భారతంలో లేవు. ఇది

చిన్న మార్పే, కాని ఈ మార్పునకు సామాజిక మార్పునకు సంబంధించిన కారణాలున్నాయి. స్త్రీ పురుష సంబంధాలలో కాలక్రమంలో వచ్చిన మార్పునే తిక్కన మూలానికి చేసిన మార్పు సూచిస్తుంది. వ్యాసుని కాలానికి పురుషస్వామ్య వ్యవస్థ బలపడుతున్నా, స్త్రీ పురుష సంబంధాలలో కొన్ని వర్గాలలోనైనా ఒక స్వేచ్ఛ ఉంది. స్త్రీ తన భావాలను స్వేచ్ఛగా ప్రకటించే హక్కును వ్యాస భారతం ప్రతిబింబిస్తుంది. తిక్కన కాలానికి పురుషుడు స్త్రీమీద సంపూర్ణాధికారాన్ని సాధించాడు. ఆమె తన భావాలను యథాతథంగా వ్యక్తం చెయ్యలేని పరిస్థితి వచ్చింది. తిక్కన చేసిన మార్పు ఆ స్థితికి సూచనే. వ్యాస భారతానికి తిక్కన చేసిన మార్పును అనౌచిత్యాన్ని పరిహరించి ఔచిత్యాన్ని పోషించడంగా సంప్రదాయ పండితులు కొందరు భావించారు. కాని ఇది ఔచిత్యానౌచిత్యాల సమస్య కాదు. సామాజికపరిణామానికి సంబంధించిన విషయం. విశ్వనాథ రామాయణ కల్పవృక్షం, బాలకాండలో నగర సందర్శన సందర్భంగా ఆకలి ప్రసక్తితేవడం కూడా ఇలాంటి మార్పే 1933-34 సంవత్సరాల ప్రాంతంలో, ఆకలి ముప్పైల కాలంలో రామాయణ కల్పవృక్ష రచన ప్రారంభించిన విశ్వనాథ, వాల్మీకి రామాయణంలో లేని ఆకలి ప్రసక్తిని తెచ్చాడు. ఇలాంటివన్నీ పరిశీలించినప్పుడు సామాజికమైన మార్పులు, పరిణామాలు సాహిత్యంలో ప్రతిబింబించే వాస్తవాన్ని రుజువు చేస్తాయి.

1.2.4. సామాజిక మార్పు మేరకే సాహిత్యంలో మార్పు : ఇప్పుడు మరొక విషయాన్ని అర్థం చేసుకుందాం. సమాజంలో ఏ మేరకు మార్పులు వస్తాయో, సాహిత్యంల కూడా ఆ మేరకు మార్పులు వస్తాయి. విభిన్న కాలాల్లో వచ్చిన విభిన్న రచనలను సామాజిక పరిణామం దృష్టితో పరిశీలిస్తే ఈ వాస్తవం తెలుస్తుంది.

1. మహాభారతం ఆది పర్వంలో గాంధారీ ధృతరాష్ట్రుల వివాహ కథ ఉంది. ధృతరాష్ట్రుడు యువరాజు కాగానే, అతనికి గాంధారితో వివాహం జరిపించాలని నిర్ణయించిన భీష్ముడు కొంతమంది పెద్దమనుషులను గాంధారి తండ్రి సుబలుని దగ్గరకు పంపిస్తాడు. వాళ్ళు పోయి ధృతరాష్ట్రునికి గాంధారి నిమ్మని అడుగుతారు. వెంటనే సుబలుడు "ధృతరాష్ట్రండ యిక్కన్యకకు సరుండు గావున నా రాజునకు గాంధారి నిచ్చితి" నంటాడు. అప్పుడు అక్కడున్న బంధు జనం "అవయవాలలోకెల్ల కళ్ళు ప్రధానాంగాలు. అవి ధృతరాష్ట్రునికి లేవనేదే గాని ఉత్తముడే" అని 'తమలో" అనుకున్నారు.

ii. నన్నయ్యకు ఎనిమిది వందల డెబ్బై సంవత్సరాల తర్వాత గురజాడ అప్పారావు కన్యాశుల్క నాటకంలో ఒక వివాహప్రస్తావనను చిత్రించాడు. అగ్నిహోత్రావధాని తన

రెండవ కూతురు సుబ్బి పెళ్ళిని తన భార్యకు కూడా చెప్పకుండా నిశ్చయించేసి, ఆ తర్వాత భార్యకు చెబుతాడు. అప్పటి సంభాషణలివి.

వెంకమ్మ : పెళ్ళికొడుక్కెన్నేళ్ళు?

అగ్ని: ఎన్నైతేనేమి? నలభైయ్యయిదు.

గిరీశం: లుభావధాన్లు మాపెత్తల్లి కొడుకండి.... ఆయనకు అరవైయేళ్ళు దాటాయండి.

కరటకశాస్త్రి : బావా! యీసమ్మంధం చేస్తే నీ కొంపకి అథ్లెథ్టేస్తాను. –

అగ్ని: వీళ్ళమ్మా శిఖతరగా, ప్రతిగాడెద కొడుకూ తిండిపోతుల్లాగా నాయింటజేరి నన్ననేవాళ్ళే.. తాంబోళంయిచ్చేశాను యిహ తన్నుకు చావండి.

వెంకమ్మ : నాతో చెప్పకుండానే

అగ్ని : ఆడముండల్తోనా ఆలోచన? యీ సమ్మంధం చెకపోతే నేను బాకరావుణ్ణి (లేచిపోవును).

ii. కన్యాశుల్క నాటకం వచ్చిన యాభయ్యారేళ్ళకు 1948లో శ్రీ పాదసుబ్రహ్మణ్యశాస్త్రి 'కొత్తచూపు' కథలో ఒక పెళ్ళి ఘట్టాన్ని చిత్రించాడు. తాత పిలుచుకొచ్చిన మగపెళ్ళివారు కోరే గొంతెమ్మ కోర్కెలన్నీ విన్న అన్నపూర్ణదూసుకొచ్చి పెళ్ళికొడుకును దులిపేసి వాళ్ళను ఇంట్లోంచి వెళ్ళగొట్టుతుంది. తర్వాత తన తాతతో "నాకు పెళ్ళికొడుకును మీరు చూడ్డం యేమిటి తాతగారూ?" అని నిలదీసింది. "మీ యుగం తిరిగిపోయింది... ఇంక యుగధర్మం నిర్వహించవలసింది మేము" అంటుంది.

iv. iఈ కథ వచ్చిన తర్వాత దాదాపు నలభయ్యేళ్ళకు ఓల్గా 'స్వేచ్ఛ' నవలలో అసలు వివాహ వ్యవస్థే స్త్రీ స్వేచ్ఛకు స్త్రీ విముక్తికి సాధనం కాదని ప్రతిపాదించారు. వివాహంకన్నా వివాహరహిత, కుటుంబరహిత స్నేహపూర్వక జీవితమే స్త్రీకి నిజమైన స్వేచ్ఛనిస్తుందని ఆ నవలలో ప్రతిపాదించారు. తనను ప్రేమిస్తున్న ప్రకాశంను పెళ్ళి చేసుకొని ఇంట్లో నుంచి బయటపడి స్వేచ్ఛ పొందాలనుకుంటున్నట్లు అరుణ చెబుతుంది. అందుకు ఉమ పెద్దగా నవ్వి "అందరూ పెళ్ళయితే స్వేచ్ఛ పోతుందని గోల పెడుతుంటే నువ్వు స్వేచ్ఛకోసం పెళ్ళాడాతానంటే నవ్వురాదా?" . "పెళ్ళయితే ఆ కాస్త స్వేచ్ఛా పోతుందేమో" అని చెబుతుంది. ఇందుకు భిన్నంగా రచయిత్రి వివాహ రహిత స్త్రీ. పురుష సంబంధాలకు ప్రతినిధులుగా ఉమ శ్రీధర్లను చిత్రించింది.

ఈ నాలుగు ఉదాహరణల్ని మనం పరిశీలించామంటే ఒక పరిణామ క్రమం లేదా క్రమ పరిణామం తెలుస్తుంది. భారతంలో అమ్మాయి పెళ్ళి విషయంలో పురుషుడు తన భార్యను గాని, పెళ్ళి చేసుకునే అమ్మాయిని గాని సంప్రదించకుండాతానే నిర్ణయం తీసుకున్నాడు. ఎవరూ ప్రశ్నించలేదు. భూస్వామిక వ్యవస్థ లక్షణమిది. కన్యాశుల్కం నాటకంలో సుబ్బి తల్లి వెంకమ్మ ప్రశ్నించింది. ఇక్కడ తల్లికి ప్రశ్నించే హక్కువచ్చింది. వలసవాద పాలకులు

ప్రవేశపెట్టిన పెట్టుబడి దారీ వ్యవస్థలో కార్మికులకు జీతాలు పెంచమని అడిగే హక్కు వచ్చినట్లుగా స్త్రీకి భర్తను ప్రశ్నించే హక్కు వచ్చింది. అంత మాత్రంచేత పురుషాధిపత్యం పూర్తిగా నశించిందని అర్థం కాదు. వెంకమ్మ ప్రశ్నించినా అగ్నిహోత్రావధాని దబాయించి నోరు మూయించాడు. 'కొత్తచూపు' కథలో పెళ్ళి చేసుకునే అమ్మాయి అన్నపూర్ణ తనకు తానే పెద్దరికం తీసుకుని తాతను తద్వారా స్త్రీ వివాహం విషయంలో పురుషాధిపత్యాన్ని నిలదీసి తిరస్కరించింది. స్వతంత్ర భారత దేశంలో స్త్రీకి అలాంటి హక్కు రావాలని రచయిత కోరుకున్నాడు. నాలుగు దశాబ్దాల స్వతంత్రభారత చరిత్రను చూచిన తర్వాత అసలు వివాహమే స్త్రీ సమస్యకు పరిష్కారం కాదని స్త్రీవాదం ప్రతిపాదించింది.

ఈ రకంగా సమాజంలో ఆలోచనలోగాని ఆచరణలో గాని వస్తున్న మార్పులకు - అవి ఏ మేరకు వస్తే ఆ మేరకు సాహిత్యం ప్రతిబింబంగా నిలిచిందని మనం అర్థం చేసుకోవచ్చు.

1.2.5. సమాజ చైతన్యం కన్నా రచయిత చైతన్యం ముందడుగు

"రచయితా, ప్రవక్తా సమాజం కన్నా ముందుంటారు" అంటారు గురజాడ అప్పారావు. సమాజంలో వచ్చే పరిణామాలను సాహిత్యం ప్రతిబింబిస్తుంది అన్నంత మాత్రాన, ఎప్పుడూ సమాజం ముందు, సాహిత్యం వెనక నడుస్తాయని అర్థంకాదు. సమాజమూ సాహిత్యం పక్కపక్కన నడిచే సందర్భాలు, ఒక్కోసారి సమాజంకన్నా సాహిత్యమే ముందు నడిచే సందర్భమూ ఉంటాయి. రచయిత చైతన్యం ప్రగతిశీలమైనదైతే అతను సమాజంకన్నా ముందంటాడు. గతశతాబ్ది ఎనభయ్యవ దశకంలోనే రాచమల్లు రామచంద్రారెడ్డి గురజాడ ఆలోచనలు ఇరవయ్యొకటో శతాబ్దానివి అన్నాడు. అంటే గురజాడ పందొమ్మిదో శతాబ్దంలో పుట్టి ఇరవయ్యో శతాబ్దం ప్రారంభంలో చనిపోయినా ఆయన సామాజికాలోచనలు అప్పటి సమాజ స్థితిగతుల కన్నా చాలా ముందున్నాయని అర్థం. గురజాడ 'సౌదామిని' అనే

నవల కోసం దాసి పెట్టుకున్న నోట్సులో, స్త్రీల శక్తంతా ఇంట్లో వంట చెయ్యడానికే ఖర్చయి పోతున్నదని, ఇండ్లల్లో వంటలు చెయ్యడం మానెయ్యాలని, ఊరికంతా ఒక క్యాంటిన్ లాంటిది ఉంటూ, స్త్రీపురుషులందరూ పని చేసి వచ్చి క్యాంటిన్లలో భోజనం చేస్తే ఉత్పత్తి బాగా పెరుగుతుందని అన్నారు. ఆకాలానికి ఇది ఎంతో ముందుచూపున్న ఆలోచన. వర్తమాన సమాజం జీవితాన్ని ప్రతిబింబిస్తే సమాజమూ సాహిత్యమూ పక్క పక్కగాని కొంతముందు వెనుకలగానీ నడిచినట్లు, వర్తమాన సమాజాన్ని విమర్శించి సరికొత్త సమాజాన్ని ప్రత్యామ్నాయ సమాజాన్ని ప్రతిబింబిస్తే సమాజంకన్నా సాహిత్యం ముందున్నట్లు. అలాగే రచయిత తాను తీసుకున్న సమస్యకు పరిష్కారం చూపడంలో కూడా సమాజంకన్నా తాను ముందున్నట్లు రుజువు చేసుకోవచ్చు. ఒక రచనలో ప్రారంభంలో ఒక పాత్ర కనిపించే తీరు ఒకరకంగా ఉంటుంది. రచన పూర్తయ్యే లోపల

ఆపాత్ర మరో రకంగా పరిణమిస్తుంది. ఆ పాత్ర మొదటి దశ వర్తమాన సమాజమైతే, చివరిదశ రచయిత కోరుకునే ప్రత్యామ్నాయ సమాజమౌతుంది. అది రచయిత సమాజం కన్నా ముందుండే స్థితిని తెలుపుతుంది. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి రాసిన 'అరికాళ్ళ కింది మంటలు' కథలో రుక్కమ్మ 'అనే బాల వితంతువు పుట్టిన ఇంట్లోనే వెట్టిచాకిరీ చేస్తుంటుంది. ఎవరు ఏ పని చెబితే ఆ పని చెయ్యడం తప్ప ఆమెకంటూ ఒక జీవితం లేదు. ఇది వర్తమాన బాల వితంతు వ్యవస్థలోని వర్తమానత. దీనిపట్ల రచయితకు అసంతృప్తి ఉంది. వితంతువులు జీతం లేని పని మనుషులుగా మిగిలిపోవడం ఆయనకిష్టం లేదు. అలాంటి సమాజాన్ని ముందుకు తీసుకొని పోవాలనుకున్నాడు. రుక్కమ్మను అర్ధరాత్రిపూట జట్కా ఎక్కించి పంతులుగారి తోటకు పంపించాడు. పునర్వివాహం చేసుకోడానికి. రచయిత సమాజంకన్నా ముందు ఉండడం అంటే ఇది.

"ఒక వ్యక్తిని మరొక వ్యక్తీ ఒక జాతిని మరొక జాతి.

పీడించే సాంఘిక ధర్మం ఇంకానా ఇకపై చెల్లదు" అని శ్రీశ్రీ అనడం నుంచి భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న వర్తమానం. "పదండి ముందుకు.... మరో ప్రపంచం పిలిచింది" అనడం రచయిత ప్రగతిశీల చైతన్యం.

'మాలపల్లి' నవలలో నాలుగు భాగాలున్నాయి. మొదట మూడు భాగాలలో ఉన్నవ లక్ష్మీనారాయణ 1921- 22 నాటి స్వాతంత్రోద్యను ప్రభావాన్ని చిత్రించాడు. నాలుగో భాగంలో గాంధీజీ నాయకత్వంలో దేశానికి స్వతంత్రం వచ్చి, ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యం వస్తే ఎలా ఉంటుందో ఒక స్వప్నం చిత్రాన్ని చిత్రించాడు. ఈ స్వప్నం రచయిత సమాజం కన్నా ముందున్న తీరును నిరూపిస్తుంది.

1.2.6 : సమకాలీన సమాజం సాహిత్య సమర్ధన, విమర్శనలు :

వర్తమాన సమాజంపట్ల రచయితలకు తృప్తిగాని, అసంతృప్తి గాని ఉంటాయి. తృప్తి గలిగిన రచయిత ఆ సమాజాన్ని సమర్థిస్తాడు, తృప్తిలేని రచయిత దానిని విమర్శిస్తాడు లేదా వ్యతిరేకిస్తాడు. సాహిత్యం సమాజాన్ని ప్రతిబింబించడంలో ఇదొక ముఖ్యమైన విషయం.

నన్నయ్య వర్ణ వ్యవస్థను నోరారా కీర్తించాడు. పాల్కురికి సోమన దానిని నోరారా వ్యతిరేకించాడు. మన ఇతిహాసాలలో రాజుల యుద్ధాలను మన కవులు ఆవేశంతో రకరకాలుగా వర్ణించారు. కాని అన్నమయ్య రాజ్యాధికారం కోసం రక్తబంధువులు ఒకర్నొకరు చంపుకోవడాన్ని విమర్శించాడు.

స్వాతంత్రోద్యమ కాలంలో 'మాకొద్దీ తెల్లదొరతనం' అని గరిమెళ్ళ సత్యనారాయణ పాడితే, కుసుమ ధర్మన్న 'మాకొద్దీ నల్లదొరతనం' అంటూ పాడాడు. స్వాతంత్రోద్యమాన్ని కీర్తిస్తూ 'మాలపల్లి' నవలను ఉన్నవ లక్ష్మీనారాయణ రాస్తే, అలాగే అడివి బాపిరాజులాంటివాళ్ళు 'నారాయణ రావు' వంటి నవలలు రచిస్తే, కొడవటిగంటి కుటుంబరావు ''చదువు', ఉప్పల

లక్ష్మణరావు 'అతడు-ఆమె' వంటి నవలల్ని విమర్శనాత్మకంగా రచించారు. రాయసం వెంకటశివుడు 'నీలవేణి', బందా కనకలింగేశ్వరరావు 'గ్రుక్కెడు నీళ్ళు', తాడి నాగమ్మ 'కథ కాదు', కనుపర్తి వరలక్ష్మమ్మ 'ఐదు మాసముల యిరువది దినములు' వంటి కథలు రాస్తే, చలం 'అప్పుడు- ఇప్పుడు' ముద్దుకృష్ణ 'నామంత్రి' వంటి

కథలు రాశారు. ఒక ఉద్యమంపట్ల భిన్న రచయితలకు భిన్న దృక్పథాలుంటాయనడానికి ఇవన్నీ ఉదాహరణలు, 1933-34 మధ్య కాలంలో విశ్వనాథ రామాయణ కల్పవృక్షాన్ని, శ్రీశ్రీ మహాప్రస్థాన గేయాలను రాయనారంభించారు. ఈ యిద్దరిదీ సమకాలీన సమాజంపట్ల అసంతృప్తి. కాని విశ్వనాథ రామరాజ్యంవైపు, శ్రీశ్రీ పదండి ముందుకు అంటూ నడిచారు.

పురాణకథల్ని తీసుకుని విశ్వనాథ 'వేనరాజు' నాటకం రచిస్తే, త్రిపురనేని రామస్వామి చౌదరి 'ఖూనీ' సం నాటకాలు రచించడంలో కూడా ఈ దృక్పథ భేదం కనిపిస్తుంది..

పాశ్చాత్య నాగరికతా ప్రభావం భారతీయ కుటుంబం మీద పడడం వల్లనే భారతీయ స్త్రీకి కష్టాలొచ్చాయ విశ్వనాథ అభిప్రాయమైతే, భారతీయ కుటుంబ వ్యవస్తే ఆమె కష్టాలకు మూలమని చలం అభిప్రాయపడ్డాడు. ఈ రకంగా ఒక ఉద్యమాన్ని గాని, ఒక సామాజికసందర్భాన్ని గాని, సామాజిక పరిస్థితిని గాని సమర్థిం రచయితలు, వ్యతిరేకించే రచయితలు ఉంటారు. ఇందుకు ఆయా రచయితల దృక్పథాలలోని వైరుద్ధ్యాలే కారణం

1.2.7: సమాజ సాహిత్య సంబంధం: పునాది ఉపరితల సిద్ధాంతం. సమాజానికి సాహిత్యానికి మధ్య ఉండే అవిభాజ్యమైన సంబంధాన్ని అర్థం చేసుకోడానికి పునాది ఉపరిత సిద్ధాంతం ఇప్పుడున్న సిద్ధాంతాలన్నిటిలోకి ఎక్కువగా ఉపయోగపడుతున్నది. ఈ సిద్ధాంతాన్ని మార్క్స ప్రతిపాదించింది. మార్క్సజాన్ని వ్యతిరేకించే వాళ్ళు కూడా ఈ సిద్ధాంతాన్ని రకరకాలుగా ఉపయోగించుకొని సాహిత్యాధ్యయనం చేస్తున్నారు.

"ఉత్పత్తి సామాజికం, సామాజిక వుత్పత్తి సామాజిక సంబంధాన్ని ఏర్పరుస్తుంది. వుత్పత్తి శక్తుల అభివృద్ధి దశను బట్టే వుత్పత్తి సంబంధాలు వుంటాయి. ఈ వుత్పత్తి శక్తుల వుత్పత్తి సంబంధాల మొత్తాన్ని ఆర్థిక పునాః అంటారు. భౌతికమైన ఈ ఆర్థిక పునాది నుంచే న్యాయ శాస్త్రం, రాజకీయాలూ, నైతిక విధులూ, మతం, తత్త్వశాస్త్రం కళా సాహిత్యాలు వికసిస్తాయి". త్రిపురనేని మధుసూదన రావు సాహిత్యంలో వస్తు శిల్పాలు)

మనం ఇల్లు కట్టుకోడానికి ముందు పునాది వేసి, దానిపైన ఇల్లు కడతాం. పునాది ఎలా ఉంటే, దానిపైన కట్టే ఇల్లు అలాగే ఉంటుంది. పునాదికి భిన్నంగా ఇల్లు కట్టడం సాధ్యం కాదు. అలాగే సమాజంలో ఏ ఆర్థిక పునాదు ఉంటే, మానవ సంబంధాలు కూడా అలాగే ఉంటాయి. సాహిత్యం కూడా అందు కనుగుణంగానే ఉంటుంది. పాశ్చాత్య పరిపాలన మన దేశంలో స్థిర పడేదాకా ఉన్నది రాచరిక భూస్వామ్య వ్యవస్థ. ఆకాలంలో వచ్చిన సాహిత్యమంతా రాచరిక భూస్వామ్య వ్యవస్థను ప్రతిబింబించేదే. అందుకే మన ప్రాచీన సాహిత్యంలో రాజుల జీవితాలే చిత్రింపబడ్డాయి. రాజు దైవాంశసంభూతుడని వర్ణవ్యవస్థకు అతడు సంరక్షకుడని మన ప్రాచీన సాహిత్యం ప్రబోధిస్తుంది. ప్రజల్ని రాజుకు

విధేయులుగా చేస్తుంది మన ప్రాచీన సాహిత్యం, మన ప్రాచీన అలంకారికులు పేర్కొన్న చతుర్విధ నాయకులు కూడా సామాన్యులు కారు. దండి అనే అలంకారికుడు కావ్యంలో ఆదిరాజయశోలింబం ప్రతిబింబిస్తుందని చెప్పడంలోని రహస్యం ఇదే. రాచరిక వ్యవస్థలో ప్రజలు ఉత్పత్తిదారులైనా యాజమానులు కారు. నిర్ణయాధికారం వాళ్ళకు లేదు. వసు చరిత్రలో ఒక కథ ఉంది. కోలాహలుడనే పర్వతం శుక్తిమతి అనే నదిలో అడ్డంగా పడుతుంది. నది నీళ్ళుపొంగి ఊరిమీద పడతాయి. ప్రజలు ఆ కొండను తొలగించమని రాజు కు విన్నవించుకుంటారు. వసురాజు పోయి కాలికొనగోటితో ఆ పర్వతాన్ని తొలగించేస్తాడు. ప్రజల సమస్య పరిష్కారమైంది. ఈ కథ ప్రజల శక్తి కన్నా రాజే శక్తి సంపన్నుడని కీర్తించి ప్రజల్ని రాజుకు విధేయుల్ని చేసే కథ.

ఈ వ్యవస్థలోనే ఈ వ్యవస్థను వ్యతిరేకించే సాహిత్యమూ వస్తుంది. పోతన, ధూర్జటి, అన్నమయ్య రాజుల్ని గా విమర్శించిన తీరును పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది. వేమన రాచరిక వ్యవస్థను బాగా విమర్శించాడు. భూస్వామ్య వ్యవస్థలో మనుషుల మధ్య యజమాని బానిస సంబంధాలే అమలులో ఉంటాయని ఆ కాలంలో వచ్చిన సాహిత్యం రుజువు చేస్తుంది.

పాశ్చాత్య పాలన మన దేశంలో స్థిర పడినాక పెట్టుబడిదారీ వ్యవస్థ వేళ్ళూనింది. ఈ వ్యవస్థలో ప్రజల మధ్య పెట్టుబడి దారుడికి కార్మికుడికి మధ్య ఉండే సంబంధాలుంటాయి. ప్రజలకు భూస్వామ్య వ్యవస్థలో లేని కొన్ని హక్కులు వస్తాయి. ధనం మానవ సంబంధాల మధ్య కీలక పాత్ర నిర్వహిస్తుంది. కన్యాశుల్క నాటకంలో అగ్నిహోత్రావధానికి, అతని భార్య వెంకమ్మకి మధ్య వెంకటేశం చదువు విషయంగా జరిగేవాదం పరిశీలిద్దాం.

అగ్ని: వొద్దు వొద్దంటూంటే | యీ యింగిలీషు చదువులో పెట్టావ్ (వెంకటేశంను) మెరక పొలం సిస్తంతా వాడికించయిపోతూంది... మనకీ యింగిలీషు అచ్చిరాదని పోరి పోరీ చెబితే విన్నావు కావు. వెంకమ్మ : మీరెప్పుడూ యిలాంటి పోఘాయిత్తం మాటలే అందువుంచారు. డబ్బు ఖర్చయి పోతుందని

మీకు బెంగ... మొన్నమొన్న మన కళ్ళాదుట మనవాకిట్లో జుత్తు విరబోసుకు గొట్టికాయలాడిన నేమాని వారి కుర్రాడికి మునసఖీ బందికాదూ! అగ్ని : మన వెధవాయికి చదువొచ్చేదేం కనబడదుగాని పుస్తకాల కిందా జీతం కిందా నాలుగేళ్ళయేసరికి

మన భూమి కడతేరి పోతుంది. ఆపైన చిప్పాదొప్పా పట్టుకు బయల్దేరాలి.. వెంకమ్మ : మనవాడికో మునసబీ ఏపనైనా పోలీసు పనైనా అయితే రుణాలిచ్చి అర్ధరారం భూవులన్నీ కొనేస్తాడు.

చదువుకు డబ్బు ఖర్చయి పోతూ ఉందని అగ్నిహోత్రావధాని, డబ్బు ఖర్చు పెట్టి కొడుకును చదివిస్తే

ఉద్యోగంలో డబ్బు సంపాదించి ఆస్తి పెంచుకోవచ్చని వెంకమ్మ అభిప్రాయపడటం పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రభావమే.

కాళ్ళకూరి నారాయణ రావు రచించిన 'వరవిక్రయము' నాటకం కూడ ఈ దృష్టితో పరిశీలింప దగింది. ఇది ఇలా సాగుతుండగానే సమసమాజ స్థాపన కోసం ఉద్యమాలు నడుస్తున్నాయి. సమ సమాజ స్థాపనోద్దేశంతో సాగే ఉద్యమాలను సమర్థిస్తూ ఆ ఉద్యమాలను ప్రతిబింబించే అభ్యుదయ, విప్లవ సాహిత్యాలు వచ్చాయి. అలాగే స్త్రీవాద దళితవాద సాహిత్యాలు కూడా మారవలసిన సమాజాన్ని ప్రతిబింబిస్తాయి. ప్రథమ సంవత్సరంలో అయిదవ పేపరులో చదువుకున్న పాఠాలను ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవచ్చు.

మానవుని సామాజిక కార్యకలాపాల్లో ఒకానొక అత్యంత పురాతన రూపమైన సాహిత్యానికి సమాజానికి. సంబంధం విడదీయరానిది. "Art is the product of society, as the pearl is the product of the oyster, and to stand out side art is to stand outside society". ముత్యం నత్త ఉత్పత్తి అయినట్లుగా కళ సమాజ ఉత్పత్తి, కళకు సంబంధం లేకుండా ఉండడమంటే సమాజంతో సంబంధం లేకుండా ఉండడమే (పి.సి. గుప్త : సాహిత్యం - సమాజం) 1.2.8 : సాహిత్యతత్వం - భావప్రచారం :

సాహిత్యం సమాజంలోంచి భావాలను - వస్తువును స్వీకరించి రచన రూపంలో తిరిగి సమాజానికే అంకితం చేస్తుంది. సాహిత్యంలోకి రాకముందు వస్తువు వస్తువే. చెక్కిన తర్వాత శిల శిల్పమైనట్లు, వస్తువు సాహిత్యంలోకి ప్రవేశించి రచనగా కళగా రూపొందుతుంది. ఒక భావం సమాజంలోంచి రచనలోకి వచ్చి కళాత్మక భావంగా మారి తిరిగి సమాజంలోకి పోతుంది. సమాజంలోకి పోయి ఏమి చేస్తుంది. సమాజంలో ప్రచారమౌతుంది. సమాజంలోకి పోయి మనుషుల్ని నిద్రలేపుతుంది. మనుషుల్లో కదలిక తెస్తుంది. మనిషిని జ్ఞానిని చేస్తుంది. మామూలు మనిషిని అద్భుత మానవునిగా చేస్తుంది. బాధ్యతాయుతంగా చేయబడిన రచన సమాజాన్ని ఒక్కడుగన్నా ముందుకు వేయిస్తుంది. సామాజిక రోగాలకు రచన సాహితీ వైద్యం. సాహిత్యంనీటికణంలో నిప్పుపుట్టించగలదు. ఇది రచయిత చైతన్యాన్ని ఉంటుంది.

సాహిత్యం రెండు వైపులా పదునున్న కత్తివంటిది. సమాజాన్ని నిద్ర పుచ్చగలదు. సమాజాన్ని నిద్ర లేపగలదు. "జోఅచ్యుతానంద జోజో ముకుంద

లాలి పరమానంద లాలి గోవింద" లాలిపాట "నాగీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనో అందాక ఈ

భూగోళమ్మునకగ్గిపెట్టెదన్" - దాశరథి.

సమాజాన్ని నిద్రపుచ్చే సాహిత్యాన్ని చైతన్య సాహిత్యమనం. అయినా అదికూడా సాహిత్యంలో భాగమే. ఇదంతా సాహిత్యంలో ఎలా చెయ్యగలుగుతున్నది? భావప్రచారందా్వరా, చెహోవ్ అనే రష్యన్ రచయిత రాసిన "ఆరోనంబర్ వార్డు" అనే

కథను చదివి లెనిన్ ఇలా అన్నాడు. When I finished reading this story last night, I felt positively afraid I just could not remain in my room, but had to get up and go out. I had the feeling that I, too, was locked up in ward No.6. (reminiscences of Lenin by his relatives) రచన సామాజికునిమీద ఎంతటి ప్రభావాన్ని కలిగిస్తుందో రుజువవుతున్నది గదా! ఇదెలా సాధ్యమైంది? సాహిత్యానికుండే భావప్రచార శక్తివల్ల.

సాహిత్యం ప్రచార సాధనమని ప్రకటించింది పాశ్చాత్యులైనా ప్రపంచసాహిత్యమంతా మొదటి నుండి చేస్తున్నది భావప్రచారమే. కళను ప్రచార సాధనంగా భావించడాన్ని శాస్త్రీయ జ్ఞానం లేనివాళ్ళు తప్పుబట్టుతారుగాని సాహిత్యం భావప్రచార సాధనం కాకపోతే మరేమీ కాదు. తక్కిన ప్రచారాలకు సాహిత్య ప్రచారానికితేడా - సాహిత్యం చేసే భావ ప్రచారం కళాత్మకంగా ఉంటుంది. ఆ మాటకొస్తే కళలన్నీ ప్రచారసాధనాలే. మహాభారతం ఎంత రాజనీతిని, ఎన్ని ధర్మాలను ప్రచారం చెయ్యలేదు! మను చరిత్ర ఎన్ని రకాల స్త్రీపురుష సంబంధాలను ప్రచారం చేసింది! పురాణాలు అత్యంత శక్తివంతమైన భావ ప్రచారం చేశాయి. భారత రామాయణ భాగవతాలకు భావప్రచారోద్దేశం లేకపోతే గ్రామాల్లో పురాణ పఠనాలు జరిగేవి కావు.

సాహిత్యానికి మామూలు ప్రచార సాధనాలకన్నా ఉన్నత స్థానమివ్వాలనే ఉద్దేశంతో సాహిత్యం ప్రచార సాధనం కాదని వాదించడం సబబుకాదు. మామూలు ప్రచార సాధనాలకన్నా సాహిత్యం ఉన్నతమైందే కాని సాహిత్యం కూడా భావ ప్రచారసాధనమే. "సకల ధర్మమర్మ జ్ఞాపకమును దురితదూరీకరణ పారీణంబును నపూర్వాశ్చర్యధుర్యంబును సకల పురుషార్థ సాధనంబును", అని సాహిత్యాన్ని భావించాడు దగ్గుపల్లి దుగ్గన - నాచికేతోపాఖ్యానంలో. నన్నయ్య పేర్కొన్న నానా రుచిరార్థసూక్తి కూడా సాహిత్యాని కుండే భావప్రచారగుణాన్ని చాటేదే. అందువల్ల సాహిత్య ధర్మం భావప్రచారమని భావిస్తే సాహిత్య శక్తిని గుర్తించినట్లుతుంది.

చదవవలసిన గ్రంథాలు

1. త్రిపురనేని మధుసూదనరావు సాహిత్యంలో వస్తుశిల్పాలు

2. P.C. Gupta: Literature and Society

3. క్రిస్టోఫర్ కాడ్వెల్ : భ్రమ-వాస్తవం (పొట్లూరి వెంకటేశ్వరరావు - అను)

క్రింది ప్రశ్నలకు లఘు సమాధానాలు రాయండి.

1. సాహిత్యం - సమాజ జీవిత ప్రతిబింబం,

2. సామాజికమార్పు - సాహిత్యమార్పు.

3. సమాజంకన్నా సాహిత్యం ముందడుగు.

4. సాహిత్యం - సమాజచైతన్యం రూపం

5. సాహిత్యం - సమకాలీన సమాజ సమర్ధన - విమర్శన.

6. సాహిత్యం - భావప్రచార సాధనం.

క్రింది ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు రాయండి.

1. సమాజ సాహిత్యాల పరస్పర సంబంధాలను పేర్కొనండి.

2. సమాజంలో వచ్చేమార్పులు సాహిత్యంలో ప్రతిఫలిస్తాయని సోదాహరణంగా నిరూపించండి.

3. సాహిత్యతత్వాన్ని నిరూపించండి.

1.4

సాహిత్యం - వస్తువు, రూపం (శిల్పం); వాస్తవికత, కల్పన - పరస్పరసంబంధం

1-10 ఉద్దేశం

ఈ పాఠంలో మనం రెండు అంశాలను గురించి తెలుసుకుంటాం.

1. సాహిత్యంలో వస్తువు అంటే ఏమిటి ? శిల్పం అంటే ఏమిటి ? వీటి మధ్యగల పరస్పర సంబంధం ఎలాంటిది?

2. సాహిత్యంలో వాస్తవికత ఎలా ఉంటుంది? కల్పన ఎలా ఉంటుంది ? వీటి రెండింటి మధ్య సంబంధం ఎలాంటిది?

ఈరెండింటిని అర్థం చేసుకుంటే ఒక రచనను చెయ్యడానికి గాని ఒక రచనను అర్థంచేసుకోడానికి గాని దారి ఏర్పడుతుంది. అలాగే ఈ రెండు అంశాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుంటే సాహిత్య రచన ఉబుసుపోకచర్యకాదని, అదొక మహత్తర సామాజిక బాధ్యత అని బోధపడుతుంది.

1.1.1 ఉపోద్ఘాతం :

ప్రకృతిలో ఏ సంఘటన జరిగినా, మనిషి ఏ పనిచేస్తున్నా అందులో రెండు అంశాలుంటాయి అవి. 1. ఏమి జరుగుతున్నది. 2. ఎలా జరుగుతున్నది? 1. మనిషి ఏమిచేస్తున్నాడు ? 2. దానిని ఎలా చేస్తున్నారు ? వీటిలో మొదటిది వస్తువు, రెండవది రూపం. ఉదాహరణకు వర్షం పడుతున్నది. వర్షంలో నీళ్ళు వస్తువు. అవి. బొట్లు బొట్లుగానో,

ధారగానో పడటం, లేదా ప్రవాహంగా పారడం రూపం, అలాగే సుద్దముక్క ఉంది అందులో 'సుద్దపొడి వస్తువు. అది కడ్డీలాగా ఉండటం, మొదట లావుగా పోను పోను సన్నగా ఉంటూ అరటిబోదెలాగా ఉండటం రూపం, టేబిల్ ఉంది దాంట్లో ఉండే కలప వస్తువు. అది దీర్ఘచతురస్రాకారంలోనో, చతురస్రాకారంలోనో వృత్తాకారంలోనో ఉండడం, దానిమీద నగిషీలుండటం, మంచి రంగు ఉండటం ఇవన్ని కలసి రూపం. ప్రకృతిలో ప్రతిపదార్థమూ వస్తురూపాల కలయికతోనే కనిస్తుంది. కంటికి కనిపించే ఏ వస్తువైనా ఇంతే, మనం తినే గింజలు విత్తనాలుగాని, చెట్లు పుట్టలు, కొండలుకోసలు, సముద్రాలు నదులు, జంతువులు పక్షులు, మనుషులు, మనిషి ఉత్పత్తి చేసే సకల వస్తువులు - కపిలేకు కావలసిన సామగ్రి, నాగలి, ముల్లుగర్ర, అయిల్మేషిన్, కరెంటు మెషిన్, ఇంటి సామగ్రి, కుండలు, పెళ్ళెలు, ఆధునిక పరికరాలు ఏది తీసుకున్నా వస్తురూపాల సమ్మేళనంగా ఉంటాయి. మనిషి కూడా వస్తురూపాల కలయికే, గుండె, రక్తప్రసరణ వ్యవస్థ, ఊపిరితిత్తులు, శ్వాసవ్యవస్థ, మెదడు, నాడీమండలం, ఆలోచనా వ్యవస్థ ఇవి మనిషి శరీరవస్తువులౌతాయి. ఆస్థిపంజరం పంచేంద్రియాలు, భాషణ, జుట్టు గోళ్ళు ఇవన్నీ రూపంలో భాగాలు" అంటారు పాపినేని శివశంకర్ "సాహిత్య మౌలిక భవనాలు" అనే గ్రంథంలో

ఏ పరికరాన్ని తీసుకున్నా ప్రకృతిలోని ఏ దృగ్విషయాన్ని పరిశీలించినా వస్తురూపాలు రెండూ కలిసే ఉంటాయి.

విడివిడిగా ఉండవు. వస్తువు రూపం ద్వారా అభివ్యక్తమవుతూ ఉంటుంది. వస్తువులేకుండా రూపానికి గాని, రూపంలేకుండా వస్తువుకుగాని అస్తిత్వం లేదు. వాటి మధ్య విడదీయరాని సంబంధం ఉంటుంది. ప్రకృతిలోని దృశాంశాలు మానవ జీవితం. మనిషి చేసిన నిర్మాణాలు - అన్నీ వస్తురూపసమ్మేళనాలయినట్లే సమాజ జీవితానికి ప్రతిఫలనమైన సాహిత్యం కూడా వస్తురూపాల సమ్మేళనమే సాహిత్యంలో వస్తువు ఏమిటో,

రూపంఏమిటో ఆ రెండింటి మధ్య ఉండే సంబంధం ఎలాంటిదో తెలుసుకుందాం.

1.4.2 సాహిత్యం - వస్తువు :: ఒక రచనలో రచయిత ఏమి చెబుతున్నాడన్నది వస్తువు అంటే రచనలో ఏ జీవితాన్ని ఎవరి జీవితాన్ని. ఎప్పటి జీవితాన్ని చెబుతున్నాడన్నది వస్తువు. సాహిత్యం స్థలకాలబద్ధమై సామాజిక వైరుధ్యాలకు ప్రతిబింబంగా నిలుస్తుంది. ఏ రచనకూడా ఏ కాలంలోనూ సమాజంలోని మొత్తం ప్రజల జీవితాన్ని చిత్రించదు. సమస్త జీవిత చిత్రణ ఎప్పుడూ సాధ్యంకాదు. సమాజంలో వర్ణవర్ణమత ప్రాంతాది వైరుధ్యాలున్నప్పుడు సాహిత్యం వీటికి

సాహిత్య సౌందర్య

-అతీతంగా ఉండదు. ఒక వర్గం జీవితాన్నో, ఒక వర్గం జీవితాన్నో ఒక మతం జీవితాన్నో ఒక ప్రాంతం జీవితాన్నో వస్తువుగా స్వీకరిస్తుంది. సమాజంలో అనేక వృత్తుల వాళ్ళున్నారు.

సాహిత్యం ఏదో ఒక వృత్తివాళ్ళ జీవితాన్నిగాని, కొన్ని వృత్తుల వాళ్ళ జీవితాన్ని గాని వస్తువుగా స్వీకరిస్తుంది.

సామాజిక జీవితం సాహిత్యంలో వస్తువన్నంత మాత్రాన జీవితం యధాతధంగా వస్తువైపోదు. అంటే సామాజిక వస్తువు యధాతధంగా సాహిత్య వస్తువైపోదు, సాహిత్యంలో కనిపించేది సామాజిక జీవితానికి కళాత్మక ప్రతిఫలనం. అందుకే ఎ.స్ అనే రష్యన్ విమర్శకుడు సాహిత్య వస్తువును ఇలా నిర్వచించాడు. Thus the content of a work is the artistic reflection through images of specific phenomena from the real world. aesthetically interpreted and evaluated by the artist (Foundations of Maxist Aesthetics) ప్రపంచంలోని నిర్దిష్ట విషయాన్ని భావప్రతిమల ద్వారా కళాత్మకంగా ప్రతిబింబించేది రచనలో వస్తువు. ఆ సామాజిక విషయాన్ని రచయిత సౌందర్యాత్మకంగా వ్యాఖ్యానించి మదింపు జేస్తాడు. అది సాహిత్య వస్తువవుతుంది. సమాజంలోంచి సామగ్రిని సేకరించి, దానిని తన కళాత్మక ప్రక్రియ ద్వారా. తను ప్రాపంచిక దృక్పథం ద్వారా రచయిత వస్తువుగా మలుచుకుంటాడు. అందువల్లనే ఒకే సామాజికాంశాన్ని భిన్నరచయితలు భిన్నరకాలుగా చిత్రిస్తారు. భావజాలం వేరువేరై నప్పుడు ఒకే విషయం మీద అనేకులు అనేకరకాలుగా రాస్తారు. ఉదాహరణకు ఉన్నవ లక్ష్మీనారాయణ రచించిన 'మాలపల్లి' మహీధర రామమోహనరావు రచించిన కొల్లాయిగొట్టితేనేమి' నవలల్ని పరిశీలించవచ్చు, రెండూ 1920-22 మధ్యకాలంనాటి స్వాతంత్ర్యోద్యమ జీవితాన్నే చిత్రించాయి. అయితే మాలపల్లిలో గాంధీ మీద ఆరాధన భావం బ్రిటిష్ వ్యతిరేకత చిత్రింపబడగా, కొల్లాయి గట్టితేనేమి'లో గాంధీ నాయకత్వంలో స్వాతంత్ర్యోద్యమం నడవడానికి దేశం స్వతంత్రం కావడానికి మన సమాజంలోని అంతర్గత వైరుధ్యాలు ఎలా ప్రతిబంధకంగా ఉన్నాయో చిత్రింపబడ్డాయి. రచయితల భావజాలంలోని తేడాలే ఇందుకు కారణం.

వస్తువులో భావం (idea) ఇతివృత్తం (therme) మదింపు (evaluation) అని మూడు ప్రధానాంశాలుంటాయి. రచయితకు భావాలు సమాజంలోనే లభిస్తాయి. భావాలను ఎన్నుకోవడంలో రచయిత చైతన్యం చురుకైన పాత్ర. నిర్వహిస్తుంది. జీవితంలో సంభవించే సంఘటనల పరిణామాల సారాంశం భావం, ఇతివృత్తం భావం కోసం రచయిత సృష్టించిన సంఘటనల మొత్తం సమాజ జీవితంలోని సంఘటనలకురచయిత కల్పించిన వరుస క్రమం. ఇతివృత్తం భావాలను ఇతివృత్తం ద్వారా రచయిత అవిష్కరించి సామాజిక జీవితాన్ని మదింపు చేస్తారు లేదా విలువ కడతాడు. రచనలో ఈ మూడు ఒకే ఒరలోని మూడు కత్తుల్లాగా ఒరిగిపోతాయి.

భారతీయ అలంకారశాస్త్రం సాహిత్యవస్తువును గురించి చెప్పింది తక్కువ వ్యాస వాల్మీకులు చెప్పిన దానినే చెప్పుకున్నాయి. అందుకే అప్పటి సాహిత్యంలో ప్రఖ్యాత నాయకులు ధీరోదాత్తాదులు కనిపిస్తారు గాని వాస్తవ సమకాలీన వ్యవస్థ కనిపించదు. రూపపరమైన చర్చే ఎక్కువగా చేశాయి సంస్కృతాలంకార శాస్త్రాలు, సాహిత్యంలో వస్తురూపచర్చ ఆధునిక భావనలే.

సాహిత్యంలో వస్తువు సామాజిక వాస్తవికత అంటే నిర్దిష్ట స్థలకాలాలలో అమలులో ఉన్న మానవసంబంధాల మొత్తం అని అర్థం. సామాజిక కార్యాచరణలో పాల్గొనే ప్రజల మధ్య ఏర్పడే సంబంధాలనే సాహిత్య వస్తువుగా స్వీకరిస్తుంది. మానవ సంబంధాలతో ఆయా స్థలకాలాల మానవజాతి అనేకరంగాలలో సాధించిన ప్రగతికూడా సాహిత్యంలోవస్తు వౌతుంది. వస్తువును ఎన్నుకోవడంతోనే రచన ప్రారంభమౌతుంది. సాహిత్యం ప్రజాసాహిత్యంగా రూపొందాలంటే అది తీసుకునే వస్తువు అసంఖ్యాక ప్రజలరై ఉండాలి. అల్పసంఖ్యాక వినోద జీవుల జీవితాలను తీసుకొని ఎంతగొప్పరచన చేసినా అది ప్రజారచనకాదు. సాధారణం భౌతిక వస్తూత్పత్తితో, శారీరకశ్రమతో సంబంధమున్న ప్రజల జీవితాలను అంటే శ్రామికజీవితసంబంధాలను వస్తువుగా స్వీకరించిన రచన ప్రజారచన అవుతుంది. మధ్యతరగతి జీవిత సంఘర్షణ లోంచికూడా ఉత్తమ రచనలు వస్తున్నాయి, వస్తాయి. అయితే సోమరుల విశ్రాంతిజీవుల కష్టాలకు సాహిత్యాన్ని ఖర్చుపెట్టడం దండగ అని ప్రగతిశీల సాహితీవేత్తల అభిప్రాయం.

1.4.3 సాహిత్యం - రూపం :

రచయిత ఎన్నుకున్న వస్తువును పారకుడి హృదయానికి హత్తుకునేట్టుగా చేయడానికి అతడు చేసుకున్నప్రణాళిక

రూపం. బూనాచార్క్స్ అనే రష్యన్ రచయిత / విమర్శకుడు ఉన్నత రూపం కోసం సాధన చెయ్యమని అది జీవితాన్ని తెలుసుకొన్నంత మాత్రాన ఒడిలో వచ్చి పడరని సోవియట్ యువరచయితలకు సలహా ఇచ్చాడు. బంక మట్టిని సంపాదించడం ఎంత ముఖ్యమో దానిని ఆకర్షణీయమైన పాత్రలుగా చేయగల నైపుణ్యం కూడా అంతేముఖ్యం.

శిలను నైపుణ్యంతో శిల్పంగా మలచడం రూపం. రచయిత రచనలో ఉపయోగించే భాష, భావచిత్రాలు, - ప్రక్రియ, ఛందస్సు వంటి వన్నీ కలిసి రూపమౌతాయి. రచన కేవలం నగిషీల గారడీకాదు. అదొక ఉన్నత నిర్మాణం వినిర్మాణం రచనలోని విభిన్న సంఘటనల్ని హేతుబద్ధమైన క్రమంలో కూర్చడం, కథాగమనానికి అనుకూలమైన ప్రణాళిక చేసుకోవడం, విభిన్న పాత్రలప్రాముఖ్యాన్ని, వాటి నేపథ్యాన్ని నిర్ణయించుకోవడంవంటి సన్నీ రూపంలో ఉంటాయి. వస్తునిర్మాణానికి పనికి రాని వివరాలను నిర్దాక్షిణ్యంగా విసర్జించుకోగల జాగ్రత్త, అనేకాంశాల మధ్య కార్యకారణ సంబంధాన్ని కల్పించగల సత్తా రచనకు వర్ణనల ద్వారా ప్రతీకలు భావచిత్రాల ద్వారా పుష్టిని చేకూర్చగల చేయితిరిగినతనం రూపసాధనలో అవసరమౌతాయి.

రూపానికి సంబంధించిన సాధనాలను ఎన్నుకోవడంలో రచయిత ఎంతో మెలకువ ప్రదర్శించవలసి ఉంటుంది. ఎన్నోరకాల అభివ్యక్తి మార్గాలు తన ముందు ప్రత్యక్షమవుతున్నా, వాటిలో దేనిని స్వీకరించాలి. ఏది తన వస్తువుని చెప్పడానికి ఉచితమైనది అనేవిషయాన్ని రచయిత నిర్ణయించుకోగలగాలి. రష్యన్ కవి మయకోవస్కీ ఒకచోట అంటారు.

ఒకే ఒక్క పదం కోసం

వేనవేల టన్నుల శబ్దాల గనిని తొవ్వు"

రూపంలో కూర్పు (composition) ప్రణాళిక లేదా పథకం (plot) అన్నవి ముఖ్యాంశాలు. రచనలో అవికలగలసి పోయి ఉంటాయి. బలహీనమైన ప్రణాళిక కూర్పును దెబ్బతీస్తుంది. నీరసమైన కూర్పు ప్రణాళికను శిధిలం చేస్తుంది. పటిష్టమైన కూర్పు దానికి సమానంగా జాగ్రత్తగా రూపొందించిన ప్రణాళిక కలిసి రచనకు ఉత్తమ రూపాన్నిస్తాయి. రూపాన్నే శిల్పం అనికూడా అంటున్నారు. నేటి విమర్శకులు. " A true work of art and a work of literature is always an invention in form and a discovery in content" నిజమైన కళ, సాహిత్య రచన రూపాత్మక అన్వేషణ, వస్త్వాత్మక పరిశోధన అంటారు లియోనిడ్ లియొనోవ్. ఈ అభిప్రాయం వస్తువుతో పాటు రూపానికున్న ప్రాముఖ్యాన్ని చెబుతుంది.

గొప్ప రూపం కాకతాళీయంగా ఏర్పడదు. రచయిత ప్రయత్నించి సాధించాలి. ఏమి చెప్పినా ఏదో ఒక రూపం ఉంటుందని రచయిత సంతృప్తి పడిపోతే కళాభివృద్ధి జరగదు. అభివ్యక్తిలో రచయితలు నిరంతరం ప్రయోగాలు చేయ్యాలి. అందుకే గోర్కీ అన్నాడు- "రచయిత పని కష్టభూయిష్టమైనది. ప్రజల గురించి కథలు) రాయడమనేది ఊరికే కట్టుకథలు అల్లడం కాదు. మనుషుల్ని వర్ణించడమన్నమాట. ఇలా చెయ్యాలంటే ఎవరైనా తన వస్తువుకి గల ముఖ్య లక్షణాలను కనిపెట్టాలి. వాటిని ఖచ్చితమైన మాటలలో వర్ణించాలి. పాఠకుడికి మానవుడి సజీవపదనాన్ని ద్యోతకం చెయ్యాలి (సాహిత్యవ్యాసాలు). దీనిని బట్టి సాహిత్యంలో శిల్పసాధన ఎంత బాధ్యతాయుత మైందో తెలుస్తుంది.

విషయం విధానం రెండూ కలిస్తేనే రచన. విషయానికి తగిన కళాత్మకాభివ్యక్తి ఉండాలి. విషయం ఎంత అభ్యుదయకరమైనదైనా తగిన రూపంలో అభివ్యక్తం కానప్పుడు ప్రయోజనం నెరవేరదు గనక, వస్తువును గౌరవిస్తూనే రూపాన్ని కూడా కాపాడాలి రచయితలు. "Content is nothing more than the transition from form to content and form is nothing more than the transition from content to form" రూపం నుంచి వస్తువుగా మారడంకన్నా మరేమీకాదు. రూపం వస్తువునుంచి రూపంగా మారడంకన్నా మరేమీకాదు. అన్న హెగెల్ అభిప్రాయం రచనలో రూపం నిర్వహించే క్రియాశీలపాత్రను నిర్వచిస్తున్నది.

1.4.4 వస్తురూపాలు మార్పు : సాహిత్యం సామాజిక చైతన్యరూపాలలో ఒకటి. మానవుడు తన శ్రమతో సృష్టించిన కళ సాహిత్యం.. సాహిత్యం సామాజిక అవసరాల కోసమే పుట్టింది. సామాజిక అవసరాలు ఎప్పుడూ ఒక్క తీరుగా ఉండవు. అవి

వాడుకుంటాయి. సామాజిక అవసరాలు మారుతున్న కోట సాహిత్యంలోని వస్తురూపాలు కూడా మారురూ ఉంటాయి. వస్తురూపాలలో మార్పులు రాకుంటే మనకు ఇప్పుడున్నన్ని రచనలు, ఛందస్సులు, ప్రక్రియలు ఉండేవరావు అమలులో ఉన్న సామాజిక వ్యవస్థలను బట్టి సాహిత్యంలో వస్తురూపాలుంటాయి.

అతను సమాజంలో లేఖన సౌకర్యాలు లేవుగనక అప్పటి ప్రజలపాటడం కధలు లభ్యంచాను. అయినప్పటికీ అప్పటి సమూహజీవనమే వాళ్ళ సాహిత్యంలో వస్తువుఅయ్యిందని, దాని రూపం వాళ్ళ క్రమ రూపానికి అనుగుణంగానే ఉండి ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతారు. ఆ తర్వాత రాచరిక భూస్వామ్యవ్యవస్థ ఏర్పవడంతో సమాజం వర్ధనమాలమైంది. వర్గసమాజంలో వర్గ సాహిత్యం ఉంటుంది. అంటే రచయిత అందరి గురించి చెబుతున్నట్లు. అనిపించినా ఆ సాహిత్యం ఏదో ఒక వర్గ జీవితాన్నే చిత్రిస్తుంది. సాధారణంగా అధికారంలో ఉన్నవర జీవితం. వర్గసమాజంలో సాహిత్యవస్తువౌతుంది. ఆ వస్తువు లోని భావాలు అప్పటి అధికారవర్గాన్ని సమర్ధించేవిగా ఉంటాయి. -వస్తువును అనుసరించి ఉండే రూపం, ప్రక్రియ, అలంకారాలు, భాష అందుకనుగుణం గానే ఉంటాయి. వ్యవస్థలో రాజే సర్వస్వం గనక మన ప్రాచీన సాహిత్యంలో రాచరిక వ్యవస్తే ఎకైక వరుడు సామాన్యుల ఎక్కడ ఉన్నాది ఆ ప్రజలను అధికారవర్గానికి అనుకూలంగా మార్చడానికి త్రింపబడి ఉంటుంది నన్నయ్య భారతం మొదలు కొని గోపీనాథవెంకట కవి రామాయణం దాక 860 సంవత్సరాల ప్రాచీన తెలుగు సాహిత్యంలో పాల్కురికి సోమన, వేమన, పోతులూరి వీరబ్రహ్మంలాంటి వాళ్ళను మినహాయిస్తే తన కవులందరూ రాజరిక వర్ణవ్యవస్థను కీర్తించినవాళ్ళే మన పురాణేతిహాసాలు, ప్రబంధాలు, శరకాలు అన్నీ అవ్యవస్థనే కీర్తించాయి. ద్విపార, చతుష్పాద పద్యాలు, సీసపద్యం వంటి నియమాన్ని అతిక్రమించడానికి వీలుకాని దండస్సులు ఇప్పుడున్నాయి. అలంకారగ్రంథాలు వస్తుస్వీకరణలో గాని, భావుకతలోగాని, యతిప్రాసనియమాల్లోగాని రచయితకు స్వతంత్రం లేకుండా వేశాయి. సంకుసాల నృసింహ కవిలాంటి వాళ్ళు కవికి ఎంత శక్తి ఉందో గుర్తించినా, పింగళ సూదన లాంటి వాళ్ళు కల్పనా కథలు రచించిన అన్నమయ్యలాంటి వాళ్ళు పదాలు, తర్వాలు రచించినా అవి అప్పటి పాలకవర్గభావజాలాన్ని సమర్ధించేనేతప్ప వ్యతిరేకించేవికావు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆధునిక జీవితం వస్తువైంది. పారిశ్రామిక విప్లవం, ప్రెంచి విప్లవాలఫలితంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే భావాలు ప్రధాన సామాజిక లక్ష్యాలయ్యాయి. సమకాలిక జీవిత వాస్తవికత మారింది. పారిశ్రామిక నాగరికత ప్రభావంతో మారిన మానవ సంబంధాలు సాహిత్యవస్తువయ్యాయి. వ్యక్తిస్వాతంత్ర్యం ప్రధాన అంశమైంది. మానవహక్కులు వాటికోసం జరిగే పోరాటం, అధికారాన్ని ప్రశ్నించడం వంటివి ఈ వ్యవస్థలో సాహిత్యవస్తువులో భాగమయ్యాయి. భూస్వామ్యవ్యవస్థమాత్రం కాదు, ఆ వ్యవస్థను ప్రతిబింబించుక సాహిత్యాన్ని ప్రశ్నించడం కూడా ఈ వ్యవస్థలో సాహిత్య వస్తువు కావడం గమనార్హం. ఈ వ్యవస్థలో ప్రజల పాత్ర గుర్తింపుపొందింది గనక ప్రజల జీవితం సాహిత్యవస్తువైంది. ప్రజల ఆధ్యాత్మిక ఆలోచనల కన్నా వాళ్ళ భౌతికశక్తి - ఆధునిక సాహిత్య వస్తువులో ప్రధానాంశం.

ప్రాచీన సాహిత్యంలో ఏది చెప్పినా పద్యంలో చెప్పాలనే సిద్ధాంతం స్థానంలో ఢండో వైవిధ్యం ప్రక్రియావైవిధ్యం ఆధునిక సాహిత్యంలో ప్రధానమయ్యాయి. పద్యం కొనసాగుతున్నా, గేయం, వచనం, వర్గవ్యవస్థకుముందే పుట్టిందని.. భావించబడే పాట ఆధునిక కాలంలో ప్రాచుర్యం పొందాయి, మహాకావ్యాలస్థానంలో ఖండకావ్యం, మినీకవిత,

హైరు, వానీలు వంటివి వచ్చాయి. కథానిక, నవలలు వచ్చాయి. సంస్కృతంలో ఉండి, ప్రాంతీయ సాహిత్యాల్లో. కనుమరుగైన నాటకం ఆధునికసాహిత్యంలో ప్రాచుర్యం పొందింది. నవల నుంచి నవలిక, కథానిక నుంచి మినీ కథ, కార్టుకథ, కాలం కథ వంటి వివచ్చాయి.

ప్రాచీనాలంకారికులు వస్తుపరంగా రూపవరంగా విధించిన ఆంక్షలు ఆధునిక సాహిత్యంలో తెరమరుగయ్యాయి. రాజును కీర్తించిన సాహిత్యం ఆధునిక సాహిత్యంలో వ్యవస్థను ధిక్కరించింది. ప్రశ్నించింది. ప్రతిఘటించింది. ఆధునిక కాలంలో కూడా కొనసాగుతున్న వర్ణవ్యవస్థ అవశేషాలను ఇంకా ప్రశ్నిస్తూనే ఉంది. ఆధునిక సాహిత్యం స్త్రీలను అంగాంగవర్ణన చేసే ప్రబంధ ధోరణికి సమాధికట్టింది. ఇవాళ కిరోజాలు తుమ్మెదలబారులే కానక్కరలేదు, ముగ్గుబుట్ట వంటి తల అవుతున్నది. రాజులవేట కన్నా ప్రజాపోరాటం, శ్రమజీవన సౌందర్యం నేడు.

ప్రధానం) ఒకనాడు సాహిత్యంలో కనిపించని, కనిపించినా ప్రాధాన్యంలేని జనం నేరు ప్రధాన వర్ణనీయాంశాలవుతున్నారు.

ప్రాచీన సాహిత్యంలో ప్రధానాంశమైన అయితానాయక భావన ఇవాళ నామ మాత్రమైంది. లేదా అది ఒక వ్యక్తిని మహానుభావుని చేసే వ్యవస్థలోంచి సమష్టి బాధ్యతలను అమోదించే వ్యవస్థలో ఈ పరిణామం సహజం. ఉన్నత కులంలో పుట్టిన వాడే నాయకుడనే అభిప్రాయానికి కాలం చెల్లింది. దళితులు, స్త్రీలు, ప్రధానపాలుకున్నారు. స్త్రీ స్వాతంత్ర్యమతో "నవ సంస్కారమంత్రి" వంటి వాటిని నేటి సాహిత్యం తిరస్కరిస్తున్నది. నేటి దళితుడు ఆ ముక్తమాల్యదలో దాసరి కన్నా భీష్ముడు కన్యాశులు నాటకం నుంచి సాలభంజిక (రుప్పిలపద్మ) కరల దాకా కనిపించే స్త్రీలు ఆత్మవిశ్వాసం, ఆత్మ స్థైర్యం గల ఆధునికస్త్రీలు, వీళ్ళనెవరూ లతాంగులని విద్యాక్షులు, మాననేత్రలని, తన్వంగులని, చంచల క్షేత్రలని వర్ణించడంలేదు. కార్మికులు, కర్షకులు వాళ్ళత్రము నేటి సాహిత్యంలో

కీర్తనీయాంశాలయ్యాయి. ప్రబంధాల్లో నాయికల విరహాన్ని పెంచే దుర్మార్గుడుగా చూపింపబడిన చంద్రుడు ఆధునిక కవిత్వంలో ఎడారిలో కాళ్ళు తెగిన ఒంటరి ఒంచి (శ్రీశ్రీ) బియ్యారు.

సమాజంలో మార్పులు వచ్చినప్పుడల్ల సాహిత్యవస్తురూపాల్లో కూడా మార్పులు వస్తాయి. అయితే వస్తువులో మార్పువచ్చినంత ఖచ్చితంగా రూపంలో మార్పురాదు. కొత్తవస్తువు కొంతకాలం పాతరూపంలో కొనసాగి, మరికొంత కాలానికి రూపంకూడా మారుతుంది. ప్రాచీన సాహిత్యంలో రాచరిక వ్యవస్థ- పద్యం గ్రాంధికభాష వస్తురూపాలు. వలసపాలనతో భారతదేశంలో రాచరిక భూస్వామ్యవ్యవస్థ కదలవారింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రవేశించింది. ఈ కాలంలో వస్తువు మారింది. కొత్త రూపం వచ్చింది. అయితే పాతరూపం నశించి పోలేదు. కట్టమంచి రామలింగారెడ్డి గతించిన "ముసలమ్మ మరణము" వస్తుపరంగా ఆధునికరాయలున్న తొలి తెలుగు కావ్యం.

ఖండకావ్యం ఆధునిక రూపం - ప్రక్రియపరంగా అయితే ఆయన పద్యాలు రాయడం, వాటిని ప్రబంధ శైలిలో రాయడం వరకు ప్రాచీన రూపాన్ని కొన సాగించినట్టే. కందుకూరి వీరేశలింగంపంతులు నవల అనే ఆధునిక సాహిత్యప్రక్రియను తీసుకొని, వర్తమాన సమాజజీవితాన్ని చిత్రించాడు. అరకంగా రాజశేఖరచరిత్ర రూపపరంగానూ, వస్తురంగానూ ఆధునికం. కాని ఆ నవలలో గ్రాంధికభాషను వాడడం రూపపరంగా పాక్షికమైన

విశ్వనాధ సత్యనారాయణ వర్ణవ్యవస్థను కీర్తించాడు. జాషువావ్యతిరేకించారు. ఇద్దరూ పద్యాలనే రాశారు. హేతువాద భావాలను కలిగిన త్రిపుర పని రామస్వామి చౌదరి విశ్వనాథకు పోటీ రచనలు చేసి ఆధునికుడైనా పద్యాలు రాశాడు తెలంగాణా పోరాట కాలానికి వచనకవిత, పాట, గేయం వంటి ఛందస్సులు వచ్చినా. దాశరథి వర్మాలు రాశాడు. వన్నీ వస్తువు మారినా రూపం మాదనిస్థితిని తెలియజేస్తాయి. 'శ్రీశ్రీ లాంటి వాళ్ళు పాతపదాలను కొత్త అర్థాల్లో వాడుకుంటే, కొందరు ఆధునిక ప్రక్రియ అయిన సేవలను కధానిక ను సంప్రదాయ భావాలు, చెప్పడానికి ఉపయోగించుకున్నారు.

ఈ సమ్మిరిత సాహిత్య వ్యవసాయానికి కారణం, మన సమాజం గతంలోంచి పూర్తిగా బయటపడకపోవడం. మ్యైనిక సాంకేతిక రంగాల్లో ప్రగతి సాధిస్తున్నా సంప్రదాయ భావజాలాన్ని, కర్మకాండను వదులుకోని భారతదేశంలో ఈ వస్తురూపసాంకర్యం. ఇంకా చాలాకాలం కొనసాగుతుంది.

1,4,5 వస్తువు, రూపం రెండూ జీవిక ప్రతిబింబాలే :

సామాజిక దృష్టిగో సాహిత్యాన్ని పరిశీలించే వాళ్ళు కేవలం వస్తువునేరొక రూపాన్ని కూడా వాస్తవికతకు ప్రతిబింబంగా భావిస్తారు. రూపం వస్తువును నిలబెట్టే కేవల భౌతిక నిర్మాణం మాత్రమే కాదు, వస్తువులాగే రూపం కూడ జీవిత ప్రతిఫలనమే!. రూపం ఒక కళారూపానికి తలిన భౌతిక సాంకేతిక సాధనాల ద్వారా నిర్మించబడుతుంది. ఈ భౌతికసాంకేతిక సాధనాలకు అలంకారికత అవేగుణం ఉంటుంది అది వస్తువుకు బలం చేకూరుస్తుంది. రూపం కళకు సంబంధించిన భాషలోని అనేకాంశాలతో తయారవుతుంది. జలా తయారుకావడంలో వస్తువు ప్రభావం ఉంటుంది. అందువల్ల రూపం కేవలం బహర్ నిర్మాణంగా మిగిలిపోకుండా వస్తునిర్మాణమే అవుతుంది.

శాస్త్రీయనృత్యం ఉంది. దానిసుదీర్ఘచరిత్ర దానికి కొన్ని నిర్దిష్టమైన భంగిమల్ని రూపొందించింది. వాటికి విడివిడిగా అర్థం లేకపోవచ్చు. అయితే ప్రతిభంగిమకూ వస్తువును అభివ్యక్తం చేసే విధానం ఉంటుంది. కొన్ని భంగిమలు అనందాన్ని మరికొన్ని విషాదాన్ని ఇంకొన్ని ఉత్కంఠను వ్యక్తం చేస్తాయి. విడివిడికలికలు కలిసి సంపూర్ణనృత్యంగా రూపొంది ఒక భావాన్ని అలంకారికంగా అభివ్యక్తం చేస్తాయి. సంపూర్ణతృత్వంలో విడివిడి తమదైన వ్యక్తిగత అర్థాన్ని పొందుతాయి. అవి గొలుసుగా తయారై సంపూర్ణార్థాన్ని పొందుతాయి.

ఇక్కడ రూపం కేవలం కదలికల అకృతిమాత్రమే కాదు అందులోని ఆవేశస్వభావానికి నిర్మాణమౌతుంది.

వస్తువుకూడా రూపంతో కలిసి పోతుంది. వస్తువు రూపానికి వెలుపల దూరంగా ఉండదు. రూపంలో కలసిపోతుంది. అలా వస్తువు రూపాన్ని జీవిత ప్రతిఫలనంగా మార్చేస్తుంది. అయినా కళాత్మకరూపం దానంతట అదే జీవిత ప్రతిఫలనంకాదు. వస్తువుతో కలిసి జీవితాన్ని ప్రతిఫలిస్తుంది. రూపం కేవలం ఒక భావాన్ని సమగ్రం చేసేదికాదు, నిజానికి వస్తువును వాస్తవం చేస్తూ జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. అలా వస్తువు. రూపం రెండూ జీవితాన్ని ప్రతిబింబిస్తాయి. కారణం అవిరెండూ ఒకటి కావడమే.

ఇప్పుడు సాహిత్యంలోంచి ఒక ఉదాహరణ ద్వారా సాహిత్యంలోని వస్తుశిల్పాలు రెండూ సామాజిక జీవితానికి ఎలా ప్రతిబింబాలుగా ఉన్నాయో తెలుసుకుందాం. మహాభారతం విరాటపర్వంలో కీచకుడు సైరంధ్ర అందాన్ని గురించి సురేష్టకు వర్ణించి చెప్పే సందర్భంలో ఒక పద్యముంది.

* గండుమాలకు బట్టి కామబాణములతో గలసియాడెదు నట్టి కన్నుగవయు

బినకాండముల శిక్షదొరిగి తెదీగల మెచ్చుకయున్నట్టి మృదు కరములు చిగురులతో సంధిసేసి యంబుజముల పైనెత్తి చనునట్టి పద్ధతలములు కలకంఠముల చేత గఱచిన విద్య వీణల

కిచ్చునట్టి తిన్నని యెలుంగు స్త్రీని అంగాంగ వర్ణన చేయ్యడం సంప్రదాయ సాహిత్యంలో ఒక వస్తువు. భూస్వామ్య వ్యవస్థలో స్త్రీ భోగ్యవస్తువు. అది సాహిత్యంలో స్త్రీ అంగాంగ వర్ణనగా చోటు చేసుకుంది. విరాటరాజువావమరది కీచకుడు. రాచరికంతోపాటు రూపాభిమాని, నానాభరణ ధరణ కీలుడు, దుర్విదగ్ధుడు, బలగర్వితుడు అయిన సింహబలుడు. అధికారదర్పం, కండబలం, విలాసస్వభావం అన్నీ ఉన్నకీచకుడు ద్రౌపదిని వర్ణించిన తీరు ఈ పద్యం: స్త్రీలకండ్లను చేపలతోను, చూపులను కాముని బాణాలతోను, చేతుల్ని తామరతూడులు, బేతతీగల తోను, పాదాలను చిగురులు తామరలతోను, శ్రీకంఠస్వరాన్ని కోకిల కంఠస్వరంతో వీణానాదంతో పోల్చడం సంప్రదాయదృష్టి వదిసౌందర్యం. వస్తువు. ఆమె అవయవవిశేషాలకు ఉపమానాలు చెయ్యడం రూపం, ఉపమానాలను ఉపమానాలుగానే కాకుండా సామాజిక విశేషాలకు ఉపమానాలను లంకె పెట్టి పద్యం రాయడంతో వస్తువుతో పాటు రూపం కూడా సామాజిక జీవిత ప్రతిబింబమైంది.

మొదటిపారంలో సైరంధ్రికండ్లు గందుచేపలకు పుట్టి కాముని బాణాలతో అడుకుంటున్నాయని చెప్పాడు. కవి. ఒక శిశువు ఒక దంపతులకు పుట్టి, ఇతరులతో కలిసి ఆడుకోవడమనే సాంఘికాంశాన్ని ఇది సూచిస్తున్నది. రెండోపాదంలో సైరంధ్రిచేతులు తామరతూడుల శిక్షణలో పెరిగి లేతతీగల్ని లెక్కచెయ్యకుండా ఉన్నాయన్నాడు. అందం విషయంలో ఒకరు ఉన్నతస్థితిని చేరి, అహంకారంతో మరొకరిని లెక్కచేయని

సాంఘికాంశాన్ని ఇది సూచిస్తున్నది. మూడోపాదంలో సైరంధ్రి పాదాలు తిరుగులతో సంధిచేసికొని తామరలమీద దాడిచేస్తున్నారున్నారు. ఒక రాజు ఇంకొక రాజుతో సంధిచేసుకొని మరొకరాజు మీదికి దండెత్తే రాజనీతి ఇందులో సూచింపబడుతున్నది. నాలుగో పాదంలో ఆమె కంఠస్వరం కోకిలల దగ్గర చదువుకొని దానిని వీణలకు ఇస్తున్నదని అన్నాడు. ఒకరి దగ్గర చదువు కొని మరొకరికి దాన్ని దానం చేసే సామాజికాంశం ఇందులో సూచింపబడుతున్నది. ఈ రకంగా

వస్తువుతోపాటు రూపం కూడా సామాజిక స్వభావం కలిగుంటూ జీవిత ప్రతిబింబమౌతున్నది. "Materialist aethetics sees not only content but also form as the reflection of realit Form is not simply the material construction which consolidates and holds the content, it is, like content, a reflection of life" V.V. Vanslov- On content And Form In Art as a Reflection of Reality 1.4.6. సాహిత్యం వస్తురూపాల ప్రాధాన్యం సమన్వయం సాహిత్యంలో వస్తువు, రూపం రెండూ ప్రధానమే అయినా వాటిలో ఏరి ప్రధానమనే చర్చ జరిగింది. వస్తు రూపాలు రచనలో కలగలసి పోవడం గొప్ప రచన లక్షణం, వస్తువును మింగేసే రూపంగాని, బలహీన రూపంతో కూడిన వస్తువుగాని అందంగా ఉండవు. అలా ఉంచే రచన ప్రయోజనం నెరవేరదు. వస్తువు బలహీనంగా ఉండి. రూపం బలిసిపోయి ఉంటే బలహీనంగా ఉండే మనిషికి మోయలేని నగలు అలంకరించినట్లు ఉంటుంది. బలంగా ఉన్న మనిషికి పరిమిత అలంకరణలు అందం తెస్తాయి. "Form is of no value unless it is the form of its content" అన్నాడు కార్ల్ మార్క్స్ అందువల్ల వస్తువుకు తగిన రూపమే అరరణీయం శ్రీశ్రీ 70 వ జన్మ దినం సందర్భంగా ఆయన్ని మిత్ర బృందం ఇంటర్వ్యూ చేస్తూ ఒక ప్రశ్న అడిగారు. ప్రశ్న: కవులు బోసిగా విషయాన్ని ప్రజలకు చెప్పడమేనా? సంవిధానంతో కూర్చి చెప్పాలా? సంవిధానానికి ఎంత వరకు ప్రాధాన్యముంది?

జవాబు: ఎప్పుడూ వస్తునే ప్రధానం. ముందు వస్తువు ఆ తర్వాత సంవిధానం, నేనెప్పుడూ ఒక మాటంటూ వుంటాను. మీక్కావలసింది పంచదార, కాగితంలో కట్టినా అదే పంచదార, విస్తరాకులో కట్టినా అదే పంచదార కాని బిజినెస్మేన్ ఏంచేస్తాడు? పంచదారకన్నా ఖరీదైన హంగులు పెట్టి ఎట్రాక్టివ్గా పాక్ చేస్తాడు. ఆ పాక్ నీ చేత కొనిపిస్తాడు. నిజానికి నాక్కావలసింది పంచదార, నువ్వు కొనేది పంచదార, కొక్కిక్కు పాకెట్టులాంటిది. చలామణి కావడం కోసం వాడతాం. (70 వ జన్మ దినసంచిక 2.3.1980)

ఈ సమాధానంలో రూపాన్ని శిల్పం సంవిధానం అనే అర్థంలో వాడుతూ శ్రీశ్రీ వస్తుప్రాధాన్యాన్ని నొక్కి చెప్పారు. కొక్కిక్లు కొంత తక్కువ చేసి మాట్లాడినట్లుందిగాని ఆయన సంవిధానం గొప్పదన్న సత్యం ఆయనకూ తెలుసు. అలాగే రావిశాస్త్రిని వస్తురూపాలలో దీనికి ప్రాధాన్యత నివ్వాలంటారు? అని అడిగితే ఆయన చెప్పిన సమాధానం చెప్పే విధానంలో ఆకర్షణ వుండాలి. ఆయస్కాంత ఆకర్షణలా హృదయానికి హత్తుకుపోయే ప్రత్యేకత వుండాలి. అయితే రచయిత ఎలా చెప్తున్నాడు అనేదాని కంటే ఏమి చెప్తున్నాడు అనే దానికి ప్రాముఖ్యతనివ్వాలి.

(ఆంధ్రజ్యోతి 26:07,93) అని శ్రీశ్రీలాగే రావిశాస్త్రి కూడా సంవిధాన చక్రవర్తి అన్నది మరచిపోరాడు. వస్తువును బట్టే రూపం ఏర్పడుతుంది. రచనలో వస్తువుడే నిర్ణాయకపాత్ర. వస్తువుకి సామాజికుడికి మధ్య వారధి రూపం, వస్తువుకోసమే రూపం తప్ప, రూపం కోసం వస్తువు కాదు గుర్రం కోసం నాడా తప్ప, నారా కోసం గుర్రం కాదు కదా! అందువల్ల రచనలో వస్తువుకు ఎక్కువ ప్రాధాన్యముంటుంది. దీనికి తగినట్లుగా రూపముండాలి.

కట్టమంచి రామలింగారెడ్డి విద్యార్థిగా ఉన్నప్పుడు ముసలమ్మ మరణము అనే కావ్యం రచించాడు. అందులో

వర్షాలు బాగా కురిసి నీళ్ళతో నిండిన చెరువును వర్ణించాడు.

చలడుత్తుంగ మహోగ్రభంగ పటలీ సంఘట్టనాదాన ము జ్జుల కూలాగ్ర నటత్తరంగ రావ మంచన్మధ్య భాగ్భూమి ధృ తుల సంపాతి మహార్మికానికర నిర్ఘోషలనుగూడగా

నలరున్ ఘోర సరస్సు దిగ్వ్యదళన వ్యాపార పారీణమై

చెరువులో ఎత్తైన తరంగాలు వస్తున్నాయని వాటి ఆర్భాటాన్ని చెప్పడానికి ఈ పద్యం రచించాడు కవి. నిజానికి చెరువులోంచి వచ్చే అలలు ఈ పద్యంలో చెప్పినంత ఉధృతంగా ఉండవు. సముద్ర వర్ణనకుపయోగించ వలసిన భాషను చిన్న చెరువు వర్ధనకు ఖర్చు పెట్టాడుకట్టమంచి వస్తువును మింగేసే రూపం ఇలా ఉంటుంది. మనుచరిత్రలో హిమవన్నగవర్ణన (అటజని కాంచె భూమిసురు డంబరచుంబి శిరస్...) విరాట పర్వంలో సైరంధ్ర కీచకుని బెదిరించినతీరు (దుర్వారోద్యమ బాహు విక్రమ రసాక ప్రతాప స్ఫురత్) ఆ ముక్త మాల్యదలో మర్రిచెట్టు వర్ణన (కాంచెనైష్ణవుడరయోజన...) వంటిచోట్ల ఆ సమాసాలతో కూడిన రచన ఆ వస్తువులకు సరిపోయింది. ఒక తీవ్రమైన భావాన్ని, ఒక వస్తువైశాల్యాన్ని, దీర్ఘతను వర్ణించడానికి ప్రాచీన కవులు సుదీర్ఘ సమాసాలు వాడారు.

ఆ వస్తువులకు తగినట్లు కుదిరింది అందరికీ అర్థంకాకపోయినా,

ముగ్గుబుట్టవంటి తలా ముడుతలు తేరిన దేహం. కాంతిలేని గాజురళ్ళు / తనకన్నా శవం సయం (శ్రీశ్రీ, భిక్షావరీయసి) అన్నప్పుడున్నంత వస్తురూప సమన్వయం),

బ్రెయిన్లో బ్రెయిన్గాన్ / రెయిన్ ఆలోచనల బ్రెయిన్

స్పెయినల్ కార్డులో స్పెయిన్ / గూమితిమిరాలు చెరిపించి.

సైతాన్ మనల్ని పరిషించునపుడు (త్వమేవాహమ్ ఆరుద్ర))

అన్నప్పుడు కనిపించదు, రెండోదాంట్లో రూపం - ఆంగ్లపదాలు, ప్రాసలు-లో వస్తువును వెతికి పట్టుకోవాలి. అవసారానికి మించిన భావుకత ఎంత అనర్థదాయకమో, భావుకతా రాహిత్యం కూడా అంతే అనర్థం. "గంతకు తగిన బొంత అనే మాటను మనం విభిన్న సందర్భాలలో వాడుతుంటాం, సాహిత్య వస్తురూపాలు గంతకు

తగిన బొంతలాగా ఉంటే రచన గొప్పదవుతుంది.

1.47 సాహిత్యం వాస్తవికతకల్పన

సాహిత్యం సామాజిక వాస్తవికతకు ప్రతిబింబం అని సాహిత్యాన్ని నిర్వచించుకున్నాం. ఇందులో 'వాస్తవికత' అనే మాట ఉంది. వాస్తవికతకు కల్పన తోడైతే రచన సమగ్రమవుతుంది. వాస్తవానికి రచయిత ఆలోచన కలిస్తే వాస్తవికత అవుతుంది. మానవ జీవితం భౌతిక వాస్తవికత దాని ప్రతిఫలనం కళ లేదా సాహిత్యం, అందువల్ల ఇది ద్వితీయ వాస్తవికత అనబడుతుంది. "మనిషి చైతన్యం భౌతిక ప్రపంచాన్ని ప్రతిఫలించడమే కాదు దీనిని సృష్టిస్తుంది. కూడా" అంటారు లెనిన్, "ఉన్నది ఉన్నట్లు చెప్పడం కాకుండా దానితో పాటు ఒక నిర్దిష్ట పరిస్థితుల్లో కొన్ని సమాజ లక్షణాలు గల పాత్రలను పునఃసృష్టి చేయడం" వాస్తవికత అని ఏంజెల్స్ నిర్వచనం. సమాజంలోని అనేక మంది వ్యక్తులలో కనిపించే సాధారణ లక్షణాలను క్రోడీకరించి పాత్రలను సృష్టించడం సాహిత్యంలో వాస్తవికత అవుతుంది. రచయిత వాస్తవికతను ప్రతిబింబించాలి, పునర్నిర్మించాలి, పునఃసృష్టించాలి అంటాడు మాక్సిం గోర్కి, కళాకారులు, రచయితలు ఇంతపని చెయ్యాలంటే వాళ్ళకు కొంత మౌలికమైన సామగ్రి కావాలి. అది సమాజంలో లభిస్తుంది. సమాజంలో లభించే సామగ్రి ఒక వాస్తవం. వాస్తవం దానంతట అది సాహిత్య వస్తువు కాదు. అది వాస్తవికతగా మారి సాహిత్య వస్తువౌతుంది. వాస్తవం రచయిత మానసిక ప్రపంచంలోకి పోయి అక్కడ అంతర్మథనానికి లోనై. వాస్తవికతగా బయటకి వచ్చి రచనలో ప్రవేశిస్తుంది.

వాస్తవికత రెండు రకాలు 1. సవిమర్శక వాస్తవికత. 2. సోషలిస్టు వాస్తవికత, సవిమర్శక వాస్తవికతావాదం: రాచరిక వ్యవస్థ తెరమరుగవుతూ పెట్టుబడి దారీవ్యవస్థ అభివృద్ధి చెందుతున్న సంధి దశలో సాహిత్యంలో ప్రవేశించింది.. పతనమై పోతున్న రాచరిక వ్యవస్థలోనూ దానితో సంఘర్షిస్తూ పురోగమిస్తున్న పెట్టుబడిదారీ వ్యవస్థలోనూ కనిపించే సామాజిక వైరుధ్యాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తూ సవిమర్శక వాస్తవికత వచ్చింది. దీనికి బాల్జాక్ అనే ఆయన ప్రతినిధి. ఈయన దృష్టిలో ప్రపంచాన్ని యధాతధంగా, జీవిత వాస్తవాన్ని కళావాస్తవంగా చిత్రీకరించడమే రచయిత బాధ్యత. ఈ దృష్టితో సామాజిక పరిస్థితులను వాస్తవంగా కళ్ళకు కట్టినట్లు అందంగా సాహిత్యంలో ప్రతిబింబించిన మహా రచయితలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారు. బాల్జాక్, సెర్వాంటెడేశ్, గెథె, షేక్ స్పియర్, పుష్కిన్, తోలెస్తాయ్. రోమారోలావంటివాళ్ళు ఇందులో ప్రసిద్ధులు. తెలుగులో గురజాడ సవిమర్శక వాస్తవికతకు ప్రతినిధి

సవిమర్శక వాస్తవికతకు ఒక పరిమితి ఉంది. ఇది ఒక కాలం వాటి సాంఘిక సమస్యలను ప్రపంచ దృష్టికి తమ కళానైపుణ్యం ద్వారా ప్రదర్శించగలుగుతుంది. కాని ఆ సమస్యలోంచి సమాజాన్ని మార్చగల క్రియాశీల కార్యక్రమాన్ని రూపొందించి సూచించదు. అంటే

సమస్యను విమర్శనాత్మకంగా ఆవిష్కరించేవరకే పరిమితమౌతుంది. సవిమర్శక వాస్తవికత దాని పరిష్కారం జోలికి పోదు. ఎవరైనా రచయితలు పరిష్కారం జోలికి పోయినా దానిని భగవంతునికో యాదృచ్ఛిక సంఘటనలతో, రాజీధోరణికో, ఆత్మహత్యలతో వదిలివేస్తారు.

అలా కాకుండా సమాజాన్ని సమస్యల సుడిగుండంలోంచి బయటపడే శాస్త్రీయ మార్గాలను చూపేది పోవలిస్తు వాస్తవికత. లోపం ఎక్కడుంది? ఏమి చేయాలి? అనే ప్రశ్నలకు సమాధానం చెబుతుంది సోషలిస్టు వాస్తవిక ఇది. సమాజాభ్యుదయానికి ప్రగతిశీల కార్యాచరణను అందిస్తుంది. లెనిన్ ప్రతిఫలను సిద్ధాంతంలోంచే సోషలిస్టు వాస్తవికత పుట్టుకొచ్చింది.

మానవుని సమస్యలను సమస్యలుగా విమర్శనాత్మకంగా సాహిత్యంలో చిత్రిస్తే అది విమర్శక అవుతుంది. మనిషిని క్రియాశీలునిగా చెయ్యడానికి సమస్యల పరిష్కారం దిశగా నడిపిస్తూ రచన చేస్తే అది సోషలిస్టు వాస్తవికత అవుతుంది.

వాస్తవికతను ఆకర్షణీయంగా రమణీయంగా చేయడానికి రచయిత ప్రదర్శించే నైపుణ్యం కల్పన, ఒక

రకంగా వస్తువు వాస్తవికత అయితే, రూపం కల్పన అవుతుంది. అలంకారంలో ఉపమేయం వస్తువు, ఉపమానం. రూపం. రూపమెప్పుడూ కల్పనే కల్పనలోనూ వాస్తవికత ఉంటుంది. వాస్తవికతలోనూ కల్పన ఉంటుంది. అలా కాకపోతే రచన రాణించదు. సమాజంలో మంచి చెడులు ఉన్నాయి. ఇవి వాస్తవాలు. వీటిలో మంచికి దేవుళ్ళను, చెడుకు రాక్షసులను ప్రతినిధులుగా రెయ్యడం కల్పన దేవుళ్ళను ప్రసన్నరూపులుగా, రుజువర్తనులుగా చేసి రాక్షసులకు క్రూర రూపులుగా, దుష్టవర్తనులనుగా చేయడం కల్పనకు కల్పను సాహిత్యం వాస్తవికతా కల్పనల సంగమం. వాస్తవికత పట్ల సమాజాన్ని జాగృతం చెయ్యడానికి కల్పన

అవసరం. కల్పనాత్మకత ద్వారా జీవితాన్ని సుందరమూ సుఖవంతము చేసుకోవడానికి వాస్తవికతే పునాది.

చదవవలసిన పుస్తకాలు

1. త్రిపురనేని మధుసూదనరావు సాహిత్యంలో వస్తు శిల్పాలు

2. బి. సూర్యసాగర్: సాహిత్యం - సౌందర్యం

3. Progress Publishers, Moscow : Marxist Leninist Aesthetics and Arts.

4. Avnir zis: Foundations of Marxist Aesthetics

5. శ్రీశ్రీ : ప్రజ 6. పాపినేని శివశంకర్ : సాహిత్యం- మౌలికభావనలు:

క్రింది ప్రశ్నలకు లఘు సమాధానాలు రాయండి..

1. సాహిత్యం - వస్తువు

2. సాహిత్యం రూపం

3. సాహత్యం - వస్తువులో మార్పు

4. సాహిత్యం రూపంలో మార్పు

5. సాహిత్యం సామాజిక జీవిత ప్రతిఫలనం

6. వాస్తవికత - కల్పన

క్రింది ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు రాయండి.

1. సాహిత్యంలో వస్తు రూపాలను నిర్వచించి వాటి మధ్యగల సంబంధాన్ని పరిశీలించండి.

2. సాహిత్య వస్తు రూపాలలో మార్పుల్ని విశ్లేషించి అవి సమాజ జీవితంలోని మార్పులతో ఎలా ముడిపడి ఉంటాయో చెప్పండి.

3. సాహిత్యంలోని వాస్తవికతా కల్పనల సమన్వయాన్ని సోదాహరణంగా వివరించండి.

4. ప్రజా సాహిత్యంలో వస్తురూప ప్రత్యేకతను పేర్కొనండి.

5. మీరు చదివిన కావ్యమో, నవలో, నాటకమో, కథానికో ఆధారంగా వస్తు శిల్పాలను విశ్లేషించి చూడండి.

సాహిత్యం భిన్నభావనాతత్వం

ఈ యూనిట్లో మీరు నాలుగు పాఠాలు అభ్యసిస్తారు.

శ్రీ సాహిత్య సామాజిక వైజ్ఞానికశాస్త్రాల- సాహిత్యం ఉద్యమాలు, ధోరణులు,

3. సాహిత్యం - సంప్రదాయం, ప్రయోగం, సమకాలీనత, ఆధునికత

4) సాహిత్యం అస్పష్టత, సంక్లిష్టత, స్తబ్ధత, అశ్లీలత, పరాయీకరణ

'ఈ నాలుగు పాఠాలు చదువుకునే సరికి మీరు సాహిత్యానికి సంబంధించిన బాదాపు పన్నెండు భావనలు అవగాహనకొస్తాయి. సాహిత్య సృష్టిలోను, సాహిత్యాధ్యయనంలోను ఈ భావనల పరిజ్ఞానం ఎంతో ఉపకరిస్తుంది. సాహిత్యాన్ని ఒక ఎడతెగని పాయగా అధ్యయనం చెయ్యడానికి, సాహిత్య చరిత్ర రచనలో, సాహిత్య విమర్శలో ఎదురయ్యే సందేహాల

నివృత్తికి, సాహిత్య పరిణామంలోని కొండ మలుపులను అర్థం చేసుకోడానికి ఈ పాఠాలు కరదీపికలుగా ఉపయోగపడతాయి. మొదటి యూనిట్లోని నాలుగు పాఠాలతో నాలుగు పాదాలను కలుపుకుంటే సాహిత్య ప్రక్రియ స్వరూప స్వభావాలు చాలా వరకు తెలుస్తాయి. కొత్త దృష్టితో సాహిత్యాన్ని సమీపించడానికి, సాహిత్య విమర్శలో ఆధునిక పద్ధతుల్ని అనుసరించడానికి ఈ పాఠాలు సహకరిస్తాయి.

సాహిత్య - సామాజిక వైజ్ఞానిక శాస్త్రాల సంబంధం

ఉద్దేశం :

ఈ పాఠంలో సాహిత్యానికీ సామాజిక వైజ్ఞానిక శాస్త్రాల సుధ్యగల సంబంధాన్ని పరిచయం చెయ్యడం ఉద్దేశం. సాహిత్యం, శాస్త్రం ఈ రెండూ ఒకటేనా. భిన్నమైనవా? వీటి కర్తవ్యాలు సమానమా భిన్న? ఇవి పని చేసే, విధానంలో ఏదైనా తేడాలున్నాయా? జ్ఞాన ప్రచార సాధనాలుగా ఈ రెండింటి మధ్యగల పరిమితులేమిటి? మొదలైన అంశాలు ఈ పాఠంలో తెలుసుకుంటారు. వీటిని తెలియజేయడమే ఈ పాఠ ప్రధానోద్దేశం

- సాహిత్యం, శాస్త్రం- ఈ రెండు భిన్నమైన రెండు రంగాలుగా కనిపిస్తున్నాయి. శాస్త్రాన్ని 'సైన్సు' అని ఆంగ్లంలో వ్యవహరిస్తాం. ఈ రెండూ సత్యానికి రెండు పార్శ్వాలని ఒకవాదం. ఇవి రెండూ భిన్న ధ్రువాలు, పరస్పర విరుద్ధమైన ధ్రువాలు అని మరొక అభిప్రాయం. సి.పి. స్నో అనే పాశ్చాత్య విమర్శకుడు "రెండు సంస్కృతులు" అనే వ్యాసంలో సాహిత్యం శాస్త్రం వేరే వేరు అని భావించే వాళ్ళ విచిత్ర ప్రవర్తనను వివరంగా వర్ణించాడు. సి.పి.స్నో చదువుకున్నది. సైన్సు అయినా ప్రవృత్తి మాత్రం రచనా వ్యాసంగం ఇంగ్లండులో ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం, కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయం - అని రెండు ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాలున్నాయి. మొదటిది కళలకు, రెండవది సైన్సుకు కేంద్రంగా పేరుపడ్డాయి. ఆయన రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అటూ ఇటూ ముప్పై సంవత్సరాలు పని చేశారు. అప్పుడే ఆయనకు ఏదైనా రాయాలనే అభిలాష కూడా బలంగా కలిగింది. ఆయన పగలంతా శాస్త్రవేత్తలతో కలిసి పని చేసేవాడు. రాత్రిపూట కొందరు సాహితీ మిత్రులతో కలసి ఉండేవాడు. ఆయనకు ఇటు శాస్త్రవేత్తలలోను, అటు రచయితలలోను సన్నిహిత మిత్రులుండే వాళ్ళు. అలా శాస్త్రవేత్తల నుండి రచయితల దగ్గరికి, రచయితల నుండి శాస్త్రవేత్తల దగ్గరికి తిరుగుతున్న సమయంలోనే వాళ్ళ మాటలు, చేష్టలు- ఆయనలో రెండు సంస్కృతులు' ఆలోచనను. కలిగించాయి. అంటే సాహిత్య సంస్కృతి, సైన్సు (శాస్త్ర) సంస్కృతి అని, ఇది స్నో అభిప్రాయం కాదు. రచయితలు. శాస్త్రవేత్తల ప్రవర్తనలో ఆయనకు గోచరించిన అభిప్రాయం. ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని రచయితలు, విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్తలు మేధస్సులో సమానులు, సాంఘికంగా సమానులు, సాంఘిక మూలంలోనూ సమానులు..అంతేకాదు అందరి ఆదాయమూ సమానమే. అయితే ఇద్దరి మధ్య నోటిమాటలే ఆగిపోయాయి ఇదంతా చెబుతూ స్నో కళాకారులు శాస్త్రవేత్తలకు మధ్యగల వైరుధ్యాన్ని ఒక ఉదాహరణతో స్పష్టం

చేశాడు. 1890 లో అన్సిపోర్ట్ విశ్వవిద్యాలయం నుంచి ఒక మంచి రచయిత - ఎ.ఎల్. స్మిత్ కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉపన్యసించడానికి వెళ్ళాడు. స్మిత్ వైస్ చాన్సలర్కు కుడి వైపున కూర్చున్నారు. చుట్టూ ఇతర సభ్యులు కూర్చున్నారు. వాళ్ళంతా శాస్త్రవేత్తలు, వాళ్ళందరూ చర్యల్లో పాల్గొనాలని స్మిత్ భావించాడు. అయితే ఆ శాస్త్రవేత్తల ముఖాలన్నీ ఆయనకు ఏమాత్రం ప్రోత్సాహకరంగా కనిపించలేదు. స్మిత్ తనదైన ఆక్స్ఫర్డ్ శైలిలో సుహృద్భావంతో ఎదురుగా ఉన్న శాస్త్రవేత్తతో ఏదో మాట్లాడాడు. అతడు వెంటనే ఒక పందిమూలుగులాగా మూలిగారు. వెంటనే ఇంకొక శాస్త్రవేత్త మరొక శాస్త్రవేత్తతో "అతడు ఏమి మాట్లాడుతున్నాడో నీకు అర్థమైందా? నాకు మాత్రం ఏమీ అర్థం కాలేదు" అని ఎగతాళి చేశారు. కళను గురించి గంభీరంగా మాట్లాడాలనుకున్న స్మిత్ ఈ వాతావరణం చూచి దీలాపడిపోయాడు. ఈ పరిస్థితిని గమనించిన వైస్ చాన్సలర్ స్మేత్ గారూ! వాళ్ళు గణిత శాస్త్రజ్ఞులు, వాళ్ళను పట్టించుకోకండి" అని ఓదార్చాడు. ఈ ఉదాహరణనిచ్చి, మేధో జీవితం రెండు ధ్రువాలుగా చీలిపోయి ఉంది ఒకటి కళాద్రువం రెండు సైన్సు ధ్రువం అంటూ నిజానికి ఇలా చీలి పోవలసిన అవసరం లేదు అని అభిప్రాయపడ్డాడు. న్నో రాసినవ్యాసమంతా చదివితే అప్పటి రచయితలకు శాస్త్రవేత్తలకు మధ్య అసహనం, ద్వేషం ఉచ్చ స్థితికి చేరుకున్నట్లు అర్థమౌతుంది. అయితే హెచ్. కార్ 'చరిత్ర అంటే "ఏమిటి?" అనే గ్రంధంలో చెప్పిన విషయాన్ని అర్థం చేసుకుందాం. Scientists, social series and historians are all engaged in different branches of the same study. The study of man and his environment of the effects of man on his environment and of his environment on man. The object of the study is the same: to increase marks understanding of and mastery over, his environments? ergandin సామాజిక శాస్త్రజ్ఞులు, చరిత్రకారులు అందరూ ఒక అధ్యయనాంశంలోని భిన్న శాఖల్లో పని చేస్తున్నారు. మనిషి అతని పరిసరాలు, తన పరిసరాల మీద మనిషి ప్రభావాలు, అతనిపై పరిసరాల ప్రభావాలు, మనిషి తన పరిసరాలను అర్థం చేసుకోవడంలో అవగాహనా శక్తిని పెంచడం, అంతే కాక ఆ విషయంలో ఆరి తేరడం - ఇది అందరూ కలిసి చేస్తున్న పని అని అర్థం.

చరిత్ర కళా, శాస్త్రమా? అనే చర్చకూడ జరిగింది ఒకప్పుడు శాస్త్రాల మధ్య పరస్పర సంబంధముంది. చరిత్ర యొక్క సామాజికత, సాంఘిక - సామాజిక శాస్త్ర చరిత్ర, ఆర్థిక శాస్త్ర చరిత్ర, వైజ్ఞానిక శాస్త్రాల చరిత్ర, ఆర్థిక శాస్త్ర సామాజికత, అలాగే సాహిత్య చరిత్ర, కళాచరిత్ర, సాహిత్యంలో సామాజికత, సాహిత్యంలో వైజ్ఞానికత, ఇలాంటి మాటలన్నీ పోగు చేసుకున్నప్పుడు శాస్త్ర సాహిత్యాల మధ్య గల సంబంధం అర్థమౌతుంది. ఈ నేపథ్యంలో సాహిత్యానికి సామాజిక వైజ్ఞానిక శాస్త్రాలకు మధ్యగల సంబంధాన్ని అధ్యయనం చేద్దాం.

21.2 సాహిత్య శాస్త్రం.

సాహిత్యం, శాస్త్రం ఈ రెండూ సత్యానికి రెండు ముఖాలుగా చెప్పుకోవచ్చు. పైకి పరస్పర విరుద్ధాంశాలుగా కనిపించే ఈ రెండూ గమనంలో విరుద్ధంగా కనిపిస్తూ గమ్యంలో ఒకటే- ఆరే సత్య ప్రకటన ప్రకృతిని, ప్రపంచాన్ని అర్థం చేసుకోడానికి సాహిత్యం, శాస్త్రం రెండూ అవసరమే. ఈ రెంటిలో ఏ ఒక్కటి లోపించినా మన ప్రపంచావగాహనలో లోపం

ఏర్పడుతుంది. కళ, యధార్థం పూర్తిగా వేరు వేరని ఫ్రాయిడియన్లు అంటారు. అది నిజం కాదంటారు. కె.వి. రమణారెడ్డి (మార్క్సిస్టు కళా సాహిత్య సిద్ధాంతాలు). అదే సమయంలోనే ఆయన "శాస్త్రానికి కళకూ భేదం ఉంది గానీ ఉభయ సాధారణ విషయం కూడా ఉంది" అంటూ "విజ్ఞాన శాస్త్రానికి కళకూ ప్రపంచ వాస్తవంతోనూ మనిషితోనూ.. ప్రమేయం ఉంది" అని స్పష్టంచేశారు. వల్లంపాటి వెంకట సుబ్బయ్య" జీవితాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించే. విధానాలలో ముఖ్యమైనవి. సాహిత్యం, సైన్సు, మనిషికి మనిషికి మనిషికి సమూహానికి, ఒక సమాహానికి మరొక సమూహానికీ మధ్య ఉన్న ఉండవలసిన సంబంధాన్ని అర్థం చేసుకోవటానికి సాహిత్యం ప్రయత్నిస్తుంది. మనిషికి ప్రకృతికీ మధ్య ఉన్న సంబంధాన్నీ, మానవుడు ప్రకృతిని అర్థం చేసుకుంటూ, తన జీవితాన్ని సుఖమయం చేసుకుంటా వచ్చిన విధానాన్ని అర్థం చేసుకోవటానికి సైన్సు ప్రయత్నిస్తుంది" అని విశ్లేషించాడు. (విమర్శాశిల్పం) సూర్యసాగర్ విజ్ఞాన శాస్త్రం, కళలు రెండూ మానవ చైతన్య రూపాలు. వాస్తవికతపట్ల చైతన్యయుతమైన అవగాహనను పెంపొందిస్తాయి.

అయితే అవి పరిశోధించే రంగాలు, అవలోకించే తీరు, వ్యక్తీకరించే విధానం విభిన్నమైనవి" అన్నారు. సాహిత్యం. సౌందర్యం)

ఈ అభిప్రాయాలను పరిశీలించినప్పుడు మనం మొదట చెప్పుకున్నట్లు సత్యాన్ని సైన్సు, సాహిత్యం తమ తను మార్గాలలో బహిర్గతం చేస్తాయన్న వాస్తవం రుజువౌతుంది.

వాస్తవాన్ని, నిజాన్ని, కంటికి కనిపించే విషయాన్ని, ఆలోచనకు వచ్చే విషయాన్ని, పరిశోధించి తెలుసుకున్న. విషయాన్ని సత్యం అంటాం. ప్రఖ్యాత మార్పీయ సాహిత్య విమర్శకుడు క్రిస్టోఫర్ కాన్వెల్ సత్యాన్ని గురించిన అభిప్రాయాలిలా ఉన్నాయి. "1. ఆలోచనా రంగంలో మనిషి - ప్రకృతి మధ్య జరిగే ఘర్షణీ వాస్తవికత లేదా సత్యంగా.. ప్రతిబింబిస్తుంది. 2. ప్రకృతి మానవుని పోరాట ఫలితంగా లభించిన ఉత్పత్తియే సత్యం. 3. దృగ్విషయాలలోని కార్యకారణ సంబంధాల జ్ఞానమే సత్యం. 4. సత్యం లక్షలాది వ్యక్తుల అనుభవాలతో సంఘటితమౌతుంది. 6. శ్రమయొక్క ఉత్పత్తియే

సత్యం 6. సహ జీవనం యొక్క ఉత్పత్తి సత్యం, 7. సత్యం భాష యొక్క ప్రకటన. అభ్రమ-వాస్తవం) వీటన్నిటినీ అర్థం చేసుకుంటే సత్యం మనిషి ప్రకృతిలోంచి తన శ్రమద్వారా కనుగొన్న నిజమని అర్థమౌతుంది. మానవుడు నిరంతరాన్వేషి ప్రకృతిని, అందులో భాగమైన ప్రపంచాన్ని, ఆ ప్రపంచంలోని అనేక పార్శ్వాలను మానవుడు నిరంతరం అన్వేషిస్తూ, సృష్టి-ప్రకృతి రహస్యాలను, ప్రపంచ చరిత్రను, మానవుని ఆచరణలను వాటిలోని సాఫల్య వైఫల్యాలను తెలుసుకుంటూ వస్తున్నాడు. తాను కనుగొన్న ఫలితాలను ప్రకటిస్తున్నారు. దానికే సత్యమంటున్నాం..

2.1.2.2. శాస్త్రం (సైన్సు) :

ప్రకృతి అందులో భాగమైన ప్రపంచంలో ఉన్న అంశాల మధ్య జరుగుతున్న సంఘటనల మధ్య సంభవిస్తున్న పరిణామాల మధ్యగల కార్యకారణ సంబంధాలను వివరించేది శాస్త్రం

(సైన్సు) అంటే ఒక సత్యాన్ని, దాని వెనక గల హేతుబద్ధతను వాస్తవికంగా వివరించేది శాస్త్రం. "జ్ఞానేంద్రియాల సహాయంతో తెలుసుకున్న దృశ్యమాన ప్రపంచ జ్ఞానంపై మానవుని స్వేచ్ఛా ప్రకటనే శాస్త్రం (సైన్సు)" అన్నారు క్రిస్టోఫర్ కాడ్వెల్ (భీమ-వాస్తవం) అంతే కాదు "దృగ్విషయాలు ప్రపంచ లేక బాహ్యావాస్తవికతయే శాస్త్రం" "సాధారణ దృశ్యమాన ప్రపంచం వాస్తవమైనది. సత్యమైనది. ఈ వ్యక్తీ కరణమే సైన్సు" అని నిర్వచిస్తూ, కాడ్వెల్, దానిని ఒక ఉదాహరణలో స్పష్టం కూడా చేశారు. "ఆకాశంలో గద్దను చూసిన పిల్లలకోడి ఒక కేక వేస్తుంది. పిల్లలు పరుగెత్తి గడ్డిలో దాక్కుంటాయి. ప్రమాదాన్ని సూచించే యీ కూతకూడా పిండరూపంలో శాస్త్రమే. సహజ బుద్ధితో ప్రమాదం నుండి తప్పించుకోవడం శాస్త్రం కాదు. ప్రమాదకరమైన జంతువును చంపడానికి వల లేదా బోను తయారు చేయడమైనా, సంఘటితమై వెనుకనుండి దాడిచేయడం వంటివి. మాత్రమే

మారతాయి" (పైగ్రంధం) అంటే మనిషి గాని మరో ప్రాణిగాని తమ జీవితం నిరపాయంగా సుఖంగా కొనసాగడానికి ఒక్క మాటలో తమ మనుగడకు అవసరమైన సాధనాలను అన్వేషించి కనుగొనడం, వాటిని ఉపయోగించుకోవడం. శాస్త్రమని అర్థమౌతుంది. భూమిని దున్నడానికి నాగలిని కనుగొనడం, 'నాగలిని తయారు చేయడానికి కత్తి, గొడ్డలి, బాడిసె, రంపం వంటి వాటిని కనుగొనడం కర్రును చెయ్యడానికి కొలిమిని కనిపెట్టడం, కొలిమిని మండించడానికి చక్రం, తాడు, తూములను అనుసంధానం చేసి బొగ్గుల్ని మండించి, సుత్తిని ఉపయోగించడం, నాగలిని పశువులతో లాగించడం, భూమిని గడ్డలు లేకుండా చదును చెయ్యడం, ఎరువు వెయ్యడం, వారు పోసి, వారును పెరికి పొలంలో నాటడం, కలుపు మొక్కలను తొలగించడం, సస్యరక్షణ చర్యలు తీసుకోవడం, పంటపండే దాకా నీళ్ళు పెట్టడం, కోత కోయడం, పంట నూర్పిడి చెయ్యడం ఈ సమస్తమూ శాస్త్రమే. ఈ రకంగా ఇటుకలు తయారు చెయ్యడం, ఇల్లు - కట్టడం, అన్నం వండడం, సమస్త జీవితమే శాస్త్రం అవుతుంది. శాస్త్రం కానిదేదీ జీవితంలో కనిపించదు.

ఈ శాస్త్రాన్ని విజ్ఞాన శాస్త్రమని, సామాజిక శాస్త్రమని రెండు రకాలుగా విభజించారు శాస్త్రకారులు. భౌతిక, రసాయనిక, జంతు, వృక్ష, భూగర్భ, ఖగోళాది శాస్త్రాలు వైజ్ఞానిక శాస్త్రాలు, చరిత్ర, రాజనీతి, సాంఘిక, మనస్తత్వ ఆర్థికాది శాస్త్రాలు సామాజిక శాస్త్రాలు. "Physical sciences covers astronomy, Physics, Chemistry and

abbed sciences from antiquity to modern times" (Encyclopaedia Vol-9 P-978) Social Scices comes the disciptimes that deal with uses behaviour in its social and cultural aspects-Economics Pos Sence, Sociology, Social and Cultural anthropology, social psychology and social and

అప్పుడు కొన్ని వైరిక సామాజిక శాస్త్రాల నిర్వదనాలను పరిశీలిద్దాం. ఆ తర్వాత వాటికి సాహిత్యానికి మధ్య గల సంబంధాన్ని ఉదాహరణలతో పరిశీలిద్దాం..

trabajo Political science is the science which is concern with the state, which endeavours to understand and comprehend the sate in its fundamental conditions, in its essential

tur, its various forms and manifestations and its developments (Blunt schti) rate ego శాస్త్రం, రాజ్యాన్ని దాని ప్రాథమిక నియమాలను, దాని స్వభావాన్ని, భిన్నరూపాలను, దాని అభివృద్ధిని వివరించటానికి ప్రయత్నిస్తుంది.

ege ego Economice, the study of the creation and distribution of wealth, of the behaviou of prices and the forces that determine rational income and employment (Encyclopaedial Britanica Vol-3, P-779) నవదృష్టి. పంపిణీ, ధరచనల తీరు. జాతీయాదాయ నిర్వహణల నిర్ణయాత్మక శక్తులను అధ్యయనం చేసేది.

ఆర్థిక శాస్త్రం చరిత్ర : ఒక తరం తాను సంపాదించిన కౌశలాన్ని నేర్చుని ముందు తరానికి అందివ్వటం వల్ల వచ్చే ప్రగతి చరిత్ర" (ఇ హెడ్ కార్) అని ఉదాహరించిన రామిల్లథాపర్ ఇచ్చిన నిర్వరనమిది" మన పూర్వులు ఒకనాడు ఏలా జీవించారు. అలా ఎందుకు జీవించారు. ఏ అవరోధాన్ని ఎదుర్కొన్నారు. ఆ అవరోధాల్ని ఎలా అధిగమించారు అనేది అవగాహన చేసుకోడానికి చేసే ఒక ప్రయత్నల చరిత్ర. (తరతరాలభారత చరిత్ర)

o go: Physics may be defined broadly as the investigation of the properties of matter and energy (Encyclopaedia Britannica Vol-22, P-313) పదార్థం, శక్తి వీటి నిష్పత్తులను లేదా ప్రమేయాలను పరిశోధించేది విస్తృతార్థంలో భౌతిక శాస్త్రం.

రసాయన శాస్త్రం Chemistry is a branch of science concerned with the study of the structure and composition of the different kinds of matter, the changes which matter may undergo and the phenomena which occur in the course of the changes.

(గ్రంథం Vd-6, P-220]

అనేక రకాల పదార్థం యొక్క నిర్మాణం, మిశ్రమాలు, పదార్థం పొందే మార్పులు, ఆ మార్పులు వచ్చే విధానం: - వంటి వాటిని అధ్యయనం చేసేది రసాయన శాస్త్రం.

అలాగే కణాలలో హరితాన్ని కలిగి ఉండి స్వయంగా ఆహార పదార్థాలను తయారు చేసుకుంటూ నీటిలోనూ.. నేలపైనా జీవించే మొక్కల శరీర నిర్మాణం, ప్రత్యుత్పత్తిని గురించి చెప్పేది వృక్ష శాస్త్రమని, భూమి మీద నీటిలో గాలిలో నివసిస్తూ ప్రత్యుత్పత్తి పోషణ కావించే జీవుల దేహ నిర్మాణం, వాటి వైవిధ్యం గురించి చర్చించేది జీవశాస్త్రమని

ఈ నిర్వచనాలను అర్థం చేసుకుంటే వైజ్ఞానిక శాస్త్రాలన్నీ ప్రకృతికి సంబంధించినవైతే, సామాజిక శాస్త్రాలు ప్రపంచానికి సంబంధించినవి. రెండూ మనిషి జీవితాన్ని ఆవరించి ఉంటాయి. రెండింటినీ మనిషే రూపొందిస్తున్నాడు.

2.1.2.3 సాహిత్యం 1

సాహిత్యం ఒక కళ. ఇది ఒక సామాజిక చైతన్యరూపం, రాజనీతి, చరిత్ర, నీతిశాస్త్రం, న్యాయ శాస్త్రం వంటివి. కూడా సామాజిక చైతన్యరూపాలే. సామాజిక వాస్తవికత అయిన ఆర్థిక వ్యవస్థ పునాది అయితే సామాజిక చైతన్య

రూపాలన్నీ ఉపతల అంశాలు, ఇవి పునాదినే ప్రతిబింబిస్తాయి. అందువల్ల ఇతర సామాజిక చైతన్య రూపాలలాగే.

కలలో ఒకటైన సాహిత్యం కూడా పునాది అయిన ఆర్థిక వ్యవస్థను ప్రతిఫలిస్తుంది. ఈ క్రమంలో వైజ్ఞానిక శాస్త్రాలను, సామాజిక శాస్త్రాలను సాహిత్యం గర్భీకరించుకొంటుంది. సాహిత్యాన్ని గురించి మొదటి యూనిట్లో నేర్చుకున్న ఇక్కడ గుర్తుకు తెచ్చుకోండి. వాటిని అన్వయించుకోండి. 21. సాహితీ శాస్త్రాల పరస్పర సంబంధం :

సమాజం అంటే మానవ సమూహాలు భిన్న చారిత్రక సందర్భాలలో సాధించిన ప్రగతిని ఆయా శాస్త్రాలు యధాతథంగా గ్రంథస్థం చేస్తే సాహిత్యం దానిని కళాత్మకంగా సృజనాత్మకంగా ప్రతిఫలిస్తుంది. మనిషి చరిత్రను

నిర్మించడం వైజ్ఞానిక సామాజిక శాస్త్రాల సారమైతే, దానిని వస్తువుగా స్వీకరించి కళాత్మకంగా ప్రతిఫలిస్తుంది సాహిత్యం. ప్రకృతిలోని వివిధాంశాలను వైజ్ఞానిక శాస్త్రాలు, సమాజ జీవితంలోని వివిధాంశాలను విడివిడిగా సామాజిక శాస్త్రాలు అధ్యయనం చేస్తాయి. వాటిని సామూహికంగా సౌందర్య దృష్టితో పునరుత్పాదన చేస్తుంది సాహిత్యం. "An is the science of feeling, where as science is the art of knowledge" అన్నాడు క్రిస్టోఫర్ కాడ్వెల్ (కళ అనుభూతికి సంబంధించిన శాస్త్రం అయితే సైన్సు జ్ఞానానికి సంబంధించిన కళ). ఆయనే మరోచోట "మానవుడు తానేం చేయగలదో తెలుసుకోడానికి విజ్ఞాన శాస్త్రం సాధనమైతే, మానవుడు తానేం చేయగోరుతున్నాడో నేర్చుకునే సాధనం కళా అని కూడా విశ్లేషించాడు.

మానవ సమాజం స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు సాధించడానికి కళలు (సాహిత్యం) వైజ్ఞానిక శాస్త్రాలు నిర్వహించే పాత్రను కూడా స్పష్టం చేశాడు. Art is the cxpression of man's freedom in the world of feeling, just as science is the expression of freedom in the world of sensory perception, because both are conscious of the necessities of their worlds and can change them- and the world of feeling or inner reality, science the world of phenomena or outer reality" భావనల ప్రపంచంలో మనిషి స్వేచ్ఛా ప్రకటన కళ. జ్ఞానేంద్రియాల సహాయంతో తెలుసుకున్న దృశ్యమాన ప్రపంచ జ్ఞానం మీద మనిషి స్వేచ్ఛా ప్రకటన శాస్త్రం, శాస్త్రం, కళ ఈ రెండూ ఆయా రంగాలలో ఆవశ్యకతల చైతన్యమే భావనల ప్రపంచ అంతర్గత వాస్తవమే కళ (సాహిత్యం)

దృగ్విషయాల ప్రపంచం లేక భౌతిక వాస్తవికతే శాస్త్రం - అని అర్థం. అరిస్టాటిల్ తన Poctics లో ఇలా అన్నారు. "Poetry is a more Philosophical and a more serious thing than history, for poetry is chiefly conversant about general truth, history about particular"

కవిత్వం చరిత్ర కన్నా మించిన తాత్వికమూ గంభీరమూ అయినది. కవిత్వం సార్వజనీన సంబంధమైనది కాగా చరిత్ర ఏక దేశ సంబంధి - అని అర్థం. క్రిష్టోఫర్ కాడ్వెల్ ఈ అభిప్రాయాన్నే మరో విధంగా చెప్పాడు. "శాస్త్రం చెప్పలేని దానిని మతం తాను చెప్పుతానని తప్పుదారి పట్టిస్తుంది. కాని నిజానికి శాస్త్రం చెప్పలేని దానిని కళ శక్తివంతంగా చెప్పుతుంది."

ఇదెలా సాధ్యమౌతుంది? శాస్త్రానికి సాహిత్యానికీ రెంటికీ భాషే కదా ఆధారం! రెండూ భాషలోనే అభివ్యక్తమౌతున్నా. శాస్త్రంకన్నా సాహిత్యం శక్తివంతంగా ఎలా చెప్పగలుగుతుంది? ఈ ప్రశ్నకు శాస్త్ర భాష కేవలభాష, సాహిత్యభాష అలంకారిక భాష కావడమే కారణమని సమాధానం. సాహిత్యానికి ప్రత్యేకించి కవిత్వానికి భావాభివ్యక్తిలో అలంకారం లేక భావచిత్రం గొప్ప ఆయుధం. ఈ ఆయుధంతోనే సాహిత్యం శాస్త్రం కన్నా ఉన్నతంగా నిలవగలుగుతున్నది. "వస్తువుల నిజస్థితి నిర్దేశించుట వైజ్ఞానిక శాస్త్రముల యొప్పితము. కళయొక్క కాంక్ష యదిగాదు.... శాస్త్రములలో నేకకంఠముగా నెల్లరును ఇది సత్యము తక్కినవి మిథ్యలు అనిస్థిరీకరించునట్లు కళలలో జేయ జూచిన రసాభాసము: నిత్యము" అని కట్టమంచి రామలింగారెడ్డి అనడంలోని అంతర్యమిదే (కవిత్వ తత్వవిచారం).

సాహిత్యానికి సమాజంతో సంబంధం లేదు, సాహిత్యానికి శాస్త్రాలకు సంబంధం లేదు, వంటివి పిడివాదాలు. వీటిమధ్య సాపేక్షమైన సంబంధముందని గ్రహించడం అవసరం.

"ధర్మతత్వజ్ఞులు ధర్మ శాస్త్రంబని యధ్యాత్మ విదులు వేదాంతమనియు నీతి విచక్షణుల్ నీతి శాస్త్రంబని

క్షణకులు సర్వలక్ష్య సంగ్రహమని

పరమ పౌరాణికుల్ఘణ

వివిధ తత్త్వవేది వేరున్నాను దాదిముని పరాశరాత్మజుండు

విష్ణు సన్నిభుండు విశ్వజనీనమై

పరగుతుండ జేసి భారతంలు సంబంధాన్ని తెలియజేస్తున్నది.

అన్న నన్నయ్య పద్యం సాహిత్యానికి శాస్త్రాలకు మధ్యగల అవినాభావ

"నీతి శాస్త్రము సాహిత్యము ఒకే కార్య క్షేత్రాన్ని కలిగి వుంటాయి. అయితే రచనావిధానములో రెంటికి తేడా (వుంది. సాహిత్యం వలెనే నీతిశాస్త్రం కూడ జీవిత ఔన్నత్యం కోరుతూ జీవితసమస్యలను పరిష్కరించుతుంది. నీతిశాస్త్రం ఆర్యోపదేశాల మాధ్యమం కల్గి వుండి కొన్ని యుక్తులద్వారా ప్రమాణాలద్వారా ప్రభావితం చేయాలని

ప్రయత్నిస్తుంది. కాని సాహిత్యం మనోభావాలను ఆధారంగా తీసుకొంటుంది. ఆ మనోభావాలనే రాగాత్మక వ్యంజనాలద్వారా మన అంతరంగంలో సూటిగా ప్రవేశింప జేస్తుంది. మనలో వున్న సుందరభావాలను జాగృతం చేసి క్రియాత్మకశక్తికి ప్రేరణ కలిగించటమే సాహిత్యము యొక్క కర్తవ్యము" అని ప్రేంచంద్ ఇచ్చిన వివరణ సాహిత్యానికీ శాస్త్రానికి మధ్యగల గమన వైరుధ్యాన్ని చెబుతున్నది తప్ప గమ్య వైరుధ్యాన్ని చెప్పటం లేదని గమనించాలి (పేంచంద్ సాహిత్య వ్యాసాలు) అందుకే సాహిత్యానికి శాస్త్రానికి సత్యం వస్తువు సత్యాన్వేషణ లక్ష్యం. అందుకు అవి అనుసరించే మార్గాలు వేరు.

సాహిత్యానికీ శాస్త్రానికీ మధ్యగల అవినాభావ సంబంధాన్ని మరో రకంగా కూడా అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు. సామాజిక శాస్త్రజ్ఞులు వాళ్ళ పరిశోధనలకు సాహిత్యాన్ని బలమైన ఆధారంగా ఉపయోగించుకుంటున్నారు. అలాగే సాహిత్యంలో వస్తుపరిశీలన చేసేటప్పుడు ఆర్థిక సాంఘిక రాజనీతి వంటి సామాజిక శాస్త్రాలను ప్రమాణంగా పెట్టుకుంటున్నారు సాహిత్య విమర్శకులు, పరిశోధకులు సాహిత్యాన్ని శిల్ప దృష్టితో అధ్యయనం చెయ్యడానికి ఉపయోగించే ప్రాచీన భారత అలంకార శాస్త్రాలను కూడా చారిత్రక సామాజిక దృక్పథంతో అధ్యయనం చేస్తున్నారివాళ "సాహిత్యం- సామాజిక చైతన్యరూపమే కాబట్టి సాహిత్య పరిశీలన సామాజిక శాస్త్రవిజ్ఞానంలో భాగమవుతుంది. అందుకే సాహిత్యంలో సమాజం కోసం అన్వేషణ "సాహిత్యాన్ని దాని సామాజిక అస్తిత్వం నుండి పరిశీలించాలంటే ముందుగా సమాజం గురించి కొంత తెలిసి వుండాలి. సి.వి. సుబ్బారావు (విభాత సంధ్యలు). ఈ అభిప్రాయం కూడా సాహిత్య శాస్త్రాల వస్తువులోని సమానతను, వాటి గమనంలోని భేదాన్ని తెలియజేస్తాయి.

అందువల్ల సి.పి. స్నో తన వ్యాసంలో పేర్కొన్న రచయితల శాస్త్రజ్ఞులు మధ్య విద్వేషాలు అనవసరం. ఆయన తన వ్యాసంలో "The non-scientists have a rooted impression that the scientists are shallow by optimistic, unaware of man's condition. On the other hand, the scientists believe that literary intellectuals are totally lacking in foresight peculiarly unconcerned with their brothermen, in a deep sense anti intellectual, anxious to restrict both art and thought to the existential moment". శాస్త్రజ్ఞులు కాని వాళ్ళకు శాస్త్రజ్ఞులంతా శుష్కపూరిత నిరాశావాదులు మనిషి పరిస్థితిపట్ల వాళ్ళకు అసలు దృష్టి ఉండదు అనే బలమైన అభిప్రాయమేర్పడింది. మరోవైపు శాస్త్రజ్ఞులు సాహితీ మేధావులకు ఏమాత్రం ముందుచూపు : లేదు, ప్రత్యేకించి సాటి మనిషిపట్ల బాధ్యతను తీసుకోరు, గట్టిగా చెప్పాలంటే వాళ్ళు మేధోవ్యతిరేకులు, వాళ్ళు కళలను ఆలోచనల్ని (భావాలను) సొంతజీవితానికి పరిమితం చేసుకుంటారు అని అర్థం. ఇవాళ మనం తెలుసుకోవాల్సింది. - సాహిత్యానికి శాస్త్రాలకు మధ్య, వాటి సృష్టికర్తలకు మధ్య ఇంత శత్రుత్వం ఉండనవసరం లేదని, అసలు లేదని,

21.25: సాహిత్యంలో శాస్త్రాంశాలు: రొమిల్లారాఫర్ రాసిన 'తరతరాల భారత చరిత్ర' గాని, బిపిన్ చంద్ర రాసిన 'ఆధునికి భారత చరిత్ర' గాని

కవి వృషభులు మహాకావ్యమనియు లాక్షణకులు సర్వలక్ష్య సంగ్రహమని యైతిహాసికు లితిహాసమనియు పరమ పౌరాణికుల్ బహు పురాణ స ముచ్చయంబని మదిగొనియాడుచుండ

గ్రంథాలే. అవి శాస్త్ర గ్రంథాలే. వాటిలోని చారిత్రకాంశాలను తీసుకొని కావ్యంగానో, కవితగానో, నవలగానో, కథాగానో రాస్తే సాహిత్యమౌతుంది. తెలంగాణా ప్రజాసాయుధ పోరాటం మీద నర్సయ్య, వెంకటేశ్వరరావు, సుందరయ్య వంటి వాళ్ళుగ్రంథాలు రాశారు. అవి చరిత్ర గ్రంధాలే. కాని 'ప్రజలమనిషి' నవల 'భూమి' నాటకం 'మీరు గెలుస్తారు' కథానిక, 'తెలంగాణా' కావ్యం - ఇవన్నీ సాహిత్యం రెండింట్లోనూ చరిత్ర ఉంది. మనిషి ఉన్నాడు, అతని చరిత్ర నిర్మాణ కృషి ఉంది. కాని చరిత్ర గ్రంథం శాస్త్రం, సాహిత్య గ్రంథం కళ అవుతున్నాయి. కారణం సాహిత్యం వాస్తవికతా కల్పనల సమ్మేళనమని మీరు మొదటి అధ్యాయంలో తెలుసుకున్నారు.

నది శాస్త్రజ్ఞునికి నీటి ప్రవాహక్షేత్రం. సముద్రం నదీజలాలు చేరుకునే చివరి మజిలీ, కాని కవి

"కాలప్రవాహానికి దృశ్యరూపకంకడా నది"..

స్వతహాగా సముద్రం

గతవర్తమానాలను

తీరిగ్గా కలిపికుట్టుకునే విశ్వగృహిణి" అంటాడు. (ఎన్.గోపి, జలగీతం!

శాస్త్రజ్ఞుడికి నీళ్ళు HO (రెండు భాగాలు హైడ్రోజన్, ఒక భాగం ఆక్సిజన్ కలిస్తే నీరు) దానికి రంగు రుచి ఉండవు. కాని కవికి నీరు

"మూడు పరమాణువుల ముచ్చటైన ముత్యం". "భూమికి పురుడు పోసింది నీరే కదా"

"నీటితో చెక్కిన వాయు శిల్పాలు మేఘాలు" "నీళ్ళు సృష్టి గమనానికి కాళ్ళు"

"వేలవేల కంఠాల నిర్వేల సంగీతం నీరు" "రెండు పదార్థాల నిందుకౌగిలి నీరు" "ఆత్మ ప్రక్షాళన చేసే బోధ గురువు నీరు". "మానవభావనా శక్తికి పరమావధి నీరు". "రంగు రుచి వాసనలేని నిర్మలానుభూతి నీరు". "నశ్వరమైన జీవితంలో అచ్చమైన ఐశ్వర్యం నీరే"

శాస్త్రజ్ఞునికి మేఘమంటే ఘనీభవించిన నీటి ఆవిరి. దానికి దుమ్ము కలిస్తే రంగు వస్తుంది. ఆవిరి రూపంలోని HOనే మేఘమంటే, అది వాయురూపం. కాని కవులు మేఘాలతో దౌత్యం నెరపగలిగిన నిపుణులు. కాళిదాసు మేఘ సందేశం, పుట్టపర్తి నారాయణాచార్యులు - మేఘదూతం. ఇందుకు నిదర్శనాలు షెల్లీ

"I am the daughter of earth and water

And the nursing of the sky" అని మేఘాన్ని వర్ణించాడు. మేఘం జలస్థలాలకు జన్మించిన కూతురు.. ఆకాశం పెంచిన శిశువు - అని అర్థం (చూ: సి. నారాయణరెడ్డి ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు,

"నీటితో చెక్కిన వాయు శిల్పాలు మేఘాలు"

"కదలని రాతిశిఖరాలకు

తలపాగాల్లా అమిరాయి మేఘాలు" (ఎన్.గోపి: జలగీతం) తిక్కన విరాట పర్వంలో ద్రౌపది పారాల్ని

"చిగురులతో సంధి సేసి తలిరాకు పై నెత్తెడు పదతలములు" అని వర్ణించాడు ఒక రాజు మరొక రాజుతో సంధి చేసుకొని ఇంకో రాజు మీదికి యుద్ధానికి వెళ్ళే రాజనీతిని స్రీవర్ణనలో జొప్పించాడు తిక్కన. "The Maratha Power has been already created through scattered in small centres all over the country" అన్న సామాన్య చారిత్రిక వాక్యాన్ని తీసుకొని గడియారము వెంకటశేష శాస్త్రి అర్థవిస్తృతిని కలిగించడానికి అలంకారాలను ఉపయోగించుకొని శివభారతంలో ఈ పద్యం చెప్పాడు.

"అది శివోదరాయుడు దత్కులంటు వా

వేలునాడు కుదుళ్ళ వెనగమించి.

రాష్ట్ర కూటులు మహారథులు పాలించునా. దంకురించి చివుళ్ళ సందగించి.. దంతిదుర్గా దూరవుల యేల్చదినాడు. నూనప్రాయపునిండు మొగ్గపొడిగి యాదవ ప్రభుల రాజ్యమునాడు కమియ మా పండ్లె బరువును గొనలు విరిసి యం మహారాష్ట్ర రాజ్య కల్పాగమంటు |భూమినీ రాజ్య వాత విధ్వస్తమయ్యే తెదరె, దక్షిణక్షేత్రమందు -మొలచె సహ్యాద్రి భవనదీజలము చలువ

మహారాష్ట్ర రాజ్యమనే కల్పవృక్షం శివోదరాయని కాలంలో వ్రేళ్ళుపారి, రాష్ట్ర కూటులకాలంలో చిగురించి, గజపతులు మొదలైనవాళ్ళ కాలంలో మొగ్గతొడిగి, యాదవుల కాలంలో మాగిన పండ్లు పండింది. అది భూమినీ: 'రాజ్యమనే గాలిదెబ్బతో కూలి విధ్వంసమైంది. శిధిలమైపోయింది. అయినా దాని గింజలు సహ్యాద్రి నదీ జలాల తిరిగి మొలచినవి అని భావం. సత్యానికి కవి ఎంత కల్పన చేసి సత్యాన్ని బలోపేతం చేశాడో చూడండి. దీనిని గురించి సర్దేశాయి తిరుమలరావు "బెదరిన మహారాష్ట్రరాజ్య బీజములు భూతకాలము నందు వలెనే భావికాలమునను అంకురించి పల్లవించి కుసుమించి కోదకించి ఫలించునను ఆశాకల్పనమిది. ఇదే భామనీ రాజ్య వాతము వలన చెదరిన విజయనగర సామ్రాజ్య కల్పవృక్ష వీజములు పెనుగొండ, చంద్రగిరి, తంజావూరు, మధుర వణకును

చెదరి మహావృక్షములై యందు పక్షులకాశ్రయమిచ్చిన మహోజ్జుల చరిత్ర మనమనోముకురములందు తళుక్కుమని మెఱయును' 'అని వ్యాఖ్యానించాడు. (సాహిత్య తత్వము శివ భారత దర్శనము)

అముక్తమాల్యదలో శ్రీకృష్ణదేవరాయలు వర్ష రుతువును వర్ణించిన ఒక పద్యమిది. "తనతో యంబిక రశ్యలెత్త నిలవాత్యా రేణుమూర్తిన్ మహేం ద్రునకుంజెప్పగ, ముచ్చుబుట్టు దినమందు న్వెల్వటించం భయం బన రశ్మి సహస్రములెన్వనడిగెంలో దాగి వే గుమ్మరిం ప ననంధారలు దోచె మించు వెలిగించి స్మబ్బులన్ వెల్లిపై"(4వ ఆశ్వాసం. 83 పద్యం)

సూర్యకిరణాలు తన నీటిని ఎత్తుకొని పోగా, భూమి సుడిగాలికి ఎగిరిన మట్టి రూపంలో పోయి ఇంద్రుడనే " రాజుకు విన్నవించుకొనింది. ఇంద్రుడు ఆ దొంగను పట్టుకోడానికి ఆకాశంలో వింటిని ధరించి బయల్దేరాడు. భూమి: నీటిని దొంగిలించిన దొంగకు భయంపట్టుకుంది. అప్పడతడు తన వేయి కిరణాలతో ఆ నీటిని త్వరగా బోర్లించడానికి దొంగతనంగా నేలకు దిగినాడేమో అన్నట్లు, మబ్బులచోటు నుండి మెరుపును వెలిగించగా ప్రవాహంలో నీటి ధారలు కనిపించాయి అని భావం, ఇంట్లో దొంగతనం జరిగితే రాజుకు ఫిర్యాదు చెయ్యడం, ఆరాజు దొంగను పట్టుకోడానికి ఆయుధం ధరించి బయలుదేరడం, అది తెలిసిన దొంగ ఎవరికీ తెలియకుండా తాను దొంగిలించిన వస్తువును ఎక్కడి నుంచి తెచ్చాడో అక్కడే పడేయడం. అప్పుడు ఇంటి యజమాని దీపం వెలిగించగానే దొంగ బిక్కముఖం వెయ్యడం - అనే సమాజవిషయాన్ని తీసుకొని అలంకారం సహాయంతో వర్షాన్ని వర్ణించాడు రాయలు', 'ఇది రాయలవారిలో ఉన్న ధర్మ రక్షణ రూపమైన ప్రభుత్వాన్ని వ్యక్తీకరిస్తున్నది. రాజు మనను నుండి పుట్టిన భావమన్నమాట" అని తుమ్మపూడికోటేశ్వరరావు వ్యాఖ్యానం (అముక్తమాల్యద - సౌందర్యలహరి వ్యాఖ్యానం) శాస్త్ర దృష్టిలో గ్రీష్మరుతువులో నీరు ఆవిరై వర్షరుతువులో వర్షం కురుస్తుంది దీనికి సంబంధించిన శాస్త్రప్రక్రియ వేరే ఉంది. ఇదంతా సాహిత్యంలో సామాజీకరింపబడి, మానవీకరింపబడింది. సాహిత్యం చేసేపని శాస్త్రాలు చెప్పే సత్యాన్ని మానవీకరించి సృజనాత్మకంగా | కళాత్మకంగా అభివ్యక్తీకరించడం.

-వసుచరిత్రలో రామరాజభూషణుడు కావ్యప్రారంభంలోనే ప్రజల్ని రాజుకు విధేయుల్ని చేసే కథ ఒకటి చెబుతాడు. స్థానపురం సమీపంలో శుక్తిమతి అనే నది ప్రవహిస్తున్నది. ఆ నది నీళ్ళ వల్ల పంటలు పుష్కలంగా పండుతున్నాయి. డి. రాజు వసురాజు. ఆ నదీ ప్రాంతంలో కోలాహల పర్వతమని ఒక కొండ ఉంది. అది ఒక సారి శుక్తిమతి పడింది. నదీ ప్రవాహానికి అవరోధం కలిగింది. వసురాజు దానిని తనకాలికొనగోటితో మీటి అవతలికి ఎవరివేశాడు అతనిని మెచ్చుకొని ఇంద్రుడు వసురాజుతో స్నేహం చేశాడు.

జననారాగ్రణి యొక్కనాడు హిమవతుండు కోలాహలా బనగాధీశుడు వ్రాలిశుక్తిమతి నాగర్, వేగ వేగవ్వ మీ

టీస్ సూటిన్ బొటమేలిగోటి నగమిఱుం గుంరి తాహార్య శా నేన గర్వాగ్రహుడై బలారి తనతో సఖ్యంబు వాటింపగాన్ (వసుచరిత్ర 1-119)

రాజు విష్ణ్వంశసంభూతుడనే పౌరాణికభావనకు అద్భుతాంశతో కూడిన కల్పన ఇది. ఇది రాజకీయాంశను కవిత్వంగా మార్చడంలో కవి అతిశయోక్తిని ఆశ్రయించడానికి మంచి ఉదాహరణ.. తెనాలిరామకృష్ణను పొందురంగమాహాత్మ్యంలో సరస్సులోని తామర మొగ్గను, అప్పుతీసుకొని తీర్చలేకపోయిన

కారణంగా చన్నీళ్ళలో కూర్చొని శిక్ష అనుభవిస్తున్న స్త్రీలాగా ఉందని చేసినవర్ణనలో నాటి ఆర్థిక నీతి ధ్వనిస్తుంది. ఫ్రెంచి విప్లవానికి సంబంధించిన థామస్ కార్లయిల్ సమాచారాన్ని ఆధారం చేసుకుని చార్లెస్ డికెన్స్ 'టేల్ ఇఫ్టూ సిటీస్' అనే గొప్ప నవలను రాశాడు. 1848లో వెలువడ్డ కమ్యూనిస్టు మ్యానిఫెస్టో, 1861 నాటికి రష్యాలో సెరం రద్దుకోసం వచ్చిన సంస్కరణలు వంటివాటి ప్రభావంతో డికెన్స్ థాకరే, ఛార్లెట్ బ్రాంట్ వంటి రచయితల్ని సృష్టించాయి. వీళ్ళను దృష్టిలో పెట్టుకొని కార్ల్ మార్క్స్ రాజకీయనాయకులూ ప్రచారకులూ కలిసి చేసిన దానికన్నా సగానూ, సున్నితంగానూ వీరి రచనలు పరిస్థితులను ప్రపంచానికి చెప్పగలిగాయన్నాడు. డిపో రాబిన్సన్ క్రూసో అనే తన నవలను రాజకీయ అర్థశాస్త్రానికి ఒక సిద్ధాంత గ్రంథంగా ఉపయోగపడేరీతిలో తీర్చిదిద్దాడు. (చూ. వేములపల్లి శ్రీ కృష్ణ సాహిత్యం - రాజకీయం) అందుకే ప్రజలను సాహిత్యం నుంచీ, సాహిత్యాన్ని రాజకీయాలనుంచీ. రాజకీయాలను ప్రజలనుంచి కాపాడాలని రకరకాల వాళ్ళు చేసే ప్రయత్నాలు చూస్తుంటే ముచ్చటేస్తుంది." అని కొడవటిగంటి కుటుంబరావు స్వచ్ఛసాహిత్యవాదులను వ్యాఖ్యానించాడు. (చూ.కొ.కు. సాహిత్యవ్యాసాలు),

రెండు ప్రపంచయుద్ధాలను, పాశ్చాత్యదేశాల మార్కెట్ సృష్టించే మార్కెట్ను సృష్టించింది సైన్సే యుద్ధసామగ్రిని తయారుచేసిందీ సైర్సే, మొదటి ప్రపంచయుద్ధఫలితంగా యూరోపియన్ సమాజంలో నెలకొన్న విషాదస్థితిని టి.ఎస్ ఇ waste land అనే కావ్యంగా రాశాడు. అది గొప్ప ప్రతీకకావ్యంగా పేరు పొందింది. తెలంగాణా ప్రజాసాయుధ పోరాటాన్ని వస్తువుగా తీసుకొని తెలుగులో అరుద్ర రాసిన 'త్వమేవాహం' గొప్ప ప్రతీక కావ్యంగా పేరుపొందింది. ఈ కాన్యంలో కాలం ప్రధాన వస్తువు. ఈ కావ్యం ప్రవాహానికి పర్యాయపదంగా భావింపబడింది. ఘనీభవింపబడిన పర్వతదశతో మొదలై మధ్యలో ఉపనదులను కలుపుకొని ప్రవాహదశతో ముగుస్తుంది. ప్రవాహం కాలానికి పర్యాయపదం. ఈ కావ్యంలో ఆరుభు పైథాగరస్ సిద్ధాంతాన్ని వాడుకొని కావ్యాన్ని ప్రతీకాత్మకం చేశాడు.

చిన్నచిన్న దీసులు వగైరా

బలవంతమైన సర్పం

అడుగుభుజం అనుకోండి అడుగుభుజం ఉత్పత్తిచేసే లంబం అనదామరి ? ఈ భుజాలపరస్పరసంఘర్షణ ఫలితం: ఈ భుజాల కర్తలమీది చతురస్రం

ఆహారం మీద ఆధారపడ్డంపల్ల

చిన్నచిన్న చీమలు వగైరా అడుగుభుజం అనుకోండి బలవంతమైన సర్పం గట్రా ఎట్ సెట్రా అడుగుభుజం ఉత్పత్తిచేసే ఆహారం మీద ఆధారపడ్డంవల్ల లంబం ఆవదామరి ?

ఈ భుజాలపరస్పరసంఘర్షణ ఫలితం ఈ భుజాల కర్ణంమీది చతురస్రం

అవునా ? మరి

ఈ చతురస్ర వైశాల్యం బణిక్కలూ

రెండు విభిన్న భుజాలపై గల చతురస్రాలలోని మిశ్రం

శ్రీసిస్ యాంటీ రీసినుల మిశ్రం

రెండు భిన్న పక్షసంజ్ఞ్యల పోరాటం

అనగా ఒక నూతన వ్యవస్థ," అన్నది కవితా ఖండిక

"బలవంతమైన సర్పము చలిచీమల చేత జిక్కి చావదె సుమతీ " అన్న శతకవాక్యనీతిని, విజ్ఞానశాస్త్రసాదాన్ని కలిపి సమాజానికి అన్వయించి మార్సీయ సిద్ధాంతాన్ని కవితీ్వకరించడం ఈ కావ్యం గొప్పతనం. పాము బూర్జువా వ్యవస్థ, చీమలు శ్రామిక వర్గం, చిన్నచిన్న చీమలు అరుగు భుజం. అడుగు భుజం మీద ఆధారపడింది. లంబం, అది బూర్జువావ్యవస్థ, శ్రామిక బూర్జువా వర్గాల మధ్య ఘర్షణ జరుగుతుంది. అడుగు భుజం లంబాలమధ్య ఘర్షణ జరిగినట్లు ఈ రెండింటి మధ్య ఘర్షణ ఫలితంగా కర్ణంమీద చతురస్రం ఏర్పడుతుంది. అది శ్రామిక బూర్జువా వర్గాల మధ్య సంఘర్షణ జరిగి ఏర్పడే సామ్యవాద సమాజం వంటిది. గణిత శాస్త్రం సాహిత్యాన్ని ప్రభావితం చేసిన తీరుకు ఈ కావ్యం నిదర్శనం.

కొత్త వ్యవస్థ

అడుగు భుజం

(చూ. సి. నారాయణరెడ్డి; ఆధునికాంధ్రకవిత్వము: సంప్రదాయములు, ప్రయోజనములు) సి.నా.రె. రాసిన 'భూమిక', 'మట్టిమనిషి', 'ఆకాశం', 'విశ్వంభర', ఛాయారాజ్ రాసిన ' దర్శిని', కె. శివారెడ్డి రాసిన 'ఆసుపత్రి గీతం' నగ్నముని రాసిన 'కొయ్యగుర్రం' వంటి అనేక కావ్యాలు చరిత్ర, సాంఘిక ఆర్థిక, తాత్త్విక, భౌగోళిక శాస్త్రాలు అందించిన విజ్ఞానం ఆధారంగా రాయబడ్డకావ్యాలు,

అందువల్ల సాహిత్యం - శాస్త్రం ఈ రెంటి గమనం వేరు, గమ్యం ఒకటే అని సిద్ధాంతం చెయ్యవచ్చు. సి.పి. స్నో బాధపడినట్లుగా ఈ రెంటినీ రెండు భిన్న సంస్కృతులుగా రెండు విరుద్ధసంస్కృతులుగా భావించుకొని రచయితలు, | శాస్త్రజ్ఞులు ఎడముఖం పెడముఖంగా

ఉండనక్కరలేదు. రచయితలైనా శాస్త్రజ్ఞులైనా మారుతున్న సమాజాన్ని గుర్తించాలి. మార్పుల్ని అంగీకరించాలి. అనవసరంగా గతంపట్ల వ్యామోహం ఆగతం పట్ల వైముఖ్యం లేకుండా పురోగామి స్వభావం కలిగుంటేచాలు. వైజ్ఞానికశాస్త్రం జీవితానికి కాంతిని, సామాజిక శాస్త్రం జీవితానికి అర్థాన్ని, సాహిత్యం కళలు జీవితానికి కళను-అందాన్ని ఇవ్వగలిగితేచాలు. అన్నీ కలిసి ఒకే సంస్కృతికావాలి. అది మానవ సంస్కృతి.

మాదిరి ప్రశ్నలు చిన్నవి.

1. సాహిత్యం శాస్త్రం వీటిని నిర్వచించండి. -

2. వైజ్ఞానిక శాస్త్రానికి (సైన్సు) సామాజిక శాస్త్రానికి మధ్య గల భేద సాదృశ్యాలను పేర్కొనండి

3. శాస్త్రజ్ఞులకు రచయితలకు తమతమ రంగాల గురించి అభిప్రాయాలను మీకు తెలిసిన రీతిలో చెప్పండి.

1. శాస్త్రం, సాహిత్యం - వీటిమధ్య సంబంధాలను విశదంగా చర్చించండి.

2. సాహిత్యంలో భిన్న శాస్త్రాంశాలు ఎలా ప్రతిబింబిస్తున్నాయో మీరు చదివిన సాహిత్యం ఆధారంగా చర్చించండి.

చదవవలసిన గ్రంథాలు

1. Snow, C.P.

2.రమణారెడ్డి, కె.వి.

3. వెకంటసుబ్బయ్య, వల్లంపాటి

4. సూర్యసాగర్, బి.

5. కాడ్వెల్, క్రిస్టోఫర్ వెంకటేశ్వరరావు, పొట్లూరి(అను

6. నారాయణ రెడ్డి, సి.

7. రామలింగారెడ్డి, కట్టమంచి:

8. ప్రేంచంద్, మున్షీ

9. సుబ్బారావు, సి.వి. (సం)

10. తిరుమలరావు, సర్దేశాయి 7:

11. శ్రీ కృష్ణ, వేములపల్లి

Two cultures An article in "Spectrum of contemporary prose - Ed by V. Bhaskar..

మార్పిస్ట్ కళా సాహిత్యసిద్ధాంతాలు

విమర్శ శిల్పం

సాహిత్యం-సౌందర్యం

భ్రమ - వాస్తవం

ఆధునికాంధ్రకవిత్వము : సంప్రదాయములు, ప్రయోగములు.

కవిత్వ తత్వవిచారము

ప్రేంచంద్ సాహిత్యవ్యాసాలు:

విభాత సంధ్యలు

సాహిత్యతత్వము-శివభారతదర్శనము.

సాహిత్యం – రాజకీయం

UNIT -2

యూనిట్

05

పాఠం - **5.1.** రససూత్ర వ్యాఖ్యానాలు **(**లేక**)** రసంకిన్నిం

సర్వప్రాణిగతమైన, వాసనాసమేతమైన స్థాయి ఉండగా అది కొందరిలో రసముగా వికసించడమేమిటి**?** తక్కినవారిలో నిద్రాణంగా ఉండడం ఏమిటి**?** అన్న సందేహాన్ని దృష్టిలో నిడుకొని రసనిష్ఠను గూర్చి ఆలోచన చేసి * విభావానుభావ సంచారి సంయోగాత్ రసనిష్పత్తి**?"**

అన్న సూత్రాన్ని భరతమహర్షి చెప్పారు. నిష్పత్తి అంటే అభివ్యక్తం, ఉత్పన్నం అని అర్థం. సంయోగ శబ్దానికి వ్యంజ్య, వ్యంజక సమ్మేళనమని అర్థం. కానీ స్థాయి అన్నమాట ఈ సూత్రంలో వ్యజింపబడింది. ఇది సమంజసమే ఎట్లనగా రసం వ్యంగ్యమే తప్ప, వాచ్యంకాదు. అట్లే సంచారిభావాల ప్రస్తావన ఉందితప్ప సాత్త్విక భావాల మాటేమిటి**?** అనగా అవి చేష్టాగతములు. అనగా కార్యరూపములు. నిజానికి సంచారి భావాల్లోనే మరికొన్ని అనుభవాలు చేరి ఉండాలి. ప్రధానంగా అనుభవాల్లో చేరితే రససిద్ధికి నిర్వచనంకాదు. అందుచేత సాత్విక భావాల్లో ప్రధానంగా సానుభూతి **(**సః+అనుభూతి**)** ఉంటుంది.

పరగత సుఖదుఃఖాదుల

నగ భావించి, అట్ల అలరుట సత్య

స్ఫురణము,, తద్భవ భావము

అరయగ సాత్వికములయ్యె నవి ఎట్లన్నన్' - కావ్యాలంకార సంగ్రహము,

పరులు ఏ స్థితిలో ఉన్నారో సాత్వికులు కూడా అట్టిస్థితిని మానసికంగా పొందాలి. అట్టిభావాలే సాత్విక భావాలు. అందువల్ల సంచారుల్లోగాని, అనుభవాల్లోగాని చేరే చేష్టాగత భావాలు కనుక సూత్రమర్యాదను కాపాడుతూ ఆ మాటను నాట్యకర్త చెప్పలేదు. అల్పాక్షర సంధానమే సూత్రమర్యాద. ఇంతకూ విభావాలు, అనుభవాలు సంచారులు అన్నీ స్థాయిభావంతో సమ్మేళనం చెందినట్లు అవి వికసించి రసస్థితిని పొందుతాయి. అది ఎవరిలో సత్వరం వికసిస్తుందన్న వారికోసమే పై సూత్రం.

1. ఉత్పత్తి వాదం నాట్య శాస్త్రానికి భట్టలోల్లటుడు వ్యాఖ్యానం వ్రాసినట్లు ప్రసిద్ధంగా వినబడుతుంది తప్ప ప్రతులు అలభ్యం ఇతని దృష్టిలో ప్రథమంగా రసం అనుకార్యనిష్ఠం. అనగా శృంగారాది రసాలను సీతారామాది నిజమైన నాయికా నాయకులే పొంది ఉంటారు. తక్కినవారికి ఏమిపని? అనుకార్యులనగా అనుకరింపబడే వారు. త్రేతా యుగంనాటి సీతారామాదులు సుఖమో, దుఃఖమో వారే పడినారు. తరువాత నటీనటులకు అనుకార్యులయ్యారు. పైగా సీత రామునకు, రాముడు సీతకు ఆలంబన ఉద్దీపన విభావాలవుతారు. నటీనటులకు కాదు. నటీనటులలోనే నిజమైన రససిద్ధి కలుగుతుందనుకోవడం రజ్జుసర్ప భ్రాంతి. పైగా రసం నటనిష్టం అయితే రౌద్రాదుల్లో కంస పాత్రధారిని కృష్ణపాత్రధారి సంహరించాల్సి వస్తుందని ఒక అలంకారికుడు చెప్పాడు. ఇక శృంగారాదుల్ని చెప్పనక్కర్లేదు. ఇదంతా రజ్జు సర్పభ్రాంతే. రసం భ్రాంతిదాయకం కాదు. అయినా త్రేతాయుగం నాటి అంటే వెనకటి నాయికా నాయకుల రూపభావాదులు తరువాతి వారికెలా తెలుస్తాయి? కవి మనోనేత్రంతో తిలకించి దృశ్యకావ్యాల్లో, శ్రావ్యకావ్యాల్లో వర్ణిస్తాడు. దృశ్యకావ్యాలు సరే. శ్రావ్యకావ్యం అందరికీ సాధ్యమా అనవచ్చు. అందుకే భరతమహర్షి 'పామర జనహితం' అన్నాడు. వారికి కూడా అందుబాటులో శ్రవకావ్యాల్ని దృశ్యకావ్యంగా పరిణమింపచేయడానికే నాట్యశాస్త్రం ఏర్పడిందన్నాడు. అనుకార్యనిష్ఠత్వాన్ని కొంతవరకూ సమర్థించినా భట్టలోల్లటుడు వివరణ ఇవ్వలేదు.

2. అనుమితి వాదం పై వాదానికి సవరణప్రాయంగా శ్రీశంకుకుడు అనుమితివాదాన్ని చేశాడు. అనుమితి అనగా నిశ్చయం లేదా నిష్పన్నం వెనకటి నాయికా నాయకుల్లోని సుఖదుఃఖాదులు రసములు కావు. రసలక్షణమే ఆనందం కాగా మరి దుఃఖం, రౌద్రం ఏమిటి? అని అనుకార్యనిష్ఠావాదాన్ని త్రోసిపుచ్చాడు. కవి వర్ణించిన ప్రకారంగా అనుకర్తలు వచ్చి వేదికమీద హావభావాల్ని ప్రదర్శిస్తారు. అంతేకాదు రసాన్నికూడా అనుకరిస్తారు. ప్రేక్షకులు చూసి.

సంతోషిస్తారు. కనుక ప్రేక్షకుల సంతోషానికి కారణం నటీనటులే. వీళ్ళను చూచిచూచి ప్రేక్షకులు 'చిత్రతురగ న్యాయానుసారంగా రసం నటనిష్ఠమని నిశ్చయిస్తారట. గుర్రపుబొమ్మ ఎంత సజీవంగా చిత్రీకరింపబడినా అది బొమ్మేతప్ప నిజంకాదు. అట్లే అనుకర్తలు నటీనటులే తప్ప నాయికా నాయకులు కాదు కనుక ఈ వాదం నిలువలేదు. అట్లే "ధూమ్యాగ్ని న్యాయం" అగ్ని లేనిదే ధూమం ఎలా వస్తుంది? రససిద్ధిని నటీనటులు పొందకుంటే రససిద్ధిని, ఎలా అభినయిస్తారు? దీనికే వ్యాప్తి అనిపేరు. భగవంతుని ఉనికి అన్నిజీవుల్లోనూ విస్తరించి ఉంటుంది. అట్లే

నాయికా నాయకుల 'రసానుభవస్థితి నటీ నటులలో కూడ విస్తరించి ఉంటుందని అర్థ ఇది భట్టలోల్లటుని వాదంకంటే మేలే కానీ సమర్థనీయం కాదు. రససిద్ధి నిజమైనదే తప్ప అభినయపూర్వకం కాదు. ఇది నిజమనుకుంటే పెద్దముప్పు కూడా ఏర్పడుతుంది. అన్నిరకాల దుష్టసంహారాలు నాయకపాత్ర చెయ్యవలసి వస్తుంది. పైగా తార్కిక న్యాయమైన వ్యాప్తి, ధూమ్యాగ్ని న్యాయం వంటివి పోషకంగా లేవు. చిత్రతురగ న్యాయమన్నదిసముచితంగా కనపడదు. కాకుంటే ఆనాటి అలంకారికులకు తర్కం, చిత్రలేఖనం వంటి కళలన్నీ తెలుసునన్న సంగతి స్పష్టమవుతుంది. కనుక శ్రీ శంకుకుని వాదం తరువాతి భుక్తి వాదానికి దారితీసింది.

3. భుక్తివాదం: భట్టనాయకుడు సహృదయ దర్పణమనే అలంకారిక గ్రంథాన్ని రచించాడు. ఇతనిది భుక్తివాదం. రసం సామాజికనిష్ఠం అన్నాడు. వెనుకటి నాయికా నాయకులు గాని, వేదికమీది నటీనటులు గాని, ప్రేక్షకులుగాని వీళ్ళలో రసం ఎలా అభివ్యక్తం అవుతుందన్నదే ముఖ్యం అన్నాడు. అలాచూస్తే సామాజికులనగా ప్రేక్షకులని అర్థం. కనుక రసం ప్రేక్షక నిష్ఠమని తాత్పర్యం. దీనినే భుక్తివాదం అని అంటారు. అంతేగానీ రసగ్రహణ పారీణశక్తి లేనివారి నందరినీ సామాజికుల పరిధిలోనికి తీసుకోరాదు.

భట్టనాయకుని దృష్టిలో రసం వ్యంగ్యమే తప్ప వాచ్యం కాదు. అదికూడా శ్రవ్యదృశ్యకావ్యాలు రెండూ కూడా కొద్దిపాటి తేడాలతో అభిద, లక్షణ, వ్యంజన అర్థాలుంటాయి. అభిద వాచ్యార్థానికి సంబంధించినది. లక్షణార్థం లాక్షణికులు ఏర్పాటు చెయ్యగావచ్చేది. ఈ రెండింటి వల్ల ప్రేక్షకులకు ఆనందం కలుగదు. తదుపరి "వ్యంగ్యార్థం' ఉంది. ఇది లోతుగా ఆలోచన చేస్తేనే తెలిసేది. ఇలా ఆలోచన చెయ్యడానికి కొంత సాధన, సంస్కారం, రసజ్ఞత, విజ్ఞత ఉండాలి. అంతా అయిన తర్వాత రససిద్ధి కలుగుతుంది..

ఆలోచనా విశేషాన్ని భావుకత్వ వ్యాపారమని, రసానుభవ విశేషాన్ని భోజకత్వ వ్యాపారమని, ఇదే సాధారణీ 'కృతి' అని భట్టనాయకుడు చెప్తున్నాడు. నిజానికి రెండింటినీ ఒక్కమాటలో చెప్పాలంటే విభావానుభావాలు అనవచ్చు. |అనుభావమే రసానుభవం ఇట్టి దశలో చిత్తానికి ధృతివంటి విశేషగుణాలు ఏర్పడతాయని కూడా భట్టనాయకుడు. చెప్పాడు. భావకత్వ వ్యాపారం ముగిసిన తర్వాత భోజకత్వ వ్యాపారాన్నే భుక్తి అన్నాడు. అనగా సహజమైన సత్యం వికసించి రసానుభవానికి గురవుతుంది. ఈ సమయంలో చిత్తానికి ద్రుతి, విస్తృతి అనే లక్షణాలు ఏర్పడతాయని భట్టనాయకుని అభిప్రాయం.

భట్టనాయకుని దృష్టిలో రసం సామాజిక నిష్టం అని చెప్పడం సమంజసమే కానీ అది దృశ్యకావ్యాలకే పరిమితమా అనే అనుమానం కలుగుతుంది. ప్రేక్షకశబ్దానికి గౌణార్థంకంటే తాత్వికారం తీసుకోవాలి. ప్రతక్షకుడు - ప్రేక్షకుడు. అంటే ప్రకృష్టమైన అంతర్దృష్టి కలవాడు. చూస్తే ఏముంది? మహానందం ఉంది. దాన్ని సముద్ధరించుకుంటే సరి. ఈ శక్తి అందరికుంటుందా అంటే రసనిష్ఠ ప్రేక్షకులు అందరిలోనా లేకా కొందరిలోనా అనే చర్చ సమగ్రంగా కనపడదు. అంతేకాక విభావ, అనుభావాలనక భావుకత్వ, భోజకత్వ వ్యాపారాలని వింత పేర్లు పెట్టాడు. ఏమైనా రసం సామాజిక నిష్టమన్నాడు కనుక వ్యక్తి వాదానికి దారితీసింది.

4. అభివ్యక్తి వాదం: ఉన్న ఆనందం లేక రసంలేక స్థాయి. విభావాదులచేత వ్యక్తమవుతుంది కనుక ఇది. అభివ్యక్తివాదం అనబడింది. సూత్రంలో సంయోగశబ్దానికి స్థాయిభావంతో అని అర్థం చెప్పింది ఇతడే స్థాయిభావాన్ని భరతుడు వ్యంటించాడు. రసమర్యాదకూడా ఇదే అలా రసానందం సామాజికులు అందరిలో అభివ్యక్తం కాదు. కొందరిలో మాత్రమే వ్యక్తమవుతుంది. అట్టివారే సహృదయులు కనుక రసం సహృదయనిష్ఠం అని అభినవగుప్తుడు అన్నారు. ఇంతకీ సహృదయుడెవరు? సాత్వికాధిక్యం కలవాడే సహృదయుడు. కావ్యంలోని వర్ణనలతో లీనమయ్యేవాడే సహృదయుడు.

"యేషా కావ్యానుశీలనాభ్యాస వశాత్ విశదీభూతే మనోముకరే వర్ణనీయ తన్మయీభవన యోగ్యతాతే సహృదయ

సాహిత్య విమర్శ-- సౌందర్య శాస్త్రం

NOTES

సంవాదభాజః సహృదయః లోచనం అసలు ఈసహృదయ లక్షణమే లేకుంటే ఆనందసిద్ధి కలుగదు. వారికి మరొకరంగంలో ఫలితముండవచ్చు. ఎవరైతే కావ్యాలను పరిశీలిస్తూ సాధన చేస్తారో వారి మనోముకురం స్వచ్ఛమవుతుంది. అట్టి వారికే కావ్యవర్ణనల పట్ల తన్మయత్వం కలుగుతుంది. తాదాత్యస్థితి లభిస్తుంది. అట్టి మహానుభావుడే సహృదయుడు. సాత్విక సంస్కారం అవసరం కనుక కావ్యసంస్కారమే సహృదయుని లక్షణం. అంతేకాక ఈ సంస్కారం లేకపోతే రససిద్ధి కల్గదని ధర్మదత్తుడు స్పష్టంగా చెప్పాడు.

"సవాసనాంనాం సభ్యానాం రసస్వాదనంభవేత్

నిర్వాసనాస్తురంగాంతః కాష్ఠ కుడ్యాశం సన్నిభా" **- 1**

"న జాయతే రసాస్వాదో

వినారత్యాది వాసనామ్ **- 2.** అని విశ్వనాధుడు తన సాహిత్యదర్పణంలో చెబుతాడు.

కావ్యసంస్కారమనేది ఉంటేనే ప్రేక్షకులకు రసాస్వాదన సిద్ధి కలుగుతుంది. అదే లేకుంటే రంగస్థలమందలి స్తంభంవలె లేక గోడలోని రాయివలె జడీభూతుడై ఉంటాడని అర్థం. దీనినిబట్టి అభినవగుప్తులవారి అభివ్యక్తివాదం జన్మాంతర స్థితికి సంబంధించినదని మన అనుభవంలో కూడా ఇది సత్యమని తెలుస్తుంది. లేకుంటే ఒక కావ్య ఘట్టాన్ని చదువుతున్నపుడు కొందరికి వ్యంగ్యార్థంతో బోధపడి ఆనందిస్తారు. కొందరికి అర్థం కాదు. మరికొందరికి అర్థమైనా ఆనందించలేరు. దీన్నిబట్టి రస సంబంధమైన వాసనావిశేషం ముఖ్యమని తెలుస్తుంది. సాధన ఎందుకు చెయ్యాలి**?** ఎలా చెయ్యాలి**?** ఏ పాఠకుడు తపస్వియై కావ్యసాధణ చేయక ఉండలేడో అతడే సహృదయుడు. ఆసక్తి అనేది అతనిని ముందుకు నడిపిస్తుంది. ఆ తర్వాత అతనికి తెల్సేదేమిటి**?** వ్యంగ్యార్థ వైభవం. అల్లే అభిద, లక్షణలకు సంబంధించిన వాచ్యార్థం అప్రధానం అని, ఇక కవి ఉద్దేశించిన వ్యంగ్యార్థం బోధపడగానే పాఠకుడు మిక్కిలి సంతోషిస్తాడు. ఇలా పరమాహ్లాదాన్ని పొందేవాడు సహృదయుడు. పండితరాయల" భగ్నావరణుతి దేవరసః" పై ఆవరణమును తొలగిస్తే - మిగిలేది చిత్తు - అదే రసమని చెప్పాడు.

అభినవగుప్తుని అభివ్యక్తివాదం సర్వపండితజనామోదం పొందింది మహానందం కొత్తదికాదు. అది మనసుల్లో స్థిరమే. అది విభావానుభావాలద్వారా అభివ్యక్తం అవుతుంది. అంటే మనసులో ఉన్నది సాధారణంగా కాక విశేషంగా వ్యక్తమవుతుంది. కనుక అభివ్యక్తం అందుకే దీనికే అభివ్యక్తివాదమని పేరు. కనుక 'నిష్పత్తి' అంటే అభివ్యక్తి' అని అర్థం సంయోగాత్ అంటే వ్యంగ్య వ్యంజకమని అర్థం. విభావాదులు స్థాయితో కల్సినపుడని అర్థం. అది సాత్వికమయమై ఉండేది సహృదయునిలో అతడే కావ్యమర్మజ్ఞుడు. కనుక రసం అనుకార్యనిష్టమైతే ముప్పుంది. నటనిష్టమున్నా సమర్థనీయం కాదు. సామాజిక నిష్టం అంటే కొంత సమర్థనీయమే కానీ అందరిలో కాదు. "కశ్చిత్ యతతి సిద్ధయే" అన్నట్లు ఒకానొక మహానుభావునికే రసానుభవయోగ్యత ఉంటుంది. ఆనందవర్ధనుడు చెప్పినట్లు

ఎవరి ఆత్మ వారికే ప్రమాణం మర్మజ్ఞత ఎంత అనేదానికి ప్రమాణం లేదు. దాన్నే కావ్యాత్మ అంటారు.

"సతాం హి సందేహ పదేషు వస్తుషు

ప్రమాణమంతః కరణం ప్రవృత్తయః" అన్నట్లు మహానుభావులు మనసే దానికి కొలమానం. ఏమైనా అభివ్యక్తివాదంలో తాత్విక నేపధ్యం ఉంది. రససూత్రమండలి సంక్షిప్తతను, సందిగ్ధాన్ని వివరించి చూపడమైనది. కార్యకారణ సంబంధంలో ఈ వాదం నాటి నుంచి నేటిదాకా నిలిచి విశ్వజనీనమయింది.

పాఠం – **5.2.**రససంఖ్య - సామాజిక దృష్టి

NOTES

సంబ

కన్ని

చెప్పు

విభ

మధు

జరి

నాట్యశాస్త్రంలో అష్టరసములుగా శృంగారం, హాస్యం వీరం, అద్భుతం, భయానకం, బీభత్సం, రౌద్రం, కరుణములు పేర్కొనబడ్డాయి. వీటికి వరుసగా స్థాయీభావాలు కూడా చెప్పబడ్డాయి. రతి హాసం, ఉత్సాహం, విస్మయం, భయం జుగుప్స, క్రోధం, శోకం. ఇలా **8** రసములకు ఎనిమిది స్థాయిభావములు, వీటిని జన్యరసములుగా చెబుతూనే శమస్థాయి భావాత్మకమైన శాంతరసాన్ని భరతుడు వ్యంజించాడు. అంటే అది జనకరసమన్నమాట. అనగా ప్రాణిసముదాయములో ఆయారసభేదముల స్థాయిభావాలను రత్యాదులు అంచెలంచెలుగా వికసించి శృంగారాద్ రసములుగా పరిణమిస్తాయన్నమాట. రతి అనగా తరుణీమణులకు, పురుషులకు కలుగు సంయోగాభిలాష స్ఫురణము: ధరలోయది రతియనంగ తగు అని కావ్యాలంకార సంగ్రహం చెప్తుంది. కోరికయే పెరిగి పరిణతమై శృంగారరసవిశేషంగా మారుతుంది. అట్లే హాస్యం వికృతాకారం, మాటల్లో చేతల్లో వింతదనం ఉట్టిపడేలా ఉంటే అపుడు పుట్టేది హాస్యం అదే వికసించి హాస్యం అవుతుంది. లోకోత్తర కార్యాలపట్ల కలిగే గాఢమైన ప్రయత్నాతిశయమే ఉత్సాహం. ఇదే పెరిగితే వీరరసం అయితే ఉదాత్తపాత్రలకే దీనిని అన్వయించాలి. అలాగే విస్మయం. అపూర్వ వస్తువిలోపనం చేత కలిగే మనోవికాసం విస్మయం. ఇదే వృద్ధియై అద్భుతరసంగా మారుతుంది. భయానకరసానికి భయం స్థాయి, భయంకరమైన వస్తుదర్శనం చేత కలిగే మనోముకుళనం భయం. త్రాసమనగా అనర్థశంక అనర్థశంకవల్ల కలిగే మనఃప్రజ్వలన వైరిగణం పట్ల కలిగే మనః ప్రజల్వలనం క్రోధము. హితజన విరహవ్యధాదులచేత కలిగే అతిదు: ఖము శోకము పరిణామంగా ఇదే కరుణరసమవుతుంది. అసమానమైన వైరాగ్యంచేత శమస్థాయిభావం పెంపొందుతుంది. అదే శాంతరసం. ఇలాచూస్తూ పోతే రసములు ఎనిమిది అవుతాయి. శమస్థాయిభావాన్ని కూడా కలుపుకుంటే శాంతంకూడా చేరి ఈ సంఖ్య తొమ్మిది అవుతుంది.

"అష్టౌ నాట్యే రసాః స్మృతాః **-1**

“నవనాట్యే రసాః స్మృతాః **- 2 -** నాట్యశాస్త్రం

అష్టౌ అనగా ఎనిమిది రసములని, నవ అనగా తొమ్మిది రసములని రెండుప్రాఠాంతరాలున్నాయి. రెండవది ప్రక్షిప్తశ్లోకమని కొందరి అభిప్రాయం. మొదటిది భరతునికి ఆమోదయోగ్యమైనదని, శాంతంనిగూఢంగా దాగుందని అర్థం. అసలు శాంతం ఒకరసంకాదని దశరూపకకర్త అభిప్రాయం. రాగి, విరాగుల్లో తప్ప అది అందరిలో సాధ్యంకాదని తద్వ్యాఖ్యాత సమర్థన, శాంతం వ్యంగ్యంకావున అన్నింటికీ అదే మూలమని, రసములన్నీ సమీకరింపబడేది శాంతంలోనేనని అభినవగుప్తుడు సోపపత్తికంగా వివరించాడు. రససంఖ్యఒకటేనని, అదికూడా శాంతమేనని ఆయన అభిప్రాయం.

దయానందసరస్వతి, రూపగోస్వామి, కృష్ణచైతన్య స్వామి జయదేవుడు మున్నగువారు భక్తిని కూడా రసముగా అంగీకరించారు. కవికర్ణపూరుడు ప్రేయోరసాన్ని చెప్పాడు. కొందరువేటను కూడా రసభేదంగా చెప్పారు. అంతాచెప్పినవారిలో అప్పకవికూడా ఉన్నాడు. భానుదత్తుడు మాయనుకూడా రసమని, దానికి మిధ్య స్థాయిభావమని అన్నాడు. ఇలాచూస్తూపోతే రససంఖ్య పెరుగుతూపోతుంది. అందుకే ఒక ఆలంకారికుడు "రసావై అనంతః" రసములు అనంతములని అన్నాడు. **11,10,9,8** ఇలా సంఖ్యలు పరిగణిస్తూపోతే రసానుభవానికి భంగం కలుగుతుంది. కనుకవీటన్నిటి పర్యవసానముగా కలిగే మహానందానుభవ విశేషమేదో అదే నిజానికి రసం. ఆ విధంగా చూస్తే అష్టరస సారమంతా శాంతంలోనే దాగిఉంది. శాంతంకూడా మోక్షరసంలో దాగిఉంది. అదే ఆత్మానందం. అందుకే అభినవగుప్తుడు శాంతరస స్థాపన చేస్తూ దానికి స్థాయిభావం ఆత్మజ్ఞానం' అని, భోజదేవుడు 'ధృతి' అని, ఆనందవర్ధనుడు తృష్ణాక్షయం' అని, భరతుడు శమమన్నాడు. ఎటొచ్చి ఇవన్నీ అభినవగుప్తుడు చెప్పిన ఆత్మజ్ఞానంలో చేరేవే. అదొకటే రసం. అవి మౌనిలక్షణం. అంతవరకు తాత్కాలికంగా నైనా అష్టరస సంఖ్యావాదం ఒకటి ప్రచలితంగా వినపడుతోంది. "దశమోరసః ప్రేయాన్" అని రుద్రటుడు వాక్రుచ్చాడు. శృంగార, హాస్య వీర, అద్భుతములు సుకుమార స్పర్శ కలవి. అలంకారిక పరిభాషలో చెప్పాలంటే ఇవి కైశికీప్రవృత్తికి చేరువలో ఉండేవి, ఆవిధంగా చూస్తే అద్భుతం వీరంలో, హాస్యం శృంగారంలో విలీనమై శృంగారవీరాలే మిగుల్తాయి. ఈ వీరరసం కృషిసంబంధమైనదై ఉండాలి. ఎవరిపనుల్ని వారు ఉత్సాహంగా చేస్తూనే ఫలితాన్ని ధర్మబద్ధంగా విభజించుకోవాలి. ఇలా వ్యవసాయం, వర్తకం, వ్యాపారం, విద్యార్జన వంటి కార్యక్రమాలన్నీ ఒక రకంగా నైతిక నిబద్ధతను, ఉత్సాహాన్ని సూచించేవి" ఈ సురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్" అని గురజాడ, కలలుకునండి అని లెనిన్ అన్నారు. ఇలా కార్యశీలకమైన విధానానికి ఉత్సాహమే మూలం. ఇదే కర్మ సంబంధమైనదిగా గుర్తించాలి. ఒకవిధంగా అనుదిన కార్యకలాపాల్ని ఈ దృష్టితో చూస్తే వీరరసపుష్టికి నిదర్శనంగా కన్పిస్తాయి. సామాజిక శ్రేయస్సుకోసం పనులు చేసుకుంటూ సాగిపోయే జీవనవిధానమంతా వీరరసానుసంధానంకా. చెప్పవచ్చు. పనులు చేసుకొన్న తర్వాత ఫలితం లభించింది. అపుడు లోకులేంచెయ్యాలి. ఫలితాన్ని సమానంగా విభజించుకొని సుఖించాలి. అపుడు ఏ దృష్టి అంటే శృంగారదృష్టి అని అర్థం. ఆనందవర్ధనులు శృంగారమేన మధురః పరప్రహ్లాదనో రసః అన్నారు. అలా శృంగారమన్నది నాజూకయిన రసంగా నిలుస్తుంది. ఇక వీరం సమసిపోయి శృంగారంలో చేరుతుంది. అలాగే కరుణం రౌద్రంలో, బీభత్సం భయానకంలో విలీనమై భయానకం మిగిలి క్రమంగా జీవన పరమావధి అయిన శృంగారంలో లీనమై చివరికి అదొక్కటే మిగుల్తుంది. అదికూడా అష్టరసాలకు శాంతంలో చేరి ఆత్మానందానికి దారితీస్తుంది. ఇపుడు రససంఖ్య ఆత్మానందానికి కావ్యానందం సమీపంగా జరిగింది. మూలమైన ఆత్మానందం | ఎంత? శాంతం ఒకటే దీని పరమావధి ఉంటుంది. విద్యార్థుల అవగాహనకోసం రసచక్రాన్ని ఇలా ప్రదర్శించడం.

కావున శాంతశృంగారాలే చివరకు మిగులుతున్నాయి. అట్లని శృంగారాన్ని కూడా సొంతములోనే చేర్చకతప్పదు. ఎందుకనగా తృణపూలిక మొదలుకొని బ్రహ్మాండం వరకు భగవంతుడే వ్యాపించి ఉన్నాడు. ఆత్మజ్ఞానం అందరిలోనూ 'సత్తా' న్యాయంగా దాగింది. అది పెరిగితే శృంగారాదులుకూడ ఉండవు. ఆత్మజ్ఞానానికి సంకేతమైన శాంతం ఒకటే ఉంటుంది. కావన భట్టనరసింహాదులు దాన్ని రసమన్నారేతప్ప పేరేమీ పెట్టలేదు. రససమీకరణవాదాల్లోనే ఇది అన్యాపదేశంగా తెల్సిపోయింది. ఒక విధంగా లోకం అంతా అష్టరస సారం. ఆ అష్టరససారం అంతా శాంతం. శాంతమే ఆత్మానందంగా ధ్వనితమవుతుంది. అందుచేతనే వేదోపనిషత్తులు పరమాత్మయే రసానికి అర్థం అన్నాయి. లోకరీత్యా రసాలు ఎనిమిది లేక తొమ్మిది పారమార్థికంగా రసం ఒక్కటే. దానికి స్థాయి ఆనందమే.

ఇక లోకరీత్యా అంటే సామాజికదృష్టితో చూస్తే అని అర్థం అనగా మానవులు హృదయంనుంచి వారివారికి కేటాయించబడిన కార్యక్రమాలు చేసుకోవాలి అనడంలోనే సామాజిక దృష్టి ఉంది. అన్నిరకాల అనుభవాలు కూడా మనుషులదే కాద ఎవరి సంస్కారానికి తగినట్లు ఆయాస్థాయి భావాలు పెరిగి రసములుగా పరిణమిస్తాయి. మానవులు ఉత్సాహంగా పనిచేసుకోవడంలో వీరం, మునపటి కాలంలో అయితే యుద్ధం వీరం. క్రోధిస్తే వీరం. శోకిస్తే కరుణం. అసహ్యించుకుంటే బీభత్సం, భయపడితే భయానకం. ఇలా రసాలన్నీ నిత్యజీవితంలో అగుపించేవే. అందుకే భట్టనాయకుడు రసం సామాజిక నిష్ఠమన్నాడు. దృశ్య సామాజికరీతిలో నయితే ప్రేక్షకుడనే అర్థం. భరతముని పామరజన హితార్థం నాట్యశాస్త్రరచన చేస్తున్నట్లు చెప్పాడు. తన నాట్యశాస్త్రంలో పరిచారికలు, సేవకులుకూడా వచ్చారు. ఇలా పామరజనులకు కూడా రచనలో ప్రవేశయోగ్యత కల్పించి తన వాగ్దానాన్ని సార్థకం చేసాడు. ఆధునిక సాహిత్యంలో ప్రాచీన రీతిలో కాకున్నా మరో విధంగా ఈ రససిద్ధి గోచరిస్తుంది. శృంగార, వీర, భయానక, బిభత్స, రౌద్ర, కరుణములు ఎల్లెడలా ఎక్కువగా కన్పిస్తున్నాయి. అందరికీ ఈ రసానుభవం తప్పదు. కారణం ఇది మనసుకు సంబంధించినది కావడమే. మనసు స్థాయిభావాత్మకం. స్థాయి జననాంతర సంస్కార సంబంధి. ఆనాడు. యుద్ధం, ఈనాడు ఉద్యమం. ఆనాడు ప్రణయకలహాలు, ఈనాడు కామకలహాలు, అపుడు ఉదాత్తహాస్యం ఇపుడు | ఉన్నాదహాస్యం అంటే తక్కిన రసాలు కూడా సామాజిక జీవితంలో పడుగుపేకవలె అల్లుకున్నాయి.

పాఠం – **5.3 .** రససమీకరణ వాదాలు లేక రసైకత్వం

ఆత్మానందమే రసం అట్టి ఆత్మానందానికి కావ్యరసం దగ్గరగా ఉంటుంది. అందుచేతనే కావ్యానందాన్ని బ్రహ్మానందసహోదరతుల్యమన్నారు. 'పరమాత్మ' అని రసపదానికి అర్థం

కాబట్టి మమ్మటాచార్యులు. తన కావ్యప్రకాశంలో కావ్యప్రయోజనాన్ని చెబుతూ "సద్యఃపరనిర్వృతయే అన్నాడు. పరనిర్వృతి అనగా పరమానందమే. అట్టి రసలోక విహారముచేసే మహానుభావుడే సహృదయుడు. ఈ స్థితికి అనగా రససిద్ధికి వారివారి సాధన సంస్కార విశేషాలనుబట్టి అందరూ అర్హులే. ఇది ఉండగా రసలోకం, రససిద్ధి, రసమయజగత్తు అని ఏకవచనంతోనే రసశబ్దం ప్రయోగించబడుతోంది. అంతేకాని అష్టరసములు సిద్ధిఅని, వాటికి సంబంధించిన వైవిధ్యం అని ప్రపంచమని అనుకొనరాదు. భరతాచార్యులీవిషయాన్ని మునుపే చెప్పారు.

ఉదాహరణకు అనుదినజీవితంలో చూసే రసవచనంలో కూడా ఈస్థితి కనిపిస్తుంది. నీరు టమోటా, లవణం, ఆమ్లకం, కారం, వెల్లుల్లి, తైలం వంటివన్నీ విడివిడిగా భిన్నరుచులు కలవి. నీళ్ళలో కలసి పక్వమైన తర్వాత చూస్తే సరికొత్తరుచిగల రసవిశేషంగా అగుపిస్తాయి. భిన్నరుచులుగల పదార్థాలన్నీ నీటితో కలసి ఉడికినపుడు సరికొత్తరుచి ఎలా నిష్పన్నం అయిందో, శృంగార, వీర, హాస్య, అద్భుత, భయానక, బీభత్స రసవైవిధ్యమంతా ఒకానొక మహారసవిశేషానికి తోడ్పడతాయని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు. వీటిలో మొదటి నాలుగు మృదువులు, తర్వాతి నాలుగు ఉద్ధతములు రసపరిధిలో విద్ధత్యంలేదు ఆనందం ఉంది. ఆనందలక్షణం మృదుత్వమే కదా. కనుక భావనలో అంతసుకుమారంగా సాగిపోతుంది. కనుక మృదురసములలో ఉద్ధతములు విలీనమవుతాయి. అంటే విధత్యం ఉండదు. వీటిలో కూడా ఒకదానిలో మరొకటి చేరి శృంగారమే మిగులుతుంది. దానికి కూడా మూలం శాంతం దీనికి మూలం మోక్షం.

ఇలారనికులైన లాక్షణికులు రసభేదాలను తాత్కాలికంగా అంగీకరిస్తూ శాశ్వతానంద సంధాయకమైన ఒకానొక మూలరసం వీటన్నిటికీ ఆధారభూతమై ఉంటుందని, ఒక్కొక్కరొక్కొక్కరకంగా చెప్పారు. ఇలా రసములన్నీ ఏకీకరణం కావడాన్నే రససమీకరణం అంటారు. ఇలా ఏకరసదృష్టితో చూసినవారిలో అలంకారికులేకాక కవులు కూడా ఉన్నారు.
1. కరుణరస ప్రాధాన్యవాం:

జంటగా ఉన్న క్రౌంచపక్షులలో ఒకదానిని వేటగాడు వధించిన తర్వాత రెండవది తనంతటతానే ఆత్మాహుతి చేసుకుంది. దాన్ని చూసి శోకించిన వేటగాడే వాల్మీకి అయ్యాడు. అశోకంనుండి కవితాశ్లోకాలు అబ్బాయి అప్రయత్నంగా వచ్చిన ఆ శ్లోకాలే రామాయణానికి దారి తీశాయి. దీనినే శోకః శ్లోకత్వమాగతః అన్నాడు ఆనందవర్ధనులు శోకం కరుణరసానికి స్థాయిభఏజావం రామాయణంలో కరుణమే ప్రధానమని కొందరు, కాదు శాంతమే ప్రధానమని మిరకొందరి వాదన. మహాకవి భవభూతి తన ఉత్తరరామచరిత్రలో 'తమస' అనే ఒక దాసి పాత్రద్వారా కరుణరస ప్రాధాన్యాన్ని చెబుతున్నాడు. తమస సీతాదేవికి సేవిక

అంటే అల్పాలేక సహాయకపాత్ర. రసపరిజ్ఞానం ఈ పాత్రకు సముచితమా అన్నదిక్కడ చర్చనీయాంశం కాదు. అందుకే దీనిని భవభూతి అభిప్రాయంగానే భావించాలి.

"ఏకోరసః కరుణ ఏవ నిమిత్తభేదా

ద్భిన్నః పృథక్పృథగివాశ్రయతే వివర్తాన్

ఆవర్త బుద్బుద తరంగ మయాన్వికారా సంభోయధా సలిల మేవ హితత్సమస్తమ్||

నీటి సుడులకు, తరంగాలకు నురగలకు జలమే ఆధారమైనట్లు శృంగార హాస్యవీరాద్భుతాలకు కరుణరసమే మూలమని వీరరాఘవులుగారు చెప్తున్నారు. కరుణ రసం మనోమాలిన్యాన్ని ప్రక్షాళితం చేస్తుంది. అందువల్ల పరుషస్పర్శ ఉండదు. అపుడు మృదరసములన్నీ పుట్టి కొన్ని లోకస్పర్శ కలిగి పరుషములుగా మారతాయని ఆధారం కరుణమేనని అందుకు వాల్మీకి హృదయంనుండి వెలువడిన రామాయణమేనని తదాఖ్యాత వీరరాఘవులు చెప్తారు. సీతారాముల ననవాసాన్ని పురస్కరించుకొని తమనే ఈ మాట అంటుంది. ఆదంపతులకు ఎల్లప్పుడూ కష్టాలే. ఇలా సీతారాములు కథలో కరుణరస ప్రాధాన్యాన్ని విశ్వసించాలి. శోకః శ్లోకత్వమాగతః అని ఆనందవర్ధనుడు అనడంలో కూడా ఇదే అర్థం ఉంది. అందుకే ఉత్తరరామచరితంలో ప్రధానరసం కరుణం సముద్రజలం అన్నింటికీ ఆలవాలమైనట్లు క్రమణం నడిన రసాలకు మూలమె ఉంటుందని భవభూతి అభిప్రాయం. భవభూతి కరుణరకు ప్రాణామవాది..

. శృంగారరసప్రాధాన్యవాదం:

NOTES

శృధాతువు అరన్ ప్రత్యయం హింసాయాత్ అని ఈ ధాతువు యొక్క అర్థం మనసులోని మాలిన్యాన్ని తొలగించి పరిశుద్ధంగా మార్చేగుణం దీనికుంది. ఇది రతిస్థాయిభావ వికసితమై అలరారుతుంది. అంకుర, పల్లవ కోరక, పుష్ప ఫల దశలలో ఈ శృంగార పరిణతి కనిపిస్తుంది. ఇది భరతుడు చేసిన శృంగారరసభేదం కానీ భోజదేవుడు అనే మరో అలంకారికుడు శృంగార ప్రకాశమనే ఆలంకారిక గ్రంథంలో చెప్పిన శృంగారానికి స్నేహం.

ప్రీతి అని అర్థం. ఇదుంటేనే మానవులకు సన్నిహితత్వం ఏర్పడుతుంది. లేకుంటే లేదు. దీనిని పూర్వ మధ్య, ఉత్తరకోటి దశలలో విస్తరిస్తుందని కూడా చెబుతాడు. ప్రతీతి లేదా ఆస్నేహం అనేది జన్మసంస్కారానికి సంబంధించినది. ఒకరకంగా ఈయనది దశమ రసవాదం క్రిందలెక్క అది పూర్వరాగంగా అంటే అయోగ శృంగారంగా మధ్యమంలో వియోగంగా ఉత్తరకోటి అంటే సంయోగ శృంగారంగా పరిణత చెందే శృంగార దశల్ని సహృదయులు కావ్యాల్లో గమనిస్తారు. అట్లే ఈ ప్రీతికూడా అంచెలంచెలుగా ఎదిగి ఆటుపోట్లను తట్టుకొని స్వచ్ఛమైన ప్రీతి (శృంగారం)గా పరిఢవిల్లుతుంది. దీనికి గోపుచ్ఛాదృష్టాంతాన్ని భోజదేవుడే చెప్పాడు. గోవువాలాన్ని పరిశీలిస్తే చివరలో గుబురుగా ఒకానొక రోమగుచ్ఛం కనిపిస్తుంది. అది అద్భుతానికి సంకేతం. భోజదేవుడు ఈ ప్రీతి నిత్యనూతనమని, అద్భుతమని జన్మసంస్కార సంబంధి అని ఎక్కువగా పేర్కొనడమేకాక ప్రీతిలేక స్నేహం అనునిత్యం కొత్తదనాన్ని కల్గిఉంటూ కొత్తదనాన్ని కలుగచేస్తుంది అన్నాడు. ఈయనే శృంగారరసప్రాధాన్యాన్ని వివరిస్తూ ఈ ప్రీతిలో అన్నీ ఇమిడిపోతాయని చెప్తూ ప్రేమరసాన్ని కూడా ప్రతిపాదించాడు. కవికర్ణపూరగోస్వామి కూడా సమర్థించాడు. అగ్నిపురాణకర్త భోజుడు

చేసిన శృంగారరస ప్రాధాన్యవాదాన్ని సమర్థించాడు. ప్రేమోరసమే ప్రేమరసమని, దీనికి స్త్రీపురుషభేదం అవసరంలేదని, తిర్యక్కులలో కూడ ఇది కన్పిస్తుందని భోజునితో పాటు కవికర్ణపూరుడు చెప్పాడు.

"ఉన్మజ్జంతి నిమజ్జంతి ప్రేమ ఖండ రసత్వతః సర్వే రసాశ్చ భావాశ్చ కల్లోలా ఇవ వారిధౌ॥

సముద్రంలో జలతరంగాలు చేసే తిరోభవ, ఆవిర్భావ వికాసాలకు సముద్రజలమే ఆధారంకదా. అట్లే అసంఖ్యాక రసవైవిధ్యానికి ఒక్క ప్రేమరసమే ఆధారమవుతుందని భోజదేవ, కవికర్ణపూరగోస్వాముల అభిప్రాయమైనట్లు తెలుస్తుంది. అంతటితో ఆగక కవికర్ణపూరుడు భక్తిరసప్రాధాన్యవాదాన్ని చేసాడుగానీ అది సహేతుకం కాదు ఇలా కరుణరసం నుండి సర్వరసాలు ఆవిర్భవించి అంతలోనే అంతర్బహిరాయిని భవభూతి చెప్పగా శృంగార రసాన్ని కొత్తకోణంలో చూచిన భోజుడు సర్వరసాలకు శృంగారమే మూలమని, సర్వరసములు ఇందులోనే సమీకరించబడతాయని చెప్పాడు. కవికర్ణగోస్వామి అలంకారౌస్తుభం అనే గ్రంథాన్ని కూడా రచించాడు. రుద్రటుడు ప్రేమోరసాన్ని లేక ప్రేమరసాన్ని స్నేహ, ప్రీతి స్థాయిభావాత్మకంగా చెప్పాడు. ఈ రెండు లేక మూడువాదాలు పండితజనామోదం పొందినవేమీకాదు. కనుక ఈ పూర్వవాదాలన్నీ వీరరసప్రాధాన్యవాదానికి సహకరించాయని చెప్పవచ్చు. **3.** వీరరసప్రాధాన్యవాదం:

వీరరసం ఉత్సాహస్థాయిభావాత్మకం. ఉత్సాహ లక్షణం మనః ప్రజ్వలనం ఇది కూడా ఉదాత్తరసమే. వేణీ సంహారం వీరరస ప్రాధాన్యం అంతేల చారిత్రక కావ్యాలన్నీ వీరరసప్రాధాన్యాలే కదా వీరమనేది ఆధిక్యాన్ని సూచించేదిగా కూడా కన్పిస్తుంది. దానవీరము, దయావీరము, ధర్మవీరము వంటి వాటిలో ఆధిక్యాన్ని తెల్పుతుంది. ఈ వీరశబ్దం. అట్టివాదాలను ప్రస్ఫుటీకరించే కొన్ని లఘుకృతులు కూడా లేకపోలేదు. ఎంత శాంతమూర్తి అయినా ఎక్కడో ఒకచోట వీరరసపోషణ చెయ్యాల్సిందే నని విశ్వనాథుడు, నారాయణభట్టు చెప్తున్నారు. అద్భుతరసంకూడా విస్మయ స్థాయి భావాత్మకమే నవ్యత అంటే అదేనని విశ్వనాథుడు పేర్కొన్నాడు. అందుచేత అద్భుతరసానికి కూడ ఆ సముచిత స్థానం ఉంది. అంతేల అనుకణం విస్మయపరచే ఘట్టమేదైనా అది ఆహ్లాదానికి దారితీసేదే ఇలా అద్భుతరస ప్రాధాన్యంకూడా తర్వాత శాంతరస ప్రాధాన్యవాదానికి సహకరించింది. **4.** శాంతరసప్రాధాన్యవాదం:

శాంతరస ప్రాధాన్యవాదాన్ని అభినవగుప్తుడు అభినవభారతి అనే గ్రంథంలో చెప్పాడు. రసం సహృదయనిష్ఠమని అందుకు తగిన ఉపపత్తుల్ని చూపి తన అభివ్యక్తివాదాన్ని ఎలా సర్వపండితామోదం చేసాడో అట్లే శాంతరస ప్రాధాన్యవారాన్ని కూడా తాత్విక నేపథ్యంతో సోపపత్తికంగా ప్రతిపాదించాడు.

శృంగారమైనా, హాస్యమైనా, వీరమైనా, భయానకం అయినా, నవ్యతా విశేషాన్ని పుణికి పుచ్చుకున్నపుడే విస్మయం. కానీ ఇది శాశ్వతానంద సంధాయకం కాదు.

భగవంతుడు యోగమాయా పరివృతుడు తన యోగమాయద్వారా లోక వత్తులీలాకైవల్యం" అన్నట్లు భగవంతుడు. కూడా పరిపరివిధాలుగా వ్యవహరిస్తాడు. మాయ స్పర్శ సదాశివునికి ఉండదట యోగికి తప్ప ఈ సుస్థితి అందరికీ సిద్ధించేది కాదు. కనుక సాధన చేసి లౌకికమైన అన్ని కోరికలను నశింపచేసుకొని దేవునితో తాదాత్మ్యం చెందిన ముని అందులో ఓలలాడుతుంటాడు. అట్లే శాంతరసం కూడా. శాంతము శమస్థాయిభావాత్మకం శమమనగా నిరుసను వైరాగ్య సంపద్విశేషం. ఈ వైరాగ్యమే మూలం. ఇట్టి శమభావమే వికసిస్తే శాంతం. నిరంతరం దైనంవలె | సర్వక్ష. సర్వవ్యాపక సర్వమానసిక శక్తి సంపన్నుడుగా సహృదయుడై విరాజిల్లుతాడు.

ఈ తాత్త్విక నేపథ్యంతో అభినవగుప్తుడు శృంగార, హాస్యాదులకు ఆధారం శాంతమే అని, అదే అవసరమయితే అన్నింటినీ కలుపుకొని తనలో విలీనం చేసుకుంటుందని, రసవైవిధ్యంగా పరిణమిస్తుంటుందని, ఇది యోగప్రవృత్తికి సంబంధించినదని, సతార్కికంగా వివరించాడు. కొందరు ఆలంకారికులు శాంతరస స్థాయిభావాన్ని పలువిధాలుగా పేర్కొన్నారు. తృష్ణాక్షయం 'శాంతరసానికి స్థాయి అని లాక్షణికులు

పేర్కొంటే 'శమమని' భరతుడు చెప్పాడు ధృతి శాంతానికి స్థాయి అని భోజుడు చెప్పాడు. హరిపాలుడనే అలంకారికుడు శాంతరసం రెండువిధాలని, లౌకికమైన శాంతానికి ఆనందమే స్థాయి అని, అలౌకికానందానికి శమమే స్థాయి అని చెప్పాడు. లౌకికం లౌకికంలో అంతర్భాగమే కనుక ఇది ఆమోదయోగ్యంగా లేదు దశరూపకకర్తయైన ధనంజయుడు. వ్యాఖ్యానకర్తధనికుడు ఈ శాంతరసాన్ని అంగీకరించలేదు. అందుకు వారుచూపిన ఉపపత్తులు సమంజసంగా లేవు. కావున వీరి వాదాలు నిలువలేదు.

శాంతమే సర్వరసములకూ ఆధారం. వస్త్యలంకార, రస, ధ్వని మున్నగు కావ్యాంశాలన్నీ లేదా అనుభూతి వైవిధ్యం అంతా ఈ శాంతరసంలో చేరేవే. ఇదొక అనిర్వచనీయమైన ఆనందానుభవం, రసం కూడా ధ్వనితమవుతుంది. అందువల్ల తద్విశేషాలన్నీ పుంజీభవిస్తే అదే శాంతం. ప్రాపంచిక స్పృహలన్నీ అణగారితే మిగిలేది వైరాగ్యం. సద్యః పరనిర్వృతిని పొందడానికి విరాగియే అర్హుడు. అట్లే సహృదయుడే కావ్యరసాస్వాదనకు అర్హుడు.

ఉద్ధతరస భేదాలన్నీ ఉదాత్తరసపరిధిలో చేరిపోయిన తర్వాత మరలా అవన్నీ శాంతరసంలో అంతర్భవిస్తాయి. అందుచేత అదే ప్రధానమయిన రసం మహాభారతం వంటి ఇతిహాసంలో కూడా శాంతమే ప్రధానం. రామాయణంలోను, భాగవతంలోను ఒకటేమిటి? కావ్యప్రక్రియలు అన్నింటి పార్యంతిక ఫలం శాంతమే.

మానవుడు ఇంటినుండి బయటికి వెళ్ళినతర్వాత రకరకాల దృశ్యాల్ని చూసి తన గృహానికి చేరుకుంటాడు. ఒకచోట శృంగారభావం, మరోచోట హాస్యం అట్లే వీరం వంటివి కూడా కానీ ఇంట్లో ప్రశాంతంగానే ఉంటాడు. అందుకే నివాసగృహాన్ని ఆనందానికి సంకేతంగా చెబుతారు. భరతమహర్షి ఆష్టరసాలను చెప్పాడే తప్ప శాంతాన్ని వ్యంజించాడు. శాంతం అష్టరసవిభక్తం అయినపుడు రసవైవిధ్యం. ఇది లౌకికం. వీటన్నిటిద్వారా పొందేసుఖం శాంతం. ఎన్నివిధాలుగా చూసినా అందరి పరమావధి మోక్షం. అట్లే రసవైవిధ్యాన్ని గూర్చి కొంత చర్చించుకున్నా వీటి పరమావధి శాంతమే కనుక శాంతమే దివ్యానందం అంటే మోక్షం.

"భావ వికారా తాద్యాః శాంతస్తు ప్రకృతిర్మతః వికారః ప్రక్రతేరాతః పునస్తత్రైవ లీయతే"

- నాట్యశాస్త్రం

శాంతరసానికి మూలం వైరాగ్యమే ఇదే శమవిస్తరణం. ఇదిలా ఉండగా భట్ట నరసింహుడనే అలంకారికుడు రసవైవిధ్యం సమంజసం కాదని అదొక అప్రమేయమైన మహానందమని చెబుతూ జీవునికి సహజంగానే ఒకానొక 'స్వాదాత్మ' ఉందన్నాడు. అదే నిరంతర మహారసాన్ని ఆస్వాదిస్తూ ఉంటుంది. దానే్న లాక్షణికులు 'సంస్కారం' అని ఆస్వాదాంకురకందధర్మమని, వేదాంతులు వాసన అని అన్నారు. అట్టి మోక్షానందమే నిజమైన రసమని. దానిపేరు రసంతప్ప వేరేది కాదని, స్థాయిభావంగా చెప్పదల్చుకుంటే ఆనందానే్న చెప్పాలని సోపపత్తికంగా వివరిస్తూ అభినవగుప్తుని వాదాన్ని సమర్థించాడు. ఇదే ఆమోదయోగ్యం. అదెలాగంటే మానవుని ఆలోచనలు ముగిసిన తర్వాత తుదకు ప్రశాంతికోసం అర్రులు చాస్తున్నాడు. ఎట్టకేలకు అదే అందరి గమ్యం. కావ్యరసం కూడ అంతే.

కరుణ - శృంగార - ప్రేయో - వీర రస ప్రాధాన్యవాదాలన్నీ అనుషంగికంగాను, శాంతరస ప్రాధాన్యవాదమే. ఈ నాటికీ సహృదయ హృదయాలలో సఫలీకృతమవుతున్నదని చెప్పవచ్చు.

సాహిత్య విమర్శ-

NOTES

మృదు - ఉద్ధతరసవివేచన నిజానికి రసప్రసరణ శక్తిగల పదంలో మహాప్రాణాలుగాని, సంయుక్తాక్షరాలుగాని ఉన్నట్లయితే వాటిని ఉచ్చరించే పద్ధతిలో కొంత అసౌకర్యం కలగవచ్చు. అలవాటు చేసుకుంటే వానిని కూడా సులభంగానే పలుకవచ్చు. కనుక శబోచ్చారణలోనే కొంతసౌలభ్యం కన్పిస్తుండగా ఇక అర్థావిష్కరణలో క్లిష్టత ఏముంది? అంతేకాక రసపరిధిలో పరుష్యానికి గాని, జుగుప్సకుగాని తావులేదు. సత్కవిధరింపరాని వేషాలు లేవు. అట్లే రసపరిధిలో ఇమడని విషయంలేదు. తృణపూలిక మొదలుకొని బ్రహ్మాండపర్యంతం భగవంతుని శక్తే వ్యాపించి ఉండగా సహ్యాసహ్య వితర్కాలకు తావులేదు. అట్లని అందరికీ ఏకాత్మతాసిద్ధి ప్రాప్తించడం కొంత కష్టమే. కారణం లోకం భిన్నత్వంలో ఏకత్వం కలది. అంటే త్రిగుణాత్మకమైనదని అర్థం. ఈ త్రిపుటికి అతీతమైనది రసానందం. అందుకే సాత్త్వికభావాలను ప్రకటించడానికి సరళపదప్రయోగం తప్పదు. రజస్తమోగుణాలను ప్రకటించడానికి తగిన పదజాలం వేరే ఉంటుంది. అంటే మనస్సులను దాటి సత్వపరిధికి పోతే అదే రసం పాకాలుగాని, రీతులుగాని రెండే గోస్తని,

నారికేళమని, అవికూడ అర్థాన్నిబట్టి ఏర్పాటుచేయబడ్డవే కానీ శబ్దాలను బట్టికాదని కావ్యాలంకార సంగ్రహం చెబుతుంది.

రసం ఒకటే కదా! మరి ఈ ఉద్ధత మృదురసభేదభావన ఏమిటి? దానిని చూసే చూపులో తేడా ఉంది. ఉద్ధతి. రాజసికం తామసికం సరళత సాత్వికం, నాట్యశాస్త్రంలో తత్కర్త ఇచ్చిన సంఖ్య ఎనిమిది అవి:

శృంగారము, హాస్యము, వీరము అద్భుతం - **1** భయానకం, బీభత్సం, రౌద్రం, కరుణం

2

మొదటి నాలుగు రసములు మృదుస్పర్శ కలవి చాలామందికి అనగా పాఠకులకు ఇష్టమైనవి. కారణం రాగమధుర సౌందర్యాలకు అవి ప్రతీకలు. అందుచేత వాటిని మృదురసములని, ఇవికూడా లౌకికపరిధికి సంబంధించినవేనని నాట్యశాస్త్రం చెబుతుంది. రెండవకోవలోని నాలుగు రసములు ఉద్ధతములు. చాలామందికి అవి అనిష్టములు. అందుచేత అవి ఉద్ధతములని నాట్యం చెబుతుంది. ఈ విధంగా చూస్తే భరతుడు చెప్పినవి ఎనిమిదే. ఇదంతా లోకపరిధి లోనిది. మరి నాట్యం కూడా త్రైలోక్యనుకరణమే కదా! అందువల్ల ఈ దశలను దాటిపోయేవరకు ఈ విభజన తప్పదు. ఈ మాటకొస్తే రసములు అనంతములు కూడా "అనంతా వై రసా" అని వాక్యం. ఇదిలా ఉండగా కళలన్నీ అనుకరణములే ఆనందజనకములే అని అరిస్టాటిల్ చెప్పాడు. కవిత కూడా ఒక కళే.

లోకమనగానేమి? భిన్న సంస్కారాలను ఆలవాలమైనది. అయినా ఇది వృత్తాకారం అందుకే నాలుగుదిక్కులు, వాటికి అధిపతులు వెరసి లోకం వృత్తస్వరూపం. రాజసిక, తామసిక ప్రవృత్తులే ఉద్ధతములు. రాక్షసులు ఆ యా దిక్పాలకుల చేతిలో ఓడిపోయారు. మిగిలినవారు దిక్పాలకులు నల్గురే అంటే దేవతలు. వీళ్ళు సాత్వికతకు ప్రతీకలు ఈ రసాన్ని ఆధారంగా చేసుకొని జీవుడు మోక్షానందానికి ప్రయత్నించాలి.

కైశికీవృత్తిలో విద్ధత్యం తొలగిపోతుంది. అంతా సుకుమారమే. కావ్యమే రసమయప్రక్రియ కనుక ఇక విద్ధత్యం ఏమిట? ఇది చూసేవారి దృష్టిని బట్టి ఉంటుంది. **you find poetry no**

where unless you have poetry in you కవిత్వం కోసం ప్రపంచమంతా అన్వేషిస్తే లాభంలేదు. ప్రధానంగా కవిత నీలోనే ఉండాలి. ఆ చూపుతో చూస్తే అంతా కవితామయమే. అందుచేత ఉద్ధత మృదురస భేదమన్నది ఒకరకంగా లౌకికమైన సంతోషంవేరు. రసానందం వేరు. మానవసంతోషానుభూతికంటే కొన్ని లక్షల రెట్లు ఆనందానుభూతి గొప్పదని 'ఆనందవల్లి' అనే అధ్యాయం (తైత్తిరీయం నందలిది) చెబుతుంది. ద్రౌపదీకేశకర్షణాదులు కూడా కౌశికీవృత్తితో చూస్తే సరళమే. అందుచేతనే ఎనిమిది దిక్కులు, వాటికి అధిపతులు ఇంద్ర, యమ, వరుణ, కుబేరాదులు. ఉపదిక్కులు, నరక, నిశుంభ, మురాసుర, హయగ్రీవాదులు దేవతలచేతుల్లో నిశిస్తున్నట్లుగా శృంగార, వీర, అద్భుత, హాస్యాలతో తక్కినవన్నీ పరుష్యాన్ని కోల్పోతాయి. ఇవి సరళాలు. అందుచేత పదలాలిత్యం మృదుభావాలు సహృదయుని మిక్కిలిగా ఆకర్షించి ఆనందింపచేస్తాయి. కావ్యం లోకమందలి భిన్న ప్రవృత్తులకు నిలయం కనుక అన్నింటినీ స్వీకరిస్తుంది. అయితే ఔద్ధత్యాన్ని ప్రక్షాళన చేస్తుంది. అనగా ఉద్ధత రసాలను కూడా మృదురసపరిధిలో ఇమిడించి కావ్యం ఆహ్లాదింపచేస్తుంది. పాఠకుడు లేదా ప్రేక్షకుడు అప్పటికి భయానకాదుల్ని పొందినా అంచెలంచెలుగా సరళత్వాన్ని పొందుతాడు. రసానందం అన్నది కావ్యం మొత్తంమీద ఆధారపడి ఉంటుంది. ఉద్ధతరసములు కూడా మృదువులై శాంతరసపరిధిలోకి చేరతాయి. శాంతమన్నది మోక్షానుభవాన్ని కలిగిస్తుంది. విడిగాచూస్తే భయం. జుగుప్స, కోపం, శోకం కలిపిచూస్తే అవి వాటి బెద్ధల్యాన్ని కోల్పోయి సరళ - మిత్రరసములుగా రూపాంతరం చెందుతాయి. అంతేకాక సత్కావ్యం ఆలోచనామృతం.

ఇది తరగనిది. ఇట్టి అనంతమయిన రసపరిధిలో ఇవి పూర్తి క్షణికములు, పరబ్రహ్మ శాంతరసస్థానాన్ని అలంకరిస్తే

అతనే అంగిరసం వంటివాడు, ఇక ఎనిమిది రసములు ఆంగికరసములనవచ్చు. ఈ ఎనిమిదిరకాల రసానుభవంద్వారా

NOTES

పాఠకుడు లేదా ప్రేక్షకుడు లేక సహృదయుడు కొంతశక్తిని పొందుతాడు. ఆ తర్వాత శాంతరసగమ్యాన్ని చేరి సద్యపరనిర్వృతిని పొందుతాడు. విశ్వనాధుడనే ఆలంకారికుడు తన సాహిత్యదర్పణంలో తేభ్యస్సురతే దంత ఘాతేదిభ్య ఇవ సుఖమేవ జయతే" అన్నాడు. సురతసమయంలో దంతఘాతములు ప్రహరణములు. స్పర్శలు సుఖాన్నేతప్ప దుఃఖాన్ని కల్గించవు. కారణం

అది శృంగార సమయం. స్త్రీ పురుషలు అన్యోన్యతకు సంబంధించిన విషయం ఆ చేష్టలే విడిగా అయితే బాధాకరం. ఒక కవి చెప్పినట్లు

నచ్చిన హృదయం

కారం కాదంటాను.

ఇక్కడ సచ్చిన లక్షణం వల్ల కారం కూడా మధురమే నచ్చని వ్యక్తి ముధురమైన పదార్థాన్ని ఇచ్చినా కారమే. నచ్చనితనానికి ఎన్నో లౌకిక కారణాలున్నాయి. భిన్న ప్రవృత్తులున్నాయి. కనుకనే ఆ పరిధిలో చూస్తే కొన్ని నచ్చవు.

కొన్ను నచ్చుతాయి. అందుకే

4+4 అవసరమయింది. క్రమంగా వైరుధ్యం నశిస్తే అంతా ఒకటే అప్పుడిక తేడాలేదు. అసలు సచ్చిన, నచ్చని తత్త్వాలను ప్రత్యేకంగా చూడాలి. నీటికంది బురదలాంటిది నచ్చినతత్త్వం. బురదకింద నీటిలాంటిది నచ్చని తత్త్వం. రెంటికీ సమన్వయం రసతత్వం. అనుకూల వేదనీయం సుఖమని, అననుకూలం దుఃఖమని ఆలంకారికుల అభిప్రాయం. ఒక ఆంగ్లకవి **Pain and pleasure** అనే తన గ్రంథంలో మృదు, ఉద్ధత రసభేదాలకు సంకేతంగా **44** మిత్ర శత్రురసములను సూచించాడు.

సర్వేనవా ఇవా ఖాన్తి మధుమాస ఇవ ద్రుమాః

కవి, ప్రతిభాశాలి మునుపటి శబ్దార్థాలే రసపరిగ్రహ్యం వల్ల అపూర్వంగా అగుపిస్తాయి. వసంతంలోని చెట్లవలె ఉద్ధతములు కూడ కవి ప్రతిభ ఉదాత్తములై శాంతరసగమ్య మౌనములై మోక్షానందాన్ని కలిగిస్తాయి. అందుచేత శత్రురసములుండవు. శత్రుత్వ భావన పోతే అంతా ఒకటే.

ఇలా ఈ ఉద్ధత మృదురసభేదం కొంత సాధన చేసిన వారికి వశిస్తుంది. సాధనేమిటి? అంటే భావనకు సంబంధించినదని అర్థం, దానికి కొంత జన్మ సంస్కారం కూడా తోడ్పడుతుంది. భిన్న ప్రవృత్తులకు తాత్కాలికత్వాన్ని ఏకత్వానికే శాశ్వతత్వాన్ని ఉద్దేశించాడు భరతుడు. దాన్నే ఆలంకారికులు రసమని, తాత్త్వికులు యోగమని చెబుతారు.

రసాభాసం కూడా ఇట్టిదే. లోకంలో దేశకాల పరిస్థితుల్ని బట్టి వావివరసలు వంటి నియమాలు ఏర్పాటు. చేయబడతాయి. అవి వికటించినపుడు సాధారణంగా లోకులకు కొంత ఇబ్బంది కలుగుతుంది. కానీ విశాలదృష్టితో చూస్తే అవి కూడా ఆనందాన్ని కల్గిస్తాయి. కొందరికి సచ్చనంత మాత్రాన రసానికి రసాభాసానికి ఏమీ కాదు. కనురాగం, తిరక్ శృంగారం రసంకాదని అది రసాభాసమని ఆలంకారికుల అభిప్రాయం. అనగా ఇవి అప్పటికి కొంతక్లిష్టతను కల్గించినా ఆభాసం భావాభ్యాసం వల్ల క్షాళితమై ఆనందాన్నే ఇస్తాయి. భావితాంతః కరణ వృత్తిని కల్గిస్తాయి. ఇలా అభాసం కూడా ఆనందమే పద్మం కూడా బురదలో ఉన్నపుడు రమ్యంగానే కన్పిస్తున్నట్లు కైశికీ స్పర్శవల్ల రసాభాసంకూడా మహారసంగానే పరిణమిస్తుంది. వరూధినీ ప్రవరాఖ్యం, సైరంధ్రీ కీచకుల ఘట్టం శుక్తిమతీ కోలాహలులు ఘట్టం మున్నగునవన్నీ లోకంలో ఆభాసం కానీ కావ్యంలో రసమయాలు. కారణం అది కవిత కావడమే ఇలా రసాభాసం కూడా రసమే. ఇంతకూ ఆభాసరసములు ఒక బెద్ధత్వాన్ని సూచిస్తాయి. తక్కినవి సరళత్వాన్ని సూచిస్తాయి. రెంటినీ సమ్మేళనపరిస్తే కలిగేది కావ్యానందానాభూతి. కావున వైరిరసాలు మిత్రరసాలై శాంతంలో చేరి మృదువులవుతాయి. అందుచేత శాంతమే శాశ్వతానంద సంధాయకము,

పాఠం - **5.4.** విభావానుభావస్వాత్త్విక వ్యభిచారిస్థాయిభావ నిర్వచనాలు - లక్షణాలు

స్థాయిభావం:

''భూ' అనగా పుట్టుట నిశ్చలమైన మనస్సు అనే సరోవరం నుంచి పుట్టే ప్రథమ వికారగమే భావమని పండితరాయలు చెప్పారు. అనగా భావములెన్ని పుట్టినా ఆయా వాసనాబలంవలననే పుడతాయి. అదే అనగా వాసనాసంబంధమైనదే 'స్థ' స్థిరమైనది. క్త ప్రత్యయం ఇద్సంజ్ఞ రై కాగా వెరసి స్థ ధాతువునకు దీర్ఘమై స్థాయి అయింది అంటే వాసనావిశేషాన్ని బట్టి బహుజన్మల పర్యంతం జీవుని మనసులో స్థాయిభావముంటుంది. అదని నిజానికి నిరాకారం. విభావ అనుభవాదులచే పోషింపబడి రసముగా పరిణమిస్తుంది. దీనిని లవణాకరంతో ఆలంకారికులు పోల్చిరి. సముద్రము నదీనదాల్ని కలుపుకొని కూడా క్షారగుణాన్ని వదలదు. విజాతీయ, సజాతీయ భావములను కూడా కలుపుకొని స్థిరత్వాన్ని క్షారత్వాన్ని నిలుపుకుంటుంది. అట్లే అనుభవాలచేత పోషింపబడిన స్థాయి రసత్వాన్నే పొందుతుంది తప్ప దేనికీ పరిమితం కాదు. అందుకే రసమనగా స్థాయీభావమే.

స్థాయిభావోరసః అని ఆలంకారికుల వాక్యం అంటే ఇది అణగారి ఉన్నపుడు స్థాయి. వికసించినపుడు రసం ప్రతి జీవునిలోను ఉండేదే స్థాయి ఇది సర్వప్రాణిగతం.

'గరిమ' నదులన్ని కలసిన కప్పుకనే సముద్రమిది. "స్థాయీవ లవణాకరః - అని దశరూపకకర్త చెప్పాడు. అందువలన భరతమహర్షి దీనిని నదులలో సముద్రంగా, నదులలో నృపతిగా, శిష్యులలో గురువుగా స్థాయి మహత్తరమై ఒప్పారుతుందని చెప్పాడు. పెరిగి తరిగే గుణం కలది కనుక స్థాయిభావోపచయం (పెరగడం) రసమని, అపచయమే (తగ్గడం) స్థాయి అని ఆలంకారికుడైన కుమారస్వామి సోమపీథి చెప్పారు. 'తంతుపటన్యాయాన్ని కూడా ఈయనే చెప్పారు.

రసమనగానేమి? అన్నిరుచుల్ని మేళవించుకొని ఒక ప్రత్యేకమైన మహారుచివిశేషం కలది రసం. ఇదెలా సాధ్యం అవుతుంది. అంటే లోకోభిన్నరుచిః అన్నట్లు మానవులకు పలుభావాలున్నాయి. వాటికి మూలములైన స్థాయిభావాలున్నాయి. అయినప్పటికీ ప్రధానంగా రసం ఒక్కటే తప్ప ఎనిమిదని, తొమ్మిదని పేరుండదు. లోకంలో సమగ్రమైన ఆనందం మనిషికి లభించడం లేదు. మానుషానందానికి కొన్ని వేలరెట్లు బ్రహ్మానందముంది దానికి సమీపానికలదే కావ్యానందం, అది సమగ్ర సుందరం. కావ్యాదుల ద్వారా మానవుడు ఈ ఆనందాన్ని అందుకొనే మధురధామమే కళ లేక కావ్యం. అందువల్లే కావ్యానందాన్ని ఆత్మానందంగా అనగా బ్రహ్మానందంగా చెప్పడమయింది. ఏనాటికైనా జీవుని పరమావధి ఇదే.

1. విభావములు:

స్థాయిభావాన్ని పోషించే విభావములే నాయికానాయకులు. ఆలంబనములు, ఉద్దీపనములు అని ఇవి రెండు విధములు " ఆలంబనం నాయకాది: తమాలంబ్య రసోద్గమాత్" నాయకాదులే ఆలంబనాలు. వాళ్ళను ఆధారంగా చేసుకొని రసం నిష్పన్నమవుతుంది. అని సాహిత్యదర్పణకర్త చెప్పాడు. ఇక ఉద్దీపన విభావాలు యౌవనం, సొమ్ములు, అవి కూడా సహజములు, తటస్థములని ద్వివిధాలు. అవి వసంతమాసాదులు, ప్రకృతిసౌందర్యం మున్నగునవి. సర్వజ్ఞసింగభూపాలుడు రసార్ణవసుధాకరంలో చెరకువిల్లుధరించిన మన్మథుని కూడా ఉద్దీపన విభావంగా చెప్పాడు. అంటే జీవునిలో వాసనారూపంగా అణగారి ఉన్న స్థాయిని కొంత ఉద్దీప్తం చేసేవి విభావములన్నమాట. **2.** అనుభావములు:

ప్రారూఢ కటాక్షాదికము అనుభావమని కావ్యాలంకార సంగ్రహకర్త చెబుతాడు. విభావాదులు కారణభూతములు, అనుభావాదులు కార్యభూతములు. ఇవి కొంతవరకు అధీనంలో ఉండేవి కావు. అనుభావాలు పదమూడని ప్రసిద్ధి హావభావలాస్యాదులు, కటాక్షవీక్షణాదులు. మందసంచారులవంటివి కొన్ని మాత్రం వర్ణింపబడ్డాయి. ఏమైనా

elugu

NOTES

విభావాలకంటే మిక్కిలిగా స్థాయిభావాన్ని పోషించి రససిద్ధికి అనుగుణంగా ప్రేరేపిస్తాయి. ఇంతేకాక అనుభవాలకు సంఖ్యాపరిమితి ఏర్పపచడం సమంజసం కాదు. స్థాయిభావం మీద ఏర్పడిన ఆవరణాన్ని తొలగించడంలో సహాయపడేవి. విభావాలు, అనుభవాలు, సాత్త్విక భావాలు, సంచారీ భావాలు. అందుకే జగన్నాథ పండిత రాయలు. భగ్నా వరణాచి దేవరసః అన్నాడు చిత్ అనగా ఆత్మజ్ఞానం లేక సహజజ్ఞానం. దీనిమీద ఏర్పడిన ఆవరణను భగ్నంచేయడమే విభావానుభావాదికముల పని. అపుడు 'చిత్' సహజంగా ప్రకాశిస్తుంది. దానినే స్థాయిభావం అని, దాని వికాసమే రసం అని అంటారు. విభావాలు అనుభావాలకు అనుభావాలు విభావాలకు పరస్పరపోషకంగా ఉంటాయి. ఇంకా విభావాలు కారణములు కనుక చేష్టాగతములు కావు. అనుభావములు కార్యరూపములు కనుక చేష్టాగతములై స్థాయిభావాన్ని మిక్కిలిగా రససిద్ధికోసం ప్రేరేపిస్తుంటాయి. అందుకే కార్యభూతోను భావస్యాత్ అన్నారు.

3. సాత్త్విక భావాలు:

జీవుడు గుణాత్మక సంస్కారంతో దేహధారణ చేస్తాడు. సత్త్వ రజస్తమనస్సులని గుణములు మూడు. సత్త్వగుణం చక్కనిదని, అదే సహృదయతకు నిదర్శనమని చెప్పవచ్చు. అయినా ఇదికూడా సుకుమారమైన బంధం. రజస్తమస్సులచేత | తాకబడనిది సత్త్వమని భోజదేవుని వాక్యం. సభాసక్తి చేత, జ్ఞానాసక్తి చేత జీవుడు ఇక్కడ బంధింపబడినా - క్రమంగా విముక్తుడవుతాడు.

ఆత్మవత్సర్వభూతాని - తనవలె సమస్తజీవులు కూడా ఉంటారనే తాదాత్మ్యాన్ని ఏ జీవుడైతే కలిగి ఉంటాడో. అట్టి జీవుని తత్త్వమే సత్త్వము. సత్త్వముపరకు జీవధర్మం. అది దాటిపోతే విశుద్ధసత్త్వం. దీనిని దైవస్థితిగా చెబుతారు. పరగ సుఖదుఃఖాదుల

నరయగభావించి, అట్ల అలరుట స

స్ఫురణము, తత్పవ భావము

లరయగ సాత్వికములయ్యెనవి ఎట్లన్నన్

(-కావ్యాలంకార సంగ్రహము.)

పరగత సుఖదుఃఖాదులను మిక్కిలిగా భావించి, అట్లాగే అనుభూతి చెందుటయే సత్వస్ఫురణము. సత్త్వగుణ సంబంధమయినది సాత్వికభావం ఇవి ఎనిమిది అని ప్రతీతి. అందుకే అష్టసాత్విక భావాలని పేరు. అంతేకాక ఇవి బహిర్గతములు, ఇచ్ఛాధీనములు కావు. ఇచ్ఛకు అతీతంగా కూడా ఏర్పడతాయి. తమోగుణము నల్లనిపొర. దళసరిగా ఉంటుంది. రజోగుణం ఎర్రటిపొర. ఒక మోస్తరుగా ఉంటుంది. సాత్వికగుణం తెల్లటి పొర. ఈ నలుపు, ఎరుపు తెలుపు అనే వర్ణములనటుంచితే గుడ్డమాత్రం ఒక్కటే. పైగా సత్త్వగుణమనగా పల్చటి పొర. సులభంగా ఛేదింపశక్యమైనది. సత్త్వాన్నిదాటితే సదాశివత్వం.

సత్త్వగుణం నుంచి పుట్టేవి సాత్వికభావాలు. నిజమే. లోకంలో పరులు సుఖపడితే సుఖానుభూతిని పొందటం అట్లే దుఃఖపడితే దుఃఖానుభూతిని పొందడం, అదే విధంగా వ్యవహరించడం ఏ వ్యక్తికి సాధ్యమో ఆ వ్యక్తే సహృదయుడు. అట్టి మృదువైన స్వభావమే సాత్వికత. అంతేకానీ పరులు సుఖపడితే తాను దుఃఖపడడం, పరులు దుఃఖపడితే తాను ఆనందించడం వంటివి సాత్వికభావాలు కావు. స్తంభం, ప్రళయం, అశ్రువు, కంపము, రోమాంచం, వైస్వర్యం స్వేదం, వైవర్ణ్యం. ఇవన్నీ అష్టరసములకు అనుగుణంగా సంభవిస్తాయి. అనగా శృంగార హాస్యవీరాద్భుత భయానక బీభత్స రౌద్రకరుణాదులు అష్టరసములు. శాంతం నవమరసం. అయితే ఇవి వ్యంజింపబడేవే తప్ప కావు.

ఇలా సాత్విక భావములు సహృదయ తత్త్వానికి సజీవనిదర్శనమై అలరారుతూ, విభావానుభావాదులను కూడా మిక్కిలిగా పోషిస్తూ రససిద్ధికి తోడ్పడతాయి. కొండొకచో సత్త్వమనగా 'సారం' కూడా. ఇది ఉంటేనే రససిద్ధి తప్పనిసరిగా కలుగుతుంది. భానుదత్తుడు తన రసతరంగిణిలో జృంభాన్నికూడ నవమసాత్విక భావంగా చెప్పాడు. అష్ట సాత్వికభావాలతో రసానుభవం కలుగుతున్నట్లే. ఎట్లనగా మానసిక అనుభూతి లేనిదే స్తంభ, ప్రళయ

సాహిత్య విమర్శ- సౌందర్యశాస్త్ర

రోమాంచారులు సాధ్యంకావు కదా. అష్ట సాత్విక భావాలన్నిటిని గాని, కొన్నిటినిగాని పొందినవాడే నిజమైన సహృదయుడు. గీతాకారుడు సత్త్వగుణాధిక్యం వల్లనే ఆత్మజ్ఞానం సాధ్యమన్నాడు. 'సత్త్వం భవతి భారత" అన్నాడు.

కావ్యరసాస్వాదన కూడా సత్వరసాస్వాదనవల్ల సిద్ధిస్తుంది. మరల విభావాలు, అనుభావాలు, సాత్విక భావాలు. ఉత్తరోత్తరపోషకాలుగా మారతాయి.

NOTES

4. వ్యభిచారి లేదా సంచారి భావాలు:

నాట్యశాస్త్రంలో భరతమహర్షి సముచితమైన ఒక పోలికలతో సంచారి భావాలను వివరించాడు. అణగారి ఉన్న స్థాయిభావాన్ని రససిద్ధిగా మార్చేవి సంచారిభావాలు అణగారిన లేక కొంతవరకు పోషింపబడిన స్థాయిభావాన్ని రసపర్యంతం పోషించేవి సంచారులు. 'సం' ఉపసర్గ, చర గత్యర్థక ధాతువు. అది వృద్ధి రాగా సం+చారి సంచారి. స్థాయిభావం రసంకాగా అందు తలమునకలు వేస్తూ తేలుతూ సంచరించే **32** భావాలను సంచారిభావాలు అంటారు. ఆవిర్భావ, రితోభావ, వికాసములను పొందే ఈ స్థితిని సంపూర్ణస్థితిలేక రసపరిపూర్ణస్థితి అనవచ్చు.

దీనిని బట్టి వాసనారూపమైన స్థాయి అణగారి ఉంటుందని, అదే 'చిత్' అని తెలుస్తుంది. చిత్ అనగా ఆత్మజ్ఞానం. ఇది అంతమునకు సన్నిహితమైనది. ఈ చిత్ మీద ఏర్పడిన

ఆవరణమే లౌకికావరణము. దీనిని కావ్యపఠనాభ్యసనంచేత అంచెలంచెలుగా ఛేదించుకోవచ్చు. అపుడు అణగారి ఉన్న స్థాయిభావమే (చిత్తే) వికసించి రసముగా పరిణమిస్తుంది. సముద్రంలో తరంగాలు మనోమజ్జనములవుతున్నట్లు స్థాయిభావం వికసించి రసపరిణతిని పొందగా అందు సంచారులు తత్సమగ్రస్వరూపాన్ని ప్రకటిస్తూ తిరోభావ, ఆవిర్భావాలను పొందుతుంటాయి. ఇలాంటి. సంచారి భావాలు **32.**

నిర్వేదం, శమం, దైన్యం, జాడ్యం, గ్లాని, త్రాసం, శంక, ఆస్తి, రోషం, గర్వం, ఆవేగం, ధృతి, స్మృతి, చపలత, ఉగ్రత, అవహితం, త్రప, అంతర్వేక్షణ్యం, మదం, ఉత్సుకత్వం, మతి, నిద్ర, మోహం, బోధం, ఉత్సర్వము, ఆలస్యం, వితర్కం, సుప్తి, అసహనత, అధ్యానము, భ్రమ, అపస్మృతి ఇవి కొన్ని కార్యరూపములు, మరికొన్ని కారణరూపములు.

విశేషాదాభిముఖ్యేన చరంతో వ్యభిచారిణః

స్థాయిన్యున్మగ్న నిర్మగ్నాః కల్లోలా ఇవ వారిధే:

రససమగ్రతకు విశేషంగా (అభిముఖంగా) సంచరించేవి (సహకరించేవి) వ్యభిచారులు సముద్రంలోని తరంగాలు

మునుగుతూ, తేలుతూ ఉన్నట్లు - స్థాయిభావాని ‘రసజలధి” గా మార్చి అందులో

సంచారులు మజ్జనాన్మజ్జనములుగా విలసిల్లుతూ రసపరాకాష్టను తెలుపుతాయని ధణంజయుడు కూడా చెప్పాడు. అందుకే స్థాయిని లవణాపరంతే అపోల్చటం' స్థాయీ లవణాకరకః

రసములు ఎనిమిది అని భరతముని చెప్పాడు అవి శృంగారం - రతి, హాస్య - హాసం, వీరం ఉత్సాహం, అద్భుతం - విస్మయం, భయానకం - భయం, బీభత్సం - జుగుప్స, రౌద్రం - క్రోధం, కరుణ శోకం ఒకవేళ శాంతం తొమ్మిదవడయితే శమం దాని స్థాయిభావం.

పైన పేర్కొనబడ్డ భావాలన్నీ ప్రధానంగా శృంగార రసానికే అన్వయించబడ్డాయి. కారణం దానిని రసరాజంగా ఆలంకారికులు చెప్పారు. ఆనందవర్ధనాచార్యులు "శృంగార ఏవ మధురః పరః ప్రహ్లాదనో రసః" అంటూ సహృదయులకు ఆనందాన్ని కల్గించేది ముఖ్యంగా శృంగారమే అన్నారు. తక్కినవాటికి కూడ ఆయా సన్నివేశ సందర్భాలను బట్టి సమన్వయం సాధ్యమవుతుంది.

భయ హర్ష ఆమయములచేత కలుగు నిశ్చలత్వం స్తంభం. భయ క్రోధాది భావాలవల్ల కలిగే అవశత్వం ప్రళయం. సుఖ దుఃఖ భవాధిక్యం వల్ల నేత్రమున పుట్టునీరు అళ్ళను, రతి ఘర్యకమారులవలన దేహమునపుట్టు జలోర్జమం స్వేదం. మదసమ్మద పీడాదులచేత కలుగు దగ్గుత్తిక గాధ్దద్యము లేక నైస్వర్యం, భయ హర్షాధిక్యం వల్ల మేనిలో కలుగు

రోమా యాధిక్యం వల్ల కంపం. ఆమయాదుల వల్ల వర్ణాన్యత్వం కలుగుతాయి. ఇవి రసపోషణకు మిక్కిలిగా తోడ్పడుతాయి. అంతేకాక రసానుభవదశలను చెప్పారూపములుగా ఇవి ప్రకటిస్తాయి.

NOTES

భరతమహర్షి స్థాయిభావము నీటి వంటిదయితే, విభావానుభావ సాత్విక సంచారులు భిన్నరుచులకు సంబంధించినవని చెబుతూ నీరు పులకండములచేత కలసిపోయినపుడు మధురంగానే ఉండి మరలా స్థాయిభావం నీటివలె తన సహజరుచిని కోల్పోతుంది. అవన్నీ చేరినపుడు మధురంగా ఉంటుంది. అట్లని ఏ రుచికీ కట్టుబడి ఉండదు. ఉప్పు, పులుపు, చేదు, తీపి వంటి రుచివైవిధ్యమంతా నీళ్ళలో చేరితే సరికొత్తరుచి ఏర్పడుతుంది. నాట్యకర్త రసమంటే అదేనంటాడు. అనగా ఉదాహరణకు రతి అనే స్థాయిభావం విభావాలను ఆధారంగా చేసుకొని అనుభావాలచేత ఉద్దీప్తమై సాత్వికభావాలచేత ఆర్ద్రీకృతమై సంచారుల చేత సతారాష్ట చెంది శృంగారరసంగా పరిణమిస్తుంది. అట్లే తక్కినవి కూడా శృంగార ఏవ మధుర ఉన్న ఆగందవర్ధనుడు తచాముఖ్యాన్ని సూచించాడు. రసము ఒక్కటే అనియు, అది శాంతమనియు ఒకానొక సిద్ధాంతం ప్రచలితంగా వినిపిస్తుంది. రసానందమనే పేరేకానీ అష్ట, నవ రసానుభవములని విడిగా ఉండవు. అట్లే విభావాదిక వైవిధ్యమంతా శృంగార లేక హాస్య రసాది ఏకరససిద్ధికే తోడ్పడుతుంది. అనగా శాంతరసమొక్కటే మిగిలిఉంటుందన్నమాట. ఇది ముని ప్రవృత్తి ఇంద్రియములన్నీ నశించినపుడు శాంత ప్రవృత్తి పెరుగుతుంది. ఇది ఆత్మజ్ఞానికి తప్ప అందరికీ సాధ్యమయ్యేది. కాదు. ఇది సిద్ధించేదాకా రసములు ఎనిమిది. సిద్ధించిన తర్వాత ఒకటి. సత్తోద్రేక స్థితిని మించి మరొకటుంది. అదే ముక్తస్థితి అంటే ఆత్మానుభవం. నిజానికి రసమంటే అదే అని భరతమహర్షి అభిప్రాయం కూడా. అందుకే తన నాట్యశాస్త్రంలో

శాంతాన్ని వ్యంజించాడే తప్ప వాచ్యం కాలేదు. అన్నిటికీ మూలం అదే మూలం అవ్యక్తం. అలాగే రసం ఉంటుందని అర్థం. మరి ఎనిమిది లేక తొమ్మిది ఏమిటి అంటే సాధనదశలో ఇవన్నీ తప్పవన్నమాట. ఇలా శృంగార హాస్య వీరాద్భుత, భయానక, బీభత్స రౌద్ర కరుణములు అన్నీ మృదూద్ధత రసభేదాలుగా భరతుడు పేర్కొన్నాడు. ఉద్ధతమంతా మృదురసపరిధిలోను - ఇది శాంతంలోను ఇమిడిపోతుంది. ఈ స్థితిని చేరడానికి సంఖ్యాభేదం పనికొస్తుంది తప్ప రసములకు సంఖ్యఏమిటి? దీన్ని రససమీకరణం అంటారు. భట్టనరసింహుడు కూడా ఈ రసైక్యాన్ని సమర్థించాడు. ఇలా సమర్థించినవారిలో ఆలంకారికులే కాక భవభూతి లాంటి కవులుకూడా ఉన్నారు. మొత్తంమీద పద్ధతి ఏదైనా పరమగమ్యం ఆత్మానందమే. అదే శాంతరసం. అది మానుషానందానికి కొన్నివేలరెట్లు అధికమైనది. రసోవైసః బ్రహ్మమే రసం తైత్తిరీయం చెబుతుంది. అంటే ఆత్మజ్ఞానమే రసం. కావ్యానందాన్ని అట్టి బ్రహ్మానందానికి సహోదర తుల్యమని పండితులు చెప్తారు. అందుచేత లలితకళలలో కవిత అగ్రేసరమైనది.

త్య విమర్శ-

యూనిట్

6

సాహిత్య విమర్శ

ఈ యూనిట్ లో సాహిత్య విమర్శకు సంబంధించిన వివిధ పార్శ్వాలను మీరు తెలుసుకుంటారు. ఇప్పటి దాకా మీరు చదివిన అయిదు యూనిట్లలోని ఇరవైపాఠాలు సాహిత్య సృష్టికి సంబంధించిన మూలసూత్రాలను అందించాయి. అరవయూనిట్ సాహిత్యాన్ని విమర్శించడానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తుంది. ఈ యూనిట్లో నాలుగు పాఠాలున్నాయి.

1. సాహిత్య విమర్శ నిర్వచనం, ప్రయోజనం సాహిత్యవిమర్శ- కళా శాస్త్రమా **?** విభిన్న వాదాలు.

2. సాహిత్య విమర్శ : మౌలికాంశాలు (విశ్లేషణ**,** వ్యాఖ్యానం**,** తులనాత్మకత**,** నిర్ణయం)

3. సాహిత్య విమర్శకుడు : లక్షణాలు**,** బాధ్యతలు

4. సాహిత్య విమర్శ వివిధ రకాలు (ఆలంకారిక**,** రూప**,** అభిరుచి**,** ఆర్కిటైపల్**,** కవి జీవిత సమన్వయ**,**

మార్క్సీయ విమర్శ విధానాలు)

పాఠం-**01 :** సాహిత్య విమర్శ : నిర్వచనం**,** ప్రయోజనం**,** సాహిత్య విమర్శ : కళా**,** శాస్త్రవాదాలు

6.1.0 ఉద్దేశం :

ఈ పాఠంలో సాహిత్యవిమర్శ అంటే ఏమిటి **?** దాని స్వరూపస్వభావాలేమిటి**?** సాహిత్య విమర్శ ఎందుకు **?** దాని వలన కలిగే ప్రయోజనాలేవి**?** సాహిత్యవిమర్శ కళా శాస్త్రాలలో ఏది అవుతుంది వంటి అంశాలను చర్చించడం ఉద్దేశం. సాహిత్య విమర్శకు సంబంధించిన ప్రాథమికాంశాలను ఈ పాఠంలో తెలుసుకుంటారు.

6.1.1 ఉపోద్ఘాతం :

సాహిత్యం జీవితంలోంచి పుడుతుంది. ఆ సాహిత్యాన్ని ఆశ్రయించి సాహిత్య విమర్శపుడుతుంది. జీవితం సాహిత్యాన్ని ప్రభావితం చేస్తే సాహిత్యం సాహిత్య విమర్శను ప్రభావితం చేస్తుంది. మరోరకంగా సాహిత్యవిమర్శ సాహిత్యాన్నీ**,** సాహిత్యం జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. జీవితానికీ సాహిత్యవిమర్శకు మధ్యలో సాహిత్యముంటుంది. సాహిత్యవిమర్శ సాహిత్యం ద్వారా జీవితంలో సమాజంతో సంబంధం పెట్టుకుంటుంది**,** మాట్లాడుతుంది. సాహిత్యానికి జీవిత వాస్తవికత ఆధారమైనట్లే**,** సాహిత్య విమర్శకు కూడా అదే ఆధారమౌతుంది. సాహిత్యం జీవితం పట్ల అవగాహన కలిగించినట్లే సాహిత్య విమర్శ

కూడా కలిగిస్తుంది. సాహిత్యవిమర్శకు కూడా సామాజిక బాధ్యత ఉంది. ఎఫ్.ఆర్. లీలిస్ అనే పాశ్చాత్య సాహిత్య విమర్శకుడు **"The Judgements of literary critic are judgements about life"** అన్నారు. సాహిత్యం సామాజిక జీవితానికి కళాత్మక ప్రతిఫలనం గనక, సాహిత్యాన్ని విమర్శించడమంటే జీవితాన్ని విమర్శించడమే అవుతుంది. అయినప్పుడు సాహిత్యవిమర్శ అంటే ఏమిటో నిర్వచించుకోవడం అవసరం. సాహిత్యవిమర్శని నిర్వచించుకున్న తర్వాత దానివలన ప్రయోజన మేమిటో కూడా అవగాహనచేసుకోవాలి. "నిజమైన సాహిత్యం విమర్శలు మీదే ఆధారపడి ఉంటుంది." అంటారు ప్రసిద్ధ భారతీయ అభ్యుదయ రచయిత ప్రేంచంద్. సాహిత్య విమర్శకున్న ప్రాముఖ్యాన్ని ఈ అభిప్రాయం నొక్కి చెబుతున్నది. సాహిత్యాన్ని కళ అంటున్నాం. దానిని విమర్శించే సాహిత్య విమర్శకూడా కళ అవుతుందా? లేక శాస్త్రమౌతుందా? అన్నది చాలా కాలంగా సాగుతున్న చర్చ కళా, శాస్త్రాల లక్షణాలలో సాహిత్య విమర్శలక్షణాలు వేటికి దగ్గరగా ఉంటాయి ? అనే దానిని బట్టి సాహిత్య విమర్శకళ అవుతుందా? శాస్త్రమౌతుందా ? అని నిర్ధారించాలి. ఈ అంశాలన్నీ ఈ పాఠంలో చర్చింపబడతాయి.

M. A. Telugu

6.1.2 సాహిత్య విమర్శ: నిర్వచనం.

ఎట్టి కవికైన తన కృతియింపు పెంపజాలు అన్నది తిక్కన దృఢమైన అభిప్రాయం. ఇంత ప్రాముఖ్యం గల సాహిత్య విమర్శ నిర్వచనం ఏమిటి ? నిర్వచించుకోవడానికన్నా ముందు విమర్శ శబ్దమూలాన్ని అర్థం చేసుకుందాం. ఆంగ్లంలో **Literary criticisms** అనే పదానికి సమానంగా తెలుగులో 'సాహిత్య విమర్శ' అనే పదాన్ని ఉపయోగిస్తున్నాం. ' సంస్కృతంలోని 'మృశ' అనే ధాతువుకు 'వి' అనే ఉపసర్గ చేరి 'విమర్శ' అనే పదం ఏర్పడింది. ఈ పదానికి లోతుగా ఆలోచించడం, పరిశీలించడం అని అర్థం. గ్రీకు భాషలోని **Kritein**అనే పదం నుండి **Criticism** అనే ఆంగ్ల పదం పుట్టింది. దానికి **to judge** అని అర్థం. అలాగే లాటిన్ భాషలోని **criticus** అనే మాటకూడా **Criticism** అనే మాటకు మూలం. దీనికి **to judge, toseparate, to distinguish** అని అర్థాలున్నాయి. విమర్శ అనే మాట మనకు సంస్కృతంలో ఉన్నా, దానిని సాహిత్య పరంగా బాగా ఉపయోగించి ఆధునిక కాలమే. సాహిత్య విమర్శ ఎంతో కొంత ప్రాచీన కాలంనుంచి ఉన్నా, అదొక ప్రత్యేకప్రక్రియగా ఆవిర్భవించింది. ఆధునిక కాలం లోనే. ఇది అచ్చుయంత్రం ప్రభావం, పాశ్చాత్య సాహిత్య ప్రభావం. మనకు అపారమైన సాహిత్యసిద్ధాంతగ్రంథాలున్నాయి. వాటినే అలంకారశాస్త్రాలంటున్నాం. సాహిత్యసిద్ధాంతం వేరు, సాహిత్య విమర్శ వేరు. సాహిత్య సిద్ధాంతం సాహిత్యంలో ఎలా ఉండాలో చెబుతుంది. సాహిత్యవిమర్శ సాహిత్యం ఎలా ఉందో చెబుతుంది.

అందువల్ల 'సాహిత్య విమర్శ' అంటే ఏమిటో నిర్వచించుకుందాం. సాహిత్యవిమర్శ సాహిత్య విమర్శకుని వ్యాపారం. సాహిత్యం రచయిత సామాజికానుభవానికి సృజనాత్మక రూపమైతే, సాహిత్యవిమర్శ విమర్శకుని సాహిత్యాను భవానికి విశ్లేషనాత్మకరూపం, అంటే సాహిత్యపఠనం విమర్శకునిలో కలిగించిన కదలికలను ప్రకంపనాలకు * అభివ్యక్తి సాహిత్యవిమర్శ ఎప్పటి సాహిత్యాన్ని చదివినా, ఎవరి సాహిత్యాన్ని చదివినా, ఎలాంటి సాహిత్యాన్ని చదివినా చదివిన వ్యక్తిలో ఆ చదువు కొన్ని అనుభూతుల్ని కలిగిస్తుంది. ఆలోచనల్ని రేపుతుంది. అనుభావాలను మిగిలిస్తుంది. ప్రశ్నల్ని పుట్టిస్తుంది. సమాధానాలను చెబుతుంది. ఏ అనుభూతినీ, ఏ ఆలోచననూ కలిగించని రచన రచన కాదు. రచయిత సమాజాన్ని దర్శించి విశ్లేషించి సూత్రీకరించి భావచిత్రాల పాత్రలద్వారా ద్వారా చిత్రిస్తాడు. పాఠకుడైన విమర్శకుడు దానిని చదివి దానిని విశ్లేషిస్తే సాహిత్యవిమర్శ అవుతుంది. అయితే పాశ్చాత్యవిమర్శకులు సాహిత్య విమర్శను. **judgement** తీర్పుగా భావించారు. **"in its strict sense of theword criticism means judgement". W.H.Hudson a worsebold" criticism is the excercise of judgement in the province of art and literature"** అని నిర్వచించారు. **(judgement in literature):** కళాసాహిత్యసామ్రాజ్యంలో తీర్పు నిర్వహించడమే విమర్శ అని అర్థం. విమర్శకులు తీర్పరులైతే సాహిత్యవిమర్శ

ఒక రచనను చదివిన తర్వాత ఆ రచనలో కనిపించే జీవితం, ఆ జీవితాన్ని రచయిత అర్థం చేసుకున్నతీరు, దానిని చిత్రించిన తీరు - వీటిని విమర్శకుడు విశ్లేషిస్తాడు. అంటే రచయిత తీసుకున్న జీవితం ఏది **?** దానిని ఆయనెలా అర్థం చేసుకున్నారు. అందులోని శాస్త్రీయత ఎంత**?** అశాస్త్రీయత ఎంత**?** ఆ జీవితాన్ని చిత్రించడంలో కళారూపాన్ని ఎలా వాడుకున్నాడు. వస్తువుకు రూపానికి మధ్య సమన్వయ సాధించాడా **?** లేదా **?** రూపంలోని కళాత్మకగుణం పరిపూర్ణంగా సిద్ధించిందా లేదా మొదలైన అంశాలను చర్చిస్తాడు. చర్చించి ఆ రచనలోని వస్తురూపాలకు సంబంధించిన అనుకూల అనుకూల పార్శ్వాలను స్పష్టం చేస్తాడు. రచనలో రచయిత సాఫల్యవైఫల్యాలను అంచనా కడతాడు. వాటికి కారణాలను చెబుతాడు. దీనినే గుణదోషవిచారణ అంటారు. ఇదే తీర్పు. కవుల్ని శాసన కర్తలు అన్నాడు మాథ్యూ అర్నాల్డ్. విమర్శకులు తీర్పరులు. అందువల్ల సాహిత్యవిమర్శ అంటే సాహిత్య రచన మీద **|** పారకుడైన విమర్శకుడు చెప్పే తీర్పు.

New English dictionary tag Do "the art of estimating the qualities and character of literary or artistic work" అని నిర్వచించింది. ఒక రచన స్వభావాన్ని లేదా గుణాలను మదింపు చేసే కళ. సాహిత్య విమర్శ అని అర్థం. **Webster's new International** అనే అమెరికన్ నిఘంటువు సాహిత్య విమర్శను **"The art of judging or evaluation with knowledge and proprity the beauties and faults of works**

NOTES

of art or literature." అని నిర్వచించింది. ఒక కళాఖండం లేదా రచనలోని గుణదోషాలను తగిన రీతిలో తగిన ఆధారాలతో మదింపు చేసే కళ సాహిత్య విమర్శ అని అర్థం. **T.S. Eliot** అనే రచయిత విమర్శకుడు. **"I assure that criticism is that department of thought which either seeks tofind out what poetry is, what its use is, what desires it satisfies, why it is written and why read or recited; or which assesses actual poetry. There are these two theotrical limits of criticism; at one of which we attempt to answer the question 'what is poetry? and at the other is this a good poem? 3. (The use of poetry and the use of criticism)** విమర్శ ఒక ఆలోచనాత్మక శాఖ. అది కవిత్వమంటే ఏమిటి**?** దాని ప్రయోజనమేమి **?** అది ఏ కోరికల్ని తీరుస్తుంది **?** అదెందుకు రాయబడుతుంది. చదువబడుతుంది**?** అనే అంశాలను చెబుతుంది. లేదా రాయబడిన కవిత్వాన్ని మదింపుచేస్తుంది. విమర్శకు ఈ రెండు సైద్ధాంతిక పరిమితులున్నాయి. ఒకటి కవిత్వమంటే ఏమిటి**?** అనే ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తుంది. మరొకటి ఒక కావ్యం గొప్ప కావ్యం అవునా కాదా చెప్పాడానికి. ప్రయత్నిస్తుంది. అని ఇలియట్ అభిప్రాయం. ఇందులో ఇలియట్ సాహిత్య సిద్ధాంతాన్ని విమర్శను కలిపి సాహిత్యవిమర్శగా పరిగణిస్తున్నారు. అయితే సాహిత్యసిద్ధాంతం వేరు**,** సాహిత్య విమర్శ వేరని గుర్తించడం అవసరం.

ఒక రచనను గాని**,** ఒక రచయిత మొత్తం సాహిత్యాన్ని గాని ఒక సాహిత్యప్రక్రియనుగాని**,** ఒక ఉద్యమసాహిత్యాన్నిగాని ఒకయుగ సాహిత్యాన్నిగాని**,** ఒక సమస్యను చిత్రించిన మొత్తం సాహిత్యాన్నిగాని**,** తనదైన ప్రాపంచిక దృక్పథంతో అధ్యయనం చేసి**,** అందులోని వస్తురూపపరమైన గుణదోషాలను సామాజిక సౌందర్య పార్శ్వాలను విశ్లేషించి సాహిత్యంలో దాని స్థానాన్ని నిర్ణయించడం సాహిత్యవిమర్శ.

"సాహిత్య విమర్శ అస్తిత్వానికి ఒక అన్వేషణ**"** అని వడలి మందేశ్వరరావు నిర్వచించారు (ఆంధ్రభూమి **8.10.2001)** సాహిత్యం సృజన ప్రక్రియ. అందువల్ల ఒక రచన ఎలా సృజనాత్మకమవుతోంది **?** అని ఆలోచిస్తేనే అది సాహిత్యవిమర్శ అవుతుంది. ఒక రచన సాహిత్యంగా విజయవంతమైనప్పుడేగాక అది సాహిత్యంగా విఫలమైతే అది ఎందుకు అలా

విఫలమైంది అన్నచర్య కూడా విమర్శకు మౌలికమైంది అని సాహిత్యవిమర్శకున్న రెండు పార్శ్వాలను పేర్కొన్నారాయన.

ఒక రచన రచింపబడిన కాలానికి ఆ రచనకు గల సంబంధాన్ని, ఒక రచనలోని వస్తుపరమైన కాలానికి అది రచింపబడిన కాలానికి గల సంబంధాన్ని విశ్లేషించడం, చారిత్రక పరిణామక్రమంలో ఆ రచనకు గల చారిత్రకస్థానాన్ని నిర్ణయించడం, రచనలో రచయిత జీవితాన్ని అర్థంచేసుకోవడంలో పొందిన సాఫల్యవైఫల్యాలను విడదీసి చూపడం. ఆ రచన లాంటి రచనలలో ఆ రచన ప్రదర్శించిన నూతనత్వాన్ని నిర్ధారించడం. సమాజాన్ని కదిలించడంలో ఆరచనకున్న సామర్థ్యాన్ని నిరూపించడం, రచన సమకాలికతను సంపాదించడంలో సాధించిన ప్రగతిని పసిగట్టడం, రచన పాఠకులకెంత సమీపంగా పోగలిగిందో అంచనా కట్టడం. ఈ వీటన్నిటిని సాధించడంలో రచయిత సాహితీపరికరాలను-పాత్రలు... కంఠస్వరం, దృష్టికోణం, కథాకథనం, కథానిర్మాణం, ఛందస్సు, భావచిత్రాలు, ప్రతీకలు, భావుకత, స్థలకాలనేపథ్యం మొదలైనవి, ఉపయోగించుకోవడంలో ఎంతకృషి చేశాడో, ఎంత సఫలమయ్యాడో అన్వేషించడం ఇటువంటి వన్నీ కలిసి సాహిత్యవిమర్శ అవుతాయి.

"సాహిత్యం జీవితానికి శబ్దచిత్రణం, విమర్శ సాహిత్యానికీ జీవితానికి సంవిధానం అంటారు గంగిశెట్టి లక్ష్మీనారాయణ (అభ్యుదయ విమర్శ విశేషసంచిక).

"రమణీయమైన సాహిత్యానికి కమనీయమైన వ్యాఖ్యానమే విమర్శ" **(**ద్వానాశాస్త్రితో కడియాల శ్రీ రామమోహనరాయ్. ఆంధ్రప్రభ **18.2.2001)**

భారతీయ సాహిత్య మీమాంస

పరిశోధనపరిగణన భారతీయ సాహిత్య మీమాంస (దీన్నే అలంకారశాస్త్రం అని కూడా అంటారు) ప్రధానంగా సాహిత్య సిద్ధాంతమే కానీ, సాహిత్య విమర్శకాడని ఇంతకుముంచే అనుకున్నాం. ఒక గ్రంథాన్ని తీసుకొని అందులోని వస్తువునూ, శిల్పాన్నీ సమగ్రంగా విశ్లేషించి, ఆ గ్రంథానికి విలువకట్టే సంప్రదాయం మనకులేదు. అక్కడక్కడా కవిత్య విశ్లేషణ కనిపించినా అది విడి పద్యాల ఆధారంగా జరిగిందేకానీ మొత్తం కావ్యాల ఆధారంగా జరగలేదు. కానీ కావ్యహేతువులు ఏవి**?** కావ్యాలు ఎన్ని రకాలు**?** కావ్య ప్రయోజనం ఏమిటి**?** నాయకులు, నాయికలు ఎన్నిరకాలు**?** కావ్యనిర్మాణం ఎలా ఉండాలి**?** భావోద్రేకాలు ఎన్ని**?** వాటిని ఎలా ప్రేరేపింపచేయాలి**?** ధ్వని అంటే ఏమిటి**?** వక్రోక్తిని ఎలా గుర్తించాలి**?** కావ్యాలలో ఉత్తమమైంది ఎలాంటిది**? -** ఇలాంటి ఎన్నో ప్రశ్నల్ని భారతీయ సాహిత్య

మీమాంస గత ఇరవై శతాబ్దాలుగా లోతుగా చర్చించింది. భారతీయ సాహిత్య మీమాంసను గురించి రెండు సరస్పర భిన్నమైన అభిప్రాయాలున్నాయి. కొందరి దృష్టిలో అది సర్వోత్తమమైంది. భారతీయ అలంకారికులు చర్చించని విషయం లేదు. వారు ప్రతి సాహిత్య సమస్యను గురించే పాశ్చాత్యులకంటే ముందుగా, మౌలికంగా చర్చించారు.) వారి అభిప్రాయాలన్నీ దోషరహితమైనవే, కొవు సేకరించవలసినవే. రెండవ అభిప్రాయం ప్రకారం భారతీయ అలంకారశాస్త్రం ఒక మృత సంప్రదాయం. దానికి అగ్రవర్ణ దృష్టి, ఫ్యూడల్ వర్గ దృష్టి పుష్కలంగా ఉన్నాయి. ప్రతి ఆలంకారికుడూ తానొక సిద్ధాంతకర్తగా నిలిచిపోవాలని ప్రయత్నించాడే కాని సమగ్ర సాహిత్య సిద్ధాంతం రూపొందటానికి సహకరించలేదు. భారతీయ అలంకారశాస్త్రం ఆధునిక సాహిత్య ప్రక్రియలైన నవల, కథ మొదలైనవాటిని గురించి ఏమీ చెప్పదు. రెండవ అభిప్రాయం ప్రకారం భారతీయ అలంకారశాస్త్రంలో ఈనాడు పనికొచ్చే అంశంగానీ, సిద్ధాంతంకానీ ఒక్కటికూడా లేదు. ఈ రెండు వాదాలనూ గట్టిగా నమ్మే సాహిత్య విమర్శకులూ, విద్వాంసులూ తెలుగులో కూడా ఉన్నారు.

- కొన్ని మౌలిక భావనలు

చర్చ

ఈ రెండు వాదాలలోనూ అతివాద లక్షణాలున్నాయని తెలుసుకోవటం కోసం భారతీయ అలంకారశాస్త్రం చరిత్రను కొద్దిగా తెలుసుకోవాలి. భారతీయ అలంకార శాస్త్రం భరతుని "నాట్యశాస్త్రం"తో ప్రారంభమైందని

విద్వాంసులు భావిస్తారు. భరతుడు క్రీ.పూ. మొదటి శతాబ్దానికీ, క్రీ.శ. మొదటి శతాబ్దానికి

సుధ్య జీవించి ఉండవచ్చు. అతని "నాట్యశాస్త్రం" కేవలం సాహిత్య సిద్ధాంత గ్రంథంకాదు.
• ముప్పైకంటే ఎక్కువ అధ్యాయాలున్న "నాట్యశాస్త్రం"లో రెండు అధ్యాయాలలో మాత్రం ప్రాసంగికంగా సాహిత్య ప్రసక్తి వస్తుంది. మిగిలిన గ్రంథమంతా నాటకానికి సంబంధించిన విజ్ఞాన సర్వస్వం, నాటకశాలల నిర్మాణం ఎలా ఉండాలి, రంగాలంకరణ ఎలా చేయాలి. నటనావిధానాలు ఏమిటి, వేషధారణ చేయటం ఎలా, నాట్యంలోని వివిధ భంగినులు, ముద్రలు ఏవి, నాటకాలు ఎన్ని విధాలుగా ఉంటాయి. నాట్యంలో సంగీతం ఎలా ఉండాలి, దానిలోని వివిధ తాళగతులు ఎలా ఉంటాయి-మొదలైన అనేక అంశాలు "నాట్యశాస్త్రం"లో విపులంగా, ప్రామాణికంగా చర్చించబడ్డాయి. ఒక్క మాటలో చెప్పాలంటే "నాట్యశాస్త్రం" పటశిక్షణకూ, నాట్యశిక్షణకు ఉద్దేశించబడిన గ్రంథం.

హట్యశాస్త్రం" సంపూర్ణంగా సాహిత్య మీమాంసా గ్రంథం కాకపోయినా సాహిత్యానికి సంబంధించిన అత్యంత ప్రముఖ సూత్రమైన రససిద్ధాంతం అందులోనే మొదటిసారిగా ప్రస్తావించబడింది. అంతకుపూర్వమే రసస్వభావాన్ని గురించిన కొన్ని చెదురుమదురు భావాలు ఉండి ఉండవచ్చు. కానీ వాటిని పరిశీలించి రససిద్ధాంతాన్ని సూత్రీకరించిన గౌరవం మాత్రం భరతునిదే. తరువాత కాలంలో జరిగిన సాహిత్య సిద్ధాంత చర్చకు రససిద్ధాంతమే పునాది. కొందరు ఆధునిక అలంకారికుల అభిప్రాయం ప్రకారం రససిద్ధాంత చరే్చ భారతీయ అలంకారశాస్త్ర చరిత్ర.

భరతుని తరువాత దాదాపు ఐదారు శతాబ్దాలపాటు భారతీయ సాహిత్య మీమాంసా రంగంలో జరిగిన కృషిని గురించి మనకేమీ తెలియడు. "నాట్యశాస్త్రం" తరువాత మనకు లభిస్తున్న ప్రామాణిక అలంకారశాస్త్ర గ్రంథం క్రీ.శ. **5-7** శతాబ్దాల మధ్యకాలంలో వచ్చిన భామహుని "కావ్యాలంకారం." తరువాత వచ్చిన అభినవగుప్తుడు, - త్రం -మమ్మటుడు భామహుణ్ణి అలంకార ప్రస్థానానికి పితామహుడ్డిగా గుర్తించారు. కేవలం ప్రకారం సాహిత్య మీమాంసను గురించే కాసిన గ్రంథం కావటంచేత "కావ్యాలంకారం"కూ, దాని రచయిత భామహునికీ అలాంటి గౌరవం దక్కింది.

అభిన

-భామహుడు సాహిత్య సృజనకు ఉండవలసిన అర్హతగా "ప్రతిభ"ను పేర్కొన్నాడు. కవితాశక్తిలేని పాండిత్యమూ, భాషాచమత్కారమూ వినయంలేని సంపదలాగా, చంద్రుడులేని రాత్రిలాగా నిష్ప్రయోజనమన్నాడు. ప్రతిభ గొప్పదనాన్ని గురించి చెబుతూ మందబుద్ధి (జడుడు) అయినవాడు కూడా గురువుల సహాయంతో కాస్త్రాలను అధ్యయనం చేయవచ్చనీ, కానీ అరుదైన ప్రతిభావంతుని వద్దనుంచీ మాత్రమే కావ్యం వస్తుందనీ చెప్పాడు. కుకవిత్వాన్ని రాసిన కవి బతికే ఉన్నా చచ్చిన వాడితో సమానమన్నాడు. శబ్దార్థాల సమన్వయమే కావ్యమనీ, అది పద్యరూపంలోకానీ గద్య రూపంలోకానీ ఉండవచ్చనీ సూత్రీకరించాడు. గొప్ప కావ్యానికి రసవంతమైన అలంకారాలు అనివార్యమన్నాడు. అందమైన స్త్రీ వదనసౌందర్యంలాగా అలంకారాలు

లేకపోతే అందమైన కావ్యం కూడా శోభించదని చెప్తాడు. అలంకారాలన్నీ వక్రోక్తి ఆశ్రయించి ఉంటాయి కాబట్టి వక్రోక్తిని లేని "కావ్యం" కావ్యం కాదని ప్రకటించాడు. భామహుడు రసాన్ని కూడా ఒక రకమైన అలంకారంగానే భావించాడు. శబ్దాలంకారాలనూ, అర్థాలంకారాలనూ, కావ్యంలోని గుణదోషాలనూ విశ్లేషించటంతో భామహుని "కావ్యాలంకారం" పూర్తవుతుంది.

భారతీయ సాహిత్య మీమాంసలో కొన్ని మౌలిక ప్రతిపాదనలు చేసిన గౌరవం భామహునికి దక్కుతుంది. కంటికి కనిపించినదాన్ని యథాతథంగా చిత్రించినంత మాత్రాన గొప్పసాహిత్యం పుట్టదు అని చెబుతూ ప్రతిభకూ, అభివ్యక్తిలో వక్రోక్తికి పట్టం కో కట్టి, శుష్కపాండిత్య ప్రదర్శనలో నుంచీ పుట్టే క్రుకవిత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన మొదటి ఆలంకారికుడు ఖామహుడు. అతడు ప్రారంభించిన వక్రోక్తి, అలంకార సంప్రదాయాన్ని ఎనిమిదవ శతాబ్దానికి చెందిన ఉద్భటుడూ, తొమ్మిదవ శతాబ్దానికి చెందిన రుద్రటుడూ, పన్నెండవ శతాబ్దానికి చెందిన రుయ్యకుడూ.. కొనసాగించారు. అలంకార సర్వస్వం -

కానీ భామహుని ఆలంకారిక సిద్ధాంతానికి ఒక కొత్త రూపాన్నిచ్చి, ఒక చిన్న మలుపు తిప్పినవాడు దండి. అతని "కావ్యాదర్శం" క్రీ.శ. **6-7** శతాబ్దాల మధ్యకాలంలో వచ్చి ఉండవచ్చని చాలా మంది నమ్ముతారు. దండి" "దశకుమార చరిత్ర", "అవంతీ సుందరి కథ" అన్న ప్రసిద్ధ గ్రంథాలను రాసిన వచన రచయిత కూడా. అందుచేత అతడు వచన సాహిత్య వర్గీకరణమీద శ్రద్ధ చూపించాడు. సాహిత్యం పద్యం రూపంలో కానీ వచన రూపంలోకానీ ఉండవచ్చని చెప్పాడు. ఛందో విభజనకు లొంగని పదసంయోజనం కలిగిన రచనను వచనం అన్నాడు. వచన సాహిత్యాన్ని కథ, ఆఖ్యాయిక అన్న రెండు విధాలుగా విభజించినా వీటి మధ్య పెద్ద తేడా లేదన్నాడు. 'ఆఖ్యాయికలో నాయకుడు లేదా ప్రధానపాత్ర తన కథను తానే చెప్పుకుంటాడనీ, 'కథ'లోని కథను ఎవరైనా చెప్పవచ్చని భామహుని అభిప్రాయం. ఆధునిక కథనశాస్త్రం (**narratology)**లో దీన్ని దృష్టి కోణం అంటారు. ఆధునిక పరిభాషలో చెప్పాలంటే ఆఖ్యాయికలో ఉత్తమ పురుష దృష్టికోణమూ, కథలో సర్వసాక్షి దృష్టికోణమూ ఉంటాయి. ఈ వర్గీకరణను దండి అంగీకరించలేదు.

అలంకారాలను గురించి దండి విపులంగా చర్చించినా అతడు అలంకార మార్గానుగామికాడు. ఇతడు అలంకారాలకంటే గుణాలు (మాధుర్యము, ప్రసాదము, ఓజస్సు మొదలైనవి) కావ్యగౌరవాన్ని అధికం చేస్తాయని భావించాడు. అందుచేత దండి సిద్ధాంతాన్ని 'గుణసిద్ధాంతం' అని కూడా కొందరు పిలుస్తారు.

ఇతడు అలంకారశాస్త్ర చరిత్రలో తరువాత చెప్పుకోతగిన ప్రసిద్ధుడు వామనుడు. ") దండి చెప్పిన గుణ సిద్ధాంతాన్ని బాగా జీర్ణం చేసుకొని, దానికంటే ముందుకు వెళ్ళ గలిగాడు. గుణానికీ, రీతికీ మధ్య విడదీయరాని సంబంధం ఉందని నిరూపించి రీతిసిద్ధాంతాన్ని స్థాపించాడు. గుణ విశిష్టమైన పదరచనే రీతి అని వామనుని నిర్వచనము.

అలాంటి రీతులు మూడనీ, వాటి పేర్లు వైదర్భీ, గౌడీ, పాంచాలీ అనికూడా అతడు చెప్పాడు. విదర్భ, గౌడ, పాంచాల ప్రాంతాలలో సంస్కృత భాష ఉపయోగించబడే విధానాన్నిబట్టి ఈ పేర్లు వచ్చాయి. ఇలా రీతుల్ని వింగడించిన తరువాత వామనుడు "రీతిగాత్మాకావ్యస్య" అంటే రీతే కావ్యానికి ఆత్మ అని సూత్రీకరించాడు.

(వామనుని తరువాత ఆనందవర్ధనుని యుగం ప్రారంభమౌతుంది. "వ్యనా లోకం"తో ప్రసిద్ధుడైన ఆనందవర్ధనుడు క్రీ.శ. 9వ శతాబ్దానికి చెందినవాడు. "సంస్కృత సాహిత్యానికీ, భారతీయ అలంకారశాస్త్రానికీ ప్రసిద్ధమైన కాశ్మీరదేశానికి చెందినవాడు. ఆనందవర్ధనుని ధ్వన్యాలోకానికి "లోచనం" అన్న వ్యాఖ్యను రాసి ఆ గ్రంథాన్ని అజరామరం చేసినవాడు అభినవగుప్తుడు. ఆధ్యాత్మిక సాహిత్యంలో కూడా అతడు చాలా ప్రసిద్ధుడు. అతడు కాశ్మీర శైవానికి చెందిన ప్రత్యభిజ్ఞా దర్శనానికి భాష్యకారుడు కూడా. అంతటివాడు తన దృష్టిని అలంకారశాస్త్రం మీదికి కూడా ప్రసరింపచేయటం అలంకారశాస్త్రం చేసుకున్న అదృష్టంగా చాలా మంది విద్వాంసులు భావిస్తారు. కానీ అంతవరకూ దాదాపుగా భౌతిక వాద దృక్పథంతో సాగుతున్న అలంకారశాస్త్రాన్ని కర్మతోనూ, పునర్జన్మతోనూ వాటిద్వారా సంక్రమించే "వాసనలు"తోనూ అనుసంధించి అభినవగుప్తుడు దారి తప్పించాడని భావించేవారు కూడా లేకపోలేదు.) ఈ విషయాన్ని రసాన్ని గురించి ఆలోచించే సందర్భంలో మరింత విపులంగా పరిశీలిద్దాం.

ఆనందవర్ధనుడు తన "ధ్వన్యాలోకం"లో ప్రతిపాదించిన నూతన సిద్ధాంతం "పన అంతకు పూర్వం ఉన్న ఏ ప్రధాన సిద్ధాంతాన్నీ పూర్తిగా తిరస్కరించకుండా అతడు ధ్వని సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. కావ్యంలో వాచ్యాంశం అంటే బయటికి కనిపించే అర్థం - ఉన్నట్టుగానే ప్రతీయమానమైన అంశం కూడా ఉండవచ్చునని చెప్పాడు. రెండవ అంశం జీవితాన్ని లోతుగా అర్థం చేసుకున్న మహాకవుల వాణిలో ఉంటుందన్నాడు. ఆనందవర్ధనుడు దీనికి ఒక పోలికను కూడా చెప్పాడు. స్త్రీల ప్రసిద్ధమైన అవయవాల సౌందర్యానికంటే భిన్నమైన లావణ్యంలాగా కావ్యంలో ధ్వని ప్రకాశిస్తుం దన్నాడు. వ్యంగ్యార్థాన్ని అందుకోవటానికి ముందుగా శబ్దార్థాల మీద ఆధారపడ్డ వాచ్యార్థాన్ని తెలుసుకోవాలన్నాడు. కానీ కేవలం శబ్దార్థాల పాండిత్యం వ్యంగ్యాన్ని అందుకోవటానికి చాలదని చెబుతూ, ఆ సామర్థ్యం కావ్యార్థ తత్వజ్ఞులైన కొందరికి మాత్రమే ఉంటుందని భావించాడు.

ఆనందవర్ధనుడు తరువాత అధ్యాయాలలో ధ్వనిలోని వివిధ భేదాలనూ, వాటికి సంబంధించిన సూక్ష్మాతి సూక్ష్మమైన వర్గీకరణలనూ అపూర్వమైన నైపుణ్యంతో చర్చించాడు) ధ్వని సిద్ధాంతాన్ని గురించి మరింత విపులంగా తరువాత తెలుసుకుందాం.

దాదాపుగా అభినవగుప్తుని కాలానికి - అంటే పదకొండవ శతాబ్దానికి - చెందిన ప్రసిద్ధులను గురించి తరువాత చెప్పుకోవాలి. వారి పేర్లు కుంతకుడు, క్షేమేంద్రుడు, వీరిద్దరూ అభినవగుప్తునికి శిష్యులు కావచ్చునన్న అభిప్రాయం కూడా పండితలోకంలో ఉంది. వీరు ప్రతిపాదించిన వక్రోక్తి, ఔచిత్య సిద్ధాంతాలు కొత్తవేమీకాదు. కానీ ఆ సిద్ధాంతాలకు వాళ్ళిచ్చిన వివరణ, వ్యాఖ్యానమూ, అర్థవ్యాప్తి నిస్సందేహంగా నూతనమైనవే. (భామహుడు చెప్పిన వక్రోక్తికీ, కుంతకుడు చెప్పే వక్రోక్తికీ చాలా తారతమ్యం ఉంది. కావ్య వస్తువును భావించినప్పుడు కవి మనస్సులో కలిగే తొలి అనుభూతితో ప్రారంభించి అది రచన రూపంలో అభివ్యక్తమయ్యే వరకూ వక్రోక్తికున్న స్థానాన్ని, ప్రాముఖ్యతనూ కుంతకుడు తన "వక్రోక్తి జీవితం"లో చర్చించాడు.

దాదాపుగా కుంతకుని కాలానికే చెందిన మరొక సుప్రసిద్ధ ఆలంకారికుడు క్షేమేంద్రుడు. అతడు గొప్పకవి, భాషాశాస్త్రవేత్త. "దేనికి ఏది తగుతుందో అది ఉచితమైంది. ఉచితం యొక్క భావమే ఔచిత్యం" అని తన సిద్ధాంతాన్ని క్షేమేంద్రుడు నిర్వచించాడు. ఔచిత్యం తప్పిన కావ్యంలో రీతులూ, గుణాలూ, అలంకారాలూ ఎంత గొప్పగా ఉన్నా ప్రయోజనం లేదన్నది క్షేమేంద్రుని నమ్మకం. రసానికి జీవభూతమైంది ఔచిత్యమేనని అతడు గట్టిగా వాదించాడు. కానీ అదేమీ అపూర్వమైన విషయం కాదు. “రసభంగానికి అనౌచిత్యానికి మించిన కారణం లేదు” అని ఆనందవర్ధనుడు అంతకుముందే చెప్పాడు.

కుంతక, క్షేమేంద్రుల తరువాత కొత్త సిద్ధాంతాలను ప్రతిపాదించిన ఆలంకారికులెవరూ రాలేదు. కానీ వారి పాండిత్యం సామాన్యమైందికాదు.. అలంకారశాస్త్రంలో వారి కృషి కూడా విస్మరించతగింది కాదు. వారందరూ కూడా అంతవరకూ అలంకారశాస్త్ర రంగంలో జరిగిన కృషిని మొత్తంగా పరిచయం చేయటానికి తమ పాండిత్యాన్ని ఉపయోగించారు. అలాంటివారిలో మొదటివాడు రుయ్యకుడు. అతడు అలంకారం, రీతి, రసం, ధ్వని, వక్రోక్తి మొదలైన అన్ని సిద్ధాంతాలనూ సమగ్రంగా తన “కావ్యప్రకాశం”లో చర్చించాడు. "అలంకారశాస్త్రం మీద వచ్చిన అన్ని గ్రంథాలనూ చదవటం వృధా. రుయ్యకుని 'కావ్యప్రకాశం' చదివితే అన్ని గ్రంథాలనూ చదివినట్టే" అన్న అభిప్రాయం పండితలోకంలో బాగా ప్రచారంలో ఉందని అంటారు. అలాంటి వాటిలో మరొక గ్రంథం **14**వ శతాబ్దంలో ఓరుగల్లు రాజైన ప్రతాపరుద్రుని ఆస్థాన పండితుడైన విద్యానాథుడు రాసిన “ప్రతాపరుద్ర యశోభూషణం." ఇలాంటి ఆలంకారిక చరిత్రకారుల్లో చిట్టచివరివాడు జగన్నాథ పండితరాయలు. షాజహాన్ ఆస్థాన పండితుడైన జగన్నాథుడు గొప్పకవికూడా. 'పండితరాజు' అన్నది అతని బిరుదు కాదనీ పదవి పేరని చాలా మంది నమ్ముతారు. అతడు కూడా ఆలంకారశాస్త్రానికి చెందిన అన్ని సిద్ధాంతాలనూ చర్చించి “రమణీయమైన అర్థాన్ని ప్రతిపాదించే శబ్దమే కావ్యం" అని సూత్రీకరించాడు. కావ్యంలోని రమణీయత

రసంలో నుంచీ కానీ, అలంకారంలోనుంచీకానీ, ధ్వనిలోనుంచీ కానీ, వక్రోక్తిలో నుంచీ కానీ, మిగిలిన ఇతర కావ్యాంశాలలో నుంచీ కానీ ఉద్భవించవచ్చునని చెప్పాడు. మరొక రకంగా చెప్పాలంటే జగన్నాథ పండితరాయలు చమత్కారానికి ప్రాధాన్యతనిచ్చాడు. అతడు తన సూత్రాలకు ఉదాహరణలుగా తన శ్లోకాలనే ఇచ్చాడు. వాటిని చూస్తే జగన్నాథ పండితరాయలు ఎంత గొప్పకవో అర్థమౌతుంది.

 జగన్నాథ పండిత రాయల తరువాత కూడా సంస్కృతంలో అలంకారశాస్త్ర గ్రంథాలు వచ్చాయి. అవి చర్వితచర్వణంగా ఉంటూ జీవితాన్ని గురించి కానీ సాహిత్యాన్ని గురించి కానీ, వీటి మధ్య ఉండవలసిన వేగు సంబంధాన్ని గురించి కానీ మౌలిక విషయాలను చెప్పలేకపోయాయి. మరొకరకంగా చెప్పాలంటే మహాసామ్రాజ్యాల ఛత్రచ్ఛాయలో ప్రారంభమైన సంస్కృత అలంకారశాస్త్రం మహాసామ్రాజ్యాలు కనుమరుగై పోగానే తానూ కనుమరుగైపోయింది.

దాదాపు ఇరవై శతాబ్దాల సంస్కృత అలంకారశాస్త్ర చరిత్రలో ఈనాడు మనకు పనికివచ్చే భావాలూ, సిద్ధాంతాలూ ఏవైనా ఉన్నాయా లేదా అన్నది కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉంది. ఈ అధ్యాయం ప్రారంభంలో దీనికి సంబంధించిన అతివాదాలను ప్రస్తావించాను దాదాపు ఇరవై శతాబ్దాలకాలం జరిగిన కృషి పూర్తిగా పనికిరావటం కానీ, పూర్తిగా పనికిరాకపోవటం కానీ చారిత్రక వ్యతిరేకం. సామాజిక సంబంధాలు మారి, మారిపోయిన సామాజిక సంబంధాల అవసరాలకు అనుకూలంగా సాహిత్య లక్ష్యాలు మారినప్పుడు ఎన్నో శతాబ్దాల క్రితం రూపొందిన సిద్ధాంతాలు యథాతథంగా పనికివస్తాయని వాదించటం కూడా మూర్ఖత్వం మాత్రమే. అలాగే సామాజిక సంబంధాలూ, సాహిత్య లక్ష్యాలూ మారిపోయినంతమాత్రాన మానవ స్వభావం పూర్తిగా మారిపోయిందనీ, అందుచేత భారతీయ సాహిత్య మీమాంస మొత్తంగా తిరస్కరించాల్సిన సిద్ధాంతమనీ వాదించడం కూడా అలాంటి మూర్ఖత్వమే. భారతీయ అలంకారశాస్త్రంలో త్యజించాల్సింది ఏమిటో, కొనసాగించాల్సింది ఏమిటో తేలటానికి ఇంకా చాలా చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

(భారతీయ అలంకార శాస్త్రంలోని సిద్ధాంతాలలో కొన్ని వస్తువుకూ, మరికొన్ని శిల్పానికి సంబంధించినవి ఉన్నాయి. ఉదాహరణకు రసం వస్తువుకు సంబంధించిన సిద్ధాంతం - లేదా వస్తువు యొక్క సారాంశానికి సంబంధించిన సిద్ధాంతం. అలాగే ధ్వని శిల్పానికి అంటే మొత్తం అభివ్యక్తి విధానానికి చెందిన సిద్ధాంతం. రస, ధ్వని సిద్ధాంతాలు భారతీయ అలంకారశాస్త్రంలోని రెండు ప్రధాన సిద్ధాంతాలు మాత్రమేకాదు, రెండు విభిన్న మార్గాలు కూడా. కాబట్టి ఈ రెండు సిద్ధాంతాలనూ (వాటికి సంబంధించిన సూక్ష్మాతి సూక్ష్మ వివాదాలను గురించీ, వర్గీకరణలను గురించీ ఆలోచించకుండా) పరిశీలిద్దాం.

వేదాలలోనూ, ఉపనిషత్తులలోనూ 'రసం' అన్నమాట సాహిత్యేతరమైన అర్థాల్లో అనేకసార్లు ఉపయోగించబడింది. ఆ పదాన్ని మొట్టమొదటిసారిగా సాహిత్యార్థంలో ఉపయోగించినవాడు భరతుడు. అతడు తన "నాట్యశాస్త్రం"లో "విభాను భావ వ్యభిచారీ సంయోగా ద్రస నిష్పత్తిః" అని రసాన్ని నిర్వచించాడు. విభావాలు, అనుభావాలు, సంచారి (వ్యభిచారి) భావాల సంయోగంచేత, రసనిష్పత్తి కలుగుతుంది అని ఈ వాక్యానికి అర్థం. ఈ నిర్వచనంలో "భావం", "విభావం", అనుభావం", "సంయోగం" అన్న మాటలు శాస్త్రీయమైనవని భరతుని తరువాత ఆలంకారికులందరూ భావించారు. వీరిలో చాలామంది భరతుని ఉద్దేశాన్ని దాటి వ్యాఖ్యానాలు చేశారు. "నాట్యశాస్త్రం" ప్రధానంగా నాట్య శిక్షణకూ, నట శిక్షణకు ఉద్దేశించిన గ్రంథమని ఇదివరకే చెప్పాను. కాబట్టి "రసం" అన్నమాట-భరతుని అభిప్రాయం ప్రకారం నాట్యరసమేనని నా నమ్మకం. నాటక రచయిత ఉద్దేశించిన భావం రంగాలంకరణ మొదలైన హంగుల ద్వారా, నటుని ద్వారా ఎలా ప్రేక్షకుడి మనస్సులో రసస్ఫూర్తిని కలిగించాలో భరతుని సూత్రం సూచిస్తుంది. ఎందుచేతనోగానీ భరతుడు తన సూత్రంలోని భావం, అనుభావం, సంయోగం, నిష్పత్తి అన్న పాదాలను వివరించలేదు. అతడు ఆ పని చేసిఉంటే భరత్తుని రస సూత్రాన్ని గురించిన వాదప్రతివాదాలతో దాదాపు పది శతాబ్దాల విలువైనకాలం వృధా అయ్యేది కాదేమో!

భరతుని రస సూత్రానికి అర్థం చెప్పటానికి చాలా మంది ప్రయత్నించారు. వీరిలో సాంఖ్య, నయ్యాయిక, వేదాంత మార్గాలకు చెందిన తాత్వికులు కూడా ఉన్నారు. వీరిలో భట్టలోల్లటుడు, శ్రీశంకుకుడు, భట్టనాయకుడు, అభినవగుప్తుడు ముఖ్యమైన వారు. రససూత్రానికి వీరు చెప్పిన విభిన్నమైన వ్యాఖ్యానాలను పరిశీలిద్దాం: భరతుని అభిప్రాయం ప్రకారం రసాస్వాదనకు ఆలంబనం "భావం." అతడు

భావం లేకపోతే రసం లేదని చెప్పాడు. భావం అంటే ఏమిటి? నిర్వికారమైన మనస్సులో కలిగే ప్రథమ ప్రతిక్రియే భావమని తరువాత కాలంలో "సాహిత్య దర్పణం" నిర్వచించింది. అంటే, ప్రశాంతమైన మనస్సుతో లోకవ్యవహారాన్ని గమనించినప్పుడు మనలో కలిగే మొదటి ప్రతిస్పందన అన్నమాట. విభావానుభావాలచేత పోషింపబడి రసస్థాయికి చేరుకునే భానాన్ని "స్థాయీభావం" అంటారు. భరతుడు స్థాయీభావాన్ని గురించి చెప్పలేదు. మొట్టమొదట స్థాయిభావాన్ని గురించి చర్చించినవాడు ధనంజయుడు. స్థాయీభావానికి రజో తమో గుణాలుంటాయి. వాటిని క్రమక్రమంగా వదిలించుకొని అది రసస్థాయికి చేరుకుంటుంది. అప్పుడు అది ఆనందాన్నిస్తుంది. ఈ ఆనందాన్నే భారతీయ ఆలంకారికులు బ్రహ్మానందసహోదరమని నిర్వచించారు. రసానుభూతి ఎవరిలో కలుగుతుంది అన్నది భారతీయ అలంకారశాస్త్రంలోని

పెద్ద వివాదాలలో ఒకటి. ఈ వివాదంలో ఇంతకు పూర్వం పేర్కొన్న భట్టలోల్లటుడు,

శ్రీశంకుకుడు, భట్టనాయకుడు, అభినవగుప్తుడు చేసిన వాదాలు చాలా ముఖ్యమైనవి. భట్టలోటుని అభిప్రాయం ప్రకారం రసం అనుకార్యులలో ఉంటుంది. అనుకార్యులంటే నాటకంలోని నటుడు ఎవర్ని అనుకరిస్తున్నారో వారు, అంటే రాముడు, దుష్యంతుడు మొదలైన పాత్రలు. రాముడు స్వయంవరమంటపంలో సీతనూ, దుష్యంతుడు కణ్వాశ్రమంలో శకుంతలనూ చూసినప్పుడు వారిలో శృంగారానికి స్థాయీభావమైన “రతి” ఉంది. ఆ చిత్తవృత్తిని విభావాలూ, అనుభావాలూ పోషించి ప్రకర్షాస్థితికి తీసుకువెళ్ళుతాయి. అప్పుడు స్థాయీభావం రసమౌతుంది. పాత్రలలో లీనమై నటించటంచేత అనుకర్తలలో అంటే నటులలో కూడా రసం ఉండవచ్చునని భట్టలోల్లటుడు తరువాత చెబుతాడు. అతని సిద్ధాంతంలో ప్రాధాన్యం అనుకార్యులకే

విమర్శ శిల్పo

కానీ అనుకర్తలకు కాదు. నాటకాన్ని చూస్తున్న ప్రేక్షకునికి, రసానికీ ఇతని అభిప్రాయంలో ఎలాంటి సంబంధమూ లేదు. ఈ సిద్ధాంతాన్ని ఉత్పత్తివాదం అంటారు.

శ్రీశంకుకుడు భట్టలోటుని వాదాన్ని తిరస్కరించాడు. స్థాయీభావమే రసంగా పరిణతి చెందుతుందని అంగీకరించాడు కానీ అది అనుకార్యులలో ఉంటుందన్న అభిప్రాయాన్ని తిరస్కరించాడు. పాత్రల మానసికావస్థలను చాతుర్యంతో అనుకరిస్తున్న - నుకర్తలు (నటులు) ఆ అవస్థలు తమలో కూడా ఉన్నాయన్న భావాన్ని ప్రేక్షకులలో కలిగిస్తారు. నిప్పు ఉన్నచోట పొగ, పొగ ఉన్నచోట నిప్పు ఉంటాయన్న తార్కిక సిద్ధాంతం ప్రకారం నటులలో స్థాయీభావం ఉండటంచేత రసం కూడా ఉంటుందని శ్రీశంకుకుడు సిద్ధాంతీకరించాడు. కాబట్టి అతని సిద్ధాంతం ప్రకారం రసం పాత్రలలో (అనుకార్యులు) కాకుండా నటులలో (అనుకర్తలు) ఉంటుంది. అటు భట్టలోల్లటుడుకానీ, ఇటు శ్రీశంకుకుడుకానీ నాటకానికీ, ప్రేక్షకునికీ ఉన్న సజీవ సంబంధాన్ని గురించి సృజనాత్మకంగా ఆలోచించలేదు. నాయకులలోనో, నటులలోనో ఉన్న రసం ప్రేక్షకునికి ఎలా అందుతుందో, ఆనందాన్ని కలిగిస్తుందో వారు వివరించి చెప్పలేదు.

ఈ విషయాన్ని సవిస్తరంగా చర్చించినవాడు భట్టనాయకుడు. అతడు సాంఖ్యుడు. సాంఖ్యులు రసాన్ని "సుఖదుఃఖ స్వభావో రసః” అని నిర్వచించారు. అంటే రసం

సుఖదుఃఖ స్వరూపమైనదన్నమాట. బాహ్యజగత్తులోని అనుభవాలే సుఖదుఃఖాలకు కారణం. సుఖదుఃఖ రూపమైన ఈ భావాలే స్థాయీభావాలు. భరతుడు స్థాయీభావమూ రసమూ వేరువేరని సూచించాడు. కానీ సాంఖ్యుల అభిప్రాయం ప్రకారం స్థాయీ భావమూ, రసమూ ఒకటే.

భట్టనాయకుని అభిప్రాయం ప్రకారం కావ్యనాటకాల్లో విభావాలూ మొదలైనవి స్వగతమైనవీకావు, పరగతమైనవీ కావు. అవి స్వగతమైనవి అంటే తనలోనివి అనుకుంటే ప్రేక్షకుడు (లేదా పాఠకుడు) తానే రాముడనీ, సీత తన భార్యనీ ఊహించుకునే భయంకరమైన ప్రమాదంలో పడతాడు. లేదా ఆ భావాలు తనలోనివి కావు పరగతమైనవి- అనుకుంటే రసానుభవానికి దూరమైపోయి ఆస్వాదన అసాధ్యమైపోతుంది. కాబట్టి కావ్యనాటకాలలో వచ్చే భావాలు తమ వైయక్తికతను పోగొట్టుకోవాల్సిన అవసరం ఉందని భట్టనాయకుడు చెప్పాడు. భాషకున్న ప్రత్యేక లక్షణాలచేతా (వకత్వం, భోజకత్వం), నాటకంలోనైతే చతుర్విధాభినయాలచేతా భావాలు సాధారణీకరణం పొందుతాయని ఇతడు చెప్పాడు. సాధారణీకరణం పొందిన తరువాత ఒక ప్రత్యేక వ్యక్తిగా ఉన్న రాముడు, సీత "సాధారణ" మానవులుగా మారిపోతారు. అలాగా భావాలూ, పాత్రలూ **particular** నుంచీ ఎదిగి **general** గా మారిపోతారు. అలా వ్యక్తినిష్ఠంగా ఉన్న స్థాయీభావాలు మానవ సాధారణ భావాలుగా మారిపోతాయి. కానీ ఎవరికి వ్యక్తినిష్ఠంగా ఉన్న భావాలు సాధారణీకరణం పొందుతాయి, ఎలా పొందుతాయి - అన్న సమస్యలను భట్టనాయకుడు వివరంగా చర్చించలేదు. సాధారణీకరణం పొందేవి సామాజికుని - అంటే ప్రేక్షకుడు, పాఠకుడు - భావాలేనని భట్టనాయకుడు సంచాడనటానికి ఎలాంటి సందేహమూ లేదు. ఇతని "భుక్తి"వాదం భట్టలోల్లటుని ఉత్పత్తివారం కంటే, శ్రీ శంకుకుని అనుమతివాదం కంటే ఎంతో ముందుకువెళ్ళి సాహిత్య సంవేదనను విశ్లేషించటానికి ప్రయత్నించిందని చెప్పటానికి ఎలాంటి సందేహమూ ఉండనవసరంలేదు.

రససిద్ధాంతం మీద వచ్చిన వ్యాఖ్యానాలలో ఎదురులేని తీర్పులాగా పరిగణించబడేది అభినవగుప్తుని అభివ్యక్తివాదం. ఇంతకు పూర్వమే చెప్పినట్టుగా అభినవగుప్తునికున్న గౌరవం అసామాన్యమైంది. అతడు ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న రసనిష్పత్తి సమస్యను పరిష్కరించినట్టుగా భారతీయ ఆలంకారిక సంప్రదాయం పరిగణిస్తుంది. అభినవగుప్తుడు రసం సామాజికునిలోనే ఉంటుందని చెప్పాడు. రసోత్పత్తికి అవసరమైన భావాలు సహృదయ సామాజికునిలో వాసనల రూపంలో (సంస్కారాల రూపంలో) ఉంటాయనీ, అవి విఘ్నాలను దాటి విభావానుభవాలచేత ప్రోదిచేయబడి రసస్థాయికి చేరుకుంటాయనీ సూత్రీకరించాడు. శృంగారాన్ని ఉదాహరణంగా తీసుకొని దాని స్థాయీభావమైన “రతి” సప్తవిఘ్నాలను దాటి ఎలా రసస్థాయికి చేరుకుంటుందో అభివర్ణించాడు. రసానందం బ్రహ్మానంద సోదరమని గట్టిగా వాదించాడు. వాసనలు

సంస్కారాలన్న అభినవగుప్తుని సిద్ధాంతం భారతీయ సాహిత్య మీమాంస స్వభావాన్నే మార్చివేసింది. వాస్తవిక జీవితంతో సాహిత్యానికి ఉన్న అంతో ఇంతో సంబంధం కూడా నిరాదరణకు గురికావటం ప్రారంభించింది. రససూత్రానికి అభినవగుప్తుని నిర్వచనం మాత్రమే సిద్ధాంతస్థాయినీ, గౌరవాన్నీ సంపాదించుకుంది. ఆ తరువాత వచ్చిన ఆలంకారికులు వాసనల, సంస్కారాల సిద్ధాంతాన్ని మరింతగా విస్తరింపచేసి ఆధ్యాత్మీకరించారు. ఉదాహరణకు విశ్వనాథ కవిరాజు తన "సాహిత్య దర్పణం"లో వాసనలను రెండు విధాలుగా విభజించాడు. వాటిని 'ఇదానీంతనీ' అంటే ఈ జన్మకు సంబంధించిన వాసనలనీ, 'ప్రాక్తనీ' అంటే పూర్వజన్మలకు సంబంధించిన వాసనలనీ పిలిచాడు. ఈ రెండు వాసనలూ కలిగినవాడే సహృదయుడు, సవాసనుడు అని అతడు చెప్పాడు. శ్రోత్రియులకూ, వయాకరుణులకూ, మీమాంసకారులకూ ఇదానీంతనీ వాసన లుండవట—అందుకే కాబోలు ఆనందవర్ధనుడు కూడా వయాకరణులకూ, మీమాంస కులకూ రసాస్వాదన కలగదని చెప్పాడు. మరొక ఆలంకారికుడు 'వాసనలు లేకపోవటంచేత వీరు రంగస్థలం మీద ఉన్న కొయ్యలతో, గోడలతో, రాళ్ళతో సమానమని చెప్పాడు. ఈ విషయాన్ని గూడా "సాహిత్య దర్పణం" ఉటంకించింది.

ఇంతవరకూ మనం భరతుని రససూత్రాన్ని గురించి భట్టలోల్లటుడు, శ్రీశంకుకుడు, భట్టనాయకుడు, అభినవగుప్తుడు చేసిన వ్యాఖ్యలను గురించి తెలుసుకున్నాం. వీరిలో అభినవగుప్తుని అభిప్రాయమే సిద్ధాంతమైందని కూడా అర్థంచేసుకున్నాం. విచిత్ర మేమిటంటే భట్టలోల్లటుడు, శ్రీశంకుకుడు, భట్టనాయకుడు చెప్పిన అభిప్రాయాలను గురించి అభినవగుప్తుడు చెబితేనే మనకు తెలిసింది. మొదటి ముగ్గురూ రాసిన గ్రంథాలేవీ మనకు ఇంతవరకూ లభించలేదు. అభినవగుప్తుడు తన "అభినవభారతి"లో వారి అభిప్రాయాలను ఉటంకించి చర్చించటం వల్లనే అవి మనకు తెలిశాయి. మరో రకంగా చెప్పాలంటే వీరి అభిప్రాయాలను మనం అభినవగుప్తుని చర్చ ఆధారంగా "నిర్మించుకుంటున్నాం. అభినవగుప్తుడు చర్చించినవి కాకుండా వాళ్ళు చెప్పిన ఇతర అభిప్రాయాలను గురించి మనకేమీ తెలియదు. ఇతరుల అభిప్రాయాలు కాకుండా అభినవగుప్తుని అభిప్రాయాలు సిద్ధాంతం కావటానికున్న రాజకీయ సామాజిక- ధార్మిక కారణాలేమిటో కూడా మనకు స్పష్టంగా తెలియదు. సాహిత్యాభిరుచిలోని సామాజికాంశాన్ని చారిత్రకంగా అధ్యయనం చేయటం (**sociology of literary taste)** మనం ఇంకా ప్రారంభించలేదు. అది ప్రారంభమైననాడు ఆశ్చర్యకరమైన కొత్త విషయాలు బయటపడవచ్చు.

రసాన్ని ఆధునిక పరిభాషలో భావోద్రేకమని చెప్పవచ్చు. మానవ జీవితంలో ఎన్ని భావోద్రేకాలు ఉండవచ్చు? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పటం అసాధ్యం. జీవితంలోని సంక్లిష్టతనుబట్టీ, జీవితానుభవంలోని విస్తృతినిబట్టి భావోద్రేకాలుంటాయి. వాటిలో తాను

చాలా ముఖ్యమైనవని భావించిన ఎనిమిదింటిని మన ప్రాచీనులు పేర్కొన్నారు. అవి - **1.** శృంగారం**, 2.** హాస్యం**, 3.** కరుణ**, 4.** రౌద్రం**, 5.** అద్భుతం**, 6.** వీరం**, 7.** భయానకం**, 8.** బీభత్సం. ఈ ఎనిమిది రసాలకూ వరసగా **1.** రతి**, 2.** హాసం**, 3.** శోకం**, 4.** క్రోధం**, 5.** విస్మయం**, 6.** ఉత్సాహం**, 7.** భయం**, 8.** జుగుప్స స్థాయీభావాలు. వీటిని గురించి ఆలంకారికులు ఆధునిక సాహిత్యాభిమానికి విసుగు పుట్టేటన్ని వర్గీకరణలోకీ, వివరాలలోకీ వెళ్ళి చర్చించారు. ఈ స్థాయీభావాలన్నీ అందరిలోనూ ఉండవు. అన్నీ ఆహ్లాదకరమైనవీ, కోరుకోదగ్గవీ కూడా కావు.

రసాలు ఎన్ని**?** ఎనిమిది కంటే ఎక్కువ ఉండే అవకాశం లేదా**?** భరతుడు శాంతాన్ని రసంగా పేర్కొన్నాడా లేదా**?** కొన్ని 'నాట్యశాస్త్రం" ప్రతుల్లో కనిపించే శాంతరస ప్రస్తావన ప్రక్షిప్తం అవునా కాదా**?** ఇలాంటి సమస్యల్ని గురించి కూడా చాలా చర్చ జరిగింది. డా. వి. రాఘవన్ అన్న విద్వాంసుడు ఈలోగా **"The Number of Rasas"** అన్న పెద్ద గ్రంథాన్నే రాశాడు. శాంతరసాన్ని గురించిన ప్రస్తావనలు అంతకుపూర్వం అక్కడక్కడా పరోక్షంగా ఉన్నా దాన్ని తొమ్మిదవ రసంగా ప్రతిపాదించి, దాని స్థాయీభావాన్ని "శమం"గా నిర్ణయించినవాడు అభినవగుప్తుడే.

సాహిత్యం ధర్మ, అర్థ, కామాలనే "త్రివర్గం"తో సంతృప్తిపడి, వాటిదగ్గరే ఆగిపోకుండా ముందుకు వెళ్ళి మోక్షమార్గంగా కూడా ఉపయోగపడాలని అభినవగుప్తుడు చెప్పాడు. మోక్షసాధనకు అవసరమైన గుణం "శమం" అంటే రాగద్వేషాలను అధీనంలో ఉంచుకోగల శక్తి. దీన్నే అభినవగుప్తుడు "తత్వజ్ఞానం" అని కూడా అన్నాడు. అంతే కాకుండా శాంతం ఇతర అన్ని రసాలకూ ఆలంబనంగా ఉంటూ, తనకు తానుగా స్వతంత్ర రసంగా ఉండగలశక్తి కలిగి ఉందని కూడా అతడు చెప్పాడు. "మహాభారతం" లోని ప్రధాన రసం శాంతమేనని అభినవగుప్తుడు చక్కగా నిరూపించాడు. అశ్వఘోషుని బుద్ధ చరితం"లో కూడా ప్రధాన రసం శాంతమేనని చాలామంది ఆలంకారికులు భావిస్తారు.

ఏదైనా ఒక చర్చ ప్రారంభమైనప్పుడు దాన్ని తమ పాండిత్య ప్రదర్శనకు ఒక అవకాశంగా తీసుకొని తెగేవరకూ లాగటం భారతీయ అలంకారశాస్త్రంలోని బలహీనత. రససిద్ధాంతం గురించి కూడా అదే జరిగింది. ప్రేయస్, వాత్సల్యం, ప్రీతి, స్నేహం, భక్తి, శ్రద్ధ మొదలైన ఎన్నో భావోద్రేకాలకు రసస్థాయిని కల్పించాలని కొందరు ఆలంకారికులు ప్రయత్నించారు. ఈ వాదనలతో విసిగిపోయినవారు "అనంతా వైరసః" అన్నారు. మరొకరు "కరుణ ఒక్కటే రసం" అన్నారు. మరొకరు "శృంగారం రసరాజు" అన్నారు. అభినవగుప్తుడు శాంతంతో కలిసి రసాలు తొమ్మిది అన్నాడు. "నవరసాలు" అన్నమాట బహుళ ప్రచారాన్ని పొందింది. వీటిలో శృంగార, వీర, రౌద్ర, శాంత రసాలు ప్రధాన రసాలనీ, మిగిలినవి వీటికి పోషకంగా

ఉంటాయనీ అతడు సిద్ధాంతీకరించాడు. రససిద్ధాంతానికి భరతుడు పునాది అయితే, అభినవగుప్తుడు శిఖరం,

రససిద్ధాంతం భారతీయ అలంకారశాస్త్రంలోని సరళతకూ, సంకీర్ణతకూ కూడా అద్దంపడుతుంది. మానవుని మనస్సులోని భావోద్రేకాలు ఏవి; అవి ఎలా పనిచేస్తాయి - అని ఆలోచించటంతో ప్రారంభమైన రససిద్ధాంతం ముందుకు సాగి సాగి జటిల వేదాంత సిద్ధాంతాలతో ముడిపడిపోయింది. దాదాపుగా భారతీయ విద్వాంసులందరూ రససిద్ధాంతానికీ, వేదాంతానికీ విడదీయరాని సంబంధం ఉందని అంగీకరిస్తారు. జమ్మలమడక మాధవరామశర్మ వంటి ఆధునిక ఆలంకారిక విద్వాంసులు కూడా "సహృదయత్వము జన్మాంతర విశేషమున కలుగు నొకానొక రమణీయధర్మము', అని ప్రకటించారు. అరుదుగా ప్రొ. వి. కె. చారి వంటివారు మాత్రమే అలంకారశాస్త్రమూ, రససిద్ధాంతమూ లౌకిక ప్రతిపత్తిని పోగొట్టుకోలేదని చెబుతారు.

రససిద్ధాంతానికి వర్ణ దృష్టి, వర్గ దృష్టి, లింగ వివక్ష ఉన్నాయన్న వాదం గూడా లేకపోలేదు. రససిద్ధాంతాన్ని చర్చించేటప్పుడు ఉదాహరణలుగా తీసుకునే పాత్రలు ఉన్నత వర్ణాలకు - అంటే ప్రధానంగా బ్రాహ్మణ, క్షత్రియ వర్ణాలకు - చెందినవే. అందులో నిమ్న వర్ణాల, దళితుల జీవితాలకు ఎటువంటి ప్రాధాన్యతా లేదు. వర్గ దృష్టితో చూసినప్పుడు ఈ పాత్రలు పాలక, పురోహిత వర్గాలకు చెందినవే. విస్తృతమైన సంస్కృత సాహిత్యంలో ఇందుకు ఒకటి రెండు మినహాయింపులు ఉండవచ్చు. అలంకారశాస్త్రంలోని సూక్ష్మాతి సూక్ష్మ వర్గీకరణలను అనుసరించిన రచయితలు తక్కువే. కానీ అలంకార శాస్త్ర భావజాలాన్ని తిరస్కరించి రచన చేసిన రచయితలు అంతకంటే తక్కువే. రససిద్ధాంతానికున్న పితృస్వామిక చట్రాన్ని గురించి కాత్యాయనీ విద్మహే రాసిన వ్యాసాలు చూస్తే అందులో స్త్రీల అనుభూతులకు కూడా దాదాపు స్థానం లేదని అర్థమౌతుంది.

రససిద్ధాంతం సంపూర్ణంగా భావోద్రేకాలకు (**emotions)** సంబంధించిన సిద్ధాంతం. సాహిత్యంలో వచనం ప్రాధాన్యత పెరిగిన తరువాత; నవల, కథ, వచన నాటకం, నాటిక మొదలైన నూతన ప్రక్రియలు ప్రజాదరణ పొందిన తరువాత, జీవితంలోని సంక్లిష్టతను అవి ఆవిష్కరించే ప్రయత్నాలను ప్రారంభించిన తరువాత సాహిత్యంలో భావోద్రేకాలకు (**emotions)** తగ్గి, భావాలకు (**ideas)** ప్రాధాన్యత పెరగటం ప్రారంభించింది. నవరసాలకున్న స్థాయీభావాలలో చాలా వాటికి ఈనాటి సాహిత్యంలో ఉన్న స్థానం చాలా తక్కువ. ఒక సీరియస్ రచయిత ప్రేమను గురించి (శృంగారాన్ని గురించి అనలేకుండా ఉన్నాను) రాసిన రచనలో రతిని స్థాయీభావంగా గ్రహించలేడు. దాన్ని దాటివెళ్ళి జీవితాన్నీ, అందులోని సంక్లిష్టతనూ, వైవిధ్యాన్ని ఆవిష్కరించటానికి ప్రయత్నిస్తాడు.

అందుచేతనే సాహిత్యంలోని విధానాలూ, వస్తువులూ మారుతున్నాయి. కాళిదాసు మహాకవి అనటానికి సందేహం లేదు. కానీ అతని ప్రత్యేకతా లక్షణమైన లోకోత్తర భావుకతకు ఈనాటి సాహిత్యంలో స్థానం పరిమితం. ఈనాటి సాహిత్య విమర్శలో రససిద్ధాంతానికున్న స్థానం కూడా అంతే పరిమితం. ఈనాటి సాహిత్య విమర్శలో 'రసం' అన్నమాట ఉపయోగంలో ఉంది. కానీ ఈనాడు దాని అర్థంవేరు. “ఈ నవల రసవంతంగాలేదు”, “కవిత్వం రసవంతంగా ఉండాలి" మొదలైన అభిప్రాయాలలో 'రసం' అన్న మాట 'విభావానుభావ వ్యభిచారీ భావాల సంయోగం చేత నిష్పన్నమైన స్థాయీభావం' అన్న అర్థంలో ఉపయోగించబడలేదు. "ఆర్ద్రత" అన్న అర్థంలో ఉపయోగించబడింది. "ఈ నవల రసవంతంగాలేదు” అంటే “హృదయాన్ని తాకేలాగాలేదు, శుష్కంగా (**dry)** ఉంది”, అనీ, “కవిత్వం రసవంతంగా ఉండాలి" అంటే “శుష్కంగా కాకుండా, మనస్సును తాకేలా ఉండాలి” అని అర్థం. ఇవి ఉదాహరణలు మాత్రమే, సిద్ధాంతాలు కావు. కాబట్టి “రసం” అన్న మాటను ఉపయోగించే సాహిత్య విమర్శకులందరూ రససిద్ధాంతాన్ని ఆమోదిస్తున్నారని గానీ, దాన్ని ప్రమాణంగా గ్రహించి కృతి పరిశీలన చేస్తున్నారని కానీ పొరపాటు పడకూడదు.

- భారతీయ సాహిత్య మీమాంసలోని రెండవ మార్గం ధ్వని మార్గం. కొంతమంది విద్వాంసుల అభిప్రాయం ప్రకారం దాదాపు పది శతాబ్దాల సాహిత్య తత్వ ఆలోచనకు ధ్వని సిద్ధాంతం పరాకాష్ట. "ఉత్తమకావ్యం ఏది?” అని చాలా కాలంగా జరిగిన చర్చను కూడా ధ్వని సిద్ధాంతం పరిష్కరించిందని చాలామంది చెబుతారు. ఈ సిద్ధాంతాన్ని సూత్రీకరించి, సాహిత్యాన్ని గురించిన ఆలోచనను ఒక నిశ్చితమైన మలుపు తిప్పిన మేధావి ఆనందవర్ధనుడు.

ఆనందవర్ధనునికి పూర్వం అలంకార, రీతి సిద్ధాంతాలు బహుళ ప్రచారంలో ఉన్నాయి. ఆ సిద్ధాంతాలు కావ్యానికి రైతే ఆత్మ, లేదా అలంకారమే ఆత్మ అని ప్రచారం చేశాయి. జీవితానుభవమూ, సృజనశక్తి చాలా తక్కువగా ఉన్న చాలా మంది కవులు రీతి వైవిధ్యంతో, అలంకార వైవిధ్యంతో తమ కావ్యాలను నింపటం ప్రారంభించారు. సాహిత్యానికి విలువకట్టటానికి నిర్దుష్టమైన ప్రమాణాలు లేకపోవటం చేత ఆ శుష్క.. కావ్యాలే గొప్ప కవిత్వంగా చెలామణీ కావటం ప్రారంభించాయి. శైలీ విన్యాసం, అలంకార

సంద్రత, పాండిత్య ప్రదర్శన మాత్రమే ఉన్న కావ్యాలు గొప్ప సాహిత్యంగా సంస్కృతంలోనే జరు, నిన్న మొన్నటి వరకూ దాదాపు అన్ని భారతీయ భాషల్లోనూ గౌరవించబడేవి. ఎంతో కొంతగా తెలుగు సాహిత్యంలో-మరీ ముఖ్యంగా పద్యకవిత్వంలో - ఈ తప్పుడు కొలబద్ధ ఇంకా అప్పుడప్పుడు దర్శనమిస్తూనే ఉంటుంది.

రీతీ, అలంకారాలూ స్వతంత్రమైన, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సాహిత్యాంశాలు కావు. అవి వస్తువుమీద ఆధారపడ్డ భావవ్యక్తీకరణ సాధనాలు. ఈ విషయం ఆనంద వర్ధనునికి పూర్వం ఆలంకారికులకు తెలియదనటానికి వీలులేదు. కానీ కావ్యం యొక్క బయట లక్షణాల నుంచి లోపలి లక్షణాల వైపుకు కావ్యమీమాంసను మళ్ళించినవాడు నిస్సందేహంగా ఆనందవర్ధనుడే, అతడు రససిద్ధాంతాన్ని తిరస్కరించలేదు. దాన్ని దాటి, ముందుకు వెళ్ళి ఆలోచించాడు. పూర్తిగా అనుభవైక వేద్యమైన రసాన్ని రచయిత పాఠకునికి (లేదా ప్రేక్షకునికి) ఎలా అందచేస్తాడు? కావ్యంలోని ఏ శక్తి ఈ కార్యాన్ని సమర్థవంతంగా నిర్వహించటానికి దోహదం చేస్తుంది? అది రీతా, గుణమా, అలంకారమా? ఇలా ఆలోచించిన ఆనందవర్ధనుడు ఆ శక్తిని "ధ్వని" అన్నాడు.

"ధ్వని" భాషమీద ఆధారపడ్డ సాహిత్య సిద్ధాంతం. పదానికీ, అర్థానికీ మధ్య ఉన్న సంబంధాన్ని గురించి ఆనందవర్ధనుడు చేసిన కొత్త ఊహ ధ్వని సిద్ధాంతానికి దారితీసింది. ఆనందవర్ధనునికి పూర్వం ఉన్న ఆలంకారికులు పదానికి రెండు అర్థాలున్నాయని భావించారు. వారు వాటిని అభిధ, లక్షణ అన్నారు. అభిధ తెలియచేసే అర్థాన్ని వాచ్యార్థనునీ, లక్షణ తెలియచేసే అర్థాన్ని లక్ష్యార్థమన్నీ అన్నారు. ఇవి రెండు కాకుండా పదానికి మూడవ అర్థం కూడా ఉందని చెప్పినవాడు ఆనందవర్ధనుడు. దాన్ని అతడు వ్యంజన అన్నాడు. వ్యంజన తెలియచేసే అర్థమే వ్యంగ్యార్థం. పదాలకు అర్థాలు ఎలా ఏర్పడతాయన్న అభిప్రాయాన్ని గురించి భాషాశాస్త్రంలో వివాదం లేకపోలేదు. పదాలకు అర్థాలు భగవంతుని ఇచ్చవల్ల ఏర్పడతాయని నమ్మేవారున్నారు. అలాకాకుండా జీవితానుభవాల ఆధారంగా పదాలు అర్థాలను సంతరించుకుంటాయని చెప్పేవారూ ఉన్నారు.

"పదానికి మూడవ అర్థాన్ని ఆపాదించి, ధ్వని సిద్ధాంతాన్ని నువ్వు కల్పించావు. ఇది ప్రామాణికం కాదు" అని కొంతమంది ఆలంకారికులు ఆనందవర్ధనుని మీద దాడి చేశారు. వ్యంజనా వృత్తిని కానీ వ్యంగ్యార్థాన్ని తాను కల్పించలేదనీ, తాను దాన్ని వ్యాకరణవేత్తలనుంచీ గ్రహించాననీ వారికి ఆనందవర్ధనుడు వినయంగా జవాబు చెప్పాడు. వాస్తవానికి అతడు భర్తృహరి స్ఫోటవాదం నుంచి ధ్వని సిద్ధాంతం యొక్క సారాన్ని గ్రహించి, దాన్ని ఎంతో విస్తృతపరిచాడు.

పదానికి మూడు రకాల అర్థాలుంటాయని అనుకున్నాం. ఈ అర్థాలనే వృత్తులని కూడా అంటారు. (మొదటిదైన అభిధావృత్తి శబ్దానికున్న ముఖ్యమైన అర్థాన్ని తెలుపుతుంది. దీన్నే వాచ్యార్థమని కూడా అంటారు. దీన్ని నిర్ణయించటానికి ఆరు ఆధారాలున్నాయని 'భారతీయ అలంకారికులు చెప్పారు. అవి వ్యాకరణం, ఉపమానం, ఆప్తవాక్యం, వ్యవహారం,

వివరణం, అన్యపద సాన్నిహిత్యం. మనకు అంతకు పూర్వం పరిచయం లేని కొత్త పదానికి అర్థం (వాచ్యార్థం) తెలుసుకోవటానికి ఈ ఆరు ఆధారాలలో ఏదో ఒకటి సహాయపడుతుంది. ఆధునిక కాలంలో నిఘంటుశాస్త్రవేత్తలు కూడా వీటిని ప్రమాణాలుగా గ్రహిస్తారు. కానీ గొప్ప సాహిత్యం ఎల్లప్పుడూ వాచ్యార్థం మీదనే ఆధారపడి ఉండదు.

పదానికున్న రెండవ అర్థాన్ని లక్షణా వృత్తి అంటారు. మనం చదువుతున్న వాక్యంలో ఏదో ఒక పదానికి అర్థం పొసగనప్పుడు లోకంలో ఉన్న అలవాటును బట్టి వాక్యంలోని ప్రధానమైన అర్థంతో సంబంధం ఉన్న మరొక అర్థాన్ని చెప్పగలిగిన శక్తిని లక్షణ అంటారు.) ఇది వాచ్యార్థంతో పూర్తిగా సంబంధం లేకుండా ఉండదు. ఒకరకంగా లక్షణార్థం వాచ్యార్థానికి పొడిగింపుగా ఉంటుంది. లేదా వాచ్యార్థాన్ని ఒక పదచిత్రం (**image)** గానో, రూపకం (**metaphor)** గానో ఉపయోగించటం మీదా ఆధారపడి ఉంటుంది.

ఇప్పుడు ఈ రెండు అర్థాలకూ ఉదాహరణల్ని చూద్దాం. “మా నాన్నగారు మా అన్నయ్య దుష్కృత్యాలను ఆపలేకపోతున్నారు” అన్న వాక్యంలో "దుష్కృత్యాలు” అన్న పదం కొందరికి అర్థంకాకపోవచ్చు. ఇంతకు పూర్వం సూచించిన ఆరు మార్గాలలో ఏదో ఒకదాన్ని అనుసరించి ఆ పదానికి అర్థం తెలుసుకోవటం కష్టంకాదు. ఆ పద్ధతిలో తెలుసుకున్న అర్థం 'వాచ్యార్థం' అవుతుంది. అలాగే "దివ్య గంధ తులసీదళ వైజయంతికామాలి” అన్న సమాసంలోని పదాలకు అర్థాలను తెలుసుకొని వాటిని కూర్చితే ఈ సమాసానికి అర్థం "విష్ణువు” లేక “కృష్ణుడు” అని తెలుస్తుంది. ఇది కూడా వాబ్యార్థమే. అలా కాకుండా "మా అధికారి గాడిద” అన్న వాక్యంలో లక్షణాల మార్పు జరిగింది. కాబట్టి ఈ వాక్యానికి వాచ్యార్థం సాధ్యంకాదు. పరిపాలన ఎంత చెడ్డా, గాడిద అధికారి కావటం వీలుకాదు కదా! కాబట్టి సాధారణంగా గాడిదకు ఏలక్షణాలుంటాయని భావిస్తామో అవే లక్షణాలున్న అధికారిని 'గాడిద' అంటున్నాం. అంటే ఈ వాక్యానికి “మా అధికారి బుద్ధిహీనుడు" అని అర్థం. దీన్ని లక్షణావృత్తి అనవచ్చు.

లక్షణార్థం రెండు రకాలుగా ఉంటుందని కూడా మనవాళ్ళు చెప్పారు. వాటిని జహల్లక్షణం, అజహల్లక్షణం అన్నారు. జహల్లక్షణం వాచ్యార్థాన్ని పూర్తిగా తిరస్కరిస్తుంది. “గాంధీగారు చనిపోయినప్పుడు దేశం మొత్తం ఏడ్చింది" - అన్న వాక్యంలో “దేశం” అన్న పదానికి ఒక భౌగోళికమైన ప్రదేశం అన్న అర్థం లేదు. ఈ వాక్యంలో "దేశం” అంటే “దేశంలోని ప్రజలు" అంటే ఈ వాక్యంలో 'దేశం' అన్న పదానికున్న వాచ్యార్థం పూర్తిగా తిరస్కరించబడింది. దీన్ని జహల్లక్షణ అన్నారు. అలాకాకుండా “ఆంధ్రదేశంలో నాగళ్ళూ, మగ్గాలూ ఆత్మహత్యలు చేసుకుంటున్నాయి” అన్న వాక్యంలో 'నాగళ్ళు' అన్న మాట "నాగళ్ళు పట్టేవారు, రైతులు" "అన్న అర్థంలోనూ, మగ్గాలు" అన్న మాట “మగ్గాలు నేసేవారు-నేత

కార్మికులు" అన్న అర్థంలోనూ ఉపయోగించబడ్డాయి. వీటిలో వాచ్యార్థానికీ, లక్షణార్థానికీ సంబంధం ఉంది. అందుచేత దీన్ని అజహల్లక్షణం అంటారు.

ఆనందవర్ధనుడు చెప్పిన వ్యంజనాశక్తి అర్థశక్తుల్లో మూడవది. ఇందులోనుంచే వ్యంగ్యార్థం వస్తుంది. వ్యంగ్యాన్నే ధ్వని అంటారు. "ప్రతాయమానము" అన్నది ధ్వనికున్న మరొక పేరు. "ఎక్కడైతే శబ్దం తన అర్థాన్ని అప్రధానం చేసుకొని వ్యంగ్యార్థాన్ని బోధిస్తుందో, అలాగే అర్థం తన స్వస్వరూపాన్ని అప్రధానం చేసుకొని వ్యంగ్యార్థాన్ని బోధిస్తుందో ఆ కావ్య విశేషాన్ని ధ్వని అని పండితులు చెబుతారు" అని ఆనందవర్ధనుడు తన "ధ్వన్యాలోకం"లో వినయంగా చెప్పాడు.

ధ్వనుల వర్గీకరణ భారతీయ అలంకారశాస్త్ర విధానంలోని బలానికీ, బలహీనతకూ కూడా నిదర్శనమని ఇంతకు పూర్వమే అనుకున్నాం. సాహిత్యంలో ధ్వని స్థానాన్ని మన ఆలంకారికులు అర్థం చేసుకున్నంత లోతుగా ఇతరులెవరూ అర్థం చేసుకోలేదు. విలియం ఎమ్సర్ అన్న ఆంగ్ల విమర్శకుడు **1930**లో **Seven Types of Ambiguity** అన్న పుస్తకాన్ని ప్రచురించాడు. అంతకు పూర్వం సాహిత్యంలో ధ్వనిని గురించి లోతైన అధ్యయనాలు పాశ్చాత్య సాహిత్య సిద్ధాంతంలో లేవు. చాలామంది **suggestion** ను గురించి ప్రస్తావించారు కానీ దాన్ని ఒక పద్ధతిగా అధ్యయనం చేయలేదు. కానీ మనవాళ్ళ వర్గీకరణా వ్యామోహం ఎంత హద్దులు దాటిందోకూడా ధ్వని సిద్ధాంత విశ్లేషణే నిరూపిస్తుంది. మనవాళ్ళు ధ్వనిని విశ్లేషించుకుంటూ వెళ్ళి **5304** రకాల ధ్వనులున్నాయని తేల్చారు. ఇది గణితశాస్త్ర పరంగా (**mathematically)** నిజమే కావచ్చు.. కానీ వృధా శ్రమకూ, బుద్ధిశక్తి దుర్వినియోగానికీ దీన్ని ఉదాహరణంగా గ్రహించవచ్చు. ఏదైనా ఒక కావ్యంలో ధ్వని ఉన్న ఒక పద్యాన్ని ఉటంకిస్తే చిట్టచివరి వర్గీకరణ వరకూ వెళ్ళి - దాని పేరేమిటో, క్రమసంఖ్య ఏమిటో చెప్పటం అసాధ్యం. అనవసరం కూడా. అలా గుర్తించాలని ప్రయత్నించిన పాఠకుడు పూర్వ సిద్ధాంతకర్తల్లాగే దారితప్పి సాంకేతిక పదాల వలలో ఇరుక్కుపోవటం ఖాయం. అందుచేత ప్రధాన వర్గీకరణలకే పరిమితంగా ధ్వనిని గురించి ఆలోచించటం మంచిది.

ఆనందవర్ధనాదులు చేసిన వర్గీకరణలను వ్యంజనను ప్రమాణంగా తీసుకొని ధ్వనులను నాలుగు రకాలుగా మనం ఇలా విభజించుకోవచ్చు. అవి - **1.** వర్ణధ్వని, **2.** పదధ్వని, **3.** వాక్యధ్వని, **4.** ప్రబంధ ధ్వని. ఈ నాలుగింటిలో మొదటి మూడూ భాషకు సంబంధించిన ధ్వని భేదాలు. కాబట్టి ఇవి మూడూ ఒక తెగకు చెందుతాయి. నాలుగవది అయిన ప్రబంధ ధ్వని కావ్య నిర్మాణానికి (**structure)** చెందింది.

ఏ భాషలోనైనా అన్ని వర్ణాలకీ ఒకే రకమైన నాధం ఉండదు. భాష గొప్పదనం, కనీసం కొంతవరకైనా, ఈ వర్ణవైశాల్యత మీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు తెలుగులో ట,

ఠ, డ, ఢ మొదలైన వర్ణాలు కాఠిన్యాన్నీ; శ, య, ల మొదలైన వర్ణాలు మృదుత్వాన్నీ, ఘ, ఛ, ష, క్ష మొదలైన వర్ణాలు గాంభీర్యాన్నీ లేదా వాటికి దగ్గరగా ఉన్న భావాలనూ ధ్వనింపచేస్తాయని చాలామంది ఆలంకారికులు నమ్మారు. ఈ నమ్మకం నూటికి నూరు శాతమూ శాస్త్రీయం కాకపోవచ్చుగానీ ఇందులో అంతో ఇంతో వాస్తవం లేకపోలేదు. కానీ వర్ణాలకు స్వతంత్రమైన వ్యక్తిత్వమూ, అర్థమూ లేవు. వాటితో వ సంయోజనం చేసినప్పుడూ, ఆ పదాలతో వాక్య సంయోజనం చేసినప్పుడూ వాటికి విభిన్నమైన నాదాలు ఏర్పడతాయి. సమర్థులైన వచన రచయితలూ, మరీ ముఖ్యంగా కవులూ భాషకున్న విభిన్న నాదాలను ఉపయోగించుకుంటారు. తాము వ్యక్తం చేస్తున్న భానాన్ని ధ్వనింప చేయటం కోసం దానికి తగిన వర్ణసంయోజనం కలిగిన పదాలనూ, పద్బంయోజనం కలిగిన వాక్యాలనూ ఉపయోగించుకుంటారు. ఇందుకు తెలుగు సాహిత్యంలో అసంఖ్యాకమైన ఉదాహరణల్ని చూపించవచ్చు. మొత్తంమీద సందర్భోచితమైన వాక్యంలో సమర్థమైన వర్ణధ్వనీ, పదధ్వనీ ఉంటాయనటానికి సందేహం లేదు.

ప్రబంధ ధ్వని సిద్ధాంతం భారతీయ అలంకారశాస్త్రంలో అపురూపమైన సిద్ధాంతం, | సాహిత్య సిద్ధాంతం సరిహద్దుల్ని దాటి సాహిత్య విమర్శా సూత్రంగా ఉపయోగపడగల శక్తి దీనికి ఉంది. దురదృష్టవశాత్తు ప్రబంధ ధ్వని సిద్ధాంతానికున్న విస్తృతిని తరువాత కాలంలో ఎవరూ జాగ్రత్తగా గమనించలేదు. ఒక్క కుంతకుడు మాత్రం దీన్ని 'ప్రబంధవక్రత' అని పిలిచి కావ్యం యొక్క నిర్మాణానికీ దీనికీ ఉన్న సంబంధాన్ని కొద్దిగా చర్చించాడు.

ప్రబంధ ధ్వని భాషను - అంటే వర్ణాలనూ, పదాలనూ, వాక్యాలనూ-దాటి వెళ్ళుతుంది. వస్తువుద్వారా రసాన్ని లేదా రసంద్వారా వస్తువునూ రచయిత ఆవిష్కరించిన విధానాన్ని ఇది విశ్లేషించి చూపుతుంది. విభావానుభవాల ద్వారా సౌందర్యాన్ని ఆవిష్కరించటం; రసానికి అనుకూలంగా పాత్రలనూ, సంఘటనలనూ మలుచుకోవటం; రష్టానుగుణంగా అలంకారాలనూ, ఇతర శిల్పాంశాలనూ ఉపయోగించటం - ఇలాంటి విషయాలను గురించి ప్రబంధ ధ్వని ఆలోచిస్తుందని ఆనందవర్ధనుడు చెప్పాడు. ఈ సత్రం తన పరిధిలోకి తీసుకునే అంశాలను శ్రద్ధగా పరిశీలిస్తే ఈ ధ్వని పరిశీలన విడి పద్యాల ఆధారంగా కాకుండా మొత్తం కావ్యాల ఆధారంగా జరగపచ్చునని ఊహించవచ్చు. భారతీయ అలంకారశాస్త్రంలోని విషాదం ప్రబంధ ధ్వని ఒక గొప్ప సాహిత్య విమర్శా సూత్రంగా అభివృద్ధి చెందకపోవటమే.

ధ్వని సిద్ధాంతాన్ని ప్రాతిపదికగా ఉంచుకొని మన ఆలంకారికులు కావ్యాలను శ్రేణీకరించారు. అంటే "గ్రేడ్" చేశారు. ధ్వనిని ఆధారం చేసుకొని రసాన్ని ఆవిష్కరించే

నావ్యం ధ్వని కావ్యం. అది ఉత్తమ కావ్యం. ధ్వనిని అప్రధానంగా ఉంచుకొని, అలంకారాలమీద ఆధారపడ్డ కావ్యం "గుణీభూత వ్యంగ్యకావ్యం. అది మధ్యమ కావ్యం. వాచ్యార్థం ప్రధానంగా ఉండి, శిల్ప విన్యాసానికి ప్రాధాన్యత నిచ్చేది "చిత్రకావ్యం." అదే మనవారు నోరు తెరిచి చెప్పకపోయినా "అధమకావ్యం." తెలుగు సాహిత్యాన్ని ఉదాహరణంగా తీసుకొని ఆలోచిస్తే 'మహాభారతం' ఉత్తమకావ్యం. 'మనుచరిత్ర' మధ్యమ కావ్యం, ధ్వ్యర్థి కావ్యాలూ, త్యర్థికావ్యాలూ, చక్రబంధం, నాగబంధం, గోమూత్రికా బంధం మొదలైన చవకబారు పాండిత్య ప్రదర్శనా కావ్యాలు అధమకావ్యాలు.

"రసం" అన్నచోట "వస్తువు" అని మార్చుకొని ఈ సిద్ధాంతాన్ని ఆధునిక తెలుగు సాపిర్యానికి కూడా అనువర్తింపచేసి విశ్లేషించవలసిన అవసరం ఉంది. శైలీ విన్యాసం, విన్యాసం ప్రయోజనరహితమైనపోయి, వీటి మధ్య వస్తువు నలిగిపోయిన నవలలూ, కథలూ, పద్యాలూ అధమ సాహిత్యం. శిల్పి, శైలీ విన్యాసాలున్నా ఇంతో అంతో ధ్వని కలిగిన సాహిత్యం మధ్యమ సాహిత్యం. అలా కాకుండా వాచ్యంగా చెప్పింది చాలా 'తక్కువగా ఉండి, సూచన చేసింది చాలా ఎక్కువగా ఉన్న సాహిత్యం ఉత్తమ సాహిత్యం. ఈ సూత్రాన్ని సమకాలీన నవలలకూ, కథలకూ, పద్యాలకూ అనువర్తింపచేసి, విశ్లేషించే విమర్శకులు వచ్చినప్పుడు ఈ సూత్రం ఎంత ప్రయోజనాత్మకంగా ఉంటుందో తెలుస్తుంది. దీని

పాశ్చాత్యదేశాల్లో సాహిత్య సిద్ధాంతంలో నుంచీ గొప్ప సాహిత్య విమర్శ అభివృద్ధి చెందింది. భారతదేశంలో అలా జరగలేదు. ఎందుకు అలా అలాజరగలేదో ఆలోచించాల్సిన అవసరం ఈనాడు ఉంది. అలా జరగక పోవటానికి సాహిత్య కారణాల కంటే సామాజిక కారణాలే ఎక్కువగా ఉన్నాయని కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

భారతీయ అలంకారశాస్త్రం సంస్కృతంలో రాయబడింది. ఇరవయ్యవ శతాబ్దారంభం వరకూ సంస్కృతం తొంభైకంటే ఎక్కువ శాతం ప్రజానీకానికి నిషిద్ధమైన భాష, ప్రజల భాషలపట్ల మన ఆలంకారికులకు సానుభూతికూడాలేదు. మహోన్నతంగా అభివృద్ధి చెందిన పాకృత సాహిత్యాలను మన ఆలంకారికులు నిరాదరించారు. రెండవ సహస్రాబ్దంలో అభివృద్ధి చెందిన దేశభాషా సాహిత్యాలను మన ఆలంకారికులు అసలు పట్టించుకోలేదు. తెలుగువాళ్ళయిన విద్యానాథుడు ("ప్రతాపరుద్ర యశోభూషణం"), జగన్నాథ పండితుడు ("రస గంగాధరం") కూడా వాళ్ళకాలానికే బాగా వికసించిన తెలుగు సాహిత్యాన్ని కన్నెత్తి చూడలేదు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ఆత్మకథ "అనుభవాలూ-జ్ఞాపకాలూనూ" చదివితే సంస్కృత పండితులకు మాతృభాష పట్ల తీవ్రమైన నిరసన | ఉండేదనీ, అది **20**వ శతాబ్దంలో కూడా కొనసాగిందని తెలుస్తుంది. ఏతా వాతా సంస్కృతం సమాజంలో అత్యంత పరిమితంగా ఉపయోగించబడుతూ ఉన్న భాష అని తేలుతుంది.

సంస్కృతాన్ని ఎరిగినవారిలో కూడా దాన్ని సాహిత్య ప్రయోజనాలకోసం ఉపయోగిస్తూ ఉండిన వారి సంఖ్య మరింత పరిమితం కావచ్చు. ఈ వాదనను కొద్దిగా సాధారణీకరిస్తే సంస్కృతాన్ని సాహిత్య ప్రయోజనాలకు ఉపయోగిస్తూ ఉండినవారు ఒకటి రెండు కులాలకు (ముఖ్యంగా ఒకే కులానికి), ఒకే భావజాల దృక్పథానికి చెందినవారని చెప్పవచ్చు.

చారిత్రక సిద్ధాంతాలు అభివృద్ధి చెందటానికే కాకుండా సాహిత్య సిద్ధాంతాలు అభివృద్ధి చెందటానికి కూడా విస్తారమైన ప్రజా సమూహాలూ, భావ వైవిధ్యమూ ఉండాలి. ప్రాచీన భారతదేశంలో అలాంటి వాతావరణం ఏర్పడలేదు. దాదాపు కవులందరూ తమ కథా వస్తువులను రామాయణ, భారత, భాగవతాల నుంచీ గ్రహించారు. వాటిని ధర్మశాస్త్ర విహితమైన పద్ధతిలో ఆవిష్కరించారు. సమకాలీన జీవితాన్ని నిరాదరించారు. ప్రతిభ నవనవోన్మేషశాలిని అని చెబుతూనే అలంకారశాస్త్రం రచయితల ప్రతిభ బహుముఖంగా నికసించటానికి ప్రతిబంధకంగా నిలిచింది. సంస్కృతంలో కొన్ని మినహాయింపులున్నా - ఒకే రకమైన వస్తువును ఒకే రకమైన దృక్పథం నుంచీ ఆవిష్కరించిన సాహిత్యం కుప్పతెప్పలుగా వచ్చింది. ప్రాంతీయ భాషల్లో సాహిత్య సృజన ప్రారంభమయ్యాక కూడా శతాబ్దాలపాటు సంస్కృతధోరణే అనువాదాల రూపంలో కొనసాగింది. వీటికితోడు రాజాస్థానాలలోని పండిత సభలు కూడా కవి ప్రతిభకు సంకెళ్ళు వేశాయి. వారు అలంకారశాస్త్ర సంప్రదాయానికే ప్రాధాన్యత నిచ్చారు. మధ్య యుగాల్లో ప్రతిభకంటే ఎక్కువగా వ్యుత్పత్తినే ప్రోత్సహించారు. భోగలాలసతకు జీవితంలో ప్రాధాన్యత పెరిగిపోవటం చేత సాహిత్యంలో శృంగారానికి పట్టం కట్టారు. క్రమక్రమంగా సాహిత్యంలో విలువలు పతనం కావటం ప్రారంభించాయి. సాహిత్యశాస్త్రం సాహిత్య విమర్శగా మారి సమకాలీన సాహిత్యంతోపాటు ప్రాచీన సాహిత్యంలోని మంచిచెడ్డల్ని విమర్శించి ఉంటే మన సాహిత్యంలో గతానుగతికత్వమూ తగ్గేది, విలువల పతనమూ ఆగేది. కానీ మన **c.** సదృష్టవశాత్తు అలా జరగలేదు. అందుకు ప్రధాన కారణం కవిని గురించీ, కావ్యాన్ని గురించీ, పాఠకుణ్ణి (సహృదయుడు) గురించీ అలంకారశాస్త్రం ప్రచారం చేసిన సిద్ధాంతాలే.

కవి సామాన్య మానవుడు కాదనీ, దైవాంశ సంభూతుడనీ, దేవుడు పలకటానికి కవి ఒక మాధ్యమంలాంటివాడనీ అలంకారశాస్త్ర సంప్రదాయం చెబుతుంది. సరస్వతీదేవి, శివుడు, వినాయకుడు, శ్రీరాముడు మొదలైన దేవతలతో తనకు ప్రత్యక్ష సంబంధం అలిగిందని చెప్పుకున్న కవులు మనకు అసంఖ్యాకంగా ఉన్నారు. ఈ కవులు తమ శావ్యాలకూ, నాటకాలకూ గ్రహించిన వస్తువులు కూడా దైవికమైనవి, ఆధ్యాత్మికమైనవి. సహృదయుడు కవి ఇస్తున్న కావ్యాన్ని శుభ్రమైన మనస్సుతో, వినయంగా గ్రహించవలసినవాడు మాత్రమే. దాన్ని గురించి తర్కించే అధికారం అతనికి లేదు. కాబట్టి ఈ చట్రంలో కావ్యానికి విలువ కట్టటం అన్న సూత్రానికి అవకాశమే లేకుండా పోయింది. రచనకు సంబంధించి అన్ని కార్యక్రమాలూ దైవికమూ, ఆధ్యాత్మికమూ అయినప్పుడు వాటికి విలువ కట్టటం

ధార్మికవ్యతిరేకం అవుతుంది. అందుచేత అలాంటి బాధ్యతను ఎవరూ స్వీకరించలేదు. కావ్యంలోని వస్తువును తర్కించవలసిన అవసరమే "ఉండేదికాదు. ఎందుచేతనంటే వస్తువును కవులు వేదోపనిషత్తులనుండీ, పురాణాల నుంచీ మాత్రమే గ్రహించేవారు. దానికి తమ అసాధారణ ప్రతిభా వ్యుత్పత్తులతో అలంకారం చేసేవారు. కాబట్టి అలంకారశాస్త్రం విడి పద్యాలను తీసుకొని వాటిలోని అలంకారాలనూ, స్వనినీ, వక్రోక్తినీ, శ్లేషనూ, చమత్కారాన్నీ వివరించే కార్యక్రమాన్ని మాత్రమే చేపట్టింది. మొత్తం కావ్యాన్ని ఒక "యూనిట్"గా గ్రహించి, విమర్శించలేదు.

ఏ రంగంలో చర్చ జరగాలన్నా ఆ సమాజంలో ప్రజాస్వామిక వాతావరణం ఉండాలి. అది లేనిచోట పాలకవర్గ భావజాలానికి వ్యతిరేకమైన భావాలు సహజంగా పుట్టవు. ఒకవేళ కష్టంగా పుట్టినా అవి బతికి బట్టకట్టటం చాలా కష్టం. రాజరికమూ, దాన్ని సమర్థించే భావజాలమూ భారతదేశంలో మొదటినుంచీ కొనసాగుతూ వచ్చాయి. రాజకీయ, సామాజిక విషయాలలో లాగే సాహిత్య విషయంలోనూ మనకు చర్చ లేకుండా పోయింది. మనకు చర్చ ఉందన్న భ్రాంతి మాత్రమే ఉంది.

ధ్వని, వక్రోక్తి అలంకారాలు, శైలి మొదలైన అంశాలను గురించి పాశ్చాత్యులు లోతైన అధ్యయనాన్ని ఈలోగానే ప్రారంభించారు. వీటిని గురించిన సమగ్ర జ్ఞానం భారతదేశంలో ఎన్నో శతాబ్దాలుగా ఉంది. లేదంటే వాటి ఆధారంగా సమగ్ర కృతి విశ్లేషణా విధానంకానీ, విలువకట్టే పద్ధతికాని రూపొందలేదు. ఈ విషయంలో ఆధునిక విమర్శకులు కూడా అలసత్వంతోనే ఉన్నారు. కలుపుతోపాటు పైరును కూడా పెరికి పారేసే మన అలవాటును వదిలిపెట్టి నారు ఈ సూత్రాలను ఆధునిక సాహిత్య విమర్శలో ఉపయోగించటానికి వీలుందేమో ఆలోచించాలి. ఈలోగా అభివృద్ధి చేసుకున్న ఈ పనిముట్లను పాశ్చాత్య విమర్శకులు ఎలా ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాన్ని

పాశ్చాత్య సాహిత్య మీమాంస **p.B.**

కొన్ని మౌలిక భావనలు

్చయి.

కుండా

క్యూలు.

-కృతి

నిక

పెరికి

భారతీయ సాహిత్య మీమాంస క్రీస్తుశకానికి ఒక శతాబ్దం అటూఇటుగా భరతునితో ప్రారంభమైంది. పాశ్చాత్య సాహిత్య మీమాంస అంతకుపూర్వం నాలుగు శతాబ్దాల క్రితమే గ్రీసు దేశంలో ప్లేటోతో ప్రారంభమైంది. భరతుని కాలానికి పూర్వమే భారతదేశంలో రామాయణ, మహాభారత, భాగవతాలు పుట్టాయి. ఆర్యసమాజం పశుపాలన దశనుంచీ పరిణతీ పొంది అనేక దశల్ని అధిగమించి రాజరిక వ్యవస్థలో స్థిరపడింది. హిందూమతంలో ఘనీభవించిపోయిన వర్ణవ్యవస్థకూ, కర్మకాండకు వ్యతిరేకంగా బౌద్ధ, జైనమతాలు పుట్టి అల్లకల్లోలాన్ని సృష్టించాయి. మౌర్యసామ్రాజ్యం మహోజ్వలంగా అంతరించిపోయింది. ఆ కాలంలోనే గ్రీకుల దండయాత్ర జరిగింది. మౌర్య సామ్రాజ్యం | పతనమైపోయిన తరువాత ఇండో గ్రీకులు, సీథియన్లు, పార్థియన్లు, శకులు, కుషానులు డలం పాలు ఉత్తరభారతదేశంలో పరిపాలనను సాగించారు. దాదాపు వీరంతా భారతదేశానికి వచ్చిన పరాయివారు. ఇండో-గ్రీకు రాజైన మీనాండర్ (మిళిందుడు) బౌద్ధ మతాన్ని స్వీకరించాడు. విదేశీయుడైన రుద్రదామనుడు గొప్ప సంస్కృతాభిమాని అయ్యాడు. మరొక విదేశీయుడైన కనిష్కుడు బౌద్ధమతాభిమాని అయినా సంస్కృత సాహిత్యాన్ని గొప్పగా పోషించాడు. ఉత్తర భారతదేశం ఇలా సంకులితంగా, సందిగ్ధంగా ఉన్న కాలంలో 'నాట్యశాస్త్రం' పుట్టింది. 'నాట్యశాస్త్రం ఎప్పుడు పుట్టిందో, దాని చరిత్ర ఏమిటో, దానికీ అది ఉద్భవించిన జీవిత వాస్తవికతకూ ఉన్న/సంబంధం ఏమిటో ' ఇంకా తేలలేదు. ఆ మాటకొస్తే అలాంటి పరిశీలన ఇంకా ప్రారంభమే కాలేదు.

ఈ

అలాంటి సందిగ్ధత పాశ్చాత్య సాహిత్య మీమాంసను గురించి దాదాపుగా లేదు. ప్లేటో "గ్రీసుదేశంలోని ఏథెన్స్ నగరంలో క్రీ.పూ. **427-348** సంవత్సరాల మధ్య

జీవించాడు. అతడు రాసిన గ్రంథాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నాయి. వాటిని గురించిన చర్చ ఈ పాతిక శతాబ్దాలుగా జరుగుతూనే ఉంది. కానీ భరతుని 'నాట్యశాస్త్రం' గురించి మన ప్రాచీనులకు కొంతకాలం తెలిసినా **20** వ శతాబ్దం ప్రారంభంలోనే అది మనకు ఇప్పుడు మనం చూస్తున్న రూపంలో లభించింది. భరతునిలాగే "ప్లేటో కూడా సాహిత్యాన్ని గురించి ప్రాసంగికంగానే ప్రస్తావించాడు.

క్రీస్తు పూర్వం ఐదవ శతాబ్దం మనకు చాలా ప్రాచీన కాలంగా కనిపిస్తుంది. కానీ ఆనాటి గ్రీకు కవులూ, మేధావులూ ప్రపటం ఆనాటికే ముసలిదైపోయిందనీ, తెలివిమీరిపోయిందనీ భావించారు. గ్రీకు జాతి పొందవలసిన అనుభవాలనన్నిటినీ ఆనాటికే పొందిందనీ, అనుభవం దృష్ట్యా గ్రీకు జాతికి ఇక మిగిలిందేమీ లేదనీ వారు అప్పటికే బాధపడ్డారు. రాజరికాలు వచ్చాయి, సామ్రాజ్యాలు ఏర్పడ్డాయి, ఆ తరువాత దశగా ప్రజాస్వామ్యం (**oligarchy)** వచ్చింది. అది క్రమక్రమంగా ప్రజాస్వామ్యంగా మారింది. ఇలా గ్రీకులు రాజ్యవ్యవస్థతో కూడా చాలా ప్రయోగాలు చేసి విసిగిపోయారు. నిశ్చల నిశ్చితాలని భావించిన అన్ని అభిప్రాయాలనూ గ్రీకు రచయితలూ, మేధావులూ తమ గ్రంథాలలో ఉపన్యాసాలలో సవాలు చేయటం ప్రారంభించారు. కానీ గ్రీకు నాగరికతకు మరొక పార్శ్వం కూడా ఉంది. నౌకాయానంలో, శిల్పంలో, రాజకీయ సిద్ధాంతంలో, గణితశాస్త్రంలో, ముఖ్యంగా జ్యామితిలో, విద్యావిధానంలో గ్రీకు నాగరికత ఎన్నో విజయాలు సాధించింది. ఒక్కమాటలో చెప్పాలంటే గొప్ప సాహిత్యం వచ్చిన తరువాతనే గ్రీసులోనూ, భారతదేశంలోనూ సాహిత్య మీమాంస ప్రారంభమైంది.

ప్లేటోకు పూర్వమే హోమర్ (క్రీ.పూ. **10**వ శతాబ్దం), హె..యాడ్ (క్రీ.పూ. **8**వ శతాబ్దం) తాము రాసిన కావ్యాల్లో సాహిత్యాన్ని గురించి అక్కడక్కడా వ్యాఖ్యలు చేశారు. సాహిత్యం దివ్యావేశం వల్ల పలుకుతుందని ఇద్దరూ అంగీకరించారు. కానీ సాహిత్య ప్రయోజనం విషయంలో విభేదించారు. హోమర్ సాహిత్యం పాఠకుణ్ణి ఉల్లాసపరచాలని (**entertain)** భావించాడు. హెసియాడ్ హోమర్ తో విభేదించి సాహిత్య ప్రయోజనం నీతిబోధ అని చెప్పాడు. మహాకవి పిండర్ కవితల్లో కూడా అక్కడక్కడా సాహిత్యాన్ని గురించిన చిన్న చిన్న వ్యాఖ్యలున్నాయి. కానీ క్రీ.పూ. **5**వ శతాబ్దానికి చెందిన అరిస్టోఫినిస్ ఒక కొత్త మార్గాన్ని అనుసరించాడు. తాను రాసిన అనేక హాస్యనాటకాల్లో తన సీనియర్ అయిన యూరిపిడిస్ నాటకాలను చర్చించాడు. తన "మబ్బులు" అన్న నాటకంలో సోక్రటీస్ విద్యా విధానాన్నీ, అతని సత్యాన్వేషణా విధానాన్నీ అవహేళన చేశాడు. "పక్షులు" అన్న నాటకంలో సమకాలీన

గీతికా కవిత్వాన్ని (**lyric poetry)** ని విపులంగా చర్చించాడు. "ఈగలు" అన్న మరొక నాటకంలో సమకాలీన హాస్యనాటక సంప్రదాయాన్ని చర్చించాడు. అరిస్టోఫినిస్ ఎందరు రచయితల్ని గురించి రాసినా అతని ప్రధాన విమర్శ మాత్రం యూరిపిడిస్ మీదనే సాగింది. "కప్పలు" అన్న తన ప్రసిద్ధ నాటకంలో అతని నాటకాలలోని వస్తువులనూ, పాత్రలనూ, శిల్పాన్నీ దుయ్యబట్టాడు. అంతమాత్రంచేత అరిస్టోఫినిస్కు యూరిపిడిస్ మీద గౌరవం లేదని ఎంతమాత్రమూ భావించకూడదు. నాటక రచయితగా అతని ఔన్నత్యాన్నీ, అతని జీవిత పరిశీలనా శక్తినీ అరిస్టోఫినిస్ ఎంతగానో మెచ్చుకున్నాడు. సాహిత్య ప్రయోజనాన్ని గురించి ఆలోచించటమూ, ఒక గ్రంథంలోని మంచి చెడ్డల్ని పరామర్శించటమూ ప్లేటో కంటే చాలా ముందుగానే ప్రారంభమైందని చెప్పటానికి ఎలాంటి సందేహమూ లేదు.

ప్లేటో కూడా సాహిత్యాన్ని గురించి ప్రత్యేక గ్రంథమేదీ రాయలేదు. తన "ఆదర్శరాజ్యం" లో కవుల్ని గురించి అతడు వ్యక్తం చేసిన అభిప్రాయాలు కూడా చాలా వివాదాస్పదమైనవి. అతడు రాసిన "ఆదర్శరాజ్యం" **(The Republic)** లోని

తెలివిమీరిపోయిందనీ భావించారు. గ్రీకు జాతి పొందవలసిన అనుభవాలనన్నిటినీ ఆనాటికే పొందిందనీ, అనుభవం దృష్ట్యా గ్రీకు జాతికి ఇక మిగిలిందేమీ లేదనీ వారు అప్పటికే బాధపడ్డారు. రాజరికాలు వచ్చాయి, సామ్రాజ్యాలు ఏర్పడ్డాయి, ఆ తరువాత దశగా ప్రజాస్వామ్యం (**oligarchy)** వచ్చింది. అది క్రమక్రమంగా ప్రజాస్వామ్యంగా మారింది. ఇలా గ్రీకులు రాజ్యవ్యవస్థతో కూడా చాలా ప్రయోగాలు చేసి విసిగిపోయారు. నిశ్చల నిశ్చితాలని భావించిన అన్ని అభిప్రాయాలనూ గ్రీకు రచయితలూ, మేధావులూ తమ గ్రంథాలలో ఉపన్యాసాలలో సవాలు చేయటం ప్రారంభించారు. కానీ గ్రీకు నాగరికతకు మరొక పార్శ్వం కూడా ఉంది. నౌకాయానంలో, శిల్పంలో, రాజకీయ సిద్ధాంతంలో, గణితశాస్త్రంలో, ముఖ్యంగా జ్యామితిలో, విద్యావిధానంలో గ్రీకు నాగరికత ఎన్నో విజయాలు సాధించింది. ఒక్కమాటలో చెప్పాలంటే గొప్ప సాహిత్యం వచ్చిన తరువాతనే గ్రీసులోనూ, భారతదేశంలోనూ సాహిత్య మీమాంస ప్రారంభమైంది.

ప్లేటోకు పూర్వమే హెూమర్ (క్రీ.పూ. **10**వ శతాబ్దం), హె..యాడ్ (క్రీ.పూ. **8**వ శతాబ్దం) తాము రాసిన కావ్యాల్లో సాహిత్యాన్ని గురించి అక్కడక్కడా వ్యాఖ్యలు చేశారు. సాహిత్యం దివ్యావేశం వల్ల పలుకుతుందని ఇద్దరూ అంగీకరించారు. కానీ సాహిత్య ప్రయోజనం విషయంలో విభేదించారు. హెూమర్ సాహిత్యం పాఠకుణ్ణి ఉల్లాసపరచాలని (**entertain)** భావించాడు. హెసియాడ్ హెూమర్ తో విభేదించి సాహిత్య ప్రయోజనం నీతిబోధ అని చెప్పాడు. మహాకవి పిండర్ కవితల్లో కూడా అక్కడక్కడా సాహిత్యాన్ని గురించిన చిన్న చిన్న వ్యాఖ్యలున్నాయి. కానీ క్రీ.పూ. **5**వ శతాబ్దానికి చెందిన అరిస్టోఫినిస్ ఒక కొత్త మార్గాన్ని అనుసరించాడు. తాను రాసిన అనేక హాస్యనాటకాల్లో తన సీనియర్ అయిన యూరిపిడిస్ నాటకాలను చర్చించాడు. తన "మబ్బులు" అన్న నాటకంలో సోక్రటీస్ విద్యా విధానాన్నీ, అతని

సత్యాన్వేషణా విధానాన్ని అవహేళన చేశాడు. “పక్షులు" అన్న నాటకంలో సమకాలీన గీతికా కవిత్వాన్ని (**lyric poetry)** ని విపులంగా చర్చించాడు. “ఈగలు” అన్న మరొక నాటకంలో సమకాలీన హాస్యనాటక సంప్రదాయాన్ని చర్చించాడు. అరిస్టోఫినిస్ ఎందరు రచయితల్ని గురించి రాసినా అతని ప్రధాన విమర్శ మాత్రం యూరిపిడిస్ మీదనే సాగింది. “కప్పలు” అన్న తన ప్రసిద్ధ నాటకంలో అతని నాటకాలలోని వస్తువులనూ, పాత్రలనూ, శిల్పానీ్ని దుయ్యబట్టాడు. అంతమాత్రంచేత అరిస్టోఫినిస్కు యూరిపిడిస్ మీద గౌరవం లేదని ఎంతమాత్రమూ భావించకూడదు. నాటక రచయితగా అతని ఔన్నత్యాన్నీ, అతని జీవిత పరిశీలనా శక్తినీ అరిస్టోఫినిస్ ఎంతగానో మెచ్చుకున్నాడు. సాహిత్య ప్రయోజనాన్ని గురించి ఆలోచించటమూ, ఒక గ్రంథంలోని మంచి చెడ్డల్ని పరామర్శించటమూ ప్లేటో కంటే చాలా ముందుగానే ప్రారంభమైందని చెప్పటానికి ఎలాంటి సందేహమూ లేదు.

ప్లేటో కూడా సాహిత్యాన్ని గురించి ప్రత్యేక గ్రంథమేదీ రాయలేదు. తన "ఆదర్శరాజ్యం" లో కవుల్ని గురించి అతడు వ్యక్తం చేసిన అభిప్రాయాలు కూడా చాలా వివాదాస్పదమైనవి. అతడు రాసిన "ఆదర్శరాజ్యం" **(The Republic)** లోని

- ప్లేటో పూర్తిగా ఉపయోగవాది (**utilitarian)** తన ప్రయోజనానికి * ఉపయోగపడేది మంచిది. ఉపయోగపడనిది మంచిదికాదు. ఇదీ అతని దృక్పథం. - రాజ్యానికీ, పాలకులకూ సృజనాత్మకత అణగీమణగీ ఉండాలని ప్లేటో అభిప్రాయం. 'పాలకులు ఆనాడు నిజంగా ప్రజాస్వామ్యవాదులే నిరంకుశత్వం ఛాయలు లేకపోలేదు. అయినా ప్లేటో అభిప్రాయంలో

సాహిత్యాన్ని గురించి ఇంత ఉపయోగ దృక్పథం (**utiliterianism)** తో మాట్లాడిన ప్లేటో సాహిత్యాన్ని గురించి ఒక అజరామరమైన సిద్ధాంతాన్ని ఇచ్చిపోయాడు. అదే “మైమిసిస్" లేదా అనుకరణ (**imitation)** సిద్ధాంతం. ఈ సిద్ధాంతాన్ని ప్లేటో నిందాత్మకంగానే చెప్పాడు. ప్లేటో అనుకరణ సిద్ధాంతంలోని నెగటివ్ అంశాన్ని తీసివేసి దాన్నొక పాజిటివ్ సిద్ధాంతంగా రూపొందించిన మేధావి అరిస్టాటిల్.

అరిస్టాటిల్ను గురించి ఆలోచించటానికి పూర్వం గ్రీస్ దేశంలో కవులూ, తత్వవేత్తలూ ఉప్పూ నిప్పూగా ఉండేవారు. ఒకర్ని చూస్తే మరొకరికి సరిపడేదికాదు. తత్వవేత్తలు "రాజకీయాధికారానికి అనుకూలంగా ఉంటారని కవులు వారిని నీచంగా * తిట్టారు. వారిని "తమ యజమానుల్ని చూచి తోకలాడించే కుక్కలు", "వేనికిమాలిన విషయాలను గురించి మాట్లాడే మహానుభావులు" అన్నారు. ఇవి ఈర్ష్యతోనో, అసహనంతోనో అన్న మాటలు

మాత్రమే. సోక్రటీస్ జీవితాన్ని గురించి తెలిసి కూడా తత్వవేత్తల్ని ఇలా నిందించటంలో అర్థంలేదు. జినోఫానిస్, హిరాక్లిటస్ వంటి తత్వవేత్తలు మాటకుమాటగా కవుల్ని తిట్టారు. ప్లేటో 'అనుకరణ'కు తాత్విక రూపకల్పనను ఇచ్చినా దాన్ని పట్టించుకోకుండా జీవిత వాస్తవికతతో దాన్ని అనుసంధించిన గౌరవం అరిస్టాటిల్కు దక్కుతుంది.

మాసిడోనియాలోని స్టాజిరా అన్న నగరంలో పుట్టాడు. అరిస్టాటిల్ క్రీ.పూ. **384**లో తన **17** వ ఏట ఏథెన్స్ నగరానికి వచ్చి ప్లేటో అకాడమీలో అతని శిష్యుడుగా చేరి ఇరవై సంవత్సరాలు అతని వద్ద చదువుకున్నాడు. ప్లేటో చనిపోయిన తరువాత అరిస్టాటిల్ ఏథెన్స్ నగరం వదిలిపెట్టి వెళ్ళిపోయాడు. క్రీ.పూ. **342**లో మాసిడోనియా రాజైన ఫిలిప్ అతణ్ణి తన కొడుకు అలెగ్జాండర్కు ఉపాధ్యాయుణ్ణిగా నియమించాడు. క్రీ.పూ. **323**లో అలెగ్జాండర్ చనిపోయేవరకూ ఈ గురుశిష్య సంబంధం కొనసాగింది. అలెగ్జాండర్ చనిపోయిన తరువాత అతనికి కాస్త ఇబ్బందులు కలిగాయి. అలెగ్జాండరు సమర్థించాడని కాబోలు కొందరు అతణ్ణి విరాదరంగా చూడసాగారు. దాన్ని భరించలేని అరిస్టాటిల్ క్రీ.పూ. **322** ఛాల్సిస్ పట్టణానికి వెళ్ళిపోయి అదే సంవత్సరం అక్కడే చనిపోయాడు.

ప్రపంచంలోని మహాపండితులలో అరిస్టాటిల్ ఒకడు. అతని పాండిత్యం చాలా విస్తృతమైంది. సాహిత్యాన్ని గురించే కాకుండా తర్కశాస్త్రం, నైతికశాస్త్రం, అధిభౌతికశాస్త్రం, భౌతికశాస్త్రం, జంతుశాస్త్రం, రాజకీయశాస్త్రం, రెటరిక్ మొదలైన ఎన్నో విషయాలను గురించి అతడు ప్రామాణిక గ్రంథాలు రాశాడు. సాహిత్యాన్ని గురించి అతడు రాసిన 'ప్లాయటిక్స్' **(Poctics)** శాశ్వత విలువ కలిగిన గ్రంథం. తన గురువు ప్లేటో సాహిత్యాన్ని గురించి చేసిన వ్యాఖ్యలకు జవాబు చెప్పటమే కాకుండా సాహిత్యాన్ని గురించి ఎన్నో మౌలిక ప్రతిపాదనల్ని అరిస్టాటిల్ ఈ గ్రంథంలో రాశాడు. కానీ గురువుగారి పేరును మాత్రం ఎక్కడా ఎత్తలేదు.”

అరిస్టాటిల్ పద్ధతి విశ్లేషణేకానీ కొన్ని సూత్రాలను రూపొందించి వాటిని సృజనాత్మక సాహిత్యం మీద బలవంతంగా రుద్దటంకాదు. తన సాహిత్య చర్చలో అతడు ఇండక్టివ్, డిడక్టివ్ పద్ధతులను రెండింటినీ సమర్థవంతంగా ఉపయోగించాడు. అనేక కావ్యాలనూ, నాటకాలనూ పరిశీలించి ఒక సూత్రాన్ని తయారుచేయటం, ఆ తరువాత దాన్ని ఇతర గ్రంథాలకు అనువర్తింపచేయటం సాధారణంగా అతని విధానం.

ప్లేటో సాహిత్యాన్ని మహాకావ్యం (ఎపిక్), నాటకం, గేయకవిత్వం (లిరిక్ పొయట్రీ) అని విభజించాడు. నాటకాన్ని ట్రాజడీ, కామెడీ అని పునర్విభజించాడు. అరిస్టాటిల్ ఈ

విభజనతో అంగీకరించాడు. కానీ వాటికి ప్లేటో ఇచ్చిన నిర్వచనాలను దాటి వెళ్ళి వాటిని వివరించాడు. "పొయటిక్స్" లోని మొదటి మూడు అధ్యాయాలనూ అనుకరణ సిద్ధాంతాన్ని (**mimesis)** చర్చించటం కోసం కేటాయించాడు. తరువాత రెండు అధ్యాయాలలో కవిత్వమూలాలనూ, కవిత్వ పరిణామాన్నీ చర్చించాడు. ఆరవ అధ్యాయం పూర్తిగా ట్రాజడీ స్వభావాన్ని విశ్లేషించటం కోసం ప్రత్యేకించబడింది. ఇందులోనే అతడు కథాకథనం, పాత్రలు, శైలి, కథావస్తువు, నేపథ్యం, సంగీతం మొదలైన అంగాలను చర్చించాడు.

కథకు ఆది మధ్యాంతాలు ఉండాలనీ, వాటి అనుసంధానం చక్కగా జరగాలనీ సమన్వయాన్ని చెప్పాడు. ఎనిమిదవ అధ్యాయంలో వివిధ కథాంగాల మధ్య ఉండవలసిన అభివర్ణించాడు. అంగాంగ సమన్వయం సజీవంగా (**organic)** ఉండాలన్నాడు. చరిత్రకూ, సాహిత్యానికీ ఉన్న తులనాత్మక సంబంధాన్ని గురించీ, ప్రాధాన్యతను గురించీ అందరూ తరచుగా ఉటంకించే అరిస్టాటిల్ అభిప్రాయంతో తొమ్మిదవ అధ్యాయం ప్రారంభ మౌతుంది. సాహిత్యం చరిత్రకంటే ఎక్కువ తాత్వికమైందనీ, చరిత్రకంటే ఎక్కువ శ్రద్ధతో అధ్యయనం చేయతగిందనీ అతడు చెప్పాడు. పదమూడు, పదునాలుగు అధ్యాయాలలో విషాదనాటకం (ట్రాజడి)ని గురించిన సుప్రసిద్ధమైన చర్చ ఉంది. విషాద నాటకంలో

భయం, జాలి అన్న భావోద్రేకాల సంయోజనంచేత ప్రేక్షకుని మనస్సులో భావప్రక్షాళనం (**Katharsis)** ఏలా జరుగుతుందో చర్చించాడు. తరువాత రెండు అధ్యాయాలలో పాత్ర పోషణను చర్చించి, కథా సంయోజనం (**plot)** ఎందుచేత పాత్ర పోషణకంటే ఎక్కువ ముఖ్యమైందో నిరూపించాడు. "పొయటిక్స్"లోని **18, 19** అధ్యాయాలు విషాద నాటకం యొక్క నిర్మాణ విధానాలను వివరిస్తాయి. **20, 21, 22** అధ్యాయాలను అరిస్టాటిల్ భాషనూ, అలంకారాలనూ చర్చించటానికి ప్రత్యేకించాడు. తరువాత నాలుగు అధ్యాయాలలో మహాకావ్యాన్ని గురించిన చర్చ ఉంది. దాని పరిమితిని గురించీ, వస్తువును గురించీ, నిర్మాణాన్ని గురించీ చర్చించిన తరువాత మహాకావ్యాన్నీ, విషాద

నాటకాన్నీ ఒక దానితో మరొక దాన్ని పోల్చి విశ్లేషించి మహాకావ్యంకంటే విషాద నాటకమే ఎక్కువ గంభీరమైన సాహిత్య ప్రక్రియ అన్నాడు. అరిస్టాటిల్ అభిప్రాయం ప్రకారం విషాద నాటకాన్ని మించిన సాహిత్య ప్రక్రియ మరొకటి లేదు. అతడు కామెడీ (సంతోష నాటకం)ని గురించి వివరంగా చర్చిస్తానని "పొయటిక్స్"లో అన్నాడు. కానీ అది మనకు లభించలేదు. అరిస్టాటిల్ కామెడీ చర్చను రాయలేదో, లేక అది మనకు లభించటంలేదో మనకు తెలియదు. అరిస్టాటిల్ కూడా కామెడీని చర్చించలేదు. అందుచేత తరువాత వచ్చిన ప్రసిద్ధ విమర్శకులు జీవితాన్ని లోతుగా అర్థం చేసుకోలేనివారూ, తక్కువ ప్రతిభావంతులూ అయిన రచయితలు కామెడీని రాస్తారనీ, అది చాలా తక్కువ రకం సాహిత్య ప్రక్రియ అనీ ఒక దురభిప్రాయం సాహిత్య రంగంలో స్థిరపడిపోయింది. ఇది అరిస్టాటిలో ఎలాంటి సంబంధమూ లేని అపప్రథ అని నేను భావిస్తున్నాను. ఈ అభిప్రాయం పాశ్చాత్య

సాహిత్యంలోనే కాక భారతీయ సాహిత్యాల్లో కూడా బలంగా ఉంది. జీవితంలోని ఆహ్లాదకరమైన పార్శ్వాన్ని గురించి (**The lighter side of life)** రాసే రచయితలకు తగిన గుర్తింపు కాదు కదా సాహిత్య గౌరవమే దక్కటంలేదు.

అరిస్టాటిల్ ఏ అంశాలను చర్చించాడో చెప్పగలమే కానీ ప్రతీ అంశాన్ని గురించీ ఏం చెప్పాడో వివరించటానికి ఈ అధ్యయనంలో అవకాశంలేదు. అతడు అభిప్రాయాలను అత్యంత సంక్షిప్తంగా చెప్పి ఉండటం చేత వాటిని మళ్ళీ మనం సంక్షిప్తీకరించటం కూడా సాధ్యం కాదు. అందుచేత అతని సాహిత్య సిద్ధాంతంలోని రెండు ప్రధాన సూత్రాలకు మాత్రమే పరిమితంగా అతణ్ణి గురించి తెలుసుకోగలం.

ప్లేటో అభిప్రాయం ప్రకారం సాహిత్యం యొక్క విలువ జీవిత వాస్తవికతకూ**,** అనుకరణకూ మధ్య ఉన్న దగ్గరితనం మీద ఆధారపడి ఉంటుంది. జీవిత వాస్తవికతకు చేసే అనుకరణ ఎంత దగ్గరగా ఉంటే ఆ సాహిత్యం అంత ఎక్కువ విలువ సాహిత్యం కలిగినదిగా ఉంటుంది. సాహిత్యానికి విలువ కట్టటం సాహిత్యం ఇచ్చే **"**ఆనందం**". (Pleasure)** మీద కాకుండా**,** అనుకరణలోని సత్యం మీద ఆధారపడి ఉండాలని ప్లేటో భావించాడు. అరిస్టాటిల్ ఈ అభిప్రాయంతో అంగీకరించలేదు. అనుకరణలోని సత్యమూ **(truthfulness),** "ఆనందమూ వేరు వేరు కావని భావించాడు. సమర్థవంతంగా**,** నిజాయితీగా చేసిన అనుకరణ తప్పకుండా ఆనందాన్నిస్తుందని చెప్పాడు.

అనుకరణను గురించి మాత్రమే కాకుండా సాహిత్య ప్రభావాన్ని గురించి కూడా అరిస్టాటిల్ ప్లేటోతో విభేదించాడు. ఉద్రేకాలను రెచ్చగొట్టి తార్కికంగా**,** ప్రశాంతంగా. ఆలోచించటానికి సాహిత్యం అవరోధాన్ని కల్పిస్తుందని ప్లేటో భావించాడు. అరిస్టాటిల్ అతనితో విభేదిస్తూ సాహిత్యం కనీసం ట్రాజడీ-భావోద్రేక ప్రక్షాళన (కెథార్సిస్) ను కలిగిస్తుందని భావోద్రేక సమతుల్యాన్ని సాధించటానికి దోహదం చేస్తుందనీ గట్టిగా వాదించాడు. విషదనాటకాన్ని చూస్తున్న ప్రేక్షకునిలో జాలి **(pity),** భయం ఉప్పతిల్లుతాయనీ**,** అవసరానికి మించిన ప్రమాణంలో ఉంటే ఈ భావోద్రేకాల**o**

పొంగిపోతాయనీ అందుచేత వ్యక్తికి కానీ**,** రాజ్యానికి కానీ సాహిత్యం వల్ల మంచే అతని అభిప్రాయం. ఈ భావోద్రేక ప్రక్షాళన వల్ల ప్రేక్షకునిలో మానసిక**,** శారీరక**,** భౌతిక సమతుల్యత ఏర్పడుతుందనేది అరిస్టాటిల్ నిశ్చితాభిప్రాయం. అతడు రాసిన నీతిశాస్త్రం **(Ethics)** అన్న గ్రంథంలో ప్రక్షాళిత మయ్యే ఈ రెండు భావోద్రేకాలనూ నిర్వచించాడు. "రాకూడని వారికి కష్టం వచ్చినప్పుడు మనలో కలిగే ఒక రకమైన బాధే జాలి" అని అరిస్టాటిల్ నిర్వచించాడు. అలాంటి కష్టం మనకుకానీ మన ఆత్మీయులకు కానీ వస్తుందేమోనన్న భావమే అందుకు పునాది కావచ్చు. ఆ కష్టానికి చిక్కుకున్న వ్యక్తి మనమా**,**

మనకు కావలసిన వారో అయినప్పుడు మనలో కలిగే భావమే భయం. అంటే మంచివారైన ఇతరులకు కష్టాలు వచ్చినప్పుడు కలిగే భావం జాలి. అవే కష్టాలు "మనకు వచ్చినప్పుడు కలిగే భావం భయం. జాలి లేకుండా భయం ఉండదు. భయంలేకుండా జాలి ఉండదు. సాధారణ భయానికి మన భద్రతకు సంబంధించిన ఆందోళన ఉంటుంది. కానీ నాటకాన్ని చూసినప్పుడు కలిగే భయం మనను గురించిన భయంకాదు. నాటకంలోని పాత్రలకు సంబంధించింది. అందుచేత ప్రేక్షకునిలో వ్యక్తిగతంగా ఉన్న భయం నాటకాన్ని (ట్రాజడీని చూస్తున్నప్పుడు స్థాయిని దాటి వెళ్ళి ప్రక్షాళనం పొందుతుంది. ప్రక్షాళనం పొందటమంటే తగ్గటం. కావచ్చు, సాధారణీకరణం పొందటం కావచ్చు కాబట్టి అరిస్టాటిల్ ట్రాజడీలో నాలుగు దశలను గుర్తించాడు. మొదటిది అనుకరణ. అనుకరించవలసింది నిత్య జీవితంలోని వ్యక్తులను, వారి చేష్టలను (**actions).** రెండవది మాధ్యమం. ట్రాజడీలో మాధ్యమం తగిన విధంగా ఉన్నతీకరించబడిన భాష. మూడవది అనుకరణా విధానం. ఇది ప్రత్యక్ష ప్రదర్శన (**direct presentation)** గా ఉండాలన్నది అరిస్టాటిల్ అభిప్రాయం. నాలుగవది, చివరది అనుకరణ లక్ష్యం. ట్రాజడీలోని లక్ష్యం భయం, జాలిలాంటి భావోద్రేకాలను ప్రక్షాళన చేయటం

అరిస్టాటిల్ ఆనాటి వరకూ వచ్చిన సాహిత్యాన్ని శ్రద్ధగా అధ్యయనం చేసి చెప్పిన కొన్ని అభిప్రాయాలు కాలక్రమాన "సిద్ధాంతాలు"గా మారిపోయాయి. కొంతమంది విమర్శకులు ఆ సిద్ధాంతాలను రచయితలందరూ పాటించి తీరాలనటం, పాటించని వారిని తీవ్రంగా నిరసించటం కూడా జరిగింది. ఇది పాశ్చాత్య సాహిత్య విమర్శలో ఒక దురదృష్టకరమైన పరిణామం. ఈ పరిణామానికి అత్యుత్తమ ఉదాహరణ అరిస్టాటిల్ "ఐక్యత"లను గురించి చెప్పిన అభిప్రాయాలు రచయితలకు ఇనుప చట్రాలుగా మారిపోవటమే. ప్రాచీన విమర్శకులు ఐక్యతలు మూడు అన్నారు. అది కాల ఐక్యత (**unity of time),** స్థల ఐక్యత (**unity of place),** సన్నివేశ ఐక్యత (**unity of action).** ఈ మూడింటిలో చివరిదాన్ని మాత్రమే అరిస్టాటిల్ సూత్రీకరించాడు. నాటకంలోని అన్ని పాత్రలూ, సంఘటనలూ కథా సంయోజనానికి తప్పకుండా దోహదం చేయాలన్నాడు. "సాధారణ" మానవులకంటే ఉన్నతులైనవారిని గురించి ట్రాజడీని, అధములైనవారిని గురించి కామెడీని రాస్తారు కాబట్టి గంభీరమైన సంఘటనలతో హాస్య

సంఘటనల్ని కలపకూడదన్నాడు. కాల నియమాన్ని గురించి చర్చిస్తూ ట్రాజడీలోని సన్నివేశ కల్పన దాదాపు ఒక రోజుకు మించదనీ, మహాకావ్యంలో అలాంటి కాల నియమం లేదనీ చెప్పాడు. దీన్ని అరిస్టాటిల్ ఒక 'సిద్ధాంతం'గా భావించలేదు. కానీ ' తరువాత కాలంలో వచ్చిన విమర్శకులు వీటిని అనుల్లంఘనీయమైన సిద్ధాంతాలుగా తయారుచేశారు. ఇటలీ, ఫ్రాన్స్ దేశాల్లో ఈ సూత్రాలు రచయితల భావనాశక్తికి సంకెళ్ళుగా మారిపోయాయి. **16** వ శతాబ్దంలో షేక్స్పియర్ ఐక్యతలను లక్ష్యపెట్టకుండా ట్రాజడీలనూ, కామెడీలనూ రాసినప్పుడు అతని లోకోత్తర సృజనశీలను సమర్థించటం కోసం బ్రిటిష్ విమర్శకులు చాలా ఇబ్బంది పడవలసివచ్చింది.

మహాపండితుడు, మహామనస్వి అయిన అరిస్టాటిల్తో గ్రీకుల సాహిత్య మీమాంస అంతమైంది. తరువాత సాహిత్యాన్ని గురించిన ఆలోచన అతనికి టీకా, టిప్పణిగానే కొనసాగింది. కానీ ఆ కాలంలో గ్రీకు మేధావుల దృష్టి భాషాశాస్త్రం మీదికి, ఉపన్యాసకళ (**rhetoric)** మీదికీ ప్రసరించింది. అరిస్టాటిల్ ప్రియశిష్యుడైన థియోటస్ (**372 287 B.C.)** శైలీని గురించి ఒక ప్రామాణికమైన గ్రంథాన్ని రాశాడు. దాదాపు అదే కాలానికి చెందిన కాలిమాకస్ గ్రీకు సాహిత్యంలో గతానుగతికత్వం, అనుకరణ, అనుసరణ చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తూ, "ఇతరులు నడిచిన బాటలో నడవకండి. కొత్తదారుల్ని వెదకండి. కొత్త రకాల పువ్వుల్ని కోయండి" అని రచయితలకు చెప్పాడు. అలెగ్జాండ్రియాలోని సుప్రసిద్ధమైన గ్రంథాలయం సాహిత్య కేంద్రమైంది. అక్కడున్న విద్వాంసులు హోమర్, యూరిపిడిస్ మొదలైన మహా రచయితల రచనలకు ప్రామాణిక ప్రతులు తయారుచేశారు. వ్యాకరణం, ఛందస్సు, పాఠనిర్ణయం మొదలైన విషయాలు గొప్పగా అభివృద్ధి చెందాయి. సాహిత్యంలో స్మృతి గీతాలు, గ్రామీణ కావ్యాలు (**Pastorals)** మొదలైన నూతన ప్రక్రియలు ఈ కాలంలోనే ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఫిలోడెమస్, డియొనాసియస్ వంటి విమర్శకులు ఎక్కువగా అనువర్తిత విమర్శమీద తమ దృష్టిని కేంద్రీకరించారు. మహా కవులనూ, మహా కావ్యాలనూ సాధారణ పాఠకులు అర్థంచేసుకొని, ఆనందించటానికి వీరు ఎంతో దోహదం చేశారు.

శతాబ్దం నుంచీ రోమ నగరం సాహిత్య విమర్శకు దాదాపుగా క్రీ.పూ. మొదటి కేంద్రమైంది. రోమన్ యుగానికి చెందిన ప్రసిద్ధ విమర్శకులు హొరేస్ (క్రీ.పూ. **65-8,** లాంజైనస్ (క్రీ.శ **1-2** శతాబ్దాల మధ్యకాలం). గ్రీసుకూ, రోమక్కూ ఎంత తేడా ఉందో ప్లేటో, అరిస్టాటిల్లకూ హొరేస్, లాంజైనీస్లకూ అంత తేడా ఉంది.

ప్లేటో, అరిస్టాటిల్లు ప్రధానంగా విద్యావేత్తలు. ప్లేటోకు రాజకీయశాస్త్రం, అరిస్టాటిల్కు సైన్సు పరిశోధనా రంగాలు, వారికున్న అనేకానేక అభిమాన విషయాల్లో సాహిత్యం కూడా ఒకటి. హొరేస్ అలాంటివాడు కాడు. అతని ఏకైక వ్యాసంగం సాహిత్యం. అతడు లాటిన్ సాహిత్యంలోని మహాకవుల్లో ఒకడు. విభిన్నమైన కవితా ప్రక్రియల్ని సాధనచేసి వాటి రహస్యం తెలుసుకున్నవాడు. హొరేస్ క్రీ.పూ. **65-8** మధ్యకాలంలో జీవించాడు. అతడు రోమ్లోనూ,

ఏథెన్స్లోనూ చదువుకున్నాడు. అతడు ఏథెన్స్లో ఉండగా జూలియస్ సీజర్ హత్య జరిగింది. కొంతకాలంపాటు బ్రూటను దగ్గరగా ఉన్నాడు. అతని స్నేహితుడైన మహాకవి వర్జిల్ అతణ్ణి సుప్రసిద్ధ సాహిత్య పోషకుడు మెసీనాను పరిచయం చేశాడు. ఇద్దరూ మంచి స్నేహితులైపోయారు. అగస్టస్ 'చక్రవర్తి అతణ్ణి తన ఆస్థానానికి రమ్మని చాలా సార్లు

ఆహ్వానించాడు. మొదట తిరస్కరించినా చిట్టచివరకు హొరేస్ అగస్టస్ ఆహ్వానాన్ని అంగీకరించాడు. అగస్టస్తో కూడా హొరేస్కు ఆత్మీయమైన స్నేహం కుదిరింది. ఎన్నో పద్యాలను అతణ్ణి ఉద్దేశించి రాశాడు. తన స్నేహితుడు మెసీనస్ చనిపోయిన కొన్ని వారాలకే క్రీ.పూ. **8** వ సంవత్సరంలో తాను కూడా చనిపోయాడు.

అతని విమర్శ గ్రంథాలలో ప్రసిద్ధమైంది **Ars Poetica (**కవితాకళా). ఈ గ్రంథంలో అతడు సిద్ధాంతాలను ప్రవచించటానికంటే ఆచరణ యోగ్యమైన సలహాలకు ప్రాధాన్యత నిచ్చాడు. తన సలహాలకు ఉదాహరణలుగా ప్రాచీన మహా రచయితలను స్వీకరించాడు. తాను కవి మాత్రమే అయినా నాటక సాహిత్యాన్ని చర్చించటానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు.

హొరేస్ సాహిత్యకళలో ప్రతిభ (**nature)** కూ**,** నైపుణ్యానికీ (**art)** ఉన్న తులనాత్మక స్థానాన్ని గురించి తన గ్రంథంలో విపులంగా చర్చించాడు. ప్రతిభ సహజసిద్ధంగా**,** పుట్టుకతో వస్తుందనీ**,** నైపుణ్యం అనుభవంచేతా**,** అభ్యాసం చేతా వస్తుందని చెప్పాడు. ఈ రెండింటిలో హొరేస్ నైపుణ్యానికే అధిక ప్రాముఖ్యత నిచ్చాడు. పుట్టుకతో వచ్చిన ప్రతిభ ఉండవలసిందేననీ**,** కానీ ఆ ప్రతిభకు మెరుగుపెట్టేది అభ్యాసమేనన్నది అతని అభిప్రాయం...అభ్యాసం ద్వారా సాధించిన నైపుణ్యం ప్రతిభను అనుసరించి ప్రయాణించినంతకాలమూ మౌలికమైన సృజనకు అవకాశం ఉంటుందని చెప్పాడు. కానీ ప్రతిభ కొన్ని హద్దులకు లోబడి**,** తగుమాత్రంగా ఉంటే మంచిదనీ**,** హద్దులు దాటిన ప్రతిభ గందరగోళాన్నీ**,** అస్పష్టతనూ సృష్టిస్తుందని భావించాడు. హద్దులు మీరిన ప్రతిభ మాత్రమే కాకుండా హద్దులు మీరిన ప్రయోగ శీలత్వం కూడా మంచిది కాదన్నాడు. కవితాకళను నేర్చుకోవటం కోసం "గ్రీకు సాహిత్య విధానాలను అహోరాత్రాలూ అధ్యయనం చేయాలి" అని హొరేస్ లాటిన్ కవులకు సలహా ఇచ్చాడు. అతడు శిల్పానికి ప్రాధాన్యత ఇచ్చినవాడు కావటంచేత కవులు తమ రచనలకు నిరంతరంగా చిత్రిక పట్టాలనీ**,** అనేకసార్లు ఫేర్కొపీ రాయాలనీ చెప్పాడు. **7**

Ars Poetica లో "అనుకరణ సిద్ధాంతం" మీద విపులమైన చర్చ కనబడదు. కానీ అనుకరణ సిద్ధాంతానికి హొరేస్ ఆమోదం ఉంది. "అనుకరణ కళాకారుడైన కవి తన నమూనాలను రూపొందించుకోవటం కోసం మానవ జీవితాన్నీ**,** పాత్రలనూ శ్రద్ధగా పరిశీలించాలి. జీవితంలో నుంచే తగిన భాషను గ్రహించాలి" అని చెప్పాడు. శైలిలో కృత్రిమత్వాన్నీ**,** అనవసరమైన శబ్దాడంబరాన్నీ హొరేస్ తీవ్రంగా నిరసించాడు.

సాహిత్యం ఆనందాన్నివ్వాలా**,** నీతిబోధ చేయాలా అన్నది ప్లేటో నుంచీ సాగుతున్న

చర్చ. కొంతమంది విమర్శకులు ఆనందంవైపూ, మరికొంతమంది నీతిబోధవైపూ మొగ్గారు.

హొరేస్ సాహిత్యం ఆనందాన్నిస్తూ నీతిని బోధించాలనీ, అలాంటి సాహిత్యం అందరిమెప్పును పొందుతుందనీ చెప్పాడు.

హొరేస్ సాహిత్య సిద్ధాంతంలోనూ, విమర్శలోనూ కేంద్రకమైన అంశం "ఔచిత్యం". **(decorum).** ఔచిత్యాన్ని ప్లేటో, అరిస్టాటిల్ ప్రస్తావించాడు. కానీ హొరేస్ దాన్నొక ప్రధాన సిద్ధాంతంగా రూపొందించాడు. కృతిలోని ప్రతి అంశమూ కృతి స్వభావానితో; ప్రతి భాగము (**Part)** మొత్తంతో (**Whole)** సమన్వయాన్ని కలిగి ఉండాలన్నది హొరేస్ సిద్ధాంతం. వస్తువుకు తగిన ప్రక్రియను ఎన్నుకోవాలనీ, కృతి నిర్మాణమూ, పాత్రపోషణా, . ఛందస్సూ, శైలీ, కంఠస్వరమూ కథా వస్తువుకు తగిన విధంగా ఉండాలనీ కూడా హొరేస్ చెప్పాడు. తాను రూపొందించిన సిద్ధాంతాలను ప్రమాణంగా తీసుకొని హొమర్, హెసియాడ్ల కావ్యాలనూ, యూరిపిడిస్, ఎస్కలస్ల నాటకాలనూ విశ్లేషించాడు.

హొరేస్ భగవదావేశ (**divine inspiration)** సిద్ధాంతాన్ని దాదాపుగా . తిరస్కరించాడు. హేతువాద దృక్పథంతో తన సాహిత్య సిద్ధాంతాన్ని రూపొందించాడు. రిఫైన్డ్ డటన్ మాటల్లో చెప్పాలంటే - నాగరిక సమాజం రూపొందటానికి సాహిత్యం చేయతగిన దోహదాన్ని గురించి ఆలోచించాడు. సాంస్కృతిక పునరుజ్జీవన కాలం వరకూ హొరేస్ సిద్ధాంతాలు యూరప్ అంతా శిరోధార్యంగా ఉన్నాయి. సాహిత్యాన్ని ఒక కళ (**art)** గా కాకుండా ఒక నైపుణ్యం (**skill)** గా చర్చించాడన్న కారణంగా అతని సిద్ధాంతాలకు భావకవితా యుగం (**19**వ శతాబ్దం) నుంచీ నిరాదరణ ఎదురుకావటం ప్రారంభమైంది.

హొరేస్ తరువాత వచ్చిన ప్రసిద్ధ విమర్శకుడు లాంజైనస్. అతని అసలు పేరేమో తెలియదు. అతని గ్రంథం **"On the Sublime"** లోని భాష ఆధారంగా అతడు క్రీ.శ. ఒకటి, మూడు శతాబ్దాల మధ్యకాలానికి చెందినవాడై ఉండవచ్చునని ఆధునిక విద్వాంసులు ఊహించారు. అతడు సాహిత్యాన్ని గురించి చెప్పిన సిద్ధాంతాలలో సుప్రసిద్ధమైంది **Sublime** ను గురించిన విశ్లేషణ. **Sublime** అన్న మాటకు నాకు తెలిసిన సమానార్థకమైన తెలుగు పదం లేదు." ఆ పదాన్ని "ఔన్నత్యం" అని అనువదించుకోక తప్పటంలేదు.

లాంజైనస్ చెప్పిన " ఔన్నత్య సిద్ధాంతం" భావ వ్యక్తీకరణకు సంబంధించింది. ఉన్నతమైన భావాలు ఉన్నతంగా అభివ్యక్తం కావటానికి అవసరమైన పద్ధతులను ఈ సిద్ధాంతం

విశ్లేషిస్తుంది. ఉన్నతమైన భావ వ్యక్తీకరణా సామర్థ్యం కొంతవరకూ పుట్టుకతో వచ్చినా దాన్ని మహా రచయితల్ని చూచి మెరుగుపెట్టుకోవలసిందేనని లాంజైనస్ చెబుతాడు. సజీవ భాష సహాయంతో ఉన్నతమైన భావ వ్యక్తీకరణ చేయటంలోని ఉద్దేశం పాఠకుణ్ణి (లేదా ప్రేక్షకుణ్ణి) పరవశింపచేయటమని కూడా లాంజైనస్ చెప్పాడు.

అతని అభిప్రాయం ప్రకారం ఔన్నత్యాన్ని సాధించటానికి ఐదు మార్గాలున్నాయి. వాటిలో మొట్టమొదటిది ఉన్నతమైన భావాలను కలిగిఉండటం. ఇది ఉన్నతమైన మనస్తత్వం ఉన్నవారికే సాధ్యం. రెండవది ఉత్తేజితమైన భావోద్రేకం. దీన్ని గురించి

లాంజైనస్ ప్రత్యేక గ్రంథాన్ని రాస్తానన్నాడు కానీ రాశాడో లేదో మనకు తెలీదు. మూడవ అంశం శబ్దాలంకారాలు. ఇవి సమర్థవంతంగా ఉపయోగించబడిన సహజమైన భాష ఆధారంగా రూపొందాలి. నాలుగవ అంశం అర్థాలంకారాలు. చివరది గాంభీర్యం కలిగిన భాష. ఈ ఐదు అంశాల సంయోజనంచేత కృతికి ఔన్నత్యం కలుగుతుందని అనేక మంది ప్రాచీన కవులనూ, వచన రచయితలనూ ఉదాహరణలుగా చర్చిస్తూ లాంజైనస్ నిరూపించాడు.

ఇక్కడ శైలిని గురించి ఒక విషయాన్ని చెప్పుకోవాలి. పాశ్చాత్యులు - ప్రధానంగా గ్రీకులూ, రోమన్లూ -సాహిత్య భాషను వాడుక భాషకు సాధ్యమైనంత దూరంగా తీసుకు వెళ్ళాలని ప్రయత్నించలేదు. మనదేశంలో సంస్కృత కవులూ, ఆ తరువాత తెలుగు కవులు కృత్రిమమైన శైలిని రాయటం అలవాటు చేసుకున్నారు. వాడుక భాషకు ఎంతదూరంగా వెళ్ళి, శైలిని ఎంత సమాస భూయిష్టం చేస్తే అది అంత గొప్ప శైలి అన్న భ్రమకు చాలామంది కవులు గురయ్యారు. అది ఇంకా కొనసాగుతూనే ఉంది. అలా కాకుండా పాశ్చాత్య కవులకు వాడుక భాషే దాదాపుగా సాహిత్య భాష, దానికి . కాస్త దూరంగా వెళ్ళి, ఇంగ్లీషు భాషను లాటినీకరించాడని మహాకవి మిల్టన్ను 'భాషాశాస్త్రవేత్తలు విమర్శిస్తారు. వారికి ఎల్లప్పుడూ కూడా "రచయితలు జీవితాన్ని శ్రద్ధగా పరిశీలించి అందులోంచీ సహజమైన (**true to life)** భాషను స్వీకరించాలి" అన్న హొరేస్ అభిప్రాయమే శిరోధార్యమైంది. సిద్ధాంతపరంగా చూస్తే వారి అనుకరణ సిద్ధాంతం (**mimesis)** లో భాషానుకరణం కూడా ఒక భాగం.

లాంజైనస్ ప్రాచీన సాహిత్య విమర్శకు చిట్టచివరి దీపధారి. ఆ తరువాత సాంస్కృతిక పునరుజ్జీవకాలం వరకూ (క్రీ.శ. **13-16** శతాబ్దాలు) యూరోపియన్ సాహిత్య విమర్శలో చెప్పుకోదగ్గ కృషి జరగలేదు. రోమన్ సామ్రాజ్యం క్రీ.శ. **5**వ శతాబ్దంలో పతనమైపోయింది. ఈ కాలంలో వచ్చిన అత్యంత ప్రముఖమైన పరిణామం క్రైస్తవ మత విస్తరణ. యూరప్ లోని పశ్చిమదేశాలు ఈ కాలంలో క్రైస్తవ మతాన్ని అంగీకరించాయి. చర్చ్ ఆఫ్ రోమ్ ఈ దేశాలలో

ప్రజల సాంస్కృతిక జీవితాన్ని నియంత్రించటం ప్రారంభించింది. గ్రీకు, లాటిన్ సాహిత్యాలు క్రైస్తవేతరులచేత రాయబడ్డాయి కాబట్టి వాటిని క్రైస్తవ రాజ్యాలూ, క్రైస్తవ విద్వాంసులూ నిరాదరించారు. సాహిత్యం ఉన్నత ఆధ్యాత్మిక శిఖరాలనుంచీ ప్రజల దృష్టిని తప్పుదోవ పట్టిస్తుందని చర్చినాయకులు భావించారు. సెయింట్ అగస్టిన్ సాహిత్యం అసత్యాలు చెప్పి మోసాన్ని, వంచననూ ప్రజలకు నేర్పుతుందన్నాడు. తన "సిటీ ఆఫ్ గాడ్" అన్న పుస్తకంలో సాహిత్యాన్ని చదవటం వల్ల వచ్చే ప్రమాదాలను గురించి చెప్పాడు. "బైబిల్"ను మాత్రమే చదవాలనీ, దాన్ని వ్యాఖ్యానించే అర్హత మతాధికారులకు (క్లెర్జీ) మాత్రమే ఉందని కూడా క్రీ.శ. **13**వ శతాబ్దంలో సాంస్కృతిక పునరుజ్జీవనం ప్రారంభమయ్యాక డాంటె (**1265-1321),** బొకాసియో (**1313-75)** వంటి సృజనాత్మక రచయితలు సాహిత్య విమర్శను పునరుద్ధరించారు. వీరి సాహిత్య విమర్శ వీరి రచనలకు సమర్థనగా వచ్చింది. అంతకు పూర్వం లేని ప్రక్రియల్లో వారు రచన చేశారు. వాటిని గురించి ప్రాచీన గ్రీకు, రోమన్ విమర్శకులు ఏమీ చెప్పి ఉండకపోవటంచేత కొత్త విమర్శా సూత్రాలు అవసరమయ్యాయి. దీనికితోడు **1453**లో కాక్ స్టాంటినోపుల్ తురుష్కుల వశమైంది. అంతవరకూ అక్కడ ఉన్న గ్రీకు విద్వాంసులు అనేక గ్రంథాలను తీసుకొని పశ్చిమ యూరోపియన్ దేశాలకు పారిపోయివచ్చారు. వీరు ప్రాచీన సాహిత్యాన్ని గురించీ, సాహిత్య . విమర్శను గురించీ సాధారణ ప్రజానీకంలో కొత్త ఎరుకను కలిగించారు. వీరి విమర్శల ద్వారా, రచనల ద్వారా తమ మాతృభాషల్లో అంటే ఇటాలియన్, ఫ్రెంచ్, ఇంగ్లీషు మొదలైన భాషల్లో - రచన చేయవచ్చుననన్న చైతన్యం కూడా కలిగింది.

సాంస్కృతిక పునరుజ్జీవనం ఇంగ్లండుకు చాలా ఆలస్యంగా వచ్చింది. ఇతర యూరోపియన్ దేశాలలో సాంస్కృతికోద్యమ చైతన్యం విస్తరిస్తున్న **15**వ శతాబ్దంలో ఇంగ్లండులో రాజరికపోరాటాలు నెత్తురుకాలువల్ని ప్రవహింపచేస్తున్నాయి. వీటినే బ్రిటిష్ చరిత్రలో **Wars of the Roses** అంటారు. ఎలిజబెత్ రాణి పరిపాలన ప్రారంభమయ్యేదాకా ఈ గందరగోళ పరిస్థితులు కొనసాగాయి. ఎలిజబెతన్ యుగంలో ప్రారంభమైన బ్రిటిష్ సాంస్కృతిక పునరుజ్జీవనానికి అనధికార ప్రతినిధి సర్ ఫిలిప్ సిడ్నీ (**1554-86).**

ఫిలిప్ సిడ్నీ **An Apology for Poetry (**దీన్నే **The Defense of Poetry** అని కూడా అంటారు) అన్న గ్రంథాన్ని రాశాడు. ఆ కాలంలో **apology** అన్న మాటకు "వివరణ" అన్న అర్థమే ఉండేది. "క్షమాపణ" అన్న అర్థం ఉండేది కాదు. సిడ్నీ తన జ్ఞ గ్రంథంలో ఇంతకుపూర్వం ఎవరూ చెప్పని కొత్త విషయాలను చెప్పలేదు. ప్లేటో, అరిస్టాటిల్, హొరేస్లు చెప్పిన విషయాలనే చెప్పాడు. ఆ గ్రంథానికి వచ్చిన ప్రసిద్ధికి కారణం ఆ గ్రంథం వచ్చిన సమయం, ఆ గ్రంథాన్ని అతడు రాసిన విధానం.

స్టీవెన్ గాసన్ అన్న పండితుడు కవిత్వాన్ని తీవ్రంగా నిరసిస్తూ రాసిన గ్రంథానికి జవాబుగా ఫిలిప్ సిడ్నీ తన గ్రంథాన్ని రాశాడు. ప్రపంచ విమర్శా సాహిత్యంలో సాహిత్య ప్రయోజనాన్ని ఇంత గట్టిగా సమర్థిస్తూ రాసిన గ్రంథం మరొకటి లేదేమో! ఫిలిప్ సిడ్నీ గ్రంథం మార్లో, షేక్స్పియర్, డన్, జాన్సన్ మొదలైన ఎలిజబెతన్ మహారచయితలు రంగంమీదికి రావటానికి కొద్ది సంవత్సరాల పూర్వమే రాయబడింది. ఈ మహారచయితలు రావటానికీ, సిడ్నీ గ్రంథానికీ సరాసరి సంబంధం ఉందని చెప్పలేం కానీ వారి మార్గాన్ని ఈ గ్రంథం అంతో ఇంతో సుగమం చేసింది.

సాహిత్యం అనుకరణ అన్న అరిస్టాటిల్తోనూ, సాహిత్యం ఆనందానిస్తూ నీతిబోధ చేయాలన్న హొరేస్ తోనూ నిడ్నీ అంగీకరించాడు. కానీ సాహిత్యం వాస్తవికతను యథాతథంగా (**literal)** అనుకరించదనీ ఉన్నతీకరించబడిన వాస్తవికతను మాత్రమే తన వస్తువుగా గ్రహిస్తుందనీ సిడ్నీ భావించాడు. దీన్ని అతడు **heightened version of reality** అన్నాడు. ప్రకృతి ప్రపంచంలో సృష్టించిన వైవిధ్యంకంటే కవులు సాహిత్యంలో ప్రతిఫలింపచేసిన వైవిధ్యం గొప్పదని ప్రకటించాడు.

సిడ్నీ సాహిత్యాన్ని చరిత్రతోనూ, తత్వశాస్త్రంతోనూ పోల్చి చర్చించాడు. అతని అభిప్రాయం ప్రకారం చరిత్ర ప్రత్యేక సంఘటనలతో ముడిపడిపోయి ఉంటుంది. అలాగే తత్వశాస్త్రం అస్పష్టంగా, సందిగ్ధంగా ఉంటుంది. సాహిత్యం అలా ఉండదు. భౌతిక విజ్ఞానం యొక్క లక్ష్యం సత్ప్రవర్తనను నేర్పటం. ఈ లక్ష్యాన్ని సాహిత్యం సాధించినంత ఎక్కువగా చరిత్ర, తత్వశాస్త్రం సాధించలేవని సిడ్నీ తన గ్రంథంలో చెప్పాడు. "శాస్త్రవేత్తల్లో కవి మహారాజు. అతడు దారి చూపటం మాత్రమేకాదు. అందులోకి మధురంగా ఆహ్వానిస్తాడు. మొదట ఒక ద్రాక్షతోటలోనుంచీ వెళ్ళవలసివస్తే ఒక గుత్తి ద్రాక్షపళ్ళు కోసి నీ చేతిలో పెడతాడు. నీకు అదే దారిలో ముందుకు వెళ్ళాలనిపిస్తుంది. అతడు గందరగోళమైన నిర్వచనాలతో ప్రారంభించడు. నీ బుద్ధిని సందేహాలతో నింపడు..... శబ్ద సౌందర్యంతో.... సంగీత లాలిత్యంతో ఒక కథను నీ ముందుంచుతాడు. ఆ కథ పిల్లలకు ఆటల్ని మరపింపచేస్తుంది. వృద్ధులకు. గదినెగళ్ళను మరపింప చేస్తుంది..... ఆ కథ నీ మనస్సును చెడ్డతనం నుంచీ మంచితనానికి మళ్ళించటానికి ప్రయత్నిస్తుంది" అని సాహిత్య తత్వాన్నీ, ప్రయోజనాన్నీ నిర్వచించాడు ఫిలిప్ సిడ్నీ. సాహిత్యం ఆహ్లాదపరుస్తూ నీతిని బోధిస్తుంది అని హొరేస్ చెప్పాడు. సిడ్నీ మరొక అడుగు ముందుకు వెళ్ళి "సాహిత్యం మానవుల్ని కదిలిస్తుంది (**moves)**" అని చెప్పాడు. ఇది సిడ్నీ వేసిన ముందడుగుగా పాశ్చాత్య సాహిత్య విమర్శా చరిత్రకారులు గుర్తిస్తారు. బ్రిటిష్ సాహిత్య విమర్శకు ఫిలిప్ సిడ్నీ (**tone)** ను నిర్ణయించాడని చాలామంది నమ్ముతారు. పెద్ద మనిషి తరహాగా, ప్రశాంత చిత్తంతో విమర్శ రాయాలనీ, అది మరీ సాంకేతికంగా, సంకేతపద భూయిష్టంగా

ఉండకూడదన్నది సిడ్నీ అభిలాష, బ్రిటిష్ సాహిత్య విమర్శ ఈనాటికీ దాదాపుగా ఇలాగే కొనసాగుతోంది. అమెరికన్ సాహిత్య విమర్శ ఇందుకు భిన్నంగా ఉంటోంది.

ఫిలిప్ సిడ్నీ చనిపోయిన తరువాత ఎలిజబెతన్, జాకోబిన్ యుగాలలో వచ్చిన గొప్ప సాహిత్యానికి విలువకట్టే సమకాలీన విమర్శకుడు ఎవరూ రాలేదు. బెన్ జాన్సన్ (**1573-1637)** తన నాటకాలకు రాసుకున్న ముందుమాటలూ, తన సమకాలీనులను గురించి అతడు చేసిన చిన్న చిన్న వ్యాఖ్యలూ తప్ప లోతుగా, సమగ్రంగా ఉన్న సాహిత్య విమర్శ రాలేదు. బెన్ జాన్సన్ హొరేస్ అనుయాయి. అతనికి సాహిత్యం ఆనందమూ, నీతిబోధా కలిపి ఇవ్వాలి. ఔచిత్యాన్ని గొప్ప ప్రమాణంగా పాటించాలి.

మహాకవి జాన్ మిల్టన్ (**1616-74)** సాహిత్య విమర్శ రాయలేదు కానీ సాహిత్యం యొక్క అస్తిత్వాన్ని సర్వశక్తులూ ఉపయోగించి సమర్థించాడు. అతని కాలంలో ప్యూరిటన్లూ, రాజ్యవ్యవస్థా సాహిత్యం మీద తీవ్రంగా దాడిచేశాయి. ప్యూరిటన్లు సాహిత్యం బాధ్యతారాహిత్యాన్ని, అవినీతిని పోత్సహిస్తుందన్నారు. అంతేకాకుండా రాజరిక వ్యవస్థకు గొడుగు పడుతుందన్నారు. మొదటి ఛార్లెస్ రాజు సాహిత్యానికి "సెన్సార్" పద్ధతిని ప్రవేశపెట్టాడు. ప్రభుత్వ అనుమతి లేనిది ఏ గ్రంథమూ ప్రకటన కాకూడదన్నాడు. లండన్ నగరంలోని, నాటకశాలల్ని మూయించేశాడు. ఇరువైపులనుంచీ జరుగుతున్న ఈ దాడిని మిల్టన్ మహాకవి తన “అరియోపెజటికా (**1644)** అన్న గ్రంథంలో తిప్పికొట్టాడు. సాహిత్యం నీతినేకానీ అవినీతిని ఎప్పుడూ పోత్సహించదన్నాడు. సాధారణంగా సాహిత్యం ప్రతిపాదించే నైతికత బైబిల్మీద ఆధారపడి ఉంటుందన్నాడు. సాహిత్యం స్వాతంత్ర్య భావనను ప్రోది చేస్తుందన్నాడు. ఆ భావన రాజరిక నియంతృత్వానికీ, గుంపు అరాచకానికీ మధ్యేమార్గంగా, దేశానికి క్షేమంకరంగా ఉంటుందన్నాడు. సాహిత్యాన్ని నిరోధించటం దేశప్రగతిని నిరోధించటమే నన్నాడు.

ఇలా రచయితలు స్వాతంత్ర్యం కోసమూ, ప్రజాస్వామ్య విలువల కోసమూ పోరాడుతుండగా మరో వైపు సాహిత్య రంగంలో, మరీ ముఖ్యంగా విమర్శా రంగంలో, నియంతృత్వ ధోరణులు కూడా పెరగసాగాయి. అలాంటి ధోరణి ఫ్రాన్స్లో ప్రారంభం కావటం చాలా వింతైన విషయం. ఈ ధోరణి విమర్శకుల్లో సుప్రసిద్ధుడు బోయ్స్ లూ (**1636–1711)** అతడు (మరికొందరు కూడా) సాహిత్యానికి సంబంధించిన అన్ని అంశాలను గురించీ “రూల్స్" తయారుచేశాడు. సాహిత్య ప్రక్రియలూ, వస్తువూ, పాత్రలూ, రూపమూ, ఛందస్సూ, కథన పద్ధతులూ, శైలి, ప్రాసలూ మొదలైన ఎన్నో అంశాలు తాము నిర్దేశించిన రూపంలోనే ఉండాలన్నాడు. సాహిత్యం మీద విమర్శకుల సార్వభౌమత్వాన్ని ప్రకటించాడు. రచయితలను సైనికులుగా భావించి తన్నుతాను సర్వసేనాధిపతిగా ఊహించుకున్నాడు. సాహిత్య రంగంలో మిలిటరీ

క్రమశిక్షణను ప్రవేశపెట్టటానికి ప్రయత్నించాడు. తన్నుతాను ప్రజల సాహిత్యాభిరుచిని నిర్దేశించే నియంత (**Dictator of literary taste)**గా భావించి తీర్పులు చెప్పాడు. తన్ను అనుసరించినవారిని మెచ్చుకున్నాడు**,** అనుసరించనివారిని బుట్టదాఖలా చేశాడు. థియోడర్ డి బాన్విల్ మాటల్లో చెప్పాలంటే - అతని ప్రభావం ప్రసరించినంతకాలమూ ఫ్రెంచ్ కవిత్వం యాంత్రికంగా**,** నిర్జీవంగా పెరేడ్ చేస్తున్న సైనికుల అడుగులలాగా- అయిపోయింది.

ఫ్రాన్స్లో సాహిత్య విమర్శ ఇలా గిడసబారిపోయి**,** గుడ్డి అనుకరణగా మారిపోతుంటే ఇంగ్లండ్ లో విమర్శ మరింత సృజనాత్మకంగా రూపొందటం ప్రారంభించింది. ఈ పరిణామానికి దారి చూపినవాడు జాన్ డ్రైడన్ (**1631-1700).** అతడు మహాపండితుడు**,** కవి**,** నాటకకర్త**,** విమర్శకుడు. **19** వ శతాబ్దంలో అభిరుచులు మారిపోవటంచేత అతని కవిత్వం మరుగునపడింది. **20** వ శతాబ్దంలో రొమాంటిక్ కవిత్వంమీద విసుగుపుట్టటంచేత డ్రైడన్ కవిత్వానికి మళ్ళీ ప్రతిష్టాత్మకమైన స్థానం వచ్చింది. ఆంగ్లకవిత్వానికి **20** వ శతాబ్దంలో జరిగిన పునర్ మౌల్యాంకనంలో విష్కృతి

పధంలో నుంచీ వెలుగులోకి వచ్చిన కవుల్లో డ్రైడన్ కూడా ఒకడు. డ్రైడన్ అంతవరకూ ఎవరూ తర్కించని విషయాలను సాహిత్య విమర్శలోకి తీసుకువచ్చాడు. అంతవరకూ విమర్శకులందరూ గ్రీకు సాహిత్యాన్ని **"**అహోరాత్రాలు**"** విమర్శా శిల్పం * **85 *** వల్లంపాటి వెంకట సుబ్బయ్య

అరిస్టాటిల్ వద్ధ నుంచి

శతాబ్దాలపాటు

ప్రక్రియల ఆధారం

సాంస్కృ

అవుత

డ్రైడన్ సమకాలికుడైన అలెగ్జాండర్ పోప్ (**1688-1744)** విమర్శను గురించి ఒక కావ్యాన్ని రాశాడు. అందులో ఉటంకించుకోవటానికి పనికివచ్చే చమత్కార వాక్యాలున్నాయే గానీ సాహిత్య విమర్శను గురించిన మౌలిక ప్రతిపాదనలూ, ప్రయత్నాలూ లేవు, డ్రైడన్ తరువాత కృతి విశ్లేషణ చేసిన విమర్శకుడు జోసెఫ్ అడిసన్. అతడు తాను రాసిన "స్పెక్టేటర్ వ్యాసాలు"లో మిల్టన్ మహాకవి "పారడైజ్ లాస్ట్" కావ్యాన్ని గురించి **18** వ్యాసాలు రాశాడు. ఈ వ్యాసాలను ఒక కావ్యం మీద వచ్చిన.. మొట్టమొదటి సమగ్ర విశ్లేషణగా గుర్తించవచ్చు.

ఆంగ్ల సాహిత్య విమర్శలో (బహుశా మొత్తం యూరోపియన్ సాహిత్య విమర్శలో) మొట్టమొదటిసారిగా ఒక గ్రంథాన్ని తీసుకొని అందులోని వస్తు శిల్పాలకు సంబంధించిన అన్ని అంశాలనూ పరిశీలించి సమగ్ర కృతి విశ్లేషణ చేసిన గౌరవం నిస్సందేహంగా డ్రైడనే్క దక్కుతుంది. అతడు బెన్ జాన్సన్ రాసిన "ది సైలెంట్ ఉమన్" అన్న నాటకాన్ని విశ్లేషించిన విధానం ఇంగ్లీషులో కృతి విమర్శకు దారి చూపింది. అది క్రమక్రమంగా అభివృద్ధి చెంది, ప్రాయోగిక విమర్శగా మారింది.

అధ్యయనం చేసి ఆ నమూనాలలో (**models)** సాహిత్యాన్ని సృష్టించాలని చెబుతూవచ్చారు. యూరోపియన్ భాషలన్నిటిలోనూ సాహిత్యం గ్రీకు సాహిత్యం లాగానే ఉండాలన్నది ఆనాడు దాదాపుగా అంగీకృతాభిప్రాయం. దీనికి వ్యతిరేకంగా మొట్టమొదటిసారిగా గళం విప్పిన వ్యక్తి డ్రైడన్. అంతకు పూర్వమే క్వింటిలియన్ అన్న విమర్శకుడు లాటిన్ భాష గ్రీకు భాషకంటే భిన్నమైంది కాబట్టి లాటిన్ సాహిత్యం గ్రీకు సాహిత్యం కంటే భిన్నంగా ఉండాలన్నాడు. గ్రీకు సాహిత్యం సాధించిన ఔన్నత్యాన్ని లాటిన్ భాష తన ప్రత్యేకతను నిలుపుకుంటూ సాధించాలికానీ గ్రీకు భాషా సాహిత్యాలను అనుకరించటం ద్వారా కాదన్నాడు. డ్రైడన్ మరింత ముందుకు వెళ్ళాడు. ఒక భాషలోని సాహిత్యం ఆ భాష మాట్లాడే దేశం (లేదా ప్రాంతం) లోని అభివృద్ధి స్థాయిమీదా, ప్రజల స్వభావం (**character)** మీదా, వారి అభిరుచి మీదా ఆధారపడి ఉంటుందన్నాడు. ఒక్కొక్క దేశానికీ, భాషకూ, యుగానికి ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుందనీ, దాన్ని సాహిత్యం వ్యక్తీకరిస్తుందనీ డ్రైడన్ నమ్మాడు. తరువాత కాలంలో టెయిర్ ఈ ప్రత్యేకతల జాబితాలో వాతావరణాన్ని. కూడా చేర్చాడు. మానవ స్వభావంలో దేశానికీ దేశానికీ, యుగానికీ యుగానికీ తేడాలుంటాయి కాబట్టి విభిన్న దేశాల, విభిన్న యుగాల సాహిత్యం విభిన్నంగా ఉంటుందన్నది డ్రైడన్ విశ్వాసం. "అరిస్టాటిల్ ఇలా చెప్పాడు అన్నంత మాత్రాన ప్రయోజనం లేదు. అతడు 'యూరిపిడిస్, సోఫాక్లిస్ల నుంచీ తన నమూనాలను స్వీకరించాడు. అతడు మన రచయితల్ని చదివి ఉంటే తన అభిప్రాయాన్ని మార్చుకొని ఉండేవాడు" అన్నాడు. **17** వ శతాబ్దంలో, మరీ ముఖ్యంగా నవ్య సంప్రదాయ యుగంలో

అరిస్టాటిల్ను గురించి ఇంతమాట అనటం గొప్ప సాహసమే." డ్రైడన్ సమకాలికుడైన అలెగ్జాండర్ పోప్ (**1688-1744)** విమర్శను గురించి ఒక కావ్యాన్ని రాశాడు. అందులో ఉటంకించుకోవటానికి పనికివచ్చే చమత్కార వాక్యాలున్నాయే గానీ సాహిత్య విమర్శను గురించిన మౌలిక ప్రతిపాదనలూ, ప్రయత్నాలూ లేవు, డ్రైడన్ తరువాత కృతి విశ్లేషణ చేసిన విమర్శకుడు జోసెఫ్ అడిసన్. అతడు తాను రాసిన "స్పెక్టేటర్ వ్యాసాలు"లో మిల్టన్ మహాకవి "పారడైడ్ లాస్ట్" కావ్యాన్ని గురించి **18** వ్యాసాలు రాశాడు. ఈ వ్యాసాలను ఒక కావ్యం మీద వచ్చిన.. మొట్టమొదటి సమగ్ర విశ్లేషణగా గుర్తించవచ్చు. రు.

న్నది

దీన్ భాష

ప్రత్యేక

ద్వారా

అరిస్టాటిల్ వద్ద నుంచీ **18** వ శతాబ్దం మధ్య భాగం వరకూ అంటే దాదాపు **12** శతాబ్దాలపాటు వచ్చిన సాహిత్య సిద్ధాంతమూ, సాహిత్య విమర్శ రెండే రెండు ప్రక్రియల ఆధారంగా వచ్చాయి. అవి నాటకము, కవిత్వము, అనేక సామాజిక, సాంస్కృతిక కారణాల ఫలితంగా (చూ: "నవలాశిల్పం: మొదటి అధ్యాయం) నవల అవతరించింది. ఆ సాహిత్య ప్రక్రియను గురించి అంతవరకూ ఎవరూ ఏమీ చెప్పి ఉండే అవకాశం లేదు. అందుచేత తొలి నవలా రచయితలే తాము ప్రారంభిస్తున్న కొత్త ప్రక్రియను గురించి తొలి మాటలు చెప్పవలసి వచ్చింది. జాన్ బన్యన్ " తన అంతరార్థ నవల (**allegory)** కి రాసిన ముందుమాటలో తాను జీవిత సత్యాలను చెప్పటానికి కొత్త విధానాన్ని అనుసరిస్తున్నట్టుగా చెప్పాడు. డేనియల్ డిఫో తన నవల "మోలాండర్స్"ను వాస్తవ కథ అన్నాడు. వాస్తవానికి దగ్గరగా ఉంటే తాను చెప్పే విషయాల మీద నమ్మకం కలుగుతుందన్నాడు. కానీ తాను ఉత్తమ పురుష కథనాన్ని ఉపయోగిస్తూ ఉండటంచేత తన కథావస్తువుమీద నమ్మకం తగ్గుతుందేమోనని అనుమానించాడు. నవలా రచయితల్లో నవలను గురించి సైద్ధాంతికంగా ఆలోచించిన తొలి రచయిత హెన్రీ ఫీల్డింగ్." అతడు తన "జోసెఫ్ ఆండ్రూస్" **(1742)** అన్న నవలకు రాసిన ఉపోద్ఘాతంలో నవలను "వచనంలో రాసిన హాస్య మహాకావ్యం" **(Comic epic poem _in_prosc)** అని నిర్వచించాడు. ఈ ప్రక్రియను స్టేజి కామెడీ కంటే

భిన్నంగా చూడాలన్నాడు. ఇందులో సంఘటనల విస్తృతీ, పాత్రల వైవిధ్యమూ ఎక్కువగా ఉంటుందని చెప్పాడు. వచనంలో రాసిన హాస్య మహాకావ్యం ఒకే ఒక వ్యక్తి జీవితాను భవాలను ఒక ప్రత్యేక సామాజిక సందర్భంలో ఉంచి అభివర్ణించటంచేత దాన్ని ఒక రకమైన చరిత్రగాకానీ, జీవిత చరిత్రగాకానీ అర్థం చేసుకోవాలన్నాడు. తనకు పూర్వం ఉన్న రొమాన్సులకూ తాను ప్రారంభిస్తున్న నూతన ప్రక్రియకూ ఉన్న తారతమ్యాన్ని గురించి కూడా ఫీల్డింగ్ చర్చించాడు. నూతన ప్రక్రియ మానవ ప్రవర్తనలోని ఆత్మవంచననూ, కృత్రిమత్వాన్నీ పారడీ" చేస్తుందన్నాడు. మానవులలోని కృత్రిమత్వానికి కారణభూతమైన అహంకారాన్నీ, ఆత్మవంచననూ ప్రదర్శించటమే తన లక్ష్యమని ఫీల్డింగ్ చెప్పాడు.

ఒక నూతన సాహిత్య-ప్రక్రియ రూపొందినప్పుడు దాన్ని గురించి చర్చించటానికి నూతన పదజాలం కావలసివస్తుంది. ఫీల్డింగ్ కాలానికి నవల అభివృద్ధి చెందుతోందే కానీ నవలా విమర్శకు అవసరమైన పదజాలం అభివృద్ధి చెందలేదు. అతడు నూతన ప్రక్రియ అయిన నవలను పాత సాంకేతిక పదాల సహాయంతో అభివర్ణించటానికీ, చర్చించటానికీ ప్రయత్నించాడు. ఫీల్డింగ్ పడ్డ ఇబ్బంది అతడు "టామో జోన్స్" అన్న తన నవలలోని **18** అధ్యాయాలకూ రాసిన ముందుమాటల్లో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. ఇంగ్లీషులో కూడా నవల బాగా అభివృద్ధి చెందిన తరువాతనే నవలా సిద్ధాంతము, నవలా సాహిత్య విమర్శ అభివృద్ధి చెందాయి. ఆ శుభపరిణామం రావటంకోసం ఇంగ్లీషు సాహిత్యం మరొక శతాబ్దం పాటు వేచి ఉండవలసి వచ్చింది.

పదునెనిమిదవ శతాబ్దంలో సాహిత్య విమర్శను నిశ్చితమైన మలుపు తిప్పిన మేధావి సామ్యుయెల్ జాన్సన్ (**1709-1784).** జాన్సన్ స్వయంగా గొప్పకవి, వచన రచయిత. అతడు నియో-క్లాసికల్ సంప్రదాయాన్ని కొనసాగించినా, ఆశ్చర్యకరమైన ఆలోచనను ప్రదర్శించాడు. అందుకు అతని వ్యక్తిత్వం కూడా కారణమైనా స్వతంత్ర అంతకుమించిన కారణం అతని యుగం: అతని కాలానికి బ్రిటిష్ సాహిత్య సంప్రదాయం. బలంగా ఏర్పడింది. స్పెన్సర్, షేక్స్పియర్, మిల్టన్, డ్రైడన్ వంటి రచయితలు ఆంగ్ల 'సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. అలాంటి మహారచయితల రచనలనుంచి విమర్శా సూత్రాలను రూపొందించుకునే అవకాశం ఇంగ్లీషు సాహిత్యంలో సారిగా లభించింది. జాన్సన్కు మొట్టమొదటి

జాన్సన్ సంప్రదాయాన్ని అనుసరిస్తూనే కొత్తదనానికి బాటలు వేశాడు. ఏ సాహిత్య సమస్య వచ్చినా 'మన ప్రాచీనులు దీన్ని గురించి ఎలా ఆలోచించేవారు.' అని ఆలోచించేవాడు. తనకు నచ్చితే ప్రాచీనుల దృష్టి కోణాన్ని స్వీకరించేవాడు. లేకపోతే సొంత అభిప్రాయాలను రూపొందించుకునేవాడు. నియోక్లాసికల్ "రూల్స్" ప్రకారం గొప్ప సృజనాత్మక సాహిత్యాన్ని ఎల్లవేళలా పరిశీలించటం వీలుకాదని జాన్సన్ భావించాడు. కానీ సాహిత్యానికి కొన్ని ప్రాథమిక లక్షణాలు తప్పకుండా ఉండాలని చెప్పాడు. జాన్సన్ దృష్టిలో

ఆ లక్షణాలలో మొట్టమొదటిది నైతిక దృష్టి, నైతిక దృక్పథంలేని రచన - అందులో ఎంత ప్రతిభ ఉన్నాసరే- జాన్సన్ దృష్టిలో గొప్ప సాహిత్యంకాదు.

జాన్సన్ జీవితం పట్ల అపారమైన గౌరవం ఉన్న మేధావి. జీవితాన్నీ - ముఖ్యంగా మానవ ప్రవర్తననూ-లోతుగా అధ్యయనం చేసినవాడు. అతని దృష్టిలో సాహిత్యం జీవితంలోని ఒక ముఖ్యమైన అంశం. కాబట్టి సాహిత్యానికి జీవితమే పరీక్ష. సాహిత్యం జీవితానుభవానికి నిబద్ధంగా ఉండాలి. జాన్సన్ జీవిత వ్యాఖ్యాత. సాహిత్య విమర్శకుడుగా అతడు స్వీకరించిన బాధ్యత జీవిత వ్యాఖ్యానమే. అందుకే అతని దృష్టి కవుల జీవితాలమీదికి వెళ్ళింది. కవి కాలానికీ, కవి జీవితానికీ, కవి రచనకూ ఉన్న సంబంధాన్ని లేదా వైరుధ్యాన్ని పరిశీలిస్తూ జాన్సన్ చాలా కవిజీవితాలు రాశాడు. జాన్సన్ గొప్ప మానవతావాది. కాబట్టి అతడు సాహిత్య విమర్శను శిల్ప విశ్లేషణతో సరిపెట్టుకోలేదు. సాహిత్య విమర్శలోని సాహిత్యేతరమైన అంశాలను తీసుకువచ్చాడు. అతని అభిప్రాయం ప్రకారం సాహిత్యాన్ని జీవితానికి సమన్వయం చేయలేని విమర్శకుడు తన ప్రాథమిక బాధ్యతను విస్మరిస్తాడు. "జీవితాన్ని గురించిన చైతన్యంలేని పుస్తకాలు నిష్ప్రయోజనం. జీవించే కళను గురించి బోధించకపోతే గ్రంథాలు మరే విషయాన్ని బోధిస్తాయి?" అని జాన్సన్ కంఠోక్తిగా చెప్పాడు. గొప్ప సాహిత్యం సాధారణ మానవ స్వభావాన్ని గురించి చెప్పాలనీ, దానికి సత్యం (**truth),** సంభావ్యత (**probability)** ప్రధాన లక్షణాలనీ జాన్సన్ విశ్వాసం.

సాహిత్యంలో సత్యానికీ, సంభావ్యతకూ పెద్ద పీట వేశాడు కాబట్టే జాన్సన్ షేక్స్పియర్ ప్రారంభించిన **tragicomedy)**ని సమర్థించాడు. ట్రాజడీనీ, కామెడీని

వేరువేరుగా ఉంచాలన్న అరిస్టాటిల్ సూత్రం దాదాపు రెండువేల సంవత్సరాలుగా కొనసాగుతూ వచ్చింది. ఆ సూత్రం మీద బలమైన తిరుగుబాటు చేసి గొప్ప ట్రాజీ-కామెడీలను సృష్టించినవాడు షేక్స్పియర్, జాన్సన్ అభిప్రాయం ప్రకారం జీవితం ఆద్యంతమూ దుఃఖమయమూ కాదు, సంతోషమయమూకాదు. అది సుఖదుఃఖాల సమ్మేళనం. జీవితంలోని సుఖదుఃఖాలను సాహిత్యంలో సమ్మేళనం చేసే ట్రాజీ-కామెడీ సహజమైన ప్రక్రియ అని జాన్సన్ (**Preface to Shakespeare)** లో సమర్థించాడు. అదే కారణం చేతనే అరిస్టాటిల్ చెప్పిన ఐక్యతల సిద్ధాంతాన్ని కూడా దాదాపుగా తిరస్కరించాడు. అరిస్టాటిల్ అభిప్రాయం ప్రకారం నాటకానికి స్థల ఐక్యత, కాల ఐక్యత, వస్తు ఐక్యత అన్న మూడు ఐక్యతలుండాలి. అంటే నాటకంలోని కథాస్థలం ఒకటే ఉండాలి. రంగానికీ రంగానికీ, అంకానికి అంకానికీ కథాస్థలం మారకూడదు. నాటకంలోని కథాకాలం ప్రదర్శనకాలాన్ని మించి ఉండకూడదు. అది దాదాపుగా ఒక రోజు దాటకూడదు. కథలో ఏకసూత్రత ఉండాలి. దానినుంచీ ప్రేక్షకుల దృష్టిని పక్కకు మళ్ళించే అంశాలు ఉండకూడదు. వీటిని షేక్స్పియర్ తాను రాసిన దాదాపు అన్ని నాటకాల్లోనూ తిరస్కరించాడు. అతని సమకాలీనులు, తరువాతివారూ అతణ్ణి తీవ్రంగా విమర్శించారు.

కానీ జాన్సన్ షేక్స్పియర్ను గట్టిగా సమర్థిస్తూ అసాధారణమైన సృజన శీలత "రూల్స్"కు కట్టుబడి ఉండదని ప్రకటించాడు.

జాన్సన్ రాసిన **Lives of the English Poets** కు కూడా అసాధారణమైన ప్రచారం ఈనాటికీ ఉంది. వాటిలో అతని రాజకీయ, మత విశ్వాసాల కారణంగా, తొందరపాటు కారణంగా చోటుచేసుకున్న స్ఖాలిత్యాలు ఎన్ని ఉన్నా, ఆ పుస్తకాలు ఆంగ్లంలో "బయోగ్రాఫికల్ క్రిటిసిజం"కు గట్టి పునాదిని వేశాయి. రచయిత కాలాన్నీ, రచయిత జీవితాన్నీ, రచననూ కలిపి అధ్యయనం చేసే విధానాన్ని ఈ గ్రంథాలలో జాన్సన్ అనుసరించాడు. ఆ విధానమే ఈనాటికీ అత్యంత ఎక్కువ ప్రజాదరణను పొందుతూ ఉన్న విధానం. ఆ తరువాత సాహిత్య విమర్శలో ఎన్నో "ఉద్యమాలు? పచ్చాయి. కొన్ని కాలాన్ని తిరస్కరించాయి. మరికొన్ని రచయిత ఉద్దేశాన్నీ, రచనలోని అర్థ స్థిరత్వాన్ని తిరస్కరించాయి. కానీ జాన్సన్ విధానమైన బయోగ్రాఫికల్ క్రిటిసిజంకు విలువ తగ్గలేదు.

18వ శతాబ్దంలో యూరప్ ఖండంలో జీవన పరిస్థితులు మారటం ప్రారంభించాయి. ఇంగ్లండులో **1730** ప్రాంతంలో ప్రారంభమైన పారిశ్రామికీకరణం బ్రిటిష్ సంస్కృతినీ, నాగరికతనూ తీవ్రంగా ప్రభావితం చేసింది. ఆ పరిణామాల తీవ్రతను గుర్తించి, వాటికి మొత్తంగా "పారిశ్రామిక విప్లవం" అని మొట్టమొదట ! నామకరణం చేసినవాడు ఏంగిల్స్, పారిశ్రామిక విప్లవం అంతవరకూ వ్యావసాయిక దేశంగా ఉన్న ఇంగ్లండులో మానవ సంబంధాలను గణనీయంగా మార్చివేసింది. భూస్వాముల చేతిలోనుంచీ పారిశ్రామికవేత్తల చేతిలోకి రాజకీయాధికారం మారింది. గ్రామాలు నశించిపోయాయి. అక్కడి నుంచీ వలసవచ్చిన ప్రజానీకంతో మాంచెస్టర్, బర్మింగ్హామ్, న్యూకాసిల్ మొదలైన పారిశ్రామిక నగరాలు ఊహాతీతంగా విస్తరించాయి. సమాజంలో అసమానతలు పెరిగాయి. బాల కార్మికుల వ్యవస్థ అమానవీయంగా తయారైంది. మానవుడు తననుంచీ, ప్రకృతినుంచీ దూరమైపోయి అనిర్వచనీయమైన ఏకాంతాన్నీ, దుఃఖాన్నీ అనుభవిస్తున్నట్టుగా చాలామంది గుర్తించసాగారు. ఈ పరిణామాలు ఇంగ్లండులోనూ, ఇతర యూరోపియన్ దేశాలలోనూ కళాసాహిత్య రంగాలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఈ పరిణామాలు సాహిత్య విమర్శా రంగంలో కూడా ప్రతిఫలించటం ప్రారంభించాయి. వీటిని రెండు విభిన్న మార్గాలుగా గుర్తించవచ్చు.

మొదటి దృక్పథం వ్యక్తి నిష్టమైంది. దీని ప్రకారం రచన రచయిత యొక్క అంతరంగ ఆవిష్కరణ. కాబట్టి విమర్శకుడు రచయిత జీవితానికీ, అతని భావాలకూ సాధ్యమైనంత దగ్గరగా వెళ్ళి అతని రచనలో ఆవిష్కృతమైన అతని భావాలను పాఠకునికి అందించాలి. "రచయిత అంతరంగంలోకి వెళ్ళాలి. విమర్శకుడు అక్కడ కూర్చొని అన్ని దృష్టి

కోణాలనుంచీ అతణ్ణి ఆవిష్కరించాలి. అతడు మళ్ళీ జీవించేలాచేయాలి. అతని మనసు లోతులలోని భావాలనూ, వ్యక్తిగతమైన అలవాట్లనూ తెలుసుకొని అతణ్ణి అన్ని వైపులనుంచీ భూమికి కట్టివేయాలి" అన్నాడు ఛార్లెస్ అగస్టిన్ సెయింట్ - బ్యూ అన్న విమర్శకుడు.

దీనికి వ్యతిరేకమైన దృక్పథం కూడా దాదాపు అదే కాలంలో వచ్చింది. దాన్ని ప్రచారం చేసినవాడు హిపోలైట్ టెయిన్. అతడు మానవుని సామాజిక, నైతిక చరిత్రకు అనుబంధంగా సాహిత్యాన్ని అధ్యయనం చేయాలన్నాడు. అతని అభిప్రాయం ప్రకారం రచన రచయిత వ్యక్తిగత ఊహా విలసనమూ కాదు, ఉత్తేజితమైన అతని మనసులోంచి బయటపడే వ్యక్తిగత భావోద్రేకమూకాదు. గొప్ప సాహిత్యాన్ని చదివి మనం ఆ కాలంలో ప్రజలు ఎలా జీవించారో, ఆలోచించారో తెలుసుకుంటామని టెయిన్ భావించాడు. ఈ రెండు" దృక్పథాలూ ఫ్రాన్స్లోనే ప్రారంభమై అభివృద్ధి చెందాయి.

ఫ్రాన్స్లో ఇలా వ్యక్తిగత, సామాజికాంశాలమీద వివాదాలు ప్రారంభం కావటానికి కాస్తముందుగానే ఇంగ్లండులో రొమాంటిక్ యుగం ప్రారంభమైంది. పారిశ్రామిక విప్లవం సృష్టించిన అన్ని పరిణామాలకూ ప్రతిస్పందనగా రొమాంటిక్ సాహిత్యాన్ని భావించలేం కానీ, పారిశ్రామిక విప్లవం రాకుండా ఉంటే రొమాంటిక్ యుగం ఆంగ్ల సాహిత్యంలో బహుశా వచ్చేదికాదు.

రొమాంటిక్ యుగాన్ని ప్రసిద్ధ కవులైన విలియం వర్డ్స్ వర్త్, శామ్యూయెల్ కోలిరిజ్ ఉమ్మడిగా ప్రారంభించారు. **1798**లో వీరు సంయుక్తంగా ప్రచురించిన **"Lyrical Ballads"** అన్న కావ్య సంకలనంతో ప్రారంభమైందని సాహిత్య చరిత్రకారులు నిర్ణయించారు. వర్డ్స్ వర్త్, కాలిరిజ్ జంట కవులు కాదు. ఒక పథకం ప్రకారం వీరు వేరువేరు పద్యాలు రాసి ఒక సంపుటంగా ప్రచురించారు. ఆ గ్రంథం **1800**వ సంవత్సరంలో రెండవ ముద్రణ జరిగినప్పుడు దానికి వర్డ్స్ వర్త్ రాసిన ముందుమాట **(Preface)** పాశ్చాత్య సాహిత్య విమర్శ చరిత్రలో ఒక ప్రధానమైన మలుపుకు కారణభూతమైంది. అందులో అతడు తాము ప్రారంభించిన కొత్త కవిత్వ స్వభావాన్నీ, స్వరూపాన్నీ వివరంగా చర్చించాడు.

తాము తమ పద్యాలకు వస్తువులుగా సాధారణ మానవుల జీవితాల్లోని సంఘటనల్ని గ్రహించామన్నాడు. వాటిని సాధ్యమైనంతవరకూ వారి భాషలోనే వర్ణించామన్నాడు. వాటిమీద భావనాశక్తి **(imagination)** అన్న రంగును అద్దటానికి ప్రయత్నించామన్నాడు. తమ పద్యాలలో తాము ప్రకృతియొక్క ప్రాథమిక సూత్రాలకోసం అన్వేషణ చేసినట్టుగా కూడా ప్రకటించాడు. అలా ఆంగ్లసాహిత్యంలోకి సామాన్యుని జీవితాన్నీ, సామాన్యుడు వాడే

భాషనూ ప్రవేశపెట్టిన గౌరవం ఈ ఇద్దరు కవులకూ దక్కుతుంది. వీటితోపాటు భావనాశక్తికి పెద్ద పీటవేయటం కూడా వీరితోనే ప్రారంభమైందని చెప్పవచ్చు.

అంతేకాదు కవికీ, కవి నిర్వహించే పాత్రకూ కూడా వర్డ్స్ వర్త్ కొత్త నిర్వచనాన్ని చెప్పాడు. "కవి అంటే ఎవరు?..... అతడు సాటి మానవులతో ప్రసంగించే మానవుడు. అతనిలో సాధారణ మానవులలో కంటే ఎక్కువగా ఉత్సాహమూ, హృదయ సౌకుమార్యమూ, సంవేదనా ఉంటాయి. అతనికి మానవ స్వభావాన్ని గురించి కూడా ఇతరుల కంటే ఎక్కువ తెలిసి ఉంటుంది" అని అతడు కవిని నిర్వచించాడు. నియో-క్లాసికల్ విమర్శకుల దృష్టిలో కవి శిల్పసామర్థ్యం కలిగినవాడు (**Craftsman).** అతనికి పుట్టుకతో వచ్చిన ప్రతిభ ఉండవచ్చుకానీ దానికి ప్రాధాన్యతలేదు. అతడు ప్రాచీన గ్రంథాలను సమూనాగా ఉంచుకొని, కొన్ని "రూల్స్"కు లోబడి రచన చేస్తాడు. అలా కాకుండా వర్డ్స్ వర్త్ అభిప్రాయం ప్రకారం కవి అసాధారణ ప్రతిభావంతుడు. కవి, న్యాయవాదిగా, డాక్టరుగా, నావికుడుగా, శాస్త్రవేత్తగా కాక మానవుడుగా సాటిమానవులతో సంభాషిస్తాడని కూడా అతడు చెప్పాడు. వర్డ్స్వర్త్ మానవుడు నియోక్లాసికల్ రచయితల మానవుడు కాదు. రూసో తత్వశాస్త్రమూ, ఫ్రెంచ్, అమెరికన్ విప్లవాలూ రూపొందించిన నూతన మానవుడు.

వర్డ్స్ వర్త్ కవిత్వ స్వభావాన్ని గురించీ, దాని మూలాలను గురించీ కూడా కొత్త విషయాలే చెప్పాడు. అతడు కవిత్వాన్ని "అప్రయత్నంగా పొర్లుకొని వచ్చే బలమైన భావోద్రేకాలు" అని నిర్వచించాడు. అవి మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడు నెమరువేసుకునే అనుభవాలమీద ఆధారపడి ఉంటాయన్నాడు. అనుభవాన్ని నెమరు వేసుకునే క్రమంలో ప్రశాంతత క్రమక్రమంగా అదృశ్యమైపోయి, గత కాలపు అనుభవం మళ్ళీ మనసుకు అందుతుందనీ, అది కవిత్వం ఉద్భవించటానికి తగిన మానసిక స్థితి (**mood)** అనీ వర్డ్స్వర్త్ భావించారు. కానీ అతడు కవితావిష్కరణకు చెందిన రెండు అంశాలను వివరించలేదని చాలా మంది విమర్శకులు భావిస్తారు. అందులో సత్యం లేక పోలేదు. వర్డ్స్ వర్త్ కవితా శిల్పాన్ని గురించి ఏమీ చెప్పలేదు. అంతేకాదు, "అప్రయత్నంగా పొర్లుకొని వచ్చే భావోద్రేకాలు" ఎలా భాషగా మారి, తగిన పదాలను ఎన్నుకుంటాయో కూడా చెప్పలేదు. భావోద్రేకాలు బలంగా ఉంటే, వాటిని కవి గాఢంగా అనుభవించి ఉంటే వాటంతటే తగిన శిల్పాన్నీ, శైలినీ వెదుక్కుంటాయని వర్డ్స్ వర్త్ భావించినట్టుగా మనకు అనిపిస్తుంది. **7**

కోలిరిజ్ తన మిత్రుడితో కొన్ని విషయాలలో కొద్దిగా విభేదించినా తమ "రొమాంటిక్" కవితా సిద్ధాంతాన్ని చాలా ముందుకు తీసుకుపోయాడు. అతని అభిప్రాయం ప్రకారం పద్యం ఒక స్వతంత్రమైన, సజీవమైన వ్యవస్థ. అది సైన్సులాగా సత్యాలను చెప్పాల్సిన అవసరంలేదు. కవిత్వ తక్షణ లక్ష్యం ఆనందాన్ని (**Pleasure)** ఇవ్వటం మాత్రమే. పద్యాన్ని

దానికి బయట ఉన్న ప్రమాణాలతో కొలవకూడదు. పద్యానికి ప్రమాణం పద్యమే. పద్యంమీద పద్యానికి బయట ఉన్న విషయాలను ఆరోపించకూడదు. కోలిరిజ్ అభిప్రాయం ప్రకారం పద్యం యొక్క క్వాలిటీ ఆ పద్యాన్ని రాసిన కవి మనసు యొక్క "క్వాలిటీ" మీద ఆధారపడి ఉంటుంది.

కోలిరిజ్ కవిత్వం యొక్క స్వభావాన్ని చర్చిస్తూ చెప్పిన భావనాశక్తి - కల్పనాశక్తి సిద్ధాంతానికి (**fancy and imagination)** చాలా ప్రాచుర్యం ఉంది. అతడు రచనకు కారణభూతమైన ప్రతిభను **fancy** అనీ, **imagination** అనీ రెండు విధాలుగా విభజించాడు. కోలిరిజ్ అభిప్రాయం ప్రకారం ఇవి విభిన్నమైన అంశాలు. కానీ ఈలోగా విద్వాంసులు వాటిని విభిన్నమైన అంశాలుగా భావించటంలేదు. మొదటిదానికి రెండవ దాన్ని కొనసాగింపుగా గుర్తిస్తున్నారు. భావనాశక్తి, కల్పనాశక్తీ రెండూ ఒకటేనన్న నమ్మకం కోలిరిజ్ కాలం వరకూ ఉండేది. అది తర్కానికీ, అనుభవానికీ, వాటిమీద ఆధారపడ్డ నిర్ణయాలకు అతీతమైందని భావించేవారు. కానీ కోలిరిజ్ తన "బయోగ్రాఫియా లిటలేరియా" అన్న గ్రంథంలోని పదమూడవ అధ్యాయంలో భావనాశక్తినీ, కల్పనాశక్తినీ వేరు చేసి నిర్వచించాడు. అతని అభిప్రాయం ప్రకారం నిశ్చలనిశ్చితాలను (**fixities and definites)** మాత్రమే తన పరిధిలోకి తీసుకునే శక్తి భావనాశక్తి. అవి ఒక రూపాన్ని సంతరించుకొని ఇంద్రియాల ద్వారా లభిస్తాయి. వీటిని భావనాశక్తి దేశకాలాల నుండీ (**space and time)** వేరుచేసి, కొత్త వరుసక్రమంలో నిర్మించుకుంటుంది. కానీ కల్పనాశక్తి అందులో ఉన సృజనాత్మకతను గ్రహించి పునసృష్టికి దారివేస్తుంది. మరింత తేలికగా చెప్పాలంటే భావనాశక్తి యాంత్రికమైంది. కల్పనాశక్తి సజీవమైంది. భావనాశక్తి ఇంద్రియానుభూతులనూ, మానసిక చిత్రాలనూ (**mental images)** గ్రహించి స్మృతిలో ఉంచుకోగలదు. కానీ వాటి ఆధారంగా సృజన చేయలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే కల్పనాశక్తి విభిన్నమైన అనుభూతులనూ, భావాలను సంయోజనం చేసి నూతన సృష్టిని చేయగలదు. పందొమ్మిది, ఇరవై శతాబ్దాలలో కోలిరిజ్ సిద్ధాంతాన్ని గురించి చర్చ జరుగుతూనే ఉంది. దాదాపు విమర్శకులందరూ ఆ సిద్ధాంతాన్ని వ్యాఖ్యానించటానికి ప్రయత్నించారు. వీరిలో కొందరు భావనాశక్తి ఆధారంగా సృజన జరగనే సూత్రంతో విభేదించారు. వీరి అభిప్రాయం ప్రకారం భావనాశక్తి ఆధారంగా తేలికైన రచనలూ, హాస్య రచనలూ వస్తాయి. సృజనశక్తి ఆధారంగా బరువైన రచనలూ, జీవితాన్ని సీరియస్గా తీసుకొని రాసిన రచనలూ వస్తాయి. అంటే వీరు భావనాశక్తిని తక్కువ రకం సృజనశక్తిగా పరిగణిస్తారన్నమాట.

కోలిరిజ్ కవిత్వ సిద్ధాంతంలోని ప్రధానలోపం సాహిత్యానికీ, సమాజానికీ మధ్య ఉన్న సంబంధాన్ని పూర్తిగా గుర్తించకపోవటం. రచయిత అసాధారణ వ్యక్తి అనీ, అతడు తన సంవేదనలను గురించి, తన కోసమే రచన చేస్తాడనీ కోలిరిజ్ విశ్వసించినట్టుగా మనం భావించవచ్చు. ఈ అతివాద రొమాంటిక్ దృక్పథం తరువాత కాలంలో "కళ కళకోసమే"

నన్ను సిద్ధాంతం రూపొందటానికి దోహదం చేసింది. కానీ మహాకవి షెల్లీ వంటి కవులు సమాజానికీ, సాహిత్యానికీ మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించారు. అతడు "కవులు ఇతరులు గుర్తించని శాసనకర్తలు" **(unacknowledged legislators)** అన్నాడు. అతడు కేవలం సౌందర్యోపాసనతో సంతృప్తిపడలేదు. సాహిత్యాన్ని సామాజిక మార్పుకు ఒక మాధ్యమంగా భావించాడు.

అరిస్టాటిల్ నుంచీ కొనసాగిన విమర్శా సంప్రదాయం విక్టోరియన్ యుగంలో మాథ్యూ ఆర్నల్డ్ అంతమైందని భావించవచ్చు. ఆ తరువాత అరిస్టాటిల్ సంప్రదాయానికి కాలదోషం పట్టిపోయిందని కాదు. ఇరవయ్యవ శతాబ్దంలో నవ విమర్శకుల మీద తిరుగుబాటు చేసిన చికాగో విమర్శకులు నన అరిస్టాటిలియన్లే. లేదంటే అరిస్టాటిల్ సాహిత్య సిద్ధాంతానికి వివరణలూ, వ్యాఖ్యలూ వచ్చాయేకానీ ఇరవయ్యవ శతాబ్దంలో కొత్త సాహిత్య ప్రక్రియలకు దాన్ని అనువర్తింపచేసే గొప్ప ప్రయత్నాలు జరగలేదు.

విక్టోరియన్ యుగం సామాజికంగా, తాత్వికంగా అల్లకల్లోలమైన కాలం. ఆ కాలంలో ఈ రెండు రంగాలలో సుదీర్ఘమైన వాదోపవాదాలు జరిగాయి. పాత విశ్వాసాలు చెదిరిపోయాయి. కొత్తవిశ్వాసాలు ఏర్పడలేదు. కాబట్టి మాథ్యూ ఆర్నల్డ్ను ఈ వివాదాల నేపథ్యంలో ఉంచి పరిశీలించాలి. అతడు రాసిన **Culture and Anarchy** వంటి గ్రంథాలలో వీటి ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.

మాథ్యూ ఆర్నల్డ్ రెండు విషయాలలో కొత్త దారి తొక్కాడని విద్వాంసులు భావిస్తారు. సాహిత్య విమర్శను-మరీ ముఖ్యంగా బ్రిటిష్ సాహిత్య విమర్శను సంకుచితత్వం నుంచీ, ప్రాంతీయాభిమానాల నుంచీ రక్షించాడు. ప్రాచీన గ్రీకు చింతనలో కనిపించే విశాల మానవత్వం సాహిత్య విమర్శకు పునాదిగా ఉండాలన్నాడు. ముక్కలకూ, మొత్తానికీ తేడాను అర్థంచేసుకొని బ్రిటిష్ విమర్శకులు విశాల అంతర్జాతీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలని చెప్పాడు. "ప్రపంచంలోని ఉత్తమోత్తమ భావాలను తెలుసుకొని వాటిని విస్తరింపచేసే వస్తునిష్టమైన ప్రక్రియ" అని మాథ్యూ ఆర్నల్డ్ సాహిత్య విమర్శను నిర్వచించాడు. అతడు వాడిన **disinterested** అన్న మాటకు సమానార్థకంగా "వస్తునిష్టమైన" అన్నమాట ఇక్కడ ఉపయోగించబడింది. కానీ మాథ్యూ ఆర్నల్డ్ మాటకున్న విస్తృతి తెలుగుమాటకు లేదు. అతడు తన విమర్శకు కేంద్రంగా **disinterested** అన్న మాటను ఉపయోగించాడని మనం అర్థం చేసుకోవాలి. మరొక సందర్భంలో సాహిత్య విమర్శ కర్తవ్యాన్ని చర్చిస్తూ "నూతనమైన, సత్యమైన భావాల ప్రవాహాన్ని సృష్టించటమే" ఆదర్శ విమర్శ అన్నాడు. అతని అంతర్జాతీయ దృక్పథానికి మరొక నిదర్శనం కూడా | ఉంది. సాహిత్య విమర్శకుడు తన మాతృభాషా సాహిత్య పరిజ్ఞానంతో సంతృప్తి

పడకూడదు. కనీసం మరొక్క సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేయాలి. ఆ భాషా సాహిత్యం తన మాతృ భాషా కుటుంబానికీ, సాంస్కృతిక సంప్రదాయానికీ చెందనిదైతే చాలా మంచిది. ఉదాహరణకు తెలుగు సాహిత్య విమర్శలో కృషి చేయదలుచుకున్న.. వ్యక్తి మన భాషా కుటుంబానికే చెందిన తమిళ సాహిత్యాన్నో, లేక మన సాంస్కృతిక సంప్రదాయానికే చెందిన హిందీ సాహిత్యాన్నో అధ్యయనం చేయటంచేత గొప్ప ప్రయోజనం ఉండదు. అలా కాకుండా రెండు రకాలుగానూ మనకు పరాయివైన రష్యన్ సాహిత్యాన్నో, ఇంగ్లీషు సాహిత్యాన్నో, లాటిన్ - అమెరికన్ సాహిత్యాన్నో, ఆఫ్రికన్ | సాహిత్యాన్నో అధ్యయనం చేయాలి. అప్పుడు భావాల పరపరాగ సంపర్కం జరుగుతుందన్నది మాథ్యూ ఆర్నల్డ్ అభిప్రాయం. *

మాథ్యూ ఆర్నల్డ్ తొక్కిన రెండవ కొత్త దారి మరింత విశిష్టమైంది. అరిస్టాటిల్ మొదలైన విమర్శకులు విమర్శకునికీ సాహిత్యానికీ ఉన్న సంబంధాన్ని చర్చించారు. మాథ్యూ ఆర్నల్డ్ ఎంతో దూరం ముందుకు వెళ్ళి విమర్శకునికీ, సమాజానికీ ఉన్న సంబంధాన్ని విశ్లేషించాడు. అరిస్టాటిల్ అభిప్రాయం ప్రకారం విమర్శకుడు రచన (కృతి)కి నిబద్ధుడు. ఆర్నల్డ్ అభిప్రాయం ప్రకారం విమర్శకుడు సమాజానికి నిబద్ధుడు. ప్రపంచంలోని ఉత్తమోత్తమ భావాలను గుర్తించి, వాటిని ప్రచారం చేసి నూతన సృజనకు అవసరమైన బౌద్ధిక వాతావరణాన్ని విమర్శకుడు సృష్టించాలి. దాన్ని రచయిత ఉపయోగించుకోవాలి. అలా విమర్శకుడు సృజనకు అవసరమైన బౌద్ధిక వాతావరణాన్ని సమాజంలో సృష్టిస్తాడు. ఆ వాతావరణంలో నుంచీ పుట్టిన గొప్ప సాహిత్యాన్ని సమాజానికి పరిచయం చేస్తాడు. మాథ్యూ ఆర్నల్డ్ దృష్టిలో విమర్శకుని కున్న అత్యంత గురుతరమైన బాధ్యత సమాజంలో సాహిత్య భావాలమీద ఆధారపడ్డ సంస్కృతిని అభివృద్ధి చేయటానికి ప్రయత్నించటం.

కవిత్వాన్ని ఆర్నల్డ్ "జీవిత విమర్శ (లేక విశ్లేషణ)" **Criticism of life** అన్నాడు. తన నిర్వచనానికి వివరణ ఇస్తూ "జీవితాన్ని ప్రభావితం చేస్తున్న భావానికి శక్తివంతంగా సాహిత్యానికి అనువర్తింప చేయటమే" నని చెప్పాడు. గొప్ప కవిత్వంలో "సత్యమూ, గాంభీర్యము" ఎక్కువగా ఉంటాయని భావించాడు. కవిత్వం యొక్క భవిష్యత్తును గురించి అతనికి అపారమైన విశ్వాసం ఉండేది. డార్విన్ పరిణామ సిద్ధాంతం. మేధావి వర్గాన్ని ఆకర్షించటం ప్రారంభించిన తరువాత విక్టోరియన్ యుగంలో మత విశ్వాసాలు బలహీనం కావటం ప్రారంభించాయి. ఇంతకాలమూ జీవితాన్ని వ్యాఖ్యానిస్తూ ఉండిన మతం ఆ స్థానాన్ని పోగొట్టుకోవటం ప్రారంభించింది. ఈ పరిణామం మాథ్యూ ఆర్నర్డు బాధాకరమే అయినా భవిష్యత్తులో కవిత్వం 1ంతకాలమూ మతం నిర్వహించిన పాత్రను నిర్వహిస్తుందని నమ్మాడు. "కాలం గడవను గడవనూ ఎక్కువ మంది మానవులు జీవితం యొక్క అర్థాన్ని తెలుసుకోవటానికీ, ఊరడింపును పొందటానికీ, బలాన్ని సంపాదించుకోవటానికీ సాహిత్యం మీద ఆధారపడతారు" అని ప్రకటించాడు.

కవిత్వాన్ని గురించీ, దాని ప్రయోజనాన్ని గురించీ, సాహిత్య విమర్శను గురించీ ఇంత లోతుగా ఆలోచించిన మాథ్యూ ఆర్నల్డ్ కవిత్వానికి విలువ కట్టటానికి విధానాన్ని కూడా రూపొందించాడు. అతడు చారిత్రక పద్ధతినీ, వ్యక్తిగత పద్ధతి రెండింటినీ - తిరస్కరించాడు. ఈ రెండు పద్ధతులూ కూడా కవిత్వంతో సంబంధంలేని కారణాల ఆధారంగా కవిత్వాన్ని పొగడటమో, తెగడటమో చేస్తాయని భావించాడు. అందుచేత ఆర్నల్డ్ విమర్శకుడు నిర్లిప్తతను (**disinterestedness)** అలవరచుకోవాలన్నాడు. దీన్ని అతడు "భారతీయుల సుగుణమైన స్థితప్రజ్ఞత" **(detachment)** తో పోల్చాడు. వ్యక్తిగత ఇష్టానిష్టాలకు అతీతమైన నిర్లిప్తతను అలవరచుకోవటానికి అతడు ఒక సాహిత్య విమర్శా విధానాన్ని రూపొందించాడు. దాన్ని అతడు **Touchstonpet Method** అన్నాడు. మనం దాన్ని గీటురాయి పద్ధతి అనవచ్చు. ఆర్నల్డ్ తాను అపరిమితంగా గౌరవించే హొమర్, సొఫొక్లిస్, డాంటె, షేక్స్పియర్, గెటేల రచనల నుంచీ గొప్ప కవితాశక్తి ఉన్న సేకరించాడు. మేలిమి పంక్తులను బంగారానికి ప్రమాణం ఉన్నట్టుగా, అవి కవిత్వానికి ప్రమాణాలన్నాడు. వాటిని "గీటురాళ్ళు" **(touchstones)** అని పిలిచాడు. మనం విలువ కట్టవలసిన కవిత్వాన్ని ఈ గీటురాళ్ళతో పోల్చి పరిశీలించమన్నాడు. వాటికి దీటుగా మంచి కవిత్వమనీ, లేకపోతే కాదని తీర్పు చెప్పాడు, చెప్పమన్నాడు. ఉంటే

అంతటి సాంస్కృతిక చైతన్యం కలిగిన మేధావీ, కవీ అయిన మాథ్యూ ఆర్నల్డ్ ఇలాంటి యాంత్రిక విమర్శా సూత్రాన్ని రూపొందించటం ఆశ్చర్యకరమైన విషయం. గొప్ప కవిత్వం చాలా చాలా అరుదుగా ఉంటుందని ఆర్నల్డ్ భావించాడు. అందుకు సందేహం లేదు. కానీ అది అతడు అభిమానించే ఐదారుగురి కవిత్వంలాగే ఉంటుందనుకోవటం, ఉండాలనుకోవటం మాత్రం పొరపాటు అభిప్రాయం. కాలాన్ని బట్టి, మారుతున్న మానవ సంబంధాలను బట్టి సాహిత్యంలో వస్తువులూ, అభివ్యక్తీకరణ పద్ధతులూ నిరంతరంగా మారుతుంటాయి. విభిన్న కాలాలకు చెందిన గొప్ప కవిత్వం ఒకే రకంగా ఉండదు. నిరంతరంగా మారిపోయే స్వభావం ఉన్న కవిత్వానికి శతాబ్దాల క్రితంనాటి పంక్తులు గీటురాళ్ళు కావు. చారిత్రక వ్యతిరేకమైన ఈ పద్ధతి మాథ్యూ ఆర్నల్లో ఉన్న చిన్న లోపం మాత్రమే. కానీ సాహిత్య విమర్శను సృజనాత్మక విషయం [**Creative discipline)** స్థాయికి తీసుకువెళ్ళి, అందులో జీవితానికి పెద్ద పీట వేసి, జీవితాన్ని అర్థం చేసుకోవటానికి సాహిత్యమే శరణ్యమౌతుందనీ, సాహిత్యం మతానికి ప్రత్యామ్నాయంగా రూపొందవచ్చుననీ ఊహించిన మాథ్యూ ఆర్నల్డ్ కు ప్రపంచ సాహిత్య విమర్శలో గొప్ప స్థానం శాశ్వతంగా ఉంటుంది.

మాథ్యూ ఆర్నల్తో ప్రాచీన సాహిత్య విమర్శ అంతమైందా, లేక ఆధునిక సాహిత్య విమర్శ ప్రారంభమైందా అన్నది కాస్త చిక్కు సమస్యే. మాథ్యూ ఆర్నల్డ్ తన జీవిత కాలంలో వచ్చిన మార్పుల్ని అర్థం చేసుకున్నాడు. పారిశ్రామిక విప్లవం తారస్థాయికి చేరుకోవటం, మత

విశ్వాసాలమీద సైన్సు దాడి మొదలైన పరిణామాల తీవ్రతను గుర్తించాడు కాబట్టే "కవిత్వం (సాహిత్యం) జీవిత విమర్శ" **- Criticism of life -** అన్నాడు. అతని దృష్టిలో జీవిత విమర్శ అంటే జీవితాన్ని వర్ణించటం కాదు, జీవితాన్ని విశ్లేషించటం. ఇన్నిటిని అర్థం చేసుకున్న ఆర్నల్డ్ ఈ పరిస్థితులు సృష్టించిన నూతన సాహిత్య ప్రక్రియలైన నవలనూ, కథనూ సరిగా అర్థం చేసుకోలేకపోయాడు. అతని జీవితకాలంలోనే ఇంగ్లండు, అమెరికా దేశాల్లో అత్యున్నతమైన నవలాసాహిత్యం వచ్చింది. ఇంగ్లండులో హెన్రీ ఫీల్డింగ్, ఛార్లెస్ డికెన్స్, జార్జి ఎలియట్, వాల్టర్ స్కాట్ వంటి మహారచయితలు గొప్ప ప్రజాదరణ పొందారు. ఫ్రాన్స్, అమెరికా దేశాల్లో నవలా, కథా గొప్పగా వికసించాయి. టాల్స్టాయ్, డికెన్స్, డాస్టావిస్కీ, బార్జాక్, ఫ్లెబేర్ తుర్గెనీవ్, హాథార్న్, అలెన్ పో వంటి రచయితలు పరిపుష్టం చేసిన తరువాత కూడా కల్పనా సాహిత్యం యొక్క శక్తి, వైశిష్ట్యమూ మాథ్యూ ఆర్నల్డ్కు అర్థం కాలేదు. తాను చెప్పిన సాహిత్య సూత్రానికి నిరూపణగా కల్పనా సాహిత్యం వస్తున్నా దాన్ని గుర్తించకుండా ఆర్నల్ సాహిత్య ప్రమాణాలు ఎక్కడో గత సాహిత్యంలో మాత్రమే ఉన్నాయని భావించాడు. అందుచేత అతణ్ణి ఆధునిక సాహిత్య విమర్శకు ప్రారంభకుణ్ణిగా గుర్తించటం వీలుకాదు.

"నా అభిప్రాయం ప్రకారం (ఇది కొంచం వివాదాస్పదమే) ఆధునిక సాహిత్య విమర్శ హెన్రీ జేమ్స్ (**1843-1916**)తో ప్రారంభమైంది. తన నవలలు రెండవ ముద్రణకు వచ్చినప్పుడు హెన్రీ జేమ్స్ ప్రతి నవలకూ రాసిన విస్తృతమైన పీఠికలు నవలా సాహిత్య రంగంలో గొప్ప సంచలనాన్ని సృష్టించాయి. తరువాత అవి **Art of the Novel** అన్న గ్రంథంగా వెలువడి ఈనాటికీ ఆకర్షిస్తున్నాయి. వర్డ్స్ వర్త్, కోలిరిజ్, ఆర్నల్డ్ మొదలైనవి విమర్శకులకు ఒక సాహిత్య ప్రక్రియగా కనిపించని నవల గొప్పతనాన్ని విప్పిచెప్పిన హెన్రీ జేమ్స్ ఆధునిక విమర్శ ప్రారంభమైందని అందుచేతనే నేను నమ్ముతాను. ఆధునిక జీవితానికి సంబంధించిన అన్ని ముఖాలనూ, ఆధునిక మానవుడు ఎదుర్కొనే అన్ని సమస్యలనూ చిత్రించగల సామర్థ్యం ఉన్న సాహిత్య ప్రక్రియ నవల మాత్రమేనని జేమ్స్ నిరూపించారు. ప్రాచీన ప్రమాణాలు దాని విలువను నిర్ణయించటానికి పనికిరావనీ, దానికి కొత్త ప్రమాణాలు అవసరమనీ, వాటిని రూపొందించుకోవటానికి తెలుసుకోవలసిన శాస్త్రాలు వేరనీ హెన్రీ జేమ్స్ తర్కబద్ధంగా నిరూపించాడు.

The Art of the Novel లో అతడు నవలా సాహిత్యానికి సంబంధించిన దాదాపు అన్ని సమస్యలను చర్చించాడు. కథా, కథావస్తువు, పాత్రలు, కథాకథనం, దృష్టికోణం, కంఠస్వరం మొదలైన అంశాలను గురించి చర్చ ప్రారంభించినవాడు అతడే. "నవల సజీవమైన ప్రక్రియ. ఇందులోని ప్రతి అంశంలోనూ ఇతర అంశాలున్నాయి**".**

అని ఆనాడే అతడు చెప్పగలిగాడు. జీవితానికీ, నవలకూ ఉన్న సంబంధాన్ని నిర్వచిస్తూ "మంచి నవలలకూ, చెడ్డనవలలకు తేడా వాటిలో జీవితం ఉండటమూ, ఉండకపోవటము" అన్నాడు. రచయిత తన కథావస్తువును గురించిన నిర్దిష్టమైన

అవగాహనను సంపాదించుకొని, దాని చైతన్యకేంద్రం (**Centre of Conscionsness)** ఏమిటో తెలుసుకోవాలి. అది వ్యక్తం కావటానికి తగిన దృష్టికోణాన్ని ఎన్నుకోవాలి. దృష్టికోణంగా ఎన్నుకున్న వ్యక్తి జీవితాన్ని గురించిన తన అభిప్రాయాలను పాఠకునిమీద బలవంతంగా రుద్దకూడదు. రచయిత కథనంలోకి అడ్డం దూరి తన దృక్పథాన్ని. గురించిన వ్యాఖ్యానాలూ, వాదనలూ చేయకూడదు. ఇవి శిల్పాన్ని గురించి. హెన్రీ జేమ్స్ అభిప్రాయాలు. కానీ శిల్పవిన్యాసం చేయటం రచయిత లక్ష్యంగా ఉండకూడదు. జీవితంపట్ల అతని నిబద్ధత సామాజిక నీతిమీద ఆధారపడి ఉంగాలి అన్నాడు.

నవలాసిద్ధాంతాన్ని మొదటిసారిగా చర్చించటం మాత్రమేకాకుండా హెన్రీ జేమ్స్ ఆనాటి ప్రసిద్ధ నవలా రచయితల నందరినీ చర్చించాడు. ఫ్లైబేర్, బార్జాక్, జోలా, టాల్స్టాయ్, తుర్గెనీవ్, డికెన్స్, జేన్ ఆస్టిక్, జార్జి ఎలియట్, హాథార్న్ మొదలైన ఎందరో రచయితల నవలల్ని లోతుగా చర్చించాడు. వాటిలోని మంచి చెడ్డల్ని నిర్భయంగా, నవలా నిర్మమకారంగాచెప్పాడు.

ప్రాచీన సాహిత్య ప్రక్రియలైన కవితకూ, నాటకానికీ సాహిత్య విమర్శ అంకితమైపోయిఉన్న సందర్భంలో హెన్రీ జేమ్స్ రచయితగా, విమర్శకుడుగా రంగప్రవేశం చేశాడు. తన అసాధారణ సృజనశక్తితో, మేధాశక్తితో రెండు రంగాలలోనూ సాహిత్యాని మలుపుతిప్పాడు. అలా పాశ్చాత్య సాహిత్య విమర్శారంగంలో మాథ్యూ ఆర్నల్డ్లో ప్రాచీన పద్ధతి విమర్శ వెనక్కు తగ్గుతున్న కాలంలోనే హెన్రీ జేమ్స్ తో నూతన విమర్శ - ముఖ్యంగా కల్పనా సాహిత్య ప్రక్రియా విమర్శ ముందుకు వచ్చింది.

హెన్రీ జేమ్స్ నాటిన మొక్క ఈనాడు మహా వృక్షమైంది: సాహిత్య విమర్శలో కల్పనా సాహిత్య (**fiction)** విమర్శ ఒక ప్రధాన శాఖగా అభివృద్ధి చెందింది. కవిత్వవిమర్శ అత్యంత సాంకేతికంగా, క్లిష్టంగా మారిపోయి, జీవితానికి దూరమైపోయి శుష్కపాండిత్య ప్రదర్శనగా స్థిరపడిపోయింది. ఆధునిక నాటకవిమర్శ పుస్తక సమీక్షల స్థాయినుంచీ పైకి ఎదగలేకపోతూ ఉంది. ఇలాంటి వాతావరణంలో కల్పనా సాహిత్య విమర్శే ఉజ్వలంగా ఉంది. పెర్సీ లబక్, ఇ. ఎమ్. ఫార్స్టర్, ఎఫ్. ఆర్. లీ.విస్, ఫ్రాంక్ కెర్మోడ్ మొదలైన ఎందరెందరో విమర్శకులు కల్పనా సాహిత్య విమర్శలో కృషి చేశారు, చేస్తున్నారు.

పాఠం - : సాహిత్యం ఉద్యమాలు, ధోరణులు

ఈ పాఠంలో మీకు రెండు భావనల్ని పరిచయం చెయ్యటం ఉద్దేశం. అవి **1,** సాహిత్యంలో ఉద్యమాలు అం ఏమిటి**?** అవి ఎలా ఉంటాయి**? 2.** సాహిత్యంలో ధోరణులు అంటే ఏమిటి **?.** అవి ఎలా ఉంటాయి**?** ఉద్యమానికి ధోరణికి మధ్యగల భేదసాదృశ్యాలను తెలపటం ఈ పారసారాంశం. చాలామంది పాఠకులు విమర్శకులు ఈ రెంటిని | ఇంకాకొన్ని పదాలను కలగాపులగంగా, వీటిమధ్య ఏమీ భేదం లేనట్లుగా ఉపయోగిస్తూ ఉండడం వ్య సాహిత్యఅధ్యయనంలో సాహిత్యబోధనలో, సాహిత్య పరిశోధనలో అయోమయం అస్పష్టత గందరగోళం ఏర్పడుతున్నాను. గనక ఈ పాఠం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది.

3.1 :

ఉద్యమం, ధోరణి, వాదం వంటిపదాలు సాహిత్యంలో ఉపయోగింపబడుతున్నాయి. భక్తి సాహిత్యోద్యమం, | భావ కవిత్వధోరణి, స్త్రీవాదం వంటి మాటలు సాహితీ క్షేత్రంలో ఉపయోగింపబడుతున్నాయి. ఈ మాటల కున్నపరిమితు అర్థంచేసుకుందాం. ఆంగ్లంలో **Movement Trend, ism** అనేమాటలకు సమానార్థకాలుగా తెలుగులో ఉద్యమం, ధోరణి, వాదం అనే పదాలను వాడుతున్నారు విమర్శకులు. వీటి మధ్య ఏ అర్థభేదమూ లేక పోతే ఈ మూడు పదాలు వాడడం దండగ. అర్థం భేదం ఉంటే వీటిని ఏకార్థంలో కాక భిన్నార్థాల్లో ఉపయోగించాలి. ఇవిగాక ఇంకా పోకడలు. | రీతులు వంటి మాటలు ఉపయోగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. మన సమాజంలో కూడా ఇవి ఉన్నాయి. సంఘసంస్కరణోద్యమం, జాతీయోద్యమం ఆంధ్రోద్యమం, వ్యావహారిక భాషోద్యమం, రైతు ఉద్యమం, విద్యార్థి ఉద్యమం, మహిళోద్యమం, నగ్జల్సరీ ఉద్యమం వంటి మాటలు ఉపయోగిస్తుంటాం. అలాగే ఎవరైనా ఒక వ్యక్తి ప్రవర్తన గాని, మాట్లాడటంగాని, నచ్చనప్పుడు అతని ప్రవర్తనా ధోరణిబాగాలేదు అని, అతను మాట్లాడే ధోరణి బాగా లేదని అంటుంటాం. ఒక వ్యక్తి తన ఉద్దేశాన్ని చెప్పినప్పుడు అది మనకు నచ్చితే అతనివాదం నాకు నచ్చింది అంటాం. అతను వాదించిన తీరుబాగుంది అంటాం. లోకం పోకడ ఏమీ బాగాలేదు. ప్రభుత్వం పోకడ బాగా లేదు, విద్యార్థుల పోకడలు విపరీతంగా ఉంటున్నాయి -వంటి మాటలు కూడా వినిపిస్తుంటాయి. ఇలా రకరకాలుగా ఉపయోగింపబడుతున్నమాటల్లో సాహిత్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉద్యమం, ధోరణి అనే పదాలను అర్థంచేసుకుందాం.

ఉద్యమం అంటే ప్రయత్నమని మామూలు అర్థం. కాని ఈ పదాన్ని లోతుగా అధ్యయనం చేస్తే విస్తృతజనసమూహం ప్రయోజనం కోసం ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో చైతన్యంతో చేసే ప్రయత్నం అని తేలుతుంది. ఒక ఉద్యమం అనంతరకాలం మీద ప్రభావం చూపుతుంది. సంఘసంస్కరణోద్యమం భారతదేశ సాంఘిక విముక్తి కోసం జరిగిన సామూహిక ప్రయత్నం. అది జాతీయోద్యమానికి పునాది వేసింది. జాతీయోద్యమం భారతదేశరాజకీయ విముక్తికి

ఉద్దేశింపబడింది. అది నడుస్తున్న కాలంలోని రష్యన్ బోల్షివిక్ విప్లవం ప్రభావంతో భారతదేశంలో వాన పక్ష ఉద్యమం వచ్చింది. అది ఆర్థిక విముక్తి పోరాటమైంది. ఇవన్నీ ప్రజల సామూహిక ప్రయత్నాలు. ఉద్యమంలో విస్తృతి వైవిధ్యం ఉంటాయి. ధోరణికి విస్తృతి వైవిధ్యం ఉండవు. ఒక ఉద్యమంలో అనేక ధోరణులు ఉండడానికి అవకాశం ఉంది, అహింసాధోరణి హింసాధోరణి, ఇలా. అందువల్ల, ఉద్యమం విస్తృతప్రాతిపదికలిగినది అయితే, ధోరణి పరిమిత ప్రాతిపదిక కలిగినదిగా అర్థమౌతుంది. ఈ అవగాహనతో సాహిత్యంలో ఉద్యమాలను ధోరణులను తెలుసుకునే ప్రయత్నంచేద్దాం.

2.2.2 తెలుగుసాహిత్య విమర్శ - ఉద్యమం ధోరణి పదప్రయోగాలు :

కె.కె. రంగనాథాచార్యులు గారి సంపాదకతత్వంలో ఆంధ్రసారస్వత పరిషత్తు హైదరాబాదు వాళ్ళు "ఆధునిక | తెలుగులో సాహిత్యంలో విభిన్న ధోరణులు" అనే వ్యాస సంకలనం ప్రచురించింది. అందులో కాల్పనికవాదం, | అభ్యుదయవాదం, హేతువాదం, అస్తిత్వవాదం, అనుభూతివాదం, విప్లవవాదం, సంప్రదాయవాదం, రూపవాదం, జనా మోదవాదం లేక ధోరణి - వంటి వ్యాసాలు లున్నాయి. ఈ గ్రంథానికి పీఠిక రాసిన కె.కె. రంగనాథాచార్యులు

సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం

కాల్పనికవాదం, కాల్పనికవాదధోరణి. భావకవితాధోరణి వంటి మాటలు ఉపయోగించారు. డా.సి. నారాయణ రెడ్డిగారు "ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు" అనే తన సిద్ధాంత గ్రంథంలో ప్రాచీనాంధ్రకవిత్వము సన్యకవిత్వమహోదయములో నవీన రీతులు, భావకవిత్వము, అభ్యుదయ కవిత్వము, అతినవ్యకవితాధోరణులు - వంటి అధ్యాయాలలో ఆధునికతెలుగు కవిత్వపరిణామాన్ని చర్చించారు. ఈ గ్రంథంలో "ఆంగ్ల కవిత్వములో కాల్పనికోద్యమము" అనే శీర్షిక ఉంది. దీనికి **Romanticism in English Poetry** అని ఆంగ్ల శీర్షిక పెట్టారు. అంటే ఉద్యమం అన్నది **ism** గా ప్రయోగింపబడింది. దేశభక్తి కవిత్వము, ప్రకృతి కవిత్వము, సంఘసంస్కరణ కవిత్వము అని, ఆంధ్రోద్యమ కవిత్వము, అభ్యుదయ కవిత్వోద్యమము వంటి పదాలు ఉపయోగింపబడ్డాయి.

డా. ద్వా.నా. శాస్త్రి, "తెలుగు సాహిత్య చరిత్రలో ఆధుని కాంధ్ర కవిత్వంలో ఉద్యమాలు" అనే అధ్యాయముంది. అందులో జాతీయోద్యమ కవిత్వం, అభ్యుదయ కవిత్వోద్యమం, దిగంబర కవిత్వోద్యమం, విప్లవకవిత్వోద్యమాలను చర్చించారు. ఆచార్య కేతవరపు రామకోటి శాస్త్రిగారు రచించిన వ్యాసాలను 'కాత్యాయ నీయవిద్మహే' ఆధునిక తెలుగు సామాజిక కవిత్వ ఉద్యమాలు" అనేపేరుతో ప్రచురించారు. ఈ వ్యాసాల్లో 'అభ్యుదయవాదం లోని అభ్యుదయం' 'దిగంబర కవితా ఉద్యమం' వంటిమాటలు ఉపయోగించారు.

వడలిమందేశ్వరరావు “నూరేండ్ల సాహిత్యంలో కొన్నిధోరణులు దృక్పథాలు" అనే గ్రంథంలో 'మహాకావ్యసంప్రదాయము (క్లాసిసిజమ్), 'కాల్పనికవాదం' (రొమాంటిసిజం), ప్రతీకవాదం (సింబాలిజం) అభ్యుదయకవిత, అనుభూతివాదం వంటి అధ్యాయాలున్నాయి. ఈ గ్రంథంలో 'ప్రతీక కవితోద్యమం', 'కాల్పనికోద్యమం', 'సింబాలిస్టు ఉద్యమం', 'ఇమేజిజమ్ అన్నది. రొమాంటిసిజము తీవ్రంగా ప్రతిఘటించే సాహిత్యోద్యమం' 'అభ్యుదయ కవితోద్యమం' వంటిమాటలు ఉపయోగించారు. "వ్యాసభారతి" అనే గ్రంథంలో డా. అనుమాండ్ల భూమయ్య "ఆధునిక తెలుగు కవిత్వంలో ఉద్యమాలు” అనే వ్యాసంలో భావకవిత్వోద్యమం, అభ్యుదయ కవిత్వోద్యమం దిగంబర కవిత్వోద్యమం, చేతనావార్త కవిత్వోద్యమం, విప్లవకవిత్వోద్యమం, కవిసేన కవిత్వోద్యమం, మినీ కవిత్వోద్యమం వంటి వాటినీ పేర్కొంటూ ఇవన్నీ ఉద్యమాలు కావనీ, కొన్ని మాత్రమే ఉద్యమాలనీ పేర్కొన్నారు.

ప్రజాశక్తిబుక్ హౌస్ వాళ్ళు తెలకపల్లి రవిగారి సంపాదకత్వంలో "సాహిత్య సంఘాలు - ధోరణులు" అనే వ్యాససంకలనం ప్రచురించారు. ఇందులో "ఆంధ్రసాహిత్యంలో కొత్తపోకడలు' 'అభ్యుదయసాహిత్యం ఉద్యమచరిత్ర, ' 'అభ్యుదయ సాహిత్యోద్యమం' విప్లవసాహిత్యోద్యమం-రసంపాత్ర,' ' నూతన ప్రజాస్వామిక సాంస్కృతికోద్యమం,' 'తెలుగు సాహిత్యంలో ఉద్యమాలు - ధోరణులు వంటి వ్యాసాలు ఉన్నాయి. విప్లవరచయితల సంఘం పినాకపాణి, వి. చెంచయ్య, ఎన్. వేణుగోపాల్ సంపాదకత్వంలో "సాహిత్య ధోరణులు- విప్లవదృక్పథం” అనే ప్రతివిమర్శ వ్యాసాల గ్రంథాన్ని ప్రచురించింది.

వెల్చేరు నారాయణ రావుగారి సిద్ధాంతగ్రంథం "తెలుగులో కవితా విప్లవాలస్వరూపం". ఈ గ్రంథంలో ఆయన పురాణ విప్లవం, ప్రబంధవిప్లవం, గురజాడ అసంపూర్ణవిప్లవం, అభ్యుదయ విప్లవం,- అంటూ అనేక విప్లవాలను పేర్కొని ఆ తర్వాత దిగంబర కవిత్వం అన్నారుగాని "దిగంబర విప్లవం' అనలేదు. ఆర్.ఎస్. సుదర్శనం గారు "సాహిత్యనేపథ్యం" అనే వ్యాస సంపుటిలో 'తెలుగు కవిత్వపరిణామం - ఉద్యమాలు' అనే వ్యాసం ఉంది. ఆర్వీయార్ "సాహిత్య తత్వం" అనే వ్యాస సంపుటిలో 'ఆధునిక సాహిత్యం - ధోరణులు' అనే వ్యాసం ఉంది. డా.యన్. భక్తవత్సల రెడ్డి సిద్ధాంత గ్రంథం "స్వాతంత్ర్యోత్తర కాలాన తెలుగు కవిత" లో అభ్యుదయ కవితోద్యమం, 'విప్లవ కవితోద్యమం' దిగంబర కవితోద్యమం' అంటూ పేర్కొన్నారు. సుదర్శనంగారు 'నవ్యసాహిత్యోద్యమం' మొదటి తెలుగు సాహిత్య ఉద్యమ మన్నారు.

ఇప్పుడు ఉదాహరించుకున్న మాటలన్నిటినీ పరిశీలిస్తే ఒకే రకం సాహిత్యాన్ని లేదా కవిత్వాన్ని ఒకే విమర్శకుడు. లేదా పరిశోధకుడు ఒక చోట ఉద్యమం, అని, మరోచోట ధోరణి అని పేర్కొన్నట్లు, ఒకే రకం సాహిత్యాన్ని లేదా కవిత్వాన్ని ఒక విమర్శకుడు లేదా పరిశోధకుడు ఉద్యమం అంటే మరొకరు ధోరణి అన్నట్లు అర్థమౌతుంది. ఈ **M.A. Telugu**

రెండింటికి అదనంగా దృక్పథం, విప్లవం వంటి అదనపు మాటలు కూడా కొందరు ప్రయోగించారు. ఈనినిపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర ఆధారంగా సాహిత్యోద్యమ మంటే ఏమిటి ? సాహిత్యధోరణి అంటే ఏమిటి ? ఏవి సాహిత్యోద్యమాలు ఏవి సాహిత్యధోరణులు ? అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పుకుందాం,

NOTES

2.2.3 సాహిత్య అధ్యయనం విభిన్నపద్ధతులు: సాహిత్యాన్ని అధ్యయనం చెయ్యడంలో మనం అనేక పద్ధతులు అనుసరిస్తూ ఉంటాం. ఒక రచనను అనేకపార్యాల

నుంచి అధ్యయనం చెయ్యడం, ఒకరచయిత రచనావ్యాసంగం మొత్తాన్ని అధ్యయనం చెయ్యడం, ఒక కాలంలో వచ్చిన ఒకరకం సాహిత్యాన్నిగాని, మొత్తంసాహిత్యాన్నిగాని అధ్యయనంచెయ్యడం, విభిన్న కాలాల్లో ఒక ప్రక్రియల వచ్చిన సాహిత్యాన్ని అధ్యయం చెయ్యడం, ఒక ప్రక్రియలో గాని, ఒకకాలంలో గాని వచ్చిన సాహిత్యంలో ఒకజీవిక పార్శ్వాన్ని అధ్యయనం చెయ్యడం, ఒక భావజాలం మీద ఆధారపడివచ్చిన సాహిత్యాన్ని అధ్యయనం చెయ్యడం, ఒక ఉద్యమప్రభావంతో వచ్చిన సాహిత్యాన్ని అధ్యయనం చెయ్యడం ఇలా సాహిత్యాధ్యయనం అనేకరకాలుగా ఉంటుంది. ఇలా అధ్యయనం చెయ్యడానికి మనకు ఆయా పద్ధతులలో ఉద్యమాలలో కాలాలలో సమస్యలతో వచ్చే సాహిత్యాన్ని అవగహన చేసుకోడానికి కొంతపూర్వజ్ఞానం అవసరం. అందుకే ఈ ప్రయత్నం. అందువల్లనే ఈ చర్చ. సాహిత్యాన్నియుగాలుగా ఉద్యమాలుగా ధోరణులుగా విభజించుకొని అధ్యయనం చెయ్యడం వల

సాహిత్యాధ్యయనంలో స్పష్టత ఏర్పడుతుంది. ఒక యుగంలో ఎన్ని ఉద్యమాలసాహిత్యమైనా రావచ్చు, ఎన్ని ధోరణుల సాహిత్యమైనా రావచ్చు. అయితే ఒక కాలంలో ఎన్ని సాహిత్యోద్యమాలు వచ్చినా ఎన్నిసాహిత్యధోరణులు వచ్చినా వాటిలో ప్రధాన ఉద్యమం లేక ధోరణి ఏదో ఒకటి ఉంటుంది. దానిని బట్టి ఆయుగాన్ని నిర్వచిస్తాం.

"సాహిత్యోద్యమాలను అధ్యయనం చేసేటప్పుడు ఆ ఉద్యమాలలో భాగంగా ఉండేవి, ఉద్యమాలతో సమాంతరంగా నడిచేవి అయిన ధోరణులు **Trends** తరాలు **Generations** ఒక ఆలోచనకు, విధానానికి సంబంధించిన సాహిత్య బృందాలు **School of writers** మొదలైన వాటినిగూడపరిగణన లోకి తీసుకోవలసి ఉంటుంది అంటారు. కె.కె. రంగనాథాచార్యులు (సాహిత్యోద్యమాలు అధ్యయనపద్ధతులు వ్యాసం, తెలుగు, మార్చి, **1993).** ఈ పూర్వ అవగాహనతో సాహిత్యోద్యమం సాహిత్య ధోరణి అంటే ఏమిటో పరిశీలిద్దాం. **2.2.4** సాహిత్యఉద్యమాలు, సాహిత్యధోరణులు :

ఈ రెంటినీ ఇంకా కొన్ని పదాలు కలిపి సమానార్థకాలుగా ఉపయోగించడం మనం ఇంతకు ముందే చూచాం. అయితే ఇవి రెండూ రెండువిధానాలు. మనకు తెలుగులో సంఘసంస్కరణసాహిత్యం, జాతీయోద్యమసాహిత్యం, అభ్యుదయ సాహిత్యం, విప్లవసాహిత్యం, దళితసాహిత్యం స్త్రీవాదసాహిత్యం, భావకవిత్వం, దిగంబరకవిత్వం, అనుభూతికవిత్వం, చేతనావర్తం, తిరగబడు కవులు, పైగంబరకవులు, కవిసేన, మైనారిటీవాద సాహిత్యం మొదలైన సాహిత్య కవిత్వఉద్యమాలు ధోరణులు తెలుగులో ఉన్నాయి. వీటిలో ఉద్యమాలు ఏవి **?** ధోరణులు ఏవి**?** తక్కినవి ఏవి **?** అన్నది తెలుసుకోవలసిన అంశం. అయితే వీటిని నిర్ణయించడంలో విమర్శకుల మధ్య ఏకాభిప్రాయం లేదు.

కె.కె. రంగనాథాచార్యులు కాల్పనిక సాహిత్యంలో కనిపించే మార్మికత, భక్తి, కులపాలికాప్రణయం, స్మృతిగీతాలు ఇవి ప్రత్యేకధోరణులని, దిగంబరకవిత్వం ఒక సాహిత్య తరానిదని, నవ్యసంప్రదాయంగా ప్రచారం పొందుతున్నది. * అనుభూతి కవిత్వం సాహిత్యబృందానివని, పాశ్చాత్యదేశాల నుంచి దిగుమతి అయిన సింబాలిజం, ఫ్యూచరిజం, క్యూబిజం, ఇంప్రెషనిజం, ఎక్స్‌ప్రెషనిజం, డాడాయిజం, సర్రియలిజం కేవలం ధోరణులని, మధ్యయుగాల నాటి * భక్తిఉద్యమం, ఆధునిక కాలంలోని సంస్కరణ కాల్పనిక అభ్యుదయ విప్లవసాహిత్యాలు ఉద్యమాలని అంటారు.

అనుమాండ్లభూమయ్య భావకవిత్వం, నవీనప్రబంధం (నవ్యసంప్రదాయం) అభ్యుదయ కవిత్వం, చేతనావర్తకవిత్వం, విప్లవకవిత్వం, కవిసేనకవిత్వం - ఇవి కవిత్వోద్యమాలుగా ఆమోదిస్తూ వీటిలో అభ్యుదయ విప్లవకవిత్వాలకు భూమికలు రష్యాదైనా దేశాలని, తక్కిన వాటికి భారతదేశం భూమిక అని అభిప్రాయపడ్డారు. దిగంబర కవిత్వం మాత్రం ఉద్యమం కాజాలదన్నారు.

పాపినేని శివశంకర్ జాతీయోద్యమ, అభ్యుదయ, విప్లవసాహిత్యాలు మాత్రమే సాహిత్యోద్యమాలని, భావకవిత్వం, దళిత స్త్రీవాద సాహిత్యాలు ధోరణులని విశ్లేషించారు.

" ఇలాంటి అభిప్రాయభేదాలలోంచి మనం ఉద్యమాలు ఏవో, ధోరణలు ఏవో నిర్ణయించుకోవలసి ఉంది.

క సామాజిక ఉద్యమం ప్రభావంతో వచ్చేసాహిత్యం ఉద్యమ సాహిత్యం. నిర్దిష్టమైన భౌతికాశయంతో ఒక ప్రజాసమూహం సమిష్టి ప్రయోజనం కోసం చేసే ప్రయత్నం ఉద్యమం. ఇది సామాజిక వస్తువు. ఈ సామాజిక వస్తువుతో సంబంధం కలిగి పుట్టే సాహిత్యం ఉద్యమసాహిత్యం అవుతుంది. అంటే సమాజంలోని ఆర్థిక రాజకీయాల వంటి మౌలికాంశాలతో సంబంధం పెట్టుకుని వచ్చేది ఆ మౌలికాంశాలను ప్రభావితం చేసేది ఉద్యమ సాహిత్యం. సామాజికోద్యమ పునాది లేకుండా సాహిత్యోద్యమం పుట్టదు. ఉద్యమరచయితలకు ఒక సమాన లక్ష్యం లక్షణం ఉంటాయి. సామాజికోద్యమాలకు స్థానిక జాతీయ అంతర్జాతీయ స్వభావముంటుంది. అంటే భౌగోళిక విస్తృతి ఉద్యమలక్షణమన్నమాట. బావిలో కప్పకు ఉద్యమ స్వభావం ఉండదు. ఉద్యమ సాహిత్యానికి ఒక ప్రత్యామ్నాయ సమాజం స్వప్నంగా ఉంటుంది. అది పురోగామిసమాజమై ఉంటుంది. ఈ దృష్టితో తెలుగులో పందొమ్మిదో శతాబ్దం ద్వితీయార్ధంలోను, ఇరవయ్యవ శతాబ్దం ప్రథమార్ధంలోను వచ్చిన సంఘసంస్కరణసాహిత్యం, జాతీయోద్యమ సాహిత్యం, అభ్యుదయ సాహిత్యం, విప్లవసాహిత్యం, దళిత స్త్రీవాదసాహిత్యాలు, నేటి ప్రపంచీకరణ వ్యతిరేక సాహిత్యం - వంటివి సాహిత్యోద్యమాలౌతాయి.

తాత్కాలికమైన కొన్ని ప్రత్యేకసాహిత్య లక్షణాలు కలిగి కాలవిస్తృతి, స్వరూపవిస్తృతి లేనిది ధోరణి. సామాజిక వస్తువుతో పొంతన లేకుండా గతించిన దానిని పునరుద్ధరించే ప్రయత్నంతో కూడినవి, వర్తమాన సమిష్టి స్వభావం లేని ఏకాంతవాసవ్యామోహంతో కూడినవి ధోరణులు. ఈ ధోరణులకు సమాజమౌలికాంశాలయిన ఆర్థిక రాజకీయాలతో ప్రమేయం ఉండదు. ధోరణికి విస్తృతమానవ సమాజంతో సజీవ సంబంధముండదు. ధోరణికి ఒక నూతన సమాజ స్వప్నం ఉండదు, సమాజంలో వస్తున్న మార్పులను చూచి క్రుంగిపోతుంది. అట్లని ధోరణులన్నీ ఒకటికావు. ధోరణులను తిరోగామి ధోరణులని, పురోగామి ధోరణులని విభజించుకోవచ్చు. ఇప్పటిదాకా మనం చెప్పుకొన్న లక్షణాలు తిరోగామి ధోరణులవి. పురోగామి ధోరణులు భూతవర్తమానసమాజాల పట్ల అసంతృప్తిని అసహనాన్ని ఆగ్రహాన్ని వ్యక్తం చేసి నిరసిస్తాయి. కాని ప్రత్యామ్నాయం చూపదు. దీనికి ఒకసంస్థాగతమైన స్వభావం ఉండదు. వ్యక్తుల ఆగ్రహంతప్ప.

ఈ దృష్టితో భావ కవిత్వం, లోని ప్రేయసి ప్రకృతి భక్తి కవితలు అనుభూతికవిత్వం, నవీన ప్రబంధం లేదా నవ్యసంప్రదాయ సాహిత్యం వంటివి తిరోగమన ధోరణులుగాను దిగంబరకవిత్వం పురోగమనధోరణిగాను అర్థమౌతాయి.

సంఘసంస్కరణోద్యమం ఆధునికభారత దేశంలో వచ్చిన మొట్టమొదటి సామాజికోద్యమం. సమాజంలోని మూఢనమ్మకాలను, మూఢాచారాలను విమర్శిస్తూ శాస్త్రీయాలోచనను ప్రచారం చేసిన ఉద్యమమిది. రాజారామమోహనరాయ్, మహాదేవగోవిందరనడే, కందుకూరి వీరేశలింగపంతులు, రఘుపతివెంకటరత్నం వంటి వలసవాదవిద్యలోంచి పుట్టుకొచ్చిన భారతీయమేధావులు నడిపిన ఉద్యమం సంఘసంస్కరణోద్యమం. అయితే వీళ్ళ కన్నాముందే స్థానికంగా దీనికి బీజాలున్నాయి. "ఇది కేవలం సంస్కృతి భావజాలంలోనూ సంస్థలలోనూ బ్రిటిష్వారు ప్రవేశపెట్టిన మార్పులఫలితం కాదు. హేతువాదంతోనూ శాస్త్రవిజ్ఞానంతోనూ కూడిన పాశ్చాత్యభావాలద్వారా విద్యావంతుల వర్గం పొందిన విజ్ఞాన ప్రబోధంయొక్క తక్షణఫలితమూ కాదు. సమాజంలో దీర్ఘకాలికంగా వుండిన అసమ్మతి ఆక్షేపణల సంప్రదాయం కూడా దీనికి తోడ్పడింది. వేమననాటినుండి ఈ సంప్రదాయం ఉండినట్లు చెప్పవచ్చును. వేమనా, అలాగే అంత ప్రసిద్ధిగాంచని గుంటూరు జిల్లా నాసరయ్య, కడపజిల్లా పోతులూరి వీరబ్రహ్మంలాంటి మతశాఖలనాయకులు సాంఘిక మత జీవితంలోని దురాచారాలను ఖండించారు. బ్రిటిష్ రాజ్యస్థాపనకు ముందు శతాబ్దాలుగా సమాజంలో సజీవంగా వుండిన ఈ శైశవ సంచలనాలనుండి, మతపు ముసుగులోని సామాజిక ఆక్షేపణలనుండి **19**వ శతాబ్దపు సంఘసంస్కరణోద్యమాలు ఉత్తేజం పొందాయి. ఆంధ్రదేశంలోని సంస్కరణకృషికి కందుకూరి వీరేశలింగం ప్రారంభించిన ఉద్యమాలు బాగా ప్రాతినిధ్యం వహిస్తాయి" అంటారు. ఆచార్య వకుళాభరణం రామకృష్ణగారు "ఆంధ్ర దేశంలో సంఘసంస్కరణోద్యమాలు" అనే గ్రంథంలో కందుకూరి కన్నా ముందే ఏనుగుల వీరాస్వామయ్య, వెన్నెలకంటి సుబ్బయ్య, సామినేని ముద్దునరసింహనాయుడు, జియర్ సూరి వంటి వాళ్ళు కులవ్యవస్థని సతీసహగమనాన్ని, కాలువివాహాలను కన్యాకులాన్ని ఖండించారు. అందనిదానాయ క

నిమ్నకులోద్ధరణనూ ఆహ్వానించారు. ఏకదైవసిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. కందుకూరి ఈ ఉద్యమాన్ని ఉచ్చదశ తీసుకుపోయారు. పాశ్చాత్యపాలకులు ప్రవేశపెట్టిన వలసవాదవిద్య భారతీయుల ఆలోచనలలో మార్పుతెచ్చింది వలసపాలనకు పునాది వేసింది పారిశ్రామిక విప్లవం. భావజాలంలో మార్పు తెచ్చింది ఫ్రెంచి విప్లవం సంఘసంస్కరణోద్యమం స్థానిక అంతర్జాతీయస్వభావంకలిగి విస్తృతస్వభావం కలిగుంది.. కనాటకం, పూర్ణమ్మ, కన్యక, మనిషి ముత్యాలసరాలు వంటి కవితలు, దిద్దుబాటు

మీ పేరేమిటింటి కథలు, కందుకూరి నవలలు, ప్రహసనాలు, మంగిపూడి వెంకటశర్మ బాలవితంతు విలాసమ

నిరుద్ధభారతము, అబలా విలాపము, భోగరాజు నారాయణ మూర్తి విధవా విలాపము వంటి రచనలు అసంఖ్యాకంవచ్చాయి.

'పొత్తిళ్ళలో నున్న నెత్తురుకందుల పెండ్లిండ్లు సేయభావించునొకడు.

పురుడుపోవకమున్నే బొట్టెల నమ్మంగ - బేరసారముల గావించునొకడు.

కన్నులు తెఱవని కసుగాయలను గట్టి - పెట్టి వృద్ధులను సేవించునొకడు.

పాలైన విడువని పసికూనలను కూర్చు - వెస రాయబారి రావించునొకడు"

అంటూ అసమవివాహ వ్యవస్థను మంగిపూడి వెంకటశర్మ విమర్శించారు. ఈయన 'నిరుద్ధభారతము' మొట్టమొదటి తెలుగు దళిత ఆత్మ గౌరవకావ్యంగా పేర్కొనవచ్చును. గురజాడ 'మనిషి' కవితలోమనిషి కన్నా రాతి విగ్రహాలను దేవుళ్ళుగా గౌరవించడాన్ని విమర్శించారు. కందుకూరి అభాగ్యోపాఖ్యానము, బ్రాహ్మవివాహమువంటి రచనలతో సంఘసంస్కరణ సాహిత్యం ఉద్యమరూపం ధరించింది. తదనంతరకాలంలోనూ జాషువా, కుసుమ ధర్మన్నవంటి కవులు నవలా కథా నాటకరచయితలు ఈ ఉద్యమాన్ని కొనసాగించారు. సంఘసంస్కరణోద్యమసాహిత్యంలో హేతువాదసాహిత్యం కూడా ఒక భాగం అనీ వాస్తవాన్ని మరచిపోరాదు. త్రిపురనేని రామస్వామి చౌదరి 'సూతపురాణము 'గురజాడ పెద్ద మసీదు', 'మీ పేరేమిటి?' శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి' ఇలాంటి తవ్వాయి వస్తే, గోపిచంద్, జి.వి. కృష్ణారావు నవలలు, త్రిపురనేని భూనీ, జాబాలి, సీతజోస్యం వంటి నాటకాలు హేతువాదసాహిత్యంలో పేర్కొనదగినవి

భారతజాతీయోద్యమం ఒక రాజకీయోద్యమమని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. పాశ్చాత్య -బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా రెండు భిన్నమార్గాలలో ఈ ఉద్యమం కొనసాగింది. **1857** నుండి **1947** దాకా భిన్నస్థాయుల్లో ఈ ఉద్యమం నడిచింది. **1857** ముందు విడివిడిగా వీరపాండ్య కట్టబొమ్మన్ సోదరులు, చిత్తూరుపాలెగాళ్ళు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

తిరుగుబాటువంటి సంఘటనలున్నాయి. తెలంగాణాకు **1948** దాకా విముక్తి కలగలేదు. ఒక వైపు ఈ ఉద్యమానికి అఖిలభారత కాంగ్రెస్ నాయకత్వం, మరోవైపు దీనికి భిన్నంగా నేతాజీ, భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు, గద్దర్ వీరులు వంటి విప్లవవీరుల నాయకత్వం వహించింది. దీనికి జాతీయంగానే గాకు అంతర్జాతీయంగా కూడా ఉద్యమపునాది ఉంది. సామ్రాజ్యవాదవ్యతిరేకత ప్రపంచవ్యాప్తంగా అప్పట్లో స్వతంత్రం ఉద్యమాలకు ఊపిరిగా నిలిచింది. అందువల్ల ఇదొక జాతీయస్థాయి రాజకీయ ఉద్యమం. దీని ప్రభావంతో అపారంగా భారతీయ భాషల్లో సాహిత్యం వచ్చింది. తెలుగులో

"మేలు కొనుమీ భరతపుత్రుడ

మేలుకొనుమీ సుజనపుత్రుడు " వంటి కవితలు వందలు వేలసంఖ్యలో వచ్చాయి. 'మాలపల్లి' వంటి నవలలు 'నీలవేణి' వంటి కథలు, 'గాంధిమహోదయము' వంటి నాటకాలు, జాతీయోద్యమ సాహిత్యాన్ని ఉద్యమస్థాయికి తీసుకు పోయాయి. అనేకమంది నాయకుల జీవితాలను కవులు కీర్తించారు. నాయకులమరణాలనూ కీర్తించారు.

గోరి సామరస్యమ్మొగాసల్పిన ప్రయత్నముల్ పగతురతో పోరాడి ప్రాణముల్ వీడిన ప్రథితవీరుల దలచి విజయమును కాంక్షించి - వేవేగ రావోయి విజయమౌ గాకున్నవీరస్వర్గము నీకు" **(**మల్లాది రామచంద్ర శాస్త్రి సమరాహ్వానము)

-సాహిత్య విమర్శ

అభ్యుదయ విప్లవసాహిత్యాలకు మార్క్సాయ ఆలోచనావిధానం పునాది. సమాజాన్ని వర్గదృక్పథంతో ఇవి విశ్లేషిస్తాయి. అభ్యుదయ సాహిత్యానికి బోల్షివిక్ విప్లవం ప్రధాన ప్రేరణ, కమ్యూనిస్ట్ ప్రణాళిక ఆధారం. స్థానికంగా జాతీయోద్యమంలో ఒక పార్శ్వంతో పాటు, తెలంగాణా ప్రజాసాయుధపోరాటం ఈ సాహిత్యానికి ఉద్యమరూపాన్ని అంతరించి పెట్టాయి. దీనికి స్వచ్ఛమైన అంతర్జాతీయస్వభావముంది. వర్గ పోరాటం ఇందుకు ప్రధానవాహిక. సంఘసంస్కరణ జాతీయోద్యమ సాహిత్యాలకన్నా అభ్యుదయ సాహిత్యోద్యమానికి విస్కృతి ఎక్కువ. మార్చిజానికున్న అంతర్జాతీయ స్వభావాన్ని జీర్ణం చేసుకోలేనివాళ్ళు అది విదేశీసిద్ధాంతమని ప్రచారం చేస్తుంటారు. **1933** నుంచి మొదలైన అభ్యుదయ సాహిత్యోద్యమ చరిత్ర ఎంత ఉన్నతమైందో మీరు ప్రీవియన్ తరగతిలో "ఆధునికాంధ్రసాహిత్యవికాసం" లో చదువుకున్నారు. గతతార్కిక చారిత్రక భౌతికవాదం ఆధారంగా వచ్చిన అభ్యుదయసాహిత్యం ప్రపంచమానవులందరిని గురించిన సాహిత్యం, విమర్శనాత్మక వాస్తవికత సామ్యవాద వాస్తవికత అని రెండుభాగాలుగా వచ్చిన అభ్యుదయసాహిత్యానికి నిర్దిష్టమైన ప్రాపంచిక దృక్పథం, విస్తృతి, ఉద్యమస్ఫూర్తి ఉన్నాయి గనక ఈ సాహిత్యం నిస్సందేహంగా ఉద్యమ సాహిత్యమే. అందుకే గోర్కీ, చెహోవ్, ప్లెఖనోవ్, మయకోవస్కి వంటి వాళ్ళు, ప్రేంచంద్, కిషన్ చందర్ వంటి వాళ్ళు

తెలుగువాళ్ళయ్యారు. మహాప్రస్థానం, తెలంగాణా, వజ్రాయుధం, త్వమేవాహం వంటి కావ్యాలు, అసంఖ్యాకమైన పాటలు, ప్రజల మనిషి, గంగు, మృత్యుంజయులు, సింహగర్జన, మృత్యువునీడల్లో చదువు, మంచిచెడు, వంటి నవలలు, కొడవటిగంటి, శారద, పెద్దిభొట్ల, వట్టికోట ఆళ్వారా స్వామి, దాశరథి రంగాచార్య వంటి వాళ్ళ కధలు, మా భూమివంటి నాటకాలు, అభ్యుదయ సాహిత్యోద్యమ శిఖరాలుగా నిలిచాయి. శ్రమైక జీవనసౌందర్యకీర్తనను అభ్యుదయసాహిత్యం తెలుగులోకి తీసుకొచ్చింది. శ్రీశ్రీ "మానవుడా" కవిత అభ్యుదయ సాహిత్యం లోని అంతర్జాతీయతకు నిదర్శనం.

అంతర్జాతీయంగా కమ్యూనిజంలో వచ్చిన చీలిక, అందులో భాగంగా భారతదేశ కమ్యూనిస్టుపార్టీలో చీలిక, **1955** తర్వాత భారతదేశ ఆర్థికరాజకీయ పరిస్థితుల్లో వచ్చిన పరిణామాలు ఈనేపథ్యంలో పశ్చిమ బెంగాల్లోని డార్జిలింగ్ జిల్లాలోని నగ్బల్సరీ గ్రామంలో మొదలైన సాయుధపోరాటం ప్రేరణగా ఆంధ్రప్రదేశ్లో శ్రీకాకుళం ఆ తర్వాత దండకారణ్యం, ఉత్తర తెలంగాణాలో వచ్చిన ఉద్యమం విప్లవసాహిత్యోద్యమానికి నేపథ్యం. మొదటి తెలంగాణా పోరాటం **1946** నుండి సాయుధ పోరాటంగా మారింది. అదే ఆ తర్వాత శ్రీకాకుళ, ఉత్తరతెలంగాణాలకు విస్తరించింది. ఈ పరిణామాలు వచ్చేసరికి మావో ఆలోచనావిధానం కలిసింది. దీనిని సమర్థిస్తూ వస్తున్నది విప్లవ సాహిత్యం. **1970** జూలై **4**న ఏర్పడిన విరసం ఉద్యమస్ఫూర్తితో సాహిత్యసృష్టి చేస్తున్నది. తొలితెలంగాణా పోరాటంలో భూవిముక్తి పోరాటంగా వెట్టి వ్యతిరేకపోరాటంగా సాగిన ఉద్యమం, ఇప్పుడు భూవిముక్తితో పాటు, కార్మికోద్యమంగా, గిరిజనపోరాటంగా, ఇటీవల సామ్రాజ్యవ్యతిరేకపోరాటంగా విస్తరించింది. అందువల్ల విప్లవోద్యమంలోను స్థానికస్వభావంతో పాటు అంతర్జాతీయ స్వభావాన్ని నిలుపుకుంటున్నదని చెప్పాలి. విప్లవసాహిత్యంలోను ఇదే కనిపిస్తుంది. ప్రజాస్వామిక విప్లవసాధన లక్ష్యంగా సాగే ఉద్యమస్ఫూర్తిగా వస్తున్న విప్లవసాహిత్యం సాహిత్యోద్యమమే. నూతన

"యిప్లవం యాడుందిరా

ఆడనే నీకడుందిరా గూడుంది రా" అంటున్నది శ్రీశ్రీ మరో ప్రస్థానం. "మంటలచేత మాట్లాడించి

రక్తంచేత రాగాలాపన చేయిస్తాను" అన్నది కూడా శ్రీశ్రీ వ్యాసమే.

విప్లవసాహిత్యంలో కవిత్వం వచనంగానూ, పాటగానూ విస్తరించింది. జననాట్యమండలిపాటలు విప్లవకవిత్వోద్యమాన్ని బలోపేతం చేశాయి. పోరాటంలో

మరణించినవాళ్ళ స్మృతికవితలు విప్లవకవిత్వంలోప్రత్యేకపాయగా ఏర్పడ్డాయి.. కాళీపట్నం రామారావు, రావిశాస్త్రి, భూషణం అల్లంరాజయ్య, తుమ్మేటి రఘోత్తమరెడ్డి,చెరబండరాజు, బిఎస్ రాములు, కార్మిక, అప్పల్నాయుడు, గౌరునాయుడు వంటివాళ్ళు రాసిన కథలు, నవలలు,చెరబండరాజు, గద్దర్ వంటి వాళ్ళ పాటలు, శ్రీశ్రీ, శివసాగర్, వరవరరావు, కె. శివారెడ్డి, నందిని సిధారెడ్డి ఛాయారాజ్,ఆశారాజు, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, హెచ్చార్కె విమల వంటి వాళ్ళ కవితలు విప్లవ సాహిత్యోద్యమ విరాట్సరూపాన్నిఆవిష్కరిస్తున్నాయి. ఇరవయ్యో శతాబ్దమంతా సాగిన మహిళోద్యమాల ఫలితంగా మహిళాలోకంలో ఎన్నో మార్పు లొచ్చినా, **1975** నాటి అంతర్జాతీయ మహిళా సంవత్సరం, **1976-85** అంతర్జాతీయ మహిళా దశాబ్దాల నిర్వహణ తర్వాత తెలుగుల స్త్రీవాద సాహిత్యం బలంగా వచ్చింది, అంతకు ముందు మహిళలు సాహిత్యసృష్టి చేసినా, అది సంఘసంస్కరణ జాతీయోద్యను అభ్యుదయ విప్లవసాహిత్యాల్లో భాగంగా వచ్చింది. **1985** ప్రాంతాల నుంచి వస్తున్న శీవాద సాహి ఉద్యమమౌతుందా **?** కాదా అన్నది ప్రశ్న. పాశ్చాత్య దేశాల్లో ఎప్పటినుండో నడుస్తున్న మహాకోద్యమాలు భారతదేశాంలో కూడా ప్రవేశించి **1985** తర్వాత ఉద్యమరూపం సంతరించుకున్నాయి. ఉద్యమమనగానే రాజకీయధికారమ అభిప్రాయంతో చూస్తే మహిళోద్యమానికి చాలా పరిమితులున్నాయి. పునరుత్పత్తిహక్కు, పురుషాధిక్యతావ్యతిరేకం వంటి ఆశయాలతో నడుస్తున్న మహిళోద్యమానికి రాజకీయస్వభావం లేనట్లనిపిస్తుంది. పురుషప్రపంచంనుండి తమను తాము రక్షించుకొనే పరిమితికే లోనైనట్లు అనిపిస్తుంది. ఇటీవల చట్ట సభల్లో విద్యా ఉద్యోగరంగాల్లో సారాలమ్మకం లాంటి దుష్ట సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో మహిళోద్యమం రాజకీయస్వరూపం. సంతరించుకుంటున్నది. ఇప్పటి దాకా వచ్చిన సాహిత్యంలో మహిళలు రాజ్యాధికార వాంఛ ప్రకటించిన దాఖలాల లేకపోయినా భవిష్యత్తులో ఆ పరిణామం వస్తుంది. అందువల్ల మహిళాసాహిత్యం ప్రస్తుతం ఒక ధోరణి అనిపించినా. ఆ ధోరణికి అనేక మహిళా సంఘాల వెన్నుదన్ను ఉన్నది గనక ఆ సాహిత్యాన్ని కూడా ఉద్యమ సాహిత్యాంగానే గుర్తించాలి.

దళితసాహిత్యం నిస్సందేహంగా ఉద్యమసాహిత్యమే, మహాత్మపూలే, నారాయణగురు, డా.బి.ఆర్. అంబేద్కర్. పెరియార్ ల ఆలోచనావిధానం పునాదిగా గలిగి దళితబహుజనుల రాజ్యాధికారం లక్ష్యంగా వస్తున్న సాహిత్యం నిస్సందేహంగా ఉద్యమసాహిత్యమే అవుతుంది. నీలిమేఘాలు, నడిచేగాయాలు, ఇక్కడ కురిసిన వర్షం ఎక్కడి మేఘానిది వంటి కవితాసంకలనాలు స్వేచ్ఛమానవి, ఆకాశంలో సగం, వంటి నవలలు, రాజకీయ కథలు, ప్రయోగం, , శత్రుస్పర్శ, సాల భంజిక, ముక్తవంటి కథాసంకలనాలు స్త్రీవాదసాహిత్యోద్యమానికి నిదర్శనలు కాగా, చిక్కనవుతున్నపాలు, పదునెక్కినపాట ప్రవహించేపాట, పంచమవేదం, పాదముద్ర, మిరేవుట్లు, గుండెడప్పు, వెలివాడవంటి కవిత్వసంకలనాలు. అస్పృశ్యగంగ, మల్లెమొగ్గల గొడుగు, మాదిగోడు, మావూరి మైసమ్మ

ఎదురుచూపు వంటి కథా సంపుటాలు, పంచనుం కక్క, మాదిగపల్లె, ఎల్లి వంటి నవలలు దళితసాహిత్యోద్యమానికి మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి.

భావకవిత్వం అనుభూతికవిత్వం దిగంబర కవిత్వం మైనారిటీ సాహిత్యం వంటివి బృందసాహిత్యధోరణులుగానే మిగిలిపోయాయి. భావకవిత్వం కేవల కవిత్వోద్యమమేనని, అది ఆంగ్లంలోని కాల్పనిక కవిత్వప్రభావంతో మాత్రమే తెలుగులోకి వచ్చిందని, దానికి భారత దేశంలో సామాజిక పునాది లేదని, అదికోరుకునే స్వేచ్ఛ వ్యక్తి స్వేచ్ఛతప్ప సామాజికసమిష్టిస్వేచ్ఛ కాదని అత్యధికులైన తెలుగు సాహితీపరుల అభిప్రాయం. భావకవిత్వం స్త్రీవ్యక్తిత్వాన్ని గుర్తించడంలో, స్త్రీపురుషసంబంధాలలో అమలినత్వాన్ని ప్రతిపాదించడంతో మొదలై చివరికి స్త్రీని ఒక అమూర్తపదార్థం చేసేస్థితికి చేరుకొంది. ఆంగ్లంలోని 'పాస్టరల్' కవిత్వ ప్రభావంతో తెలుగులో కర్షక సాహిత్యంవచ్చినా అది ఒక ఉద్యమస్థాయికి, చేరలేదు. వెనకటి సాహిత్యంలోంచి సంక్రమించిన భక్తిని భావకవిత్వం చేర్చుకొంది.

ఈ సంఘసంస్కరణ జాతీయోద్యమ కవిత్వాలను భావకవిత్వంలో భాగాలుగా చూడడం అశాస్త్రీయమని తేలిపోయింది. అందువల్ల భావకవిత్వం ఒక కవిత్వ ధోరణి గానే మిగిలిపోయింది. అనుభూతికవిత్వం భావకవిత్వానికి కొనసాగింపే. దానికి సమిష్టి స్వభావం లేదు. అలా అది కూడా ఒక ధోరణిగానే గుర్తింపుపొందింది. 'చేతనావర్తం' అనే ఒక సంకలనం పెద్ద ఉద్యమంగా ప్రచారం జరుగుతోంది గాని సమాజంలో దాని గుర్తింపే అదొక కవుల బృందగానమని నిరూపించింది. అందులో సామాజిక స్వభావమున్నా దానికొక వ్యవస్థ స్వప్నంగా ఉందా అన్నది సందేహం.

దిగంబరకవిత్వం నిజానికి ఒక తరం కవిత్వంగా కె.కె. రంగానాథాచార్యులు నిర్ధరించారు. బ్రిటన్లో ఏంట్రీ యంగ్మెన్, అమెరికాలో బీట్నిక్కులు, గ్రేజన్ రేషన్, బెంగాల్లో ఆకలితరం వంటి తిరుగుబాటు ధోరణులు ఒకేకాలంలో వచ్చినా, వాటితో పాటే దిగంబరకవిత్వం వచ్చినా ఇవి ఉద్యమాలు కావని ఒక తరం కవితలని అన్నారు. రంగనాథాచార్యులు. తమదొక తరం అని దిగంబర కవులే చెప్పుకున్నారు. నాలుగేళ్ళలో మూడుసంపుటాలు తెచ్చిన దిగంబర కవులదీ తరం కవిత్వం అవుతుంది. వర్తమానసమాజానికి షాక్ ట్రీట్మెంట్ ఇచ్చే ఒక చారిత్రకభూమిక దిగంబరకవిత్వం నిర్వహించిన సాహిత్యోద్యమానికి అవసరమైన లక్షణాలు లేక పోవడంవల్ల దిగంబరకవిత్వం ఒక్క తరం కవిత్వమేనని భావింపవచ్చు. అయితే ఇది విప్లవకవిత్వానికి పూర్వరంగంగా ఉపయోగపడిందనే వాస్తవాన్ని సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం

మరవకూడదు. కాని దిగంబరకవులుమాత్రం ప్రత్యామ్నాయ సామాజికవ్యవస్థను ప్రతిపాదించినట్లు లేదు. బాబ్రీమసీదు కూల్చివేతతో మొదలైన మైనారిటీ ప్రజలు అభద్రతా భావనలోంచి పుట్టుకొచ్చిన జల్లావంటి కవితలు, కొన్నికథలు భారతదేశసాంస్కృతికజీవితంలోని అందోళనకు అద్దంపడుతున్నా, అవి ఉద్యమస్థాయికి ఇంకా ఎదగలేదు.

పాశ్చాత్యదేశాల్లో మొదటి ప్రపంచయుద్ధానికి టుగా ఆధునికత పేరుతో వచ్చిన సింబాలిజం, ఫ్యూచరిజం, క్యూబిజం, ఇంప్రెషనిజం, ఎక్స్ ప్రెషనిజం, డాడాయిజం, సర్రియలిజం మొదలైన కొన్ని ఉద్యమాలు భారతదేశానికి బట్వాడా అయినా అవి అనామక ధోరణులుగా మిగిలిపోయాయి, ఉన్నంతలో అస్తిత్వవాదం. (ఎగ్జిస్టెన్షియలిజం) అధివాస్తవికవాదం (సర్రియలిజం) ప్రతీక వాదం (సింబాలిజం) చైతన్య స్రవంతి తెలుగులో కొంత ఆదరణ పొందినా అవి కేవలం వాదాలుగా ప్రయోగాలుగానే మిగిలి పోయాయి.

సాహిత్యోద్యమాలకు లేదా ఉద్యమాసాహిత్యాలకు ప్రణాళికలుంటాయి. అవి సామాజిక ప్రణాళికలు. అవి పురోగామి ప్రణాళికలు, తిరోగామి ప్రణాళికలుకావచ్చు. అసలు ప్రణాళికలే లేనివి ధోరణులుగానే మిగిలి పోతాయి. ఆధునికకాలంలో వచ్చిన పౌరాణిక చారిత్రిక సాహిత్యం పరిమాణంలో చిన్నదేమీకాదు. ఇది సంఘసంస్కరణ కాలంనుండి నేటి దాకా వస్తూనే ఉంది. దీనికి నవ్యసంప్రదాయసాహిత్యం అని పేరుపెట్టబడింది. సంప్రదాయాన్ని వర్తమానకాలంలో కొనసాగించడం గత వైభవసంకీర్తనం, గతపునరుద్ధరణ లక్ష్యాలుగా గల ఈ సాహిత్యానికున్న పురోగామిస్వభావ మెంత అన్నది ప్రశ్న. దీనికి కాలవిస్తృతి ఉన్నదిగాని సామాజికవిస్తృతిలేదు. అందువల్ల ఇది కూడా ఒకధోరణిగానే అనిపిస్తుంది.

చిన్న ప్రశ్నలు

. ఉద్యమం అంటే ఏమిటో వివరించి మీకు తెలిసిన సామాజిక ఉద్యమాన్ని పరిచయం చేయండి.

2. ధోరణిని నిర్వచించి వివరించండి**?**

3. భావకవిత్వం ఉద్యమమా **?** ధోరణా **?** నిగ్గు తేల్చండి. **4.** విప్లవసాహిత్యం ఉద్యమమా **?** ధోరణా **?** స్పష్టం చెయ్యండి.

పెద్ద ప్రశ్నలు

1. ఉద్యమం, ధోరణి, విప్లవం, వాదం వంటి మాటలు తెలుగుసాహిత్యంలో వాడబడుతున్న తీరును పరిశీలించి వాటి మధ్యగల భేదసాదృశ్యాలను తెలపండి. **2.** ఉద్యమాన్ని నిర్వచించి తెలుగు సాహిత్యంలోని ఉద్యమాలతో సమన్వయం చెయ్యండి.

3. సాహిత్యంలో ధోరణులను నిర్వచించి తెలుగుసాహిత్యధోరణులకు అన్వయించండి. సంప్రదించవలసిన గ్రంథాలు ::

1. నారాయణ రెడ్డి, సి.

ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు,

2. నారాయణ రావు, వెల్చేరప్రయోగాల

తెలుగులో కవితా విప్లవాల స్వరూపం

: ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు

3. రంగనాథాచార్యులు, కె.కె. (సం)

సాహిత్యం-మౌలిక భావనలు

4. శివశంకర్, పాపినేని

5. మందేశ్వరరావు, వడలి

: నూరేండ్ల సాహిత్యంలో కొన్నిధోరణులు, దృక్పథాలు

6. రవి, తెలకపల్లి(సం)

సాహిత్య సంఘాలు -ధోరణులు

7. పినాకపాణి, చెంచయ్య, వేణుగోపాల్, ఎన్. (సం)

: సాహిత్య ధోరణులు - విప్లవదృక్పథం

సాహిత్య తత్వం

9. సుదర్శనం, ఆర్.ఎస్.

సాహిత్య నేపథ్యం.

10. భూమయ్య అనుమాండ్ల **1.** వ్యాస భారతి

పాఠం **- 03:** సాహిత్యం సంప్రదాయం, ప్రయోగం; సమకాలీనత, ఆధునిక

2.3.0 0:

NOTES

ఈ పాఠంలో రెండు ముఖ్యమైన సాహిత్యభావనల్ని గురించి మీకు అవగాహన కలిగించడం ఉద్దేశం అవి సంప్రదాయం, ప్రయోగం అంటే ఏమిటి ? అవి సాహిత్యంలో ఎలా ఉంటాయి ? 2. సమకాలీనత, ఆధునిక అంటే ఏమిటి ? అవి సాహిత్యంలో ఎలా ఉంటాయి ? ఇవి రెండూ రెండు భావసంపుటులు. మొదటి సంపుటిలో ఒకదాని తర్వాత ఒకటి వస్తాయి. మొదటి దాన్ని సంస్కరిస్తూగాని, లేదా దానిని తిరస్కరిస్తూ, m రెండవది వస్తుంది. రెండవ దానిలో ఒకే కాలంలో రెండూ ఉండవచ్చుగాని, రెండూ విరుద్ధాంశాలు మొదలై గతకాలపు అవశేషంగా మిగిలిపోగా, రెండవది గతాన్ని ధిక్కరిస్తూ వస్తుంది. ఈ వాస్తవాలను వివరించడమే పాఠంలో ఉద్దేశం.

2.3.1 ఉపోద్ఘాతం :

సమాజం ప్రతికాలంలోను తన ఉనికి కోసం, మనుగడ కోసం కొన్ని విలువల్ని, కొన్ని ఆచారాలను నితులను జీవనవిధానాన్ని రూపొందించుకుంటుంది. వాటిని ఆచరణలో పెడుతుంది. ఈ విధానాన్ని ఆయాకాలాల్లోని జనసమూహం నిర్ణయిస్తుంది. అలా జనసమూహం నిర్ణయించడానికి ఆయా కాలాల్లో ఉండే మానసంబంధాలే ఆధారమౌతాయి. * ఒకసారి ఏర్పడిన జీవన విధానం కొంతకాలం అప్రతిహతంగా కొనసాగుతుంది. అలా అది సంప్రదాయంగా రూపుదిద్దు కొంటుంది. ఒకసారి రూపొందించుకున్న సంప్రదాయంలో మానవజాతి కొంతకాలం మనుగడ సాగించిన తర్వాత ప్రజల అవసరాలలో అభిరుచులలో మార్పులు వస్తాయి. అప్పటి దాకా కొన సాగిన జీవన విధానంలో యథాతథంగా బ్రతకలేని పరిస్థితి ఏర్పడుతుంది. సమాజంలో కొత్త కొత్తగా పుట్టుకొచ్చే సామాజిక వర్గాలకు అది యధాతకంగా అన్వయించదు. అప్పుడు ఆ వర్గాలు మార్పును కోరుకుంటాయి. అందుకోసం ప్రయత్నిస్తాయి. ఆ ప్రయత్నాలు ఫలితమే ప్రయోగం. సమాజంలో గుణాత్మకమైన మార్పులు వచ్చినప్పుడు గత కాలంలో ఏర్పరచుకున్న సంప్రదాయం 'ఇక ఏ మాత్రమూ పనికి రాని స్థితికి చేరుకుంటుంది. అప్పుడు కొత్త విలువలు, విశ్వాసాలు జీవన విధానం అవసరమౌతాయి. గతాన్ని పూర్తిగా తిరస్కరించి కొత్త జీవన సంప్రదాయాన్ని నిర్మించుకోవలసి వస్తుంది. ఇదికూడా ప్రయోగమే. మొదటి ప్రయోగం సంప్రదాయాన్ని కాలానుగుణంగా సంస్కరించుకుంటే రెండవ ప్రయోగం పాత సంప్రదాయాన్ని పూర్తిగా ధిక్కరించి కొత్త సంప్రదాయాన్ని నిర్మిస్తుంది. అయితే ఏ కాలంలోనూ ఏ సంప్రదాయమూ లేకుండా సమాజం మనుగడ సాగించలేదన్నది వాస్తవం.

ఒక కాలంలో నివసించే ప్రజలంతా సమకాలికులౌతారు. వాళ్ళలో కొందరు గతంమీద. ఉంటారు. "గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్" రేపటికన్నా నిన్ననే మేలు అంటూ

ఉంటారు. మరి కొందరు గతకాలం మీద విమర్శనాత్మక దృష్టి కలిగి "మంచి గతమున కొంచెమేనోయ్" నిన్నటి కన్నా ఇవాళ, ఇవాళ్టి కన్నా రేపు మేలు అంటూ ఉంటారు. ఈ రెండు రకాల వాళ్ళూ సమకాలికులే. కాని వీళ్ళలో మొదటి రకం వాళ్ళు సమకాలికులే గాని ఆధునికులు కారు. రెండో రకం వాళ్లు సమకాలికులు కావడమేగాక ఆధునికులు కూడా అవుతారు. అంటే ఒక కాలంలో జీవిస్తూ వెనక చూపు గలిగిన వాళ్ళు సమకాలికులు, సంప్రదాయవాదులు అవుతారు ముందుచూపు గలిగిన వాళ్లు సమకాలికులు ఆధునికవాదులు అవుతారు. మొదటి రకం వాళ్ళను తిరోగమనవాదులని, రెండో రకం వాళ్ళను పురోగమనవాదులు అని కూడా అనవచ్చు.

ఈ అవగాహనతో సాహిత్యంలో సంప్రదాయ ప్రయోగాలు, సమకాలీనత ఆధునికతలు ఎలా ఉంటాయో అర్థం చేసుకుందాం.

2.3.2 సాహిత్యం: సంప్రదాయం, ప్రయోగం :

సంప్రదాయం, ప్రయోగం- ఈ రెండూ విడదీయ రాని రెండు జీవన పార్శ్వాలు, ఈ రెండు సమాజానికి రెండు అవసరాలు. సంప్రదాయపునాది పై నుంచి సమాజం పురోగమిస్తుంది. ఏ సంప్రదాయమూ లేకుండా మానవుని అనేక పోరాటాల ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని ముందుకు తీసుకుపోలేదు. అలాగే అభివృద్ధిని, మార్పును తిరస్కరించిన సంప్రదాయం నిలవదు. పరిణామ శీలమైన, మార్పును సహించే స్వీకరించే సంప్రదాయం మాత్రమే ఆంగ్లంలో ని **'Tradition'** అనే మాటకు సమానార్థకంగా తెలుగులో 'సంప్రదాయం' అనే మాటను వాడుతున్నాం. అలాగే **'Experiment'** అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా తెలుగులో 'ప్రయోగం' అనే మాటను వాడుతున్నాం. మన పూర్వికులనుండి వారసత్వంగా సంక్రమించినది సంప్రదాయం. దానిని మన అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడం ప్రయోగం, గతం నుంచి వర్తమానానికి అందే జీవనసారం సంప్రదాయం.

"అంత కడివెడు పాలపై

NOTES

ఆధునికం

ఒక్కింత మీగడ పేరినట్లుగ

మనకు మిగులు గతములోపలి మంచి

అది సంప్రదాయము" అన్నారు డా. సి. నారాయణరెడ్డి.

"Tradition has to do with the past and commonly conceived as the influence of the Past on the present" అని సంప్రదాయాన్ని నిర్వచించారు. వ్యాలిస్ (**Wallis : Introduction to Sociology)** అంటే సంప్రదాయం గత కాలానికి సంబంధించినది. వర్తమానం మీద గతప్రభావమే సంప్రదాయమని భావింపబడుతున్నదని అర్థం. ప్రతిమనిషి శరీరంలోను, అతని పూర్వికుల రక్తం జీవలక్షణాలు అంతర్గతంగా ఉంటాయి. ప్రతికుటుంబంలోను వంశపారంపర్యంగా వచ్చే కొన్ని లక్షణాలు ఉంటాయి. వీటిని తర్వాతి తరాల వాళ్ళకు అందజేస్తూ పోతుంటారు. ఇది సంప్రదాయం. ఒక వ్యక్తిని పలకరించడం మొదలు కొని జీవితంలోని సమస్తవిషయాలు సంప్రదాయంలో ఒదిగి పోతాయి. సాధారణంగా సంప్రదాయ వాది అంటే గతాన్ని అభిమానిస్తూ బతికే వ్యక్తి అని ఇవాళ ఉన్న అర్థం. ప్రాచీన భావజాలాన్ని పలవరించే వ్యక్తిని సంప్రదాయవాది అనడం పరిపాటి. మార్పును ఆహ్వానించని వాళ్ళను, ద్రవించే స్వభావం లేని వాళ్ళను సంప్రదాయవాదులని అంటుంటాం. సంప్రదాయాన్ని ఇంకా అనేక రకాలుగా వాడుతుంటాం. పాశ్చాత్య సంప్రదాయమని, ప్రాచ్య సంప్రదాయమని అంటాం. అంటే సంప్రదాయానికి ఎల్లలున్నాయని అర్థం.. ప్రాచీన సంప్రదాయం, ఆధునిక సంప్రదాయం అనివ్యవహరిస్తుంటాం. సంప్రదాయానికి కాలస్వభావముందని అర్థం. పురోహితసంప్రదాయం, వ్యవసాయసంప్రదాయం అని అంటుంటాం. సంప్రదాయానికి వృత్తి స్వభావముందని అర్థం. సాహిత్యంలో ఇతిహాససంప్రదాయం, కావ్యసంప్రదాయం, శతకసంప్రదాయం వంటి మాటలు వాడుతుంటాం. సంప్రదాయానికి ప్రక్రియాగుణం ఉందని అర్థం. ఇలా సంప్రదాయం అనేమాట చాలా విస్తృతంగా ఉపయోగింపబడుతున్నది. "మానవుని జీవితములోని సమస్తాంగములయందు సంప్రదాయము పూసలలో దారమువలె నుండును. జాతి జీవితసౌధమునకది పునాది వంటిది. సత్ సంప్రదాయమెల్లప్పుడు జీవనది వలె ప్రవహించుచుండును. సాంఘిక జీవన క్షేత్రమున గాని, మానవుని వ్యక్తిగతమైన బ్రతుకు బాటలో గాని, సాహిత్యాది రంగముల యందుగాని సంప్రదాయమే ప్రబల శక్తిగా పనిచేయును." అని వివరిస్తూ డా.సి. నారాయణ రెడ్డి గారు "గతమను తల్లి వర్తమానమను శిశువునకిచ్చు స్తన్యమే సత్సంప్రదాయము" అని నిర్వచించారు. (ఆధునికాంధ్ర కవిత్వము : సంప్రదాయములు, ప్రయోగములు).

సంప్రదాయం మానవజీవితానికి అనివార్యమైనదైనా, వర్తమానానికి సరిపడని దానిని వదులుకోవడానికి ఎప్పుడైనా సిద్ధంగా ఉండాలి. వంశపారంపర్యంగా వచ్చిందని గతాన్ని యథాతథంగా వర్తమానానికి అన్వయించాలనుకోవడం అశాస్త్రీయం. సంప్రదాయాన్ని హేతుబద్ధమైన ఆలోచనతో, చారిత్రదృక్పథంతో వర్తమాన జీవితమనే ఒరపిడిరాయి. మీద పరీక్షించి, పరీక్షకు నిలిచిన దానినే స్వీకరించాలి. అలా కాకుండా గతమంతా గొప్పదే అని కొగిలించుకోవడం మురికినీళ్ళు ముఖాన చల్లుకోవడమే అవుతుంది. గతమనే నీటిని వడపోతబట్టి మురికిని వదిలి పెట్టి, తేరిన నీళ్ళను తాగితే ఆరోగ్యంగా ఉంటాయి. లేకుంటే జబ్బుల పాలవుతాం. టి.ఎస్. ఇలియట్ **"Novelty is better than repetition" - Tradition and Individual talent** అనే గ్రంథంలో (చూ. డా.సి. నారాయణ రెడ్డి ఆధునికాంధ్ర కవిత్వము: సంప్రదాయములు, ప్రయోగములు) సంప్రదాయం జీవనది వంటిది. నేలస్వభావాన్ని బట్టి నదీ జలాల రుచి. మారుతూ ఉంటుంది. ఒకే నదిలో రెండుసార్లు స్నానం చేయ్యలేనట్లే ఒకే సంప్రదాయంలో ఎల్లకాలం బ్రతకడం సాధ్యంకాదు.

మొదటివి

తులను

తర్వాత

తరంగా

యత్నాల

కూరా

కూడా

వుతారు.

కి రెండు

మానవుడు

మార్పును

| స్థలకాలాలను బట్టి సామాజిక అవసరాలను బట్టి సంప్రదాయాలు మారడం సహజం, అనివార్యం. ఈ మార ప్రయోగం ప్రయోగానికి నిలవని సంప్రదాయం విస్మరణీయమే కాదు, విసర్జనీయం కూడా. మార్పును సహించ

రొమ్ములు గుద్దుకోవడం అవివేకం.

NOTES

అవస

కాద

తిర

ఉనా

Ind

ex

భా

చ

మనగలిగినదీ.

కాలానికి నిలబడగలిగినదీ వద్దన్నా పోదు.

మరణించిన అవ్వనగలు

మన కాలేజీ అమ్మాయి ఎంతపోరినా పెట్టుకోదు.

యుగయుగానికీ స్వభావం మారుతుంది. అగుపించని ప్రభావానికి లొంగుతుంది.

అంతమాత్రాన మనని మనం చిన్నబుచ్చు కొన్నట్లు ఊహించకు మన వేషం మన భాషా మన సంస్కృతీ

ఆదినుండీ ద్రవిడ బర్బర యవన తురుష్కహరాణులనుండీ ఇచ్చినదీ పుచ్చుకున్నదీ ఎంతైనా ఉన్నదనీ.

అయిదుఖండాల మానవ సంస్కృతి

అఖండ వసుధైక రూపాన్ని ధరిస్తోందనీ

భవిష్యత్ సింహద్వారం

తెరుస్తోందనీ

గ్రహించలేరు పాపం వీరు

ఆలోచించ లేని మంచివాళ్ళు

ఏదేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిర బిందువు

నైక నదీ నదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు" **(**బాలగంగాధర తిలక్ **!** మనసంస్కృతి **-**అమృతం కురిసిన రా**(**తి**)** సమాజంలో సంప్రదాయ ప్రయోగా ఆవశ్యకతను అనివార్యతను ఈ కవిత స్పష్టం చేస్తున్నది**.**

ఒక సంప్రదాయంతో యథాతథాంగా సుదీర్ఘకాలం జీవించడానికి వీలు కలిగినప్పుడు సమాజం కాలానికి అనుగుణంగా సంప్రదాయాన్ని మార్చుకుంటుంది. జీవితంలో ప్రయోగం లేకుండా ప్రగతి సాధ్యంకాదు. అతిప్రాచీన మానవుడు సంచారజీవి. అలా బ్రతకడం ఒకప్పుడు సంప్రదాయం. ఆ తర్వాత స్థిరజీవితాన్ని గడపడం నేర్చుకున్నాడు. అది ప్రయోగం. స్థిరజీవితంలో కూడా చెట్టు తొర్రల్లో కొండ గుహల్లో జీవించే దశ ఒకటి కాగా ఇల్లు నిర్మించుకున్న దశ మరొకటి అని శాస్త్రజ్ఞులు చెబుతారు. ఒకప్పుడు మనిషి పచ్చిమాంసం తినేవాడు. అప్పటి కది సంప్రదాయం ఆ తర్వాత మాంసాన్ని కాల్చుకొని తినడం నేర్చుకున్నాడు. అప్పటికది ప్రయోగం. ఆ తర్వాత అదే సంప్రదాయమైందన అటుపిమ్మట మాంసాన్ని ఉడకబెట్టుకొని తినడం నేర్చుకున్నాడు. అప్పుడది ప్రయోగం. ఒకప్పుడు మనిషి నగ్నంలో తిరిగేవాడు. ఆ తర్వాత ఆకులుమొలకు చుట్టుకున్నాడు. అటు పిమ్మట బట్ట కనిపెట్టాడు. ఇలా మనిషి నిన్నటి క ఇవాళ, నేటికన్నా రేపు సుఖంగా

అందంగా బ్రతకడానికి ప్రయత్నం చేస్తూ వస్తున్నాడు. అంటే సంప్రదాయం నిరంతరం ప్రయోగాలకు లోనవుతూ వస్తున్నదన్నమాట.

సంప్రదాయ ప్రయోగాలు మానవసమాజ జీవలక్షణాలు గనుకనే అనేక వ్యవస్థలు, అనేక భావజాలాలు, అ మతాలు, అనేక వృత్తులు, వ్యాపకాలు ఉనికిలోకి వచ్చాయి. లేకపోతే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుండే సమాజం. మానవ జాతి ఉద్భవించి నప్పటి నుంచి మనిషి చేతులు ఆయుధాలు కావడం, రాయి ఇనుము రో వంటివి కనుగొనడం, గణవ్యవస్థ, రాచరిక భూస్వామ్యవ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థ, సామ్యవాద వ్యవస్థలు ఏర్పడు కూలిపోవడం - ఇవన్నీ సంప్రదాయ ప్రయోగఫలితాలే. స్త్రీపురుషభేదం తెలియని దశ నుండి స్త్రీ పురుష భోగ దశకు అక్కడ నుండి వివాహ దశకు స్త్రీపురుష సంబంధాలు చేరడం కూడా అంతే. వ్యవసాయానికి బట్టలు తయారీకి * ప్రతివృత్తికీ ఒక చరిత్ర ఉంది. ఆ చరిత్ర కాక గమనం (గతి) ఉంది. ఆ గమనానికొక రీతి ఉంది. చరిత్ర, గతి, రీతి - ఇవి సంప్రదాయప్రయోగాల సంబంధాలే అవుతాయి. **600-**

సాహిత్య విమర్శ--

NOTES

ప్రయోగా

సామాజిక జీవితంలో సంప్రదాయ ప్రయోగాలున్నట్లే సాహిత్యంలోను అవి ఉంటాయి. ప్రయోగాలు లేకపోతే సాహిత్యంలో నేటి వైవిధ్యం ఉండేదికాదు. **"Tradition in literature, as in any other field of human activity, is a set of opinions and values consolidated at a given point of time, based on accumulated experience and usage and held sacrosanct. As for experiment, it is important that we do not view it in its narrow sense of effecting changes in the external form and technique only, but as a dialectical process which, under the impact changing social needs, questions the validity of the hither to- held opinions and values and revolts against them to usher in new ones to serve the changing needs. And in order to achieve what it wants, it adapts new stylistic devices at the level of form and technique" (S. Balu**

Rao - Tradition and Experiment in Indian Literature: Indian Literature - March, April 1989)

"మానవాచరణలోని ఇతర రంగాలలో లాగే, సాహిత్యంలో కూడా నిర్దిష్టకాలపరిమితిలో సంపాదించిన అనుభవం మీద ఆధారపడి రూపొందిన విలువలు ఆలోచనల మొత్తమే సంప్రదాయమనబడుతుంది. ప్రయోగాన్ని హ్రస్వదృష్టితో చూచి కేవలం రూపపరంగా లేదా శిల్పపరంగా వచ్చే మార్పుగా మాత్రమే భావింపరాదు. ప్రయోగాన్ని సామాజిక అవసరాల ప్రభావంతో స్థిరపడిన ఆలోచనలను విలువలను ప్రశ్నిస్తూ, భవిష్యత్ అవసరాల కోసం వాటి మీద తిరుగుబాటు చేసే ఒక గతి తార్కికక్రమంగా అర్థం చేసుకోవాలి" అని డా. బాలు రావు అభిప్రాయం.

సంప్రదాయం మీద జరిగే ప్రయోగాలు రెండు రకాలుగా ఉంటాయి. **1.** సంప్రదాయమూలాలను ఛేదించకుండా కాలానుగుణంగా వ్యవస్థలో పుట్టే నూతన అవసరాలను దృష్టిలో పెట్టుకొని జరిగే ప్రయోగం (దీనిని ప్రయోగం కాదంటారు డా. బాలురావు. అది వేరే విషయం). **2.** ఒక సంప్రదాయాన్ని పూర్తిగా ధిక్కరించి నూతన సంప్రదాయాన్ని. ఆ విష్కరించేది. ఇందులో మొదటిది ఒక సామాజిక వ్యవస్థలోపల జరిగే ప్రయోగమైతే, రెండోది ఆ వ్యవస్థను తిరస్కరిస్తూ వచ్చేది.

ఇది వరకే పేర్కొన్నట్లు ప్రాచీన భారతీయ వ్యవస్థ రాచరిక వ్యవస్థ, దీనికి ముందు ఇతర వ్యవస్థలు అమలులో ఉన్నా, భారతీయ సాహిత్యం రాచరికవ్యవస్థలోనే లిఖితరూపం సంతరించుకొని అభివృద్ధి చెందింది. **" writing in India has a long and unbroken tradition of over 3500 years"** అంటారు ఎస్. బాలురావు (**Tradition and** అతి ప్రాచీ: **experiment in Indian Literature : Indian Literature, March, April 1989) 3500** సంవత్సరాల చరిత్రగల భారతీయసాహిత్యంలో అత్యధికభాగం పైన పేర్కొన్నవ్యవస్థలో వచ్చినదే. వేదాలు, బ్రాహ్మణాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, భారత రామాయణ భాగవతాలు, అష్టాదశపురాణాలు, కావ్యనాటకాలతో కూడిన సంస్కృతసాహిత్యం, బృహత్కథ, గాథాసప్తశతి, జాతక కథలు వంటి ప్రాకృతాది భాషాసాహిత్యం, తిరుక్కురళ్ వంటి తమిళసాహిత్యం, ఆధునిక భారతీయ భాషల్లోని అనువాదసంప్రదాయ సాహిత్యం ఇలా మనకొక సంపన్నమైన భారతీయ సాహిత్యముంది. వీటిల్లో మార్గ యమైంది. దేశ పద్ధతులున్నాయి. ఇందులో అత్యధికభాగం సాహిత్యం రాచరిక వ్యవస్థను ప్రతిబింబించింది. చతుర్వర్గాలు. నగ్నం చతుర్విధ పురుషార్థాలు, సృష్టికర్త, అవతారాలు, పూర్వోత్తరజన్మలు, కర్మ పాపపుణ్యాలు, స్వర్గనరకాలు ఆత్మ-వంటి భావనలు విశ్వాసాలు

ప్రాచీన సమాజాన్ని నడిపించాయి. అన్ని మత గ్రంథాలూ ఈ ప్రకృతి దైవసృష్టే అని చెబుతున్నాయి.

ప్రదాయం

లు,

ఏ మత గ్రంథమైనా ప్రపంచాన్ని పరమాత్మ సృష్టించాడని చెబుతాయి. మనిషి, ప్రపంచం భగవంతుని సంకల్పం వల్లే ఉద్భవించి నట్లు ప్రకటించాయి. "అభిగేశ్వరుండగు పరమాత్ముండాత్మయోగులున ఆత్మయు ఖశృతియు నను తత్త్వమిధునము నిర్మించె. ప్రకృతి మహత్తును మహత్తునకు సహంకారంబును సహంకారంబునకు బంచభూతంబులు ప్రభవించె. ఆ భూతంబుల వలన ననేక భూత భేదంబులుద్భూతంబులయ్యె.

అఖిలజగతృష్టి వ్యాసపేక్షించి

యాత్మోద్భవుండు నారాయణుండు

జలముల సృజియించి సమధికంబగు నిజవీర్య మందిడుటయు విద్యయముగ విమల హేమ కృతి సమరు మహాండమే.. పరమొప్ప దద్భారి గర్భమూర్తి

NOTES

పొందుతు

భాగవతం

ఈ మూర్తి

ధర్మాలను

ప్రతిపాద

భారతీ

సంస్కృ

నాటి క

కర్మకా

పండి

పరిమి

భారతీ

యై యుండి బహువత్సరాత్మకంబను కాల మేగిన నదియు నవియించు కొనుచు బుట్టి యజుడు క్రిందటి ప్రయ్ భువియు మీది య్ ను నడుమంబరము జేసి దిశలు కాలంబు మనసు బుద్ధియును వాక్కు

కామరోష రత్యాది వర్గము నొనర్చె

ఇట్లు ప్రవర్తిల్లిన సృష్టికి నభివర్ధనంబుగోరి తనమేని రెండుసగములు వనితా పురుషులుగజేసి స్వాయంభు డన్ మనువును శతరూపాన్వయ మను పత్నియుగానొనర్చె మహిమోజ్జ్వలుడై " అని హరివంశం చెబుతున్నది.

“ ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.

భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను

చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను.

దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను

దేవుడు వెలుగును కమ్మని పలుకగా వెలుగు కలిగెను వెలుగు మంచిదైనట్టు దేవుడు చూచెను

వెలుగును చీకటిని వేరు పరచెను

వెలుగునకు పగలనియు చీకటికి రాత్రి అనియు పేరు పెట్టెను."

బైబిల్ చెబుతున్నది.

"అతడె అల్లాహ్ భూమ్యాకాశములను సృష్టించినవాడు.

ఎవని ఆధీనంలో రాజ్య ఉందో ఆ అల్లాహ్ చాలా శుభములుగలవాడు

భూమ్యాకాశములను సృష్టించినవాడే అల్లా

మేఘముల నుండి నీరును అవతరింపజేసి మీ కొరకు ఫలహారమును సృష్టించెను.

భూమ్యాకాశములను సృష్టించినదెవరు**?**

సూర్యచంద్రులను మానవ సేవలో వినియోగించినదెవరు**?** అని నీవు వారితో ప్రశ్నించినపుడు వారలు ఇట్లందురు. అల్లాహ్ యే.

భూమిని మేము పరచితిమి

దానిలో పర్వతములను సృజించితిమి.

అందులో అందముగల వివిధ జంతువులను సృజించితిమి శుభములు గల నీటిని మేము మేఘముల నుండి అవతరింప జేసితిమి"

అని ఖురాన్ చెబుతున్నది. చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణ కర్మ విభాగశః - అని శ్రీకృష్ణుడు అర్జునునికి ప్రభా బోధిస్తాడు భగవద్గీతలో. భగవద్గీత భక్తి కర్మజ్ఞాన యోగాలను ప్రబోధించింది. మహాభారతంలో భీష్ముడు ధర్మరాజుకు పింగ రాజమోక్ష ఆపద్ధర్మాలను బోధించాడు. మనుస్మృతి వర్ణవ్యవస్థను స్పష్టం చేస్తుంది.

శ్రీరాము

ఇంద్రియాణి పరాణ్యాహు రింద్రియేభ్యః పరం మనః మనసస్తు పరాబుద్ధిర్యో బుద్ధేః పరతస్తు నః

దేహంకన్న ఇంద్రియాలు, ఇంద్రియాలకన్న మనస్సు, మనస్సు కన్న బుద్ధి, బుద్ధి కన్న ఆత్మ - ఇలా ఒకదాని కంటే ఇంకొకటి శ్రేష్ఠమని భగవద్గీత చెబుతుంది. ఆత్మ శాశ్వత మైనదని భగవద్గీత చెబుతుంది.

"వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృష్ణాతి నరో పరాణి

తథా శరీరాణి విహాయ జీర్ణా వ్యన్యాని సంయాతి నవాని దేహి" మానవుడు చినిగిపోయిన బట్టను విడిచి కొత్త బట్టను ధరించినట్లు అత్మ ఒక శరీరాన్ని విడిచి కొత్త శరీరాన్ని

సాహిత్య విమర్శ సౌందర్య శాస్త్రం

ధర్మార్థకామమోక్షాలు చతుర్విధ పురుషార్థాలు మహాభారతం అర్థపురుషార్థాన్ని, రామాయణం కామపురుషార్థాన్ని పుషార్థాన్ని ప్రతిపాదించగా ఈ మూడింటిలోను ధర్మం అంతస్సూత్రంగా ఉండి భారతీయసంస్కృతికి ఈ మూడు గ్రంథాలు మూలస్తంభాలుగా భావింపబడుతున్నాయి. అష్టాదశ పురాణాలు ప్రజలు ఆచరించవలసిన అనేక.. ధర్మాలను విధులను కథల రూపంలో చెబుతాయి. సర్గ ప్రతిసర్గ వంశం వంశానుచరితం మన్వంతరం అనే పంచలక్షణాలతో పురాణాలు విభిన్న విశ్వాసాలతో కూడిన ప్రాచీన సమాజ స్వరూప స్వభావాలను చిత్రించాయి.

NOTES

దాని

మహాభారతం వాసుదేవగుణసంకీర్తనం చేస్తుంది. కాళిదాసు సాహిత్యంలో శివస్తుతి కనిపిస్తుంది. భారవి కిరాతార్జునీయంలో శివపారమ్యతను చెప్పగా, మాఘుడు శివుపాలవధలో వైష్ణవ పారమ్యతను చెప్పాడు. అశ్వఘోషుడు బౌద్ధమత ప్రతిపాదన చేశాడు. తెలుగులో నన్నయ్య వైదిక మత ప్రతిపాదన చేయగా తిక్కన హరిహరాద్వైతమతాన్ని ప్రతిపాదించాడు. పాల్కురికి సోమన వీరశైవ మత ప్రచారం చేశాడు. శ్రీనాథుడు శైవమత ప్రచారం చేయగా, ప్రబంధం. యుగంలో శైవ వైష్ణవ మతకీర్తన కావ్యాలొచ్చాయి.

ప్రాచీన భారతీయ సాహిత్యం దైవ రాజ భక్తినే ప్రబోధించింది. ప్రచారం చేసింది. సారాంశంలో ప్రాచీన భారతీయ సాహిత్యం మత రాచరిక వర్ణాశ్రమ వ్యవస్థను కీర్తించింది. ఇందుకు అపవాదాలు కొన్ని ఉండొచ్చు.

అయితే ఏ సంప్రదాయమూ యథాతథంగా ఎంతో కాలం కొనసాగదని ముందే అనుకున్నాం. ప్రాచీన మత సంస్కృతులు ఎన్నో సంఘర్షణలకు సంస్కరణలకు లోనయ్యాయి. వేద మంత్రాలలోని దైవ భక్తి బ్రాహ్మణాల కాలం వాటి కర్మకాండకు దారి తీసింది. ఉపనిషత్తులు దానిని సంస్కరించాయి. కర్మకాండకు ప్రాధాన్యం తగ్గించాయి. బౌద్ధమతం కర్మకాండను యజ్ఞ యాగాలను నిరసించింది. వశిష్ఠ విశ్వామిత్రులను సంప్రదాయ ప్రయోగాలకు ప్రతినిధులుగా పండితులు భావిస్తారు. వశిష్ఠుడు బ్రహ్మర్షి, విశ్వామిత్రుడు రాజర్షి అని ప్రతీతి. వశిష్ఠుడు వైదిక జ్ఞానాన్ని కొందరికే పరిమితం చెయ్యగా విశ్వామిత్రుడు దానిని అధిక సంఖ్యాకులకు విస్తరించే ప్రయత్నం చేశారు. రామానుజాచార్యులు. వీరశైవులు, బ్రహ్మనాయుడు ప్రాచీన కాలంలో సంస్కర్తలుగా పేరు పొందారు. ఈ సంప్రదాయ ప్రయోగాల కన్నిటికీ

భారతీయ సాహిత్యం ప్రతిబింబంగా నిలిచింది.

వాల్మీకి రామాయణం, వ్యాస భారతం ప్రధాన భారతీయ సాహిత్యానికి మూలం. కాళిదాసు రఘువంశం వంటి కావ్యం రాసినా కల్పితమైన మేఘసందేశం రాసి ప్రయోగం చేశాడు. వేదాల్లో భారత రామాయణాల్లో కొన్ని సందేశాలున్నా అవి వేరు, మేఘసందేశం వేరు. ఇతిహాసాలలో అక్కడక్కడా ఋతువర్ణనలున్నా, కాళిదాస ఋతు సంహార కావ్యరచన ప్రయోగమే.

"పురాణమిత్యేవ న సాధు సర్వం న చాపి కావ్యం నవమిత్యపద్యమ్" **(**మాళవికాగ్నిమిత్రం)

పాతదైనంత మాత్రాన అంతా సాధువు కాదు. కొత్తదైనంత మాత్రాన గర్వించ దగింది కాదని కాళిదాసు అభిప్రాయం. అయితే కాళిదాసు తర్వాత వచ్చిన భారతీయ ఆలంకారికులు కావ్య వస్తువు పట్ల స్పష్టమైన సిద్ధాంతాలు చేశారు. ప్రఖ్యాతం**,** కల్పితం మిశ్రమం అని వస్తువును విభజించి ప్రఖ్యాత - వ్యాస వాల్మీకుల - వస్తువుకు పట్టం కట్టారు. పింగళిసూరన కళాపూర్ణోదయం అనే కల్పిత కథను కావ్యంగా రాస్తే "కేవల కల్పనా కథలు కృతిమరత్న" ములని**,** రామరాజభూషణుడు అధిక్షేపించిన విషయం మీరు ఇది వరకే చదువుకొని ఉన్నారు.

వేదమంత్రాలను ఋక్కులు అంటారు. అవి మాత్రాఛందస్సులలో ఉన్నాయి. ఋగ్వేదంలో గాయత్రి**,** అనుష్టుప్ ఛందస్సులుపయోగింపబడ్డాయి. వాల్మీకి అనుష్టుప్ఛందస్సును స్వీయ ప్రతిభతో ఇతిహాస రచనకు ఉపయోగించుకున్నారు. కాళిదాసు అనుష్టుప్ ను కథా కథనానికి వాడుకుంటూ**,** కరుణరసానికి వియోగిని అనే కొత్త ఛందస్సును ప్రయోగించాడు. విప్రలంభశృంగార వర్ణన కోసం మందాక్రాంత వృత్తాన్ని సృష్టించాడు. భవభూతి విప్రలంభ కరుణ రసాలకు శిఖరిణీ వృత్తాన్ని ఉపయోగించాడు. జయ దేవుడు గీతగోవిందంలో గేయఛంధస్సు నుపయోగించాడు. జానపద సాహిత్యం తర్వాత రాజాస్థాన సాహిత్యం పుట్టింది. ఆస్థాన సాహిత్యం ప్రధానంగా సంస్కృత సాహిత్యం.

క్రీస్తు పూర్వము ప్రాకృతాది భాషల్లో సాహిత్యమున్నా దానికి సంస్కృత సాహిత్యాని కున్నంత గౌరవం దక్క లేదు.

M.A. Telugu

భారతదేశ చరిత్రలో సామ్రాజ్య యుగం పోయి ప్రాంతీయ రాజ్య యుగం వచ్చిన తర్వాత సంస్కృత సాహిత్యం

ప్రాంతీయ భాషల్లోకి అనువాదమయ్యింది. ఆ రకంగా తెలుగులో నన్నయ్య భారతం మొదటగా పుట్టింది. నన్నరు

తనకుముందున్న భాషను, ఛందస్సులను స్వీకరించి సంస్కృత వృత్తాలను కలుపుకొని మహాభారతాన్ని తెలుగు

రచించాడు. ప్రాంతీయ భాషలో కావ్య రచన చెయ్యడమే గొప్ప ప్రయోగమని అది నన్నయ చేశాడని అంటారు దాని

ఆ నారాయణరెడ్డి (నన్నయ్య భారత రచనకుపక్రమించినప్పుడు భాషా ఛందస్సుల సమీకరణము చేసిన కృషిని ఆధునికాలు

కవిత్వము : సంప్రదాయములు, ప్రయోగములు తేదీలు **96-102** లలో చూచి గ్రహించగలరు). నన్నయ

రచనకు పూనుకోగా, తర్వాత నన్నెచోడుడు కావ్యరచనకు పూనుకొని కుమార సంభవము రచించాడు. నన్నెచోడుడు

తన కావ్యావతారికలో కవిత్వ సిద్ధాంతం చేశాడు. వస్తు కవితను పేర్కొన్నాడు. జానుతెనుగు అనే భాషా సిద్ధాంతాలు

ప్రతిపాదించాడు. అవతారికలో షష్ఠ్యంతాలను రాశాడు. చిత్ర కవిత్వాన్ని ప్రవేశపెట్టాడు. కావ్యాన్ని 'శ్రీ' తో ప్రారంభించ

NOTES

''మంగళమహాశ్రీ' వృత్తంతో ముగించాడు. పాల్కురికి సోమనాథుడు బ్రాహ్మణ మతాన్ని తిరస్కరించి వీరశైవమతాన్ని ప్రతిపాదించాడు. సంస్కృత ఛందస్సును వదలి తెలుగు ద్విపదను ఆదరించాడు. సంస్కృతరచన సర్వసామాన్యం కాదు గనుక జానుతెనుగును వాడుతానన్నాడు.

"తెలుగు మాటల సంగవలదు వేదముల "కొలదియ కాజూడు" డన్నాడు.

వస్తువు, భాష, ఛందస్సులలో పాల్కురికి సోమన విప్లవాత్మక ప్రయోగాలు చేశాడు. వ్యాస వాల్మీకులను విస్మరించి.. అతత సకల పురాతన భక్త

గీతార్థ సమితియే మాతృకగా" చారిత్రక వ్యక్తుల జీవితాన్ని వస్తువుగా స్వీకరించిన విప్లవకారుడు పాల్కురికి సోమన. మొదటి శతకకర్త (వృషాధిప శతకం) కూడా పాల్కురికి సోమనే. సీస పద్యాలలో శతకం (చెన్నమల్లు సీసములు) రాయడం, రగడ, గద్యలను ఉపయోగించడం వంటి ప్రయోగాలు కూడా పాల్కురికి సోమనవే.. వచనము లేకుండా 'నిర్వచనోత్తరామాయణం' రాయడం, మతపరంగా హరిహరనాథ తత్త్వమనే సమన్వయమతాన్ని

ప్రతిపాదించడం తిక్కన చేసిన ప్రయోగాలు. అవతారికలో స్వప్న వృత్తాంతాన్ని (విరాటపర్వం) ప్రవేశపెట్టింది కూడా.

తిక్క.

మారన తెలుగులో ప్రథమ పురాణానువాదారంభకుడు (మార్కండేయ పురాణం) సంస్కృతంలోని రాజ శేఖరుని 'విద్ధసాల భంజిక' నాటకాన్ని మంచన 'కేయూరబాహు చరిత్ర' అనే శ్రవ్య కావ్యంగా రచించాడు. మాహాత్మ్య కావ్యరచనకు శ్రీకారంచుట్టిన కవి ఎర్రన (నృసింహపురాణం) శ్రీనాథుడు 'శృంగార నైషధం' ద్వారా కావ్యాను వాదానికి శ్రీకారం చుట్టాడు. వీరగాథా కావ్య రచనకు ఆద్యుడు శ్రీనాథుడే (పల్నాటి వీరచరిత్ర) అంత్యప్రాసలకు అత్యంత కావ్య గౌరవం తీసుకొచ్చిన కవి పోతనే. తొలి దండక కవి కూడా పోతనే (భోగినీ దండనం)

సంప్రదాయ భారతీయ సాహిత్య భావాలను ప్రజల బాణీలలో రచించి తాళ్ళపాక అన్నమయ్య పదకవితా పితామహుడైనాడు. మొదటిసారి స్త్రీపేరుమీద (సుభద్రా కళ్యాణం)

కావ్యం రాసింది తాళ్ళపాక తిమ్మక్క, రామాయణాన్ని రాసిన తొలి మహిళమొల్ల రామాయణాన్ని పాట గుణంగల ద్విపదలో మొదట రాశాడు గోనబుద్దారెడ్డి.

ననె్నచోడ తిక్కనలతో మొదలైన కావ్యప్రబంధ రచనా విధానం అల్లసాని పెద్దనతో పరిపక్వత చెంది ఆయన ఆంధ్ర కవితా పితామహడైనాడు. కల్పిత కథతో కళాపూర్ణోదయాన్ని అత్యపూర్వ కథా సంవిధాన వైచిత్రీ మహనీయంగా రాయడం, రాఘవ పాండవీయమనే ద్వ్యర్థి కావ్యం రాయడం పింగళ సూరన ప్రయోగాలు. అచ్చ తెలుగు కావ్యం, (యయాతి చరిత్ర) రాయడం పొన్నకంటి తెలగన ప్రయోగం.

ఆరువంద లేళ్ళలో సరికొత్తగొంతుక వేమనది. పాల్కురికి సోమన తర్వాత సమకాలీన సామాజిక వ్యవస్థమీద

| ఆర్థిక సాంఘిక రాజకీయ సాంస్కృతిక దృష్టులతో తిరుగుబాటు చేసిన కవి వేమన, ఇవాళ భారత దేశం ఎదుర్కొంటున్న

సమస్యలను మూడు శతాబ్దాల క్రితమే విమర్శించిన కవి వేమన.. పాల్కురికిసోమన, వేమన, పోతులూరి వీరబ్రహ్మంవంటి కొందర్ని మినహాయిస్తే తక్కిన వాళ్ళు అప్పటి రాచరిక్ భూస్వామ్య వ్యవస్థను సమర్థించినవాళ్ళే, అన్నమయ్య, పోతన, ధూర్జటివంటి వాళ్ళు రాజతిరస్కారం చేసినా వాళ్ళ సాహిత్యం.

నకు

కొత్త వ్యవస్థను ప్రతిపాదించలేదు. అందువల్ల ప్రాచీన సాహిత్యంలో జరిగిన ప్రయోగాలు ప్రధానంగా వ్యవస్థపరమైనవి. కావు. రూప పరమైనవే, సోమన, వేమన, వీరబ్రహ్మంలాంటివాళ్ళు గత వ్యవస్థను కొంతవరకైనా మారేచ ప్రయత్నం చేశారు. వాళ్ళ ప్రయోగాలు వేరు..

సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం

NOTES

శాస్త్రం

భారత దేశంలో పాశ్యాత్యులు రాజకీయంగా స్థిరపడి వలసపాలన సజావుగా జరగడానికి ప్రవేశపెట్టిన ఆర్థిక రాజకీయ విధానాల ఫలితంగా సామాజిక వ్యవస్థలో మార్పులు వచ్చాయి. అప్పటిదాకా రాజ్యమేలిన భూస్వామ్య వ్యవస్థలో కదలికలు మొదలై పెట్టుబడిదారీ వ్యవస్థకు పునాదులు పడ్డాయి. ఫ్రెంచి విప్లవం, పారిశ్రామిక విప్లవం ఆధునిక సమాజానికిచ్చిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అనే నినాదం యథాతథంగా కాకపోయినా ముతక రూపంలోనైనా భారత దేశంలోకి ప్రవేశించింది. కొత్త విద్యా విధానం భారతీయుల్ని తట్టి లేపింది. సంప్రదాయ విద్యకు కాలంచెల్లింది. మెకాలే విద్య అమల్లోకి వచ్చింది. పాశ్చాత్య సాహిత్యం పరిచయమైంది. సాహిత్యంలో వైవిధ్యం వచ్చింది. ప్రక్రియలు విస్తరించాయి. ఖండ కావ్యం, నవల, కథానిక, నాటకం, వచ్చాయి. సంప్రదాయ సాహిత్యంలోని మహా కావ్య సంప్రదాయం కూడా కొనసాగుతూనే వచ్చింది.

సంఘసంస్కరణోద్యమం, జాతీయోద్యమం, తెలంగాణా ప్రజాసాయుధ పోరాటం, ఉత్తర తెలంగాణ శ్రీకాకుళ ఉద్యమాలు దళిత మహిళోద్యమాలు వంటివి ఇరవయ్యవ శతాబ్దంలో వచ్చినవి.

భావకవిత్వం, సంఘసంస్కరణ సాహిత్యం, జాతీయోద్యమ సాహిత్యం, అభ్యుదయసాహిత్యం, దిగంబరకవిత్వం, విప్లవసాహిత్యం, దళితసాహిత్యం మహిళాసాహిత్యం, మైనారిటీ సాహిత్యం, ప్రపంచీకరణ వ్యతిరేకసాహిత్యం వంటివి ఆధునిక తెలుగు సాహిత్యంలో వచ్చినవి. ఆధునిక సాహిత్యం ప్రయోగాల సముద్రం.

1887లో కందుకూరి వీరేశలింగం పంతులు సరస్వతీ నారద విలాపము' లో ప్రాచీన కవిత్వంలోని ప్రబంధ కవిత్వ పోకడలను ఎండగట్టాడు. అప్పటికీ నరహరి గోపాలకృష్ణమశెట్టి శ్రీరంగరాజ చరిత్ర (**1872)** కందుకూరి రాజశేఖరచరిత్ర (**1878)** నవలలు వచ్చి ఉన్నాయి. సాంఘిక మార్పునకు అవి అహ్వానం పలికాయి. **1892**లో ప్రదర్శింపబడిన గురజాడ 'కన్యాశుల్కం' నాటకం ఆధునిక తెలుగు సాహిత్యంలో గొప్ప మలుపు. ప్రజల జీవితానికి ప్రజల భాషలకు పట్టం కట్టిన నాటకరచన. విమర్శనాత్మక వాస్తవికత ఈ నాటకానికి ప్రాణం. **1889** కట్టమంచి రామలింగారెడ్డి రచించిన 'ముసలమ్మ మరణము'

కావ్యం ఆధునిక ఛాయలు గల తొలికావ్యం. సమష్టి కోసం వ్యక్తిత్యాగం, విషాదాంతం ఈ కావ్యంలోని కొత్త గుణాలు. ఇలా పందొమ్మిదో శతాబ్దం చివరికి తెలుగు సాహిత్యం కొత్త వస్తువు కొత్త రూపాన్ని సంతరించుకుంది. కొత్త సమాజాన్ని కలగంటున్నది. ప్రాచీన సమాజం మీద తిరుగు బాటు మొదలు పెట్టింది. ఇది సంప్రదాయాన్ని పూర్తిగా ధిక్కరించే ప్రయోగంగా తర్వాతి కాలంలో పరిణమించింది.

ప్రబంధాలలోని స్త్రీ అంగాంగ వర్ణనను భావ కవిత్వం తిరస్కరించింది. స్త్రీ హృదయాన్ని గుర్తించింది. లతాంగులు పద్మనయనలు, తన్వంగులు పోయి - కవిత్వంలోకి హృదయేశ్వరులు వచ్చారు. కామశృంగారం పోయి ప్రేమశృంగారం వచ్చింది. స్త్రీ వ్యక్తిత్వానికి గుర్తింపు మొదలైంది. ప్రాచీన సాహిత్యం - తాళ్ళపాక కవులలో యక్షగానాలలో, కొంతవరకు ద్విపదలలోతప్ప - విస్మరించిన ప్రజల బాణీలకు భావ కవిత్వం ఉన్నత స్థానమిచ్చింది. బంగారు మామ పాటలు | (కొనకళ్ళవెంకటరత్నం), ఎంకిపాటలు (నండూరి సుబ్బారావు). ముత్యాలసరాలు ముచ్చటగా తెలుగు కవిత్వంలోకి ప్రవేశించాయి. గిరిక, ప్రభావతి వంటి స్త్రీలు తెరమరుగై, పూర్ణమ్మ, కన్యక, వత్సల వంటివాళ్ళు తెలుగు కవిత్వంలోకి ప్రవేశించారు.

జన్మ కర్మల ద్వారా ప్రాచీన సాహిత్యం ప్రచారం చేసిన విశ్వాసాలను సంఘసంస్కరణసాహిత్యం ఎండగట్టింది. మూఢనమ్మ కాలనూ మూఢాచారాలను విమర్శించే ప్రయోగం ఈ సాహిత్యం చేసింది. స్త్రీ విద్యను సమర్థించింది. వితంతు వివాహాన్ని సమర్థించింది. కన్యాశుల్క వృద్ధ వివాహాలను ఖండించింది. అవతారాలను మంత్రతంత్ర వైద్యాలను వ్యతిరేకించింది. అస్పృశ్యతను ఖండించింది. భారతానికి 'నిరుద్ధభారతము' వచ్చింది. (మంగిపూడి వెంకటశర్మ) 'కృషీవలుడు' ను కావ్యనాయకుని చేసింది. మనిషి వాస్తవమని ప్రచారం చేసింది. విశ్వాసం స్థానంలో హేతువును ప్రవేశపెట్టింది. హంసలు, చిలుకలు, మేఘాలస్థానంలో గబ్బిలాన్ని నిలిపింది.

ప్రాచీన సాహిత్యం దైవభక్తిని రాజభక్తిని ప్రచారం చేస్తే జాతీయోద్యమసాహిత్యం దేశభక్తిని ప్రబోధించింది. ప్రాచీన సాహిత్యంలో స్థానం కోల్పోయిన సామాజిక వర్గాలకు స్థానం కల్పించింది. దేశమాత దాస్యశృంఖలాలను తెంచడానికి కులమతాలకతీతంగా ప్రజల్ని సమీకరించింది. బానిసత్వం లేని స్వేచ్ఛా సమాజాన్ని కలగనింది.

MA. Telugu

"మాకొద్దీ తెల్ల దొరతనము దేవా

మాకొద్దీ తెల్లదొరతనము" అని తిరుగుబాటు (గరిమెళ్ళం) చేసింది. 'మాలపల్లి' (ఉన్నవ) కి అగ్రస్థానమిచ్చింది. కొల్లాయి గట్టితేనేమి' (మహీధర) అని ప్రశ్నించింది. రాణాప్రతాపుని (దుర్బాక) శివాజీని (గడియారం) లక్షణ (విశ్వనాథ) స్మరించింది.

NOTES

హిందూముసల్మానులందము వచ్చాము.

పారసీ క్రైస్తవులు పరుగున వచ్చాము.

మాభేదభావములు మంట కలిపేశాము.

బౌద్ధసీఖులు ఏక భావులై వచ్చాము . బ్రాహ్మణపంచముల్ బలిసి కలిసొచ్చాము. మమ్మామన్నింపవమ్మా ! తల్లీ ! మమ్మాదరింపవమ్మా (మంగిపూడి పురుషోత్తమ శర్మ - కోయిల పాటలు) అని పాడించింది. దేశంకోసం త్యాగం చేసిన దేశభక్తులను స్మరించింది.

భావకవిత్వం, సంఘసంస్కరణ జాతీయోద్యమసాహిత్యాలు తరతరాల భారతీయ సామాజిక వ్యవస్థను, దా ప్రతిబింబమైన సంప్రదాయసాహిత్యాన్ని ప్రశ్నించాయి. పరాయి పాలనను, దాని పర్యవసానాలను ప్రశ్నించాయి. ఇది నిస్సందేహంగా ప్రయోగాలే కాని జాతీయోద్యమకాలంలోనే మొదలైన అభ్యుదయసాహిత్యం సంప్రదాయాన్ని పూర్తిగా ధిక్కరించే ప్రయోగంగా వచ్చింది. సంప్రదాయ సాహిత్యం సమాజాన్ని వర్ణ దృష్టితో విశ్లేషిస్తే, అభ్యుదయసాహిత్యం వర్ధ దృష్టితో విశ్లేషించింది. తనముందటి ఆధునిక తెలుగు సాహిత్యోద్యమాలకున్న పరిమితుల్ని అభ్యుదయసాహిత్యం అధిగమించి సంస్కరణ దృష్టితోగాక, సమూలమైన మార్పు దృష్ట్యా ప్రతిఘటించింది. శ్రమ జీవన సౌందర్య కథనం | శ్రామిక జన పక్షపాతం, వర్గసంఘర్షణ, ప్రపంచశాంతి వంటి ప్రగతిశీల వస్తుజాలంతో గేయం వచన ఛందస్సులను, | వ్యావహారిక భాషను ఉపయోగించుకుని బయలు దేరిన ప్రయోగమిది. తెలుగుసాహిత్యానికి అంతర్జాతీయ దృక్పథాన్ని పరిచయం చేసింది.

అంతేకాదు సాహిత్యం సమరశీలత సంతరించుకుంది అభ్యుదయసాహిత్యోద్యమంతో మరో ప్రపంచ నినాదం సంప్రదాయ సమాజాన్ని ఒక ఊపు ఊపింది.

"కమ్మరి కొలిమి కుమ్మరి చక్రం

జాలరిపగ్గం సాలెలమగ్గం శరీర కష్టం స్ఫురింపజేసే

(గొడ్డలి, రంపం, కొడవలి, నాగలి సహస్రవృత్తుల సమస్తచిహ్నాలు" (శ్రీశ్రీ) కవిత్వంలోకి ప్రవేశించాయి. ప్రబంధాలలోని భోగస్త్రీకి బదులు భావకవిత్వంలోని నాజూకు స్త్రీకి బదులు భిక్షువర్షీయసి అయిన స్త్రీ సాహిత్యంలోకి ప్రవేశించింది. సాహిత్యం "కదలేడీ కదలించేదీ మారేదీ మార్పించేదీ" కావాలని చాటిచెప్పింది. మానవ జీవితాన్ని నిర్ణయిస్తున్న ఆర్థిక శక్తులను నవలల్లో కథానికల్లో, నాటకాల్లో ప్రదర్శించింది అభ్యుదయ సాహిత్యం. కొడవటిగంటి కుటుంబరావు ఇంతలో ఉంది, నువ్వులూ తెలకపిండివంటి కథలూ, వట్టికోట ఆళ్వారుస్వామి రాసిన 'ప్రజలమనిషి' మొదలైన నవలలు, సుంకర వాసిరెడ్డి 'మాభూమి' వంటి నాటకాలు - సంప్రదాయాన్ని పూర్తిగా ధిక్కరించే ప్రయోగవాద సాహిత్యంలో భాగాలు. దైవభక్తిని రాజ భక్తిని నిలదీసే ప్రయోగం ఈ సాహిత్యంతో బలపడింది.

దిగంబరకవిత్వం అభ్యుదయసాహిత్యంతో పాటు అంతకు ముందటి సాహిత్యాన్ని, అంతకు ముందటి సమాజాన్ని * పూర్తిగా వ్యతిరేకిస్తూ, **1965**లనాటి సమాజానికి ఒక షాక్ ట్రీట్మెంట్ ఇచ్చింది.

"నన్నయ్యను నరేంద్రుడి బొందలోనే

నిద్రపోనియ్యి లేపకు .

భావకవుల నపుంసక హావభావాలకు సవాలు ....

అభ్యుదయ కవీ నల్లమందు తిని నిద్ర పోయావ్

దిగంబర కవితలో మరొకడు మరొకడు.

చ్చింది.

లక్ష్మిని

నిండుగా నిజంగా ఊపిరి పీల్చేవాడు ఆత్మయొనినుండి పుట్టుకొస్తున్నాడు" **(**నిఖిలేశ్వర్)

NOTES

దాని

వర్గ

చ

治

దిగంబరకవిత్వం ఒక సంప్రదాయంగా రూపుదిద్దుకోక ముందే విప్లవ సాహిత్యం తెలుగు సాహిత్యంలో ఉప్పెనలా వచ్చిపడింది. శ్రీకాకుళ, ఉత్తర తెలంగాణా ప్రాంత పోరాటాలను సమర్థిస్తూ విప్లవసాహిత్యం ప్రారంభమైంది. సాయుధపోరాటం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని తీసుకురావాలనే లక్ష్యాన్ని సమర్థిస్తూ అందుకోసం నడిచే . ఉద్యమాన్ని ప్రతిబింబిస్తూ వస్తూంది విప్లవసాహిత్యం.

"నక్సల్ బరిలో నాటిన మొక్కను నేను.... నిప్పులు పూయటం నాజీవితాదర్శం నాకొమ్మలకు కాయలు మాత్రమే కాదు భూస్వాముల తలకాయలు కూడా కాస్తాయి"

(ప్రభంజన్) అని వర్ణశత్రు నిర్మూలనను తెలుగు సాహిత్యంలోకి తెచ్చింది విప్లవ సాహిత్యం. రావిశాస్త్రి 'పిపీలికం' " కథ, భూషణం 'కొండగాలి' మొదలైన కథలు అల్లం రాజయ్య సృష్టికర్తలు, భూమి, అతడు వంటి కథలు, తుమ్మేటి రఘోత్తమరెడ్డి చావువిందు' మొదలైన కథలు, గద్దర్పెటలు, చెరబండరాజు 'మాపల్లె', అల్లంరాజయ్య, సాహు కామరంభీం' అల్లం రాజయ్య 'కొలిమంటుకున్నాది' వంటి నవలలు విప్లవసాహిత్యాన్ని సుసంపన్నం చేశాయి. శ్రీశ్రీ మరో ప్రస్థానం కె. శివారెడ్డి 'రక్తంసూర్యుడు' వంటి కావ్యాలు కూడా వచ్చాయి. అలాగే 'కవిత్వంపై ఎర్రజెండా' కవిత్వసంకలనం, నేలతల్లి విముక్తికోసం, కథాకెరటాలు, రుతుపవనాలు, శ్వేతరాత్రులు, ఒంటరిగాలేం మనం' - వంటి కథాసంకలనాలు ఈ కోవలోనివే..

1985 తర్వాత తెలుగులో మొదలైన దళిత స్త్రీవాద కవిత్వోద్యమాలు **1992** తర్వాత మొదలైన మైనారిటీవాద సాహిత్యం **1995** తర్వాత మొదలైన సామ్రాజ్యవాద వ్యతిరేక సాహిత్యం విప్లవసాహిత్యానంతరం సమాజాన్ని దళితదళితేతర, స్త్రీపురుష, మెజారిటీ మైనారిటీ, గ్లోబలైజేషన్ వ్యతిరేకదృష్టులతో వచ్చిన గొప్ప ప్రయోగవాదసాహిత్యాలు. 'నీలిమేఘాలు' 'ఓ రాజకీయ కథలు' **(**ఓల్గా) ప్రయోగం (ఓల్గా) శత్రుస్పర్శ (కొండేపూడి నిర్మల) స్వేచ్ఛ, మానవి, ఆకాశంలో సగం (ఓల్గా నవలలు), చిక్కనవుతున్న పాట, పదునెక్కిన పాట, గుండెడప్పు పంచమవేదం వంటి దళిత కవిత్వం సంకలనాలు, పంచమం (చిలుకూరిదేవపుత్ర) అంటరాని వసంతం (జి. కల్యాణరావు) వంటి దళితనవలలు, అస్పృశ్యగంగ (కొలకలూరి ఇనాక్) మల్లెమొగ్గల గొడుగు (ఎండ్లూరి సుధాకర్) మాదిగోడు (నాగప్పగారి సుందరరాజు) వంటి దళితకవిత్వసంపుటలు, పుట్టుమచ్చ (ఖాదర్ మొహియుద్దీన్) జలలా వంటి మైనారిటీ కవిత్వసంకలనాలు, గ్లోబలఖడ్గం, మల్టీనేషనలుద్దు (కొండేపూడి నిర్మల), కాగితప్పులి కళ్ళల్లో భయం, జనకవనం వంటి ప్రపంచీకరణ వ్యతిరేకవాద కవిత్వసంకలనాలు గత రెండు దశాబ్దాలలో తెలుగు సాహిత్యంలో వచ్చిన ప్రయోగాలకు గొప్ప సంకేతాలు. **2.3.3.** సాహిత్యం సమకాలీనత, ఆధునికత

మనం సాహిత్యాన్ని ప్రాచీన సాహిత్యమని, ఆధునిక సాహిత్యమని విభజించుకుని అధ్యయనం చేస్తున్నాం. ఈ విభజనకు ప్రమాణం ఏమిటి**?** సామాజిక వ్యవస్థే ప్రమాణం. నన్నయ్య కాలం **11**వ శతాబ్దం నుండి పద్దెనిమిదో శతాబ్ది పూర్వార్ధం దాకా వచ్చిన సాహిత్యాన్ని ప్రాచీనసాహిత్యమని, ఆ తర్వాత వస్తున్న సాహిత్యాన్ని అధునిక సాహిత్యమని

అంటున్నాం. ఇలా అనుకోడానికి కేవలం కాలం ప్రమాణం కాదు. పాశ్చాత్య పాలకులు భారత దేశంలో రాజకీయంగా స్థిరపడినదాకా ఉన్న సమాజం మన దేశంలో చాలాకాలం నుంచి అమల్లో ఉన్న రాచరిక భూస్వామ్య వ్యవస్థ, దానిని ప్రతిబింబిస్తూ వచ్చిన సాహిత్యాన్ని ప్రాచీన సాహిత్యం అంటున్నాం. 'సంప్రదాయం' విషయంలో మనం చర్చించుకున్న దైవనృష్టి, కర్మ జన్మ వర్ణాశ్రమ వ్యవస్థ వంటివాటిని సమర్థిస్తూ ప్రతిబింబిస్తూ వచ్చిన సాహిత్యాన్ని ప్రాచీన సాహిత్యమంటున్నాం. పాశ్చాత్య పాలన భారతదేశంలో స్థిరపడిన తర్వాత పారిశ్రామిక నాగరికత ద్వారా సమాజంలో మార్పులు, మానవ జీవితంలో ఆలోచనల్లో మార్పులు వచ్చిన జీవితాన్ని ప్రతిబింబించే సాహిత్యాన్ని ఆధునిక సాహిత్యం అంటున్నాం.

అయితే ఆధునిక కాలంలో ఆధునిక జీవితంలో వస్తున్న సాహిత్యమంతా ఆధునిక సాహిత్యమేనా? అని ఒక ప్రశ్న. అంటే **1850** ప్రాంతాల నుంచి తెలుగులో వచ్చిన సాహిత్యమంతా ఆధునిక సాహిత్యమౌతుందా? అని. ఆధునిక కాలంలో ఆధునిక జీవితానికి విభిన్నమైన సాహిత్యం వస్తే అది ఆధునిక సాహిత్యం అవుతుందా? ఇరవయ్యో శతాబ్దంలో

NOTES

కూడా భారత రామాయణాలు ప్రతిపాదించిన సమాజాన్ని కోరుకుంటూ రాస్తే అది ఆధునిక సాహిత్యం అవుతుందా? ఒకే కాలంలో గురజాడ అప్పారావు, ముత్యాలసరాలు ఛందస్సులో సమకాలీన సమాజ జీవితాన్ని వస్తువుగా తీసుకుని కవిత్వం రాస్తుంటే వావిలికొలనుసుబ్బారావు శ్రీ కుమారాభ్యుదయమనే ప్రబంధం రాశారు. గురజాడ స్త్రీలు. ల వివాహ వ్యవస్థలో నలిగి పోతున్నతీరును గర్హిస్తూ రాస్తుంటే వావిలికొలను పదిహేడు పద్ధెనిమిది శతాబ్దాలనా మూసలో స్త్రీ అంగాంగ వర్ణన చేస్తున్నారు. రాయప్రోలు సుబ్బారావు వంటి కవులు భావకవిత్వంతో జీవితచిత్రణలో మార్పులు తీసుకొస్తుంటే జనమంచి శేషాద్రిశర్మ బ్రహ్మాండపురాణం రాస్తున్నారు. (చూ: రాచమల్లు రామచంద్రారెడ్డి | వ్యక్తి స్వాతంత్ర్యం సామాజిక శ్రేయస్సు) ఇద్దరూ ఆధునిక కాలంలో రచనలు చేశారు గనుక ఈ ఇద్దరూ ఎమి రామ ఆధునిక రచయితలు అనే అనాల్నా? ఇటువంటి ప్రశ్నలకు జవాబులు వెదుక్కోవడంలోంచే సమకాలీనత, ఆధునిక అనే భావనలు పుట్టాయి.

ఆధునిక కాలంలో రచనలు చేసే రచయితలందరూ సమకాలికులౌతారు. కాని అందరూ ఆధునిక రచయితల కారు, అలా గురజాడ ఆధునిక రచయితకాగా, వావిలికొలను

సుబ్బారావు, జనమంచి శేషాద్రిశర్మ సమకాల రచయితలవుతారు. ఎందుకంటే గురజాడ వర్తమాన సమాజస్పృహ భవిష్యదృష్టి గలిగి రచన చేశాడు. తక్కినవాళ్ళలో అది లేదు గనుక..

ఆధునికతను గుర్తించడానికి మూడు ప్రమాణాలు చర్చలో ఉన్నాయి. **1.** కాలం **2.** ప్రక్రియ - ఛందస్సు **3.** వస్తువు - దృక్పథం **3. (**చూ. కొలకలూరి ఇనాక్ ఆధునిక సాహిత్య విమర్శ సూత్రం.)

ఆధునిక కాలంలో ఉంటూ ఏది రాసినా ఆధునికత కాదని ఇదివరకే అనుకున్నాం. అందువల్ల ఆధునికత అన్నది. సాహిత్యానికి సంబంధించినంతవరకు కాలవాచి కాదు. కాలమే ప్రమాణమైతే నన్నయకు తిక్కన, ఈ ఇద్దరికి శ్రీకృష్ణదేవరాయలు, ఈ ముగ్గురికి చేమకూర వేంకటకవి ఆధునిక కవులు కావాలి. కాని కారు. వాళ్ళందరూ భిన్న కాలాల్లో రచనలు చేసా సంప్రదాయ కవులే. ఎందుకంటే వాళ్ళ ప్రాపంచిక దృక్పథమూ, సామాజిక దర్శనమూ, సాహిత్య దృష్టి ఒకటే వాళ్ళందరూ భావవాదులే. వాళ్ళందరూ భూస్వామ్య రాచరిక వ్యవస్థనే కీర్తించారు.

నవల, కథానిక ఆధునిక సాహిత్య ప్రక్రియలు, పాశ్చాత్య సాహిత్య పరిచయం కలిగిన తర్వాత వీటిని మనం | సృష్టించుకున్నాం. అయితే నవలలు, కథానికలు ఆధునిక సాహిత్య ప్రక్రియలు గనక ఆ ప్రక్రియల్ని తీసుకొని ఎవరు ఏమి రాసినా ఆధునిక రచయితలవుతారా? అష్టాదశ పురాణాలను వచనంలో నవలలుగా, భారతంలోని ఉపకథల్ని వచనంలో కథానికలుగా రాస్తే అది ఆధునికత అవుతుందా? కాదు, ఎందుకంటే అది కొత్త సీసాలో పాత మర్యం నింపడం వంటిదే గనక, అవే పాత కథల్ని ఆధునిక సామాజిక దృక్పథంతో, నేటి మనిషి ఎదుర్కొంటున్న సమస్యలకు గతంలో మూలాలున్నాయని ఆ కథలద్వారా నిరూపిస్తూ వ్యాఖ్యానిస్తూ రాయగలిగితే అవి ఆధునిక రచనలవుతాయి. చలం లాంటి వాళ్ళ ఆ పని చేశారు.

ఇక సాహిత్యంలో ఆధునికతను నిరూపించేది రచయితకున్న ఆధునిక ప్రాపంచిక దృక్పథం, రచయిత తీసుకునే వస్తువు. ఆధునిక సామాజిక వైజ్ఞానిక శాస్త్రాలందించిన జ్ఞానంతో వర్తమాన సమాజ జీవితాన్ని వస్తువుగా తీసుకొని రచన చేస్తే అది ఆధునిక రచన అవుతుంది. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన జీవపరిణామ సిద్ధాంతం, మార్క్సిజం ప్రతిపాదించిన గతి తార్కిక చారిత్రక భౌతిక వాదం, సిగ్మండ్ ఫ్రాయిడ్ ప్రతిపాదించిన మనస్తత్వ సిద్ధాంతం, ఐన్స్టీన్ | ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతం, రూసో ప్రతిపాదించిన

స్వేచ్ఛా సమానత్వ సౌభ్రాతృత్వాలతో కూడిన మానవతావాదం. | ఇంకా హేతువాదం వంటి వాటి జ్ఞాన నేపథ్యంతో రచనలు చేసేవాళ్ళు ఆధునిక రచయితలు. ఇవి మనిషి ఆలోచనల్ని మనిషి ఆచరణల్ని మానవసంబంధాలను మార్చిన సిద్ధాంతాలు గనక వీటి నేపథ్యంతో వచ్చే రచనలు ఆధునిక రచనలు. "ఆధునికత అంటే సమాజాన్ని శాసించే ధర్మాలమీదా నీతులమీదా సంప్రదాయాల మీదా తిరుగుబాటు చేయడమే: లేదా అన్నిటినీ ప్రశ్నించడమే. పాతవాటి మీద తిరుగుబాటు చేయడమంటే అరాజకాన్ని సృష్టించడం కాదు. కొ * వాటిని స్థాపించడం. కొత్త నీతులను ధర్మాలనూ స్థాపించాలంటే రచయితలకు ఒక లక్ష్యమూ ఒక పద్ధతి వుండాలి.. యీ దృక్పథం లేనప్పుడు ఆధునిక సాహిత్యమనబడే దానిలో అరాజక లక్షణాలుండడం సహజమే" నంటారు రాచమల్లు రామచంద్రారెడ్డి (సాహిత్యంలో అధునికత వ్యక్తి స్వాతంత్ర్యం, సామాజిక శ్రేయస్సు) "ఆధునిక వైజ్ఞానిక విజయాలద్వారా లభించిన వివేచన కరదీపంగా సాగిన ప్రయోగవాద సాహిత్యాన్ని మాత్రమే మనం ఈ యుగాన ఆధునిక సాహిత్యంగా పేర్కొంటున్నాం." అంటున్నారు. ఆవంత్స సోమసుందర్ (తెలుగు సాహిత్యంలో ఆధునికత, స్రవంతి, జనవరి **1980),**

సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం

ఆధునికత సమకాలీనత కాదు. సమకాలికులందరూ ఆధునికులవరు. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు సుమారు ఏడెనిమిది దశాబ్దాలు కవిత్వం వ్రాసారు. కాని వారి నెన్నడూ అనాటి వారెవ్వరూ ఆధునిక సాహిత్యవేత్తగా ప్రష్టగా పరిగణించలేదు. వెళ్ళనీళ్ళు అంతకన్నా నాగరికుడు, ఆధునికుడు. ఆయన కథలు-గాథలు'లో ఆనాటి ఆధునికమైన సాహిత్య ప్రక్రియ. నబడుతుంది అంటారు వడలి మందేశ్వరరావు (సాహిత్యంలో ఆధునికత, భారతి - జులై **1978)**

NOTES

ఇక్కడే ఆధునికతకు నవ్యతకు మధ్యగల తేడాను కూడా గుర్తించాలి. నవ్యతను ఆధునికతగా కొందరు భ్రమించే అవకాశముంది. తెలుగులో సాహిత్యమే లేని రోజుల్లో నన్నయ్య తెలుగు మహాభారతం రాయడం అప్పటికి ఆధునికత అని, నాచన సోమన నవీన గుణసనాథుడనని చెప్పుకున్నారు గనక ఆయన తన పూర్వీకుల కన్నా ఆధునికుడని, శ్రీనాథుడు అంతకు పూర్వమున్న కవులకన్నా అనేక విధాలుగా భిన్నంగా ప్రయోగాలు చేశాడు గనక ఆయన ఆధునికుడని, వరూధిని పాత్రను సృష్టించిన పెద్దన ఆ తర్వాతి ఆధునికుడని - ఇలా భావించేవాళ్ళున్నారు. పూర్వ కవి కన్నా తర్వాతి . కవి భావుకతలోనో, పద్య నిర్మాణంలోనో పద ప్రయోగంలోనో కొంత కొత్తదనం ప్రదర్శించినంత మాత్రాన ఆకవి ఆధునికుడు కాదు. అదొక నవ్యత అవుతుంది.

ఆధునికతకు గీటురాయి శాస్త్రీయత. ఆధునిక మానవుడు ఆధునికతకు గీటు రాయి. ఆధునిక రచయితకు లక్ష్యం మరో ప్రపంచం. పాత సమాజాన్ని కొత్త ప్రక్రియలో చెబితే అది ఆధునిక రచన కాదు. రచయిత ప్రాపంచిక ధృక్పథం ఆధునికమై, అతని స్వప్నం ఆధునిక ప్రపంచం అయినప్పుడే అతని రచన ఆధునికమౌతుంది. అందువల్ల ఆధునికత సాహిత్య వస్తువుకు సంబంధించినది తప్ప రూపానికి సంబంధించినది కాదు. పాత ఛందస్సులను వాడుకొని. వాటిలో సమకాలీన జీవితాన్ని ప్రగతిశీల దృక్పథంతో చిత్రించినా అది ఆధునిక సాహిత్యంలో భాగమౌతుంది. కాని నవల కథానికలలో వెనకటి వేదాంతాన్ని చెబుతూ భూస్వామ్య వ్యవస్థను కీర్తిస్తే అది సాహిత్యపరంగా సమకాలిక సాహిత్యమౌతుంది. ఆధునికం మాత్రం కాదు. గ్రాంథికవ్యావహారిక భాషలని తెలుగులో రెండు భాషలున్నట్లు మనం భావిస్తున్నాం. సమకాలీన జీవితాన్ని పద్యాలుగా రాసేవాళ్ళు అనివార్యంగా గ్రాంధిక భాషను వాడతారు. అప్పుడది వస్తుపరంగా ఆధునికమౌతూనే భాషా విషయంగా వెనకబడినట్లు భావించాలి. మంచి వ్యావహారిక భాషలో ఇంకా మాండలిక భాషలో ఒక నవల రాసి అందులో సూర్యచంద్ర గ్రహణ పట్టు విడుపుల స్నానాలను సమర్థిస్తూ రాస్తే, అది వస్తుపరంగా ఆధునికం కాదు, ఆధునిక కాలంలో సాహిత్య భాషగా గుర్తింపు పొందిన వ్యావహారిక మాండలిక భాషను చలామణి కోసం వాడుకున్నట్లు భావించాలి.

అందువల్ల సమకాలీనత వేరు, ఆధునికత వేరు, భావ వైరుధ్యాలతో నిండిన సమాజంలో అనేక ఆలోచనలు అమలులో ఉంటాయి. అవన్నీ సమకాలికాలే. వాటిలో అత్యధిక జనాభాను నాగరిక మార్గంలో శాస్త్రీయ పంథాల్లో నడిపించేవి ఆధునికాలౌతాయి. గనక ఆధునిక కాలంలో సృష్టికర్త సిద్ధాంతాన్ని కర్మ జన్మల సిద్ధాంతాన్ని వర్ణాశ్రమ వ్యవస్థను ఇంకా అనేక ప్రాచీన కాలంలో ఏర్పడ్డ విశ్వాసాలను సమర్థిస్తూ ఏ ప్రక్రియలో వచ్చినా అది సమకాలీన సాహిత్యం అవుతుంది. నిన్నటి కన్నా భిన్నమైన, ఆరోగ్యకరమైన, నాగరికమైన శాస్త్రీయమైన సమాజాన్ని ప్రతిపాదిస్తూ పురోగామి స్వభావం గల సాహిత్యం ఆధునిక సాహిత్యమౌతుంది. పాత మానవ సంబంధాలనే ఇవాళ కూడా చిత్రిస్తూ. రచన చేస్తే అది సమకాలికం. నూతన మానవ సంబంధాలను నిన్నటివాటికన్నా ఆరోగ్యకరమైన మానవ సంబంధాలను ప్రతిపాదిస్తే అది ఆధునికం.

ఆధునిక మేధావి వర్జీనియా ఉల్ఫ్ **1924**లో ఒక విశ్లేషణ జరిపింది. ఒక వి స్పష్టకాలముద్రను గుర్తిస్తూ ఆమె ఇలా అంటుంది. **"1910**లో ఆంగ్ల సాహిత్యంలో ప్రప్రథమంగా ఒక ఆధునిక సంవిధానం ప్రబుద్ధమైంది**".** ఈ విశ్లేషణను ఆంగ్ల విమర్శకులంతా అంగీకరించారు. సరిగ్గా అదే సంవత్సరం ఆధునిక భావ చేతన ఆంధ్ర కవిత్వంలో నవజీవనాంకురాలనెత్తింది. ఈ అంతర్జాతీయ చారిత్రక సంఘటన తొలి ముత్యాల సరంలో తోకచుక్క దర్శనం ద్వారా రికార్డు చేయబడింది. ఇది యిటు కవితా

రచనలోనూ అటు నవ సమాజ రచనలోనూ ఆధునికతకు ప్రారంభం' " అంటారు ఆవంత్స సోమసుందర్ (సాహిత్యంలో ఆధునికత**,** స్రవంతి**,** జనవరి**, 1980)** కవిత్వం వరకే పరిమితమై ఆలోచిస్తే ఇది నిజమే. కాని మొత్తం ఆధునిక తెలుగు సాహిత్యాన్ని దృష్టిలో పెట్టుకుని చూచినప్పుడు **1892** లోనే ప్రదర్శింపబడిన కన్యాశులు నాటకం **1897**లో దాని ముద్రణను పరిగణనలోకి తీసుకోవాలి.

మొత్తం మీద సమాజాన్ని ఉన్నచోట నుంచి వెనక్కి మళ్ళించేది వర్తమాన కాల సాహిత్యం సమకాలీన సాహిత్యమై సమాజాన్ని ఉన్నచోట నుంచి ముందుకు నడిపించేది ఆధునిక సాహిత్యమౌతుంది. **contemporanerity** సమకాలి వేరు. **modernity** ఆధునికత వేరు. ఇవి రెండూ ఒకటి కావు..

NOTES

సౌకర్యాలు

గొప్పగా

విషయం.

2.4.2

కొన్ని ర

భావన.

చెప్పదల

ధర తె

కవి సో

ఆలోచి

ఉంటుం

సంబం

అభిప్రాయవేదిక ప్రశ్న:

ప్రశ్న : ఆధునిక కవిత్వం అంటే మీ దృష్టిలో ఏమిటి**?**

శ్రీశ్రీ సమాధానం : సమకాలీనులంతా ఆధునికులు కారు. నేటి జీవిత సమస్యల పరిష్కారానికి చేసే ప్రయత్నమే ఆధునిక కవిత్వం. విశ్వనాథ సమకాలీనులలో ప్రాచీనుడు. ఆరుద్ర ఆధునికుడు.

చిన్న ప్రశ్న

1. సంప్రదాయం అంటే ఏమిటో నిర్వచించి సమాజంలో అది ఉపయోగింప బడుతున్న తీరును వివరించండి.

2. ప్రయోగం అంటే ఏమిటో నిర్వచించి సమాజంలో అది ఉపయోగింపబడుతున్న తీరును వివరించండి.

3. సమకాలీనతను సామాజిక దృష్టితో చర్చించండి.

4. ఆధునికతను సామాజిక శాస్త్రీయ దృష్టులతో నిర్వచించండి. **5.** విశ్వనాథ సత్యనారాయణ శ్రీశ్రీ గార్లలో ఎవరు సంప్రదాయ రచయితో ఎవరు ఆధునిక రచయితో క్లుప్తంగా

తెలుపండి.

పెద్ద ప్రశ్నలు

1. సంప్రదాయాన్ని నిర్వచించి జీవితంలో సాహిత్యంలో సంప్రదాయం ఎలా ఉంటుందో పేర్కొనండి.

2. ప్రయోగాన్ని నిర్వచించి జీవితంలో సాహిత్యంలో ప్రయోగం ఎలా ఉంటుందో స్పష్టం చెయ్యండి.

3. తెలుగు సాహిత్యంలోని సంప్రదాయ ప్రయోగాలను విశ్లేషించండి.

4. ప్రయోగంలోని రెండు రకాలు తెలుగు సాహిత్యం ఆధారంగా నిరూపించండి.

5. తెలుగు సాహిత్యం ఆధారంగా సమకాలీనత ఆధునికతలను నిరూపించండి.

చదవవలసిన గ్రంథాలు **1.** నారాయణరెడ్డి సి: ఆధునికాంధ్ర కవిత్వము : సంప్రదాయములు**,** ప్రయోగములు

2. ఆర్వీయార్ సాహిత్యం

3. P.C. Gupta : Literature and Society S

4. T.S. Eliot : Traditional and Individual Talent 5. S. Balu Rao : Tradition and Experiment in Indian Literature Indian Literature - March -april., 1989.

కాలీనత

సాహిత్య విమర్శ సౌందర్య శాస్త్రం

24.0. ఉద్దేశం :

పారం-**04:** సాహిత్యం : అస్పష్టత**,** సంక్లిష్టత**,** స్తబ్ధత**,** అశ్లీలత**,** పరాయీకరణ

NOTES

ఈ పాఠంలో ఆధునిక సాహిత్య విమర్శలో బాగా నలుగుతున్న పై అయిదు భావనల్ని వివరించడం ఉద్దేశం. ఈ అయిందింటిని తెలుసుకుంటే మీకు ఆధునిక సాహిత్యంలో**,** సాహిత్య విమర్శలో చాలా ముదులు విడిపోతాయి. సాహిత్యాన్ని అర్థం. చేసుకోడానికి సాహిత్య విమర్శ రాయడానికి పై భావనల పరిజ్ఞానం బాగా దోహదం చేస్తుంది. వాటిమీద అవగాహన కలిగించడమే ఈ పాఠం ఉద్దేశం.

24.1 ఉపోద్ఘాతం:

ఆధునిక మానవజీవితం క్రమక్రమంగా సంక్లిష్టంగా మారుతున్నది. యంత్ర నాగరికత పెరిగి**,** ఒక మనిషి మరొక మనిషితో సంబంధాల్ని తగ్గించుకుని యంత్రంతో సంబంధం

పెంచుకుంటున్నాడు. దానితో పాటే మనిషికి డబ్బుతో మునుపెన్నడూ లేనంత దగ్గరి సంబంధం పెరుగుతున్నది. ఈ రెండు కారణాలచేత మానవ సంబంధాలు కృతిమంగా తయారవుతున్నాయి. అందరికీ ఒక బావి గాని వీధికొక కొళాయిగాని ఉన్నప్పుడు నీటికోసం మనుషులు ఒకచోట చేరేవారు. సామూహికత ఉండేది. ఊరి చెరువు నీళ్ళతో వ్యవసాయం జరిగేటప్పుడు కూడా ఆ సామూహికత ఉండేది. మనుషులు పొలాన్ని దున్ని, పైరునాటి కలుపుతీసి, కోతకోసి, పంట నూర్పిడి చేసేటప్పుడు రైతులు, రైతుకూలీలు, వృత్తులవాళ్ళు ఒకే పనిలో భాగస్వాములయ్యేవాళ్ళు. ప్రతి రైతుకు బోరు బావులు, వ్యవసాయంలో యంత్రాలు వచ్చి మనుషులతో పని తగ్గింది. మనుషులు దూరమౌతున్నారు. పట్టణీకరణ పెరిగి గ్రామజీవితం కనుమరుగౌతున్నది. పంచాయతీ రేడియో ఉన్నప్పుడు గ్రామీణులు ఒక్కచోట చేరి వ్యవసాయ కార్యక్రమాలు, వార్తలు వినేవాళ్ళు, చర్చించుకునేవాళ్ళు. ఇప్పుడు టివిలు వచ్చి ప్రతి ఇల్లు ఒక సినిమా హాలయింది. మనుషుల కలయిక తగ్గింది. సౌకర్యాలు పెరిగాయి. సాన్నిహిత్యం తగ్గింది. అంటే సమాజం చెడిపోయిందని అర్థంకాదు. గతంలో అంతా గొప్పగా ఉందని కాదు. మార్పుల్ని గురించి మాట్లాడుకోవడమే. గతంలో చెప్పలేనన్ని లోపాలున్నాయి. అది వేరే విషయం. జీవితంలో సామూహికత తగ్గి వ్యక్తిగతత్వం పెరిగింది. దాని వల్ల మానవసంబంధాల్లో అస్పష్టత, సంక్లిష్టతలు ప్రవేశించాయి. సామూహికత లోపించిన కారణంగా అన్నీ ఉన్నా ఏదో వెలితి భావన, సామాజిక కార్యకలాపాలలో స్తబ్ధత, జీవితంలోనూ స్తబ్ధతా భావన. వస్తువులు తయారు చేస్తున్న వ్యక్తి వస్తువులకు దూరమైపోతున్నాడు. పంట పండించే రైతుకు పంట ధర నిర్ణయించే హక్కులేదు. ఎవరి జీవితం వాళ్ళ చేతిలో ఉండటం లేదు. ఏదేశపు జీవితం ఆ దేశం చేతిలో ఉండటంలేదు. అందువల్ల పరాయీకరణ భావన ఏర్పడుతున్నది. ఇవన్నీ సాహిత్యంలోకి ప్రవేశిస్తున్నాయి, ప్రవేశించాయి. వాటిని అర్థం చేసుకోడానికి ప్రయత్నిద్దాం.

24.2 సాహిత్యం : అస్పష్టత

ఆంగ్లంలో **ambiguity** అనే పదానికి సమానంగా తెలుగులో 'అస్పష్టత' అనే మాటను వాడుతున్నాం. 'అస్పష్టత కొన్ని రకాల ఆధునిక కవిత్వంలో కనిపిస్తున్న లక్షణం. ప్రాచీన కవిత్వంలో దీని ప్రసక్తి రాదు. ఇదొక ఆధునికమైన భావన. భావ కవిత్వయుగం మలిదశలో అస్పష్టతా భావన తెలుగు కవిత్వంలోకి ప్రవేశించింది. కవి ఏమి చెప్పదలచుకున్నాడో పాఠకుడికి తెలియకపోతే అస్పష్టంగా ఉంది అని అంటాం. పాఠకుడికి రచయితకు మధ్య భావ ధార తెగిపోవడం సాహిత్యంలో అస్పష్టత అవుతుంది. రచయితలు పాఠకులతో కలిసే కేంద్రబిందువు అదృశ్యం కావడమే అస్పష్టత.

కవిత్వం ఎప్పుడూ అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లుండదు. అందులోను లిఖిత సాహిత్యం అలా ఉండదు. కవి సొంత భావానికి కవిత పరోక్షప్రమాణం అంటాడు టి. ఎస్. ఇలియట్. కళాకారుడు నిరంతరం భావ చిత్రాల్లో అలోచిస్తాడు అంటాడు లెనిన్. ఇందువల్ల కవిత్వాన్ని అర్థం చేసుకోడానికి పాఠకుడు కొంత పై స్థాయికి ఎదగవలసి ఉంటుంది. వచన సాహిత్యంలో దుస్సాహసిక ప్రయోగాలు చేసినా ఈ బాధ తప్పదు. అయితే అస్పష్టతకు దీనికి సంబంధం లేదు. విలియం ఎంప్సన్ "ఏడు రకాల అస్పష్టత" అనే తన సిద్ధాంత గ్రంథంలో అస్పష్టతను నిరూపించి అది కవిత్వానికి అవసరమని అభిప్రాయపడ్డారు **"Ambiguity itself menn an indecision as to what you M.A. Telugu**

mean, an intention to mean several things, a probability that one or the other or both of two r has been renant and the fiset that a statement hits several meaning." ఈయన అస్పష్టతను అర్థనంటినీరు అనే అర్థంలో ఉపయోగించినట్లు అనిపిస్తుంది వాక్య నిర్మాణం గాని, భావాల కూర్చుగాని ఒకటికంటే ఎక్కువ అర్థాని స్థితిని ఆయన **ambigmily** అన్నారు. అయితే మనం అస్పష్టత అంటున్నదివేరు, కవి చెప్పదలచుకున్నదేమి **thinga**

NOTES

పాఠకుడికి అంతుబట్టకపోవడాన్ని అస్పష్టత అని మనం భావిస్తున్నాం. సాహిత్యాన్ని అర్థం చేసుకోవడంలో మూడు పద్ధతులుంటాయి.

1. రచయిత చెబుతున్నది చదవగానే వెంట వెంటనే అర్థం చేసుకోగల్గడం. రచయిత తన రచనను అర్థం చేసుకోడానికి

ఎటువంటి సూచన ఇవ్వకపోయినా అది అర్థమైపోతుంది.

"దేశమును ప్రేమించుకున్నా మంచి యన్నది పెంచుమన్నా.

దేశమంటే మట్టికాదోయ్. దేశమంటే మనుషులోయ్" **(**గురజాడ)

"అన్నదమ్ములవలెను జాతులు మతలములన్నీ మెలగవలెనోయ్" **(?)**

"మంచిచెడ్డలు మనుజులందున

వెంచిచూడగ రెండే కులములు మంచియన్నది మాలయైతే

"మాలనేయగుదున్"

(")

రాన్ని

త్రిమూ

చరిత్ర

కవి వి

తెలుగు

తెలియ

తెలి

మొద

అతిగా

మనిషిచేసిన రాయి రప్పకి

మహిమ కలదని సాగి మొక్కుతు మనుషులంటే రాయి రప్పల

కన్న కనిష్ఠం గాను చూస్తా వేల వేలా (

ఈ కవితలు చదవగానే లేదా వినగానే ఏమాత్రం సాహితీ సంస్కారం లేని వాళ్ళకు అర్థమైపోతాయి. గురజాడ ఇంత స్పష్టంగా కవిత రాశారు గనకనే పండిత వర్గానికి ఆయన 'అకవి' అయిపోయారు. **2.** పాఠకులు కొంచెం మెదడును ఉపయోగించి రచయిత ఏమి చెప్పదలచుకున్నాడో తెలుసుకోవలసి ఉంటుంది.

రచనా పరిధిడాటి పోకుండానే కొంత ప్రయత్నించి అర్థం చేసుకోవలసి ఉంటుంది. "అర్ధరాత్రి ధియేటర్లలో అర్ధ నగ్న లాస్యానికి సెక్సే హాస్యానికి

అమెరికన్ జాకెట్లు తొడిగిన బంగారు పిచ్చికలు కిచకిచలాడినప్పుడు. ఊరవతల సందులలో అంగళ్ళలో

విక్రయార్థం రంగేసిన రకరకాల మొగాల్ని పేరుస్తోన్నప్పుడు యుద్ధాల్ని సృష్టించే మహానాయకులు

దేశాల సరిహద్దులలో నిలబడి

ద్వేషాలు శతఘ్నులు పేలుస్తూన్నప్పుడు

అకాలమరణం పొందిన అనాథ బాలుణ్ణి

ఒడిలో పెట్టుకొని అతగాడు ఎర్రని కళ్ళతో

ఏమీ ఎరగని దేవుణ్ణి ప్రశ్నిస్తున్నాడు" **(**బాలగంగాధరతిలక్ - అమృతం కురిసిన రాత్రి)

72

పట్టణ జీవితాన్ని చిత్రిస్తూ సమాజంలోని వైరుధ్యాలను కవి విశ్లేషిస్తున్నారని కొంత ఆలోచిస్తే అర్థమయ్యే కవిత ఇది. . మొదటి రెండు పాదాల్లో బూతు సినిమాలు చూసి ఆనందించే మధ్యతరగతి వర్గం**,** మూడు నాలుగు పాదాల్లో బతకడానికి **o things**

సందిగ్ధత

శరీరాన్ని అమ్ముకోవడానికి సిద్ధపడుతున్న ఒక స్త్రీ వర్గం**,** అయిదు ఆరు ఏడు పాదాల్లో రెండు దేశాల ప్రజలతో బంధం లేకుండా**,** రెండు దేశాల నాయకులు యుద్ధభేరిలు మ్రోగించడం**,** చివరి మూడుపాదాల్లో అలాంటి సమాజంలో కన్నబిడ్డను పోగొట్టుకున్న తండ్రి మనకు కనిపిస్తారు. **" 3** మూడోరకం రచనలో రచయిత ఉద్దేశాన్ని అర్థం చేసుకోడానికి రచనను దాటి పోవలసి ఉంటుంది.

సాహిత్య విమర్శ సౌందర్య శాస్త్రం

ఒకరు

మావాడే మహగట్టివాడు - ముకుటంలేని మహరాజయ్యేవాడు.. కాని ముసలిదాన్ని మసకమసక కన్నులదాన్ని

NOTES

కోడానికి

త

మూలమూల ముడుచుకున్న దాన్ని మనువు చేసుకోవాలన్న ఉబలాటంతో

మంచీ చెడ్డా మరచిపోయాడు. మర్యాదల్ని అతిక్రమించాడు. మరి పనికిరాడు.

మరొకడు

మల్లెపూలమీద పరుంటాడు. మంచిగంధం రాసుకుంటాడు.

మరి ఎందుకేడుస్తాడు**?**

మంచిపనివాడు**,** మాకునచ్చినవాడు**,** మంత్రనగరానికి వెళ్ళొచ్చినవాడు. మాతోపాటు నడుస్తానంటాడు. మరి నిజంగా వస్తాడా**?**

మూడోవాడు.

అరె! వీడు చిచ్చరపిడుగు ఎండలో నడిచే మనుష్యులకి గొడుగు,

ముందుకు వేసిన అడుగు.

మాకు చిన్నన్న కాని అన్నన్న! ఈ మధ్య విదేశాల చవకబారు పానీయాలు సేవించి మత్తుగా పడుకున్నాడు.

మరి యిప్పట్లో లేవడు

* (బాలగంగాధరతిలక్ - అమృతం కురిసిన రాత్రి)

త్రిమూర్తులు అనే కవితలోని ఈ త్రిమూర్తుల్ని కనుక్కోడానికి పాఠకుడు కొంత కష్టపడాలి. ఆధునిక తెలుగు కవిత్వ చరిత్ర తెలియాలి. 'త్రిమూర్తులు' అనే శీర్షిక మనకున్న పౌరాణిక జ్ఞానాన్ని బట్టి. వెంటనే బ్రహ్మ విష్ణు మహేశ్వరులనే ఆలోచన నిస్తుంది. కాని కవిత చదివితే పౌరాణిక త్రిమూర్తులకు కవితలోని ముగ్గురికి పొంతన కుదరదు. మొదటి కవి విశ్వనాథ సత్యనారాయణ అని, రెండవ కవి కృష్ణశాస్త్రి అని, మూడవకవి శ్రీశ్రీ అని తెలుసుకోడానికి ఆధునిక తెలుగు కవిత్వ ఉద్యమాలు, వాటిలో విభిన్న కవుల ధోరణులు తెలిస్తే తప్ప ఈ కవిత అర్థంకాదు. ఈ నేపథ్యం తెలియకపోతే పాఠకులలో అస్పష్టత ఏర్పడుతుంది. పాపినేని శివశంకర్ "సాహిత్యం - మౌలిక భావనలు" అన్న సిద్ధాంత గ్రంథంలో అన్నట్లు పరభాషా పాఠకులకు ఈ కవిత అస్పష్టంగానే మిగిలిపోతుంది. "భావకవుల వలె ఎవరికి తెలియని ఏవో పాటలు పాడాలి" అన్న సినిమాపాట భావ కవిత్వంలోని అస్పష్టతను దృష్టిలో పెట్టుకుని వచ్చింది.. అభ్యుదయ కవి శ్రీశ్రీ అధివాస్తవికతాది ప్రయోగాలకు దిగిన వైనాన్ని ఈ కవిత మూడో భాగంలో విమర్శకు గురైంది. మొదటి భాగంలో విశ్వనాథ సనాతనత్వం విమర్శింపబడింది.

కవిత్వంలో అస్పష్టతకు పాపినేని శివశంకర్ నాలుగు కారణాలు పేర్కొన్నారు "సాహిత్యం-మౌలిక భావనలు 'గ్రంథంలో అవి **1.** నూతన జీవితాన్ని ఆవిష్కరించవలసి వచ్చినప్పుడు వ్యక్తీకరణ పద్ధతుల్లో మార్పు వస్తుంది. దానికి అలవాటు పడకముందు పాఠకుడికి అస్పష్టత

ఏర్పడుతుంది. **2.** కవి వైఫల్యమే ఒక్కోసారి అస్పష్టతకు దారి తీస్తుంది. కవి చెప్పదలచుకున్న భావం స్పష్టమైన ఆకృతి దాల్చనప్పుడు అస్పష్టత తలెత్తుతుంది. **3.** కవి అభివ్యక్తిలో అతిగా ఆధునికతను చొప్పించాలని ఆబగా ప్రయత్నించినప్పుడు అస్పష్టత ఏర్పడుతుంది. **4.** ఆధునికంగా అభివ్యక్తం చెయ్యడానికి కావలసిన పరిభాష కవికి లేకపోవడం వల్ల పాత మాటలతో కొత్త భావాన్ని చెప్పడానికి ప్రయత్నించినప్పుడు అస్పష్టత ఏర్పడుతుంది. అందుకే తిలక్ కవిత్వంలో అస్పష్టతను నిరాకరిస్తూ "కవిత్వంలో అబ్స్ క్యూరిటీ కొన్ని సందర్భాలలో డొచ్చును. **M.. Tylage**

. కాని పాఠకుడికి నా అనుభూతి ఆకారం హత్తుకోవాలి.

అది ట్రాన్స్ రెంట్ చీకటై వుండాలి. నిన్ను పలకరించాలి" అని 'అమృతం కురిసిన రాత్రి' లో హెచ్చరించారు కవిత్వంలో అస్పష్టత వస్తుగతంగానూ**,** రూపగతంగానూ ఉంటుంది. అంటే చెప్పే విషయంలో అస్పష్ట ఉండవచ్చు. చెప్పే విధానంలో అస్పష్టత ఉండవచ్చు. కవి తాను పాఠకునితో మాట్లాడటం మరచిపోయి తనతో మాట్లాడుకోవడం వల్ల పై రెండు రకాల అస్పష్టత ఏర్పడవచ్చు.

NOTES

"అద్దాలమేడ అందాలభామ బృహదారణ్యకోపనిషత్తులో

సీలియాని కుట్టి చంపేసిన కింగంజాబలాండ్ చీమలు వేదాల పనులు ఉల్లిపాయ పొరలు

నిలువుటద్దాల్ని నిట్టూర్పులతో కొలువ్"

(వేగుంట మోహన్ ప్రసాద్ - రహస్తంత్రి)

మాటలు అర్థమవుతున్నా భావం అంతుబట్టదు. "**5,3,2** ఆముక్తమాల్యద

ఆటవెలది ద్విపద కత్తగారు" అని శ్రీశ్రీ కవిత అభ్యుదయ కవిత్వం పలచబడిందనుకుంటున్న దశలో శ్రీ

గారు చేసిన ప్రయోగాలిలాంటివి. **5,3,2,** లకు ఆముక్త మాల్యదకు సంబంధమేమిటి**?** అలాగే "తురాయి కంఱె ఆ

కురాయి కంఱె**,** హిమాం

శురాయి గొప్పవాడు" అన్న ఖండిక కూడా ఇలాంటిదే. డా.సి. నారాయణరెడ్డిగారన్నట్లు రాళ్ళుకాని రాళ్ళను ప్రాసస్థానంలో పెట్టిచేసిన రూప పరమైన చమత్కారమే ఇది.

"సర్వ వ్యాప్తమైన శబ్దవలయంలో

ఖండిత హస్తాలు ఆవిష్కరిస్తున్న జననాంతర గ్రహణ దృశ్యాలను తలచుకొని

నా కన్నులు జలార్ద్రమైనపుడు చెప్పలేదా నేను చెప్పలేదా

మృత్యువు ఒక హెచ్చరిక మాత్రమే అని" **(**అజంతా - స్వప్నలిపి) ఇందులో ఖండిత హస్తాలు**,** జననాంతర గ్రహణ దృశ్యాలు - వంటి మాటలు అత్యధికులకు అంతుబట్టవు.

సాహిత్యంలో అస్పష్టతకు తావివ్వడం రచయిత పాఠకులకు దూరం కావడమే. అస్పష్టంగా ఉండే సామాజికం జీవితాన్ని స్పష్టం చెయ్యడానికే సాహిత్య రచన చెయ్యటం. జీవితం అస్పష్టంగా ఉంటూ**,** సాహిత్యమూ అస్పష్టమైపోత ఇక సాహిత్యమెందుకు**?** అందుకే రచయితలు తామెందుకు రాస్తున్నారో**,** ఎవరి కోసం రాస్తున్నారో తెల్సుకుంటే స్పష్టంగా రాయాల్నా అస్పష్టంగా రాయాల్నా అన్నది తేలిపోతుంది.

| 2.4.3 సాహిత్యం సంక్లిష్టత

"ఈనాటి నాగరికతలో కవిత్వం సంక్లిష్టంగా ఉండక తప్పదు. ఆధునిక నాగరికతలోని తీవ్ర వైరుధ్యాలు సంక్లిష్టతలు మనిషి సున్నితత్వం మీద చూపించే ప్రభావం విభిన్న పరిణామాలకు దారి తీస్తున్నాయి. ఈ పరిస్థితిని అర్థం చేసుకుని దాన్ని భాషలోకి తీసుకురావడానికి కవిచేసే ప్రయత్నం అతి క్లిష్టతరమైంది. దీని వల్ల కవిత్వంలో * వ్యక్తమయ్యే భావాలు చాలాసార్లు డొంకతిరుగుడుగా కూడా అనిపించవచ్చు. కాని ఇది తప్పని పరిస్థితి" అంటాడు. ఆంగ్లకవి, విమర్శకుడు టి.ఎస్. ఇలియట్.

ప్రాచీన కవిత్వంలోగాని, జానపద సాహిత్యంలో గాని, సంక్లిష్టత లేదు. కళాపూర్ణోదయం వంటి అరుదైన కావ్యాల్లో సదవగాహనకు సంబంధించిన క్లిష్టత ఉన్నా, ప్రాచీన సాహిత్యంలో సంక్లిష్టత సాధారణ లక్షణం కాదు. ప్రాచీన సాహిత్యంలో వస్తురూప క్లిష్టత కాదు గాని, రూపపరమైన కాఠిన్యముంటుంది. "తలపెల్లన క్లిష్టతను బ్రదీపితము) * కావాలని పింగళి సూరన ప్రభావతీ ప్రద్యుమ్నంలో అన్నాడు. భారతీయ అలంకారశాస్త్రం కూడా క్లిష్టతను కావ్యదోషంగా చ్చరించారు.

సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం

పేర్కొంది. కాని ప్రాచీన కవిత్వంలో కాఠిన్యముంటుంది. అది శబ్ద కాఠిన్యం

కనియెన్ గుండలి రాజకుండలు మహాకాలున్ లలాట స్థలి జనితానల్ప కృపీట సంభవ పటుజ్వాలా కరాళాక్షు బా వనున్ బ్రహ్మ కపాల హస్తుని జటావ్యాధికన ప్రౌఢది

NOTES

మాజిక

విధ్యాలు

రిస్థితిని

త్వంలో

కాదు.

తము'.

75

వ్యనదీ వాళ్ల హరీ పరస్పర హతి వ్యగ్రా రవున్ భైరవున్ కాశీఖండంలో మహావిష్ణువుకు కనిపించిన మహా భైరవుని శ్రీనాథుడు వర్ణించిన పద్యమిది. ఇదొక రచనా విధానం. తిక్కన రచించిన "దుర్వారోద్యమబాహు విక్రమ రాసాస్తోక". రాయలు రచించిన "కాంచెన్ వైష్ణవ డరయోజన" శ్రీనాథుడు | కచించిన "ఆకాశాంచల వీధులన్నిగిడే", అల్లసాని పెద్దన రచించిన "అటజనికాంచె భూమిసురుడు" వంటి పద్యాలు ప్రారశైలీ సమన్వితాలు. మామూలు పాఠకులకు వ్యాఖ్యలు, టీకాలు, నిఘంటువులు ఉంటే తప్ప అర్థంకాని పద్యాలివి. వ్యర్థి, త్ర్యర్థి కావ్యాలు కూడా శబ్ద కాఠిన్య సహితాలు. ఇవి భాషా కావ్యాలన్నాడు పింగళి సూరన, "ధృతరాష్ట్రుడు' ' అంటే భారతార్థంలో కౌరవరాజు, రామాయణార్థంలో ధరింపబడిన రాష్ట్రం కలవాడు - దశరథుడని అర్థం. "ఏనుంగని" ' అని ఏనుంగు + అన్ని పదాన్ని ఒకరకంగా, ఏనున్ + కని అని మరొక రకంగా విభజించుకొని అర్థాలు తెలుసుకోవాలి. 'మనసుభద్ర' అంటే మన+సుభద్ర అని, మనసు + భద్ర అని విభజించుకొని చదువుకోవాలి. ప్రాచీన సాహిత్యంలో మరో రకమైన కాఠిన్యం లాంటిది సంస్కృత సమాసాలకు అచ్చ తెలుగు అనువాదం. "ఇక్షుకోదండుడు" అంటే "చెఱుకువింటి రాజు" అంటాడు చేమకూర వెంకట కవి. "హిమవంతుని అల్లుడు" అనడానికి "మంచుగొండ యనుంగు బెండ్లి కొడుకు" అంటాడు శ్రీనాథుడు. 'వాయునందనుడు' అనడానికి 'గాలిపట్టి' అంటాడు తిక్కన. జానపద సాహిత్యంలో ఇలాంటి క్లిష్టతలు కూడా ఉండవు. సరళత, స్పష్టత, సూటిదనం జానపద సాహిత్య లక్షణాలు.

సంక్లిష్టత ఆధునిక సాహిత్య సమస్య. కవిత్వంలో ప్రతిబింబించే జీవితాన్ని పాఠకుడు పట్టుకోలేని స్థితిని కల్పించడం సంక్లిష్టత. కవితా వస్తువుకు సంబంధించి ఒకే సందర్భంలో వేర్వేరు జీవిత సంఘటనల్నీ సన్నివేశాల్నీ కలగలపటం, వేర్వేరు ఆలోచనల్ని గుప్పించటం సంక్లిష్టత అవుతుంది. రూపానికి సంబంధించి మరీ అసాధారణ ప్రతీకల్ని, భావచిత్రాలను ప్రయోగించడం, అసహజ వాక్య నిర్మాణం చెయ్యడం వంటివి సంక్లిష్టతను కలిగిస్తాయి | అంటారు పాపినేని శివశంకర్.

ప్రాచీన సాహిత్యంలో లేని సంక్లిష్టత ఆధునిక సాహిత్యం లో ఎందుకు వచ్చింది? ప్రాచీన సమాజంలో సంక్లిష్టత లేకపోవడం ఆధునిక సమాజంలో సంక్లిష్టత ఉండడమే ఇందుకు కారణం. ఆధునిక సమాజమంటే పెట్టుబడిదారీ సమాజమని అర్థం. భారతదేశం ఇప్పటికి కూడా పూర్తిగా పెట్టుబడిదారీ సమాజంగా మారకపోయినా, పాశ్చాత్యుల రాకతో ఆ లక్షణాలు ప్రవేశించాయి. అందువల్ల కవిత్వంలోకి సంక్లిష్టత ప్రవేశించింది. ఇది కూడా సంఘసంస్కరణ జాతీయోద్యమ భావకవిత్వాల్లో లేదు. పద్య గేయ కవిత్వాల్లో లేదు. వచన కవిత్వంలోనే సంక్లిష్టత కనిపిస్తుంది. గద్దర్ పాటల్లో సంక్లిష్టత లేదు. వచన కవుల్లో కూడా అందరి కవిత్వాల్లోనూ సంక్లిష్టత లేదు. పట్టణ నాగరికతా వాసన వంటబట్టిన వాళ్ళలోనే ఇది కనిపిస్తుంది. వైయక్తిక వాదులలో కనిపిస్తుంది. గ్రామీణ వ్యవస్థలో ఉండే జీవనస్పష్టత పట్టణంలో ఉండదు. పట్టణ మధ్యతరగతి జీవితం సంక్లిష్టతకు మారు రూపం. గ్రామీణ జీవితంలో స్థిరపడిన విలువలు పట్టణ జీవితం అడుగు పెట్టేసరికి తలక్రిందులౌతాయి. మతానికి సైన్సుకీ వైరుధ్యం ఏర్పడడం కూడా సంక్లిష్టతకు కారణమౌతుంది. జీవితంలో ఆర్థిక ప్రాధాన్యం పెరిగే కొలదీ మంచిచెడుల మధ్య నీతి అవినీతుల మధ్య, గీత చెదిరిపోతుంది. యంత్రంతో సాన్నిహిత్యం పెరిగే కొద్ది మనిషితో దూరం పెరుగుతుంది. పట్టణీకరణ పెరిగే కొలదీ ఒంటరితనమూ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో కవి సమాజాన్ని సృజనాత్మకంగా నిర్వచించడంలో అనేక చిక్కుల్ని ఎదుర్కొంటాడు. సాంకేతికాభివృద్ధి వల్ల ముక్కలైన సమాజంతో కవి ఎలా సంబంధం పెట్టుకోవాలన్నది పెద్ద సమస్య ఇందులోంచే సంక్లిష్టత పుడుతుంది.

ఈ సంక్లిష్టతను అర్థంచేసుకోడానికి నిఘంటువులు సహకరించలేవు. కవి నిలబడి మాట్లాడుతున్న సాంఘిక నేపథ్యాన్ని పట్టుకుంటే తప్ప అది అర్థంకాదు. ఈ సంక్లిష్టత అంతా తెలుగులో అధివాస్తవిక కవితా రూపుదిద్దుకొంది. "గిలింపబడియున్నది జాబిల్లి

చయినా బజారు గగనములోన" అని పఠాభి చంద్రుని వర్ణిస్తాడు "ఫిడేలు రాగాల తజన్" కావ్యంలో, నగర

జీవిత వైరుధ్యాన్ని మొదట చిత్రించిన కవి పఠాభి. నగరంలోని పోలీసును నగరానికి ప్రదీక్షగా చేసి **M.A. Teleg**

యలక్ట్రిక్ హారన్ల రాగాని కిన్ని

మోటారు సైకిళ్ళ మృదంగాని కిన్ని అనుగుణ్యంగా వర్తిస్తుంటాడని అంటారు.

NOTES

నారాయణబాబు 'విశాఖపట్నం' కవితలో

ఇక్కడ సోడాలో కాక్టెయిల్

ఢిల్లీలో ఉల్లిపాషాణం

సినిమాహాలులో శిశుహత్య

విమానంలో బ్రూణహత్య

పెట్టిబండిలో గర్భస్రావం. అని బీభత్స ప్రధానమైన సన్నివేశాన్ని చిత్రించాడు. రెండవ ప్రపంచ యుద్ధం మిగిల్చిన హింసా దృశ్యానికి కవిత్వ రూపమిది. ఆరుద్ర యాంత్రికతతో నిండిన జీవితాన్ని

"యాంత్రిక నాగరికత

కాంతివంతమైన చీకటివలె జీవితాన్ని ఆవరించి వుంది." అంటాడు.

సంక్లిష్టతతో నిండిన తెలుగు కవితకు ఆలూరి బైరాగి "నూతిలో గొంతుకలు" అసలైన ఉదాహరణ. కర్మపూర్వం కర్మ ఆచరణలో, కర్మ తర్వాత మనిషి అనుభవించే అస్తిత్వ వేదనను చిత్రించాడు బైరాగి. దాని కోసం హామ్లెట్, అర్జునుడు, ||రాస్కల్నికోవ్లను తీసుకున్నాడు.

"సోనియా! సంశయరజనిలో అత్మహింసల ఘోరావనిలో

త్రోవ తప్పిన ప్రేతకోటికి తోవ ఎక్కడ? వెలుగు ఎక్కడ?" అని ఆధునిక మానవుడి సంశయాత్మకతము

పలికించాడు.

సంక్లిష్ట కవిత్వంలో ప్రతీకల ప్రయోగం ఎక్కువగా ఉంటుంది. ఇది రూపపరమైన సంక్లిష్టత. తెలంగాణ ప్రజాసాయుధ పోరాటాన్ని వస్తువుగా తీసుకొని ఆరుద్ర 'త్వమేవాహం' కావ్యం రాశారు. ఈ కావ్యంలో ఆరుద్ర వాడిన ప్రతీకలు పద ప్రయోగాలు సామాన్య పాఠకుడికి అందవు. ఈ కావ్యంలో కాలమే వస్తువు. కాలానికి సంకేతం. గడియారం, ఇసుక నీటి గడియారాలు గతకాల మనస్తత్వానికి ప్రతీకలు. గంటలు పెట్టుబడిదారీ సమాజానికి, నిమిషాలు మధ్య తరగతికి, సెకండ్లు శ్రామిక వర్గానికి ప్రతీకలు. చిన్నముల్లు పెట్టుబడిదారీ మనస్తత్వానికి, పెద్దములు మధ్యతరగతి మనస్తత్వానికి, సెకండ్ల ముల్లు శ్రామికవర్గ మనస్తత్వానికి సంకేతాలు. స్టాప్వాచ్ విప్లవ కొలమానం. క్రీ. | విప్లవానికి ప్రోద్బలకం. అలారం సమకాలిక పరిస్థితుల పట్ల హెచ్చరిక. ఇంత సాంకేతిక పరిజ్ఞానంతో రాయబడిన కవిత అందరికీ అంతుబట్టదు. అలాగే ఆరుద్ర పైథాగరస్ సిద్ధాంతాన్ని కూడా ఈ కావ్యంలో వాడుకున్నాడు. (చూ డా.సి.నారాయణరెడ్డి, ఆధునికాంధ్ర కవిత్వము: సంప్రదాయములు, ప్రయోగములు).

కవిత్వంలో ఈ క్లిష్టత **1980** తర్వాత వేగం పుంజుకొంది. అయితే క్లిష్టత ఇటీవలి కాలంలో వెర్రితలలు వేస్తున్నది. కృతిమంగా ఉంటున్నది. పాశ్చాత్య దేశాల రూప ప్రాధాన్యాన్ని అతార్కికంగా తెలుగు కవిత్వం లోకి దిగుమతిచేసి కవిత్వాన్ని పాఠకులకు అందకుండా

చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సమాజానికి ఉద్యమాలకు దూరంగా ఉన్న వాళ్ళే ఇలాంటి కృతిమ సంక్లిష్టతను సృష్టిస్తున్నారు...

| 24.4 సాహిత్యం స్తబ్ధత :

తెలుగు సాహిత్య చరిత్రలో క్రీ.శ. **15**వ శతాబ్దాన్ని సంధియుగం అని. క్రీ.శ. **18**వ శతాబ్దాన్ని క్షీణయుగమని, ఆధునిక కాలంలో **1955-65** మధ్యగల దశాబ్ద కాలాన్ని స్తబ్ధతాయుగం **Age of stagnation** అని చరిత్రకారులు పేర్కొంటున్నారు.

నన్నయ్య కాలంనుండి శ్రీనాథుని కాలందాకా ప్రాచీనతెలుగు కవిత్వం అనేక పాయలుగా ప్రవహించింది. **|** కావ్యేతిహాసాల అనువాదాలొక పాయ, కథాకావ్యానువాదాలు మరొకపాయ, పురాణానువాదాలు ఇంకోపాయ. సంస్కృతం గద్య, నాటక ప్రక్రియల్ని కావ్యాలుగా అనువదించే పని మరోపాయ - ఇలా అనేక పాయలుగా సాగుతున్న ప్రాచీన సాహిత్య విమర్శ సౌందర్య శాస్త్రం

తెలుగు కవిత్వం **15**వ శతాబ్దంలో ప్రబంధ మార్గానికి దారివేసింది. **16**వ శతాబ్దం నుంచి పందొమ్మిదో శతాబ్ది ప్రధమార్ధం దాకా ప్రబంధ సాహిత్యమే ప్రధాన కవితా ప్రక్రియ అయింది. ఆరకంగా అనేకత్వంలోంచి ఏకత్వం ఏర్పడడానికి బాటవేసిన దశాబ్దంగా క్రీ. శ. **15** శతాబ్దం సంధియుగమైంది.

! శాస్త్రం

కేతం

ముల్లు

డిన

లోకి

లకు

మని,

ప్రబంధ సాహితీ యుగాన్ని పూర్వోత్తర యుగాలుగా విభజించుకుని ఉత్తర ప్రబంధ యుగాంతాన్ని క్షీణయుగం. అన్నారు సాహిత్య చరిత్ర కారులు, సాహిత్యం మౌలికతను సృజనాత్మకతను కోల్పోయి సాహిత్య మంటే గారడిగా నందువల్ల కాలాన్ని క్షీణయుగమన్నారు. పిల్లవసుచరిత్రలు కొల్లలుగా వచ్చి శబ్దాడంబరం, మొదటు శృంగారం ప్రాధాన్యం: వహించడం వల్ల కూడా ఆ పేరు వచ్చింది. కె.వి. రమణారెడ్డిగారి మాటల్లో 'రాజులు రాజాలైన కాలమది' (మహోదయం) కవులు రచనకు ఉపయోగించే గంటం మీద పన్నువేసి పూసపాటి సీతారామరాజు కూచిమంచి నిరసనకు పాత్రుడు కావడం, కూచిమంచి జగ్గకవికి దేహశుద్ధి చేయించిన ఏటికొప్పాక జమీందారు, పంటపొలాలలకు చెరువునీరు ఎక్కకుండా చేసి అడిదం సూరకవి ఆగ్రహాన్ని చవిచూసిన దంతులూరి జగన్నాథరాజు - ఈ వాతావరణం అప్పటి సాహిత్య స్థితిని తెలుపుతుంది.

హైకో కీ కాకెకుకై

కోకాకా కింక కూకి కూక కోకి

కూకో కొక్కూక కింక కోకై కోకా" వంటి పద్యాలు,

గర్భ, చిత్ర బంధ కవిత్వాలు అప్పుడు రాజ్యమేలాయి. **256** విధాలుగా చదవదగిన కందపద్యాన్ని మండపాక పార్వతీశ్వర శాస్త్రి రాశారని ప్రతీతి. కవిత్వం నిఘంటు పరిశ్రమగా మారింది. అర్థలోపానికి శ్రవణకటుత్వం జత చేరింది. స్వతంత్ర కల్పనా శక్తి అడుగంటింది. పాండిత్యం, సాముగరిడీలకు, కవిత్వం వినోదానికి పనికివచ్చాయి. "చండకరాఖండల ఖండపరశు చిత్రప్రద దోర్దండ సముద్రండ పరాక్రమాక్రాంత సమస్త శాత్రవచక్రప్రదత్త మత్తకరినృత్తకరీతుంగ తరంగ మాతంగ శతాంగాద్యుపాయన పరిపూర్ణ ప్రభూణ కరాళండును" ఇలా గుక్క తిప్పని వచనం" అని కె.వి.రమణారెడ్డి నాటి రచనా వాతావరణాన్ని వివరించారు. తాను సాహిత్యోద్ధరణకు పూనుకునే సమయానికి తెలుగు కవిత్వం చచ్చిపోతున్నదని సి.పి. బ్రౌన్ అన్నారంటే అనడా! అందుకే అది క్షీణయుగమనబడింది.

ఆధునికాంధ్ర సాహిత్యంలో **1955-65** సంవత్సరాలమధ్య గల దశాబ్దాన్ని స్తబ్ధతా యుగమని తెలుగు సాహిత్య చరిత్రకారులంటారు. (స్తబ్ధత అంటే ఒక మనిషిగాని, ఒక సంస్థగాని, ఒక సమాజంగాని తాను చురుకుగా సజీవంగా ఉండకపోవడం. వర్తమానంలో వర్తమానస్వభావాన్ని కోల్పోవడం. కాలానికి అనుగుణంగా స్పందించకపోవడం స్తబ్ధత. **1955-65** మధ్య అలాంటి స్తబ్ధత ఏర్పడిందని చరిత్రకారుల అభిప్రాయం)

బ్రిటిష్ పాలననుండి స్వతంత్రం **1947** ఆగష్టు నాటికి నెరవేరింది. తెలంగాణ విమోచనం **1948** నాటికి సిద్ధించింది. **1951** అక్టోబర్ **20**న తెలంగాణా ప్రజాసాయుధ పోరాటం విరమింపబడింది. **1952** ఎన్నికలలో కమ్యూనిస్టులు అధికంగా గెలిచి **1955** నాటి మధ్యంతర ఎన్నికలలో ఎక్కువగా ఓడిపోయారు. స్వతంత్ర భారత ప్రభుత్వం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, నూతన రాజ్యాంగం భారత ప్రజల మనోభీష్టాలను నెరవేరుస్తాయని కమ్యూనిస్టులు, అభ్యుదయ రచయితలు భావించారు. **1956** లో రష్యా కమ్యూనిస్ట్ పార్టీ **20**వ మహాసభ పార్లమెంటరీ పంథా ద్వారా కూడా సామ్యవాద సమాజాన్ని స్థాపించవచ్చని తీర్మానించింది. **1955**లో ఆంధ్రాలో కమ్యూనిస్టు పార్టీ ఓడిపోయినా, **1957**లో కేరళలో విజయం సాధించి పార్లమెంటరీ పంథా మీద విశ్వాసం నెలకొల్పుకుంది. **1955**లో న్యూయార్క్ లో అమెరికా నేతృత్వంలోని యూరోపియన్ దేశాలు **New world order** మీద ఒక సదస్సు జరిపాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మీద రష్యా ప్రభావాన్ని తొలగించి ప్రైవేట్ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడం ఎలా**?** అన్నది ఆ సమావేశం ఎకుండా. అందుకు ఒక అంతర్జాతీయ సంస్థను ఏర్పరచాలని తీర్మానించారు. అదే నేటి **World trade organisation** త్రిపురనేని మధుసూదనరావు, వార్త **12,2002).**

-ఈ నేపథ్యంలో

"రేపటి మనజలవిద్యుత్ ప్రణాళికలు

సిమెంట్ కాంక్రీట్ నిర్మాణాలు

M.A. Telugu

పారిశ్రామిక వ్యవసాయక సహ సమానాభివృద్ధితో ప్రతికుటుంబానికీ ఒక నివాసగృహం చూపిస్తాయ్ ప్రతివ్యక్తి చేతికి ఒక పని కల్పిస్తాయ్..

NOTES

ప్రతి మనస్సులో ఒక పరిశుభ్రమైన గీతం పలికిస్తాయ్" అని (శ్రీశ్రీ - ఖడ్గసృష్టి) నమ్మకం పెట్టుకున్నాడు కవి. ఈ క్రమంలో రాజకీయ ఉద్యమం స్తబ్ధతకు లోను కావడం పిల్ల ఆ ఉద్యమం మీద నిర్మింపబడ్డ అభ్యుదయ సాహిత్యోద్యమం కూడా స్తబ్ధతకు లోనైందని చరిత్రకారుల తీర్పు,

స్వాతంత్ర్యానంతరం ఏదో అభివృద్ధి జరుగుతున్నా ప్రతికూలాంశాలకూ కొదవలేదు. గ్రామాల్లో భూస్వామ సంపన్న వర్గమే రాజకీయాధికారంలోకి వచ్చింది. అధికార వ్యామోహం అధికమై ప్రజాసంక్షేమం రెండవదయింది. పట్టణాలకు గ్రామాల వలస పెరిగింది. అసమానతలు అక్రమాలు అలాగే కొనసాగుతున్నాయి. తెలంగాణా పోరాటం విరమణతో అభ్యుదయ రచయితలు, కళాకారులు సినిమా రంగంలో స్థిరపడ్డారు. జాతీయదినోత్సవాలకు, పండుగలకు | కవితలు రాయడం పరిపాటి అయ్యింది. ఉద్యమకాలంలోని తీవ్రతను కోల్పోయింది. వచన కవితా పితామహుడుగా పేరుపొందిన కుందుర్తి ఆంజనేయులు వచన కవితా ప్రచారానికి పూనుకొని **1956** లో ప్రీవర్స్ ఫ్రంట్ స్థాపించాడు. వ్యక్తివాదం, నిరాశావాదం, ఫ్రెంచి కళాకారుల నుండి అరువు తెచ్చుకున్న శుష్కప్రయోగాలు కవిత్వంలో ప్రవేశించాయి.

"ఏ సాహిత్యంలోనైనా సామాజిక ఉద్యమాలు తీవ్రత తగ్గినప్పుడు స్తబ్ధత ఏర్పడినప్పుడు ప్రధానంగా మూడురకాలు ధోరణులు పెడదారులుగా తలెత్తుతాయి. అవి తిరుగుబాటు ధోరణులు, వ్యక్తివాద ధోరణులు. రూపవాద ధోరణులు ' అంటారు. కె.కె. రంగనాథాచార్యులు (ఆధునిక సాహిత్యంలో విభిన్న ధోరణులు - పీఠిక)

1955 - 65 దశాబ్దాన్ని కేవలం కవిత్వం దృష్టితోనే పరిశీలించి స్తబ్ధతా కాలంగా నిర్ణయించారు. సాహిత్యచరిత్రకారులు. కవిత్వం దృష్టితో చూచినా ఇది స్తబ్ధతా కాలం కాదంటారు డా.సి. నారాయణరెడ్డి. "స్థూలముగా చూచినచో ఈ దశాబ్ది కవిత్వము సమన్వయ ధోరణిలో నడచినట్లనుపించును... **1954 - 55**ల వరకు అభ్యుదయకవిత్వోదయము సాగినది. భావకవిత్వమేనాడో కనుమరుగైనది. అధివాస్తవికవాదము మున్నగు విచిత్ర కవితా ప్రయోగములు అంకురస్థితిలోనే అణగారి పోయినవి. ఈ మూడింటిని తలదన్నిన సరిక్రొత్త ప్రయోగము ఈ పదేండ్ల కాలమున వెల్వడలేదు. అంతమాత్రమున ఈ దశాబ్దిలో కవితా రంగము నిర్వీర్యమైనదని అనుకొనకూడదు." **(**ఆధునికాంధ్ర కవిత్వము: సంప్రదాయములు : ప్రయోగములు)

కవిత్వాన్ని దృష్టిలో పెట్టుకొని చూచినా కుందుర్తి తెలంగాణా, యుగే యుగే కావ్యాలు ఈ దశాబ్దంలో వచ్చాయి. విద్వాన్ విశ్వం పెన్నేటి పాట రాయలసీమలో **1948 - 53** మధ్య కరువును వస్తువుగా చేసుకొని వచ్చింది. **1962- 63** ప్రాంతంలో భారతిలో గత దశాబ్దికాలంలో (**1952-62)** వచ్చిన కావ్యాల్లో గొప్ప కావ్యమేది**?** అనే చర్చ జరిగింది. **|** అందులో అత్యధికులు 'పెన్నేటి పాట' ను పేర్కొన్నారు. పుట్టపర్తినారాయణచార్యులు 'మేఘదూతము' ఈ దశాబ్దిలోనే వచ్చింది. ఈ దశాబ్దిలో కవిత్వ పరంగా పోయిన పొల్లుపోగా, మిగిలిన గట్టి కూడా ఉంది. అందువల్ల రాజకీయోద్యమం **|** లేదు గనక సాహిత్య స్తంభించింది అనడం సంపూర్ణ సత్యంకాదు. పైగా కవిత్వ చరిత్ర సాహిత్య చరిత్ర కాదన్నది చాలామంది మరచిపోయి స్తబ్ధతావాదం చేశారు. ఆ దశాబ్దంలో పెద్దిభొట్ల సుబ్బరామయ్య, తిలక్, రావిశాస్త్రి వంటి కథా రచయితలు ఎన్నో గొప్ప కథలు రాశారు. జీవిత వైరుధ్యాలను చిత్రించారు. కాళీపట్నం రామారావు యజ్ఞం కథ **1** నాటి 'పెన్నేటి పాట' **1964** నాటి 'యజ్ఞం' **1962** నాటి రావిశాస్త్రి 'నిజం' నాటకం. వంటి రచనల్ని మొత్తం సాహిత్య ప్రక్రియల్ని దృష్టిలో పెట్టుకుని సాహిత్యాన్ని అంచనా వెయ్యవలసిన అవసరం ఉంది. కాకుంటే ఉద్యమ కాలంలో వచ్చినంత ఉద్భతంగా ఉద్యమం లేని రోజుల్లో రాకపోవచ్చు. ఉద్యమేతరు కాలంలో అనవసర ప్రయోగాలు జరిగి ఉండవచ్చు. అయితే గంభీర సాహిత్యం పూర్తిగా స్తంభించి పోయిందనడం సరికాదు. ఈ దశాబ్దంలో రచయితలందరూ, సాహిత్య ప్రక్రియలన్నీ సంపూర్ణంగా వర్తమానంతో సంబంధాలు తెంచుకున్నట్లు భావించడం శాస్త్రీయంకాదు.

2001 ఇండియా టుడే సాహిత్య వార్షిక సంచిక ప్రచురించిన 'తర్జనభర్జన' లో స్తబ్ధతను గుర్తించిన ఈ కింది కలకు

అభిప్రాయాలు స్తబ్ధతను గురించి కొంత అవగాహన కలిగిస్తాయి... **1.** సమన్వయకర్త: డాక్టర్ ఎన్. గోపి

సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం

సాహిత్యంలో అసలు స్తబ్ధత ఉంటుందా**?** ఉద్యమాలు వచ్చి వెళ్ళిన తర్వాత ప్రజ్ఞత వచ్చిందన్నమాట నిజమేనా**??** అభ్యుదయ ఉద్యమం తర్వాత **1955** నుంచి **1965** వరకూ స్తబ్ధత వచ్చిందన్నారు. నాయని కృష్ణకుమారి: సాహితీఉద్యమాలు వెల్లువెత్తిన తరువాత స్తబ్ధత ఏర్పడడం సాహితీ ప్రపంచంలో

NOTES

విమర్శ

కాల

చిత్ర

ఈ

2-

డి.

3 ఓల్గా: సాహిత్యంలో స్తబ్ధత లేనేలేదు. **55** నుంచి **65** వరకు స్తబ్ధత ఏర్పడిందనుకున్నారు. కాగా ఆ కాలంలో ప్రధానమైన నవలలు వచ్చాయి. అయితే సాహిత్యమంటే కవిత్వమే ననుకుంటాం. ఈ వచ్చిన మార్పును పెద్దగా**, ..** దగ్గరికి తీసుకొని దానిని అర్థం చేసుకోవడానికి ఒక పరిణామం చోటు చేసుకుంటుంది. అది అలా పరిణామ దశలో.. ఉన్నప్పుడు కూడా మనకు స్తబ్ధత ఏర్పడిందేమోననిపిస్తుంది.

4 వేణుగోపాల్: అసలు తెలుగులో సాహితీ చరిత్రలో స్తబ్ధతకు కవిత్వం ప్రాధాన్యం గానే చూస్తున్నాం. ఏ విషయం చెప్పడానికైనా కవిత్వమే ప్రధాన వాహిక అయింది. ఉద్యమాలన్నిటినీ ఆ వైపు నుంచి చూస్తూ కవిత్వం రానప్పుడు దానిని స్తబ్ధత అంటున్నారు. **1955-65** దశకంలో సామాజిక సంచలనాలు చాలా తక్కువగా ఉన్నాయి. విశాఖ ఉక్కు తర్వాత చెప్పుకోదగ్గ సామాజిక సంచలనాలు లేవు. సామాజిక సంచలనాలనే సాహిత్యం ప్రతిఫలిస్తుందని అనుకోవడం వల్ల కూడా ఈ స్తబ్ధత కనిపిస్తోంది. మన ముఖ్యమైన నవలలన్నీ కాలాతీత వ్యక్తులు లాంటి నవలలుగానీ**,** దాశరథి రంగాచార్య గ్రంథాలుగాని**,** రంగనాయకమ్మగారి నవలలు కాని**,** వాసిరెడ్డి సీతాదేవి నవలలుకాని విజృంభించింది. **1955-65** లలోనే**,** స్తబ్ధత అనటం మనకు అలవాటైపోయింది. పునరాలోచన చేసుకోవడం లేదు. ఇప్పటి కైనా పునరాలోచన చేసుకొని కవిత్వానికి స్తబ్ధతే**,** సామాజిక సంచలనానికి స్తబ్ధత తప్ప మొత్తం సాహిత్యానికి స్తబ్ధత కాదు అనే ఆలోచన చేయాలి.

5. కె.ఎన్.వై. పతంజలి: స్తబ్ధత ఉందని నేననుకోవడంలేదు.

6. వేదగిరి రాంబాబు: ఈ స్తబ్ధత ఏర్పడిందన్న కాలంలోనే పుస్తకాలు ఎక్కువగా అమ్ముడయ్యాయి. **60**ల ప్రాంతంలో ఎక్కువనుంది కథారచయితలు వచ్చారు. సాహిత్యంలో మొత్తంగా చూస్తే మాత్రం స్తబ్ధత లేదు. ఉద్యమాలకూ వాదనలకూ ఉండవచ్చు.

17. హెచ్చార్కె ఇక స్తబ్ధత అన్నారు. ఇది తుఫాను ముందరి ప్రశాంతత. ఒక ధోరణికి స్తబ్ధత ఉంటుంది. దానిని ఎవరికివారు తమకున్న అనుభవాలను దృష్టిలో పెట్టుకొని తమలో వచ్చిన స్తబ్ధత లోకం స్తబ్ధత అనుకుంటున్నారు. స్తబ్ధతలో అందరికీ దగ్గరైన కవిత్వం వచ్చింది. సంపూర్ణ స్తబ్ధతరాదు.

8. గోపి: ఉద్యమానికి ముందు, ఉద్యమానంతరం మధ్య గ్యాప్ ను స్తబ్ధత అనవచ్చా? ఉద్యమమే చైతన్యమయినప్పుడు. ఉద్యమానంతర స్థితి స్తబ్ధత అవుతుందా?

13. సతీశ్ చందర్: ఇప్పుడున్న కండిషన్ను అలా పిలవవచ్చు. స్తబ్ధత అనేది మనం **55-65** మధ్యకాలాన్నిగానీ, లేకపోతే అభ్యుదయ కవిత్వం వచ్చి, చచ్చుబడి, తిరిగి దిగంబర కవులు తట్టి లేపే వరకూ ఉండేటటువంటి కాలాన్ని గానీ, లేదా విప్లవ కవిత్వం కొంచెం నినాదప్రాయమై మొద్దుబారి మధ్యలో కొద్దిగా అస్పష్ట కవిత్వం అని ముద్రవ పద్ధటువంటి కవిత్వం - అంతర్ముఖ కవిత్వం - వచ్చినప్పుడు కానీ, ఈ దశలు, కాలాలు, మనవాళ్ళు ముఖ్యంగా విమర్శకులు ముఖ్యంగా స్తబ్ధత అని పిలుస్తున్నారు. ఇప్పుడుండే పరిస్థితులకు ఈ పదం సరిపోతుందా లేదా అన్నది వేరే సంగతి. ఇలా అనుకున్నప్పుడు దీన్ని బహుశా ఈ స్తబ్ధతను ఏమంటున్నారంటే ఒక సామూహికమైన చేతన కనిపించనప్పుడు, నేను రాసేది, నాపక్కవాడు రాసేది ఒకటి కానప్పుడు, ఒక అయిదారుగురు కలసి ఒకేభావ స్రవంతిలో రాయనప్పుడు, ఈ అయిదారుగురు రాసిన భావ స్రవంతినే పాఠకుడు మరొకరు ఏకకాలంలో స్వీకరించనప్పుడు, పరిస్థితినే సాహిత్య భాషకు పరిమితమై మాట్లాడితే దాన్ని స్తబ్ధత అంటున్నాం.

10. నగ్నముని: టివి ఛానల్స్ వల్ల పఠనాసక్తి తగ్గలేదు. పత్రికలు తగ్గిపోయాయి. రాసేవాళ్ళు పెరిగారు. చదివేవాళ్ళు | పాఠకులను లో సెటుకొని రాస్తున్నారు. కొత్త మాడల్స్ వచ్చి కూర్చున్నాయి. సీరియన్స్ సంఖ్య పెరిగారు. ఇది కూడా ఒక కారణం. బాగా రాసేవాళ్ళకు కూడా ప్రచురణకు అవకాశం లేకుండా పోతోంది. కొత్త **M.A. Telugu**

బాగానే ఉన్నప్పటికీ సీరియస్ రచనలు తగ్గేప్పటికి స్తబ్ధతలాగా కనిపిస్తోంది.

NOTES

ఈ చర్చంతా పరిశీలిస్తే "స్టబ్బత" అనే భావనకున్న అనేక పార్శ్వాలు, 'సూత' అనే భావనను ఆవరించిన ఆలోచనలు తెలుస్తాయి, రాజకీయ సాంఘిక ఉద్యమాలు ఉన్నప్పుడు సాహిత్యం ఉద్భతంగా వస్తుంది. అవి మందగించినప్పుడు ఉద్యమాలను మదింపు చేసే సాహిత్యం వస్తుంది. మరో ఉద్యమం రావలసిన అవసరాన్ని సూచించే

సాహిత్యం వస్తుంది. అంతే తప్ప సాహితీ స్రవంతి ఎప్పుడూ ఆగిపోదు. లేకుంటే ఉద్యమేతర కాలంలో కొన్ని అసాంఘిక ధోరణులు, స్వభావం లేని ప్రయోగాలు జరిగే అవకాశం ఉంటుంది. అసో

24.5 సాహిత్యం - అశ్లీలత

"కన్యాశుల్కం (గురజాడ రచించిన నాటకం) లో అసభ్యకర విషయాలే ప్రాధాన్యం వహించాయి... ఇప్పుడెనకైనా కన్యాశుల్కం యథాతథంగా ప్రదర్శిస్తే సామాన్యజనం కూడా అందులోని బూతులను చూచి తుపుక్కున ఉమ్మేస్తారు. | అని పులిచెర్ల సాంబశివరావు **1978** ఆగష్టు 'భారతి' లో విమర్శించారు. అందుకు **1978** నవంబరు 'భారతి' లో సర్దేశాయి తిరుమలరావు "నేనూ కన్యాశుల్కం చదివినాను. దానిపై కొంతవ్రాసినాను కూడా. నా కూడా అస కన్పడలేదు." అని సమాధానమిచ్చారు..

స్త్రీ పురుష సంబంధాలలోని లైంగిక సంబంధ పదజాలాన్ని బహిరంగంగా సాహిత్యంలో ప్రయోగిస్తే అది అసభ్యతగా అశ్లీలంగా భావింపబడుతున్నది. నిజానికి మనిషి చరిత్రలో స్త్రీ పురుష సంబంధాలు చాలా సున్నితమైనం స్త్రీ పురుష లైంగిక సంబంధాలు కేవలం శారీరకాలే కాదు మానసికాలు కూడా. చరిత్రలో పితృసామ్య వ్యవస్థ బలపడి స్త్రీ పురుషుడి చేతిలో కీలుబొమ్మగా మారిన క్రమంలో స్త్రీ పురుష లైంగిక సంబంధాల్లోకి విధినిషేధాలు ప్రవేశించాం. ప్ర ఒకవైపు కామాన్ని కళగా భావించే సమాజమే దానిపట్ల అనేక ఆంక్షలు విధించింది. స్త్రీ పురుషుల కలయిక ప్రేమ గౌరవాల పునాదిమీద జరగాల్సింది. అది కేవలం శారీరక క్రియగా మిగిలిపోయింది. ఈ పరిణామాల తర్వాత అశ్లీలత అనే భావన ఏర్పడింది.

అశ్లీలతను ప్రాచీనాలంకారికులు కావ్య దోషాలలో ఒకటిగా పరిగణించారు.

"వ్రీడ జుగుప్సా మంగళ

శీలములగు పదములొకటి జేర్చిన యవి య శ్లీలములగు" అని నరసభూపాలీయం చెబుతుంది.

ఫ్రీడాకరం, జుగుప్సాకరం, అమంగళశంకాకరం అని అశ్లీలం మూడు రకాలు. వామనుడు "అసభ్యర్థాంతర స స్మృతి హేతు శ్చాశ్లీలం" అని అశ్లీలతను నిర్వచించాడు. ఒక పదానికి అనేకార్థాలుండగా ఒక అర్థం అసభ్యంగా ఉన్నా, పదం సభ్యర్థం కలిగునా ఏకదేశం ద్వారా అసభ్యర్థాన్ని స్మరింపజేసినా అది అశ్లీలమనే దోషమవుతుందని

ఒక నిర్దిష్టకాలంలో సమాజంలో నాగరికతగా ఉత్తమ సంభాషణగా ఆమోదం పొందిన మాటతీరుకు భంగం కలిగించే పదప్రయోగం అశ్లీలంగా భావింపబడుతుంది. ఒక భాషలో సాధారణంగా వ్యవహర్త భాషలో బూతుమాటగా ఉన్నదానిని మరోభాషా పదం చెబితే అది బూతుకాకుండా పోతుంది. తెలుగులో 'పియ్య' 'ఉచ్చ' వంటి మాటలు నీచమైనవిగా అనిపిస్తాయి. వాటినే విసర్జనం లేదా అశుద్ధం, లేదా మలం, మూత్రం అంటే అవి నీచమైనవి కాప కవి చౌడప్ప పద్యాలలో మనం అశ్లీల పదాలుగా భావించే తెలుగు మాటలనేకం ఉన్నాయి. వాటిని సంస్కృతంలోకి మారిస్తే అశ్లీలమనిపించదు. స్త్రీ పురుషాంగాలను తెలుగు పదాలలో ఉచ్చరించడానికి మనం చాలా ఇబ్బంది పడతాం | వాటినే యోని, శిశ్నం అనడానికి సంకోచించం. తెలుగులో 'అతు' అనే మాటను స్త్రీ పురుష సమక్షంలో గాని, చిన్నవాళ్ళు పెద్దలముందర గాని ఉచ్చరింపరు. బూతు అనే భావన ఉంది గాబట్టి. కాని తమిళంలో ఆ మాటకు అని అర్థం. అందువల్ల అశ్లీలత సాపేక్షంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ఇవాళ కోస్తా ఆంధ్రలోగాని, రాయలసీమగాని యవ్వనంలో ఉన్న స్త్రీని 'అవ్వ' అంటే కోప్పడతారు. తెలంగాణాలో ఆమాట బహుళంగా ప్రయోగింప బడుతున్నది. నన్నయ్యకాలంలో ప్రతిష్ట అన్వే

80

ప్రాచీన సాహిత్యంలో సైరంధ్రిని కీచకుని ఇంటికిపోయి మద్యం తెమ్మంటుంది సుధేష్ణ. అప్పుడు సైరంధ్ర "ఉత్పలగంది! నన్నుడుగు మొడ్లను బంపుము గల్లు దేరి" అంటుంది. "నన్ను + ఉడుగుము+ఒడ్లనుబంపుము" అన్నచోట ర.

సంధివల్ల పురుషాంగ సూచకపదం ఏర్పడింది తప్ప, తిక్కనపని గట్టుకుని వాడినది కాదు. భాషలో సంధి చేసినా, మరిని విడదీసి నా బూతులుగా మారే పదాలు చాలా ఉన్నాయి. సంధి వల్ల బూతుపదం ఏర్పడినా అది అశ్లీలంకాదు. తులేని పదాన్ని విరిచి బూతును సృష్టించడం అశ్లీలం అవుతుంది.

NOTES

విమర్శ

ఉత్తరహరివంశంలో ఊర్వశి నరకాసుర సంవాదంలో నరకుడు ఊర్వశితో "ఇట్టి లంజమాటలు గలవే" అంటే.. 'లంజియనాడు నేను" అంటుంది. లంజరికాన్ని పురుషప్రపంచమే సృష్టించి, ఆ పురుష ప్రపంచమే స్త్రీని నిందించడం. విదూరం.. కావ్యాలలో స్త్రీని అంగాంగ వర్ణన చెయ్యడంలోను, సంభోగ వర్ణన చెయ్యడంలోను పురుష దృష్టి ఉందని | మరచి పోకూడదు. కవులలో అత్యధికులు పురుషులే. స్త్రీని తాము చూడాలనుకున్న రీతిలో వర్ణించారు. క్రీ.శ. **15** శతాబ్దం నాటికి తెలుగు కవులమీద విశిష్టాద్వైత మత ప్రభావం పడింది. అభివృద్ధి చెందిన వ్యవసాయంలోంచి. . పాలకులలో భోగదృష్టి పెరిగింది. మగవాడి భోగానుభవానికి వస్తువు స్త్రీయే. సంస్కృత సాహిత్య సంస్కారాన్ని వంటబట్టించుకున్న మధ్యయుగ తెలుగు కవుల భోగదృష్టి సామాజిక మర్యాదల్ని తుంగలో తొక్కింది. శృంగారనైషధంలో "లునికి దమయంతి మర్మాంగం 'పిప్పలచ్చదం' రావిఆకులాగా కనిపించడంలో భోగదృష్టి ఉంది. సామాజిక సంస్కారంలుప్తమైపోయింది. "మన్మధుని కొంపయొక చెంప కనుపింహా" అని శ్రీనాథుని చాటువులలో వచ్చే మాట ఈ భోగదృష్టి రూపంలోని ఆశ్లీలతకు కొనసాగింపే. క్రీడాభిరామంలో అశ్లీలతకు కొదవలేదు. పూర్వ ప్రబంధయుగంలో కన్నా ఉత్తర ప్రబంధ యుగంలో అహల్యా సంక్రందనం, శశాంకవిజయం, రాధికా పురుషులు రాసినా, స్త్రీలు రాసినా - లైంగికత్వాన్ని విశృంఖలంగా వర్ణించారు. సాంత్వనం వంటి గ్రంథాల్లో అవి

పదినీతులు పదిబూతులు

పదిశృంగారములు గల్గు పద్యములు సభం

జదివిన వాడే యధికుడు" అని కవిచౌడప్ప అధిక్షేపించే వాతావరణం ఆ నాడుంది.

భావ కవిత్వాన్ని తిరస్కరిస్తూ భావకవుల భావనా సౌకుమార్యాన్ని తన మొరటు పదాలతో తిప్పికొట్టాడు పట్టాభి. "ఆహొజాతికన్నియ చిక్కని నిక్కబొడుచుకొని

వచ్చినట్టి గట్టిరొమ్ము"

" అరటి పండున్ పగులతీసి తినేలా

మ్రింగివేశాన్నే నా నగ్నాంగమ్మును"

ఈయన కన్నా ముందు గురజాడ కన్యాశుల్కంలో 'లంజ' వంటి మాటల్ని ప్రయోగించారు. విశ్వనాథ రామాయణ " కల్పవృక్షంలో "లంజయాయెంత కిందకు గుంజితివె" అనిపిస్తాడు విశ్వామిత్రునితో, శ్రీశ్రీ మహాప్రస్థానాన్ని కొడాలి . | ఆంజనేయులకు అంకితమిస్తూ "దొంగలంజకొడుకు లసలే మసలే ఈ ధూర్తలోకాన్ని వదలి వెళ్ళిపోయావా నేస్తం". అని బాధపడ్డాడు.

ఈ సందర్భాలలో సాహిత్యంలో అశ్లీలత చర్చనీయాంశం కాలేదు. దిగంబర కవిత్వం రావడంతో ఇది మొదలైంది. కదలిక లేని సమాజాన్ని కదిలించాలని, నిద్రపోతున్న వ్యవస్థకు షాక్ ట్రీట్మెంట్ ఇవ్వాలని దిగంబర కవులు సభ్యసమాజం ఆమోదించని పదజాలాన్ని విశృంఖలంగా ఉపయోగించడంతో ఈ చర్చ మొదలైంది. "ప్రబంధాంగనల తొడలు తాడిమొద్దులు" "స్వార్థపు కాంక్రీటు తొడలు" 'కుళ్ళిపోయిన వక్షం' 'పుచ్చిపోయిన పిండం', 'కొజ్జాలకామకేళి' 'కుష్ఠుచేతుల్తో "రొమ్ములు పిసికి పిసికి,' 'తొడలు నలిపి నలిపి,' 'అవయవంలో గర్భగుడిలో వేళ్ళు దోపి దోపి,' వంటి మాటల్ని వాడడానికి వాళ్ళు వెనుకాడలేదు. "భూమి మధ్య మధ్య ఊగుతున్న వరిబీజములా వున్నది" అనే దాకా కూడా వెళ్ళారు. వాళ్ళు. అప్పట్లో సమాజంలో పెద్ద వ్యతిరేకత వచ్చింది. సమాజం పట్ల వాళ్ళ కున్న కోపం సహేతుకమైనదైనా, దానిని అభివ్యక్తం చేసిన తీరు మీద అక్షేపణ లొచ్చాయి. రాచమల్లు రామచంద్రారెడ్డి సమాజం చెడిపోయిన మాట వాస్తవమేగాని, వీళ్ళు రాసిందంతా కవిత్వమనుకునేంతగా చెడిపోలేదని ఆక్షేపించాడు. వాళ్ళ కవిత్వంలోని అశ్లీలతను | ఆక్షేపించిన వాళ్ళమీద కూడా వాళ్ళు తిరుగుబాటు చేశారు.

"ఒరే పీనుగా

ఇది కూడా నీకు అశ్లీలంగానే కనుబడుతున్నదా**?" M.A. Telugu**

"ఆలం పలుకుతోంది దిగంబరాక్షరం అంటున్నావు సిగ్గులేకుండా**".**

NOTES

అని ఎదురు తిరిగారు. అయినా ఆవంత్స సోమసుందర్**,** ఏటూరి బలరామ్మూర్తి వంటి వాళ్ళు సమ్మతించలేదు. దిగంబర కవులు సాధించినది మానవజాతికి రుగ్మతనీ సిఫిలిసి నీ కుష్టుని తప్ప అన్యంకాదు" అన్నారు సోమకుం **1** అయితే దిగంబరకవులు బూతుపదాలను ప్రయోగించడాన్ని సైద్ధాంతికంగా**,** సందర్భికంగా పరామర్శించి వాళ్ళ ద **|** బూతులు రాయడం మీద కాదని**,** కుళ్ళిపోయిన సమాజాన్ని ఆ పదజాలంతో కుదిపి లేపాలని వెల్చేరు నారాయణ రాఘ్ష - వంటి వాళ్ళు వాదించారు. ఇటీవల స్త్రీ వాద కవిత్వాన్ని జ్వాలాముఖి ప్రతిఘటించిన సందర్భంగా**,** ఆయన్ని విమర్శగ జయప్రభ ఆంధ్రప్రభలో దిగంబర కవులు చెడిపోయిన సమాజాన్ని విమర్శించడంలో స్త్రీలను ఎంత అవమానించార పెద్ద వ్యాసం కూడా రాశారు.

ఏ రచనలో నైనా విషయం విధానం అని రెండంశాలుంటాయి. ఈ రెండు సమన్వయం పొందాలి.

"అయిదేళ్ళ పెంటపోగులో దొరికిన అద్ధం పెంకులో ఎంతకీ పగలని తన అవయవాన్ని చూసుకుంటూ

గర్వంగా మురిసిపోతున్నది ఆంధ్రమాత" పార్లమెంటరీ వ్యవస్థ విఫలమైనదన్నది విషయం. దానిని శ్రీకా భావించి అలా ప్రకటించడం విధానం. ఈ రెండూ సమన్వయం పొందాయా అన్న దాని పట్ల అభిప్రాయభేదాలున్నాయి. దీనివల్ల సంధించిన బాణం తగలవలసిన వాళ్ళకే గాక తగలకూడని వాళ్ళకు కూడా తగులుతున్నదంటారు పాసికేది. శివశంకర్.

ఇటీవల స్త్రీవాదులలో కొందరు లైంగిక పదజాలంతో పురుషస్వామ్య వ్యవస్థ మీద దాడి చేయడం తెలిసించే అది పరా

వేలవేల వీర్యాల వర్షాన్ని

వంటి వా

ఒక

మన

మ

G

చెందని

కళ్ళుమూసుకునైనా భరిస్తున్నదాన్ని" అంటారు ఘంటసాల నిర్మల, ఒకనాటి దిగంబర కవిగా జ్వాలాముఖి స్త్రీవాద కవిత్వం మీద దాడి చేయడం ఆలోచింపదగింది. వీళ్ళకెవరికి **of alina** బూతులు రాయాలన్న ఉబలాటం లేదన్నది వాస్తవం. ఇక ఎటొచ్చి ఇది రూప సమస్య, ఈస్థటిక్స్ సమస్య

ఇక బూతంటూ ఉందంటే అది తెలుగు సినిమాలలోనే. ఒకప్పటి ద్వంద్వార్థపదాలు నేడు ఏకార్థ పదాలుగా నే ప్రత్యక్షంగా ప్రయోగింపబడుతున్నాయి. స్త్రీ పురుష సంబంధాలను ధ్వంసం చేసే సంభాషణలు, సన్నివేశాలు పాటలు తెలుగు సినిమాలు ప్రేక్షకుల మీద

కుమ్మరిస్తున్నాయి. ఒకనాడు సినిమాలలో ముద్దుల మీద చర్చలు జరిగాయ ఇవాళ ప్రత్యక్షంగా సినిమాలలో ముద్దుల వర్షాలు కురుస్తున్నాయి. నాయికల వేషాలు సరేసరి. తెలుగు ఆడపడుచులకు బట్టలు కరువయ్యాయా అన్నట్లుంటుంది నాయిక వేషం.

2.4.6 సాహిత్యం: పరాయీకరణ

గాయకుడి నాలుకమీద నర్తించిగానమయ్యే శబ్దమే బిచ్చగాడి నోటిలో నలిగి జోలె తెరుస్తుంది.

కవిగుండెలో రగిలి గీతమయ్యే శబ్దమే

కాఫ్టన్ గా మారి

వ్యాపారి చేతిలో దోపిడీ సాధనమవుతుంది.

- శబ్దమే కాదు.

ప్రతిదీ పరాయి చోట కాపురం చేస్తోంది. శ్రామికుడి కంఠంనుంచి బాంబై పేలే నినాదం శత్రు హస్తంలో పడి మోసపూరితమవుతుంది. మంటల్ని వ్యాపింపజేసే మన పాట వాడి చేతిలో పడి వ్యాపార సరుకవుతుంది. ప్రపంచాన్ని కంపింప జేసే మన ఆయుధం వాడి కుర్చీకి ఒక కాలవుతుంది.

Philos

చేయడా

తాత్విక

మారిపో

పడటం

82

అయితే

M.A. Telugu

కాకితన్నీ పోయేరన్నా

కాకిపిల్లా తన్నిపోయేరన్నా" అనే జానపద గేయం శ్రామికుడు పరాయీకరణ చెందిన వాస్తవాన్ని చెబుతున ప్రాచీన సాహిత్యంలో రాజతిరస్కారం చేసిన కవుల్లో, వైరాగ్యం ప్రకటించిన కవుల్లో కనిపించేది పరాయీకరణ లక్షణావు "అంతా మిథ్య తలంచి చూచిన" అని ధూర్జటి అనడంలో పరాయితనమే దాగి ఉంది.

NOTES

ఆధునిక సాహిత్యంలో స్వాతంత్ర్యానంతర సాహిత్యంలో అక్కడక్కడా కనిపిస్తూ ముఖ్యంగా నగరాలలో జీవించ కవులలో కనిపిస్తూ **1985** తర్వాత అంతర్జాతీయ పరిణామాల ప్రభావం వల్ల తెలుగు సాహిత్యంలో పరాయీకరణ భావన తీవ్రరూపం ధరించింది. యాంత్రికనాగరికత, వస్తుసంస్కృతి బలపడి ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకర ప్రభావంతో పరాయీకరణ భావన మరింత బలపడుతున్నది.

మొదట్లో ఉదాహరించుకున్న 'పరాయీకరణ' కవిత ఈ క్రమాన్నంతా సృజనాత్మకంగా చెబుతున్నది. సృష్టించిన సంగీతాన్ని ఇంకొకడు సొంతం చేసుకుంటున్నాడు. ఒక కవి ఒక నిర్దిష్ట సామాజిక పరిస్థితిలో అప్పటి జీవితంలోని అపసవ్యధోరణిని ఎండగడుతూ ఒక అద్భుతమైన కవిత రాస్తే, దానిని తర్వాతి కాలంలో వ్యాపారవర్గం తన వ్యాపార ప్రకటనలకు వాడుకుంటున్నది. ప్రజల పాటల బాణీలు ప్రజావ్యతిరేకభావప్రచారానికి ఉపయోగపడుతున్నాయి. దేశం మనుగడే పరాయీకరణకు లోనవుతున్నదన్న భావన ఆ కవితలో వర్ణింపబడింది.

వ్యాపార నాగరికత పెరుగుతూ మానవీయ నాగరికత తరిగి సమాజం అమానవీకరణ (డీహ్యూమనైజేషన్)

మవుతున్నదన్న భావన తెలుగు రచయితల్లో కలుగుతున్నది.

మనిషి నాడీ మనిషికి అందదు

నాకళ్ళు నా దగ్గర లేవు నా కాళ్ళు నాదగ్గర లేవు నా చేతులు ఎక్కడ? ఎవడి జేబులో

ఎవడిదీ నోరు?

నా జీవితం జేబులో ఏ ఫాక్టరీదీ మురికి?.... ఎవరు ధరల బండరాళ్ళు కట్టి నన్ను సముద్రంలో పడేసింది?

నానుంచి నన్ను దూరం చేసింది?

నా పెళ్ళాం ఏడుస్తోంది.

వినకూడదు వినకూడదు వినడానికి ఫైం లేదు. పొద్దున్నే పేపర్లో నా కొడుకు

చదవకూడదు చదవకూడదు

సైంటిఫిక్ వే ఆఫ్ లివింగ్

దేన్నీ పట్టించుకోకూడదు...

ఎవరు మార్చేశారు నన్ను నాకు తెలియకుండానే

నేనే గుర్తుపట్టలేకుండా

డిహ్యూమనెజ్డ్ హ్యూమనైజ్డ్..

నేనెవరో నాకు తెలియదు.

నన్నెవరో చంపేశారు.

నన్నెవరో ఓట్లకోసం పెంచారు.

నన్నెవరో అదనపు విలువకోసం పెంచారు.

నన్నెవరో ఓట్ల కోసమే చంపేశారు.

"నన్నెవరో అదనపు విలువల కోసమే చంపేశారు.

(వశీరా: డిహ్యూమనైజేషన్)

పెట్టుబడిదారి వ్యవస్థలో

ఎవడి జీవితం వాడిది కాకుండా పోతున్నతీరుకు ఈ కవిత కళాత్మక ప్రతిఫలనం. ఈ దృష్టితో చూచినప్పుడు అమ్మాయి పెళ్ళి వరకట్నంతో ముడిపడి ఉండడం పరాయీకరణ**,** రైతు ఉత్పత్తుల ధరలు నిర్ణయం**,** వ్యాపారుల హక్కుగా ఉండడం పరాయీకరణ**,** కూలీల జీతభత్యాల నిర్ణయం భూస్వాముల ఇష్టాయిష్టాల మీద ఆధారపడడం పరాయీకరణ. మనుషుల సామూహిక జీవితం కులమతాధిపతుల మీద ఆధారపడటం పరాయీకరణ**,** రైతు వ్యవసాయం చెయ్యలేక భూములిన్ని తెగనమ్ముకొని వృత్తిని మార్చుకోవడం పరాయీకరణ ఇలా.. - వేయి శిరస్సుల నాగరాజుగా కనిపిస్తున్నది..

NOTES

ఇప్పటి

"ఆఖరికి నన్ను కన్న భూమి నా చేతులూ నా కాళ్ళు నా కళ్ళు

సమస్తాంగాలు అయిన భూమి నాదంటానికి వీల్లేదు.

నా చేతులు నా వంటానికి వీల్లేదు. నా శరీరం నా దంటానికి వీల్లేదు

నేను నేనంటానికి వీల్లేదు" అని కె. శివారెడ్డి (అజేయం)

కేషన్ రైతు జీవితం పరాయీకరింపబడటాన్ని కవిత్వీకరించాడు. నూతన ఆర్థిక విధానాలవల్ల వ్యవసాయం బలహీన పడిన కారణంగా ఇంకా అనేక కారణాల వలన గ్రామాల ప్రజలు పట్టణాలకు వలసపోవడాన్ని

"పల్లెలు పలచబడుతున్నాయి.

పట్టణాలు బలిసిపోతున్నాయి." అని పి.ఎల్. శ్రీనివాసరెడ్డి సూత్రీకరించారు. ముఠానాయకుల ప్రాబల్యంలో సామాన్యుల బ్రతుకు చిక్కుకొని ఉండటాన్ని "ఇక్కడ

ఎవడి జీవితమూ వాడి సొంతం కాదు.

ఇది పరాధీన సీమ" అని మరో కవి అన్నాడు.

"కొత్తపాలెగాళ్ళ చేతుల్లో

భూముల్లానే బతుకులు కూడా

బీళ్ళు కావడం అలవాటయింది " అని పోల్చాడు.

పల్లెలు ఇలా ఉంటే నగరాల్లో జీవితం కూడా పరాయీకరింపబడుతున్నదని కవులు నిర్వేదం "దయలేని ఈ నగరం వీధుల్లో బిక్కచచ్చిన హుసేనాగరా

యెన్నాళ్ళు కలుషితం కాగలను**?"** అని దేవిప్రియ 'నీటిపుట్ట' లో ప్రశ్నించాడు.

ప్రకటిస్తున్నారు.

సాంఘిక ఆర్థిక పరిణామాల వల్ల అసమానతలవల్ల సామాజిక అభివృద్ధిలోని అవకతవకల వల్ల ప్రజా జీవితం

అనేక రకాలుగా పరాయీకరింపబడుతుండడం కూడా చూడవచ్చు. తెలంగాణా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల కరువు, వెనకబాటుతనం, దోపిడిని గురించి అనంతమైన సాహిత్యం వచ్చింది. అలాగే మతపరమైన మోజారిటీ మైనారిటీ వాదం కూడా పరాయీకరణ సాహిత్యాన్ని సృష్టించింది.

జీవితంలో పరాయీకరణ పోవాలంటే జీవితం అందరిదీ కావాలి. జీవితం అందరికీ చెందాలి. కులమత వర్గ ప్రాంత అండర్ విభేదాలు నశించి జీవితం అందరికీ సమానంగా లభించినప్పుడే పరాయీకరణ నశిస్తుంది. అప్పుడు పరాయీకరణ సాహిత్యంలో అవసరముండదు.

మాదిరి ప్రశ్నలు:

తిన్న ప్రశ్నలు

1. అస్పష్టతను నిర్వచించండి **2.** సంక్లిష్టతను వివరించండి.

3. స్తబ్ధత లక్షణాలను పేర్కొనండి.

14. అశ్లీలత అని మనం దేనిని అంటామో తెలపండి.

5. పరాయీకరణ భావనను వివరించండి

పెద్ద ప్రశ్నలు

1. సాహిత్యం ఆధారంగా అస్పష్టత సంక్లిష్టతను పరిశీలించండి

NOTES

సమ

ఒక్క

కవి

తెలు

కని

3.1

తేడా

3.1

మన

ఆచర

2. సాహిత్యంలో స్తబ్ధతావాదాన్ని చర్చించి నిగ్గుతేల్చండి **3.** పరాయీకరణను తెలుగు సాహిత్యం ఆధారంగా అనుశీలన చెయ్యండి.

4. మీకు పరిచయమున్న అశ్లీల సాహిత్యాన్ని దృష్టిలో పెట్టుకొని అది అశ్లీలత ఎక్కాన్ని అవుతుందో చెప్పండి. చదవవలసిన గ్రంథాలు

1. నారాయణరెడ్డి**,** సి: ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు**,** ప్రయోగములు

2. శివశంకర్**,** పాపినేని : సాహిత్యం- మౌలికభావనలు **3.** రంగనాథాచార్యులు**,** కె.కె (సం) : ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్నధోరణులు

4. రవీంద్రారెడ్డి**,** యం : వచనకవిత్వం - అస్పష్టత

5. తిరుమలరావు**,** సర్దేశాయి : విమర్శ - ప్రతివిమర్శ

6. నారాయణరావు**,** వెలెచేరు: తెలుగులో కవితా విప్లవాల స్వరూపం **|**

7. సూర్యనారాయణ శాస్త్రి**,** సన్నిధానం: కావ్యాలంకార సంగ్రహము.

కళాకారుడు స్థలకాల వాస్తవికతా బంధితుడు **;** విముక్తుడు కూడా.

ద్వితీయ వాస్తవికత (**The Second Reality)**

ప్రకృతి జీవితం**,** నూనవ జీవితం భౌతిక సాస్తవికత అవుతుంది. దాని ప్రతి ఫలనం కళలో కన్పిస్తుంది. అది ద్వితీయ వాస్తవికత. ఆదిమమాయ (**Primitive Magic)** నుంచి ఈ ద్వితీయ వాస్తవికత మొదలైంది. అంటే కళలో మౌలికంగా ఒక మాయా లక్షణం వుంది.

ఎంత వరకైతే తొలి మనిషి ప్రకృతి సూత్రాలను పసిగట్టలేక పోయాడో అంత వరకు ఆ ప్రకృతి అతనికి అభేద్య విషయం అయింది. అయినా దాన్ని భేదించాలి. ఆచరణలో

లొంగని ప్రకృతిని తన సంకల్పచర్య ద్వారా లొంగదీయ వచ్చునని అతను ఊహించాడు. ఇదే ఆదిను మాయాబీజం. ఇక్కడ 'మాయ' అంటే వాస్తవ పద్ధతిలోని కొరతను పూరించే భ్రమాత్మక పద్ధతి. ' **7**

ఒకానొక అభౌతిక లేదా అతీతశక్తి ద్వారా భౌతిక సంఘటనలపై ఆధిపత్యం పొందడానికి చేసే కళాత్మక ప్రయత్నమే 'మాయ'**.** ఆదిమానవుడు చేసిన యీ కళాత్మక స్రయత్నాన్నే 'ఆదిమ మాయ' అంటారు.

ప్రాచీన గుహా చిత్రాల్ని పరిశీలిస్తే ట్రాయ్ ఫ్రెరెస్ (**Trois Freres)** గుహల్లాంటివి ఆదిను మాయాస్థలాలని ఫిషర్ భావిస్తున్నాడు. ' అలాగే స్కాండినేవియన్**,** ఫ్రాన్స్ గుహా **8** చిత్రాలు కూడా ఆదిమ మాయా లక్ష్యం కోసమే రూపొందాయని భావించబడుతున్నది. ఈ గుహల్లో అనుకరణ కర్మలు నిర్వహింపబడేవి. తెగలోని మాంత్రికుడూ అతని సహాయకులూ ఈ మాయా చిత్రాల్ని రూపొందించి వుంటారు. ఈ చిత్రాలన్నీ వాస్తవ ప్రతిబింబాల్లా వుంటాయి. ఆ చిత్రాలు ఎంతగా వాస్తవాన్ని పోలివుంటాయో అంతగా ఆ రూపాలకు ప్రయోజనం వుంటుందని నమ్మకం.

-ఉదాహరణకు క్రో-మాన్యాన్ గుహల్లో (క్రీ.పూ. **16000)** ఎన్నో స్త్రీ ఆకృతులు లభించాయి. అవి సాధారణంగా పెద్ద స్తనాలతో**,** విశాలమైన పిఱుదులతో**,** గర్భవతులుగా

(కన్పిస్తున్నాయి. అందుకు కారణమేమిటి**?** ఆదిమ మానవుడు ప్రకృతి ముందు బలహీనుడు**;** ప్రకృతి ఉత్పాతాల వల్లగానీ**,** క్రూరమృగాల వల్ల గానీ**,** వేట పనిలో గానీ**,** ఎన్నెన్నో వ్యాధుల వల్లగానీ నిరంతరం తెగ క్షీణిస్తుంటుంది. ఆనాటి మనిషి సగటు జీవిత కాలం కేవలం **28** సంవత్సరాలే అంటే అప్పటి పరిస్థితేమిటో తేలిగ్గా ఊహించుకోవచ్చు.).

తెగలోని తక్కువ మనుషుల వల్ల ప్రకృతి నెదుర్కోలేకపోవటం ఒక బలహీనత. దీన్ని అధిగమించటానికి సంతానోత్పత్తిని పెంచుకోక తప్పదు. భౌతికంగా తెగలోని సమస్త స్త్రీ పురుషుల మధ్య కామ సంబంధాలనల్ల ఈ పరిస్థితిని కొద్దిగా అధిగమించవచ్చు. దీంతోపాటు ఆదిమ మానవుడు ఊహాత్మకంగా తన సంకల్ప చర్య ద్వారా ఈ పరిస్థితినధిగమించవచ్చని భావించాడు. అంటే ఒక భ్రమాత్మక పద్ధతి ద్వారా వాస్తవ పద్ధతిలోని లోపాన్ని తొలగించుకోవచ్చని భావించాడు. గర్భవతులు రూపాల్ని చిత్రించటం ద్వారా**,** కర్మకాండల్లో వాటిని ఉద్దేశించటం ద్వారా సంతానోత్పత్తి మీద ఆధిపత్యం వహించవచ్చునని ఆశించాడు. ఇలా ఆదిమ మాయలో ఒక ఆశయం లేదా సంకల్పం కన్పిస్తుంది.

(అలాగే ఫ్రాన్స్, స్పెయిన్ గుహల్లో ఎన్నో జంతువుల చిత్రాలు లభించాయి. ఇవన్నీ ఆదిమ మానవుడికి తన వేటపట్ల వేటాడే జంతువు కదలిక పట్ల పూర్తి అవగాహన కలిగించటానికి తోడ్పడతాయి. కొన్ని జంతువులు బల్లేలు గుచ్చుకొని చనిపోయినట్లు చిత్రింపబడ్డాయంటే ఆ బొమ్మల్ని నిజంగా బల్లేలతో కొట్టినట్లు కూడా తెలుస్తుంది) అవి అట్లా లభించాలని అతని ఆశయమన్నమాట. ఇది కూడా భౌతిక వాస్తవమైన వేటమీద తమ ఆధిపత్యం కోసం అతను సృష్టించుకున్న ఊహాత్మకమైన కళావద్దతే.

ఇలాంటి గుహా చిత్రాలు ప్రాథమికంగా మరి వేటికో గుర్తులూ సంకేతాలుకావు. అవి ఆయా జంతువులకు లేదా వస్తువులకు ప్రతి రూపాలు కూడా కావు. ఆదిమ మానవుడి దృష్టిలో అతనికి నిజమైన జంతువూ వాస్తవమే. ఆ జంతువు బొమ్మా వాస్తవమే. ఆ రెండిటికీ తేడా లేదు. వాస్తవం యొక్క మరో రూపమే లేదా మాయా రూపమే ఆబొమ్మ) అది అతని దృష్టిలో వాస్తవం కాకపోతే దాన్ని నిజంగా బల్లేలతో కొట్టటమే జరగదు. ఆ బొమ్మ ద్వారా వాస్తవం పై ఆధిపత్యం సంపాదించాలనే మాయ తతంగమే వుండదు. అంటే ఆ ఆదిమదశలో ఆ బొమ్మ లేదా 'కళ' ఆ మనిషి నుంచి వేరుపడలేదు. కళ కళగా ప్రత్యేక స్థితి పొందలేదు. నిజానికి ఆది ప్రప్రథమ కళ (**Proto-art),** పురా కళ (**Pre-art).** దానికి కర్మకాండకు. ఆదిమ మాయకు సంబంధించిన కర్తవ్యాలున్నాయి. ఆ బొమ్మలు ఆదిను సూనవుడి కళాత్మక దృక్పథాన్ని గాక ఆదిమ మా దృక్పథాన్ని మాత్రమే తెలియజేస్తాయి. మనిషి అప్పటికింకా ప్రపంచం పై ఆధిపత్యం సంపాదించినవాడు కాదు. స్వాతంత్ర్యం పొందినవాడు కాదు. కాబట్టి అతను ఆదిమ మాయ ద్వారా పూర్తి అనధికారం నుంచి పూర్తి అధికారం పొంచటానికీ, ఒక బ్రహ్మాండ మాంత్రిక శక్తితో స్వాతంత్ర్యం సంపాదించడానికీ ప్రయత్నించాడు.

ఈ మాయా విధానంలో అనుకరణ ముఖ్యలక్షణం: ఏ వాస్తవ స్థితిని మార్చాలో దాని సమస్త ప్రత్యేక లక్షణాల్ని అనుకరించాలి. గుహా చిత్రాల్లో ఈ అనుకరణ అత్యద్భుతంగా కన్పిస్తుంది. ఆదిమ మానవుడి దృష్టిలో ఈ అనుకరణకీ వాస్తవస్థితికి భేదం లేదు. అనుకరణ . వాస్తవంలో ఒక భాగంగానే సాగుతుంది. ఈ అనుకరణలో రూపాంతరం వుంటుంది.

ఆదిను మాయ ఆనాటి మానపడి గందరగోళమైన అవగాహన, పరిసరాల మంచి 'తను' అనేభావాన్ని వేరుచేసి చూడలేని దశలో ఈ ఆదిమ మాయ పుట్టింది. ఆదిమె మానవుడు ప్రకృతిలోని పర్వతాలు, నదులు, అడవులు మొదలైన వాటన్నిటికీ తనలాగే ప్రాణం, భావావేశాలు ఉంటాయని ఊహించాడు. ప్రకృతి అంతా అతీత శక్తుల (**Sprits)** మయమని నమ్మారు. ఇది సర్వాత్మవాదం (**Animism).** తన భావావేశాన్ని మనిషి ప్రకృతిలో

ఆరోపించాడు. మనిషి ఆత్మ ప్రకృతిలోకి ప్రవేశించింది. తన భావావేశాలద్వారా ప్రకృతిలోని 'భావావేశాలతో' సంబంధం పెట్టుకోవటం వల్ల ప్రకృతి చర్యల్ని తన అదుపులో ఉంచుకోవాలనుకున్నాడు. ఏ చర్యవైతే తాను ప్రకృతిలో కోరుకుంటున్నాడో దానికి సంబంధించిన చిత్రణల్నీ, భాషనీ, భంగిమల్నీ అతను ప్రదర్శించాడు. ఇదే అనుకరణ. **3** అనుకరణ ప్రదర్శన ఒక వైపు మతానికి మరొకవైపు నృత్య సంగీత కవిత్వాధికళలకి సమానంగా దారి తీసింది.

ఆదిమ మాయా స్థలమైన గుహ, భూమి గర్భా' నికి సంకేతమై వుంటుంది. ఆంగ్లంలో **Cave** అనే మాటకి సన్నిహితంగా గ్రీకుభాషలో **Kyeo, Kyar** అనే _మాటలున్నాయి. **Kyco** అంటే గర్భం ధరించు అని అర్థం. **Kyar** అంటే రంధ్రం, గుహ, గూడు, అని అర్థాలు." సంస్కృతంలోనూ 'గుహ' (కొండబిలం), 'గుహ్యమ్' (స్త్రీ పురుష మర్మావయవం) అనే మాటలున్నాయి. దీన్ని బట్టి ఊహించగలిగేదేమంటే ఆదిమె గుహ మానవుడికి నిలవనీడగానే గాక ప్రకృతి 'గర్భం' గామా సంకేతరూపంగా ఆవగతమై పుండాలి. ఆది కేవలం భౌతికంగా తలదాచుకునే స్థలమేకాదు, మాయా స్థలం కూడా. (స్త్రీ. గర్భంలో ఉమ్మనీటి పాతని 'మాయ' అనే అంటాం).

మాయా స్థలాలైన ప్రాచీన గుహలు చీకటిగా, నడపటానికి వీల్లేకుండా వుంటాయి. వాటిల్లోని బొమ్మలు గుహ ప్రారంభంలో కాక గుహాంతరాళంలో వుంటాయి. కొన్ని కొన్ని బొమ్మలు వేసిన ప్రదేశాల్ని చేసుకోవాలంటే చీకటి సొరంగాల్లో బల్లిలా పాకుతూ పోవాల్సి వుంటుంది. ఫ్రాన్సులోని నియోక్స్ (**Niaux)** గుహ వద్ద ఒక సరస్సు గుహ ప్రవేశానికి ఆవాంతరంగా వుంటుంది. క్రో-మాన్యాన్ మానవుడు ఆ గుహాంతర్భాగాల్లోని బొమ్మల దగ్గరికి చేరుకోవాలంటే **1500** అడుగుల పొడవున వంకరటింకరైన, భయంకరమైన దామల్లో ప్రయాణించాల్సి వుంటుంది.

ఈ గుహ్యమైన కష్టతరమైన దారి రెండు ప్రపంచాల మధ్య 'దారి' అని మాబెస్

"The 'way is a path way between two worlds: The world of the present, of matter, of time -enclosed man, and the world of enduring existence, of spiritual meaning and resource". 12

అది ఒక ప్రపంచం నుంచి రెండో ప్రపంచానికి పాఠభౌతిక ప్రపంచానికి ఆదిమ మానవుడు చేసిన ప్రయాణం. (ఆదిమ మాయనుంచి పుట్టిన మతంలోనూ ఈ లక్షణం ఉంది. ప్రాచీన హిందూ పూజా స్థలాలెన్నో కొండల్లో కోసల్లో అడవుల్లో ఎంతో కష్టపడితేగాని చేరుకోలేనివిగా ఉన్నాయి. అంత దూరం వెళ్ళిన భక్తుడు ఈ భౌతిక ప్రపంచానికి ఎడమై అక్కడ ఆధ్యాత్మిక ప్రపంచంతో సంబంధం పెట్టుకుంటాడు.) అక్కడ రాతియుగం మనిషి, ప్రకృతి నుంచి వేరైన మనిషి తిరిగి ప్రకృతి 'గర్భం' లోకి ప్రవేశిస్తాడు. ప్రకృతిలో నూతన సంబంధం పెట్టుకొంటాడు. ప్రకృతిలోని వస్తుజాలనియతిని ఒక మేరకి గుర్తిస్తాడు. ఆ విధంగా తన మీదా, ప్రకృతి మీదా ఆధిపత్యం పొందుతాడు. గుహల గోడల మీద వస్తుజాల సంకేతాలూ అతనికి వాస్తవాలే. అయితే ఆ వాస్తవికత అతనికి ద్వితీయ వాస్తవికత.

కళ కూడా ద్వితీయ వాస్తవికతే. అక్కడ కళాకారుడు ప్రాధమిక వాస్తవం నుంచి ఎడమై ద్వితీయ వాస్తవంలోకి ప్రయాణిస్తాడు. నియతమైన భావావేశాల ద్వారా బాహ్యంతో సంబంధం పెట్టుకుంటాడు. తననీ ప్రకృతినీ భావ రూపంలో అవగాహన చేసుకుంటారు. కళ లేకుండా ఆ ఆవగాహన కష్టసాధ్యం. ఆ ద్వితీయ 'వాస్తవ' లోకంలో మనిషీ, జంతువూ, స్థావర ప్రకృతీ, మరణించిన ప్రాణులూ సమస్తం వాస్తవమే.

సవర జాతిలో ఎవరైనా చనిపోయినప్పుడు హృదయాలను ద్రవింపజేసే శోకగీతం

సాగుతుంది.

జీవాహనం జీనాబోవా / ఏ దెయ్యం ఏ దేవత దష్టే దొంగ్పోయ్ / జుర్రేసిందో నిన్ను జామమే దొంగ్పోయి / తినేసిందో నిన్ను లై తోలందొంగ్సాయ్ / రాలిపోయావు గలోలం దొంగ్పోయ్ / జారిపోయావు దనాకిల్ దేశాంగ్ / పరలోకం పోయావు దనాడంగ్ దేశాంగ్ / మాయాలోకం పోయావు ఇన్డుంగ్ నే / అక్కడకి దూరిపోయావు. ఇన్డతాయ్ని / వాళ్ళతో కలిసిపోయావు ఈ విధంగా పరలోకం చేరినవాడు అక్కడి పూర్వికులతో కలిసిపోవాలి. పూర్వికులు

అతణ్ణి తమలో చేర్చుకోవాలి.

"ఏవువాంగ్ జే / ఒరినాయనా

యే బాబూంగ్డీ / ఓరితండ్రీ అమన్ రీకూదోంగ్ / దాని కర్రతో ఎడ్డించకు ఓపలేనా ఆరుదోం/ ఎవరోనని ధ్వేషించకు ఏదోలే ఆరుదోం/చక్కగా చూసుకో షీబాబిన్ జంగ్లాబిన్ / మీదరికే వచ్చాడు. ఇయ్యెతే రుంగ్నే/మీ దరికే చేరాడు. ఇయ్యెతే తొయ్ని/మీ వరసే చేరాడు. ఆదుంకిమంగ్/దూరంగా తొయ్యొద్దు. అరూడెడాంగ్ / యెడంగా పెట్టారు"

ఇలా విన్నవించిన తర్వాత చనిపోయిన వ్యక్తి గుణగణాలు, అతని జీవితంలో ముఖ్య ఘట్టాలు వర్ణిస్తారు. ఈ పాటలో చనిపోయిన మనిషి వాస్తవమే. ఎవ్వడో మరణించిన పూర్వికులూ వాస్తవమే. ఈ పాట పాడే గిరిజనుడు ప్రాథమిక వాస్తవం నుంచి ఎడమై తన భావావేశాలను పదును పెట్టుకుంటూ ద్వితీయ వాస్తవంతో సంబంధం పెట్టుకుంటున్నారు.

ఈ ద్వితీయ వాస్తవ లోకంలో వాస్తవ పద్ధతి గాక భ్రమాత్మక పద్ధతి వుంటుంది. వాస్తవ పద్ధతిలోని కొరతను భ్రమాత్మక పద్ధతి ద్వారా పూరించటం ఈనాటి జానపద కళారూపాల్లోనూ చూడవచ్చు. అవి తమ మౌలికత్వాన్ని ఇంకా కోల్పోలేదు. ఆదివాసులు ఇప్పటికీ వర్షం కావాలనుకున్నప్పుడు వర్ష నృత్యం చేస్తారు. మొగిసే మబ్బుల్లీ, ఉరుములు మెరుపుల్నీ కుంభవృష్టినీ అనుకరిస్తారు. తెలుగు పల్లెల్లో ఎన్నో చోట్ల వానపాటలు, కప్ప పాటలు ఉన్నాయి. వానలు లేనప్పుడు కొంత మంది కుర్రవాళ్ళు వేపమండల మధ్య టోమరు కప్పల్ని ఒక కర్రకి వేలాడదీసి ఇల్లిల్లూ తిరిగి కప్పపాట పాడుతూ వాటి మీద కడవలతో నీళ్ళు. పోయిస్తారు.

"కప్పతల్లి వెళ్ళాడే కడవల నిండా నీళ్ళొచ్చె మొర్రో వానదేవుడా ! మొర్రో వానదేవుడా! దొరువుల నిండా నీళ్ళచ్చె మొర్రో వానదేవుడా! చేపతల్లీ నీళ్ళాడె చెరువుల నిండా నీళ్ళచ్చె మొర్రో వానదేవుడా **14**

కప్పలు, చేపల్లాంటివి నీళ్ళడటానికి దొరువుల నిండా చెరువులు నిండా నీళ్ళుండాలి. అలా నీళ్ళున్నట్టు ముంచే భావించడం భ్రమాత్మక పద్ధతి, అదే మాయ. తద్వారా వానలు లేక పోవటం అనే వాస్తవ పరిస్థితిని అధిగమించడమే కన్నిపాట ఉద్దేశం. ఈ పాటలో 'మొర్ర అనే మాట వానలు పడక ప్రజలు పడే బాధని వ్యక్తం చేస్తుంది.

ఆంధ్రదేశంలో గంగిరెద్దుల వాళ్ళున్నారు. వాళ్ళలో పూనాట్ల గొల్లలు కృష్ణా జిల్లా నూజివీడు తాలూకాలో ఎక్కువ కన్పిస్తారు. నీళ్ళు కూలి పనులు చేసుకుంటారు. సంక్రాంతి రోజుల్లో మాత్రం గంగిరెద్దుని వెంటబెట్టుకుని బయల్దేరుతారు నలుదిక్కులకీ, నీళ్ళు ప్రదర్శించే

గంగిరెద్దుల ఆటలట్లా వుంచితే ప్రత్యేకించి భోగిపండుగనాడు ఇళ్ళవెంట గంగిరెద్దు వచ్చినపుడు కొంత మంది గ్రామస్థులు చనిపోయిన తమ తాతనో: తండ్రినో, మాననో గంగిరెద్దుల వాళ్ళ చేత తలపింపజేసుకుంటారు. చెప్పబోయే ఉదాహరణలో నాగమ్మ ఆనే ఆమె తన తాత శ్రీరాములును పొగడమని గంగిరెద్దుల మనిషికి ఒక రూపాయి యిచ్చింది. తక్షణం గంగిరెద్దుల వాడు మాంత్రికుడయ్యాడు! చని పోయిన వ్యక్తిని తన కళారూపం ద్వారా తిరిగి రప్పిస్తున్నాడు.

"మనమరాలు నాగమ్మో తాతయ్య శ్రీరాములు లేడాయెనే తాత శ్రీరాములూ మనమరాలు నాగమ్మ పిలిచినాదీ తాతయ్య పిలవలేదో మనమరాలు నాగమ్మ పిలిచినాదీ ఇటువంటి పండగలకీ మనుమరాలు నాగమ్మ పిలిచినాదీ గోవుపాదం పడతదే మనమరాలు నాగమ్మ పిలిచి నాదీ బేమ్మల్ని పిలిపిత్తదే నాగమ్మ పప్పు బియ్యాలిత్తదీ బోగు పండగ లొచ్చినే తాతయ్య బోంచెయ్యలేడాయెనే మనమరాలు నాగమ్మ పిలిచినాదె అరటాకులో అన్నమేసి మనమరాలు నాగమ్మ పిలిచినాదె.

తాతయ్య ఊరెల్లి పొయ్యావా

-తాతయ్య దాటిల్లి పాయ్యానా

పిలిచింది నాగమ్మా ఓ.....

పిలిచింది నాగమ్మ

మా తాత కావాలి. **150**

ఇక గారి శ్రీరాములు ॥ ఇక

తలచింది నాగమ్మ

॥ఏడాది ॥

ఎంత చయోగాని

తలచినా నాగమ్మకి.

॥ ల ॥

సాంగ్ ఉండేది

॥ సాయంగ ॥

తోడుగా ఉండేది. " తోడుగా

మరి ఎవ్వరేనీకు

11 209 11

చిన తిరుపతెంకమ్మ

॥చిన

పెద తిరపతెంకన్న

॥ ॥

బెజవాడ దుర్గమ్మ

వీరంత చుట్టాలు

15000.

వీరంత దేముళ్ళు

"ఓహో! ఇయ్యాల ఈ పండగపూట నాగమ్మగారు తమ తాత గారి పేరు మీద ఒక

- బక్కోడి కింత దానం చేసినారు." **15.**

ఇదీ 'పొగిడింపు'**.** ఇది చెబుతున్నంతసేపూ**,** వంతవాడు డోలు కొడుతూ వంతపాడుతుంటే**,** పొగిడేవాడు జేగంట కొడుతూ**,** రాగయుక్తంగా**,** రసమయంగా చెబుతాడు.

కళా రూపాల్లో మాయా బీజం ఎలా వుంటుందో తెలుసు కోవటానికి పై ఉదాహరణ ఉపయోగపడుతుంది. అందులో తాత తనతో లేడనేది భౌతిక వాస్తవం. కానీ ఆ ఆ వాస్తవాన్ని ''మార్చాలి' తాతని తమ మధ్యకి తీసుకురావాలి. ఆత్మ రూపంగానైనా. ఈ ఆశయాన్ని 'సాధించటం కోసం తాత బతికుండగా మనమరాలి ఆదరణ ఎలా వుండేదో ఆ విధానాన్నంతటినీ అనుకరించాలి. చెంబుతో నీళ్ళప్పటం**,** అరిటాకులో అన్నం పెట్టి పిలవటం మొదలైన పనులన్నిటినీ చెప్పటం అందుకే. అప్పుడు వాస్తవాను భవానికి (**Real Experience)** సమానమైన మిధ్యానుభవం (**Virtual Experience)** ఆ కళారూపంలో ఏర్పడుతుంది. ఆ అనుభవం నిజం కాకపోయినా అది కలిగించే భావావేశం నిజమే.

UNIT-4

యూనిట్-**4**

రచయిత తత్త్వం

ఈ యూనిట్ లో మీరు నాలుగు పాఠాలు అభ్యసిస్తారు. **1.** రచయిత **:** ప్రాపంచిక దృక్పథం; రచయిత **-** దృష్టి, సృష్టి

12. రచయిత**:** సామాజిక స్పృహ**,** కళాస్పృహ**,** రచయిత నేపథ్యం **3.** రచయిత **:** సమాజదర్శనం**,** సమాజవిశ్లేషణ**,** సామాజిక సమస్యలు-పరిష్కార బాధ్యత

4. రచయిత**:** నిబద్ధత**,** నిమగ్నత**,** నిబిడత రచయిత **:** కంఠస్వరం గ

ఈ నాలుగు పాఠాలు చదువుకున్న తర్వాత ఒకరచయితకుండవలసిన లక్షణాలు**,** అతని కర్తవ్యాలు**,** అతని సామాజిక బాధ్యత మొదలైన విషయాలు తెలిసివస్తాయి**.** మామూలు మనుషులకన్న రచయితలు గొప్పవాళ్ళని ఉన్నతులని సమాజం ఎందుకు గౌరవిస్తుందో**,** ఆ గౌరవాన్ని పొందడానికి రచయితలు ఎంత శ్రమించాలో కూడా అవగాహన "కొస్తుంది**.** "సమాజం పట్ల నాకొక మహత్తరమైన బాధ్యత ఉంది" అని గురజాడ**,** "సమాజం కోసం కాకపోతే నేను ఒక్క అక్షరం కూడా రాయను" అని జార్జ్బెర్నాడో**,** "కవులు మానవజాతికి గుర్తింపబడని శాసన కర్తలు" అని షెల్లీ**,** కవి ప్రజాపతి**,** కవిక్రాంతదర్శి అని భారతీయుల ఆలంకారికులు ఎందుకు అన్నారో ఈ నాలుగు పాఠాల ద్వారా తెలుసుకుంటారు**.** అందరికీ మామూలుగా కనిపించే సమాజం రచయితల ద్వారా ఆకర్షణీయంగా చైతన్యవంతంగా కనిపించడంలోని రహస్యమేమిటో కూడా ఈ నాలుగు పాఠాల ద్వారా అర్థమౌతుంది**.**

పాఠం - **01:** రచయిత ప్రాపంచిక దృక్పథం; రచయిత - దృష్టి, సృష్టి

3.1.0 ఉద్దేశం :

ఈ పాఠంలో ప్రాపంచిక దృక్పథం అంటే ఏమిటి **?** అది ఎన్ని రకాలూ ఉంటుంది. రచయితకు ప్రాపంచిక కరం ఎందుకుండాలి**?** సామాన్యుడు ఒక సామాజికాంశాన్ని చూడడానికి దానిని రచయిత చూడడానికి మధ్య తేడా ఏమిటి**?** రచయిత దృష్టి ననుసరించి రచనా సృష్టి ఎలా ఉంటుంది - ఈ విషయాలను తెలుసుకుంటారు. ఈ ఫారం శీర్షికలో పేర్కొన్నట్లు రెండు భాగాలుగా ఉంటుంది.

3.114050:

ఏ కాలంలోనైనా సమాజం తనమనుగడకోసం ఒక స్పష్టమైన దృక్పథాన్ని కలిగుంటుంది. వ్యక్తికైనా సమిష్టికైనా మనుగడ సాగించడానికి ఒక దృక్పథం అవసరం. అది సహజంగానే ఉంటుంది. ప్రయత్నించి దానిని మెరుగు పరచుకోవచ్చు. వ్యక్తికీ సమాజానికీ ఇష్టాయిష్టాలుంటాయి. వీటిని నిర్ణయించేది దృక్పథమే. ఈ దృక్పథం సామాజిక ఆచరణలోంచే రూపొందుతుంది. అయితే ఏదైనా ఒక అంశాన్ని గురించి ఒక సమాజంలోని అందరికీ ఒకే దృష్టి ఉండదు. దృష్టి అనేక రకాలుగా ఉంటుంది. ఇందుకు కారణం తిరిగి దృక్పథమే. ఈ దృక్పథమే మనిషిని, ప్రపంచాన్ని కనిపిస్తుంది. సమాజానికి ఒకనిర్దిష్టమైన ప్రాపంచిక దృక్పథమున్నట్లే సమాజ జీవితాన్ని సాహిత్యంగా మలచే రచ కూడా తమదైన ప్రాపంచిక దృక్పథముంటుంది. రచయితలకు ప్రాపంచిక దృక్పథం ఎలా ఉంటుంది. ఎన్ని కాలుగా ఉంటుందో తెలుసుకుంటారు ఈ పాఠంలో

సామాన్యులు, కళాకారులు అభివ్యక్తం చెయ్యడంలో భేదాలుంటాయి. చూపులోనే భేదమున్నప్పుడు చూచినదాని సమాజ జీవితం పట్ల అనేకులకు అనేక రకాల అవగాహన ఉంటుంది. తమ అవగాహనను శాస్త్రవేత్తలు, చెప్పటంలోనూ తేడాలుంటాయి. అందుకనే, మామూలు సంభాషణ కన్నా, వార్త కన్నా సాహిత్యరచన భిన్నంగా

ఇప్పండి. ఉంటుంది. అందువల్ల రచయితలు సమాజాన్ని చూడడంలోని దృష్టిభేదాన్ని దానివల్ల వాళ్ళ సాహిత్యసృష్టిలో వచ్చే భేదాలను తెలుసుకోవాల్సి ఉంది. అదిఈ పాఠంలో చూడగలదు.

NOTES

ప్రకృతి

దేవుడు

ప్రయా

ఎవడిన

నడిచి

దృక్పథ

మనిషే

రచయి

3.1.2

ఆధుని

సంఖ్య

భౌతిక

భువన

అనేక

ఎలా

విధిని

ఏర్పడ

3,1.2 రచయిత **-** ప్రాపంచిక దృక్పథం**.**

"ఒక ప్రాపంచిక దృక్పథంలేనప్పుడు మానవవ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా స్వేచ్ఛగా వ్యక్తంచేయడం సాధ్యంకాదు**.** అలాంటి ప్రాపంచికదృక్పథాన్ని సాధించనంతవరకు నవల **(**సాహిత్యం**)** కొత్తజీవితాన్ని పొందలేదు**.** మానవత్వం పునర్వికాసం పొందలేదు**, "** రచయితదృక్పథమే రచనకు కళాత్మక ఐక్యతనిస్తుంది" అంటారు**.** రాల్ఫ్ పాక్స్-"న **-** ప్రజలు" అనే గ్రంథంలో**..**

3.1.2.1 ప్రాపంచిక దృక్పథం - అవసరం

సాహిత్యం సామాజిక జీవితానికి ప్రతిబింబం అంటే యథాతథ ప్రతిబింబమనికాదు. సాహిత్యం అద్దంచేసేవ చెయ్యదు. అందుకు భిన్నంగా పని చేస్తుంది. రచయితలు సమాజంలో భాగస్వాములు, సమిష్టిమానవ జీవితంలో వాళ్ళ అనుభవాలు కూడా ఉంటాయి. రచయితలు వాళ్ళ సొంత జీవితాన్నిగాని, వాళ్ళకు పరిచయమైన ఇతరు || జీవితాన్ని గాని రచనకు వస్తువుగా తీసుకుంటారు. అందులోని మంచిచెడులను విశ్లేషిస్తారు. పాఠకులను చెడుకు • వ్యతిరేకంగా మంచికి అనుకూలంగా మార్చడానికి ప్రయత్నిస్తారు. చెడుకు చోటు లేని ప్రత్యామ్నాయ సమాజాన్ని ప్రతిపాదిస్తారు. అందువల్ల సాహిత్యం సమాజానికి యథాతథప్రతిబింబం కాదు. సృజనాత్మక క్రియా శీల ప్రతిఫలనం

రచయితలు ఇంతపనిని చెయ్యాలంటే ఒక దృక్పథం లేకుంటే సాధ్యంకాదు. మంచిచెడులను నిర్ణయించాలంటే దానికొక దృక్పథముండాలి. సమాజ పరివర్తనలో రచయితలు క్రియాశీల సృజనాత్మక పాత్రనిర్వహించడానికి వాళ్ళకు సహకరించేది వాళ్ళ ప్రాపంచిక దృక్పథమే.

3.1.2.2 ప్రాపంచిక దృక్పథం అంటే:

ప్రాపంచిక దృక్పథమంటే కంటిముందు కనిపించే జీవితంపట్ల, ప్రకృతి పట్ల రచయితకు గల అవగాహన. ప్రాపంచిక దృక్పథం ప్రతిరచయితకు ఉంటుంది. "నాకు ఏ దృక్పథమూ లేదు" అని చెప్పే రచయితలు తమనుతాము వంచన చేసుకోవడమేగాక, ఇతరులను కూడా వంచించి నష్టైతుంది. ఏ ప్రాపంచిక దృక్పథమూ లేకుండా రచయి ఉండడం అసాధ్యం. కళ్ళముందు కనిపిస్తున్న సమాజం గురించి రాస్తూ ఎలాంటి అభిప్రాయమూ లేకుండా రాయడు సాధ్యంకాదు. అందరు రచయితల ప్రాపంచిక దృక్పథము ఒక్కటి కాకపోవచ్చు, అన్ని కాలాల ప్రాపంచిక దృక్పథమా ఒక్కటి కాకపోవచ్చు. రచయిత నేపథ్యాన్ని బట్టి సమాజంలో ప్రచురంగా ఉండే భావజాలాన్ని బట్టి రచయితల మారు ఉండే సమాజ, సాహిత్య, మేధావుల ప్రభావాల్ని బట్టి ప్రాపంచిక దృక్పథం ఏర్పడుతుంది.
3.1.2.3 ప్రాపంచిక దృక్పథం : రెండురకాలు :

ప్రాపంచిక దృక్పథం సృష్టిమూలాన్ని గురించి ఆలోచించడం నుంచి మొదలవుతుంది. ఏ రంగంలో | పనిచేసేవాళ్ళకైనా ఈ ఆలోచన అవసరం. ఈ సృష్టికి మూలమేది అనే ప్రశ్నకు దొరికేసమాధానమే ప్రాపంచిక దృక్పథాన్ని నిర్ణయిస్తుంది. ఈ ప్రశ్నకు రెండు సమాధానాలు లభిస్తున్నాయి. **1.** సృష్టికి మూలం సృష్టికర్త. **2** స మూలం పదార్థంలోని చైతన్యం. మొదటి సమాధానం ప్రకారం చైతన్యం మొదట, పదార్థం తర్వాత. రెండవ సమాధానం ప్రకారం పదార్థం ముందు, చైతన్యం తర్వాత, మొదటి సమాధానం ప్రకారం మనకళ్ళకు కనిపించే ప్రకృతిని పరమాత్మ్యం భగవంతుడు సృష్టించాడు. ఆయన ఇష్టప్రకారమే సృష్టి జరిగింది. సకల జీవరాశుల్ని ఆయన సృష్టించాడు. భగవంతుడ చరిత్ర నిర్మాత, మనిషి నిమిత్తమాత్రుడు. విధి చేతిలో కీలుబొమ్మ, మనిషి పాత్రధారే తప్ప సూత్రధారికాదు. పూర్వజన్మపునర్జన్మలున్నాయి. పూర్వజన్మను బట్టి పునర్జన్మ లభిస్తుంది. జన్మను ప్రశ్నించకుండా అనుభవించాలి.. అఖిలేశ్వరుండగు పరమాత్ముండాత్మయోగంబున నాత్మయుం బ్రకృతియు నేను తత్త్వమిథునంబు నిర్మించె బ్రకృతులు మహత్తును మహత్తునకు సహంకారంబును సహంకారంబునకు పంచభూతంబులురి ప్రభవించె నా భూతంబులవం ననేక భూత భేదంబు లుద్భూతంబులయ్యె నిది సనాతనమైన సృష్టికి సంక్షేపంబు" అని హరివంశం చెబుతుంది.

తుర్వర్ణ్యం మయా స్పష్టం గుణకర్మవిభాగశః" అని భగవద్గీత చెబుతుంది. మనుధర్మశాంకూడా ఇలాగే సృష్టి కర్త అంతంతో మొదలవుతుంది. **Ago**

సాహిత్య విమర్శ--

లోకానాం తు విషృధ్యర్థం ముఖబాహూరుపాదతః. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యం శూద్రం

చ నిరవర్తయత్ భూలోక విస్తారం కోసం బ్రహ్మ తన ముఖం, భుజం, తొడ, పాదాల నుండి వరుసగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్య సమాధులను సృష్టించాడు అని చెబుతుంది.

NOTES

దానికి భిన్నంగా ఆధునిక వైజ్ఞానికశాస్త్రం సాధించిన ఫలితాలప్రకారం ప్రకృతిని ఎవరూ సృష్టించలేదని.. ప్రకృతిలో జరిగిన రసాయనిక చర్యల ద్వారానే జీవరాశి పుట్టిందని,

ఒకానొక జీవి నుండి మానవుడు పుట్టాడని, మానవుడు చరిత్ర నిర్మాత అని, మనిషి మంచి చెడులకు మనిషే కారణమని రెండవ సమాధానం చెబుతుంది. ఎవడు సృష్టించాడని పురాణాలు చెప్పేమనిషే భగవంతుని కూడా సృష్టించాడని ఈ వాదం చెబుతుంది. ప్రకృతిమొత్తం మని, ఈ పదార్థాన్ని ఎవరూ నిర్మించలేరు నిర్మూలించలేరు అని భౌతిక శాస్త్రం చెబుతుంది. ఉదయాన్నే ఎక్కడికైనా ప్రయాణమైపోతుంటే రాయికొట్టుకుని కాలికి దెబ్బతగిలిందనుకుందాం. ఒక రకం మనుషులు పొద్దున్నే లేవగానే ఎవరిముఖం చూశానో అని, ఏ పక్కనించి లేచానో అని అనుకుంటారు. ఇంకో రకంవాళ్ళు మనిషి సుఖంగా విడిచిపోవడానికి కావలసిన దారిని కూడా నిర్మించలేని రాజకీయ వ్యవస్థను విమర్శిస్తారు.

ఈ రెండింటిలో మొదటి దాన్ని భావవాద ప్రాపంచిక దృక్పథమనీ, రెండవదాన్ని భౌతికవాద ప్రాపంచిక దృక్పథమనీ అంటారు. అంటే దేవుడు తన రూపంలో మనిషిని సృష్టించాడని చెప్పేది భావవాద ప్రాపంచిక దృక్పథమని, మనిషి తనరూపంలో భగవంతుని సృష్టించాడని చెప్పేది భౌతికవాద ప్రాపంచిక దృక్పథమని అర్థం. ఈ దృక్పథాలే రచయితలు సమాజాన్ని అర్థం చేసుకోవడానికి దారిచూపిస్తాయి. ప్రాపంచిక దృక్పథం రచయితలకు కరదీపిక, **31.24** తెలుగు రచయితలు ప్రాపంచిక దృక్పథం :

సాధారణంగా ప్రాచీన కవుల్లో భావవాద ప్రాపంచిక దృక్పథం గలిగిన వాళ్ళు ఎక్కువమంది ఉంటారు. ఆధునిక రచయితల్లోను భావవాదులకు కొరతలేదు. కాని భౌతికవాద ప్రాపంచిక దృక్పథం గల వాళ్ళు కూడా అధిక సుబ్యలో ఉంటారు. భావవాదులు మానవుని భౌతిక సమస్యలకు భౌతికేతరకారణాలను, పరిష్కారాలను వెతుకుతారు. భౌతికవాదులు భౌతికకారణాలను పరిష్కారాలు అన్వేషిస్తారు.

నన్నయ వ్యాసుడు మహాభారతాన్ని రచించిన తీరును గురించి చెబుతూ " ఇట్టి మహాభారతంబు అనేకవిధ పదార్థప్రపంచ సంచితంబు నుపపర్వమహాపర్వోపశోభితంబు, నుపద్వీప మహాద్వీపసంభృతంబయిన వనంబజుందు నిర్మించినట్లు కృష్ణద్వైపాయనుండు నిర్మించె" నన్నాడు ఆదిపర్వం ప్రారంభంలో, మహాభారతం అనేకపర్వాలతోను, ఉపపర్వాలతోను కూడినది. దానిని కృష్ణద్వైపాయనుడు నిర్మించాడు. ఆయన భారతాన్ని నిర్మించడం ఏలాంటిదంటే బ్రహ్మ ఉపద్వీప మహాద్వీపాలతో నిండిన భువనాన్ని - ప్రపంచాన్ని నిర్మించడం వంటిది అని మమ్మయ్య అభిప్రాయం. బ్రహ్మ అనే సృష్టి కర్త ఒకడున్నాడనే విశ్వాసంలోంచి ఈ అభిప్రాయం పుట్టింది. ప్రాపంచిక దృక్పథం అంటే. ఇది

ధర్మరాజు కౌరవులతో జూదమాడడానికి వెళ్ళాలని నిశ్చయించుకున్న సందర్భాన్ని వ్యాఖ్యానిస్తూ నన్నయ్య" నియుక్తుండయి యప్ప విదురుతో నేగ నిశ్చయించె నిందుకులుడు" అన్నాడు. ఒక మనిషి కుండే మంచి అలవాట్లు , చెడు అలవాట్లు గాని, అతని వ్యక్తిగత బలహీనతవల్లగాని, చుట్టూరా ఉండే సమాజం ప్రభావంవల్ల గాని పడతాయని ఆధునిక ప్రపంచం నమ్ముతుంది. నన్నయ్యకు మాత్రం అది విధినియుక్తి నలుని గురించి కూడా దయ్య ఇలాగే చెప్పాడు..

" కలధనమునెల్ల వొడ్డుడు

సలయక జూదమున విజితుడగుచుండె నిజా

పులు వారించిన నుడుగక

M.A. Telugu

నలుడు కలిప్రేరణంబున హతమతియై"

న జూదమాడి సర్వస్వం పొగొట్టుకున్నట్లుగా చెప్పాడు నన్నయ్య అరణ్యపర్వంలో నన్నయ్య

NOTES

తర్వాత ప్రతికనీ ఇలాంటి అభిప్రాయాలనే అభివ్యక్తం చేస్తూ వచ్చాడు. పోతన భాగవతంలో ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై

యెవ్వనియందు డిందు పరమేశ్వరుడెవ్వడు మూలకారణం

బెవ్వడనాది మధ్యలయు డెవ్వడు సర్వము దానయైన వా డెవ్వడు వాని నాత్మభవునీ శ్వరునే శరణంబు వేడెదన్.

అన్నాడు. సృష్టి ఒకనివల్ల పుట్టి అతనిలోనే ఉండి అతనిలోనే లీనమౌతుంది. అతడు పరమేశ్వరుడు. అతడు | అన్నిటికీ మూలకారణం. అతడు అనాది మధ్యలయుడు. అతడు అత్మభవుడు. అతనేసర్వం. ఆ సర్వమూ తానే అయ్యారు. సృష్టికర్త సిద్ధాంతానికి ఇది ఉత్తమోత్తమమైన ఉదాహరణం. ఈ విశ్వాసం గల పోతన ధ్రువోపాఖ్యానంలో ఎలా చెప్పించాడు. "వివేకంబు గల పురుషుండు దనకుం బ్రాప్తంబులగు సుఖదుఃఖంబుల దైవవశంబులుగా దలంచి తావన్మాత్రంబునం బరితుష్టుండగు" తెలివి గల మనిషి తనకొచ్చే కష్టసుఖాలకు ఏమనిషి కారణంకాదని, అవి దైవవశంగా వచ్చాయని భావించి తృప్తి పొందాలని దేనినీ ప్రశ్నించకూడదని పోతన అభిప్రాయం. ధూర్జటి ఇంకాదూరం పోయి.

"అంతా మిథ్య తలంచి చూచినన్" అంటాడు శ్రీకాళహస్తిమాహాత్మ్యంలో, ఇలా ప్రాచీన తెలుగు కవుల్లో అనేకులు భావవాద ప్రాంపచికదృక్పథం గలిగిన కవులుగా కనిపిస్తున్నారు. అయితే ప్రాచీన సాహిత్యచరిత్ర తుదిదశలో వేమన

"భూమి లోనబుట్టు భూసార మెల్లను

తనువులోన బుట్టు తత్త్వమెల్ల

శ్రమములోన బుట్టు సర్వంబు తానౌను

విశ్వదాభిరామ వినురవేమ" అనడంతో భౌతికవాద ప్రాపంచిక దృక్పథం పుట్టినట్లైంది. దైవసిద్ధాంతం స్థానంలో శ్రమ సిద్ధాంతాన్ని స్థాపించాడు వేమన. బ్రహ్మ శరీరంలోని విభిన్నంగాలనుండి విభిన్నకులాలు పుట్టాయని భావించడాన్ని

వేమన తిరస్కరించి

"కులము గలుగువారు గోత్రంబుగలవారు

విద్యచేత విర్రవీగువారు

పసిడి గల్గువాని వాని కొడుకులు

విశ్వదాభిరామ వినురవేమ"

అని ఆర్థికసిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాడు. దైవసిద్ధాంతాన్ని స్థిరీకరిస్తూ ప్రాచీన కవులు దశావతారస్తుతులతో సాహిత్యాన్ని నింపితే, వేమన ఆ ఆలోచనకు సమాధి కట్టాడు. ఆధునిక కాలంలో గురజాడ అప్పారావు మానవవాద ప్ర

ప్రతిపాదించాడు 'మనిషి' కవితలో.

"మనిషి చేసిన రాయి రప్పకి

మహిమ కలదని సాగిమొక్కుతు

మనుషులంటే రాయి రప్పల కన్న కనిష్టం.

గాన చూస్తా వేల బేలా

దేవుడెకడో దాగి నంటూ

కొండకోనల వెతుకు లాడే వేలా!

కన్ను తెరిచిన కానబడదో.

మనిషి మాత్రుడియందు లేడో

యెరిగి కోరిక కరిగియీదో ముక్తి.

90

ఈ మానవవాదమే అభ్యుదయ సాహిత్యం నుంచి ప్రధానవాదమైంది.

"పరమాణువు సంకల్పంలో ప్రభవం పొందిన వాడా ఆలోచనలు పోయే వాడా అనునిత్యం అన్వేషించేవాడా?"

సాహిత్య విమర్శ-

అంటూ శ్రీశ్రీ మనిషి సత్యమనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు," "మానవుడా', అనే కవితలో, ఆ కాలంలోనే

తార సిద్ధాంతాన్ని తిరస్కరిస్తూ 'గబ్బిలం'లో

"ధర్మసంస్థాపనార్థంబు ధరణిమీద

నవతరించెద ననే సబ్జభవుని తండ్రి. మునుపు జన్మించి నెత్తికెత్తినది లేదు.

NOTES

నేడు జన్మింపకున్న మునినది లేదు" అని అధిక్షేపించాడు.

వేమన "కులము గలుగువారు" అనే పద్యంలో కులానికి ఆర్థిక స్థితికి ఉన్న సంబంధాన్ని చెప్పి మరొక మంలో కులరహిత విశ్వ జనీన కుటుంబాన్ని ప్రతిపాదించాడు.

"ఊర్వివారికెల్ల నొక్క కంచముబెట్టి

పొత్తు గుడిపి కులముపొలయ జేసి

తలను చెయ్యి బెట్టి తగనమ్ము జెప్పరా విశ్వదాభిరామ వినుర వేమ”

భౌతికవాద దృక్పథం లేకపోతే ఇలాంటి మాటలు అనలేరు రచయితలు, వేమనలాగే గురజాడ, జాషువా, లు ఆధునిక కాలంలో విశ్వజనీన మానవుణ్ణి గురించి రాశారు.

"ఎల్ల లోకము లొక్కయిల్లై

వర్ణభేదము వెల్ల కల్లై" అన్నారు గురజాడ

"అవిభక్త కుటుంబీ

ఏక రక్త బంధూ రక్తకణ సమష్టి కుటుంబీ

మానవుడా" అన్నాడు శ్రీశ్రీ

"కులమతాలు గీచు కున్న గీతల జొచ్చి

పంజరాన కట్టువడనునేను

నిఖిలలోక మొట్లు నిర్ణయించిన నాకు

తరుగులేదు విశ్వనరుడ నేను" అని జాషువా 'నేను' అనే కవితలో విశ్వమానవుడుగా తనను ప్రకటించుకున్నాడు. ప్రాపంచిక దృక్పథం ప్రగతిశీలకమైతే అభిప్రాయాలు ఇలాగే ఉంటాయి.

ధూర్జటి "అంతామిధ్యతలంచి చూచినన్" అని చెప్పిన మిథ్యావాదాన్ని ఆధునిక కవులు తిరస్కరించి మానవవాదాన్ని నిపాదించారనుకున్నాం కదా ! శ్రీశ్రీ ' మిథ్యావాది' అనే కవితలో ఇలా అన్నాడు,

"మాయంటావా ? అంతా

మిథ్యంటావా ? నా ముద్దుల వేదాంతీ !

ఏమంటావు? కనబడినది కనబడదని

వినబడినది వినబడదని....

పాలికాపు నుదిటి చెమట

కూలివాని గుండె చెరువు

బిచ్చగాని కడుపు కరువు

M.A. Telugu

మాయంటామా **?"** శ్రీశ్రీ మార్గంలోనే నగ్నముని కొయ్యగుర్రం' కావ్యంలో ఇలా అన్నారు. "జీవితం మిధ్య అనడం అబద్ధం ఎంగిలి మెతుకులేరుకుని ఎలక్ట్రిక్ తీగలమీదా

NOTES

ఇళ్ళ కప్పులమీదా

జంతు కళేబరాలమీదా పుళ్ళమీదా. పొడుచుకు తినడానికి చేరే కాకులు మాత్రమే

మిధ్య గురించి కావుకావు మంటూ ప్రవచించగలవు**?"**

ప్రాపంచిక దృక్పథం ఇలా రచయితల్ని రెండు రకాలుగా విభజించడం ఏ భాషా సాహిత్యంలోనైనా జరుగుతుంది. అందువల్ల ఒక రచయిత రచనకు పూనుకునేముందు తనప్రాపంచిక దృక్పథాన్ని నిర్ధారించుకొని రచన ప్రారంభిస్తే బలం స్పష్టత చేకూరుతాయి. విమర్శకులు ఏ రచయితనైనా అధ్యయనం చేసేటప్పుడు మొదట ఆ రచయిత | ప్రాపంచిక దృక్పథాన్ని పట్టుకుంటే తక్కిన సాహిత్యాంశాలు వాటంతట అవే విశదమైపోతాయి. విమర్శకులు ఈ పనిచెయ్యాలంటే విమర్శకులకే మొదట స్పష్టమైన ప్రాపంచిక దృక్పథం ఉండాలి. ఆధునిక సాహిత్యరంగంలోను | సాహిత్య విమర్శరంగంలోను ఈ కారణంగానే ప్రాపంచిక దృక్పథం ప్రధానాంశంగా ఉంది. అయితే

అనేకమంది | విమర్శకులు ఈ ప్రధానాంశాన్ని ఇంకా జీర్ణం చేసుకోకుండానే విమర్శ రాస్తున్నందువల్ల, తెలుగు సాహిత్యవిమర్శలో మర గందరగోళం రాజ్యమేలుతోంది. విమర్శకులు తమ ప్రాపంచిక దృక్పథాన్ని దాచుకొని విమర్శకు పూనుకుంటే నమ్మకం లేని వాటిని గురించి బలంగా మాట్లాడే ప్రమాదముంది. పైగా సాహిత్యవిమర్శ అభివృద్ధి చెందలేదనే | అభిప్రాయం కలుగుతుంది.

3.1.3 రచయిత దృష్టి, సృష్టి

కవిని గురించి చర్చిస్తూ మన ప్రాచీనాలంకారికులు రచయితకు ఉన్నతోన్నత స్థానమిచ్చారు. మొదట ఈ విషయాన్ని అవగాహన చేసుకుని తర్వాత రచయిత దృష్టి, సృష్టిని గురించి ఆలోచించవలసి ఉంది. **3.1.3.1 6/5:**

భారతీయ సంప్రదాయంలో 'కవి' శబ్దం మొదట పరమాత్మపరంగా ఉపయోగింపబడింది. “కవిర్మనీషి పరిభూ! స్వయంభూః " అంటుంది ఈశావాస్యోపనిషత్తు. ఆ తర్వాత కవిశబ్దం ఋషి పరంగా వ్యవహారంలోకి వచ్చింది. నానృషిః కురుతే కావ్యం' 'కవయః క్రాంతదర్శినః' వంటి వాక్యాలు ప్రచారంలోకి వచ్చాయి. ఋషి కాని వాడు కావ్య: రాయలేడు. కవులు దివ్యదృష్టి గలవారు అని అనుకున్నప్రాచీనులు దృష్టిలో రచయితకు గొప్పస్థానముంది. ఒక సామాజిక సందర్భాన్నో ప్రకృతిదృశ్యాన్నో చూడగానే దానిని లోకోత్తర సౌందర్యరాశిగా వర్ణించగలుగుతున్న వ్యక్తికి సమాజం అంతటి గౌరవం ఇవ్వటంలో ఆశ్చర్యం లేదు. అందరికీ మామూలుగా కనిపించే వస్తువును గురించి విశిష్టరీతిలో భావించగలుగుతున్న వ్యక్తి తపస్సు ప్రధానజీవనంగా ఉన్న సామాజిక వర్గంలో అతడు ఋషిగా అనిపించడం సహజం.. | వాల్మీకిమహర్షి వ్యాసమహర్షి వంటి మాటలు అలా పుట్టినవే.

ఋషికి దర్శన శక్తి ఉంటుందని సంప్రదాయం చెబుతుంది. అయితే కేవలదర్శనంతో ఎవరూ కవులు కాలేరు స దర్శన శక్తితో పాటు వర్ణన శక్తికూడా ఉంటేనే కవులు కాగలరు. హేమచంద్రుడనే అలంకారికుడు భట్టతౌతుడు రచించినవిగా మూడు శ్లోకాలను సంగ్రహించాడు. అవి కవికి దర్శనం వర్ణనం అని రెండు శక్తులుంటాయని చెబుతున్నాయి.

నా నృషిః కవి అత్యుక్తమృషిశ్చ కిం దర్శనాత్ విచిత్రభావ ధర్మాంశ తత్త్వప్రఖ్యా చ దర్శనం సత త్వదర్శనా దేవ శాస్త్రేషు పరితః కవిః దర్శనా ద్వర్ణనా చ్చాద రూఢ లోకే

కవిశ్రుతి: తథాహి దర్శనే స్వచ్ఛే విత్యేప్యాది క్రవేర్శనే: నోదితా కవితాలోకే యావజ్ఞాతా న వర్ణనా

సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం.

ఋషి కానివాడు కవి కాడని చెబుతారు. ఋషి అంటే ద్రష్ట దర్శన శక్తిగలవాడు ద్రష్ట, దర్శనముంటే. మైన వస్తువులు ధర్మాల తత్త్వాన్ని తెలుసుకోవడం. అలా వస్తుతత్త్వదర్శనం చెయ్యగలవానికి శాస్త్రాలు కవి అని కంటున్నాయి. అందువల్ల కవి అంటే దర్శనం వర్ణనం రెండూ చెయ్యగలగాలి. వాల్మీకి మొదట మహర్షి, వర్ణన వాకా ఆయనను కవిగా పరిగణింపలేదు. అందువల్ల కవికి దర్శనం వర్ణనం అనేవి రెండు అర్హతలు: ఆనందవర్ధనుడనే అలంకారికుడు కవిని ప్రజాపతి అనేదాకా వెళ్ళాడంటే ప్రాచీన సమాజం కవి కిచ్చిన మేమిటో తెలుస్తుంది.

NOTES

సౌందర్య

లో

ఈ

OF

అపారే కావ్యసంసారే కవిరేవ ప్రజాపతిః యధా సె రోచతే తభేదం పరివర్తతే

శృగారి చేతవి కావ్యే జాతం రసమయం జగత్ స ఏవ వీతరాగశ్చేత్ నీరసం జాతమేవ తత్

భావా నచేతనానపి చేతనవచ్చేతనానప్యచేతనవత్ వ్యవహారయతీయథేష్టం సుకవిః కావ్యే స్వతంత్రతయా

అపారమైన కావ్యప్రపంచానికి కవి ప్రజాపతి. అంటే బ్రహ్మ- సృష్టికర్త. అతడు తన ఇష్ట ప్రకారం లోకాన్ని వర్తింపజేస్తాడు. అతడు శృంగారి అయితే లోకాన్ని శృంగారమయం చేస్తాడు. అతడు విరాగి అయితే లోకాన్ని తనం చేస్తాడు. అచేతన వస్తువులను చేతన వస్తువులుగాను, చేతన వస్తువులను అచేతన వస్తువులుగాను వేస్తాడు. అలా కవి తంత్రుడుగా వ్యవహరిస్తాడు.

ఈ అభిప్రాయాలనన్నిటినీ పరిశీలిస్తే మన ప్రాచీనుల దృష్టిలో కవి రచయిత అంటే సామాన్యుడు కాదని రమౌతుంది.

ప్రాచీన తెలుగుకవులు కూడా కవిని గురించి అనేక కావ్యాలలో ఉన్నతమైన భావాలను వ్యక్తం చేశారు. నివారికి అకారణబంధులుగారె సత్కవుల్ అన్నాడు సంకుసాల నృసింహకవి, కవికర్ణ రసాయనంలో. కవులు రూపంలో హితాహితబోధ చేస్తారు. మానసికమైన బాధల్ని మాన్పిస్తారు. అతీంద్రియార్థాలను సామాన్యుడికి సిన దాని కన్నా అద్భుతంగా తెలియజేస్తారు. గనక కవులు సమస్తజనులకు అకారణబంధువులని పేర్కొన్నాడు. కుసాల. అంతే కాదు ఆయన ఆనందవర్ధనుని లాగా కవి శక్తి అనితరసాధ్యమన్నారు.

"యతి విటుడు గాక పోవుఁబట్ల స్మదీయ కావ్యశృంగార వర్ణనా కర్ణనమున

విటుడు యతి గాక పోరాదు వెసమదీయ

కావ్య వైరాగ్య వర్ణనా కర్ణనమున"

అని కవికున్న అపారమైన శక్తిని కీర్తించాడు. ఎర్రన వాల్మీకి స్తుతిలో (నృసింహపురాణం) కవి కావ్యరచన జం. ఏ మనుషులలోని పశులక్షణాలను పోగొడతాడన్నాడు. పింగళిసూరన

"ఎట్టి యర్థమును ధనుల్కొన దేవియక పోనిచ్చునె బుధు దూహించి సేయుసు కవిత్వంబుల్" అన్నాడు. కవి ఏ ఊహచేసినా దానికొక పరమార్థముంటుందని

యం.

మని

సూరన అభిప్రాయం. ఇది ఉత్తర రామచరిత్రలోని "లౌకికానాం హి సాధూనామర్థం వాగనువర్తతే ||షి పునరాద్యానాం వాచమరో సుధావతి" అన్న భవభూతి అభిప్రాయాన్ని తలపిస్తున్నది.

ఆధునిక కాలంలో కవి, రచయితల పట్ల అవగాహన మారిపోయింది. కష్టజీవికి రెండువైపులా నిలిచే వాడే (శ్రీశ్రీ) అని రూఢి అయిపోయింది. ఆధునిక కవి రాజాస్థానాలను వదలి ప్రజాసమూహాల లోకి వచ్చాడు. ఎవరికీ తీయని 'అతీంద్రియార్థా'లను భౌతికార్థంలో తీసుకుంటే, సామాజిక చలన సూత్రాలను స్పష్టంచేసే పనిని నెత్తికెత్తుకున్నాడు. కర్తగా, జాతీయవాదిగా, అభ్యుదయ విప్లవవాదిగా దిగంబరుడుగా దళిత స్త్రీ మైనారిటీ వాదిగా ఆర్థిక సాంఘిక జయ సాంస్కృతిక జీవిత వ్యాఖ్యతగా మారాడు. కవి గుర్తింపబడని శాసన కర్త అని ఒకనాడు మాథ్యూ అర్నాల్డ్

నాడు గానీ ఇవాల్ కని గుర్తింపబడిన శాసన కర్తలలో ఒకడయ్యాడు.

M.A. Telugu

NOTES

ప్రాచీనకాల నుంచి నేటి దాకా సమాజానికి రచయితల పట్ల ఉన్నతమైన అవగాహన, అభిప్రాయాలున్నాయి ఇలాంటి రచయిత దృష్టి. సృష్టి ఎలా ఉంటాయి **? 3.1.3.2** రచయిత దృష్టి:

రచయిత దృష్టికి, రచయితలు కానివారి దృష్టికి తప్పకుండా తేడా ఉంటుంది. రచయి | ప్రతిసృష్టి. అతని సృష్టి రెండవ వాస్తవం. అందువల్ల రచయిత దృష్టి ప్రత్యేకంగానే ఉంటుంది. ఒక ప్రకృతి దృశా చూచినా, ఒక సామాజిక సంఘటననుచూచినా ఒక సామాజిక పరిణామాన్ని పరిశీలించినా రచయిత దృష్టి నిశితంగా సృజనాత్మకంగా ఉంటుంది. అందరు రచయితల దృష్టి ఒకటే కాదు గనక, దృష్టి వైవిధ్యం కనిపించినా, దృష్టి వైద మాత్రం అందరిలోను ఉంటుది. పేదశ్రామిక స్త్రీలను, దిక్కులేక దారిపక్కన అడుక్కునే స్త్రీలను అనేకులు అనుని చూస్తూనే ఉన్నారు. బుద్ధిపుడితే కలిగింది పెడతారు. లేదంటే కసిరి తరుముతారు. అంతేకదా ! శ్రీశ్రీ వల్ల సీతారా కవులకే పేదస్త్రీ 'భిక్షువర్షీయసి' గా కనిపించింది పారిశ్రామిక నాగరికత బలిసిపోయి మానవసంబంధాలు కృత్రిమంగా నగల తయారయిన పాశ్చాత్య నాగరికతవల్ల ఎంతోమంది మానసికంగా ఆందోళన చెంది ఉంటారు. కాని లక్షా ముహాజ ఇలియటకు మాత్రమే అది **waste land (**ఊసర క్షేత్రం) గా కనిపించింది.

రచయితకు సామాన్యులకున్నట్లు చర్మచక్షువులుంటూనే, భావనాచక్షువులు కూడా ఉంటాయి. ఒక పరిస్థితిని లేదా కొన్ని పరిస్థితుల సమూహాన్ని ఒక వ్యవస్థను ఆభావనా చక్షువులతో వినూత్నంగా చూడగలుగుతాడు రచయిత. భారతీయ సమాజవ్యవస్థలో ఎంతో మంది బతికారు. కొందరు సుఖపడ్డారు. కొందరు కష్టపడ్డారు. వాళ్ళ వాళ్ళ సుఖదుఃఖాలను అనుభవించిపోయారు. ఆ భారతీయసామాజిక వ్యవస్థా సంస్కృతులు విశ్వనాథ సత్యనారాయణకు "వేయిపడగలు" గా కనిపించాయి. అదే వ్యవస్థ, అదే సంస్కృతి గుర్రంజాషువాకు "నాలుగుపడగల హైందవ నాగరాజు" గా కనిపించాయి. విశ్వనాథసత్యనారాయణ 'వేనరాజు' నాటకానికి ప్రతిగా త్రిపురనేని రామస్వామి చౌదరి 'ఖూనీ' నాటకం రాశాడు. దృష్టిభేదం ఇందుకు కారణం. సంప్రదాయవాదికి ' అమ్మ' 'మాతృదేవో భవ సృష్టిన అవుతుంది. స్త్రీవాదికి అమ్మ 'మండుతున్న పొయ్యి' లా కనిపిస్తుంది (విమల - వంటిల్లు) అంతేకాదు 'మసిగుడ్డ' గా కనిపిస్తుంది. (కుప్పిలపద్మ) త్రిఇన్వన్గా కనిపిస్తుంది. (సి. సుజాత) శ్రామికుడు సామాన్యులకు దురదృష్టవంతుడు కాదు పూర్వ జన్మలో పాపం చేసిన వాడు కాని ఆధునికరచయితకు 'గనికార్మికుడు రేవుని రూపుదిద్దే చిత్రకారుడు (వజ్రం) శివకుమార్-గనిగుండెల్లో) మట్టిమనిషి (వాసిరెడ్డి సీతాదేవి) మట్టిపువ్వు (యార్లగడ్డ రాఘవేంద్రరావు) దూదిమేడ నాళేశ్వరశంకరం) ఇలా కనిపిస్తాడు. ఐశ్వర్యవంతుడు, నిర్భాగ్యుడు ఒక దృష్టి ప్రకారం అదృష్ట దురదృష్టవంతులు మరో దృష్టిప్రకారం పీడక పీడితులు, అందువల్ల సాహిత్యాధ్యయనంలో రచయిత / కవి దృష్టి ప్రాపంచిక దృక్పథమంట ముఖ్యమైంది. **3.1.3.3.** రచయిత సృష్టి

మాములు మనిషి దృష్టి కన్నా రచయిత దృష్టి విశిష్టంగా ఉన్నప్పుడు రచయిత సృష్టికూడా విశిష్టంగా ఉండడం కంట | సహజం. భావనాత్మక ప్రపంచంలో విహరించే

రచయిత భౌతిక ప్రపంచాన్ని సామాజికులకు సమర్థంగా స్పష్టంచేయ్యడు కల్పన కోసం కల్పనను ఆశ్రయిస్తాడు. భౌతిక ప్రపంచంలో సాధ్యంకానివి సాహిత్య ప్రపంచంలో రచయిత సాధిస్తాడు. **And always thinks in images** అంటారు లెనిన్ ఒక చోట. **Image** ని భావచిత్రం అంటున్నాం లేదా ప్రతిన అంటున్నాం భావ చిత్రాలను సృష్టించడమే సృజనాత్మకత.

సాహిత్యంలో రచయిత చేసే పనులలో అతిముఖ్యమైంది ప్రకృతిని మానవీకరించడం, మనిషిని ప్రకృతీకరించడు ఇది భౌతికంగా సాధ్యంకాదు. సాహిత్యంలో మాత్రమే సాధ్యం. భౌతిక దృష్టితో చూచి నప్పుడు ప్రకృతిలో మనిషి భాగం. మనిషి ప్రకృతిలో జీవిస్తాడు. ప్రకృతిని తన అవసరాలకు ఉపయోగించుకుంటాడు. కాని సాహిత్యం ప్రకృతి మానవసంబంధాలను రచయితలు అనేక రకాలుగా భావించి సృష్టించారు. చంద్రుడు చల్లనివెన్నెల కురిపిస్తాయి. | కాని ప్రబంధ నాయికకు విరహాన్ని పెంచే దుర్మార్గుడు. మనిషికి పరిచయమైంది చల్లనివెన్నెలే కాని, కవి " ఉడక వెన్నెల" (పింగళిసూరన) గంభీరంగా పారేనది లోంచి వాల్మీకి మహానుభావుని, హృదయాన్ని సృష్టించాడు. వాల సౌందర్య వర్ణనకు ప్రకృతిని, ప్రకృతి వర్ణనకు మనిషిని ఉపమానాలుగా వాడుకున్నారు రచయితలు, మనిషికి రాశికి బంధుత్వాన్ని కూడా సృష్టించారు రచయితలు. కర్ణుడు మరణిస్తే, తన కొడుకు మరణాన్ని చూడ లేక ప్రక్కకు కకున్నట్లు సూర్యుడు అస్తమించాడన్నాడు తిక్కన తన్వంగి, చంచలాక్షి, పద్మనేత్ర, కంబుకంరి, గజయాన, మృగమేత్రి ముఖి లతాంగి మొదలైన పదాలన్నీ మనిషిని ప్రకృతీకరించినవి. మట్టిలో మొలకెత్తేది విత్తనం మాత్రమే కాని కవి. "అది పురుషుడై నాన్న

NOTES

1 మట్టిలోంచి మొలకెత్తు తూనే ఉంటాడు. (యార్లగడ్డ రాఘవేంద్ర రావు మట్టిపువ్వు)|| తరగలడు. భౌతిక దృష్టికి శోకం ఒకభావం, పువ్వు ఒక వస్తువు. కవిమాత్రం ఆరెంటిని కలిపి 'శోకపుష్పం' అనగలడు. |

ఓ ప్రకృతిలో ఏనుగు, సింహం, అలాగే పిల్లి ఎలుకలు వైరివర్గాలు. చిలుకలు ఏవో పలుకులు పలుకుతుంటాయి. మహాభారతం కణ్వాశ్రమ వర్ణన నెపంతో చిలుకలతో సామగానం చేయించింది. వైరి వర్గాల మధ్య స్నేహం కల్పించింది. "శ్రవణ సుఖంబుగా సామగానంబులు చదివెడు శుకముల చదువు దగిలి కదలక వినుచున్న కరులయు గరికర శీతలచ్ఛాయ దచ్ఛీకరాంబు కణముల చల్లని గాడ్పాసపడి దానిజెంది సుఖంబున్న

సింహములయు భూసుర ప్రవరులు భూత బలుల్ దెచ్చిపెట్టు నీ వారన్న పిండతతులు భక్షింప నొక్కట గలసియాడు చున్న యెలుకలు బిల్లుల యెండు సహజ

వైరి వర్గంబులయు సహవాసము"

(ఆదిపర్వం)

సామాజిక సామరస్యానికి రచయితలు తమవైన ఆలోచనలతో తమవైన పద్ధతులతో సాహిత్యంలో వినూత్న

"గురుదేవో భవ " "గురుర్బ్రహ్మ గురుర్విష్ణు గురుదేవో మహేశ్వరః" "అపుత్రస్య గతిర్నాస్తి" ఇలాంటివి గురువులు

కులను గురించి ప్రాచీన సమాజం చేసిన భావనలు. అలాంటిది ఇప్పుడేమైంది !

"పాఠం ఒప్ప జెప్పకపోతే పెళ్ళి చేస్తానని

పంతులు గారన్నప్పుడే భయమేసింది.....

అర్ధమై పోయిందని

మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే

మమ్మల్ని విభజించి పాలిస్తోందని (సావిత్రి - బందిపోట్లు) అనుకునే స్థితి వచ్చేసింది. మనకొక జాతీయ జెండా - మువ్వన్నెల జెండా ఉంది. మన సమాజంలో పేదవాళ్ళు తినే

తిండి అనేక రంగులలో పాడనుంది. సామాన్యులు వీటిని విడివిడిగా చూస్తారు. ఏమిపట్టించుకోరు. కవి ఈ రెంటిని కలిపి అద్భుతమైన

కూర సామాజిక వాస్తవికతను కళగా మారుస్తాడు.

"అవ్వతెల్లగుంట, తొక్కు ఎర్రమన్నుగుంటది రొట్టె జేసుకునే దేవదారు గడ్డి ఆకుపచ్చగుంటది.

మూడు రంగులు గల్పి మన జెండ అయ్యిందని ఉన్నది ఎప్పుడో జెప్పిండు మా పెద్దయ్య

తొక్కు మెక్కులు దీన్నట్టయింది నాయినా

కష్టాలు గట్టెక్కినట్టయింది కని ఏం లాబం

| కొండమీద దర్మశక్రం దిప్పే దర్యప్రభులు మీరేనాయె ఏ డ్రో

లేదు లేదు.

(దేవరాజు మహారాజు బయిరూపులోల్లం)

M.A. Telugu

రచయిత సమాజంలోనే ఉంటాడు. అందరిలోను ఉంటాడు. అందరిలాగే ఉంటాడు. కాని రచ

అందరి కన్నా భిన్నంగా చూస్తాడు. అందరికన్నా విశిష్టంగా వాస్తవాన్ని సృజనాత్మకంగా సృష్టిస్తాడు. అందుకే.

సృష్టి సృష్టికి ప్రతి సృష్టి రచయిత దృష్టి విశిష్టం, సృష్టి మహోన్నతం.

NOTES

- ప్రయోగములు

3.2

84

ec

3.

మ

చదవవలసిన పుస్తకాలు :

1. రాల్ఫ్ ఫాక్స్ నవల - ప్రజలు

2. సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి: కావ్యాలంకారసంగ్రహము

3. డా. సి. నారాయణ రెడ్డి : ఆధునిక కాంధ్రకవిత్వము : సంప్రదాయములు

4. Yu. A. Lukin:

Ideology And Art (Essay)

క్రింది ప్రశ్నలకు లఘు సమాధానాలు రాయండి.

1. ప్రాపంచిక దృక్పథం

2. భావవాదం

3. భౌతిక వాదం

4. ప్రాచీన కవుల ప్రాపంచిక దృక్పథం.

5. ఆధునిక రచయత - ప్రాపంచిక దృక్పథం. **6.** సామాన్యని దృష్టి - రచయిత దృష్టి

క్రింది ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు రాయండి.

1. ప్రాపంచిక దృక్పథం అంటే ఏమిటో నిర్వచించి**,** రచయితలకు ప్రాపంచిక దృక్పథం ఎందుకుండాలో

తెలపండి.

2. ప్రాపంచిక దృక్పథాన్ని నిర్వచించి**,** అందులోని వైవిధ్యాన్ని గురించి రాయండి.

3. రచయిత దృష్టి సృష్టి - వీటిలోని విశిష్టతలను పేర్కొనండి.

4. మీరు చదివిన రచనలు ఆధారంగా ఆయా రచయితల ప్రాపంచిక దృక్పథాన్ని కనుగొనండి. **5.** మీరు చదివిన రచనలు ఆధారంగా ఆయా రచయితల దృష్టి సృష్టి లోని వైశిష్ట్యాన్ని సమీక్షించండి

దు. అందుకే అతని -**02:** రచయిత: సామాజిక స్పృహ**,** కళాస్పృహ**,** రచయిత నేపథ్యం

గములు.

NOTES

12) ఉద్దేశం : నేటి సాహిత్య విమర్శలో ప్రధానంగా చర్యల్లో నలుగుతున్న సామాజిక స్పృహ**,** కళాస్పృహలను గురించి ఈ. తెలుసుకుంటారు. ఆ పదాల కర్థాలూ**,** నిర్వచనాలు**,** ఆరెండింటి మధ్య గల సంబంధమూ అవగాహన కుంటారు. సుకుంటారు. అలాగే ఒక రచయిత కుండవలసిన లేక ఉండే అనేక రకాల నేపథ్యాన్ని కూడా ఈ పాఠంలో

ఉపోద్ఘాతం::

ప్రపంచంలో రచయిత ఏర్పరచుకునే సజీవసంబంధానికి ఫలితం సాహిత్యరచన. ప్రపంచంతో రచయిత చేసే శ్రీరామభాషణ సాహిత్య రచన. ప్రపంచం తో సంబంధం పెట్టుకునేటప్పుడు ఎలాంటి ప్రపంచంతో తాను సంబంధం పెట్టుకున్నాడో రచయితకు తెలవడం అవసరం. అంటే ఎలాంటి సామాజిక వ్యవస్థతో తను సంబంధం పెట్టుకుంటున్నారో కవయితకు తెలవాలి. అలాగే ఏ స్వభావం కలిగిన ప్రపంచంతో ఏ

చరిత్ర కలిగిన సమాజంతో తాను సంభాషించాలో ప్రేమతకు తెలిసి ఉండడం అవసరం. ఆ సమాజాన్ని రచనలో చూపడానికి అసరమైన సృజనాత్మక పరికరాలజ్ఞానం. ఉండడం అవసరం. అంతేకాక రచయిత తాను సంబంధం పెట్టుకునే సమాజాన్ని తాను సంభాషించే బోయే సమాజాన్ని తన రచనలో ప్రతిఫలించడానికి కొంత నేపథ్యాన్ని ఏర్పాటుచేసుకోవాలి. ఇవన్నీ కలిస్తే పై శీర్షిక అవుతుంది.

12.2 రచయిత సామాజిక స్పృహ:

ఇందుకుండాలో సమాజానికి సంబంధించిన స్పృహ సామాజిక స్పృహ. సమాజం నిర్దిష్టమైన కాలంలో నిర్దిష్టమైన స్థలంలో మనుగడ సాగిస్తూ ఉంటుంది. స్థలకాలాలకు అతీతమైన సమాజ మంటూ ఏదీ ఉండదు. అలాగే సమాజానికి ఒక నిర్మాణం ఉంటుంది. ప్రజలే దాని నిర్మాతలు, ఆ నిర్మాణానికి ఒకస్వభావం, ఒక ప్రయోజనం ఉంటాయి. సమాజంలో అనేక కారణాల చేత కొన్ని వైరుధ్యాలు ఏర్పడతాయి. ఆ వైరుధ్యాలు శత్రువైరుధ్యాలు సంఘర్షణాత్మకమైన వైరుధ్యాలు కావచ్చు. లేదా మిత్రవైరుధ్యాలు అవగాహనాత్మకమైన వైరుధ్యాలు కావచ్చు. ఆ సమాజం తనదైన చరిత్ర సమీక్షించండి. కలిగి ఉంటుంది. తనవైన సంస్కృతీ సంప్రదాయాలు కలిగి ఉంటుంది. రచనను చేపట్టిన రచయితకు ఈ సామాజికాంశాలు తెలిసి ఉంటే అది సామాజిక స్పృహ అవుతుంది.

నుండి.

" ఏ కవికైనా అతని చుట్టూ ఒక సమాజం ఆ సమాజానికొక చరిత్రా, ఆ చరిత్ర కొక పరిణామం ఉంటాయి. సామాజిక చారిత్రక పరిణామగమనంలో కవియొక్క సాహిత్యస్థానం నిర్ణీతమవుతుంది." అంటాడు శ్రీశ్రీ "గురజాద **16.** క్యానికి కారణాలు " అనే వ్యాసంలో సామాజిక స్పృహకు ఒకరకంగా ఇది నిర్వచనం. ఒకసారి కుందుర్తి జనేయులును (ఈయన వచన కవితా పితామహుడని ప్రసిద్ధి) సామాజిక స్పృహ కలిగివుండడమంటే ఏమిటి **?** అని ఎవరో ప్రశ్నించారు. అందుకాయన ఇలా సమాధానం చెప్పారు. "తక్కాల సామాజిక వాస్తవ పరిస్థితులను గుర్తించడం, అవగాహన చేసుకొనడం, సమాజపరిణామ శీలాన్ని నిర్ద్వంద్వంగా అంగీకరించడం యథాతథ పరిస్థితి సారాన్నీ దగ్గరకు చేరనీయకపోవడం, గతంలో జరిగిన లోపాలను గుర్తించి వాటిని సర్దుకుంటూ నూతన యుగ | దూరంగా రూపొందుతున్న దాని పక్షాన నిలవడం, దానికి సంబంధించిన కావ్యవస్తువులను ఎన్నుకుని దానికి ఉచితమైన

ని రూపొందించుకుని కావ్యనిర్మాణం చేయడం. **"..** రచయిత తాను నివసిస్తున్న సమాజం ఎలా ఉంది **?** అది అలా ఉండడానికి కారణాలేవి **?** ఆ సమాజం నాలుగు ప్రశ్నలకు రచయితలు తమ చైతన్యాన్ని బట్టి**,** భావజాలాల్ని బట్టి సమాధానాలు వెతుక్కుంటారు. సమాధానాలు **|** ఉండాలి **?** ఆ సమాజం ఎలా ఏర్పడుతుంది **?** ఈ నాలుగు ప్రశ్నలు రచయితల్ని వెంటాడుతుంటాయి. ఈ కుంటారు. ఏ రచన అయినా ఈ ప్రశ్నలకు సమాధానాలే. సామాజికస్పృహ అంటే ఈ నాలుగు ప్రశ్నలకు

సమాధానాలు తెలిసి ఉండడమే. రచయితకు సమాజపరిణామం**,** దాని ప్రయాణం తెలిస్తే సామాజిక స్పృహ ఉన్నట్లు**,** అయితే సమాజాన్ని

సాహిత్య విమర్శ

M.A. Telugu

NOTES

గురించి ఏమీ తెలియని రచయిత అంటూ ఎవరూ ఉండరు. సమాజాన్ని గురించి ఏమీ తెలియకుండా వం ఏమీ రాయరు. రాయలేదు. అయితే సమాజాన్ని గురించి ఎదో ఒకటి**,** ఎంతో కొంత తెలియడం మాత్రమే సాహి స్పృహకాదు. సామాజికస్పృహ ప్రగతిశీలమైన భావన. సమాజాన్ని ఉన్నచోటునుంచి ఒక్క అడుగైనా ముం తీసుకుపోవాలన్న తపనలో సామాజిక స్పృహ ఉంటుంది. స్పృహ అనిపించుకోదు. సమాజ రథాన్ని వెనక్కి మళ్ళించే ఆలోచన సామా

రచయిత తన రచనకు వస్తువు నెన్నుకోవడంలోనే సామాజిక స్పృహ తెలిసిపోతుంది. సమాజంలో రకాల ప్రజాసమూహాలు ఉన్నపుడు ఏ ప్రజాసమూహ జీవితాన్ని వస్తువుగా తీసుకోవాలన్నది సామాజిక స్పృహత సంబంధించిన సమస్య. ఇంకొక రకంగా కూడా చెప్పుకోవచ్చు. సమాజంలో అనేక రకాల ప్రజాసమూహా ఏ ప్రజాసమూహాన్ని గురించైనా రాయొచ్చు. అయితే తీసుకున్న ఒక ప్రజాసమూహాన్ని రచయిత అర్థం చేసుకున్న ఆ రచయిత సామాజిక స్పృహను తెలియజేస్తుంది..

ప్రతిరచయితకు తన సమాజాన్ని గురించిన పరిజ్ఞానం ఉన్నా, సమాజంలో మార్పును ఆరోగ్యకరమైన, భూగర శీలమైన మార్పును - గుర్తించి ఆహ్వానించడం సామాజిక స్పృహలో ప్రధానపార్శ్వం. సమాజాన్ని గురించి ఎంత తెలివా సమాజంలో వచ్చేమార్పును, ఆహ్వానించని రచయితను యథాతథవాది అయిన రచయితను, ఇంకా సమాజం గతంలోకి తీసుకుపోవాలని ప్రయత్నించే రచయితను సామాజిక స్పృహ గలిగిన రచయితగా గుర్తించడం సాధ్యంకాదు. ఎందుకంటే సమాజం నిన్నటి కన్నా ఇవాళ, ఇవాల్టికన్నా రేపు అనుకూలంగా పరిణమిస్తుంది గనక గతదృష్టిగాని యథాతథ దృష్టిగాని ఆమోదించదగినవిగావు. (వర్తమానంలోంచి మంచి భవిష్యత్తును ఆహ్వానించడమే సామాజిక స్పృహ

గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకంలో పందొమ్మిదో శతాబ్దంలోను, ఇరవయ్యో శతాబ్దం ప్రారంభంలోను ఉన్న భారతీయ జీవితం ప్రతిఫలిస్తున్నది. ఆ నాటకంలో అగ్నిహోత్రావధాని, లువు రామప్పంతులు, కరటక శాస్త్రివంటి వాళ్ళు యథాతథవాదులు. సౌజన్యారావు వంటి వాళ్ళు మార్పును కోరేవాళ్ళు వెంకమ్మ, మధురవాణి వంటి వాళ్ళు గత సమాజ ప్రతినిధులుగా ఉంటూనే సమాజంలో మార్పును ఆహ్వానించేవాళ్ళు గిరీశం ఆధునికుడుగా కనిపిస్తూ సమాజాన్ని తన అవసరాలకు వాడుకోవడమేగాని, సమాజానికి ఏ మాత్రం ఉపయోగపడడు. పైగా ఏ యెండకా గొడుగు పట్టేరకం. సమాజం గుణాత్మకమైన మార్పులకు లోనౌతున్నవాస్తవాని ప్రతినిధి పాత్రలు ద్వారా ప్రదర్శించి, రచయిత సౌజన్యారావు మధురవాణి వెంకమ్మ వంటివాళ్ళ పక్షం వహించడు సామాజిక స్పృహ.

- ఉప్పల లక్ష్మణ రావు రచించిన "అతడు - ఆమె" నవలలో శాస్త్రి ఆధునిక యథాతథవాది. మరోరకం ఆయన గిరీశంకు పరిణత రూపం. ఆయన భార్య శాంతమ్మ దేశస్వాతంత్ర్యాని కోరే ప్రగతివాది. రచయి స్వాతంత్రోద్యమకాలంనాటి ఈ రెండు రకాల మనుషుల్ని ప్రదర్శించి పురోగామి శక్తి అయిన శాంతమ్మ వేడుక వహించడం ఆయన సామాజికస్పృహ.

* ఉన్నవలక్ష్మీనారాయణ మాలపల్లి నవలలో దేశవిముక్తికి సంబంధించిన రెండుపోరాటమార్గాలను శాం సాయుధ మార్గాలను చిత్రించి, రెండవదాన్ని తిరస్కరించి మొదటి దానివైపు మొగ్గారు. అది ఆయన సామాజిక స్పృహన

సమాజంలో రెండు వర్గాలున్నాయని, అవిపాలకపాలిత వర్గాలని, ఆ రెండు వర్గాల మధ్య సంఘర్షణ జరుగుతుంది మార్క్సిజం చెబుతుంది. ఆ వర్గసంఘర్షణను చిత్రించడమే సామాజికస్పృహ అని మార్క్సీయ విమర్శకులలో ఇటీవ తరంవాళ్ళ వాదించడం ప్రారంభించారు. అయితే సామాజికస్పృహను గురించి ఇంత తీవ్రంగా ఆలోచించరాద అభిప్రాయం తొలితరం మార్క్సిస్టులలో ఉంది. పొనుగోటి కృష్ణారెడ్డికి ఇచ్చిన ఇంటర్వ్యూలో (ఆంధ్రజ్యోతి **24.1.1985 |** ప్రసిద్ధరాజకీయ నవలారచయిత మహీధరరామమోహనరావు రెండువర్గాలమధ్య సంఘర్షణ చూపితేనే రచయి సామాజిక స్పృహ ఉన్నట్లు కాదు. అందులో జీవితం ఉండాలి. ఆ పాత్రల జీవితం అందులో దర్శనమిస్తా సామాజికస్పృహ స్పష్టంగా ఉంటుంది. వర్గసంఘర్షణే సామాజిక స్పృహకాదు అన్నారు. దీనిని బట్టి వర్గసమాజంలో వర్గస్వభావాన్ని వాస్తవికంగా ప్రదర్శించడం సాహిత్యంలో సామాజిక స్పృహ అని అర్థమవుతుంది. సమాజం సాహిత్య విమర్శ-

చూడగలిగిన రచయిత రచనలో సహజంగానే వర్గసంఘర్షణ ఏదో ఒక మేరకు చిత్రింపబడుతుంది. **123** రచయిత కళా స్పృహ:

NOTES

TES

రచయితలకు సామాజికస్పృహ ఎంత అవసరమో కళాస్పృహ కూడా అంతే అవసరం. సామాజికశాస్త్రజ్ఞులకు సామాజిక స్పృహ ఉంటుంది. రాజనీతివేత్తలకు మేధావులకు ప్రజాసంఘాలకు కూడా సామాజిక స్పృహ ఉంటుంది. ని వాళ్ళ కెవరికి కళా స్పృహ ఉండదు. ఉండవలసిన అవసరంలేదు. కళా కారులకు మాత్రమే కళాస్పృహ న్య సరం. అందువల్ల రచయితలు తాము కళాకారుల మనేవిషయం మరచిపోరాదు. కుమారుచెయ్యడంలో నాజూకుతనాన్ని ప్రదర్శిస్తాడు. చక్రం తిప్పుతూ మట్టిముద్దకు రెండు చేతులూ ఆనించి తన కుమ్మరి కుండల్ని తమకోరుకున్న రూపంలో కుండను మలచుకుంటాడు. వడ్రంగి కొయ్యను బాడిసెతో చెక్కి, ఇనుమును కాల్చి సమ్మెటతో కొట్టి నాగలి తయారుచెయ్యడానికి తనకు వంశపారంపర్యంగా వచ్చిన నైపుణ్యాన్ని తన మత్యంతో జోడించి శ్రమిస్తాడు. స్వర్ణకారుడు బంగారాన్ని కరిగించి రకరకాల నగలను తయారుచెయ్యడంలో "నాత్మక శక్తి నంతా వినియోగిస్తాడు. రైతు పొలాన్ని దున్నడంలో ఎంతో నైపుణ్యం ప్రదర్శిస్తాడు. భూమిని రంగించుకొని దున్నడానికి చేసే ప్రయత్నంలో కొండ్రవేసినప్పుడు, రాగి, సజ్జ వేరుశెనగ వంటి మెట్టపైరులు | న్ని వేయడానికి పాదులు

చేసినప్పుడు రైతులోని సృజనాత్మకత బహిర్గతమౌతుంది. నాట్లు వేసే స్త్రీలు ఎవరికి వారు " - విడివిడిగా నాటుతున్నా, నాటటంలో ఒక క్రమం, అందం ఉట్టిపడుతుంటాయి. చర్మకారుడు చెప్పులు కుట్టడమంటే సృష్టికి ప్రతిసృష్టి చేయడమే, కాలికి తగినట్లుగా చర్మాన్ని కోసి మలచుకోవడంలో అతని కళాతృష్ణ బహిర్గతమవుతుంది. = శ్రేశతకార్మికులు నూలుతో ఆకర్షణీయమైన డిజైన్లలో బట్టలు నేయడానికి ఎంతో ప్రతిభను ప్రదర్శింపవలసి వస్తుంది. శిల్పులు - స్థపతులు - విగ్రహాలను చెక్కడంలో ఎన్నో మెలకువలు ప్రదర్శించాల్సి ఉంటుంది. మేదరవాళ్లు వెదురుబొంగును ంం చీల్చి బుట్టలు గంపలు అల్లడానికి అపారమైన నైపుణ్యం ప్రదర్శింపవలసి ఉంటుంది. ఇలా సమస్త వృత్తులవాళ్ళు వి, తమ ఉత్పత్తులను నిరంతరం ఆకర్షణీయంగా అర్థవంతంగా కాలానికి తగినట్లుగా తయారు చేయ్యడానికి తన నైపుణ్యాన్నంతా ప్రదర్శిస్తుంటారు. ఆ నైపుణ్యం వంశపారంపర్యంగా పెద్దలనుండి సంక్రమించింది, ఆయా వృత్తికారులు **7.** తాము స్వయంగా తమ కాలం అవసరాల కోసం సృష్టించుకున్నది రెండింటి సమ్మేళనమై ఉంటుంది.

సాహిత్య రచన కూడా ఇలాంటిదే. రచయితలు కూడా పైన పేర్కొన్న వృత్తికారుల్లాగే తమ రచనను అందంగా || ని ఆకర్షణీయంగా అర్థవంతంగా అధునాతనంగా రచించాలి. దానికి కళాస్పృహ అవసరమౌతుంది. ఇది లేకపోతే డం రచన రాణించదు. కేవల సామాజిక స్పృహతో రచన పుట్టదు. కళాస్పృహలేని సామాజిక స్పృహ ద్వారా వార్త పుట్టుతుంది. కాని రచన పుట్టదు. అట్లని వార్తను తక్కువ చేసి మాట్లాడటం కాదు. వార్తలే ఇవాళ పాఠకుల్ని ఆకట్టుకోవడానికి గా ఎంతో అందంగా వస్తున్నాయి. అలాంటప్పుడు సాహిత్యరచన ఇంకెంత అందంగా ఉండాలో కదా! పాఠకులు తాము ఇత కవిత్వం చదువుతున్నామని కథో నవలో చదువుతున్నామని చదువుతారు. అంటే రచను కళావిశేషంగా భావిస్తారు. కం పాఠకులు. అందువల్ల కళాస్పృహ సాహిత్యనిర్మాణంలో సామాజిక స్పృహతో సమానమైన ప్రాముఖ్యాన్ని కలిగుంటుంది. ఇక్కడే ఇంకొక్క విషయాన్నిగురించి కూడా ఆలోచించుకోవాలి. ప్రకృతిలోని వస్తువులు సహజంగా వచ్చిన

8. రూపాన్ని కలిగుంటాయి. దానిమ్మ పండులో గింజలు ఎవరో భరద్రంగా పేర్చినట్లుంటాయి. అలాగే సీతాఫలం, డా. రామాఫలం, పనసవంటివి కూడా. అలాగే కాయలు ఆకులు వాటి ఆకృతి సహజంగా ఏర్పడిందే గాని ఎవరూ దాని ఏర్పాటు చేసిందికాదు. అలాగే సామాజిక స్పృహతో తోచినట్లు రాస్తే ఏదో ఒక ఆకృతి వస్తుంది కదా! అని అలి వాదించవచ్చు. ప్రకృతి గతవస్తువుల్లో కనిపించే నిర్మాణాన్ని మానవ ఉత్పత్తుల నిర్మాణంతో పోల్చి కళాస్పృహకోసం అన్న ప్రత్యకంగా ఎందుకు కృషిచేయ్యాలి అని అడగవచ్చు. కాని మనం ప్రకృతికి ప్రతినికృతి నిర్మిస్తున్నామని మరచిపోకూడదు. **8)** మానవనిర్మితమైన కళలో సహజంగా ఉండే కళా గుణాన్ని ప్రయత్నించి ఉత్తమ కళగా

మార్చుకోవడం అవసరం. ఏది కాకు రాసినా ఏదో ఒక ఆకృతి వస్తుంది కదా! అనుకుంటే మనకు చెట్టు తొర్రలు కొండగుహలే చాలు. వచ్చిమాంసమే.. నే చాలు, ఆకులబట్టలే | కాని ప్రయత్నించినట్లే సాహిత్యాన్నికూడా కళాత్మకంగా మలచుకోవడానికి ప్రయత్నించాలి. అందుకోసం కళాస్పృహ క చాలు అని కూడా అనవచ్చు. రోజు రోజుకూ జీవితాన్ని అందంగా సుఖంగా మలచుకోడానికి ఎన్ని రచయితలకు విస్మరింపరాని విషయం.

M.A. Telug

NOTES

పాండవులు విరాట నగరంలో అజ్ఞాతవాసం చేస్తుంటారు. ఒకనాడు సైరంధ్రిని చూస్తాడు కీచకుడు. ఆమె మోహిస్తారు. ఆమెను ఆకర్షించే విధంగా ప్రవర్తిస్తాడు. ఆమె "వినియు వినమి" భావించి ఊరుకుంటుంది. కీచకుడు తన వెకిలి చేష్టల్ని అపకుండా ఆమెమీద కవిత్వం చెప్పడం ప్రారంభిస్తాడు. ఆమె తన దైన్యస్థితిని త తన జోలికి రావద్దంటుంది. కీచకుడు ఆమె మాటలు పట్టించుకోడు. కాసేపు విన్న తర్వాత ఆమె "వీదు నీముండుగావు బంకించిన గాని పోడు" అనుకొని ఇలా అంటుంది.

దుర్వారోద్యమబాహు విక్రమరసాస్తోక ప్రతాపస్ఫురత్ గర్వాంధ ప్రతివీర నిర్మధన విద్యాపారగుల్ మత్పతుల్

గీర్వాణాకృతు లేవురిష్ట నిను దోర్లీలన్ వెసన్ గిట్టిగం

ధర్వుల్ మానము ప్రాణముఁ గొనుట తథ్యం బెమ్మోయిన్ గీచకా"! మానవతి అయిన ద్రౌపది అజ్ఞాతవాసంలో సైరంధ్రిరూపంలో ఉంది. పరాయి మగవాడైన కీచకుడు తన పల్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నాడు. ఆమె అవసరం కోసం కొంత సేపు సహనం వహించింది. మంచిగా చెప్పిచూచింది. విధిలేక బెదిరించింది. ఆత్మాభిమానంగల స్త్రీ ఏం చేస్తుందో ద్రౌపది అదే చేసింది. ఇందులోని సామాజికాంతు " మానవతి అయిన స్త్రీ పరాయి మగాడినుండి తనను తాను రక్షించుకోవడం, అందుకోసం తన భర్తల శక్తిసామర్థ్యాలు వర్ణించి బెదురుపెట్టడం. దానిని చెప్పడానికి శార్దూలవృత్తాన్ని ఎన్నుకొని 'ర' కార 'వ' కారాలతో ఏర్పడిన బరువైన ప్రాసను పెట్టడం, రెండు పాదాలకు మించిన సుదీర్ఘ సమాసాన్ని ప్రయోగించడం పనికత్తెతో రాజు బావమరదిని 'కీచక' అని

సంబోధింపజేయడం వంటి సాంకేతిక విధానాన్ని అనుసరించాడు తిక్కన. ఇది కళాస్పృహ, సైరంధ్రి

కోపావేశతీవ్రత ఈ పద్యంలో ధ్వనిస్తున్నది. "దేశమును ప్రేమించుమన్నా

మంచి యన్నది పెంచుమన్నా" అన్న గురజాడ "దేశభక్తి" కవిత ఉంది. ఇందులో సామాజికస్పృహ ఏమిటి ? కళాస్పృహ ఏమిటి ? దేశభక్తిని గురించి అంతకుముందు వచ్చిన వందేమాతరం వంటి కవితల పట్ల అసంతృప్తిచెంది గురజాడ ఈ కవిత రాశాడు. ఈ కవితలోని పై వాక్యాలు కేవలం ప్రకటనలే **statements** దైశాన్ని ప్రేమించు మంచిని పెంచు అని కవిప్రత్యక్షంగా బోధిస్తున్నాడు. ఇదెలా కవిత అవుతుంది ? ఇందులో సామాజికస్పృహ ఉండొచ్చుగాని కళాస్పృహ ఏం ఉంది? ఈ కవితలోని భావం సామాజికస్పృహ అయితే, ఈ కవిత తొలిసారి పుట్టినప్పటి నేపథ్యం | దీనికి కళాస్పృహను సతరించిపెట్టింది. ఏ నినాదమైనా మొదటిసారి పుట్టిన పుడది కవిత్వమ్ అవుతుంది. చీకటి లాంటి తల్లి గర్భాన్ని చీల్చుకుని వచ్చి భూమి మీదపడిన శిశువు, మొదటిసారి కేర్ మంటూ వేసే కేక గొప్పకవిత్వం. ఒక శాస్త్రజ్ఞుడు జీవితాన్నంతా వెచ్చించి ఒక నూతనాంశాన్ని కనుగొని యురేకా అని అరవడం కవిత్వం. మొదటి సారి "ప్రపంచకార్మికులారా! ఏకం కండి" అని నినదించడం కవిత్వం. భారతజాతి మొదటిసారి 'క్విట్ ఇండియా' అని నినదించడం కవిత్వం, బోధించు సమీకరించు పోరాడు అన్న డా. బి. అంబేద్కర్ పిలుపు కవిత్వం. అయితే అన్ని నినాదాలూ ప్రకటనలూ అన్ని వేళలా కవితలు కావు. ఒక నినాద మిచ్చిన నాయకుని అనుయాయులని చెప్పుకుని ఆ నినాదాన్ని దుర్వినియోగం చేసే వాళ్ళ నోళ్ళలో ఆ నినాదం ఆకవిత్వమైపోతుంది.

" అమెరికాలో డాలర్లు పండును

ఇండియాలో సంతానం పండును. అన్నాడు తిలక్.

ఇందులో అమెరికాప్రగతి, ఇండియా అధోగతి సామాజిక స్పృహ. రెండుదేశాల మధ్యగల వైరుధ్యాన్ని గుర్తించి ''పండును' అన్న గ్రాంధిక రూపక్రియాపదాన్ని వాడడమే ఇందులోని కళాస్పృహ, సున్నితమైన అధిక్షేపం ఇందులోని కళాస్పృహ,

ఒక కవితలో ప్రతిపదంలోనూ కళాస్పృహ ఉట్టి పడాలి అనుకోవడం అత్యాశే అవుతుంది. అడుగడుగునా సమాసాలనో అడుగడుగునా ఉపమానాలనో వాక్యప్రక్రతనో ప్రదర్శిస్తూపోతే అది గంగి రెద్దు అవుతుందిగాని రచనకాడు. | జొన్నచేను కాపలా కాస్తున్న కుర్రాడు వడిసెలలో రాయిపెట్టికొని తిప్పితిప్పితిప్పి ఒక్కసారిగా రాయిని విసరిన రచయిత తను చెప్పదలచుకున్న వస్తువును సాధారణ భాషలో కొంతదూరం చెప్పుకుంటూ పోయి ఒక్క చోట ఏదో కాని

ఒక విచిత్రమైన విన్యాసం చేస్తారు. అప్పటిదాకా పాఠకుణ్ణి పట్టుకున్న సామాజికస్పృహ అర్థుడి కొచ్చేసరికి కళ్పాృహతో ..

సాహిత్య విమర్శ-

సి పాఠకుణ్ణి ఆకట్టుకుంటుంది.

"చెమట బొట్టు రాల్చంచే శ్రమ జీవినంటే ఎలా **?** అన్నది మామూలు ప్రశ్న. ఈ ప్రశ్న అలా నడుస్తూపోయి "జీవితం జీవించేది.

NOTES

TES

పట్ట

చైన

B?

చిని

అని

లోని

నట్లు

/ నక్షత్రాల్లో కాదు నేలకోడి పొదిగే మట్టి గుడ్లలో అనేసరికి అది కవిత్వమై కూర్చుంది. (సి. నారాయణ రెడ్డి కవిత నా చిరునామా)

అయితే రచనంతా సామాజిక కళాస్పృహలసమ్మేళనంగా అడుగడునా చిక్కదనం పొంది సాగితే తప్పేమీ ప్రణాళిక హేతుబద్ధంగా ఉంటే వస్తువుని నిర్వచించుకుంటూ పోయేపద్ధతిలో రచన అందంగానే ఉంటుంది.

స్వీ గోపి రచించిన 'రొట్టె' కవిత ఇందుకో మంచి ఉదాహరణ. "చెమటబిందువులు మోసుకొచ్చిన

ఆకలి స్వప్నం రొట్టె

శ్రమస్పర్శా సిద్ధాంతం రొట్టె"

ఏమైనప్పటికీ గురజాడ "ఆకులందున అణగి మణగి కవిత కోకిల పలుకవలెనోయ్ " అన్న సూక్తిని అర్థం చేసుకుని రచన జేస్తే అది అందమైన రచన అవుతుంది. సామాజికస్పృహకు

ప్రాధాన్యమిచ్చి, దానిని పాఠకుడికి అందించడాని కవసరమైనంతవరకే కళాస్పృహను ప్రదర్శించడం ఉత్తమకళాసూత్రం. **3.24** సామాజిక కళాస్పృహవాద నేపథ్యం:

సంఘసంస్కరణసాహిత్యం మొదలయినప్పుడే రచయిత సమాజాన్ని గురించి ఆలోచించాలి అనే వాదం మొదలైంది. కన్యాశుల్క దురాచారాన్ని గురించి విచారిస్తూ, గురజాడ, కన్యాశుల్కం నాటకం మొదటి కూర్పులో "ఇంతటి ఘోరమైన పరిస్థితి సమాజానికి సిగ్గు చేటు ఇటువంటి దురాచారాన్ని ఎండగట్టి ఉన్నతమైన నైతిక ప్రమాణాలను వ్యాపింపచేయటానికి మించిన కర్తవ్యం సాహిత్యానికి మరొకటి లేదు". అన్నాడు. రెండో కూర్పు పీఠికలో "నాటక కర్త సమకాలీన జీవితంలోని సంక్లిష్టసామాజిక పరిస్థితులను పట్టించుకోవడంలేదు. కొత్తదనం కోల్పోయిన అవే కాల్పనిక యితివృత్తాలను నిరంతరం పట్టుక వేలాడటం వల్ల నవ్యభావదారిద్ర్యం బట్టబయలవుతోంది" అన్నాడు. గురజాడ కాలంలోనే పాశ్చాత్య దేశాల్లో జార్జి బెర్నార్డ్ సమాజం కోసం కాకపోతే కలమే ముట్టనని శపథం చేశాడు. సంఘసంస్కరణ సాహిత్యం జాతీయోద్యమసాహిత్యం బలంగా వస్తున్నప్పుడే భావకవిత్వం పుట్టుకొచ్చి సమకాలిన సామాజిక వాస్తవికతకు దూరంగా ఉంటూ ఊహల ఊయ్యాలలూగ నారంభించింది. "దిగి రాను దిగి రాను దివి నుండి భువికి" "నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు" వంటి భావాలతో ప్రకృతిలోకి దిగిపోయాడు తెలుగుకవి. గురజాడ ప్రారంభించిన వాస్తవికవాదసాహిత్యాన్ని భావకవిత్వం అధిగమించింది. అదే ప్రధానసాహితీస్రవంతిగా మారిపోయింది. భారతీయ సాహిత్యంలో ఇదొక పెద్దవైరుధ్యం. ఆ తర్వాత అభ్యుదయసాహిత్యం ప్రారంభంకావడంతో మళ్ళీ సాహిత్యంలో సామాజికవాదం ప్రాచుర్యంలోకి వచ్చింది. అప్పుడే రచయితకు సామాజికస్పృహ ఉండాలనే వాదం బలం పుంజుకొంది. అభ్యుదయ సాహిత్యం : ప్రధాన సాహితీస్రవంతిగా మారి గొప్ప సామాజికసాహిత్యం వచ్చింది. ప్రక్రియా వైవిధ్యంతో ఛందోవైవిధ్యంతో సాహిత్యం

చైతన్యవంతమైంది. అలా రెండు రెండున్నర దశాబ్దాలు గడిచేసరికి సామాజిక వస్తు దృష్టి పెరిగి రూపం మీద శ్రద్ధ తగ్గింది. మాధానంగా కవిత్వం నినాదప్రాయ మౌతుంది అనే అభిప్రాయం సాహితీలోకంలో కలుగజొచ్చింది. ముఖ్యంగా వచనకవిత్వంలో రూపం పట్ల కొంత శ్రద్ధ తగ్గింది. కుందుర్తిలాంటి వాళ్ళు ఎవరిని గురించి కవిత్వం రాస్తున్నామో వాళ్ళకు | కవిత్వం అర్థం కావాలి అనే దృష్టితో కవిత్వాన్ని సామాన్యవచనానికి సమీపంగా తీసుకొని రావడానికి ప్రయత్నించారు. అలాగే ఆ రోజుల్లో అర్థంలేని ప్రయోగాలకు పూనుకున్నారు కొందరు కవులు, తెలంగాణా పోరాట విరమణ తర్వాత ఈ పరిణామాలు వచ్చాయి. అప్పుడు **1964** లో బాలగంగాధర తిలక్

" గులకరాళ్ళు డబ్బా మోగించి గొప్ప సంగీతం అని దబాయించకు మాటలు పేర్చడం కవితకాదు, మంత్రం తంత్రం అసలేకాదు..

M.A. Telugu

ఆక్షేపించారు.

అని హెచ్చరించాడు. తర్వాత వచ్చిన దిగంబర కవులు కూడా వచన కవిత్వంలో వచనమూ లేదు, కవిత్వమూ లేదం

నయాగరా జలపాతంలో

దూకలేక పోయిన అన్నయ్యా

గుడ్ బై! మీకందరికీ సలామ్ వాలేకమ్ వచనం లేదు కవిత్వం అంతకంటే లేదు." (నిఖిలేశ్వర్ - ఆత్మయోని). దిగంబర కవిత్వం వచ్చింది. తర్వాత **1970** ప్రాంతాల నుంచి విప్లవకవిత్వం మొదలైంది. విప్లవకవిత్వ

రావడంతో మళ్ళీ తెలుగు కవిత్వంలో వస్తుప్రాధాన్యం పెరిగింది. అప్పుడు గుంటూరు శేషేంద్రశర్మ కలిసేన మేనొస్తో ప్రచురించాడు. అందులో ఆయన ప్రయోగించిన చుందుడుకు పద ప్రయోగాలను పక్కన బెట్టి పరిశీలిస్తే ఆయు కవిత్వ కళాగుణప్రాధాన్యాన్ని గురించి గట్టిగా వాదించినట్లు అర్థమౌతుంది. కవిత్వరూపపరంగా సాంద్రత కనిపించగానే దానిని రొమాంటిక్ అని వ్యాఖ్యానించడం మీద ఆయన మండిపడ్డాడు. "సామాజిక చైతన్యమూ కవిత్వమూ రెండు కలిపి ఒకచోట ఉండవని వాడి దృఢవిశ్వాసము" కవిత్వం అర్థం కావడం లేదన్నవాదాన్ని ఆయన తిప్పికొడుతు "ఆంధ్ర దేశంలో నిజమైన కవిత్వానికి ప్రథమ శత్రువు ఈ రోజు అర్థం కావడంలేదన్న ప్రశ్న... ఈ అర్థంకావడంలేదన ప్రశ్నని నిజమైన కవికి ఒక బ్రహ్మాండమైన తెలుగుసమాధి" అన్నాడు. కవిత్వం ఒక ఆత్మకళ, అనుభూతివినా కవిత్వం లేదు. అన్నది ఆయన సిద్ధాంతం. తన వాదాన్ని వినిపించడానికి ఆయన ఇటుభారతీయ అలంకారశాస్త్రాలను అటు మార్మీయ విమర్శ గ్రంథాలను ఉపయోగించుకున్నాడు. సామాజిక స్పృహతో పాటు కళాస్పృహ కూడా

కవి అవసరమన్నది. ఆయన **1977** లో చేసిన ప్రధానప్రతిపాదన. శేషేంద్ర తర్వాత త్రిపురనేని శ్రీనివాస్ 'రహస్యోద్యము అనే కావ్యంలో **1985** ప్రాంతాల్లో "కవిత్వం కావాలి కవిత్వం" అంటూ మరోసారి కళాస్పృహను గుర్తుచేశాడు.

కవిత్వాన్ని వంచించకు'

వచనమై తేలిపోతావ్ వచనమై పుడతావ్ అక్షరానికి అక్షరమే వివరణ చివరాఖర్న బ్రాకెట్లు పెళ్ళేది స్వానుభూతికి సహానుభూతికి

అధోజ్ఞాపిక లెందుకు**?**

కవిత్వం కాదు

సహజానుభూతికీ కుండలీకరణాలెందుకు" అని స్వయం సమృద్ధం కాని కవిత్వధోరణుని ప్రశ్నించాడు. - వర్తమాన జీవితంలోని కఠిన వాస్తవాలను సాహిత్యంలో బంధించే టప్పుడు**,** అందులోనూ జీవితంలో వేగంగా వస్తున్నమార్పులను సాహితీకరించడంలో సహజంగానే వస్తు దృష్టి సామాజిక స్పృహ ప్రాధాన్యం వహిస్తుంది. అప్పుడు

" కళాస్పృహను గుర్తు చేసే అవసరం ఏర్పడుతుంది. బహుశా ఈ క్రమం క్రమంతప్పకుండా కొనసాగుతుంది. కాబోలు.

ప్రశ్న: కవిత్వానికి సౌందర్య దృష్టి ఎంత వరకు అవసరం **?**

శివసాగర్ : వికారం కానంతవరకు కవిత్వానికి సౌందర్యదృష్టి అవసరం. అతి ఎందులోనూ మంచిది కాదు (ఆంధ్రజ్యోతి: **22.05,95)**

ప్రశ్న: కవిత్వంలో రూపం ముఖ్యం కాని సందేశం ముఖ్యంకాదు అనే సిద్ధాంతం మీద మీ వ్యాఖ్యానం.. కాళోజీ : ఈ వాదం ఏ మాత్రం సమంజసంకాదు. వంట వంట కోసంకాదు. ఆయుధాల ఉత్పత్తి ఆయురా కోసం కాదు. అలాగే కవిత్వం కవిత్వంకోసం కాదు. సందేశం లేని కవిత్వం అసలు ఉండదు. రూపం అనేది సందేశాన్ని ఎక్కువ మంది పాఠకులకి చేరకుండా అవరోధం కల్పించేదిగా ఉండరాదు. చెప్పదల్చుకున్న సిద్ధాంతం ఏదైనా కావచ్చు. సిద్ధాంతం అంటూ కవిత్వంలో ఉండాలి. (ఉదయం: **15.02.93)**

లేదని

3.2.5 రచయిత - నేపథ్యం :

సాహిత్య విమర్శ సౌందర్య శాస్త్రం

సాహిత్యం**,** శిల్పం**,** చిత్రలేఖనం**,** సంగీతం నాట్యం వీటిని లలితకళలుగా భారతీయులు పరిగణిస్తారని మొదటి పాఠంలోనే తెలుసుకున్నారు. ఇవి వేని కవి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కళలుగా కనిపించినా**,** వీటి మధ్య ఎడతెగని ఒక అంతసూత్రముంది. విష్ణుధర్మోత్తర మనే గ్రంథంలో వజ్రమార్కండేయుల మధ్య సాగిన సంభాషణ పరిశీలిద్దాం **1** అనఘా ! నాకు దేవతా ప్రతిమల్ని చెక్కేవిద్యను నేర్పండి. తద్వారా నాకు దైవం సమీపంగా ఉంటుంది. శిల్పమూ శాస్త్రోక్తంగా ఉంటుంది.

NOTES

సాహిత్య

TES

చన్న

దు

మార్యంచేయ మానవేంద్రా! చిత్రలేఖన సూత్రాలు తెలియనివ్యక్తి ఏ విధంగానూ ప్రతిమల నిర్మాణసూత్రాల్ని

తెలుసుకోలేదు. భృగువంశ ప్రవర్తకా! చిత్రలేఖన సూత్రాలు తెలిసిన వ్యక్తికే శబ్దస్వభావం తెలిసుంటుంది. గనక

చిత్రలేఖనసూత్రాలను నాకు నేర్పించండి. మార్కండేయ నృత్య కళాపరిజ్ఞానం లేకుండా చిత్రలేఖన సూత్రాలను అర్థంచేసుకోవడం చాలా కష్టం. రాజా ! ఈ

రెండింటి పరిజ్ఞానంతోనే ప్రపంచంలో దేనిని తెలుసుకోలేం. ఇంకా చాలా తెలుసుకోవలసి ఉంది. ద్విజోత్తమా! చిత్రలేఖనంతో పాటు నృత్యకళను గురించి కూడా నాకు నేర్పండి. నృత్యకళా సూత్రాలకు

మార్కండేయ :

చిత్రకళాసూత్రాలకు సంబంధముంది గనక. సంగీతంతో సన్నిహిత సంబంధముంటేతప్ప నృత్యసాధన అర్థంకాదు. సంగీతం లేకండా నృత్యకళకు ఉనికి లేదు.

వజ్ర

మార్కండేయ గానకళ తెలియకుండా సంగీతం అర్థంకాదు. గానం బాగా తెలిసిన వారు దేనినైనా సరిగా

తెలుసుకోగలరు.

భృగువంశోత్తమా! ధర్మజ్ఞానసంపన్నులైన మీరు మొదట నాకు సంగీతాన్ని నేర్పి తర్వాత నృత్య కళను నేర్పండి - సంగీతం తెలిసుంటే నృత్యం బాగా వస్తుంది గనకు

1 గానకళాభిజ్ఞుడు మానవోత్తముడు సర్వజ్ఞుని అవుతాడు గనక నాకు సంగీతం గురించి నేర్పండి. ఈ సంభాషణకు అనువాద మేమో అన్నట్లు డా. సంజీవదేవ్ మాటలున్నాయి. రస రేఖలు అనే గ్రంథంలో ఆయన ఇలా అన్నాడు. "సర్వతో ముఖప్రతిభ వుంటేనే కాని శిల్పి కాజాలడు. మూర్తి శిల్పి కాదలచుకున్నవాడు ముందు చిత్రకళను నేర్చుకోవాలి. చిత్రకళను నేర్చుకోవాలంటే ముందు నాట్యకళను తెలుసుకోవాలి. నాట్యకళను తెలుసుకోవాలంటే సంగీతమర్మాన్ని పూర్తిగా గ్రహించవలసి ఉంటుంది. సాహిత్యంలో అభినివేశం సంపాదిస్తేకాని సంగీతమర్మం తెలియరాదు. అందుకని శిల్పికి సర్వతోముఖప్రతిభ అవసరం."

కళల మధ్య విడీయరాని సంబంధముందని ఈ అభిప్రాయాలు చెబుతున్నాయి. కవికి సంగీతాదే ఇతర కళల పరిజ్ఞానం ఉంటే ఆ కవి రాసిన కవిత్వం శక్తివంతంగా రూపుదిద్దుకుంటుంది. దీనినే నేపథ్యం అంటాం. రచయితకు సాహిత్య శాస్త్రం, సామాజికశాస్త్రం ఇతర కళాపరిజ్ఞానం పుష్కలంగా ఉండి నమాజజీవితపరిజ్ఞానం, పూర్వసాహిత్యపరిచయం ఉంటే తనదైన ఉన్నత ఉత్తమరచన చెయ్యడానికి వీలవుతుంది. సాహిత్యహేతువుల్లో దీనిని గురించి చర్చించుకున్నాం. ఇక్కడ కూడా చూద్దాం..

సూర్యుడస్తమించి చంద్రుడుదయించాడు. చంద్రబింబం క్రమంగా పైకి వస్తున్నది. వసుచరిత్రలో రామరాజభూషణుడు ఈసన్నివేశాన్ని వర్ణించాడు.

హరిదంభోరుహ లోచనల్ గగనరంగా భోగరంగత్తమో

భరనేపథ్యము నొయ్య నొయ్య సడలింపన్ రాత్రి శైలూషికిన్

వరుసన్ మౌక్తిక పుట్టముల్ నిటలమున్ వక్త్రంబునుందోచె నా

హరిణాంతాకృతివాల్చి రేకయి సగంబై బింబమై తూర్పునన్ ఆకాశమనే రంగస్థలం మీద కట్టిన చీకటి అనే తెరను కొంచెం కొంచెం తొలగిస్తుంటే, రాత్రి అనే నాట్యకత్తెయొక్క మౌక్తిక పట్టం, నొసలు, ముఖం వరుసగా కనిపించినట్లు కొండలలోంచి చందమామ, చీకటిని తొలగిస్తూ మొదట **M.A. Telugu**

రేకులాగా తర్వాత సగం ఆతర్వాత సంపూర్ణబింబంతో బయటికి వచ్చాడు. ఇది ప్రకృతి వర్ణన. చంద్రోదయవర్ణను నాట్య ప్రారంభంగా పోల్చడం నాట్య శాస్త్రంతో, నాట్య ప్రదర్శ

NOTES

పరిచయం ఉండడం వల్ల సాధ్యమైంది. కాలం గడుస్తున్న కొలదీ మనిషి ప్రకృతికి, ప్రపంచానికి సంబంధించి ఎన్నో రహస్యాలను కనుగొంటున్నార **3.3.** నిన్నటికి ఊహలైనవి నేటికి నిజాలవుతున్నాయి. చరిత్రకు సంబంధించిన ఎన్నో కొత్త అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. | ప్రపంచం క్షణాలలో వాకిలి ముందు వాలుతున్నది. విశ్వం ఒక కుగ్రామమౌతున్నది. రచయితకు ఈ అధునా విశ్లేష పరిజ్ఞానం అరచేతిలో ఉంటే అతని సామాజిక కళాస్పృహలు సరికొత్త జవనాశ్వలవుతాయి. అందువల్ల రచయితలు నేర్చు చరిత్ర, రాజనీతి, సాంఘిక మతతత్వ, అలంకార, మనస్తత్వాది శాస్త్రాల పరిజ్ఞానం నేపథ్యంగా ఉంటే రచన వ్య, సామా తయారవుతుంది. రచనకు విశ్వసనీయత పెరుగుతుంది. కళా శాస్త్ర సామాజిక నేపథ్యం ఎంత బలంగా ఉంటే రూం చెపు సమాజానికి అంత దగ్గరవుతుంది. ఎప్పటికప్పుడు నిగ్గుదేలుతుంది.

3.3.

ఇక్కడొక ప్రశ్న అడగవచ్చు. జానపదకవులు రచయితలు ఇంత నేపథ్యం ఉండి పాటలు కథలు అల్లుతున్నాయి | అన్నదా ప్రశ్న. జానపదులు ఇంతటి నేపథ్యం లేకుండానే పాటలు పాడవచ్చు, కథలు అల్లవచ్చు. వాళ్ళకు ఇవ్వ పరిచే రచయితలకున్నంత సామాజికస్పృహ ఉండదు కదా! శ్రమలో మునిగితేలుతూ సృష్టించే వాళ్ళ సాహిత్యంలో అపారమైన గమ జీవితానుభవం, దానిమీద వాళ్ళ అవగాహన సహజంగానే ప్రతిఫలిస్తాయి. కాని అక్షరాస్యులైన లిఖిత సంప్రదాయానికి మా నె చెందిన రచయితల దృష్టి

రచనావశ్యకత వేరు. అందువల్ల వాళ్ళకు రచన చేసేటప్పుడు అనంతమైన నేపథ్యం అవసరం తన

చదవ వలసిన పుస్తకాలు

1. శ్రీశ్రీ : ప్రజ

2. గుంటూరు శేషేంద్ర శర్మ : కవిసేన మేనిఫెస్టో **3.** ఆర్.ఎస్. సుదర్శనం : సాహిత్యం - నేపథ్యం

క్రింది ప్రశ్నలకు లఘు సమాధానాలు రాయండి. **1.** సామాజిక స్పృహ - అనివార్యత

2. కళాస్పృహ - ఆవశ్యకత**,** పరిమితి

3. నేపథ్యం - వైవిధ్యం

క్రింది ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు రాయండి. **1.** సామాజిక స్పృహ అంటే ఏమిటో నిర్వచించి**,** అది రచయితకు ఎందుకు ఉండాలో వివరించండి.

2. సాహిత్యరచనలో కళాస్పృహకుండవలసిన ప్రాముఖ్యాన్ని తెలపండి.

3. మీరు చదివిన రచనలు ఆధారంగా రచనలో సామాజిక స్పృహ**,** కళాస్పృహ ఎలా ఉంటాయో పరిచయం

చెయ్యండి.

4. ఒక రచయితకు ఉండవలసిన అనేక రకాల నేపథ్యాన్ని గురించి రాయండి.

లేద

అదే

పరి

3.3

చేసే

ప్రారం-**03:** రచయిత: సమాజదర్శనం - విశ్లేషణ: సామాజిక సమస్యలు

సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం

పరిష్కార బాధ్యత

కనుగొంటున్నా **33,0** ఉద్దేశం

NOTES

లోకి వస్తున్నాయి. రచయితలు తాము నివసిస్తున్న సమాజాన్ని దర్శించి**,** దానిని ఏదో ఒక సూత్రం ప్రమాణంగా విశ్లేషిస్తారు. ఈ య ఈ అధునాత్య విశ్లేషణ సామాజిక

అవసరాలవల్లగాని, సామాజిక వైరుధ్యాల వల్లగాని జరుగుతుంది. దీనిని గురించి ఈ పాఠంలో వల్ల రచయితలకు నేర్చుకుంటారు. అలాగే సాహిత్యంలో సమాజం లేదా సామాజికజీవితం ప్రతిబింబిస్తుంది అని ఇదివరకే అనుకున్నాం... యిటే రచన పుష్టిగా సామాజిక జీవితం సమస్యల వలయం. ఆ సమస్యలకు రచయితలు సాహిత్యంలో పరిష్కారాలు చెప్పాల్నా, చెప్పారా? బంగా ఉంటే రమ్య చెప్పవలసిన అవసరంలేదా మొదలైన అంశాలను కూడా ఈ పాఠంలో తెలుసుకుంటారు, **3.3.1.** ఉపోద్ఘాతం :

| ప్రతి మనిషికీ ఒక జీవితానుభవం ఉంటుంది. తన జీవితాన్ని అనుభవించడం వల్ల, ఇతరుల జీవితాన్ని వాళ్ళకు ఇప్పుటి పరిశీలించడం వల్ల ఈ జీవితానుభవం కలుగుతుంది. మనిషి జీవితాన్ని జీవించడమే కాదు, దానిని నిరంతరం జంలో అపారమైన గమనిస్తూ ఉంటాడు. జీవితం ఎలా ఉందో సమీక్షించుకుంటూ ఉంటాడు. అంతేకాదు జీవితాన్ని బేరీజు కూడా చేస్తుంటాడు. సంప్రదాయానికి మానవ జీవితం పోతున్న పోకడలను గమనిస్తుంటాడు. తన జీవితాన్ని తన సమకాలికుల జీవితాలతో పోల్చి చూస్తాడు. పధ్యం అవసరం. తన కాలపు జీవితాన్ని, తనకు ముందటి కాలపు జీవితంతో పోల్చి చూస్తాడు. తన జీవిత కాలంలోని తొలినాటి జీవితాన్ని, మలినాటి జీవితాన్ని పోల్చి చూస్తాడు. తన ప్రాంతం జీవితాన్ని మరో ప్రాంతం జీవితంతో పోల్చిచూస్తాడు. ఈ పోల్చి చూడడం ఫలితంగా సమాజం అన్ని కాలాల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ, ఒక్క తీరుగానే ఉందనో ఒక్క తీరుగా లేదనో నిర్ణయానికి వస్తాడు. అంటే జీవితాన్ని మనిషి విశ్లేషించుకుంటాడు. రచయిత సాహిత్యంలో చేసే పని కూడా

• అల్లుతున్నారా?

చండి.

సమాజ జీవితం నిరంతరం ఏవో కొన్ని సమస్యల్ని ఎదుర్కొంటూ ఉంటుంది. కొన్ని ప్రయత్నాలవల్ల పాతసమస్యల్ని పరిష్కరించుకుంటే, ఆ పరిష్కారాలలోంచి కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. మళ్ళీ వాటి పరిష్కారం కోసం ప్రయత్నాలు మొదలౌతాయి. ఇలా ప్రతి కాలంలోనూ సమాజం సమస్యల్ని పరిష్కరించుకుంటూ పోవడమే జీవితంగా మిగిలిపోతున్నది. సమస్యలు వ్యక్తిగతమైనవైనా సమష్టివైనా అవి సమష్టి జీవితంలోంచే పుడతాయి. వాటిని వ్యక్తులు పరిష్కరించుకున్నా... అందరూ కలిసి పరిష్కరించుకున్నా సమష్టి పరిష్కారమే అవుతుంది. సామాజిక జీవితాన్ని వస్తువుగా తీసుకొని రచయితలు చేసే రచనల్లో కూడా సామాజిక సమస్యలుంటాయి. వాటికి రచయితలు పరిష్కారాలు

చెబుతుంటారు. ఈ విషయాలను సాహిత్యపరంగా ఈ పాఠంలో తెలుసుకుంటారు. **3.3.2:** రచయిత సమాజదర్శనం - విశ్లేషణ.

పరిచయం: "కవయః క్రాంత దర్శినః" అన్నారు మన ప్రాచీనులు. కవిని ఋషితో పోల్చి "నానృషిః కురుతే కావ్యం" అని కూడా అన్నారు. ఋషి కానివాడు కావ్యాన్ని నిర్మించలేదు అని అర్థం. ఈ దర్శనం ఏమిటి**?** రచయిత దేన్ని దర్శిస్తాడు**?** అమలులో ఉన్న సమాజాన్ని**,** సామాజిక వ్యవస్థను దర్శిస్తారు. రచయితకు భావాలు సమాజంలోంచే లభిస్తాయి. అవి సమాజదర్శనం వల్లనే లభిస్తాయి. దర్శనం అంటే ఆకాశంలోకి కళ్ళు పెట్టి చూడడమని కాదు. సమాజజీవితం లోతుల్లోకి వెళ్ళి పరిశీలించడం. సమాజజీవితాన్ని లోతుగా పరిశీలించి**,** అందులోని సమాన లక్షణాలను**,** విరుద్ధ లక్షణాలను వాటికి కారణాలను గుర్తించి వాటిని సరైన పాత్రలతో**,** పాత్రల సంభాషణలతో**,** వ్యాఖ్యానాలతో**,** భావ చిత్రాలు ఉపమానాలతో చెబితే సాహిత్యమౌతుంది. అలాంటి రచనల్లో సమాజ దర్శనం సమాజ విశ్లేషణం తప్పకుండా ఉంటాయి.

సమాజాన్ని దర్శించడానికి**,** దానిని విశ్లేషించడానికి రచయిత సామాజిక నిబద్ధత**,** ప్రాపంచిక దృక్పథం సహకరిస్తాయి. "కలిమినాడు నరుడు కానడు మదమున

లేమినాడు మొదలె లేదుపెట్ట

కలిమిలేమి లేని కాలంబు గలుగునా

విశ్వదాభిరామ వినురవేమ" **M.A. Telugu**

వేమన తన కాలంనాటి ప్రజల మీద అప్పటి సాంఘిక ఆర్థిక రాజకీయ పరిణామాల ప్రభావాన్ని గమనించాడు. ప్రధానంగా కులం ధనం ప్రజా జీవితాన్ని ఆడిస్తున్న తీరును పరిశీలించాడు. ధనం ఉన్నప్పుడు మనిషి మిడిసిపడుతున్నారు. జల్సాలు చేసుకుంటున్నాడు. అది లేనివాడు చప్పజల్లారి కూర్చుంటున్నాడు. అందువల్ల కలిమి లేమిలేని కాలం రాష్ట్రం. సామాజిక ఆశించాడు. మనుషుల్లో మంచి వాళ్ళను చెడ్డవాళ్ళను గమనించిన వేమన మంచిని అనేక పద్యాల్లో ప్రశంసించారు.

NOTES

"అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను.

సజ్జనుండు బలుకు చల్లగాను

కంచుమ్రోగినట్లు కనకంబుమ్రోగునా ॥ విశ్వ॥

"ఉప్పుకప్పురంబు ....

పురుషులందు పుణ్యపురుషులు వేరయా"

"వేరుపురుగు చేరి...

కుత్సితుండు చేరి గుణవంతు జెరచురా"

మనుషులలోని వైరుధ్యాలను బట్టి ఈ రకంగా విశ్లేషించిన వేమన, మరోరకంగా - తాత్వికంగా మనుషుల్ని మూడు రకాలుగా విశ్లేషించాడు.

"ముందు తత్త్వజ్ఞు డిలమీద

మహిమ జూపువాడు మధ్యముందు

వేషధారి యుదర పోషకు డధముండు ॥విశ్వ॥

మహాభారతం మనువు చెప్పిన వర్ణ వ్యవస్థనే ప్రతిపాదించింది. మనుషుల్ని నాలుగు వర్ణాలుగా విభజించి, ఆయా వర్ణాలకు నిర్దిష్టమైన స్వభావాన్ని, ధర్మాలను, హక్కులను నిర్ణయించింది. మహాభారతం ఆదిపర్వం ఉదంకోపాఖ్యానంలో పౌష్యుని ఆహ్వానం మేరకు ఉదంకుడు భోజనానికి వస్తాడు. వడ్డించిన అన్నంలో వెంట్రుకముక కనిపిస్తుంది. ఉదంకునికి కోపం వచ్చి అశుద్ధాన్నం పెట్టావు గనక అంధుడవైపో అని పౌష్యునికి శాపం ఇస్తాడు. పౌష్యునికీ కోపం వస్తుంది. చిన్న తప్పుకు పెద్ద శాపమిచ్చావు. అనపత్యుడవైపో అని ప్రతి శాపమిస్తాడు. ఉదంకుడు తగ్గివచ్చి పౌష్యుడిచ్చిన శాపాన్ని ఉపసంహరించుకోమని కోరతాడు. అప్పుడు పౌష్యుడిలా అంటాడు.

"నిండుమనంబు నవ్య నవనీతసమానము, పల్కు దారుణా

ఖండల శస్తతుల్యము జగన్నుత! విప్రులయందు నిక్కమీ

రెండును రాజులందు విపరీతము, గావున విప్రుడోపునో పండతి శాంతుడయ్యు నరపాలుడు శాపము గ్రమ్మరింపగన్" బ్రాహ్మణుని మనస్సు అప్పుడే తీసిన వెన్నలాగా ఉంటుంది. మాట మాత్రం ఇంద్రుని వజ్రాయుధంలాగా ఉంటుంది. దానిని తిరగేస్తే క్షత్రియుడౌతాడు. అంటే క్షత్రియుని మనస్సు కఠినంగా ఉంటుంది. మాట మాత్రం మెత్తగా ఉంటుంది. అందువల్లో క్షత్రియుడు ఎంత శాంతమూర్తి అయినా ఇచ్చిన శాపాన్ని ఉపసంహరించే శక్తి లేదు, ఆ బ్రాహ్మణునికే ఉంది. అని అర్థం ఈ పద్యంలో నన్నయ్య ప్రజల్ని కులాల / వర్ణాలుగా విభజించి అందులో బ్రాహ్మణ క్షత్రియ కులాల/వర్ణాల స్వభావాలను వర్ణించాడు. ఇది నన్నయ్య చేసిన సామాజిక విశ్లేషణ. ప్రాచీన సాహిత్యంలో ప్రధానమైన సామాజిక విశ్లేషణ వర్ణ విశ్లేషణే. వేమన దానిని ధిక్కరించాడు. అంతకన్నాముందు పాల్కురికి సోమన వద్ద వ్యవస్థను తిరస్కరించాడు. వర్గాల

ఆకలి

ఆధునిక కాలంలో గురజాడ అప్పారావు, వేమన ననుసరించి మంచిచెడు దృష్టితో సమాజాన్ని విశ్లేషించాడు. "మంచిచెడ్డలు మనుజులందున

చరిత్రే

వర్గాలుగా

మనించాడు. డుతున్నారు. రావాలని కంచాడు. స్వర్గద్వారపుతో రణమై వ్రేలిన నా ఏయే ఘోషలు, భాషలు, దృశ్యాల్లోచాయో..... రజించి, పర్వం | చేస్తారు. కుడు శంఖారావం ధ్వంకాధ్వానం... అపుడే ప్రసవించిన శిశువు నెడద నిడుకొని లాగా అర్ధనిమీలిత నేత్రాల పరపీడన పరాయణత్వం

వర్ణ

=దు..

యెంచి చూడగ రెండె కులములు" సంఘ సంస్కరణ వాద రచయితలందరూ దాదాపు ఇలాగే విశ్లేషించారు. సామాజిక దర్శనంలోంచే విశ్లేషణం పుడుతుంది. - అభ్యుదయ విప్లవ రచయితల సామాజిక దర్శనం వర్గ దర్శనం. మార్చిజం ప్రతిపాదించిన వర్గపోరాటాల తే సమాజ చరిత్ర అనే సిద్ధాంతం ఆధారంగా మార్సియ రచయితలు సమాజాన్ని పీడక పీడిత సంపన్న పేద

సాహిత్య విమర్శ-

రాలుగా విశ్లేషిస్తారు. ఆ రెండు వర్గాల మధ్య జరిగే సంఘర్షణే వాళ్ళ సాహిత్య వస్తువు. నీ ప్రాబల్యంలో

NOTES

NOTES

చిరదీక్షా శిక్షాతపస్సమీక్షణలో

నిశ్చల సమాధిలో

నదిరేయాకస మావర్తించిన

మేఘాలా వర్షించిన

ప్రచండ ఝంఝూప్రభంజనం

గజగజ లాడించిన

నడిసంద్రపు కెరటాల్లో మ్రోగిన

నడిరేనిద్దురలో

రుచిర స్వప్నాలను కాంచే

జవరాలిమనః ప్రపంచపుటా వర్తాలు..... కాలువ నీళులలో జారిపడి

కదలగనైనా చాలని

త్రాగుబోతు వ్యక్తావ్యక్తాలాపన

కడుపు దహించుకుపోయే

పడుపు కత్తె రాక్షస రతిలో

భయంకర బాధల పాటల పల్లవి....

అంటూ శ్రీశ్రీ "కవితా! ఓ కవితా!" అనే కవితలో తాను దర్శించిన సమాజాన్ని చిత్రించాడు. ప్రపంచ యుద్ధం కముప్పైలను అనుభవించిన సమాజ వాస్తవ పరిస్థితిని శ్రీశ్రీ ఈ కవితలో చూపాడు. ఇలాంటి సమాజ చరిత్రంతా చరిత్రగా, వర్గపోరాటాల చరిత్రగా కనిపించింది.

"నరజాతి చరిత్ర సమస్తం

నరజాతి చరిత్ర సమస్తం

ATA. Telage

బానిసలను కావించారు..

NOTES

పరస్పరాహరణోద్యోగం.... బలవంతులు దుర్బల జాతిని గతమంతా తడిసె రక్తమున. కాకుంటే కన్నీళులతో" అని "దేశ చరిత్రలు" అనే కవితలో సమాజ చరిత్రను విశ్లేషించాడు. ఈ అవగాహనాఫలితంగానే

"పరస్పరం సంఘర్షించిన

శక్తులలో చరిత్ర పుట్టెను" అని సూత్రీకరించారు.

వర్గసమాజంలో జరిగేది- వర్గదోపిడి అని మార్పించి వెసుకుంది. అంటే అధికారంలో ఉన్న వర్గం, సంపన్నం వర్గం అధికారంలో లేని పేదవర్గాన్ని దోపిడి చేస్తుంది. రక్షణ న్యాయ శాఖలు పైతరగతికే అందగా విలం పర్యవసానంగా అణచివేయబడిన వర్గం తిరుగుబాటు చేస్తుంది. మార్క్సిజం అసమ సమాజ పరిణామాలను ఈ రకంగా విశ్లేషించింది. దానికనుగుణంగానే అభ్యుదయ విప్లవ సాహిత్యాలు సమాజాన్ని విశ్లేషించాయి.

అదృష్టవంతులు మీరు...

వడ్డించిన విస్తరి మీ జీవితం... అభాగ్యులం మేము..

మావంట మేమే వండుకోవాలి...

రేఖను రక్షించడానికే న్యాయస్థానాలు రక్షక భట వర్గాలు అలజడి మా జీవితం ఆందోళన మా ఊపిరి తిరుగుబాటు మా వేదాంతం" **(**వ్యత్యాసం) ప్రగతిశీల కవుల నుంచి ఇలాంటి సమాజ దర్శన విశ్లేషణలే నేటికీ కొనసాగుతున్నాయి. రెండు ప్రపంచాలమధ్య సాగుతున్న సంఘర్షణ అసుర వృద్ధవృకోదరుల అంధకార జాత్యంధుల అభివృద్ధిని నిరోధించు ధనస్వామ్యస్వార్థాలకు అభ్యర్థుల ప్రతినిధులు ఏహ్యమాన రంజుగర్భ తిరోగామి లోకమొకటి. ప్రజాతంత్ర యుగోద్భూత శాంతికాల దీపికలై పీడితజన సందోహపు సందేశపు ప్రతిధ్వనులై

శ్లేషించాడు.

ఈ

వర్గం, సంపన్న

లను ఈ రకంగా

స్వాతంత్రాభ్యుదయాలకు

సాహిత్య విమర్శ-

అంతిమయ వ్యవస్థకై పురోగామి లోకమొకటి రెండు ప్రపంచాల మధ్య రెండు లోకాల మధ్య సాగుతున్న సంఘర్షణ - అని సోమసుందర్ వర్గ సమాజ విశ్లేషణ చేశారు 'వజ్రాయుధం' లో విప్లవ కవిత్వం

NOTES

109

కూడా వర్గ దృష్టితోనే సమాజ విశ్లేషణ చేసింది.. ఇక్కడ రెండే మార్గాలు, రెండే పక్షాలు జనమున్నారు, జనకంటకులున్నారు....

కార్లలో తిరిగేమొక్కలు

ముద్దుగా మృదువుగా

వుంటాయి యాపిల్ కాయలా

కన్నీళ్ళలో పెరిగే మొక్కలయితే ....

పచ్చగా ప్రాణంలా

ఆత్మీయతలా ఉండటాన్ని."

అని కె. శివారెడ్డి అదే మార్గంలో విశ్లేషించాడు. మార్మీయవాదం చేసినంత స్పష్టంగా సమాజ విశ్లేషణ చేయక

పోయినా మానవతావాదం కూడా సమాజ దర్శన విశ్లేషణలు చేస్తుంది. చేసింది. 'నా కవిత్వం కాదొక తత్వం' అని చెప్పుకొన్న తిలక్ (నా కవిత్వం)

"మేం పరపీడన సహించం

మేం దివ్యత్వం నటించం"

అన్నికార్టా **1942**లోనే అన్నారు. ఒక సామాజిక సిద్ధాంతానికి కట్టుబడటం ఇష్టం లేనట్లు అనిపిస్తున్నా

"భూమి తన చుట్టూ తాను తిరుగుతూ

ధనవంతుడి చుట్టూ తిరుగుతోంది" అనగలిగిన నిజాయితీ ఉంది (న్యూ సిలబస్**, 1962,** ఇలాంటి నిజాయితీ

నలభైకోట్ల మనుష్యుల నిజమైన ప్రాణం వున్న

మనుష్యులతో నిండిన దేశం మాది

ఆకలిబాధలూ ఆందోళనలూ సమస్యలూ విరివిగావున్న విచిత్ర సౌధం మాది" **(**ప్రార్థన **1963).**

అన్న వాస్తవికతను గుర్తించడంలోనూ కనిపిస్తుంది. "నేను చూశాను నిజంగా ఆకలితో అల్లాడి ముచెప్పు

కింద మరణించిన ముసలివాణ్ణి**,**

నేను చూశాను నిజంగా నీరంధ్ర వర్షాన వ

నిండుచూలాలు

ప్రసవించి మూర్చిలిన దృశ్యాన్ని

M.A. Teleg

నేను చూశాను నిజంగా తల్లిలేక తండ్రి లేక తిండి లేక ఏడుస్తూ ఏడుస్తూ

NOTES

ముంజేతుల కన్నులు తుడుచుకుంటూ మురికి కాల్వ పక్కనే నిద్రించిన మూడేళ్ళ పసిబాలుణ్ణి"**... (**అర్ధ గీతం **1966)** ఈ చిత్రణ తిలక్ దర్శించిన సామాజిక వాస్తవికతకు అక్షర రూపం**,** దృశ్యచిత్రణకోసం చేసిన వాక్య నిర్మాణమే

సమాజంలోని రెండో వర్గాన్ని, దాని పట్ల కవి నిబద్ధతను పట్టిస్తున్నది.. పురుషాధిపత్యాన్ని ప్రశ్నించే స్త్రీవాదం, అగ్రవర్ణాధిపత్యాన్ని ప్రశ్నించే దళితవాదం, మెజారిటీ ఆధిపత్యాన్ని ప్రశ్నించే మైనారిటీవాదం, అగ్ర రాజ్యాధిపత్యాన్ని ప్రశ్నించే గ్లోబలైజేషన్ వ్యతిరేక వాదం. సమాజాన్ని తమదైన పద్ధతిలో దర్శిస్తూ

విశ్లేషించుకుంటూ వస్తున్నాయి.

స్త్రీవాదం : "వర్గ శత్రువు నా శ్రమనే దోచుకుంటాడు.

ఈ దుష్ట శత్రువు నా బ్రతుకే దోచుకుంటాడు... పెళ్ళినాడు పురోహితుడు చూపే

అరుంధతీ నక్షత్రంలా

ఆకాశంలో సగాన్ని చూపి.

మోసం చేస్తున్నాడు వాడు" **(**మొక్కపాటి సుమతి - మిత్ర వైరుధ్యమా**?)**

.."పాపాయిని కనడం నావంతు

వంశనామం ఇవ్వడం అతనివంతు **" (**ఎస్.జయ. సగం ప్రపంచం)

"ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి

అయినా చివరకు వంటింటి గిన్నెలన్నిటి పైనా

"మా నాన్న పేరే" **(**విమల వంటిల్లు)

దళితవాదం:

"మీరు పలకల బావుల్లో బలపాల కప్పలైనప్పుడు

మేం నేలతల్లి గుండెలమీద పైరుపద్యాలమయ్యాం. మీరు విజ్ఞాన సముద్రాల్లో కాగితప్పడవలయినప్పుడు

మేం కర్మాగారపు నెన్నోసట లోహ లిపుల మయ్యాం." **(**పైడి తెరేష్బాబు)

" శంబూకుడు పెదాలమీద చిరునవ్వుతో

రాముణ్ణి వధిస్తున్నాడు. ఏకలవ్యుడు ద్రోణుని బొటన వేలును

గొడ్డలితో నరుకుతున్నాడు." **(**శివసాగర్)

ఈ విశ్లేషణలన్నీ పరిశీలిస్తే సాహిత్యం భిన్న యుగాలలో భిన్న భావజాలాలతో సమాజాన్ని దర్శిస్తూ విశ్లేషించుకుంటూ సమాజం మారవలసిన అవసరాన్ని గుర్తు చేస్తూ వస్తున్నదని తెలుస్తుంది. సమాజాన్ని మార్చే శక్తులకు ప్రగతిశీల శక్తులు చేయూతనిస్తాయి. సాహిత్యం అందుకు దోహదం చేస్తుంది.

సాహిత్యం సాహిత్యం కోసం కాదు**,** కళ కళకోసం కాదు అన్న సత్యం ఈ దర్శన విశ్లేషణల ద్వారా రుజువవుతుంది. కళ కళకోసమే నన్నవాదం ఏనాడూ భారతీయ సాహిత్యం చెయ్యలేదు. అది పాశ్చాత్య సాహిత్యంలో ఆ మధ్య వచ్చిన

వాదం మాత్రమే

3.3.3 రచయిత: సామాజిక సమస్యలు - పరిష్కార బాధ్యత

110

అమలులో ఉన్న సమాజానికి, ఉండ వలసిన సమాజానికి మధ్యగల వైరుధ్యానికి అక్షర రూపమే సాహిత్యం... ఉన్నదానికి ఉండవలసిన దానికి ఎప్పుడూ కొంత వెలితి ఉంటుంది. వెలితిని రచయిత రచనలో ఎత్తిచూపుతాడు. కు

Pod.

ఇచ్చిన

శ్యం.

సాహిత్య విమర్శ -- సౌందర్య శాస్త్రం

NOTES

NOTES

4.

సామాజిక జీవితానికి ప్రధానంగా నాలుగు పార్శ్వాలుంటాయి. అవి సాంఘిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక పార్శ్వాలు. వీటన్నిటిని ఒక తాత్వికత ఆవరించి ఉంటుంది. రచయితలు ఈ పార్శ్వాలలో అన్నిటిని గానీ, కొన్నిటిని గాని, ఒకదానిని గా వస్తువుగా స్వీకరిస్తారు. అంతమాత్రంచేత రచనలో ఒక పార్శ్వమంటే ఇంకొకటి ఉండదని కాదు. ఒకటి ప్రధానంగా.. తక్కినవి దానిని అనుసరించి ఉంటాయి. రచయితలు సామాజిక జీవితాన్ని వస్తువుగా స్వీకరిస్తారంటే సామాజిక సమస్యలను స్వీకరిస్తారని అర్థం. ఈ సమస్యలు పైన పేర్కొన్న పార్శ్వాలలో ఏదైనా కావచ్చు. కొలకలూరి ఇనాక్ 'ఊరబావి' కథలో సాంఘిక ఆర్థిక సమస్య ఉంది. కాళీపట్నం రామారావు 'యజ్ఞం' కథలో సమస్య ఉంది. నాగప్పగారి సుందరరాజు 'మావూరి మైసమ్మ' కథలో సాంఘిక సాంస్కృతిక సమస్య ఉంది. ఇలా ఏ: ఆర్థిక రాజకీయ రచయిత అయినా సరే తన రచనలో మానవుడు ఎదుర్కొంటున్న ఏదో ఒక సమస్యను వస్తువుగా స్వీకరిస్తాడు. ఆసమస్య ఒక వ్యక్తిది కావచ్చు, ఒక ప్రాంతంది కావచ్చు. ఒక మతానిది కావచ్చు. ఒక కులానిది కావచ్చు, ఒక వర్గానిది కావచ్చు. అది రచయిత వ్యక్తిగత జీవితానికి సంబంధించినది కావచ్చు, ఇతరుల జీవితానికి సంబంధించినది కావచ్చు... జీవిత సమస్యల్ని వస్తువుగా స్వీకరించిన రచయితలు సమస్యలకు కారణాలను అన్వేషించి, వాటిని వ్యాఖ్యానిస్తారు. విశ్లేషిస్తారు చివరికి ఆ సమస్యకు పరిష్కారాలు చెబుతారు.

ఇక్కడే ఒక ప్రాథమిక ప్రశ్న తలెత్తుతున్నది. రచయితలు సమస్యలను రచనల్లో చిత్రిస్తారుగానీ, వాటికి పరిష్కారాలు సూచించే బాధ్యత కూడా వాళ్ళకుందా? అన్నది ప్రశ్న. ఈ ప్రశ్నమీద జరిగే చర్చలో రచయితలు విమర్శకులు రెండు వర్గాలుగా విడిపోతున్నారు. రచయితలో రచనలో సామాజిక సమస్యల్ని ఆవిష్కరిస్తారు, మంచి చెడు విశ్లేషించి పరిష్కారాన్ని నిర్ణయించుకునే పనిని పాఠకునికే వదిలివేస్తారు. పరిష్కారాలు రచయితలు చెప్పకూడదు అన్నది మొదటి వర్గంవారి.. వారం. రచయితలు సామాజిక సమస్యలను ఆవిష్కరించడంతో మానుకుంటే వాళ్ళ బాధ్యతను సమగ్రంగా నిర్వహించినట్లు కాదు, పరిష్కారాలు సూచించడం ద్వారా రచయితలు పాఠకులకు మార్గనిర్దేశం చెయ్యాలి అన్నది రెండవ వర్గం వారి వారం, అభ్యుదయ సాహిత్య కాలం దాకా పరిష్కారాల విషయంమీద అంతగా చర్చ జరగలేదు. కొడవటిగంటి కుటుంబరావు మాత్రం రచయిత అంతా చెప్ప కూడదు, రచయిత పాఠకుని వివేకంమీద విశ్వాసం ఉంచాలి అన్నారు సాహిత్య ప్రయోజనం అనే గ్రంథంలో. అయితే విప్లవ సాహిత్యయుగం వచ్చేసరికి రచయితలు సామాజిక సమస్యల్ని చిత్రించడంతో పాటు పరిష్కారాలను కూడా చెప్పాలి అనే వాదం బలపడింది. నిబద్ధరచయిత పరిష్కారాలు కూడా చెబుతాడంటారు. త్రిపురనేని మధుసూదనరావు 'సాహిత్యంలో వస్తుశిల్పాలు' అనే గ్రంథంలో.

సమాజంలో ఏ రంగంలో పని చేసే వాళ్ళయినా మానవ సమస్యలకు పరిష్కారాలు వెదకడమే చేస్తున్నారు. అందరూ చెప్పేవి పరిష్కారాలు అవుతాయా కావా అన్నది వేరే విషయంగానీ, వేదాంతులు మొదలు విప్లవకారులదాకా అందరూ విభిన్న రంగాలలో విభిన్న చారిత్రక సందర్భాలలో మానవుడు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలే రజకున్నారు. వేదాంతులు, రాజకీయవాదులు, సంస్కర్తలు, విప్లవవాదులు, శాస్త్రవేత్తలు, మేధావులు అందరూ చేసేది ఒక పని మనిషి సమస్యకు పరిష్కారం చూపడం, ఆయా రంగాలలో పని చేసేవాళ్ళు తమ తమ పరిధిలో మానవ సమస్యలకు పరిష్కారాలు చెబుతున్నారు. ఎవరు ఏ పరిష్కారం చెప్పినా సమాజం నిన్నటి కన్నా ఇవాళ, ఇవాళి కన్నా లేవు ఆరోగ్యకరంగా ప్రగతిశీలంగా రూపొందడానికి ఉపయోగపడాలి. అయితే అందరు చెప్పే పరిష్కారాలూ సమాజాన్ని ముందుకు తీసుకొని పోక పోవచ్చు, కొందరి పరిష్కారాలు తిరోగమన పద్ధతిలో ఉండే అవకాశం కూడా ఉంది. అయితే అన్ని రంగాలవాళ్ళు మానవ సమస్యలకు పరిష్కారాలు చెబుతుంటే కళారంగంలో పని చేసే వాళ్ళు మాత్రం • మల పరిష్కార బాధ్యతలోంచి తప్పుకోవడం ఎంత వరకు సబబు అన్నది పరిష్కారవాదుల ప్రశ్న. ఇతర రంగాలవారితోపాటు రచయితలు కూడా గొంతు కలిపితే పరిష్కార కృషికి జవజీవాలు పెరుగుతాయి. అందువల్ల రచయితలకు సమస్యలకు పరిష్కారాలు చెప్పే బాధ్యత ఉందన్నది వారివారం. వేదాంతం ద్వారా, సంస్కరణ ద్వారా, ఉద్యమం **M.A. Teluga**

NOTES

ద్వారా పరిశోధన ద్వారా ఇతరులు చేసే పనిని రచయిత రచనద్వారా కళాత్మకంగా చేస్తాడు. అప్పుడే రచనకు అర్థం పరమార్థం దక్కుతాయి. సమాజం రచయితలకు రచయితలయ్యే అవకాశం ఇచ్చినందుకు ఆ సమాజం ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించే ఉద్యమంలో భాగస్వాములు కావడం వాళ్ళ ధర్మం, పరిష్కారాన్ని చెప్పినంత మాత్రాన పాఠకులు వివేకాన్ని నిరాదరించినట్లు కాదు. రచయితలు తమదైన పరిష్కారాలు సూచిస్తే, వాటిని స్వీకరించడమో, తిరస్కరించడమో పాఠక్తుల

సమస్యకు పరిష్కారాలు చెప్పడం రచయితల బాధ్యత కాదని వాదించే వాళ్ళు, ప్రతి రచనలోనూ, సమస్యలకు | పరిష్కారం చెప్పేనెపంమీద, పేదలు బరిసెలూ గొడ్డళ్ళు చేతబట్టి సంపన్నులమీద దాడిచేసినట్లు చెబితే రచనలో వైవిధ్యం ఏముంటుంది? అని ప్రశ్నిస్తారు. ఇలా ప్రశ్నిస్తున్నవాళ్ళు దేనిని వ్యతిరేకిస్తున్నారో అర్థమౌతూనే ఉంది. వాళ్ళు ఇలా వారించడానికి నేపథ్యముంది.

సాహిత్యం మానవ సమస్యల్ని ప్రతిబింబిస్తూ వాటి పరిష్కారాన్ని కూడా సూచించాలి అనేవాదం విప్లవ సాహిత్య | యుగంనాటికి బలమైన వాదంగా రూపొందింది. సాయుధ పోరాటం ద్వారా మాత్రమే సమాజాన్ని మార్చగలం అనేది విప్లవవాదం. ఈ వాదాన్ని వ్యతిరేకించేవాళ్ళు పరిష్కారం చూపాలనడాన్నే వ్యతిరేకించే ధోరణిలో ఒకటే పరిష్కారం ఉండదు. అనేక పరిష్కారాలుంటాయి. పడ్డారు. ఒక సమస్యకు వాటిలో విప్లవవాడం చెప్పే పరిష్కారం ఒకానొకటి. దానిని ఆమోదించని వాళ్ళు ప్రత్యామ్నాయ పరిష్కారం చెప్పవచ్చుగాని, అసలు పరిష్కారమే చెప్పకూడదనడం సబబుకాదు. వేదాంతిక పరిష్కారాన్నో, పార్లమెంటరీ పరాష్కారాన్నో, పార్లమెంటేతర పరిష్కారమో ఏదో ఒకదాన్ని ఎన్నుకోవడం. బాధ్యతాయుతమైన చర్య. మానవ సమస్యలకు వేదాంతులు, జ్యోతిష్కులు వంటివాళ్ళు కర్మను, పూజను, శాంతి, వాస్తుమార్పు, గోదానస్వర్ణదాసభూదానాల వంటి వాటిని పరిష్కారాలుగా చూపుతారు. సంస్కర్తలు, ఉద్యమకారులు వీటికి భిన్నంగా ఉద్యమాన్ని పరిష్కారంగా చెబుతారు. రాజకీయాలు అనేక పరిష్కారాలను చెబుతాయి. రచయితలు ఈ పరిష్కారాలలో ఒకదానిని సమర్థింపవచ్చు. లేదా అన్నిటినీ తిరస్కరించి తమవైన పరిష్కారాలు సూచింపవచ్చు.

జీవితాన్ని గురించి లోతుగా గంభీరంగా బాధగా ఆలోచించే రచయితలకు జీవితం ఎప్పుడూ సమస్యల సుడిగుండంగానే కనిపిస్తుంది. జీవితం పద్మవ్యూహంగా తోచినప్పుడు దాన్ని ఛేదించే మార్గమూ రచయిత చూపాలి. అందుకే దారి పొడుగునా గుండెనెత్తురులు తర్పణ చేస్తూ పదండి ముందుకన్నాడు శ్రీశ్రీ.

రచయితలు సమాజ సమస్యలకు రచనల్లో పరిష్కారాలు చూపాలి అనేవాదం ఇప్పుడు చర్చనీయాంశమైందిగాని, నిజానికి ఏకాలంలోనైనా రచయితలు పరిష్కార దృష్టితోనే రచనలు చేస్తున్నట్లు మనం గమనింపవచ్చు. భారత రామాయణాలు నుంచి ఈ విషయాన్ని పరిశీలించుకోవచ్చు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ - అనే భావనలోనే సమస్యకు పరిష్కారం సూత్రం ఇమిడి ఉంది, శిశుపాలవధ, జరాసంధవధ, కీచకవధ, కౌరవులవధ వంటివన్నీ ధర్మ పరిపాలనకోసం చేసినవేనని భారతం చెబుతున్నది. దుష్టుడిని సంహరించడమే పరిష్కారంగా భారతం ప్రచారం చేస్తుంది. ఏది ధర్మం, ఎవరు శిష్టులు, ఎవరు, దుష్టులు అన్నది వేరే ప్రశ్న. నన్నయ్య నలదమయంతుల కథలో 'కలి' పాత్రను, శకుంతలా దుష్యంతుల కథలో అశరీరవాణి పాత్రను ప్రవేశపెట్టడం మానవ సమస్యలకు మానవేతర శక్తులద్వారా పరిష్కారాలు చూపించడమే.

.. దైవముచెయిదిన్

నిర్మితమైనశుభాశుభ

కర్మఫలంబెట్లు దేహి గడవగ నేర్చున్" అని అన్ని సమస్యల్ని దైవము పరిష్కరిస్తుందంటారు నన్నయ్య, సభాపర్వంలో, సంఘసంస్కరణోద్యమం, జాతీయోద్యమం, అభ్యుదయవిప్లవోద్యమాలు, దళిత స్త్రీవాదాల సాహిత్యాలు తమవైన | రీతిలో మానవ సమస్యలకు పరిష్కారాలు చూపిన దాఖలాలు అనేకమున్నాయి. శ్రీపాద 'ఇల్లు బట్టిన వెధవాడపడుచు' కథలో వితంతువైన బుచ్చమ్మ 'అరికాళ్ళకింది మంటలు' కథలో రుక్కమ్మ తమ సమస్యలకు తమదైన పరిష్కారాలు కనిపెట్టుకున్నారు. బుచ్చమ్మ తన తమ్ముడు మరదలుమీద ఆధిపత్యం సంపాదించి వాళ్ళను సాధ్యమైనంత కాలం దూరంగా ఉంచటమే తన జీవిత సమస్యకు పరిష్కారమనుకుంది. రుక్కమ్మ ఇంట్లోంచి బయటపడి పంతులుగారి తోటకు పోయి పునర్వివాహం చేసుకోవటమే తన సమస్యకు పరిష్కారమనుకొంది.. బందా కనకలింగేశ్వరరావు రచించిన 'గుక్కెడు నీళ్ళు' కథలో నిష్కారణంగా అగ్రవర్ణాలచేత దెబ్బలు తిన్న దళిత

వెంకట

కరుణ

తమను

జీవిత

ఆ రక

కూలి

రచయి

నిర్వ

ప్రదరి

నవల

112

చికిత్స

పరిషా

అన్నది

చెప్పార్

ఊడిప

పరిషా సాహిత్య విమర్శ- సౌందర్యశాస్త్రం

NOTES

వెంకటప్ప సహనంతో ఉండి వ్యక్తులలో సంస్కారంతీసుకు వచ్చినట్లు చెప్పబడింది. ఈ కథ గాంధీయిజమే సమస్యకు రిష్కారంగా చూపింది. "కాలం ఒక్క తీరుగా ఉండదు" అనే విశ్వాసమే ఈ కథలో రచయిత చూపిన పరిష్కారం. కుమార్ పోలయ్య కథలో దళిత పోలయ్య అగ్ర వర్గాల దాడినుండి తనను తాను కాపాడుకోడానికి తన పేరును పొలయ్య' అని చెప్పుకోవడమే మార్గంగా ఎంచుకున్నాడు. అధికారంలో ఉన్న క్రైస్తవ మతాన్ని వాడుకోవడం బలహీనుడికి **1** ఇక్కడ పరిష్కారమైంది. "ఇలాంటి తవ్వాయి వస్తే" **(**శ్రీపాద) కథలో దళితులు నీళ్ళకోసం మతాన్ని మార్చుకోవడమే. పరిష్కారంగా భావించి మార్చుకుంటారు. 'ఊరబావి' కథ దళిత సమస్యకు తిరుగుబాటును పరిష్కారంగా చెబుతుంది. . తమను బావిలో నీళ్ళు చేదుకోనివ్వని అగ్రవర్ణాల వాళ్ళ బావిలో**,** తమకులేని నీళ్ళు ఇతరులకెలా వస్తాయని**,** చిదంబరం **|** భార్య పశు కళేబరాన్ని వేసి నిరసన వ్యక్తం చేస్తుంది. ఆ రకంగా తమకున్న నీటి హక్కును సాధిస్తుంది. 'యజ్ఞం' రాజపట్నం రామారావు కథలో తాతముత్తాతల కాలం నుండి అప్పులు చేస్తూ బానిసలుగా బతుకుతున్న దళితుల జీవిత సమస్యకు**,** ఆ వ్యవస్థను నిర్మూలించటమ్ పరిష్కారమని సూచిస్తూ**,** సీతారావుడు తన కొడుకును నరికి పంచాయతీముందు తలను మొండాన్ని విదిలిస్తాడు. రాయలసీమ రైతు వ్యాపార పంటలు పండించి దళారుల వ్యాపారుల చేతుల్లో మోసపోతున్న సమస్యకు తన చీనీ చెట్లను నరికి నిరసన తెలిపాడు నారాయణప్ప (అదుసు**,** సింగమనేని) చీనీ చెట్లను నరకటమంటే దళారీ వ్యాపార వ్యవస్థమీద తిరుగుబాటే.

సమస్యలకు పరిష్కారాలను ప్రత్యక్షంగా చూపకుండా సమస్యను విశ్లేషించి వ్యాఖ్యానించి సమస్యలోని దుర్మార్గంపట్ల పాఠకులలో వైముఖ్యం కలిగించడమో**,** ప్రత్యామ్నాయాన్ని సూచించడమో కూడా సరైనవే. స్వేచ్ఛ (ఓల్గా) నవలలో పెళ్ళి స్త్రీవిముక్తి సాధనంకాదు అన్నది రచయిత్రి ప్రతిపాదన. (అరుణ ప్రకాశం) పాత్రల ద్వారా ఈ విషయాన్ని చిత్రించి**,** వివాహేతర సహజీవనం**,** స్నేహపూరిత స్త్రీపురుషసంబంధాలే స్త్రీవిముక్తికి సాధనమని ఉమ శ్రీధర్ పాత్రలను సృష్టించింది. ఆరకంగా స్వేచ్ఛనవల సమస్యకు పరిష్కారం చెప్పినట్లే అయింది. 'రాజనీతి' **(**సి.ఎస్.రావు) కథ ధవళేశ్వరం ప్రాంతాలకు కూలీల కోసం వలస వచ్చిన వాళ్ళను అక్కడి భూస్వాములు ఎలా దోపిడి చేస్తున్నారో చెబుతుంది. ఈ సమస్యకు పరిష్కారముంటూ ఏదీ చూపక పోయినా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చెయ్యటమే పరిష్కారం అనే స్పృహ **|** కలిగిస్తుంది. గురజాడ అప్పారావు 'సంస్కర్త హృదయం' కథలో వేశ్య సమస్యకు పరిష్కారం చూపలేదు. ఆ కథలో రచయిత ఉద్దేశం కూడా వేశ్యాసమస్యకు పరిష్కారం చూపడంకాదు. వేశ్యాసమస్యను నిర్మూలిస్తామనే సంస్కర్తలలోని **|** అశాస్త్రీయతను నిరూపించడమే. ఉద్యమాలు జీవితానుభవంలోంచి రావాలి తప్ప**,** పుస్తకాలలోంచి రాకూడదని ఆ కథ చెబుతుంది. 'ఎంపు' **(**చాసో) కథ ఉత్పత్తితో సంబంధంలేని ప్రజల జీవితంలో కూడా ఆర్థికసూత్రం ప్రధానపాత్ర నిర్వహిస్తున్న తీరును చిత్రించింది. ఇందులో సమస్యా పరిష్కారాలకన్నా**,** జీవితాన్ని

నడిపే గతి తార్కిక సూత్రాలను ప్రదర్శించడమే రచయిత ఉద్దేశం. ఇంతలో ఉంది' (కొ.కు) నువ్వులూ - తెలకపిండి' (కొ.కు) వంటి కథలు పరోక్షంగా ఆర్థిక సూత్ర ప్రాముఖ్యాన్ని, శ్రమదోపిడిని ప్రదర్శించి హెచ్చరిస్తాయి. 'పిపీలికం' (రావిశాస్త్రి) కథలో శ్రమ దోపిడికి గురయ్యే చీమ సాటిచీమలద్వారా పాము మీద తిరుగుబాటు చేసినట్లు రచయిత స్పష్టంగా చెప్పాడు. 'మాలపల్లి' నవలలో దేశ విముక్తి కోసం జరిగే సాత్విక సాయుధ ప్రయత్నాలలో రచయిత సాత్విక ప్రయత్నం వైపే మొగ్గు చూపాడు. గురజాడ 'పెద్దమశీదు' కథలో మతంకన్నా భౌతిక జీవితం ప్రధానం అని చెప్పకుండానే చెప్పాడు.

రచయిత వైద్యుని వంటివాడు. రోగనిర్ధారణ చెయ్యడమొక్కటే వైద్యుని ధర్మం కాదు. రోగాన్ని నయం చేయటం "కూడా వైద్యుని కర్తవ్యం. అది ఆయుర్వేదమా, హోమియోపతినా, అలోపతినా, యునానీనా, నాటువైద్యమా, ప్రకృతి చికిత్సనా అనేది వైద్యుని పరిజ్ఞానంమీద, రోగస్థాయి మీద ఆధార పడి ఉంటుంది.

సమస్యకు రచయిత పరిష్కారం చెప్పాలా వద్దా? అన్నది రచయిత చైతన్యానికి సంబంధించిన అంశం. ఏ పరిష్కారం చెప్పాలి? అన్నది రచయిత భావ జాలానికి సంబంధించిన అంశం. పరిష్కారాన్ని ఏ పద్ధతిలో చెప్పాలి? అన్నది రచయిత శిల్ప పరిజ్ఞానానికి సంబంధించిన అంశం. శిల్పం ముసుగులో ఏదీ చెప్పకుండా, ఏదో చెప్పినా ఏమి చెప్పారో తెలియకుండా అస్పష్టంగా వదిలి పెట్టడం మంచిదికాదు. అట్లని హఠాత్తుగా పరిష్కారాలు ఆకాశంలోంచి ఊడిపడినట్లు చెప్పడం కూడా భావ్యం కాదు. సమస్యలోంచే సహజంగా పరిష్కారం పుట్టుకొచ్చినట్లు చెప్పాలి. కృత్రిమ పరిష్కారం కన్నా పరిష్కారం చెప్పకపోవడం మేలు. శాస్త్రీయ పరిష్కారం ఎన్ని పరిమితులకు లోనైనదైనా మేలు.

113M.A. Telugu

NOTES

శ్రీ సామాజిక సమస్యలు ఏవి హఠాత్తుగా పుట్టవు, వాటికొక చరిత్ర ఉంటుంది. పరిష్కాలకూ ఒక చరిత్ర ఉంటుంది. రచయితలకు సమస్యల చరిత్ర, పరిష్కారాల చరిత్ర తెలియాలి. మానవ జీవితంలో మార్పులు వేగవంతమవడంతో ప్రజలను కొత్త కొత్త సమస్యలు ఒక్క సారిగా చుట్టుముట్టుతున్న ఇవాళ పరిష్కారవాదానికి ఎక్కువ ఆవశ్యకత ఏర్పడింది. రచయితలు సాహితీ రచన ద్వారా సామాజిక బాధ్యతా నిర్వహణలో చురుకైన సజీవమైన

పాత్ర నిర్వహించాలంటే సాహిత్యాన్ని ప్రజలకు అత్యంత సమీపానికి తీసుకు పోవాలంటే సమస్యల్ని ఆవిష్కరించడానికే పరిమితం కాకుండా పరిష్కారాల జోలికి కూడా పోవాలని నేటి సామాజిక సందర్భం గుర్తు చేస్తున్నది. విమర్శకులు కూడా ఒక రచనను చదివిన తర్వాత రచయిత తీసుకున్న సమస్య ఏది**?** దానికి రచయిత సూచించిన పరిష్కారం ఏది**?** ఆ సమస్యను ఇతర రచయితలు ఎవరైనా తీసుకొని ఉంటే వాళ్ళు ఏ పరిష్కారాలు చెప్పారు**?** ఆ పరిష్కారాలలో ఏది శాస్త్రీయం అని పరిశీలిస్తే సాహిత్య విమర్శ ఆరోగ్యంగా ఉంటుంది. ఒకవేళ రచయిత సమస్యను మాత్రమే ఆవిష్కరించి పరిష్కారాన్ని చెప్పకుండా ఉంటే విమర్శకులు అందుకు కారణాలను అన్వేషింపవచ్చు..

చదవవలసిన పుస్తకాలు

1. కొడవటిగంటి కుటుంబరావు : సాహిత్య వ్యాసాలు

2. ఓల్గా 'స్వేచ్ఛ' నవల వీరిక

3. సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి కావ్యాలంకార సంగ్రహము

4. త్రిపురనేని మధుసూదన రావు సాహిత్యంలో వస్తు శిల్పాలు క్రింది ప్రశ్నలకు లఘు సమాధానాలు రాయండి.

1. సమాజ దర్శనం - రచయిత

2. రచయిత సమాజ విశ్లేషణం ఆవశ్యకత.

3. సాహిత్యం సామాజిక సమస్యలు

4. సాహిత్యంలో సామాజిక సమస్యలు పరిష్కారాల ఆవశ్యకత.

క్రింది ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు రాయండి.

1. రచయితల సమాజ దర్శన**,** విశ్లేషణల ఆవశ్యకతను గురించి రాయండి.

2. సాహిత్యంలో సామాజిక సమస్యల పరిష్కారాల కోసం వెతకడం అనవసరమో అవసరమో చర్చించండి. **3.** మీరు చదివిన రచనలలో ఆయా రచయితలు సమాజాన్ని దర్శించిన తీరును**,** విశ్లేషించిన విధానాన్ని పరిచయం చెయ్యండి.

4. మీరు చదివిన సాహిత్యంలో సామాజిక సమస్యలకు ఆయా రచయితలు పరిష్కారాలు చూపారో లేదో

పరిశీలించండి.

5.

సారం-**04:** రచయిత: నిబద్ధత - నిమగ్నతనిబిడత**;**

సాహిత్య విమర్శ-- సౌందర్య శాస్త్రం

రచయిత: కంఠస్వరం

34.0 ఉద్దేశం:

ఈ పాఠంలో మీరు రచయిత కుండవలసిన నిబద్ధత**,** నిమగ్నత**,** నిబిడతలను గురించి తెలుసుకుంటారు. ఉతరంగంలో ఉన్నవాళ్ళకు వాటి అవసరమేమిటి**?** అనే దాన్ని గురించి అనేకమంది విమర్శకుల అభిప్రాయాలను ఉంటారు. అలాగే రచనలో రచయిత

కంఠస్వరానికున్న ప్రాముఖ్యాన్ని కూడా ఈ పాఠంలో తెలుసుకుంటారు... **5.4.1** ఉపోద్ఘాతం:

NOTES

సమాజంలో ఏ రంగంలో పనిచేసే వాళ్ళకైనా ఒక ఆలోచనా విధానం ఉంటుంది. ఆ ఆలోచనకు కట్టుబడి వేయడం నిబద్ధత**,** రచయితకు కూడా తప్పకుండా సమాజాన్ని గురించిన ఒక అవగాహన ఆలోచన**,** సిద్ధాంతమూ కుటాయి. వాటికి లోబడే రచయిత రచన చేస్తాడు. అలా రచయిత నిబద్ధరచయిత అవుతాడు. కట్టుబడి ఉండటమే కార్యాచరణకు పూనుకోవడం నిమగ్నత**,** స్వానుభవంతో రాయడం నిబిడత**, 1 34.2** నిబద్ధత

'కమిట్మెంట్' అనే ఇంగ్లీషు మాటకు సమానార్థకంగా తెలుగులో 'నిబద్ధత' అనే మాటను వాడుతున్నాం. ఒక కాత్మిక నేపథ్యానికి ఒక ప్రాపంచిక దృక్పథానికి కట్టుబడి రాయటమే రచయిత నిబద్ధత. సమాజాన్ని కొన్ని ఆర్థిక రాజకీయ సూత్రాలు నడిపిస్తుంటాయి. అందువల్ల సమాజం ఎప్పుడూ నిబద్ధమే. సమాజం నిబద్ధమైనప్పుడు**,** దాని ప్రతిఫలనమైన సాహిత్యమూ నిబద్ధంగానే ఉంటుంది. సమాజం నిబద్ధంగా ఉంటూ సాహిత్యం అనిబద్ధంగా ఉండడం సాహిత్యం కాదు. సాహిత్య స్రష్ట అయిన రచయిత కూడా అనిబద్ధంగా ఉండలేదు. రచయిత కూడా నిబద్ధుడయ్యే సమాజాన్ని దర్శిస్తాడు**,** విశ్లేషిస్తాడు**,** సూత్రీకరిస్తాడు. రచయిత ఎంతగా వ్యక్తిగత భావాలను ఆశ్రయించినవాడైనా నూటికి నూరుపాళ్ళు రచనా జీవితమంతా అనిబద్ధంగా గడపటం సాధ్యంకాదు.

తెలుగులో ఆధునిక సాహిత్యం సంఘసంస్కరణోద్యమకాలంలో ప్రారంభమైంది. గురజాడ వర్తమాన సమాజ జీవితాన్ని స్వీకరించి రచనచెయ్యడం రచయితల కర్తవ్యమని పిలుపునిచ్చాడు. ఆయన అప్పటికి అధికారభావజాలంగా ఉన్న మతభావజాలాన్ని వ్యతిరేకించాడు. అప్పటికి నిబద్ధత అనే మాట పుట్టలేదు. అభ్యుదయ సాహిత్యకాలంలో రచయితలు ప్రజాపక్షం వహించాలనే వాదం బయలుదేరింది. భావ కవుల ఊహావిహారాలను వ్యతిరేకిస్తూ అభ్యుదయసాహిత్యోద్యమం మొదలైంది. మార్క్సిజం ప్రభావంతో సమాజంలోని పీడక పీడిత వర్గాలలో రచయితలు పీడిత ప్రజాపక్షం వహించాలన్న అభిప్రాయం బలపడింది. అప్పటికి రచయితకు సామాజికస్పృహ ఉండాలన్న అభిప్రాయం అధికసంఖ్యాకుల ఆమోదం పొందింది అప్పట్లో. దిగంబర కవిత్వం వచ్చేటప్పటికి నిబద్ధతావాదం ఒక సిద్ధాంతంగా రూపొందసాగింది విప్లవసాహిత్యకాలానికి నిబద్ధత ఒక మహోన్నత సిద్ధాంతంగా రూపొందింది. అప్పటికి

నిబద్ధత అంటే పీడితజన పక్షపాతం వహించి మార్క్సిస్ట్ దృక్పథం గలిగి రచన చెయ్యడమే. తక్కిన విశ్వాసాలకు నిబద్ధతకు సంబంధం లేదు. అయితే క్రమక్రమంగా నిబద్ధతను గురించి జరిగిన చర్చ నిబద్ధతకు విస్తృతార్థాన్ని తెచ్చింది. నిబద్ధుడంటే || రచయిత సమాజానికి సంబంధించిన ఆలోచనల్లో ఏదో ఒకదానికి చెందిన వాడనే వాదం కూడా బలపడింది. ఏ రచయిత కూడా ఏ సిద్ధాంతానికీ, ఏ భావజాలానికీ నిబద్ధుడు కాకుండా రచనచెయ్యడం సాధ్యంకాదనేవాదం బలపడింది. ||శ్రామిక జన పక్షపాతమే మార్క్సీయ దృక్పథ నిబద్ధతతే నిబద్ధత అనే వాదం ప్రకారం శ్రీశ్రీ నిబద్ధుడు. విశ్వనాథ | సత్యనారాయణ నిబద్ధుడు కాడు. రెండో వాదం ప్రకారం ఇద్దరూ నిబద్ధులే. రెండోవాదం ప్రకారం నిబద్ధత ఒకే

రకమైంది కాదు. అది అనేక రకాలుగా ఉంటుంది. ప్రతి రచయితకూ ఎదో ఒక నిబద్ధత ఉంటుంది. కవులు రచయితలు నిబద్ధంగానే ఉన్నారని అనిపిస్తుంది. నన్నయ్య మను సిద్ధాంతానికి, వర్ణ వ్యవస్థకు, వైదిక సమాజానికి, ఈ దృష్టితో చూచినప్పుడు నిబద్ధత అనే మాట విప్లవ సాహిత్యకాలం నాటికి స్థిరపడినా, మొదటి నుంచి రాచరికానికి నిబద్ధుడు. భారతీయ ప్రాచీన పురాణేతిహాస కవులందరూ ఈ ధోరణికి చెందినవారే. ప్రాంతీయ భాషల్లో చాలా వరకు సంస్కృతసాహిత్య సంప్రదాయమే కొనసాగింది. నన్నయ్య తనకు ముందున్న తెలుగు పద్య సంప్రదాయాన్ని**M.A. Telugu**

NOTES

సంస్కృతభారతానువాదానికి అనుగుణంగా మలచుకొని వైదికధర్మావిష్కరణ చేశాడు. రాజరాజనరేంద్రుని "సమస్త వర్ణాశ్రమ ధర్మ రక్షణ మహామహిమన్ మహినొప్పు సర్వలోకాశ్రయుడు" అని నన్నయ్య పేర్కొన్నాడు. రాజరాజనరేంద్రుడు తనకు బాగా ఇష్టంగా ఉన్న అయిదు విషయాలలో "భూదేవకులాలితర్పణమహీయః ప్రీతియున్" ఒక్కటిగా చెప్పుకున్నాడు. భారతం వినాలనే కుతూహలం ఉంటే కలిగే ఫలితాన్ని గురించి

"అమల సువర్ణ శృంగఖురమై కపిలంబగు గోశతంబు ను

త్తమ బహువేద విప్రులకు దానము సేసిన తత్ఫలంబు త

ధ్యమ సమకూరు భారతకథాశ్రవణాభిరతిన్ .." అని చెప్పాడు. వీటన్నిటినీ కలుపుకొని అవగాహన చేసుకుంటే నన్నయ్య వైదికనిబద్ధత తెలుస్తుంది. తర్వాత వచ్చిన పాల్కురికి సోమన | వీరశైవమత నిబద్ధుడు. వర్ణవ్యవస్థా నిరసన ఆయన ప్రధాన లక్ష్యం. తర్వాతి కవులు వైదికకవులు వర్ణవ్యవస్థా కీర్తనికి | సమస్త ప్రాచీన తెలుగు కవిత్వాన్ని అంకితం చేశారు. పురాణాలు ఈ విషయంలో ప్రధానపాత్ర పోషించాయి. దైనందిన జీవితంలో వివిధవర్గాలవాళ్ళు స్త్రీ పురుషులు జీవితాలకు సంబంధించిన విధినిషేధాలను కథల రూపంలో చెప్పాయి. పురాణాలు ఒక రకంగా ప్రాచీన కాలంలో సామాజిక శాస్త్రాలు. దైవభక్తి రాజభక్తి వీటిలోని సారాంశం. | ప్రజలలో రాజుపట్ల విధేయతను ప్రచారం చెయ్యడం వాటి కర్తవ్యం. వేమన పోతులూరి వీరబ్రహ్మం లాంటి ఒకరిద్దరు ప్రాచీనకాలంలో ప్రత్యామ్నాయమార్గంలో ప్రయాణించారు. అన్నమయ్య, పోతన, ధూర్జటి లాంటి కవులు రాజుల్ని విమర్శించినా వాళ్ళకూడా వైదికమతానుయాయులే. ప్రాచీన అతనిని గొప్పగా పొగడడం అలవాటుగా పెట్టుకున్నారు. వేమన కవులు తమకు దొరికిన రాజు ఎంతటి అల్పుడైనా

"అల్పబుద్ధినాని కధికార మిచ్చిన

దొడ్డవారి నెల్ల దొలగ గొట్టు" అని విమర్శించాడు.

"కులము ఘనముగాదు గుణము ఘనంబురా

జాతీయ

సమర

అని చాటాడు. వేమన వీరబ్రహ్మం వంటి కవులది లౌకిక నిబద్ధత, "తనువులోన బుట్టు తత్త్వమెల్ల" అనగలిగిన పతి వేమనది భౌతికవాదనిబద్ధత అవుతుంది. అయితే ఇందులో భిన్న భావాలు గల పద్యాలు కూడా ఆయన పేర తద్వీత

ప్రచారమవుతున్నాయి. సారాంశంలో ప్రాచీనకవులలో అధికులది రాచరికనిబద్ధతే.) ఆధునిక కాలంలో రచయితలు అధికంగా సమాజమార్పు పట్ల నిబద్ధత ప్రకటించారు. వలసపాలన, వలసవార

రము

విద్య ప్రభావంతో భారతీయమేధావులు భారతీయసమాజంలో మార్పు రావలసిన అవసరాన్ని గుర్తించారు. సంస్కర్తలే రచయితలయ్యారు. వీళ్ళది సంస్కరణవాదనిబద్ధత. కందుకూరి వీరేశలింగం పంతులు రచించిన బ్రాహ్మవివాహం, వ్యవహాః ఈ కా ధర్మబోధిని అని రెండు ప్రహసనాలు చాలు ఆయన నిబద్ధతా నిరూపణకి. మొదటిది మన సమాజపతనానికి విష్ణు పదం నిదర్శనమైన వృద్ధవివాహాన్ని ఎండగడితే, మరొకటి బ్రిటిషుపాలన లోంచి సంక్రమించిన అవినీతి లంచగొండితనాన్ని విమర్శకు పెట్టింది. గురజాడ అప్పారావు 'నాది ప్రజల ఉద్యమం' అన్నాడు. 'నాకు సమాజం పట్ల మహత్తరమైన బాధ్యత ఉంది' అన్నాడు. 'లోకమంతా చెడు అనుకుంటున్న దానిలో మంచిని గమనించు' అన్నాడు. 'ఆధునిక మహిళలు చరిత్రను తిరిగి రచిస్తారు' అన్నాడు. 'సమాజానికి తలవంపులు తెచ్చే లోపాలను ఎత్తి చూపి ఉన్నత నైతిక విలువల్ని ప్రతిపాదించడం కన్నా సాహిత్యానికి మరో ప్రయోజనం లేదన్నాడు. మంచిని మాల అనేట్టుంచే తానే మాల అవుతాననన్నాడు. సాహిత్యంలో వస్తు రూప భాషాపరంగా సామాజికస్వభావాన్ని పుష్కలంగా ప్రవేశపెట్టిన గురజాడ భావజాలపరంగానూ గొప్ప మార్పును కోరాడు. మతం కన్నా మనిషి ప్రధానమని చాటాడు. ఉద్యమాలు పుస్తకాల్లోంచి కాకుండా జీవితానుభవంలోంచి రావాల కోరాడు. గురజాడ అపూర్వమైన సామాజిక సంస్కరణకు నిబద్ధుడైన రచయిత. ప్రజల జీవితాన్ని ప్రజల భాషలో సాహిత్యీకరించిన రచయిత గురజాడ..

పని "సమస్త

నరేంద్రుడు

కున్నాడు.

దురదలకు వారసులుగా శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, చలం, కొడవటిగంటి కుటుంబరావు మొదలైన ఎందరో రచయితలు ఆ మార్గంలో ప్రయాణించారు. సంఘసంస్కరణోద్యమం కొనసాగుతుండగానే జాతీయోద్యమం వేగం పుంజుకుంది. సంఘసంస్కరణ విబద్ధత జాతీయ నిబద్ధత తోడైంది. మాలపల్లి నవలలోనూ, వరవిక్రయం నాటకం లోనూ ఈ రెండు నిబద్ధతల సంగమాన్ని

సాహిత్య విమర్శ-

మనం గమనించవచ్చు. "చారు. పుట్టేరి హిందమ్మ తల్లీకి

NOTES

-కి సోమన

కీర్తనకే

పంచాయి.

రూపంలో

"రాంశం.

ఒకరిద్దరు

రాజుల్ని

ఇల్లుడైనా

ఎట్లాగు ఎక్కువ బామ్మర్లు మాకంటే. అందారు పుట్టేరి హిందమ్మ తల్లీకి

ఎట్లాగు ఎక్కువ ఎవ్వారు మా కంటె" అనే మౌలిక ప్రశ్నలో ఎంత నిబద్ధత ఉందో మనం అర్థం చేసుకోవాలి. "మా కొద్దీ తెల్లదొరతనము - దేవ

మా కొద్దీ తెల్లదొరతనము" అని గరిమెళ్ళ సత్యనారాయణ పాడితే

"మా కొద్దీ నల్లదొరతనమూ - దేవ

మా కొద్దీ నల్లదొరతనము" అని కుసుమ ధర్మన్న పాడాడు. ఈ యిద్దరూ నిబద్ధ కవులే.

"చెరసాలల్ పృథుచంద్రశాలలె యగున్, చేదోయి గిలించు న య్యరదండల్ విరిదండలయ్యెడును, హేయంబైన చోడంబలే

పరమాన్నంబగు, మోటుకంబకులు దాల్సన్ పట్టు సెల్లాలగున్, స్థిరుడై యేనరుడాత్మదేశమును భక్తింగొల్చు నవ్వానికిన్"

అని చిలకమర్తి చేసిన ప్రబోధంలో జాతీయతానిబద్ధత ఎంతా గాఢమైందో తెలుస్తుంది.

విదేశీ వస్త్ర విసర్జన చెయ్యమని కోరిన యువతితో ఒక ముద్దు ఇస్తే అలాగే చేస్తా నన్న యువకునికి ఆ యువతి చెప్పిన సమాధానం చూడండి: "నా కిరువురు అన్నలు గలరు. అనుదినము నన్నుముద్దిడుకొని ఆశీర్వదించి శాంతి సమరమునకు పంపుచున్నారు. యుగయుగములనుండియు అనసూయ సీత సావిత్రి పద్మిని రాణీసంయుక్త మొదలగు

దగలిగిన పతివ్రతామణులకు నిలయమైన యీ భారతమాత పుత్రికనై యుండి తరతరముల నుండి దాస్య మనుభవించుచు తన పేర తద్విముక్తికై శాంతి సమరమొనర్చుచున్న భారత సైన్యమునందు వీరవనితనై యుండియు, విదేశవస్తువులనెడి హాలాహలమునకు నాహుతియగుచున్న నీ బోటి సోదరుని రక్షింపనొక ముద్దీయలేనా. నీవు మూడవతోబుట్టువు. అన్నా! మ్మురా! ఒకటి గాదు వలయునన్ని గొనుము" (తాడి నాగమ్మ కథ కాదు) భారతజాతీయోద్యమ రచయితలలో

బసవాద

వ్యవహార

విశిష్ట

తనాన్ని

బాధ్యత

చరిత్రను

"త్యంలో

భాషలో

లాంటి నిబద్ధత గల వాళ్ళసంఖ్యాకులు. జాతీయోద్యమకాలంలోనే అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో అభ్యుదయ సాహిత్యోద్యమం మొదలయ్యింది. ఈ కాలంలోనే తెలంగాణా ప్రజాపోరాటం మొదలయ్యింది. దీంతో "దారిపొడుగునా గుండె నెత్తురులు తర్పణ చేస్తూ

పదండి ముందుకు" అనే సాహిత్యం మొదలయ్యింది.

"శ్రమ నిష్పలమై పని నిష్ఠురమై

నూతిని గోతిని వెదకేవాళ్ళు.

అనేకులింకా అభాగ్యులంతా

అనాథులంతా అశాంతులంతా

దీర్ఘశ్రుతిలో తీవ్రధ్వనితో

విప్లవశంఖం వినిపిస్తారోయ్" అంటూ ప్రజాశక్తుల విప్లవ స్వభావాన్ని వినిపించే సాహిత్యం మొదలయ్యింది.

సాహిత్యంలోకి బాటసారులు, భిక్షువర్షీయసులు వచ్చి చేరారు. "కమ్మరి కొలిమీ కుమ్మరి చక్రం

జాలరి పగ్గం సాలెల మగ్గం

శరీరకష్టం స్ఫురింపజేసే

M.A. Telagu

గొడ్డలి, రంపం, కొడవలి, నాగలి

సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలు". వంటి శ్రామికజన నిబద్ధత రూపొందింది.

NOTES

శ్రమైక జీవన సౌందర్యానికి

సమానమైనది లేనేలేడని అభ్యుదయరచయిత ని నిబద్ధతను చాటుకున్నాడు. "నడవండి నడవండి

నడవండి నా మీంచి నడవండి

గడ్డిపరకను గడ్డిపరకను" అని అభ్యుదయ కవి (శ్రీరంగం నారాయణబాబు) తనను తాను పౌరప్రజలతో మమేకం జాతీయోధ్యమకాలంలో గరిమెళ్ళ "మాకొద్దీ తెల్లదొరతనము" అని ప్రత్యక్షంగా వ్యతిరేకించినట్లుగానే తెలంగాణ

చేసుకోవడం నిబద్ధత.

పోరాటంలో కూడా

"బండెనక బండిగట్టి

పదహారు బండ్లు గట్టి

నైజాము సర్కారోడా" (యాదగిరి)

నైజాం పాదుషాహే

బానిసత్వ విముక్తికై

రాక్షసత్వ నాశము

హిందూ ముస్లిం పీడిత

శ్రమజీవులు ఏకమైరి. (సోమసుందర్

వంటి కవులు నైజాం నిరంకుశ పాలన మీద ప్రత్యక్షయుద్ధం ప్రకటించి తమ ఉద్యమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ క్రమంలో వచ్చిన మా భూమి (సుంకరవాసిరెడ్డి) నిజం (రావిశాస్త్రి) వంటి నాటకాలు, తెలంగాణా (కుందుర్తి) త్వమేవాహం (ఆరుద్ర) వంటి కావ్యాలు, నువ్వులూ తెలకపిండి, (కొ.కు) ఊరబావి, (కొలకలూరి ఇనాక్) కళ్ళజోడు (పెద్దిభొట్ల సుబ్బరామయ్య) రాజనీతి (సి.ఎస్ రావు) సంగం పంతులు (సురవరం ప్రతాపరెడ్డి) వంటి కథానికలు, ప్రజలమనిషి (పట్టికోట ఆళ్వారుస్వామి) వంటి నవలలు అప్పటి రచయితల ప్రజానిబద్ధతకు దర్పణాలు. శ్రీకాకుళగిరిజనోద్యమం, తిరిగి తెలంగాణాలో నక్సలైట్ ఉద్యమం విప్లవసాహిత్యోద్యమానికి పునాదులయ్యాయి.

'కౌలుకిచ్చినోడు కన్నెర్రజేసేడు.

అప్పులిచ్చినోడు అలినీసూసేడు. దయజెప్పు సర్కారు దాదాలే అయ్యేరు

నీదారి గోదారి - రామన్నా కావాన కదనాన నిలువన్నా" (చెరబండ రాజు)

వంటి కవితలు, సృష్టి కర్తలు, భూమి (అల్లం రాజయ్య) తిరగబడ్డ భూమి (పుష్పల నరసింహం) కొండగాలి (భాషణం) వంటి కథలు, వంగపండు ప్రసాదరావు, గద్దర్ పాటలు అనేక రకాలుగా తమ విప్లవ నిబద్ధతను చాటాయి. శివసాగర్ 'చెల్లీ చెంద్రమ్మా' పాట ఈ సాహిత్యంలో అనర్ఘ రత్నం.

"ఆకలిని గుర్తించినపుడు అతడు మనిషి

అధికారాన్ని ప్రశ్నించినపుడు అతడు మనిషి" (వరవరరావు)

"ధ్వంసం చేయాల్సిన దాన్నే ధ్వంసం చేసి

మరో మహత్తరమైన దాన్ని చెమటతో కడతాం" (కె. శివారెడ్డి) వంటి ఆలోచనలు విప్లవ నిబద్ధతకు నిదర్శనాయ - విప్లవ నిబద్ధత అసలైన నిబద్ధతగా భావింపబడుతున్న నేపథ్యంలో కారంచేడు చుండూరు సంఘటనలు, **(1985, 1992)** అంతర్జాతీయ మహిళా దశాబ్ది (**1976-85)** బాబ్రీమసీదు కూల్చివేత (**1992)** లు దళిత, స్త్రీ, మైనారిటీ ర్యోద్యమాలకు దోహదం చేశాయి.

సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం

వంటింటి సంస్కృతి, వంటింటి ముచ్చట్లు వంటలక్కలమైన మనం మనం ఏమైనా మన అంతిమ కర్తవ్యం గంట తిప్పటంగా చేసిన ఈ వంటిళ్ళను ధ్వంసం చేద్దాం రండి ఇక గిన్నెలపై ఎవరిపేర్లూ వద్దు వేరు వేరు స్వంత పొయ్యిలను పునాదులతో సహా తవ్విపోద్దాం రండి మళ్ళీ మన పాపలు ఈ వంటరి వంటిళ్ళలోకి అడుగిడబోతున్నారు.

NOTES

NOTE

రు.

దుర్తి)

క్‌సకోడు.

నికలు,

వ్యాయి.

దృవాలు,

|

మన పిల్లలకోసం వంటరి వంటగదులు కూల్చేందుకు రండి (విమల - వంటిల్లు) "ఒకేనీరు నీ దప్పిక తీర్చి

నా అంగిలి నెందుకు ఎండగట్టింది.

ఒకే ఊరు నిన్ను అక్కునజేర్చుకుని

నన్ను అంటరానివాదని ఎందుకంది**? (**టి. అంజయ్య) వంటి కవితల్లో ఆయా వాదాల నిబద్ధత వ్యక్తమౌతున్నది. రాజకీయ కథలు**,** ప్రయోగం (జిల్లా) రెప్పచాటు ఉపెప్పెన (సి. సుజాత) శత్రుస్పర్శ (కొండేపూడి నిర్మల) అస్పృశ్యగంగ (కొలకలూరి ఇనాక్) మాదిగోడు (నాగప్పగారి సుందరరాజు). ముల్లెమొగ్గల గొడుగు (ఎండ్లూరి సుధాకర్) స్వేచ్ఛ (ఓల్గా) అంటరాని వసంతం (జి కళ్యాణరావు) పంచమం (చిలుకూరి దేవపుత్ర) దర్గామిట్టకతలు వంటి రచనల్లో ఆయా రచయితల నిబద్ధత వ్యక్తమౌతుంది.

నిబద్ధత విమర్శకాభిప్రాయాలు

నిబద్ధతను గురించి అనేకాభిప్రాయాలున్నాయనుకున్నాం. వాటిలో ముఖ్యమైన వాటిని ఉదాహరించుకుందాం. "దిగంబర కవుల పరోక్షప్రభావం వల్లా**,** విప్లవ కవుల ప్రత్యక్షప్రభావం వల్ల తెలుగు కవిత్వంలోకి వచ్చిన కొత్త అభిప్రాయం నిబద్ధత. "**(**వెల్చేరు నారాయణరావు - తెలుగులో కవితా విప్లవాల స్వరూపం)

భారత రామాయణాలు ధర్మ ప్రచారం చేయటానికి ప్రాచీనకవిత్వంలో ధర్మబోధ వుండడానికీ**,** అభ్యుదయదృష్టి లేకుండా గొప్ప సాహిత్యం వుండొచ్చునని అభ్యుదయ కవులు అనటానికి విప్లవకవులు చెపుతున్న నిబద్ధత యేమీ సంబంధం లేదు... పాలక వర్గాలకూ పాలక వర్గ భావజాలానికి కట్టుబడి రాయటం నిబద్ధత కాదు... నిబద్ధరచనలో

పరిష్కారం కూడా వుండాలి"

త్రిపురనేని మధుసూదనరావు (అరుణతార అక్టోబర్ **78 -** జనవరి **79)** పోరాటం చేయటం సాహిత్యంలో నిబద్ధత (త్రిపురనేని - సృజన**,** ఆగష్టు సెప్టెంబర్ **1979** అంటే సాహిత్యానికి నిబద్ధుడు కావటం కాదు... ప్రజల విప్లవకార్యాచరణలో భాగంగానే సాహిత్యరంగంలో "కవిత్వంలో కమిట్మెంట్ అంటే ఈ రోజుల్లో చాలమంది సంప్రదాయసాహితీవేత్తలు**,** మరికొందరు యితరులు

అనుకుంటున్నంత భయంకరవిషయమేమీ కాదు. నేననుకుంటాను వాల్మీకి నుండి నేటి వరకు కమిట్మెంట్ లేని కవి "లేడేమోనని (కుందుర్తి: ఆధునిక కవిత అభిప్రాయవేదిక **1985)** అనే మాట వ్యాప్తిలోకి రావడమూ రచయితలకు నిబద్ధత వుండాల్నా వుండకూడదా

అనే సమస్య మీద వాదోపవాదాలు | అంటే ఒక సిద్ధాంతానికి కట్టుబడడం.. నిబద్ధత అనేది రచయితకు అనాదిగా ఉన్నదే. కాని నిబద్ధత

అడగాలి. **M.A. Telugu**

జరగడమూ యీ శతాబ్దంలోనే ... నన్నయ్య వైదికమతానికి నిబద్ధుడన్నమాట.... భావకవిత్వం నాటి బూర్జువా రచయితలకు నిబద్ధత వుంది.... వామపక్షరచయితలకు గాఢమైన నిబద్ధత వుంది. (రాచమల్లు రామచంద్రారెడ్డి: ఆంధ్రభూమి,

NOTES

శ్రీశ్రీశ్రీ

3.

支

20

అక్టోబర్ **16, 1983) 3.4.3** నిమగ్నతః

నిబద్ధత మీద చర్చ జరుగుతుండగానే నిమగ్నత అనే భావన చర్చలోకి వచ్చింది. ఒక సామాజిక సిద్ధాంతానికి, ఒక భావజాలానికి కట్టుబడి రచన చెయ్యడం మాత్రమేకాదు, రచయిత తన సిద్ధాంతానికి అనుగుణంగా కార్యాచరణలోకి దిగాలని వాదన మొదలయ్యింది. అంటే నోటికి చేతికి పొంతన ఉండాలన్నది అవాదం. సిద్ధాంతం చెబితే చాలదు, చెప్పిన దానిని ఆచరించాలని ఆవాదసారాంశం. **Involvement** అనే ఆంగ్ల పదానికి తెలుగులో నిమగ్నత అని అర్థం చెప్పుకుంటున్నాం. ఇది సాహిత్యరచన పరిధిదాటి సామాజిక ఆచరణకు రచయితలు పూనుకోవాలన్న వాదం. ఈ వాదం

బయలుదేరిన సమయంలో సిద్ధాంతాలు చెప్పగలిగిన వాళ్ళు ఆచరించ గలిగితే మంచిదే, ఆచరించమని అందర్నీ బలవంతం చేయలేముగదా! అని అత్యధికులు అభిప్రాయపడ్డారు.

కందుకూరి వీరేశలింగం పంతులు సంస్కరణభావాలతో రచనలు చేశారు. దానికి మించి ఆయన సంస్కరణోద్యమానికి నాయకత్వం వహించాడు. గురజాడ కందుకూరి కన్నా గొప్పగా సాహిత్య సృష్టి చేశాడు గాని కందుకూరిలాగా సామాజిక ఉద్యమంలో పాల్గొనలేదు. కందుకూరి సాహిత్యంతో మార్పు తెస్తే, గురజాడ సాహిత్యంలో మార్పు తెచ్చారు అంటాడు సర్దేశాయి తిరుమలరావు, కన్యాశుల్కనాటక కళలో భారతజాతీయోద్యమంలో ఉన్నవ లక్ష్మీనారాయణ, గరిమెళ్ళ సత్యనారాయణ బ్రిటిష్ వ్యతిరేక సాహిత్యం రాశారు, ఉద్యమాల్లోనూ పాల్గొన్నారు. అయితే జాతీయోద్యమ రచయితలందరూ పాల్గొన్నట్లు ఆధారాలు లేవు. తెలంగాణా పోరాటంలో వట్టికోట ఆళ్వారుస్వామి, దాశరథి పాల్గొన్నారు, రచనలు చేశారు. కాని తెలంగాణా పోరాట రచయితలందరూ పోరాటంలో పాల్గొనలేదు. అభ్యుదయరచయితల్లో కార్మిక కర్షక ఉద్యమాల్లో పాల్గొన్న రచయితలెంత మందో లెక్క కట్టాల్సిందే. దిగంబర కవులకు నిబద్ధతే గాని, నిమగ్నత ఏమిటన్నది ప్రశ్న. విప్లవ రచయితల్లో శివసాగర్, చెరబండ రాజు అనామకుడు వంటి వాళ్ళ ఉద్యమాల్లో పొల్గొన్నారు, రచనలు చేశారు. అనేకులు ఉద్యమాన్ని సమీపంగా ఉంటూ పరిశీలించి రాసేవాళ్ళే. దళిత వాదులలో నాగప్పగారి సుందరరాజు, కత్తి పద్మారావు వంటి వాళ్ళు దళితోద్యమాలలో నిమగ్నులయ్యారు, రచనలు చేశారు. పట్టణాలలో ఉంటూ దళితోద్యమానికి నిబద్ధులై రచనలు చేసినావాళ్ళే ఎక్కువ, స్త్రీ వాదులలోను ఒళ్ళూవంటి. కార్యాచరణమగ్నులు కొందరే. నిబద్ధులై రచనలు చేసే వాళ్ళు అధికులు.

ఇక్కడ మరో విషయం కూడా ప్రస్తావించుకోవాలి. ఒకసిద్ధాంతానికి నిబద్ధులైన రచయితలు ఆ సిద్ధాంతానికి అనుగుణంగా జరిగే కార్యకలాపాల్లో పొల్గొనేంతవరకు పోయేవాళ్ళు కొందరైతే, సామాజిక కార్యాచరణ లోకి పోకపోయినా, సిద్ధాంతానికి వ్యతిరేకంగా పనిచేయకుండా వ్యక్తిగతంగా సిద్ధాంతానికి అనుగుణంగా బతుకుతూ రచనలు చేసేవాళ్ళు అనేకులు,

ఒక్కోసారి మరో వింతవాదం వినబడుతుంటుంది. ఒక సిద్ధాంతం చెప్పే వ్యక్తిని ఆ సిద్ధాంతాన్ని వ్యతిరేకించే వాళ్ళు అక్కడక్కడ నిలదీస్తుంటారు. దెప్పిపొడుస్తుంటారు. హేతువాదిని నువ్వు నీ భార్యా పిల్లల్ని మార్చకుండా. మాకెందుకు చెబుతావు! అని ప్రశ్నిస్తారు. భావ ప్రచారం ఒక ప్రజాస్వామిక చర్య అనే జ్ఞానం లేకుండా వేసే ప్రశ్న ఇది. ఒక హేతువాది తన భావాలను ప్రచారం చేసే క్రమంలో భార్యాపిల్లలను కూడా తన

శ్రోతలుగానే భావిస్తారు. తానున్నట్టే తన భార్యా పిల్లలుండాలని వత్తిడి చేయడం నిరంకుశత్వం అవుతుంది. అలాగే ప్రగతిశీల భావాలు విప్లవభావాలు. గల ఉపాధ్యాయులు ఏదైనా దేవస్థానం నడిపే విద్యాసంస్థల్లో పనిచేస్తుంటే, అక్కడెందుకు పని చేస్తున్నావు? అనే ప్రశ్న. ఎదురౌతుంది. పొట్టకూటికోసం ఎక్కడో ఒకచోట పనిచేయడానికి, ఒక భావజాలం కలిగుండడానికి సంబంధం లేదనే జ్ఞానం లేని వాళ్ళు ఇలా ప్రశ్నిస్తారు. ఈ ప్రశ్నలు అసంబద్ధాలని గ్రహించవలసిన అవసరం ఉంది. అయితే ప్రచారం చేసే సిద్ధాంతానికి పనిగట్టుకుని తూట్లు పొడిచే ప్రతిఘాతుకులను తప్పకుండా నిలదీయాల్సిందే... నిమగ్నతకు సంబంధించి మరొక అభిప్రాయముంది. ఒక సిద్ధాంతాన్ని నమ్మడం నిబద్ధత అయితే, ఆ సిద్ధాంతానికి అరుగుణంగా రచనలు చెయ్యడమే నిమగ్నత అవుతుందన్నది ఆ అభిప్రాయం.

సాహిత్య విమర్శ- సౌందర్య శాస్త్రం

సిద్ధాంతాన్ని నమ్మడం, దాన్ని సిద్ధాంతంగా ప్రచారం చెయ్యడం, సిద్ధాంతానికి అనుగుణంగా జీవించడం, సిద్ధాంతానికి అనుగుణంగా రచనలు చేసి భావప్రచారం చెయ్యడం వంటివి నిమగ్నతలో తొలిమెట్లు, సిద్ధాంతాన్ని కార్యాచరణగా మార్చి కార్యక్రమాలు నిర్వచించడం తర్వాతి పార్శ్వం. : నిబద్ధత నిమగ్నతల గురించి చెప్పండి?

NOTES

శ్రీశ్రీ జవాబు : నిమగ్నత చాలా గొప్పది. అందుకే సుబ్బారావు పాణిగ్రాహి మాకు ఆదర్శుడు. నక్సల్బరీ పోరాటం ఇరవై సంవత్సరాల క్రితం వచ్చివుంటే నేను నిమగ్నుడినై వుండేవాడినేమో. కానీ యిప్పుడు ముసలివాడినైపోవడంవల్ల తుపాకీ పట్టుకోలేక కలంతోనే పోరాడుతున్నాను. (సృజన: జనవరి, **1980)**

34.4 నిబిడత:

రచయిత రచించే రచనలో వస్తువు స్వానుభవమై ఉంటే రచనలో విశ్వసనీయత ఎక్కువగా ఉంటుంది. ఇది వెలిడత. ఒక రకమైన జీవితాన్ని జీవించే వ్యక్తే రచన చేస్తే ఉన్నంత విశ్వసనీయత, ఆ జీవితంపట్ల కేవల సానుభూతిగల వ్యక్తి రచిస్తే ఉండదు.

మొదటివ్యక్తి కన్నా రెండవ వ్యక్తి రచన గొప్పగా ఉండొచ్చుగాని, విశ్వసనీయత తగ్గుతుంది, ఇందులో నిబిడత తగ్గుతుంది. వ్యవసాయం చేసే వ్యక్తి రైతు జీవితాన్ని, అస్పృశ్యుడుగా ముద్రవేయబడ్డ వ్యక్తి అస్పృశ్యుల జీవితాల్ని, స్త్రీ స్త్రీజీవితాన్ని, గొర్రెలను మేపే వృత్తిలోని వ్యక్తి గొర్రెల పెంపక జీవితాన్ని, పురోహితవృత్తిలో ఉండే వ్యక్తి బ్రాహ్మణజీవితాన్ని వస్తువుగా స్వీకరించి రచన చేస్తే ఎక్కువ వాస్తవికంగా ఉంటుంది. వస్తువును వర్ణించడంలో, సమస్యను ఆవిష్కరించడంలో, పాత్రలను చిత్రించడంలో భాషను ప్రయోగించడంలో గాఢత అధికంగా ఉంటుంది. దీనినే నిబిడత అంటారు. **Inclusiveness** అనే ఆంగ్లపదానికి 'నిబిడత' అని తెలుగులో అర్థం చెప్పుకుంటున్నాం.

రచయిత జీవితమూ రచనా వస్తువులో జీవితమూ రెండూ ఒకటైనప్పుడు, ఆ రచనలో ప్రదర్శింపబడే ఆర్తి, ఆ రచనలో లేవనెత్తబడే ప్రశ్న, ఆ రచనలో అధిక్షేపింపబడే జీవితం లోతుగా నిశితంగా ఉంటాయి. ఆ రచనలో నిబిడత ఉంటుంది.

దళిత స్త్రీవాద సాహిత్యాలు పుట్టినప్పటినుండి ఎవరి జీవితం వారే రాయాలి అన్న వాదం బయలు దేరింది. ఎవరి జీవితాన్ని వాళ్ళే రాస్తే అది స్వానుభవసాహిత్యం అని, ఒకరి జీవితాన్ని గురించి ఇంకొకరు రాస్తే అది సానుభూతి సాహిత్యం అని విమర్శకులు పేర్కొన్నారు. త్రిపురనేని శ్రీనివాస్ రహస్యోద్యమంలో ఈ వాదాన్ని ప్రవేశపెట్టాడు. ఇందులో రచయిత సాంఘికవర్గం. కులం, వృత్తి ప్రాధాన్యం వహిస్తాయి.

కృషీవలుడు కావ్యాన్ని జాషువా ఎలా రచించేవాడు, గబ్బిలం కావ్యాన్ని విశ్వనాథ సత్యనారాయణ అలా రచించగలడా? వేయిపడగలు నవలను దువ్వూరి రామిరెడ్డి అయితే ఎలా రచించేవాడు? అని ఆలోచించినప్పుడు నిబిడతావాదం అర్థమౌతుంది.

కోడికి తెలుస్తుంది, గుడ్డుపెట్టేటప్పటి బాధ. ప్రసవవేదన స్త్రీకే అనుభవం. అంటరానితనం లోని అమానుషత్వం అనుభవ సిద్ధం. అలాగే వ్యవసాయంలోని కష్టసుఖాలు రైతుకు రైతుకూలీకి, చేనేత వృత్తిలోని దగా చేనేతవారికి, కరువులోని దుర్భరత కరువుసీమ వాసులకు అనుభవమైనంతగా ఇతరులకు కావు. ప్రసవవేదనను "రైలు పట్టామీద | నాణెం విస్తరించిన బాధ" (కొండేపూడి నిర్మల) అని స్త్రీయే అనగలదు. దళిత మాదిగ జీవితంలోని లోతుల్ని | 'మాదిగోడు' లో నాగప్పగారి సుందరరాజు లాగా ఎంతమంది ప్రదర్శించగలిగారు. ఎ ఇతివృత్తం మీద రాస్తున్నా అస్పృశ్యతను వదలిపెట్టలేదు. జాషువా. డా.సి. నారాయణరెడ్డి కవిత్వంలోని అభివ్యక్తిని జాగ్రత్తగా పరిశీలిస్తే, అందులో**M.A. Telugu**

NOTES

ఆయన వ్యవసాయ జీవిత నేపథ్యం బలంగా పనిచేసినట్లు అర్థమౌతుంది. శ్రీశ్రీ సంప్రదాయాన్ని వ్యతిరేకించడానికి కూడా సంప్రదాయపదజాలాన్నే ఆశ్రయించాడు. గోపీచంద్ 'చెప్పులు కుట్టేవాడు' బందా కనకలింగేశ్వరరావు 'గుక్కెడు నీళ్ళు' శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రి 'ఇలాంటి తవ్వాయి వస్తే' కరణకుమార 'పోలయ్య', 'కొత్తచెప్పులు' వంటి దళిత కథలు గొప్పవే. అయితే కొలకలూరి ఇనాక్ 'ఊరబావి' కథ స్థాయి దానిదే. నిబిడతను గురించి ఆలోచించేటప్పుడు ఇవన్నీ చర్చకు వస్తాయి.

నిజానికి ఎవరి జీవితాన్ని వాళ్ళు చిత్రించడం బాగుంటుందని ఇప్పుడు అనుకుంటున్నాంగాని, ఈ పద్ధతి ఆధునిక సాహిత్యారంభం నుంచే ఉంది. కన్యాశుల్కం నాటకంలో, దిద్దుబాటు కథలో గురజాడ, శ్రీపాద కథల్లో, చలం సాహిత్యంలో, కొ.కు సాహిత్యంలో చాలా వరకు బ్రాహ్మణ జీవితం చిత్రితమయింది. వాళ్ళకు అనుభవంలో ఉన్న జీవితాన్ని విమర్శిస్తూ మొత్తం మానవ జీవితం మారవలసిన అవసరాన్ని గుర్తుచేశారు వాళ్ళు. అంతే తప్ప కేవలం బ్రహ్మణుల జీవితమే బాగుపడాలన్నది వాళ్ళ ఉద్దేశం కాదు. వాళ్ళు అదే సమయంలో ఇతరుల జీవితాన్ని కూడా తీసుకుని రచించారు. గురజాడ

"మంచి చెడ్డలు మనుజులందున

ఎంచి చూడగ రెండె కులములు

మంచియన్నది మాలయైతే మాలనేయగుదున్" అనడం అలాంటిదే.

దళితుల్ని గురించి మంగిపూడి వెంకటశర్మ రాసిన 'నిరుద్ధభారతము" ఆయన నిబద్ధతకు నిదానం. ఒకరిని గురించి ఎవరు మాట్లాడాలి అన్నది నేటి చర్చేగాని, ఒక రచయిత తన కళ్ళముందున్న జీవితంలోని అనేక సమస్యలను పార్శ్వాలను చిత్రించడం తన సామాజిక బాధ్యతగా ఆధునిక రచయితలు భావించారు. తొలినాళ్ళలో స్త్రీలను గురించి మగవాళ్ళే

రాశారు. దళితుల్ని గురించి దళితేతరులే రచించారు. ఇప్పుడు స్త్రీలు, దళితులు రాయగలుగుతున్నారు. ఎవరి జీవితాన్ని గురించి వాళ్ళు రాస్తే నిబిడత ఉంటుందని ఆమోదిస్తూనే, ఒకరిని గురించి ఇంకొకరు రాయవద్దనడం అవసరమూ కాదు, ఆరోగ్యకరమూ కాదు అని భావించాలి.

నిబిడతావాదాన్ని బాగా పరిచయం చేసిన కొలకలూరి ఇనాక్ అభిప్రాయం గమనించండి: "ఒక కవి ఒక సాహిత్యసృష్టికి నిబిడుడు, మరో సాహిత్యానికి నిమగ్నుడు, ఇంకొక దానికి నిబద్ధుడు." "సాహిత్యంలో నిబద్ధత కంటే నిమగ్నత విశిష్టమైన విలువ, నిమగ్నత కంటే నిబిడత పరమోత్కృష్టవిలువ. ఈ మూడు విలువలతో వెలువడిన సాహిత్యం త్రిగుణాత్మకమైనది". (ఆధునిక సాహిత్య విమర్శసూత్రం) దళిత స్త్రీ వాదాలు ప్రారంభమైనప్పటినుంచి ఎవరి జీవితాన్ని గురించి వాళ్ళు రాస్తే సాహిత్యంలో విశ్వసనీయత ఎక్కువగా ఉంటుందని జరుగుతున్న చర్చల సారాంశాన్ని కొలకలూరి 'నిబిడత' అని సిద్ధాంతీకరించాడు.

3.4.5 రచయిత: కంఠస్వరం

సామాజిక వాస్తవికతను వస్తువుగా తీసుకున్న రచయిత, తనదైన ప్రాపంచిక దృక్పథంతో సమాజాన్ని దర్శించి విశ్లేషించి నిబద్ధతతో సామాజిక సమస్యలపట్ల తన అవగాహనను వ్యక్తం చేస్తాడు. సామాజిక సమస్యలకు తనవైన పరిష్కారాలు చెబుతాడు. ఇక్కడే రచయిత కంఠస్వరం వినబడుతుంది. దీనిని ఆంగ్లంలో **Tone** అంటారు. రచయిత కంఠస్వరం న్యాయమూర్తి తీర్పు వంటిది. సమాజంలో రచయితలకు నచ్చిన అంశాలు నచ్చని అంశాలు ఉంటాయి. వాటిని వాళ్ళు వ్యక్తం చేయడానికి కంఠస్వరం రూపం. కంఠస్వరం అంటే కేవలం స్వరపేటికలోంచి వచ్చే శబ్దం కాదు. అది రచయితల పక్షపాతాన్ని, ఆలోచనను తెలియజేస్తుంది. సమాజాన్ని రచయితలు వ్యాఖ్యానించేటప్పుడు, ప్రజలలో కదలికను చైతన్యాన్నీ తెచ్చేటప్పుడు కంఠస్వరమే వినిపిస్తుంది. కంఠస్వరం బలహీనంగా అస్పష్టంగా ఉంటే

సాహిత్యంద్వారా సమాజానికి జరగవలసిన మేలు జరగదు. కంఠస్వరం బసవడు రంకె వేసినట్లుండాలి. "వాదం చేయడం వాడుక చేయడమంత కష్టమైన పనికాదు" అంటాడు కె.వి. రమణారెడ్డి.

ప్రాచీన సాహిత్యంలోనైనా ఆధునిక సాహిత్యంలోనైనా ఉన్న వ్యవస్థను కీర్తించడం కన్నా, విమర్శించడం ఎక్కువ తోకూడిన పని, కొండను ఢీకొనడం వంటిది. అలాంటి వ్యవస్థపై ధిక్కారస్వరం వినిపించాలంటే భాషం పదునుగా ఉండాలి. వైదిక వర్ణవ్యవస్థను ధిక్కరించడానికి పాల్కురికి సోమన ఒంటరి పోరాటం చేస్తూ

"... విప్రులు భక్తగణముల యిండ్ల

శ్వానంబులకు నెట్లు సరియనవచ్చు" ననే దాకా వెళ్ళాడు. కంఠస్వరం బలమైందేగాని, అది అదుపుతప్పిన -ఆవేశంలో నిందగా మారిపోయింది. పన్నెండవ శతాబ్దంలో పాల్కురికి సోమన తెలంగాణా నుంచి వీరశైవ కంఠస్వరం వినిపిస్తే మూడువందలేళ్ళ తర్వాత అదే ప్రాంతం నుండి పోతన మళ్ళీ వైదిక స్వరాన్ని వినిపించాడు. పోతన గ్రంథాన్ని

నరాంకితం (రాజాంకితం) చెయ్యడానికి నిరాకరించాడు. .

"ఇమ్మను జేశ్వరాధముల కిచ్చి పురంబులు వాహనంబులున్ సొమ్ములు గొన్ని పుచ్చుకొని సొక్కి శరీరము బాసి కాలు చే సమ్మెట వ్రేటులంబడక సమ్మతి శ్రీహరికిచ్చి చెప్పెనీ

బమ్మెరపోతరాజొకడు భాగవతంబు జగద్ధితంబుగన్" ఒకే కాలంలో ఒక చోట పోతన, మరోచోట అన్నమయ్య రాజులమీద తిరుగుబాటు బావుటా ఎగురవేస్తుంటే, ఇంకొకచోట శ్రీనాధుడు రాజాస్థానాలలో బతుకుతున్నాడు. తనమీద కవిత్వం చెప్పమని కోరిన సాళువ నరసింహ రాయలు గురించి అన్నమయ్య "హరిముకుందుని గొనియాడు నా జిహ్వ నినుగొనియాడనేర దెంతైన" అనగలిగాడు. అంతేగాక "దొడ్డవాడనయ్యేందుకు దొరల కొలువవలెనా?" అని ప్రశ్నించాడు. తన దగ్గర పాటపాడితే పదెకరాల పొలమిస్తానని ఆరించిన రెండవ శరభోజిమహారాజుతో "ధరణీశుల చెలిమొక పదవా?" అన్నాడు త్యాగయ్య. సమకాలీన రాజవ్యవస్థ పట్ల అసహ్యం కలిగిన

"దేహమిచ్చినవాని దీవిరిచంపెడువాడు.

ద్రోహిగాక నేడు దొరయటా... తోడబుట్టిన వాని తొడరి చంపెడువాడు

చూడ దుష్టుడుగాక సుకృతియట" అన్న అన్నమయ్య కంఠమెంత బలమైనదో కదా! ధూర్జటి "రాజుల్మత్తులు వారి సేవ నరకప్రాయంబు" "రాజశబ్దంబు ఛీఛీ! జన్మాంతర మందు నొల్లను" వంటి వాక్యాల్లో తన గొంతును

వినిపించాడు. వేమన

"ప్రభువు కోతియైన ప్రగ్గడల్ పందులు

సైనికుండు పక్క సేన పసులు

ఆధునికసాహిత్యంలో ప్రాచీనసాహిత్యం కన్నా భిన్నంగా బలంగా రచయితలు తమ కంఠస్వరాలను వినిపించారు. కన్యాశుల్క ఆచారాన్ని కందుకూరి 'నరమాంస విక్రయం' అన్నారు. గురజాడ అనేకరకాలుగా భ్రష్టుపట్టి ఉన్న సమాజం గురించి గిరీశంతో "మనవాళ్ళు వొట్టి వెధవాయలోయ్" అనిపించాడు. అంతేకాదు "మొగవాడికైనా ఆడదానికైనా నీతి పుండాలి" అని మధురవాణితో అనిపించాడు. వరకట్న వ్యవస్థ మీద " ఆడపిల్ల నమ్ముకుంటే వొకటీ, మొగపిల్లవాణమ్ముకుంటే వొకటీనా" అని శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రి చురక వేశాడు. కాలంచెల్లిన విశ్వాసాలకు ఆచారాలకు నిలయంగా శ్రీపాద భావించిన అగ్రహారవ్యవస్థ మీద "అగ్రహారం అంటే గడ్డకట్టిన చాదస్తం కదా" అన్నాడు. సకల

ఏస్గులశ్వచయము తెలుకలు పిల్లులు" అని అసమర్థ అరాచక రాచరిక వ్యవస్థను చీల్చిచెండాడాడు.

అసమానతలను స్థిరీకరించడానికి దోహదం చేసిన కర్మసిద్ధాంతం మీద గుర్రం జాషువా

"కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి

స్వార్థలోలురు నాభుక్తి ననుభవింత్రు" అని కొరడా ఝళిపించాడు.

బ్రిటిష్ పాలకుల ఆర్థికదోపిడిని వ్యతిరేకిస్తూ చిలకమర్తి "భరతఖండంబు చక్కని పాడియావు" అంటూ చెప్పిన

NOTES

పద్యంలో సరికొత్త ధిక్కార కంఠస్వరముంది. అదే బ్రిటిష్ ప్రభుత్వం మీద " ఈ సైతాను ప్రభుత నింక సాగనీయరోజు గరిమెళ్ళది మరో జాతీయతా స్ఫూర్తి నిండిన కంఠస్వరం. తెలంగాణాలో నిజాం నిరంకుశత్వం మీద దాశరథి

" అన్న పూరించి శంఖం:

"మా నిజాము రాజు జన్మ జన్మాల బూజు"

"ముసలి నక్కకు రాచరికంబు దక్కునే"

అభ్యుదయ సాహిత్యోద్యమంలో ఎందరో రచయితలు వర్గస్పృహతో అంతర్జాతీయదృష్టితో రచనలు చేశారు.

"కదిలిందొక మహాయాత్ర

కలవారిపై దండయాత్ర

తిండి తిని బ్రతికే

శ్రమజీవుల క్షుధాయాత్ర" (కుందుర్తి ఆంజనేయులు)

"వృద్ధ జగతి సమాధిపై సమధర్మం ప్రభవించును

నిద్దుర చీకటి వెలుపల వేకువ మెళకువ పుట్టును" (సోమసుందర్)

"చెమట బొట్టు రాల్చందే..

శ్రమజీవి నంటే ఎలా?" (సి.నారాయణరెడ్డి)

అభ్యుదయ రచయిత - కవి కంచుకంఠం మ్రోగిన తర్వాతి ఆర్థిక రాజకీయ పరిణామాలతో దిగంబరకవి తన గళం

విప్పాడు.

"మనిషిమీద నమ్మకం పోగొడుతున్న మీరు

దేవుడిమీద ప్రమాణం చేయమంటారెందుకు?" (చెరబండ రాజు)

"సంకుచితత్వాన్ని మనమంతా

సంప్రదాయబద్ధం చేసేసుకున్నాం

కాబట్టే మనకింకా అర్థంకానిది

సర్వమానవ కల్యాణం" (జ్వాలాముఖి)

దిగంబర కవులు సమాజానికి షాక్ ట్రీట్ మెంట్ ఇస్తుండగానే విప్లవ సాహిత్యం మొదలై విప్లవం శంఖం పూరించింది.

"నా అన్నంకోసమే కాదు

అందరి కోసం ఆయుధం అందుకున్నాను" (ఎన్.కె

"నల్లరేగడి దేహాలు వాళ్ళవి నల్లరేగడి దేశాలు వాళ్ళవి

అయినా ఆ నేలలో నెత్తుర్లే కాని నీళ్ళు ప్రవహించవు" (వరవరరావు)

"పాలిండి పోవడాని కున్నట్లు

మనసింకి పోవడానికి

మాత్రలుంటే ఎంతబావుండు" (పాటిబండ్ల రజని అన్నది స్త్రీవాద కంఠస్వరం. .

"మాకిప్పుడు కావలసింది నెత్తుటి రొఖం కాదు

మా చెప్పిన

-యరో'

దాశరథి

సాహిత్య విమర్శ సౌందర్యశాస్త్రం

- మాకేం కావాలో కోరుకునే గొంతుక" (ఎండ్లూరి సుధాకర్) అన్నది దళితవాద కంఠస్వరం. ఇలా నేటి గ్లోబలైజేషన్ దాకా వచ్చిన సకల ఆర్థిక రాజకీయ సాంఘిక సాంస్కృతిక పరిణామానికీ రచయిత ప్రతిస్పందిస్తూ తన కంఠస్వరాన్ని వినిపిస్తూనే ఉన్నాడు. రచయితది నిద్రరాని నిద్రలేని బ్రతుకు, అతనిది నిరంతర మా కన్ను, నిరంతర అసంతృప్త హృదయం. ఎప్పటికప్పుడు అభివృద్ధి కోసం, ఎప్పటికప్పుడు మార్పుకోసం మంచికోసం అతడు కలలు కంటుంటాడు. రచయిత తృప్తిపడితే ప్రగతి ఆగిపోయినట్లే. అందుకే ఆధునిక రచయితది నిరంతరం | సంతృప్తితో రగిలే ధిక్కారకంఠస్వరం, ఆ అసంతృప్తిలో దేశభక్తి ఉంది, ఆ ధిక్కారంలో దేశక్షేమం ఉంది. కంఠస్వరంలో ప్రజాప్రేమ, నిజాయితీ ఉన్నాయి.

NOTES

చేశారు.

తన గళం

రించింది.

చదవవలసిన పుస్తకాలు

1. వెల్చేరు నారాయణరావు : తెలుగులో కవితా విప్లవాల స్వరూపం

2. త్రిపురనేని మధుసూదనరావు: సాహిత్యంలో వస్తు శిల్పాలు:

3. రా.రా: వ్యక్తి స్వాతంత్ర్యం. సామాజిక శ్రేయస్సు

4. ఆర్.ఎస్.సుదర్శనం: సాహిత్యం - నేపథ్యం

5. కె.వి.ఆర్: కవిత్వంలో నిబద్ధత

6. కొలకలూరి ఇనాక్ : ఆధునిక సాహిత్య విమర్శసూత్రం'

క్రింది ప్రశ్నలకు లఘుసమాధానాలు రాయండి.

1. రచయిత - నిబద్ధత

2. రచయిత - నిమగ్నత

3. రచయిత - నిబిడత

4. రచయిత - కంఠస్వరం

క్రింది ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు రాయండి.

1. నిబద్ధత అంటే ఏమిటో నిర్వచించి, అది సాహిత్యకారునికి ఉండాలో వద్దో హేతుబద్ధంగా వాదించండి. **2.** సాహిత్యంలో రచయితల కంఠస్వరానికున్న ప్రాముఖ్యాన్ని వివరించండి,

13. నిబద్ధత, నిమగ్నత, నిబిడతల మధ్యగల సంబంధాన్ని విశ్లేషించండి.

4. మీరు చదివిన సాహిత్యంలో కనిపించే రచయితల నిబద్ధతను పరిచయం చెయ్యండి

5. ఎవరి జీవితాన్ని వాళ్ళే సాహిత్యంగా రాస్తే నిబిడత ఉంటుందనే వాదాన్ని మీరు చదివిన సాహిత్యం ఆధారంగా పరిశీలించండి.

UNIT -1

1.1జానపదవిజ్ఞానం - వర్గీకరణ

ఆచార్యకె.మునిరత్నం

ప్రవేశిక :

అక్షరజ్ఞానంలేనిపల్లెప్రజలుపాడుకునేపాటల్నిలేదాగేయాల్నేజానపదగేయాలుఅంటారు. ఈపదంVolk slied అనేజర్మనుభాషాపదానికిఅనువాదం. Folk song, Folk Literature, Folk Lore అనేఈమూడుమాటలుVolk Slied అనేపదంనుంచేవచ్చాయి.

Folk songs, Folk Literature Folk lore అనేమాటలకుజానపదగేయాలు, జానపదసాహిత్యం. లేదాజానపదసారస్వతం, జానపదవిజ్ఞానంఅనేమాటల్నివాడడంపరిపాటి. కొంతమందిజానపదసాహిత్యం. జానపదవాఙ్మయంఅనేపదాలకుఅభేదాన్నిపాటిస్తారు. అదిసరికాదు. ఎందుకంటేవాఙ్మయశబ్దంసాహిత్యశబ్దంకన్నావిస్తృతమైందికాబట్టి.

జానపదవిజ్ఞానం (Folk Lore) జానపదసంస్కృతి (Folk culture) జానపదజీవనం (Folk life)ఈమూడుపదాలువేరుకావు.
జానపదవిజ్ఞానంఅంటేకేవలంమౌఖికంగాఒకతరంనుంచిమరోతరానికిసంక్రమించేవాగ్రూపసాహిత్యంకాదుఅ నేసంకుచితదృష్టినిపోగొట్టడానికినేడుఅమెరికాలోకొంతమందివిద్వాంసులుజానపదజీవనంఅనేపదాన్నివా డుతున్నారు. ఎందుకంటేమానవజీవితమంతవిస్తృతమైనపరిధిజానపదవిజ్ఞానానికిఉందికాబట్టి.

ఒకప్పుడుజానపదసాహిత్యమంటేకేవలంపల్లెపదాలుమాత్రమే.
జానపదవిజ్ఞానాన్నికూడాకొందరుజానపదవాఙ్మయానికిపర్యాయపదంగావాడడంజరిగింది.
జానపదవిజ్ఞాంఅనేమాటనిఇంగ్లీషులోని'ఫోక్లోరోకుసమానార్థకంగాతెలుగులోమనంవాడుతున్నాం. 'ఫోక్' ర్' అనేపదాన్నిమొట్టమొదటడబ్ల్యు.జె.థాంస్(W.J.Thoms) 1846 లోరూపొందించాడు. ది'అథనీయం' అనేపత్రికకురాసినఒకఉత్తరంPopular antiquities and popular Literature అనేమాటలకుబదులుగా'ఫోక్లోర్' పదాన్నివాడమనిథాంస్సూచించాడు. అంతేకాదుదానిఅర్థాన్నికూడాకొంతవివరించాడు.
జానపదులకుసంబంధించినఆచారాలు, నమ్మకాలు, కథాగేయాలు, సామెతలుమొదలైనవిజ్ఞానమే'ఫోక్లోర్' అనిథాంసెప్పాడు. 'ఫోక్లోర్లోనిఫోక్కుగురించినచర్చలునేటికీజరుగుతూనేఉన్నాయి. జానపదవిజ్ఞానంలోను, జానపదగీతంలోనుఉండేజానపదంఏమిటిఅనేదితెలుసుకుందాం.

నిర్వచనాలు :

FolkLore అనేమాటకు'మరియాలీకూర్చిన "Standard Dictionary of Folk Lore Mythology and Legend"నిఘంటువులో 21 మందిపండితులుచేసినవివిధనిర్వచనాలున్నాయి. Folk అంటేజానపదులులోర అంటేవిజ్ఞానంFolk Lore అంటేజానపదవిజ్ఞానంఅనినిర్వచించారు.

సంస్కృతాంగ్లనిఘంటుకారుడైనమోనియ్వలియంస్టానపదశబ్దానికిCommunity, netion,

people,inhabitedcountryఅనేఅర్థాల్నిఇచ్చాడు. కన్నడాంగ్లనిఘంటుకర్తఅయిన'కిట్టల్జానపదశబ్దానికిa community nation, people an inhabited country అనేఅర్థాల్నిఇచ్చాడు. 'జానపద' శబ్దానికిan inhabited country, a peasant, a rustic అనేఅర్థాల్నిఇచ్చాడు.జానపదంఅంటేపట్టణానికిభిన్నమైందని, జానపదుడుఅంటేనాగరికుడికిభిన్నమైనవాడనిఅర్థమౌతుంది. ఫోక్లోర్పదాన్నిమొట్టమొదటవాడినడబ్ల్యు.జె. థాంస్కూడాఫోక్అంటేనిరక్షరకుకులైనజనులుఅనేఅభిప్రాయాన్నితెలియజేశాడు.
థాంస్అభిప్రాయాన్నిఅంగీకరిస్తేఅక్షరజ్ఞానంలేనిపల్లెటూరివారికిసంబంధించినవిషయాలుజానపదవిజ్ఞానమ నిచెప్పవచ్చు.

ప్రసిద్ధజానపదవిద్వాంసుడైనఅలన్డండెస్(AlanDundes)
జానపదులుకేవలంగ్రామవాసులేకానవసరంలేదు.
నగరాల్లోకూడాఅలాంటిమనస్తత్వంఉన్నవాళ్ళుఉండవచ్చనిపోక్కభ్దాన్నివివరిస్తూచెప్పాడు.

అంతేకాదుఫోకొనునిర్వచిస్తూసమానధర్మాలుకలిగినఏజనసమూహాన్నయినాజానపదులనిపిలవచ్చుఅన్నాడు. సమానధర్మంఅంటేఒకేజాతికి, మతానికి. వృత్తికిసంబంధించినవాళ్ళుకావచ్చుఅనిచెప్పాడు.

జానపదచిత్తవృత్తిఫలితంగాఅవతరించినవిషయాలుసంప్రదాయాన్నిగడించుకుంటేనేఅదిజానపదవిజ్ఞానంఅవుతుంది. ఈసంప్రదాయంఅనేదిప్రసారంవల్లలభిస్తుంది.
ఒకతరంనుంచిమరోతరానికిప్రసారంమౌఖికంగాగానీ, అలవాట్లువల్లగానీ, పరోక్షంగాగానీజరుగవచ్చు.
గేయాలుకథలుమొదలైనవిమౌఖికంగా, వృత్తులు, కళలుమొదలైనవిఅభ్యాసంవల్లప్రసారంఅవుతాయి.
చిత్రకళ, శిల్పంమొదలైనవాటినిచూచినేర్చుకోవచ్చు. ఇదిపరోక్షప్రసారం. ప్రసారం,
సంప్రదాయంఉన్నఈజానపదవిజ్ఞానంవివిధపాఠాల్నికలిగిఉంటుంది. మొత్తంమీద
"జానపదమనస్తత్వంకలిగినజనసమూహంలోసాంప్రదాయకంగాగానీ, మౌఖికంగాగానీ,
అభ్యాసంవల్లగానీపరోక్షంగాగానీప్రసారంపొందేవివిధపాఠాలుకలిగిన.
సంస్కృతీసంబంధమైనవిషయాల్నిజానపదవిజ్ఞానంఅనవచ్చు" అనిఆర్.వి.యస్. సుందరంనిర్వచించాడు.
ఇది "those materials in culture that circulate traditionally among members of any group in different versions, whether in oral from or by means of customary example"అనిబ్రున్‌వండెర్‌పిప్పిననిర్వచనానికిదగ్గరగాఉంది.
జానపదవిజ్ఞానానికిసంబంధించిననిర్వచనాల్లోబ్రున్వాండెర్‌పిప్పిననిర్వచనంఅత్యంతసమంజసంగాకన్పిస్తుంది.

జానపదవిజ్ఞానంసంస్కృతిలోని,జీవితంలోనిఅన్నివిషయాల్నితనలోఇముడ్చుకోగలిగినంతవిశాలమైంది.కాబట్టిదాన్నినిర్వచించడంచాలాకష్టంతోకూడుకున్నపని.
అందువల్లేఅలడండస్ఒకపట్టినిరాసిఅందులోఉండేవేజానపదవిజ్ఞానంఅనిచెప్పిఊరకున్నాడు.

వర్గీకరణ :

ఏశాస్త్రాన్నిఅయినాచక్కగాఅధ్యయనంచేయాలంటేదాన్నివిశ్లేషించివర్గీకరించాలి.
అప్పుడేజానపదవిజ్ఞానస్వరూపస్వభావాలుబాగాఅర్థమౌతాయి. జానపదవిజ్ఞానంలోవాగ్రూపజానపదవిజ్ఞానం (Varbal Folk Lore) వాగ్రూపేతరజానపదవిజ్ఞానం (nonverbal folklore) అనేరెండువిభాగాలున్నాయి.
మౌఖికంగావెలువడేదిమొదటివిభాగానికిచెందుతుంది. నమ్మకాలు, ఆచారాలు, దుస్తులు, అలంకారాలు,
ప్రదర్శనకళలుమొదలైనవిరెండోవిభాగానికి చెందుతాయి.

ఇంతవిశాలమైనజానపదవిజ్ఞానాన్నిRichard M. Dorson పండితుడుFolk loreand Folk Life'అనేవ్యాససంపుటికిరాసినపరిచయంలోస్థూలంగానాలుగుశీర్షికలకిందఇలావర్గీకరించాడు.

1. **మౌఖికసారస్వతం(oral Literature):**అంటేముఖోద్ధతంగావెలువడేపాట, మాట,
పలుకుమొదలైనవి. ఇందులోజానపదగేయాలు, కథాగేయాలు, జానపదపురాణాలు,
ఇతిహ్యాలుగద్యరూపంలోలేదావనచరూపంలోఉండేకథలు, సామెతలు, పొడుపుకథలు, మాండలికాలు,
నుడికారాలు, తిట్లు, ఒట్లుమొదలైనవిచేరుతాయి. ముఖోద్ధతమైందంతావాగ్రూపంలోలేకపోవచ్చు.
ఆశ్చర్యార్థకాలు, సంబోధనలు, మెచ్చుకోళ్ళఅరుపులు, కేకలు, సంజ్ఞలుపిలుపులు, మచ్చికకూతలు,
శోకాలాపాలుమొదలైనవిసాంప్రదాయబలంలోవ్యక్తిత్వంసంపాదించుకొన్నవికూడాఇందులోచేరుతాయి.

2. **సాంఘికజానపదఆచారాలు (social Folk customs) :**పుట్టుక, వివాహంపురుడు,
మరణంమొదలైనవాటికిసంబంధించినఆచారాలు, కుటుంబసంబంధబాంధవ్యాలు, పండుగలు,
వేడుకలువినోదాలు, ఆటలు, ప్రభలు, మంత్రతంత్రాలు, మందులుమాయలు, కట్టుబోతువిద్యలు,
దిగదుడుపులుదిష్టితీయడం, దానధర్మాలు, పూజలు, విశ్వాసాలు, శకునాలు, పందాలు, భూతవైద్యం,
మూలికావైద్యం, రాక్షసవైద్యంతీర్థాలు, విభూతి, మతం, మొదలైనవిఈవిభాగంలోచేరుతాయి.

3. వస్తుసంస్కృతి (Material culture)
:భౌతికజీవితానికిసంబంధించినఅన్నివస్తువులుఇందులోచేరుతాయి. వివిధరకాలైనవృత్తులు,
కుటీరపరిశ్రమలకుసంబంధించిననేర్పు. వంటలువార్పులు, పానీయాలకుసంబంధితపాకకళ,
నిర్మాణవాస్తువిజ్ఞానం, నేతఅల్లిక, కుట్టుపని, వ్యవసాయపద్ధతులు, వివిధవృత్తులసాధనాలు, వస్తువాహనాలు,

అలంకరణలు, ఆభరణాలు, పూజాసామగ్రి, విగ్రహాలు, ముగ్గులు, మాలాకారవిద్యజలచర, భూచర, ఖేచరాలవేట, మొదలైనవాటినిఈవిభాగంలోచేరుతాయి.

4. జానపదప్రదర్శనకళలు (**Performing folk Arts) :**వైయక్తిక -బృందనృత్యాలు, గాత్రసంగీతం, వాద్యసంగీతం, తోలుబొమ్మలాటలు, బుట్టబొమ్మలాటలు, యక్షగానాలు, విధినాటకాలు, గొల్లభాగవతాలు, చిందుభాగవతాలు, కొరవంజులు, భజనలు, పగటివేషాలు, పులివేషాలు, భంగిమలు. కోలాటం, గారడివిద్యలు, మోడి, గుర్రపునృత్యాలుమొదలైనప్రదర్శనకుయోగ్యమైనకళలన్నీఇందులోచేరుతాయి.

డార్సన్చేసినపైవిభజనస్థూలంగాఉన్నాశాస్త్రీయంగాఉంది.
అయినాకొన్నిశాఖలవిషయంలోఅతివ్యాప్తి, అవ్యాప్తిలేకపోలేదు. ఉదాహరణకుసంజ్ఞలు, భంగిమలులాంటివిఏవిభాగంకిందచేర్చాలన్నదిసమస్య. జానపదకళల్లోచేరాల్సినశిల్పం, చిత్రకళమొదలైనవివస్తుసంస్కృతిలోచేరాయి.
మొత్తంమీదజానపదవిజ్ఞానానికిసంబంధించినస్థూలవిభజనలోడార్సన్వర్గీకరణమేసమంజసంగాఉంది.

ఇంతవిస్తృతమైనజానపదవిజ్ఞానాన్నిR.S.Boggs
పండితుడుశాస్త్రీయపద్ధతులపైసూక్ష్మాతిసూక్ష్మవిశ్లేషణచేశాడు.
జానపదవిజ్ఞానాన్నిసమగ్రంగాఅధ్యయనంచేయడానికిఈసూక్ష్మవిభజనఎంతగానోఉపకరిస్తుంది. ఆర్.ఎస్. బాగ్స్విభజనసారాంశాన్నిఆర్.వి.యస్సుందరంగారుతనజానపదసాహిత్యస్వరూపంఅనేగ్రంధంలోఇలాచెప్పాడు.

జానపదవిజ్ఞానంలోనిముఖ్యవిభాగాల్నిgroup
అనేపేరుతోవిభజించినబాగ్స్వాటికిగుర్తులుగాఇంగ్లీషులోనిABCD అనేపెద్దఅక్షరాల్లోసూచించాడు.
జానపదవిజ్ఞానంలోబాగ్స్వాకారంఈక్రిందిgroups ఉన్నాయి.

A. General Folk Lore (**సాధారణజానపదవిజ్ఞానం)**
B. Prose Narrative (**గద్యాఖ్యానం)**
C. Ballad (**కథాగేయం)** song (**గేయం)** Dance (**నృత్యం)** Game (**ఆట)** music (**సంగీతం)** verse(**గద్యం)** D. Drama (**నాటకం)**
F. Custom (ఆచారం) Festival (ఉత్సవం)
G.Geography (భూగోళం)
L. Language (భాష)
M. Art (**కళ)** Craft (**చేతిపనులు)**Architecutre(**వాస్తువు)**
N. Food (ఆహారం) Drink (పానీయం)
P. Belief (**నమ్మకం)**
S. Speech (**వాక్కు)** V. Proverb (**సామెత)**
W.Riddle (పొడుపుకథ)

పైగణాల్లోఒక్కొక్కదాన్నిమళ్లీబాగ్స్వాన్నివర్గాలు (categories) **గావిభజించాడు. ఉదాహరణకు**B **గణంగద్యాఖ్యానాన్నిమూడువర్గాలుగాచేశాడు.** B 200 Myther (**పురాణం)** B. 400 Legend (**ఐతిహ్యం)** B. 600 Tale (**కథ) ఈవర్గాల్నిబాగ్స్వాందల్లోచెప్పాడుఈమూడువర్గాలలోమళ్ళీ**Types (**మాదిరులు)గామాదిరుల్నిమళ్ళీ**Forms (**పక్రియలు)గాప్రక్రియల్ని**Division (**విభాగాలు)గా - విభాగాల్ని**Subdivisions (**ఉపవిభాగాలు)గావిభజించాడు.**
ఇలాంటివిశ్లేషణావిధానంవల్లఎలాంటిసూక్ష్మాంశాన్నైనాగుర్తించిసులభంగావింగడించవచ్చు.

జానపదవిజ్ఞానాన్నిఇలావిభజించడంవల్లరెండుప్రయోజనాలుకన్పిస్తాయి.
1.ప్రపంచంలోనిజానపదవిజ్ఞానంఅదిఏదేశానికి,
ఏభాషకుసంబంధించిందైనాశాస్త్రీయంగావిశ్లేషించడానికివీలుఅవుతుంది.
2. జానపదవిజ్ఞానంలోఏఏఅంశాలుంటాయోవాటిస్వరూపస్వభావాలుతెలుస్తాయి.

పెద్దప్రశ్నలు :
1. జానపదవిజ్ఞానాన్నివర్గీకరించివివరించండి.

(లేదా)

2.జానపదవిజ్ఞానాన్నినిర్వచించి, అందులోనిప్రధానభాగాల్నితెలియజేయండి

(లేదా)

3.జానపదవిజ్ఞానంఅందులోనిశాఖల్నితెలియజేయండి.

1.2. జానపదవిజ్ఞానం - ప్రయోజనాలు

ఆచార్య. కె. మునిరత్నం.

ఉద్దేశ్యం :

ప్రాచీనకాలంలోనివిభిన్నజాతులకుసంబంధించినసంస్కృతివికాసాల్నిగుర్తించడంలోనూ, వాళ్ళఆచారవ్యవహారాల్ని,సంప్రదాయల్ని, నమ్మకాల్ని, కళల్ని, సాహిత్యస్వరూపాన్నిగమనించడంలోనూతోడ్పడేసామగ్రిమనకురెండురకాలుగాదొరుకుతుంది. 1. తరతరాలనుంచిగ్రంథస్థంకాకుండాఉన్నమౌఖికసంప్రదాయం 2. నాగరికతసంప్రదాయానికిలోనైగ్రంథస్థంగామారినవిజ్ఞానం. మొదటిది Flok lore. రెండోది Booklore.

గ్రంథస్థవిజ్ఞానంఆధారంగాప్రాచీనమానవచరిత్రను, జీవనవిధానాన్ని, సంస్కృతినితెలుసుకోవడంకష్టం. వీటిసమగ్రస్వరూపాన్నితెలుసుకోవాలంటేసంస్కృతిలోనిభాగమైనజానపదవిజ్ఞానంఅధ్యయనం (Folklore study) అత్యంతఅవసరం.

పాశ్చాత్యదేశాల్లోజానపదవిజ్ఞానానికిసంబంధించినకృషి 18వశతాబ్దిచివరిభాగంనుంచిజరుగుతూఉంది. ఆంధ్రదేశంలోమాత్రం 20వశతాబ్దంప్రారంభంనుంచేక్రమక్రమంగాసాగుతూ. 1950 తర్వాతపరిశోధనావిషయంగాకొంతవేగాన్నిపుంజుకొనింది. 1972 తర్వాతజానపదవిజ్ఞానంఒకప్రత్యేకశాఖగారూపొంది, ఆంధ్రదేశంలోనిఅన్నివిశ్వవిద్యాలయల్లోనూబోధన, పరిశోధనవేగంగాసాగుతూఉంది. ఇప్పటివరకుజానపదవిజ్ఞానానికిసంబంధించిపాశ్చాత్యదేశాల్లోనూ, మనదేశంలోనూచాలావరకుపరిశోధనలుజరిగాయి. జరుగుతూఉన్నాయి. ఇంకాజరగాల్సింది. చాలాఉంది. జరిగినపరిశోధనలఆధారంగావాటిప్రయోజనాల్నితెలియజెప్పడమేప్రస్తుతపాఠంప్రధానఉద్దేశ్యం.

ప్రయోజనాలు :

జనజీవనంలోజానపదవిజ్ఞానంవహించేపాత్రఎలాంటిదోతెలుసుకుందాం. జానపదవిజ్ఞానాన్నిప్రయోజనాత్మకదృష్టిలోచూచేవాళ్ళుప్రకార్యాత్మకసిద్ధాంతం (Functional theory) అనేదాన్నిప్రతిపాదించారు. అమెరికాలోనిసాంస్కృతికమానవశాస్త్రజ్ఞులువిద్యారహితసమాజాల్లోసాంస్కృతికవిషయాలప్రయోజనంమీదఎక్కువకృషిచేస్తున్నారు.

జునిపురాణాశాస్త్రాన్ని (Zuni mythology) గురించిపరిశోధనలుచేసిన'బెనడిక్ట్ '(Benadict)అనేవిద్వాంసురాలుజానపదవిజ్ఞానంఅనేకసందర్భాల్లోసాంస్కృతికనియమావళినికూడాఉల్లంఘిస్తుందనిఅభిప్రాయపడింది. జానపదప్రక్రియప్రయోజనాల్నిగురించివిస్తృతమైనఅధ్యయనంచేసినవాడు 'విలియంబేస్కమ్ (William Bascom). ఆయనఅభిప్రాయంప్రకారంజానపదప్రక్రియలుప్రకార్యాత్మకసమాజంసృష్టించేవికాబట్టిఅవిసంచలనాత్మకంగాఉంటాయిగానీనిశ్చలంగాఉండవు. ఒక్కొక్కజానపదప్రక్రియకుఏదోఒకనిర్దిష్టప్రయోజనమేకాకుండాఇంకాకొన్నిఉపప్రయోజనాలుఉంటాయి. జానపదగేయాలు, కథాగేయాలు, కథలు, సామెతలు, పొడుపుకథలు, జానపదులపండుగలు, ఉత్సవాలు,

నమ్మకాలు, పలుకుబళ్ళుచిత్రకళ, ప్రదర్శనకళలు,
శిల్పంవైద్యంమొదలైనవాటికినిర్దిష్టమైనప్రయోజనాలుఉన్నాయి.

ఇటీవలజానపదసిద్ధాంతాల్లోవైచారికాత్మకసిద్ధాంతం (Idealogical theory) ఒకటి.
ఇదిఒకరాజకీయసిద్ధాంతం.
రాజకీయపరంగాజానపదవిజ్ఞానాన్నిఉపయోగించుకోవడంహిట్లర్కాలంనుంచిమొదలైంది.
అదేవిధంగాసోవియట్రష్యా.
కమ్యూనిజాన్నిప్రచారంచేయడానికిజానపదవిజ్ఞానాన్నిఒకశక్తిమంతమైనసాధనంగాభావించింది. 'సోకోలోవ్'
జానపదవిజ్ఞానాన్నిగురించిరాస్తూఅదివర్గసంఘర్షణకుఒకఆయుధంలాంటిదనిచెప్పాడు.
నేడుఆంధ్రదేశంలోకూడాజానపదప్రక్రియల్నిఅనేకఉద్యమాల్లోఉపయోగిస్తున్నారు.
ఉదాహరణకుబుర్రకథల్ని, ఒగ్గుకథల్నిరాజకీయపార్టీలు,
పార్టీప్రచారానికిఉపయోగించుకోవడంగమనించతగింది.

పైచెప్పినప్రయోజనాలేకాకుండాజానపదవిజ్ఞానఅధ్యయనంవల్లపలుప్రయోజనాల్నిగమనించవచ్చు
.

జానపదవిజ్ఞానంజానపదులకుఉల్లాసాన్ని, ఆనందాన్నికల్గిస్తుంది. గేయాలు, కథాగేయాలు,
కథలుమొదలైనసాహిత్యప్రక్రియలుమనకెంతోఆహ్లాదాన్నికల్గిస్తాయి. ఉదాహరణకుపనిపాటల్నితీసుకుందాం.
ఇవిశ్రమనుతగ్గించిఉల్లాసంగాఉండడానికిఉపయోగపడతాయి.
బాంధవ్యగీతాల్నిలేదాకౌటుంబికగీతాల్నిపరిశీలిస్తేకుటుంబంలోనివివిధవ్యక్తులమధ్యఉండేసంబంధబాంధవ్య
వ్యాల్ని, ఆత్మీయఅనగాతెలుసుకోవచ్చు. పిల్లల్నిఆటపాటలవల్లదైహికవ్యాయామం,
వినోదమేకాకుండామానసికవ్యామామంకూడాలభిస్తుంది. లాలిపాటలు,
జోలపాటలుపిల్లల్నినిద్రబుచ్చడానికిఉపయోగపడుతాయి. వేడుకపాటలవల్లఆనందం,
1.2. పారస్పతం

1.3 సాహిత్యం

1.4 అధ్యయన విధానం 1.4.1 కాలానుగుణం

1.4.2. చారిత్రకం

1.4.3 తులనాత్మకం. 1.3 యుగ విభజన

1.5.1 కవుల పరంగా 1.5.2 కవితాపోషకుల పరంగా

1.5.3 కావ్యప్రక్రియ పరంగా

1.6 మాదిరి ప్రశ్నలు

1.7. ఆధార గ్రంధాలు

1.1 తెలుగు సాహిత్య సంపద అనంతంగా ఉంది. అది తరగని గవి, సాహిత్యాన్నే వాఙ్మయం, సారస్వతం అని కూడా అంటారు. స్థూలంగా ఒకటే అనిపించినా సూక్ష్మంగా కొంత భేదం ఉంది.

వాఙ్మయం: వాక్ శబ్దానికి మయట్ ప్రత్యయం చేరితే వాఙ్మయం అవుతుంది. మయట్ అనే సంస్కృత ప్రత్యయానికి వికారము అని అర్థం. అంటే ప్రకారము అని అర్థం. అమ్మ అనే మాట నేర్పిన వాటి నుంచి మాట పాట రాత -

కూత(రాగం). అంతా వాఙ్మయమే. మనం మాట్లాడే ప్రతి మాట సంభాషణ ప్రతి రాత ప్రతి రాగం అంతా వాఙ్మయమే. ఇది రెండు రకాలు

1. శాస్త్ర వాఙ్మయము

2. కావ్య వాఙ్మయము

1. శాస్త్ర వాఙ్మయం: శాస్త్ర వాఙ్మయమంటే సకల శాస్త్రాలు ఈ కోవలోకి వస్తాయి. వైద్య, విజ్ఞాన శాస్త్రాలు ఒక భాగం. సాహిత్య విద్యార్థికి వ్యాకరణ, మీమాంస, తర్క, అలంకార మొదలయిన శాస్త్ర చర్చలన్నీ ఈ పరిధిలోకి వస్తాయి. ఐతే అతి కొద్ది మందికి మాత్రమే ఈ శాస్త్ర విషయావగాహన ఉంటుంది. అందువల్ల ఒక పరిధికి లోబడి ఈ అధ్యయనం జరుగుతుంది.

2. కావ్య వాఙ్మయం: కావ్యం సర్వకాలాలకు చెందినది. అది సార్వజనీనము. ఇది హృదయానందం కలిగిస్తుంది. భావ జగతి,ఊహాలోక ప్రవృత్తి కొంత దోహదకారి. అలంకారికులు కావ్యాన్ని చక్కగా నిర్వచనం చేశారు.

- ఇష్టార్థ వ్యవచ్ఛిన్నా పదావళి కావ్యమ్ - దండి (కావ్యాదర్శనము)

- వాక్యం రసాత్మకం కావ్యమ్ - విశ్వనాథుకు (సాహిత్యదర్వణము)

- రమణీయార్థ ప్రతిపాదకు కల్ల కావ్యమ్ - జగన్నాథుడు (రస గంగాధరము)

- శబ్ద సహిత కావ్యం - భామహుడు (కావ్యాలంకారము)

అందంగా అక్షరాలు రచించినంతమాత్రాన వాఙ్మయం కాదు. మత విషయాలు చారిత్రక గ్రంధాలు వాఙ్మయంలోకి వస్తాయా. అంటే వాటికి కొంత రసము - అలంకారిక విధానం కావాలి. అది అంతా సాధారణ వాఙ్మయం. రామాయణం ఒక రాజ కుటుంబ చరిత్ర, భారతం ఒక రాజ వంశ చరిత్ర అందువల్ల కావ్య వాఙ్మయంలోకి వస్తాయి. తెలుగు సాహిత్యంలో శివకవుల గాధలు, ప్రబంధ కవుల కావ్యాలు, జానపద సాహిత్య గ్రంధస్తమైనదంతా కావ్య వాఙ్మయంలోకే వస్తాయి. అందువల్ల కావ్య సముదాయమంతా వాఙ్మయంలోకి వస్తుంది.

1.2 సారస్వతం:

నాఙ్మయ శబ్దం లాగా సారస్వతమనే పదం విస్తృతం కాదు. ఇది సామాన్యవాచి, సరస్వతీ సంబంధమైనది సారస్వతం,

-“బ్రహ్మా భారతీ భాషా గీర్వాణ్వాణి సరస్వతి". అమరము.

- దేవీం వాత ముపాసహితేహి బహుముఃసారంతు సారస్వతామ్- చాటు శ్లోకం అలంకారకొస్తుభము కువలయానందము.

-సారస్వత ప్రక్రియాఃకావ్య నాటకారి వాఙ్మయ విశేషాఃరత్నాపణము కుమార సోమ వీధి ప్రాచీన సాహిత్యంలో కావ్య నాటకాదులన్నీ సారస్వతాలుగానే స్వీకరించారు. వాఙ్మయం- సారస్వత పదాలు ఒకే అర్థంలో వినిమయం చేశారు. తెలుగు భారతములో కూడ ఎఱ్ఱనార్యుడు.

ఎఱ్ఱనార్యుండు సకలలోకైక విదితు

డయిన నన్నయ భట్ట మహా కవీంద్రు

సరస సారస్వతాంశ ప్రశస్తి దన్ను

జెందుటయు సాధుజన హర్ష సిద్ధిగోరి

అని ఎఱ్ఱన ఆరణ్యపర్వంలో తెలిపాడు. 'సరస సారస్వతాంశ ప్రశస్తి' అని కావ్యపరంగా వివరించాడు. దీనిని బట్టి సారస్వత శబ్దం.వాఙ్మయానికి పర్యాయపరంగా వాడినట్టే చెప్పవచ్చు

1.3 సాహిత్యం:

సాహిత్య శబ్దము కావ్య గ్రంధాలన్నింటికి వర్తిస్తుంది. వేదపురాణ శాస్త్రాల కన్నా కావ్యం ఉత్తమమైనది. అందుకే తెలుగు కావ్యాల చరిత్రే సాహిత్య చరిత్ర అంటారు.

"హితేన సహితం సాహిత్యం అంటే హితము కూర్చేది, మేలు కలిగించేది..

శబ్దార్థయో ర్యథావత్ సహభావేన విద్యా సాహిత్య విద్యా రాజశేఖరుడు - కావ్యమీమాంస శబ్దార్థముల సహభావమే సాహిత్యం "సహితం రస సంయుక్తం తదేవ సాహిత్యం - రసముతో కూడినదే సాహిత్యము. సహితయోరావస్య

సాహిత్యం" హితము, కోరేది సాహిత్యము " సంగీత మపి సాహిత్యం - సరస్వతాः స్తనద్వయమ్ ఏకమా పాత మధుర మన్యదా లోచనామృతమ్ "

అని ప్రసిద్ధ చాటు శ్లోకం తెలియజేస్తుంది...

ఒక నాడు వ్యాకరణం, తర్కం, తదితర శాస్త్రాలన్నీ సాహిత్యపరంగానే ప్రయోగించిన కాలక్రమంలో కరపత్రం మొదలు వార్తా పత్రిక వరకూ, రామాయణం, భారతం భాగవతం, బైబిలు, ఖురాను తదితర సాహిత్యంతో పాటు కావ్యలన్నీ సాహిత్యంగానే జరిగణించవచ్చు. ఎందుకంటే అన్నీ ప్రజాహితమైనవి గనుక. విశ్వ శ్రేయస్సును కోరే హితమైన ప్రతి వాక్కూ సాహిత్యమే. వాఙ్మయ - సారస్వత - సాహిత్యాలన్నీ కలిపి కావ్య సామాన్య వాచిగా పేర్కొంటే దీన్నే ఇంగ్లీషులో 'లిటరేచర్' అంటున్నాం. ఇది అనుభూతి, ఆవేశం, ఆలోచన, జీవిత విధానం అభివ్యక్తీకరించేదని సాధారణ ప్రయోగం, సమాజానికి ప్రతిబింబం సాహిత్యం: మానవ జీవితం స్పష్టం చేసి అర్థంలో రూపుతుంది. ఒక కావ్యం చదివినపుడు మనలోని మంచి చెడ్డలు తెలుపుతుంది. కనుక చెరు వదిలి సన్మార్గ వర్తనానికి దారి తెలుసుకోగలిగితే వాఙ్మయ సిద్ధి కలిగినట్టే..

1.4 అధ్యయన విధానం:

సాహిత్యమంతా అధ్యయనం చేయడానికి ఒక క్రమం ఏర్పాటయితే పాఠకునికి సమయం కలిసి వస్తుంది. ఒక మార్గం కలుగుతుంది. అందులో క్లిష్టత తొలగుతుంది. దీని కోసం ఈ అధ్యయనంలో మూడు విభాగాలున్నాయి.

1. కాలానుగుణం 2. చారిత్రకం

3. తులనాత్మకం

1.4.1 కాలానగుణం: 'కవనీయం కావ్యం' వర్ణింపదగినది కావ్యం, కవుల జీవిత కాలానుగుణంగా అధ్యయనం చేయడం ఒక పద్ధతి. ఆయా కవుల కాలానుగుణంగా ఒక క్రమంలో చదవడం. ఒకే కాలంలో రచన చేసిన కవులలో ఉత్తమ శ్రేణి కవులను ఒక క్రమం చేయవచ్చు. ఒకే కవి కావ్యాలు రచనాక్రమంలో పఠించడం ఒక పద్ధతి. ఒక కవి తొలి కావ్యం కన్నా మలి కావ్యం రసవత్కావ్యం కావచ్చు. తొలి కవి కన్నా మలి కవిలో అద్భుత కావ్య రచనా సౌందర్యము కన్పించవచ్చు. కాలానుగుణంగా చదివినట్లయితే ఆయా

కాలాల్లోని సామాజిక జీవన స్థితి. అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన పరిస్థితి తెలుస్తుంది.

1.4.2 చారిత్రకం: చరిత్ర అనే శబ్దం ప్రాచీనమైనది. చరిత్ర వాస్తవానికి దర్శణం, చరిత్రకు శాసనాలు, నాణాలు, పురావస్తు సంపద మొదలయినవి ఆధారాలు. ఐతే సాహిత్యంలో ప్రతి జాతి చరిత్ర, జీవనస్థితి, ఆచారాలు, సంప్రదాయాలు, ఆర్థిక రాజకీయ సంబంధాలు అన్నీ శాసనాల ద్వారా తెలుసుకోవచ్చు. కావ్యాల్లో ఉన్న అవతారికలు, ఆశ్వాసాంత గద్యలు కవుల చరిత్రకు ఆధారాలు. కావ్యాల్లోని భాషా పదాల ద్వారా అన్యదేశ భాషల సంసర్గం వల్ల ఆనాటి సామాజిక చరిత్ర అవగాహన కలుగుతుంది. అంటే కవి ఆ కాలంలోని భాషా పదాలను ఉపయోగించుకున్న తీరు చారిత్రక అధ్యయనానికి దోహదకారి అవుతుంది.

1.4.3 తులనాత్మకం: తుల అంటే త్రాసు పోలిక: ఒక దానితో మరొకటి పోల్చి చూసేదే తులనాత్మక అధ్యయనం అవుతుంది.ఇది ఒకే కాలంలోని కవుల రచనలు, ఆయా కాలాల్లోని కవుల రచనలు మూలము - అనువాదంలోని భేద సాదృశ్యాలు గలకావ్యాలు ఈ కోవలోకి వస్తాయి. అదే విధంగా భారతీయ సాహిత్యం ఇతర సోదర భాషా సాహిత్యంతోను, ఇతర దేశ భాషలతోనూతులనాత్మక అధ్యయనం చేసినప్పుడు ఆయా కాలాల్లోనూ, ఇతర కాలాల్లోనూ దేశ దేశాల్లోని సాహిత్య సాంస్కృతిక కళా సంపదను బేరీజు వేయవచ్చు. దీని వల్ల విశ్వ వాప్తమైన సాహిత్య సంపదను ఒక పద్ధతి ప్రకారం అవగాహన చేసుకోవచ్చు.

I.5 యుగ విభజనః

యుగమంటే కొన్ని విశిష్ట సమాన ధర్మాలున్న ఒక కాలపరిమితి. ఆయా కాలాల్లో సమాజంలోని మార్పుల మూలంగా యుగ విభజన ఏర్పడుతుంది. సాహిత్య చరిత్ర అధ్యయనంలో యుగ విభజనను మూడు విధాలుగా వర్గీకరించవచ్చు.

1. కవుల పరంగా

2. కవితా పోషకుల పరంగా

3. కావ్య ప్రక్రియల పరంగా

1.5.1 కవుల పరంగా: కవుల జీవిత క్రమానుగుణంగా ఈ అధ్యయనం చేయవచ్చు. కందుకూరి వీరేశలింగం 'ఆంధ్ర కవుల చరిత్రలో ఈ క్రింది విధంగా యుగ విభజన చేశారు.

ప్రాచీన యుగ కవులు క్రీ.శ. 1100 - 1500

మధ్యయుగ కవులు క్రీ.శ. 1500 - 1650)

ఆధునిక కవులు క్రీ.శ. 1650 - 1900

ఇది కేవలం కాలానుగుణంగా చేసిన విభజను:

1.5.2 కవితా పోషకుల పరంగా సాహిత్య పోషణ సామాన్యుడు చేయలేడు. అది రాజుల పరంగానో, సాహిత్యాభిమానులయిన స్థితిమంతుల ద్వారానో జరగాలి. ఆరుద్ర సమగ్ర ఆంధ్ర సాహిత్యంలో చేసిన విభజన 14 యుగాలుగా ఉంది.

1. ఆదిన చాళుక్య యుగం-	క్రీ.శ. 12వ శతాబ్ది వరకు
2. కాకతీయ యుగం	క్రీ.శ. 1200 - 1290
3. పద్మనాయక యుగం	క్రీ.శ. 1 300 135
4. రెడ్డిరాజుల యుగం	క్రీ.శ. 1375 - 1450
5. గజపతుల యుగం	పై కాలానికి అనుబంధం
6. తొలి రాయల యుగం	క్రీ.శ. 1450 - 1500
7. మలి రాయల యుగం	క్రీ.శ. 1500 - 1550
8. నవాబుల యుగం	క్రీ.శ.. 1550 - 1600
9. అరవీటి రాజుల యుగం	16వ శతాబ్ది నాల్గవ పాదం
10. నాయక రాజుల యుగం	క్రీ.శ. 1600 - 1670
11. కడపటి రాజుల యుగం	క్రీ.శ. 1670 - 1750
12. కుంపిణీ యుగం	క్రీ.శ. 1750 - 1850

13. జమిందారీ యుగం క్రీ.శ. 1850 - 1900

14. ఆధునిక యుగం క్రీ.శ. 1900 నుండి

ఈ యుగ విభజనలో కవులను పోషించిన రాజులు, మంత్రులు, జమిందారులు, ఆయా వంశాలు కాల గర్భంలో కలిసిపోయినా కవులను పోషించిన వారు మాత్రం గ్రంథ రూపంలో సజీవంగా ఉన్నారు. ఐతే ఈ విభజనలో క్లిష్టత ఉంది. కవికన్నా రాజ వంశం గొప్పతనమే కన్పిస్తుంది. అందువల్ల కవి పరమైన విభజన ఉత్తమమైనది.

1.5.3 కావ్య ప్రక్రియాపరంగా: కావ్యాలు కాలానుగుణంగా వివిధ ప్రక్రియల రూపాలు సంతరించుకున్నాయి. ఆయా కావ్య భేదాలు కూడా కావ్య ప్రక్రియ పరంగానే కన్పిస్తాయి. దివారక వెంకటావధాని ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో చేసిన విభజన ఈ క్రింది విధంగా ఉంది.

1. ప్రాఙ్నన్నయ యుగము లేక అజ్ఞాత యుగము

2. పురాణ యుగము లేక భాషాంతరీకరణ యుగము

3. కావ్య యుగము

4. ప్రబంధ యుగము.

5. గద్య గేయ, యక్షగాన, దక్షిణాంధ్ర యుగము

6. ఖండ కావ్య, భావ కవితా, ఆధునిక యుగము

ఈ విభజన వల్ల కవులు, కావ్యాలు చాల వరకు మరుగున పడిపోవచ్చు. అందువల్ల అనంతరం పింగళి లక్ష్మీ కాంతము ఆంధ్ర వాఙ్మయ చరిత్రను విభజించిన పద్ధతే నేటికీ కొనసాగుతుంది.

1. ప్రాఙ్నన్నయ యుగము క్రీ.పూ. 200 - క్రీ.. 1000

2. నన్నయ యుగ 11వ శతాబ్ది

3. శివ కవి యుగము 12వ శతాబ్ది

4. తిక్కన యుగము 13వ శతాబ్ది

5. ఎఱ్ఱన యుగము 1300-1350

6. శ్రీనాధుని యుగము 1350-1500

7. శ్రీ కృష్ణదేవరాయల యుగము 1500-1600

8. దక్షిణాంధ్ర యుగము 1600-1775

9. క్షీణ యుగము 1775-1875

10. ఆధునిక యుగము 1975 నుండి నేటి వరకు

ఈ యుగ విభాగమే సరియైనది. ఐతే ఆధునిక యుగంలో ఎన్నో మార్పులు వచ్చిన కారణంగా కవితా ప్రక్రియల పరంగా విభజన జరిగింది. అది భావ కవిత, అభ్యుదయ కవిత, దిగంబర, విప్లవ, దళిత, స్త్రీ, మైనారిటీ వాదాలుగా కొనసాగుతుంది.

తెలుగు సాహిత్య చరిత్ర అధ్యయనం చేసే విద్యార్థికి ఈ విషయాలు ఉపోద్ఘాతంలో ఉంటాయి. అందువల్ల రేఖా మాత్రంగా... తెలుసుకోవలసిన అవసరం ఉంది.

1.6 మాదిరి ప్రశ్నలు:

1. వాఙ్మయం సారస్వతం సాహిత్యం అనే పదాలను వివరించండి. –

2. తెలుగు సాహిత్య చరిత్రను విభజించి కాలానుగుణంగా వివరించండి.

1.7 ఆధార గ్రంధాలు:

తెలుగు సాహిత్య సమీక్ష డాక్టర్. జి. నాగయ్య, ప్రథమ భాగము

తెలుగు సాహిత్య చరిత్ర ఆచార్య కొర్లపాటి శ్రీరామ మూర్తి, ప్రథమ భాగము

డా॥ బండారు జ్యోతి స్వరూపరాణి

పాఠం .1

ప్రజ్ఞన్నయ యుగం - సాహిత్యం- కవిత్వం

విషయసూచిక

2.1 తొలి తెలుగు శాసనం

2.2 వ. పద్యరూపకమైన దేశి కవిత

2.3 ప్రాచీనాంధ్ర శాసనంలో కవిత

2.4 ప్రాచీనాంధ్ర శాసనాల్లో భాష

2.5 మాదిరి ప్రశ్నలు

2.6 ఆధార గ్రంథాలు

తొలి తెలుగు శాసనం:

కాలం క్రీ.శ. 575 - 60, స్థలం - ఎర్రగుడిపాడు, కమలాపురం తాలూక, కడప జిల్లా,

శాసన ప్రధాన పాఠం:

వ్వెప్తి శ్రీ ఎంక / ల్ ముత్తు రాజుల్ల / కుట్టికాళ్ళ ని] వణుకా / ను ఇచ్చిన పన్నస / దుజయ రాజుల / ముత్తు రాజులు నవు / ప్రియ మొత్తు రాజులు / వల్ల వదుక రాజులు పక్షి / కాను ఇచ్చి (వ)

పన్నప్ప కొట్టంబున పా / ఆకు కుణ్ణి కాళ్లు / ళ ఇచ్చిన పన్నాస / ఇరవది. మాది నా / ల్కు మఱుస్తుల్లు నేల.

అర్థం:

ఎరికల్ ముత్తు రాజు అనే రాజు సన్యాసుల (బౌద్ధ) కోసం ఇరవై నాలుగు మరుస్తుర్లు (భూప్రమాణం) నేలను దానం చేశాడు. దీనికి సాక్షులుగా దుజయరాజు, ముత్తురాజు, వల్లవదక రాజు, నవ ప్రియ ముత్తు రాజులు అనే వారున్నారు.

సామాజికాంశాలు:

ఈ శాసనం తొలి తెలుగు శాసనంగా భావింపబడుతుంది. శాసన ప్రారంభం శ్రీకారంతో (స్వస్తిశ్రీ) ప్రారంభమయింది. మన -కావ్యాలు శ్రీ తోనే ప్రారంభం కావడానికి పూర్వం నుంచే ఈ సంప్రదాయం ఉందని తెలుస్తుంది. భూదానం చేయడం అనే ఆచారం ఒకటి సన్యాసులకు, ఈ దానం చేయడం వల్ల రాజులు మఠాలను, సన్యాసులను ఆదరించే వారని స్పష్టం చేయవచ్చు. దానానికి కర్త ఉప్పటే సాక్షులు కూడా సేర్కోవడం విశేషం. తెలుగు వారి ఆచారాలు, సంప్రదాయాలు, శాసనాల ద్వారా తెలుసుకోవచ్చనే దానికి పై ఆధారాలు కొన్ని ఈ విధంగా ప్రతి శాసనంలోనూ ఆనాటి సామాజిక జీవితం తెలుసుకోవచ్చు.

ఉద్దేశం- ప్రవేశక:

నన్నయకు పూర్వం ఉన్న కాలాన్ని సాల్నన్నయ యుగం అంటారు. ప్రాక్ అంటే పూర్వం అని అర్థం. క్రీస్తుకు పూర్వం నుంచే తెలుగు వారి ఉనికి

ఉందనడానికి సాక్ష్యాలున్నాయి. లభించిన ఆధారాలను బట్టి ప్రాకృతం తొలిగా వాడిన భాష అనంతరం

సంస్కృతం వచ్చింది. క్రీ.శ. 12 శతాబ్దికి గుణాఢ్యుని బృహత్కథ (అలభ్యం) లోను హాల చక్రవర్తి (క్రీ.శ. 1వ శతాబ్ది) గా వర్త 40

అను ప్రాకృత సంకలన గ్రంధంలోను తెలుగు వారి ఉనికి ఆచారాలు, సంప్రదాయాలు, అలవాట్లు చాలా వరకు కన్పిస్తాయి. ఉదాహరణం అరటి ఆకులో భోజనం చేయడం, మామిడి తోరణాలు కట్టడం, ఆడపిల్ల రజస్వల అయినప్పుడు చిమ్మిలి పెట్టడం, మహిళలు మొఖానికి, కాళ్ళకు సమపు రాసుకోవడం లాంటివి ఎన్నో కన్పిస్తాయి. క్రీస్తు శకం మొదటి శతాబ్దికి చెందిన పగిలిన ఒక శిలా ఫలక శకలం గుంటూరు జిల్లా అమరావతిలో లభిస్తుంది. ఇందులో 'వాగులు' అనే పేరుందని జయంతి రామయ్య వివరించారు. నాగబు అంటే వ్యక్తి నామం అనీ నాగ శబ్దం నాగజాతి వాచకమనీ అన్నారు. తెలుగు.

వారు గజాతికి చెందిన వారనీ, నాగుపామును పూజించే జాతి అనే వివరణ యిచ్చారు.

రెండవ శతాబ్దికి చెందిన వాసిష్ఠీపుత్ర పులుమాని జరిగిలి గుండు శాసనంలో కుమార దతన గామే వేపురకే వరవేన భావితమ్" అని ప్రాకృతంలో ఉంది. కుమారదత్తుని వేవురక గ్రామంలో తటాకము తవ్వబడిందని అర్థం. ఇక్కడ వేపురక అంటే వేపూరు అనే గ్రామం తెలుగు పదమని అభిప్రాయం... - తళుకమ్ మూడవ శతాబ్దం మంచి ఆరవ శతాబ్దం వరకూ లభించిన ప్రాకృత సంస్కృత శాసనాల్లో విశేషర, కుడూర, చిల్లరెక, కొండుక అనే గ్రామ

నామాలు, గోల, కొట్ట, అతుక, కొట్టి అనే మనుష్యుల పేర్లు కన్పిస్తాయి.

ఐతే తొలి తెలుగు శాసనమని భావింపబడుతున్న ఎర్రగుడిపాడు శాసనం క్రీ.శ. 575 600 ప్రాంతానికి చెందినదని చారిత్రకుల

అభిప్రాయం. ఇది గద్య రూపంలోనే ఉంది..

శాసనాల్లో తెలుగు కవిత:

క్రీ.శ. 6, 7, 8 శతాబ్దాల్లో వచ్చిన శాసనాలన్నీ గద్య శాసనాలే. క్రీ.శ. 600- 625లో లభించిన మాలెపాడు శాసనంలో వచనం కన్పించినా 'అణపోతులు రేవణకాలు పుద్దణకాలు ఇచ్చిన పన్నస పెన్ పాటు ఇతె జేనికిన్' అని రెండు పాదాలలో వున్న శాసనాలలో 'ద్విరిగతి రగడ' లక్షణం కొంత కన్పిస్తుంది. పూర్తి లక్షణం అయిన ఛందో బద్ధ శాసనాల్లో తూర్పు చాళుక్య రాజు గుణ విజయాదిత్యుని కాలంనుండే కన్పిస్తాయి. పండరంగని అద్దంకి శాసనం మొదటి పద్య శాసనం. ఇందులో ఒక తరువోజ పద్యం నాలుగు: పంక్తుల పదనం ఉంది.

పట్టంబు గట్టిన ప్రధమమ్ము నేట్టు బలగవ్వ ంలొ ప్పుగ బై వేచి సేన పట్టంబు గట్టిచ్చే ప్రభుం బల్బు రంగు బణ్చిన సామ్మత్త పదువతో బోయకొట్టంబుల్ పబ్బెణుం గొణి వేంగి వాణెం గొతిల్చియ త్రిభువ నాంకుశ బాణ నిల్పి కశ్టెపు దుగ్దంబు గడు బయల్వేసి గకణ్ణుకు బెజవాడ గావిళ్ళ మెచ్చి

ఈ పద్యంలో ప్రాచీన లేఖన పద్ధతి లేఖన దోషాలు ఉన్నాయి. ఇది గద్య పద్యాత్మకమైన శాసనం. అంటే చంపువు అని అర్థం.. నన్నయ రచన అయిన చంపూ పద్ధతికి ఈ శాసనం నాంది. అందువల్ల ఈ శాసనాన్ని బట్టి గుణగ విజయాదిత్యుడే ఆంధ్ర భాషా సాహిత్యానికి చంపూ పద్ధతికి ఆద్యుడని చెప్పవచ్చు.

తరువాత కన్పించేది కందుకూరు శాసనం. ఇది క్రీ.శ. 848లో కూడా గుణగ విజయాదిత్యుని ప్రశంస ఉంది. ఇది సీస పద్యమున్నదని |తొలుత కొమఱ్ఱాజు లక్ష్మణరావు గుర్తించారు.

"శ్రీ నిరవద్యులు నీత్తజాత సములు శివ పద వర భక్త సేవితుణ్ణు

ఖిల్బు నుతరపుటలు గ్రా హవరా ధరజ్ఞా యోగ్య సిఘసను గణిత

దానా సనుణ్ణు గజ - లయణ్ణు. హసున పండ రంగు

వ్వి - ఆణియు గాన్చి కొలది లేని కొట్టంబుల్ వొదిడిచి

ఈ పద్యంలో చాలా వరకు ద్రష్టమైపోయింది. ఇది సీస పద్య శాసనం. ఇందులో తత్సమ పదాలు ఎక్కువ ఎత్తుగీతి, ఆట వెలది యుద్ధమల్లుని బెజవాడ శాసనం క్రీ.శ. 898 - 943 కాలానికి చెందినది. ఇవి రెండు శాసనాలు. మొదటిది తాత రెండవది మనుకుదు వేయించిన శాసనాలు. ఇద్దరి పేర్లు యుద్ధమల్లుడు, మొదటి యుద్ధ మల్లుడు గుణగ విజయాదిత్యుని తమ్ముడు. మొదటి శాసనంలో నాలుగు మధ్యాక్కరలు తరువాత ఫల శ్రుతితో ఏడు పంక్తుల వచనం, రెండవ శాసనంలో ఒక మధ్యక్కర ఉన్నాయి.

* స్వస్తి సృహంకు శాత్యస్త వత్సల సత్య త్రినిత్ర

విస్తర శ్రీ యుద్ధమల్లుడైన పద్య విఖ్యాత కీర్తివి...

ప్రస్త రాజాశ్రయులు ద్రి భువనా భరణ్ణు సకల

వస్తు సమేతుండు రాజసల్కి భూ వల్ల భుఙ్ఞత్తి

అనంతరం పదవ శతాబ్ది గంగాధర శాసనంలో మూడు కంద పద్యాలున్నాయి.

జీవ భవనంబు లెత్తించుట

జన పూజలు సేయు చున్కి తనమునులకు న

త్తిన యన్న దానం బీవుటం

జన వల్లభు బోలం గలరె జినధన పరుల్ '

ఇది కన్నడ కవి - ఆదికవి పంపి మహాకవి సోదరుడు జిన వల్లభుడు. పంపని కాలము పదవ శతాబ్ది మధ్య భాగం. ఈ శాసనం కన్నడ ప్రభావం గురించి తెలియజేయడానికి ఉదాహరింపబడింది. ఈ విధంగా ప్రాచీనాంధ్ర శాసనాల్లో పద్యాలు, దేశీయ ఛందమైనవి. కన్పిస్తాయి.

నన్నయకు పూర్వం ప్రజల్లో ఉన్న దేశికవిత ప్రాథమిక స్థాయిలో మౌఖికంగా ఉందన్న మాట వాస్తవం. వీరి పాటలు, పదములు, వేలల్లో ఉన్నాయి. వీటిని 'నాగీ గీతము' లని నన్నయ పేర్కొన్నాడు. నన్నెచోడుడు కుమార సంభవములో ఊయల పాటలను - గౌడు గీతములను ఆంక మాలికలను రాగ యుక్తంగా పాడేవారని అన్నాడు. పాల్కురికి సోమన పండితారాధ్య చరిత్రములో తుమ్మెద పదములు, నివాళి పదములు, వాలేశు పదములు, గొబ్బి పదములు, వెన్నెల పదములు, సంజవర్లన పదములు పాడుతు వెలనాటి చోడుని సభకరిగిరని వివరించాడు. ఈ గ్రంథంలోనే ఆనంద గీతములు, శంకర గీతములను పాడినట్లు వివరించాడు. దీనిని బట్టి ఈ పాటలు ఆ కాలానికే కాక తత్పూర్వం నుంచే ఉన్నాయని ఊహించవచ్చు.

జైన - బౌద్ధ మత గ్రంధాలు:

నన్నయకు పూర్వం తెలుగు పద్య, గద్య సాహిత్యం శాసన రూపంలో ఉందన్నది వాస్తవం. ఐతే అంతకు ముందే జైన, బౌద్ధ మత గ్రంథాలున్నాయని తెలుస్తుంది. జినుడు బోధించింది జైనము. బుద్ధుని బోధల వల్ల ఏర్పడినది బౌద్ధము. ఈ రెండూ క్రీ.పూ. ఆరవ శతాబ్దిలో ప్రారంభమయినాయి. అశోకుని వల్ల ఆంధ్ర దేశంలో బౌద్ధం క్రీ.పూ. మూడవ శతాబ్ది నుంచి ప్రారంభమయింది. మౌర్యులు బౌద్ధమత వ్యాపకులు, శుంగులు, కాణ్వులు, శాతవాహనులు బ్రహ్మణ మత స్థాపకులు, బౌద్ధ మత గ్రంథాలు ప్రాకృత భాషలో ఉన్నాయి. హాలుని గాథా సప్త శది మహారాష్ట్ర ప్రాకృతములో ఉంది. గుమ్మని బృహత్కర పైశాచీ ప్రాకృతములో ఉంది, అనాటికి తమిళ కన్నడాలలో బొద్ధి కావ్యాలు లేవు.

తూర్పు చాళుక్యులు జైన మతము ఆదరించారు. కుబ్జ మిష వర్ధనుడు (624 - 641) పట్ట మహిషి ఆయణ దేవి బెజవాడలో నడుంబి వసతి అనే జైన మందిరం కట్టించి ముసిణి కుండ అనే గ్రామం దాన మిచ్చింది, విమలాదిత్యుడు అవసాన దశలో జైన మతం అవలంబించినట్టు ఒక అభిప్రాయం. కన్నడము లోని పంప కవి ఆంధ్రుడు. ఆయన 'నిండోజ పంప' అనే కావ్యం రచించాడు. ఆయన సోదరుడు జిన వల్లభుడు కవే అయినా తెలుగు గ్రంథాలు రాసిన దాఖలాలు లేవు. ఈ కాలంలో వచ్చిన జైన, బౌద్ధ గ్రంథాల్లో ఆంధ్రాల

ప్రసక్తి, ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయన్నది వాస్తవం..

ప్రాజ్ఞన్నయ యుగం వాటి భాష:

ధ్వములు: శాసనాంధ్ర భాషలో నేటి భాషా ధ్వనులు కన్నా విలక్షణమైనవి కొన్ని కన్పిస్తున్నాయి. నేటి "న" బదులుగా 'ణ', 'ల' బదులుగా '0' ఎక్కువగా వున్నాయి. దంత్య నకారంతో కూడిన 'న' అను సంయుక్తాక్షరాలు ఆ నాటి శాసన భాషలో కన్పిస్తున్నాయి.

ఆణతి - ఆనతి

సక్షి – సాక్షి

'అ' అను ఎంత అక్షరం ఆనాటి తెలుగు భాషలో ఎక్కువగా వాడుకలో వుంది. తరువాత 'తి' అనునది 'డ, ళ నూరిపోయినది.

తోతి - తోడ

ఛాతి మహారాజు - చోళమహారాజు

వలవల గిలక: రేఫ 'ర''లీ' కారానికి బదులుగా 'గా'ణ అను గుర్తు శాసనాలలో కన్పిస్తుంది. దీనిని 'వలపల గిలక' అనే వారు.

ఉదా: తక తి – తర్క

వమ - వర్మ

అనునాసికాక్షరము: నన్నయకు పూర్వం పూర్ణానాస్వారం "D" వాడుకలో చాలా తక్కువ ''కు బదులుగా వర్గ పంచమాక్షరం అయిన అనునాసికాలను వాడేవారు.

ఉదా:

కట్టించె కు కట్టబె

పురంబు < పురము

శకట రేఫమే కాక దంత్య నకారంతో కూడిన 'స్త్రీ' అను సంయుక్తాక్షర మొకటి తెలుగు భాషలో వాడుకలో ఉండేది.

ఉదా: తానికొన, జేగొన్జమ్, పాతకొస్టు,

ఈ 'స్టు' తరువాతి కాలంలో 'ండు' గా మారింది.

ఉదా: అవస్టు - అవణ్టు - వాండు వాడు.

ప్రాచీన భాషలోని 'ళ' కారం ఇంకను తరువాత భాషలో వలే 'ల' కారముగా మార్పు చెందక 'శ' కారం గానే ఉంది,

గసడదవా దేశం: నన్నయకు పూర్వం నుండి శాసనాలలో గ, స, డ, ద, వా దేశం ఎక్కువగా వుంది.

అనగా ప్రథమా విభక్తి మీది పరుషాలు గ ద లుగా మారుట.

ఉదా: పట్టంబు గట్టిన

వచనం: 'కాలు' అన్నది శాసనాలలో గౌరవ వాచకంగా కూడా వాడారు.

ఉదా: రేవణ కాలు, పుద్ధణకాలు

కొన్ని చోట్ల బహువచనంగా, గౌరవ వాచకంగా కూడా వాడారు.

ఉదా: మహారాజుర్లు

మాలిపాడు శాసనంలోను, మరికొన్ని శాసనాలల్లో ప్రాకృత పదాలు అనేకం కన్పిస్తున్నాయి.

ఉదా: అచ్చెరువు,

అణపోయలు

దానంబు, ఇశరేనియ మొదలైనవి.

జయ సింహ వల్లభుని 'విష్పర్తి' శాసనంలో తెలుగు, సంస్కృత పదాలు కలసిన రీతిగా వాక్య నిర్మాణం కన్పిస్తుంది.

" స్వస్తి శ్రీమాణ్ సకల లోకాశ్రయ జన సంఘ

వల్లభ మహారాజులకున్ ప్రవర్ధ మాన విజయరాజ్య

సంవత్సరంబుళ్ ఎణుంబోది అన్నాణ్ణి ఆవున్ పుణ్ణి..." అని వుంది.

విభక్తులు: ఇప్పటి ఏడు విభక్తులు ఆనాటి శాసనాలలో ఉన్నాయి.

ప్రథమ - జయసింహ వల్లభుడు

ఒక విభక్తికి బదులు మరొక విభక్తి కన్పిస్తుంది.

ఉదా: నాకు బణి చేసిన

నేల ఇచ్చిరి.

సంఖ్యా వాచకాలు: శాసన భాషలో డిస్కు్ల, రెణ్టు, మూళ్లు సంఖ్యా వాచక సమాసాలందు మధ్య సంస్కృత పదం అయిన 'ఆది' చేరుతుంది.

ఉదా: ఇరువది అది నాల్కు

క్రియలు: తధర్మార్ధక రూపాలు ఎక్కువ వాడుకలో ఉన్నాయి.

ఉదా: అగున్, ఏళ్ళేవారు, కుడుచువారు.

వాక్య రచనా రీతి: శాసనాలలో వాక్యం చాలా వరకు క్రియా పద రహితమై కన్పిస్తుంది.

ఉదా: "ఇన్డోఱు దీనికి సక్షి."

తాలవ్యీకరణము: మూల ద్రావిడంలోని 'క' కారం తెలుగున 'చ' కారంగా మారింది.

ఉదా: కేయి - చేయి

కిరు – చిరు

కెవి – చెవి

వ్యక్తుల పేర్లు, ఊరి పేర్లు: దాణ శర్మ, రేవ శర్మ, విప్పఱ్ఱు, మామిడి పుణ్ణి, చెఱుణ్ణిలూరు.

ఈ విధంగా నన్నయ పూర్వం నాటి తెలుగు శాసనాలలోని తెలుగు భాషను పరిశీలింపగా, క్రీ.శ. ఒకటవ శతాబ్ది నుండి తెలుగు భాష వాడుకలో ఉందని తెలుస్తుంది.

ముగింపు:

నన్నయకు పూర్వం ఉన్న శాసనాల్లో కన్పించే సాంఘిక, సామాజిక, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఆనాటి భాష కూడా తెలుస్తుంది.. ఐతే సంస్కృతీ సంప్రదాయాల్లో ఆనాటి సంస్కృతి నేటికీ మిగిలి ఉంది. భాష ఎప్పుడూ మారుతుంది. అదే ఈనాటికి కన్పిస్తుంది. ఆ నాటి శాసనాల్లో కన్పించే కవితలో కొంత సృజనాత్మకత ఉంది. అదే కవితా పరమైన పద్ధతి. ఈ సంస్కృతి సంప్రదాయం అనంతర కాలంలోని నన్నయ కవిత్వంలో పరిణతి చెందిన విధానం చూడవచ్చు.

మాదిరి ప్రశ్నలు:

1. ప్రాఙ్నన్నయ యుగం నాటి శాసన కవితను తెలియ జేయండి.. 2. నన్నయకు పూర్వం తెలుగు కవిత ఉందా? వివరించండి.

ఆధార గ్రంథాలు:

తెలుగు సాహిత్య సమీక్ష - డా|| జి. నాగయ్య

తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య కొర్లపాటి శ్రీరామ మూర్తి

ప్రాచీనాంధ్ర శాసనాలు - . డా ॥ బూదరాజు రాధాకృష్ణ

సమగ్ర ఆంధ్ర సాహిత్యము - ఆరుద్ర

డా ॥ బండారు జ్యోతి స్వరూరాణి

నన్నయ భట్టు

పాఠ్యాంశ నిర్మాణ క్రమం:

3. 1 నన్నయ యుగము - చారిత్రక నేపథ్యం.

3.2 నన్నయకవిత్వము - భారతాంధ్రీకరణ

3.2.1 ప్రసన్న కథా కవితార్థ యుక్తి

3.2.2 ఆర్థయుక్తి

3.2.3 అక్షరరమ్యత

3.2.4 నన్నయ చేసిన నాగస్తుతి

3.2.5 సముద్ర వర్ణన

3.2.6 రన్ పోషణ

3.2.7 ఉభయ వాక్ ధీ :

3.2.8 శైలీ

3.2.9 నానారు చిరార్థ సూక్తి నిధిత్వం

3.2.10 లౌకిక నీతి – ప్రభోదకాలు

3.2.11 రాజనీతి ప్రభోదకాలు

3.2.12 లోకజ్ఞత

3.3 నన్నయ ఇతర కావ్యాలు:

3.3.1 ఆంధ్ర శబ్ద చింతామణి

3.3.2 చాముండికా విలాసం

3.4 నన్నయ సమకాలికులు :

3.4.1 నారాయణ భట్టు

3.4.2 మల్లియరేచన

3.4.3 వేములవాడ భీమకవి

3.4.4 పావులూరి మల్లన

3.4.5 అధర్వణాచార్యుడు

3.5 మాదిరి ప్రశ్నలు

3.6 ఆధార గ్రంథాలు

3.0 నన్నయ యుగం యొక్క చారిత్రక నేపథ్యం:

నన్నయ యుగం యొక్క చారిత్రక నేపథ్యాన్ని నన్నయ యొక్క భారతాంధ్రీకరణ విధానమును వివరించడం ఈ పాఠం యొక్క లక్ష్యం,

3.1 నన్నయ యుగము - చారిత్రక నేపథ్యం:

భాషా వాఙ్మయము సంఘ సంబంధాలు వాటి పరిణామము కూడా దేశ, కాల, రాజకీయ, మత, సాంఘిక పరిస్థితులను అనుసరించి ఉంటాయి, తూర్పుచాళుక్య రాజులు క్రీ.శ. 7వ శతాబ్దిలో వేంగి దేశాన్ని పరిపాలించారు. విమలాదిత్యుని కుమారుడు రాజరాజ నరేంద్రుడు తన మేనమామ గంగై కొండ రాజేంద్ర చోళుని కుమార్తె అమ్మంగ దేవిని వివాహమాడాడు. రాజ రాజ నరేంద్రుడు క్రీ.శ. 1061 వరకు రాజ్యపాలన చేసినట్లు చారిత్రక ఆధారం వుంది. చోళుల సహాయంతో రాజ రాజు వేంగిని స్వాధీనం చేసుకొని ఆ కాలాన్నే భారత రచనకు వినియోగించాడు. చాళుక్యులకు పశ్చిమ చాళుక్యుల వలన వత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల రాజ రాజు తన రాజధానిని రాజమహేంద్రవరానికి మార్చాడు. నన్నయ రాయబారిగ సమకాలిక కవి అయిన నారాయణ భట్టు సహాయంతో రాజ రాజుకు పశ్చిమ చాళుక్యులతో రాయబారం కుదిర్చాడు. దీన్ని బట్టి నన్నయ 11వ శతాబ్దివాడని తెలుస్తుంది.

ఆంధ్ర కవితా పోషకులయిన మహారాజులలో ప్రథముడు రాజ రాజ నరేంద్రుడు. ఇతడు చంద్ర వంశస్థుడు. పాండవులు చంద్రవంశజులే. కనుకనే

ఆయనకు భారతం ఇష్టం. వైదిక ధర్మాన్ని ఉద్ధరించాలనే కోరిక నన్నయ ద్వారా కల్గింది. తూర్పు చాళుక్యులు మొదటి నుండి బ్రాహ్మణ భక్తులుగా వున్నారు. రాజ రాజుకు భారత శ్రవణాభిలాష ఎక్కువ. "నా హృదయంబున అనవరతము శ్రీ మహాభారతము నందలి అభిప్రాయంబు విన" అను కోర్కెతో భారత రచనకు సంసిద్ధుడయ్యాడు. అందుకు సమర్థుడైన తన కుల బ్రాహ్మణుడు, నిత్య సత్యంచనుడు, ఆపస్తంభ సూత్రుడు, సంహితాఖ్యాసుడు, సంస్కంతా రచనా కాన్య శోభితుడు, విపుల శబ్ద శాసనుడు, లోకజ్ఞుడు అయిన నన్నయార్యునికి 'కృష్ణ ద్వైపాయన ముని వృషభాభిహిత మహాభారత బద్ధ నిరూపితార్థ మేర్పడ తెనుగున రచియింపు మధిక ధీయుక్తిమెయిన్' అని ఆనతిచ్చాడు. రాజ రాజుకు నన్నయచే భారతాంధ్రీకరణ చేయించడానికి మరికొన్ని కారణాలు వున్నాయి. అవి

1. 'బ్రాహ్మణ మతాభిమానం
2. వర్ణాశ్రమోద్ధరణ
3. భారత శ్రవణా శక్తి
4. వంశ కర్తల మహిమాతిశయం
5.అన్య భాషలలో భారతానువాదం

రాజ రాజు మనసులోపలి అభిమతాన్ని గ్రహించిన నన్నయ 'బుద్ధి బహు విక్రమమున దుర్గమార్థజల గౌరవ భారత భారతీ సముద్రము తఱియంగన దీదను విధాతృనకైననూ నేరబోలు నే' అని తన సందేహం ముందుగా ప్రకటించి "దేవ! నీ అనుమతంబున విద్యజ్జనుల అనుగ్రహంబునన్ జేసి నా నేర్చు విధంబునన్ నిక్కావ్యంబు రచించెడన్' అని తన ఆమోదాన్ని తెలిసి ధర్మ సంస్థాపనార్థమై

భారతాన్ని ప్రచారం చేయాలనే భావంతో "శ్రీ వాణీ గిరిజాశ్చిరాయ వధతో వక్షో ముఖాం గేషు" అంటూ శ్రీకారం చుట్టి వేద వ్యాసుని

గ్రంథాన్ని ధర్మతత్వజ్ఞులకు - ధర్మశాస్త్రం గాను

ఆధ్యాత్మ విధులకు - వేదాంతం గాను

నీతి విచక్షణులు - నేతిశాస్త్రాంగను
కవి వృషభులు -మహాకావ్యం గాను

లాక్షణికులు -సర్వ లక్షణ సంగ్రహం గాను

ఇతిహాసకులు . ఇతిహాసం గాను

పరమ పౌరాణికులు - బహుపురాణ సముచ్చయం గాను

విశ్వజనీనమైన ఇన్ని ఉత్తమ లక్షణాలు గల దానిగా తీర్చిదిద్దాడు. సంస్కృతంలో వ్యాసుడు రచించిన మహాభారతం 18 పర్వాలు. దానిని పూర్తిగా అనువదించాలి అని తన ప్రణాళికను సిద్ధం చేసుకొని ఆది, సభా పర్వాలను అరణ్యపర్వంలో నాల్గవ ఆశ్వాసంలో శరత్కాల వర్ణనలోని "శారద రాత్రుల్యుల" అనే పద్యం వరకు మాత్రమే వ్రాశాడు. సంస్కృత భారతం 12,000.

శ్లోకాలు. దీనిని కేవలం 6,000 గద్య పద్యాలలో మాత్రమే పన్నెండు రచించాడు.

3.2/నన్నయ - కవిత్వము - నన్నయ భారతాంధ్రీకరణః

మహాకవి నన్నయ రాజ రాజ నరేంద్రుని కుల బ్రాహ్మణుడు. నన్నయ యుగకర్త. ప్రథమ ఆంధ్ర కావ్యకర్త సంస్కృతి సాహిత్యంలో వాల్మీకి ఆదికవి, అలాగే నన్నయ ఆంధ్ర సాహిత్యం నందు ఆదికవి. అవిరళ జసహోమ

తత్పరుడు, విపుల వల శాసనుడు. సంహితాభ్యాసుడు. బ్రహ్మండాది నానా రణణ విజ్ఞాన నిరతుడు. లోకజ్ఞుడు. ఉభయ భాషా కావ్య రచనా శోభితుడు. నిత్య సత్యవచనుడు. తెలుగు కవితకు మార్గదర్శకుడై మార్గదర్శి మహర్షి అను సూక్తిని సార్థకము చేసిన కవి. నన్నయకు పూర్వమే కప్పుడ భాషలో 'విక్రమార్జున విజయం' 'గదాయుద్ధ' అను పేర్లు గల కావ్యాలు మహాభారత కథను అనుసరించి వచ్చాయి. నన్నయి. రచించిన భారత భాగంలో ఎక్కువగా అభ్యాయక శైలి కన్పిస్తుంది. అక్కడక్కడ నాటకీయ శైలి, వర్ణనాత్మక శైలి కనబడుతుంది. రాజ రాజ నరేంద్రుని కోరికతో మహాభారతాన్ని అనువాదం చేయడానికి పూనుకొని యథాతథంగా చేయలేదు. మూల గ్రంథములోని అరసములు, అనుచితములు అయిన ఘట్టాలను తగ్గించి, పరిహరించి రసవంతమయిన ఘట్టాలలో స్వతంత్రమైన కల్పనలు చేసిన వర్ణనలు పెంచి భారతాన్ని తెలుగులో అనువదించారు.

ఒక భాష నుండి ఒక గ్రంథాన్ని అనువదించాలంటే మూడు ముఖ్యమైన పద్ధతులున్నాయి. మూల గ్రంథం నుండి కథను మాత్రం తీసుకొని రసభావ పోషకంగా స్వతంత్ర రచన చేయడం ఒక పద్ధతి. ఇది "కథానువాద పద్ధతి". రెండవది "భాషానువాద పద్ధతి" ఇది స్వతంత్రం అది విధేయం కాని మధ్యస్థమైంది. ఇక మూడవది 'పదానువాద పద్ధతి' ఇది మూలాన్ని అనుసరించి చేయాల్సిందే గాని కర్తకు ఎలాంటి స్వాతంత్ర్యము ఉండదు. ఈ మూడు పద్ధతులలో కథానువాద పద్ధతి మేలయినది. దీనిని తెలుగులో నన్నయ పాటించి తరువాతి కవులకు మార్గదర్శకుడు అయ్యాడు.

విద్యజ్జవంబుల యను గ్రహంబున జేసి నానేర్చు విధంబున నిక్కావ్యంబు రచియించెద" అని నన్నయ నిగర్వంగా చెప్పాడు.

తన కవితా గుణాలను తానే క్రింది పద్యం ద్వారా వివరించాడు.

"సారమతిం గవీంద్రులు ప్రసన్నా కథా కవితార్థయుక్తిలో

నారసి మేలు నానితరులక్షర రమ్యత నాదరింప

నానారుచిరార్థ సూక్తి నిధి నన్నయ భట్టు తెనుంగునన్ మహా

భారత సంహితా రచనా బంధురుడయ్యె జగద్ధితంబుగన్"

ఇందు నన్నయ చెప్పిన కవితా గుణాలలో మొదటిది ప్రసన్న కథా కవితార్థ యుక్తి. ఇది కావ్యం యొక్క అంతస్స్వరూపం. రెండవది అక్షర రమ్యత. ఇది కావ్య స్వరూపం. కవీంద్రులు కాని వారు కూడ ఆదరించునట్టిది. మూడవది నానారుచిరార్థ సూక్తి. నిధిత్వం.

UNIT-II

ప్రసన్న కథా కవితార్థ యుక్తి: సంస్కృత భారతం 12,000 శ్లోకాలు ఉండగా నన్నయ 4000 గద్య పద్యాలలో రచించాడు. తన కథా కథన చాతుర్యంతో సంభాషణలలో రస పోషణ చేశాడు. సందర్భాన్ని బట్టి రసపోషణ చేసి పాఠకుల హృదయాలను రసానందంతో నింపాడు.

ప్రసన్న కథా కవిత - ప్రసన్నమైన కథతో కూడిన అర్థయుక్తి చమత్కారంతో నిండిన మాటలు కలిగి ఉండటమే ప్రసన్న కథా కవితార్థ యుక్తికి అర్థం.

ప్రసన్న అంటే చదవగానే సులభంగా వెంటనే అర్థం అయ్యేది అని అర్థం. కథ వినగానే మానసిక ఆనందం కలిగి కనుల ముందు ప్రత్యక్షమగునట్లు అనుభూతి చెందే విధంగా రచించడం కథలో కూడుకొనిన ఒక విశేషమైన అర్థాన్ని ప్రకాశించుట అని చెప్పవచ్చు. నన్నయ ఉత్తమ కథకుడు. కథాకథన శిల్పం నందు పండితుడు. సంస్కృత భారతంలోని కథలలో అక్కడక్కడ చిన్న చిన్న మార్పులను చేసి వాటికి ప్రసన్నత చేకూర్చాడు. కథల అన్యోన్య సంబంధం నన్నయ కథన దక్షతలో ఒకటి.

బ్రహ్మ లోకంలో సభ జరుగుతుంది. సభలో మునులు, దేవతలు అందరూ ఉన్నారు. గంగాదేవి స్త్రీ రూపంలో సభకు వెళ్ళింది. ఆ సమయంలో గంగ పై ఎద గాలికి తొలగిపోయింది. సభలో వున్న మహాభిషుడు అనే యువకుడు గంగను చూస్తూ ఉండగా అది గమనించిన బ్రహ్మ కోపించి మహాభిషుని భూలోకంలో జన్మించమని శాపం ఇచ్చాడు. ఈ కథను సంస్కృత మూలం నుండి అనువాదం చేసేప్పుడు నన్నయ చాలా చక్కగా కథను చెప్పి మహాబిషుని శాపం ఇవ్వడం అనేది సరియైన కారణంగా చూపాడు. స్త్రీ

రూపంలో బ్రహ్మ సభకు వెళ్ళిన గంగ పై ఎద గాలిచే తొలగినని మూలంలో వుంది.

"ఊరు మూల మేర్పడగ నయ్యువిద వలువ దొలగె ననిలంబు చేత విధూత మగుచు" అని నన్నయ అనువాదం చేశాడు.. దీని వల్ల కథకు పుష్టి చేకూరుతుంది. 'ఊరు మూల మేర్పడగా' చూచెనని చెప్పుటచే శాపానికి తగిన అపరాధమయింది. 'దృష్టినాన్' అని సామాన్యంగా ఉండగా తెలుగులో మహాభిషుడు (ఇతడు శంతనుడుగా పుట్టాడు) దాని సాభిలాషుడై చూచాడని నన్నయ తెలిపాడు. మూలముని వలె ప్రమాదవశాన చూడటం కాదు. కావాలని చూచుట. అందుకు దోషము. ఇది నన్నయ కథాకథన దక్షతకు నిదర్శనం. కథకు ఆయువు పట్టు అయిన విషయాన్ని ఎక్కడ చెప్పాలో నన్నయకు బాగా తెలుసు. మూలంలో కథా ప్రారంభం లోను, సుందీప సుందుల ఏకీభవాన్ని గురించి

" ఏక రాజ్యానేక గృహానేక శయ్యా సనాశనే' అని

.....

అన్యోన్యస్య ప్రియకణ వన్యోన్యస్య ప్రియంవందౌ .

..... భవచ్చయౌ"

అని వుంది. నన్నయ ఈ విషయాన్ని ముందుగా చెప్పలేదు. సుందీప సుందులు ఇద్దరూ అన్నదమ్ములు. రాక్షసులు పుట్టిన నాటి నుండి అన్ని విషయాలల్లోను అంటే స్నానం, భోజనం, శయనం అన్ని కలిసే చేసేవారు. ఇద్దరూ కలిసే ఒకే సింహాసనంలో కూర్చొని రాజ్య పాలన చేశారు. వారి అన్యోన్యతను చెడగొట్టి సంహరించవలసిందిగా దేవతల ఆజ్ఞతో 'తిలోత్తమ' అను దేవ కాంత వారి మధ్యకు వస్తుంది. ఆమె అంద చందాలకు ఇద్దరూ మురిసి ఒకేసారి ఆమెను కోరుకుంటారు. అందుకు తిలోత్తమ ఇద్దరిలో ఎవరు వీరులో వారినే వివాహమాడతాను అని చెబుతుంది. అప్పటి వరకు కలిసున్న అనదమ్ములు ఒక స్త్రీ కోసం కలహమాడుకుంటారు. ఈ సంగతిని నన్నయ ఒకే

పద్యంలో ఇద్దరి అన్యోన్యతను గురించి, కలహాన్ని గురించి చమత్కారంగా చెప్పారు.

'ఘనులయ్యిరువురు నేకా, సనభోజన యాన నిలయ శయన క్రియలం

దనరెడు వారేక స్త్రీ, వినిహిత కాములయిరపుడు విధి నియమమునన్"

అని చెప్పాడు. ఈ విషయం ఇక్కడ చెప్పటం వల్ల కథకు అందం వచ్చింది. పూర్వస్థితి, ప్రస్తుత స్థితి ఒక్కచోట చెప్పటం వల్ల పూర్వం ఎలా వున్నారో చివరకు వారు ఏ విధంగా అయ్యారో ఈ విషయం పాఠకులకు అర్థం అవుతుంది. ఆసన, భజన, శయనాదుల యందు ఏకత్వమును భజించిన వారు స్త్రీ విషయాన కూడ ఏకత్వాన్ని ఇష్టపడ్డారు. అనే చమత్కారం కూడా అక్కడ సిద్ధించింది.

ఇట్లు కథాకథనాన అత్యల్ప విషయములందు కూడ నన్నయ జాగరూకత వహించి అనువదించాడు. కథలో ఏ అంశం ఎక్కడ చెబితే రక్తి కడుతుందో ఏ అంశం విడిచిన రస పాత్రిన్మలన జరుగుతుందో బాగుగా పరిశీలించి తెనిగించి ఉండటంచే నన్నయ కథాకథన దక్షత అడుగడుగున మనకు వ్యక్తమవుతుంది.

అర్థయుక్తి, :మూలమున కథా మాత్రంగా అతి సామాన్యంగా ఉన్న విషయానికి ఏదో ఒక విశేషమునో, చమత్కారమునో, అలంకారముతో చేర్చి ఏదో ఒక అర్థాన్ని నిక్షేపించి సొగసుగా చెప్పి తన్మూలమున రస పాత్రోన్మీలనం కాలించుట. దీనిని ఆర్థయుక్తి అంటారు.

కచ దేవయాని కథ అర్థయుక్తికి మంచి ఉదాహరణ. రాక్షసుల గురువు శుక్రాచార్యుడు. ఆయనకు మృత సంజీవని విద్య తెలుసు. దేవతలకు ఆ విద్య రాదు. ఎలాగైనా ఆవిద్యను నేర్చుకొని రమ్మని దేవతలు కచుని శుక్రుని దగ్గరకు పంపుతారు. కచుడు శుక్రునికి అన్ని సేవలూ చేస్తూ ప్రియమైన శిష్యుడు అవుతాడు. శుక్రుని కూతురు దేవయాని. ఆమె కచుని ఇష్టపడుతుంది. శుక్రుని శిష్యులు శుక్రుడు కచుని పై ఎక్కువ ప్రేమ చూపడంతో అసూయజెంది కచుని చంపి కాల్చి బూడిద చేసి సురాపానంలో కలిపి శుక్రుని చేత తాగిస్తారు. కచుని రాకకై ఎదురు చూసిన దేవయాని శుక్రునితో చెప్పగా శుక్రుడు దివ్య దృష్టితో

తన ఉదరమందున్నాడని తెలుసుకొని, సంజీవని విద్యచే బ్రతికించి తన పొట్ట చీల్చుకొని బయటకు వచ్చి తనను బ్రతికించమని కోరతాడు. కచుడు ఆవిధంగా పొట్ట చీల్చుకొని బయటకు వచ్చిన కచుని వర్ణించు సందర్భంలో నన్నయ భారతాన "అతని చేత సంజీవితుండై వెలింగి, దనుజ మంత్రి యుచ్చారణ దక్షుచేత. నఖిహితంబగు శబ్దంబు నట్లపోలే" అని చెప్పాడు. ఇందు మనోహరమైన ఉపమాలంకారం ఉంది. మూలంలో ఇది లేదు. ఇది నన్నయ కవితా పాటవమునకు వైదికాభినివేశానికి చక్కని నిదర్శనం.

పాండవులు అయిదుగురు ద్రౌపది యందు మన్మథ ప్రీతి పొందారని చెప్పునపుడు నన్నయ ఇలా రచించాడు.

అర్జునుడు మత్స్యయంత్రాన్ని ఛేదించిన తర్వాత పాండవులు ద్రౌపదితో కలిసి కుంతి దగ్గరకు వచ్చి భిక్ష తెచ్చామని అనగా కుంతి ఆ భిక్షను అయిదుగురిని పంచుకోమని చెబుతుంది. అప్పుడు పాండవులు అయిదుగురు మన్మథ బారి పడ్డారని నన్నయ

" ఆ లలితాంగి యందు హృదయంబులు దృష్టులు నిల్పి పాండు

భూపాల తనూజ సంచకము పంచ శరాహతి బొందె".

పాండవులు అయిదుగురు కావున వారు మన్మధాహతి పొందారు మన్మథునకు "పంచశర" శబ్దాన్ని ప్రయోగించుట ఎంతో సముచితంగా వుంది. గాంధారీ వివాహ విషయం చెప్పునపుడు "సుబలుడు తలిచిన పని చేయగలడు గాంధారీ తండ్రి ఇష్ట ప్రకారం నడచునది" అను రెండును గుప్తంగా ఉన్న విషయాలు. సుబలుడు ఏ పనైనా తలంచుకుంటే తప్పక నెరవేర్చుతాడు. అందుకు భీష్ముడు సుబలుని (మంత్రి) గాంధారీ తండ్రి దగ్గరకు వివాహం విషయమై పంపుతాడు. సుబలుడు గాంధారీ తండ్రిని, గాంధారిని ధృతరాష్ట్రునికిచ్చి వివాహం చేయడానికి ఒప్పించి వస్తాడు. గాంధారికి ధృతరాష్ట్రుడంటే అంగీకారమైన తండ్రి ఇష్టం కొరకై వేచి చూసింది. నన్నయ ఈ విషయాలను

గుప్త పరచి "ఆరాజునకు గాంధారీ నిచ్చి" అని చెప్పడంలో ఎంతో అర్థ యుక్తిని చూపించాడు.

ఋషుల కథలు చెప్పునపుడు ఋషుల త్రికాల పరిజ్ఞానాన్ని బట్టి నన్నయ అర్థ యుక్తిని తెల్పాడు. వైదిక కథలలో ఖగోళశాస్త్ర విషయాలను శబ్దశాస్త్ర విషయాలను, యాజ్ఞిక కర్మ విషయాలను నిగూఢంగా చొప్పించి నన్నయ అర్థ యుక్తిని కలిగించాడు.

అక్షర రమ్యత: ఈ గుణము శబ్దానికి సంబంధించింది. శ్రవణేంద్రియము ద్వారా గ్రహించేది. నన్నయ రచనలో ఎక్కడా తడబాటు గాని, తొందర పాటు గాని లేకుండా సమాస నిక్షేపాలతో సాగిపోతూ వుంటుంది. ప్రసన్న కథా కవితార్థ యుక్తిలో అర్థసిద్ధిని, అక్షర రమ్యతలో శబ్దసిద్ధిని సాధించాడు. శబ్దాలంకారాలు నిండుగా ఉండే కవిత్వం అక్షరాల వల్ల పుట్టిన రమ్యత అక్షర రమ్యత. ఈ గుణం వల్ల నన్నయ కవిత్వం వినడానికి, చదవడానికి మధురంగా ఉండటమే కాక పద్యాలు ధారాళమైన నడవడికతో నడిచాయి. ఇవి పండితులనే కాక పామరులను కూడా అలరించాయి.

నన్నయ చేసిన నాగస్తుతి: ఉదంకుడు గురుపత్నికి పీష్య మహారాజా భార్య యొక్క కుండలాలను తెచ్చుటకై ప్రయత్నం చేయు సమయాన నాగ లోకం వెళ్ళవలసి వస్తుంది. నాగ లోకంలో ఉదంకుడు చేసిన ఈ నాగస్తుతిలో

" బహువన పాద పాబ్ధికుల పర్వత పూర్ణ సరస్పరస్వతీ

సహిత మహా మహీభర మజస్ర సహస్ర ఫణాళిదాల్చి దు

స్సహతర మూర్తికిన్ జలధి శాయికిఁబాయక శయ్య మైనయ

య్యహీపతి దుష్కృతాంతకుడు వంతుఁడు మాకు బ్రసన్నుఁడయ్యెడున్"

"సరస్పరస్వతీ సహిత - దుస్సహతర అని 'స' వర్ణమును పలుమార్లు ఆవృత్తి చేయడం వల్ల పాముల బుస్సుయను ధ్వని వినిపిస్తుంది." "పాయక శయ్యమైన యయ్యహిసతి" అనడంలో 'య' కార సకృదావత్తి వలన అనంత శయ్య మార్ధవం సూచింపబడింది.

సముద్ర వర్ణన: ఎత్తైన కెరటాలలో ఉవ్వెత్తున చరించు సముద్రాన్ని

* వివిధోత్తుంగ తరంగ ఘట్టిత చలిద్వేలా వనైలావలీ

లవలీలుంగ లవంగ సంగత లతా లాస్యంబు వీక్షించు చున్"

అని వర్ణించాడు. కెరటం మిక్కిలి ఎత్తుగా లేచి మెల్లగ నించుక సాగి ఒడ్డుకు కొట్టుకొని జల జల మని ధ్వనిని చేస్తుంది. ఇది అంతా ఒకే సమాసంలో నిక్షిప్తం చేయబడింది. 'వివిధోత్తుంగ' అనడంలో కెరటం యొక్క జొన్నత్యం 'తరంగ' అనుటలో కొద్దిగ సాగుట, 'ఘట్టన' అనుటచే ఒడ్డునకు కొట్టుకోవడం, 'చలద్వేలా.....వీక్షించుచున్' అను పాదంలో 'ల' కార వుండటం వల్ల దాని జల జల ధ్వని చక్కగా సూచింపబడింది.

"కురు వృద్ధుల్ గురు వృద్ధ బాంధవులనే కుల్ సూచు చుండన్ మదో

ద్ధరుడై ద్రౌపది నిట్లు సేసిన ఖలున్ దుశ్శాసనునన్ లోక భీ

కర వీలన్ వధియించి తద్విపుల వక్ష శైల రక్తాశుని

శీర్షిర ముర్వీపతి సూచు చుండ నని నాస్వాదించు నుగ్రా కృతిన్"

ఇందున్న ద్వితృ్వధకారముచే భావి కాలంలో జరుగబోవు యుద్ధంలో భీముడు దుశ్శాసనుని ఏ విధంగా వధించి అతని వక్షాన్ని చీల్చి రక్తాన్ని ఎట్లా ఆస్వాదిస్తాడో ఇందు నన్నయ వర్ణించాడు. ఇందు అపారమైన పాండిత్యం వుంది. సునిశితమైన పరిశీలన శృతి, లయ, జ్ఞానం కల నన్నయకు అక్షర రమ్యత అనే గుణం అలవోకగా అలవడింది.

రస పోషణ: నన్నయ భారతంలో రసములన్ని అంగ రూపంలోను, అంగిరూపంలోను పోషింపబడ్డాయి. భారతం బహుళ కథాభూష్టం. ఏ భావాన్ని ఎక్కువ లేక తక్కువ చేసి చెప్పక రసాన్ని పోషిస్తూ సాగిపోవాలి. నన్నయ రసపరిపోషణమున శబ్ద ప్రయోగ సామర్థ్యంలో రసమును పోషించుట అను ఒక క్రొత్త మార్గాన్ని అవలంభించాడు.

పాండురాజు మాద్రిల శృంగార సమయంలో వసంత ఋతువును చక్కగా వర్ణించాడు..

పాండురాజు భార్యతో కలిసిన మరణిస్తాడు అని ఒక ముని శాపం వుంది. ఆ భయంతోను పాండు రాజు తన భార్యలైన కుంతి, మాద్రిలతో కలిసి బ్రహ్మచర్య జీవితాన్ని గడుపుతుంటాడు. అయినా ఒకసారి పాండురాజు వసంత ఋతువులో మాద్రి అందాన్ని చూసి శృంగార భావనకు గురి అవుతాడు. ఈ విషయాన్ని నన్నయ రసస్ఫోరకంగా వర్ణించాడు

*కమ్మని లతాంతములకు మ్రొనసివచ్చు మధుపమ్ముల సుగీత వినిదమ్ము'

చారు సువర్ణహాసి నవచంపక భూషము సింధువార-ముక్తారమణీయయున్

వకుళా దామవతం సయునై న, మాద్రిని అపూర్వ శృంగార విలాసవీల యొసగం

పాండురాజు ముందుంచాడు. ఇవి నన్నయ శృంగార రస నిర్వహణ సామర్థ్యానికి నిదర్శనం.

అలాగే నలోపాఖ్యానంలో నలి దమయంతుల కథ చెప్పునప్పుడు నలుడు జూదంలో సర్వం కోల్పోయి అడవుల పాలవుతాడు. వాసుకి అనే పాము కాటు వల్ల తన రూపాన్ని కోల్పోయి అంద వికారంగా వుంటాడు. అడవిలో దమయంతిని వదిలి దూరంగా వెళ్ళ మరొక రాజు కొలువులో బాహుకుడు అనే పేరుతో వంటల వాడిగా చేరతాడు. అప్పుడు దమయంతిని తలంచుకొని దుఃఖిస్తాడు. ఆ సందర్భంలో 'ఇభరాజగమన' 'అద్వారు కుచ భార' అను సంబోధనలచే శృంగారాన్ని నన్నయ ధ్వనింప చేశాడు.

రసం వలనే రసాభాసం కూడా కావ్యంలో వర్ణనీయమే. కచదేవ యానుల శృంగారం. ఊర్వశీ అర్జునుల శృంగారం శృంగార రసాభాసానికి ఉదాహరణలు. నన్నయ ఈ రసాభాస ఘట్టాలను కూడా రమణీయంగా వర్ణించాడు.

ఉభయ వాక్ ప్రాచీ: భాషించు నన్నయ భట్టు మార్గంబువ ఉభయ వాక్ ప్రౌడి ఒక్కొక్కమాటు" అని శ్రీవారులు కాశీఅంది పీఠికలో నన్నయ ఉభయ వాక్ ప్రాడిని ప్రశంసించారు. రసానుగుణంగా ఉభయ వాక్కులను ప్రయోగించుట,

లభిం సంస్కృత పద ప్రయోగం తెలుగు పద ప్రయోగాలను కలిపి ప్రయోగించడమే ఉభయ వాక్ ప్రౌడి. నన్నయ శైలికి వచ్చిన గాంభీర్యమం బహుళ సంస్కృత పద ప్రయోగం చేయడం వలనవే,

శుంతలోపాఖ్యానంలో దుష్యంచుడు కణ్యని ఆశ్రమంలో వున్న శకుంతలను గాంధర్వ వివాహం చేసుకొని ఆమెను వదిలి తన రాజ్యానికి తిరిగి వెళతాడు. శకుంతల కుమారుని కవి, కణ్యని ఆ దేశంతో దుష్యంతుని కడకు రాగా దుష్యంతుడు ఆమె ఎవరో తెలియదని, కుమారుడు తన కొడుకు కాదని, ఎక్కడి నుండి వచ్చావో అక్కడకు వెళ్ళమని తిరస్కరిస్తాడు. అపుడు మంతం దుఃఖంతో తనలో తాము అనుకున్న సందర్భంలో నన్నయ

"తడయక పుట్టిన నాఁడ తల్లిచేఁదండ్రిచే విడువఁ

బడితి నిప్పుడు పతి చేతను విడువఁబడియెద నొక్క

మడువులు వేయు నింకేల యిప్పాటి నోములు దొల్లి

కడగి నీఁచితిని గాకేమి యనచును గందె డెందమున".

'అని వర్ణించాడు. ఇందు ఒక్క 'పతి' శబ్దము తప్ప తక్కిన వన్ని తెలుగు పదాలే. శకుంతల ఆవేదనను తెలుగు పదాలలో కరుణ రసాత్మకంగా దేశీయ ఛందస్సు అయిన మధ్యాక్కరలో రచించడం విశేషం.

శైలి: శైలి అనే శబ్దం సంస్కృతం 'స్టైల్ అనే ఆంగ్ల శబ్దానికి వికృతి అని ఒక అభిప్రాయం వుంది. కవుల శైలి పద్య రచనకు సంబంధించింది. నన్నయది ఆభ్యాన శైలి. కవితానై కథను చెప్పుట అభ్యాన పద్ధతి. పాత్రల సంభాషణము ద్వారా కథను

విస్తరింపచేయుట నాటకీయ పద్ధతి, వినతా కద్రువలు కశ్యపుని భార్యలు, ఒకసారి సముద్ర తీరానికి విహారానికై వచ్చి దూరాన ఉన్న

తెల్లని అశ్వాన్ని చూచి మాట్లాడుకుంటారు. ఆ సందర్భంలో

వినుత - అయ్యశ్యంబు దాసి చూతము రమ్మె (అనిన)

కద్రువ - ఇప్పుడు ప్రొద్దులేదు రేపకుడు చూతము.
అలాగే శకుంతలోపాఖ్యానంలో దుష్యంతుడు కణ్వుని ఆశ్రమంలో శకుంతలను చూసి తనను వివాహం చేసుకొమ్మని అందునా గాంధర్వం క్షత్రియులకు తగినదని చెబుతాడు. అపుడు శకుంతల తన తండ్రి ఆజ్ఞతో వివాహం చేసుకొమ్మని చెబుతుంది. అప్పటి సంభాషణ నాటకీయ శైలిలో వుంది.

దుష్యంతుడు - ఈ ముని పల్లె యుండుట యేలి.. శకుంతల . గాంధర్వ విధి వివాహ మాడుట వినవే.. శకుంతల - జనకులు సనుదెంతురు వారు వచ్చి నీకిచ్చిలేని పాణి గ్రహణము సేయము

నన్నయది కర్ణ పేయమైన శైలి, పద్యము వినగాను పాఠకుని చెవికి ఇంపు నింపి హాయి కలిగిస్తుంది.

నావారు చిరార్థ సూక్తి నిధిత్వం: 'సూక్తి' అంటే రుచిరమైన చమత్కారముతో కూడిన కూర్పు. 'సూక్తి' అంటే మంచి మాట అని సామాన్యమైన అర్థం. ఈ చమత్కారం పదం, పదబంధం, సమాసం, కారకం, వాక్యాలలో బహు విధాలుగా వున్నాయి. సుభాషితాలు, సామెతలు, సమాసోక్తి, వ్యాభోక్తి మొదలైనవి అలంకారాలన్ని కలిపి సూక్తులే. నన్నయ రచనలో (సు+ఉక్తి) మృదు మధురములైన ఆర్ద యుక్తు లెన్నో ఉన్నాయి. నన్నయ సూక్తులన్నింటికి ఒక ప్రత్యేకత ఉంది. కథలో ఒక నీతి గాని, ధర్మాన్ని కానీ బోధింప వలసి వచ్చినపుడు నన్నయ దానిని ఒక ప్రత్యేక పద్యంలో చెప్పేవారు. శంకులోపాఖ్యానంలో ప్రసిద్ధమైన రత్నాలంటే. సూక్తులు ఎన్నో ఉన్నాయి.

కణ్వుడు శకుంతలతో వివాహిత స్త్రీల గురించి చెప్పిన సూక్తి

"పతుల కడన యునికి ధర్మువు" భర్తల దగ్గరే భార్యలకు స్థానం ధర్మం. మూర్ఖుని గురించి "ఎఱిగి ఎఱుగ నొల్లని కఱటిం దెలుపంగ కమల గరుని వశమె" తెలిసి తెలియని మూర్ఖులకు తెలియ చెప్పడం బ్రహ్మకు కూడా సాధ్యము కాదు.

సత్య వాక్యము మంచిది అని చెప్పు సందర్భంలో "సుత శతంబు కంటె నొక సూశృత వాక్యము మేలు" నూరుగురు కొడుకుల కంటే ఒక్క సత్య వాక్యం మేలు అని చెప్పాడు. "ఎల్ల ధర్మంబుల కెల్ల పెద్ద యండ్రు సద్యము" అన్ని ధర్మాల కంటే సత్యము పెద్దది, ముఖ్యమైనది.

లౌకిక నీతి - ప్రభోదకాలు: ఒక సారి పరీక్షిత్తు మహారాజు వేటకు వెళ్ళి అలసిపోయి శమీకుడను ముని ఆశ్రమానికి వచ్చి దాహానికి నీరు ఇమ్మని అడుగుతాడు. తపస్సులో వున్న శమీకుడు జవాబు ఇవ్వకపోవడంతో కోపించిన పరీక్షిత్తు చచ్చిన పామును శమీకుని మెడలో వేసి రాజ్యానికి వెళతాడు. కొంత సేపటికి శమీకుని కొడుకు శృంగి వచ్చి తన తండ్రి మెడలో వున్న చచ్చిన పామును చూచి కోపించి వేసిన వానికి వారం రోజుల లోపల పాము కాటుతో మరణిస్తాడు అని శాపం ఇస్తాడు. శమీకుడు దివ్య దృష్టితో జరిగినది తెలుసుకొని శృంగితో

" క్షమ లేని తపసి తనమును, బ్రమత్తు సంపదయు ధర్మ బాహ్య ప్రభు రాజ్య

ము భిన్న కుంభమున తీ, యము లట్టుల యధ్రువంబులగునవి యెల్లన్"

క్రోధము వల్ల వచ్చే అనర్థాన్ని తెలియచెప్పునీతి ఇది. క్షమా గుణ రహితమైన తపసి తపము, ప్రమత్తుని సంపద, ధర్మబాహ్యుడైన

రాజు రాజ్యము చిల్లు కుండలోని నీరు వలె నిలువదని దీని భావం. 'క్షమ లేని తపసి తనము' అన్నది ఒక్కటే కథకు సంబంధించింది. దానితోపాటు ప్రమత్త సంపద, అధర్మ ప్రభు రాజ్యం అను మరి రెండు కలిపి వానికి మూలంలో కాని ఒక ఉపమానం చూరించాడు నన్నయ. ఇది అన్ని కాలాల్లోను, అన్ని సమయాల్లోను ఉపయోగపడే లౌకికపరమైన ధర్మాన్ని బోధించు నీతి.

రాజనీతి ప్రభోదకాలు: రాజనీతి భోదకాలైన సూక్తులు భారతంలో ఎన్నో వున్నాయి. సౌబిలుని మంత్రియగు కణికుడను వాడు దుర్యోధనునకు రాజ నీతి ఉపదేశించిన సందర్భములో పద్యాలు మూలంలో లేవు.

"జనపాలుడు మృదు కర్మాంబున సైనను గ్రూర కర్మము నైనను నే

ర్పున నుద్ధరించునది ద న్ననపాయతఁబొంది చేయునది ధర్మంబుల్"

రాజు అయిన వాడు మృదువుగా నైన, కఠినముగా నైన, అవసరమైనపుడు తగిన విధంగా ప్రవర్తించి కార్యమును సాధించాలి.

అదే రాజ ధర్మం అని నీతిని తెలియచేశాడు.

ఆధ్యాత్మిక ధర్మ ప్రభోదకాలు: పాండురాజు మరణించినపుడు తల్లి అయిన సత్యవతితో వ్యాసుడు ఆమెను ఓదార్చుచూ ఏకాంతంలో పల్కిన పల్కులు

'మతి దలపగఁ సంసారం బతి చంచల మెండ మావు అట్టుల.

.. . గతకాలము మేలు వచ్చు కాలం కంటెన్'

సంసారము. అతి చంచలమైనది. సంపదలు శాశ్వతములు కావు అని వేదాంత జ్ఞానాన్ని నన్నయ తెలియజేశారు. "గత కాలము మేలు వచ్చు కాలం కంటెన్' 'రాబోయే కాలం కంటే జరిగిపోయిన రోజులు మంచివి.' అనే భావన అందరూ నమ్ముతారు. ఇది కలికాలం ప్రజల నోళ్ళలో నిలిచిపోయిన సూక్తి,

లోకజ్ఞతః నన్నయ లోకజ్ఞుడు కావుననే లోకజ్ఞానం కలిగిన సూక్తులు ఎన్నో తెలియ చెప్పాడు..

దాశరాజు కూతురు సత్యవతి. గంగలో పడవను నడుపుతూ జీవనం సాగిస్తూ ఉంటుంది. ఒకనాడు పరాశరుడను ముని పడవలో ఎక్కి సత్యవతి అంద చందాలు చూచి కామ పరవశుడయ్యాడు ఆ సందర్భంలో

ఎంత శాంతులయ్యా నెంత జితేంద్రియులయ్యుఁగడు వినక్తమయిన చోట
సతుల గిష్టి జిత్త చలన మొందురు రెండు గాము శక్తి వోర్వగలరె జనులు

అవి వర్ణించగా ఎంతటి మహర్షులయిన ఏకాంతంలో స్త్రీ కనబడినపుడు మనసు గతి తప్పుతుంది. మన్మథుని శక్తిని ఒర్చుకొనుట జనులకు సాధ్యము కాదని ఇందలి భావం. ఈ సూక్తి మూల మంచు లేదు. నన్నయ కల్పన..

యయాతి నుహారాజు ముసలివాడైన తరువాత మరల యవ్వనం పొందాలి అనే కోరెక్ కలిగింది. తన కుమారులకు తక ముసలితనం తీసుకొని వారి యవ్వనాన్ని ఇవ్వమని కోరాడు. అందుకు కుమారులు అంగీకరించలేదు.

" నరులు గల కామునైనను దరుణులు రాయుదురు
.....నభీష్ట భోగభాహ్యుడకాఁడే."

అని కొడుకులు నిరసించారు. ఎంతటి అందగాడైన తల నెరిసినచో నానిని ఏ స్త్రీ అంగీకరించదు. కుబేరుడయిన ముసలి తనమున్నచో భోగభాగ్యాలు ఎలా అనుభవించగలడు. మూలములో కొడుకులీ విధముగా అన్నట్లు లేదు..

యయాతి మహారాజు వృషపర్వుడు అనే రాక్షస రాజు కూతురు శర్మిష్టను, రాక్షస గురువగు శుక్రుని కూతురు దేవయానిని వివాహమాడాడు. శర్మిష్టకు శయన సుఖం కలిగించనని శుక్రునికి మాట ఇచ్చాడు. కాని శర్మిష్ట తనకోరిక తీర్చమని యయాతిని అడుగగా అతడు మాట తప్పునట్లు అవుతుందని

భయపడ్డాడు. అప్పుడు శర్మిష్ట బొంకను తప్పులేని సమయాలను యయాతికి వివరించింది. అప్పుడు.

"చను బొంకగ బ్రాణాత్యయమున సర్వధనాపహరణమున వధ గావ

చ్చిన విప్రార్థమున వధూ జన సంగమమున వివాహ సమయమునందున్"

మూలంలో 'ధర్మ యుక్తమని' ఉన్నచోట అనువాదంలో వధగా వచ్చిన విప్రార్థమున అని నన్నయ మార్చాడు. ఇది అతని బ్రాహ్మణ భక్తికి శాస్త్రి వైదుష్యానికి ఒక మచ్చు తునక,

కొన్ని చోట్ల మూలంలో బీజ ప్రాయంగా వున్న భాగాలను గ్రహించి నన్నయ సూక్తిగా పెంచాడు. నీతి ధర్మాలకు నిలయమైన సూక్తులను కథా సందర్భంలో కూడిన పద్యాలలో కాక ప్రత్యేక పద్యాలలో వ్రాశాడు. ఈ విధంగా రుచిరార్థ సూక్తులను ఎన్నింటినో నన్నయ తన భారతంలో ఉపయోగించాడు.

నన్నయ రచన శైలి 'అనువాద పద్ధతి' వర్ణనలు ఛందస్సులు తరువాతి కవులకు ఆదర్శం అయ్యాయి. అందుకు నన్నయకు పూర్వం కవిత ఉన్నా, కవిత్వం ఉన్నా అతడే తెలుగులో మహాకవిగా కీర్తిని సంపాదించుకున్నాడు. తెలుగు కవిత్వానికి అతడు ఆద్యుడయ్యాడు. మార్కండేయ పురాణ కర్త మారన నన్నయను ఆంధ్ర కవితా గురుడు అని స్తుతించాడు. రాజు రాజు భూషణుడు "మణిమస్ కాగాను శాసనుడు సృజియింప' అని తెలుగు సాహిత్య ప్రపంచానికి సృష్టి కర్తగా కీర్తించాడు.

నన్నయ ఇతర కావ్యాలు:

ఆంధ్ర శబ్ద చింతామణి: ఇది తెలుగు భాషకు సంస్కృత శ్లోకాలలో వ్రాసిన వ్యాకరణం. దీనిని రచించటం వలన నన్నయకు "విపుల శబ్ద శాసనుడు' అనే బిరుదు వచ్చింది. ఎలకూచి బాల సరస్వతి దీనికి తెలుగు వివరణ వ్రాశాడు. ఆహోబల పండితుడు దీనికి వ్యాఖ్యానం వ్రాశారు. తెలుగువకు వ్యాకరణం వ్రాసిన పూర్వ లాక్షణికులైన కేతవ, ఎనుకోట పెద్దన మొదలైన వారు దీనిని నప్పుడు రచించినట్లు చెప్పలేదు. ఆంధ్ర శబ్ద చింతామణి రచింపక పోయినను నన్నయకు గల శబ్దామ శాసన బిరుదు పార్థకమవుతుంది.

చాముండికా విలాసం: చాముండికా విలాసమునకే 'చౌడేశ్వరి' విలాసమని నామాంతరం. ఇది మూడు అశ్వాసాల గ్రంథం. సుమారు 120 పద్యాలున్నాయి. మూడవ ఆ ఆశ్వాసము నందలి ఒకే రకంగా లేవు. మొదటి ఆశ్వాసంలో నంద పరీక

బ్రహ్మణుల గురించి రెండు మూడు ఆశ్వాసాల్లో దేవాంగ కులంలోని ఒక శాఖను గురించి తెలుపు కథలు ఇందున్నాయి.

ఆంధ్ర శబ్ద చింతామణి, చాముండికా విలాసము, ఇంద్ర విజయము లక్షణ సారము మొదలైనవి నన్నయ కృతులు కావు. నందంపూడి శాసనం తప్ప భారతేతరమగు నన్నయ రచన ఏదీ లభింప లేదు.

నన్నయ సమకాలికులు:

1. నారాయణ భట్టు మల్లియ రేచన, వేముల వాడ భీమ కవి. అధర్వణా చార్యుడు, పావులూరి మల్లన

నారాయణ భట్టు: నారాయణ భట్టు వాజ్మయ దురంధరుడు. నన్నయకు సమకాలికుడు. సంస్కృత, కర్ణాటక, ప్రాకృత, పైశాచిక ఆంధ్ర భాషలలో కవిశేఖరుడు. 'కవీచ వజ్రాంకుడు' అను బిరుదు కలవాడు. రాజ రాజ నరేంద్రుడు 'కోరమిల్లి' అగ్రహారాన్ని నారాయణ భట్టుకు దానంగా ఇవ్వగా ఆ

దాన శాసనాన్ని నన్నయ రచించాడు. నారాయణ భట్టు నన్నయకు భారతానువాదంలో తోడ్పడుటచే "సాయక పాక శాసనునికి భారత ఘోర రణంబు నందు నారాయణు నట్లు" అని కృతజ్ఞతా పూర్వకంగా నన్నయనారాయణభట్టును శుతించాడు. నన్నయ నారాయణ భట్టు కలిసి జంట కవిత్వం చెప్పి వుంటారని అందుకే "తోడై నిర్వహింపన్" అని నెన్నయ పేర్కొన్నాడని కొందరు భావించారు. కన్నడ మార్గ పద్ధతులను గురించి సూచనలు ఇచ్చులలోను, సంస్కృత భారత ప్రతి నిర్ణయించడం, విద్వత్ సభలందు కలిగిన భాషా వివాదానికి పరిష్కారంసూచించడం మొదలైన విషయాలందు నారాయణ భట్టు నన్నయకు తోడ్పడి వుండవచ్చు. అంతే కాని నారాయణ భట్టు వ్రాశాడనుట మాత్రం సమంజసం కాదు. నారాయణ భట్టు చేసిన సహాయాన్ని స్మరించుట కేవలం నన్నయ విశాల హృదయాన్ని వ్యక్త పరుస్తున్నది.

మల్లియరేచన: తెలుగున మొట్ట మొదటి ఛందో లక్షణ గ్రంథము కవిజనాశ్రయము. దీనిని మల్లియరేచన రచించాడు. ఈయన వైశ్యుడు, జైనమతస్థుడు. 'కవిజనాశ్రయుడు', 'శ్రావకా భరణుడు' అనేవి ఇతని బిరుదాలు. కవిజనాశ్రయంలో ఛందశాస్త్రానికి చెందినవే కాక వ్యాకరణానికి కూడా చెందిన దోషాలు ఇందు కూర్చబడ్డాయి. ఇంకా " సంజ్ఞాధి కారం, వృత్తాధికారం, జాత్యాధి కారం, షట్రత్యయాధికారం, దోషాధికారం అని అయిదు భాగాలున్నాయి. దషాది కారంలో వ్యాకరణానికి చెందిన దోషాలు కూర్చబడ్డాయి. కవిజనాశ్రయంలో చాల చోట్ల రేచన తన పేరు చెప్పుకోవడం వల్ల అతని పేరు మీదనే నేటికి నిలిచి వుంది.

వేములవాడ భీమ కవి: "వచియింతు వేముల వాడ భీమన భంగి నుద్దండ లీల ఒక్కొక్క మాటు" అని శ్రీనాథునిచే ప్రశంస పొందిన వేముల వాడ భీమ కవి నన్నయ కాలం నాటి వాడని పెక్కు మంది అభిప్రాయం. శ్రీనాథుడు కాశీ ఖండంలో నన్నయ, తిక్కన కంటె ప్రథమంగా పేర్కొని స్తుతించుటను బట్టి నన్నయ కంటే పూర్వీకుడని మరి కొందరు భావించారు. 'శత కంధర రామాయణం రాఘవ పాండవీయం నృసింహ పురాణం బసవ పురాణం,

సుమతీ శతకం, హర విలాసం మొదలయిన గ్రంథాలను రచించినట్లు లోకంలో వాడుక. భీమ కవి చెప్పినవని ప్రచారం పొందిన చాటు పద్యాలు లోకంలో అనేకం వున్నాయి. భీమ కవి రాజా కళింగ గంగును సందర్శించినట్లు అతడు చెప్పిన చాటు పద్యాలను బట్టి తెలుస్తుంది. భీమ కవి చెప్పిన చాటు పద్యములోని చారిత్రక పురుషుల కాలాన్ని బట్టి అతడు క్రీ.శ. 11వ శతాబ్ది చివరి పాదమునో 12వ శతాబ్ది ప్రథమ పాదమునో జీవించి ఉండవచ్చని చెప్పవచ్చు. కవిజనాశ్రయము భీమన కృతమని కొందరు రచన అని మరి కొందరి అభిప్రాయం. భీమ కవి గ్రంథాలు లభ్యం కాకున్న చాటువులను శ్రీనాధ, సూరనల ప్రశంసలను బట్టి వేముల వాడ భీమ కవికి తెలుగు సాహిత్యం సుస్థిరమయిన యశస్సు కలిగింది.

పావులూరి మల్లన: పావులూరి మల్లన కమ్మనాటి లోని పావులూరికి కరణము. ఇతనికి రాజ రాజ నరేంద్రుడు 'నరఖండవాడ' అనే అగ్రహారాన్ని దానంగా ఇచ్చినట్లు వీరేశలింగం పంతులు గారు 'ఆంధ్ర కవుల చరిత్రలో' వ్రాశారు. సంస్కృతంలో మహా వీరాచార్యులు రచించిన సార సంగ్రహ గణితమును పావులూరి మల్లన తెలుగులోకి అనువదించాడు. దీనికి పావులూరి మల్లన గణితం అని పేరు, దశ విధ గణితాలలో మొదటిది అయిన భిన్న ప్రకీర్ణమును మాత్రమే మల్లన అనువాదం చేశాడు. శాస్త్రీయగ్రంధంలో దీనికి చాల ప్రచారం వుంది. పౌర సంగ్రహ గణితము మంగళాచరణమును శ్రీ. తో. ప్రారంభించుటయే గాక ద్వితీయాధ్యాయ ప్రారంభం కూడా సంస్కృత శ్లోకంలో రచించాడు. మెల్లన గణిత శాస్త్రం ఆంధ్ర జైన వాఙ్మయానికి సంబంధించినదని నిడుదవోలు వెంకటరావు తెలుగు కవుల చరిత్రలో చెప్పారు. కానీ పావులూరి గణితానికి, జైన వాఙ్మయానికి ఎట్టి సంబంధం వున్నట్లు కనబడదు. ఈ గణితంలో ఆనాటి కొలమానం, నాణేవు విలువలు, కొన్ని సాంఘిక విషయాలు వుండటం వల్ల చరిత్ర విద్యార్థులకు పనికి వచ్చే మంచి పుస్తకం

అధర్వణా చార్యుడు; నన్నయకు సమకాలికుడు అధర్వణాచార్యుడు. ఆది పర్వము నుండి కాక విరాట పర్వంనుండి భారతాన్ని రచించటం వల్ల

నన్నయ తరువాత వాడని అంటారు. ఈయన పద్యాలు సంస్కృత భూయిష్టమైనవి, ప్రౌఢమయినవి. ఈయన కవి మాత్రమే కాదు. లాక్షణికుడు కూడా " కారికావళి అనెడి వికృత వివేకం" త్రిలింగ శబ్దాను శాసనం, అధర్వణ ఛందస్సు అను మూడు లక్షణ గ్రంథాలు ఈయన పేరుతో వ్యాప్తిలో ఉన్నాయి. అధర్వణ ఛందస్సులోని మరొక పద్యాన్ని బట్టి 28 యతి భేదాలను పేర్కొన్నట్లు తెలుస్తుంది. ఈయన నన్నయ సమకాలికుడు కాదని కొన్ని వాదాలు ఉన్నవి. తిక్కనకు సమకాలికుడు కొంచెం పూర్వమో అయి వుంటాడు.

మాదిరి ప్రశ్నలు:

1. నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని వివరించండి
2. నన్నయ కవితా శైలిని తెలియ జేయండి.
3. నన్నయ సమకాలికులను తెలియ జేయండి.
4. ఎన్నియలను వివరించండి.

ఆధార గ్రంథాలు:

తెలుగు సాహిత్య సమీక్ష - డా||. జి. నాగయ్య

ననయ వ్యాస పరిష్కారము -- డా॥ జొన్నలగడ్డ మృత్యుంజయ రావు -

ఆంధ్ర సాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మీ కాంతము

మహా భారతము మానవ స్వభావ చిత్రణము - అప్పుకోడు వెంకట సుబ్బయ్య

సంస్కృతాంధ్ర భారత భాగవతములు సదృశ్య విషయ పరిష్కార వివేచన - అప్పుకోడు వెంకట సుబ్బయ్య

నన్నయ తీర్చిన శకుంతల - డా. బండారు జ్యోతి స్వరూప రాణి

డా. బండారు జ్యోతి స్వరూపరాణి

UNIT-3

శివ కవి యుగం

ఉద్దేశ్యం:

శివ కవుల గురించి, వారి కవితా విశేషాల గురించి, శివ కవి యుగం లక్షణాల గురించి వివరించటం ఈ పాఠం ఉద్దేశ్యం.

పరిచయం:

తెలుగు సాహిత్య చరిత్రలో నన్నయ, తిక్కన మధ్యకాలాన్ని శివ కవి యుగమని చారిత్రకులు నిర్ధారించారు. నన్నయ వైదిక మత ధర్మాన్ని, ఆర్ష విజ్ఞానాన్ని ఆనాటికి పునరుద్ధరించే ప్రయత్నమే భారతాంధ్రీకరణ. జైన, బౌద్ధ మతాల వల్ల వైదిక మతం క్షీణించి పోయే దశలో నన్నయ భారతం చిరుదీపమయింది. అనంతరం శైవం విజృంభించింది. దీనికి కొంత చారిత్రక చరిత్ర ఉంది.

రాజరాజ నరేంద్రుని కుమారుడు రాజేంద్ర చోళుడు (1063 - 1112) కులోత్తుంగ చోళుడనే బిరుదు నామంతో వేంగీ చాళుక్య, చోళ రాజ్యాలకు అధిపతిగా ఉన్నాడు. రాజమహేంద్ర వరము నుండి రాజ్యాన్ని తన తల్లి పుట్టిల్లయిన తమిళ దేశానికి మార్చాడు. అందువల్ల రాజు ప్రతినిధులతో రాజ్యం పాలింపబడింది. అందువల్ల తమిళ ప్రాబల్యం పెరిగి తెలుగు సాహిత్యానికి కాస్త అవరోధం ఏర్పడింది. రాజు ప్రతినిధులతో కుమ్మక్కయిన్ ద్రావిడ బ్రాహ్మణులు వేంగి దేశంలో ఉన్నతోద్యోగాలను, ఆగ్రహారాలను రాయించుకున్నారు. దీనికి తోడు వేంగిని పాలించిన విక్రమ చోళుని అశ్రద్ధ వల్ల ఆ ప్రాంతం పశ్చిమ చాళుక్యుల వశమయింది. పశ్చిమ చాళుక్యుల ప్రతినిధులు వెలనాటి చోళులు. వీరు గుంటూరు మండలం లోని చందవోలు

(చందోలు) నుండి తెలుగు దేశాన్ని పరిపాలించారు. వీరి సామంతరాజుల పరస్పర అసూయా ద్వేషాం వల్ల తెలుగు దేశం వెలనాడు - పలనాడు పాకనాడు కమ్మనాడు మొదలయిన మండలాలుగా విభక్తమయింది. దీనికి తోడు అప్పటికి ఉన్న బ్రాహ్మణ పండితుల్లోని శైవ వైష్ణవ భేదాలు పరస్పర వైషమ్యాలకు, విరుద్ధ సంఘటనలకు, కల్లోలాలకు దారి తీసింది. ఇది రాజకీయ సంక్షోభానికి నాంది అయింది. క్రీ.శ. 1181 - 1182 మధ్య కాలంలో జరిగిన పల్నాటి యుద్ధం మరింత కక్షలు కార్పణ్యాలకు వర్గ విభేదాలకు మార్గమయింది. అందువల్ల అదే కాలంలో మల్లికార్జున పండితుడు. పాల్కురికి సోమన తదితరులు శైవ మత ప్రాధాన్యమైన గ్రంథ రచనకు, మత విస్తృత ప్రచారానికి కృషి చేశారు.

శైవ మతం భక్తి ప్రధానం. శైవుల్లో గురువు, దైవం, తల్లి, తండ్రి సర్వం శివుడే. శివ దీక్షను ఏ గురువయినా ఈయవచ్చు. కుల, మత, వర్గ భేదం లేదు. గురువు హస్తం శిష్యుని మస్తకం తాకినట్లయితే ఆనాటి నుంచి శివ దీక్ష పొందిన శిష్యుడు శివ భక్తుడయి దీక్షా దక్షుడవుతాడు. శైవంలో పాశుపతులు, కాపాలికులు, కాలాముఖులు - గోరక్ష నాథులు, రాసేశ్వరులు మొదలయిన తెగలున్నాయి. శైవ సంప్రదాయాలలో కాలాముఖ - పాశుపత శైవం ముఖ్యమైనవి. దీనికి తోడు దక్షిణ భారత దేశమంతా నయనారులు శైవ మతాన్ని వ్యాప్తి చేశారు. వీరినే అరువత్తిమూపుర (63) నయనార్లు అంటారు. వీరి గాధలు, బోధలు జన సామాన్యం పై ప్రగాఢ ముద్ర వేసింది. ప్రజలకు మతం పై విశ్వాసం, అభిమానం పెరిగింది. అది వీర శైవానికి దారి తీసింది. అది ఆవేశ పూరితంగా మారింది. వీరిలో బసవ జంగమ సంప్రదాయం అతి సామాన్యుడి వరకూ అందుబాటయింది. నీర శైవ ఉధృతికి ఇతర మతాలన్ని వెలవెల బోయాయి. వీర శైవం కర్ణాటక దేశంలో బసవేశ్వరుడు పునరుద్ధరణ చేశాడు. శివ కవి యుగంలో ప్రధానంగా పేర్కొనదగిన కవులు ముగ్గురు, నన్నెచోడుడు - పాల్కురికి సోమన మల్లికార్జున పండితారాధ్యుడు.

నన్నెచోడుడు:

నన్నెచోడుడనే కవి ఉన్నాడని తొలిగా సాహిత్య ప్రపంచానికి చాటి చెప్పిన వాడు మానవల్లి రామకృష్ణ కవి. నన్నెచోడుడు అనే కవి క్రీ.శ. 940

ప్రాంతంవాడని 'కుమార సంభవము' అనే ప్రబంధమును రచన చేశాడని 1909లో ప్రకటించాడు. ఐతే పండితులు మాత్రం నన్నెచోడుడు 1120 ప్రాంతం వాడని నిర్ధారణ చేశారు. నన్నెచోడుడనే కవే లేడని కుమార సంభవము మానవల్లి రామకృష్ణ కవి కృతమనే వాదం కూడా ఒకటుంది.

తెలుగు సాహిత్యంలో ప్రబంధ శబ్దం నన్నెచోడుడే ప్రయోగించాడు. అందువల్ల కుమార సంభవమే తొలి తెలుగు ప్రబంధము. పన్నెండ్వాసాలు గల ఉద్గ్రంథము. కృత్యాదిలో మంగళా చారణము, సత్కవిస్తుతి, కుకని నింద ఉన్నాయి. ఇంకా ఉత్తమ ధర్మబోధ, ఉత్తమ కామము, అర్థ వివేచనము, మోక్షోపాయము వర్ణితమయినాయి. నన్నెచోడుడే నా చెప్పంబూనిన దివ్యకథా సూత్రం బెట్టిదనిన' అనే అధ్యాయాల వివరణ చెప్పాడు. 1. సతిజన్మం 2. గణపతి జననం 3. దక్షయజ్ఞ ధ్వంసం 4. పార్వతి జన్మ 5. శివుని ఉగ్ర తపస్సు 6. దేవతల కల్లోలం 7. మన్మధ దహనం 8. పార్వతి తపస్సు 9. శివ పార్వతుల కళ్యాణం 10. వాళ్ళ రతి క్రీడలు 11. కుమార జననం 12. తారకాసుర సంహారం,

పన్నెండు ఆశ్వాసాల్లో కొన్ని తక్కువగా, మరికొన్ని విస్తారంగా వర్ణించాడు. ఐతే నవరసాలు, అష్టాదశ వర్ణనలూ, ముప్పై రెండు అలంకారాలు గాక చిత్ర కవిత్వాలు, బంధ కవిత్వం ఇమిడ్చాడు. మొత్తం 2005 గద్య పద్యాలు, సంస్కృత వృత్తాలు 454, 895 దేశజాత్యుప్త జాతులు, అధిక భాగం కంద పద్యాలున్నాయి. ప్రతి ఆశ్వాసం కంద పద్యంతోనే ప్రారంభమవుతుంది. ఒక ఆశ్వాసం ఏ) విభక్తితో అంతం చేస్తే తరువాతి ఆశ్వాసం అదే విభక్తితో ప్రారంభం చేయడం ఈయన ప్రత్యేకత. ఇందులో శివుడు నాయకుడు. దివ్యుడు, ధీరోదాత్తుడు, నాయిక పార్వతి. నాయికా నాయకుల పరస్పర అనురాగం, విప్రలంభ సంభోగం ఇందులో వర్ణింపబడినాయి. చివరి రెండాశ్వాసాల్లో నాయకా నాయకుల ప్రసక్తి లేకున్నా వారికి సంబంధించిన ఇతి వృత్తం ఉంది. 'శృంగారము అంగిరసము, వీరము తక్కినవి అంగములుగా యధోచితముగా పోషింపబడ్డాయి.

నన్నెచోడుడే తొలిసారిగా జాను తెనుగు, వస్తు కవిత అనే పద ప్రయోగం చేశాడు.

జాను తెనుగు - నిర్వచనాలు - వ్యాఖ్యానాలు:

జాను తెనుగు అంటే అచ్చమైన తెనుగు అని అర్థం. ఈ జాను తెనుగు అనే మాటను ఆయా పండితులు అనేక విధాలుగా వ్యాఖ్యానించారు.

చిలుకూరి నారాయణ రావు: జాను అనేది చదునుకు రూపాంతరం. ఇది చతుర శబ్ద భావము, సర్వజన సుబోధకమైన తెలుగు అని వ్యాఖ్యానించారు.

శ్రీ పాద లక్ష్మీపతి శాస్త్రి: జాను తెనుగు అంటే అచ్చ తెనుగు అనీ, దేశీయ పదాలయిన తెలుగు మాటలే జాను తెనుగు అని వ్యాక్యానించారు.
నేలటూరి వేంకట రమణయ్య: జాను అంటే జాణ - అందమైన అని అన్నారు. జాను తెనుగు విశిష్ట పండితులు వ్యవహరించే మేలి తెనుగు అని వ్యాఖ్యానించారు.

జాను అంటే అందమైన, సౌందర్యమైన, ఇంపైన, స్పష్టమైన తెలుగని దేశీయమైన తెలుగని పండితులు తేల్చి చెప్పిన మాట. సాహిత్య ప్రయోగాల్లో కూడా జాను తెనుగు అనే ప్రయోగం కన్పిస్తుంది. 'పాల్కురికి సోమన' జాను తెనుంగున విన్నవించెదన్ అని వృషాధిప శతకములో పేర్కొన్నాడు.

'ఉరుతర గద్య పద్యోక్తుల కంటే

సరసమై బరగిన జాను తెనుగు'

అని కూడా బసవ పురాణావతారికలో అన్నాడు. నన్నెచోడుడే సరళములు గాగ భావములు, జాను తెనుంగున నింపు పెంపుతో బిరిగొన వర్ణనల్, అని చెప్పాడు.

వస్తు కవిత :నన్నెచోడుడు వాడిన మరో ప్రయోగం వస్తు కవిత. వస్తు కవిత అంటే సంస్కృత చంపూ లక్షణము ననుసరించి వ్రాయబడిన గద్య

పద్యాత్మక కావ్యము', పండితులు ఆయా విధాలుగా వ్యాఖ్యానించారు. ఆమరేశం రాజేశ్వర శర్మ: వస్తు శబ్దమునకు ప్రకృతి యని అర్థము. కాబట్టి వస్తు కవిత అనునది 'ప్రకృతిని గూర్చి వర్ణించు కవిత'

ఖండవల్లి లక్ష్మీరంజనము: 'వస్తు కవిత్వమనగా వర్ణనాత్మకమైన ఘణితియని ఈతని భావమై యుండును'. ఇదే విధంగా కోరాడ రామ కృష్ణయ్య. తిమ్మా వజల కోదండ రామయ్య కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

వస్తు కవిత అనే ప్రయోగం కన్నడంలో తొలిగా కన్పిస్తుంది. నృప తుంగుడు (814 - 817) వస్తు విస్తర రచన, పంపకవి (941) విక్రమార్జున విజయము నందు వర్ణక - వస్తు విద్య, నాగవర్మ - (క్రీ.శ. 10వ శతాబ్ది) వస్తు కవి అని చెప్పుకున్నాడు. కన్నడములో వస్తుక - వర్ణకు రెండు కావ్య భేదాలున్నాయి.

ఈ విధంగా ననెన్నెచోడుడు జాను తెనుగు - వస్తు కవిత అనే పద ప్రయోగాలు నూతనంగా చేశాడని పండితులు కుమార సంభవము ఆధారంగా చెప్పారు.

ఏది ఏమయినా కుమార సంభవము ఆద్యంతమూ ధర్మార్థ కామ మోక్షాలయిన చతుర్విధ పురుషార్థాలకు ప్రతీక. శివ మహిమ తెలియ జేసే గ్రంథం. ఈ కథకు మూలము శివ పురాణము, స్కంధ, వాయు, బ్రహ్మాండ పురాణాల్లోను భారత రామాయణాల్లో సంగ్రహంగా ఉంది. సంస్కృత కాళిదాసు కుమార సంభవము రేఖా మాత్రంగా స్వీకరించినా భాషాంతరీకరణం కాదు. స్వతంత్ర కావ్యము. అయితే ప్రబంధాను కూలమైన మార్పులు ఉన్నాయని అంగీకరించక తప్పదు.

శివ కవుల ప్రత్యేకతలు:

1. శివుడు మినహా యితరుల యితి వృత్తాంతాలను ఏ కవి కావ్య వస్తువులుగా గ్రహించరు.

2. మతానికి కవిత్వానికి సన్నిహిత సంబంధం కలిగించి శైవ మత ప్రచారానికి, శైవోద్ధరణకు కృషి చేశారు.

3. వారి జీవితాలతో పాటు కవిత్వాన్ని శివార్పితం చేసిన సమాజ కవులు వీరు.

4. శైవేతర కవుల్లో ఎంత సమర్థులున్నా వారిని స్మరించరు. అనుకరణ యోగ్యుడు కాకపోయినా, అల్పుడయినా శివ కవులనే అనుసరించి అనుకరిస్తారు. వీరి కవిత్వంలో పరమత నింద అధికం.

5. ఛందో వ్యాకరణాది నియమోల్లం ఘనకు వెనుదీయ లేదు. 6. జాను తెనుగు, వస్తు కవిత అనే సంప్రదాయాలను ప్రవేశ పెట్టారు. అదే పద్ధతిలో అచ్చ తెలుగు పదాలను, మారుమూలనున్న తెలుగు పలుకుబడిని కావ్యాల్లో అక్షర బద్ధం చేశారు. శైవ వేదాంతాన్ని దేశీయ పరం చేశారు.

7. శైవ భక్తులు ఎంత అల్పులయినా వారి గాధలను, జీవితాలను అక్షర బద్ధం చేసారు. కుల గోత్రాలకు అతీతంగా అన్ని వర్గాలను ఆకర్షించారు. స్త్రీ పురుష భేదం రూపు మాపారు.

8. వీరి కావ్యాలు నిత్య పారాయణకు ఉపయోగపడే విధంగా రచనలు చేశారు.

9. వీరి రచనలు దాదాపు స్వతంత్ర కావ్యాలుగానే రచన చేశారే తప్ప అనువాద సాహిత్యం కాదు.

తెలుగు సాహిత్య చరిత్రలో శివ కవులది ప్రత్యేకమైన రచనగా కన్పిస్తుంది. వారి వ్యక్తిత్వం రచనా విధానం కూడా ప్రత్యేకతను సంతరించుకున్నందు వల్ల శైవులు కాని మార్గంలోకి వీరు రాలేదు. స్నేహ హస్తాన్ని అందించలేదు. అందుకే వీరిది ప్రత్యేకమైన వర్గమై సమాజంలో ఒక విచిత్ర వర్గమై నడిచింది.

పాల్కురికి సోమనాథుడు:

సాహిత్యం ద్వారా సమాజాన్ని, సామాజిక జీవితాన్ని సాహిత్యం ద్వారా చూసిన సమాజ కవి, శైవ కవి పాల్కురికి సోమనాథుడు. ఆయన సాహిత్యమంతా ప్రజల కోసమే. శైవ మత వ్యాప్తి కోసమే. అందునా ప్రజా వాణిని, ఆ బాణిని అందుకున్న వాడి గల క సోమనాథుడు.

ప్రజల్లో ఉన్న జానపద సాహిత్య ప్రక్రియలోని తరువోజను మార్పు చేశాడు. ఆడవాళ్ళ వడ్లు దంచే చోట పాడే తరువోజు చందాన్ని రెండు భాగాలు చేసి దానికి ద్విపద అనే నామకరణం చేసి సాహిత్యాన్ని సమాజపరం చేశాడు.

ఉదుతర గద్య పద్యోక్తుల కంఱె

సరసమై బరగిన జాను తెనుగు

చర్చించగా సర్వ సామాన్యముగంట

కూర్చెద ద్విపదలు కోర్కెదైవా

అని బసవ పురాణములో పేర్కొన్నాడు.

కాకతీయ సామ్రాజ్యాన్ని గణపతి దేవ చక్రవర్తి ఓరుగల్లు రాజధానిగా పాలిస్తూ ఉండే రోజుల్లో రాజధానికి దాదాపు పన్నెండు క్రోసుల దూరంలో 'ఉన్న పాల్కురికి అనే గ్రామంలో దాదాపు క్రీ.శ. 1240 ప్రాంతాల్లో సోమనాధుడు జన్మించాడు. తండ్రి విష్ణు రాను దేవుడు, తల్లి శ్రేయా దేవమ్మ, సంప్రదాయమైన కుటుంబంలో జన్మించి వేద వేదాంగాలు అధ్యయనం చేశాడు. కర స్థలం విశ్వనాధయ్య అనే గురువు దగ్గర కవితా రహస్యాలు తెలుసుకున్నాడు. ఉడుకు నెత్తురు ఉబికే వయస్సులో సామాజిక స్థితిని తెలుసుకున్నాడు కాబట్టి తన కవిత్వాన్ని, కావ్య రచననను సమాజ పరం చేయడానికి సిద్ధమయ్యాడు. అదే అతన్ని శైవ మత స్వీకారానికి దారి తీసింది. కుల మతాలు లేని శైవం, స్త్రీ, పురుష భేదం లేని శైవం ఆయన్ని ఆకర్షించింది. అందుకే గురు లింగార్యుడనే గురువు వద్ద శివ దీక్ష పొందాడు. దీక్షా కాలంలో గురు హస్తం శిష్యుని మస్తకాన్ని తాకుతుంది. వెటనే శిష్యుడు మరో జన్మ ఎత్తినట్టు లెక్క. ఈ జన్మలో గురు హస్తం నుంచి శిష్యుడు ఉద్భవిస్తాడు. గురుహస్తమే తల్లి, తండ్రి సర్వమూను. గురు గోత్రమే తన గోత్రం. అదే శైవం. తనదీక్షా సమయంలో గోడగి త్రిపురారి అనే భక్తుని పరిచయం జరిగింది. ఇద్దరూ పండితయ్యగారి శివ తత్త్వ సారాన్ని క్షుణ్ణంగా చదివారు. అందుకే ఒకటయ్యారు. అదే వారి స్నేహానికి గుర్తుగా సోమన తన తొలి గ్రంథమైన అనుభవ సారం గోడగి త్రిపురారికి వినిపించి ప్రథమ శ్రోతను చేశాడు. సోమన

తెలుగు వారి కోసం తెలుగు ఛందాన్ని ఉపయోగించి ద్విపద ద్వారా లోకాన్ని మేలుకొలిపాడు.

"తొలి కోడి కను విచ్చి నిలిచిమై వెంచి

జలజలా రెక్కలు సడలించి నీల్ల

గ్రక్కున గాలార్చి కంఠంబు నిచ్చి

ముక్కున నీకెలు చక్కొల్పి కడుపు

నిక్కించి, మెడసాచి నిక్కిమున్నూచి

కొక్కరో కుర్రని కూయకమన్న "

అంటూ తెలుగు తోట మొదటగా తెలుగు కంఠమెత్తిన వాడు పాల్కురికి సోమన. ఆయన రచనలు దాదాపు 30 ఉన్నాయి. తెలుగు, సంస్కృత, కన్నడ, తమిళ, మరాఠీ, హిందుస్తాని భాషలు నేర్చినవాడు. తన రచనలు మాత్రం తెలుగు, సంస్కృతం, కన్నడ భాషల్లో రచించాడు.

పాల్కురికి సోమన కృతులను మొత్తం మూడు శాఖలుగా విభజింపవచ్చు.

1. పద్య కృతులు

2. లఘు కృతులు

3. ద్విపద కావ్యాలు

1. పద్యకృతులు: పద్యకృతుల్లో అనుభవసారం, వృషాధిప శతకం, చతుర్వేద సారం, చెన్నమల్లు సీసములు,

అమభవసారము: ఇది పాల్కురికి సోమన తొలి కృతి, ఇది గోడగి త్రిపురారి అనే స్నేహితునికి శ్రోతగా చేసుకున్నాడు. ఇది కథా రూపమైన కావ్యం కాదు. ఇందులో మొత్తం 243 పద్యాలున్నాయి. కంద పద్యాలు పద్యాలు 162, 23, చంపకమాలలు 23. ఉత్పల మాలలు 16. మత్తేభములు 5, శార్దూలములు 5. తరువోజులు 2. తేటగీతి 1. మహాస్రగ్ం 1, త్రిభంగి 1, క్రౌంచ పదము 1. మాలిని 1, వనమయూరము 1.

ఇందులోని సీస పద్యాలన్నింటికీ ఎత్తుగీతి, ఆటవెలది పద్యాలున్నాయి. తేటగీతి మాత్రం ప్రత్యేకంగా ఒకటి మాత్రమే కన్పిస్తుంది. ఇక్కడ మరో కొత్త ఛందస్సు తెలుసుకోవచ్చు. త్రిభంగి అనే చందము ఇంత వరకు సోమన తప్ప మరెవరూ ప్రయోగించలేదు.

అనుభవసారము శ్రీ తో ప్రారంభమై శ్రీ తోనే ముగుస్తుంది. ఇందులో కథా రూపమైన ఇతి వృత్తం లేదు. గురుభక్తి మహిమ, శివ పూజా విధానం, లింగార్చన విధి, జంగమ సేవ, భావ క్రియార్చన విధి, షటీస్థల స్వరూపము మొదలయిన వీర శైవ విశేషములున్నాయి. అనుభవసారం బనగా.

"మనసి జహరు శుద్ధ భక్తి మార్గము వేదో

భక్త నిరూఢి బురాణ రహ

న్య నియుక్తిని వివరించు నదియెట్లన్నన్"

అని అంటాడు. ఇది శుద్ధ శివ భక్తి మార్గము. పైగా 'శివుని మహిమ తెల్చినట్టి మల్లికార్జున పండితయ్య గారి దలతు నను దినంబు' అని అంటాడు. ఇక్కడ బసవని వేరెక్కడా తలచుకోలేదు.

అనుభవ సారములోని వీని పద్యాలు ఏ పాదానికాసారం విడివడి ప్రత్యేకంగా కన్పిస్తుంది. ఇది భవితలో శ్రీనాధునికి మార్గదర్శకమయిందనీ భావించవచ్చు.

"గురుమూర్తి యను కల్పతరు వొప్పు

దత్తరు, మూలంబు కరుణాన్వితల దృష్టి

యాద్యశాఖోన్నతి యాజ్ఞ మహత్య మే.

యుప్య శాఖ లాదిత్యది తములు

వెల్ల వెంబులు శ్రితుల ప్రసవముల్

మంత్రముల్, ఫలము లింగంబు తత్పరి మళంబు

జంగమ బోధల సారంబు నిత్య ప్ర

సాదాదిక నయనోత్సవము ముక్తి

గుచు నా యనుచు నఖండితం

యగుచు నాది కాది సకల నిష్కళాంగ మగుచు .

నభిమతార్థ దాయి యగుచు శిష్యా వళిం

దన్ను జేర్చు కొనుచు దాత యగుచు"

ఈ విధంగా సాగే సీస పద్య నడక భావితర కవులకు మార్గదర్శకమైనదని భావించవచ్చు. శైలి సంస్కృత పద సమ్మి శ్రమంగా ఉంది. తెలుగు నుడికారపు పెంపు కూడా కన్పిస్తుంది.

| తన తొలి రచనలో సోమన వాడిన ఛందస్సుల్లో ద్విపద లేదు. ఐతే ద్విపదకు పూర్వ రూపమై తరువోజులు రెండు ఉన్నాయి.

ద్విపద ఐతే ఉత్తరోత్తరా చేపట్ట బోతున్నాడో దాని పూర్వ రూపమైన తరువోజుతో ముగిస్తూ మంగళ మహా శ్రీ లు వాడాడు. ఆ తర్వాత అతను తరువోజల ప్రయోగించనూ లేదు.

వృషాధిప శతకము: బసవా! బసవా! వృషాధిపా అనే ఒకే మకుటముతో 108 చంపకోత్పల మాలలతో రచింపబడిన శతకమిది. మకుట నియమమును బట్టి సంఖ్యా నియమమును బట్టి లభించిన శతకాలలో ఇది మొదటిది. ఇది పూర్తిగా శివస్తుతికి సంబంధించింది. మొదటి **49** పద్యాలు శబ్దాలంకారాలతో అంత్య నియమ యుక్త పదగ్రస్తంగా ఉన్నాయి. 50 - 64 వరకూ సంస్కృతాంధ్ర, ద్రావిడ, కర్ణాట, మహారాష్ట్ర భాషల్లో శివుని స్తుతించాడు. దీని వల్ల ఈ కవి బహు భాషా జ్ఞానం కలవాడని తెలుస్తుంది. పైగా భగవంతుని ఏ భాషలో స్తుతించినా ఫల కృతి ఒకటేనంటాడు. ఈ బహు భాషా పద్యాలలో మరో వినూత్నమైన పద్ధతి ప్రవేశ పెట్టాడు. దీన్ని మణి ప్రవాళము అంటారు. 59వ పద్యంలో 'విన్ వరివస్క రోమ్య పొమ్మనుచు మణి ప్రవాళమున వంకన సేయుదు' నని పేర్కొన్నాడు. ఇది సంస్కృతాంధ్ర భాషల్లో ప్రస్తుతించిన పద్యం. ప్రవాళము అంటే పగడం, చిగురు అనే అర్థాలు. ఎరుపు - తెలుపు కలిసి ఒక దానితో మరొకటి కలిసి మెలిసి ప్రత్యేక వర్ణంగా సముజ్జ్వలంగా భాసించడం ఇందులోని విశేషం. ఒక భాష మణి అయితే మరో భాష చిగురు వలె యిమిడి పోవడం. అదే విధంగా రెండు భాషలు కలిసి ఒకే బంధంలో యిమిడి పోవడం ప్రత్యేకత. సంస్కృతాంధ్రాలయితే సాధారణం అనుకోవచ్చు. కాని ద్రావిడాంధ్ర, సంస్కృత మిశ్రమంతో ఒక పద్యం, సంస్కృత ద్రావిడ కర్ణాటకాంధ్ర మహారాష్ట్ర భాషల్లో కలిపి ఒక పద్యం, కర్ణాటక సంస్కృత భాషల్లో మరో పద్యం రచించాడు. ప్రత్యేకించి మరో అచ్చ తెలుగు పద్యం కూడా ఉంది.

" బలుపోడ తోలు చీరయును పాపెసల్ గిలు సారు కన్నువే

న్నెల తల చేదు కుత్తుకయు నిండిన నేలుపు జేటు నల్లుపూ

సలు కల తేని వెంకవని జాను తెనుంగున విన్నవించెదన్

బసవా! బసవా వృషాధిపా ""

అనే పద్యంలో జాను తెనుగు అనే పద ప్రయోగంతో వాడాడు సోమన.

అనంతరం చివరిగా ముప్పై అయిదు పద్యాలు శివభక్తుల కథలున్నాయి. ప్రాసంగికంగా పేర్కొన్న ఈ కథలు బసవ పురాణం నుంచి, పండితారాధ్య

చరిత్ర నుంచి స్వీకరించినవే. వృషాధిప శతకము భాష, భావం, భక్తి ప్రత్యేకతను సంతరించుకుంది. పైగా యమకాను ప్రాసాది శబ్దాలంకార వైచిత్రి, అష్ట భాషా ప్రావీణ్యము కన్పిస్తుంది.

చతుర్వేద సారము: వీరశైవము శ్రుతి, స్మృతి, సమ్మతి అని నిరూపించడం కోసం చతుర్వేద సారమును పాల్కురికి సోమన రచించాడు. ఇది బసవ లింగ అనే మకుటముతో 357 సీస పద్యాల్లో చెప్పిన శతకం. దీన్నే బసవ లింగ శతకం అని కూడా అంటారు. ఇందులో బసవ శబ్ద విచారము బసవనామోచ్చారణ మహిమ, శివాధిక్యము, విభూతి రుద్రాక్ష లింగ ధారణ మహాత్మ్యం మొదలయిన శైవ మత సంబంధించిన విషయాలున్నాయి. నన్నయ భారతం లోని అవతారికలో 'ధర్మతత్వ జ్ఞులు ధర్మశాస్త్రంబని ' అనే పద్యానికి వైదికులిది శుద్ధ వైదికంబని' అనే పద్యం అనుకృతిగా భావించవచ్చు.

చెన్నమల్లు సీసములు: సోమనాధుని ఇష్ట దైవం శ్రీశైలంలోని మల్లికార్జునుడు. చెన్నమల్లుడు శ్రీశైల మల్లికార్జునుడే. ఇందులో మొత్తం 32 సీస పద్యాలున్నాయి. రెండు కంద పద్యాలు ప్రక్షిప్తాలని అంటారు. సోమన శివైక్యము చెందేటప్పుడు 32 మెట్లు దిగుతూ జీవ సమాధిలోకి వెళ్ళేటప్పుడు 32 సీస పద్యాలు చెప్పాడనే గాథ ప్రచారంలో ఉంది. కాని ఈ పద్యాలు ఆయన నడిమి వయస్సులో చెప్పాడని బండారు తమ్మయ్య గారి అభిప్రాయం..

లఘు కృతులు: సోమన లఘు కృతుల్లో 13 లభిస్తున్నాయి. వాటిల్లో 5 గద్యలు, 1 రగడ, 2 ఉదాహరణలు, 1 పంచకము, 2 అష్టకములు, 2 స్తవములున్నాయి. అన్నీ బసవేశ్వరుని భక్తి తన్మయత్వంతో కీర్తించినవే. స్తుతికి అనుకూలంగా ఉండేందుకు రచించిన లఘు కృతులుగా చెప్పవచ్చు.

గవ్యలు: పంచ ప్రకార గద్య, నమస్కార గద్య, అక్షరాంక గద్య, అష్టోత్తర శతనాము గద్య, శరణు బసవ గద్య అనేవి సంస్కృతంలో రచించాడు. ఆంధ్ర శ్రీ లక్షణాల కన్నా వీటిల్లో కొంత విలక్షణత ఉంది. ఇవి ప్రాచీన కర్ణాటాంధ్ర గీర్వాణ ఛందస్సంప్రదాయాల ననుసరించిన కృతులుగా పేర్కొంటారు.

రగడలు; రగడ అనేది ఒక సాహిత్య ప్రక్రియ. కన్నడంలో మందా నిలము, లలితము, ఉత్సవము అని మూడు రకాల రగడలున్నాయి.. ఐతే తెలుగులో

మాత్రంబకే ఒక పద్ధతిలో సాగిన ఈ రగడలో 108 పాదాలున్నాయి. మొదటి 78 పాదాలు ద్విపాద్యాంత ప్రాస నియమం ఉంది. తరువాత 14 పాదాలు ద్విపద పంక్తులు లాగ ప్రాస నియతి ఉంది. తర్వాతి 8 పాదాల్లో ఈ నియమంలో కొంత విలక్షణ కన్పిస్తుంది. బసవ రగడ ప్రారంభంలో ఉత్సాహ వృత్తము, ప్రతి పాదాంతంలో శరణు బసవ అనే మకుటము ఉన్నాయి. ఆద్యంతాల్లో రెండు కన్నడ పద్యాలుండటం విశేషం.

సోమన రచించిన బసవ రగడ మాత్రమే ప్రస్తుతం లభిస్తుంది. ఐతే బసవాధ్యరగడ, గంగోత్పత్తి రగడ, సద్గురు రగడలను రచన చేసినట్టు పెడుపర్తి పోనున చెప్పినా అవి అలభ్యం.

ఉదాహరణ వాఙ్మయం: తెలుగు సాహిత్యం నుండి సంస్కృతం లోనికి వెళ్ళిన సాహిత్య ప్రక్రియ ఉదాహరణ వాఙ్మయం. మాత్రా గణ బద్ధమైన పద రచన యిది.

ఈ ప్రక్రియలో ఎనిమిది విభక్తులతో ఎనిమిది వృత్తాలు, ఎనిమిది కళికలు, ఎనిమిది ఉత్కళికలు, చివర సార్వభక్తిక పద్యము కూర్చి రచింపబడి ఉంటుంది.

ఈ వాఙ్మయం కేవలం స్తుతి రూపకమైనది. పద్యాలు రాగ ప్రధానాలు. బసవేశ్వరుని మహిమ వర్ణించే ఈ ప్రక్రియకు సోమనాధుడే ఆధ్యుడని పండితుల నిర్ధారణ.

అక్షరాక పద్యాలు: తెలుగు అక్షర మాల అయిన అ నుండి క్ష వరకు ప్రతి పద్యం ప్రారంభంలో ఒకే అక్షరంతో రాసే ప్రక్రియ యిది.

ఈ పద్ధతి కూడా తెలుగులో ప్రత్యేకంగా ఉంది.

పంచకం: 5 మాలినీ వృత్తాలతో రాసిన బసవ స్తోత్రాలు పంచకముగా ఉన్నాయి.

అష్టకములు: ఎనిమిది పద్యాల స్తోత్రాన్ని అష్టకం అంటారు. సోమన సంస్కృతంలో ఎనిమిది వసంత తిలక వృత్తాల్లో వృషభాష్టకము, తెలుగులో ఎనిమిది మాలినీ వృత్త పద్యాల్లో బసవాష్టకము రచించాడు.

స్తవములు: సోమన రచనల్లో సోమనాధ స్తవము, భక్త స్తవములు సులభ శైలిలో రచించాడు. ఇవి ప్రార్థనకు అనుకూలమైనవని అంటారు.

సోమన సంస్కృత కావ్యాలు; సోమన సంస్కృత కృతుల్లో సోమనాధ భాష్యం, రుద్ర భాష్యం, బసవోదాహరణం, వృషభాష్టకం, త్రివిధ లింగాష్టకం మొదలయినవి లభిస్తున్నాయి. కన్నడ భాషా కృతులు: సోమన రచించిన కన్నడ రచనల్లో సద్గురు రగడ, చెన్న బసవ రగడ, అక్షరాంక పద్యాలు, శరణు బసవ రగడ, బసవ లింగ నామావళి, శీల సంపాదనం, శివ గణ సహస్రమాల అనేవి ముఖ్యం.

ద్విపద కావ్యాలు: ద్విపద మాత్రా ఛందస్సుకు చెందిన రెండు పాదాలు గల రచన. ద్విపద దేశీ ఛందస్సు. ద్విపదలో ప్రాస లేకపోతే మంజరి అవుతుంది. అందులో రెండు పాదాలను ఒక దాని తర్వాత మరొకటి రాస్తే తరువోజ అవుతుంది.

పాల్కురికి సోమన రాసిన ద్విపద కావ్యాల్లో ప్రసిద్ధమైనవి రెండు. 1. బసవ పురాణము 2. పండితారాధ్య చరిత్రము.

ఈ రెండూ స్వతంత్ర రచనలు. ఐతే సోమన మల్లను దేవీ పురాణము కూడా రచించాడని అంటారు. ఇది అలభ్యం.

బసవ **పురాణము:** తొలి తెలుగు ద్విపర శైవ పురాణము లపన పురాణము. ఇది ఏడు ఆశ్వాసాల రచన, బ్రౌను ప్రకారము మొత్తం 6288 ద్విపదలున్నాయి. వరహా పురుషుడయిన జనవని చరిత్రమే ఇందలి ప్రధాన కథ ఈ పురాణానికి శ్రోత గొబ్బూరి సంగనా మాత్యుడు. ఈ పురాణం సంప్రదాయ సిద్ధమైన శ్రీ తానే

ప్రారంభం అయింది. ననని పూర్వావతారములు, జననము, వ్యవహారదక్షత, మహాత్మ్యములు, వీర శైవ ధర్మ రక్షా ప్రచారము, అంగము సేవ, లింగైక్యము మొదలయిన విషయాలతో పాటు 75 మంది భక్తుల కథలు కూడా ఉన్నాయి.

ప్రథమాశ్వాసం కైలాస వర్ణనతో ప్రారంభ నువుతుంది. శివుడు నందిని భూలోకంలో జన్మించి శైవ మతోద్ధరణ చేయమంటారు. బసవపు జన్మిస్తారు. ఉపనయనం అక్కర లేదని తల్లిదండ్రులతో వారిస్తాడు. శివుడే ప్రత్యక్షమై బసవన్నకు శైవ ధర్మాలు ఉపదేశిస్తాడు.. రెండవ శ్వాసంలో బసవన్న శివాచారం. మంత్రి కావడం, వంగి కాయలను లింగి కాయలు చేయడం, జొన్నలను ముత్యాలు చేయడం. మొదలయిన శివ భక్తుల కథలున్నాయి. మూడవ అశ్వాసంలో బసవన్న తన భార్య చీర విప్పించి జంగాల కిచ్చిన కథ, ఇతర మొర్ఖ భక్తుల కథలున్నాయి. నాలుగవ ఆశ్వాసంలో మడివాల మాచయ్య కథ, ఇతను రజకుడు. గొప్ప భక్తుడు. ఇతని మాటను బసవన్న. మన్నించి ఆచరించడం కథలో ముఖ్య భాగం. ఐదవ ఆశ్వాసంలో కిన్నెర బ్రహ్మయ్య, కలకేత బ్రహ్మయ్య, మోళిగ మారయ్య, తెలుగు బొమ్మయ్య మొదలయిన భక్తుల కథలున్నాయి. ఆరవ ఆశ్వాసంలో కూడా భక్తుల కథలే ఎక్కువ. వీడవ ఆశ్వాసంలో భక్తుల కథలతో పాటు జపవన్న విషమాగగించి అరిగించుకోవడం, బిజ్జలునితో విరోధం, బసవన్న నిర్మాణం మొదలయినవి ఉన్నాయి.

వీర శైవ ప్రతిపాదితమైన ఈ పురాణాన్ని వేముల వాడ భీమకవి పిట్పది వృత్తాల్లో కన్నడంలోకి అనువాదం చేసాడు. తెలుగు బసవపురాణము శైలి సులభంగా, చరిత్ర ప్రారంగా కన్పిస్తుంది. సందర్భాన్ని బట్టి సమాస భూయిష్ట రచన గావించాడు.

పండితారాధ్య చరిత్ర: ఇది పాల్కురికి సోమన చివరి కృతి. ముదిమి వయుస్సులో ద్విపదల్లో రాసిన ప్రౌడ పురాణమిది. ఇది స్వతంత్ర గ్రంధము. ఇది మొత్తం 11810 ద్విపదలతో కూర్చిన చిన్న సైజు విజ్ఞాన సర్వస్వము అని కొనియాడ బడింది. దీనికి 345 పుటల

ఉపోద్ఘాతము రాసిన చిలుకూరి నారాయణ రావు, సోమన కున్న గుణాలు 25 అని వివరించారు. పండితారాధ్య చరిత్రలో మొత్తం ఐదు ప్రకరణాలున్నాయి. 1. దీక్షాప్రకరణము, 2. పురాతన ప్రకరణము, 3. వాటి ప్రకరణము | 4. మహిమ ప్రకరణము, 5. పర్వత ప్రకరణము.

దీక్షా ప్రకరణంలో ఋక్, యజు, స్సాన, అధర్వణ వేదాల నుండి, ఉపనిషత్తుల నుండి, సంహితల నుండి, శాస్త్రాల నుండి, పురాణాల నుండి గ్రహించిన విభూతి, రుద్రాక్ష లింగధారణ, లింగార్చన విశిష్టమైన శైవ దీక్ష సవైదికమని నిరూపించిన ప్రకరణమిది, ఇందులో అప్పృశ్యతను ప్రతిఘటించిన పోరండ్ల సూధపానమ్మ చరిత్ర ప్రత్యేకంగా ఉంది. పురాతన ప్రకరణంలో మల్లికార్జున పండితుని మహిమను సమర్థించే మాది రాజయ్య, కదిరి వేతుయ్య, చేటల వేమయ్య, పిళ్ళనయనారు, వెలమడు మొదలయిన పురాతన భక్తుల కథలున్నాయి. వెల్లగొండ మహా దేవయ్య అనే భక్తుని ఖండిత పాదాలు శివ లింగ సన్నిధిలో ప్రమిదలోని తైల మధించినందు వల్ల తిరిగి అతికిన కథ ఉంది.

వాద ప్రకరణంలో బౌద్ధ గురువున్న సభలో మల్లికార్జున పండితుడు వేద, కాల, వేదాంత, సాంఖ్య, యోగ, చార్వాక, బౌద్ధ, జైన వాదాలను స్మృతి, స్మృతి, పురాణేతిహాసాలతో ప్రామాణికంగా ఖండించి శివుని సర్వాధిక్యతను స్థాపించిన చరిత్ర ఉంది. మహిమ ప్రకరణంలో భీమయ్య దేవాయ అనే బౌద్ధ గురువును చంపి తానే శిక్షను విధించుకొని వెలనాటి చోడుని వల్ల అంధుడై చందోలు నుండి అమెరావతి వెళ్ళి తిరిగి తన చూపు పొందడం ముఖ్యమైన గాథ. కళ్యాణ కటకములో నిడుగుడుమల గ్రామంలో బసవేశ్వరుడు పంపిన నీభూది వల్ల కన్నడంలో కవిత్వం చెప్పి ఆయా పూటలందుకున్న కథలున్నాయి. చివరి ప్రకరణమయిన పర్వత ప్రకరణంలో శ్రీశైలము వచ్చి శిష్యుడయిన దోనయ్యతో మల్లికార్జున దర్శనము చేసుకొని, సమస్త శైవ ప్రదేశములను చూచి జన్మ ధన్యమైందని శివైక్యము చెందడం ఇందలి గాథ. ఇంకా జంగముల, వృద్ధమునుల, శివ యోగుల, పుణ్యాంగనల, జోగుల, పిచ్చుక కుంటుల, చెంచుల, తదితరుల కథలున్నాయి.

కావ్యపరంగా చూస్తే రసములు 9, వర్ణనలు 18, అలంకారములు 36, అర్థ భావములు 72, పురుషార్థములు 4. అనుభవములు : 18, సాత్విక భావములు 8, సంఖ్యా భావములు 39, స్థాయీ భావములు 9, మొత్త 72 కలసి ఉన్న ఈ గ్రంధం నవరస భరిత సమన్వయం.

ఈ విధంగా సోమనాధుడు తన సాహిత్యాన్ని శైవ మత పరంగా రచించి సాహిత్య, సామాజిక వృద్ధికి కృషి చేసాడు. ఇక్కడ ఒక విషయం గమనించాలి. సోమన రచనలన్నీ శైవ మత వృద్ధికి, నిత్య పారాయణానికి ఉద్దేశించినవి. పరమత ఖండనములో కొంత వ్యతిరేకత కన్పించినా, తన వీర శైవ ఆవేశాన్ని మాత్రం ఎక్కడా తగ్గించుకోలేదు. అన్నింటి కన్నా శైవ ధర్మాలను, స్త్రీ పురుష బేధాలను రూపుమాపి సమసమాజ స్థాపకుడుగా కన్పిస్తాడు, ఒక్క పరమత దూషణంలో తప్ప. అయితే పాల్కురికి సోమన లక్ష్య సాధకుడుగా కన్పిస్తాడు. తెలుగు భాషను, ప్రాచీన గ్రామీణ మాండలిక పదాలను యధోచితంగా అక్షర బద్ధం చేసి తెలుగు భాషకు గౌరవం కల్పించాడు. బహు భాషా పాండిత్య ప్రకర్ష గల కవుల్లో పాల్కురికి సోమన ఒకడు. తెలుగు కవుల్లో తన ప్రత్యేకతను తరతరాల వారికి సాహిత్యం ద్వారా ప్రజలకు అందించిన నిత్య శివ భక్తుడు. నిరంతర శైవ స్తుతి పారాయణాసక్తుడు. ఆదర్శ భక్తుడు పాల్కురికి సోమన.

->ఆచార్య

గుజ్జర్లమూడి కృపాచారి

మాదిరి ప్రశ్నలు:

1. తెలుగు సాహిత్యంలో శివ కవుల పాత్రను వివరించండి.

2. పాల్కురికి సోమన సాహిత్య వికాసాన్ని వివరించండి

3. శివ కవుల ప్రత్యేకతను తెలియజేయండి.

ఆధార గ్రంథాలు:

ఆరుద్ర -> సమగ్ర ఆంధ్ర సాహిత్యము
డా. జి. నాగయ్య - >తెలుగు సాహిత్య సమీక్ష

శ్రీరామమూర్తి కొర్లపాటి -> తెలుగు సాహిత్య చరిత్ర

ఆంధ్రప్రతికలోని వ్యాసాలు

జనవరి 14, 1990 -> డా. జి. కృపాచారి., డా॥. బి. జ్యోతి స్వరూప రాణి

ఫిబ్రవరి 4, 1990

UNIT-IV

రంగనాధ రామాయణము

రంగనాధ రామాయణ విశిష్టత, అందులోని అవాల్మీక ఘట్టాలను వివరించటం ఈ పాఠం లక్ష్యం...

కవి పరిచయం:-

తెలుగులో వచ్చిన రామాయణ కథల్లో మొదటిది రంగనాధ రామాయణము. ఇది ప్రజలకు అనుకూలమైన పాట రూపంలో ఉండే ద్విపద చందములో ఉంది. సాధారణంగా వచ్చిన రామాయణాలన్నీ ఆయా కవుల పేర వచ్చినవే. వాల్మీకి రామాయణము, మొల్ల రామాయణము, భాస్కర రామాయణము అని. ఐతే ఈ రామాయణ కర్త కోస బుద్ధరాజు. ఇది బుద్ధ రామాయణమని కాక రంగనాధ రామాయణమన్న పేర ప్రశస్తి చెంది వ్యాప్తి లోకి వచ్చింది.

చారిత్రకనే పద్యం గమనిస్తే క్రీ.శ. 1294 ప్రాంతంలో కదనప్రచండ, మీసర గండ, ఉభయ బలగండ బిరుదాంకితుడైన గోన గన్నయ రెడ్డి వర్ధమాన

పురంలో రాజ్యం చేస్తుండేవాడు. ఒకనాడు ఆయన సభలో కొలువు తీరి ఉన్నపుడు బహు పురాణజ్ఞులు, శాస్త్ర విదులు, కావ్య నాటక ప్రౌఢ సమానులు, హితులు, ఆశ్రితులు, సుతులు, రాజులు ఉన్నారు. రామాయణాది రస గోష్ఠి చేస్తున్నపుడు విట్టల నాధుడు రామ కథా సుధాను రక్తుడై

రమణమై దేనుగున రామాయణంబు

క్రమమొప్పు జెప్పెడు ఘన కావ్య శక్తి

గల కవులెవ్వరు ర్వి"

లోనని ప్రశ్నించాడు. అక్కడున్న విభుదులు, కవులు, ముక్త కంఠంతో

"నీత నూజన్మండు నిపుణ మానసుడు

ధూత కల్మషుడు బంధార నీతి ధనుడు

సర్వడన ఘుండు చతుర వర్తనుండు

సర్వ పురాణ విచార తత్పరుడు

కమనీయ బహు కళా గమ విచక్షణుడు

పురుష చింతామణి బుద్ధ యాహ్వాయుడు.

నీకతి భక్తుండు నిఖిల శబ్దార్థ

పాకజ్ఞుడత్యంత పాండిత్య ఘనుడు

మరియు రామాయణ మర్మమాతండు

యెఱుగు నాతని బంపు మీ కథ జెప్ప

ననిన మజ్ఞన కుడు దాత్త వర్తనుడు

ననుడర్థి బిలిపించి నను గౌరవించి

భూమి గవీంద్రులు బుధులును మెచ్చ

రామాయణంబు పురాణ మార్గమున

దప్పకనా పేర దనాంధ్ర భాష

జెప్పి ప్రఖ్యాతంబు సేయింపు మిర్వి "

అని తండ్రి విట్టల నాధుడు అడిగినంతనే పుత్రుడు గోన బుద్ధా రెడ్డి ఆది కవి వాల్మీకి చెప్పిన పద్ధతిని రామాయణం మొదలు పెట్టాడు.

" భూలోక నిధి గోన బుద్ధ భూవిభుడు

తమ తండ్రివిట్టల ధరణీ శుపేర

గమనీయ గుణ చైత్యకన కాంగ్రెపేర

రసికమై చెలువొందు రామాయణంబు "

అని విన్నపించుకొన్నాడు.

ఇంత స్పష్టముగా ఉంటే రంగనాధ రామాయణము గోన బుద్ధా రెడ్డి కృతము కాదా అని పండిత లోకం చర్చించింది. ఎందుకంటే ఎక్కడా రంగనాధ

రామాయణమన్న పేరు లేదు. పైగా మొదటి ఆరు కాండలు గోన బుద్ధా రెడ్డి రాస్తే ఉత్తర రామాయణము ఆయన పుత్రులయిన కాచరాజు, విట్టల రాజులు పూర్తి చేసినట్టు గ్రంధంలో స్పష్టంగా ఉంది.

ఈ రామాయణంలో కాండల వారీగా ఉన్న ద్విపదలు.

బాల కాండ ->2,493

అయోధ్యకాండ ->1,834

అరణ్య కాండ ->1,560

కిస్కింద కాండ -> 1,343

సుందర కాండ - >1. 177

యుద్ధకాండ -> 8,881

మొత్తం -> 17,290 ద్విపదలున్నాయి.

రంగనాధ రామాయణంలో వాల్మీకి చెప్పని ఘట్టాలున్నాయి. వాటినే అవాల్మీకాంశాలు లేక అవాల్మీక ఘట్టాలు అంటారు. ఇవి లోకంలో ఎంత ప్రబలి పోయాయంటే నేటికీ తెలుగుదేశంలో ఈ కథలు తెలియని పామరుడే లేడంటే అతిశయోక్తి కాదు. ఆ కథల వరుస క్రమం యిది.

రంగవాద రామాయణము - ఆవాల్మీకాంశాలు:

ద్విపద వాఙ్మయానికి పాల్కురికి సోమన ప్రథముడయినా ఆయన రచనలకు రానంత ఖ్యాతి రంగనాధ రామాయణానికే వచ్చింది. దీనికి కొన్ని కారణాలూహించవచ్చు. సోమనకున్న వీరావేశము, పరమత నింద, స్వాభిమత విష్ట కారణాల వల్ల కొంత నష్టం వాటిల్లింది. అదే రంగనాధ రామాయణంలో దేశీయతా విధానమయిన కథలు, గాధలు, తన రామాయణంలో చొప్పించాడు. అవే స్థిరపడి సార్థకమయినాయి. వాల్మీకి రామాయణంలో లేని కథలను ఇతడు విపులంగా రాశాడు. అవి కొన్ని భాస్కర రామాయణంలోనూ చోటు చేసుకున్నాయి. పైగా రామ గాధ పై ప్రజల్లో ఉండే మక్కువ ఆది నుంచీ ఉంది. దీనికి తోడు ద్విపద అనుకూలమైన పాట రూపంలో ఉంది. 'పాఠ్యే గేయేచమ ధురం', అందువల్ల రంగనాధ రామాయణ కథ ప్రాచుర్యం పొంది ఉండవచ్చు.

వివిధ కాలాల్లో జాన పదులు చెప్పుకున్న గాథల్లోని సారాంశమే రంగనాధ రామాయణంలోని అవాల్మీక ఘట్టాలు, ఈ కథలు గ్రంథస్థమయాక వాటికొచ్చిన ప్రాచుర్యం నేటికీ స్థిరంగా నిలిచి సంస్కృతిలో ఒక భాగమయినా యంటే ఆశ్చర్యం కలుగుతుంది.

కథలు కాండల ప్రకారం ఇలా ఉన్నాయి..?

1.ఇంద్రుడు గౌతమముని ఆశ్రమంలో కోడిలా కూత వేసి గౌతముని ఆకాలంలో నదీ స్నానానికి వెళ్ళే విధంగా చేయడం
- బాల కాండ

2. అహల్య భర్త శాపం కారణంగా రాయిలా పడి ఉండటం, రాముని పాదంసోకి స్త్రీగా మారడం

- బాల కాండ

3. మంధరకు రాముని మీద కోపానికి గల కారణం మూలంలో 'పాపదర్శిని' అని మాత్రమే ఉండగా "రాముడు బాల్య మందు కాలు వికిచిన తప్పు సాధింప నిది నాకు దఱి " అని రాముని మీద గల కోప కారణం వెల్లడించడం
- అయోధ్య కాండ

4. కాకాసుర వధ (మూలంలో సుందర కాండ - అయోధ్య కాండ

5. జంబు కుమారుని వృత్తాంతం -అరణ్య కాండ

రావణుని తోబుట్టువయిన శూర్పణఖ భర్త విద్యుణ్ణహ్వుడు. అతనికి లంకాపురం యిచ్చి రావణుడు దిగ్విజయ యాత్రకు వెళ్తాడు. ఐతే విద్యుజ్జిహ్వుడు రావణుని రానీకుండా లంకా పురాన్ని స్వాధీనం చేసుకోవడానికి పాతాళానికి వెళ్ళి తన చేస్తాడు. రావణుడు విషయం తెలిసి విద్యుణ్ణహ్వుని శిరసు ఖండిస్తాడు. అప్పటికే గర్భవతి అయిన శూర్పణఖకు జంబుకుమారుడు జన్మిస్తాడు. తండ్రి చావుకు కారణమైన వాని పై పగ తీర్చుకోవడానికి సూర్యుని తపస్సు చేసినందువల్ల సూర్యుడు వర ఖడ్గాన్నిస్తాడు. ఒకరోజు కంద మూలాదుల కోసం లక్ష్మణుడు ఆరణ్యంలో తిరిగే సమయంలో ఈ ఖడ్గం లభిస్తుది. దానిని తీసుకొని వెదురు పొదల్లో తపస్సు చేస్తున్న జంబుకుమారుడున్నాడని తెలియక ఆ పాదలను సంహరిస్తుంటే అందులోని

జంబుకుమారుడు మరణిస్తాడు. ఈ కథ వాల్మీకి రామాయణంలో లేదు.

6. లక్ష్మణుడు సీతాదేవి ఎత్తి పొడుపులు భరించలేక రాముని కోసం పర్ణశాల విడిచి వెళ్ళు సందర్భంలో

పెర్లశాల చుట్టూ బరులేడు వ్రాచీ

వర్ణించి యాజరుల్ వడిదాటికమ్మె

ఎవ్వడేనీబరుల్ మొదటి వచ్చు.

నవ్వీరవరు తలలలియ నాక్షణమె"

అని ఏడు గీతలు గీసిన కథ

అరణ్య కాండ

7. విభీషణుడివి రావణుడు సభలో తన్ని వెళ్ళగొట్టడం, బహిష్కరింపబడిన విభీషణుడు తల్లిని చూడడం - యుద్ధ కాండ

8. సేతు నిర్మాణ సమయంలో ఒక ఉడుత తన తోకతో ఇసుక రేణువులు రాల్చి యధా శక్తి రామ కార్యానికి తోడ్పటం - యుద్ధ కాండ

9. కైక నీతి బోధ - రాముని మహిమ రావణుడికి చెప్పడం, జల ప్రళయం గురించి వివరించడం

10. నాగ పాశ బద్ధులైన రామ లక్ష్మణుల వద్దకు నారదుని రాక

11. రావణునితో మండోదరి రాముని బల పరాక్రమాలు చెప్పడం. - యుద్ధ కాండ

12. సులోచన పతి భక్తి - యుద్ధ కాండ - యుద్ధ కాండ

13. కాలనేమి వృత్తాంతం.

14. రావణుని సభలో హనుమంతుడు తన వాలమును (తోక) పెంచటం

15. శుక్రాచార్యోపదేశంతో రావణుడు పాతాళ హోమం చేయడం. - యుద్ధ కాండ - యుద్ధకాండ

16. రెండవ సారి సంజీవి కోసం వెళ్తున్న హనుమంతుణ్ణి భరతుడు చూడడం. - యుద్ధ కాండ

17. వంటివి తెస్తున్న హనుమంతుడితో మాల్యవంతుని యుద్ధం

18. శుక్రుని వద్ద రావణ విభాగం ఆ పై రావణుడు పాతాళ హోమం. - యుద్ధ కాండ

19. అంగదుడు మండోదరిని ఈడ్చుకుని రావడం, మండోదరి రాముని మహిమను చెప్పడం.

20.యుద్ధంలో రావణుడి శిరస్సులు మొలవడం విభీషణుడు ఉపాయం చెప్పడం. ఈ విధంగా ఎన్నో జనంలోని కథలను జాతీయం చేశాడు బుద్ధ భూపతి, -యుద్ధ కాండ

మాదిరి ప్రశ్నలు:

1. రంగనాధ రామాయణంలోని అవాల్మీక ఘట్టాలను వివరించండి.

2. రంగనాధ రామాయణ కర్తృత్వాన్ని వివరించండి.

ఆధార గ్రంథాలు:

ఆరుద్ర - సమగ్ర ఆంధ్ర సాహిత్యము

డా. జి.నాగయ్య- తెలుగు సాహిత్య సమీక్ష

శ్రీరామమూర్తి కొర్లపాటి - తెలుగు సాహిత్య చరిత్ర పూర్వ గాధా లహరి

->ఆచార్య గుఱ్ఱర్లమూడి కృపావారి

ద్విపద వాఙ్మయ వికాసం

సాహిత్యం అక్షరబద్ధం కాని తొలినాళ్ళలో అది ప్రజల నోళ్ళలోనే ఉందన్నది అక్షరాక్షర సత్యం. మౌఖిక వాఙ్మయం తొలి రోజుల్లో పాట నుండి పద్యం కావడానికి ఎన్నో ఏళ్ళు గడిచిందన్నది జగమెరిగిన వాస్తవం. తెలుగు వారి ద్విపద జాతీయ ఛందస్సు. అది జీవితంలో అల్లుకున్న తేజస్సు, పల్లె పాటల్లో, పడవ పాటల్లో, విసురు రాతి పాటల్లో, దంపుడు పాటల్లో, జోల, పెండ్లి, తెలుగు వారి సమస్త పని పాటల్లో ద్విపద ఉంది. ఇది సర్వ సామాన్యమైన చందము. ఇది కవుల గుర్తింపుకు రావడమే ఒక అదృష్టం. అదీ పాల్కురికి సోమన ద్వారా దీనికి ఒక ఉన్నతి కలిగింది. అన్ని ఛందస్సుల్లో ద్విపద అప్రయత్నంగా వస్తుంది. తెలుగులో వచ్చిన ఈ తెలుగు చ్ఛందము తెలుగు భాషకు, పలుకుబడికి, సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు, శైలికి, శిల్పానికి వన్నె తెచ్చి తెలుగుదనాన్ని నిలిపింది.

పల్లె ప్రజల సాహిత్యంగా విరాజిల్లుతూ వచ్చి, పాల్కురికి సోమన, శ్రీనాథుని వంటి మహా కవులచే వన్నె దిద్దబడిన ద్విపద వాఙ్మయ వికాసాన్ని వివరించటం ఈ పాఠం లక్ష్యం.

లక్షణం:

ద్విపద మాత్రా ఛందస్సుకు చెందిన కవితాశాఖ. రెండు పాదాల కవిత యిది. మూడింద్ర గణాల మీద ఒక సూర్య గణము చేర్చితే అది ఒక పాదమవుతుంది. పాదాల మీద మొదటి రెండు గణాల మీద యతి ఉంటుంది. ఏ పాదము యతి ఆ పాదముతో సరి. అటువంటి రెండు పాదాలను ప్రాసాక్షరము కలుపుతుంది. ప్రాస యతి కూడా కలిపే సంప్రదాయం ఉంది

. ద్విపదలో ప్రాస లేకుంటే మంజరి ద్విపద అవుతుంది. అవి రెండు పాదాలు ఒక దాని తర్వాత మరొకటి కలిపి నాలుగు పాదాలయితే తరువోట అవుతుంది. అలాగే మధ్యక్కర, సీసము మొదలయిన దేశీయ చ్ఛందాలతో వెలువడిన తెలుగు చందాలు ద్విపద రూపాంతరాలుగా చెప్పవచ్చు. నన్నయ కాలం నాటి సంప్రదాయంలో వచనము, పద్యము కలిపి చంపువు అన్నారు. పద్యాల్లో

ఏ చ్చందమయినా ఉండవచ్చు. కాని ద్విపదలో అదే పద్య పాదాలు రెండు చొప్పున ఎన్నయినా వ్రాయవచ్చు. అంటే గ్రంథమంతా ఒకే చందములో ఉంటుంది.

పాల్కురికి సోమన పండితారాధ్య చరిత్రలో ద్విపద లక్షణాన్ని రేఖా మాత్రంగా చెప్పాడు.

ప్రాసమైనను యతి పై వడి యైన

దేసిగా నిలిపి యాది ప్రాసనియతి

దప్పకుండగ ద్విపదలు రచియింతు

నొప్పదు ద్విపద గాన్యోక్తి నావలన

అని వివరించాడు. పైగా సరళత, ప్రసన్నత, శబ్దశుద్ధి, అర్థపుష్టి, రసపుష్టి, విశేష్య విశేషణ శ్లేష, సొంపు మాధుర్యము, మృదుత్వము, యమకము, గమకంబు తదితరమైన రీతిలో రచనచేయాలని వివరించాడు. ఈయన ప్రాస యతిని అంగీకరించాడు. ఐతే తాళ్ళపాక చిన్నన్న మాత్రం ప్రాస యతి కూడదన్నాడు. అష్ట మహిషీ కళ్యాణములో

యతులలో పలబ్రాసయతి దక్క సకల

యతులు చెల్లును ప్రయోగాను సారమున

సోమనాథుడే ద్విపదకు తొలి నాథుడు. ఐతే ఆనాటి మత సంప్రదాయం వల్ల పండిత లోకంలో అంత ఆదరణ పొందలేదనే చెప్పాలి. ఐతే పండితారాధ్య చరిత్రను మాత్రము అందరూ ఆమోదించారు. ఈ కాలంలో వచ్చిన ద్విపద కావ్యాలు దాదాపు 250

నవ్వీరవరు తలలలియ నాక్షణమె"

వరకూ ఉండవచ్చని పండితుల తలంపు.

ద్విపద కవుల చరిత్ర:

ద్విపద సాహిత్యానికి ఆధ్యుడు పాల్కురికి సోమన. ఈయన రచనల్లో బసవ పురాణము పండితారాధ్య చరిత్ర ముఖ్యమైన ద్విపదలు. ఇవి అనువాదాలు కావు, స్వతంత్ర రచనలు, కన్నడ, సంస్కృతాల్లోకి అనూదితమయినాయి. సోమన మల్లమ దేవి పురాణము, సోమనాథ స్తవము, భక్త స్తవము లభించలేదు.

సోమన తర్వాత కోనబుద్ధ రాజు (1240) రంగనాథ రామాయణము రచించాడు. ఈయన షట్కాండలను మాత్రమే పూరించగా ఈయన పుత్రులు కాచభూవిభుడు, నిర్ధల నారులు ఉత్తర రామాయణము పూరించారు.

మడికి సింగన (13751435) భాగవత దశమ స్కంధము

గణప నారాధ్యుడు (1323 - 1345) స్వరశాస్త్రము: (యోగ శాస్త్రము)

శ్రీనాధుడు (1380 - 1460) పల్నాటి వీర చరిత్ర (మంజరీ ద్విపద)

ఘనుడైన శ్రీనాథ కవి రాజ రాజు

చెన్నుని కృప చేత జిత్తముప్పొంగి

బాలుని విక్రమ ప్రౌడి యంతయును

విరచించె జనులకు వదితంబుగాను.

కాసెసర్వప్ప (1400) సిద్ధేశ్వర చరిత్ర

కొలని గణపతి దేవుడు (1400) - మనోబోధ

గౌరన (1345 - 1445) నవనాథ చరిత్ర, హరిశ్చంద్రోపాఖ్యానము

 నాదెండ్ల ఉమాపతి (1460) మాయా చిదానంద మంజరి

పిడుపర్తి బసవన (1475 - 1500) పిళ్ళ నయనారు కథ, బ్రహ్మోత్తర ఖండము, దీక్షాబోధ

పిడుపర్తి సోమన ప్రభులింగ లీల.

పోలిశెట్టి లింగన - నవచోళ చరిత్ర, మలహణ చరిత్రము, శంకరదాస మయ్య చరిత్రము, వీరు సంగయ్య దేవ చరిత్రము, శిష్య ప్రబోధము

ప్రోలుగంటి చెన్నశౌరి - నృశింహ పురాణము ద్వితీయ ఘట్టము (1500 - 1600)

వైష్ణవ ద్విపద రచనలు

ద్విపద వాఙ్మయంలో ద్వితీయ ఘట్టం తాళ్ళపాక కవులతో ప్రారంభమని చెప్పవచ్చు. తాళ్ళపాక కవులు విష్ణు భక్తులు. శ్రీ వేంకటేశ్వర స్వామి పై చేసిన రచనలు కీర్తనలే అధికం. తాళ్ళపాక అన్నమాచార్యులు (1404 - 1507) రామాయణము ద్విపదలో రాశాడని ప్రతీతి. అది అలభ్యము. శృంగార మంజరి, మంజరీ ద్విపదలో ఉన్నది. అన్నమాచార్యుని ప్రథమ పత్ని, తొలి తెలుగు కవయిత్రి. తాళ్ళపాక తిమ్మక్క రచించిన సుభద్రా కళ్యాణము మంజరీ ద్విపదలో ఉంది. పెద తిరుమలయ్య చక్రవాళ మంజరి లఘుకృతి.

చిన్నన్న (1496 - 1561) - ఆష్ట మహిషీ కళ్యాణము, పరమయోగి విలాసము, ఉషా కళ్యాణము, అన్నమాచార్య చరిత్ర.

నాదెండ్ల గోపన మంత్రి (1520) - కృష్ణార్జున సంవాదము.

దోనూరు కోనేరు నాధుడు (1547) బాల భాగవతము.

ముకుంద యోగి (1560) - శ్రీ రంగ మహాత్మ్యము,

చదల వార మల్లన (1580) రుక్మాంగద చరిత్ర.

భద్ర కవి లింగన్ (1530 - 1542) - సానంద చరిత్ర, దేవాంగ పురాణము,

చల్ల గురవయ్య - యాజ్ఞ వల్క విజయము.

మొదలయిన వారు రామయాణాన్ని అనేక విధాల రచించిన వారున్నారు.

తృతీయ ఘట్టము:

క్రీ.శ. 1600 - 1875 మధ్యకాలంలో వచ్చిన ద్విపద కావ్యాల్లో మత దృష్టి కన్నా కావ్యదృష్టి అధికంగా కన్పిస్తుంది. దక్షిణాంధ్ర యుగంలో కన్పించే పచ్చ కప్పురపు తిరువేంగళ కవి (1531 - 1539) బొక్క నాధ చరిత్ర రచించాడు. ఈయన భట్రాజు కులానికి చెందినవాడు. తిప్పరాజు కొడుకు, తిమ్మరాజు మనుమడు. తిమ్మరాజు, అతని తమ్ముడయిన అయ్యలరాజు కన్నడ రాయడయిన ప్రార రాయలును మెప్పించి ఘనసార దానము పొంది పచ్చ కప్పురపు వారు' అనే బిరుదు గృహనామంగా పొందారు. బొక్క నాధ చరిత్ర ఎనిమిదాశ్వాల ద్విపద, మధురలో వెలసిన సుందరేశ్వర స్వామికే బొక్కనాధుడని పేరు.

రఘునాథ నాయకుడు(1614 - 1633) - అచ్యుతాభ్యుదయము, నల చరిత్ర

విజయ రాఘవనాయకుడు (1633 - 1673) - పాదుకాసహస్రము, మోహినీ విలాసము, మంజరీ ద్విపద, తంజావూరు వేలిన మహారాష్ట్రుల్లో ఒకడయిన భోసల ఏకోజి (1736 - 1737) రామాయణాన్ని యధామాత్మకు క్రమంగా రచించాడు.

రఘునాథనాయికాభ్యుదయము

ఈ రామాయణం తన తండ్రి మళోజీకి అంకితం చేశాడు. అనంతరం

గణపవరపు వేంకట కవి (1670) - రామాయణము

దర్జా వేంకట కవి- రక్మాంగద చరిత్ర

పరమానంద తీర్ధ యోగి (1600) - శివ జ్ఞాన మంజరి - అనుభవ దర్పణములు

ముఖ్యంగా చెప్పవచ్చు.

భారత కవిత్రయం లాగే ద్విపద భారత కవిత్రయం కూడా ఉన్నారు. తిమ్మన ఆతుకూరి సోమన, బాలసరస్వతీశ్వరుడు.

అతుకూరి తిమ్మన (1550 - 1600): ఆతుకూరి తిమ్మన **(1550 - 1600)** మహాభారతంలోని ఆది, అరణ్య, విరాట, ఉద్యోగ, భీష్మ ద్రోణ పర్వాలను ద్విపదలో రచించాడు. ఈయనకు వర్ధమాన పురాదీశ్వరుడు, కర్ణాటతిలక అనే బిరుదులున్నాయి. ఇతను పంటరెడ్డి, దేవయమ్మల పుత్రుడు. ద్విపద భారత కవుల్లో ద్వితీయుడు ఆకునూరి సోమన. ఈయన తిమ్మన పుత్రుడు. కర్ణ పర్వము నుంచి భారతంలో తిక్కన అన్ని పర్వములు రచించాడు. ఈయన రచనలన్నీ వేంకటేశ్వరునికే అంకితం చేశాడు. తిమ్మన రచన చేయకుండా వదలిన సభా పర్వాన్ని బాల సరస్వతీశ్వరుడనే కవి పూర్తి చేశాడు. ద్విపద భారత కవిత్రయంలో తిమ్మయ రచన మేలయినది.

ద్విపద కవుల్లో కట్టా వరద రాజును ప్రత్యేకంగా పేర్కోవాలి. కావేరికి కట్ట కట్టించిన కరికాల చోళుని వంశంలోని కట్ట రంగరాజుకు హరిదాస రాజు పుత్రుడు. ఆయనకు రామరాజు, వరదరాజు, తాతరాజు అనే పుత్రులున్నారు. వారిలో రెండో వాడే వరదరాజు. ఈయన పరమ భాగవత చరిత్రము, రంగ మహాత్మ్యము రచించాడు. రంగ మహాత్మ్యము నూరధ్యాయాల గ్రంథము. ఈ రెండూ తిరు వేంగళ నాధునికి అంకితం చేశాడు.

ఈయన రామాయణంలో కావ్య దోషాలను గురించి వివరించాడు.

"జల్లి మాటలు, నప శబ్దముల్, జుజ్జు

టలికల్, ప్రావ, అందదుకు బల్కులును

పునరుక్తములు, వట్టి పూదెలు, కాకు

దెనుగు, లీచాలును, సందిగ్ధముల్ స్రాలు

మాలికలు తదితరమైనవి ఉండకూడదని వివరించాడు.

కవిత ఎలా ఉండాలో కూడా తెలిపాడు.

లక్షణ సమ్మతముగ నందమై, సుకవులౌరాయన, జెవుల విందుగా, కపురంబు వెదచల్లినట్లు ధ్వనులు, వ్యంగ్యములు, వింతలు, మనలను మినుకుల జిగి బిగి, మెరవడుల్, జాతి వార్తలు, నుపములు, వర్ణనాంశములు, తదితరమైన విధంగా ఉండాలని తెలియజేశాడు.

రత్నాకరము గోపాల కవి (1575 - 1650) - సౌగంధిక ప్రసవానహరణము, భాగవత దశమ స్కంధము

తేకుమళ్ళ రంగశాయి (1790) - భాగవతము మొదటి నాలుగు స్కంధాలు (ఇది పోతన భాగవతానికి ద్విపదాను కృతి)

పోలుమంచి బసవన (1600) - మైరావణ చరిత్ర రేటూరి భావయామాత్యుడు, ఆదిలక్ష్మి విలాసము

ఈ కాలంలో శైన మత సంబంధి అయిన ద్విపద కావ్యాల్లో పేర్కొదగినవి

మల్లికార్జున సిద్ధ యోగి (1700) గౌడ పురాణము

మరింగంటి వెంకటార్యుడు (1700) మల్లారి చరిత్ర

సిద్ధేంద్ర యోగి (1750) యోగీశ్వర నిలాసము

బచ్చు సిద్ధకవి - మఱి బసవ పురాణము

పోచిరాజు వీరన (1775 - 800) విభూతి రుద్రాక్ష మహాత్మ్యము

పులిగడ్డ నారన - సురాభాండేశ్వరము

బడగలపాటి నరస కవి (1740) నింబజా మహాత్మ్యము లేక ఏక వీరామాహాత్మ్యము

నల్లనగండ్ల నాగ నారాధ్యుడు (1750) బసవ విజయము

చిత్తరు గంగాధర (1823) కొలనిపాక మహాత్యము, సిరియాళ చరిత్ర, భల్లాణి చరిత్ర, గంగా వివాహము

మరింగంటి సింగరాచార్యుడు (1600) ధనాభిరామము, ప్రేమాభిరామము

అప్పకవి (1656) సాధ్వీజన ధర్మము

ముమ్మడి మల్లనాచార్యుడు(1650) తత్య చంద్రోదయము

కర్పూరము కృష్ణామాచార్యులు (1650) భగవద్గీత

కూచిమంతి తిమ్మకవి (1684 1757) సారంగధర చరిత్ర

కూచిమంచి జగ్గకవి (1700) రాధాకృష్ణ చరిత్రము

గంగుల పినయల్లయ (17వ శతాబ్ది) కాటమరాజు కథ

పిల్లల మట్టి బంగారు రంగప్ప (1770) భేతాళ చరిత్ర

కొండయ కవి - విక్రమార్కుని కథలు.

పురుషోత్తమ దాసు (1875) ధర్మాంగద చరిత్ర

మొదలయినవన్నీ 18, 19 శతాబ్దాల కాలంలో పేర్కొనదగిన ద్విపద రచనలు.

చతుర్థ ఘట్టం:

ఆధునిక ద్విపద సాహిత్యం, కందుకూరి వీరేశ లింగం తర్వాత వచ్చిన కావ్యాలన్నీ ఆధునిక సాహిత్యం గానే 'పేర్కొనవచ్చు. ఆయన రచించిన వాటిల్లో స్త్రీ జనోద్ధరణకు సంబంధించిన మాతృపూజ, పితృ పూజ ముఖ్యంగా చెప్పవచ్చు.

వాలిల కొలను సుబ్బారావు (1863 - 1938) భగవద్గీత

పుండ్ల వేంకటరమణయ్య(1900) మనుచరిత్ర..
శేషమాంబ (1900) బ్రహ్మైక్యబోధ

తురగా పురుషోత్తమశర్మ (1900)కృష్ణ కథామృతము.

గార్లదిన్నె సుబ్బారావు (1910) ఉత్తర హరిశ్చంద్రీయము

మామిడన సుభద్రమ్మ (1910) అధ్యాత్మ రామాయణము

వేంకట పార్వతీశ్వర కవులు - రత్నహారము

ఎల్లిమరాజు - - నారాయణ భట్టు సేవాంజలిని

వాకాటి పెంచల రెడ్డి ప్రహ్లాద చరిత్రను

పల్లెపూర్ణ ప్రజాచార్యులు - మేఘదూతము

కేశవ తీర్థ స్వామి - శ్రీరామ చరిత్ర మానసమును

పుట్టపర్తి నారాయణాచార్యులు - పండరీ భాగవతము

తదితరులు ద్విపద కావ్యాలు రచనచేశారు. ప్రస్తుతం కప్పించే గేయ కవితల్లో ద్విపద చ్చాయలు అధికంగా కన్పిస్తున్నాయి. ద్విపద కేవలం తెలుగు ఛందము. ఇది ఆనంతర సాహిత్యచ్చందో కవితలకు మార్గదర్శకం,

మాదిరి ప్రశ్నలు:

1. ద్విపద సాహిత్య చరిత్ర ఆవిర్భావ వికాస విస్తరణను తెలియజేయండి

2. ద్విపద సాహిత్య వికాసాన్ని వివరించండి.

ఆధార గ్రంథాలు:

జి. నాగయ్య - తెలుగు సాహిత్య చరిత్ర

తమ్మయ్య బండారు - పాల్కురికి సోమనాదుడు

సుశీల టి. -ద్విపద సాహిత్య చరిత్ర

పాల్కురికి సోమన - పండిత రాద్య చరిత్ర పీటికా

డా. యం. స్వర్ణలతా దేవి

యూనిట్-1:

1.1తెలుగులో ఆస్థానేతర సాహిత్యం - స్థూల పరిచయం

1.2 వేమనకాలం : 17 వ శతాబ్దం చారిత్రక నేపథ్యం

పాశ్చాత్యుల కాలనిర్ణయం:

వేమనను గూర్చి మొట్టమొదటిసారి పేర్కొన్న పాశ్చాత్యుడు ఫ్రెంచి మతగురువు జె.ఎ. దుబాయ్. 1792 నుండి 1823 వరకు భారతదేశంలో ముఖ్యంగా మద్రాసు ప్రాంతంలో ఈయన తన జీవితాన్ని గడిపాడు. 1806లో ఆయన రచించిన "హిందువుల alavatlu, ఆచారాలు, పండుగలు" అనే ఉద్గ్రంథం ఫ్రెంచి భాషలో వెలువడింది. హిందువు సాంఘిక చరిత్రను గూర్చి ఇంతటి సాధికారికమైన గ్రంథం అప్పటివరకు లేదు. హిందువులను గూర్చి తెలుసుకొనగోరే పాశ్చాత్యులందరికి అది శిరోధార్యంగా భావించబడేది. 1887లో హెన్రీ కె. బ్యూకాంప్ (Henary K. Beau champ) అతడు దీనికి ఉత్తమమైన అనువాదాన్ని వెలువరించాడు. దుబాయ్ తన గ్రంథ . కాని తెలుగు కవితా రంగంలో వేమన విశిష్టమైన గొంతును విని ఉన్నాడు.) గ్రంధంలోని బడిన అధ్యాయంలో ఆత్మ యొక్క పవిత్రతను గూర్చి దర్శించే సందర్భంలో ఒక్క వేమన పద్యంలోని కింది భావాన్ని ఉదహరించాడు.

"It is water which causes mud, and it is water which removes it. It is your will that makes you commit sin, and it is by your will alone thatit can be purified."

వచ్చు.

పై అనునాదాన్ని బట్టి దానిమూలమెంత రమణీయంగా ఉండి ఉంటుందో ఊహించ వేమన కాలాన్ని గూర్చి కూడ మొట్టమొదటిసారి చెప్పిన ఈ మతగురువు వేమన 17వ శతాబ్దపు పాదంలో మృతి చెందాడని చెప్పుకోగా విన్నానని. 14 సంవత్సరాల కిందటి దుబాయ్ చెప్పిన మాటలకెంతో విలువ ఉంది. ఈయన వ్రాశాడు. మాటల ప్రకారం వేమన 17వ శతాబ్దం చివరలో (అంటే 1675 తర్వాత) మరణిస్తే 10 ప్రాంతంలో వేమన బ్రతికె ఉన్నాడన్నమాట. దుబాయ్ ప్రకారం ఆయనకు దాదాపు 150 వాడే వేమన్న. వేమన్న, ఇంకా వేమన్నలాంటి మిగిలిన "వ్యంగ్య విప్లవ కవులు" తనకన్న చాలా పూర్వులని దుబాయ్ భావించలేదు.

"It is to be noticed that the authors of all these satirical andrevolutionary works belong to recent times."

1816లో ఇండియాలో అడుగుపెట్టిన బ్రౌన్ మొట్టమొదట వేనున్న పేరును దుబాయ్ గ్రంథం ద్వారానే విన్నాడు. సరళసుందరమైన వేమన్న పలుకులు బ్రౌను విపరీతంగా ఆకర్షించాయి. వెంటనే వేమన పద్యాల ప్రతుల సేకరణ ప్రారంభించాడు. దాదాపు 18 ఏళ్ళ వేమన పద్యాలలో మునిగి తేలిన బ్రౌన్ వేమన కాలాన్ని విధంగా ఊహించాడు:

"It is said that in verse 707 he has fixed the date of birth which i Tubelieved to have been his own. This date coincides with A.D. 1652. The date is given in the cycle of sixty years, but which cycle is intended i unknown. Many verses, however, prove satisfactorily that he wrote in the latter part of the seventh century when the Mohamedans were governors of that part of India."10

ఇంచుమించుగా దుబాయ్ చిన్న కాలాన్ని అంగీకరిస్తూనే బ్రౌన్ దానికి కొంత వివరణ ఇచ్చాడు. బ్రాని ప్రకారం వేమన 17వ శతాబ్దపు ఉత్తరార్ధానికి చెందినవాడు. దానికి కారణాలు రెండు: వేమన కాలాన్ని అస్పష్టంగానైనా చెప్పే పద్యమొకటి వేమన్న పేరుతో ఉంది. 2. మహమ్మదీయులు దేశాన్ని పాలిస్తున్న కాలంలో వేమన్న జీవించి ఉన్నారు అనడానికి ఆయన పద్యాలలోనే సాక్ష్యాలు లభిస్తున్నాయి. పై అంశాలను పరిశీలిద్దాం.

"నందన సంవత్సరమున
పొందుగ కార్తీక శుద్ధ పున్నము నాడున్
వింధ్యాది పేరు బంధన
సందున నౌక వీరుడేలు సరసున వేమా!!

వారం ఇవ్వబడలేదు కాబట్టి అరవైవీళ్ళ కాకసారి తిరిగే కాలచక్రంలో ఇది ఏ 'నందన' అయినా వాటిలో మూడు ఈ విధంగా ఉన్నాయి. ఎ.డి. 1772 లేక ఎ.డి. 1712 లేక ఎ.డి. 1652 బ్రౌన్ వీటిలో మూడవదాని వైపు మొగ్గుతున్నాడు. కాని ఈ పద్యం ఎంతవరకు నమ్మదగింది అనే విషయాన్ని ముందు ముందు చర్చిస్తాను. 2.

వేమన పద్యాలలో తురకపదాలు కలిగిన పద్యాలు నాలుగైదు ఉన్నాయి. వాటిలో ఒక పద్యం ముస్లింల 'మక్కా' యాత్రకు పరిహసిస్తూ ఉంది. కాబట్టి వేమన్న మహమ్మదీయుల పాలనాకాలంలోనివాడై ఉండాలి. ఇది బ్రౌన్ ఊహ.

బ్రౌన్ 1830లో వెలువరించిన వేమన పద్యాల ద్వితీయ ముద్రణాన్ని 1866లో సమీక్షిస్తూ మేజర్ ఆర్.ఎం. మ్యాక్లోనాల్డ్, బ్రౌన్ చెప్పిన కాలాన్నే ఒప్పుకున్నాడు. 12 పైన ఇచ్చిన మూడు కాలాలలో (ఆవృతాలు) 1652 వేమన్న కాలం కావచ్చునని అభిప్రాయపడ్డాడు. కాని ఈ అభిప్రాయంలో బ్రౌన్ చెప్పిన కాలం వైపు మొగ్గిన మ్యాక్లోనాల్డ్ తిరిగి మరికొన్ని అంతరంగ సాక్ష్యాలతో వేమన కాలాన్ని 17వ శతాబ్దపు చరమదశో లేక 18వ శతాబ్దపు ప్రారంభమో అని ఊహించాడు. బ్రౌన్ సూచనప్రాయంగా చెప్పిన మహమ్మదీయ పాలనను ఈయన కొంత ముందుకు వెళ్ళి పరిశీలించాడు.

"తిరుమలకు బోవ తురక దాసరిగారు

కారబోవ లంజ గరితగారు
కుక్క సింహమగునె గోదావరికి బోవ13 "
ఈ పద్యానికి మ్యాక్డోనాల్డ్ వ్యాఖ్యానం ఇలా ఉంది. -

"The Hindoos boast that the sacred soil of Tripety has never been profaned by the foot of a Mussulman or a Christian, and although this may not be strictly true, it is not likely that such visits as those noticed in the verse above quoted would have been ventured on before the period of the Mahommedan conquest. The first invasion of that portion of the Carnatic in whichTripety is situated, took place in 1310, but the country was not actually occupied until the beginning of the 18th century."14

ఇంతేగాక అబె దుబాయ్ వేమన కాలాన్ని కొంత ఆధునిక పరిసరాలలోకి పెట్టివుండవలసింది అని అభిప్రాయపడ్డాడు. వేమన కాలనిర్ణయంలో ఇంతవరకు చర్చించిన పై ముగ్గురికి పెద్దగా భేదాభిప్రాయాలు

లేవు కాని వీరి తర్వాత 1871లో సి.వి. గోవర్ అనే ఇంగ్లీషు పండితుడు మాత్రం వేమనకాలాన్ని గూర్చి విపరీత నిర్ణయాలను ప్రకటించాడు. వేమన కాలం 12వ శతాబ్దావరణను దాటదని ఈయన వాదం. తమిళకవి తిరువళ్ళువర్ అంటే ఈయనకు అభిమానం ఎక్కువ. కవిత్వోత్పత్తి హేతువులలో, కవితాధర్మాలలో చాలావరకు వళ్ళువర్ తో సారూప్యం ఉండడంచేత వేమనను ఆయన విశేషంగా గౌరవించాడు. "Flok songs of South India" అనే తన గ్రంధంలో ఆంధ్ర విభాగమంతా వేమనకే వినియోగించాడు. బ్రౌన్ చెప్పిన కాలాన్ని ఈయన నిరాధారమైన ఊహగా కొట్టిపారేశాడు. బ్రౌన్ వేమన పద్యాలలోని భాషపై ఆధారపడుతున్నాడనీ, పలువురి చేత పలుమార్లు సవరింపబడి తిప్పి వ్రాయబడి తికమక చేయబడి అందులోని విషయాలు కొత్త వ్రాతగాళ్ళచేత ఆధునీకరింపబడ్డాయనీ, కాబట్టి పద్యాల భాషపై ఆధారపడి నిర్ణయాలు చేయడం పొసగదని చెప్పాడు. వేమన్న వేదాంతానికి సంబంధించిన బ్రౌన్ అనువాదభాగాలను ఉదహరించి వాటివలన వేమన ఇంకా ముందటివాడని సిద్ధాంతీకరించాడు.. వేమన జంగముడని, వీరశైవ సిద్ధాంతి అని కూడ ఈయన తోసివేశాడు. 12వ శతాబ్దంవాడేనని ఈయన నిరూపించే సిద్ధాంతాలను వాదన. దానికి కారణం వేమన రచనలకు తమిళకవుల రచనలతో దగ్గరి పోలికలున్నాయి. కాబట్టి ఆయన దాదాపు వారి కాలంవాడే నంటాడు. కాని కేవలం ముక్తకప్రాయంగా చెప్పిన కవితాధర్మాల సామ్యంవల్ల దీనిని ఉపపత్తీకరించలేము. దృక్పథాల సామ్యం కూడా అవసరం. గోవర్ నిర్ణయంలో తొందరపాటు ఉన్నంతగా ఆలోచన కనిపించదు.

1875లో వేమనను గూర్చి ప్రస్తావిస్తూ జె.డి.బి. గ్రిబిల్ అనే ఇంగ్లీషు దొర ముందు ఈ ప్రాంతంలో బ్రిటిషువారు కడప జిల్లాను ఆక్రమించుకోవడానికి ముందు జీవించిన వేమన అనే 'మత ప్రవక్త జాడలు' లభించాయని చెప్పాడు. 15 బ్రిటీషు వారికి ఉన్నది ముస్లిం పరిపాలనే కదా! తనకు దొరికిన "ప్రవక్త జాడల"ను పట్టుకొని గ్రిటిల్ కూడ మరికొంత దూరం పయనించిఉంటే మన అదృష్టం పండి ఉండేదేమో!'

1898లో వేమనను గూర్చి ఉత్తమవ్యాసం వ్రాసిన డబ్ల్యూ హెచ్, క్యాంబెల్ బ్రౌన్ తదితరులు చెప్పిన కాలాన్ని ఖండించలేదు.

"History is an unknown art in India and it is extremely difficult to discover a basis of reliable fact beneath the mass of legends which are associated with the name of the poet. It is generally believed that he live about 250 years ago."16

క్యాంబెల్ 17 సంవత్సరాలు రాయలసీమలో నివసించినవాడు. వేమన పద్యాల సారాన్ని సూక్ష్మేక్షికతో పరిశీలించినవాడు. క్యాంబెల్కి ఒక దశాబ్దం తర్వాత 1908లో "Heart of India" అనే గ్రంథాన్ని ప్రకటించిన ఎల్.డి. బార్నెట్ అసలు వేమన అనే వ్యక్తి ఈ భూమి పైన జీవించి ఉంటాడా?అనే అనుమానాన్ని వ్యక్తపరిచాడు. వేమనను ఒక "ఊహాజనిత వ్యక్తి"గా ఊహిస్తున్నాడీ ఇంగ్లీషు దీనివలన బార్నెట్కు ఊపాలంటే ఉన్న అభిమానమే వ్యక్తమవుతుంది కాని ఈ వాదానికి వెన్నెముక లేదు.

ఒక గోవర్ తప్ప దుబాయ్ నుండి క్యాంబెల్ వరకు వేమన 1650 ప్రాంతంలో జీవించిన వాడని నమ్ముతున్నారు. ఈ నమ్మకాన్ని వేమన పద్యాలలో వారికి లభించిన ఆధారాల పైననే నిర్మించుకున్నారు. దుబాయ్ చెప్పిన కాలం ఆయన విన్నది. బ్రౌన్ ఒక్కడే వేమన్న కాలాన్ని గూర్చి స్పష్టమైన చర్చ చేశాడు. తర్వాత వారు బ్రౌన్ చూపిన సాక్ష్యాలను మరికొంత ముందుకు వెళ్ళి పరిశీలించారు. గోవర్ తప్ప మిగిలిన పాశ్చాత్యుల ఊపాలు తర్కనహంగానే ఉన్నాయి.

వేమన పద్యాల నేపథ్యం

రాజకీయ సంక్షోభం

వేమన్న 17వ శతాబ్దానికి చెందినవారని రెండవ ప్రకరణంలో నిరూపించబడింది. నేనున్నకు కొండవీటి సంబంధమున్నదన్న రాజలాలు ఉన్నప్పటికి ఆయన కవిత్వానికి పూర్వరంగం సమకూర్చి పెట్టింది. ఇవికూడా చర్చలో తేలింది. దత్తమండలాలనబడే వేటి రాయలసీమ ప్రాంతమే. 17వ శతాబ్దం నాటి దత్తమండలాలలోని రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి ఆ కాలంలోని "ఆంధ్రదేశ రాజకీయ చరిత్రను సమగ్రంగా భారతదేశ చరిత్రమ గూర్చి సంక్షిప్తంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. పరస్పర సంబంధం కలిగినవి కాబట్టి, అనేక పర్యాయాలు పరస్పర గోధారకారులు జాడ కాబట్టి, వాటి భారతదేశ పరిస్థితులలో దేనినికూడా ప్రత్యేకంగా చూడడం పాఠ్యం కాదు. చరిత్రకారుల కావించిన యుగ విభజనలూ, వాటి శ్రమాలూ సౌకర్యం కొరకు చేసినవే కాని నిజానికి కాలప్రవాహంలో ఏ రెండు సంఘటనలనూ కటకట్టు చూపడం కుదరదు. అందుకే చారిత్రక పరిస్థితులను వివరించేటప్పుడు ఆరంభాలను వెతుక్కోవడం కష్టకార్యమౌతున్నది. కానీ ఒక కాలపు రాజకీయ చరిత్రము . లించేటప్పుడు ఆ కాలపు రాజకీయ పరిస్థితులు ఆవరంగా

ఉండడానికి కారణమైన ఆ వ్యవస్థ ప్రారంభాన్నీ, దానికి దారితీసిన సంఘటనలపై దృష్టిని సారించడంతో ఈ చక్క చాలవరకు విడిపోతున్నది.

1) విజయనగర సామ్రాజ్య వరమదశ

ఆంధ్రుల చరిత్రలో మునుపెన్నడూలేనంత సుదీర్ఘకాలం నిలకడగా చెలరేగిన రాజ కీరసంక్షోభం 16వ శతాబ్దంలో దాపురించింది. 10వ శతాబ్దందాకా మంటలు చల్లారలేదు. దక్షిణ దేశపటం క్షణక్షణం మారుతుండిన అస్థిర కాలమది. విజయనగర సామ్రాజ్యపతనంతో దక్షిణదేశ చరిత్రలో సమూలమైన మార్పులు మొదలైనాయి. 1565లో ఆళియ రామరాయలకూ, బహమనీ సుల్తానులకూ మధ్య జరిగిన తల్లికోట (రక్షన్-భగిడీ) యుద్ధంలో హిందూ సామ్రాజ్యం చావుదెబ్బ తిన్నది. తర్వాత మరో మారు సంవత్సరాల వరకు విజయనగర సామ్రాజ్యం కొనసాగినా దానలో వెనుకటి సైన్యం లేదు. ఆత్మరక్షణలోనే ఆ మారేండ్లు గడిచాయి. మహమ్మదీయ రాచరికం చేవాని క్రమంగా దక్షిణాదిని విస్తరిస్తున్నది. క్రీ.పూ. 5,6 శతాబ్దుల నుండి ఆంధ్రరాజం చేతి పాలించబడే ఆంధ్ర ప్రాంతానికి ఇదొక భిన్నమైన కొత్త అనుభవం. కాకతీయుల, రెడ్డి రాజుల కాలం నుండి కత్తులు మారుతున్న మహమ్మదీయుల దండయాత్రల నుండి రెండు శతాబ్దాలకు పైగా హిందూ దేశాన్ని విజయనగరం కాపాడగలిగింది.'

తల్లికోట యుద్ధంలో అళియ రామరాయలు మరణించి, హిందూ దేశం పతనం దీనిలోనే పడ్డాయి. అప్పటివరకు రాజ్యకాంక్షతో యుద్ధాలు చేసిన మహమ్మదీయ రాజులు మతప్రాతిపదికమీద ఏకమై రామరాయలను ఉమ్మడిగా ఎదుర్కొన్నారు.

1347లో బహమనీ రాజ్యం స్థాపించబడింది. అంతవరకు హిందూ దేశమంతా తుగ్లక్ అధీనంలోనే ఉన్నా దక్షిణాదిన మాత్రం తుగ్లక్ అధికారం అంత స్థైర్యంగా నిలబడలేదు.. తుంగభద్రానదీ తీరాన హరిహర బుక్కరాయలు హిందూరాజ్య పునర్నిర్మాణం చేశారు. హంపీని స్థావరం చేసుకొన్నారు. అంతవరకు తుగ్లక్ ప్రతినిధులుగా ఉన్న వారివార స్వాతంత్ర్యం ప్రకటించుకొనగానే తుగ్లక్ సామ్రాజ్యం ఫలితంగా బుక్కలు నుండి ఒక ముక్క విడివడింది. "అదే సమయంలో మహమ్మదీయులు చేసిన తిరుగుబాటు దౌలతాబాద్ లో అల్లావుద్దీన్ హసన్ రాజుగా బహమనీ రాజ్యం స్థాపించబడింది. వెంటనే రాజధాని గుల్బర్గాకు మార్చబడింది. 15వ శతాబ్దం ప్రథమ పాదంలో మళ్ళీ బీదర్ కు మార్చబడింది. తుంగభద్ర కృష్ణల మధ్య గల రాయచూరు కొరకు విజయనగరం బహమనీ సుల్తానుల మధ్య తరచుగా యుద్ధాలు జరిగేవి. బహమనీరాజ్యం కాలక్రమాన మూడుభాగాలుగా చీరి అహమద్ నగరంలో నిజాంషాహీలు, బీజపూర్లో అదిలాషాహీలు, గోలకొండలో కుతుబ్ షాహీలు రాజ్యాలు స్థాపించారు.

ఈవిధంగా దీనిపోయిన సుల్తానులుకూడ ఉత్తరంనుండి సాగుతున్న మొగలు దండయాత్రలను ఎదుర్కోవడానికి షాజీ, శివాజీ, శంభాజీ వంటి హిందూ రాజుల నిహాయాన్నే అర్థించారు. కాని ఒకే మతంవారు అయినప్పటికీ వారు ఏకం కాలేదు. విజయనగరం విషయంలో కూడ ఇదే జరిగింది. రాజ్యకాంక్షల కారణంగా వారు ఒకరినొకరు దెబ్బతీయడానికి విజయనగర రాజుల సహాయాన్ని తీసుకున్నారు. బీదరువాడైన భాసిం

బరీద్ బీజపూర్ పైకి హిందువులను మొట్టమొదట పురికొల్పాడు. చాలాకాలం వరకు వీరిమధ్య జరిగిన యుద్ధాలు ఆర్థిక, భౌగోళిక కారణాలపై ఏర్పడినవి. యుద్ధాలలో రామరాజు అవలంబించిన పక్షాలూ, పాత్రా, రాజనీతితో చేసినవే కాని అతనికి మహమ్మదీయుల పట్ల ద్వేషం లేదు. కాని అదిల్షా పక్షాన, నిజాంషాకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధాలలో కళ్యాణీదుర్గం వశమైన సందర్భంగా రామరాజు సైనికులు మతపరమైన అత్యాచారాలు కావించారు. ఈ చర్య అంతవరకు తమలో తాము కలహించుకొంటున్న మహమ్మదీయ రాజులలో మతపరమైన జాగృతిని కలిగించింది. హెన్రీ హీరాస్ అనే పోర్చుగీసు చరిత్రకారుడు ఈ సంఘటనను వర్ణించాడు.

ఆనాటి రాజకీయాలలో రామరాజు వహించిన పాత్రనుగూర్చి P.M. Joshy ఈవిధంగా వ్రాశాడు:

"Rama Raya would almost have succeeded in his ambitious design for his insulting and arrogant attitude towards Islam. It was his reat to the very existence of Islam in Deccan that brought the sultanites ether to crush him. He was no longer the enemy of an individual Atashim state but of all of them. The struggle was no longer a political angele, but was religious. It was this factor that was responsible for the confedercy."

రాస్, ఇతర చరిత్రకారులు రామరాయల పై అపనిందలు వ్రాశారనీ, సత్యాలు చిలుకూరి వీరభద్రరావుగారు ఖండించారు. వీరభద్రరావుగారు అభిప్రాయపడినట్టు రామరాయలు చేసి కేవలం మతావేశంతో జరుగలేదు. రామరాయల 23 'పరిపాలనలో అహమద్ నగర్, బీజపూర్ రాజులను నాలుగుసార్లు ఓడించాడు. (కాని నిజాంషాతో జరిగిన యుద్ధంలో మాత్రం మతానికి దెబ్బతాకింది.

రామరాజు మరణం తర్వాత అదిల్ షాకు విజయనగరంతో వైరం నశించింది. బీజపూర్, యించగలిగారు. 17వ శతాబ్ది ప్రారంభం నుండి మొగలుదాడులు ప్రారంభం కావడంవల్ల విజయనగరం రాజులను ఇంకా ఎక్కువగా వేధించలేకపోయారు.

తల్లికోట యుద్ధం తరువాత విజయనగరాన్ని విడిచి తిరుమలరాయలు అపార ధనరాసులతో పెనుగొండకు పారిపోయాడు. మహమ్మదీయ సుల్తానులు విజయనగరాన్ని నెలలపాటు కొల్లగొట్టారు. 1568లో తిరుమలరాయలు పెనుగొండను రాజధానిగా చేసుకొన్నాడు. 1568లో అలీ అదిల్షా ఆనెగొంది దుర్గాన్ని స్వాధీనం చేసుకొన్నాడు. కోల్కొండ నవాబులు తూర్పుతీరాన్ని జయించి రాజమహేంద్రవర దుర్గాన్ని, ఉత్కళ దేశంలో కొంత భాగాన్ని ఆక్రమించుకొన్నారు. విజయనగరానికి ఉత్తరానగల సామంతులు తిరుగుబాటు చేశారు. కానీ దక్షిణదేశం మాత్రం వీరి స్వాధీనంలోనే ఉన్నది. 1570లో తిరుమల రాయలు సింహాసన మధిష్ఠించి, పాలనా సౌకర్యం కొరకు రాజ్యాన్ని మూడు భాగాలుగా విభజించాడు. మూడు భాగాలకు తన ముగ్గురు పుత్రులను అధిపతులుగా నియమించాడు.

1. శ్రీరంగరాయలు - పెనుగొండ రాజధానిగా తెనుగు ప్రాంతం

.2. రామరాయలు - శ్రీరంగ పట్టణం రాజధానిగా కన్నడ ప్రాంతం

3.వెంకటపతిరాయలు.-చంద్రగిరి రాజధానిగా ద్రావిడ ప్రాంతం

. తిరుమలరాయని కాలంలో బీజపూరు నవాబు కర్ణాటకంలోని తురగల్లు, ధార్వాడ దుర్గాలను జయించాడు. బంకాపూర్ను ఆక్రమించుకొన్నాడు. 1585లో తిరుమల రాయలు కాలధర్మం చెందాడు. శ్రీరంగరాయలు రాజ్యానికి వచ్చాడు. ఈతని కాలంలో తూర్పుతీరంలోను, దక్షిణంలోను గల సామంతులు తిరుగుబాటు చేశారు. బీజపూర్ నవాబు శ్రీరంగరాయని రాజ్యంపై దండెత్తి నేటి షిమోగా, కడూరు జిల్లాలను ఆక్రమించాడు. గోల్కొండ నవాబు కొండవీడు, ఉదయగిరి, బెల్లంకొండ దుర్గాలను జయించాడు. రామరాయలు పాలిస్తున్న కన్నడ ప్రాంతాన్ని సామంతరాజులు లాక్కున్నారు. ఈయన రాజ్యభారాన్ని వహించాడు. చంద్రగిరి రాజధానిగా ఏర్పడిన వెంకటపతి రాయల 1980లో శ్రీతిరిగిరాయలు మరణించాడు. ఇక మిగిలింది. వెంకటపలి రాజ్యంలోతమిళ ప్రాంతం, రాయలసీమలు ఉన్నాయి.

వెంకటపతి రాయల కాలంనుంచే బహశా మనకు కావలసిన కాలం మొదలైందని చెప్పవచ్చు. "వేమన్న వేంకటపతి రాయల కాలానికి కొంచెం తర్వాత జీవించి ఉన్నాడని చెప్పవచ్చు." 3, వెంకటపతి రాయలు 28 ఏండ్లు (1586-1614) రాజ్యం చెప్పుకోదగిన చిట్టచివరిరాజు చేశారు. వెంకటపతి రాయలు 1614లో మరణించేవరకు ద్రావిడ, రాయలసీమ ప్రాంతాలు మహమ్మదీయుల చేతికి చిక్క లేదు. వెంకటపతి రాయలే. వెంకటపతి రాయల మరణాంతరం కూడ 32 ఏండ్ల దాకా విజయనగరపు విజయనగర సామ్రాజ్య శేషం కొనవూపిరులతో పెనుగులాడుతూనే ఉన్నది..

వెంకటపతి రాయని అనంతరం చంద్రగిరి సింహాసనం కొరకు కలహాలు ప్రారంభ మయినాయి. వెంకటపతిరాయని అన్నకొడుకు రెండవ శ్రీ రంగరాయలు, వెంకటపతిరాయ బావమరిది జగ్గరాజు రాజ్యం కొరకు సంఘర్షించారు. జగ్గరాజు శ్రీరంగరాయలను సకుటుంబంగా చంపించాడు. ఈ హత్యను సహించలేక స్వామిభక్తిపరుడైన యాచను నాయకుడు అనే సేనాని, బాలుడైన మూడవ శ్రీరంగరాయని (రెండవ రాయని కొడుకును) రక్షించి అతని పక్షాన తిరుచినాపల్లి దగ్గరి తోపూరు జగ్గరాజుతో యుద్ధం, గ్రామంవద్ద చేశాడు. అదేకాలంలో తంజావూరు పాలిస్తున్న రఘునాధరాయలు యాచమనాయకునికి సాయం చేశాడు. జగ్గరాజు ఓడిపోయాడు.

అనంతరం మూడవ శ్రీరంగరాయలు కొంతకాలం చంద్రగిరిని పాలించాడు. కాని1646లో ఉత్తర ఆర్కాటు జిల్లా మహమ్మదీయుల వశం కావడంతో అంతవరకు అస్తమయసంధ్యలో కొట్టు మిట్టాడిన విజయనగర సామ్రాజ్యానికి పూర్తిగా ప్రొద్దుగూకింది.శ్రీ రంగరాయలు ఉత్తరాన షాజహాన్ సహాయాన్ని కోరాడు. కాని అది రాలేదు. సామంతరాజుల తిరుగుబాట్ల సుడిగుండాలు చుట్టుముట్టగా శ్రీ రంగరాయలు మైసూరుకుపారిపోయాడు. 1675 నాటికి విజయనగరం సామ్రాజ్యం పూర్తిగా నశించిపోయింది.1640 నుండి 1675 దాకా ద్రావిడ ప్రాంతం, రాయలసీమ భయంకరమైన రాజకీయసంక్షోభంలో పడిపోయినాయి. స్థానిక ప్రభువుల అంతఃకలహాలతో, మహ్మదీయులపదఘట్టనలతో ఈ కాలమంతా

కల్లోలమైపోయింది. 1675 నుండి 1800 దాకారాయలసీమ ప్రాంతం స్థానిక నవాబులు, పాలియగార్ల అధీనంలోనే ఉన్నది.

అయితే 17వ శతాబ్దంలో రాయలసీమలో సంభవించిన పరిణామాలను అర్థం చేసుకోవడానికి విజయనగర సామ్రాజ్య చరిత్రను స్థూలంగా తెలుసుకున్నట్టే, అదే కాలంలో పొరుగు రాజ్యాలైన మధుర, తంజావూరులను గూర్చి, వాటితో చంద్రగిరికి గల సంబంధాన్ని గూర్చి రేఖామాత్రంగా తెలుసుకోవాలి. అదేవిధంగా అప్పటికి సమీప భవిష్యత్తులోనే హిందూసామ్రాజ్య శేషాల నిర్మూలన పూర్తిచేసి సామ్రాజ్యాన్ని నెరవబోయే మహమ్మదీయుల అధికార క్రమ విజృంభణను పరిశీలించాలి. వెంకటపతిరాయని కాలంలోనే 1639లో చెన్నపట్నం కట్టుకోడానికి అనుమతి పొంది, భవిష్యత్ మహా సామ్రాజ్యానికి పునాదులు వేసుకున్న బ్రిటిషువారిని గూర్చి స్పర్శామాత్రంగానైనా చెప్పుకోవాలి.

2. తంజావూరు

విజయనగరం ఉన్నత స్థితిలో ఉన్నప్పుడే దక్షిణాన రెండు సామంత రాజ్యాలు ఏర్పడ్డాయి.. తంజావూరు, "రెండు మధుర, ఇవి తమిళ ప్రాంతాలైనా 1. ఆంధ్రరాజులచేత పాలింపబడ్డాయి. తంజావూరుకు మొదటి రోజు చెప్పప్పనాయకుడు. . ఇతడు కృష్ణదేవరాయల తమ్ముడైన అచ్యుతరాయలకు బావమరిది. తమిళ దేశానికి:: తరలిపోయి సింహళం వరకు దండయాత్రలు చేశాడు. క్రైస్తవుల మతప్రచారం దక్షిణదేశంలో ఇతనికాలంలోనే మొదలైంది. ఇతని కుమారుడు అచ్యుత నాయకుడు. విజయనగర వినాశనం ఇతడు గద్దెనెక్కేసరికే జరిగిపోయింది. ఇతని కుమారుడు రఘునాథరాయలు. చంద్రగిరిలో వెంకటపతిరాయలు మరణించిన సంవత్సరమే (1614) రాజ్యానికి వచ్చాడు. 2. ప్రభుద్రోహి అయిన జగ్గరాయలు రఘునాథుడు కల్పించుకోవడం వల్లనే ఓడిపోయాడు. = ఇతని కాలంలోనే బీజపూర్ నవాబు తంజావూరుకు సాహార్థం కోరుతూ రాయబారిని పంపాడు. రఘునాథుని కుమారుడు 1633లో రాజ్యానికి వచ్చాడు. ఇతడు సమర్థుడు కాదు. గోలకొండ బీజపూరు సుల్తానులు ఇతనిపై దండెత్తి కొల్లగొట్టారు. నవాబులకు లంచమిచ్చి తాత్కాలికంగా తన అధికారాన్ని రక్షించుకొన్నాడు. దానికి కావలసిన ధనం కొరకు ప్రజలను పన్నులచేత చాలా పీడించాడు. 1662లో భయంకరమైన కరువు ఏర్పడింది. ఇతనికి మతసహనం కూడ లేదు. వీర వైష్ణవుడై ఇతర మతాలవారిని బాధించాడు. ప్రజలలో అసంతృప్తి చెలరేగింది. మధురరాజు చొక్కవారుడు తంజావూరును ఆక్రమించుకొన్నాడు. 1775 ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభువైన శివాజీ సోదరుడు వెంకోజీ తంజావూరును ఆక్రమించాడు. తంజావూరును నాయకరాజులు 140 సంవత్సరాలు (1535-1675) పాలించారు.

3. మధుర

మధురను 1529 నుండి 1736 వరకు దాదాపు రెండువందలేండ్లు ఆంధ్ర నాయక = వంశంవారు | పాలించారు. తంజావూరు రాజులతో తమకుగల కలహాలలో వీరు మహమ్మదీయుల సహాయాన్ని పొందారు. తంజావూరు, విజయనగర సామ్రాజ్య పతనానికి

మధురరాజులు దోహదం చేశారు. మధురను పాలించిన మొదటి రాజు విశ్వనాథ నాయకుడు. చిట్టచివరి పాలకురాలు మీనాక్షి ఈ మహమ్మదీయులు స్వాధీనం చేసుకున్నారు. మండలాన్ని కూడా

4. గోలకొండ

1482 నుండి 1512 వరకు అధికారం నెరపిన బహమనీ రాజ్యం విచ్ఛిన్నమై ఐదు చిన్న రాజ్యాలైనది. వీటిలో కుతుబ్షా షాహీలు పాలించిన గోలకొండ రాజ్యం ఒకటి. వీరు పాలించింది. ముఖ్యంగా ఆంధ్రప్రాంతం కాబట్టి వీరి చరిత్ర మనకు అవసరమవుతున్నది. గోలకొండ సుల్తానులు ఆంధ్ర ప్రాంతాన్ని 170 సంవత్సరాలకు పైగా (1512-1687) పాలించారు. సరిగ్గా ఈ కాలంలోనే 150 సంవత్సరాలు విజయనగర రాజులు పెనుగొండ, చంద్రగిరి రాజధానులుగా పరిపాలించారు. గోలకొండను ఏడుగురు రాజులు పాలించారు. వారి పాలనా కాలాలు ఈక్రింది విధంగా ఉన్నాయి.

1. కులీకుతుబ్ షా (1512-1543)
2. జంషీద్ షా(1543-1550)
3. ఇబ్రహీం షా (1550-1580)
4. మహమ్మద్ కులీకుతుబ్షా షా(1580-1611)
5. మహమ్మద్ కుతుబ్షా షా (1611-1626)
6. అబ్దుల్లా కుతుబ్షా(1626-1672)
7. అబుల్ హసన్ కుతుబ్షా షా (తానీషా) (1672-1687)

వీరి చరిత్రను సంక్షిప్తంగానైనా చెప్పుకోవాలి. బహమనీరాజ్యంలో గోలకొండ ప్రాంతం ఒక సుభా. దీనికి తెలంగాణమని కూడ పేరు. నా తెలంగాణాలో కొంతభాగమే ఇతని ఆధీనంలో ఉన్నది. మిగిలిన తెలంగాణా, పూర్వాంధ్రదేశం (కోస్తాలు) ఒరిస్సారాజైన ప్రతాపరుద్ర గజపతి స్వాధీనంలో ఉన్నాయి. కృష్ణరాయల కాలంలో కులీకుతుబ్షా రాచకొండ, దేవరకొండ దుర్గాలను ఆక్రమించుకో న్నాడు. కానీ కృష్ణరాయలతో తర్వాత సంభవించిన యుద్ధంలో వీటిని కోల్పోయారు. రాయలు మరణించిన అనంతరంగాని ఇతనికి ఓరుగల్లు, ఖమ్మంమెట్టు, బెల్లంకొండ, కొండవల్లి, కొండవీడు స్వాధీనం కాలేదు. క్రమంగా మెదకు, పానగల్లు దుర్గాలను కూడా చేజిక్కించుకొన్నాడు. తెలంగాణా సొంతం స్వాధీనంలోనికి వచ్చింది. ఈ యుద్ధాలలో సీతాపతిరాజు అనే వీరుడు కులీకుతుబ్షాను ప్రతిఘటించి మూడుసార్లు ఓడిపోయారు. ఇతడెన్నో ప్రజాహిత కార్యాలు చేశాడు.

గోల్కొండ నవాబులలో మూడవవాడు ఇబ్రహీం కుతుబ్షా. తల్లికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్య పతనకారకుడితడే. ఇతడనేక ప్రజాహిత కార్యాలు గావించాడు. తెలుగు కవులతనిని 'మల్కిభరాం' అని కీర్తించారు. నాల్గవ నవాబు మహమ్మదు కులీ. ఇతడు హైదరాబాదును స్థాపించాడు. ఇతని కాలంనాటికి ఆంధ్రదేశమంతా గోల్కొండ సుల్తానులకు స్వాధీనమయింది.ఉత్తరాన గంజాంవరకు వీరిరాజ్యం విస్తరించింది. ఐదవవారు అబుల్ హసన్ తానీషా, ఇతని కాలంలో 1686లో గోల్కొండపై దొరంగజేబు దండెత్తారు.వ్యాపార నిమిత్తం ఆంగ్లేయులు ఇతని కాలంలోనే ఆశ్రయింపులు మొదలు

పెట్టారు.హిందువుల అభిమానాన్ని అధికంగా చూరుకొన్న రాజు తానీషా. కాబట్టే గోలకొండసామ్రాజ్యం మొగలులకు చిక్కినప్పుడు ప్రజలు తల్లడిల్లిపోయారు. 1687లో గోలకొండసామ్రాజ్యం అంతరించింది.

గోలకొండను జయించిన తరువాత ఔరంగజేబు 20 ఏండ్లు జీవించాడు. గోలకొండను సాధించాడు. కాని ఆ పరగణాలో శాంతిని మాత్రం స్థాపించలేకపోయాడు. గతంలోని అనేక యుద్ధాల ఫలితంగా రాజుకుంటూన్న సంక్షోభ జ్వాలలు ఈ కాలంలో తారాస్థాయిని అంటుకున్నాయి. గోల్కొండ రాజ్యంలోని సామంతులు, చిల్లరరాజులు, జమీందారులు ప్రభుత్వం మీద తిరుగుబాటు చేశారు. కాలం కల్లోలమయమైనది.

తర్వాత నిజాంరాజ్యమేర్పడి జమీందారులను మిగిల్చి అదికూడ అంతరించిన దశలో బ్రిటిష్ సామ్రాజ్యం పూర్తిగా నిలదొక్కుకున్నది.

రాయలసీమ 1799 దాకా నిజాం హస్తగతం కాలేదు. అదికూడ టిప్పుసుల్తానమరణానంతరమే సాధ్యమైంది. బ్రిటిషువారు ఆంధ్ర భూభాగం పైన 1611లో అడుగు పెట్టారు. సుమారు 200 ఏళ్ళ తర్వాతనే వారికి ఆంధ్రదేశమంతా స్వాధీనమయింది. శ్రీ వినాశనంతో ఆంధ్రదేశంలో ప్రారంభమైన రాజకీయ సంక్షోభం బ్రిటిషువారి సామ్రాజ్య స్థాపనతోనే అంతమైనది.

విహంగ దృష్టితో చూస్తే 17వ శతాబ్దంలోని రాజకీయ పరిస్థితులు ఇట్లున్నాయి.

1565లో జరిగిన తల్లికోట యుద్ధం విజయనగర పతనానికి దారితీసింది. మట్టానికి 36 ఏండ్లక్రితమే దక్షిణాన తంజావూరు రాజ్యం స్థాపించబడింది. 1570 ద్రావిడ, రాయలసీమ ప్రాంతాలను వెంకటపతి రాయల (రించసాగాడు. 1572 తర్వాత కొండవీడును బీజపూర్ నవాబు కైవసం చేసుకొన్నాడు... వండి చంద్రగిరి రాజధానిగా 1580-1611ల మధ్య గోల్కొండను పాలిస్తున్న మహమ్మద్ కులీకి ఆంధ్ర ప్రాంతమంతా స్వాధీనమైంది. గోల్కొండ సుల్తానులు గోల్కొండను పాలించిన 170 సంవత్సరాల చంద్రగిరి రాజధానిగా విజయనగర రాజులు పాలించారు. 17వ శతాబ్దం తొలిపాదం నుండే మొగలుదాడులు ప్రారంభమయినాయి. 1614లో వెంకటపతిరాయలు కాలంలోనే మరణించాడు. వెంకటపతిరాయలు మరణించిన సంవత్సరంలోనే రఘునాథరాయలు / తంజావూరు గద్దెనెక్కాడు. 1639లో బ్రిటిషువారు మద్రాసు కోటను కట్టుకోవడానికి | చంద్రగిరిరాజు నుండి అనుమతిని పొందారు. 1646లో ఆర్కాటుతో సహా చంద్రగిరి 1. రాజ్యం మహమ్మదీయుల వశమైంది. 1662లో తంజావూరులో భయంకరమైన కాటకం ఏర్పడింది. 1675లో విజయనగరం పతనం పూర్తయింది. అదే సంవత్సరం తంజావూరును మహారాష్ట్రులు ఆక్రమించుకొన్నారు.

17వ శతాబ్దమంతా యుద్ధాల కాలం. దండయాత్రలు వెడలడం, ఆత్మరక్షణకై పోరాడడంలోనే ఈ యుగమంతా గడిచింది. ఈ కాలంలోని పరిపాలన చాలావరకు యుద్ధ ప్రాతిపదికల మీద వచ్చిన మహమ్మదీయ నిర్వహించబడింది. రాజులు మతం ఆధారంగా కుటిల రాజనీతితో ఏకమవుతూ ఒకటి కావడం ఈ కాలంలో జరిగిన దుష్టపరిణామం. యుద్ధాల వలన దేశంలో ప్రతి ప్రాంతంలో కూడ శాంతి కరువైంది. సైనికుల కసాయి

చర్యలకు మతోన్మాదం తోడు కావడంవల్ల ప్రజల కడగండ్లకు 'అంతులేదు. చిల్లర రాజులు, పాలియగార్లు సమయం చిక్కినప్పుడు బందిపోట్లవలె పక్క ఊళ్ళను దోచుకునేవారు. ఈ కాలమంతా ప్రజలకు కష్టాలమయం. సంధియుగం.

ఆ కాలంలో కేంద్రరాజులు ఎవరున్నా ప్రజలకు ప్రత్యక్ష సంబంధమున్నది స్థానిక, పాలకులతోనే. రాయలసీమ ప్రాంతాన విజయనగర రాజుల సామంతులు, పాలియగార్లు (అమర నాయకులు) మొదలైన చిల్లర రాజులు అధికారం నెరిపారు. రాయలసీమలోని వివిధ జిల్లాల పరిస్థితి కూడ కొంత తెలియవస్తున్నది. కడప జిల్లా 14వ శతాబ్దపు మధ్యకాలం నుండి 17వ శతాబ్దం మధ్యకాలం దాకా విజయనగరం పాలన కిందనే ఉన్నది. విజయనగిరి రాజ్యపు ఉదయగిరి రాష్ట్రంలో అది చేర్చబడింది. తర్వాత గండికోట సిద్ధవటం అనే రెండు సీమలుగా కడప జిల్లా గోల్కొండ నవాబుల వశమైంది. నవాబు సైన్యాధికారులలో ఒకడైన నేక్నామా ఖాన్ కొంతమంది ముస్లింలతో వచ్చి పాత కడపకు దక్షిణా ఒక మైలు దూరంలో నేక్నామాబాద్ను నిర్మించాడు. ఇతడు హిందువుల యెద సుహృద్భావ వైఖరినే ప్రదర్శించాడు.

1687లో గోల్కొండ రాజ్యాన్ని ఔరంగజేబు జయించే వరకు కడపను గోల్కొండ నవాబులు, కడప నవాబులు గోల్కొండ రాజప్రతినిధులుగా పాలించారు. మీర్ ఆమా అనేవాడు. గండికోటలో మొదటి నవాబుగ నియమించబడ్డాడు. అబ్దుల్ నబీఖాన్ మొదటి కడప నవాబుగ అధికారంలోనికి వచ్చాడు. 1714లో కడపను పాలించినవాన పేరు కూడ నబీఖానే. ఇతనిని రెండవ నదీఖాన్ అంటారు. ఇతడు గండికోటలో, గుర్రంకొండలో సైనిక కేంద్రాలు ఏర్పరచి స్థిరసైన్యాన్ని పోషించాడు. ఈ నవాబు లెవరూ గ్రామాలలో చెలరేగిన పాలెగార్ల నణచలేకపోయారు. రాజ్యంలో శాంతిని స్థాపించడం వీరికి చేతకాలేదు. 1740లో మహారాష్ట్రులు కడప కోటపై దండెత్తి నబీఖాన్ను ఓడించారు. రెండుసార్లు సంధి జరిగింది. 18వ శతాబ్దం అర్ధభాగంలో కడప జిల్లా మూడేండ్లు మహారాష్ట్ర సైన్యాలకు, నవాబులకు యుద్ధరంగమైంది. చివరికి ఆర్కాటు నవాబు, కర్నూలు, కడప నవాబులు ఏకం కావడంవల్ల మహారాష్ట్రులు ఓడిపోయారు.

ఇక అనంతపురం జిల్లాలో గుత్తిదుర్గం ప్రసిద్ధమైంది. 16వ శతాబ్దం చివరి పాదంలో గోల్కొండనవాబుల వశమైంది. విజయనగరంవారు కాని, గోల్కొండవారుకాని పాలనా సౌలభ్యం కొరకు ఆయా ప్రాంతాలలో ప్రతినిధులను నియమించేవారు. ప్రతినిధులు లేనిచోట పాలెగార్లు పాలించేవారు. 17వ శతాబ్దంలో అనంతపురం తాలూకాను పాండే ములకప్పనాయకుని వంశీకులు పాలించేవారు. 1677లో శివాజీ నాయకత్వాన మహారాష్ట్రులు అనంతపురం జిల్లాపై దాడిచేశారు. 1687లో ఔరంగజేబు దక్కనును జయించడం వలన అనంతపురం తాలూకా, దక్కను సుబేదారు పాలన కిందికి వచ్చింది.

చిత్తూరు జిల్లా 1646లో గోల్కొండ నవాబుల వశమైంది. గోల్కొండ నవాబుల క్రింద కడప నవాబు మదనపల్లి, వాయల్పాడు, పుంగనూరు తాలూకాలను పాలించగా, ఈ జిల్లాలోని మిగతా తాలూకాలను ఆర్కాటు నవాబు పాలించాడు. గోల్కొండ రాజ్యం పతనమైన తర్వాత చిత్తూరు జిల్లాను కర్నాటక నవాబులు పాలించారు. 1758లో ఆర్కాటు నవాబు తమ్ముడైన అబ్దుల్ వాహబ్ ఖాను చంద్రగిరి కోటనుండి పాలించాడు.

1565లో తల్లికోట యుద్ధం తర్వాత కూడ 1570 వరకు నెల్లూరు జిల్లా సదాశివరాయల వంశీకుల పాలనలో ఉన్నది. తరువాత గోల్కొండ నవాబులు పాలించారు. గోల్కొండ రాజ్య పతనానంతరం ఆర్కాటు నవాబులు నెల్లూరు జిల్లాను ఆక్రమించారు.

ఈవిధంగా రాయలసీమలో ఆమ్లా దుర్గాధిపతులు రాజ్యం చేస్తున్నప్పటికీ ప్రజలను ప్రత్యక్షంగా పాలించినవారు ప్రతినిధులు, సైన్యాధికారులు, పాలెగారే. ముఖ్యంగా నవాబుల అదుపులేని పాలెగార్ల దుండగాలకు అంతులేదు.

1746లో మహారాష్ట్ర సేనాని మురారిరావు అనేవాడు గుత్తి, తాడిపత్రి, పెనుగొండ ప్రాంతాలను స్వాధీనం చేసుకొని పాలెగార్ల నలచేదాకా ప్రజల బాధలు సాగుతూనే ఉన్నాయి.

5. వేమన పద్యాలలో నాటి రాజకీయ పరిస్థితులు

వేమన భావాలు, ఆలోచనలు అతని కాలమే పునాదిగా లేచిన గోపురాలు. సమకాలంలో వేళ్ళూనలేని కవి ఎంత ప్రతిభావంతుడైనా కాలమారుతాల ఘాతాలకు తట్టుకొనలేదు. రాజపోషణలో రాణించిన ఇతరాంధ్ర కవులవలె తమ కృతికర్తల చరిత్రకు అతిశయోక్తుల వింజామరలను ఊపినవాడు కాదు వేమన. స్వానుభవం వేమన కవిత్వానికి జీవధాతువు. రాజులను ఆశ్రయించి, వారి అభిరుచుల కనుసన్నలలో తన కవిత్వానికి సామగ్రిని కూర్చుకున్నవాడు కాదు. నిజానికి రాజాశ్రయమే వేమన స్వభావానికి గిట్టదు. నైసర్గికంగా ప్రవహించే స్వేచ్ఛా స్వరూపిణియైన నదిలాగే వేమన స్పష్టమైన సరిహద్దులకు లోబడి నడిచినవాడు కాదు. ఇటువంటివాడు ఒక పోతనే మనకు కనిపిస్తాడు. పోతన రాజులను '**కర్ణాటకిరాట కీచకులు**' అని తిడితే, వేమన అటువంటి రాజులను ఆశ్రయించి కవిత్వాన్ని ఎంత తక్కువ వెలకైనా అమ్మే దరిద్రగొట్టు కవులను చీదరించుకున్నాడు.

తోట కూరకైన దొగ్గలి కైనను

తవిటి కూరకైన తవిటి కైన

కావ్యములను చెప్ప గండ్యాలు ఘనమైరి. (డి. 1723,579)

ఆనాటి రాజులలో కవుల సొమ్మును ఎగవేసే హీనులు కూడ ఉండేవారు.

గండమైన దొంగ కవుల సొమ్మెగవేసి

కండ కావరాన కదియ బలసి

గండుకుక్క వలెను కాటుక దిరుగును. (డి. 1773, III. 1365.)

వేమన తన కాలపు రాజులను గూర్చి ప్రత్యేకదృష్టితో చెప్పినవాడు కాదు. అతని అనుభవంలో ఆకస్మికంగా చేరిన అంశాలనుబట్టి మనమారాజుల స్వభావాన్ని తెలుసుకోగలము. రాజుల ఆశ్రయంలో ఉండి వారు చేసే అరాచకాలను కూడ వీరరస

మందాకినిలో ముంచి తేల్చవలసిన అవసరం లేనివాడు కాబట్టి దుర్జనులు, స్వార్థపరులు, దొంగలైన వారి దుశ్చర్యలలో లీనంకాక, దూరంనుండే వారి ప్రజావ్యతిరేకమైన దుండగాలను చూచి, చలించి ఉద్రేకంతో కవితా ఖడ్గం చేతబూని ఘీంకరించాడు. ఆవేశంతో రాజుల దురన్యాయాలను ఖండించేటప్పుడు వేమనకు ఫలానా రాజు అనే ప్రత్యేకింపు లేదు. వారు వీరు అననేల, దాదాపు అందరు అటువంటి వారే ఐనప్పుడు, వేమనకు పేరు పేరునా నిందించవలసిన అవసరం లేదు. అందుకే ఆ దుష్టప్రభువుల పేర్ల కొరకు వేమన పద్యాలలో వెతికి ప్రయోజనం లేదు.

వేమన పద్యాలలో మనకు కనిపించే రాజులను, వారి స్వభావాలను బట్టి మూడు రకాలుగా చెప్పుకోవచ్చు.

1. **పిరికిపందలు** 2. **దుర్మార్గులు** 3. **అజ్ఞానులు**

ఈ రాజులను గూర్చి వర్ణించేటప్పుడు వేమన తరచుగా రెండు ఉపమానాలను వాడుతాడు. 1. పాములు 2. కోతులు, ఈ పోలికల మీద వేనునకున్న మక్కువ, అతని లోకానుభవం ఆధారంగా పుట్టిందే. నేమన్ ఉపమాసామర్థ్యానికివి నికషోవలాలు కూడా. వేమన కాలంలో పాలకులు ప్రజలకు 'పట్టుకొమ్మలు'గా ఉన్నవారు కాదు. 'పెద్ద పాయ్యలేక తిట్టువారు" అయినప్పటికీ ప్రజలకు కనీస రక్షణ నిందించలేని అసమర్థులు అది రణనినాదాలతో, ఆశ్వరింఖలతో మృత్యుదూళి పైకెగసేన కాలం. వరసైన్యాలు గుర్రాలపై వచ్చి ఊళ్ళను దోచుకొని, జనులను హింసించి, చంపి శ్మశానాలను మిగిల్చివెళ్ళేవి. అప్పుడు ప్రజలను కాపాడవలసిన అధికారులు పలాయనం "చిత్తగించేవారు.

వరబలంబు జూచి ప్రాణరక్షణమున
కురికి పారిపోవు పిరికి నరుడు
యముడు కుపితుడైన వర్షంబు యెవరియా (డి.1783, 1-410.)
శత్రు సైన్యాలు రాకముందే పారిపోయిన వారు కొందరైతే కదనరంగం దాకా వెళ్ళి కాళ్ళకు బుద్ధి చెప్పేవారు మరికొందరు.
వంద నధికు జేసి బవరంబునకు బంప
పారిపోవు కార్య భంగమవును (డి.1721, 1-241)
కాని ఇటువంటి పిరికివారికే చిరుదుగొడుగులుండేవి.
"పిరికి బంటుకేల బిరుదుగొడుగు" (డి. 1721,250)
(పాఠాంతరం 'బిరుదు మాట' డి. 1725, 405)

ఈ బిరుదు గొడుగు రాజచిహ్నం. రాజ్యానికి వచ్చేటప్పుడు రాజ బిరుదంతోపాటు ఏర్పరచే బంగారు గొడుగు అన్నమాట. (బ్రౌన్ దొర What a cowadly soldier to do with honourable insignia and the golden umbrella of Vemana III 261.)

కాబట్టి బిరుదు, గొడుగు అని రెండు వేరువేరుగా వ్రాయడం సరికాదు. ప్రజలను సంరక్షించవలసిన అధికార్లు పిరికివందలు కావడం వలన ప్రజాకంటకుపై అధికార్లకు అడ్డులేకపోయింది. ఈ అధికార్లు విజయనగర సామ్రాజ్యం అస్తమించిన నాటినుండి

ప్రజలను హింసించి, దోచుకోవడానికి అలవాటుపడిన పాలెగార్లు. రాయలసీమను ఆక్రమించిన నవాబులు ఎవ్వరూ ఈ పాలెగార్లను అణచి శాంతిని స్థాపించలేకపోయారు. పాలెగార్లు విజయనగర కాలంలో ఎప్పుడూ కొంత స్థిర సైన్యాన్ని పోషించి, రాజులకు అవసరమైనప్పుడు సైనికసేవ చేసేవారు. విజయనగర రాజుల కాలపు పాలెగార్లలో

మట్లవంశపు పాలెగార్లు ముఖ్యులు. వీరు 17వ శతాబ్దంలో సిద్ధవటం కోటను నిర్మించారు. విజయనగరం సమసిపోగానే వీరు తమ సైనికబలంతో యథేచ్ఛగా దోచుకొని ప్రజలను నానా అవస్థలకు గురిచేశారు.

పెక్కు జనుల జంపి పేదల వరియించి
డొక్క కొరకు ఊళ్ళు దొంగిలించి
యెక్కడికిని బోవ నెరిగి యముడు జంపురి (డి. 1773-1-315)

పాలెగార్లు స్వతంత్రంగా వ్యవహరిస్తూ కేంద్రాధికారాన్ని సాగనివ్వలేదు. దేశంలో తాండవించింది. ఈ బాధల నుండి విముక్తి చేసే బలవంతుడైన రాజు కొరకు ప్రజలు ఎదురు చూశారు.

పుడమి నువ్సరంబు పురికొల్చి జగముల
రక్ష జేయగల్లు రాజులెవరు
మహిపతి యను పేరు మనుజున కేడదో

కాని ప్రజల కడగండ్లు పాలెగార్లను అణచిన బ్రిటీషు పాలన వచ్చేదాకా తీరలేదు.. ఊర్లను పాలించే పాలెగారే కాదు, వాళ్ళను అదుపులో పెట్టలేని రాజులు, నవాబులు కూడ తక్కువ తిన్నవారు కాదు.10 ప్రజల నమ్మకాన్ని పొందడంలో వీరు హారంగా విఫలమైనారు. ప్రజలను నమ్మించి మోసం చేసేవారు.

పట్ట నేర్చు పాము పడగ యొరగజేయు
చెరుప జూచు వాడు చెలిమి జేసు
చంపదలచు రాజు చనువిచ్చుచుందురా

'తరచు కల్లలాడు ధరణీశు'1 'కరువనున్న పాముల వలె నెరి దాచుకొని"12 కాటు వేసేవారు. 'భూపతికృపలు 13 నమ్మి దెబ్బతిన్నవారు 'ప్రజల ఉసురుదాడి, ఆ రాజులు నశిస్తారు' అని శపించి ఊరుకున్నారు.

అల్పబుద్ధివాని కధికార మిచ్చిన
దొడ్డవారి నెల్ల దొలగ గొట్టు
చెప్ప" దిన్న కుక్క చెరకు తీపెరుగునా

అని దృష్టాంతాలతో కూడిన వేదాంతం చెప్పుకున్నారు. ఈ రాజులు గాని 'ధర్మసాధ్యులు'15 కారని 'దండసాధ్యులే' కొందరు గ్రహించడం మొదలు పెట్టినారు. 1602లో రాయలసీమ గుండా ప్రయాణం చేసిన Tavernier అనే వజ్రాల వ్యాపారి గండికోట నవాబు ప్రజలను

రక్షించే దారుణ పద్ధతిని గూర్చి వర్ణించాడు. 15 ఆనాడు రాజు తలచిన ధర్మంగా చెలామణీ అయింది. రాజులంటే భయంతో బాటు ప్రజల మనస్సులలో రాజుల యెడల వ్యతిరేకత కూడ మొదలైంది.

ఎంత సేవ చేసి ఏపాటు పడినను
రాచమూక నమ్మరాదు రన్న
పాముతోటి పొందు పదివేలకైనను

ఎరుకలేని దొరల నెన్నాళ్ళు గొలిచిన
బతుకులేదు వట్టి భ్రాంతి గాని
గొడ్డుబావు పాలు గోకితే చేవునా

ఒక్క రాజే కాదు - వారి కొలువులోని వారందరూ వారికి తగినవారే. పాములవలె కాటువేసే వారే కాక కోతులవలె చీకాకు పరిచిన వెర్రి వెంగలప్పలు కూడ ఆనాడు రాజ్యాలేలారు.

కొండముచ్చుకొన్న కోతి పేరంటాలు
బడుగు దొరకు మంత్రి బండవాడు.
బండవాని కరయ కొండీడు చుట్టము

కాని 'వెర్రి గొల్వరాదు విభుడెంత వాడైన'19 అని భావించేవారు కొందరైతే ఆ రాజుల చుట్టూ చేరే నిర్భాగ్యులు కొందరు ఉండేవారు.

కోతి బట్టి దెచ్చి కొత్తపుట్టము గట్టి
కొండ ముచ్చులెల్ల గొలిచినట్లు.
నీతిహీనులొద్ద నిర్భాగ్యులుందురు 20, 21

వేమన కాలానికి దేశమంతా నానా శకలాలుగా చెదిరిపోయి ఉంది. ముస్లిం పాలన స్థిరపడి పోయిందనే చెప్పవచ్చు. కాని వారి పాలన అంతా యుద్ధాలలో నిమగ్నమై ఉండడంవల్ల వారి ప్రభావం గాఢతరంగా పడలేదనే చెప్పాలి. వేమన ముస్లింల అప్పటికి బాగా వ్రాసిన పద్యాలు నాలుగైదు మాత్రమే కనబడుతున్నాయి. బ్రిటిషువారిని గురించి వేమన బహుశా విని ఉండలేదనే తలచవచ్చు. అప్పటికే మద్రాసులో కోట • కట్టుకున్నా, 1625 నాటికే నెల్లూరు జిల్లాలో తూర్పిండియావారు ఫ్యాక్టరీని స్థాపించినాఆ గొడవ లేవీ వేమన్న చెవిన పడినట్టు లేదు.

1.3వేమన వ్యక్తిగత జీవితం

వేమన కాలం, ప్రతం

1.కథలలో వాస్తవికతా భ్రాంతి:

వేమన జీవితాన్ని గూర్చి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. వేమన పేరు చెప్పిన ఏ వ్యక్తిని కదిలించినా ఎన్నో 'అద్భుత' కథలు అతని నోటినుండి వెలువడుతాయి. అప్పుడప్పుడా కథలు చరిత్ర ముసుగును కూడ వేసుకుంటాయి. వాటిల్లో వచ్చే స్థలాలు, కాలం మనకు పరిచితమైనవే. కాని ఆభాసమని తేలుతుంది. చారిత్రక నికషోపలం మీద గీచి చూస్తే అదంతావేమన జీవితాన్ని గూర్చి ఎందరెందరు వ్యక్తులు ఎన్నెన్ని కథలు చెప్తున్నా లభ్యమౌతున్నంతవరకు అక్షరరూపంలో వాటిని మొట్టమొదటిసారి నిక్షిప్తం మనకు చేసింది పూర్ణయాచారే. 1823లో ఆయన ప్రకటించిన "వేమన్న సూక్తి రత్నాకరము" ప్రారంభంలో "వేమన యోగీంద్ర చరిత్రము" అను పేర 29 పేజీల గొలుసు కథ ఉంది. ఈ "చరిత్రము"లో చరిత్రపాలు ఎంతో, అది ఎంతవరకు చారిత్రక ప్రమాణాలకు నిలుస్తుందో పరిశీలించవలసిన అవసరం ఉంది. ఆ కథలను నా మాటలలో సంక్షిప్తంగా చెప్తాను.

1. కోమటి వేమన్న కథ

రెడ్డిరాజులకు మూలపురుషుడైన దొంతి అలియరెడ్డి అనుమకొండ కాపురస్తుడు. వ్యవసాయదారుడైన ఈయన ధనవంతుడు కూడ. ఈయన ధనవంతుడైన దానికి కారణంగా ఒక కథ చెప్తారు. ఆ కాలంలో వేమన్న అనే కోమటి శ్రీశైల యాత్రకు వెళ్ళి, స్వామి దర్శనం తరువాత పాతాళగంగలోని పచ్చబండను చూడడానికి నిలబడ్డాడు. అందరు వెళ్ళిపోగా మిగిలిన ఇతన్ని చూసి అచటి అర్చకుడు కారణమడిగాడు. దానికి 'ఆరు నెలలు **స్వామి సన్నిధిలో ఉండి సేవించుకోవాలని ఉన్నద**'ని **సమాధానం చెప్పాడు. 'సరే, కాని ఉత్తర దిక్కువైపు మాత్రం వెళ్ళవద్ద**'ని హెచ్చరించాడు అర్చకుడు. కాని మానవునికి నిషేధించిన పనులే చేయబుద్ధి పుడుతుంది కదా! బయల్దేరాడు వేమన్న ఉత్తరంవైపు దారి మరచిపోకుండా నడిచినంత మేరా నువ్వులు చల్లుకుంటూ సాగినాడు. ఒకచోట రెండురోజులాగి పరిశీలిస్తే పరుసవేది ద్రవం కనిపించింది. అర్చకుడెందుకు వెళ్ళవద్దన్నాడో అర్థమైంది. వెంటనే బయల్దేరిన చోటికి వెళ్ళి రెండు కుండలూ, కావడితో వచ్చి వాటినిండా పరుసవేదిని నింపుకొని బయల్దేరాడు.

అనుమకొండ చేరేసరికి రాత్రయ్యింది. అలసట తీర్చుకొని తెల్లవారి వెళ్ళవచ్చని దొంతి అలియ రెడ్డి ఇంటికి వచ్చి పండుకోవడానికి చోటడిగాడు. రెడ్డి గొడ్ల చావడిచూపించాడు. అందులో నాగళ్ళు మొదలైన పనిముట్లు ఉన్న వైపు కుండలను దాచి, గడ్డి కప్పి భోజనానికి వెళ్ళాడు, పరుసవేది దాపునే ఉన్న నాగలికి అంటడం వల్ల అది

బంగారంగా వేరొకచోట మారి ప్రకాశించడం మొదలు పెట్టింది. పరిపాటిగా అలియరెడ్డి గొర్లను చూడడానికి చావడిలోనికి రాగా ఈ దృశ్యం కనబడింది. బంగారపు వెలుగులో అలియరెడ్డి నిజాయితీ నెలవెలబోయింది. వెంటనే పశువులను బయటకు తరలించి, కుండలను దాచి చావడికి నిప్పు పెట్టాడు. భోజనానికి వెళ్ళిన వేమన్న వచ్చేసరికి కనిపించినవి. నుంటలు, కావడికుండలు కూడ మంటలలో దగ్ధమైనాయని తన దౌర్భాగ్యానికి ఏడ్చి ఏడ్చి ఆ మంటల్లోకి దూకి మృతిచెందాడు. ఆ తరువాత పరుసవేది మహిమవలన అలియరెడ్డి ఇనుమును బంగారంగా మార్చి విశేష ధనవంతుడయ్యాడు. ఇదీ కథ. కాని ఇది ఇంతటితో ముగియలేదు. బలవన్మరణం పొందిన వేమన్న ఆత్మ ఆలియరెడ్డి కుటుంబాన్ని పీడించడం. మొదలు పెట్టింది. పుట్టిన బిడ్డలెవరు బ్రతకడంలేదు. ఉపశమనంగా పుణ్యకార్యాలు కనిపించి వారి చేయించి, శోకభారంతో నిద్రించిన రెడ్డికి కోమటి వేమన్న కలలో కుటుంబంలో పుట్టే సంతతి అంతటికి తన పేరు పెట్టి కొలుచుకుంటే ఈ వీడ తొలగడమే అనిపించింది. కాక అతని వంశస్తులచేత నూరేండ్లు రాజ్యం పాలింపజేస్తానని అన్నట్టుగా వెంటనే అలియరెడ్డి వేమన్న బంగారు ప్రతిమను చేయించి, అందరు చావగా మిగిలిన పిచ్చిపుల్లాయి అని పేరు పెట్టుకొన్న బిడ్డనికి పుల్లయవేమారెడ్డి అని నామకరణం చేశాడు. ఆ వైశ్య వేమన్న మహిమ వలన శీఘ్రకాలంలోనే రెడ్ల సంతతి పెరిగింది.

2. గొల్లడు, గోసాయి కథ

అనుపోత వేమారెడ్డి అలియరెడ్డి తమ్ముడు. ఆయన తర్వాత రాజ్యానికి వచ్చిన వాడు. ఆయన కాలంలో కొండవీటి కొండమీద ఒక గోసాయి ఉండేవాడు. ఆ దావుననే పశువులు మేపే గొల్లవాడొకడు ప్రతిదినం గోసాయికి పాలు సమర్పించుకొని సేవిస్తుండేవాడు. గోసాయి ఒకనాడు గొల్లవానితో - "నాకు పాలిస్తే నీకేమి ప్రయోజనం, మానుకొమ్ము" అన్నాడు. కాని ఈ మంచిపని ఫలితం వ్యర్థంగా పోదని నమ్మిన గొల్లవాడు ఆ సత్కార్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నాడు. గోసాయి దీనికి ప్రతిగా గొల్లవానికి మేలు చేస్తానని చెప్పి సమీపంలోని ఒక మట్టి దిబ్బ వద్ద రెండు గజాల లోతు గొయ్యిని త్రవ్వమని గొల్లవానికి ఆదేశించాడు. గొల్లవాడు గొయ్యి తవ్వాడు. తర్వాత ఆ గోసాయి ఆ గోతిలో ఎండు పుల్లలు వేసి నిప్పంటించి నీకు మేలు చేస్తానని గొల్లవానిని గొయ్యి దగ్గరగా తీసుకెళ్ళాడు. ఏదో మాట్లాడుతూ గొల్లవాని మెడమీద చెయ్యివేసి తోసివేయబోగా, గొల్లవాడు తప్పించుకొని, పెనుగులాటలో గోసాయినే గొయ్యిలో పడదోసి పారిపోయాడు. గోసాయి మంటల్లో దగ్ధ మయ్యాడు. మరునాడు గోసాయి ఏమయినాడో. చూద్దామని గొల్లవాడు రాగా మనిషి నిలువెత్తువి రెండు బంగారు బొమ్మలు ప్రకాశిస్తూ కనిపించాయి. వాడు ఆశ్చర్యపడి, తన కొడుకులను తోడ్కొని వచ్చి విగ్రహాలను ఇల్లు చేర్చాడు. అవసరం కొద్ది ఒకప్పుడు కాలి వేళ్ళు, మరొకప్పుడు చేతి వేళ్ళు నరికి వర్తకుని కమ్ముకొని కాలక్షేపం చేస్తున్నాడు. కర్ణాకర్ణిగా ఈ సంగతి రాజుగారి చెవిలో పడింది. వెంటనే పరివారాన్ని పంపించి. కోటలోనికి తరలించాడు. దీనివలన అనపోత వేమారెడ్డి అమిత శ్రీ మంత్రుడయ్యాడు.

3. వేమన్న వేశ్యాలోలత్వం

ఈ వేమన్న మన వేమన్నే. ఈయన కోదుటి వెంకారెడ్డి అనే నామాంతరం గల అనువేమా రెడ్డికి చిన్న తమ్ముడు. వేమన్న వదిన నరసాంబారాణి. వేమున్న రాజకీయాలలో జోక్యం కలిగించుకొనక, కోటలో భోజనం చేస్తూ, వెలుపల ఒక వేశ్యవలలో చిక్కుకొని ఉన్నాడు. పెండ్లి మాట తలపెట్టనీయడు. కోటలో తన చేతికి చిక్కినంత ధనాన్ని వేశ్యకు ధారబోసేవాడు. చిక్కనప్పుడు మాతృసమానురాలైన వదిననడిగి తెచ్చి ఇస్తుండేవాడు. ఎప్పుడైనా ఆమె "రేపు ఇచ్చెద"నన్నా అలిగి పస్తులుండి తన నెగ్గించుకొంటుండేవాడు.

రాణి ఒకనాడు వేశ్య తన ఇంటిపడకగదిలో వేమన్న నౌక కోరిక కోరింది. నరసాంబ ధరించే ఆభరణాలు ధరించి అద్దంలో చూసుకోవాలని ఉన్నదని, కాబట్టి తెచ్చి యివ్వవలసిందని కోరింది. వేమన్న అంగీకరించాడు. కొన్నాళ్ళకు దసరా పండుగనాడు రాణి సాలంకృతియై ఉన్నప్పుడు వేమన్న ఆమెతో "అవి మీరు తీసివేసేటప్పుడు నాకిస్తే నా వేశ్యకు పెట్టి చూసి వెంటనే తెచ్చి ఇస్తాన"ని పలికాడు. నరసాంబ సంతోషించి 'బులాకీ' తప్ప నగలన్నింటిని వేమన్నకిచ్చింది. ఆభరణాలు తెచ్చిన వేమన్నను వేశ్య 'బులాకీ' యేదని అడిగింది.

"అది అమూల్యం, చీకట్లో కూడ దీపంవలె వెలుగుతుంది. అది నేనడుగలేన"ని బదులు చెప్పాడు. వేశ్య తనకదే కావాలని పట్టుపట్టి, లేకుంటే తనను వదులుకోవలసి ఉంటుందని హెచ్చరించింది. వేమన్న కోటకు వెళ్ళి ఖిన్నుడై ఉన్నాడు. నరసాంబ కారణ మడిగింది. వేమన్న చెప్పింది విని "ఇస్తాను కాని నీ వేశ్య నగలూ, బులాకీ ధరించిన తర్వాత దాని నగ్న దేహాన్ని చూడమ"ని షరతు విధించింది. వేమన వేశ్య ఇంటికరిగి సాధారణమైన వేశ్యను "వివస్త్రవు కమ్మ"ని కోరాడు. వేశ్య దిగంబరంగా వేమన్నకు కనిపించింది. అలంకార సహితంగా, వస్త్రరహితంగా కనిపించిన స్త్రీ దేహాన్ని చూసి వేమన్నకు రోతజనించింది. మగువ పైన ఆసక్తి చచ్చింది. వెంటనే కోటకు తిరిగిపోయి ఒక గదిలో చేసింది రాణి. పడుకున్నాడు. "జ్ఞానము కుదిరిన"దని అతనిని లేపమని భటులకు ఆజ్ఞ

4. అభిరామయ్య కథ

వేమన్న కాలంలో కొండవీటి అభిరామయ్య అనే విశ్వబ్రాహ్మణుడుండేవాడు. అతని తమ్ముని పేరు లక్ష్మయ్య. వారు కులవృత్తితో జీవించేవారు. వేశ్యావిముక్తుడై పనిలేని వేమన్న కోటలోనే బంగారపు పని జరిగే దుకాణంలో కూర్చుండేవాడు. ఒకనాడు అభిరామయ్య లేదు. "మీ అన్న మేడ"ని అడిగితే కొంచెం జాగుచేసి వస్తాడని చెప్పాడు. తర్వాత అభిరామయ్య వచ్చాడు. వేమన్న ఆలస్యానికి కారణమడిగాడు. అభిరామయ్య కారణం దాటవేసి 'చిత్తం' అని నసిగాడు. ఒకనాడు వేమన్న నిలదీయగా "ప్రతి ఉదయం నాకు స్నానం జపం ఉంటాయి. అందుచే జాము పొద్దు ఎక్కేదాకా రాలేన"ని చెప్పాడు. కాని మొండివేమన్న "ఏమైనా సరే సకాలానికి రావాలని ఉత్తర్వు జారీచేశాడు. ఈ సంగతి ప్రభువుకు తెలిసి "వేమన్న వేశ్య ఇంట్లో ఉండటం కంటే

అభిరామయ్య జపాదుల వల్ల ఆలస్యంగా వచ్చినా ఫరవాలేదు" అన్నాడు. వేమన్న పుర్రెలో పురుగు తిరిగింది. అభిరామయ్య ఆలస్యానికి అసలు కారణాన్ని కనుక్కోవలెనని నిశ్చయించుకున్నాడు. ఒకనాడు తెల్లవారుజామున బయల్దేరి అధిరామయ్య ఇంటి దావున

అనుసరించాడు. అభిరామయ్య కొండ గుహలో ఉన్న చెక్కెక్కి పైన దాగివుండి కనిపెట్టి కూర్చున్నాడు. అభిరామయ్య చెంబు చేతబట్టుకొని బయల్దేరగానే అతని కంటపడకుండా వేమన్న అతనిని కొలనులో సంధ్యావందనాలు ముగించుకొని కొంత దూరంలో ఉన్న కూర్చొనివున్న అంబికా శివయోగి కడకేగి పూలు నింపిన నీరుచెంబును ఆయన ముందుంచి నమస్కరించి నిలిచాడు. అంబికా శివయోగి కళ్ళు తెరచి "ఓరి శిష్యా ! రేపు ఎన్ని పనులున్నా తప్పకుండా రా, రేపే నీకు ఉపదేశం, మాకు సమాస్తి" అని చెప్పి పంపాడు. మరుగు ప్రదేశంలో నుండి ఇదంతా వేమన్న విన్నాడు..

వేమన్న ఉపదేశాన్ని తాను పొందవలెనన్న దురుద్దేశంతో నరసాంబ వద్ద కేగి "రేపుదయాన ఆరు గంటలకే అభిరామయ్య దుకాణానికి వచ్చి పనిచేసే విధంగా అజ్ఞ చేయించమ"ని గట్టిగా కోరాడు. ఆమె కారణమడుగగా, తర్వాత చెప్తానని ప్రార్థించాడు. నరసాంబ తన "జుముకాల" జతలో ఒకటి పోయింది కాబట్టి రెండోది రేపుదయమే అభిరామయ్యతో చేయించి రెండు జాములలోగా జనానాలోనికి పంపేలాగున ప్రభువుచేత ఆజ్ఞచేయించింది. రాజాజ్ఞ విని అభిరామయ్య తన దురదృష్టానికి ఎంతో విచారించి. ఇంటికి వెళ్ళి నిద్రించాడు. రోజూ రెండు జాములప్పుడు అభిరామయ్య సరస్వతి పూజ చేసేవాడు. ఆరోజు అతడు సకాలానికి నిద్రలేవకపోవడంవల్ల అతని భార్య ఆ పూజ చేస్తూ బిడ్డను పంపి "మీ కృషి వ్యర్థం కాదు, పేరుంటుంది" అని చెప్పి లేపమన్నది.

అభిరామయ్య “జుముకా"ను చేసి జనానాలోనికి పంపి భోజనానికి వెళ్ళాడు. ఇటు వేమన్న పువ్వులు నింపిన నీళ్ళ చెంబుతో యోగిని దర్శించాడు. 'నువ్వెవ్వడవురా' అని యోగి వేమన్న నడిగాడు. తాను అభిరామయ్య శిష్యుడినని చెప్పుకొని, అభిరామయ్యకు ప్రభువు పని చెప్పడం వల్ల, వేళ తప్పకుండ యోగికి పూలు తీసుకొని పోవలసినదని తలచి ఆయన తనను పంపాడని చెప్పాడు. కొంత సేపాగి 'చూడరా వచ్చుచున్నాడేమో' అని శివయోగి అడుగగా 'లేద'ని చెప్పాడు. రెండుసార్లిట్లా జరిగింది. పిదప 'వాడు దరిద్రుడు నీవు రారా' అని చెంతకు పిలిచి చెవిలో ఉపదేశం చేసి నాలుకమీద బీజాక్షరాలు వ్రాసి పొమ్మన్నాడు. వేమన్న అభిరామయ్యను వంచించినందుకు పశ్చాత్తాపపడి దుకాణానికి వచ్చి అభిరామయ్య కాళ్ళపై బడిపోయాడు. జరిగిన వృత్తాంతాన్ని బయల్పరచి, అతనికి దక్కవలసిన ఫలితాన్ని తాను దక్కించుకొనినదానికి పరిహారంగా తన కవిత్వంతో వచ్చిన కీర్తితో బాటు అతని పేరు కూడా శాశ్వతంగా ఉండడానికి, తన పద్యాలలో మకుటంగా ఉన్న నాలుగవ చేశాడు. పాదంలో (విశ్వదాభిరామ వినురవేమ) అభిరాముని పేరును ఖచ్చితం chesadu.

5. వేమన్న మహిమలు

5.1 కాశీకి బోయినా కాసు రాగే!

ఎంత పోరినా పెళ్ళి చేసుకోవడానికి ఇష్టపడకపోవడంవల్ల కాశీయాత్ర చేసివస్తే పిచ్చి కుదురుతుందేమోనని వేమన తల్లి సన్నాహాలు మొదలు పెట్టింది. వేమన తాను రానని ఖండితంగా చెప్పాడు "పాపాలు పోతాయిరా” అన్నా వినలేదు. అన్న చెప్పినా అంగీకరించలేదు. కి వెళ్ళడం నిష్ప్రయోజనం అని వేమన్న అభిప్రాయం. ఇక విధిలేక తల్లి

ఒక్కతే ప్రయాణమయింది. తల్లి బయల్దేరేటప్పుడు వేమన ఒక రాగి నానికి బెజ్జం చేసి తాడుకట్టి తల్లి మెడలో వేసి గంగలో స్నానంచేసి తిరిగి వచ్చేసరికి అది బంగారం కావాలని చెప్పాడు. తల్లి కాశీయాత్ర కేగింది. యాత్ర ముగించుకొని తల్లి వచ్చేటప్పుడు అన్న ఎదురు బోయాడు కాని వేమన్న వెళ్ళలేదు. తల్లి కోటలో శ్రీ ప్రవేశించిన తరువాత వేమన్న చేరబోయి తన చిల్లిరాగి డబ్బును ఇవ్వమనగా బంగారంగా రాగిగానే ఉన్న నాణెం తల్లిమెడలో కన్పించింది. కాబట్టి కాశికి పోయినా ఫలితం శూన్యం అని వేమన్న తేల్చాడు. "కాశీకి పోకుండానే మహిమ చూపుతా"నని తల్లి మెడలో నుండి రాగి డబ్బును బంగారమయింది. అందరు అమితాశ్చర్యం తీసుకొని దానిపై 'లఘుశంక' తీర్చుకోగా అది పొందారు.

5.2 పుచ్చకాయ పాలంలో పుత్తడి పంట:

వేమన ఒకనాడు అన్న దగ్గరికి వెళ్ళి "నేను డబ్బిస్తాను. ఒక ఎకరం పొలం ఖరీదు కిమ్మ"ని కోరాడు. ప్రభువు 'డబ్బేమిటి, పొలమేమిటి' అని హేళన చేశాడు. కాని రాణి ప్రోద్బలంతో పొలం ఇప్పించాడు. 'నీ మరిది పండిస్తే మీరిద్దరు తిందురుగాని' అని ప్రభువు రాణితో సరసోక్తులాడాడు.

పిదప చావడానికి సిద్ధంగా ఉన్న రెండెడ్లు తెచ్చి నాగలికి కట్టి వేమన్న పొలం దున్న సాగాడు. అది చూసి జనులు నవ్వసాగారు. "నవ్విన నాపచేను పండు"నని వేమన తన పని సాగించాడు. దున్నిన తర్వాత విత్తనాలు చల్లాడు. అవి పాపరకాయ విత్తులు. వెర్రిపుచ్చకాయ గింజలు. అవి కాశాయి. కాలక్రమాన నిలువెత్తు పైరై నిమ్మకాయలంత కాయలు

ఒకనాడు నిరుపేద ముసలిది ఎక్కడా కూలి దొరకనందువల్ల విచారంతో వేమన పాలం ప్రక్కదారి నుండి పోతుండగా వేమన కారణం తెలుసుకొని తన పొలంలో కాయలు కోస్తే కూలీ ఇస్తానని చెప్పాడు. పిదప కూలి కింద ఒక పుచ్చకాయను ఇచ్చి పంపాడు. కాయనేం చేసుకుందునని అసంతృప్తితో గొణుగుతూ ముసల్ది వెళ్ళిపోయింది. ముసల్దాని మనుషులు కూలిగా పుచ్చకాయను చూసి "ముండాకొడుకు! పుచ్చకాయ నిచ్చినాడా?" అని దానినందుకొని కోపంతో కింద కొట్టారు. పగిలిన పండులోనుండి వడ్లగింజ వంటి బంగారు గింజలు ధగధగ మెరుస్తూ చెల్లాచెదురుగా కిందబడ్డాయి. అవి కోమటి వద్దకు తీసుకొని పోయి ఇవ్వగా ఇవి ఒక మాదిరి వడ్లగింజలు అని తీసుకొని ముసలిదానికి దినవెచ్చాలు ఇచ్చాడు.

కొందరు దొంగలు పొలంలో పడి పుచ్చకాయల నెత్తుకొనిపోయి పగులగొట్టి చూస్తే వాటిలో పుచ్చగింజలున్నాయి. కాని బంగారు గింజలు లేవు. కాని వారే మన చేతితో పొందిన పుచ్చకాయలలో బంగారు గింజలున్నాయి.

ఒకనాడు అన్న ప్రభువును తన పొలం చూడటానికి రమ్మని కోరగా ఆయన నిరాకరించాడు. కాని అక్కడ పొలంలో ఉన్న రెండు ధాన్యం కుప్పలను వేమన తన చేతితో తాకగానే అవి రాణి బలవంతం పైన మంత్రితో గూడి పొలం చూడ వేడలాడు.

పసిడి కుప్పలైనాయి. ఒక కుప్పతో దాన ధర్మాలు చేయమనీ, రెండవ కువ్వతో రాజ బొక్కసం నింపమనీ కోరారు. రాజు అమితానందంతో మరలిపోయారు.

5.3 అల్లరి పని అంతరార్థం:

ఒకరోజు చేనున్న పదిన సరసాంబారాణి జనానా చావడిలో ఉన్నప్పుడు వేమన్న. ఆమె కుడి కుచం మీద నెత్తురు వచ్చేటట్టు గోటితో మీటారు. అప్పుడు అక్కడున్న దాసదాసీ పరివారం తిట్టి, కొట్టబోగా, రాణి వారి నడ్డగించి, మరిది చేసిన ఈ పోకిరీ పని తన మేలు కొరకే చేసియుందునేమో అని వారిని వారించింది. భర్తకు కూడాకోపం రాకుండా తృప్తిపరిచింది.

ఒకనాడు రాణి పూలతోటలో పూలు కోస్తున్నప్పుడు ఒక నాగుపాము ఆమె చేతిమీద కాటువేసింది. ఆమె వెంటనే స్మారకం తప్పి పడిపోయింది. దాసీజనులు ప్రభువున కరిగించారు. ప్రభువు వచ్చి చూచేసరికి ఆ విషం, అంతకు ముందు స్తనంమీద వేమన్న చేసిన గాయం గుండా బయటకు స్రవించింది. వెంటనే రాణికి తెలివి వచ్చి వేమన్న చేసిన మేలును కొనియాడింది. అందరు పరమానందపడి వేమన్న దృష్టిని ప్రశంసించారు.

5.4 వేమన్న వింత స్నానం:

వేమన్న పిచ్చిపిచ్చిగా తిరుగుతుంటే తల్లి విచారపడి "నాయనా, ప్రతి ఉదయం మీఅన్నలాగ స్నానం, జపం చేసుకొని బుద్ధిగా ఉండరాదురా అన్నది. వేమన 'స్నానంమేని మురికి తొలగించడానికి; జపం, మరింత ధనం, రాజ్యం సంపాదించడానికిమాత్రమే ప్రభువు చేస్తున్నాడు గాని ఈశ్వరునిపై భక్తి ఉండి కాదు' అని బదులుపలికాడు. అంతేగాక 'నా స్నానం చూద్దువు గాని రమ్మ'ని తల్లిని చెరువు వద్దకుతీసుకొని పోయి, తాను చెరువులో దిగి, తన పొట్టను కోసికొని, అందులో ఉన్నకల్మషం తీసివేసి నీళ్లతో కడుగుకొన్నాడు. కోసిన కడుపు వింతగా మళ్ళీ అంటుకొన్నది.'ఇదీ నా స్నానం' అని వేమన పలికి అంతర్ధానమైనాడు. తల్లి వేమన్న మహిమకుఆశ్చర్యపడుతూ ఇంటికి వెళ్ళగా అక్కడ వేమన్న ఉన్నాడు.

పై కథలన్నింటిని పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి గారు కూడ తమ 'శ్రీ వేమన జీవితము'లో నమోదు చేశారు.! అదే విధంగా వేమన్న జీవిత చరిత్రము . ఇంగ్లీషులో వ్రాసిన సి. రామకృష్ణారావు రెడ్డిరాజుల వంశవృక్షంతో సహా పూర్ణయాచారి ప్రకటించిన పై కథలన్నింటిని యధాతథంగా దిగుమతి చేసుకొన్నారు.2. 'వేమన యోగీంద్ర చరిత్రము'ను వ్రాసిన పూర్ణయాచారి ఏ ఆధారాలతో తన రచన జరిగిందో పేర్కొనలేదు. కాని 'కోమటి వేమన్న కథ', 'గొల్లదు, గోసాయి కథ' కొండవీటి కైఫీయత్ లో కనిపిస్తాయి.

మన తార్కిక దృష్టిని కొంతసేపు జోకొట్టి ఊహాలోకపు మగత నిదురలోనికి జారివించే పె కథలు అద్భుత రసడోలికలమీద ఊపుతాయి. కాని జాగ్రదావస్థలోనికి వచ్చిన తర్వాత వేమన్న సత్యచరిత్ర కానరాక వాడుక కథల ఎండమావులే మిగులుతాయి. వీటినుండి చరిత్రమ తోడడానికి ప్రయత్నించడం ఇసుకలో నూనె తీయడం వంటిదే. భారతదేశ చరిత్ర నిర్మాణానికై నడుంకట్టిన వారెవరైనా ఈ కట్టుకథల కీకారణ్యంలో చిక్కుకొనక

తప్పదు. హిందూ సమాజం పైన చారిత్రక దృక్కులు ప్రసరింపజేసిన అబేదుబాయ్ తనకెదురైన ఆభాస చరిత్ర నుండి బయటపడే మార్గం తెలియక వాపోయారు.

"The ancient history of their country is for one thing, enshrouded in chimera and fable, and unfortunately, such incoherence and such obscurity prevail in their written records, which are our only means of really getting at the truth, that it is not much to presume that we shall never succeed in throwing proper light on all this mass of absurdities." (page 2.) (Hindu manners, customs and ceremonies).

రక్తమాంసాలతో ఈ భూమిపైన నడిచి తిరిగిన వ్యక్తికి కూడ అతీంద్రియ శక్తులు అంటగట్టి అద్భుత లోకాలలో ప్రతిష్ఠించడం మనకు వెన్నతో బెట్టిన విద్య,

"My readers will see in the following pages to what extremes the people of India carry their belief in and love for the marvellous.....the Indian Muse of History thus became a kind of magician whose wand performed wonders" (page 2) (Hindu manners, customs and ceremonies).

వేమన్న భక్తులకు, శిష్యులకు ఈ కథలలో కనబడే వేమన్నే చేనున్న. ఇంతకన్నభిన్నమైన వాస్తవికమైన వేమన్నను వారు ఊహించలేదు. పై కథలంటే వారికి 'సూర్యుడుతూర్పున పొడుస్తాడు' అన్నంత సత్యాలు. వేమన్న మహిమలను ప్రశ్నించడమేపాపమన్నంత నమ్మకం వీరిది. వీటిలో చారిత్రకత, తర్కఅసహిష్ణుత ఎంత ఉందోపరిశీలించడం అటుంచి కనీసపు వాస్తవికతకు కూడ ఇవి ఎంత సుదూరాలో గమనిస్తే తెలుస్తుంది. వీటిలో కనిపిస్తున్న చారిత్రకాంశాలను ముందు ముందు చర్చిస్తాను. '

వేమన' అనే పేరు గల వ్యక్తులు చరిత్రలో ఎక్కడోగాని కనపడరు. కొండవీటి నేలిన రెడ్డిరాజుల పేర్లలో 'వేమ' శబ్దముండడం వల్లనే వేమన్నను కొండవీటికి ముడివేయడం జరిగింది.

'కోమటి వేమన్న' 'గొల్లడు, గోసాయి' కథలు రెండింటిలో కూడ పరుసవేదితో బంగారం చేసే ప్రసక్తి ఉంది. "వేమన్న మహిమలు"లో కూడ వేమన్న చేతితో తాకి పుచ్చకాయలు మొదలైనవాటిని బంగారం చేశాడు. వేమన పద్యాలలో రసవాదానికి సంబంధించిన పద్యాలు ఉండడమే ఈ కథలు పుట్టడానికి కారణం కావచ్చును. ఆధునిక రసాయనిక శాస్త్రం ప్రాచ్య రసవాదాన్ని కొంత నమ్మినా, అందులో కూడా చేతితో తాకినంతమాత్రాన బంగారమౌతుందని సూచనప్రాయంగానైనా కానరాదు. పోనీ వేమన పుచ్చకాయలను బంగారంగా మార్చినాడనుకుందాం.

'ఈ సామర్థ్యము గలవాడుయన్నవారి యినుపపెళ్ళెనో లేక పెరటి మట్టిగోడనోబంగారంగా జేయవచ్చునే! ఏమి వెఱ్ఱివారు వేమన్న'

అని రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారు ఈ కథను పరిహసించారు.ఇక బహుళ ప్రచారంలో ఉన్నదీ, వేమనకు బాగా సంబంధించినదీ అయిన అభిరామయ్య కథను చూద్దాం. 'విశ్వదాభిరామ వినురవేమ' మకుటంలోని 'అభిరామ' శబ్దం ఆసరాతో పుట్టిన కథ కావచ్చునిది. ఈ కథను గూర్చి శర్మగారు చేసిన చర్చ ఈవిధంగా ఉందిన.

"ఇక నిందుకు సంబంధించిన అభిరామయ్య కథ కార్యులేనిది. ఈ కథ తెల్పెరు పద్యములు బందరు వారి ముద్రణములో గలవు. అవి వేమన స్వకీయ చరిత్రము వ్రాసినట్లున్నవి. నేను జూచిన 'యే ప్రాతప్రతులందును ఇదివరకు అభిరామయ్య పేరైనను కానరాదు. పాత యచ్చుప్రతులలో పీరికలలో నీతని కథ సంగ్రహముగా గలదు. అసలు అభిరామయ్యయను పేరే వింత పేరు. రామయ్యలు గలరు, పట్టాభిరామయ్యలు గలరు; లోకాభిరామయ్యలు ఉండవచ్చును. కాని వెట్టి అభిరామయ్య కర్దమేమి?...అభిరామయ్య కథ కల్ల యనుటకు వేరొక సాక్ష్యము గలదు. అంబికా శివయోగి యను నాతడు తత్త్వరహస్యము నుపదేశించెదను రేపు రమ్మని కంసాలి అభిరామయ్యకు చెప్పగా దానిని రహస్యముగా బొంచి వినుచుండిన మన వేమన్న, తన వదినయైన రాణి గారి మూలమున మరునాడు అభిరామయ్య నగరు విడిచి పోలేకుండ జేసి తాను యోగివద్దకు బోయి, అతడే తనకు ప్రతిగా నన్ను బంపెనని చెప్పి, శివయోగిని వంచించి, యతనిచే బీజాక్షర మంత్రోపదేశమును బొందెనట. తరువాత తాను సంపాదించిన విద్య విలు వెరిగిన జ్ఞానియై పశ్చాత్తాపమును బొంది మొదట జాగ్రత్తగా అభిరామయ్య కాళ్ళు పట్టుకొని తప్పు క్షమించెదనని బాస చేయించుకొని తన యపరాధమును దెలిపెను; అతడు పాపము, మొదలె క్షమించినాడు కదా; అతని దయకు కృతజ్ఞత జూపుట ధర్మమే కాని యదే బీజాక్షరోపదేశమును తానే యతనికేల చేయలేదు? పాపము, దానికై యాతడెన్ని వాళ్ళు ఆ డైరాగి శివయోగి సేవచేసెను ! అభిరామయ్యవలె శివయోగి గూడ వంచితుడే కదా! తనకు ప్రధాన గురువగు నతనికింత మాత్రము కృతజ్ఞత

చూపవలదా?! వేమన పద్యములలో నా పేరే లేదే!" కాబట్టి వేమన కాల, ప్రాంతాల కొరకు వాడుక కథల్లో వెతికి ప్రయోజనంలేదు. లిఖితరూపంలో లభిస్తున్న వేమన పద్యాల్లో వీటికి బలమైన సాక్ష్యాలు కనిపించకపోవడం వల్ల ప్రస్తుతానికి వీటిని నమ్మకపోవడం తప్ప మార్గాంతరం లేదు.

1.4వేమన కవిత్వం : ప్రతులు - వివరాల సమీక్ష

వేమన పద్య నిర్ణయం

వేమన పద్యాలు - వేరువేరు ప్రతులు

వేమన పద్యాల ప్రతులను గూర్చి ముచ్చటించేటప్పుడు ఆంధ్రవాఙ్మయోద్ధారకుడూ, మహనీయుడూ అయిన సి. పి. బ్రౌన్కు చేయెత్తి నమస్కరించక తప్పదు. తాళపత్ర ప్రతులను సేకరించి, వాటికి కాపీలు వ్రాయించి, పారభేదాలను పోల్చిచూచి, శుద్ధపాఠాలను నిర్ణయించడం ద్వారా ఆయన చేసిన కృషి అనితర సామాన్యమైనది.

వేమన పద్యసంపుటాల ప్రతులు మద్రాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో 54 దాకా ఉన్నాయి. వాటిలో 38 తాళపత్ర ప్రతులు, 16 కాగితపు ప్రతులు. ఈ 38 తాళపత్ర ప్రతుల్లో దాదాపు అన్నీ బ్రౌన్ సేకరించినవే.2 ఇవికాక తంజావూరు సరస్వతీమహల్ లైబ్రెరీలో 5. ప్రతులూ, కాకినాడ సాహిత్య పరిషత్తులో 7 ప్రతులూ ఉన్నాయి.

తాళపత్ర ప్రతులు

బ్రను **ప్రతులు:**

సంఖ్య	లైబ్రెరీలోని డి. నెంబర	పద్య సంఖ్య	ప్రతి పేరు	రిమార్కుల
1.	d.1728	878	'నాదెండ్ల గోపాలయ వ్రాసుకున్న వేమారెడ్డి పద్యాల.	
2.	d.1729	1009	'వేమన్నగారి పద్యాల'	
3.	d.1730	557	బెజవాడ వర్ణన ప్రతి	పద్యలేఖకుడు గ్రంథా దీని బెజవాడ పురవర్ణనచేశాడు.

బ్రౌన్ తాను సేకరించిన 38 తాళపత్ర ప్రతులలోని పద్యాలన్నింటిని చెక్కిన తండ్ల చేత కాగితాలమీద కాపీ చేయించి భద్రపరిచాడు. ఆవిధంగా ఏర్పడినవే పై 16 కాగితపు ప్రతులు, 38 తాళపత్ర ప్రతులన్నింటిలోని పద్యాల సంఖ్య 16061. ఈ సంఖ్య వేమన పద్యాల మొత్తం సంఖ్య కాదు. 38 ప్రతులలోని పద్యాలన్నింటిని కూడితే వచ్చిన రాశిసంఖ్య (Total quantity). అదేవిధంగా కాగితపు ప్రతుల్లోని రాశి సంఖ్య

అంచే బ్రౌన్ కాగితాల కెక్కించకుండా వదిలివేసిన పద్యాలు స్వల్పం.. 38 తాళపత్ర ప్రతుల ఆధారంగా ఏర్పడ్డ ఈ 16 కాగితపు ప్రతులలోని పద్యాలనే నా పరిశోధనకు స్వీకరిస్తున్నాను. ఈ 10 ప్రతులను చూస్తే 38 తాళపత్ర ప్రతులను చూసినట్టవుతుంది. కాబట్టి నేను వీటిమీదనే ఎక్కువగా ఆధారపడుతున్నాను. పాఠాలు విభేదించినప్పుడు, అదనపు వివరాలు కాకినాడ ప్రతులను సంప్రదిస్తున్నాను. అవసరమైనప్పుడు మాత్రమే తంజావూరు,

అయితే కాగితపు ప్రతులన్నీ ఒక పూటలో ఏర్పడ్డవి కావు. వీటివెనుక ఎంతో చరిత్ర ఉంది. వీటికీ తాళపత్ర ప్రతులకీ ఉన్న సంబంధం, వీటిని వ్రాయించడానికి బ్రౌన్ చేసిన నిరంతర పరిశ్రమా - ఇవన్నీ తెలుసుకుంటేగాని వేమన పద్యాలను గూర్చి ఒక అవగాహనకు రావడం కష్టం.

గ్రంధ వేమనను గూర్చి బ్రౌన్ మొదటిసారి 1824లో విని చదివాడు. విన్నదే తడవుగా సేకరణకు ఉపక్రమించాడు. అప్పుడు అతడు మచిలీపట్నంలో ఉన్నాడు. స్వస్థలంలోనే "నుండి తాళపత్ర కాకుండా బళ్ళారి, కడప, నెల్లూరు, గుంటూరు, విశాఖపట్టణం నుండి గ్రంధాలను తెప్పించాడు.12 భౌగోళికదృష్టితో ఈ ప్రతులను "రెండు తరగతులుగా విభజించవచ్చు: 1. ఒక ప్రాంతంలో పుట్టి ఆ దరిదాపులలోనే సేకరించబడ్డవి. ఉదా: గూడూరు ప్రతి. గూడూరులో పుట్టి నెల్లూరులో దొరికింది. అదేవిధంగా మామిళ్ళ దొరువుకు చెందిన ప్రతి (డి.1750) కూడ నెల్లూరులోనే లభించింది. కడవ ప్రాంతంలో పుట్టిన మరో ప్రతిని (డి.1728) కూడ బ్రౌన్ కడవలోనే సేకరించాడు. 2 2. ఇక రెండవతరగతి ప్రతులు పుట్టిన ప్రదేశానికి సుదూరప్రాంతాల్లో సేకరించబడ్డాయి. ఉదా: బెండమూరిలంక (తూర్పుగోదావరి జిల్లా)కు చెందిన ప్రతి (డి.1735) బ్రౌన్ క్కు పెనుగొండ (అనంతపురం జిల్లా)లో దొరికింది. 13 ఒంగోలు జిల్లాలోని దర్శి తాలూకాకుచెందిన ప్రతిని, తూర్పు గోదావరిజిల్లాలోని యానాంకు చెందిన ప్రతిని (డి.1754) బ్రౌన్ ఇతర ప్రాంతాలలోనే సేకరించాడు. అదేవిధంగా తమిళ దేశంలో బ్రౌన్కు దొరికిన ప్రతులన్నీ ఆంధ్రదేశంలో పుట్టి దేశాంతరయానం చేసినవై ఉంటాయి. బ్రౌన్ ప్రతులు సేకరించిన ప్రదేశాలు ఎక్కువగా తూర్పు సముద్రతీర ప్రాంతాలు. విశాఖపట్నం నుండి నెల్లూరుదాకా ఉన్న ముఖ్యమైన పట్టణాలన్నింటిలో బ్రౌన్ గ్రంథ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగరీత్యా కడపలో ఉన్నప్పుడు కూడ రాయలసీమలో అనేక ప్రతులు సంపాదించాడు బ్రౌన్. దాదాపు ఆంధ్రదేశపు అన్ని మూలలనుండి (తెలంగాణా తప్ప) బ్రౌన్ వేమన పద్యాలను సేకరించాడు. దీనివలన వేమన పద్యాల ప్రాచుర్యపరిధి ఎంత విశాలమైందో తెలుస్తుంది.

ఈ ప్రతులలో వేయి పద్యాలకు మించి ఉన్న ప్రతులు చాలా తక్కువ, వందల సంఖ్యలో పద్యాలున్న ప్రతులే ఎక్కువ. వీటిలో అత్యధికసంఖ్యలో పద్యాలున్న ప్రతి " డి.1744. దీనిలో 1083 పద్యాలున్నాయి. అతి తక్కువ పద్యాలున్న ప్రతి డి.1768. దీనిలో 91 పద్యాలున్నాయి.

కాగితపు ప్రతులు (Paper Manuscripts):

కాగితపు ప్రతులనీ్ని బ్రౌన్ వ్రాయించినవే. వాటిలో అత్యధిక పదాలున్న ప్రతి డి.1773. ఇందలి పద్యసంఖ్య 3238. అతి తక్కువ పద్యాలు కలిగిన ప్రతి డి.1724. దీనిలో 306 పద్యాలున్నాయి.

తాళపత్ర ప్రతుల నుండి నేనుకపద్యాలను ఎత్తి వ్రాయించడంలో బ్రౌన్ అవలంబించిన పద్ధతులనుబట్టి కాగితపు ప్రతులను మూడు విభాగాలు చేయవచ్చు. 1. అకారాది క్రమంలో వ్రాయబడ్డ పద్యాలు గలవి (డి.1723, డి.1724, డి.1727) 2. విషయాన్ని బట్టి విభాగాలు చేయబడ్డవి (4 భాగాలు డి.1721, డి.1722, 3 భాగాలు, డి.1737). 3. యథామాతృకగా వ్రాయబడ్డవి. అకారాది క్రమాన్ని తన 'తెలుగు ఇంగ్లీషు నిఘంటువు'లో వలె క గ ల వర్ణక్రమంలో కాకుండా మనకు ప్రసిద్ధంగా ఉన్న వరుసనే పాటించాడు. బ్రౌన్. విషయాన్ని బట్టి బ్రౌన్ వేమన విద్యాలను మత, నీతి, అధిక్షేప, చిల్లర విభాగాలుగా వర్గీకరించారు. విభజనను గూర్చి వ్రాస్తూ ఇంగ్లీషులో కూడ వేమన పద్యాల వంటివి ఉన్నాయనీ, వాటిని సంగ్రహపరిచేటప్పుడు మాలలు (Garland), శతకములు (Centuries) అని విభజించనవసరం లేదని అభిప్రాయపడ్డాడు 14 విషయాన్నిబట్టి

విభజించడం గ్రీకు, ల్యాటిన్ మొదలైన భాషలలో ఉండని వ్రాశాడు. విషయాన్నిబట్టి విభజించే పద్ధతి మనకు అపూర్వం కాకున్నా వేమన పద్యాలను మొట్టమొదటిసారి నిర్దుష్టంగా విభజించి ప్రకటించిన ఘనత బ్రౌన్ దే.

బ్రౌన్ ఈ ప్రతులలో పద్యాలను యేరుకొని, సంస్కరించి, 3238 పద్యాలను ఇంగ్లీషులోనికి (ఒక సంపుటం ల్యాటిన్ లోనికి) అనువదించి ఐదు సంపుటాలుగా వ్రాయించాడు (డి.1773, సంపుటాలు, 1,2,3,4,5), వీటిలో మత, నీతి, అధిక్షేప, మర్మ విషయాలున్న నాలుగు భాగాలు ప్రధానమైనవి. పైనాలుగు విషయాల్లో దేనిలోనూ చేరనివి చిల్లర విభాగంలో చేర్చబడ్డాయి. బ్రౌన్ ఈ విభాగాలను ప్రథమ గ్రంథము (First book). ద్వితీయ గ్రంథము (Second book)... అని వ్యవహరించాడు. భాగం అనికూడా పిలిచారు. "తెలుగులో నుండి ఇంగ్లీషులోనికి అనువదించబడిన పుస్తకములలో ఇదియే విస్తృతమైన ప్రథమ గ్రంథము" అని డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు వ్రాశారు 15 పైన చెప్పిన ఐదు సంపుటాలే కాక వాటిలోనుండి మరో 1300 పద్యాలు ఏరుకొని ఆంగ్లానువాదం చేసి పెట్టాడు (డి.1774). దీనిని అచ్చుకొరకు సిద్ధపరచినట్టున్నది. దీనిని సాహిత్య అకాడమీవారు "Verses of Vemana" అనే పేరుతో ప్రకటించారు.

అనేక తాళపత్ర ప్రతుల చివర పాఠకుల సౌకర్యార్థం బ్రౌన్ అకారాది పద్యప్రథమ పాద సూచికలు వ్రాయించాడు. వేమనపద్యాలకు సంబంధించినంతవరకు బ్రౌన్

ప్రారంభించిపోయిన ఈ సత్సంప్రదాయాన్ని అనంతరి పరిష్కర్తలూ, ముద్రాపకులూ పాటించకపోవడం గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. 16.

ప్రతుల పరస్పర సంబంధం:

ప్రతి నెంబరు డి.1735లో 1116 పద్యాలున్నాయి. ఇన్ని పద్యాలు ఏ తాళపత్ర ప్రతిలోనూ లేవు. అసలు ఏ తాళపత్ర ప్రతిలోని పద్యసంఖ్య కూడ వేయిని మించలేదని చెప్పవచ్చు. దీనిని బట్టి బ్రౌన్ వ్రాయించిన అనేక లిఖిత (కాగితపు) ప్రతులకు ఏకైక మాతృక "అనేది లేదని తెలుస్తున్నది. బ్రౌన్ ఒక ప్రణాళిక ప్రకారం లేక తనకు వచ్చిన ఒకానొక పద్ధతి చొప్పున తాళపత్ర ప్రతుల నుండి పద్యాలను తోడుకున్నాడనిపిస్తుంది. డి.1735 ప్రతికి మాతృకను () ఆయన పెనుగొండ నుండి తెప్పించాడు. దాని సొంతదారుడు ముందు 'దానిని ఇవ్వడానికి అంగీకరించలేదు 16a. డి.1735ను పోలిన మరో ప్రతిని బ్రౌన్ వ్రాయించాడు. (డి.1723). ఏవో రెండుమూడు పద్యాలు తప్ప పద్యసంఖ్యా, క్రమమూ ఒకేరకంగా ఉన్నాయి. కాబట్టి డి.1735కు డి.1723 ప్రతి పుత్రిక అనడానికి అటువంటి ఆటంకాలు లేవు. ఇక ఈ రెండింటికి మూలమైన పెనుగొండ ప్రతి దొరకలేదు. డి.1721, డి.1722 ప్రతులు కూడా ఒకే కుదుట పుట్టిన బిడ్డలుగా భావించడానికి అవకాశాలున్నాయి. ఇవి ఏ దృష్టితో చూసినా అతి ముఖ్యమైన ప్రతులు.

ఈ రెండూ 1842లో వ్రాయించినవే. డి.1721 పైన రిమార్కు వ్రాస్తూ "ఇది ఒక పండిత కవి చేత పరిష్కరించబడినదోని బ్రౌన్ పేర్కొన్నాడు. ఇందులో "పద్యాల క్రమం కూడా కొంత మారింది' అన్నారు. కాని ప్రతులను పోలుస్తూ పరిశీలిస్తే. మార్పు ఏ కనపడదు. "The volume contains 1165 stanzas, Selected అని అర్ధాంతరంగా ఆగిపోయాడు. బ్రౌన్ 3000 పద్యాలలో నుండి ఎంచబడినట్టుగా తెలుస్తున్నది. డి.1722 ప్రతిపై రిమార్కు వ్రాస్తూ "అనేక ప్రతికత of ఆధారంగా పెంచబడిన, సరిదిద్దబడిన ప్రతిగా దానిని వర్ణించాడు. అందులోనికి ఎత్తి వ్రాసినవి మాత్రమే "ప్రచురణార్థములు" అని బ్రౌన్ అభిప్రాయం. ఇంకా 2000 పద్యాలు మిగిలిపోయాయి. అవి ముఖ్యంగా అన్వయం కుదరని మార్మికి పద్యాలని అభిప్రాయపడ్డాడు. గ్రంథారంభంలో "This is the new edition of Vemana, అనికూడ బ్రౌన్ వ్రాశాడు. వేటికన్న కొత్తదో తెలియాలి. ఏమైనా పై రెండూ 1842"

అభేదప్రాయంగానే ఉన్నాయి. పుత్రప్రతులూ, లిఖిత ప్రతులూ రెండూ పక్కపక్కన పెట్టుకొని చూసినా మాతృకలను కనిపెట్టడం అంత సులభం కాదు. 18 ఇక్కడ మాతృకలను కని పెట్టడానికి మనకు స్థూలంగా కనిపించే ఏకైక సాధనం పద్యక్రమం లేదా వరుస మాత్రమే (Order of poems). అయితే దీనినిబట్టి ఏ రెండు ప్రతుల్లోని పద్యసంఖ్యాసమానత మీద మనం ఆధారపడలేము. ఎందుకంటే ఒక్కొక్క లిఖితప్రతికి అనేక తాళపత్ర మాతృకలుండవచ్చు. ఇక ఈ విద్యక్రమాన్ని అంకెల (Numerals) తోనే గుర్తించాలి. అంకెలు లేనిచోట పద్యాలు లెక్కబెట్టుకోవాలి. కాని మూలప్రతులలోని పద్యాల వరుస పుత్రికలు చాలావాటిలో మారిపోయింది. మారడానికి కారణాలు ఎంతవరకు దోహదం చేసినాయో ఆలోచించాలి: బహుశా ఈ కింది

1. లేఖకుల ఆశ్రద్ధవలన తాళపత్ర ప్రతులలో దొర్లిన దోషాలు. ఉదా: వ్రాసిన పద్యాలే మళ్లీ వ్రాయడం అంటే వచ్చిన నెంబర్లే మళ్ళీ వస్తాయి. 100, 101, 102, 103 తరువాత మళ్ళీ 100, 101 మొదలు కావడం.

2. (1) శ్రీకరముగ వేమన.. (II) శివకవులకు నవకవులకు... ఈ రెండు పద్యాలు చిన్నచిన్న క్రమభేదాలతో ప్రతి ప్రతి మొదటా వస్తాయి. లిఖితప్రతులు కొన్నింటిలో వీటిని తొలగించి, కొన్నింటిలో తొలగించకపోవడం వలన నెంబర్ల క్రమం కూలిపోయి చెల్లాచెదురయినది.

3. ఇతర ప్రతులను వ్రాయించేటప్పుడు ఆకులను విడదీసి నలుగురికి వంచి వ్రాయించడం వలన, వ్రాసిన తరువాత వాటిని యధేచ్ఛగా కలవడంవలన కూడా మూలవ్యతిరేకమైన క్రమం ఏర్పడి ఉండవచ్చు. అయినప్పటికీ కొన్ని మాతృకలను కనిపెట్టడంలో మనం సఫలమౌతాము. వాటి వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

యూనిట్-2

2.1 వేమన కవిత్వం- సంగిక దృష్టి
2.2 వేమన కవిత్వం- రాజకీయ దృష్టి
2.3 వేమన కవిత్వం- మతతాత్విక దృష్టి
2.4 వేమన కవిత్వం- వ్యక్తిత్వ వికాసమ్

“ఇంత వరకు వేమన పైన వెలువడిన విలువైన గ్రంథాలకు వందనాలు!"

1. గ్రంథం పేరు; “వేమన” (సంపూర్ణ జీవిత చరిత్రము - బోధనలు) రచయిత ; పండిత వంగూరి సుబ్బారావు, పేజీలు 201.

ప్రథమ ముద్రణ, తే. 10-5-1922, రెండవది, 1932. అధ్యాయాలు 18. దీనిని వేమన పైన 'ఆదికావ్య' మనవచ్చు. ఇందులో ముచ్చటగా మూడు వేమన దిగంబర 'దివ్య' చిత్రాలున్నాయి. వీరు వేమనను “అసహనం గల దుర్వాస యోగి"గా నిర్వచించి కవిగా ప్రస్తుతించినారు. వేమన 15 వ శతాబ్దం వాడనీ, కొండవీడు గాని, గోదావరీ తీర ప్రాంతమున గానీ జన్మించి యుండవచ్చునని, రాయలసీమవాడు కాదని తేల్చడానికి సిద్ధపడినారు. ఇతడు వేమనను దిగంబరుడుగా చిత్రించడానికి విశ్వ ప్రయత్నాలు చేసినాడు. దీని ప్రభావ ఫలితమే తర్వాత విమర్శకులందరికీ అంతో ఇంతో అంటుకున్నది.

2. “వేమన” - రచయిత;- రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ. పేజీలు 131 - ఆంధ్ర యూనివర్సిటీ ప్రెస్ - వాల్తేరు. మొదటి ముద్రణ 1929 - నాల్గవ ముద్రణ 1971 డిశంబరు 7. ఉపన్యాసములు గల - గ్రంథము. ఇది "వేమ భారతంలో”, “ఆదిపర్వ” మనవచ్చు. “వేమన కవిత్వం గాలి వంటిది. అది చూడని చోటు లేదు. దొరకని తావు లేదు!!" అన్న శర్మ గారి నిర్వచనంసార్థకమైంది. వేమనను బహుముఖాలుగా పరిశీలించి, మహాకవిగా నిర్ణయించినారు. అది ఆనాటి తెలుగు ప్రపంచానికి వేమనను ఎరుకపరచిన అధ్యయన గ్రంథం, తర్వాతి రచయితలకు వరవడి పెట్టింది. వేమనను 17వ శతాబ్ది వాడని, ప్రధానంగా రాయలసీమ వాడని, రెడ్డికులజుడని నిర్ధారణ చేసినారు. ఈ గ్రంథంలో వేమన్నకు

సంబంధించి, ఎలాంటిచిత్రం గూడ లేదు. ఈ గ్రంథ రచనలో సి. ఆర్. రెడ్డిగారి అదృశ్య హస్తముంది. ఇది బహుళ ప్రచారం పొందిన వేమన సమగ్రచరిత్రను గ్రంథం - చెప్పిన పాఠ్య గ్రంథం. కొన్ని లోపాలున్నా గూడా, వేమన సాహిత్య, కవిత్వ, సాంఘిక,తాత్విక దృక్పథాలను వివరించిన విలువైన గ్రంథం. కాని ఇందులో ప్రధానలోపం వేమనను పని గట్టుకొని నారీ ద్వేషిగా చిత్రించడం; దీని ప్రభావమే ఈ నాటికి ఎంతో కొంత వేమన పైన పరిశోధన గావించిన వారందరిపైన ఉంది. ఈ పాపం ఈ నాటికి వేమనను వెన్నంటి వేటాడుతూనే ఉంది.

3. వేమన చరిత్ర - రచయిత శ్రీ బండారు తమ్మయ్య. వీరు వేమనను ప్రధానంగా శైవమతారాధకుడుగా నిర్ధారించి కవిగా కొనియాడినారు.

4. వేమన (Vemana) ఆంగ్ల భాషలో - రచయిత - శ్రీ నార్ల వేంకటేశ్వరరావు, కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురణ. పుటలు 93. సంవత్సరం - 1969. చాప్టర్స్ 12. **(Series Makers of Indian Literature)** ఆంగ్ల భాషా ప్రపంచానికి వేమనను ఎరుకపరచిన గ్రంథం ఇది. ఇది అనేక భారతీయ భాషలలోనికి అనువదించ బడింది. వేమన ఫౌండేషన్ వారు 2006 సం॥లో పునర్ముద్రించారు.

"Judged by popularity, he is by far the greatest of the Telugu Poets, early, medieval or modern, None else. Not even the honey-throated Pothana is half as Popular...", Vemana .. . emphatically is the Poet of the People' అంటూ వేమన గ్రంథాన్ని ప్రారంభిస్తాడు.

5. "వేమన - సర్వజ్ఞులు" (తులనాత్మక పరిశీలన) పుటలు - 200. గ్రంథకర్త - డాక్టరు గంధం అప్పారావు. సంవత్సరం 1979. అధ్యాయాలు 14. ఈ గ్రంథ రచనకు విశ్వవిద్యాలయము వారిచే డాక్టరేటు ప్రసాదించ బడింది. అక్కడక్కడ అపభ్రంశాలు, అనవసర ప్రసంగాలు ఉన్నా, అది పరిమిత ప్రయోజనకారియే అయినా, ఇది అవశ్య పఠనీయ గ్రంథం. "వేమన సజీవ సమాధి అయినా" డంటారు వీరు. ఈ గ్రంథానికి "గంధం" చల్లినవారు, సుప్రసిద్ధ ఆంధ్ర సాహిత్యవేత్త శ్రీ పురిపండా అప్పలస్వామి.

శ్రీ గంధం అప్పారావు, మద్రాసు విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖ అధిపతిగా వున్న తెలుగు విద్వాంసుడు, మేధావి. ఆయన కర్ణాటక విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ల సహాయ సంపత్తితో వేమన - సర్వజ్ఞులపై తులనాత్మక పరిశీలన చెయ్యడం వల్ల కన్నడసర్వజ్ఞుని గురించి ఎక్కువ విశేషాలు లభిస్తాయని ఎవరైనా ఆశించడం సహజం. కాని సర్వజ్ఞుని కాలం నాటి చారిత్రక, మత, సాంఘిక పరిస్థితుల పరిశీలన ఇందులో దాదాపు లేదు. ఇది రాళ్ళపల్లి వారు వివరించిన మోతాదులలోనైనా లేకపోవడం శోచనీయం. కర్ణాటక విశ్వవిద్యాలయంలో ఇవి లభించక పోవడమో లేక వాటిని బుద్ధి పూర్వకముగా దాటవేయడమో జరిగి వుండవలెను.

వేమన, సర్వజ్ఞుల పోలికలే గాక వారిద్దరి ప్రత్యేకతలు, విభిన్నతలు గూడ వున్నప్పుడే అది తులనాత్మక పరిశీలన గ్రంథం అవుతుంది. ఈ భాగం అసలే లేదు.

ఆర్థిక సామాజిక న్యాయం పీడిత తాడిత, శ్రామికజన పక్షపాతంలో కన్నడంలో వీరశైవాచార్యుడగు బసవన్నకన్న గూడ కొంత ముందున్నాడు వేమన్న. సర్వజ్ఞునిలో ఈ దృక్పథం శూన్యం. సాంఘిక విప్లవదృక్పథంతో పరిశీలించి పోల్చవలసి వస్తే వేమనను బసవన్నతో పోల్చవచ్చునే గాని సర్వజ్ఞునితో మాత్రం కాదు.

" మూడు మూర్తులకును మొనసి నిల్చిన " మతాతీత తత్వవేత్త వేమన. ఆయన తర్వాత వీరబ్రహ్మం లాంటి రాజయోగులు అచల సిద్ధాంతుల వంటి మతాతీత తత్వవేత్తల సంతతి తెలుగునాట ఉద్భవించింది. వారిలో చాలామంది అతనిని ఆదిగురువుగా కూడ చెప్పుకుంటారు.

ముగ్గురు మూర్తులలో శివాధిక్యతను అక్లే మిగుల్చుకున్నట్టి, మతవాసన పూర్తిగా వదలని, బసవసాంప్రదాయ శివారాధక తత్వవేత్త మాత్రమే సర్వజ్ఞుడు.

గంధం వారు సర్వజ్ఞునిలో చూపిన జైన మతంలోని అహింసా సిద్ధాంత ఖండని అద్భుతమైనదేమీ కాదు. తెలుగు భారతంలో "హింస చేయనివాడు లేడిజ్జగమున" "సలిలము లుర్వి యాకసము సర్వము జంతుమయంబు" కాబట్టి సంపూర్ణ అహింస ఆచరణ సాధ్యము కాదని కొన్నిచోట్ల వివరించబడింది.

తెలుగుదేశంలో తిక్కనకాలం నాటికే జైన మత ఖండన జరిగి జైనమ, దాని సంస్కృతీ సాహిత్యాలు దాదాపు పూర్తిగా నిర్మూలించబడినవి. వేమన కాలానికి జైనం కొన ఊపిరితో మాత్రమే వుంది. సురవరం ప్రతాపరెడ్డి గారన్నట్లు ఆంధ్రదేశంలో యజ్ఞయాగాది క్రతుకర్మలను, మూఢాచారాలను, జంతుబలిని కులవిభేదాలను శైవుల వలెనే జైనులు కూడా వారికంటె యుక్తియుక్తంగా ఖండించినారు. కాని తెలుగు నాట వైదికులు, శైవులు ఉభయులు కలసి వేమన కాలానికంటే ముందే జైనులను వారి సంస్కృతిని పూర్తిగా అణచి వేసినారు.

కాని కన్నడదేశంలో వీరశైవావతరణతో, బిజ్జలుని వధతో జైనం దాని సంస్కృతి పూర్తిగా నశించలేదు. కన్నడ భారతం, ధమ్మపదంవంటి ప్రసిద్ధ జైన సాహిత్యం, శ్రావణ బెళగోళ వంటి శిల్పాలు సర్వజ్ఞుని కాలంనాటికి జైనసంస్కృతీ సాంప్రదాయాలు కొంత వరకు ప్రభావం కన్పిస్తూ మిగిలే వున్నాయి. వారిని ఎదుర్కోవలసిన అవసరం సర్వజ్ఞునికి ఉంది. కాని వేమనకు ఆ అవసరమే లేరు. అందువల్లనే వేమన సాహిత్యములో, జైన మత ప్రసక్తి, హింసాహింసల ప్రసక్తి అంతగా కానరాదు.

శైవ, వైష్ణవాల వంటి భక్తి ఉద్యమాలు చరాచర ప్రపంచంలో భగవంతుణ్ని చూచేవి. స్థావరజంగమాలు రెండింటిలో జీవాత్మను దర్శించేవి. సర్వజ్ఞుని కంటె, లేదా జగదీశ చంద్రబోస్ కంటే ముందే చెట్టుచేమలకు గూడ ప్రాణముందనే అంశం ఎవరికి తెలియని రహస్యం కాదు.

జగదీశ చంద్రబోస్ శాస్త్రీయ "ఇన్వెన్షను"కూ, సర్వజ్ఞునిలో గంధం వారు కల్పించిన 'ఇన్వెన్షన్'కూ పోలికలను చూపడం అసందర్భం. చెట్లకు ప్రాణమొక్కటేకాదు జంతువులకు వలెనే, దుఃఖం, బాధగూడ వుందని శాస్త్రీయ ప్రయోగాల ద్వారా నిరూపించినాడు బోస్. ఇదే బోస్ ఇన్వెన్షన్ ప్రత్యేకత. నవత, శాస్త్రీయ దృష్టికి తర్క దృష్టికి (కార్యాకారణ దృష్టికి) గల తేడాను గమనించని అజ్ఞానం మాత్రమే. గంధంవారు సర్వజ్ఞనకున్నట్లు అనవసరంగా ప్రతిపాదించిన 'సుగంధంలో' మనకు కన్పిస్తుంది.

ఇది కన్నడ దేశంలో నాటికింకా మిగిలిపోయిన "జోగి జంగాల వివాదాన్ని" ప్రతిబింబిస్తుంది, సర్వజ్ఞుని జైన సిద్ధాంత అహింసా ఖండన. ఈ చారిత్రకాంశం తప్పని సరిగా గంధం వారి గ్రంథంలో ఉండాల్సింది కాని అదే లేదు. గంధం వారి గ్రంథంలో ఈ కార్యకారణ దృష్టి లోపం కొట్టవచ్చినట్లు కనబడుతుంది.

భారతదేశంలో కుల, మత విభేదాలను విమర్శించిన 2500 ఏండ్ల నాటి బుద్ధునికి శాస్త్ర దృష్టి (కార్యకారణ దృష్టి) వున్నట్లు, రామకృష్ణ వివేకానంద, గాంధీ, నెహ్రూలకు ఇది లేనట్లు చూపించి 3 పేజీల విమర్శ (గంధం వారి గ్రంథం 50 నుంచి 53 పేజీ వరకు) విమర్శ రాయడం బట్ట తలకు, మోకాటికి ముడిపెట్టడం మాత్రమే అవుతుంది. ఇది అసందర్భం, అనుచితం! "జనతా పదాల" తామషా మార్పులతో ఆ గ్రంథం మొదటి ముద్రణనాటి కేర్పడిన జనతా ప్రభుత్వం (1979) మెప్పుకోసం జాతీయ నాయకులు గాంధీ, నెహ్రూలపై చేసిన ఈ దాడి అనుచితం, అన్యాయం, అనవసర అధిక ప్రసంగం కూడా. కార్యకారణ విమర్శ ఒక్కటే సమాజాన్ని మార్చదు. చారిత్రక పరిస్థితులు, శాస్త్రీయ విజ్ఞానం కూడా తోడైనప్పుడే సమాజం మారడం జరుగుతుందనే వాస్తవాన్ని గంధంవారు గమనించ లేక పోయినారు. ఇట్టి అసమర్థ అసమగ్రమైన గ్రంథాలు విశ్వ విద్యాలయాల్లో డాక్టరేట్ డిగ్రీ పొందిన మేధావులు వ్రాయదగినవి కావు.

6. "ప్రజాకవి వేమన"; - గ్రంథకర్త, డాక్టరు యన్. గోపి. పుటలు 500. భాగాలు 6. ప్రచురణ 1980 సం॥, ఇది ఒక ఉద్గ్రంథం. దీనికి ఉస్మానియా విశ్వ విద్యాలయం వారిచే డాక్టరేటు బిరుదు ప్రదానం చేయబడింది. అంకితం (అనురాగవతి - అర్ధాంగి)"అరుణకు." 'ఇది పేరుకు తగ్గ అకడమిక్ రీసర్చి గ్రంథం. అరడజను సంవత్సరాల అవిరళ కృషితో 30 ఏండ్ల వయస్సు గల ఇతడు 60ఏండ్ల అనుభవంతో వ్రాసినట్లుంది ఈ గ్రంథం. ఇతనికి ఒక పెద్ద కళాశాలలో ఒక చిన్న ఉద్యోగం (లెక్చరర్, తెలుగు భాషలో) ఇతడు "ప్రాయమున చిన్న, ప్రతిభావిభవంబున మిన్న" అంటే అతిశయోక్తి కాదు. తన గ్రంథములో వేమన మానవతా వాదాన్ని, విశ్వమానవ దృక్పథాన్ని వివరించినాడు. వేమన పద్యాల వ్రాత ప్రతుల పైన సవివరమైన పరిశీలన విషయ సేకరణ వుంది. సాంఘిక ఆర్థిక తాత్విక దృక్పథాల పైన పరిశోధన తగు మోతాదులో ఉంది. దాని ప్రధాన లక్ష్యం సంఘ సంస్కరణ. వేమన 17 వ శతాబ్దివాడనీ, రాయలసీమకు చెందినవాడని నిర్ధారణ చేసినాడు. తన ఈ గ్రంథంలో అతడు కొంత ధీమాను కూడా ప్రదర్శించినాడు. అది తప్పుగాదు. అది దీక్షాదక్షుడగు యువకులకు ఉండవలసిన సలక్షణం గూడ. ఇతని గ్రంథాన్ని చదివినపుడు "అంకి తెరిగి మాటలాడ నేర్చినపుడు పిన్న పెద్దతనము నెన్ననేల? పిన్న చేతి దివ్వె పెద్దగా వెలుగదా!" అన్న వేమన పద్యం స్ఫురణకు వస్తుంది. ఈ గ్రంథంలో తప్పులు, అవకతవకలు లేవని గాదు. ఎన్నో వున్నాయి గూడ. అవి బాల్య చాపల్యమున వచ్చినవే.

సాంప్రదాయాలనే సవాలు చేసిన 'సాంప్రదాయ సిద్ధంగా' వస్తున్న వేమన 'దిగంబర' చిత్రానికి, తన పైత్యాన్ని గూడ కాస్త జోడించి, మరీ వెర్రివెంగళప్పగా చిత్రించి దర్శన మిప్పిస్తాడు, డాక్టరు గోపి, తన "ప్రజా కవి వేమన" గ్రంథం అట్ట పైన ! గ్రంథం తరువాత ఇతని పోకడలు, రచనలు చూస్తే, ఇతనికి డాక్టరేటు ప్రదానంతో వేమన అవసరం తీరి పోయినట్లుంది. ఇది శోచనీయం. ఏది ఏమైనా ఇది అమూలాగ్రం పఠించ దగిన అకడమిక్ రిసరి గ్రంథం.

7. "విశ్వదాభిరామ వినురవేమ" (వేమన అంతరాంతరాల్లోకి) గ్రంథకర్త:- శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు, (పుటలు ; 270.) (వేమన వికాస కేంద్రము, విజయవాడ); అంకితం తొందరపడి... త్రోవ దప్పిన... తమ్ములకు - ఈ గ్రంథం పేరుకు తగ్గది. నిస్వార్థ త్యాగ నిరతితో నిండి వుంది. ఇది వేమన సాహిత్య, కవిత్వ, 'తాత్విక స్వరూప స్వభావాలను త్రవ్వి తట్టలకెత్తుతుంది. ఇంతవరకూ వేమనపై వెలువడిన గ్రంథాలన్నిటి కన్నా. ఇది చాలా మటుకు సమగ్రంగా, సవివరంగా, సహేతుకంగా వుంది. వీరు వేమనను "తాత్కాలికంగా" 'దిగంబరుడుగాను, కొండవీటివాడా, లేక రాయలసీమవాడా, అన్న మీమాంసలో పడినారు. ఇది ఒక గొప్ప పరిశోధనా, పరిశీలనలతో కూడుకొన్న ఉద్గ్రంథం. ఇందులో ఎన్నో నూతన ప్రయోగాలు, నిర్ధారణలు చోటు చేసుకొన్నాయి.

ఇందులో ఒక పెద్ద లోపం : భాషా, భాష్యాలు, బరువుగా భావగర్భితంగా అర్థంగాని విధంగా, వాడుకలో లేనివిగా, సరళ సులభ గ్రాహ్యత లోపించినవిగా వున్నాయి. సరకు సమగ్రం. కాని శైలి కఠినం.

వేమనది తేలికైన భాష, బరువైన భావాలు అయితే, వీరిది అందుకు భిన్నం. వీరి భాష కొంతవరకు రాళ్ళపల్లివారి వేమనగ్రంథ భాషకంటే కూడా కఠినమైనది. ఇది ప్రధానంగా, సిద్ధాంత గ్రంథంగా వున్న ఫలితంగా. పై లోపం జరిగి వుండవచ్చు.

గ్రంథం అట్టపైన అతి ఆకర్షణీయమగు రెండు ' దివ్య' విగ్రహాలున్నాయి.

పంచరంగుల చిత్రం -- వేమన దిగంబర దిష్టిబొమ్మ చిత్రం. షరా మామూలే. కానీ వేమనకు ఎట్టఎదుట ఒంటి నిండ బట్టతో, సర్వాంగ సుందరమగు చిత్రం- నాగార్జునుడు దర్శనమిస్తాడు - ద్వారపాలకునివలె. ఇది అవశ్య పఠనీయ అమూల్య గ్రంథం.

8. వేమన వివిధ దృక్కోణాలు; 1982. పుటలు 200 వేమన వికాస కేంద్రము, మొగల్రాజపురము, విజయవాడ.ఇది విజయవాడ వేమన సాంస్కృతికోత్సవాల ప్రసంగ వ్యాసాల సంకలనం, మే 30-31-1981-సంధానకర్త; శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు విశ్వదాభిరామ వినురవేమ గ్రంథకర్త.

9. లోకకవి - వేమన యోగి జీవితము. పద్యమంజరి, ప్రశంసలు, రచయిత - కళాప్రపూర్ణ మరుపూరు కోదండరామిరెడ్డి.మార్చి 1983, పేజీలు 550 (20+128+402) అంకితం :- "శ్రీ గురుభ్యోనమః"! (ఈ గ్రంథాన్ని వేమన ఫౌండేషన్వారు 2005; 2007లలో తిరిగి ముద్రించారు.

ఈ నెల్లూరు రెడ్డిగారు నిర్భయుడు, నిక్కచ్చివాది, సాహితీ సంపన్నుడు, చతురుడు గూడ. అంతే కాదు, తగు మోతాదులో కులాభిమానంగల 'కులీనుడు' గూడ! వేమనను రెడ్డి కులభూషణుడుగా చిత్రించి, గుర్తించాలన్నది, ఆయన తీవ్ర తపన, ఆరాటం గూడ!

శ్రీ వేంకటేశ్వరరావు అనల్ప కృషి సల్పి రచించిన "విశ్వదాభిరామ..." గ్రంథంతో పోల్చితే శ్రీ రెడ్డిగారి “లోకకవి...” గ్రంథం అతి అల్పమైనదని విజ్ఞులైనవారు సులభంగానే గుర్తిస్తారు. ఈ గ్రంథంలో ఎన్ని లోపాలున్న, కొన్ని క్రొత్త విషయాలు కూడా ఇందులో ఉన్నాయి. కాన సాహితీపరులందరు, విమర్శనాదృష్టితో ఈ గ్రంథాన్ని తప్పక చదివి తీరవలసిందే!

ఆరితేరిన గొప్ప అభ్యుదయ రచయితలు, సాహితీవేత్తలు, చరిత్ర కారులు అధికులు అగు సి. ఆర్. రెడ్డి, శేషాద్రి రమణ కవులు, శ్రీశ్రీ, వేటూరి ప్రభాకర శాస్త్రి, సి. నారాయణరెడ్డి, తాపీ ధర్మారావు, బంగోరె (బండి గోపాలరెడ్డి), డాక్టరు కృష్ణారావు, కంభంపాటి సత్యనారాయణ, ఏటుకూరి బలరామమూర్తి మొదలగు ఎందరో మహానుభావులు తమ వ్యాస, విమర్శ, వ్యాఖ్య, భాష్య, ఉపన్యాసాల ద్వారా వేమనను వెలుగులోనికి తెచ్చినారు.

వీరందరు మాకు వందనీయులే.

ఈ అరువది సంవత్సరాలలో పైన పేర్కొన్న పై 9 గ్రంథాలలో ప్రధానంగా పఠించ దగ్గవి అయిదు. ఈ అయిదు వేమ భారతంలో పంచమ వేదాలతో తులతూగగల “ఆది పంచకం" అనవచ్చు. మొదటి మూడూ వేమన్నను విశ్వానికి ఎరుక పరచి వెలుగులోనికి తెచ్చిన ప్రముఖ గ్రంథాలు.

ఈ దశాబ్దం ఆరంభంలో ఆవిర్భవించిన రెండు గ్రంథాలు (ఆరు, ఏడు) సార్థక నామధేయాలుగా కలకాలం నిలువగల వెలలేని వెలుగును వెదజల్లే సంఘోద్ధారక సమగ్ర సాహిత్య సంపుటాలు, సంఘ సేవకు రంగస్థలాన్ని సమాయత్త పరచిన గ్రంథాలు.

పామరులమగు మేము వ్రాసిన మా ఈ పుస్తకానికి పండితులు, కవులు, విమర్శకులు, అగు పైవారి గ్రంథాలకు ప్రధాన తేడాలు రెండు, మూడు. ఒకటి; వేమన చెట్టుక్రింద మట్టి మీద కూర్చున్న లేదా దేశదిమ్మరిగా తిరిగిన “దిగంబరుడా” అన్నది. రెండు; అతగాడు ‘నారీద్వేషియా' అన్నది ! పై వారి అమూల్యాభిప్రాయం ప్రకారం “అవును” అని, మాది “కాదు” అని! అవునో, కాదో తేల్చవలసింది మీరు, మీ, మా, ముమ్మందు తరాలవారు. “ఉర్విజనులకెల్ల నుండు తప్పు.... తప్పులెన్ను వారు తమ తప్పులెరుగరు” “తప్పులేనివాడు ధరణి లేడు" వేముని ఈ వేదవాక్కులు విస్మరించడం వీలు పడదు, ఎవ్వరికి గూడ!

వేమనను మేము 17 వ శతాబ్దివాడని., రాయలసీమ వాడని, తాత్వికంగా అతడు ఒక మతానికి (లేదా) ఒక దర్శనానికి మొగ్గినవాడు కాదని, ప్రత్యక్ష అనుభవ పూర్వకంగా, నాటి అన్ని మతాల, కులాల, దర్శనాలు, మంచి చెడులను నిర్భయంగా నిష్పక్షపాతంగా సమీక్షించిన వాస్తవిక పురోగామియైన కవిగా మేము చూస్తున్నాం!

సంస్కరణ వాదులు, భాషాకోవిదులూ, బహు గ్రంథకర్తలు అగు కీ.శే. కందుకూరి, గురజాడలు, వేమనపట్ల ప్రదర్శించిన నిర్లక్ష్యవైఖరిలోని గుట్టును బట్టబయలు చెయ్యడం కూడ జరిగింది మా పుస్తకంలో! అందరు గూడ "అయ్యో పాపం!" అన్నారే గాని, ఇంత వరకు ఎవరూ కూడా పై విషయంలోని అసలు రహస్యాన్ని బైట పెట్టలేదు. "అభిమానులు" "దురభిమానులు" కాకూడదన్నది మా విన్నపం!

ఎందరైనా, ఏమైనా వ్రాయనీయండి వేమనపైన; సుహృద్భావముతో స్వీకరించుదాం! పుర్రెకొక బుద్ధికలవారు వ్రాస్తే, జిహ్వకొక రుచి గలవారుచదువుతారు. కాని "విశ్వద" అంటే అతగాడి వుంపుడుగత్తె వేశ్య అనీ, అర్థం, పర్థం లేని, ఆకుకు అందని, పోకకు పొందని అవాకులు, చవాకులు వ్రాసి రాసులు పోయకుంటే చాలు!

ఒప్పును తప్పంటే తప్పుగాని, తప్పును తప్పనడం తప్పుగాదు. సర్వజ్ఞులు ఎవ్వరూ లేరు "సర్వజ్ఞుడు" కూడాన్నూ!

వేమబంధు "బంగోరె" సంస్మరణ, శ్రద్ధాంజలి!

వేమన పైన అద్వితీయమైన ద్వితీయ గ్రంథం ("వేమన") రచించిన రాళ్ళపల్లి వారికి గాని, చరిత్రలో సిద్ధహస్తులు, నవ్య పరిశోధకులు వేమన గ్రంథాల సృష్టికర్తలు అగు నార్ల, ఆరుద్రలకు గాని, నూతన నవయువ గ్రంథకర్త ("ప్రజాకవి వేమన") డాక్టరు గోపికి గాని, అంతు దొరకని, అలవి గాని బ్రౌను దొర 1839 నాటి, 1164 పద్యాలు గల వేమన పద్యాల రెండవ సంకలనాన్ని అతి ముచ్చటగా, అనతి కాలంలో 'వేమన యోగి విజ్ఞాన కేంద్రం" తరఫున తానొక స్పెషల్ ఆఫీసరుగా నున్నప్పుడు (జూలై 1980) తెలుగు ప్రపంచానికందించిన ఘనత, కీర్తి, కీ.శే. బంగోరెకే దక్కుతుంది. అంతే కాదు; కను చూపు మేరలో లేని, ఖండాంతరాలలో నున్న వేమన సాహిత్యాన్నెంతో వేమన విజ్ఞాన కేంద్రానికి తెప్పించినాడు. మారుమూల ప్రాంతాలలో అణగిమణిగి యున్న మణిపూసల వంటి లేఖలు, రచనలు, వ్యాసాలు, మొదలగునవి.

ఇట్టి దీక్షా దక్షుడగు బంగోరెను ఎండోమెంటు శాఖ కమీషనరు అయిన ఒక ఐ. ఏ. యస్. అధికారి ఆయనతో అనవసర ఘర్షణ పడి ఉద్యోగం నుండి తొలగించడం, బంగోరె కోర్టు కెక్కడం, అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారి పరాజితుడు కావడం, ఈ చరిత్రను ఆంధ్రజాతి ఎన్నడు మరువ జాలదు. ఆ మనో వేదన బంగోరెకు మానని పుండువలె బాధించి, వేధించి, వెన్నంటి వేటాడుతూ వచ్చింది. అందువల్లే అతనిలో మానసిక ఆవేదన, సమాజపరిస్థితుల పట్ల తీరనిఅసంతృప్తి వంటి అనేక దుర్ఘటనలు, అధికారుల అక్రమాల పట్ల ఆవేశం అనుక్షణం ప్రజ్వరిల్లి ఆయన అకాలమరణానికి దారి తీసియుండవచ్చు.

నేటి సమాజంలో చొరవ, సాహిత్య స్థాయి గల సాహసికి స్థానము లేదు. నాగరికత కున్న స్థానం మానవతకు లేదు. నీతికి నిలువ నీడ లేదు. మేధస్సును ఆదరించే నాధుడు లేడు. ఆర్థికమూ, అధికారమూ, ఈ రెండే నేటి సమాజాన్ని పరిపాలిస్తున్నాయి. ఇవి గూడ అతన్ని కృంగదీసినవి.

గతమెంతో ఘనకీర్తి గల" ఘనుల జీవితాల్లోని వైరుధ్యాలను, బలహీనతలను, బట్టబయలు చెయ్యడంలోను, సిద్ధాంతాల పేరు మీద నూతనత్వాన్ని కానలేని ఛాందస బంధనాలను వేలెత్తి చూపి "మంచి గతమున కొంచెమేనోయ్" అన్న అంశాన్ని మాటి మాటికి గుర్తుకు తెస్తూ, తన శత్రు, మిత్రు లిరువురికీ, కోపాన్ని, ఆశ్చర్యాన్ని, ఆలోచనలను రేకెత్తించే విమర్శకాగ్రేసరుడు, ఖండన మండనాలను సరకు చెయ్యని సర్వతంత్ర స్వతంత్ర సత్యాన్వేషి బంగోరె. ఆయన మరణం తెలుగు చారిత్రక సాహితీ పరిశోధనా ప్రపంచానికి తీరని లోటు. ఆరుద్ర భాషలో అతడు "పరిశోధనా రాక్షసుడు".

వేమన సమస్య వచ్చినప్పుడు నిర్మొగ మాటపు నిశిత విమర్శకుడు. నిజాయితీ గల నిక్కచ్చివాది. ఆలోచనలు రేకెత్తించే పరిశోధనా ప్రవీణుడు.

బాధా పరితప్త హృదయంతో బలవన్మరణానికి బలియైన "వేమబంధు" బంగోరె (మొండిఘటం బండి గోపాలరెడ్డి) ని సంస్మరించకుండా వుండడం దుస్సాధ్యం; దుర్లభం. అందుకే ఈ మూడు ముక్కలతో అతగానికి మా హారతి, శ్రద్ధాంజలి, నివాళులు.

"విశ్వదాభి రామ వినుర వేమ"

పై మకుటంతో వేమన పద్యాలు చెప్పడంలోని గూఢార్థాన్ని పరిశీలించడం అవసరం. ఇందుకు సంబంధించిన "అభిరాముని కథ" ఊరు పేరు లేని "కాళ్ళు లేని కట్టుకథ"గా రాళ్ళపల్లి వంటి విమర్శకులు తేల్చివేసినారు. "విశ్వద" అన్న వేశ్య వేమన ఉంపుడు కత్తె యని, ఆమె వల్లనే తాను విరాగిగా మారినందున, ఆవిడపై నున్న అనురాగం కొద్దీ మకుటాన్ని అడుగడుగునా స్మరించినాడనీ, ఇంకొక కాకమ్మ కథ కూడా వుంది. ఇలాంటివన్నీ కట్టుకథలేనని ఆధునిక అభ్యుదయ విమర్శకులు నిర్ధారణ చేసినారు.

"విశ్వదా= సమస్తం యిచ్చుపట్టి, అభిరామ=మనోహరమైన వాడా, వేమా=ఓ వేమన్నా! వినురా=వినుము" అన్నది గతంలో బడిపంతులు భోధించే అర్థము. ..

అది "విశ్వతోభిరామా"అయి వుండ వచ్చునేమో అన్నది కొందరి భావన. విశ్వము అన్న పదానికి ప్రపంచము (Universe) అన్న అర్థము అందరికి తెలిసినదే. "విశ్వము నడుపంగ విశ్వేశ్వరుండుండ" అన్న పద్యములో, వేమన్న "విశ్వ" మంటే ప్రపంచము అన్న అర్థము లోనే వాడినాడు.

లోకమందలి ప్రజలకు ఆదర్శాలను, నీతులను అభిరామంగా=అనగా మనోహరంగా మనస్సుకు ఆకట్టుకొనునట్లు, దా= ఇచ్చుటకు లేదా బోధించుటకు నిర్ణయించుకున్న ప్రజాకవి కావడం ఈ మకుటాన్ని పెట్టుటకు ఒక కారణం కావచ్చు.

ఆయన తత్వవేత్త, సంఘసంస్కర్త కూడా కావడం, ఆనాటి సమాజంలోని కుళ్ళును ఓర్పుతో, నేర్పుతో అవసరమైతే "బుద్ధి చెప్పు వాడు గుద్దితే నేమయా" అన్నంత కఠినంగా విశ్వ విప్లవ దృక్పథంతో మాటిమాటికి వివరించ వలసి రావడం, ఈ మకుటానికి ఇంకొక కారణం కావచ్చు.

ఆయన తత్వవేత్త, సంఘ సంస్కర్త కూడా కావడం, ఆనాటి సమాజంలోని కుళ్ళును ఓర్పుతో, నేర్పుతో అవసరమయితే "బుద్ధి చెప్పువాడు గుద్దితేనేమయా" అన్నంత కఠినంగా విశ్వ విప్లవ దృక్పథంతో మాటి మాటికి వివరించ వలసి రావడం, ఈ మకుటానికి ఇంకొక కారణం కావచ్చు.

"ఉర్వి జనులకెల్ల నొక్క కంచము బెట్టి, పొత్తు కుడిపి కులము పాలియ జేసి, తలను చేయి బెట్ట తగ నమ్మ జెప్పరా!" అన్న "వసుధైక కుటుంబమే" వేమన ఆశయం. ఈ ఆశయాన్ని మనం అడుగడుగునా గమనించేందుకే ఈ మకుటాన్ని ఎన్నుకున్నాడని అర్థం చేసుకోవడం సముచితం.

ఇందులోని ఔచిత్య, అర్థ, భావ గాంభీర్యాలను మరింత ప్రామాణికంగా పరిశీలించడం ప్రాజ్ఞుల పని.

దేశముల కెల్ల జాలెడి తెలివి గలిగి,

సకల దేశముల విజ్ఞాన భరిత

ధర్మ సందేశముల బంపు ధన్యమతుల,

దేశమిదియది యనుటేమి తెలివి, వేమ!

"సర్వ సమ దృష్టి నామ వజ్రంబు కలన,

గుటిల కుల భేద కుధరముల్ కూలనేసి;

ఎన్నికను గాంచెడి శివయోగీంద్ర వరుల,

కులము నెన్నుట తెలివి తక్కువయె వేమ!"

"కాలగతి నొందియును కాలగతిని గనక

సకల కాల సమ్మత పరిజ్ఞాన కలన

సర్వకాలైక మూర్తులై జరుగు వారి,

కాల మేర్పరించుట వెర్రిగాదె వేమ!"

"విశ్వ సందీప్త తేజంబు వెల్లి విరియ,

విశ్వ సమ్మత ధర్మముల్ వెలయ జేసి,

విశ్వదాభి రామత మెయి వెలుగు నట్టి,

విశ్వ లోక కుటుంబికి వినుతి వేమ!"

మానవుడు, ఎప్పుడు, ఎక్కడ పుట్టింది అనవసరం. తెలివి తక్కువ అని గూడ అంటాడు. కారణం ? అతని సందేహాలు విశ్వ ప్రపంచానికి సంబంధించినవి. అతనిది కుటిల కుల, మత భేదాలను కూలద్రోసే సర్వసమ దృష్టి

ఏ కాలములో నున్నా. ఏ దేశములో పుట్టినా, అన్ని కాలాలను, అన్ని దేశాలను అతని ప్రబోధాలు ప్రకాశవంతం చేస్తాయి. అతని ధర్మములు విశ్వసమ్మతములు. అందుకే అతడు "నిశ్వదాభిరాముడు" "విశ్వలోక కుటుంబి", "విశ్వకవి," "విప్లవయోగి"!

అట్లుగాక అతని భావాలకు ఏ మాత్రం అన్వయించని అభిప్రాయాలను అంటగట్టి, వ్యాఖ్యలను, కువిమర్శలను, ఆపాదించే అపార్థాలు, అనర్థాలు, పెడర్థాలు సాహిత్యములో కొంతచోటు చేసుకొన్న సంగతి గూడ మరువరాదు! అట్టి వాటి ఆధారంగా పిట్టకథలు, కట్టు కథలు అల్లి, అర్థం పర్థం లేని అవాకులు చవాకులు, అందులో చొప్పించి, వేమన్న వ్యక్తిత్వానికి, తమ పైత్యాన్ని కొంత మేళవించి, సినిమాలు తీయడం, నాటకాలు, నవలలు, వ్యాసాలు, టీకాలు, వ్యాఖ్యలు రాయడం - లాభసాటి వ్యాపారంగా భావించడం, నేటి తెలుగుదేశ సామాజిక - సాహిత్య నైతిక పతనానికి చిహ్నం!

విశ్వమానవత - వేమన

"ఈ ప్రపంచములో కాలిజాడలను బట్టి ఇది ఆవుది, ఇది సింహానిది, ఇది పులిది, అంటూ తేడాలు గుర్తించి, ఇది ఫలానా అని నిర్ధారణ చేయవచ్చు. కానీ ఇదే విధంగా బ్రాహ్మణులకు ఇతర జాతులకు మధ్య తేడాను గుర్తించడం సాధ్యపడదు. ఇది బ్రాహ్మణుని కాలి జాడ, ఇది క్షత్రీయులది, ఇది వైశ్యులది, ఇది శూద్రులది, అంటూ నిర్ణయించడం దుర్లభం. కాబట్టి కాలి జాడలో ఎలాటి భేదము లేదు గనుక మానవులంతా ఒకే వర్గం. అనగా మానవ జాతి నాలుగు సాంఘిక కులాల మధ్య తేడా లేదు.

ఒకే చెట్టుకు పండిన పండ్లలో ఇది బ్రాహ్మణుల ఫలమని, ఇది క్షత్రియులదని, ఇది వైశ్యులదని, ఇది శూద్రులదని తేడా లేదు. కారణం? ఇవన్నియు ఒకే చెట్టునకు పుట్టినవి. అదే విధంగా మానవులందరూ ఒకే మహాశక్తికి జన్మించిన వారు కాబట్టి -'

అంటూ క్రీస్తుకు పూర్వము నూరేండ్ల ముందే సుప్రసిద్ధ బౌద్ధ మహావ్యక్తి అశ్వఘోషుడు అన్నాడు.అట్లే వేమన దృష్టిలో మానవులందరూ పుట్టుకతో సమానులు; సోదరులు.

' (అశ్వఘోషుడు - క్రీ.పూ. 1వ శతాబ్దం) మానవుని జన్మహక్కు అంటూ యునెస్కో వారు ప్రకటించిన పుస్తకం నుండి)

తొలుత బమ్మ గుడ్డు పరికించి చూడగ

కులము లన్ని గూడ తోడ బుట్టె;

అంద రొకట గలయ నన్నదమ్ములే గదా.

*** జాతి భేద మెంచి జన్మముల్ తెలియక**

ముక్తి గాన లేరు మూఢ జనులు

జాతు లెంచ నేల జన్మంబు తెలియుము

(ఇక్కడ ముక్తి అంటే మానవ విముక్తి) ఇట్లు మానవ జాతికంతా అభేదమును స్థాపింప దలచిన వాడు కాబట్టి, బ్రాహ్మణులనే కులం, సమాజంలో ఏర్పడటం వేమనకు విడ్డూరంగా తోచింది. బ్రాహ్మణ పుట్టుకలోనే ఉన్న ఈ వైరుధ్యాన్ని సాంప్రదాయ రీతిలో ఎత్తి పొడిచినాడు.

"తల్లి గన్న తల్లి తన తల్లి పిన తల్లి,

తండ్రగన్న తల్లి తాత తల్లి;

యెల్ల శూద్రులైరి యేటి బాపడు తాను.

ఈ సందర్భంలో "జన్మనా శూద్ర కర్మణా జాయతే ద్విజః,

"వేదపాఠేన విప్రాణాం, బ్రహ్మజ్ఞానాత్తు బ్రాహ్మణః॥ అన్న స్మృతి వాక్యం వేమన దృష్టిలో వున్నది. సాంప్రదాయరీత్యా శూద్రులకు, స్త్రీలకు వేదాధికారం లేదు." ఇందుచే తరతరాలుగా బ్రాహ్మణ కులంలోని స్త్రీలందరు శూద్రులే కదా! తల్లి శూద్రదైతే తాను బ్రాహ్మణుడెట్లవుతాడు? ఇది విడ్డూరం. బ్రాహ్మణ కులంలో స్త్రీ, పురుషుల మధ్య భేదం "జందెం" ధరించడం మాత్రమే కదా?" అంటాడు.

"త్రాడు మెడకు వేసి తనకు శూద్రత్వంబు

పోయె ననుట యెల్ల బుద్ధి లేమి ;

మది నిలువక త్రాడు మరి వన్నె దెచ్చునా

ఉపనయనంలో (వడుగులో) జందెం వెయ్యడం జ్ఞానానికి చిహ్నమా? ఈ త్రాడు చంచలచిత్తునికి అలంకారమౌతుందా? అది ఉంటే అట్టి వానికి కూడా శూద్రత్వం పోయినట్లేనా?

"వడుగు ద్విజులకెల్ల కడు ముఖ్యమందురు,

వడుగు జేసెదమని వదరు కొనుచు

కడుగు త్రాగిన కాకి కర్రు కర్రన్నట్లు

కడుగు త్రాగిన కాకి కావు కావు మని అరిచినట్లు, వడుగు చాలా ప్రధాన మైన దని అరుస్తూ ఉంటారని పరిహాసం చేస్తాడు.

వేమన జ్ఞాన పిపాసి. జ్ఞానం అందరికీ అందించాలనే దీక్ష గల వాడు. “అజ్ఞానమె శూద్రత్వము, సుజ్ఞానమె, బ్రహ్మ మనుచు శ్రుతులను వినరా." కాబట్టి శ్రుతి వాక్యానుసారం సుజ్ఞానమే బ్రాహ్మణత్వం కాని జందెం కాదు.

"బ్రాహ్మణులకు సకల భాగ్యంబు లీయవచ్చు,

గౌరవింపవచ్చు కలయ వచ్చు;

జ్ఞానమొసగి జనుల కడతేర్చు నటులైన

జ్ఞానం బోధించడానికని ఏర్పడిన వేదాలను ఇతరులు చదవకుండా తామే గుత్తకు తీసికొని, ప్రజలకు జ్ఞానం బోధించి కడతేర్చకుండా వారిని వెలివేసి, తామూ వారి నుండి వెలి వేయబడినారు."కలయవచ్చు" అన్న పదంలో ఈ ధ్వని రూపమైన వాస్తవమున్నది.

“అజ్ఞాన మడచి వాల్మీకి, సుజ్ఞానపు బ్రహ్మ పదవి నొందెర వేమా"! అనగా వేద సమానంగా విప్రులతో పారాయణం చెయ్యబడే రామాయణాన్ని, బోయ కులానికి చెందిన వాల్మీకి రచించినాడు. అందువల్ల అతడు "పరగ బోయడయ్యు బాప డయ్యె." కాబట్టి జ్ఞానాన్ని పొందడానికి అందరూ అర్హులే. అందుకే "కులము ఘనము గాదు గుణమే ఘనంబురా" అంటాడు.

“జాతి వారలెల్ల జాతి విద్యల నేర్చి

జాణలైరి మిగుల జగతిలోన;

బ్రాహ్మణులగు వారు బ్రహ్మంబు నెరుగరు

ఆనాటి బ్రాహ్మణులు ప్రజలకు తత్వబోధ చెయ్యడం లేదు. ఇతర కులాల వాళ్ళు తమ తమ వృత్తులను చేస్తూ తత్వజ్ఞానంలో కూడా నేర్పు సంపాదించినారు, అనడాన్ని “జాణలైరి” అనగా ప్రవీణులైరి అనే పదంలో సూచించ బడినది.

"కాపు కవీశ్వరుల్ కంచఱ యోగులు

సాతాని వైష్ణవుల్ సాలె భటులు,

కోమటి దాతలు కొంచె భాగోతులు

మాల వెజ్జులు బోయ మావటీలు;"

అన్న కూచిమంచి తిమ్మకవి కుక్కుటేశ్వర శతకంలో ఆనాటి పరిస్థితి కొంత ప్రతిబింబిస్తుంది.

తెలుగు నాట జైన, బౌద్ధ మతాలకు చెందిన ప్రఖ్యాత పురుషులు మొదటి నుండి వైదిక మతాన్ని దాని ఆచారాలను విమర్శిస్తూ ప్రజల్లో తత్వబోధ చేస్తూ వచ్చినారు. నాగార్జునుడు,

దిఙ్నాగాచార్యులు ఆంధ్రులు. కన్నడ భాషలో పంపకవి భారతాన్ని జైనుల పద్ధతిలో రచించినాడు. తెలుగు కన్నడ భాషలు విడివడిన తర్వాత కూడా ఆ భారత ప్రభావం ఆంధ్ర దేశంలో ఉన్నది.

"గాసట బీసట చదివి గాథలు త్రవ్వు తెనుంగు వారికిన్"

"వ్యాసముని ప్రణీత" మగు "భారతాన్ని చాళుక్యుల కాలంలో నన్నయ రచించ బూనుకొని, ఆది, సభా పర్వాలు, అరణ్య పర్వములో కొంత భాగాన్ని వ్రాసి మరణించినాడు... దీనిపై గూడా జైనుల బౌద్ధుల విమర్శ సాగింది తర్వాత కాలంలో.

ఈ కాలంలో భారతంపై వచ్చిన విమర్శలను దృష్టిలో ఉంచుకొని తిక్కన మహాకవి, నన్నయ వదిలివేసిన అరణ్యపర్వంలోని మిగతా భాగాన్ని వదలివేసి, యుద్ధకాలంలో బోధింపబడిన "భగవద్గీతను" సంగ్రహపరచి, నన్నయ మాదిరి పురాణ శైలిలో గాక,కావ్య శైలిలో, భారతాన్ని మలచి "ఆంధ్రావళి మోదముం బొరయునట్లుగ" రచించి పూర్తి చేసినాడు. "వింటే భారతం వినవలే. తింటే గారెలు తినవలె" నన్నంత రసవత్తర కావ్యంగా భారతాన్ని ఆంధ్రులు స్వీకరించారేగాని, "వేదాంత విదులు వేదాంత మనియు" నన్నయ చెప్పిన రీతిలో మాత్రం కాదు.. గణపతి దేవుని ఆస్థానములో తిక్కన, జైనులను వాదమందోడించినప్పటికీ, అది పండితులకు మాత్రమే పరిమితమై పోయినది. కుమారిలభట్టు వంటి తత్వవేత్తలు ఆంధ్రులేయైనా, ఆంధ్రదేశంలో వారి ప్రచారం సాగిన జాడలు లేవు. నన్నయ అనంతరం వీరశైవుడైన పాల్కురికి సోమన, తన బసవపురాణంలో అగ్రవర్ణాలపై ఉగ్రంగా దాడి చేసినాడు. వీరశైవుల్లో సిరిజంగాలు, వైష్ణవులలో పంచములనబడే మాలదాసరులు కూడా శైవ వైష్ణవ మతాలకు సంబంధించిన తత్వ బోధ విరివిగా సాగించినారు. అందుకే "జాణలైరి" అన్న వేమన పదం ఎంతో అర్థవంతమైనది. సామాన్య ప్రజలలో బ్రాహ్మణులు భూదేవతలని చెప్పుకొంటే, జంగాలు- తాము జంగమ దేవరలు" (తిరిగే దేవతలు?) అని, దాసరులు కూడా తాము బ్రాహ్మణుల కంటే హెచ్చని, ప్రచారం చేసుకొని ప్రజల్లో కొంత గౌరవాన్ని

పొందినారు.

ఆనాడు విప్రులు చేసే "ఘనకార్యాలు" - వేద పఠనం, దేవతార్చన: వేద మంత్రాల అర్థమేమో అనేక మంది బ్రాహ్మణులకు తెలియదు. దేవతార్చనలో దక్షిణలు తీసికోవడం తప్ప వారు ప్రజలకు బోధించే తత్వజ్ఞాన మేముంది? అందుకే బ్రాహ్మణుల మటండ్రు బ్రహ్మత్వ మది లేని బ్రాహ్మ్య ముద్ధియేల? బ్రాహ్మణుడగెు?

బొమ్మ వలెను తాను దిమ్మెపై కూర్చుండ

దేవాలయాల్లో బొమ్మ మాదిరి దిమ్మపై కూర్చొనగానే బ్రాహ్మణుడెట్లవుతాడు?

"**మంత్ర మొకటి జెప్పి మరి దేవతార్చన,**

జేసి కరుణ తమకు జెందిన దని,

వేద పఠన జేసి వెఱ్ఱులై పోదురు"

దేవతార్చన మంత్రాలు చదివి ప్రజలను తాము ఉద్ధరించినట్లు, నటించి వేదాల 'వెర్రి వెంగళప్పలై పోతున్నా రంటాడు.

అదీ ఆనాటి బ్రాహ్మణుల గురించి వేమన అభిప్రాయం. ఇదే ఈ నాటికీ సజీవ సత్యంగా ఉండి పోయింది.

"మద్య మాంసాదులు ముట్టము" కాబట్టి తాము ఇతరుల కంటే గొప్పవారమనే భావనే కాదు, వాదన కూడా బ్రాహ్మణులదే. దీనికి వేమన్న

"సోమయాజి ననుచు సోలల కొలదిని

త్రావనేల తామె చేవటండ్రు;

క్రతు ఫలంబు కంఠగతమగు కాబోలు!"

జవాబు -

క్రతువుల్లో చేసే సోమపానం మద్యపానం కాదా? అని ప్రశ్నిస్తాడు.

"సోమయాజి ననుచు సొంపుగా వేషంబు

గట్టి, మాంసమెల్ల గాల్చి తినును;

ద్విజుడ దానన నధిక ఫల మేమి గల్గును!"

యజ్ఞాల్లో వధింపబడే పశుమాంస భక్షణ సంగతేమిటి? మంత్రాల అర్థ మేమని అడిగితే;

"మంత్రా ధీనం జగత్సర్వం, మంత్రా.ధీనంతు దైవతం

తన్మంత్రం బ్రాహ్మణాధీనం, బ్రాహ్మణో మమ దేవతా!"

అని భగవంతుడైన కృష్ణుడే చెప్పినట్లు, నీతి శాస్త్రంలోని శ్లోకాన్ని ఉదహరించి, మంత్రార్థం బ్రాహ్మణులకే గాని ఇతరులకు చెప్పరాదని నోరు మూయించే వారు.ఇక మిగిలింది పౌరోహిత్యము అనగా ముహూర్తాలు పెట్టి పెండ్లి పేరంటాలు చేయించడం - కరణాలుగా వుంటూ గ్రామాల్లో "కరణముల ననుసరింపక విరసంబునదిన్న తిండి వికటించు జుమీ" అనీ, అప్పిచ్చు వాడు వైద్యుడు ఎప్పుడు నెడతెగక పారు నేరునుద్విజుడున్, జొప్పడిన యూర నుండుము, జొప్పడకున్నట్టి యూరు జొరకుము సుమతీ" అనే సుమతి శతక పద్యాల నుదహరించి గ్రామ జీవితానికి తాము లేనిదే గడవదని ప్రచారం చేసుకొనే వారు. ప్రజలను తప్పుదారి పట్టించేవారు. అందుకే -

"పాడి గాదు జగతి పంచాంగములు జెప్ప,
కొంచెమైన బుద్ధి నొంచ బోక;
బ్రహ్మ మెరుగ కిట్లు పౌరోహితము సేయ,,"
"విప్రు లెల్ల జేరి వెర్రి కూతలు కూసి,
సతి పతులను గూర్చి సమ్మతమున;

మును ముహూర్త ముంచ ముండెట్లు మోసెరా॥?"
అంటూ ప్రజల అనుభవాన్ని ఎత్తి చూపి ముహూర్తాలు, జాతకాలు కల్పించిన భ్రమలను పటాపంచలు చేసినాడు.
కరణాలు కాపుకు, కాపుకు కరణాలు అండగా ఉంటే ఉభయులకూ క్షేమం; లేకుంటే ఇద్దరికీ నష్టమే. ఇందులో కరణాల గొప్పతనమేమీ లేదని స్పష్టం చేస్తాడు.

"**కాపు లేని యూరు కరణమ్మునకు కీడు,**
కరణం పగచేత కాపు కీడు;
కాపులు కరణాలు కావడి కుండలు"

అనే పద్యంలో భావ మిది,

అయితే ఆ కాలంలో కరణాలు తారుమారు చేసి వారి నుండి మోసంగా ధనం లాగడమే

కాక వారి మధ్య కలహాలు పెట్టే వారు. అందువల్ల వీరిపై ఆనాటి రైతుల్లో కలిగిన అసహ్యాన్ని -

"కరణాలటంచును కైలకట్టల యిప్పి,
పాతిక లంటను పరిగలంట;
కాన్లంట గ్రీన్లంట కలయి, లేనియి కొన్ని,
సెల్లులు బాకీలు సెప్పుకుంటు;
యెగరాసి దిగరాసి సగమేసి యెగదొచ్చి
కొంపలు పడదోసి సంపుతారు...", అంటూ
కూచిమంచి తిమ్మకవి తన కుక్కుటేశ్వర శతకంలో వెల్లడించినాడు. తిమ్మకవి కూడా నియోగి (కరణము) యే. అందువల్ల పై విధంగా కరణాలను విమర్శించే రైతులను మోటువాళ్ళంటాడు. ఈ విధంగా ప్రజలను పీడించే నియోగులనే వేమన -
"**వేముకంటె విషము వెలనాటి కరణాలు,**
పాము కంటే విషము ప్రథమ శాఖ;
అంత కంటె విషము ఆర్వేల నియోగులు||"
అని అన్నాడని ఒక పద్యం. కాని ఎక్కువ పద్యాలు కాపు కరణాల ఐక్యతనే చాటుతాయి. తాము లేకపోతే లోకమే చెడిపోతుందనే బ్రాహ్మణుల ప్రచారాన్ని ఈ విధంగా ఖండిస్తాడు.

ద్విజవరుండు చెడ్డ దిక్కులేకయే భూమి
మనుజులెల్ల చెడుదు రనుట కేమి;
కాలగతులుమార కలియుగ ధర్మము మారు"
బ్రాహ్మణులు లేనందువల్ల వచ్చే నష్ట మేమీ లేదు. కాలాను గుణంగా ఈ అగ్ర వర్ణ వ్యవస్థ' మారవలసిందేనని ఎలుగెత్తి చాటిన తొలి తెలుగు కవి వేమన.
ఈ విధంగా కారణయుక్తంగా, అనుభవ పూర్వకంగా అగ్రకులాల ఆధిపత్యం పోవాలని అన్నందుకే అగ్రవర్ణాలవారు వేమనపై కత్తి కట్టారు.

క౦॥ **“కాదన డెవ్వరి తోడను**
వాదాడగ బోడు వెర్రివాని విధమునన్,
భేదా భేద మెరుంగును,
వేదాంత రహస్యములను వేమన యెరుగున్,"
అంటూ సామాన్య ప్రజలు ఈయన పద్యములను వేద సూక్తుల వలె గౌరవించినారు.
అంటూ ఏ

"విశ్వము నడుపంగ విశ్వేశ్వరుండుండ,
బ్రాహ్మణులకు నేల పట్టుదలలు;
వనము లోని కోతి వసుమతి నడుపునా?”
ఒక్క కులంతోనో ఈ ప్రపంచం నడుస్తుందనే వాదనను పటా పంచలు

చేసినాడు. అతని దృష్టిలో సర్వ మానవులు సమానులు.

"**కులము హెచ్చుతగ్గుకొదవలు పని లేదు.**
సాను జాత మయ్యే సకల కులము:
హెచ్చు తగ్గు మాట లెట్లెరుంగగ వచ్చు?"

ఇక్కడ సకల కులము అనే మాటకు "సకల మానవ జాతి" అన్న అర్థం వేమనది. అందుకే విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని వేమన తన సిద్ధాంతాల కన్నిటికి మూలంగా తీసుకొన్నాడు.
వేమన - రాచరిక వ్యవస్థ

రాజకీయంగానే కాక, భాషా, సంస్కృతి పరంగా కూడా 13వ శతాబ్దిలోని కాకతీయ రాజ్య నిర్మాణము, తెలుగు దేశ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టము. గణపతి దేవుని నాయకత్వాన, తెలుగు దేశమంతా ఒకే ప్రభుత్వ పాలన క్రిందికి వచ్చింది ఈ కాలములోనే!

ఆంధ్ర తెలుగు శబ్దాల మధ్య విభేదం తొలగి "త్రైలింగ ధరణీ తలం" అను శబ్ద స్వరూప మేర్పడి, తెలుగు జాతి ప్రత్యేక స్వభావం బయట పడింది. ఈ కాలంలోనే మహాకవి తిక్కన “ఆంధ్ర భారత రచన" పూర్తి గావించినాడు.

ఆనాటి ప్రఖ్యాత రాజ, వీర, బ్రాహ్మణ, కమ్మ, కాపు, కుటుంబాల మధ్య అనులోమ, విలోమ (వర్ణాంతర) వివాహాలు జరిగి డెబ్బయి మందికి పైగా వున్న నాయకుల నాయకత్వంలో “నాయంకర ప్రభు వ్యవస్థ" ఏర్పడింది. దీనికి నాయకులు కాకతీయ చక్రవర్తులు. వీరికి ఇందులూరి అన్నయ మంత్రి, కొలని రుద్రదేవుడు మొదలగు వీరులైన బ్రాహ్మణ మంత్రులు ప్రధానులు. వీరు శైవులు. కాకతీయ చక్రవర్తులు కూడా శైవులే. అంతకు ముందున్న వైదిక, శైవ, వైష్ణవ విభేదాలు సమన్వయం చేయబడినాయి. గణపతి దేవుని ఆదరణకు పాత్రుడైనతిక్కన ఇష్ట దైవం "హరి హరనాధుడు". ఈ కాలానికి వైదిక మత విరోధియైన జైనమత నిర్మూలన పూర్తి అయింది. ప్రతాప రుద్రుని కాలం వరకు ఈ “నాయంకర వ్యవస్థ" ఐక్యంగా ఉండి ఢిల్లీ సుల్తానుల దండయాత్రలను ప్రతిఘటించింది. 1323 లో ప్రతాపరుద్రుని పరాజయంతో కాకతీయ రాజ్యం పతనమైంది. 1347 లో దక్షిణ దేశంలో ఈ ప్రాంతంలోని ముస్లిం ప్రభువులు ఢిల్లీపై తిరుగుబాటు చేసి “బహమనీ"

రాజ్యాలను ఏర్పాటు చేసుకొన్నారు. నాయంకర వ్యవస్థ వివిధ నాయకుల విభేదాలతో చీలిపోయింది. ఈ వ్యవస్థలో ప్రముఖులైన రెడ్లు కొండవీటి రాజ్యాన్ని, హరిహర, బుక్కరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని స్వాధీన పరచుకొన్నారు. కాపయ, ప్రోలయ నాయకులకు తెలంగాణా, కోస్తా

ప్రాంతాల్లో కొంత భాగం దక్కింది. ఈ రాజుల మధ్య ఘర్షణలు, కవి పండిత పోషణలో పోటా పోటీలు, బహమనీ సుల్తానులతో వ్యవహరించే విషయంలో విభేదాలు ఏర్పడినవి.ఈనాటి రాజులు సాహిత్య పోషణలో సాధించిన అభివృద్ధి అపూర్వమైనది. ఈ రాజస్థానాల్లో "కనకాభిషేకాలు, సన్మానాలు" పొందిన శ్రీనాథ కవి జీవితం అనేక ఒడిదుడుకులకు గురియైంది. భక్తకవి పోతన ఈ క్లిష్ట పరిస్థితుల్లో రాజులను సేవించ రాదనే నిర్ణయానికి క్రమంగా వచ్చి, పేదరికాన్ని వరించి, హాలికుడై, "రాజుల పడుపు కూడు తినకుండా" తన భాగవతాన్ని భక్తి వైరాగ్య భరితంగా రచించినాడు. తెలుగు ప్రజల తాత్వికతృష్ణ ఈ గ్రంథం కొంతవరకు తీర్చింది.

విజయనగరరాజుల గురువులైన సాయన, విద్యారణ్యులు వేదాలకు ఉపనిషత్పరంగా భాష్యాలు రచించినారు. దక్షిణాది వైష్ణవాచార్యుల ప్రభావం, క్రమంగా విజయనగర రాజులు వైష్ణవులు కావడం, కృష్ణరాయలు "ఆముక్తమాల్యద" రచించడం జరిగింది. విజయనగర రాజులు కొంత కాలం బహమనీ సుల్తానులతో మైత్రికలిగియున్నారు. కృష్ణరాయలు యవనరాజ్య స్థాపనాచార్యుడు, ఈ మైత్రియే గోలకొండ, విజయనగర ప్రభువుల కాలంలో సాహిత్య పోషణకు మూలకందమైంది. "ఖడ్గ మతమైన ఇస్లాం" క్రమంగా సూఫీ వేదాంత ప్రభావంతో మత సామరస్య స్వరూపం ధరించింది.

" సనాతన ఇస్లాం నీతి శాస్త్రానికి, మత బోధలకు సంబంధించిన ప్రధాన లక్షణాలు, శృంగార ఇతివృత్తాలు, రీతివాదపు కసరత్తుల మధ్యనే. మధ్య యుగాల నాటి ఉర్దూ కవుల్లో పలువురు, భావ స్వాతంత్ర్యం, మత్సహిష్ణుత, ప్రకృతి సౌందర్యారాధన, జీవితానందం, మానవుని గొప్పతనం గురించిన ఉద్ఘాటన, ప్రధానంగా రచనలు చేసిన వారూ ఉన్నారు. 16వ శతాబ్దం నాటి (గోల్కొండ రాజ్యంలో) కవిత్వంలోనూ, మొహమ్మద్ కులీ కుతుబ్ షా, నద్రుద్దీన్ మహమ్మద్ ఫైజ్ (18వ శతాబ్దారంభం), వలీ మొహమ్మద్ ఔరంగాబాదీ (1667-1741),, మీర్ మొహమ్మద్ తఖీమీర్ (1713-1830) మరి పలువురి కవితల్లో ఈ ప్రగతిశీల ఇతివృత్తాలు కనిపిస్తాయి.

తల్లికోట యుద్ధం తరువాత (1565) వంద సంవత్సరాల పాటు విజయనగర పాలకులు, సామంత రాజులూ, వాళ్ల అనుచరులైన పాళెగాళ్లూ ఉండే వాళ్లు. గోలకొండ ప్రాంతములో నవాబులూ, కోస్తా ప్రాంతములోని విజయనగర ప్రాంతములో గజపతులూ, తమ తమ ప్రాబల్యం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తూ యుద్ధాలు చేస్తూ ఉండేవారు. తెలుగు దేశమంతటా రాజకీయ అస్థిరత, ఆర్థిక సంక్షోభం చెలరేగినవి.

కం॥ "పసరపు మాంసము బెట్టియు
మసలక సులతాను ముసలిమానుల జేసెన్,"

అన్న వేమన్న పద్యము, నవాబులు బలవంతంగా మతాంతీకరణ జేస్తున్నట్లు సూచిస్తుంది. అజ్ఞానంతో, దారిద్ర్యంతో శవప్రాయులైన ప్రజలను పీక్కు తినడంలో వీరందరూ పోటీ పడేవారు. "గ్రద్ధవంటి వాడు గజపతి కాడొకో" అన్న వేమన పద్యంలో ఈ అంశం స్పష్టమౌతుంది. గజపతులు మొగలు చక్రవర్తుల సహాయంతో ఇతర రాజ్యాలపై విరుచుకపడేవారు. వీరిలో సీతారామ గజపతికి, ఔరంగజేబు వీరఖడ్గం బహూకరించినాడు. (గజపతుల సాహిత్యపోషణ" అన్న గ్రంథం ఆధారంగా). వేమన కంటే కొద్ది సం॥రాలు తర్వాతివాడైన "ఆడిదం సూరకవి" పూసపాటి విజయరామరాజు కాలంలో ఆస్థాన కవిగా నుండి తనను ఆస్థానం నుండి తొలగించినప్పుడు, "మెత్తనైయున్న అరిటాకు మీద గాక, మంట మీదను చెల్లునే ముంటి వాడి; బీదలైయున్న మా బోంట్ల మీద గాక కలదె క్రొవ్వాడి బాదుల్లఖాను మీద," అన్నాడు.
కవి పోషణ నుండి దిగజారిన చిల్లర రాజులు, కవులను హింసించినట్లు వేమన ఒకటి రెండు సందర్భాలలో సూచించినాడు.

విజయనగర రాజ కుటుంబాల్లో కలహాలు, విద్రోహాలూ, మెండు. ఆనాటి పాలకులను

"దుండగీడు రాజు కొండీడు చెలికాడు, బండ రాజునకును బడుగు మంత్రి కొండ ముచ్చునకును కోతియె సరియగు"

"ఎంత సేవ జేసి ఏ పాటు పడినను, రాచ మూక నమ్మరాదు రన్న! పాము తోటి పొత్తు పదివేలకైనను"

"చంప దలచు రాజు, చన వగ్గలంబిచ్చు, చెరుప నున్న పగఱ చెలిమి సేయు;

గరవ నున్న పాము నెరి గాచుకొని యుండు"

“ఎరుక లేని దొరల నెన్నాళ్ళు గొలిచిన,

బ్రతుకు లేదు, వట్టి భ్రాంతి గాని; గొడ్డుటావు పాలు, గోకితే చేపునా!”

అని వారి అరాచకాన్ని, విశ్వాస ఘాతుకాన్ని, విద్రోహ బుద్ధినీ, బట్టబయలు చేసినాడు. వేమన దృష్టిలో ఆనాటి రాజులు "ప్రజలను కాటువేయ దలచుకొన్న కాల సర్పాలు, రాజ సేవలో ఉన్న బ్రతుకు “వట్టి భ్రాంతి". వారు గోకినా పాలివ్వని గొడ్డు టావులు.

"పుడమి యుప్పరంబు పురికొనే జగముల

రక్ష సేయగలుగు రాజు లేరి?

మహిపతి యని పేరు మనుజున కేడనో॥"

అని సూటిగా ప్రశ్నించినాడు. తెలుగు సాహిత్యంలో “రాచరిక వ్యవస్థ పోవాలని సవాలు జేసిన తొలి కవనం వేమనదే!"

"భూమి నాది యన్న, పుడమి ఫక్కున నవ్వ;

దానహీను జూచి ధనమునవ్వ;

కదన భీతు జూచి కాలుండు నవ్వురా!"

ఆనాటి పిరికి పందలూ, లోభులూ, అయిన పాళెగాళ్ళకు వినాశనం తప్పదని గ్రహించి వారు కాల గర్భంలో కలిసి పోక తప్పదని, పరిహాసం చేసినాడు.

"పెక్కు నూళ్ళ గొట్టి, పేదల వధియించి, డొక్క కొరకు నూళ్ళు, దొంగిలించి; యెక్కడి కరిగిన నెరిగి యముడు చంపు॥"

"లంక యేలినట్టి లంకాధిపతి పురి, పిల్ల కోతి ఫాజు కొల్ల బెట్టె;

చేటు కాలమునకు చెరుప నల్పులె చాలు,"

అని వారికి చేటు కాలం మూడినదని చాటినాడు. ఆనాటి అల్లకల్లోల పరిస్థితిని మనం ఈనాడైతే "విప్లవ పరిస్థితి అనో, సంక్షోభ పరిస్థితి అనో అంటాము. ఆనాటి గ్రామీణ పరిభాషలో వేమన దీన్నే "ఉప్పలంబు" అన్నాడు. విప్లవం అన్న పదానికి వికృతి ఉప్పలం- ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆంధ్రుల సాంఘిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి గారన్నట్లు, ప్రజలను రక్షించినది ఆనాటి రాజులు కారు. తమ జ్ఞాన ప్రబోధం ద్వారా ప్రజల్లో ఐక్యతను నెలకొల్పడానికి కృషి సల్పిన వేమన, వీరబ్రహ్మం లాంటి రాజయోగులే.

ఆ కాలంలోనే మహారాష్ట్రలో శివాజీ దక్కన్ ముస్లింసుల్తానుల మధ్య, మొగలాయీ ఫాదుషాల మధ్య ఉన్న కలహాల ఆధారంగా, రాజ్యస్థాపనకు పూనుకొన్నాడు. కాని ఆంధ్ర దేశ పరిస్థి వేరు. ఇక్కడి విద్యానగర సామ్రాజ్యం తల్లికోట యుద్ధములో నాశనమైంది. తిరిగి ఇంకొక రాచరిక వ్యవస్థను నెలకొల్పడమంటే వేమన మాటల్లోనే-

"కోతి బట్టి తెచ్చి కొత్త పుట్టము గట్టి,

కొండ ముచ్చులెల్ల, గొలిచినట్లు,"

అవుతుంది. వేమన కాంక్షించింది నూతన సామ్రాజ్యాన్ని కాదు; నూతన సమాజాన్ని. ఈ సమాజం జాతి, కుల, మత, భాషా విభేదాలు లేని, ధనిక దారిద్ర్య వ్యత్యాసాలు లేని ఆదర్శ సమాజం-

ఆదిమ మానవ సమాజంలో "నాగలితో" ప్రారంభమై "అవనీ పతులూ" వారికి వశ్యులైన ప్రజలూ ఉన్న సమాజం అవసరమైంది. అవని పతుల అవసరం, వేమన్న తన కాలం నాటికే నిష్ప్రయోజనమని చాటినాడు.

రాజుల, నవాబుల, పాళెగాళ్ళ, దుర్మార్గాలను, భోగలాలసత్వాన్నీ, తూర్పార పడుతూ తరువాత కవుల శతకాల్లో కొన్ని పద్యాలు కనిపిస్తాయి.

"చెప్పలేదంటనుకొ బొయ్యేరు, తప్పదిదుగో గురుని వాక్యము

తప్పు ద్రోవల బోవు వారిని చప్పరించుక మ్రింగుశక్తులు"

అంటూ వీరబ్రహ్మం, సిద్ధయ్య వంటి యోగుల తత్వాల్లో ఈ లాటి భావం అస్పష్టంగా ధ్వని రూపంలో గోచరిస్తుంది.

కరువు కాటకాల ఫలితంగా ఆనాటి ప్రజల్లో పాళెగాళ్ళ పట్ల, వారి అక్రమాల పట్ల తీవ్రమైన అసంతృప్తి ఏర్పడింది.

"భూపతి కృపనమ్మి భూమి జేరచువాడు,

ప్రజల యుసురు దగిలి పడును పిదప;

ఎగుర వేయు బంతి ఎందాక నిలుచురా!

అని వేమన అన్నట్లు అప్పటి రాజుల ప్రాపుతో పాళెగాళ్ళూ, తర్వాత వచ్చిన ఇంగ్లీషు వాళ్ళ ప్రాపుతో జమిందార్లు, నైజాంనవాబు ప్రాపుతో వెట్టిచాకిరిని కొనసాగిస్తున్న తెలంగాణా జాగిర్దార్లు, ప్రజల యుసురు" తగిలి పతనమైనారు. "సహేంద్ర తక్షకాయ స్వాహా" అన్నట్లు జాగీర్దార్లకు, జమీందార్లకు రక్షణ ఇచ్చిన బ్రిటీష్, నిజాం ప్రభుత్వాలు, జాతీయోద్యమాలూ,ప్రజా ఉద్యమాల ఫలితంగా కాలగర్భంలో కలిసి పోయినవి. కాబట్టే తన పూర్వులైన, తెలుగు కవులందరికన్న వేమన్న దూరదృష్టి గల క్రాంతి దర్శియైన సత్కవి. "సత్కవి వాక్యము రిత్త పోవునే" పోదు. తెలుగు నాట జాతీయోద్యమం, జమీందారీ వ్యతిరేక స్వభావమూ, సామ్యవాద ప్రభావమూ సంతరించుకొనే క్రమంలో - వేమన సాహిత్యం ఆధునిక సాహిత్యంపై కూడా తన ముద్ర వేసింది.

అన్యాయ కాలము దాపురించిందిపుడు, అందరము మేలుకోవాలండీ!

మాన్యాలు, భోగాలు మనుజులందరి కబ్బు మార్గాలు వెదకాలి రారండీ!"

అన్న గేయం మీదా, ఉన్నవ వారి "మాలపల్లి" నవలలోని "ఆది కాలమున అందరు జనులూ, అన్నదమ్ములండీ" అన్న తక్కెళ్ళ జగ్గని ధర్మబోధనల్లోని గేయం పైనా, వేమన ప్రభావం పరోక్షంగా వున్నది.

తెలంగాణాలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడిన "ఆంధ్ర మహాసభ" తొలి అధ్యక్షుడు సురవరం ప్రతాపరెడ్డి గారిపై కూడా వేమన ప్రభావం ఉన్నట్లు వారి రచనలు పరిశీలిస్తే తెలుస్తుంది.

పతిత జాతులు - వేమన

భారత దేశంలో కులం సాంఘిక, ఆర్థిక అసమానత్వంతో ముడిబడి వుంది. మాల, మాదిగ, బోయ, బొలగిరి, చాకలి, మంగలి, ఎరుకల, ఏనాది, సుగాలి, చెంచు మున్నగు కులాలు, తెగలు సాంఘికంగా ఆర్థికంగా, పీడింపబడేవి.

"మానవులందరూ సమానులే" అన్న వేమనకు, 'ధరణీ సురులు, కొందరు, "అవని పతులు" కొందరు, వుండడం నచ్చదు, మాల మాదిగలను అస్పృశ్యులనీ, హీన కులజులని అనడం అంత కంటే బొత్తిగా గిట్టదు.

"మాలవాని నేల మహిమీద నిందింప

నొడల రక్త మాంస మొకటి గాదె?;

వానిలోన మెలగువాని కులం బేది?

మాలనాని శరీరంలోని రక్త మాంసాలు, ఇతరుల దేహంలోనివి, ఒకటే కదా! దానిలోని క్కడున్నది? తొలగి పొమ్మన్న శంకరాచార్యుల వారికి, చండాల వేషధారియైన

పరమశివుడిచ్చిన సమాధాన మిట్టిదే!

"అన్నమయా దన్నమయా దథవా చైతన్యమేవ చైతన్యాత్

యతివర! దూరీ కర్తుం వాంఛసి, కింబ్రూహి గచ్ఛ గచ్ఛేతి"

" ఓ యతివరా! అన్నమయ శరీరాన్నుండి అన్నమయ శరీరాన్ని దూరం చేస్తావా? లేక చైతన్య స్వరూపమైన ఆత్మను, చైతన్య స్వరూపమైన ఆత్మనుండి దూరం పొమ్మంటావా?'' అని ప్రశ్నిస్తాడు.

"నేనే తురకైతే నా ఆత్మా తురకొనా, ఆత్మా తురకైతే పరమాత్మా తురకొనా?" అంటూ సిద్ధయ్య తత్వం పాడుతాడు.

"మాలవాని నంటి మరి నీట మునిగేరు,

కాటి కేగునపుడు కాల్చు మాల;

అప్పుడంటిన యంటు ఇప్పు డెందేగెనో!

అంటూ తెలుగుదేశములో అస్పృశ్యతను ఖండించిన తొలి మహాకవి గూడా వేమనయే.

*మాల మాలగాడు మహిమీద నే ప్రొద్దు

మాట దిరుగు వాడె మాలవాడు

వాని మాలయన్న వాడెపో! పెనుమాల

అంటూ మాలలను నిందించే వారు పెనుమాల లని నిరసిస్తాడు. మాదిగల గురించి

పురాణ రహస్యం బయటికి తీసి వారిని సమర్థిస్తాడు.

"మాదిగ యనగానే మరి తక్కువందురు,

మాదిగె ఇల సురల మామ గాదె?

మాదిగెకును బిడ్డ మన యరుంధతి గదా !

అని అగ్ర వర్ణాల కండ్లు తెరిపిస్తాడు.

"తల్లి యూర్వశి లంజ, తన యాలు మాదిగ,

తను బ్రాహ్మడనుట తగునె జగతి?

వాసిష్ఠ కులమనీ వసుధలో నెరుగరా

ఇందు ప్రస్తావించబడిన వసిష్ఠ మహర్షి, బ్రాహ్మణాధిక్యతను నిలబెట్టడానికి బ్రహ్మదండ మెత్తి విశ్వామిత్రునితో పోరు సల్పినట్లు రామాయణ గాథ. "విల్లు పట్టెడి వారికెల్ల గురువుగా" స్తుతింపబడే శ్రీరామునిఃు, అస్త్ర విద్యా గురువు విశ్వామిత్రుడు. అంతటి విశ్వామిత్రుని మహాస్త్రాలన్నీ, వసిష్ఠుని బ్రహ్మదండం ముందు, భస్మీ పటలమైనాయి. కాని వేమన, పై పద్యమనే పాశుపతాస్త్రం ముందు వశిష్ఠుని ఈ అగ్రవర్ణాధిక్యత భస్మీపటల మైంది.

మాల మాదిగలు గొడ్డు మాంసము తినే వారని, మిగతా కులాల వారు (శూద్రులతో సహా) వారిని హీనంగా చూడడం గమనించిన వేమన -

"కసవునేరి తినెడు పసరము దిను వాని,

మాల యండ్రు గాని మహిని జనులు;

పంది, కోడి తిన్న ప్రాజ్ఞు లటందురా?

అంటూ యుక్తి యుక్తంగా సమాధాన మిస్తాడు. భారతదేశంలో ఆహారాన్ని బట్టి (సాత్విక, రాజస, తామస గుణాలు) మాత్రమే గాదు; కులాల హెచ్చు తగ్గులు నిర్ణయించే సాంప్రదాయముంది. పసరము దినే మాదిగల కంటే, పంది, కోడి దినే శూద్రు లెక్కువ. వారి కంటె నెయ్యన్నము దినే ద్విజులు ఉత్తములనే సాంప్రదాయం ఏర్పడింది. ఈ విపరీత సిద్ధాంతాన్ని వేమన్న అంగీకరించడు.

"కసవు పసికి జేసె, గాలి ఫణికి జేసె, మన్నెరలకు జేసె - మరువ కెట్లో;

కుంభిని జనులకు కూడట్లు చేసెరా"

అంటాడు.

"దర్శనంబు లారు దైవంబదొక్కటే,

అరయ తిండ్లు వేరు - ఆకలొకటి"

మతాలు వేరైనా దేవుడొక్కడే, తిండ్లు వేరైనా ఆకలొకటే అంటూ మూడు ముక్కల్లో తన సిద్ధాంతాన్ని విడమర్చి చెప్పినాడు. ఇంత స్పష్టంగా వున్న వేమన వాక్యాలు "గ్రామీణ పామర జనానికి" బాగా అర్థమైనవి. వారు ఈ భావానికి తమ అనుభవాన్ని కూడా జోడించి "బర్రె పియ్యి తింటె పాలు చెడిపోతాయా" అన్న లోకోక్తిని సృష్టించుకున్నారు. తల్లి పాలు బాల్యంలో అన్ని కులాల వాళ్ళు తాగుతారు గదా! కులాలు, మతాలు, దర్శనాలు వల్లించే కులపతుల, మత కర్తల పండితులకు ఇది అర్థం కాకపోతే వారి దురదృష్టమే మరి! "చిలుక గర్భమందు శ్రీ శుకుండుదయించి,

మునివరేణ్యు లందు మాన్యు డయ్యే;

పత్తికాయ చిత్రపటములు బుట్టవా?

ఇందలి ఉపమాన కౌశలం సాటిలేనిది. కవి కుల గురువైన కాళిదాసు జగతికి జననీ జనకులైన పార్వతీ పరమేశ్వరుల దాంపత్యాన్ని, "వాగర్థావివ సంపృక్తే" అంటూ, 'వాక్కు అర్థముల"తో పోలుస్తాడు. సాహిత్యజగత్తులో సాటిలేని ఉపమానమది. వేదాంత వేత్తయైన శుకుడు తత్వవేత్తలైన మునులు, ప్రకృతిలోని ప్రత్తి, దానితో మానవ వస్త్రసృష్టి ఇందులో పోల్చబడి సాహిత్య జగత్తుకు, ఎనలేని ఉపమానాన్ని ప్రసాదించిన వేమన ఉపమా కౌశల్యం, ఈ పద్యం సూచిస్తుంది. చిన్న కులాల్లో గూడ మహత్తర శక్తి సంపన్నులయిన వారు ఉదయిస్తారనేది ఈ పద్య భావం!

"తలను వామ హస్త మభయ హస్తం బిచ్చి,

దర్పణంబు | తన్ను జూపి;

మంగళంబు జేయు మంగళి హీనుడా ?

ఈ పద్యంలో మంగలికి, జ్ఞాన బోధ చేయు గురువుకు సారూప్యతను ధ్వని రూపంలో చూపిస్తాడు.

"అఖిల యజ్ఞంబుల నన్ని తీర్థంబుల,

తలలు గొరుగకున్న ఫలము లేదు;

మంత్ర జలము కన్న మంగలి జలమెచ్చు

అగ్రవర్ణాల వారికి వేదాధి కారం గల్గించే మంగలి తీర్థం మంత్ర జలం కంటె గొప్పది. సి. ఆర్. రెడ్డిగా రన్నట్లు ఇందులోని ఛలోక్తి కాంతులను విరజిమ్ముతుంది.

వేమన కుల, మత భేదాల నిర్మూలనకు సంకుల సమరం సాగించినాడు. ఆయన తర్వాత యిదే లక్ష్యంతో పోరాడిన దూదేకుల సిద్ధయ్యవంటి తత్వవేత్తలు -

"ఏ కులమని నను వివరమడిగితే

ఏమని తెల్పుదు లోకులకూ పలు గాకులకూ"

అంటూ తత్వాలు పాడినారు.

వేమన – స్త్రీ జనోద్ధరణ

వేమన తాత్విక సాంఘిక ఆదర్శాలపై ఆది భౌతిక, వీర శైవ సిద్ధాంతాల ప్రభావం కొంచె మెక్కువ. ఈ సిద్ధాంతాల్లో స్త్రీ పురుష సమానత్వం, స్త్రీ జనోద్ధరణ, ప్రముఖ స్థాన మాక్రమిస్తాయి. ఆయన దృష్టిలో స్త్రీ తల్లి!

"తల్లి నెరుగు వాడు, దైవంబు నెరుగును, మన్ను నెరుగు వాడు మిన్ను నెరుగు,

మన్ను మిన్నెరిగిన తన్ను తానెరుగురా!.

అంటూ ఆనాడు, కామాంధ కారంతో కన్ను మిన్ను గానక సంచరించే పురుష లోకానికి యొక్క స్థానాన్ని గుర్తు చేస్తాడు.

"వెలయ భూమి తల్లి, విత్తనంబటు తండ్రి,

పంటలరయ సుతులు, పాడిపరము;

ధర్మమె తన పాలి దైవంబు తలపోయ"

మానవునికి భూమి తల్లి, విత్తనము తండ్రి, పంటలు సంతానము, పాడి స్వర్గము, ధర్మము (సత్కార్యాచరణము) దైవము - ధర్మ స్వరూపమైన దైవాన్ని చేరుకోడానికి మూలం తల్లి! అందుకే తల్లిని, తండ్రి కంటే ఎక్కువగా పూజించమని అంటాడు-

“తండ్రి మాటలు విని తల్లిని దెగ టార్చి,

పరశురాము డేమి ఫలము గనియె;

నిలువనీడ లేక మలయాద్రి నుండడా?”

తల్లి జన్మభూమి. అది గమనించని పరశురాముడు తండ్రిమాటలు విని తల్లిని సంహరించి, తాను సాధించిన ఫలితమేమి? నిలువ నీడలేక తల్లి మలయ పర్వతంపై తల దాచుకోవలసి వచ్చింది గదా" అంటాడు. ఇక భార్య అనగా ఎవరు? "ఆలి అనగా అమ్మ సుమీ!"...తంత్రవాదంలోని అరాచకాన్ని వేమన ఖండించినా, వారి నారీ పూజను మాత్రం తన భావ ప్రవాహంలో ఇముడ్చు కున్నాడు, వారి నారీ పూజ స్థానంలో "సతీపూజను” ప్రవేశ పెట్టినాడు.

అనుకూలవతీ, శీలవతీయగు భార్య "దేవి" అనగా దేవత. ఆమె వున్న గృహము వేమన దృష్టిలో ”దేవతా గృహము". ఆయన దృష్టిలో గృహస్థాశ్రమం, సన్యాసాశ్రమం, కంటె గొప్పది.

ఆనాటి స్త్రీల అధోగతికి కారణం పురుషులేనని, గుర్తించిన వేమన -

“తరుణి పుణ్యవతిగ నరుని బట్టెయె యగు,

పాపి యగును మగని బట్టియె ఇల;

భర్త వర్తనంబె పడతికి గ్రాహ్యంబు

అని స్త్రీల పక్షాన వాదించినాడు. అంతే కాదు; "ఆడది నరక ద్వారమని” పుణ్యం కొద్దీ పురుషుడనీ పురాణ ప్రసిది. కాని వేమన దృష్టిలో అది స్త్రీల యెడ పురుషులు చూపిన

దారుణమైన వివక్ష.

"పుణ్య మంత గూడి పురుషుడై జన్మించె,

పాప మంత గూడ పరగునె నతి

కష్టపు సతియని కనువారు లేరయా!"

అంటూ లోకంలో స్త్రీల పట్ల ఏర్పడిన న్యూనతా భావానికి కన్నీరు గారుస్తూ పురుషుల కండ్లు తెరపిస్తాడు. అందుకే-

"కావవలయు మగడు కాంత నెల్లప్పుడు,

కావలేని నాడు చావ వలయు..."

అని ఆనాడు అనేక కష్ట నష్టాలలో దుర్దశలకు గురియౌతున్న, స్త్రీజన సంరక్షణలో పురుషుల బాధ్యతను మరింతగా గుర్తుకు తెస్తాడు.

స్త్రీలను అధోగతి పాలు జేసిన ఆనాటి సాంఘిక పరిస్థితులు ముఖ్యంగా భార్యాభర్తల కుటుంబ జీవితానికి చిచ్చుబెట్టే వేశ్యావృత్తిని నిరసిస్తూ, వ్యభిచారాన్ని మానుకొనమని, పురుషులకు బోధిస్తాడు.

"ఇంటియాలి విడచి ఇలజార కాంతల,

వెంట దిరుగు వాడు వెర్రివాడు;

పంటచేను విడచి పరిగ యేరిన యట్లు..."

వేశ్యల తోటి పొందుతో లభించే సుఖం క్షణిక మైనది. "ఇల్లాలితో సుఖం నూరేండ్ల

పంట" అన్నది

వేమన

అభిప్రాయం.

"పడకనేర్చు లంజ బంగార మాశించు,

మాటలకు వలచుట మహిమగాదె; కొరక నేర్చిన యది గోకితే చేపునా?"

వేశ్యలకు డబ్బే ప్రధానం; వలపు బూటకం.

"లంజ, లంజె కాని లావెల్ల గొనియాడు; లంజ తల్లి వాని లజ్జ గడుగు;

తల్లి గలుగు లంజ దగులుట చీకాకు".

అంటూ ఆనాటి వేశ్యవాటికల్లో భూతాల్లాంటి వేశ్య మాతల గుట్టు బట్ట బయలు చేస్తాడు వేమన !

"ఆలు రంభ యైన, సతి శీలవతి యైన,

జారపురుషు డేల జాడ మాను;

మాలవాడ కుక్క మరగిన విడుచునా"

ఏ

వేశ్య మాతలు తమ బిడ్డలలో, ఏ కోశాన్నైనా, ప్రేమానురాగాలుంచే వాటిని విటుల నుండి ధనరాసులుగా మార్చుకొని, డబ్బు గుంజిన తర్వాత విటుల సిగ్గు దీసి, తన్ని తరిమేస్తారు.

కన్యాశుల్క దురాచారం

"పేదవాడైనను పెంటి నిచ్చెదనని

పైడి నడుగ రాదు పరుసముగను; పైడి గొనుట పెంటి బట్టిన యట్లయా!"

"ఉభయులు గతిలేక యున్న వారైనను, యాచకమున తమకు దోచినట్లు; కడివెడన్నము నిడి కన్య నీవలె గాక

పడుపుకూడు గుడువ వలదు వేమ"

కన్యాశుల్కం బిడ్డలతో రమించే పాతకమనీ, పడుపు కూడనీ, తీవ్రంగా ఖండించినాడు. వేమన కాలం నాటికి ఈ కన్యాశుల్క దురాచారం, ధనవంతుల బహు భార్యాత్వ దురాచారానికి, ముసలి ముప్పు పెండ్లిండ్లకు దారి తీసింది. దీని వల్లనే స్త్రీలలో వ్యభిచారం పెచ్చుపెరిగి సంసారాలు కూలి సమాజ విచ్ఛిత్తికే దారి తీసినవి. దీని పరిష్కారానికి- తమకు బంధు జనుని తామె తోడ్కొని తెచ్చి,

కలిమి గనక వయసు కలిమి జూచి;

దక్షిణల నొసంగి తరుణి నిచ్చిన వాడు

పరమ గురుడనంగ బరగు వేమ !"

వర దక్షిణ ప్రతిపాదనతో పేదవడిన చుట్టరికమును కలుపు కొమ్మంటాడు.

"తల్లి, దండ్రి, హితులు, తగిన చుట్టంబులు, ఎల్లవార లెల్ల ఏరికోరి;

బాలునిగని చూచి పడతి నిత్తురు గాని భాగ్యమీయ లేరు పరగ వేమన!

వర దక్షిణలతో గూడ ఈ సమస్య పరిష్కారం కాదు. అందుకే -

"కలిమి జూచి ఈయ కాయ మిచ్చిన యట్లు,

సమున కీయ నదియు సరస తనము;

పేద కిచ్చు మనువు పెనవేసినట్లుండు"

"కలుగు వాడు, లేమి కాన కిచ్చు మనువు,

కలిమిలేము లటుల కలిసి యుండు"

అంటూ ఆర్థిక అసమానతలు లేని సమాజంలో ఇది సాధ్యమని, అట్టి సమాజ స్థాపన కోసం ఈడు, జోడు చూచి పేదవానికి మనువిచ్చి కుటుంబంలో కలుపు కొమ్మంటాడు. ఇది గూడ "మనసు గాని మనువు" కాకూడ దంటాడు.

దీనికి తోడు ఆ నాటి సమిష్టి కుటుంబాలకు బదులు "అన్నదమ్ములాత్మ సఖులు, ఇచ్చి పుచ్చుకొన్న హితులును, మనుమలు" కలసి మెలసి, తామరతంపరగా ఉండే బహుకుటుంబ జీవనాన్ని ప్రతిపాదించినాడు.

ఆనాడు అటు పాళెగాళ్ళతోను, ఇటు దోపిడి గాళ్ళతోను, కొల్లగొట్టబడి అల్ల కల్లోల మగుచున్న ఆనాటి గ్రామాల్లో ఆత్మరక్షణ, ఆస్తిరక్షణల కోసం గూడ ఇట్టి బహు కుటుంబ సమిష్టి జీవన ప్రాముఖ్యతను వేమన ప్రచారం చేసినాడు. ఈ దోపిడీ గాండ్రు ధన ధాన్యాదులను కొల్లగొట్టటమే గాక స్త్రీలను చెరబట్టడం గూడ సర్వసాధారణమై వుండేది.

అందుకే -

"కావవలయు నరుడు కాంత నెల్లప్పుడు

కావ లేని నాడు చావ వలయు"

ఆస్తులను, ఆడ వారిని రక్షించు కోడానికి పోరాడ వలసిన కాలమది! "ఒంటిగాడు బంటుగాడు" అనే సామెత ఉండనే ఉంది. కాబట్టి బహుకుటుంబ సమిష్టి జీవనాన్ని ఆపద్ధర్మంగా వేమన బోధించినాడు. ఆనాటి కన్యాశుల్కము ఈ నాటి వరకట్న దురాచార నిర్మూలనకు ఇంత వరకు ఏ సంస్కర్త చెప్పని, చూపని పరిష్కార మార్గాలను, తనకు తోచిన విధంగా చెప్పినాడు. వేమనను బహుముఖ మహోన్నత సంఘ సంస్కర్తగా ఇవన్నీ

చాటి చెప్పుతాయి.

ఆనాటి క్లిష్ట పరిస్థితుల్లో సమిష్టి కుటుంబ అవసరాన్నీ, ప్రాముఖ్యతను గుర్తించలేని, ఓర్పులేని స్త్రీలు ఏదో ఒక మిష మీద వేరుపోవలెనని వాంఛించడం గూడ జరిగేది. కాని అట్టి పరిస్థితులలో కుటుంబం చీలిపోతే కూలిపోయె ప్రమాద ముంది గాబట్టి

"ఆలి మాటలు విని అన్నదమ్ముల బాసి,

వేరు పడెడు వాడు వెర్రివాడు;

కుక్క తోక బట్టి గోదావరీదునా?"

అని అంటాడు. పై అంశాల ప్రాముఖ్యతను గుర్తించక, అన్నదమ్ములూ, ఆలూ, ఇద్దరినీ ఒక త్రాసులో కూర్చుండ బెట్టినపుడు, "అన్నదమ్ముల వైపే వేమన మొగ్గు" అంటూ ఇంకొక కొనకు లాగడం అర్థ రహితం -

"తల్లి ఏడ్వ వినక తనయాలు వగచిన,

జాలిపడెడు వాడు జడుడు సుమ్ము"

తల్లి ఎందుకేడుస్తుంది? కడుపున బుట్టిన నలుగురు కొడుకులు కలిసి మెలసి బ్రతకాలనే ఆకాంక్షతో - కాని ఇది ఏకాంతం కోరే భార్యకు బాధ. ఇక్కడ తల్లి వైపే వేమన మొగ్గు. ఎందుకు? బ్రతుకు దెరువు కోసం కుటుంబాన్ని కాపాడుకొనేందుకు. ఇటువంటి క్రాసులలో తూచి "వేమన నారీ ద్వేషికాకున్నా, స్త్రీల విషయంలో అంత సంస్కర్త కాలేక పోయెను" అన్న భావన సముచితం కాదు. ఇది ఆనాటి వేమనను ఈ నాటి కండ్లతో పరిశీలించి, చలం మాదిరి స్వేచ్ఛా కామాన్ని బోధించ లేదన్నట్లున్నది.

ప్రాయముడిగినా, దర్జాకోసం లంజల పెట్టుకొనే డాంబిక ధనికులను, "పండ్లు బడ్డ కుక్క పసరంబు గరవదా" అనగా పండ్లూడినా పసరాలపైబడి కరచే తొర్రి వెర్రి కుక్కలతో పోలుస్తాడు.

గురజాడ వారి కన్యాశుల్క నాటకంలో రామప్ప పంతులు ఇట్టి కోవకు చెందిన వాడే. బ్రిటిష్ వారి కాలంలో ఇట్టి పెద్ద మనుష్యుల చర్యలు వీరేశలింగం పంతులు రచ్చకీడ్చిన ఉదంతాలు వారి ఆత్మకథలో వున్నాయి. అట్లే ఆనాడు నైతిక పతనం చెందిన స్త్రీ లోకాన్ని గూడ మందలించి మంచి మార్గాన్ని చూపెడతాడు వేమన !

“వరుడు చక్కనైన వజ్రాల గనియైన,

తళుకు మెరుపు వంటి తత్వమున్న: నవ్య పురుష వాంఛ నాడు దానికి నుండు"

"జార పురుషునకును జాజి పూవులతోడ పాన్పు వేయునయ్య పాత లంజ;

స్వంత మగని మీద చింతనిప్పులు జల్లు," “వాద మాడి తిట్టు వరుసనెవ్వరినైన, చేర రాదటన్న చేటు దెచ్చు;

గడుసురాలు తెలియ వడిశల బోలురా"

అంటూ ఆనాటి స్త్రీలలోని అవినీతి చర్యలను గూడా తుర్పారబట్టుతాడు.

“కలువపూల వంటి కన్నులుండిన నేమి?

చిలుక పలికినట్లు పలుకనేమి

తెలివి బలిమి గలిగి తేజరిల్లిన నేమి?

తులువగామి నలరునెలత వేమ!"

విశ్వకవి

అంటూ స్త్రీకి శీలం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తాడు. ఒళ్లు దాచుకొని ప్రాణ రక్షణ కోసం పడుపు వృత్తికి పాల్పడే దాని కంటే ఒళ్లు వంచి కష్టించి పని చెయ్యడం, అవసరమైతే పరుల ఇండ్లలో చాకిరీ చేసియైనా, బతుకడమే మంచి దంటాడు.

"ఒల్లు మాలు మగువ ఓలి మాడలు చేటు,

పాటు వడని మగడు కూటి చేటు;

పనికిమాలు దాసి బత్తెంబు చేటురా!!

ఆనాడు ఒలి మాడల కోసం స్త్రీలు పురుషునికి దాసిగా పడి వుండుట కంటే పురుషులతో పాటు పని చేసి సమానత్వం (సహధర్మచారిణిగా) సాధించాలన్నాడు.

కూలి నాలి చేసి గుల్లాము పని జేసి, తెచ్చి పెట్ట నాలు మెచ్చుచుండు; లేమి వేల విభుని వేమారు తిట్టును"

ఆర్థికంగా భర్తలపై ఆధారపడి బ్రతికే పద్ధతులు పోవాలన్నాడు. కాని ఆనాటి స్త్రీలు చాలా మంది ఇది పాటించని ఫలితంగా సంసారిక జీవనం చట్టు బండలయ్యేది - అపుడు- కం॥ ఆలు పతి సౌఖ్యముల కిల,

నాలయమై యున్న దాని నాలనదగు, దా, నాలాగున గాకుండిన,

కాలుని పెనుభూత మదియ గదరా! వేమా!

(ఇట్టివి వేమన పద్యాలైనా, కాకపోయినా) అంటూ గయ్యాళి గంపలను వారి ఆగడాలను వెల్లడించినాడు.

తత్పలితంగా ఆనాటి పురుషులు కొందరు

"జార పురుషునకును జాజి పూవులతోడ పాన్పు వేయునయ్య పాత లంజ;

స్వంత మగని మీద చింతనిప్పులు జల్లు," "వాద మాడి తిట్టు వరుసనెవ్వరినైన, చేర రాదటన్న చేటు దెచ్చు;

గడుసురాలు తెలియ వడిశల బోలురా"

అంటూ ఆనాటి స్త్రీలలోని అవినీతి చర్యలను గూడా తుర్పారబట్టుతాడు.

"కలువపూల వంటి కన్నులుండిన నేమి?

చిలుక పలికినట్లు పలుకనేమి

తెలివి బలిమి గలిగి తేజరిల్లిన నేమి?

తులువగామి నలరునెలత వేమ!"

అంటూ స్త్రీకి శీలం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తాడు. ఒళ్లు దాచుకొని ప్రాణ రక్షణ కోసం పడుపు వృత్తికి పాల్పడే దాని కంటే ఒళ్లు వంచి కష్టించి పని చెయ్యడం, అవసరమైతే పరుల ఇండ్లలో చాకిరీ చేసియైనా, బతుకడమే మంచి దంటాడు.

"ఒల్లు మాలు మగువ ఒలి మాడలు చేటు,

పాటు వడని మగడు కూటి చేటు;

పనికిమాలు దాసి బత్తెంబు చేటురా!!

ఆనాడు ఒలి మాడల కోసం స్త్రీలు పురుషునికి దాసిగా పడి వుండుట కంటే పురుషులతో పాటు పని చేసి సమానత్వం (సహధర్మచారిణిగా) సాధించాలన్నాడు.

కూలి నాలి చేసి గుల్లాము పని జేసి, తెచ్చి పెట్ట నాలు మెచ్చుచుండు; లేమి వేల విభుని వేమారు తిట్టును"

ఆర్థికంగా భర్తలపై ఆధారపడి బ్రతికే పద్ధతులు పోవాలన్నాడు. కాని ఆనాటి స్త్రీలు చాలా మంది ఇది పాటించని ఫలితంగా సంసారిక జీవనం చట్టు బండలయ్యేది - అపుడు- కం॥ ఆలు పతి సౌఖ్యముల కిల,

నాలయమై యున్న దాని నాలనదగు, దా, నాలాగున గాకుండిన,

కాలుని పెనుభూత మదియ గదరా! వేమా!

(ఇట్టివి వేమన పద్యాలైనా, కాకపోయినా) అంటూ గయ్యాళి గంపలను వారి ఆగడాలను వెల్లడించినాడు.

తత్ఫలితంగా ఆనాటి పురుషులు కొందరు -

"సతుల బడయ నేల? సుతుల బడయ నేల? వెతల బడగ నేల? వెర్రితనము;

నేల మీది రాయి నెత్తికెత్తిన యట్లు"

అంటూ సంసార విరక్తులయ్యే వారు.

"ఆలు మగని మాట కడ్డంబు వచ్చేనా,

ఆలు గాదు నుదుటి వ్రాలు గాని;

అట్టియాలి విడచి అడవి నుండుట మేలు"

అనేవారు. ఇటువంటి పద్యాలను ఉదాహరణగా అవి వేమన జీవితానికి అసందర్భంగా అంటగట్టి రాళ్ళపల్లి, నార్ల వంటి విమర్శకులు గూడ వేమనను నారీ ద్వేషిగా భావించినారు.

నాటి దారుణ కరువు కాటకాల నుండి దరిద్ర దీనావస్థలనుండి ప్రజలను రక్షించుటకు వేమన చేపట్టిన కార్యానికి పురుషుల నుండి కంటే సహజంగా ముందుచూపు లేని స్త్రీల నుండే ఎక్కువ వ్యతిరేకత వచ్చి యుండవచ్చు. దాతలుగానున్న భర్తలకు భార్యలు అప్పుడప్పుడు అడ్డు తగిలి యుండవచ్చు. ఆ సందర్భాలలో చెప్పిన పద్యాలుగా వాటిని మనం భావించడం సమంజసం. ఉదా॥ ధాత కరువులో ప్రజలను ఆదుకొన్న దాన కర్ణుడు, బుడ్డా వెంగళరెడ్డికి అతని భార్య (చెన్నమ్మ) తిరిపెం మజ్జిగకు కూడ అవరోధం కలిగించినట్లు ప్రజలు ఈ నాటికి పాడుకునే జానపద గేయాల ద్వారా అర్థమవుతుంది.

వేమన వారకాంతలను, జారకాంతలను, గయ్యాళి గంపలను, ఇల్ల నారాయణమ్మ లను, ఈసడించి ఉండవచ్చుగాని మొత్తం నారీలోకాన్ని మాత్రం కాదు.

ఇక్కడ గూడ పతితలైన స్త్రీల యెడ వేమనకున్న ప్రగాఢ సానుభూతిని ఈ క్రింది పద్యంలో వెల్లడించినాడు.

"లంజ లంజ యంద్రు లౌకిక ధర్మాన, లంజకాని దెవతె రాజ్యమందు;

లంజ కొడుకు బ్రహ్మ వ్రాతెట్లు వ్రాసెరా?"

సృష్టికర్త యగు బ్రహ్మ, విష్ణు పుత్రుడు. లక్ష్మీదేవి మహా విష్ణువు భార్య. ఆమె ధనానికి దేవత. లక్ష్మి (సంపద) యోగ్యులను, అయోగ్యులను గూడ వరిస్తుంది. చంచలచిత్త. జారిణి వలె చేతులు మారుతుంది. ఆ దృష్టితో చూస్తే జగన్మాత యగు లక్ష్మీదేవి గూడ లంజయే. ఆ మాట కొస్తే సృష్టికర్త యగు బ్రహ్మదేవుడు గూడ లంజకొడుకే అవుతాడు. కాబట్టి లంజలని పతిత స్త్రీలను చులకనగా చూడరాదంటాడు. ఇట్టి మహోన్నతా మానవతా దృక్పథం కలిగిన వేమనను నారిద్వేషి అనడం అవివేకం! అజ్ఞానం!!

నాటి సమాజంలోని, రావణాసుర, కీచకుల వంటి పాళెగాళ్ళ దాడి, దౌర్జన్యాల నుండి, శీలవతులకు గూడ రక్షణ లేదు. పతనావస్థకు చేరుకున్న ఫ్యూడల్ వ్యవస్థ దుర్లక్షణాలన్నియు, సమాజాన్ని పట్టి పల్లారుస్తున్న దుర్దశ అది. అట్టి పరిస్థితులలో అబలయైన స్త్రీకి శీల రక్షణే వేమనకు ఏకైక లక్ష్యంగా కనబడింది.

ఆ పరిస్థితులో వేమన్న దృష్టికి కనబడిన ఆదర్శ పురాణ పతివ్రత దమయంతి. సీత మహా పతివ్రతయే గాని, ఆమె దూరదృష్టి లోపము, ఆత్మరక్షణ చేసుకోలేని అశక్తత వల్ల చెరబట్టబడి లంకా వినాశనానికి మూలమైంది. అట్లే ద్రౌపది మయసభలో రారాజగు సుయోధనుణ్ని అనవసరంగా అవహేళన చేయడం, అది కౌరవ పాండవ మాయా జూదానికి దారి తీసింది. ప్రతీకారం కోసం నిండుసభలో ఆమె అవమానించబడింది. ఆత్మరక్షణ చేసుకోలేక "హా! కృష్ణా" అని అఘోరించింది. ఫలితంగా కురు, పాండవ సంగ్రామం కౌరవవంశ నాశనానికి దారి తీసింది. పై విషయాన్నే -

"కైక పుట్టి చెరిచెగా రాము పట్టంబు, సీత బుట్టి చెరిచెగాదె లంక;

కౌరవులను చెరిచెగా ద్రౌపదియు పుట్టి"

అని అంటాడు వేమన, కాని దమయంతి విషయం అందుకు భిన్నం. దమయంతి జూదంలో ఓడిన భర్తవెంట కారడవులకుతోడుగా వెళ్ళింది. భర్తవీడిన అనాథయగు ఆమె అడవిలో ఒంటరిగా నున్న సమయాన, ఒక కిరాతకుడు ఆమెను చెరబట్ట బోవునపుడు, వానిని మద మడంచి, మడియజేసి, ఆత్మరక్షణ జేసికొన్నది. అంతే గాదు; తన తెలివి తేటలతో భర్తను రప్పించు కొనడమే గాక, అతనికి మరల రాజ్యాధికారం గూడ లభించునట్లు

చేసింది. అందుకే అంటాడు వేమన

తే॥ **కష్టముల కోర్చి దమయంతి కాడు సొచ్చె,**

దుష్ట కైరాతకుని బట్టి ధూళి జేసె; వ్యష్టియై సత్య వైభవ మందె గాదె
నిష్ట మది గల పతి భక్తి నియతి వేమ !

వేమన దృష్టిలో దమయంతి అతి క్లిష్ట పరిస్థితులలో, ఆత్మరక్షణ, ప్రాణరక్షణ, మానరక్షణ చేసుకొన్న మానినీమణి. ఆదర్శ గృహిణి. అంతే కాదు; తన చాకచక్యము, సత్యనిష్ఠలతో భర్తను రప్పించి మరల రాజ్యాధినేతను చేసింది. అట్టి సీతా, ద్రౌపదులను గాకుండా ఇట్టి దమయంతిని ఆదర్శంగా తీసుకోవాలని స్త్రీలకు వేమన ప్రబోధం, అలనాడు -మున్నూరు, నన్నూరేండ్ల క్రింద, పండువారిన ఫ్యూడల్ యుగంలో ఏకాకియై, స్త్రీ జనోద్ధరణకు –
1) వ్యభిచార వృత్తిని నిరసించడం, 2) కన్యాశుల్క, వరశుల్కాల ఖండన,

3) వృద్ధవివాహాల తూర్పార బట్టడం.

4) ఈడు జోడు చూచి పెండ్లిండ్లు చెయ్యాలని ప్రతిపాదించడం.

5) స్త్రీల శీలరక్షణ విషయంలో పురుషులు ప్రాణాలైన అర్పించాలని ప్రబోధించడం. 6) స్త్రీలు తమంత తామే దుష్టులను ప్రతిఘటించి వారి బారి నుండి అవసర మైనప్పుడు ఆత్మ రక్షణ చేసుకోవాలని, చాటి చెప్పడం.

7) పెండ్లిండ్ల విషయంలో ధనికులు పేదలతో ఇచ్చి పుచ్చుకోవడాలు జరిపి, వారికి దారిద్ర్య నిర్మూలనలో తోడ్పడాలనడం,

8) స్త్రీని మాతృమూర్తిగా భావించి పూజించాలనడం,

9) సాహిత్యంలో తల్లి, చెల్లి, వంటి స్త్రీలను అసభ్యంగా వర్ణించడం, వారిని కామ కలాపాల ఆట వస్తువుగా మార్చడం, మానవ జాతికే అపచారమని కళంకమని ఎలుగెత్తి చాటడం.

10) స్త్రీలుకూడా అనవసర వయ్యారాలు ఒలకబోసే జారభామినులు కారాదని, శీలాన్ని ఘణంగా బెట్టి, పొట్ట బోసుకొనే దుర్దశకు దిగజార రాదని నీతి బోధలు చెయ్యడం, వేమన స్వానుభవంతో స్త్రీలోని, అమృతాన్నీ, హాలాహలాన్నీ, కొన్ని చోట్ల సందర్భోచితంగా

సమతూకంగా ఉదహరించినాడు.

వేమన - నీతి బోధనలు

ప్రధానంగా వేమన నీతి కవి. మానవుని నిర్మల ప్రవర్తనం మాత్రమే లోకాన్ని దిద్దుతుంది. "వర కవులను" సృష్టిస్తుంది.

"వార్త లోని వార్త, వరకవి జేయురా" అన్నది వేమన్న సూక్తి. వార్త అంటే వర్తనమునకు సంబంధించినది. ఏ వర్తనము? లోక వర్తనము. అందులోని అనుభవాన్ని చెప్పే "వార్త" అనగా నీతి బోధ గొప్ప కవులను సృష్టిస్తుంది. వేమన కాలానికీ "వార్త విద్యలెల్ల ధూర్తుల పాలాయె" నీతి బోధలు దుర్మార్గుల స్వాధీనమై నీతి అవినీతిగా మారింది. కాబట్టి నీతి

ప్రాముఖ్యతను నొక్కి చెప్పదలచుకున్న వేమన, "విద్యల లోపల నీతియు, వాద్యంబులలోన వీణ"...విద్యలలో నీతి నిదే్య శ్రేష్ఠమైనదని అంటాడు.

విశ్వకవి

నిత్య

జీవితంలో,

ప్రత్యక్ష అనుభవంతో, ప్రజల

నుండి ప్రజల

భాషలో,

పుట్టుకొని

వచ్చిన నీతులు వేమనవి.

"పద్య మొకటి చెప్పి బడ బడ చదివిన

లోని యర్థ మెట్లు తేట పడును?"

చెప్పే నీతులేవో స్పష్టంగా అర్థమగు నటుల చెప్పవలె గాని, పదాల బడ బడ మాటున, అర్థం అస్పష్టంగా దాగి యుండరాదన్నాడు. సూటిగా హృదయమునకు తగులు నట్లుగా చెప్పగల నేర్పులో అతని కెవ్వరూ సాటిరారు. కాబట్టి అతని నీతులు విసుగు పుట్టించవు. అంతే కాదు; అతని నీతులు జీవితానుభవాన్ని తరచి, చూచి చెప్పేవి. అతడే అన్నట్లు- "విన్న వాని కన్న, కన్నవా డధికుండు,

కన్న వాని కన్న, కలియు వాడు;

ఉన్నతోన్నతుడయి, యుర్విలోపల నుండు"

అంటూ ప్రత్యక్షానుభవానికి పట్టం గట్టి బోధిస్తాడు.

"అనగననగ రాగ, మతిశయిల్లుచు నుండు, తినగ తినగ వేము తియ్య నుండు;

సాధనమున బనులు సమకూరు ధరలోన"

"వ్రాత కొలది గాని వరమీడు దైవంబు,

చేత కొలది గాని, వ్రాత కాదు;

వ్రాత కజుడు కర్త, చేతకు దా కర్త"

అంటూ బ్రహ్మ వ్రాత కంటే మానవుని చేత (కృషి) ముఖ్యమని చాటినాడు. మరి

భారతమో?

"పౌరుషంబు దైవంబు తోడ్పాటు లేక, ఫలము గాంచంగ నేరదు పార్థివేంద్ర! విత్తు సహకారి గాకున్న, రిత్తనేల

వ్యర్థ మగుగాక, దాఫలవంత మగునే"

అంటూ దైవము తోడ్పాటు లేకుంటే పౌరుషము నిరర్థకమని చాటుతుంది. ఇందుకు భిన్నముగా స్వప్రయత్నములో ముందుకు పొమ్మనే వేమన నీతులు భావి కాలపు జీవనాదములు. అందువల్లనే ఆ నీతులలోని ప్రాముఖ్యత, దూరదృష్టి ఈ నాటికి తగ్గలేదు. గత కాలాన్ని మాత్రమే చూసే మానవులను -

"దూర దృష్టి గనరు, దుడ్డిన దనుకను,

పారు పల్టెరుగరు, పడెడుదాక;" అని విమర్శిస్తాడు. మరీ మందమతులను గట్టిగా మందలించియైనా, బుద్ధి చెప్పాలనేది వేమన తపన. అందులో గూడ చక్కని హాస్యం తొణికిస లాడుతుంది.

ఉదా॥ "తనదు మేలు గోరి ధర్మంబు చెప్పిన,

దిట్టు చుంద్రు మొరకు లెట్టయెదుట; గడ్డివేయ పోట్లగొడ్డు కొమ్మాడించు."

కం॥ ఎప్పటి కెయ్యది ప్రస్తుత

మప్పటి కామాటలాడి, యన్యుల మనముల్,

నొప్పింపక, తానొవ్వక, తప్పించుక

తిరుగువాడు ధన్యుడు సుమతీ!"

అన్న సుమతి శతకకారుని అవకాశవాద నీతి వేమనకు నచ్చదు. భావి జీవితానికి దారి జూపేదే నీతి, అన్నదే వేమన నీతులలోని అంతరార్థం.

"పెట్ట పోయలేని వట్టి నరులు భూమి,

పుట్టనేమి వారు గిట్ట నేమి;

పుట్టలోన చెదలు పుట్టవా ? గిట్టవా?"

అన్న పద్యములో మానవ జీవిత లక్ష్యాన్ని వివరించినాడు.

"పెట్టి చెప్పరాదు- పేదకైన...'

"చంప దగిన యట్టి శత్రువు తనచేత చిక్కెనేని కీడు చేయరాదు;

పొసగ మేలు జేసి - పొమ్మనుటే చావు"

"నేరనన్నవాడు నెరజాణ మహిలోన, నేర్తు నన్నవాడు వార్త కాడు;

యూరకున్న వాడె యుత్తమ యోగిరా..."

అన్న వేమన్న పద్యాలలోని భావాలను, సూక్తులను చదివి నప్పుడు "నీ కుడి చేతితో చేసిన దానం, నీ ఎడమ చేతికి తెలియనీయకు" అన్న బైబిలు సూక్తి, "శత్రువుల తలలపై నిప్పు కణములు పెట్టరాదు" అన్న బైబిలు కొత్త నిబంధనలోని సూక్తి, "సర్వము తెలిసి గూడ తన కేమీ తెలియదని, వినమ్రత ప్రకటించుకొన్న తత్వవేత్త సోక్రటిసు సూక్తి, మున్నగు సూక్తులు, కొందరు పాశ్చాత్య పండితులకు జ్ఞప్తికి వచ్చి, వేమనను క్రీస్తు, సోక్రటీసులతో చాలా కాలం క్రిందటనే పోల్చడం జరిగింది.

"పుట్టలోన తేనె, పుట్టిన రీతిని,

గట్టుమీద మణియు పుట్టునట్లు; కొట్టలోన నగ్ని పుట్టిన విధమున

పుట్టి మెట్టవలయు భువిని వేమ!"

అంటూ అనేక ఉపమానాలతో జీవిత పరమార్థాన్ని వివరించినాడు; వేమన!

"కలిమినాడు నరుడు కానడు మదమున,

లేని నాడు మొదలు లేనెలేదు;

ఇట్టి బద్ధజీవి కెన్నడు మోక్షంబు"

మానవుడు అజ్ఞాన విముక్తితో పాటు, ధనిక దారిద్ర్య విభేదాల నుండి గూడ విముక్తుడు కావాలని ఉదోషిస్తాడు.

"తనియ బండకుండ మును గోసికొన,

జవి చేసె గాదు విత్తు చేటు గలుగు;

బక్వమైన గొనిన ఫలమించు జెడదు, బీజంబు, కార్య సిద్ధి చందమిట్లు"

అన్నది తిక్కన గారి విదుర నీతి.

"తామసించి చేయ దగదెట్టి కార్యంబు,

వేగిరింప నదియు, విషమమగును;

పచ్చికాయ దెచ్చి పడవేయ ఫలమౌనె"

అన్న పద్యంలో పై విదుర నీతి భావాన్నే వేమన ఎంతో సులభంగా, స్పష్టంగా విడమర్చి

చెప్పినాడు.

కం॥ తనువున విరిగిన యలుగుల,

ననువున బుచ్చంగవచ్చు నతినిష్ఠురతన్,

మనమున నాటిన మాటలు;

విను మెన్ని యుపాయములను వెడలునె యధిపా!

అంటూ విదురుడు రాజైన ధృతరాష్ట్రునికి, నిష్ఠురోక్తుల ద్వారా, కలిగే, ప్రమాదాన్ని

ఎత్తి చూపినాడు. ఇదే భావాన్నే వేమన -

"ఇనుము విరిగెనేని, ఇనుమారు ముమ్మారు, కాచి యతుక నేర్చు, కమ్మరీడు;

మనసు విరిగెనేని మరియంట నేర్చునా?"

అంటూ ఎంతో సులభ శైలిలో, సర్వజనులకు నిష్ఠురోక్తుల ప్రమాదాన్ని ఎత్తి చూపించినాడు. పై రెండు పద్యములలోని, భావ మొక్కటేయైనా, తిక్కన విదుర నీతి రాజ నీతి; కాని వేమన నీతులు సార్వజనీన నీతులు.

వేమన రాజరిక వ్యతిరేకి. కాని విద్యకు వ్యతిరేకి కాడు. "చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ" అన్న ప్రహ్లాదుని మాదిరి:

"చదువు చదివెనేని సౌఖ్యంబు గలుగును.

చదువు చదివెనేని సరసుడగును;

చదువు మర్మ మెరిగి, చదివిన చదువురా"

అంటూ చదువు జ్ఞానార్జనకు సాధన మంటాడు. ఆనాటి బుడ్డపాళెగాళ్లయిన రాజులు క్రూరకర్ములు. "పైక మడిగినంత భగ్గున పడి చచ్చే" పిసినిగొట్టు పీనుగలు, ఆనాటి ధనిక వర్తకులు; వారితో పాతికో, పరకో పుచ్చుకొని, వారిని ఇంద్రుడూ, చంద్రుడని స్తుతించే ఆనాటి పండితులు ధనదాసులు. కాని వారికి ఉన్నత వంశీయుల మనే గర్వంమెండు. ఇది ఆనాటి "ద్విజులన"బడే వారి నిజ స్వరూపం.

"కులము వలన కొంత, బలము వలన కొంత,

ధనము వలన కొంత, దర్ప మెక్కి;

మంకు చదువు చదివి పెంకెలై పోదురు"

వేమన నీతిలో భోగానికి చోటులేదు. త్యాగమే ఏకైక మార్గము. అజ్ఞానంతో దారిద్ర్యంతో కృంగిపోతున్న దరిద్రులకు, వారి నుద్ధరింప దలచుకొన్న జ్ఞానులకు ధనాన్ని వదలి వెయ్యాలంటాడు. కాని ఆనాటి ధనికులు భోగలాలసులు, విషయ లంపటులు :-

"ఆకలి గొని వచ్చె నని పర దేశికి

పట్టెడన్నమైన బెట్టలేడు;

లంజెదాని కొడుకు లంజల కిచ్చురా !"

"గురువునకును పుచ్చకూరైన నివ్వరు అరయ వేశ్యకిత్తు రర్థమెల్ల; గురువు వేశ్యకన్న గుణహీనుడేమొకో !"

అంటూ త్యాగాన్ని వదలి భోగాన్ని మరిగిన ధనవంతులను పరిహసిస్తాడు, అధిక్షేపిస్తాడు. నన్నయ భారతంలో రాజసూయ యాగ సందర్భములో, భీష్ముడు శిశు పాలునితో:-

కం॥

వృద్ధులొక లక్షయున్నను,

బుద్ధియె ఎవ్వరికి వారి బూజింపంగా నిద్ధరలోన, త్రివిక్రము, గుణ,

వృద్ధని పూజించితిమి సమంచిత భక్తిన్

సుగుణముల వృద్ధి పొందిన వాడే వృద్ధుడు (పూజనీయుడు) కాని ఏండ్లు పెరిగిన ముసలి ముప్పుకాదన్నాడు. ఇదే భావాన్నే ఇంతకంటె మనోహరంగా.

"అంకిలెరిగి మాటలాడ నేర్చిన యపుడు,

పిన్న పెద్ద తనము పేర్మి యేల?

పిన్న చేతి దివ్వె పెద్దగా వెలుగదా !"

అంటూ ప్రతి యింట్లో వెలిగే దీపాన్ని ఉపమానంగా చూపి, ఆ నీతిని సర్వజనులకు సులభంగా అర్థమయ్యేటట్లు బోధిస్తాడు. అందుకే వేమన సాటిలేని నీతి నిధి.

"గొడ్డు టావు బిదుక కుండ గొం పోయిన, పన్నులూడ దన్ను బాల నిడదు;

లోభి వాని నడుగ లాభంబు లేదయా!

"తామసించి చేయ దగరెట్టి కార్యంబు, వేగిరింప నదియు విషమ మగును; పచ్చికాయ దెచ్చి పడవేయ ఫలమౌనె!"

"బహు పురాణ చయము పఠియింపగా వచ్చు,

బహుళశాస్త్ర చయము చదువ వచ్చు; సహన మొక్కటబ్బ చాల కష్టంబురా !"
"అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను, సజ్జనుండు బల్కు చల్లగాను; కంచుమ్రోగునట్లు, కనకంబు మ్రోగునా?"

"ఉప్పు కప్పురంబు, నొక్క పోలిక నుండు, చూడ జూడ రుచుల జాడవేఱు;

పురుషులందు పుణ్య పురుషులు వేరయా !"

"మేడి పండు చూడ మేలిమై యుండును, పొట్ట విప్పి చూడ పురుగులుండు; బెరకు వాని మదిని బింక మీలాగురా"

చిత్తశుద్ధి గలిగి చేసిన పుణ్యంబు, కొంచమైన నదియు కొదువ గాదు;

విత్తనంబు మర్రి వృక్షంబునకు నెంత !"

ఈ విధంగా నిత్య జీవితంలో నైతిక జీవనానికి దారి జూపే పరోపకారం, నిరాడంబరం, సహనము మున్నగు సుగుణాలను ప్రజల్లో జొప్పించడానికి అనువైన చక్కని నీతులను, వేమన ఎంతో ఇంపుగా, సొంపుగా బోధించినాడు.

"సకల తీర్థంబుల సకల యజ్ఞంబుల

తలలు గొరుగ కున్న ఫలము లేదు;

మంత్ర జలము కన్న మంగలి జలమెచ్చు"

"కూడు బెట్టకున్న కుక్షిలో జఠరాగ్ని,

భక్షణంబు సేయు కుక్షి మలము;

కూడు విడచి మలము గుడుచురా! యుపవాసి"

వేష భాష లెరిగి కాషాయ వస్త్రముల్,

కట్టినపుడె ముక్తి గలుగ బోదు;

తలలు బోడులైన, తలపులు బోడులా?"

పై పద్యాలలో నిశితమైన హాస్యం మేళవించి, సాటిలేని ఉపమానాలతో, యజ్ఞాలు, ఉపవాసాల నిరర్థకతను, దొరకోలు సన్నాసుల దొంగ వేషాలు, మోసాలు, బట్ట బయలు చేస్తాడు.

"తిరుమలకును బోవ తురక దాసరి గాడు,

కాశికేగ పంది గజము గాదు;

కుక్క సింహ మగునె? గోదావరికి బోవ"

"గట్టు రాళ్లు దెచ్చి కాలు సేతుల ద్రొక్కి, కాసె యులుల చేత గాసి జేసి;

మొరపు రాళ్ల కెరగు మొప్పెల నేమందు"

విప్రులెల్ల జేరి వెర్రి కూతలు గూసి,

సతి పతులను గూర్చి సమ్మతమున;

మును ముహూర్త ముంచ, ముండెట్లు మోసెరా"

"గూబ గృహము జేర గునిసి పాడుగ బెట్టి వెళ్లిపోయెదరెంత వెర్రి వారో!

గూబ గృహము లేమి గూర్చురా కర్మంబు"

||వి||

ఈ విధంగా తీర్థయాత్రలు, ముహూర్తాలు, విగ్రహారాధన, శకునాలు మున్నగు మూఢ నమ్మకాలపై ఆనాటి ప్రజలకున్న విశ్వాసాలను నిశితంగా విమర్శించి, వారిలో వివేకాన్ని రేకెత్తించే నీతులు వేమనవి.

సమాజంలోని అవినీతిని, వర్ణ వ్యవస్థను, బ్రాహ్మణాధిక్యతను చీల్చి చెండాడిన వేమన మార్గాన్ని అనుసరిస్తూ కొందరు నీతి, భక్తి శతక కవులు శతకాలల్లడం జరిగింది. వీరబ్రహ్మం వంటి తత్వవేత్తలు తత్వాలు రచించినారు.

పెరుగుతున్న వేమన పద్యాల సార్వ జనీన నీతుల ప్రభావం ద్వారా వర్ణవ్యవస్థకు, అగ్రవర్ణ గౌరవాలకు, యేర్పడిన ప్రమాదాన్ని పసిగట్టిన బ్రాహ్మణ పండితులు, కవులు దానిని అరికట్టుటకు గట్టి ప్రయత్నాలే కొనసాగించినారు. వేమనచే పరిహసింప బడిన భారతనీతుల స్థానంలో, భర్తృహరి సుభాషితాలను అనువదించడం, విదుర నీతితో జోడించి ప్రతి వీధిబడిలో ప్రవేశ పెట్టినారు. వీధిబడిలోని పంతుళ్లు ఆనాడు బ్రాహ్మణులే గదా! నాలుగు అక్షరం ముక్కలు తమ పిల్లలకు కూడ రావలెననే, ఆసక్తి గల సంపన్న శూద్ర కుటుంబాల పిల్లలను అగ్రవర్ణాల వారి పిల్లలతో కలిపి పై భారత, భర్తృహరి నీతులను బోధించేవారు. అంతేకాదు; ఆర్వేల అగ్ర కులాన్వయుడగు కంకంటి పాపరాజు, ఎప్పుడో పాతబడిపోయిన తిక్కన నిర్వచనోత్తర రామాయణం స్థానే, దేవతలకు, యజ్ఞ యాగాది క్రతువులకు హాని జేసే, రావణాసురుని చర్యలు, బాల్యమున ముని బ్రాహ్మణవ్యతిరేకిగా శ్రీ వున్న హనుమంతుని దేవతలు సరిదిద్దడం, శంబుకవధ మున్నగు బ్రాహ్మణాధిక్యతను వెల్లడించే ఉత్తర రామాయణాన్ని, నూతన ఫక్కీలో (కావ్య, ప్రబంధ శైలిలో) రచించినాడు. ఈ గ్రంథాన్ని గూడ వీధి బడులలో పకడ్బందీగా ప్రవేశ పెట్టడం జరిగింది.

గతంలో జైన, బౌద్ధ, మతాల తాకిడికి, దెబ్బతిన్న వర్ణ వ్యవస్థను, బలపర్చుకోడానికి, తిక్కన, నిర్వచనోత్తర రామాయణం రచించినాడు. భారతాంధ్రీకరణ చేసినాడు. గణపతి దేవుని కొలువులో జైనులతో వాదించి వారి తలలు గొట్టించడం కూడ జరిగినట్లు చరిత్ర కథనం.

వేమన అనంతరం ఉత్తర రామాయణ రచయిత కంకంటి పాపరాజు ప్రయత్నం గూడ అట్టిదే. వేమన పద్యాల కున్న ప్రాచుర్యం, అందులోని లోకోక్తుల వల్లనేనని పాపరాజు గారు గుర్తించిన మొదటి అంశం. "వార్త లేని కవిత్వంబు బోలె చెన్ను దరిగి" అన్న "ఉత్తర రామాయణం" లోని ఉపమానం ద్వారా ఇది స్పష్ట మౌతుంది. అందువల్లనే ఉత్తర _రామాయణంలో "దుర్బలస్య బలం రాజా" (బలహీనులకు రాజే బలం) అన్న సంస్కృత లోకోక్తులు, తెలుగులోకోక్తులు, ఇతర కావ్యాలకంటే కొంత ఎక్కువ. పాపరాజు మిత్రుడే పుష్పగిరి తిమ్మన; "పాయక పాక శాసనికి, భారత ఘోర రణంబు నందు, నారాయణునట్లు", నారాయభట్టు భారత రచనలో నన్నయకు తోడ్పడినాడు. అట్లే ఉత్తర రామాయణ రచనలో పుష్పగిరి తిమ్మన "...అని కిరీటికి శౌరి తోడైన యట్లు..." పాపరాజుకు తోడ్పడినాడు. భర్తృహరి సుభాషిత శతకానువాదకుల్లో ఈయన గూడ ఒకడు.

మహమ్మదీయ దండ యాత్రల ద్వారా పతనమై పోయిన దేవాలయాల దుస్థితీ, అగ్ర వర్ణాలను పరిహసించే వేమన, వీరబ్రహ్మం లాంటి తత్వవేత్తల ప్రభావంవల్ల, అగ్రవర్ణ

ఆధిక్యత పోయి నందుకు దుఃఖించే కూచిమంచి తిమ్మకవి తన కుక్కటేశ్వర శతకంలో "కాపు కవీశ్వరుల్ కంసాలి యోగులు...." అంటూ వాపోయినాడు.

ఆనాటి తెలుగునాటి గ్రామసీమలో వర్తక వర్గం (కోమట్లు) నిర్వహించే పాత్ర మొన్నటిదాకా ప్రధానంగా వడ్డీ వ్యాపారమే. సరకులు కొనుగోలు, అమ్మకము, కొలతలు, తూకాల్లో, రైతుల సరకుల ధరవరల్లో, ఎన్నో మోసాలు, ఫ్యూడల్ వర్గాల వెట్టి దోపిడి పైవన్నీ తోడై రైతుల కొంప లారి' పొయ్యేవి; కరువు కాటకాలొస్తే ఈ వడ్డీ వ్యాపార దోపిడి మరింత దారుణ మయ్యేది. అది వేమన పద్యాల్లో వ్యక్తమవుతుంది.

"కోమటి మది గోరు క్షామమే యెల్లడ..." "అప్పు చేయ రోత హరి హరాదులకైన, మొప్పెతోడ మైత్రి మొదలె రోత;

తప్పు బలుక రోత తాకట్టిడగ రోత,"

అంటూ "పైక మడిగినంత భగ్గున పడిచచ్చే" పిసిని గొట్టులైన సాహుకార్లు, వారు కోరినంత వడ్డీయిచ్చి రైతులు అప్పు చేయడం, వాటిని తీర్చడం సాధ్య పడక, భూములు, వస్తువులు తాకట్టు పెట్టడం చాల రోత అంటాడు. దీని కంటె,

"తనదు జన్మభూమి క్షామడాంబరమైన, బరగు దేశమునకు జరుగవలయు;

కొలనటెండి పోవ కొక్కెర లుండునా?"

అంటూ వలస వెళ్ళియైనా సరే, కష్టించి సంపాదించుకోవలె ననే, ఇంకొక కొత్త సూక్తిని గూడ వేమన ప్రతిపాదించినాడు.

"నీతి జ్యోతి లేక - నిర్మలంబగు నేది?

ఎట్లు గలుగు పరమ దెంతయైన;

ధనము గలిగియున్న దైవంబు రాదయా..."

అంటూ ధన సంపద కన్న నీతి సంపద గొప్పద కొనియాడినాడు. అందుకే-

"నీతి తెలియ జెప్ప - నిజముగ వేమన,

పాతకముల నెల్ల బార బట్టి,

లోతు తత్వమరసి - లోకులకును జెప్పె !"

అంటూ వేమన నీతుల లోతుపాతు లరసిన ప్రజలు, భారతం, భర్తృహరి

కంటే, వేమన నీతులేగొప్పవని కొనియాడినారు.

నీతుల

దారుణ దుర్నీతి, దమన నీతి, దుష్ట నిష్టలకు, మానసిక రుగ్మతలకు, కల్లా కపటం, మాయా మత్సరాలకు, బలియైపోతున్న నేటి సమాజానికి, నాటి వేమన నీతి బోధనలు సూటియైన సూది మందుగా ఉపయోగిస్తాయని భావిద్దాం.

విగ్రహారాధన

"తోలు కడుపులోన దొడ్డవాడుండగ,

రాతి గుళ్ళ కేల రాశిపోయ;

రాయి దేవుడైన రాసులు మ్రింగదా

“రాతి బొమ్మల కేల రంగైన వలువలు, గుళ్ళు గోపురాలు కుంభములును;

కూడు గుడ్డ తాను గోరునా దేవుండు?

"రాయిరూపు జేసి రాజులు మ్రొక్కింప

వన్నె కెక్కునటనె వైభవంబు;

కర్త ఎవ్వడనుచు కానరు మూర్ఖులు

“రాయియయ్యె దైవ రాయడు భువిలోన, భక్తి మ్రొక్కువారు బండలె కద; దేవు నంత వారు భావింప భక్తులా?"

“ఒక్క ప్రొద్దులున్న నూర పండై పుట్టు, పృథివి దపము సేయ పేద యగును;

నిగిడి శిలకు మ్రొక్క నిర్జీవు లవుదురు !"

ఈ విధంగా జంకు గొంకు లేకుండా, విగ్రహారాధనను నిశితంగా విమర్శించే పద్యాలు వేమన సాహిత్యంలో కో కొల్లలు.

తెలుగుదేశంలో, విగ్రహారాధనకు వ్యతిరేకముగా, బలమైన ప్రజా అభిప్రాయాన్ని రూపొందించడంలో, వేమన పద్యాలకు గల పాత్ర అసాధారణమైంది. "రాళ్ళు దేవతలైతే రాసులు మ్రింగవా” అన్న వేమన నుడి తెలుగునాట నానుడిగా మారింది. వేమన కాలములో ప్రజలు తిండి గుడ్డకు మొగం వాచి ఒక ప్రక్క "అన్నమో రామచంద్రా” అంటూ వుంటే, రాతి బొమ్మలైన విగ్రహాలకు గుళ్ళు, గోపురాలూ, కుంభాలూ పోయడం దేనికి? ఆ విగ్రహం దేవుడే అయితే కూడు గుడ్డ కోరడు గదా !" అంటాడు.

వేమన దృష్టిలో దేవుడు సమస్తము ఇచ్చువాడు (విశ్వదాభి రాముడు). “యదా దేవ స్తధా భక్తిః" అన్నట్లు రాయి దేవుడైతే భక్తులు బండరాళ్ళు. రాళ్ళకు మహిమ కల్పించడానికి రాజులతో విగ్రహాలను మ్రొక్కించడం, వాళ్ళతో అగ్రహారాలు దానాలు పొందడం, అగ్రజన్మల స్వార్థానికి నిదర్శనం. రాజులు ప్రజల డబ్బు, శ్రమ, కాజెయ్యడానికి దేవాలయాలే సాధనాలు. గుళ్ళు, అగ్రహారాలు, రైతులు, గణికులు (కాపులు, కరణాలు)

శిల్పుల పెట్టి చాకిరి వల్ల నిర్మింపబడినవి. వాటిపై రాజుల కీర్తి ప్రతిష్టలూ, వాటిని వ్రాసిన పండితుల పేర్లూ చెక్కబడేవి. కష్టమొకరిది. ఫలిత మింకొకరిది.

“కాపులు, కరణాలు కంసాలి భక్తులు,

కట్టకడ వరకును కష్ట పడగ;

బరగి, గురములన్ని బాపలకే దక్కు

(గురము=అనగా గృహము)

అందుచే వేమన “శిలను మ్రొక్కుటకంటె శిల్పి మ్రొక్కుట మేలు" అంటూ దేవాలయాలపై, అపురూప కళాఖండాలను సృష్టించిన శిల్పులను గొప్పగా కీర్తించి గుర్తింప జేసినాడు.

ఈ విగ్రహారాధన ఫలితంగా సంఘంలో మూఢ నమ్మకాలు వ్యాపింప జేయ్యడం, స్వార్థ పరులు పరుల సొమ్ము కాజెయ్యడం, విరామం లేకుండా ఒక వైపు జరిగిపోతుంటే పురాణాల్లోని అసంఖ్యాక దేవతలే గాక, కుల దేవతలూ, గ్రామదేవతలూ, స్థల దేవతలూ తామర తంపరగా వృద్ధిచెంది తలకొక దేవుడిగా ప్రజల్లో చీలిక లేర్పడినవి.

అగ్రవర్ణాలు, రాజులు, మంత్రులు దేవాలయాల నిర్మాణాల్లో, దానాల్లో, పూజల్లో, ప్రజలను "నిలువు దోపిడి" చేసి తాము చేసిన దానాలు, దాన శాసనాలుగా చెక్కించుకొని తాము తమ పాపాలను కడిగి వేసికొన్నట్లు ఆత్మసంతృప్తి చెందేవాళ్ళు. అమాయక ప్రజల్లో తమ యెడల భక్తి భావం ఏర్పడేట్లు చేసుకొని ఆనందించేవారు.

కానీ కాలక్రమేణా చరిత్రలో "రాళ్లనమ్మి యున్న రాజాధిరాజులు" వారి రాజ్యాలూ, మహమ్మదీయ నవాబుల దాడుల్లో కుప్పకూలి పోవడం, విగ్రహాలు ప్రజల కండ్లముందరే ధ్వంసమై విగ్రహ విధ్వంసకులు ప్రభువులు కావడం, ప్రజల్లో విగ్రహా రాధన యెడల విశ్వాసం

సడలడానికి దోహదం చేసినాయి.

“చదివినయ్యకన్న చాకలయ్యే మేలు, గృహము వేల్పుకన్న గేదె మేలు; బాపనయ్యకన్న బైనీడు మేలయా !"

“చదివి నతనికన్న చాకలియే మేలు, కులము వేల్పుకన్న కుక్క మేలు;

సకల సురులకన్న జార భామిని మేలు !"

చదివినయ్యలు అనగా ఇల వేల్పుల భూసురుల, ఆచార్యుల కంటే చాకలియే నయం. ఇల వేల్పులు ప్రజల అజ్ఞానాన్ని పోగొట్టలేరు. వీరి కంటే గుడ్డల మురికి నైనా పోగొట్టే చాకలే

నయం :-

"చాకి కోక లుతికి చీకాకు పడ జేసి,

..... !

మైల దీసి లెస్స మడిచి నట్లు"... .

ఇంటిలో బొమ్మలు పెట్టుకొని పూజిస్తే స్వర్గంలో కామధేనువు లభిస్తుందో లేదో ఎవరు చూచినారు? ఇంటిలో గేదె చక్కగా పాలిస్తుంది. అందుకే "ఇంటి దేవర కంటే కుంటి కుక్కేనయం." స్వర్గంలో రంభా సంభోగం లభిస్తుందో లేదో గాని అప్సరసల కంటే, "వావి వరుసలు లేనివాడవదినలు (వారకాంతలు) మేలు. సకల సురుల కంటే జార కాంతలు నయం, మహమ్మదీయుల దాడిలో తమను తామే రక్షించుకో లేని, తరతరాలుగా కుల

దేవతలుగా పూజిస్తున్న దొడ్డ దేవతలకంటే కుక్కలే నయం. అంటూ ప్రజల అనుభవాలూ, వారి లోకోక్తులూ, తన సూక్తులూ జోడించి గ్రామీణ ప్రజలొ అపూర్వ చైతన్యం కలిగించినాడు.

"చిల్లర రాళ్ళకు మ్రొక్కుచు నుంటే చిత్తము చెడురా ఒరే ఒరే" అంటూ వీరబ్రహ్మం, సిద్ధయ్య వంటి యోగులు, శతక కర్తలు, దేవుళ్ళపైన అగ్రకులాలపైన వారు సృష్టించిన దాడి చెయ్యడం, వాటిలోని కుళ్ళునూ, ధాంభికా చారాలనూ "మేడి పండును" పొట్ట విప్పి చూపినట్లు చూపినారు.

పురాణాలపైన దాడి

విగ్రహారాధనను, ఏకేశ్వరోపాసనము బోధించే ఇస్లాం మత రహస్యం కూడ వేమన్నకు

కరతలామలకమే. అందుకే -

"ఱెక్క మెత్తి చెప్పు, మొక్కడే దేవుండు" అంటూ దేవుడొక్కడేనని ప్రచారం చేసినాడు. వేమన్న కంటే తాత్విక చింతనలో తక్కువైన వేదాంతులు, శతక కవులు, విగ్రహారాధన విమర్శకు మాత్రమే పరిమిత మైనారు.

ఆంధ్రలో సుప్రసిద్ధ ఆర్య సమాజికులైన ఆదిపూడి సోమనాధరావుగారు,

"తత్వంబు కందగీతము లందు చెప్పిన

అఖిలోప యోగి వేమన్న యోగి"

అంటూ, తమ "సర్వమాన్య" శతకంలో కొనియాడినారు.

కం॥ "పడి పడి మ్రొక్కగ నేటికి,

గుడి లోపల కఠినశిలల, గుణములు చెడునా,

గుడి దేహ "మాత్మ దేవుడు"

చెడు రాళ్ళకు వట్టి పూజ సేయకు వేమా !"

అన్న వేమన తత్వం ఆర్యసమాజికులపై మంచి ప్రభావాన్ని కలుగ జేసింది. వీరేశలింగం గారు వేమన ప్రస్తావన తేలేదు. అయినా వారి మరణ సమయంలో, వారిని ఒడిలో పెట్టుకొని,

శుశ్రూష చేసిన, సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులగు, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు గారు, వేమన చరిత్రను రచించి తొలిసారిగా ఆధునిక యుగంలో తెలుగు ప్రజలకు వేమన్నను పరిచయం చేసారు. పంతులుగారి కుడి భుజమైన సుప్రసిద్ధ బ్రహ్మ సమాజికులు, శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు, రాళ్ళపల్లి వారిచే వేమనపై ఉపన్యాసాలిప్పించి, వేమన భావాలను, ఉదార దృష్టితో, పరిశీలించే అవకాశము కల్గించినారు. శ్రీవారి శిష్యులు, ప్రసిద్ధ కవులు ఆయన చిలకమర్తి వారు వేమన పద్యాలు, కావ్యాల ప్రబంధాల కంటే ఎన్నో రెట్లు మిన్నయని ప్రస్తుతించినాడు.

తీర్థయాత్రలు - వేమన

"తిరుపతికిని బోవ తురక దాసరిగాడు,

కాశికేగ పంది గజము గాదు;

కుక్క సింహ మగునె గోదావరికి బోవ?"

ముస్లిములు తిరుపతికి వెళ్ళినంత మాత్రాన దాసరులుగా మారరు. కాశికి పోయినా పంది ఏనుగు కాలేదు. గోదావరిలో మునిగినా కుక్క సింహము కాదు గదా!

ఒకే ఒక పద్యంలో పుణ్యతీర్థాలు, పుణ్య క్షేత్రాలు, పుణ్యనదులు అనే మూడింటిని మూడు పాదాల్లో పొదిగి వీటి సందర్శనం వల్ల ఫలం శూన్యమని తేల్చినాడు వేమన! ఈ చిన్న పద్యంలోని అక్షర గాంభీర్యము, కవితా శిల్పము, మాటల పొదుపు పొందిక తారా పథాన్నందుకోవడం గమనార్హం!

"నీళ్ళ మునుగ నేల? నిధుల మెట్టగ మొనసి తీర్థములకు మ్రొక్క నేల?

నేల?

కపట కల్మషములు కడుపులో నుండంగ"....

పుణ్య నదీ నదాల్లో మునిగినా, నిధులు (పుణ్య క్షేత్రాలు) సందర్శించినా, తీర్థాలలోని దేవుళ్ళకు మ్రొక్కినా పాపాలు పోవు. ఫలితాలు రావు. కపట కల్మషములు కడుపులో పెట్టుకొని ఎన్ని తీర్థయాత్రలు సేవించినా ఫలితం శూన్యం. "చేసిన పాపం గోచిలో పెట్టుక కాశికి పోతే ఫలమేముంది," అన్న లోకోక్తి ఇక్కడ జ్ఞప్తికి వస్తుంది.

"భూములందు కొన్ని పుణ్య భూములటండ్రు, బుద్ధిలేదె! యదియు భూమి గాదె;

పుణ్యమనగ నేమి పురుషుని కర్మమే".

రాయలసీమ వాడుక భాషలో "నిధి" అనగా పుణ్యక్షేత్రము. ఈ పదానికి ఇతర ప్రాంతాల వారి అర్థం "నిక్షేపం" అని. రాయలసీమ వాసులు కానట్టి. సి.పి; బ్రౌను గాని, శ్రీ ఆరుద్ర గాని పై విధంగా సరియగు వివరణ యివ్వలేదు.

అట్లే శ్రీశైల క్షేత్రాన్ని "పర్వత మని" ("ఆరుతలింగముండ నది యెరుంగక లేక పర్వతంబు బోవు బావిసీడు...") త్రోయుటకు "దొబ్బడ మని", (దొబ్బనేర్చు కుక్క దొంతులు జేర్చునా...), "తోటకూరకైన... తవుడు కైన తాలు తుప్పకైన..." - "తవుడు" రాయలసీమ భాష. ఇతర ప్రాంతాల వారు "వూక" అంటారు. ఇట్టి ప్రయోగాలు పరిశీలించినపుడు వేమన రాయలసీమ నాడేనని నిక్కచ్చిగా నిర్ధారణ చేయవచ్చు.

అనేక గ్రంథాల సముదాయంలో తేల్చి చెప్పబడిన సత్యం ఒకటే. 'పరోప కారాయ పుణ్యాయ, పాపాయ పరపీడనమ్" అని. "పుణ్యమంటే ఇతరులకు మేలు చేయడం పరులకు హాని చెయ్యడమే పాపం." పుణ్యమనేది పురుషుని పరోపకార బుద్ధిపై ఆధారపడిన చరణ. కాబట్టి పుణ్యమంటే పురుషుని కర్మమే. అట్లే భూమండల మంతా ఒక్కటే. అందులో కొన్నిపుణ్య భూములున్నాయనడం బుద్ధి తక్కువ," అని నొక్కి వక్కాణిస్తాడు. "పురుషులందు, కొన్ని పుణ్య భూము లటండ్రు, నందు గల్గు దేవుడిందు లేడె?;

సత్కార్యా

ఇందు నందు గలడు హృదయంబు లెస్సైన."

పుణ్య క్షేత్రాలల్లో ప్రతిష్ఠింప బడిన దేవుళ్ళ దర్శనం ద్వారా మోక్షం లభిస్తుంది కాబట్టి కొన్ని పుణ్య భూములున్నాయని కొందరి వాదం. కాని దేవు డంతటా వున్నాడు. చిత్తశుద్ధి వుంటే దేవుణ్ణి ఎక్కడైనా దర్శించవచ్చు. మనశ్శుద్ధి లేకుండా ఎక్కడికి వెళ్ళినా ఫలమేముంది? "కాశికి చను వాని కర్మ మేమన వచ్చు, చావ హేతువుండి చచ్చె నేని;

మనసు కాశి చేరు మరి ముక్తి లేదురా !"

ఆ కాలంలో కాశీ త్వరగా చేరడానికి రైళ్ళు, బస్సులు మున్నగు సత్వర ప్రయాణ సాధనాలు లేవు. కాబట్టి కాలినడకనే వెళ్ళవలసి వుండేది. అందుచే ఆ కాలంలో కాశీ చేరడానికి చాల కాలం పట్టేది. "కాశికి పోయిన వాడు కాటికి పోయినవాడు ఒకటే" అనే లోకోక్తి ఏర్పడింది. కాశీకి వెళ్ళే ఒక యాత్రికుడు ఏదో కారణం వల్ల మార్గ మధ్యంలోనే మరణిస్తాడను కుందాం; అట్టి యాత్రికుడు "కాశీ చేరలేక పోయినానే" అనే దిగులుతో కాశీ మీది ధ్యాసతోనే, చస్తాడు. మనస్సు మాత్రం కాశీ ధ్యాసతో కాశి చేరుతుంది. కాని కాశీ తీరములో మునిగి తరించడానికి దేహ మేది ? మరి ముక్తి ఎట్లా లభిస్తుంది ? అని ప్రశ్నిస్తాడు వేమన!

ఈనాడు సత్వర ప్రయాణ సాధనాలు పెరిగినవి. ఆనాటి కంటే జనాభా కూడా ఎన్నో రెట్లు పెరిగినది. పుణ్య నదీ నదాల్లో స్నానాలు చేసి పాపాలు కడిగి వేసుకోవాలన్న మన 'పుణ్యభూమిలో' కోట్ల మంది ప్రతి ఏటా పుణ్యక్షేత్రాలకు చేరుకుంటూ వుంటారు. కాని

కొందరు తిరిగి రారు!

ఉదా॥ హరిద్వారం, అలహాబాదుల్లో జరిగే కుంభమేళావంటి ఉత్సవాల 'కుంభ కోణాలకు' హాజరైన జనం అగచాట్లు చూడండి.

1796 సం॥రంలో పవిత్ర స్నానాల సందర్భములో త్రొక్కిసలాటలో 2000 మందీ, 1819 లో 430 మంది మరణించి 'స్వర్గస్థు' లైనారట!

ఇక ఈ 20వ శతాబ్దంలో 1936లో 36 మంది ఇట్టి త్రొక్కిస లాటల్లో తుక్కై మొత్తంగా కట్ట గట్టుకొని 'కాలగర్భంలో' కలిసి పోయినారట!

1954 లో అలహాబాదు కుంభమేళాలో ఇట్టి త్రొక్కిసలాటల్లో 'బొందితో కైలాసం పోయినవాళ్ళు' 500 మంది అనేది శవాలు గుర్తింపు. ఇక అత్తా పత్తా లేకుండా పోయిన వాళ్ళు 3000 మంది అట! ఇక ఇటీవలి దుర్ఘటన వినండి! 1986 ఏప్రిల్ ఉదయం 6-10 గంటలకు జ్యోతిష్కులతో నిర్ణయింపబడిన సకాల సుమూహూర్తంలో మహా కుంభమేళా పవిత్ర స్నానాలకు వచ్చిన లక్షలాది ప్రజల్లో 50 మంది గంగాభవానికి తమ ప్రాణా కోట్లు లర్పించుకున్నారు. ఈ కుంభమేళా ఏర్పాట్లు చెయ్యడానికి ప్రభుత్వ ధనం 13 ఖర్చయిందట! (ఆధారం - "సన్డే" ప్రసిద్ధ ఇంగ్లీషు వార పత్రిక-ఏప్రిల్ 1987)

"మక్కకు

పోనేల ? మరి తిరిగి రానేల?,

ఏకమైన కర్త ఎందులేడు;

అన్నింట పరిపూర్ణుడల్లా. మహమ్మదు...."

ఇస్లాం మతానుసారం అల్లా అంతటా వున్నాడు. మక్కాలో మాత్రమే వున్నాడనుకొని మక్కాకుపోయి తిరిగి రావడమెందుకు? అంటూ మహమ్మదీయులకు గూడ మక్కా యాత్రలు నిరర్థక మని బోధిస్తాడు. "ఏకమైన కర్త" అన్న పదములో ఏకేశ్వరో పాసకులైన ముస్లింలకు మక్కా యాత్రలు ఎంత అర్థరహితమో ధ్వని రూపంలో నిరూపించాడు.

మనదేశంలో ఈ యాత్రా కేంద్రాలు రక్తపాతాలకు, దోపిడీ దౌర్జన్యాలకు, అవినీతికి, మత కలహాలకు కేంద్రాలుగా మారే ప్రమాదం పొడ సూపుతూ వుంది.

రామ జన్మ భూమి-బాబిరి మసీదుల తగాదా హిందూ-ముస్లిం మతాల తగాదాగామారుతూ రావణాసురుని కాష్ఠంగా రగులుతూ వుంది.

పవిత్ర సిక్కు మత కేంద్రం అమృతసర్; ఇక్కడి అతి పవిత్ర మగు స్వర్ణదేవాలయం కుటిల మతోన్మాదుల ఆయుధాలు, మందుగుండు పాతర్ల కొఠారుగా, అవినీతి అఘాయిత్యాల కేంద్రంగా మారి అమాయిక ప్రజల ప్రాణాలు బలిగొంటూ. దేశ సమగ్రతకే భంగం కలిగించే స్థితికి దిగజారిన అంశం, జగమెరిగిన సత్యం!

చిరకాలంగా మత సామరస్యానికి పేరొందిన హైద్రాబాదు నగరం గతంలో గణపతి ఉత్సవాల సందర్భంగా, మత కల్లోలాలు చెలరేగి, కొందరు అమాయిక ప్రజల ప్రాణాలు బలియైనాయి. మత సఖ్యతకు పేరెన్నిక గన్న తెలుగు జాతి ప్రతిష్ఠకే ఈ మత కలహాలు

మాయని మచ్చ తెచ్చి పెట్టినవి. ఇట్టి సందర్భములో "కురచ వేలు (గణపతి) కన్న కుక్కమేలు" అన్న వేమన్న వాక్యం సార్ధకం చేయబడింది అంటే తప్పుగాదు !

"కాశి బోదు ననుచు కడ గట్టగా

వాసి తీర్థములకు వగవ నేల ?;

నేల?

దోసకారి కెట్లు దొరుకునురా ముక్తి"

ఈనాడు పాప పంకిలాలుగా, యుద్ధ భూములుగా తయారై, ప్రజలను బహు విధ దోస మోసాలకు గురిజేసే ఈ యాత్రాస్థలాల సందర్శనాలవల్ల, ముక్తి లేదని, రాదని నిర్ధారణకు రాక తప్పదు! ఈ పరిస్థితులలో వేమన పై అభిప్రాయాలు ఈనాటికి స్మరింప దగిన సత్యవాక్కు అనడంలో సందేహం లేదు!

మూఢాచారాలు - అంధవిశ్వాసాలు

యజ్ఞయాగాదుల లోని జంతు బలులు, శ్రాద్ధాలు, మున్నగు వైదిక మూఢాచారాలను ఖండించి సమాజాన్ని సంస్కరింప దలచు కొన్న రెండవ బుద్ధుడు వేమన.

యజ్ఞాలలో జంతు హింసను ఖండిస్తూ :-

"పేరు సోమయాజి పెనుసింహ బలుడయా,

మేకపోతు బట్టి మెడలు విరచు;

జీవ హింసకులకు జిక్కునా మోక్షంబు?

“సోమయాజి ననుచు సొంపైన శాలువల్, మకర కుండలములు మనసు దీర;

తాధరించు మనకు తానేమి లాభించు?”

యజ్ఞాల వల్ల మోక్షం రాదని, సోమయాజుల వేష, భూషణాల వల్ల మనకేమి ఉపయోగం లేదని వివరిస్తాడు.

ఈ యజ్ఞాలు పూర్వం శ్రీరాముడు, ధర్మరాజుల వారు, చేసినారనే వాదనను పురాణాల్లోని మర్మాలను ఎత్తి చూపి పరిహసిస్తాడు.

“ఆలి రంకు దెలుప నఖిల యజ్ఞంబులు,

తల్లి రంకు దెలుప తద్ధినాలు.....

రావణుని లంకలో చాలకాలం వున్నందుకు, సీతమ్మపై ఒక చాకలివాడు నిందవేస్తే, శ్రీరాముడు సీతమ్మను అరణ్యానికి పంపిస్తాడు. రావణ బ్రహ్మను చంపిన పాపం పోవడానికి అశ్వమేధయాగం చేస్తాడు. ఆ సమయంలో అడవిలోని సీతమ్మకు బదులు, బంగారంతో చేసిన సీతా విగ్రహాన్ని ప్రక్కలో పెట్టుకొని ఆ యజ్ఞం చేస్తాడు. దీనివల్ల సీతాదేవిని ఎందుకు అడవిలో విడిచిందీ లోకానికి తెలియలేదా? "ఆలి రంకు" తెలుపడానికేనా ఈ యజ్ఞాలు?

ఆ పాండురాజు నియోగంలో, యమ, వాయు, ఇంద్ర, అశ్వినుల వల్ల కుంతికి, మాద్రికి జన్మించిన వారు పాండవులు; నియోగ పద్ధతి వైదిక, పురాణ శాస్త్ర బద్ధము. కాబట్టి వారికిచ్చే పిండ ప్రదానము పాండు రాజుకే చెందుతుంది. "ఏ మందలో కట్టినా, మన మందలో ఈనితే సరి," అన్న సామెత భారతంలోని ఈ నియోగ పద్ధతిపై గ్రామీణుల విమర్శ కావచ్చు. కాని సూర్యుని వలన జన్మించిన కర్ణుని జన్మ రహస్యం ధర్మ రాజుకు

తెలియదు. యుద్ధానంతరం పాండురాజు శ్రాద్ధ సమయంలో, కుంతీదేవి పాత రంకు బయటపడి, కర్ణుడామె పుత్రుడనీ, తమకు అగ్రజుడనీ, తెలిసి ధర్మరాజు శోకిస్తాడు. లోక మాతయైన సీతకు, పాండవుల తల్లియైన వీరమాత కుంతీదేవికి యజ్ఞ, శ్రాద్ధాల వల్లనే అవమానాలు కలిగినవి. రామునికి, ధర్మరాజుకు వీటివల్ల దుఃఖమే గాని సుఖం కలుగలేదు. వీటి వల మేలు లేదనేది పై పద్యంలో ధ్వని రూపంగా స్ఫురిస్తుంది.

ఆంధ్ర దేశంలో వీర శైవులు గూడ ఈ యజ్ఞయాగాది వైదిక కర్మకాండను తీవ్రంగా ఖండించినారు. పాల్కురికి సోమన తన బసవ పురాణంలో, "కెరలుచు గోహత్య చేసిన ఖలులు" అంటూ గోమేధంలో గోహత్య చేసే పాపాత్ములుగా, విప్రులను తిట్టి పోసినాడు. శైవుడూ, మహా కవీ, "శృంగార రస సనాధుడై"న శ్రీనాధుడు, అశ్వమేధ యాగంలో జరిగే క్రతు కర్మలను గురించి శృంగార నైషధంలో :-

"యజమాని ప్రమదా వికస్వర భగన్య స్తాశ్వ దీర్ఘస్మర

ధ్వజ దండంబగు నశ్వ మేధ మఖ తంత్రంబున్ నిరీక్షించుచున్"

అని సంస్కృత సమాసంలో చెప్పినాడు. దాని అర్థమిది -

యజమాన = అశ్వమేధ యజ్ఞం చేస్తున్న అతని యొక్క, ప్రమదా = భార్య యొక్క, భగ = యోని యందు, న్యస్త ఉంచబడిన, అశ్వ = గుర్రము యొక్క

దీర్ఘ = పొడవైన, స్మరధ్వజ దండంబు = పురుషావయవము

గలదియగు, అశ్వమేధ మఖ = అశ్వమేధమను యజ్ఞ మందలి, తంత్రంబున్ = కార్యక్రమాన్ని, నిరీక్షించుచున్ = చూచుచున్.

ఈ అశ్వమేధ యాగంలో చదివే మంత్రాల వివరణ పెండ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రిగారి "మహాభారత విమర్శనము" అనే గ్రంథంలో ఇవ్వబడింది.

శివుడు దక్షుని యజ్ఞం విధ్వంసం గావించిన దేవుడు. కాబట్టి యాగ పూజకు అర్హుడు గాడు. అందుకే శైవులను గూడ వైదికులు "పాషండులు" అన్నారు. ఈ కసి దీర్చుకోవడానికా,

అన్నట్లు శ్రీనాథుడు, తన హరవిలాసములో దారుకావనంలో వైదిక ఋషులకు, శివుని లింగం ద్వారా ఘోరమైన అవమానాలను రోత పుట్టించేంత బండగా చిత్రించి వర్ణించినాడు! పౌండరీక యజ్ఞం ఇంద్రియ లోలత్వాన్ని అశ్వమేధం కంటే ఎక్కువగా ప్రతిబింబించింది.

“లంజ కొరకు మేక నంజుడు తినసాగె,

యజ్ఞ మెల్ల కామ యజ్ఞ మాయె;

మొదట సోమయాజి తుద కామయాజిరా”

అంటూ, వేమన ఇట్టి యజ్ఞ యాగాదుల్లో సురాపానం, మాంసభక్షణ, కామ క్రీడలు, చోటు చేసుకొన్నట్లు సూచిస్తాడు. "వైదిక యుగంలో కూడ వాజపేయము, శ్రాత్రామణి, సోమయాగం మొదలైన యజ్ఞాలలో సురాపానం చేస్తారు. తద్దినాలలో విధిగా మాంసం వుండాలని, మనుధర్మ శాస్త్రం చెపుతుంది” (“వేమన్న వేదం” అన్న ఆరుద్ర గారి పుస్తకం నుండి.)

పౌండరీక యజ్ఞం చేసిన వారికి స్వర్గంలో రంభా సంభోగం లభిస్తుందట! కంకంటి పాపరాజుగారి ఉత్తర రామాయణంలో "పౌండరీక నిరూడిబరగు వారికి కదా" నీ పొందు లభిస్తుందని రంభతో రావణుడన్నట్లు వ్రాయ బడింది. ఈ యజ్ఞంలోని అసభ్య కర్మకాండ, "దేవాలయంలో బూతు బొమ్మ లెందుకు?" అనే తాపీ ధర్మారావుగారి పుస్తకంలో కొంత వివరింప బడింది. వేమన ఈ యజ్ఞాన్ని "యోని గడుగు నీళ్ళను” పవిత్రంగా భావించే నీచ ప్రక్రియగా వర్ణించినాడు. ఈ దురాచారాలను సోమనాథ, శ్రీనాథుల కంటే, వేమన ఎంతో మట్టు మర్యాదలతో ఖండించినాడు. ఈ కార్య కలాపాలను వేమన బుద్ధుని మాదిరి కరుణా

దృక్పథంతోను, నీతి బద్ధమైన సంఘ సంస్కార భావనతోను, ఖండించినాడనేది అర్థమవుతుంది. జంతు బలుల ద్వారా మోక్షం లభిస్తుందనేది, యజ్ఞాలలోని కర్మకాండకు మూలం. ఇదే కడకు నరమేధం (నరబలి) ఘోరదురాచారాలకి దారి తీసింది. (శునశ్శేపుని కథ - రామాయణములో)

స్వర్గంలో వున్న పితృదేవతల సంతృప్తి కోసం, పిండాలు పెట్టడంపై రామాయణ కాలం నుండి విమర్శ వుంది. వాల్మీకి రామాయణంలో జాబాలి అనే ఋషి, శ్రాద్ధాలు చేయడం అవివేకమని రామునితో వాదిస్తాడు.

“ఒక్కడు కూడుదిన్న మరియొక్కని పొట్టయు నిండునంట హా! యెక్కడి మాట? లట్లయిన ఇంటను శ్రాద్ధము బెట్ట నెవ్వరేన్, మక్కువ బాటసారికిని మార్గము నందుదరంబు నిండునే? టక్కులు గాక నైజ మనుటల్ మతి మంతులు విశ్వసింతురే?”

(యథామూలాను వాదమైన వావిలి కొలను సుబ్బారావు గారి ఆంధ్ర వాల్మీకి రామాయణము)

ఇందుకు రాముని సమాధానం తిట్లూ, తిరస్కారం మాత్రమే! ఉత్తర రామాయణంలో మరుత్తుడనే రాజు, సంవర్తుడనే ఋషి ఆధ్వర్యంలో యజ్ఞం చేస్తూ వుంటాడు. అష్టదిక్పాలకు లైన ఇంద్రాది దేవతలు ఆ యజ్ఞానికి వస్తారు. రావణుడా యజ్ఞాన్ని తన

రాక్షస సైన్యంతో వచ్చి నాశనం చేస్తాడు. దేవత లందరు భయపడి పశు, పక్షి, క్రిమి, కీటకాది రూపాలతో దాగి ప్రాణాలు రక్షించుకుంటారు. అప్పుడు యముడు కాకి రూపం ధరిస్తాడు. పితృ దేవతలకు ప్రభువు యముడు. కాబట్టి పితరులకు పెట్టే పిండాలు కాకులకు వెయ్యడం ఆచారం. ఈ కాకమ్మ కట్టు కథను వేమన హేతువాద దృష్టితో ఈ విధంగా ఖండిస్తాడు:

"కాకి పక్షు లందు కడు హీన మందురు,

కాకి పెండ్లి నెవరు కనరు భువిని;

కాకి కన్న ముంచి కాళ్ళకు మ్రొక్కేరు"

కాకి పక్షులలో హీనమైనదిగా భావిస్తారు, "కాకి కూటమి" చూస్తే మద మూర్ఛవాయువు వస్తుందనీ, చస్తారనీ ఒక మూఢ నమ్మకంతో దాన్ని చూడను కూడా చూడరు. కాని అదే కాకికి, శ్రాద్ధ సమయంలో అన్నం ముందు పెట్టి కాళ్ళకు మ్రొక్కుతారే! ఇది ఎంత విడ్డూరము! అని ప్రజల మూఢాచారాల లోని వైరుధ్యాన్ని ఎత్తి చూపుతాడు.

"పిండములను జేసి పితరుల దల పోసి, కాకులను బెట్టు గార్డె లార! పియ్యి తినెడు కాకి పితరు డెట్లాయెరా!"

ఈ విమర్శ పైకి కఠినంగా కన్పించవచ్చు. ఇట్టి మూఢ నమ్మకాలు మానవుని వివేకాన్ని ఏడు నిలువుల లోతున పూడ్చి, సాంప్రదాయ సంకెళ్లలో బంధించి వేస్తాయి. ఈ మూఢాచారమే కడకు చచ్చి పరలోకం వెళ్లే భర్త వెంట, సజీవమైన భార్యను కాల్చి చంపే "సహగమనానికి" మూలమైంది (భారతంలో పాండురాజుతో పాటు ఆయన రెండవ భార్య సహగమనం చేస్తుంది).

బౌద్ధ, చార్వాకుల అనంతరం, మృతులైన పితరులకు, పిండాలు పెట్టడం దండుగని చాటి, విప్పి, తిట్టి చెప్పిన వాడు వేమనయే. అనంతర కాలంలో "బ్రతికిన పితరులకు అన్నం పెట్టక పోయినా, చచ్చిన తరువాత సమాధి కట్టినాడన్న" సామేత సమాజ పరం కావడం ఈ శ్రాద్ధాలు తప్పని ప్రచారం సాగించిన వారిలో ఆర్య సమాజికులు ముఖ్యులు.

క్రతు కర్మలను, శ్రాద్ధాలను నిర్వహించే బ్రాహ్మణులకు అగ్రహారాలు, భూరి దక్షిణలు, పూర్వం నుండి రాజులవల్ల లభించేవి. క్రతువుల్లో, బ్రాహ్మణులు, రాజులు, ధనిక వర్తకులు పాల్గొంచే జాతరలు గ్రామీణులు చేస్తారు. వీటిని గూడ వేమన ఖండిస్తాడు. పశువులకో మనుషులకో అంటు జాడ్యాలు ప్రబలినప్పుడు ఇవి చేస్తారు.

"దొమ్మ మాయు కొరకు నమ్మవారికి వేట,

లిమ్మటం ద్రిదేమి దొమ్మ తెగులో;

అమ్మవారి పేర నందరు దినుటకా ?"

అని ప్రశ్నిస్తాడు పాల పక్షి శకునాన్ని నమ్మే అంధ విశ్వాసాన్ని గూడ-

“పాల పక్షి శకున ఫలమిచ్చు నందురు,

పాల పక్షి కేమి ఫలము దెలియు;

తనదు మేలు కీడు తనలోనే యుండంగ”

అంటూ నిరసిస్తాడు.

“బల్లి పలుకులు విని ప్రజలెల్ల తమ పనుల్,

సఫలములగు నని సంతసించి;

కాని పనులకు తమ కర్మ మటందురు”

మూర్ఖులు తమ ప్రయత్నం చేయక బల్లి పలుకుల వలన ఫలాన్ని నిర్ణయిస్తారు. సనులు చెడిపోతే తమ కర్మ అనుకుంటారు.

"శకునములను మంచి సాముద్రికములను కనిన వార లెవరు కలియుగమున? మేలుకో కీడుకో మేలిమి జూపును,

కూర్చ గలుగుచోట గురుతు వేమ!"

గురిగా చెప్పే సాముద్రికము, శకున శాస్త్రము లోకములో చూచిన వారెవ్వరు? మేలో, కీడో, ఏదో ఒకటి అరా, గుర్తుకు వస్తే దాన్నే పట్టుకొని వ్రేలాడుతారు.

“ఆది, సోమ, భౌమ, లల బుధ, నిర్జర,

గురుల, శుక్ర, శనుల గుర్తు గాగ;

నేడు దినములయ్యె నిల నొక్క దివసమే,”

ఏడు వారాలు ఏడు గ్రహాల పేర్లకు గుర్తు. వారములోని అన్ని దినాలు సమానమే (ఒకటి మంచి దినము, ఒకటి చెడ్డ దినము అనేవి లేవని దీని అర్థం)

“న్యాయ శాస్త్రమరయ నన్యాయ మొనరించు, ధర్మ శాస్త్ర మొసగు దుర్మతంబు;

జ్యోతిషంబు జనుల నీతుల దప్పించు "

"జ్యోతిష మన్నది శాస్త్రము కాదు. ఈ తల తిక్క శాస్త్రాన్ని గురించి 186 మంది జగత్ప్రఖ్యాత జ్యోతిశ్శాస్త్ర వేత్తలు ఖగోళ, గణితశాస్త్ర వేత్తలు, (Astronomers) వివిధ సాహిత్య శాస్త్రాలలో నోబెలు బహుమతిపొందిన 18 మంది ప్రముఖులు (Astrophysi- cists and Scientists) దీనిని తీవ్రంగా తూర్పార బడుతూ దాని పీడా, ప్రమాదాల గురించి ప్రపంచ ప్రజలను హెచ్చరించారు. "ఈ పిచ్చి సిద్ధాంతానికి శాస్త్ర సమ్మతమగు పునాదులు ఏవీ లేవనీ, ఇవి ఇంద్ర జాల, మహేంద్ర జాల, మాయా మచ్చరపు, కల్లిబొల్లి కబుర్లగ్రంథమనీ, గతంలో అమాయక ప్రజలను, తాంత్రిక, మాంత్రికులు, నమ్మించి నట్టేట ముంచినారనీ, శాస్త్రజ్ఞానం పెచ్చు పెరిగిన ఈ రోజుల్లో ఇంకా దీనిపైన నమ్మకాలుండడం మిక్కిలి బాధాకరమనీ,

జాతకాలు, హస్త సాముద్రికాలు, ఊహాపోహలు, వైద్యం తెలియని వదురుబోతు డాంబికుల వాగుడనీ, వీటికి ఏలాటి శాస్త్రీయ సాక్ష్యాధారాలు లేవనీ, అందుకు విరుద్ధంగా మాత్రమే ఉన్నాయనీ, ఈ పిచ్చి శాస్త్రాన్ని గురించి రేడియోలు మ్రోగడం, వాగడం, తమకు మరింత బాధ గలిగించినాయనీ, మన భవిష్యత్తు మనపై ఆధారపడి ఉందేగాని, ఎవరి మీదనో ఏ మాత్రం కాదనీ," తీవ్ర తరమగు భాషలో శాస్త్రీయ దృక్పథముతో ఈ అశాస్త్రీయ అనర్థాలను తూర్పార పట్టినారు. 1960 సం॥ర ప్రాంతములో పై వారిచ్చిన ఈ నిర్ణయ

నాలుగు వందల ఏండ్లనాడు వేమన చాటి చెప్పిన -

"జ్యోతిషంబు జనుల నీతుల దప్పించు"

అన్న పద్య పాదానికి వ్యాఖ్యాన మని చెప్పవచ్చు.

మతాలు - వేమన

శైవమతం

లింగ మతంతో తెలుగు దేశానికి గల సంబంధం బలీయమైనది. తెలుగునాడు "త్రిలింగ దేశము". కాకతీయుల కాలంలో ఇది "త్రైలింగ ధరణీ తలం" ... విన్నకోట పెద్దన్న కాలానికి "ధరశ్రీ పర్వత, కాళేశ్వర, దక్షారామ సంజ్ఞ వరలు, త్రిలింగాకర మగుట నంధ్ర దేశంబరుదార త్రిలింగ దేశ" మన బడింది.

తెలుగు నాట ఈ లింగ మత మెంత సేవ చేసిందో, అన్ని అనర్థాలను గూడ సమకూర్చి పెట్టింది. అందుకే వెంటనే వేమన "లింగధారులకన్న దొంగలు లేరయా" అన్నాడు. అంతేకాదు, ఈ లింగ మతమువారి దురాచారాలను, ఆడంబర వేష భాషలను, మత ద్వేషాన్ని, నిష్పక్షపాతముగా నిర్భయంగా చీల్చి చెండాడినాడు. వారి లింగధారణను, ... "బందె త్రాళ్ళతోడ బంధించి కట్టంగ లింగడేమి దొంగిలించినాడొ!..... అని పరిహాసం చేస్తూ "ఆత్మ లింగమునకు నర్చింప నేరరా !" అని వారిని తన దృష్టితో సంస్కరింపజూచినాడు.

"ఆత్మ లింగముండ నది యెరుంగగ లేక, పర్వతంబు బోవు బానిసీడు;

ముక్తిగాన నగునె? మూఢాత్ముడగు గాక !"

లింగ ధారులను గూడ అన్ని మతాల వాళ్ళతో సమానంగానే ఖండించినాడు. తనలో వున్న ఆత్మ స్వరూపుడైన దేవుని వదలి, శ్రీశైలం వంటి తీర్థయాత్రలకు వెళ్ళే

"భూతి దేహమందు బూసిన నయ్యెనా?, నిష్ఠ శివుని యందు నిలుప వలయు;

గాన, బూడ్డె యందు గాడిద పార్లదా"

"వేద భరాక్రాంత గార్దభము" లని మత ద్వేషంతో బ్రాహ్మణుల తూలనాడిన సోమన్నకిది తిరుగువడ్డింపు.

"పొడుగు గలుగు జడలు, పులి తోలు, భూతియు, కష్ట మాలలు, పది లక్ష లైన; మోత చేటె గాని మోక్షంబు లేదయా !"

అని వీరి వికార వేషాలను వెక్కిరిస్తాడు. వీరిలో బంగి తాగే; దురాచారముంది. బంగిని 'జ్ఞానపత్రి' అంటారు వారు.

"బంగి త్రాగు వాడు భావంబు నందలి,

నింగి కెగయు కైపు నిలుప లేడు;

లింగ మమర బంగి లీలను చెందునా ?"

అంటూ లింగ ధారులలోని ఈ దురాచారాన్ని వేలెత్తి చూపినాడు.

"భూతి బూసి నీవు పాత భూతంబుల,

వెడల గొట్ట బోవ వెర్రి వనుచు;

నిన్నె గాంచి భీతి నిలువక పారరా !"

అంటూ దయ్యాలను, విభూతితో వెళ్ల గొట్టే వీరి మోసపు బ్రతుకును అవహేళన చేస్తాడు.

బ్రాహ్మణులు బ్రతికి వున్న పసరాన్ని (గోవును పూజిస్తే, వీరు నిర్జీవమైన రాతి బసవన్నను ఆరాధిస్తారు.

యజ్ఞాలలో గోహత్య చేస్తారని విప్రులను తిట్టి పోసిన ఈ వీరశైవులే... "రాతి బసవని గని, రంగుగా మ్రొక్కుచు, రూఢి బసపు గాలరుద్దు చుంద్రు; బసవ భక్తులెల్ల పాపులు తలపోయు..." అని ఆక్షేపిస్తాడు. వేద, పురాణ కాలాలో వైదిక విప్రులు, గోమాంస భక్షకులు, యాజ్ఞవల్క్య మహా ముని ని ఒక శిష్యుడు హింసా హింసల మీమాంస సందర్భంలో, "గోమాంసం తిన వచ్చునా" అని అడగడం, అందుకా మౌని "ఎందుకు తినగూడదు? అయితే అది లేతగా వుండవలె" అంటూ జవాబిస్తాడు. భవభూతి ఉత్తర రామచరిత్రలో, "తర్ణకం" - అంటే ఆవుదూడ మాంసంతో విందు ప్రస్తావన వుంది.

బౌద్ధులు రైతుల సానుభూతి కోసం వ్యవసాయాని కుపయోగ పడేది కాన, గోమాంస భక్షణను తొలుత నిషేధించినారు.

శైవుల దృష్టిలో సోమన్న చెప్పినట్లు బౌద్ధులు పాషండులు. బ్రాహ్మణులు గోహత్య జేసే ఖలులు. చార్వాకులు, సాంఖ్యులు వేదాంతులు; భక్తి వ్యతిరేకులు. వైష్ణవులు శివ భక్తికి వ్యతిరేకులు. అందుచే వీరందరూ శైవులకు శత్రువులే. పై మతాల వారందరితో శైవులు కోపాటోపంతో పోరాడినారు. అయినా కొంత కాలానికి భక్తి మీది వలపు బ్రాహ్మ్యంబుపై వలపు, పాయలేను నేను బసవ లింగ!" అంటూ వీరిలోని బ్రాహ్మణులు తిరుగుబాటు చేసి "ఆరాధ్య బ్రాహ్మణు" లైనారు.

శైవుల్లో కాలాపత, పాశుపతాది మతాలతోపాటు అనేక శాఖోపశాఖలైనవి. అంతతో పోక తర్వాత వచ్చిన ముస్లిములు గూడా, గోమాంస భక్షకు లైనందున వారిపై గూడ

తలపడినారు.

శైవులైన బ్రాహ్మణ మంత్రులు, "గో బ్రాహ్మణ విగ్రహారాధనల సంరక్షణ" కోసం పోరాడే దుస్థితికి దిగజారి, పోరాటం సాగించినారు. ఆంధ్ర దేశంలో అనేక మత కలహాలకు వీరు అగ్రగాములు.

కన్నడ దేశంలో బిజ్జలుని వధియించి శైవమతం రాజ మతమైంది. కాని ఆంధ్రలో పల్నాటి యుద్ధంలో పరాజితులైనారు. (బ్రహ్మనాయడు వైష్ణవుడు. నాయకురాలు నాగమ్మ శైవులకు నాయకత్వం వహించింది) కాకతీయ రాజుల కాలంలో, తర్వాత గూడ ముస్లిం నవాబులపై పోరాటం సాగించినారు. వీరి మత ద్వేషం వేమనకు నచ్చలేదు.

"విష్ణు భక్తులెల్ల వెలిబూది పాలైరి,

వాదమేల ? మత విభేద మేల?"

"తెలియ లింగధరులు తిరుమణి పాలైరి"...

అంటూ ఎత్తి పొడుస్తాడు. ముస్లిం ప్రభువులతో వీరు జరిపే పోరాటం విజయవంతం కాలేదు. ఎందుకంటే శైవుల్లోనే విరోధాలూ, శైవులకు ఇతర మతాలవారితో ఘర్షణలు, వున్నాయి. కాని ముస్లింలలో విభేదాలు లేవు. అందువల్ల వారే జయించినారనే భావాన్ని - "లింగధార్లలోన దొంగలుగా బుట్టి,

యొకరి నొకరి నింద నొనర జేసి;

తురక జాతి చేత ధూళియై పోయిరి,"

అన్న వేమన పద్యం వెల్లడిస్తుంది.

వీరశైవ సాంప్రదాయం ప్రకారం సృష్టింపబడిన ఘోర దురాచారాల్లో వ్యభిచారంతో బ్రతికే "మిండ జంగాల, బసివిరాండ్ర వ్యవస్థ", అతి నీచమైనది. ఎంత ఎక్కువ మంది మిండ జంగాల దగ్గర సంసారం చేస్తే అంత గొప్ప బసివిరా లౌతుంది. ఆమెకు బుట్టిన కొడుకు అందరికంటే అతి గొప్ప జంగమ దేవర!

అంతరంగ శుద్ధి లేకున్నా, ఈ మిండ జంగాలకు అంత గొప్ప తనం శైవారాధకుల్లో ఏర్పడుతుంది. అందుకే వేమన -

"వంతు లింగమునకు వరుస బూడిద బూసె,

అంతరంగ మెరుగ నంత్యజాతి;

సంతబసివి కొడుకు జంగమ దేవరా?"

అని సూటిగా ప్రశ్నిస్తాడు. శైవమతంలో వుండే గొప్ప తనంతో పాటు వీరశైవుల్లో వుండే దురాచారాలను, మూఢ నమ్మకాలను, మత ద్వేషాన్నీ వేమన తూర్పార బట్టినాడు. కన్నడ దేశంలో వేమన వంటి సర్వజ్ఞుడు గూడ బసివిరాండ్ర పొందుతో విసిగి "కడుపే కైలాసం" అనుకునే మిండ జంగాల భావాన్ని -

"సమయ మెరిగినట్టి రమణి ముద్దులగుమ్మ, వార్చినట్టి జొన్న వంటకమ్ము;

మేలి గేదె పెరుగు మీగడ దొరికిన,

బసవురాలి నడుగు వాడెవండు ?"

అని చక్కగా చిత్రించినాడు. (విద్వాన్ విశ్వం "భారతీయ కవితా కల్పకం నుండి సర్వజ్ఞుని పద్యానువాదమే పైన పేర్కొన్న పద్యం.)

వైష్ణవ మతం

శైవమతం కన్నడ దేశాన్నుండి ఆంధ్రదేశానికి దిగుమతి అయినది. వైష్ణవ మతం ద్రవిడ దేశాన్నుండి తన ప్రభావం నెరిపింది.

ఆంధ్ర భాగవతం తెలుగులో విష్ణుభక్తి విరజిమ్మిన కావ్యం. తన కావ్యాన్ని రాజుల కంకిత మివ్వని మానధనుడైన పోతన్నచే రచించబడింది. పోతనకు వామన చరిత్రలో, విష్ణుమూర్తి బలిని దాన మడగడం కొంత బాధగానే కన్పించింది. అందుకే..

కం॥ హరి హరి, సిరి యురమున గల హరి, హరి హయుని కొరకు, నడుగం దలచెన్, పరహిత రతమతి యుతులగు

దొరలకు, నడుగుటయు గూడ దొడవగు పుడమిన్"

అన్నాడు. వామనునకు భిక్షాటన ద్వారా త్రిలోక రాజ్యాధిపత్యం లభించింది.కాని పోతన, పాపం దరిద్రుడే. అయినా, భక్తి పారవశ్యంతో హరి భిక్షాటనను సరిపెట్టు కుంటాడు. అందుకే

"పాల సాగరమున పవ్వళించిన వాడు,

గొల్ల యిండ్ల పాలు కోరనేల ?"....

అని సూటిగా ప్రశ్నిస్తాడు. పోతన్న వేమన కాలం దాకా బతికి వుంటే ఏమి జవాబిచ్చేవాడో!

"తను, హృద్భాషల, సఖ్యమున్, శ్రవణమున్ దాసత్వమున్ వందనార్చనముల్, సేవయు, నాత్మలో నెరుకయున్, సంకీర్తనల్ చింతనం, బను, నీ తొమ్మిది భక్తి మార్గముల, సర్వాత్మున్ హరిన్ నమ్మి యుండుట,"

భద్రమని దాసత్వాన్ని ప్రచారం చేసేది భాగవత పురాణం.

"అపశబ్దంబుల గూడియున్ హరి చరిత్రా లాపముల్, సర్వ పా ప పరిత్యాగము సేయు గావున, హరిన్ భావించుచున్ బాడుచున్, జపముల్ సేయుచు, వీనులన్ వినుచునశ్రాంతంబు గీర్తించుచున్,

తపసుల్, సాధులు, ధన్యులౌదురుగదా! తత్వజ్ఞ! చింతింపుమా!"

అంటాడు. పోతన్నకు, అపశబ్దములతో కూడినప్పటికీ, హరి చరిత్రలు పవిత్రమైనవే. భాషా విషయకంగా వ్యాకరణ విరుద్ధ ప్రయోగాలు చెయ్యడానికి కూడ, ఈ భక్తి పారవశ్యమే కారణం కావచ్చు. అందువల్లనే వైష్ణవ మతం పంచములనే హరిజనుల్లోకి గూడ చొచ్చుకొని పోయింది.

“అపశబ్ద భయం నాస్తి-అప్పలాచార్య సన్నిధౌ" అన్న చాటు శ్లోకం గూడ ఈ అంశాన్నే స్పష్టం చేస్తూ వుంది. పండితులకు ఈ వైఖరి సహజంగా పరిహాసానికి పాత్రమైంది. “రంగనాధ రామాయణ" రచన తర్వాత, గుంపులు గట్టి చిందులు ద్రొక్కే “రాంభజన" ప్రారంభ మైందనవచ్చు. శైవులకు బసవ పురాణం మాదిరి, వైష్ణవులకు తెలుగులో ప్రత్యేక పురాణం లేదు. భాగవతం తర్వాత అన్నమాచార్య సంకీర్తనలు, తాళ్ళపాక వారి ద్విపదలు, తామర తంపరగా వచ్చి తెలుగు దేశాన్ని విష్ణుభక్తి ప్రవాహంలో ముంచెత్తినవి.

బ్రహ్మనాయుని కాలం నుండి వైష్ణవుల్లో, "చాప కూడు" పేర సాగిన అన్ని కులా సహపంక్తి భోజనాలు, గుంపులు గట్టి పాడే రాంభజనలు, వీధుల్లో నాట్యమాడిన అన్నమాచార్యుల వంటి వాగ్గేయ కారుల విష్ణు సంకీర్తనలూ, మాల, మాదిగ దాసర్ల భక్తి పాటలూ, ఇవన్నీ విజయ నగర రాజుల కాలం నాటికి, తెలుగు సంస్కృతిలో విడదీయరాని "ప్రాణి కోటులరయ పరగ వైష్ణవులయా" అని

భాగమైనాయి. అందుకే వేమన మెచ్చుకున్నాడు. అంతే కాదు,

"విప్ర వరుల మంచు వేదంబు చదువక,

ప్రాకృతులను జూచి పరిహసించు;

ధరణి సురల కన్న దాసరి మతమెచ్చు”

అంటూ వైష్ణవ మతంలోని మంచిని మనసార పొగడినాడు.

కృష్ణరాయల “ఆముక్తమాల్యద" ద్రవిడ వైష్ణవుల విశిష్టాద్వైత సాంప్రదాయాన్ని తెలుగు దేశానికి పరిచయం చేసింది. కాని ప్రజలకు అర్థమయ్యే పురాణంగా గాక, జటిలమైన ప్రబంధంగా మాత్రమే మిగిలి పోయింది.

అయితే వీరి భిక్షాటన, దాసాను దాసత్వము, వేమనకు ఏ మాత్రం గిట్టదు. అందుకే వీరు తాత్వికంగా దద్దమ్మలని వేమన భావం -

“మరుగు పడ్డవాడు పరగ దాసావళి,

కూడిగంపు పనుల కొప్పుచుండు;

బిరుదు బంటు జ్ఞాని పరమాత్మ జొరబారు"...

మరుగు అంటే మైల, పడ్డవాడు అంటే పాపాత్ముడు దాసాను దాసుడై దాసులకు ఊడిగం చేస్తాడు. కాని ధీరుడైన జ్ఞాని, నేరుగా పరమాత్మలోనే లీనమౌతాడు, అనే పద్యం దీన్ని తెలియజేస్తుంది.

వేమన భక్తి ముదురు బెండకాయ వంటిది కాదు. జ్ఞానం, నీతి, అంతరంగ శుద్ధి కలిగి నట్టిది.

"ద్వాదశ తిరుమణుల్ దగునట్లు ధరియించి,

ద్రవిడ గ్రంథములను దనర జదివి;

అక్షయ మగు పాత్ర నమరంగ దాల్తురు"

వేష మెంత గంభీరమైనా, చదువు లెన్ని చదివినా వీరు భిక్షాటకులు. పరులను అర్థించి బోసుకునే కుక్షింభరులు.

అయితే వీరు:

"పరమ భాగవతులు ప్రజలు సంతోషించు, నాట పాట నేర్చి నీటు గాను;

కొట్ల కొలది దెచ్చి కూటికి లేకుండ్రు"

అని వేమన అన్నట్లు సంగీత సాహిత్య, కళా ప్రవీణులై ప్రజలను అర్థించి, ఎంత డబ్బు రాబట్టుకున్నా, కూటికి లేని దరిద్రులుగా వుంటారు. ఇందుకు కారణం వారిలో పెరిగిన దురాచారాలే. భక్తి ముదురు పాకాన బడిన వైష్ణవులు, అనేక దురాచారాలు చేసే వారు. దేవుని పేర ఎంత కల్లుత్రాగినా, ఎంత వ్యభిచరించినా, ఎంత మాంసాహారం భుజించినా తప్పులేదనే వాళ్ళు.

"పట్టుబట్ట గట్టి పళ్టెనామము బెట్టి,

వట్టి భ్రాంతి జెంది వైష్ణవుడయి; లొట్టి ద్రాపు నతడు లోకుల జెరుచురా"

"ఎంబెరు మతమని ఎసగ మాంసము దీని,

మారు పేరు బెట్టి, మధువు గ్రోలి;

వావి వరుస దప్పి - వర్తించి చెడుదురు"...

పట్టుబట్టలు, లొట్ల కొద్దిగ కల్లు, విపరీతమైన మాంసాహారం, వావి వరుసలు లేని వ్యభిచారం కోసం ఎంత డబ్బైతే చాలుతుంది? ఈ విధంగా వీళ్లు తాము చెడిపోవడమే గాక, లోకులను గూడ చెడగొడుతున్న భ్రష్టజీవులు.

మనసులోని మాలిన్యం పోక పోయినా-

"ఇచ్చవచ్చు నరున కెచ్చు వైష్ణవ మిచ్చి, ద్విజులకన్న దొడ్డ తీరటంచు;

ఎల్లవారు నల్ల పల్లాండు బాడరా !"

అన్న పద్యంలో ద్రవిడ వైష్ణవ గ్రంథాలు, వేదాలకంటే గొప్పవనీ, తిరుమంత్రం పొందినవాడు ద్విజుల కంటే గొప్ప అని, ప్రచారం చేస్తూ పాడే వీరి అరవ పాటలు వేమనకు విడ్డూరంగా వినిపించినవి. వారు ప్రజల్లో వ్యాపింప జేసిన మూఢాచారాలను కండ్లకు గట్టినట్టుగా చిత్రిస్తాడు.

"ఊరి నడుమ బావి యుదకంబు గొని తెచ్చి, పాద తీర్థ మనుచు భ్రమయ జేయు;

పాద తీర్థ మందు ఫలమేమి కద్దురా ?"

అని ప్రశ్నిస్తాడు.

"తనువున దావాగ్ని దరికొని కాలంగ,

కాల్చు కొనగ యేమి కర్మమునకు ?

కాల్చు కొనిన యంత ఘనుడు తానయ్యెనా ?"

శంఖ, చక్ర ముద్రాంకితాల పేర ఒళ్ళంతా వాతలు పెట్టుకొనే వీరి కోతి చేష్టలను అవహేళన చేస్తాడు.

"ఏది తప్పినా తాతాచార్యుల ముద్ర వీపున తప్పదనే" లోకోక్తి ఆనాడు ప్రజల్లో వీరి యెడల గల చులకన భావాన్ని తెలియ జేస్తుంది.

వీరి తిరుపతి యాత్రను "తిరుపతికిని బోవ తురక దాసరిగాడు"- తిరు మంత్రోప దేశాలు, తిరునామాలు, పాద తీర్థాలు, మనిషిని మార్చేట్లుంటే, తిరుపతికి నేరుగా వెళ్ళి దేవునికి మ్రొక్కినా, లేదా అక్కడికి వెళ్ళి గుండు కొట్టించు కున్నా", తురక దాసరిగాడు

గదా? అంటాడు.

ఆనాటి నుండి ఈనాటికీ, బొచ్చుకు "తల నీలాలు" అనే పేరు బెట్టి గుండు గొట్టించుకునే మూఢాచారానికి తిరుపతి కేంద్రమే. ఇప్పుడిక్కడ విజ్ఞాన కేంద్రాలైన విద్యాలయాలు వెలసినాయి. కాని ఇప్పటి రాజకీయ నాయకుల "అజ్ఞాన యాత్రలకు" కూడ ఇది కేంద్రమే !

ఇస్లాం మతం

తెలుగునాట దొంగలైన లింగ మతం వారి కుల, మత, విద్వేషాలు, తురక జాతి ఐకమత్యం ముందు దుమ్ము, ధూళియై పోయినవి.

"పసరపు నంజుడు మెక్కియు, మసలక

సులతాను ముసలి మానుల జేసెన్"....

వంటి పద్యాలలో వారి మతోన్మాదమూ, వికృతమైన స్త్రీ లోలత్వము, విపరీతమైన మద్యపానములను, వేమన నిశితంగా ఖండించినాడు. అయితే కొందరు శృంగార కావ్య

కూటి కెడలి భువిని కూలిచనిరి;

రాళ్లు పగుల గొట్టి రాక్షస పుత్రులు,

మాళ్లు, నూళ్లు గలిగి మనిరి వేమ”

అంటాడు. రాజాధి రాజులై దేవుళ్ళకు గుళ్ళు గోపురాలు కట్టించి విగ్రహాలనే దేవుళ్లుగా నమ్ముకున్న వాళ్ళు, కూటికి లేక కూలిపోయినారు. విగ్రహ విధ్వంసకులైన ఈ “రాక్షస పుత్రులే” (ముస్లిం నవాబులు) మాళ్ళు, నూళ్లు గలిగి హాయిగా ఉన్నారు గదా ! అయితే వీళ్లు (ముస్లిములు) గూఢ్రబంధ కవులు, మాటి మాటికీ, ఆడదాన్ని అధరామృతాన్ని చవిజూపి, కామోద్రేకాన్ని కలిగించే రచనలు చేసినారు. అన్ని కులాల ఆడవాళ్ళ శీలాన్ని కావ్యాల్లో కొల్లలాడి, కులాన్ని ఎప్పుడో మంట గలిపినారు అనే భావము -

"కుసుమాంగి అధర మాంసము, - కుసుమాస్రుడు

పెట్టి చెరిచె కులముల వేమా !"...

అంటూ వావి వరుసలు దప్పి అన్ని కులాల ఆడవాళ్ళతో సరసాలాడే వైష్ణవాచార్యుల భ్రష్టత్వం కులాలను చెరచలేదా! అన్న భావమూ ఇందులో ద్యోతక మౌతుంది.

అట్లే యజ్ఞ, యాగాలలో జరిగే బూతు కార్యక్రమాలు ముస్లిం దురాగతాల కంటె తక్కువ వేమీ కావు.

విజయనగర సామ్రాజ్య కాలంలో పొట్ట కూటికి మతాలు మార్చుకున్న వారున్నారు. అందులో అలసాని పెద్దన గారు ఒకరు. (పుట్టపర్తి వారి అభిప్రాయం ప్రకారం)- పెద్దన మను చరిత్రలో చంద్రోపాలంభన సందర్భములో, చంద్రో పాసకులైన ముస్లిములను “రాక్షస పుత్రులు"గా పేర్కొన్నాడు. ఈ భావాన్ని విమర్శిస్తూ వేమన్న-

"రాళ్ళు నమ్మి యున్న రాజాధి రాజులు,

డ కాలాను గుణంగా మారిన వారే !

“షేకు, సైదు, మొగలు చెలగు పఠానులు,

తురకలు దొరతనము తొలుత జేసి;

రాగ రాగ విడిచి రౌతులై కొలిచిరి”

ఒకే కాలంలో వాళ్ళు రాజులుగాను, రౌతులుగాను ఉన్న సందర్భాలు గూడ వున్నాయి. విజయనగర కాలంలో వారి కొలువులో రౌతులుగాను, గోలకొండ, మున్నగు సంస్థానాలలో రాజులు గాను వున్నారు.

“రైతులై కొలిచిరి” అని గూడ ఒక చోట వున్నది. ఏమైనా ముస్లిములలో కులభేదాలు లేవు. ఉచ్చ, నీచములనకుండా ఏ పనియైన చేసి స్వతంత్రముగా బ్రతికే స్వభావం వారిది. రాజులుగా, రౌతులుగా, రైతులుగా వారు ప్రజల్లో కలిసి పోయినారు. కాని వీరిలో పైన

పేర్కొన్న దురాచారాలు (మద్య, మాంసాలు, వ్యభిచారం) కాక హిందువుల మాదిరే యాత్రలకు వెళ్ళే సాంప్రదాయం కూడ వున్నది.

"మక్కకు పోనేల ? మరి తిరిగి రానేల !

ఏకమైన కర్త ఎందు లేడు;

అన్నిట పరిపూర్ణుడల్లా మహాత్ముడు" (మహమ్మదు)

అన్నిటా నిండి యున్న అల్లా (దేవుడుండగా) మక్కాకు వెళ్ళడం దండుగ గదా! అని ప్రశ్నిస్తాడు.

వేమన కాలం నాటికి బౌద్ధ మతం నామ మాత్రంగా ఉండి ఉండవచ్చు. ఆయన పద్యాల్లో కనిపించే ఒకే ఒక పద్యం ఇది-

"బౌద్ధ మతమువారు బుద్ధి దైవంబని, హెచ్చు తక్కువాడి తుచ్ఛ మతిని;

గాడిద గుమియట్లు గ్రక్కున బడుదురు";-

చరా చరములతో గూడిన ప్రపంచమే దైవము. (సకలాకారు, డనంతుడు) దాని కంటే బుద్ధి ఎక్కువనడం హెచ్చైన దైవాన్ని తక్కువనడమే. అందువల్ల వారు తుచ్ఛ మతులై

షేకు, సయ్యదు, మొగలు, పఠానులు అని భారత ముస్లిములలో నాలుగు తెగలవారున్నారు. వీరంతా నవాబులు గారు. వీరు పూర్వం రాజుల, నవాబుల సైన్యాలలో రౌతులుగా చేరడం అలవాటు, ఇందులో మొగలాయీలు దక్షిణాదిలో మొగలు సామ్రాజ్య విచ్ఛిత్తి తరువాత సైన్యంలో చేరినారా? లేక ఆ సామ్రాజ్య కాలంలో గూడ ఈ తెగ యుద్ధ భటులుగా చేరడం జరిగిందా ? అన్నది ఒక సమస్య

మొదట బాబరుతో పాటు వచ్చిన సైనిక పటాలమే మొగలులు. బాబరు తరువాత చాల కాలం వరకు గూడ మొగలులు భారత దేశం లోనికి వస్తూనే వున్నారు. వారు దక్షిణాదిలోని రాజుల, నవాబుల సైన్యాలలో చేరుతూ వచ్చినారేమో ? వేమన కాలం నాటికి అది జరిగి వుండవచ్చు.

(బుద్ధిహీనులై) గాడిదల గుంపు మాదిరి పతన మౌతారంటాడు. జైనులదీ, బౌద్ధులదీ ఒకే రకమైన భావనా సరళి. అందువల్లనే వేమన ప్రత్యేకంగా జైనుల గురించి పేర్కొన

లేదేమో!

అయితే -

"జీవి జీవి జంపి జీవికి వేయగా,

జీవి దానబలిసి చెలగు చుండు;

జీవ హింసకులకు జిక్కునా మోక్షంబు"

అన్న పద్యంలో యజ్ఞ, యాగాదుల్లో జరిగే జీవ హింసను ఖండించిన తీరు, జైన, బౌద్ధ మతాల భావాల ప్రభావం వేమనపై వుందని తెలుపుతుంది.

చార్వాక తంత్ర మార్గాలు

"య నేడు చార్వాక మత రీతి, శక్తి దైవ మనుచు చాల నమ్మి

సరణి మిగిలి చెడదె చండాల సేవచే !"

వేమన కాలం నాటికి చార్వాక మతం గూడ కొనవూపిరి తోనే నిలిచివుంది. ఆ మతానిది ఐహిక ప్రపంచమే సర్వమనే తొలి భౌతిక వాద సిద్ధాంతం. చారువాక = అనగా యుక్తి యుక్తముగా (హేతు బద్ధంగా మాట్లాడేవారని అర్థం. ఈ మతం వారిని, వైదిక, పురాణ యుగాల్లో

చాల చిత్రహింసల పాలు చేసినారు. వేమన వారి తర్కాన్ని గూడ విని, అది గూడ ఆనాటి పరిస్థితులకు అతక దంటాడు. ముఖ్యంగా "ఋణం కృత్వా, ఘృతం పీత్వా" -అప్పుచేసి యైనా పప్పు కూడు తినాలనేది వారి సిద్ధాంతం. "అప్పు చేయరాదు హరి హరాదుల కైన," అంటూ అప్పు చెయ్యరాదని గట్టిగా విశ్వసించిన వేమనకు, అది నచ్చి యుండక పోవచ్చు. అయితే వారి హేతువాద గతి తర్కం వేమనను ప్రభావితుణ్ని చేసి యుండవచ్చు. అట్లే, శాక్తేయుల మతాన్ని వారి వామాచారాలను ఖండించినాడు. ముఖ్యంగా శాక్తేయం (శక్తిపూజ) గ్రామాల్లోని తక్కువ కులాల వారిలో (మాల మాదిగలు మున్నగువారిచే) ఆచరించ బడుతూ, మద్యపానం, మూఢ నమ్మకాలు, దురాచారాలు వ్యాపించే దుష్టమతంగా పేర్కొన్నాడు.

"తంత్ర మంత్రములను తారకం బబ్బునా"- "కల్లు నీళ్ళు త్రాగి కడు పెద్దవారితో,

చీర విడిచి తిరుగు సిద్ధురాలు;

పనులు దీరు వెనుక పాతలు గట్టురా"

పైన జెప్పిన వేమన భావాలు, తంత్రమార్గాన్ని అంటే వామాచారాన్ని విమర్శించే సందర్భములోనివి. ఆరుద్ర గారన్నట్లు వామాచారం మానవుల ఆదిమ సమాజంలోని మానవ సంబంధాలను స్థిరంగా నిలబెట్టాలని కోరేది. స్త్రీ పురుషు లిద్దరూ సమానులు. సంయోగంలో వారికి వావి, వరుసలతో పనిలేదు. అందుచే తంత్ర పద్ధతిలో సాధన పేరుతో జరిగే కర్మ కాండలో, చీరవిడిచి దిగంబరంగా తిరిగే సిద్ధురాలు, అది ముగిసిన వెంటనే తిరిగి చీర కట్టుకుంటుంది. ఈ తంత్ర మార్గాన్ని ఖండించడానికే నేమో అన్నట్లు-

"తల్లి గర్భమందు తాబుట్టి నప్పుడు,

మొదలు బట్ట లేదు తుదను లేదు;

నడుమ బట్ట గట్ట నగుబాటు కాదొకో !"

అన్న పద్యాన్ని చెప్పినాడని కూడ భావించ వలసి వుంటుంది.

మనుజులందరూ సమానమని చెప్పినా, సమాజ అవసరాల కోసం వావి వరుసలు, పెండ్లి, బంధుత్వాలు ఏర్పడినవి. దేశ, కాలాలను బట్టి ఇవి మారుతూ వుంటాయి. అయినా ఇవన్నీ

సమాజ జీవితానికీ అవసరం. వీటిని విడిచి పెడితే సమాజం వెనక్కు నడిచి ఛిన్నాభిన్నమై నశిస్తుంది. ఈ భావాన్నే -

"వావి, వర్తనములు, వరుసలు, మర్యాద, దప్పి నడచెనేని దగులు కీడు;

వదలదపుడు తాకు, వందుర తప్పదు"

అంటూ వేమన వివరించినాడు. (వందుర అనగా ఆపద.)

"మేన మామ బిడ్డ మెరసి పెండ్లా మాయె, అరవలందు చెల్లెలాయె నదియు;

వలసిన పుణ్యంబు, వలదన్న పాపంబు"...

సమాజంలో తల్లి పెత్తనం ఉన్న సందర్భాల్లో వారసత్వం కొడుకులకు కాక మేనల్లుళ్ళకు చెందుతుంది. దీన్ని బట్టి వావి, వరుసల్లో పుణ్య, పాప సంబంధా లేర్పడినవి. మేనమామ బిడ్డ తెలుగునాడులో పెండ్లాము. తమిళనాడులో చెల్లెలు. ఈ ఆస్థిని బట్టియే వావి వరుసలు ఏర్పడినవి. వాటితోపాటు రాగద్వేషాలు!

"ఆలి వంక వారు ఆత్మ బంధువులైరి, తల్లి వంక వారు దగిన పాటి;

తండ్రి వంక వారు దాయాది పగవారు"...

ఆలి వంక వారు కట్నాలు కానుకలు ఇచ్చేవారు. అందువల్ల ఇతర చుట్టాల కంటే వాళ్ళు ఆప్తులు. తల్లి వంక చుట్టాలు సాధారణ చుట్టాలు. తండ్రి వంక వారితో ఆస్తిపాస్తులు పంచుకోవలసి వస్తుంది. తగాదాలు వస్తాయి. అందువల్ల వాళ్ళు దాయాదులు. ఈ విధంగా తంత్ర మార్గం ద్వారా వచ్చే ప్రమాదాన్ని చక్కగా వివరిస్తాడు. కాని సమాజం అన్నది స్థిరంగా వుండాలనేది వేమన భావం కాదు. అది మారాల్సి వచ్చినపుడు మారి తీరాల్సిందేనని, ఘంటాపథంగా తెగవేసి చెపుతాడు. కాల గతిని గమనించి అందుకు అనుగుణంగా నడుచుకోవాలనీ అనేక ఉదాహరణలతో వివరిస్తాడు.

సాంఘిక ఆర్థిక పరిస్థితుల పట్ల వేమన దృక్పథం

"పాపహరణమౌను - బసవ పురాణంబు...." అని వేమన, భారత రామాయణాల కంటే, బసవ పురాణానికి అగ్రస్థాన మిచ్చినాడు.

"అన్ని మతములకన్న - అధికమైన మతము, లింగ మతము కంటే లేదు భువిని..." అంటూ లింగమతాన్ని ప్రశంసించినాడు. బసవ పురాణము, వీరశైవ మత ప్రతిపాదకుడైన బసవేశ్వరుని చరిత్ర. బసవన గూడ వేమన వలెనే తన అనుభవాలనూ, సిద్ధాంతాలను, కొంత పద్యపు నడక గల వచనములో రాసినాడు.

"కుల హీనుడు చెన్నయ్య నా తండ్రి-మాదిగ కక్కయ్య

మా జేజి నాయన - చిక్కయ్య నా గురువు,

ఇది నీకు తెలియదా? కూడలి సంఘమ దేవా!" (బసవ వచనము)

అగ్ర కులజుండైన గూడ, ఈ విధంగా అణగారిన అంత్య కులాలను పైకెత్తినాడు. 'సాంఘిక జీవనము ఉన్నత వర్గాలపై ఆధారపడిలేదు. అట్టడుగుననున్న వర్గాల పైననే ఆధారపడి వుంది. ఆవుపాలు ఆవు వీపుమీద గూర్చుంటే లభించవు. కాళ్ల వద్ద కూర్చుంటే తప్ప"... అనేది, వీరి సాంఘిక సిద్ధాంతము.

"దరిద్ర మన్నది దైవికమైన పాపము గాదు. ఇది సాంఘిక ఆర్థిక పరిస్థితుల ఫలితం". వర్ణ వ్యవస్థ చేసిన ఘోరమైన నేరం - కృషిని నీచంగా అసహ్యంగా పరిగణించడం - అంటూ, వీర శైవులు అందుకు భిన్నంగా, కృషిలోని గొప్పతనాన్ని చాటినారు.

"కాయవై కైలాసం" అన్నది వారి సిద్ధాంతం. జనాన్ని మోసంజేసి, అపమార్గాల ద్వారా డబ్బు సంపాదించే వారిని ముసుగు వేసుకొన్న దొంగలని, పరాన్న భుక్కులని

సూత్రీకరించినారు. బసవన మర్మయోగి, రాజనీతిజ్ఞుడు, మత సంస్కర్త (వివేకానంద పత్రిక వాల్యూము 1లో, బి.డి. జెట్టిగారి వ్యాసం ఆధారంగా)

బసవేశ్వరుడు బిజ్జలుని వధించి, కళ్యాణిలో వీర శైవరాజ్యాన్ని స్థాపించినాడు. బసవ పురాణములో గూడ, ధనవంతులను కొల్లగొట్టి, భక్తులకు పంచి యిచ్చిన ఘటన లున్నాయి. అక్కమహాదేవివంటి భక్తురాండ్ర కథలు బసవపురాణములో చాలా వున్నాయి. వీరశైవులకు స్త్రీ జనోద్ధరణ గూడ ఒక ప్రధాన లక్ష్యము. వారివలెనే, అణగారిన అంత్యకులాల పైన వేమనకు గల ప్రేమ ఆయన పద్యాల్లో విస్తారం. అన్ని వృత్తులు ఒకటే; శ్రమప్రధానం. కాని వర్ణ వ్యవస్థలో శ్రమ చెయ్యని బ్రాహ్మణులు గొప్పవారు. సంసారిగా వుంటూ తన వృత్తిలో శ్రమిస్తూ మోక్షం పొందాలంటాడు వేమన! "భూమిలోన బుట్టు భూసార మెల్లను - తనువులోన బుట్టు తత్వమెల్ల; శ్రమములోన బుట్టు సర్వంబు దానౌను.... "శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదన్న "శ్రీశ్రీ" భావాలకు ఇది పూర్వరంగం.

"వెలయ భూమి తల్లి, విత్తన మటు తండ్రి, పంటలరయ సుతులు-పాడిపరము. ధర్మము తన పాలి దైవము సిద్ధము..." ఆనాటి ప్రధాన వుత్పత్తి సాధనమైన, భూమి తల్లి; తండ్రి విత్తనము. పంటలు పుత్రులు; పాడి స్వర్గము శ్రమ; (ధర్మము) దైవము.

వీర శైవులు, రాతి బసవునికి మ్రొక్కి, రూఢి బసవన్ని (బ్రతికి వున్న ఎద్దును కాలదన్న రాదన్నాడు వేమన్న, రైతు కుటుంబములో పుట్టిన వేమనకు పశువుల ఉపయోగం బాగా తెలుసు. కాబట్టి, పాడి అమృతము లభించే స్వర్గమన్నాడు, "ధర్మము" అనబడే శ్రమ దైవము.

"ఒల్లు మాలు మగువ - ఓలి మాడలు చేటు;

పాటులేని మగడు-కూటి చేటు;

పనికిమాలు దాసి-బత్తెంబు చేటురా...."

శ్రమ లేనిదే తిండి లభించదు. కాబట్టి వేమన దృష్టిలో "శ్రమ" దైవము. కృషి గొప్ప తనాన్ని ఆనాడు వేమన గుర్తించినంతగా, ఈ నాటికి కూడ గుర్తించలేదు. "పని చెయ్యని వాడు-భుజింపతగనివాడు" అన్నది అతని సిద్ధాంతం!

శ్లో॥ "ఉత్తమం స్వార్జితం విత్తం - మధ్యమం పితురార్జితమ్ అధమం పరవిత్తంచ, స్త్రీ విత్తమధ మాధమమ్,"

అన్న సంస్కృత నీతి శాస్త్ర సూక్తి ప్రకారం, స్వార్జితము ఉత్తమమని, తల్లిదండ్రులు కూడబెట్టిన ధనం మధ్యమమని, పరుల ధనం అధమమని, ఇక స్త్రీల ద్వారా లభించే ధనం అతి నికృష్టమైనదని చెప్పబడింది. కాని వేమన :-

కోర్వలేరు. నాన రాకపోతే కరువు వస్తుంది. ఎంత యెండకైనా ఓర్వ గలరు. వాన మేలు జరిగేటప్పుడు కొద్దిగా జరిగే కీడును గూడ మానవులు ఎందుకు భరించలేరు? అంటూ, రానున్న మంచి కోసం కష్టాలనుభవించాలన్న నీతిని ధ్వని రూపంలో బోధిస్తాడు.

వానరాకడ గురించి మానవునికి తెలిసి వుంటే ఎంత బాగుండేది? ఈ బాధలు రావుగదా! అంటూ ఆవేదనను వెల్లడిస్తాడు. వాతావరణ శాస్త్ర విజ్ఞానం కోసం వేమన అంతులేని ఆరాటం ఇందులో గోచరిస్తుంది. "వాన రాకడ ప్రాణం పోకడ తెలియదన్న సామెత", మండే ఎండకైనా ఓర్వగలము గాని, తుంపర చినుకులకు గూడ ఓర్చుకోలేము" అన్న భావాలు గ్రామీణ ప్రజలలో నేటికీ విన్పిస్తాయి.

పై పద్యాలద్వారా వేమన్నకు గల ముందుచూపు గోచరిస్తుంది.

"తనదు జన్మభూమి క్షామడాంబర మైన,

బరగు దేశమునకు జరుగ వలయు;

కొలనకొండి పోవ కొక్కెర లుండునా?"

అన్న వేమన పద్యం ఆనాడు ప్రజలు దిక్కులేని పక్షుల మాదిరి అనాశ్రయులూ, అనాధులూ అయినారని వెల్లడిస్తుంది. అతని మాటల్లోనే-

"పృధివి యుప్పరంబు పురికొని, "రక్ష సేయు రాజులు" కూడ కరువైనారు. "పెక్కు ఊళ్ల గొట్టి పేదల వధియించి" ఊళ్లు దొంగిలించే గజదొంగలుగా పాళెగాళ్లు తయారైనారు. ఎక్కడ జూచినా అన్నార్తుల, రోగ పీడితుల హాహాకారాలు, దారుణ దారిద్ర్యం చుట్టు ముట్టింది. సంపన్న ధనిక కుటుంబాలు గూడ అప్పుల విషవలయంలో కూరుకొని పోయినాయి. కుటుంబ గ్రామ జీవన విధానాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. "ఇంటిలోని పోరు ఇంతా అంతా" అనుటకు వీలుకాలేదు. గ్రామాల్లో కక్షలు కావేశాలు, పెచ్చు పెరిగినాయి. నమ్ముకున్న దేవుళ్ల మీద, మతాల మీద ప్రజలకు విశ్వాసాలు పటా పంచలైనాయి.

"కోమటి మది గోరు క్షామమే యెల్లెడ,

వైద్యు డొరులకెపుడు వ్యాధి గోరు;

వారవనిత ధనికు జేర దీయగ గోరు"

నంటూ వేమనయే చెప్పినట్లు సరకులమ్మే వర్తకుల లాభాపేక్ష, వైద్యులకు వాటము, వేశ్యలకు ధనంపై ఆరాటము, పెచ్చు పెరిగింది.

ఈ పరిస్థితులలో బుద్ధుని వలెనే ప్రజల భయంకర వేదనలను చూచి వేమన హృదయం చలించిపోయింది. ప్రజల బాధా నివారణకు నడుం బిగించినాడు. ఈ విషవాయువు వేమన కుటుంబంపై గూడపడి, ఆయన భావాలను మరింత తీవ్రతరం చేసి వుండవచ్చు. కన్న బిడ్డ కన్న మిన్నగా చూచుకొన్న అన్నబిడ్డయగు "జ్యోతి" ఆకస్మిక మరణం గూడ వేమనలో తీవ్రమగు మానసిక మార్పుకు కారణమై యుండవచ్చు.

ముందు జీవనాధారమైన అన్నాన్ని, అన్నార్తులకు ఇవ్వడం, రోగ పీడితుల బాధా నివారణకు తృణమో, ఫణమో ఇచ్చి సాయపడడం, దాన ధర్మాలలో గొప్పవని ఇంత కంటె శివపూజ వేరే లేదని, అనేక పద్యాల ద్వారా నొక్కి వక్కాణించినాడు.

"అన్నదానమునను, హరు పూజ వలనను" ఘనత కెక్కిన గుంటుపల్లి ముత్తా మాత్యుని ఆదర్శాన్ని ప్రజల ముందుంచినాడు. "హర హర మహాదేవ శంభో" అన్న స్తోత్ర నినాదాలతో అన్నంతిని తృప్తి పొందిన పేద ప్రజలు, పంక్తి నుండి లేవడం శైవ సాంప్రదాయం. మత స్థాపన కోసం "హరోం హర హర హర హర" అన్నది శైవుల యుద్ధ నినాదం గూడ. శివాజీ కాలంలో మహారాష్ట్రలో అతని సైన్యం యొక్క పోరాట నినాదం గూడ ఇదే. ఈ నినాదంతోనే వేమన ఇల్లు వదలి గ్రామాల పైబడి వుండవచ్చు. ఈ అన్నము భూస్వాములు కుక్కలకు వేసినట్లు కూలీలకు వేసే "పాసి, పులిసిన కూడు" కారాదు. సుష్ఠు భోజనం అయి వుండాలి. "ఉప్పులేని కూడు ఒప్పదు రుచులకు,

పప్పులేని తిండి ఫలము లేదు;

అప్పు లేనివాడు అధిక సంపన్నుడు"

అన్న పద్యము అనాడు ఉప్పు పప్పులేని తిండితిని, నికృష్ట జీవనము గడిపే పేద ప్రజలను, పట్టించుకునే నాధుడే లేడని, అప్పు లేనివాడు అరుదని తెలియ జేస్తుంది. కరువు కాటకాలతో అన్నానికి నోచుకోని ఆనాటి పేద ప్రజలకు ఇది ఊరడింపు కూడ. పోతన దరిద్రం దైవదత్తం కాబట్టి తృప్తి పొందమంటాడు...

"ధనము లేమి యనుట దావానలంబది,

తన్ను జెరచు మీరి దాపు జెరుచు;

ధనము లేమి మదిని దలపోయ పాపంబు."

దారిద్ర్య నిర్మూలనకోసం పోరాట దీక్ష బూనిన హాలిక వైతాళికుడైన వేమన దృష్టిలో, పోతన్నవలె తృప్తి పొందడం మహా పాపం.

తిండి తినడం, గుడ్డ కట్టడం, వేమన దృష్టిలో మానవుని జన్మ హక్కు. ప్రాణ మాన రక్షణకోసం, దేవుడు తిండి, గుడ్డ సృష్టించినాడు గానీ, దారిద్ర్యాన్ని కాదనేది వేమన నిశ్చితాభిప్రాయం. అప్పుచేసియైనా పప్పు కూడు తినాలనేది చార్వాకుల మతం. అప్పు చేసి తినవలసి రావడం దరిద్రానికి మొదటి చిహ్నం. అందుకే వేమన -

"అప్పుతీయ రోత హరిహరాదులకైన,

మొప్పెతోడ మైత్రి, మొదలె రోత;

తప్పు చేయ రోత, తాకట్టిడగ రోత ॥

ఆనాటి సమాజంలో

అప్పుల

బాధతో ఆస్తులు తాకట్టు పెట్టే రైతాంగం గోడు, కండ్లార

వేమన

చూచిన వేమన, తన ఆవేదనను పై పద్యంలో స్పష్టం చేసినాడు.

ఆనాటి ప్రజల ఆకలిని పరిష్కరించే మార్గమేది? అన్నదానం. కాని దాన్ని

ఎంత నొక్కి చెప్పినా ఒప్పుకో లేదు ఆనాటి ధనికులు.

"ఆకలిగొని వచ్చెనని పరదేశికి,

పట్టెడన్నమైన పెట్టలేడు;

లంజకొడుకు తుదకు లంజలకిచ్చును;"

ఆనాటి ధనికులకు వేశ్యా లంపటం హెచ్చు. వేశ్య కిచ్చునట్లు గురువున కియ్యరు. ఇక ఆకలిగొన్న పేదలకిచ్చేది సున్న. ఆకలి కొన్న వానికి పిడికెడన్నము అయినా పెట్టని లోభులను, ఈ పద్యంలో చిత్రించిన తీరు కండ్లకు కట్టినట్టుగా కనబడుతుంది.)

"వెళ్ళిపోవునాడు మళ్లిపోయెడునాడు,

తేను తేడు, కొంచబోను పోడు; తానదేడ బోవు, ధన మేడ బోవునో"

"అరయ నాస్తియనక, యడ్డు మాటాడక,

తట్టుబడక, మదిని తన్నుకొనక,

తనది కాదనుకొని తాబెట్టినది పెట్టు"

"పరుల కుపకరించి, పరుపామ్ము పరులకు,

పరగ నిచ్చెనేని, పరము గల్గు;

మరణించిన తరువాత తన వెంట ఏదీ రాదు. కాబట్టి లేదనక ఇచ్చునదే దానం. "సర్వం విష్ణుమయం జగత్" అన్న వైష్ణవ సిద్ధాంతం ప్రకారం సంపద అంతా "పరుడు"

అనగా దేవునిది. ఆయన సొమ్ము ఎదుటి ప్రాణిలోనున్న "పరుడు" అనగా దేవునికి ఇచ్చినపుడే పుణ్యం లభిస్తుంది అని చాటినాడు. స్త్రీలను గూడ, ఆకలిగొని ఇంటికి వచ్చిన వారికి అన్నం పెట్టమని అర్థించినాడు.

"భాగ్యవంతురాలు-పరుల యాకలి దప్పి, తెలిసి పెట్టనేర్చు, తీర్చనేర్చు;

తనదు దుష్టభార్య, తనయాకలినే కాని

పరుల యాకలెరుగ దరయ వేమ"

స్త్రీలలో రెండు రకాలు. ఒక రకం పరుల ఆకలిని గుర్తించి అన్నం పెట్టే వాళ్లు. ఇంకొక రకం చస్తే గూడ ఇతరుల ఆకలిని గుర్తించని వాళ్లు. అంతేకాదు, అసలు భర్తకే అన్నం పెట్టని గయ్యాళి గంపలు.

వీళ్లనే “ఇల్ల నారాయణమ్మలు" అంటారు మన తెలుగు దేశంలో-

"ధనము కూడబెట్టి ధర్మంబు సేయక, తాను దినక లెస్స దాచు లోభి;

తేనె నీగగూర్చి తెరవరి కియ్యదా” .

"ఇంటిలోని ధనము-ఇది నాది యంచును,

మంటిలోన దాచు-మంకు జీవి;

కొంచుబోడు వెంట- గుల్ల కాసును రాదు”

“దానములను జేయ-దన చేతులాడక,

బహు ధనంబు గూర్చి పాతిపెట్టి;

తుదకు దండుగనిడి మొదలు చెడు నరుండు"

దానం చెయ్యక, లోభిగా జీవించడం నిష్ప్రయోజనమని ఎన్నో విధాల చాటి చెప్పుతాడు. ఆనాటి ధనవంతులకు, ప్రభువులకు దానం చెయ్యనీయని దుష్టమంత్రులు, కొండె గాళ్లూ,

సలహాదారులు.

"ఇచ్చు వాని చెంత నీని వాడుండిన,

జచ్చు గాని, ఈవి సాగ నీడు;

కల్ప తరువు క్రింద గచ్చ చెట్టున్నట్లు”

"దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయ డన్నట్లు" దానం చెయ్యకుండా అడ్డుపడే ఆనాటి "అపర శుక్రాచార్యులను" ఈ పద్యములో ఈసడిస్తాడు.

ధనికులకు దానమిచ్చే వాళ్లే గాని, పేదలకు దానంచేసే వారు కరువైనారు.

"అన్న మరుగ నతని కన్నంబు బెట్టిన,

పారవేయు దాన ఫలితమేమి?

ధనికునకు నొసంగు దానంబు లటువలె"

అంటూ ధనికుని కిచ్చే దానము వ్యర్థమన్నాడు.

"నిరుపేదలరక్షించెడు

సరసుడు నెరదాతగాక సంపన్నుల దా

భరియించు వాడు దాతయె?

మెరమెచ్చుల దాత యతడు మేదిని వేమా!"

కటిక పేదలకు దాన మివ్వక, ధనికులకు సాయపడువాడు మెరమెచ్చుల, దాత అనగా ఇతరుల మెప్పు కోసం దానం చేయువాడే గాని నిజమైన దాత కాజాలడు.

"దోసకారియైన, దూసరి వాడైన,

పతితుడైన, వేద బాహ్యుడైన;

వట్టి లేని పేద వాని కీదగునీవి"

అని పేదవానికి దానం చెయ్యడం పాత్ర దానం అంటాడు.

"సాధు సజ్జనులను సంతరించిన వాడు,

ప్రజల సంతసంబు పరచువాడు;

కదిసి శాస్త్రములను కడకు జూచిన వాడు, పాదుకొన్న ముక్తి పరుడు వేమ!"

అంటాడు. కాని ఇందుకు విరుద్ధంగా ఆనాటి ధనికులు .

"దోసకారియైన, దూసరి వాడైన,

పతితుడైన, వేద బాహ్యుడైన;

ధనికు నెల్లవారు దానియింపు చుందురు"

అందుచే నాటి సమాజంలో శాంతి లేదు. ఎందు కంటే-

"తనకు లేనినాడు దైవంబు దూరును, తనకు గలిగెనేని దైవమేల?

తనకు దైవమునకు దగులాటమే శాంతి"

దరిదాపు లేని దారిద్ర్యంలో మానవుడు దైవ దూషణ చేస్తాడు. కన్ను మిన్ను గానని సంపదలో దైవప్రసక్తే రాదు. దైవానికి మానవులకు సంబంధం కలిగించే శాంతి ఆర్థిక సమానత్వంలో లభిస్తుందని ధ్వనించే విధంగా వివరిస్తాడు వేమన.

దీనికి సమాజం నుండి జవాబు లేదు. కండ్లు, నోరు బిగబట్టుకొని పోయినవి.

"కనియు కానకుండు, కదిలింపడానోరు,

వినియు వినక నుండు విస్మయంబు!

సంపద గల వాని సన్నిపాతక మిది"

కనులుండీ కానలేడు! చెవులుండీ వినలేడు!! నోరుండీ పలకరించలేడు!! ఎంత చిత్రము!

సంపద గలవానికి వచ్చే సన్నిపాత జాడ్యమే ఇది! అంటాడు. ఈ సన్నిపాత జాడ్యంలో వుండే సంపన్నాంధుల కాతని బోధలు తల కెక్క లేదు.

వేమన తన సిద్ధాంతాలను, ఆనాటి కొందరు దొరలకు గూడ బోధించినాడు. కాని వారు "ఎరుక" అనగా జ్ఞానం లేనివారు. కాన ప్రయోజనం లేక పోయింది.

"ఎరుకలేని దొరల నెన్నాళ్లు గొలిచిన,

బ్రతుకు లేదు, వట్టి భ్రాంతి గాని;

గొడ్డుటావు పాలు గోకితే చేపునా?"

అందుచే ఆయనకు ధనికుల హృదయ పరివర్తనపై విశ్వాసం తగ్గింది.

అనేక మంది విద్వాంసులకు, కులీనులైన పండితులకు తన వాదం వినిపించినాడు. కాని ఫలితం శూన్యం. కారణం?

"కులముగల్గు వారు గోత్రంబుగలవారు,

విద్యచేత విఱ్ఱవీగు వారు;

పసిడిగలుగు వాని బానిస కొడుకులు"

ఆనాటి పై వర్గాల మేధావుల స్థితి ఇది :-

"తోటకూరకైన దొగ్గలికైనను,

తవిటి కుడుముకైన దవిటికైన;

కావ్యములను జెప్పు కవులెల్ల ధనపరుల్"

ఆర్థికంగా ఆనాటి కవులు ధనదాసులు.

"కండలెల్ల గోయ కాసీయ జాలని, బండలోభి కాసపడిన గలదె;

కొండ క్రింద పసిడి కోరిన చందంబు"

అనుకున్నాడు.

"ధైర్యయుతున కీతరు ధనమైన నెదురేమి?

దానమిచ్చు నపుడె తనకు దక్కె;

ఎలమిమించు పనికి ఎవరేమి చేయుదు

రడుగుదప్ప, దప్పు పిడుగు వేమ"

నెత్తిన పిడుగైనా సరే ఒక అడుగు ముందుకు పోతే తప్పి పోతుంది. కాబట్టి పరుల ధనాన్ని ధైర్యంతో తీసుకొని దాన మిచ్చు వాడే దాత. ఆ తరువాత ఎవరేమి చేయుదురు? కాబట్టి పరుల ధనాన్ని ధైర్యంతో తీసుకొని దానం చేసినా, తప్పు కాదంటున్నాడు.

"తనదు సొమ్ము చూడ దాన మీయగ వచ్చు,

నవని దొడ్డగా దదెవరికైన;

అదురు బెదురు లేక అన్యుల సొమ్మును

దాన మిచ్చు వాడె దాత వేమ"

అని నిర్ధారణ చేసినాడు.

"ద్రోహ బుద్ధినైన, దొంగరికమునైన,

సటలనైన, సాహసమున నైన;

సంపదధికు వలన సాధించి ధనమును

బడుగునకు నొసంగ బాగు వేమ"

పై పద్యాల దృష్ట్యా ఆనాటి దుర్భర దారిద్ర్య నివారణకై ఆవేశంలో వేమన కొన్ని పనులు చేసినాడేమోనని, రాళ్లపల్లి వారు గూడ ఊహించినారు. అరవలలో తిరుమంగై యాళ్వారు, తెలుగులో కంచర్ల గోపన్న, మనకు పరిచితులే నంటూ అనంత కృష్ణ శర్మ గారు ఉదాహరణలు గూడ ఇచ్చినారు. ఇది అట్లా జరిగినా, జరక్కపోయినా, హింసా హింసల ప్రసక్తి లేకుండా పేదల కోసం ఏమి చేసినా, తప్పు లేదనే అభిప్రాయానికి వేమన వచ్చినాడని తేలుతుంది.

ప్రజలను దోచుకుంటున్న దోపిడి వర్గాలు వేమన ప్రబోధాన్ని పాటించలేదు. కాబట్టి అదరించీ, బెదరించీ, సామ, దాన, భేద, దండోపాయాలలో దేనినైనా ప్రయోగించి, ప్రజలను ఆదుకోవలె నన్నది వేమన నిర్ధారణ!

అతడు లోకంలో చంపదలచుకొన్నది ఇద్దరిని, అందులో ఒకడు పరమ లోభి!

"లోభివాని జంప లోకంబు లోపల, మందుగలదు వేరె మతము గలదు;

పైక మడిగినంత భగ్గున పడి చచ్చు"

ఇంకొకడు ఊళ్లు గొట్టి పేదల హింసించే నిరంకుశ ప్రభువు. "పెక్కునూళ్లు గొట్టి పేదల వధియించి,

డొక్క కొరకు నూర్లు దొంగిలించి;

ఎక్కడ కరిగిన నెరిగి యముడు చంపు"

లక్ష్మి యేలినట్టి లంకాధిపతిపురి,

పిల్లకోతి ఫాజు కొల్లగొట్టె;

చేటు కాలమైన చెరుప నల్పులె చాలు"

ప్రజా కంటకులకు వినాశనం తప్పదనే ధృఢ విశ్వాసం, వేమనకు వుంది. పేదవాళ్ల గోడు ఊరికే పోదు.

కం॥కరకంఠుని చాపము వలె వరగౌతము శాపమట్లు వర్ధిల్లంగా జిర కష్ట జీవులై తగు నరులును మదినొచ్చి తిట్ట నాశము వేమా!

రేయింబవళ్లు కష్టించి పనిజేసే కష్ట జీవుల మనస్సు చివుక్కుమని నొచ్చినప్పుడు వారు ఆగ్రహించి తిట్టి పోస్తారు. వారి ఉసురు ఫాలాక్షుని (శివుని) చాపము (విల్లు) త్రిపురాసురులను భస్మం చేసినట్లు ధన మదాంధులను దగ్ధం చేస్తుంది. అంతేకాదు, గౌతముని శాపము అధికార దుర్మదాంధుడైన దేవేంద్రుని దేహాన్ని కంతలు కంతలుగా చీల్చి నట్లు ప్రజల కోపాగ్ని దుష్ట పాలకులను, దునుమాడుతుంది.

"కమ్మరీని దుడుకు కార్య వినాశంబు, వడ్లవాని దుడుకు వాల పిడుగు;

కాసెవాని దుడుకు కాకుత్సు బాణంబు"

ఆనాటి వ్యవసాయక సమాజంలో చేతి పనుల వారి ప్రాముఖ్యతను వివరించి, వారు తిరగబడితే వచ్చే ప్రమాదం రామబాణం సుమా! అని హెచ్చరిస్తాడు.

వేమన ఈ వర్గ పోరాట సిద్ధాంతాన్ని ఎట్లా ఊహించి నాడనే ప్రశ్న వస్తుంది. మధ్య యుగాలలో వీరశైవ మతం ఆనాటి సమాజంలోని ధనిక పేద వర్గాల మధ్య, ఘర్షణను ప్రేరేపించిన అస్పష్టమైన వర్గ పోరాట సిద్ధాంతమని, మనం గుర్తుంచుకుంటే ఈ అంశం అర్థం అవుతుంది. "వీరశైవం కేవలం మత సంబంధమైన ఉద్యమం కాదు. దానికి ఆర్థిక సామాజిక కారణాలు గూడ ఉన్నాయి. ఆ విప్లవము ధనికుల పైన పేదల తిరుగుబాటు. వైదిక బ్రాహ్మణుల మీద శూద్రుల అధమ వర్ణస్థుల తిరుగుబాటు కూడ.

ఆ...బసవణ్ణ క్రీ.శ. 1106-1167 మధ్య జీవించినవాడు. బిజ్జలుడనే రాజు దగ్గర మంత్రి, అతడు శివభక్తుడే గాక కవి. సంఘ సంస్కర్త, రాజకీయ వాది, పేద ప్రజల పక్షాన నిలబడిన వాడు. వర్ణాశ్రమ ధర్మాలను, కర్మ కాండను నిరసించిన వాడు..... తర్వాత వచ్చిన అల్లమ ప్రభువు, అక్కమహాదేవివంటి వచన కవులకు మార్గదర్శకుడు." (స్పీకింగ్ ఆఫ్ శివ, అనే పుస్తకానికి ఎ.కె. రామానుజం వ్రాసిన ఉపోద్ఘాతం ఆధారం)

వేమనను, తన అభిమాన మహాకవిగా శ్రీశ్రీ ఎందుకు ప్రశంసించారో కూడ దీని వల్ల స్పష్టం అవుతుంది. కాని వేమన వలె, శ్రీశ్రీ ప్రజల భాషలో వ్రాయలేక పోయినాడు. కారణం? ప్రజలతో వేమన కున్నంత సన్నిహిత సంబంధం శ్రీశ్రీకి లేకపోవడమే!

ఆనాటి రాజులు ప్రజలను కొల్లగొట్టి వారిని నిస్సహాయులను సర్వ సౌఖ్యాలతో ఓలలాడే వారు. అదీ చాలక, నాణాలను తమ ఇష్టం వచ్చినట్లు తమ విలాసాల కోసం చలామణీ చేసేవారు.

“అధముడైన మనుజు డర్థ వంతుండైన,

వాని మాట చెల్లు వసుధ లోన;

గజపతింటనెన్న గవ్వలు చెల్లవా?”

ఆనాడు ధనవంతులైన గజపతుల ఇంట్లో నున్న చిల్లి గవ్వలు గూడ నాణాలుగా చెలామణీ చేసే వారు. అందుకే “గద్ధ వంటి వాడు గజపతి కాదొకో" అంటూ బ్రతికియున్న ప్రజలను పీక్కుతినే గద్దలుగా గజపతులను పేర్కొన్నారు.

పాలకవర్గాలు నాణాలనే కాదు; ధర్మశాస్త్రాన్ని, న్యాయశాస్త్రాన్ని తమ ప్రయోజనానికి వాడు కుంటారు. నిరపరాధులను శిక్షించడానికి న్యాయ శాస్త్రాన్ని న్యాయాధిపతులను గూడ వాడుకుంటారు. ప్రజల్లో నీతిని ఆత్మవిశ్వాసాన్ని, తొలగించడానికి జ్యోతిషం ద్వారా మూఢ విశ్వాసాలు, వ్యాపింప జేస్తారు. ఈ భావాలనే-

"న్యాయశాస్త్ర మరయ నన్యాయ మొనరించు,

ధర్మశాస్త్ర మొసగు దుర్మతంబు;

జ్యోతిషంబు జనుల నీతిని దప్పించు"

అన్న పద్యంలో వివరించినాడు. ఆనాటి ప్రభువులు అల్ప బుద్ధులు కాబట్టి -

అల్ప బుద్ధివాని కధికార మిచ్చిన,

దొడ్డవారి నెల్ల తొలగగొట్టు;

చెప్పు తినెడి కుక్క చెరుకు తీపెరుగునా?"

అనే పద్యంలో "అల్ప బుద్ధుల రాజ్యంలో, గొప్ప వారికి జరిగే అవమానాలను ఎత్తి చూపుతాడు.

స్వార్థంలో మునిగి తేలే ఆనాటి రాజుల ద్వారా, పేదలకు ప్రాపు కలిగించడం అసాధ్యమనే అభిప్రాయానికి వేమన వచ్చినాడు. ఆనాటి సాంఘిక ఆర్థిక పరిస్థితులతో, అసంతృప్తి చెందిన అసంఖ్యాక ప్రజలు వేమన భావాలను బల పర్చినారు. బసవేశ్వరుని మాదిరి ఆనాటి రాజులకు వ్యతిరేకంగా ఇంకొక రాజ్యాన్ని నెలకొల్పడానికి తగినంత చైతన్యమూ, ధైర్యమూ, ఐక్యత, అప్పటి ఇక్కడి ప్రజల్లో ఇంకా రాలేదు.

ప్రజల్లో ధైర్య సాహసాలు నిలబెట్టడమూ, గట్టి పునాదులతో కూడిన బలమైన ఐక మత్యాన్ని ప్రబోధించడం, ఆనాటి దైన్య స్థితి నుండి బైట పడడానికి అనువైన నీతి బోధలు చెయ్యడం-కర్తవ్యంగా భావించినాడు.

"ఐకమత్య మెన్న నాల్మగలకు వాసి, మగని బుద్ధు లెల్ల మగువ నేర్చు;

దాని రక్షణంబె, వాని రక్షణ యగు"

ఆనాటి పరిస్థితుల్లో పేద కుటుంబాల్లో ఆలు మగల మధ్య దారిద్ర్యం రవరవలకు కారణంగా వుండేది. దీన్ని తొలగించుటకు ఇంట గెల్చి రచ్చ గెలువు మన్నట్లు", భార్యా భర్తల మధ్య ఐక్యతకు, స్త్రీని రక్షించే బాధ్యత పురుషుడు వహించా లన్నాడు.

కూలినాలి జేసి గుల్లాము పని జేసి, తెచ్చి పెట్టేనేని మెచ్చునాలు; లేమిచిక్కు విభుని వేమారు తిట్టును"

దరిద్ర్యంలో కూలినాలి చేసి తెచ్చి కుటుంబాన్ని పోషించినప్పుడు మెచ్చుకోవడం, లేకుంటే తిట్టిపోయడం స్త్రీలకు తగదు. కుటుంబ సంరక్షణకు వారు గూడ పురుషుని మాదిరే కష్టించి పనిజేసి బాధ్యత వహించాలన్నాడు.

పేదవాళ్లు బలహీనులేకాని,

"కనులు పోవువాడు, కాళ్లు పోయినవాడు, ఉభయు లమరగూడి యుండునట్లు;

పేదపేద గూడి పెనగొని యుండరా!"

అంటూ పేదలు ఒకరికొకరు సహకారం చేసుకుంటూ సహజీవనం చేయాలంటాడు.

"ఐకమత్య మొక్క టావశ్యకం బెప్పు,

దాని బలిమి నెంత యైన గూడు;

గడ్డివెంటి బెట్ట కట్టదా? యేనుంగు"

అంటూ ఐకమత్యము యొక్క బలాన్ని నిదర్శన పూర్వకంగా చాటినాడు. ఈ ఐక్యత మాటలతో భావాలతో రాదు గదా!

"శ్రీయును, కులమును, రూపును

ప్రాయము శుభలక్షణంబు బాంధవ విద్యా శ్రేయము గల వరునకు గ

న్యా, యుతుగా జేయవలయు నధిక ప్రీతిన్".

అన్న వీధిబడుల పద్యంలో మాదిరి ఆనాడు అందరూ ధనవంతులకు పిల్ల నిస్తా మనేవారే గాని, పేదలకు పెండ్లి కావడం కష్టంగానే వుండేది. ఇందువల్ల ధనవంతులకు ఇద్దరు ముగ్గురే కాదు, వారిలో కామాతురులైన ముసలి తొక్కులకు గూడ సులభంగా పిల్ల నిచ్చేవారు. పేద కుటుంబాల్లో ముగ్గురు నల్గు రన్నదమ్ములున్నా, ఇంటి కొకరిద్దరికి వివాహం కావాలన్నా

కష్టంగా వుండేది. ఇందువల్ల వ్యభిచారం అన్ని కులాల్లో హెచ్చుగా వుండి ఐక్యతకు ప్రతిబంధకంగా వుండేది. అందుకే వేమన -

ఆదర్శ విద్య అనగా ఎట్టిది?

"వేద విద్య గాదు.. వీర విద్యయు గాదు, బాధ విద్య గాదు పరువు గాదు; మధురమైన యట్టి మనసు లెస్సగు విద్య". యజ్ఞ యాగాది క్రతు కర్మలను బోధించేదీ, కొంత మంది వీరులను స్తుతించేదీ, (భారత రామాయణాల వలె) బట్టీ పట్టకుంటే నిలబడని పదబంధాలతో కూడినదీ, కొంతమంది గౌరవమర్యాదలను (కుల, గౌరవాలను) ప్రస్తుతించేదీ - వాస్తవమైన విద్య గాదు. మనస్సును మధురంగానూ, వివేకవంతంగాను మలిచే విద్యయే "స్వాదు విద్య" అంటాడు.

విద్య అన్నది జ్ఞాన విజ్ఞానాలను కలుగ జేసేదే కాక, నైతికౌన్నత్యాన్ని గూడ సమాజములో కలుగ జేయునదై యుండవలెను. "విద్యల లోపల నీతియు" విద్య గలిగియుండి వినయంబు లేకున్న నైదువులకు మైలియైన మణుల; సొమ్ములుండి కంఠ సూత్రము లేనట్లు" ముత్తైదువులకు ఆభరణము లెన్ని వుండినప్పటికి మంగళ సూత్రము లేకుంటే ఎంత కొరతయో, విద్య యెంత యున్నప్పటికి, వినయం లేకపోవడం అంతకంటే పెద్ద కొరత, అంటాడు వేమన. ఎంత చదివినా సహన మొక్కటబ్బ చాల కష్టంబురా" అంటాడు గూడ. అనగా విద్యకు ఓర్పు అన్నది చాల ముఖ్య మన్నమాట. కాబట్టి "సద్గుణంబు లేని చదువది యేలరా?" అనగా సద్గుణాలను కలిగి యుండడమే చదువుకు సార్థకం అంటాడు.

చదువనేల?

కుల, మత భేదాలను బోధించే నాటి విద్య నిరర్థకం, ప్రమాదకరం. "చదువు ' సన్యాసి గానేల? షణ్మతముల జిక్కి చావ నేల? అతను భజన జేసి యాత్మలో దెలియుడీ" ప్రాచీన కాలంలో, చదువు బ్రహ్మ చర్యంతో ప్రారంభమై, చివరి ఆశ్రమమైన సన్యాసంతో జీవితం ముగిసేది. బ్రహ్మచారి, సన్యాసి అనేది బాహ్య వేషాలే గాని మోక్షాన్ని ప్రసాదించలేవు. పైగా మత భేదాల్లో ముంచి వేస్తాయి. ఇట్టి దీర్ఘకాల మతబోధను జ్ఞాన విజ్ఞానదాయకమైన విద్యనుండి మినహాయించాలనేది వేమన మతం. నిరాకారుడైన బ్రహ్మాన్ని (అతనుడు) సాకారవేష భాషలతో ఆరాధించడం తప్పు.

"మఠములోన నున్న మతముల దెగగోసి,

ఘటములోన నున్న ఘనుని దెలియవలె"

నంటాడు. "కులము వలన కొంత, బలము వలన కొంత, ధనము వలన కొంత దర్పమెక్కి మంకు చదువు చదివి పెంకెలై పోదురు"

కుల మత వైషమ్యాలను, ధనిక దారిద్ర్య విభేదాలను, బలహీనులపై దాడిచేసే దర్పాన్ని పెంపొందించే నాటి చదువులు మంకు చదువులు. అట్టి చదువులతో పెంకెలు కారాదని,

పడవవాడు : అయితే మాన్లే సామి!రంకు చదువులతో కుంకలై పోతున్నారని, ఇట్టి నిరర్థకపు విద్యా విధానాన్ని సమూలంగా సంస్కరించాలనీ, ఉద్బోధించినాడు.

సరకు, సామాగ్రి, నాణ్యత, నవీనత, లేని చదువు సంధ్యలు శుద్ధదండుగ అని చాటి చెప్పుటకు ఒక చక్కటి ఉదాహరణ.

మద్రాసు రాష్ట్రం దక్షిణాది రాష్ట్రాలలో విద్యారంగంలో ఒక విధంగా ముందున్నదే. కాని ఈ రాష్ట్ర సంస్కారం ఎంత సనాతనంగా ఉందో చూడండి!

దేవరాజస్వామి దేవాలయ ఏనుగుకు ఎటువంటి నామం- అనగా "మూడు పట్టెనామాలా? నామాల క్రింద గీత వంకరగా ఉండలా లేదా? అన్న సమస్యపై ఇరు పక్షాల పట్టె నామాల వైష్ణవులకు 160 సం॥రాలు పోరాటం జరిగింది. మద్రాసు హైకోర్టులో 25 సం॥రాల వాదోపవాదాల తర్వాత "తెంగల నామం" (U) గాకుండా, ఆ నామం (Y) ఆకారములో వుండాలని, వడగల నామం వద్దని ఆ హైకోర్టు తీర్పు

యిచ్చింది. అయితే పాపం! ఆ గజరాజు ఏ నామం కోరలేదు. ఏదీ వద్దనలేదు. పుష్కలంగా తిండి తీర్థాలుంటేచాలు.

వాస్తవ జీవితంలో దూరమై అస్తవ్యస్తమైన నేటి విద్యా విధానాన్ని చూస్తే ఒనమాలు గూడ రాని ఒక పడవ నడిపే నావికునికీ, పడవ నెక్కిన మహా పండితుడైన ఒక అధునాతన మేధావికీ, జరిగిన సంభాషణ కథ జ్ఞప్తికి వస్తుంది. ఆ కథ వినండి!:-

వర్షం పడుతూ వుంది. ఏటి అవతల గట్టు చేరుటకు ప్రయాణీకులు మూగుతున్నారు. హడావిడిగా అందరినీ పడవ ఎక్కించుకుంటున్నాడు 'చదువురాని సంస్కారము లేని' మొరటు నావికుడు!

అర్థం, పర్థం, తలతోకా, కామా, ఫుల్‌స్టాపులు లేని, ఆ నావికుని 'అనాగరిక' మోటు భాష,' ఈ మేధావికి చాల బాధ కలిగించిది. అప్పుడా ఇరువురి మధ్య జరిగిన సంభాషణ ఇది :-

మేధావి: ఏరా! నీకు వ్యాకరణం వచ్చునా?

పడవవాడు: నాకు యాకర్లం రాదు గీకరణం రాదు సామీ! అసలు చదువే వచ్చి చావదు.

మేధావి: అయితే నీ జీవితం సగం వృధారా!

కొంత సేపటికి--పడవ నిండు నీటిలో పోతూ వుంది. కుండ పోత వర్షం, ఉప్పెన వలె అలలు, బోటు ఉయ్యాల వలె ఊగుతూ తల క్రిందులౌతూ వుంది. మేధావి ఉక్కిరి బిక్కిరౌతూ వున్నాడు. అప్పుడా ఇద్దరి మధ్యా మరల జరిగిన సంభాషణ ఇది:

పడవవాడు: ఏం? సామి! బెదరి పోతున్నారే! ఫరవాలేదులే! బయపడకండి! అయినా సామీ గోరూ! మీకు ఈతా వచ్చునా?

మేధావి: నాకు ఈతా రోతా రాదురా!

పడవవాడు: అయ్యో! పాపం! అయితే సామీ! మీ జీవితం సగంగాదు కదా! అంతా వ్యర్థం"

అంటూ పడవ నడుపుతూ వుంటాడు.

పడవను అలలు తల క్రిందులు చేస్తూ వున్నాయి. అకస్మాత్తుగా వాగు పొంగులు వారి బుసకొట్టుతూ వచ్చింది. 'చదువు రాని, సంస్కారము లేని, వ్యాకరణం రాని, "సగం జీవితం వ్యర్థం" అనిపించుకున్న ఆ 'పడవ భడవ' పడవ నుండి పడదుమికి ఈదుకుంటూ ఒడ్డు చేరుకున్నాడు. ఈతరాని ఈ వ్యాకరణశాస్త్రవేత్త, మహామేధావి మునిగి మునిగి అడ్రసు లేకుండా గంగలో కలిసి పోయినాడు. జీవితంతో ఏ మాత్రం సంబంధంలేని నేటి మన చదువులూ పరీక్షలు డిగ్రీలు అట్టివే.

* "చదివి చదివి కర్మసారము గనలేక, తిరిగి తిరిగి తరిగి దిమ్మరాయె; మరిగి తిరిగి మొరిగి మత్తిల్లి చచ్చేరా!"

అన్న వేమన్న పద్యం ఇక్కడ జ్ఞప్తికి రాక మానదు.

దైవాన్ని మించిన గురువులను, గుమస్తా గులాములుగా చూడడం, సమాజ వికాసానికి, సత్సాహిత్య సదవగాహనలకు, ప్రజల జీవితాను భవాలకు లంకె కుదరక, విద్యార్థుల బ్రతుకు దెరువుకు బాట వేయని, జాతి పురోగమనానికి కాగడా పట్టిచూపని, విద్యార్థులలో అణగారియున్న జ్ఞాన నేత్రాన్ని వికసింపజేయని, వేమన అన్నట్లు వితరణ లేని, వివేక మందించని, నీతిలేని, వినయము, సహనము, మున్నగు సద్గుణములు లేని, కులమత దురహంకారాలకు అతీతంకాని నేటి మన విద్యా విధానం అనేక అనర్థాలకు కారణమై, జాతిని దీర్ఘకాల జాడ్యగ్రస్తం చేస్తున్నది.

ఇక ఉపాధ్యాయుల విషయం: తన శిష్యుడు అన్నింటా తనకన్నా గొప్పవాడు. కావాలన్నదే నిజమైన గురువుకు ఉండవలసిన నిష్ఠ అదే ఆ గురువర్యులకు ఘనత.

గర్వకారణం కూడ. ఇది గత చరిత్ర. ఇక ఈనాడు తన "పరమానందయ్య శిష్యగణాన్ని" అదుపులో పెట్టడానికే గురువుకు తలప్రాణం తోకకు వస్తూ వుంటుంది. ఫలితంగా ఉత్పత్తయ్యే 'సరకు' శుద్ధ దద్దమ్మలు, ఎద్దు మొద్దు స్వరూపాలు, మంకు పెంకెలు. మరి కొందరి చొక్కాల లోపలి హృదయాలు మాత్రం నల్లగా, కారు నలుపుగా వుంటాయి. వేమన్న పరువు లేని ఇట్టి గురువులను గుడ్డి గుర్రాలతో పోల్చినాడు.

ఆ నాటికే కాదు ఈనాటికీ ముందుకూ మున్ముందుకూ గూడ, వేమన, నాటి విద్యా విధానంపై చేసిన వ్యాఖ్యలు, విమర్శలు, ఆదర్శ గురుశిష్య సంబంధాలపై చేసిన సూత్రీకరణలు వర్తిస్తాయి, ఉపకరిస్తాయి గూడ. దీర్ఘకాల జాడ్యగ్రస్థమైన మన జాతీయ విద్యావిధానం తిరిగి కోలుకొని వికసించడానికి ఎంతో తోడ్పడుతాయి.

ముందు పాలకుల విద్యావిధాన నిర్ణేతల తలలలో జ్ఞానోదయం కలుగ నంత వరకు ఎన్ని "నవోదయ, సర్వోదయ, అంత్యోదయ, అరుణోదయ, వార్ధా, నూతన అధునాతన విద్యా విధానాలు, విద్యాలయాలు, ప్రవేశ పెట్టినా ఫలితం మాత్రం పూజ్యం, అన్న వాస్తవాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది.

ఈనాటి సాంఘిక దుస్థితియే ఈ భావి భారత పౌరుల దుర్గతికి మూల కారణం. ఇక వీరు తాగి, తూగి, వాగి, చెడి, పడిపోవుటకు ముందే మన విద్యా విధానాన్ని సమూలంగా

సంస్కరించడం మొట్ట మొదట చేపట్టవలసిన కర్తవ్యంగా గుర్తించి తీరవలసిన సమయం ఆసన్నమైంది.

నిత్య జీవితంలో వేమన !

ప్రజా విముక్తి పోరాటాలలో సాంఘిక సంస్కరణోద్యమం అత్యంత ప్రముఖ పాత్ర వహిస్తుందన్నది చరిత్ర చాటే సత్యం. ఇట్టి ఈ పోరాటానికి ఆది కవి వేమన.

"భారత దేశ పతనానికి దురవస్థలకు, విదేశీయుల దురాక్రమణలకు దోపిడీలకు ముఖ్యంగా మూడు కారణాలు; క్రూరకర్ములు సృష్టించిన కుల మత జాతి తెగల కట్టుబాట్లు, భాషా భేషజాలు, సాంఘికాభివృద్ధి నిరోధక సాంప్రదాయాలూ, మూఢాచారాల మూర్ఖపు అలవాట్లూ, అగచాట్లు" (Unexisting tool of superstition...distinctions of cast...national disunity... divided between cast and cast... tribe and tribe...)

"మత తపన ఒక వాస్తవిక బాధ. బాధలకు వ్యతిరేకంగా నిరసన. అది అణచబడ్డ జీవుల హృదయవిదారక దృశ్యం. హృదయం లేని ప్రపంచానికది హృదయం. ఆత్మ లేని

పరిస్థితుల కది ఆత్మ. అది మానవునికి మత్తుమందు" అంటూ నూరేండ్లనాడు చాటి చెప్పిన మార్క్స్ మహాశయుని సాంఘిక దుష్కృత్యాల చరిత్ర ఖండన ఛాయలు, మున్నూరేండ్ల ముందే ప్రవచించిన వక్త, ప్రవక్త, విప్లవ యోగిపుంగవుడు నేమన!

నిత్య జీవితంలో ప్రజల హృదయాలకు హత్తుక పోయిన నీతి సూత్రాల నియమ నిబంధనావళి వేమన సూక్తి ముక్తావళి!

ఇతని పద్యం "పిట్ట కొంచెం - కూత ఘనం". ఇతని మాటలు "చీమ యెంతో చిన్నదీ కాటు కఠిన మైనదీ" ఇతనిది తేలికైన భాష బరువైన భావము! చిన్న సమాసంలో పెద్ద సమాచారం! గోరంత పద్యంలో కొండంత అర్థం. ఒక్కొక్క పద్యం - ఒక్కొక్క పాఠం!

ప్రజల భాషకు, ప్రాణముదీసిన యుగంలో ఇతడు ప్రాణం బోసినాడు. కుళ్లి కంపు గొడుతున్న సాంఘికవ్యాధికి చక్కటి సూదిమందు ఎక్కించిన ధీశాలి.

ఆనాడు అతని ప్రయాణం నల్లేరుపై బండి నడక కాదు. పల్లేరుపై పాదయాత్ర!

వేముని పద్యాలు ప్రజలకు ప్రాణవాయువు బోసినవి. అవి జరామరణ మెరుగని, చెదలుబట్టని చింతనిప్పులు. చిలుంబట్టని స్వర్ణాక్షరాలు. అందుకే అవి బ్రతికి బైట పడినవి. "వీసా" లేకుండానే విదేశాలకు గూడ పయనించినాయి.

వేమన పద్యాలు నిక్కమైన మంచి నీలాలు, అవి ప్రజాపీడకుల గొంతుకు గాలాలు. తెలుగు భాషలో నున్న గొప్పతనానికీ, తెలుగుజాతిలోని ఛాందసుల అల్పత్వానికి, వేమన సాహిత్యం దర్పణం పడుతుంది.

సాంఘిక దురాచారాలపై వేమన ధ్వజం!

ఈనాడు దాదాపు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గాఢమగు మూఢ విశ్వాసాల మురికి కూపంలో ముక్కుబంటి దాకా మునిగి యున్నారు. ఇక అగ్రనాయకుల పోకడలు, పోజులు, మరీ అధ్వాన్నం.

నిరర్థకపు పూజాపునస్కారాలూ, జప, తపాలను, అర్చన, ఆరాధనలను, కళ్యాణ, కైంకర్యాలనూ, తీర్థయాత్రలను వేమన తూర్పారబట్టిన పద్యాలను కొన్నింటిని ఇక వినండి:

"తోలు కడుపులోన దొడ్డ వాడుండంగ,

రాతి గుళ్లకేల? రాశి పోయ;

రాళ్లు దేవులైన రాసులు మ్రింగవా"

"నీళ్ల మునుగనేల? నిధుల మెట్టగనేల? మొనసి వేల్పులకును మ్రొక్కనేల?

కపట కల్మషముల కడుపులో నుండంగ"

"తిరుమలకును బోవ తురక దాసరి గాడు, కాశిబోవ లంజ గరిత గాదు;

కుక్క సింహ మగునె? గోదావరికి బోవ"

* "భూమి పేరువల్ల పుణ్య స్థలములాయె, వెలయ రాళ్ల వల్ల వేల్పులాయె; నీళ్లపేర్ల వల్ల నిఖిలతీర్థము లాయె"

కొంగ జపం చేసే దొంగ భక్తులను, "నొసలు భక్తుడైతె నోరు తోడేలని," "భక్తిలేని పూజ పత్రిచేటని" "ఆత్మ శుద్ధిలేని ఆచారాలు, భక్తి లేని భజనలు, భుక్తికి రాని తీర్థయాత్రలు, ముడుపులూ మొక్కుబడులూ, రాతి పూజలూ, ఒక్క ప్రొద్దులూ, దేవుళ్లకు రంగైన వలువలూ వగైరాలన్నీ శుద్ధ దండుగ" అంటాడు.

"పూజకెల్ల శుద్ధ బుద్ధియే మూలంబు" అని నిర్ధారణ చేస్తాడు.

"రాతి బొమ్మ కేల? రంగైన వలువలు, గుళ్ళు గోపురాలు కుంభములును;

కూడుగుడ్డ తాను కోరునా దేవుండు"

మున్నూ రేండ్లనాటి ఈ పద్యాలు ఈనాటికే గాదు; ఇంకా కొన్ని వందల సంవత్సరాల వరకు అన్వయిస్తాయి.

ఇక ఏడు కొండల వాడికి పై పద్యం అచ్చు గుద్దినట్లు అన్వయిస్తుంది.

ఇతడు దరిద్ర ప్రాంతములో ధనిక దేవుడు. సాలీనా ఇతని ఆదాయం స్వాములవారి సిబ్బందికి స్వాహా పోను, నికరంగా 50 కోట్లు. ఈ దేవునికి తొడిగే డ్రస్సు ధర, గతంలో 500 రూ॥లు. ఇప్పుడది రెండు వేల వరకు పెరిగింది. శ్రీవారి కట్నం 500 నుండి 1500 కు పెరిగింది. ఒక్కొక్కనాడు వీరికి సగటున 10 పెండ్లిండ్లు ప్రజలు జరుపుతూ ఉంటారు. ఈ నిగమగోచర నిర్వికారునికి, గతంలో వున్న రత్న కిరీటం చాలక మరల 5 1/2 కోట్ల

రూపాయిల ధర గల, రత్నాలు బెల్జియం నుండి తెప్పించి దగద్ధగాయమానమగు ఒక రత్న కిరీటాన్ని తయారు చేయించినారు మన భక్తకోటి.

"ముచ్చు గుడికి పోయి ముడి విప్పునేగాని, పొసగ స్వామి జూడ బోడతండు;

కుక్క యిల్లు సాచ్చి కుండలు వెదుకదా!"

ఈ నేమని నిర్వచనం ఈ తిరుపతి వెంకట రమణుని దివ్యస్థలంబగు పుణ్య క్షేత్రానికి గూడ వర్తిస్తుంది.

"అక్షమాలజపము అవని దొంగల రీతి,

"పాడిగాదు జగతి పంచాగములు జెప్ప

కొంచెమైన బుద్ధి నొంచలేక;

"బ్రహ్మ మెరుగ కిట్లు పౌరోహితము జేయ"

అంటూ వేమన పంచాగ, పౌరోహిత్యాలను దుయ్య బడుతాడు. అగ్రవర్ణాల వారి దుర్గంధ పూరిత కార్య కలాపాల కడిగి కంపకు ఆరవేస్తాడు.

లేవండి! మనషులు కండి! ఈ పౌరోహితులను నేలబెట్టి కాల రాయండి! వీరంతా అభ్యుదయ ప్రతీఘాతకులు! గొప్ప గుణం వీరికి నాస్తి. వీరంతా శతాబ్దాల మూఢ విశ్వాసాల క్రూర కృత్యాల ముద్దలు! కాన ముందు ఈ పురోహిత వర్గాన్ని మూలమట్టం చేయండి! "పిండములను చేసి పితరుల దలపోసి,

కాకులకును బెట్టు గాడ్దెలారా!

పియ్య తినెడి కాకి పితరుడెట్లాయెరా!"

అంటూ వేమన పురోహితులను నిగ్గ దీస్తాడు.

"మంత్ర విద్యలెల్ల మాయలకొర కిల,

సృష్టి యందు బ్రహ్మ సృష్టి జేసె;

మత్తుడైన వాడు మది నిల్పలేడయా!"

శాస్త్ర సమ్మతమైన వేమన యదార్థ వాక్కులు, బ్రాహ్మణోత్తములకు ఈనాటికీ అర్థం కావడం లేదు. ఇంకా బూజు పట్టిన కులవ్యవస్థను, వర్ణాశ్రమ ధర్మాల, "వేశ్యల వంటి వేద" పురాణాలను గుడ్డిగా సమర్థించే స్థితిని విడనాడ లేదు.

"విశ్వము నడుపంగ విశ్వేశ్వరుండుండ

బ్రాహ్మణులకు నేల పట్టుదలలు;

వనములోని కోతి వసుమతి నడుపునా"

"తనదు తల్లి లంజ, తనయాలు మాదిగ,

అన్న వేమన సూక్తి పైనాటికి చక్కటి సమాధానం. శ్రీపతికి గురువు వసిష్ఠు డరయ; తపముచేత గురువు, తర్కింప కులమెట్లు?" క్రాడు మెడకు వేసి తనకు శూద్రత్వంబు, పోయె ననెడి దెల్ల బుద్ధి లేమి, మది నిలువక క్రాడు మరి వన్నె దెచ్చునా?" అన్న వేమన ఆక్షేపణ ఈనాటికి అర్థ సహితం, సహేతుకం.

"వేసమునకు నైన దాసరి గావచ్చు" కాని "పదియు వేలకైన బాపడు కారాదు" అంటూ వారిని శపించిన వేమన, వారు "జ్ఞాన మొసగి ప్రజల కడతేర్చునట్ల" యితే "బ్రాహ్మణులకు సకల భాగ్యంబు లీవచ్చు. గౌరవించవచ్చు. కలియవచ్చు" అంటూ తన సుప్రీం కోర్టు తీర్పును ప్రకటిస్తాడు.

దేశంలో ముదిరి పోయిన మూఢ విశ్వాసాలు - చచ్చు సాంప్రదాయాలు

ఈ మూఢ విశ్వాసాల ముప్పు ఈనాడు ఆధునిక శాస్త్ర విజ్ఞానవేత్తలైన సైంటిస్టులకు, డాక్టర్లకు, న్యాయ మూర్తులకు, శాస్త్రీయ సామ్యవాదాన్ని ప్రచారం చేసే సోషలిస్టులకు, కమ్యూనిస్టులకు కూడ అంటుకోవడం, సిగ్గుతో తల వంచుకోవలసిన విషయం.

సూర్య చంద్ర గ్రహణాల సందర్భంలో లక్షలాది ప్రజల సంతర్పణ, స్నానాలు, జపతపాలు గమనిస్తే గ్రహణం పట్టింది దేశానికా? సూర్యచంద్రులకా? అనిపిస్తుంది.

మన జాతీయ దిన, వార, పక్ష పత్రికలు, ఈ ముదనష్టపు వారఫలాల ముష్టి శాస్త్రానికి ప్రముఖస్థాన మిస్తున్నాయి. "బ్లిట్జ్" వంటి సుప్రసిద్ధ వార పత్రికలు గూడ బాబాలకు భక్తులై పోయినవి. "ఉక్కు యంత్రాలను" మంత్రాలతో ప్రారంభించడం, కోర్టు భవనాలను గూడ పూజాపునస్కారాలతో ఆరంభించడం, కడకు ఈ మధ్య తిరుపతిలో జరిగిన 79వ సైన్సు కాంగ్రెసు వేద, మంత్ర, పఠన పారాయణాలతో ప్రారంభమైందంటే మన శాస్త్రీయదృక్పథం ఎంత దారుణదరిద్ర దశలో వుందో స్పష్టమౌతుంది. ఈ విషయాన్ని తీవ్రంగా నిరసిస్తూ తిరుపతిలోనే సమావేశమైన ఆంధ్రప్రదేశ్ రాడికల్ స్టూడెంట్సు యూనియన్ తీర్మానించింది. ఈ యువక విద్యార్థులకున్న వివేకం గూడ పై శాస్త్రవేత్తలకు లేకపోయింది.

<u>యూనిట్-3:</u>

3.1 వేమన కవిత్వం : కవిత్వ సౌందర్యం, ఆటవెలది పద్యనిర్మాణం

3.2 వేమన కవిత్వం : స్థానికత - భాష, స్థానిక జీవితం మొ॥

3.3వేమన కవిత్వం : ఆటవెలది పద్యమకుటం - ఆర్ద చర్చ, యోగం, గురువు, ఈశ్వరుడు, బ్రహ్మ- చర్చ

3.4 వేమన: సంఘ సంస్కరణ ఉద్యమానికి పూర్వ రంగ నిర్మాత

III. దేశీయుల వాదోపవాదాలు:

వానలో తడియనివారు, వేమన పద్యాలు తెలియని తెలుగువారు లేరు" అంటే అది స్వభావోక్తే, చెవి విప్పితే చాలు వేమన పద్యం వినిపించే తెలుగునేలలో 20వ శతాబ్దపు తొలిరోజులవరకు దేశీయ పండితుల శ్రద్ధా దృక్కులకు వేమన పద్యాలునోచుకోలేదు. 1824లో బ్రౌన్ వేమన్న కోసం మొట్టమొదటిసారి "కాలేజీ "18 ద్వారాలు తెరిచి పెట్టిపోయినా తర్వాత ఒక శతాబ్దం దాకా పండితుల మౌనంలో మరుగున విడిపోయాడు వేమన. పెరుగుతున్నదే కాని కాని కాలక్రమాన సామాన్య జనులలో వేనున్న ప్రభావం చాలామంది ఇతర కవుల వలె భూతకాలంలోకి నిష్క్రమించలేదు. బ్రౌన్ ప్రారంభించి పోయిన వేమన పద్యాల బంగారుగని యొక్క తవ్వకపు పని మళ్ళీ తెలుగునాట మొదలైంది.

III. ఎ) కొండవీటి వాదం:

'వేమన యోగీంద్ర చరిత్రము'19 వ్రాసిన పూర్ణయాచారి ప్రకారం కొండవీటి సీమనేలిన రెడ్డిరాజుల వంశంలో (వంట రెడ్లు) పుట్టిన వేమారెడ్డి వేమన. వేసున కొమరగిరి వేమారెడ్డి, మల్లమాంబల తృతీయపుత్రుడు. కోమటి వెంకారెడ్డి అనబడే అనవేమారెడ్డికి కనిష్ఠ సోదరుడు. వేమారెడ్లు శ్రీనాథుడు, భాస్కరుడు మొదలైన కవులను పోషించారు. పూర్ణయాచారి రెడ్డిరాజుల వంశవృక్షాన్ని ఆయా రాజులు పాలించిన కాలంతో సహా ఇచ్చాడు. వాటిని యధాతథంగా ప్రక్క పేజీలో ఇస్తున్నాను. 'ఎ.డి. 1328 సం-1428 సం॥ వరకు 100 సం॥ రెడ్ల ప్రభుత్వం' సాగిందనిపూర్ణయాచారి ప్రొస్ పెట్టాడు. 'ఈ వేమనయోగి యిప్పటికి అనగా ఎ.డి. 1912 వ సంవత్సరానికి 530 సంవత్సరాల క్రిందటివారు' అని వేరున కాలాన్ని తేల్చిచెప్పాడు..

పై వంశ వృక్షాన్ని కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు ఖండించారు. 'వేమన యోగీంద్ర చరిత్రమను దానిని వ్రాసినవారు ఈతడు కొండవీటి ప్రభువైన రాచవేమారెడ్డి తమ్ముడని వ్రాసియున్నారు. ఇందుల కాధారమేమియు నిచ్చియుండ లేదు. ఇందలి వంశవృక్షమును సరియైనది కాదు. సంవత్సరములును గొంచెము . హెచ్చు తక్కువగ నున్నవి. కొమరగిరి రెడ్డికి కోమటి వెంకారెడ్డి, రాచవేమా రెడ్డి, వేమనయోగియను ముగ్గురు కుమారులున్నట్లు చెప్పబడినది. కాని శాసనాదులను బట్టి చూడగా కుమారగిరి రెడ్డి 1390-1400 వరకు

రాజ్యము చేసినట్లున్నది. ఇతరు అనపోత రెడ్డి కుమారుడు. ఇతని చెల్లెలి భర్తయే కాటయవేముడు.

కుమారగిరికి సంతానము లేనందున, మనకర్తయైన వేమారెడ్డి యొక్క యన్నయగు మాచన యనువాని మనుమడగు కోమటి వేమారెడ్డి రాజ్యమునకు వచ్చి 1400-1420 వరకు పాలించెను. ఈతని కుమారుడే రాచవేముడు. ఈతడు 1420-1424 వరకు రాజ్యము చేసెను. ఈతడు కొండవీటి రాజులలో చివరివాడు. ఇతడే నిజముగ మన వేమనకు నన్నయైన యెడల వేమన పదునైదవ శతాబ్దమునకు మొదట నున్నవాడు కావలసియుండును. ఈతడు రాచవేమనకు దమ్ము దగు నేని పెదకోమటి వేమన యాతనికి దండ్రి కావలయు . ఈ రాజు సభలోనే శ్రీనాథుడు విద్యాధికారిగా

వంశవృక్షము



నుండెను. కావున నీ కాలనిర్ణయమే నిజమగు నేని వేమన్ శ్రీనాథుని కాలమువారు కావలసియుందును. 20

కాని లక్ష్మణరావుగారు ఈ కాలనిర్ణయాన్ని నిజమని నమ్మలేదు. వేమన ఇంతపురాతనమైన వాడే అయితే పూర్వకవులు, కనీసం శైవకవులైనా ఎందుకు పొగడలేదు? అని ప్రశ్నించారు. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు "నేమాభిధానులగు రెడ్డిరాజుల కాలమువాడి వేమన కావచ్చు"21 నని అభిప్రాయపడ్డారు. దానికి ఆయన చూపించిన కారణం కాటయ వేముని వద్ద రాయని భాస్కరుడను మంత్రి ఉన్నాడు కాబట్టి వేమన ఆయనను ప్రశంసించి ఉంటాడు. 22 శేషాద్రి రమణ కవులు కూడ కొండవీటి వాదాన్ని అంగీకరించలేదు. 23 దానికి వారు చూపిస్తున్న కారణమిది: వేమన కదిరితాలూకాలోని . కటార్లపల్లికి సంబంధించినవాడు. కటార్లపల్లిలో ఉన్నవారందరు పాకనాటి రెడ్లే కావున వేమనే పాకనాటి రెడ్డి. కొండవీటి రాజులు వంట రెడ్లు కాబట్టి వారిమధ్య బాంధవ్య బంధాలు ఉండడానికికూడ వీలులేదు.

పూర్ణయాచారి పుట్టించిన కొండవీటి వాదాన్ని ఒక వేటూరి ప్రభాకరశాస్త్రిగారే సమర్థిస్తున్నారు. కాని కాటయవేముని మంత్రి రాయని భాస్కరుడని వారు చూపిన సాక్ష్యం బలంగా లేదు.అసలు వేమన్న కొండవీటివారు అనే ప్రచారం పుట్టడానికి కారణాలు మూడు:

1. వేమన్న పేరు

2. వేమన్న లం

3. కొండవీటి పద్యం

వేమన్న కులం:

మనసులో కులమత భేదాల లోహకుడ్యాలను కూల్చివేసుకొని, వాటిని నోరారా తిట్టిన వేమన కులాన్ని తెలుసుకోవడం కేవలం ఆయన చరిత్రను నిర్మించుకునే సాధనాల కొరకేనాని వేరుకాదు.

'వేమన్న బ్రాహ్మణుడు కాదు. కాపు లేక రైతు' అని బ్రౌన్ 1824లో వ్రాశాడు. కాని 1829 నాటికి బ్రౌన్ తన అభిప్రాయం మార్చుకున్నట్టున్నాడు: 7

"His family name he never discloses, and hence imagine him to have been Zangum; the sect of Sudras known by this name are seceders from the common religion; their creed also corresponds with that taught by Vemana, and this is the only one not satirized by him."25

కాని ఈ అభిప్రాయాన్ని వంగూరివారు ఖండించారు. 20 బ్రౌన్ దృష్టిలో జంగాలు అంటే సంస్కర్తలనే కాని జంగముకులం అని కాదు. జంగాలదొక కులంగా ఇవ్వడు వాడుతున్నా దానిలో అన్ని కులాల వారున్నారు. వేనున్న కావు అని చెప్పడానికి అనేకులు ఈ కింది పద్యాన్ని ఉదాహరిస్తున్నారు.

"కలియుగమున నున్న కాపు కులానకు

వేమన తన కీర్తి విక్రయించె

ఉన్న ధర్మమెల్ల ఉర్వీలో నరులకు

కోరి బెట్టె పరము గోరి వేమా." (డి.1721,475)

కృష్ణా గోదావరి మండలాలలో రెడ్లు వేరు, కావులు వేరు. కాపులంటే తెలగాలు, నాయుళ్ళు, బలిజలు మొదలైనవారే. కాని నెల్లూరు, దత్తమండలాలలో, కొన్నిచోట్ల తెలంగాణాలో రెడ్డి, కాపు అనే పదాలు పర్యాయ పదాలుగానే వ్యవహరించబడుతున్నాయి. కృష్ణా గోదావరులలోని కావులలో కూడ ఎన్నో తెగలున్నాయి. కాబట్టి వేమన్న తెగని కొదుకు కుర్రలను కర్తక నిర్ణయించడం కష్టం. ఈ పరిస్థితిని చూసి బండారు. తిమ్మయ్యగారు 'కాపు'ను ఒక ప్రత్యేక కులవాచకంగా తలపక "ప్రకృతిమాత గారావు కుమారులకు సూచకముగా" భావించడం మేలు.. అంటున్నారు. 27 దానికి వేమన పద్యాల నుండే కాపుల

ప్రసక్తి ఉన్న కొన్ని ఉదాహరణలు ఇచ్చారు. అదిగాక పైవిద్యం "విశ్వదాభిరామ వినురవేమ" మకుటంతో ఉన్న పద్యం కాదు, బ్రౌన్ ప్రతులు 40లో రెండు ప్రతులలో మాత్రమే ఈ పద్యం ఉంది. (డి.1721, డి.1927). వావిళ్ళ ప్రతిలో లేదు. 28 ఈ పద్యాన్ని ఎంతవరకు నమ్మవచ్చునో చెప్పలేము. అయితే కావుల ప్రసక్తితో వేమన అనేక పద్యాలు చెప్పాడు.

ఇక వేమున్న కదిరి తాలూకాలోని కటార్లవల్లివాడు అనే ప్రవాదం ఉంది. కాబట్టి ఇతడు పాకనాటి రెడ్డి అని కూడ అన్నవారున్నారు. కొండవీటివారు పంటరెడ్లు కాబట్టి వేమన రాజవంశానికి చెందినవాడు. కాదనేది ఒక వాదం. అయితే వేమనను "వేమనృపాల శేఖరా" అని సంబోధిస్తూ ఒక పద్యం లభిస్తున్నది.

రాజైనవాడికి తెలియని, తెలిసినా పట్టించుకోని అనుభవాలు వేమన పద్యాల్లో కనిపిస్తాయి. వ్యావసాయిక జీవితంలో కుత్తుకబంటిగా మునిగివున్నవాడు మాత్రమే. చెప్పగలిగిన పోలికల్లో వేమన పద్యాలు చెప్పాడు. మచ్చుకు కొన్ని:

i) “దొంగ గొడ్డు మెడను దుంగ కట్టిన రీతి".

ii) "పంటచేను విడిచి పరిగె యేరిన యట్లు"

iii) "చేనులోని బొమ్మ చేసి కట్టిన యట్లు"

iv) "పండ్లుబడ్డ కుక్క వివరము వీకునా?

V) “కొంక నక్కజావ గొర్రెలేమిటి కేడ్చు?”

vi) గొర్రె చంకబెట్టి గొల్ల వెదకు రీతి"

vii) "శ్రమములో బుట్టు సర్వంబు తానాను”

సామాన్యుల జీవన పరిస్థితుల, పరిసరాల వర్ణనకు సంబంధించిన ఉదాహరణలు ఆ జీవితంతో నేమున్న గాఢమైన అనుభవాన్ని సూచిస్తాయి.

i)దొబ్బ నేర్చు కుక్క దుత్తలు మోసునా"

ii) "కుండ చిల్లిపడిన గుడ్డ దోపగవచ్చు"

iii) "కుక్క ముట్టినట్టి కుండ దొంతెక్కువా?”

iv) "తడికె బిర్రు పెట్ట తలుపుతో సరియానె!”

v) "కుక్క ఇల్లు బొచ్చి కుండలు వెతకదా??

జనజీవితాన్ని పరిశీలించినవాడి భావాలకీ, దానిలో మగ్నుడైవున్నవాడి భావాలకి భేదం ఉండి తీరుతుంది. దారిద్ర్యాన్ని వర్ణించిన తీరు అనుభవం లేనివాడికి సాధ్యమయ్యేదికాదు..

ఈ క్రింది ఉదాహరణలు చూడండి:

i)"పేద పేద గూడి పెనగొని యుండును"

ii)ధనము లేమి చూడ తలపనే పాపంబు".

iii) "విత్తహీనుడెంత రిత్తయైపోవును".

iv) "గోచిపాతకంటె కొంచెంబు మరిలేదు"

V) “అప్పులేనివాడు అధిక సంపన్నుడు”

కాబట్టి వేమన్న 'రాజు' అనే వాడుక నిరాధారమైనట్టిదే. రాచకుటుంబం నుండి వచ్చివాడు కావుననే ఆ స్పష్టతా, సాహసం అలవడ్డాయని వాదించేవాళ్ళున్నారు. వేమన్న సాహసాది సద్గుణాలు అతని నిశిత జీవితపరిశీలనవల్లా, అనితర సామాన్యమైన సూనృతంవల్లా ఏర్పడ్డాయని భావించవచ్చు.

"గట్టిగ నాల్గు రేడ్డురిని కండలు గోసియు యేవురన్ మెడల్

గొట్టియు ముగ్గురిల్లు చెడగాల్పగ ముక్తియు గల్గనేర్చునా

బొట్టును బోనమున్ భుజము పొక్కులు బూడిదె పూతలూర కే

పెట్టుటగాక భూజనులు పేర్మిని వేమ నృపాల శేఖరా!" (2.1723, 677)

కాని ఈ పద్యాన్ని గూర్చి ఏమీ చర్చ చేయకుండానే కొట్టి పారవేయవచ్చును. బ్రౌన్ ప్రతులలో ఒక్క ప్రతిలోనే ఈ పద్యం ఉంది. పైగా వేమన ఉత్పలమాలలు వ్రాయలేదని నేను గట్టిగా నమ్ముతున్నాను.

ఫలితమంతగా లేని పై చర్చ వలన మనమే కొన్ని నిర్ణయాలకు రావచ్చును. ఏ తెగకు చెందినప్పటికి వేమన బండారు తమ్మయ్యగారు భావించినట్లు రైతు కుటుంబానికి చెందినవాడు. వేమన పద్యాలలో కనిపించే వ్యావసాయక పరిజ్ఞానం కూడ ఈ ఊహకు బలాన్ని ఇస్తున్నది. రాజవంశాలతో ఇతని కెటువంటి సంబంధమున్నట్టు తోచదు. వేమన్న

రాజులను, అధికారులను దుయ్యబట్టడం, అట్టడుగు జీవితాల్లో మగ్నుడైనవాడు తప్ప చేయలేని సామాన్య జీవిత వర్ణన గావించడం దీనికి కారణంగా ' చూపవచ్చు.2 29

వేమన అనే పేరు పెట్టుకొన్నవారు చరిత్రలో తక్కువగానే కనిపిస్తున్నారు. సమయ అనే వీరకైన రాయలసీమలో మాత్రం ఇప్పటికీ ఈ పేరు పెట్టుకొన్నవారు కనిపిస్తున్నారు. కొండవీట నేమారెడ్లకు మాత్రమే ఇది ప్రసిద్ధంగా కనిపిస్తుంది. మతాచార్యునిబట్టి వేమారెడ్లకీ పేర్లు ఏర్పడి ఉంటాయని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాశారు. 30 కాని దీనిని బండారు తమ్మయ్యగారు సయుక్తికంగా ఖండించారు.నే) వీరశైవ మతాచార్యులలో నేను నామాంకితు లెవరూ కానరారు. పురాతన శివభక్తులలో మాత్రం బెలదేవ వేమనారాధ్యుడు, చేటుల వేమయ్యలు మాత్రం కనిపిస్తున్నారు.

అయితే 'వేమ' శబ్దానికి అర్థమేమిటో పరిశీలించవలసి వుంది. అయితే పేర్లన్నింటికి రూప నిష్పత్తి, అర్థ నిర్ణయం చేయడం సాధ్యం కాదు, పేర్లు అనేక కారణాల ఆధారంగా రూపొందుతుంటాయి. దేవతల పేర్లను బట్టి, గ్రామాలనుబట్టి, ఆహార పదార్థాలు, వృక్షాలు, జంతువులనుబట్టి పేర్లు పుడతాయి. 'వేమ' శబ్దాన్ని గూర్చి అభిప్రాయ మీవిధంగా ఉంది.

"The names Vema and Vemana do not appear to be used by the Telugus of present day. Vema or Vemana in sanscrit signify a loom. (See Wilson's sanscrit lexicon-Page 854, and the sabdartha Calpataru Vol II. Page 199). I believe these names to have been practical titles alone, without a definite meaning. Thus it is well known that the titles or names of Dante and Hafiz were not the original names of those Poets; the first of whom was named Durante or Durando (see Cary's Dante) and the second Mahammed Shamsuddin."32

బండారు తమ్మయ్యగారు 'వేమయ్య'కు అర్థాన్ని సాధించడానికి ఈవిధంగా ప్రయత్నంచేశారు:

...వేమయ్య యను నామము వేమ+అయ్య అని. వేమ యను సంస్కృతశబ్దము పయి అయ్య అను పదమును జేర్చుటవలన గాని, లేక యా పదమునే 'వేమ + అయ్య' యని నేను (వేపచెట్టు) అను వృక్షవాచకమగు తెలుగు శబ్దమునిటు చేర్చుటవలనగాని యేర్పడినది. 133

ఇదే మార్గములో వంగోలు వేంకటసుబ్బయ్యగారు కొంత చర్చ చేశారు:

'వేము శబ్దమేమి? వేమ వేప చెట్టు, ఇందుకు ప్రమాణము వేమనయే చెప్పి యున్నాడు. తినగ తినగ వేము తియ్యనుండు.. బుద్ధునికి బోధివృక్షమునకు లంకే యున్నది. ఈయన వలన నా వృక్షము మహాబోధి యాయెనో లేక యా వృక్షము వలన నీయన బోధిసత్త్వుడాయెనో సర్వజ్ఞులను తథాగతులే నిర్ణయింపవలెను. ఇటులే వట తరువునకును శ్రీదక్షిణామూర్తికిని సంబంధము గలదు. "చిత్రం వట తరోర్మూలే వృద్ధా, శిష్యాగురుర్యువా." గౌరాంగు చైతన్యస్వామికి 'నిమామ్'అను ప్రసిద్ధమైన పేరు కలదు. "నీమ్"

అనగా వేపచెట్టు, నింబవృక్షము; ఆయన జన్మస్థానమునకు ఎవి చెట్టునకు నేదో సంబంధము చైతన్య చరిత్రకారులు వ్రాసియు న్నారు. శ్రీవైష్ణవాళ్వార్లలో నగ్రగణ్యులగు శ్రీనమ్మాళ్వార్లకును చింతచెట్టునకును సంబంధము గలదన్న దేవరహస్యమును వైష్ణవులు చెప్పుదురు. ఇంగ్లీషు వారి పూర్వ పితామహులకు డ్రూయిడ్లు ఒకు వృక్షము క్రింద తపస్సు చేయువారట... ... Sage beneath the spreading onk. Sat the chrinal (2) hoary chief ఈవిధముగానే మేచెట్టు క్రిందనే కూర్చుండి బోధచేయుచుండిరి కాబోలు. అందువలన లక్షణావృత్తి చే నియనకు సమయను పేరేర్పడి యుండవచ్చును. కాబట్టి యిత్యాది విషయములు కూడ వేమనవంటి చర్చింపదగియున్నవి. 194

III బి) కొండవీటి పద్యం

ఊరు కొండవీడు ఉనికి పశ్చిమ వీధి

మూక చింతపల్లె మొదటి వీడు

అరశి చూడ బయలు అది ముక్తి శివుడయా విశ్వ, 35 (డి.1769, 171)

దాదాపు ముద్రితాముద్రిత ప్రతులన్నింటిలోను ప్రధమపాదం ఒదేవిధంగా ఉంది. ఒక డి. 1725 ప్రతిలో మాత్రమే "కొండపల్లె" అనే పాఠం కనిపిస్తున్నది. కాని ఇది లేఖక ప్రమాదంగానే తోస్తున్నది. ఇంతవరకు లభించిన సాధనాలు వేనున్నను కొండవీటికే ముడి పెడుతున్నాయి. కాని కొండపల్లితో అతని కెటువంటి సంబంధం లేదు. ఇక రెండవపాదంలోని 'మూక చింతపల్లె' పాఠమే ఎక్కువ ప్రతులలో ఉంది. పైగా 'మూగనేత లెల్ల మొదటి వీదు' అనేదానికి అర్థాన్వయం కుదరదు. ప్రాచీన ప్రతిలో మూగచింతపల్లి అని ఉంది. ఇటువంటి అర్థం కుదరని చోటులలోనే ఏదో గూఢార్థం కలదని వేదాంతపరంగా వ్యాఖ్యానం చేసినవారున్నారు. వారిలో కూడ బ్రౌనే ప్రధముడు: "The village of our body in which the deity dwells is Hill Town (The head?) his house is in back street (the spine). There in silenceis the first house. We gaze and continually view it, this is the beatitude" 30

ఇక రెండవపాదం ఉత్తరార్ధం మొదటివీడు, మొదటి యిల్లు, ముందరిల్లు మొదలైనపారిభేదాలతో ఉన్నది. 'మూగచింతపల్లి మొదటి యిల్లు'కు కూడ అర్థం అన్వయస్వంగా లేదు. 'మూగచింతపల్లి మొదటి ఊరు' అని ఉండవలెను కాని 'మొదటి అని రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు. ఈ పాఠాన్ని సందేహించారు. 37 మూడవపాదం - 'బయలు అది ముక్తి శివుడయా' అన్నదే స్వల్పభేదాలతో (చూడచూడ ఆడనే శివుడయా) ఎక్కువ ప్రతులలో ఉన్నది. 'ఆత్మ రాకపోక అదియెపో తత్త్వంబు' అనే పాఠం ఒక్క డి.1725 ప్రతిలోనే కనిపిస్తున్నది. అనేక ముద్రిత ప్రతులలో ప్రచురంగా బందరు ప్రతిలో పై కనిపిస్తున్న 'ఎడ్డెరెడ్డి కులమదేమని తెల్పుదు' అనే పాఠం తాళపత్ర ప్రతులలోగాని, బ్రౌన్ నాటికే వ్రాయించిన పత్రములలోగాని కనిపించదు. రెండు పాఠాలతో రెండు పద్యాలు

ఉన్నాయి (నెం. 569, 569). వావిళ్ళ ప్రతిలో 'ఎడ్డెరెడ్డి కులమదేమని తెల్పుదు' పొరమే ఉన్నది (1034). కాని ఏ అముద్రిత ప్రతిలోను చివరకు ప్రాచీనప్రతి (దీనిలో కూడ అరశి పాఠమే ఉన్నది)లో కూడ లేని ఈ పాఠం నమ్మదగినది కాదు. అంతేకాక వేమన తన నివాసపు భూగోరిక సమాచారాన్ని వర్ణించేటప్పుడు అర్థాంతరంగా తన కులప్రసక్తి తెచ్చినాడని అనిపించదు. 'ఎడ్డెరెడ్డి కులమదేమని తెల్పుదు' అంటే ఏమిటి? అదేమని తెల్పుదు? అంటే "ఏమంత గొప్ప కులమని చెప్పను?" అని అర్థమా? కాబట్టి గృహ పరిసర వర్ణనంలో ఈ పాదం బయటనుంచి వచ్చి అతుక్కున్నదేగాని రెండు పాదాల తర్వాత విద్యుక్రమంలో పుట్టినట్టుగా అనిపించడంలేదు. ఇక ప్రాచీన ప్రతిలో కూడ ఈ పాఠం లేదు. పై పరిశీలన ఆధారంగా ఈ పద్యానికి పార నిర్ణయం ఈ విధంగా ఉంది:

'ఊరు కొండవీడు ఉనికి పశ్చిమ వీధి

మూగ చింతపల్లె మొదటి వీడు

అరశి చూడ బయలు ఆడనే శివుడుండు'

ఈ పాఠ నిర్ణయంలో అన్వయ సహిష్ణుతను నా ధ్యేయంగా పెట్టుకున్నాను. ఇష్టాలకి తావులేదు. అదీగాక ఊర్ల పేర్లతో స్పష్టంగా ఒక్క ప్రదేశం యొక్క తాడ చెప్పే ప్రయత్నమే ఇందులో కనిపిస్తున్నది. కాబట్టి దీనిని అస్పష్టతలోనికి దిగజార్చి తాత్త్వికార్థాలను లాగడం ఫలితంలేని పని. ఈ పద్యార్థంమీద బండారు తమ్మయ్యగారి అభిప్రాయం చూడండి: "కేవలం వేదాంతమును బోధించు పద్యములలోగాని సాధారణముగా నితర బాహ్య విషయములను గూర్చి చెప్పు పద్యములలోగాని వేమన గూఢతకుగాని సందిగ్ధతకుగాని సందీయరు. చాటుమాటుల కాతని తేట కవితలో చోటులేదు. పై పద్యానికి రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారి అర్థమీవిధంగా ఉంది: "కొండవీటిలో బుట్టి కొన్నాళ్ళుండి, తర్వాత ఆరెంటిలో నేదోయొక్క పల్లెలో మొదట వసియించినాడను అర్థమిచ్చు పాఠాంతర మొకటి పై వలెనను కొంటిమేని, ఇతడు కొండవీటిలో బుట్టినవాడు కాదని సాక్షా శ్రీమాణము లభించువరకును మనమతడందు బుట్టినవాడేయని నమ్ముదుముగాక!" బండారు తమ్మయ్యగారికి వైవిధ్యంలో సందిగ్ధమేమీ కనిపించలేదు. వారి అర్థమిది

"వేమన పూర్వులు మొదట మూగచింతపల్లి యిల్లుగా అనగా నివాస స్థలముగా గలవారు. వేమన కాలము నాటికి వారియూరు కొండవీడు. ఆ యూరిలో పడమటి కాపురము, 140 తమ్మయ్యగారు చెప్పిన ఈ అర్థం ఎంతో స్పష్టంగా ఉండి నాకెంతో ఆమోదకరంగా ఉంది. చెప్పారు. ఆయన దీనికి కొంత వివరణ కూడ కొండవీటిని రెడ్డిరాజులు పరిపాలించే కాలంలో వేమన తాత ముత్తాత బకో మూగచింతపర్తినుండి కొండవీటికి వచ్చి అక్కడ స్థిరపడి ఉంటారు. ఆ కాలంలో రెడ్డిరాజుల కొలువులో ప్రవేశించిన మంత్రులు, దండనాథులు మొదలైనవారు తమ సంతానానికి ఆ రెడ్డిరాజుల పేరు పెట్టి ఉన్నారనటానికి అవకాశాలు ఉన్నాయి. వేమన పూర్వులెవరికో ఆ పేరు ఏర్పడగా వంశానుక్రమాన వేమనకు సంక్రమించి ఉంటుంది. తాతల పేర్లు తనయులకు పెట్టే ఆచారం ఉందికదా! తమ్మయ్యగారి పై ఊహ హేతుదూరంగా లేదు. 41 ఇక తృతీయపాదానికి అర్థం చెప్పడం కూడ కష్టంకాదు. "అరశి చూడ బయలు ఆడనే శివుడుండు" - కొండవీటి పశ్చిమ వీధిలోని బయలు (మైదానం) లో

శివాలయం ఉండి ఉంటుంది. ఆ దావుననే వేమన నివసించే ఇల్లు. ఇంటి చిరునామాకు వివరాలు చెప్పే పద్ధతి ఇది.

3.1 తుంగ వేమన

వేమన పేరుతో మన వేమన కానివాడొకడు ఉన్నాడని కనిపెట్టినవారు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు. వేమన పద్యాలను ముద్రించినవారిలో అనేకులు వేమన కదిరి తాలూకా కర్లపల్లిలో 'శార్వరి సంవత్సర చైత్ర శుక్ల నవమినాడు' తనువు చాలించాడని వ్రాశారు. క్యాంబెల్ ఈ విషయంలో కొంత విచారణ జరిపి వేమన్న వారసులమని చెప్పుకునే కుటుంబమొకటి కటార్ల పల్లెలో కనిపించిందని వ్రాశాడు.42 శర్మగారు కటార్ల పల్లెకు వెళ్లి సమగ్రంగా విచారణ చేసి వేమన్నలు ఇద్దరు ఉన్నారనే సంగతి లైట పెట్టారు. దానికి వారికి లభించిన సాధనాలు మూడు: 1. నల్లచెరువు చెన్నయ్య వేమన పురాణం; 2' 'వేమన యోగి చరిత్రం' తాళపత్ర ప్రతి; 3. కటార్లపల్లెలోని ప్రవాదం.

నల్లచెరువులోని గుడిలో వేమన విగ్రహం పట్టెనామాలతో ఉంది. అక్కడి పూజారి వేమన కథను ఈవిధంగా వినిపించాడు. వేమన కొండవీటి పెడిపాల కొడిది వంశంలో కనుగోళ్ళ గోత్రీకుడు, ఇతని పూర్వనామం పుల్లారెడ్డి. రాజైన అన్నతో కలహించి వచ్చాడు. తల్లితోగూడ నల్లచెరువునకు వలస వచ్చాడు. అక్కడ వ్యవసాయం చేసుకుంటుండగా మార్గంలో అతని తలపై పిడుగుపడి మరణించాడు. తర్వాత తల్లికి కలలో కనిపించి ఏడవరోజున మళ్ళీ పునర్జీవితుణ్ణి అవుతానని చెప్పి ఎనిమిదవనాడు బతికి "ఎట్లా బతికావు పుల్లారెడ్డి?!" అని అందరూ అడిగితే, "నా పేరు పుల్లారెడ్డి కాదు, వేమన" అని చెప్పాడు. అప్పటినుండి మహాత్ముడై తూర్పుదేశమంతా సంచరించి అనేక మహిమలు చూపాడు. ఇంగ్లీషు దొరలు కూడ అతని అద్భుతాలకు మెచ్చి గౌరవించారు. అతని తల్లి అచ్చమ్మ కోడూరిలో, భార్య ఆదిలక్ష్మమ్మ కుచ్చెర్లపాడు గ్రామంలో మరణించారు. వారి సమాధులిప్పటికీ అక్కడున్నాయి. కటార్లపల్లెలో వేమన సజీవంగా సమాధిగతుడైనాడు.

కాని కటార్లపల్లెలోని ధర్మకర్త చెన్నరాయని వద్ద ఉన్న తాటాకుల గ్రంథం వలన ఈ వేమన మన వేమన కాడని తెలుస్తున్నది. ఆంధ్రసాహిత్య పరిషత్తులో ఉన్న "వేమన యోగి ద్విపద చరిత్రం" అనే తాళపత్ర గ్రంథమూ ఇదీ ఒకటే. అందులోని కొన్ని వాక్యాలు ఈ కింది విధంగా ఉన్నాయి: 435

"ఇతడు శ్రీహరి పుత్రుడితడు పావనుడు / మున్ను వేమన

పరమ ముఖుడైనాడు / అతడె యితడని పల్కి ఆశ్చర్యమంది /

మంత్రాక్షతంబుల మహిమల చేబట్టి వేమనార్యుని మీద

వెదజల్లి రంత.....”

ఇది చరిత్ర కాదు. వాడుక కదల పుట్ట. ఇందులో నల్లచెరువు చెన్నయ్య చెప్పిన కథ లేదు. దీనిప్రకారం శ్రీ వైకుంఠంలో చెన్న కేశవులు, ఆదిలక్ష్మి వేమన్నను పిలిచి భూలోకంలో అవతరించమన్నారు. ఇతనితండ్రి తుంగవంశపు కేశవుడు. తల్లి లక్ష్మమ్మ (అచ్చమ్మ). కేశవ

నారాయణులు తమ్ములు. మార్కాపురం చెన్నకేశవ స్వామికి భక్తులు. తర్వాత వీరు కదిరి దగ్గరి రేపల్లెకి వచ్చారు. ఇదే ఇప్పుడు పాత రేపల్లె; పాతర్లపల్లె అని వ్యవహరించబడుతున్నది. వేమన పుట్టినదిక్కడే. అందరికి తత్త్వబోధ చేస్తూ కటార్లపల్లెలోనే ఉన్నాడు.

నల్ల చెరువు కథను కటార్లపల్లెవారు వేమన కొండవీటి సంబంధాన్ని మినహాయించి అంగీకరించారు. తుంగ వేమనకు కొండవీటితో ఎటువంటి సంబంధం లేదు, వేమన పేర వచ్చే 'వర్ధాన' (ని) నాదులు, గౌరవ మర్యాదల కొరకు వేమనకు కొండవీటి నంటగట్టినాయని, తుంగ వేమన వంశానికి చెందిన చెన్నరాయుడు విప్పి చెప్పి తన

నిజాయితీని చాటుకొన్నాడు. కాని 'మన వేమన'కు కొండవీటితో ఉన్న సంబంధాన్ని నీరు నమ్ముతున్నారు.

తుంగ వేమన మన వేమన కాదనడానికి మరొక సాక్ష్యం తాటాకుల పుస్తకంలోనే ఉంది. అందులోని ఆటవెలది పద్యాలకు మకుటం "బాలచక్రవేమ భవ్యనామ" అని ఉంది. "పరన రాము, బౌద్ధరామ" అని పాఠాంతరాలు, కొన్ని అసలు వేమన పద్యాలే. ఉన్నాయి. పద్యాలు ఫక్కీలోనే తుంగ వేనుని మకుటం మాత్రం మార్చి యధాతధంగా దించుకొన్నాడు. మచ్చుకు కొన్ని పద్యాల

1 ***"ఆది త్రిమూర్తులు ఆత్మలో నున్నారు.***

బంధించి తెలిపితే బైటపడును,

హృదయ మందు గురుని వుండ జాడగ లేదు

బాలచక్రవేమ భవ్యనాము. "

2 ***"యాత్ర బోయిన వాడు యెన్నా ళ్ళు***

తిరిగినా పారమైన ముక్తి పదవి లేదు.

మనసు నిల్చినవాడు మహనీయ మూర్తిరా

బాలచక్రవేమ భవ్యనాము.".

పై పద్యాలు బ్రౌన్ ప్రతులలో కనిపించవు. వాచర్ల ప్రతిలో ఒకటి బందరు ప్రతిలో రెండు " కన్పిస్తున్నాయి. ఈ తాటాకుల గ్రంథం నుండి పూర్ణయాచారి కూడ పద్యాలను యేరుకున్నాడని తెలుస్తున్నది.

తుంగ వేమన జన్మ తేదీని తెలిపే పద్యమొకటి ఈ గ్రంథంలో ఉంది: వేమన శా.శ. 1602వ శార్వరి సంవత్సరంలో (ఎ. డి. 1780) జన్మించాడు. విచిత్రంగా మన వేమన మరణ కాలంగా

ప్రచారంలో ఉన్న తేదీ కూడ ఇదే కాని ఈ తేదీలను నమ్మడానికి మనకెటువంటి ఆధారాలు లేవు. అదీగాక నిన్న మొన్న వేమన పద్యాలను ముద్రించినవారి వ్రాతలే ఇవి.

తుంగ వేమనేకాక ఇటువంటి 'స్వోద్ఘాటిత' (Self-styled) వేమన్నలు ఇంకా చాలామంది ఉండి ఉండవచ్చును. అప్పటికే ప్రసిద్ధికెక్కిన వేనున్న విద్యచట్రాన్ని, మూసలను ఉపయోగించుకొని తమ భావాలను ప్రచారం చేసుకోదలచినవారు కావచ్చును. దీనివలన ప్రక్షిప్తాలతో పెరిగిపోయిన వేమన సంప్రదాయ మొకటి ఏర్పడి ఉంటుంది.

రాయలసీమలో వేమన మఠాలు అనేకమున్నట్టు జనశ్రుతి ఉన్నది, కాని కటారుపల్లె మారి తప్ప మిగిలిన వాటి గురించి వినపడడం లేదు. అయితే పది పదిహేనేండ్ల తం వరకు 'వేమనవారు' అనే ఘరానా భిక్షుకులు ఊర్లలోకి జాతరగా వచ్చేవారు. ఢ్ఢదారులై, బక్క గుఱ్ఱాలెక్కి వచ్చేవారట! బిక్షకులుగా మారని పూర్వకాలంలో వీళ్ళంతా చున్నవలెనే మతం తిరుగుబాటుదారేమో! వేమన్నలాగే పద్యాలు చెప్తూ ఊరూరు జరుగుతుండేవారేమో! కాలక్రమాన వేమన పద్యాల 'వేడి' తగ్గి వేమన్న పేరు చెప్పుకుని కుల స్థాయికి దిగజారి ఉంటారు.

"వేమననగ యోగి వెలపె లోకములోని" వంటి పద్యాలు వీరు చెప్పినవే అయిఉంటాడు ఈ ఊహాలను ఆధారాలతో నిరూపించాలంటే రాయలసీమలో విస్తృతంగా సంచారాలు చేసి, ప్రత్యేకంగా పరిశోధించవలసిన అవసరం కనిపిస్తున్నది.

3.2 అవతారికల్లో వేమన

ఆంధ్ర కవుల చరిత్రను తెలుసుకోవడానికి కావ్యావతారికలు ప్రధానమైనవి. అవయినా కవులు తమను పోషించిన ప్రభువులను ప్రశంసిస్తూ ప్రసంగవశాన చెప్పినవే. కాబట్టి అవతారికలలో మనకు లభించే చరిత్ర శకలప్రాయమైనది. ఆ ముక్కలను వీరి ఒకచోట పేరిస్తే ఏర్పడే మూర్తి యొక్క బాహ్యరేఖలు అస్పష్టంగా ఉన్న అసంపూర్ణ చిత్రమే అవుతుంది.

వేమన వంటి ఆశుకవిని, పామర భాషలో ఊరూరా పద్యాలు వెదజల్లుతూ తిరిగే దేశ ద్రిమ్మరి కవిని, సలక్షణమైన భాషలో ఒక్క కావ్యమైనా వ్రాయని ముక్తక కవిని మన ఆవతా వెతకడం మృగతృష్ణల వెంట పరుగులు తీసినట్టవుతుందేమోనని అనుమానం. కాని కావ్యకవులలో కూడ ఏ సహృదయ శేఖరుడో వేమన్నను పేర్కొని ఉండడా అనే ఆశ పరిశోధకునికి ఎప్పుడూ చావదు. ఇటువంటి ఆశావాదంతోనే వంగూరి సుబ్బారావుగారు అవతారికలను మొట్టమొదటిసారిగా త్రవ్వి కొన్ని సత్యాలను వెలికి తీశారు. ఆయన పరిశ్రమ అపారమే అయినా దాని ఫలితాలలోని "చొక్కాపుతనాన్ని" గీసి చూచుకోవలసి ఉంది.

1.కృష్ణరాయని కాలం వాడైన యెఱ్ఱాప్రెగడ తన మల్లణ చరిత్ర కావ్యాదిలో పూర్వకవులతోపాటు వేమన్నను పేర్కొన్నాడు.

"వినుతు లొనర్తు నాంధ్ర సుకవి ప్రభు నన్న యభట్టు తిక్క య

జ్ఞాను, శివదేవు, భాస్కరుని, జక్కన, నాచన సోము సర్వాదే
వుని, భవదూరు, వేము, నలపోతన, బిల్లలమఱి వీరభ
ద్రుని శరభాంకు, వీరకవి, ధూర్జటి, కేతన, భట్టబాణునిన్,"

ఇందులో శైవకవుల సంఖ్య ఎక్కువ. కృష్ణరాయని కాలంవాడైన యెట్టా పెగ్గడ శైవకవులసంఖ్య యెఱ్ఱాప్రెగ్గడ పేర్కొన్నాడు కాబట్టి వేనున్న కృష్ణరాయలకు పూర్యుడై ఉంటాడని 1386-1505ల మధ్యవాడుగా చెప్పవచ్చునని వంగూరి వారి అభిప్రాయం. కాని బండారు తమ్మయ్యగారు దానిని సయుక్తికంగా ఖండించారు. 45 కృష్ణరాయల కాలంనాటి ధూర్జటీని కూడ పూర్వకవులలో చేర్చడంవలన ఈ కృష్ణరాయలు శ్రీకృష్ణదేవరాయలు కాకపోవచ్చును. వంగూరివారు తలచినట్లు "భవదూరు" అన్నది వేమనకు విశేషణం కాదు. రెండూ వ్యక్తవదాలే. పై పద్యంలోని వేమన మన వేమన కాడు. శివకవుల సరసన పై పేర్కొనబడ్డాడు కాబట్టి మరెవరో చరిత్రకెక్కని శివకవి కావచ్చు.

2.లక్ష్మణకవి రచించిన 'కంచి యేకాగ్రు లింగశతకం.' ఈ కవి కౌండిన్య గోత్రనిమ్మల వెంకటార్య సుతుడు.

సీ. వ్యాస వాల్మీకుల వర్ణించి యాకాలి

. దానుల నెమ్మది దలచి (న)న్న

వరుస తిక్కన మంత్రి యదవులు గొనియాడి

భీమ వేమానంత బిరుదు కవులు

బడబార్య, పెద్దన్న, బాణ, యాజిన దేవ

సత్కవీంద్రుల నెల్ల సన్నుతించి

నే నేర్చు విధమున నీ యంకితంబుగా

చెప్పెద శతకంబు చిత్తగింపు

గ. పరమ పావన చారిత్ర ఫాలనేత్ర

విషమకర శరభంగ వృష తురంగ

యోగి హృత్సంగ బాల చంద్రోత్తమాంగ

అంబికార్ధాంగ కంచి యేకా గ్రులింగ.

'వేములవాడ భీమకవి బిరుదు (ఉద్దండ కవులలో జేరినవాడని ఈ పద్యమువలన వ్యక్తమౌతున్నది' అని బండారు తమ్మయ్య గారన్నారు. 46 కాబట్టి ఇతడు మన వేమన కాకపోవచ్చు. కాని భీమకవి వంటి పాండిత్యం లేకపోయినా, పలువురిని పద్యాలలో తిట్టడంలో ఇద్దరికీ సామ్యమున్నది. అయినా దీనివలన వేమన బిరుదకవి అవుతాడా? 3. పింగళి యెల్లనార్యుని 'తోభ్య చరిత్రము':

సీ. భక్తిమై రేణుక ప్రమథోత్తము నుతించి..

మాయ దేవాహ్వయు మహిమ పొగడి

చెలగి యథా వాక్యముల నన్నమయగారి

భజియించి మొక్కిడి పాలకురికి

సోమన్నగారిబ్రస్తుతి చేసి ప్రియమంది

. శివదేవ ముఖ నవకవుల నెంచి

గణపతి దేవుని ఘనత సన్నుతి చేసి

వేమన కీర్తించి విమల, మతిని

గీ. వ్యాస వాల్మీకి కాళిదాసాది ఘనుల

నన్నపార్యుని దిక్కను యజ్ఞ నేత్ర

ప్రెగడ ధూర్జటీ బోతన భీమ కవిని

చెలగి శ్రీనాధ ముఖ కవిశ్రేణి దలచి

యెల్లవార్యుడు క్రీ.శ. 1500-1620 ప్రాంతం వాడని కవుల చరిత్ర చెప్తున్నది. పై చర్యంలో మొదటి నాలుగు సీనపాదాలలో పేర్కొనబడిన వారెవరూ కవులు కాదు. శైవ మతోద్ధారకులు, వీరితోపాటు మన వేమన పేర్కొనబడతాడా అని తమ్మయ్యగారి సందేహం, 47 గీతంలో కూడ మొదటిపాదంలో సంస్కృత కవులు, మిగిలిన వాటిలో ఆంధ్ర కవులు ఉన్నారు. పై పద్యంలోని వేమన మనవాడు కాదు అని బండారు వాదం.

4.అన్యవాద కోలాహల కర్త ఉపయోగీంద్రుని పద్యం:

సి. బసవయ్య నాచన్న బసవయ్య నిజలింగ

చిక్కయ్య కక్కయ్య చిత్తగించి

మాచయ్య సవరం నాచయ్య కవికేత

బ్రహ్మయ్య బొమ్మయ్య బ్రస్తుతించి

వేమయ్య వేకాంత రామయ్య బశ్లేష

మల్లయ్య నల్లయ్య మది భజించి

హొన్నయ్య మేదరి చెన్నయ్య శివరాత్రి

సంగయ్య వంకయ్య సన్నుతించి

గీ. కోరి యన్యవాద కోలాహలంబను

సీస శతక మింపు జిగురు లొత్త

నే నుపన్యసింతు నే కార్చు గురు చిత్త

నలిన భృంగ సోమనాధ లింగ.

శివయోగీంద్రుడు 15, 16 శతాబ్దాల వాడని కొందరు చెప్పినట్టు వ్రాశారు. కాని ఈ వేమన్న శివభక్తులలోని వాడు కావచ్చునని వంగూరివారే అభిప్రాయపడ్డారు. అన్యవాద కోలాపాలకర్త శివయోగీంద్రుడే అనడానికి ఆధారాలు లేవని బండారు తమ్మయ్యగారు. తమ పరిశోధన ద్వారా తేల్చారు. 48 పై పద్యంలోని వేమన బసవ పురాణాది గ్రంధాలలో వర్ణించబడిన వీరశైవులలో ఒకడు కావచ్చు. ఇతడు చేటల వేమన్న కావచ్చునని. తమ్మయ్యగారు తలచారు.

5. తురగా రామకవి 'నాగర ఖండము':

సీ. ప్రాచేతను, బరాశర కుమారు, గాళిదా

సు, మయూరు, భవభూతి, జోరు, దండి,

బాణు, ధనంజయు, భారవి, జయదేవు,

భాషని, శ్రీహర్లు, బ్రవరసేను

మల్లణు, బిల్లణు, మాఘు, మురారిని

క్షేమేంద్రు, పటమూలు, సోమనాథు,

శివతత్తు, శివదేవు, జిన్మయు, భవదూరు,

శరభాంకు, రాజశేఖరుని, వేము,

గీ. నన్న పను, దిక్కమళి, ప్రబంధ పరమేశు

సాధు నాధర్వణాచార్యు [!] ఆంధ్రమౌళి

భాస్కరును నలరు శ్రీనాథ భట్టు, భీము,

సోము, నమరేంద్రు దలతు మత్సుకనాత్మ.

పై నాలుగు సీసపాదాలలోనివారందరూ సంస్కృతకవులే. శైవకవులు. వారి సరసన పొగడబడిన వేమన మన వేమన్న కాదని బండారు తమ్మయ్యగారి అభిప్రాయం. 19

ఆంధ్రకవుల ప్రసక్తి ఎత్తుగీతలోని ఉత్తరార్ధంలోనే ఉన్నది. బహుశ ఇందులోని వేముడు పండితారాధ్య చరిత్రలో వర్ణించబడిన బెలిదేవర వేమనారాధ్యుడేమోనని తమ్మయ్యగారు. ఊహించారు. వీరేకాక ప్రసన్నాంజనేయ శతకకర్త కాక మిగిలిన ముగ్గురు ప్రసిద్ధులు వంగూరి వాదన. పై అవతారికల కాలాన్నిబట్టే వారి కాలం నిర్ణయించాలని ఆధారంగా వంగూరి వారు:

"అందువలన వేమన్న క్రీ.శ. 1500 మొదలు పూర్వ కవులలో జేరి స్తుతినొందు చున్నాడు. కావున స్థూలముగా 1400-1500 నడుమవాడని నిర్ణయమైనది 51 అని వ్రాసినారు. కాని పూర్వకవి స్తుతులలోని వేమన మన వేమన కాడని బండారు తమ్మయ్యగారు భావించారు. పైగా పూర్వకవులు మన వేమనను పేర్కొన్నారనడానికి అవకాశాలు తక్కువ. పూర్వులు వేమనను యోగిగానే భావించారుకాని కవిగా

3.3 నందన సంవత్సర విద్యం

"నందన సంవత్సరమా

నందిత కార్తీక శుద్ధ పున్నమ నాడే

వింధ్యాద్రి సేతు బంధన

సందున నొక వీరుడేలు చాటర వేమా 52 (డి. 1723, 536)

పై విద్యాన్ని గూర్చి మొట్టమొదటిసారి బ్రౌన్ ప్రస్తావించాడు. వేమన జన్మించిన తేదీ ఈ పద్యంలో ఉన్నదనీ కాని అది అస్పష్టంగా ఉన్నదనీ బ్రౌన్ వ్రాశాడు. ఈ పద్యంలో ఒకానొక తిథిని సూచించడానికి కావలసిన సాధనాలు అన్నీ ఉండి ముఖ్యమైన 'వారం' లేకపోవడం వలన పరిస్థితి అన్నీ ఉండి అల్లుని నోట్లో శనికూడ ఉన్నట్టయినది. నందన సంవత్సరం 60 ఏళ్ళకొకసారి వస్తుంది. కాబట్టి ఇది ఏ నందన సంవత్సరమో తెలుసుకునే అవకాశం

లేదు. ఎ.డి. 1772; ఎ.డి. 1712; ఎ.డి. 1652 లలో చివరిదే వేమన కాలంగా కనిపిస్తున్నదని మ్యాక్ నాల్డ్ అభిప్రాయపడ్డాడు. వంగూరి సుబ్బారావు గారు తమ వాదన కనుకూలంగా 1412, 1472 లు కూడ నందన సంవత్సరాలే కాబట్టి వేమన క్రీ.శ. 1412 ననే పుట్టి ఉంటాడని తీర్మానం చేశారు. 54 కాని వంగూరివారి కాలం నియుక్తికంగా ఖండించబడింది. మ్యాక్డొనాల్డ్ నమ్మిన ఎ.డి.1652 కాలాన్నే అనేకులు ఆమోదించారు. ప్రాచీనప్రతి వయస్సును బట్టి ఊహించిన కాలం కూడ దీనితో ఏకీభవిస్తున్నది.

అధిక సంఖ్యాకులు చెప్పిన కాలంతో ఇది సరిపోతున్నా నాకీ పద్యం వేమనేదేను తోచడం లేదు. ముఖ్యమైన కారణం వేస్తున్న బాణీలో ఈ పద్యం లేకపోవడమే. 'నందున అనే వెలుసుమాట ఉన్నది అంటేనే అది వేమన్నదన్న మాట అని రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు వ్రాశారు. కాని మాటిదనానికి, స్పష్టతకు పేరుబడ్డ వేమన ఇటువంటి అసంపూర్ణ విద్యరచన చేస్తాడా అనిపిస్తున్నది. ఈ పద్యం బందరు 2151) వావిళ్ళ ప్రతులలో (2717) ఉన్నా ప్రాచీన ప్రతిలో లేదు. తంజావూరులోని ఐదుప్రతులలోనూ, లేదు. కాకినాడ ప్రతులేడింటిలో మూడింటిలో మాత్రమే ఉంది. మధ్యకాలంలో పుట్టిందై ఉంటుందని చెప్పవచ్చు. ఈ పద్యం

3.4 అన్యదేశ్యాలు

స్వభాషలోనికి అన్యదేశ్యాల ప్రవేశాన్ని ఎవ్వరూ ఆపలేరు. ప్రజల నిత్య వ్యవహారంలో ఉన్న జీవభాషతో గాఢపరిచయం ఉన్న వేమనలాంటి వారి కవిత్వంలో అవి పిలువని పేరంటంలో బిలబిలమంటూ వచ్చి చేరుతాయి. అప్రయత్నంగా వాడిన ఈ మాటలే భవిష్యత్తులో చరిత్ర శకలాలౌతాయని వేమన ఊహించి. ఉండడు.

1600లో విజయనగర పతనం మహమ్మదీయ ప్రాభవానికి నాంది పలికింది. ముసల్మానులవీడలు క్రమంగా తెలుగువారిపై పాకుతూ స్థానికుల జీవన విధానాన్ని ఎట్లా ప్రభావితంచేశాయో 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'లో సురవరం ప్రతాపరెడ్డిగారు సోపపత్తికంవర్ణించారు. 55 ఆనాటి కవుల కావ్యాలలో పార్సీ వదాలు మిళితమైనాయి. ఆ కాలంలోమహమ్మదీయులు హిందువులపై జరిపిన ఘోరాలన్నింటిని అప్పటి కవులు ముఖ్యంగాశతకకవులు మిక్కిలి ఆవేశంతో, ఆవేదనతో వర్ణించారు. 56 వారి పద్యాలలో కైజారు,వలాం, తాజీము, నమాజు వంటి పార్సీ పదాలెన్నింటినో ధారాళంగా దొర్లించారు. ఇకప్రజలలో ఒకడై సంచరించిన వేమన్న కవితలో ఎట్లా ప్రవేశించకుండా ఉంటాయి? తురకలప్రసక్తి వచ్చినప్పుడు వేమన్న శివమెత్తినట్టు తిట్టాడు. అసలు అతనికి మత విషయంలోస్వవర భేదం ఉండదు. దేశీయమతాలైన శైవ వైష్ణవాలను కూడా చెండాడడానికి ఆయనవెనుదీయలేదు. ముస్లిం మత వ్యాప్తిని గురించిన ఈ పద్యం చూడండి:

1.పసరపు నంజుడు బెట్టియు

మసక సులతాను ముసలిమానుల జేసెన్

శశిముఖుల ధర మాంసము

కుసుమాస్తుడు బెట్టి చెరిచే కులజుల వేమార్

2.మక్కాకు పోనేల మరి తిరిగి రానేల

యేకమైన కర్తయెందు లేడో

అన్నట పరిపూర్ణుడల్లా మహమ్మదు విశ్వరిని

3. కూలినాలి చేసి గుల్లాపు పని చేసి

తెచ్చి పెట్ట యాలు మెచ్చ నేర్చు

లేదు తక్క విభుని వేమారు దిట్టును

పదిహేడవ శతాబ్దంలోనే ముసల్మానుపాలన కొనఊపిరి దశకు వచ్చింది. 1707లో భారంగజేబు మృతితో అంతఃకలహాలు పెచ్చు పెరిగి సామంతులు స్వతంత్రులైనారు. దక్షిణాన మొగలులప్రభావం చాలావరకు క్షీణించింది. 1757లో ప్లాసీ యుద్ధంతో మొగలురాజ్య చరిత్ర పూర్తిగా రూపుమాసిపోయింది. ముస్లింల పతనావస్థను సూచిస్తూ వేమనపద్యాలలో ఒక పద్యం లభిస్తున్నది:

రాళ్ళు నమ్మియున్న రాజాధి రాజులు

కూటి కెదలి భువిని కూలి చనిరి

రాళ్ళు పగులగొట్టి రాక్షస పుత్రులు

మాళ్ళు నూళ్ళు కలిగి మనిరి వేమ.

ఈ పద్యాన్ని అనువదిస్తూ చివర, బ్రౌన్ చేసిన వ్యాఖ్యాసమిట్లున్నది: "This is evidently airred at Mahammudan Government; estate is here mahal, the persian word" (728) "Verses of Vemana."

'మహల్ (లు)' అనే పర్షియా విదం వేమన్న నోటిలో 'మాన్లు' అయింది.'రాక్షసపుత్రులు' అనేది 'సైతాన్'కే బచ్చే' అనే వాడుకకు అనువాదమేమో! కాని మన దురదృష్టమేమోగాని వేమన పద్యాలలోని చరిత్రను తెలిపే కీలకమైన పద్యాలేవీ నిర్వివాదాస్పదంగా ఉండవు. వేమన్న చెప్పిన ఆటవెలదులలోని ధారాళమైన నడక వీటికి ఉండదు. అవి తరచుగా కందాలో లేక 'వేమ' అనే లఘుమకుటంతో ఉన్న నాలుగు పాదాల ఆటవెలదులో అయిఉంటాయి. వీటిలోని వేమన్న శైలి కూడ అనుమానాస్పదంగా ఉంటుంది. అంతేకాకుండా పై పద్యాలు చాలప్రతులలో కనిపించవు. తంజావూరు ప్రతులలో అసలుకే మృగ్యం. ప్రాచీన ప్రతిలో కూడా ఒకటి మాత్రమే కనిపిస్తున్నాయి.

ఏది ఏమైనా వేమనపద్యాలలో వర్షియా పదజాలం ప్రవేశించింది అనడానికి ఆటంకాలు లేవు. కాబట్టి మహమ్మదీయులు ఆంధ్రదేశాన్ని పాలించిన రోజులలో లేదా ప్రవేశించిన

రోజులలో వేమన్న ఉన్నాడు. సురవరం ప్రతాపరెడ్డిగారు వ్రాసినట్లు 1600-1752 మధ్య ఎక్కడో ఉన్నాడు. కాబట్టి అనేకులు తలచినట్టు వేమన 1650 ప్రాంతం వాడని చెప్పడానికి వెనుదీయవలసిన పనిలేదు. ప్రాచీనప్రతి కాలం దీనినే సమర్థిస్తున్నది.

3.5 చారిత్రక వ్యక్తుల ప్రసక్తి

రాయని భాస్కరుడు:

పరగ రాయని కుల బాచని ధనమెల్ల
భటులపాలు, కవులపాలు తలుప
నొనర హీన జనుని ధనము దాయాదులు
పాలు జారకాంత పాలు వేమ61

గుంటుపల్లి ముత్తన్నఃు

ప్రాకటముగ నిట్టి లోకములో గుంటి
పల్లె ముత్తుడెన్న పరమ గుణుడు
యన్న దానమునను, హరు పూజ చేతను
, హరుని లోన గలిసె యరుదు వేమ.

వేమన కాలాన్ని గూర్చి అత్యమిత పరిశ్రమ చేసి కూలంకషంగా చర్చి గావించిన వారిలో ముఖ్యులు వేటూరి ప్రభాకర శాస్త్రి, బండారు తమ్మయ్యగార్లు. సత్యాన్వేషణనూర్గంలో వారు చేసిన వాదోపవాదాలు ఒక దశలో వ్యంగ్య స్పర్శను సంతరించుకున్నా మరెన్నో అవాంతర సత్యాలను చరిత్ర పొరలను త్రవ్వి వెలికితీయడంలో కృతకృత్యులైనారు. వారి చర్చలలో ప్రధాన పాత్ర వహించినవి పైరెండుపద్యాలే. వేమనవంటి వాని కవిత్వంలోని అంతరంగ సాక్ష్యాలపై ఆధారపడడంలో ఎదురయ్యే అవాంతరాలు, భ్రమప్రమాదాలు ఎటువంటివో ఈ చర్చను గమనిస్తే తెలుస్తుంది.

పై రెండు పద్యాలలో ఇద్దరు చారిత్రక వ్యక్తులు ప్రశంసించబడ్డారు. 1. రాయని భాస్కరుడు, 2. గుంటుపల్లి ముత్తనామాత్యుడు. 'రాయని బాచన్న' అనేది రాయని భానునికి భట్టుకవులు

పెట్టిన ముద్దు పేరు, రాయని భాస్కరుని వేమన ప్రశంసించాడు. కాబట్టి అతడు జీవించిన కాలం ఆధారంగా వేమన్న ఎప్పటివాడో ఊహించడానికి వీలు కలుగుతుంది. కాని పరిష్కారాలు ఇంతటి అనాయానజనితాలైతే ఇక సమస్య వంగూరి సుబ్బారావుగారు కందిరీగల తెట్టెను కదిలించారు. రాయని భాస్కరుని చరిత్రను వ్రాసి గుంటుపల్లి సోమయ్యగారు ఎవరెవరికాలంలో రాయని రాజుల పట్టికను ఇచ్చారు. 1. కాటయ వేముడు, 2. ప్రౌఢ దేవరాయలు, 3. కృష్ణదేవ భాస్కరులున్నారో ఆ రాయలు, 4. పురుషోత్తమ గజపతి, 5. మంత్రి మానాటి కట్టుబాట్లు చేసిన రాయని భాస్కరుడు.

కాని బండారు తమ్మయ్యగారు తొణకకుండా మన వేమన్న పొగడినది భాస్కరుని దాతృత్వాన్ని కాబట్టి దానధర్మాలకు పేరువడిన వాడే ఈ రాయని భాస్కరుడని, అతనికొరకే అన్వేషించవలసి ఉన్నదని అభిప్రాయపడ్డారు.63 చాటువు వలన ఒక రాయని భాస్కరుడు కాటయ వేమా రెడ్డి (1380, 1400) వద్ద మంత్రి పదవిని నిర్వహించాడని తెలుస్తున్నది.

కలికి పసిండి గంటమున గాటయ వేము సమక్షమందు స

తలముగ రాయని ప్రభుని బాచడు వ్రాసిన వ్రాల మోతలున్

ఘలు ఘలు ఘల్లు ఘల్లు మన గంటక మంత్రుల గుండెలన్ని యున్

ఝలు ఝలు ఝల్లు ఝల్లు మనే సత్కవివర్యులు మేలు మేలనన్.

శ్రీనాథుడు కూడ లేబ్రాయంలో ఇతని ఆశ్రయంలో ఉండి ఉండవచ్చునని దానికాయన చాటువే ఆధారమని బండారు తమ్మయ్యగారు వ్రాశారు.

సీ. కాశికా విశ్వేశు గలిసె వీరా రెడ్డి

రత్నాంబరంబు లేరాయడిచ్చు,

.....

గీ. భాస్కరుడు మున్నె దేవుని పాలికంగె.

1386 లోని ఈ భాస్కరుడే రాయని భాస్కరుడైతే ఇతడు కృష్ణరాయలకు నూరుసంవత్సరాలు పూర్వుడు అవుతాడు. వేమున్న ఈ భాస్కరుడిచే పొగిడాడా అనేది ప్రశ్న. ఎందుకంటే కృష్ణరాయల అనంతరం 1516లో ఒక రాయనిభాస్కరుడు, 1529లో మరొక రాయని భాస్కరుడు ఉన్నారని వంగూరి సుబ్బారావుగారు వ్రాశారు. 65 కాబట్టి వేమన కృష్ణదేవరాయలకు పూర్వుడని తేలితే గాని వేమన ఆయనను పొగిడినట్లు కాదు. కృష్ణరాయలకు పూర్వుడని నిరూపించడానికి అవతారికలలోని పద్యాల ఆధారంగా వంగూరి సుబ్బారావుగారు కొంత నిష్పల ప్రయత్నం చేశారు.కాని మొదటి నుండి బండారు

తమ్మయ్యగారికి వేమనను అంత వెనుక కిడ్వడం ఇష్టం లేదు. కాబట్టి రాయని భాస్కరుని పొగడడానికి వేమన ఆయనకు సమకాలం వాడు గాని, సమీపకాలంవాడు కాని కానక్కరలేదు. మహనీయుల కీర్తి కలకాలం నిలిచి ఉంటుంది. కాబట్టి అనంతకాలం వారు కూడ వారిని ప్రశంసింప వచ్చునని వ్రాశారు.

"అన్నప్రదాతలు, నేరధాతలు నగు పుణ్యాత్ములు స్థిర కీర్తులగుటచే నేకాలము అందును కీర్తింపబడుచునే యుందురు." తమ్మయ్యగారి ప్రకారం కొన్ని పద్యాలను బట్టి వేనున 16:28 తర్వాతనే ఉన్నాడు.

"ప్రస్తుతంపు వే చదివిన

తప్పులున్న మిగుల నొప్పియుందు

వెలది (పణతి) సురత వేళ బిత్తలై యుండదా"

పాఠాంతరాలు: "తామపడక పట్లు బత్తలై యుండదా?"

**** చిత్తవై యుండదా?"***

ఈ పద్యం పండితరాయలు రచించిన ఈ క్రింది శ్లోకానికి అనువాదమట:

శ్లో|| అవసర పరితా వాణీ గణగణ రహితాపి (?) వహతా పరమోదం

రతి సమయే యువతీనాం భూషాపోనిశ్చ భూషణం భవతి..

వేమన కాలాన్ని 112-1440 దాకా నెట్టివేసిన వంగూరివారు, వేమన పద్యాన్నే రా అనుసరించాడని వ్రాశారు. కాని దీనిని బండారు తమ్మయ్యగారు సయుక్తికంగా ఖండించారు. పండితరాయలనే వేమన అనుసరించాడని వాదించారు. మొత్తంమీద వేమన 1650 ప్రాంతంలో పుట్టి 1720 ప్రాంతంలో సిద్ధిపొందాడని వా వాదం.68 కాని వేటూరి ప్రభాకరశాస్త్రి గారు 1650 ప్రాంతంలో వ్రాశారు. నిజానికి వీరిద్దరి నిర్ణయంలో పెద్దభేదంలేదు. 60, 70 సిద్ధిపొందాడని వ్రాశారు. సంవత్సరాల వ్యత్యాసమే వారిద్దరి వాదోపవాదాల కవకాశ మిచ్చింది.

అంతేకాక వేటూరి ప్రభాకరశాస్త్రిగారు గుంటుపల్లి ముత్తమంత్రి రాయని భాస్కరులు సమకాలికులు అనే వాదం లేవదీశారు. ముత్తమంత్రి ఈ క్రింది చాటువు ప్రకారం శా.శ. 15456 మృతి చెందాడు. 69

'పొందుగ శరజలనిధి పారి

చందన తరు చంద్ర శక వర్షంబుల్

దుందుభి నాషాఢంబున –

నందముగా వీరముత్తదరి గెన్ ధివికిన్ '

ఈ చాటునే కాక శాసనాలు సన్నుదులు మొదలైన అనేక సాధనాలు మొత్తని కాలాన్ని తెలుపుతున్నాయి. ముత్తని కాలంలో ఒక రాయని భాస్కరుడున్నాడు. ఇతడుమంత్రిమానా కట్టుబాట్లు మొదలైనవి కలిగించినవాడు. 'రాయని భాస్కరుని చరిత్ర' ప్రకాశం 'అతనికాదుకే కొండమంత్రి. అతని మనుమడే రామలింగ భాస్కరుడు. ముత్తామాత్యుడును నీ రాయని భాస్కరుడును నందవర ద్విజులు, సన్నిహిత బంధువులు. 70 కాబట్టి వీరిద్దరిని పొగడిన వేమన క్రీ.శ. 1400 కాలం వాడు కాదు. క్రీ.శ. 1623లో చనిపోయిన ముత్తని వర్ణించిన వేమన అదే కాలానికే చెందినవాడు. కాబట్టి తమ్మయ్యగారు పేర్కొన్న కొండవీటి రాయని భాస్కరుని కాలం, చాటువులోని ముత్తమంత్రి మృతి కాలం వేరువేరు. కాబట్టి భాస్కరుడు వేమన్న పొగడినవాడు కాడు. | మంత్రి మానాటి భాస్కరుడే మన భాస్కరుడు. అముద్రిత ప్రతులలో ఇద్దరిని పొగడుతున్న పద్యాలు ఒక్కచోటనే ఉన్నవి. పైగా ఒకే చాటుపద్యంలో ఇద్దరి పేర్లున్నాయి:

కమలభవాండ భాండమున గల్గిన నందనవరంపు టిండ్లలో

బ్రముఖుడు రాయని ప్రభుని భాస్కరుడే నెఱదాత పిమ్మటన్

విమల గుణేషు గుంటుపలి వీరయముత్తడె దాత భట్ట సం

భ్రమ ఘన దాన రూఢి నొకపాటి వదాన్యులనెన్న నేటికిన్.

అయినా వేమన కొండవీటి భాస్కరునే పొగిడినాడని, వేమన తర్వాత వాడే అయినా ఆయన స్థిరకీర్తి కావడంవల్ల ప్రశంసించాడనే వాదాన్ని బండారు తమ్మయ్యగారు వదులుకోలేదు. పైగా ముత్తమంత్రిని పేర్కొన్న వేమన పద్యాన్ని ఆయన సందేహించారు. ఈ పద్యాన్ని నమ్మకపోవడానికి వాదించారు. ఆధారాలు లేవని వేటూరి ప్రభాకర శాస్త్రిగారుఇక వేమన్న అనువదించాడన్న శ్లోకం పండితరాయలది కాదు పొమ్మన్నారు శాస్త్రి గారు. ఆ శ్లోకం 'ప్రసంగ రత్నావళి'లో సుభాషిత పద్ధతిలో చెప్పబడింది. 'ప్రసంగ రత్నావళి' 13886 సంకలనం చేయబడింది కాబట్టి జగన్నాథునికి దానితో సంబంధం లేదని తమ్మయ్యగారి వాదాన్ని ఖండించారు.

ముత్తమంత్రి ప్రాభవం వేమనకు తెలుసు. ఆయన అనంతరం (1623) కూడ వేమన జీవించి ఉన్నాడు. కాబట్టి 17వ శతాబ్ది పూర్వార్ధముందే వేమన ఉన్నాడు. అతనిని తర్వాతకి తెచ్చే ఆధారాలు లేవు. తంజావూరు లైబ్రరీలోని ప్రతులు కూడ చాలా పాతవి. 150 యేండ్ల క్రిందటి (ఇప్పటికి దాదాపు 200 యేండ్ల) లైబ్రెరీ లిస్టులలోనే వేమన పద్యాల ప్రతులున్నాయి. అవి అత్యంత శిథిలావస్థలో ఉన్నాయి. కాబట్టి వేమన్నను మరీ సమీప కాలానికి లాగరాదు - ఇది వేటూరివారి వాదం. '

మరల ఆంధ్రపత్రిక అక్షయసంచికలో వేమన పొగడినది మంత్రి మానాటి భాస్కరుని కాదని తమ్మయ్యగారు వాదించారు. 71 మంత్రి మానాటి కట్టుబాట్లోనర్చిన భాస్కరుని ప్రశస్తి వేరు. వేమన పొగడింది దాత భాస్కరుణే. మంత్రి మానాటి శాసనాలు మూడున్నాయి. వాటిలో ముగ్గురు భాస్కరులు పేర్కొనబడ్డారు. వారు ముగ్గురు ఒక్క భాస్కరుడే కావచ్చును కాని అతడు వేమన పొగడిన దాత కాడు. 1516 ఎ.డి. (శా.శ. 1438)లో నాదెళ్ళ అప్పయ మంత్రి వశిష్ఠ గోత్రుడూ, విద్వాంసుడూ అయిన రాయని భాస్కరునికి భర్తపూడి గ్రామాన్ని అగ్రహారంగా ఇచ్చాడని శాసనంలో ఉంది. ఇతడుమంత్రి మావాటి రాయని భాస్కరుడు కావచ్చు. కాబట్టే 1623 నాటి ముత్తమంత్రికీ ఇతనికి భేదం సూరేండ్లు. రాయలు సమ్మానించినవాడు కావున రాయని భాస్కరుడు గురజాడ శ్రీరామమూర్తిగారు వ్రాశారు. కాని రాయని కుమారుడు కాబట్టి రాయ

ఇంతా చర్చించి తమ్మయ్యగారు "మహాశయులారా! వేమన కాలనిర్ణయమునకు మార్గము అన్నియు యోమయములుగ నున్నవి. నా యభిప్రాయములు సరియైనవే యని నే చెప్పజాలను"72 అని ప్రకటిస్తే అది వేమన కాలవిషయంలోని జాటల్యాన్నే సూచిస్తున్నది. కాని వారి కృషిలోపం కాదు. అంతేకాక తమ్మయ్యగారు పై రెండు వేమన పద్యాలను ముఖ్యంగా ముత్తమంత్రి పద్యాన్ని మొదటి నుండీ సందేహదృక్కులతోనే చూశారు. "వేమన పద్యములను బట్టి యాతని కాలనిర్ణయ మొనర్చుట ప్రమాదరహితమైన మార్గము గాదని మునుముందే వ్రాసి, అయినను మారుదారి లేనందున నదియే శరణ్యమగుచున్నదని వేమన పద్యములను బట్టియే నా యొనర్చిన కాలనిర్ణయమును జేసి యుంటిని."73 పై రెండు పద్యాలు బ్రౌన్ సేకరణలు ఒకటి రెండింటిలో తప్ప లేవు. మొదటిపద్యం ప్రాచీనప్రతిలో కనిపిస్తున్నది. కాని రెండవది లేదు. ఆదయినా గణ యతీంగాలతో కుంటుతూ నడుస్తున్నది. బందరు, వావిళ్ళ ప్రతులలో "రాయనిబాచన" ప్రసక్తిలేదు. "పెరగ రాజకులులు పాతిన ధనమెల్ల" అనే పాఠం ఎక్కడినుండి వచ్చి చేరిందో ప్రతులలో రెండవ పద్యాన్ని "లోకములో గంటిన్ - తెలియదు. కొన్ని ముద్రిత పల్లెముత్తడెన్న" అని విరిచి ముద్రించబడినట్లు 'గుంటు'కు బదులుగా 'గంటు' అనే పారం కూడ కనిపించినట్లు

వేటూరివారు వ్రాశారు. కాని మళ్లీ మొదటికి వచ్చి చూస్తే ఇవి నిజంగా వేమనపద్యాలేనా అని అనుమానం కలుగకతప్పదు. విషయాన్నిబట్టి చూస్తే ఎప్పుడో దానధర్మాలతో కీర్తిగడించిన బాచన్నను వేమున్న పొగిడినాడన్నది పాసగని సంగతి. అసంఖ్యాకమైన వేమన్న పద్యాలను పరిశీలించి చూసినా అతడు సమకాలీన విషయాలను పట్టించుకున్నవాడే కాని ఎప్పటిదో గతాన్ని తవ్విన దాఖలాలు కానరావు, తెగడినా, పొగడినా తన అనుభవానికి వచ్చిన సంఘటనలకే వేమన ప్రతిస్పందించినాడనేది సామాన్యంగా మనకు తోచే సంగతి.

ఇక ఏ శాస్త్రీయ ప్రమాణాలదాకా వెళ్ళకుండానే సామాన్యంగా మనకు అలవాటైన నేనున్న శైలినిబట్టి నిరూపించుకోలేవు. చూసిన ఈ పద్యాలు నిర్ద్వంద్వంగా తమ సూనృతాన్ని తమ్మయ్యగారు ఊహించినట్లు ఇవి ఏ శిష్యుల ప్రక్షిప్తాల్ అయివుంటాయనుకున్నా, దానిని అవుననడానికి అవి నేనున్న పేరుతో ఉండడం 'తప్ప మరే తృప్తికరమైన సాధనాలు లేవు. పై పద్యాలు సహజమైన 'విశ్వదాభిరామ వినురవేము' అనే సంపూర్ణ మకుటంతోకాక, 'వేమా' అనే లము పరుగులతో మకుటంతో రచించబడ్డాయి. వేమన్న విద్యపాదాలకున్న ఎక్కడికక్కడ విరిగే తత్వం వీటిలో కానరాదు. ఒక పాదం తర్వాతి పాదంలోనికి చొచ్చుకొని

వచ్చిన పద్యాలిని మొదటి ప్రకరణంలో లఘు మకుటంతో ఉన్న నాలుగు పాదాల ఆటవెలదులు వేమనని.

కాకపోవడానికే వీలున్నదనీ, ఆశుకవితా సంప్రదాయంలో పుట్టిన తీరు ఇదికాదని వెనుక charchinchinaru.

గజపతి

అధముడైన మనుజు డధికుని జేబట్ట

అతని మాట నడుచు నవనిలోన

గజపతి గ్రుడ్డి గవ్వలు చెల్లవా!

"గ్రద్దవంటివాడు గజపతి కాడకో"

గజపతుల ప్రాబల్యం 1500–1550 ప్రాంతంలో కాని వెలసి ఉండలేదు. కాబట్టి వేమన వీరికి తర్వాతివాడై ఉంటాడని బండారు తమ్మయ్య గారు వ్రాశారు. 15వ శతాబ్దం నాటి తంజావూరు రాజులు వేమన రసవాదవిద్య చేత ఆకర్షితులై ఆయనను తంజావూరుకు పిలిపించి ఉండవచ్చుననే వంగూరివారి ఉపశ్రుతికి కూడ ఆధారాలు లేవు. టేకుమళ్ళ కామేశ్వరరావు గారొక విడ్డూరమైన వాదాన్ని సృష్టించారు. వేమన శంకరాచార్యుల కాలం వాడట 75 ఇద్దరు క్రీ.శ.800 ప్రాంతాలలోని వారట. ఇది భ్రమావరణను కూడ దాటిపోయిన స్వాప్నికావస్థ.

భవదూరుడు శరభాంకుడు

శివమూలుడు వేయుగోటు సిద్ధేశ్వరుడున్

శివ భృత్యుడు వట మూలుడు

శివమయ చిన్మయుడు సోమశేఖర గురుడున్.

బమ్మెర పోతన తన 'వీరభద్ర విజయం'లో తన గురువైన యివటూరి సోమవిభుని గూరి సోమశేఖరుడని కూడ వాడడంచేత పై వేమన పద్యంలోని సోమశేఖరుడు ఇతడు ఒక్కడేననీ, పోతన వేమనలిద్దరు ఒక్క గురువు వద్ద సహాధ్యాయులనీ వంగూరివారు. భ్రమపడ్డారు. ఈ భ్రమకు తమకు మొదటి నుండి ఉన్న 'వేమన 1412-1590ల మధ్య ఉన్నాడనే నమ్మిక' కారణం. వీరి వ్రాతల ఆధారంగానే దిగవల్లి వేంకటశివరావుగారు 'పోతన-వేమనల యుగము' అనే వ్యాసాన్ని ప్రకటించారు. 76 గద్యాల ఆస్థానకవులు కూడ దీనినే గుడ్డిగా నమ్మి వ్రాసినారు. కాని ఈ వాదాన్ని బండారు తమ్మయ్యగారు ఖండించారు. కాని

బండారువారు పై సోమశేఖరుడు పాల్కురికి కావచ్చునని చేసిన వాదం బలంగా లేదు. సోమనాథుడు అసలు వేమన ఇటువంటి గురుస్తుతి పద్యాలు చెప్పాడని నమ్మకం కలుగదు.

IV. వేమన ప్రాంతం

150 సంవత్సరాల క్రితం వేమన పద్యాలు చేతిలోపడిన వెంటనే వేమనను గూర్చి బ్రౌన్ ఈ విధంగా ఊహించాడు:

"Of his history, little is known. He was not a Brahmin, but capoo or farmer, a native of the Cuddapah district and born, I believe in the neighbourhood of Gandikotta." (1824)77

మరో ఐదేళ్ళపాటు వేమన పద్యాల అరణ్యంలో కొట్టుమిట్టాడిన తర్వాత వేమనను గూర్చి అనేకచోట్ల విచారణలు జరిపి కొంత సమాచారాన్ని సేకరించి మరికొన్ని వివరాలు ప్రకటించాడు బ్రౌన్. ఈ వివరాలు బ్రౌన్ అందరికన్నా ముందు ప్రకటించడంచేత, అనంతర పరిశోధకులందరికి అవే ఆధారం కావడంచేత వాటిని ఉటంకించక తప్పదు..

"... Of his birth place and circumstances very slight traditions have been preserved. He was by birth a capu or farmer. Some assert that he belonged to the family of Anavema Reddy, a chief in the Candanavol (or Curnool) country: and the brother of the poet is said to have commanded the fort of Gandicota. Some believe him to have been a native of 'Christtipad' in Candanul, other, Inakonda in Guntoor; and] have also heard it said he was born at Chitwel in Cuddapah district. And I have had opportunities of inquiring at all these places and have, after all, gained no information whatever. Yet his dialect in a few passages render it probable that Vemana was a native of the South-western of Talangana where these towns are situated." (1829)78

కర్నూలు, గండికోట, క్రిష్టిపాడ్, వినుకొండ, చిట్వేల్ ప్రాంతాలతో వేమన సంబంధాన్ని చెప్పే జనశ్రుతులతో బ్రౌన్ తృప్తిపడక స్వయంగా పై ప్రాంతాలకు వెళ్ళి విచారణ చేశాడు. కాని ఫలితాలు బ్రౌన్ శాస్త్రీయ బుద్ధిని, నిష్పక్షపాత వైఖరిని సంతృప్తిపరచలేక పోయినవి. ఇక తానే నడుం బిగించి వేమన పద్యాలలోనికి తలస్పర్శిగా దిగాడు. వేమన పద్యాలలోని 'మాండలికాన్ని' బట్టి వేమన్న "తెలంగాణం"లోని దక్షిణ పశ్చిమ ప్రాంతానికి చెందినవాడని నిర్ణయించాడు. భాష ఆధారంగా కవి చరిత్రను అన్వేషించే ఈ నూతన విమర్శ పద్ధతిని గూర్చి డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు గారు70 "ఈ వ్రాత మనకు రెండు విషయాలను వ్యక్తము చేయును. విదేశస్థుడగు బ్రౌన్ దొర, కవి ఉపయోగించిన మాండలికాలను బట్టి స్థల నిర్ణయము చేయు సంకల్పించెనన్న, అతడు మన భాషకు గల వివిధ మాండలికములను ఎంత చక్కగా పరిశీలించెనో తెలిసికొన్న ఆశ్చర్యము కలుగును. వాడుకభాషలోని బ్రయోగముల "నువయోగించిన కవియొక్క రచనను బట్టి అతని ప్రాంతమును నిర్ణయింపబూనుల అను విమర్శనపద్ధతి ఏర్పడుట రెండవది" మరియు 'ఆంధ్రీతరులలో

వేమనను గురించి వ్రాయువారికి బ్రౌన్ దొరయే ఆధారము' అని వ్రాశారు. ఆంధ్రేతరులకే కాదు, ఆంధ్ర పరిశోధకులకు కూడ ఇప్పటికీ బ్రౌన్ వ్రాతలే వరమ ప్రామాణికాలు.

వేమన్న పుట్టి పెరిగిన ఊరని వెతకడానికి ఇప్పటివరకు పరిశోధకులకు లభయమవుతున్నాయి

సాధనాలు మూడు. 1. వేమన్న పద్యాలలో వాడిన పదజాలం, 2. వేమన పద్యాలలోని తర్ల పేర్లు; 3. జనశ్రుతులు.

1. మొదట పదజాలాన్ని పరిశీలిద్దాం. వేమన వాడిన మాటలను బట్టి ఆయన ప్రాంతాన్ని బ్రౌన్ ఊహించిన 60 ఏళ్ళ తరువాత, బ్రౌన్ ప్రకటించిన వేమన పద్యాల ద్వితీయ ముద్రణాన్ని సమీక్షిస్తూ బ్రౌన్ అభిప్రాయాలను మ్యాక్డొనాల్డ్ మరికొంత ముందుకు వెళ్ళి పరిశీలించాడు.

పచ్చజూచువారు పచ్చ మెచ్చెడువారు

పచ్చ మీద వాంఛ పడినవారు

పచ్చ విడుచు వాని ప్రభువుగా జూతురు.

వేమన కొన్ని పదాలను సామాన్యార్థంలో గాక ప్రత్యేకార్థంలో ప్రయోగించాడని 'పసుపుపచ్చ' అనే అర్థమున్న పై పద్యంలోని 'పచ్చ' పదాన్ని బంగారం అనే అర్థంలో ప్రయోగించాడని మ్యాక్ డొనాల్డ్ వ్రాశాడు. 80 ('పచ్చ'కు బంగారం అనే అర్థం రాయలసీమలో నేటికి వాడుకలో ఉంది. "వాడికేందా! వాడింట్లో దండిగ వచ్చ ఉంది" అని ఒక ప్రయోగం.)

దూరదృష్టి గనరు దుడ్డిన దనుకను

పారు పట్టెరుగరు పడిన దనుక

దండ సాధ్యులైరి ధర్మసాధ్యులు గాక

భూమి జనులు వెట్టిబుద్ధి వేమారి1

(బ్రౌన్ III D 177355 డి.1721, 53 పై పద్యంలోని "దుడ్డుట" (తన్నటం అని అర్థం), మరియు ఇతరచోట్ల వాడబడిన 'చిత్తలి' (నగ్న స్త్రీ) వంటి పదాలవల్ల వేమన దత్తమండలాలకే చెందుతాడని మ్యాక్ డొనాల్డ్ విశ్వసించాడు.

"పలుగురాతి గుండు పగులగొట్టవచ్చు"లోని 'పలుగురాయి' కఠినమైన రాయి అనే " అర్థంతో గుంటూరు, నెల్లూరు జిల్లాలలో వాడుకలో ఉన్నదని, పైమాట స్వరూపం తెలియని వారు 'వరగ రాతిగుండు' అని దిద్దారు కాబట్టి వేమన్నకు గుంటూరు, నెల్లూరుల సంబంధమే సరియైనదని వేమూరి విశ్వనాథ శర్మగారు వ్రాశారు.82

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు కూడ వేమన దత్తమండలం వాడు అని చేసిన వాదాలలో ఒక వాదంగా వేమన్న వాడిన ఈ కింది మాటలను ఉదాహరించారు: "...మంకు, తారాడు, సంబళము, వొడ్డు, కళవళము, కూయు, చాడి, దుడ్డు,తాళిక, చిత్తలి ఇత్యాదులు కన్నడ సీమకు సమీపముగు తెలుగుదేశమందే వాడుకలో గలవు. మఱియు ఆకువక్క, బైసి, వలికి, ఒక్కపొద్దు, రుద్దు, పీకు, కుళ్ళుపోతు మొదలగు శబ్దములు నల్లమల కీవలి వారికి తప్ప ఆవలివారి కర్థమగునా యనియే నా

సందేహము. వీనికితోడు కుంక, చెంబడి, ఊక వంటివి. ఈ దేశమున వాడుకలేని పదములు అపురూపముగా గలవు కాని, యివి వేమనవంటి దేశదిమ్మరికి వచ్చుట వింత కాదు. 83 మరియు ఆ మండలంలోని 'బసివిరాండ్ర'ను వేమన పేర్కొనడం వల్ల వేమన దత్తమండలం వాడై ఉంటాడని శర్మగారి వాదం..

వేమన వంటి దేశదిమ్మరి కవి ప్రయోగించిన మాటలను బట్టి నిర్ణయాలు చేయడంలో కొన్ని చిక్కులున్నాయి. వివిధ ప్రాంతాలలో సంచారంచేసినవాడి భాషలో అనేక మాండలికాలు చోటు చేసుకోవడం సహజం. ఈ అనేక మాండలికాల సమ్మేళనం వల్ల మరుగునపడిన అతని అసలు మాండలికాన్ని కనిపెట్టడం అసాధ్యమేమీ కాదు. ఆ ఆధునిక భాషాశాస్త్రంలో దానికి సాధనాలున్నాయి. కాని ఆ వక్తయొక్క భావనను మనం ప్రత్యక్షంగా వింటేనే కాని అది సాధ్యంకాదు. మాట్లాడేటప్పుడు అతని ఉచ్చారణలోని ఊనిక, స్వరం, వ్యవధానాదులను బట్టి, ఉండి ఉండి బయటపడే అసలు క్రియాప్రయోగాలను బట్టి నిర్ణయించవచ్చు. వ్రాతలో కవి వాడిన ఒక ప్రాంతపు మాటలను బట్టి అతని భాషను నిర్ణయించడం ప్రామాదికమేమీ కాదు. రాళ్ళపల్లివారు ఉదహరించిన మాటల్లో చాలావరకు గుంటూరు, నెల్లూరు మండలాలలో కొన్ని కృష్ణా, గోదావరి మండలాలలో వాడబడుతున్నాయని, బండారు తమ్మయ్యగారు వ్రాశారు. 84 కాని చాలావరకు అనేది నిజంకాదు. రాళ్ళపల్లి వారిచ్చిన 19 మాటల్లో తొమ్మిది మాత్రమే ఇతర ప్రాంతాల వారికి తెలుసు. అవికూడ రాయలసీమలో ఏ అర్థచ్ఛాయతోప్రయోగింపబడుతున్నాయో చూడాలి.85

వేమన పద్యాల్లో కనిపిస్తున్న పదజాలం వేమన రాయలసీమ ప్రాంతానికి చెందినవాడని శ్రీ చెప్పడానికి బలమైన సాక్ష్యంగా ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. 'ఇక వేమన్న పేర్కొన్న స్థలాల పేర్లను పరిశీలించవలసి ఉంది.

గండికోటలోన గత్తిబట్టిన యంత

రాజుగారి దొడ్డరౌతు గాడు

ఎంతవారినైన నెత్తిన గొట్టువారి (1247), బందరు ప్రతి.

ఈ పద్యం వావిళ్ళ ప్రతిలో కూడ ఉంది (1207), తంజావూరు కాకినాడ ప్రతులలో లేదు. ముద్రిత ప్రతులలోని పాఠాంతరాలను బండారు తమ్మయ్యగారు ఉదాహరించారు, ఈ పద్యానికి అర్థం చెప్పడం కష్టం. వావిళ్ల ప్రతిలో దీని అర్థమిది: "పిరికివాడు గండికోటలో కత్తి పట్టుకొనునంతనే గొప్ప శూరుడు కాజాలదు. రాజుగారి రౌతుగాడు. ఎంతవాడైన నెదిరించినచో పిరికివారు తిరుగబడి చంపలేదు." పద్యంకన్నా అగమ్యంగా ఉన్నది ఈ అర్థం.

బండారు తమ్మయ్యగారు పై పద్యం నుండి అర్థాన్ని పిండడానికి వీలుగా దిద్ది తూ పద్యానికి ఈ క్రింది అవతారాన్ని ప్రసాదించారు.

గండికోటలోని కస్తూరి మృగముందు

రాజు (నైన) దొడ్డ రౌతు(వైన)

ఎంతవారినైన (ఇంతలో) పడగొట్టు,

దీనివలన వావిళ్ళ ప్రతిలోని అస్పష్టార్థానికి పూర్తిగా విరుద్ధమైన అర్థాన్ని సాధించారు. "వీరాధివీరులకు నెలవయి వీర్య శౌర్యములకు స్థానమయిన గండికోటలో చేత బట్టిన వాడెల్ల మహాశౌర్యధుర్యుడై యెట్టి జగబట్టీలనయిన బడగొట్ట నేర్చును బద్యభావమయి యుందును.87 అర్థసాధన కొరకు పద్యం యొక్క సవరణకు పాల్పడి ప్రమాదకరమైన సంప్రదాయాన్ని నెలకొలిపినా తమ్మయ్యగారు సిద్ధింపజేసిన పై అర్థంపల్ల చెప్పుకోదగిన ప్రయోజనమేమీ లేదు. ("కస్తూరి మృగ" శబ్దం వలన వేమన ఒక యోగి, ఉద్దేశించాడన్న వేమూరి విశ్వనాథశర్మగారు చేసిన వ్యాఖ్యానం కూడ మనకేమీ సాయపడదు. కొట్టొచ్చినట్టు వినపడే 'గండికోట' అనే పదబంధం తప్ప పై పద్యంలో మనలను ఆకర్షించే గూఢార్థాలు ఏమీ లేవు. వేమన గండికోటను పేర్కొన్నాడు. కాబట్టి దానితో ఆయనకున్న సంబంధం "ఇతడు కొండవీడులో గండికోట మొదలగు స్థలముల పెరిగి, తుదకు కటారుపల్లెలో శివసాయుజ్యము నొందెననుటయే యుచితముగా తోచుచున్నది. 188 అని వంగూరివారు ఊహించడానికి మాత్రమే పనికివచ్చింది. ఆయన అన్నగారు కడపసుభా

జమ్మలమడుగులోని గండికోట దుర్గాధిపతిగా ఉండేవాడు అని బ్రౌన్ కూడ వ్రాశాడు.89 గండికోట అప్పటి కొండవీటి రాజ్యంలోనిది. కడపకు 50 మైళ్ళ దూరంలో ఉన్నది. ఈ విద్యార్థం ఏదయినా వేమన దత్తమండలానికి చెందినవాడని చెప్పడానికి ఇదొక మంచి సాక్ష్యం.

కదిరి తూర్పునందు ఘనత శోభిల్లగా

ఒరగ వర కఠారుపల్లె వెలసి

యచల నిషగూడ నమరి యుండెదరయా. (887, బందరు ప్రతి

బ్రౌన్, కాకినాడ, తంజావూరు ప్రతులలో చివరకు వావిశృప్రతిలో కూడ లేక కేవలం బందరు ప్రతిలో మాత్రమే ఉన్న పద్యమిది. ఇది ఎక్కడిదో కాదు. అనేక జనశ్రుతులవల్ల రూపుదిద్దుకొన్న కూర్లపల్లె పూజారి వద్దనున్న 'వేమనయోగి చరిత్రము' లోనిదే. ఈ చరిత్రంలోని వేమన మన వేమనకాదనీ, కృతకవేమనయైన తుంగవేమన అనీ ఇదివరకే నిరూపించబడింది. పైగా పై చరిత్రాన్ని వంగూరివారు నమ్మలేదు. బండారు ఖండించారు. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు అనుమానించారు, అంతేకాకుండా, దీనిలో 'కదిలి తూర్పునందు' అని ఉండాలనీ - 'కదిరి తూర్పునంద' అనేపారః లేఖకప్రమాదంవల్ల యేర్పడినదని శర్మగారు అభిప్రాయపడ్డారు. కదిరికి తూర్పున ఉన్నది.

కటార్లపల్లె కాబట్టి, కటార్లపల్లెలో సమాధియైనవారు మన వేమన కాజాలడు. శేషాద్రి రమణ కవులు కూడా కటార్లపల్లె వేమన్నను మన వేమన్నగానే భ్రమపడి మన రాజమండ్రి మొదలు చిత్తూరు దాక సంచారం చేసినా అనంతపురం జిల్లా కదిరి తాలూకా 'గాండ్ల వెంకట వెంట', మెజరా కటారుపల్లె నల్లచెరువులో సిద్ధి పొందాడని వంగోలు వ్రాశారు.00 సుబ్బయ్యగారు ఈ కారణంవల్లనే వ్రాసినారు. 91 కాని కటార్లపల్లె వేమన, మన వేమన ఒకరు కాకపోయినా, మన వేమనకు కటార్లపల్లెతో సంబంధం లేదని తేల్చడానికి కూడ ఆధారాలు లేవు. అక్కడ ప్రజలందరు తుంగ వేమనను మన వేమనగానే భావిస్తున్నారు. అయితే ఈ తుంగవేమన ఎక్కడి నుండి ఊడిపడ్డాడు? ఇతడు వేమన శిష్యప్రశిష్యులలో ఒకడు కావచ్చు. వేమన వేదాంతం వల్ల ప్రభావితుడై, వేమనగా తన పేరును మార్చుకొని అపర వేమనగా ఖ్యాతికెక్కాలనే కోర్కెతో వేమన వలెనే పద్యాలు చెప్పనారంభించినవాడు కావచ్చు. ఇటువంటి వేచున్నలు మనకు తెలియనివారు. ఇంకెందరో ఉండవచ్చుననడానికి తుంగ వేమన వృత్తాంతం ఒక మంచి ఆధారం.

కటార్లతో వేమన సంబంధాన్ని నమ్మి మ్యాక్ డొనాల్డ్ కటార్లపల్లెకు వెళ్ళి అక్కడ ఆ ఊరి భౌగోళిక పరిసరాలను చెట్టుపుట్టలతో సహా వర్ణించి వ్రాశాడు. ఇప్పటికీ వేమన పేరు మీద జరిగే ఉత్సవాదులను వేదం వేంకటకృష్ణశర్మగారు ఈ కిందివిధంగా వర్ణించి 12

"ఇప్పటికిని నెల్లూరులోను దత్తమండలములలోను, తెలంగాణా ప్రాంతములోను - నివసించు వేమన శిష్యులెల్లరు కటారుపల్లె వేమయ్యయన్న వేమన పద్యాలు చెప్పిన) వేమన అనియే భావించువారు. కావున వేమన భక్తులైన వీరెల్ల తమ తమ యూళ్ళలో దమ గురువు పేరు (శ్రీరామ భజన మందిరము వలె) నిర్మించుకొని వసించుచు, - ఎక్కువ కాలము గ్రామ సంచారములతో గడువుడు బొట్టపోసికొనుచుందురు. అట్లు వీరేగు గ్రామములలో వీరి కుత్సవములు ఊరేగింపులు జరుగుటయు గలదు. వీరు తమతమ ప్రభావమున అగ్గిత్రొక్కుట మొదలగు నసామాన్య కార్యములను జూపుట సర్వ సాధారణము. రాత్రి కాగానే దివ్వెటి లిరువంకల బారులు తిరి నడుచుచుండ తుడు పాలు, తప్పెటలు మొదలగువాని రణగొణ ధ్వనులతో వేమన యెఱువణి, యూరిచివరి యేదేని దేవాలయము నుండి బయలుదేరును. ఆ వెనుక ఇత్తడి కట్టల చోపుదారులు, నెమలి కుంచెలు పట్టుకొనినవారు, ధూపములు వేయువారు నడుతురు. చివరనొక బక్క గుఱ్ఱము మీద, పచ్చని అంగరఖా, పెద్ద తలగుడ్డ, కొన్ని పూసల దండలు, విభూతి పురుష విగ్రహము కనబడును. అది యూరుచుట్టుకొని మరల దేవాలయము చేరగానే అంతకు ముందే ఎక్కడ చేయబడిన యగ్నిగుండమున వేమయగారి బక్క గుఱ్ఱము వాద్యశబ్దములకు దిగినట్లు లయతప్పకుండ 'కదం' త్రొక్కులతో మత్సవము సమాప్తమగును."

ఊరు కొండవీడు ఉనికి పశ్చిమ వీధి

మూగ చింతపల్లి మొదటి వీడు.

ఈ పద్యానికి వేదాంతార్థం చెప్పినవారు కూడ ఉన్నారిని వెనుక చెప్పాను కాని అది పాసగదు. అయితే వై పద్యంలోని 'మూగ చింతపల్లి' ఎక్కడిది? ఒంగోలు తాలూకాలో ఈ 'పేరుతో ఒక గ్రామం ఉందని శేషాద్రి రమణ కవులు వ్రాశారు. కాని ఇది ప్రామాదికమే. కడప జిల్లాలో ఉన్నదని రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు వ్రాశారు. కడప జిల్లాలోనిది కాదని నెల్లూరు జిల్లా పొదిలి తాలూకాలో 'మూగచింతల' అనే గ్రామమున్నదని, పూర్వమిది కొండవీటి సీనులోనే చేరి ఉండవచ్చునని బండారు తమ్మయ్య గారు భావించారు.

"Alphabetical list of villages in the districts and Taluks of the Madras presidency" అనే పుస్తకంలో పై గ్రామనామం కనిపించలేదు కాబట్టి ఇది శివారు గ్రామం (Hamlet) అయి ఉంటుందని తమ్మయ్యగారు సమర్థించారు. అయితే 'చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకాలో తప్ప మూగచింతలపల్లి అనే గ్రామం ఆంధ్రదేశంలో మరెక్కడా లేద'ని ఖండితంగా ఆరుద్రగారు అంటున్నారు. 'ఇది ఆరోజులలో ఆర్కాటు

సుబాలో ఉండేదో కడప సుబాలో ఉండేదో చెప్పలేం' అని కూడా అంటున్నారు. 95 వైవిధ్యం వల్ల ఆరుద్రగారు ఈ నిర్ణయానికి వచ్చారు. "వేమనగారు పుట్టింది చంద్రగిరి ప్రాంతాలలో; పెరిగింది కొండవీడులో. అయితే తిరిగింది మాత్రం ఎక్కువ కడప, కర్నూలు సుబాలలోనే, అదిలో ఆయన దిగంబరంగా కాలినడకను సంచరించినా ఉత్తరోత్తరా పసుపుబట్టలు కట్టుకొని పాంకోళ్ళు తొడుక్కొని గుఱ్ఱమెక్కి ఊరూరా తిరిగే వారని భావించవచ్చు. వేమనగారి శిష్యుల మఠాలు కడపలో చాలా వున్నాయి."

ఆరుద్రగారు ఊహించినట్లు వేమన గుట్టమెక్కి ఊరూరా తిరిగినాడనిపించదు. ఒకవేళ గుళ్ళుమెక్కి తిరిగినా ఆదిలోనే తిరిగి ఉంటాడుగాని సర్వసంగ పరిత్యాగియై దిగంబరంగా తిరిగిన చరమదినాలలో కాదని తోస్తుంది. పై పద్యం చాల చిత్రమైనది. సుదూరంగా ఉన్న రెండు ప్రాంతాలకు (కొండవీడు,

మూగచింతపల్లి) ఇందులో ముడి పెట్టబడింది.. కాబట్టి ఈ రెండు ప్రాంతాల మధ్య సంబంధాన్ని ఆవిష్కరించడానికి తలా ఒకరకంగా ఊహించారు. కొండవీడులో పుట్టి దత్తమండలాలలో సిద్ధి పొందాడనేది వాటి సారాంశం. వేమనకు కొండవీటితో ఎట్టి సంబంధం లేదు. అతని పూర్వులెవరో కొండవీటికి వలస వచ్చారు. వారి వంశంలోనివారికి రాజుల పేర్లు (వేమా రెడ్ల పేర్లు) పెట్టుకొని ఉంటారు. అనుస్యూతంగా వేమనకు సంక్రమించి ఉంటుందని బండారు తమ్మయ్యగారు మొదటినుంచి తమవాదంమీద నిలిచివున్నారు. 96 ఇక వేమన తన దేశసంచారాన్ని రాజమండ్రి నుండి విజయనగర సామ్రాజ్యం దాకా చేసినాడనీ, గోదావరి మండలంలో 'పుల్లె ఆకులలోభుజించినాడ'ని వంగూరివారు ఊహించారు. కావచ్చు. కాని వారిచ్చిన ఉదాహరణం. బలంగా మొత్తంమీద ఇంత చర్చ చేసి, ఇన్ని దేశాలు తిరిగి ఉన్న చోటికే చేరినట్లయినది. సరే,

వేమన్నది ఒక ఊరు. కాదు. ప్రతి ఊరు ఆయనదే అన్నంత కీర్తి ఆయనకున్నది. నేనున్న విస్తృత కీర్తిమూర్తి, సర్వాంతర్యామి కాబట్టి 'మొత్తంమీద వేమన్న ఆంధ్రుడు' అని తృప్తిపడదామంటే అందుకుకూడ ఆటంకాలు ఉన్నాయంటున్నారు. బండారు. తమ్మయ్యగారు. ఉత్తర అర్కాడు జిల్లాలో దేసూరు అనే గ్రామంలో కొందరు రెడ్లు నివసిస్తున్నారు. వీరిని చేసూరు రెడ్లు అంటారు. వీరికొక చరిత్ర గ్రంధమున్నదట. అందులో హేళాచార్యుడని వ్యవహరించబడేవాడు మన వేమనేనట. ఇతని జననం ఇప్పటికి 2080 సంవత్సరాల కిందటిది. అప్పటికి తెలుగు సాహిత్యమేమో కాని తెలుగు భాషైనా స్పష్టంగా యేర్పడిందా అనేది అనుమానం. ఈ కధకు కాళ్ళు లేవనేది తెలుస్తూనే ఉన్నది. కాని మన వేమనకు తమిళదేశంతో సంబంధమే లేదని చెప్పలేము. వేమన తంజావూరు వరకు వెళ్ళినాడనే జనశ్రుతువులున్నాయి. పైగా వేమన్నకు తమిళుల ఆచార వ్యవహారాలు తెలుసునని వేమన పద్యాలలోనే దాఖలాలు కనిపిస్తున్నాయి.

మేనమామ బిడ్డ మెరసి వెండ్లామాయె

అరవలందు చెల్లెలాయె నదియు

వలసిన పుణ్యంబు, వలదన్న దోషంబు. (డి. 1725, 599)

తమిళదేశమే కాదు మైసూరు రాష్ట్రంలో కూడ వేమన సంచరించినట్లు వాడుకలు న్నాయి. కన్నడ కవి సర్వజ్ఞుడు వేమన సమకాలికుడట. దేశాటనంలో ఇద్దరు, ఒకరినొకరు. కలిసి సంభాషించుకొన్నట్లు "సర్వజ్ఞ వేమన సంవాద" అనే చిన్న కన్నడ అచ్చు పుస్తకం దొరుకుతున్నదట. 98 మన వేమన కాలాదుల వలెనే సర్వజ్ఞుని గూర్చిన వివరాలు కూడ వివాదాస్పదంగా ఉండి తేలనందున పై వాడుకను ఖండించడానికి ఆధారాలు లేవు. కన్నడదేశం వారికి వేమన బాగా పరిచితుడట. ఇప్పటికీ ధార్వాడ ప్రాంతంలో వేమనజయంతులుజరుపుతున్నారని చెప్తున్నారు.. ఏది ఏమైనా మొత్తంమీద వేమన్న తన

విద్యాల్లో వాడిన పదజాలం వల్ల బసివిరాంద్రప్రసక్తివల్ల, స్థలనామాలవల్ల రాయలసీమవాడనే నిర్ణయం ప్రస్తుతానికి చెయ్యవచ్చు.

V. సారాంశం

వేమన కాలం, ప్రాంతాన్ని గూర్చి చేసిన ఫలితమంతగా లేని పై సుదీర్ఘ చర్చ సారాంశమీ విధంగా ఉంది:

వాడుక కథలలో ఉన్నది చారిత్రకాధానమే కాని చరిత్ర కాదు. ఎంతో పూర్వుడై వేమన కాలానికి దగ్గరివాడైన అది దుబాయ్ వేమన 17వ శతాబ్దపు చరమపాదంలో చనిపోయాడని మొట్టమొదటిసారి వ్రాశాడు. బ్రౌన్, మ్యాక్లొనాల్డ్ లుచెప్పిన కాలం కూడ ఇంచుమించు ఇదే. క్యాంబెల్ ఈ కాలాన్ని ఖండించలేదు. వీరితో

విభేదించిన గోవర్ వేమన్నను 12వ శతాబ్దానికి ఈడ్చుకుపోయాడు. బార్నెట్ ది మెరీ విడ్డూరం. వేమన అనేవాడు ఒకడు ఉన్నాడా అని వితర్కించాడు.

ఇక దేశీయులలో రాయవరపు పూర్ణయాచారి ఇచ్చిన కొండవీటి రాజుల వంశవృక్షాన్ని కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు ఖండించారు. కాబట్టి 14, 15 శతాబ్దాలలో వేమన్న లేదని తేలింది. పూర్ణయాచారి కొండవీటి సంగతిని ఒక వేటూరి ప్రభాకరశాస్త్రిగారే సమర్థించారు. వేమన రాజవంశంతో సంబంధంలేని రైతుకుటుంబానికి చెందినవాడని బండారు తమ్మయ్యగారు అభిప్రాయపడ్డారు. 'నేను' శబ్దానికి తృప్తికరమైన అర్థం చెప్పడం కుదరదు. కటార్లపల్లె వేమన మన వేమన కాడు. కాని మన వేమనకు కటార్లపల్లెతో సంబంధం లేకపోలేదు. అవతారికలో స్తుతించబడిన వేమన మన వేమన కాడు. నందన సంవత్సరపద్యాన్ని నమ్మలేము. వేమన్న వాడిన వర్షియాపదాల వాడుకవలన వేమన 1650 ప్రాంతంనాడు అనేది ఖండించడానికి వీలులేదు. పద్యాలలోని చారిత్రక వ్యక్తులెవరూ స్పష్టమైన రేఖలతో, నిర్వివాదంగా వెలువడలేదు. దేశీయులు ప్రకటించిన కాలం ఈవిధంగా ఉంది:

వంగూరి సుబ్బారావుగారు 1412-1480

శేషాద్రి రమణ కవులు ...1460-1600

వేదం వేంకటకృష్ణశర్మగారు ...1565-1625

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ...1650

బండారు తమ్మయ్య గారు ...1652-1725

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు ...1700

అదే దుబాయ్ విన్నకాలానికీ, బ్రౌన్ చెప్పిన కాలానికి, బండారు తమ్మయ్యగారు చర్చించి తేల్చిన కాలానికీ పెద్ద దూరమేమీ లేదు. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి కాలానికి బండారు తమ్మయ్యగారి కాలానికి భేదం 60, 70 సంవత్సరాలే. అదే దుబాయ్లో ప్రారంభమై బండారు వారితో ముగిసిన 17వ శతాబ్దమే వేమన కాలంగా చెప్పదగివుంది. కచ్చితంగా చెప్పాలంటే వేమన కాలం 1650 ప్రాంతంగానే తేల్చవచ్చు. ప్రాచీన ప్రతి కాలం కూడ దీనినే సమర్థిస్తున్నది.వేమన రాయలసీమ ప్రాంతానికి చెందినవాడుగా నిర్ణయం చెయ్యవచ్చు.

VI. ఆటవెలది.

వేమన్న ఆటవెలది ఛందస్సును ఎన్నుకోవడానికి దాని పేరుతో ఏమీ సంబంధం లేదు. వేమన్నను గూర్చి ఉబుసుపోకకు మాట్లాడుకునేటప్పుడు చమత్కారమిది. అది దేశీయ ఛందస్సు కావడం, దాని గమన వైలక్షణ్యం చెవికింపుగా ఉండడం మొదలైన కారణాలు సహేతుకంగా కనిపిస్తాయి. చేసే

ఛందో దృష్ట్యా వేమన ఆటవెలదిని ఉపయోగించుకున్న తీరుకు విశిష్టమైన ప్రయోజనం ఉన్నదని విస్మరించలేము. తెలుగులో ఏ కవి పద్యాల కన్నా కూడ వేమన విద్యాలే ఎక్కువగా గంగ్రహణ యోగ్యతను సంతరించుకున్నాయి. కాబట్టి వేమన పద్యాలలో ఛందోరహస్యాలు ఏవైనా ఉంటే వాటిని ధారణానుకూల శిల్ప రహస్యాలుగా కూడ పరిగణించవచ్చు.

ఒక పాట గాని, పద్యం గాని ప్రజల నాలుకల మీద నిలిచిపోయిందంటే దానికి కారణం ఇదమిత్థంగా తేల్చి చెప్పడం కష్టమే. వాటికి కలిగిన వివరీత ప్రచారమే వాటి నిలకడ (retention) కు స్థూలమైన కార్యాణంగా చూపవచ్చు. అయితే ఆ ప్రచారం కొన్నింటికే ఎందుకు రావాలి? అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పుకుంటే కొంత స్పష్టత ఏర్పడుతుంది.

ఒక పద్యం హృదయాకర్షికంగా ఉండి మనసుకు హత్తుకొని, జ్ఞాపక శక్తిచేత రక్షించబడడానికి - విషయం, ప్రక్రియ ఈ రెండూ తుల్య ప్రాధాన్యం వహిస్తాయి. వేమన పద్యాలకు ప్రజలలో ఉన్న "పలుకుబడి"ని గూర్చి రెండవ మాట లేదు. 'వానలో తడియనివారు వేమన పద్యాల బొరయనివారు లేరు' అన్నంత వ్యాప్తి వాటికున్నది. అట్టడుగు సామాన్యునికి సైతం హత్తుకునే వ్యక్తీకరణ వ్యవస్థను ఏర్పరచుకోవడం వేమన్న ప్రత్యేకత. వేమన్న అభివ్యక్తికి వాహికగా నిలిచిన ఆటవెలది ఆయన ప్రదర్శించిన విశేషాలను గూర్చి పరిశీలిస్తాను. ఛందస్సును గూర్చి, దానిలో

వేమన పద్యాలలో ప్రసిద్ధికెక్కిన పద్యాలు ఆటవెలదులు కావడంవల్ల, అతడే రచించిన కందాలు అతనిని 'అవునా, కాదా?' అని కూడ అనుమానిస్తుండడంవల్ల, వేమన పద్య ప్రచారానికి, అది ఆటవెలది కావడం ముఖ్యమని నిర్ణయించడంలో సందేహమక్కరలేదు.

1. ఆట చెంది లక్షణాలు

తెలుగు పద్యరచనలో ప్రసిద్ధంగా ఉన్న సంప్రదాయాలు మూడు: 1. వృత్తాలు 2. జాతులు 3. గేయాలు,ఛందశాస్త్రవేత్తలు ఆటవెలదిని జాతులలో మరో విభాగమైన ఉపజాతులలో చేర్చారు. తేటగీతి, ఆటవెలది, సీసం, ఉపజాతులలో చేరుతాయి. వృత్తాలలో గురు లఘు క్రమం, అక్షర సంఖ్యా నిర్దిష్టంగా ఉంటాయి. అందుకే వాటిని అక్షర గణాలు అంటారు. ఇక జాతిపద్యాల (ఉపజాతులుకూడ) నిర్మాణం మాత్రాసంఖ్యతో ఏర్పడ్డ గణాల మీద ఆధారపడి ఉంటుంది. వీటిని మాత్రాగణాలంటారు. మాత్రాగణాలలో గురులఘువులను మార్చుచేసే వీలుంది; మాత్రాగణాల క్రమానికి కొన్ని రకాల గురు లఘుక్రమాలను సహించే వీలుంది. అంటే లక్షణంలోనే పద్య పరిమాణాన్ని మించిన గణాలు ఇవ్వబడతాయి. కాబట్టి వాటిలో నుండి అవసరమైన గణాలను ఏరుకొని వాడుకునే సులువు జాతులలో ఉంది. కాబట్టి వృత్త రచనలో లేని సౌలభ్యం జాతులకు ఉంది. ఈ కారణం వల్లనే ఆంగ్లంలో ఛందఃశాస్త్రం రచించిన బ్రౌన్ వృత్తాలకు Fixed or Uniform metres అనీ, జాతులకు Changing metres అనీ పేర్లు పెట్టాడు. ఛందఃశాస్త్రంలో ఆటవెలదికి కింది విధంగా లక్షణం చెప్పబడింది.ఇనగణత్రయంబు ఇంద్రద్వయంబును -హంస పంచకంబు నాటవెలది.

ఆటవెలదిలో నాలుగు పాదాలుంటాయి. దీనిలో 1, 3 పాదాలకు ఒక లక్షణం, 2, 4 పాదాలకు ఒక లక్షణం ఉంటుంది. కాబట్టి 1, 2 పాదాలకు లక్షణం చెప్తే మొత్తం పద్యానికి చెప్పినట్టవుతుంది. మొదటి పాదంలో క్రమంగా మూడు సూర్యగణాలు, రెండు ఇంద్రగణాలు ఉండాలి. రెండవ పాదంలో ఐదు సూర్యగణాలు ఉండాలి. రెండుపాదాల్లో కూడ మొదటిగణపు ప్రథమాక్షరానికి, నాలుగవ గణపు ప్రథమాక్షరానికి యతి చేయాలి.. ప్రాస యతి నియమం కూడ ఉంది.

ఆటవెలదికి నియమించిన ఆరు ఇంద్రగణాలలో మూడు (భ,ర,తలు) వృత్తాలలోని త్ర్యక్షరగణాల నుండి స్వీకరించినవే. ఇక మిగిలిన మూడు నల, నగ, సలలు.. ఇవి అక్షరగణాల్లోని నగణానికి వరుసగా లఘువు గురువు, మరియు సగణానికి లఘువు చేర్చగా ఏర్పడ్డాయి.

మాత్రలదృష్టితో ఆటవెలది పాదం పొడవు 19 మాత్రలను మించదు, 17 మాత్రల కన్నా తగ్గదు. రెండవ పాదం పొడవు 15 మాత్రలు. దీని పొడవు స్థిరము. అంటే ఆటవెలది పద్యంలో మొత్తం మాత్రల సంఖ్య 68 ని మించదు. 65 మాత్రల కన్నా తగ్గదు. వేమన పద్యాల్లో సీసపద్యపు నడకతో కూడ కొన్ని ఆటవెలదులు కని పిస్తాయి. సామాన్యంగా వృత్త పద్యపాదాల్లో చివరి అక్షరం గురువుగా ముగుస్తుంది. జాతుల్లో

పాదాలు సాధారణంగా లఘువుతోనే అంతమవుతాయి. వేమన పద్యాల తాళపత్ర ప్రతుల్లో ఛందోజ్ఞానం లేని అవండిత లేఖకులు అనేకచోట్ల గురువుతో ముగిస్తారు, (ఉకి వేమో, వినురవేమా).

గురులఘువుల నియత క్రమం వలన పద్యానికి లయ లేక తూగు ఏర్పడుతుంది. గురువు ఒకానొక తూకం కుదిరినప్పుడు పద్యం నడక బాగుందనిపిస్తుంది. ఆటవెలదిలోని పొట్టి (2,4), పొరుగు (1,3) పాదాల వలన సిద్ధించే గమన వైవిధ్యం శ్రుతి సుభగంగా ఉంటుంది. పాదంలో ఒకే గురువును పెట్టి సమతూకం మిగతావన్ని లఘువులే ఉంచి కూడ అల్లవచ్చు. ఒక గురువు ఉన్నప్పుడు లఘువులు 15, 16 దాకా ఉంటాయి. ఇది నిజంగా పరుగే కాని నాట్యం కాదు. కాని లేక నడక వల్ల చేకూరే శ్రవణసుఖం దీనివల్ల రాదు. గురు లఘు సంఖ్యల మధ్యన ఉండే నిష్పత్తి 2, 3, 4 అంకెల తేడాతో ఉంటే పద్యాలు బాగుంటాయి. ఆటవెలదిలో మెళుకువలన్నీ మొదటిపాదంలో చూపెట్టడానికే ఎక్కువ అవకాశముంది.

లక్షణం చెడగొట్టకుండా అనేక వేల గణక్రమాల (Combinations) తో అసంఖ్యాకమైన

గతి భేదాలను సాధించవచ్చు. కొంత స్వేచ్ఛ ఉన్నప్పటికీ ఈ యాంత్రికమైన చట్రాన్ని ఉపయోగించుకోవడంలో వేమున్న చూపిన ప్రత్యేకతలను పరిశీలిస్తాను. ఆ

2. పదాల కూర్పు

ఏదో రకంగా గణాలు లెక్కకు వస్తే చాలని రచించిన పద్యాలన్నీ ప్రసిద్ధికెక్కవు. పద్యానికి నడక ముఖ్యం. తెలుగు పద్యరచన పైన ఈ దృష్టితో పరిశీలనలు జరిపిన డాక్టర్ గిడుగు వెంకట సీతాపతి కొన్ని విలువైన విషయాలను బయట పెట్టారు.74 క్లుప్తంగా వాటి సారాంశమిది:

అన్ని భాషలలో కూడ విరగ తాలైన అక్షరాల మీద ఊనికి (Accent) ఉంటుంది. 75

ఈ ఊనికలు పదాలు లేక పదఖండాల (కప్పురంబు) | ప్రారంభాలను సాధారణంగా సూచిస్తాయి. నికలవల్ల ఉచ్చారణ కొక శ్రుతి సౌఖ్యం ఏర్పడుతుంది. వాటి స్థానాలను

ఈ కింది విధంగా గుర్తించవచ్చు:

1. పదాద్యక్షరం మీద సాధారణంగా ఊనిక ఉంటుంది.

2. గుర్వక్షరాల మీద కూడ ఊనిక ఉంటుంది.

3. పదం మొదటి అక్షరం లఘువై, రెండవ అక్షరం గురువైతే, ఊనిక రెండవ అక్షరంమీదనే ఉంటుంది.

4. గుర్వక్షరంలోని రెండు మాత్రల్లో మొదటి మాత్రమీదనే ఈనిక ఉంటుంది. పదాల మార్పుకు సంబంధించి విద్యగతి యొక్క విశిష్టత ఈ ఊనికల మీదనే ఆధారపడి ఉంటుంది. శ్రవ్య దృష్టిగల కవి పద్యపాదంలోని మొత్తం మాత్రల్లో ఏ

మాత్రమీద పనికి ఉండాలో, దేనిమీద ఉండకూడదో, ఏ స్థానంలో ఐచ్ఛికమో నిర్ణయించుకుంటారు. సీతాపతిగారి పరిశీలనను నేనువ విద్యాలకు సమన్వయం చేసి చూస్తే ఫలితాలు ఈ కిందివిధంగా ఉన్నాయి. మొదటి పాదాన్ని చూద్దాం:

1 1 1 1 1 1

1. ఉప్పు కప్పు రంబు నొక్క పోలిక నుండు 76

పాదంలో 1, 4, 7, 10, 13, 17 3 మాత్రలమీద ఊనికలున్నాయి.

1 1 1 1 1 1

2. చంప దగిన యట్టి శత్రువు తన చేత

ఈ పాదంలో 1, 4, 10, 16 వ మాత్రల మీద ఊనికలున్నాయి. మొదటి ఉదాహరణలో పాదం పొడవు 19 మాత్రలు, రెండవ దానిలో 17 మాత్రలు. ఆటవెలది మొదటి పాదంలో 15 మాత్రల నుండి 19 మాత్రల దాకా ఉండడానికి అవకాశమున్నప్పటికీ వేమన పద్యాల్లో, 17, 18, 19 మాత్రం పొడవున్న పాదాలే సర్వసాధారణంగా కనిపిస్తాయి. సామాన్యంగా 17 వ మాత్ర మీద ఊనికను తప్పకుండా విధిస్తాడు. 16 వ మాత్ర మీద కూడ తరచుగా దీనిక కనిపిస్తుంది. కాని 17 తో పోలిస్తే చాలా తక్కువ. అయితే ఈ 17 వ లేక 16 వ ఊనిక విధిగా ఆ పాదంలో చివరి ఊనికై ఉంటుంది. ఈ ఊనిక ఉండే గణం సలము (UI). నూటికి మూడు వంతులు వేమన పద్యాల మొదటిపాదాలలోని చివరిగణంగా స్థలము ప్రయోగించబడటం వల్ల అక్కడ స్థలము వేయడం అతని ప్రత్యేకతగా గుర్తించవచ్చు. అయితే మూడవ పాదం చివర స్థలము వైకల్పికం, సగణానికి తర్వాత లఘువు చేరిస్తే స్థలము అవుతుందని లాక్షణికులు చెప్తారు. కాని ఇంగ్లీషువారికోసం ఛందఃశాస్త్రం వ్రాసిన సి. పి. బ్రౌన్ జగణానికి ముందు లఘువు చేరిస్తే 'సలము' ఏర్పడిందని భావించాడు. అందుకే దీనికి అజం (IIUI) అని పేరు పెట్టాడు.77 కాని దీనిలో జగణ స్ఫూర్తికే కాక జగణ భ్రాంతికికూడా అవకాశం లేదు.78 ఇంతవరకు చెప్పిన లక్షణాలు ఈక్రింది ఉదాహరణలలో చూడవచ్చు:

1 1 1 1

1. తిరుమలకును లోవ తురక దాసరి గాడు..

17వ మాత్ర మీది ఊనిక విధించిన గణం సలము.

2. కులము గల్గు వారు గోత్రంబు గలవారు.

3. పనస తొనల కన్న పంచదార కన్న..

4. చంపదగిన యట్టి శత్రువు తనచేత.

5. పొట్లకాయ రాయి పొడుగు లాటను గట్టి.

6. ఆలి వంక వారు ఆప్తబంధువులైరి..

7. అనువు గాని చోట నధికుల మనరాదు.

8. అనగ రాగ మతిశయిల్లుచునుండు.

9. చౌకి కోకలు దికి చీకాకు పడజేసి,

10. పాల సాగరమున పవ్వళించిన వాడు.

11. కోతిబట్టి దెచ్చి కొత్త పుట్టము గట్టి..

12. ఉర్వి వారికెల్ల నొక్క కంచము బెట్టి.

13. పెక్కును గొట్టి పేదల వధియించి,

14. కూలి నాలి జేసి గుల్లాము పనిజేసి.

15. యేరు దాటి మెట్ట కేగిన పురుషుండు..

సమపాదాల్లో వేమన్న సాధించిన గతిశిల్పానికి వేమన్న మకుటమే పరాకావు. సమపాదాల రచన అంతా సామాన్యంగా మకుటం మూసలోనే సాగుతుంది.

1 1 1 1 1

విశ్వ దాభి రామ వినుర వేమ

ఆటవెలదిలోని సమపాదాల పొడవు 15 మాత్రలు. ఇది స్థిరము. పై పాదంలో 1, 4, 7, 10, 13 మాత్రల మీద ఊనికలున్నాయి. తరచుగా 11, 12 మాత్రల మీద నికలను నిషేధిస్తాడు వేమన్న. ఈ మాత్రలు ఉండే గణం నాలుగవ గణం. క్వాచిత్కంగా ఈ గణం మూడవ గణంగాను, రెండవ గణంగాను కూడ కనిపిస్తుంది. ఇది నగణం. అంటే సమ పాదాల్లో నగణం ఒక్కటే (మిగతావి గలములు) ఉండడం. తరచుగా కనిపిస్తుంది.

ఉదాహరణలు ఈ కింది విధంగా ఉన్నాయి:

1. పొట్ట విచ్చి చూడ పురుగులుందు.

2. కొంచెముండు పెల్ల కొదువగాదు.

3. మైలదీసి లెస్స మడిచినట్లు.

4. తల్లివంక వారు తగిన పాటి,

5. కాశికేగ వంది గజము గాదు.

6. మూగచింతపల్లి మొదటి జల్లు.

7. బుద్ధిమంతులగుచు పుత్రులొప్ప

8. ఆలుగాదు నుదుటి వ్రాలు గాని

9. ఆరయ నిందలకును ఆలయంబు,

10. చూడచూడ రుచుల జాడ వేరు.

11. వేద మేల మత విభేద మేల

12. కాచి యతుక నేర్చు కమ్మరీడు.

అయితే పై పరిశీలనలు ప్రసిద్ధ పద్యాల్లో సాధారణంగా కనిపించేవి మాత్రమే వీటికి ప్రయోగాలు కూడ కనిపిస్తాయి.

3. అక్షర (ధ్వని) సంయోగం

కాలికి సరిపోయే జోరులాగ వేస్తున్న వాడే పదాలు తరచుగా గణాతిక్రమణ చేయనివిగానే ఉంటాయి. ఇది సూర్యగణాలకు బాగా వర్తిస్తుంది. రెండక్షరాలు, మూడక్షరాల అలతి అలతి పదాలే వేమన్న పద్యాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి వదం ముగిసిన చోట్లలో ఎక్కువగా గణం కూడ మొగియడం వేమన్న ప్రత్యేకత.

4. యతి

యతికి వేమన పద్యాల్లో లభించినంత 'మర్యాదా', శ్రుతిరమ్యతా మరెక్కడా కనిపించవు. అడుగడుగునా యతి నియమాన్ని స్పష్టంగా పాటించడంలో అతని అప్రయత్నత అద్భుతంగా ఉంటుంది. సర్వసామాన్యంగా యతిస్థానం వద్ద పదాలు తెగ్గొట్టినట్టు విరిగిపోతాయి. విదమధ్యంలో యతిస్థానం ఇరుక్కు పోవడమనేది సామాన్యంగా కనిపించదు. వేమన పద్యాల్లో ఏ పాదానికి ఆ పాదం ఒక ప్రత్యేక ఆకృతి (Unit) గా విరిగిపోయి దానితో పాటు భావం కూడ పూర్తవుతుంది.

VII. మకుటార్ధం

అన్ని విద్యాలకు ఒకేరకమైన మకుటం ఉండడం శతకాలలో కనిపిస్తున్నది. వేమన విద్యాలకు గల మకుట నియమం ఒక కారణంగా వేమనను పండితులు శతక కవులలో చేర్చడం జరిగింది. 1. 'వేమా', 2. 'విశ్వదాభిరామ వినురవేమ' అనేవి వేమన్న వాడిన మకుటాలు. 'వేమా' అనే చిన్న మకుటం కొన్ని ఆటవెలదులకు మరియు ఆటవెలదులు కాని అన్ని పద్యాలకూ ఉండగా, 'విశ్వదాభిరామ వినురవేమ' అనేది ఆటవెలదులకు మాత్రమే ఉన్నది. 'వేమా' అని చెప్పిన పద్యాలు తొలిదశలో చెప్పినట్టుగా శ్రీ ఆరుద్ర

"తొలి రోజులలో ఆ పద్యాలకు 'వేమా' అనే రెండక్షరాల మాటే మకుటంగా ఉండేది. ఆ తరువాత 'విశ్వదాభిరామ వినురవేమ' అనే పెద్ద మకుటం పెట్టి కవితా 6.179 కాని ఆటవెలదులు కాని పద్యాలు వేమన్నవి కావనే నమ్మకానికి పట్టం కట్టారు." వెనక ఉపపత్తులు చూపబడ్డాయి..

ఆటవెలది పద్యంలో నాలుగు పాదాలుంటాయి. వేమన్న ఆటవెలదిలో నాలుగవ పాదం మకుటం. వేమన్న తాను చెప్పవలసినదంతా మొదటి మూడు పాదాలలోనే చెప్తాడు. మకుటం లేకున్నా అర్థ సంపూర్తికి విఘాతం కలగదు.80 అందుకే దీనిని కేవలం Chorus or refrain అని పిలిచాడు బ్రౌన్.81 కాని అర్థదృష్ట్యా హాని లేనప్పటికీ, మకుటం లేకుంటే విద్య నిర్మాణ పరిపూర్ణతకు మాత్రం భంగం అంటే మకుటం లేక అర్థం పూర్తవుతుంది కాని పద్యం పూర్తికాదు.

అయితే ప్రసిద్ధమై, శ్రవణసుందరమైన 'విశ్వదాభిరామ వినురవేమ' మకుటానికి తృప్తికరమైన అర్థం చెప్పినవారు లేరు. ఇదికాక మరికొన్ని ' మకుటాలు' వేమన పద్యాలలో లభిస్తున్నాయి.

1. విమల గుణ యోగీంద్ర వేమనార్య.

2. రాజయోగి వేమా.

3. వివిధ విద్యాకళాత్రాణ వివరి వేమ.

(127,168) మొదటిది బందరుప్రతిలో కొన్ని తేటగీతులకు తగిలించబడింది. రెండవది ఒకటి రెండు ఆటవెలదుల చివర ఉన్నది. ఇక సర్వజనుల నోటికెక్కిన 'విశ్వదాభిరామ వినురవేమ'కు అర్థాన్ని అన్వేషించే ముందు దీనికిగల పాఠాంతరాలను పరిశీలించవలసిఉంది.

1. విశ్వదాభిరామ వినర వేమ.

2. విశ్వతాభిరామ వినుర వేమ.

3. విశ్వతోభిరామ వినుర వేమ..

4. విశ్వతాభిరామ వివరి వేమ.

పై నాలిగింటిలో మొదటిమూడు సరళమైన ఉచ్చారణకు పూర్తిగా విధేయమైనవి కావు. ధారాళమైన వేమన్న పద్యధారకు ఎదురు గుణం ఈ పాఠాలకున్నది. నాలుగవది తంజావూరులోని ఒక తాళపత్ర ప్రతిలోనే ఉన్నది. ఇది లేఖక ప్రమాదం వలన ఏర్పడిన పాఠంగానే ఉన్నది.82 ఒకవిధంగా చూస్తే పై పాఠాంతరాలన్నీ లేఖకుల సృష్టిగానే తోస్తున్నది.

1. అర్థ నిర్ణయం

"విశ్వదాభిరామ వినురవేమ! "ను "Listen, O Vemana! dear to the Lord of all!" అని బ్రౌన్ అనువదించాడు.83 వేమన పద్యాలను (100) ఇంగ్లీషులోనికి అనువదించిన విద్వాన్ పిశిపాటి కృష్ణమూర్తిగారు కూడ బ్రౌన్ అడుగుజాడలలో నడుస్తూ "O Vemana, the beloved of the Gods." అని అన్నారు. 84 కాని ఈ మకుటానికి తాను చెప్పిన అర్థం తిరుగులేనిదనే నమ్మకం బ్రౌన్కు లేదు. 'The import of the chorus is obscure' అని వాపోయాడు. 85

వేమన్న మకుటానికి అర్థంచెప్పేప్రయత్నంలో ఆసలిది అర్థోపేక్షితంకాని కేవల పద్యపూరణం ప్రయోజనంగా ఉద్దేశించబడిన శ్రుతి మనోహరమైన వాక్యమని సరిపెట్టుకొన్నారు సంగోలు వేంకటరంగయ్యగారు.80 కాని దీనిని కేవలం పాదపూరణగా భావించి ఎవరూ తృప్తిచెందలేదు. ఎవరికి తోచిన అర్థాన్ని వారు చెప్పారు.

మాత్రప్రాయమైన వేమన్న మకుటాన్ని నిర్మాణదృష్ట్యా మూడు విభాగాలు (Units)

చేయవచ్చు:

1. వేము

2. విశ్వదాభిరామ

3. వినుర!

అన్వయా షేక్షతో ఒక రకమైన కూర్పుకే అవకాశమున్నది. దీనిలో విశ్వదాభిరాముడైన వేముడు సంబోధించబడుతున్నాడు. నిర్మాణ దృష్ట్యా చేసిన మూడు భాగాలను విడివిడిగా పరిశీలిస్తేగాని వాటి మధ్యన ఉన్న అవ్వయ క్లిష్టత తొలగకపోవచ్చు. కాబట్టి ఒక్కొక్కదానినే పరిశీలిద్దాం.

2. వేము

ఈ సంబోధనలోని వేముడు మన వేమన్నే అని అందరికి వెంటనే స్ఫురించే సంగతి. కాని ఈ వేమన్న పెద్దన్న (Elder brother) అయిన వేముడని కొందరి భావమని బ్రౌన్ వ్రాశాడు. 87 అయితే వేమన్న కొండవీటి నేలిన రెడ్డిరాజసోదరులలో ఒకడనే నమ్మిక ఈ అభిప్రాయానికి కారణం. వేమన మకుటాన్ని గురించి చర్చించిన వారందరూ వేమన్న తనకు తాను సంబోధించుకున్నాడనే విషయంలో ఏకాభిప్రాయం ప్రకటించారు. అయితే అట్లా సంబోధించుకోవడంలో గల పరమార్థాన్ని గూర్చి తలో రకంగా చెప్పారు:-

"శిష్యులకు చెప్పినప్పుడు వేమా యని తనను సంబోధనమేం చేసికొనవలయునని కొందరదుగవచ్చును. శిష్యులను ముందుంచుకొని తన్ను గూర్చి చెప్పుకొనిన యెడల శిష్యులకు బోధయగుననియు, తాను అహంకరించి వారికి చెప్పినట్లుండక తన్నే నిందించుకొన్నట్లును తనకే బుద్ధి చెప్పినట్లుందునని తలచి యట్లు చేసెను. అటు తరువాత మౌనము ధరించి స్వస్థచిత్తుడై యుండెను."88

వంగూరి సుబ్బారావుగారి చర్చ సారాంశ మీకింది విధంగా ఉంది. 89 తమను తాము సంబోధించుకొనే సంప్రదాయం శతకాలలో ఉన్నది. కవి చౌడప్ప, తదితరులు కీర్తికోసం అలా చేసి ఉంటారు. విరాగమూర్తి అయిన వేమన్నకు కీర్తి కాంక్ష ఉన్నదనడం పొసగదు. ఈ సంబోధనం వలన పరులు వేమన్న నుద్దేశించి పలికినట్టుగా కొందరు వాదిస్తున్నారు.కాబట్టి సంబోధన యొక్క హేతువుకు వేదాంతపరంగా వ్యాఖ్యానం చెప్పారు.

'వేమన్నయను పేరు గూడ నశ్వరమగు శరీరము వంటి మానవ కల్పితమగు బాహ్య శరీ సంబంధమయిన సాంకేతికమనియు, జ్ఞానియగు వేమన్న, అజ్ఞాని యగు తన మనస్సుతో అనగా పరమాత్మయు తాను, జీవాత్మయగు నజ్ఞాని

వేమన్నతో నీ వేదాంతము బోధించినట్లును - మనకు దట్టుచున్నది. లేదా వేమన్నకే గలిగిన సందేహములను, తట్టిన యూహాలను 'చెప్పరా వేమా' 'చాటరా వేమా! అని తాను బ్రహ్మజ్ఞానానందమును నోలలాదు సమయమున వినిపించిన దనవచ్చును. తనయంచేయున్న సుబుద్ధి కుబుద్ధికి వేదాంతమును సంబోధించి చెప్పినట్లు మనము తలంప వీలగుచున్నది.'

స్థూలంగా వేమన్న తనకు తాను ఉపదేశించు కొన్నట్లు అంకితంలో కన్పిస్తున్నా 'ఆత్మనా పూరితం విశ్వమ్' అన్నట్లుగా, సూక్ష్మ విచారణ చేస్తే జీవబ్రహ్మల ఐక్యాన్నే ధ్వనించాడని వంగోలు వేంకట రంగయ్యగారు అంటూ వంగూరి వారి దారిలోనే నడిచారు. 91

ఈ సంబోధనలో బ్రౌను ఎటువంటి వేదాంత రహస్యం గోచరించలేదు. సమాజం నుండి విడివడి ఒకరకమైన వెలిని అనుభవించిన ఒంటరి జీవితం వలన వేమన్న తనను తానే సంబోధించి పద్యాలు చెప్పాడని బ్రౌన్ ఊహించాడు. ఇట్లా సంబోధించుకోవడంలో వేమనకు అహంకారం కలదని నిర్ణయించడం కుదరదని బ్రౌన్ అభిప్రాయపడ్డాడు. 92.

3. విశ్వదాభిరామ

దీనిలోని 'అభిరామ' శబ్దం వలన 'అభిరామయ్య' కథ పుట్టింది. అభిరామయ్య కాళ్ళు లేవని రాళ్ళపల్లివారు వెనుక ఖండించారు. 'విశ్వద' అనేది ఒక వేశ్య కథకు పేరని ప్రచారం జరిగింది. 93 దీనికెవరి ఆమోదమూ లభించలేదు.'

పై వరబంధంలో అర్థకారిన్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి నిస్తంత్రమైన ప్రయత్నంజరిగింది. ఈ ప్రయత్నాలలో 'విశ్వదాభిరామ' అనేది 'వేమ'కు విశేషణమని చాలామందిగుర్తించారు. కాని 'విశ్వదాభిరామ'లోని చిక్కే విడిపోలేదు. దీనికి పండితులు చెప్పినఅర్థాలను ఈ కింద ఇస్తున్నాను.

1. బ్రౌన్

Dear to the Lord of all.

2. శ్రీ ఆచంట సాంఖ్యాయన శర్మ, పార్వతీపురము విశ్వ = సమస్తమును (జ్ఞానమన్నిటికంటే గొప్పది), ద = ఇచ్చుట (చేత),

అభిరాముడు - మనోజ్ఞుడు (అగు), చేమా వేనున్న

3. వేంకట శేషకవి94 ప్రియమైనవాడా! వేమా!

విశ్వ= సకలమైన వానిని, ద = ఇచ్చెడి, అభిరామ = ఓ వేమనా, వినుర = వినుము.

ఆధునిక అభ్యుదయ సాహిత్యాలపై వేమన ప్రభావం తెలుగు సాహిత్యంలో వేమన ప్రత్యేకత

"ఆధునికాంధ్ర కవిత్వము" అన్న ఉద్గ్రంథములో డా॥ సి. నారాయణ రెడ్డి గారు. వేమన కవిత్వాన్ని గురించి మూడు ముక్కల్లో వివరించినారు. 1) మధ్యయుగపు కవులలో అరువాడు, 2) ఇతనిది బలమైన కొత్త గొంతు. 3) అనేక మంది తరువాత కవులపై ప్రభావం కలిగించిన వాడు, అని -

మన భాషలో పురాణ కావ్యయుగం వర్ణ వ్యవస్థను బలపరిచ్చేది. "కులము పొలియ వేయవలయు" నన్నది వేమన లక్ష్యం. ఇతిహాస పురాణ రచనల ద్వార మోక్షము నార్జించ వచ్చుననేది పూర్వ కవుల విశ్వాసం. "బూటక పురాణ కథలకు వాటము గాదయ్య పరము వార్జింపగ" అంటూ వేమన వారిని మెత్తగా మందలించినాడు. "అహింసా పరమోధర్మ:" అంటూ హింసను (క్రతుకర్మ - యుద్ధ సమర్థన) ధర్మమని బోధించే భారతం పంచము వేరం కాదు పొమ్మన్నాడు. "వేమన వాక్యం వేదం సుమ్మీ" అని లోకులతో అనిపించు ఇన్నాడు. "లలిత స్కంధము, కృష్ణమూలము" అయినది భాగవతము. "పాలసాగరమున చినవాడు గొల్లయిండ్ల పాలు కోరనేల? ఎదుటివారి సొమ్ము లెల్లవారికి తీపి" అంటూ. కృష్ణున్ని పరాన్నభుక్కనీ, "అది విష్ణువు అవతారమని" చెప్పబడే రాముడు కనకమృగము కోసమై కట్టుకున్న ఆలిని పోగొట్టుకున్న "బుద్ధి హీనుడని" తేల్చినాడు. "నానారుచిరార్థ సూక్తినిధి" ఆదికవి నన్నయ భట్టు సూక్తులు "గత కాలము మేలు వచ్చుకాలము కన్నన్ " పూర్వ కాలానికి చెందినవి. వేమన సూక్తులు "కలిమి లేములు లేని భావికాలం కోసం" చెప్పబడినవి.

వర్ణవ్యవస్థపై అగ్రవర్ణాలపై ఉగ్రంగా దాడి చేసిన శైవ భక్తకవి పాల్కురికి సోమన్న " పురాణం" ద్విపద రచన. "అజామిళాదులు కదియే జాతి" అన్న వైష్ణవ తాళ్లపాక భక్త కవుల రచనలు, పదకవితలు, తెలుగు ఛందో రూపాల్లో పరవళ్లు తొక్కుతున్న ద్విపద పదకవితలను ముదిలంజలతో, ముదివిటులతో పోల్చి పూర్వ కవులు కొందరు పరిహాసం చేసేవారు. అప్పకవి లాంటి వాళ్లు "ఉపము గలిగిన శయ్యల నొప్పియున్న, ఆంధ్రభవుని కార్యంబు గ్రాహ్యంబు గాదు." అంటూ శూద్రులు కావ్యాలే వ్రాయరాదు పొమ్మన్నారు. అయితే భక్తకవుల రచనల్లో సంభోగ శృంగారం కళ్లెలు కొట్టి పారింది.

ప్రారంభమయ్యే నాటికి ప్రభువైన "ఆంధ్ర భోజుడు" కృష్ణరాయలు ద్రుడు. "సుజన భజనైక విఖ్యాతి శూద్ర జాతి" అంటూ తన అముక్తమాల్యదలో ప్రబంధ యుగం

శుద్రులను ప్రస్తుతించినాడు. ఆ కాలంలో నీటిపారుదల వసతులు విస్తరించడంతో పంటలు.. పుష్కలంగా పెండి శూద్రుల సంపదతోపాటు వారి ఆత్మవిశ్వాసం.

శా॥ "అద్రి స్నిగ్ధతలంబు, బుద్బుదము, లుద్యద్ధారు భూషావళుల్

క్షుద్రాడంబరపాక సక్వఫలముల్, శృత్యంత రాకాశముల్

రుద్రాక్షాక్షర పంక్తి విభ్రమము, లీ రూఢి న్నిరూపింప నీ

శూద్ర ప్రజ్ఞలు, విప్ర సత్కవి వచస్సూర్తిన్ విడంబించునే"

అంటూ "దేవ భాష" అగు సంస్కృతంలో నోరార తిట్టింది చాలక, మరల అచ్చ తెనుగులో "చీపర పాపర తీగల చేపల బుట్టల్లి నట్లు జెప్పెడు, కాపు కవిత్వపు కూతలని తెనాలి రామకృష్ణుని వంటి వాళ్లు ఆక్షేపించినప్పటికి తెలుగు ప్రబంధాలన్నిటి కంచే సంగీత, సాహిత్య, వర్ణనా నైపుణ్యములో అగ్రగామి యైన "వసుచరిత్ర" ను 'శూద్రుడైన భట్టుమూర్తి రచించడం ప్రత్యేకత. అంతేకాదు: ఆంధ్రప్రబంధ కావ్య పంచకములో, "అల్లసాని వాని అల్లిక జిగిబిగి" తరువాత స్థానం, భట్టుమూర్తి "వసుచరిత్ర" కే దక్కింది! తెనాలి వాని "పాండురంగ విజయానికి మాత్రం గాదు!

ప్రధానంగా ప్రభువులపై ఆధారపడి, ఆనాటి కవులు రాజుల మెరమచ్చులకోసం, నారారాధించే దేవతల కోసం, కడకు వారి భార్యల తగవులు తీర్చడం కోసం కూడ కవిత లల్లవలసి వచ్చింది. పుట్టపర్తి వారన్నట్లు పొట్ట కోసం విశిష్టాద్వైతి అయినవాడు అల్లసాని పెద్దన. ప్రభు కుటుంబములోని భార్యా భర్తల తగువులు తీర్చడం కోసం ముక్కు తిమ్మన "పారిజాతపహరణం" వ్రాసినాడట.

||దీర్ఘకాలం సాగిన పురాణ కావ్య ప్రబంధ రచనల ద్వార తెలుగు కవులకు స్వేచ్చ లభించలేదు. ఎంగిలి కూడు తిన్నట్లు ఒకరు చెప్పిన అలంకారాలనే ఇంకొకరు చెప్పుకుంటూ సాగిన ఆనాటి సాహిత్యాన్ని సిగ్గులేని బానిసగా వర్ణించిన సంకుసాల నరసింహకవి అభిప్రాయం పై అంశాన్ని నిరూపిస్తుంది.

రాజుల, పాళెగాండ్ర ఇంద్రియ లోలత్వముతోపాటు తుల్లింతలాడి, ఆఖరుకు క్షీణించి, కృశించిపోయిన ప్రబంధకవిత చివరిదినాల్లో వేమన్న జన్మించినట్లు తోస్తుంది.

"అద్య సత్కథల్" (పురాణ, కావ్యాలు) పుట్టు రత్నాలైతే 'సత్కవి కల్పనా విశేషావహ పూర్వ వృత్తము" అగుటవల్ల ప్రబంధాలు "సొనలుదేరిన జాతి రత్నము" అన్న ప్రబంధ కవుల గర్వాతిశయాన్ని వేమన్న నిశితంగా దుయ్యబట్టినాడు.

"ఆదిమ కవుల వలె నల్పుండు తానట్లు,

చెప్పలేడు గాని తప్పు బట్టు;

"దొబ్బ నేర్చు కుక్క దొంతులు చేర్చునా"

అంటూ ప్రాచీన పురాణాల్లోని సార్వకాలిక ధర్మాలను, సాధారణ నీతులను గాలికి వదలి, పచ్చి మోటు శృంగారాన్ని తమ గ్రంధాల్లో చొప్పించిన ప్రబంధ భక్తకవులను పరిహసించినాడు..

వేమన దృష్టిలో మాతృమూర్తులైన స్త్రీల స్తనవర్ణనలో ఆరితేరిన ప్రబంధ కవిని "కావు . కావు మనుచు కరుణమై యేడ్చెడు. శిశువు చేరదీసి చిత్తమలర, పాల నిచ్చునట్టి పడతి పుణ్యాత్మరా" అంటూ మందలిస్తాడు. అంతటితో వేమన్న కున్న ఆవేశం తగ్గలేదు.

*** "భాలచనుల పూలబంతుల బోల్తురు.**

పాలు మాలినట్టి పనసలవని

మాంస ఖండమందు మరి యేమి యున్నది?

అని గట్టిగా తిట్టి పోస్తాడు.

అధర సుధారసంలో చక్కెరలప్ప లాశించే వెర్రి వెంగళప్పలను "వలపు గలిగె నేవి వనజాక్షి అధరంబు, పంచదార కుప్ప పాలలప్ప", కాని "వలపు దీరెనేని వనజాక్షి అధరంబు, ములకపంటి జిగురు ముష్టిరసము, చింత సొంత యగును జీడి సమానమౌ" అంటూ వలపు క్షణభంగురము, దాని అనంతరం నిలిచేది, నిరక్తి లేదా వైరాగ్యం అంటూ, వైరాగ్య గీతాలు గానం చేస్తాడు.

కావ్య ప్రబంధ రచనల ద్వార ప్రసిద్ధులైన శ్రీనాధుడు. రాయలు, "దేశ భాష లందు తెలుగు లెస్స" అని భాషాభిమానాన్ని ప్రకటించినారే గాని, వారు రచించిన "కాశీఖండ," "ఆముక్తమాల్యద"లు సామాన్య ప్రజలకు ఆయన పిండాలు.

"కుండ కుంభమున్న కొండ పర్వత మన్న, ఉప్పు లవణమన్న నొకటి గాదె: భాషలింతె వేరు, భావ మొక్కటే" అంటూ భాషా దురభిమానాన్ని ఉపశమింప జేస్తూనే సులభ సుందరమైన సజీవ ప్రజాభాషలో, మానవ జీవిత పరమార్థాన్ని, తన కవితల ద్వారా మన కందించినాడు.

ప్రబంధ మహాకవి భట్టుమూర్తి గొప్పగా పేర్కొన్న "బహుళాంధ్రోక్తిమయ ప్రపంచము"లోని కఠిన పదబంధాలు, దీర్ఘ సమాసాలు, పాత అలంకారాల ప్రసక్తి వాటి తళుకు బెళుకులు లేని "నిక్కమైన మంచి నీలాల" వంటి ఆటవెలదుల్లో కవిత లల్లినాడు- తెలుగు ఛందో రూపాల్లో అతి చిన్నదియగు ఆటవెలదిలో -

పురాణ కావ్య ప్రబంధాలకంటే కవి స్వేచ్ఛగా తన భావాలను వెల్లడించడానికి అవకాశ మిచ్చేది శతకం. దీన్ని ప్రారంభించినవాడు పాల్కురికి సోమన్నయే. 12వ శతాబ్దం

నుండి15వ శతాబ్దం వరకు సాగి ముడుచుకొని పోయిన శతక పుష్పాలు, శతక : ఫక్కీలో సాగిన కూడా ఈ శతక వేమన పద్యాల వెలుగులో విచ్చలవిడిగా విచ్చుకొన్నవి. ఈ శతక సాంప్రదాయం 17,18, 19 శతాబ్దాలలో శర వేగంతో పరుగులు పెట్టింది. ఈ 20 శతాబ్దంలో రచన నిరంతరాయంగా సాగుతూనే వుంది.

ఇపుడు శతకాల సంఖ్య 3000 వుండ వచ్చునని, ఇవి 18 రకాలని సాహిత్య పరిశోధకుల అంచనా. వేమన్నకు ముందున్నవి భక్తి, శృంగార, నీతి శతకాలు మాత్రమే. ఆయన తర్వాత వచ్చిన శతకాల్లో సమ కాలీన సమాజంలోని ఆచారాల మీద, దేవుళ్ల మీద గూడ కవులు. తను భావాలను వెదజల్లినారు. వేమన మాదిరే తమ పేరునే మకుటంగా బెట్టుకొని శతకాలల్లడం కూడా జరిగింది.

రాజస్థానాలతోను, ధనిక వర్గంతోను ఎటువంటి సంబంధము లేకుండా వేమన సాగించిన ఈ "ఆశుకవితా జైత్రయాత్ర" వంటిది, తెలుగు భాషలోనే కాదు, మరి ఏ భాషలోను జరుగలేదంటే అతిశయోక్తి కాదు.

అందుకే పురాణ కావ్య ప్రబంధాలకు వేటికీ అబ్బని ప్రాచుర్యం వేమన పద్యాలకులభించింది.

ప్రజల భాషలో సమాజ జీవితంలోని మంచి చెడ్డలను, తరచి వారికి కర్తవ్యాన్ని బోధిస్తూ, తన దన్న ఒక ప్రత్యేక శైలినీ, తనదని చెప్పుకునే ఒక గ్రామీణ తత్వశాస్త్రాన్నీ, నేనన తన పద్యాల్లో వివరించినాడు. ఆయన పద్యాల్లో ఛందో, వ్యాకరణ దోషాలున్నాయనే పండితులకు, "వేముడిట్లు చెప్పు వేల పద్యంబులు, తప్పులెన్నియైన నొప్పియుండు, తత్తరపడకందు చిత్తంబు నిల్పుడీ...." అంటూ తన పద్యాలలోని అర్థ. భావ గాంభీర్యాలను తరచి చూడమన్నాడు.

విశ్వకవి వేమన

__మధ్యయుగాలలోని కొందరు కవులు, భక్తులు, ఆచార్యులు, వర్ణవ్యవస్థను ఖండించిన వారే. "దేవుని ముందు విశ్వ మానవులందరూ సమానులే" యని చాటినందుకు వీరిని విశ్వకవులుగా కొందరు ఆధునిక విమర్శకులు పేర్కొనడం కద్దు.

కే.శే. సురవరం ప్రతాపరెడ్డి గారు తమ ఆంధ్రుల సాంఘిక చరిత్రలో పేర్కొన్నట్లు మధ్య యుగాల చివరిదశలో జరిగిన "తల్లికోట యుద్ధములో విజయనగర రాజులి పరాజయంతో, ముస్లిం నవాబులు దేవాలయాలపై జరిపిన విధ్వంసకాండ, అగ్రవర్ణ పండితుల

హాహాకారాలు, ప్రజల్లో ప్రభుభక్తిని, దైవభక్తిని అగ్రవర్ణ విధేయతను పటా పంచలు చేసినాయి." కాలంలో జన్మించి శిథిలమైన ఆనాటి సమాజంలో, సిగ్గు శరం లేని దురాచారాల, 1. సాంఘిక చట్రములో ఉక్కిరి బిక్కిరి అవుతున్న, పేద దీనజనాన్ని వీపు తట్టి, చేయిపట్టి, లేపినవాడు వేమన్న తన పద్యాల ద్వారా. భక్తిని ప్రక్కకు పెట్టి జ్ఞానము,

మానవతా, తత్వవిచారాల వైపు మొగ్గినవాడు. భావ ప్రకటనలో అతి స్వతంత్రుడు. "బ్రహ్మరాత కెదురు నిల్చెడి వాడును, ఆదివిష్ణు సూత్ర మరియు వాడు, మూడు కనుల వాని మొనసి నిల్చిన వాడు, కానరాడు నీవు గాక, వేమ" అంటూ నిర్భయముగా త్రిమూర్తులనైన ధిక్కరించే అజ్ఞాన వ్యతిరేక పోరాటపటిమ గలవాడు.

"దీనజనముల భక్తుల పాలి వాడైన దేవుడు" గజేంద్ర రక్షణలో ఆలసించి నందుకు భక్తకవి పోతన "కలడు కలండనెడు వాడు కలడో లేడో"! అంటూ దేవుని ఉనికినే సంశయిస్తూ నిరాశా, నిస్పృహలను వెల్లడిస్తాడు. జ్ఞానియైన వేమన్న "విత్త మొకరి కిచ్చి వితరణ గుణముల, - చిత్త మొకరికిచ్చి చెరిచినాడు: బ్రహ్మ యాలి ముండ బండి రేవున మోయ", అంటూ దీనుల దారిద్ర్యాన్ని తొలగించ నిచ్చగించని, లోభులకు ధనాన్నీ, దాతలకు దారిద్ర్యాన్ని సృష్టించిన సృష్టి కర్త వున్నప్పటికీ, వాని భార్య ముండమోసినా సరే, అతడు కూడా చావాల్సిందే. నంటూ శపిస్తాడు.

సర్వ సముద్రైనా సర్వేశుడుంటే

కొందరూ కోట్లతో కులుకగా నేలా?

అందరూ కూటికై కుందగా నేలా?

ఆధునిక ప్రసిద్ధ గేయం - పై వేమన పద్య భావాన్ని పుణికి పుచ్చుకున్న దేమోనని అనిపిస్తుంది.

ప్రపంచాన్ని మోసగిస్తున్న పురోహిత వ్యవస్థను, ప్రపంచాన్ని రక్షించడానికి బదులు వారిని భక్షించడానికి ఏర్పడిన రాచరిక వ్యవస్థలోని మోసాలను, దోషాలను, ఎలుగెత్తి చాటినాడు. శైవ, వైష్ణవ మతాలు సృష్టించిన జంగమ దేవతల, అర్చకాచార్యుల డాంబిక వేష భాషలను తూర్పార బట్టినాడు. వీటన్నిటిని బట్టి సమాజంలో మార్పు కోసం వేమన్న ఆవేదన ఎంత తీవ్రమైనదో అర్థమౌతుంది.

"కులము గల్గువారు గోత్రంబు గలవారు, విద్యచేత విర్రవీగు వారు; పసిడి గల్గు వాని బానిసకొడుకులు" అంటూ ఆనాడు వర్ణాల ప్రాభవం కంటే వర్గాల ప్రాభవం పైచేయి.కావడాన్ని, గుర్తించిన తొలి తెలుగు కవి వేమన. "కలిమి లేమి లేనికాలంబు గలుగునా అని ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని గురించి కలలు గన్నవాడు, వేమన. బ్రౌన్ లాంటి కొందరు పాశ్చాత్య విమర్శకులు వేమనను ఆరిస్టాటిల్, డిమొక్రిటన్ వంటి సుప్రసిద్ధ తత్వవేత్తలతో పోల్చినారు." అని అన్నారు. కంభంపాటి వారు, ఆంధ్రుల చరిత్ర గ్రంథంలో,

"కలిమినాడు నరుడు కానడు మదమున,

లేమినాడు మొదలు తేనెలేదు,

ఇట్టి బద్ధజీవి కెన్నడు మోక్షంబు"

అంటూ "కలిమిలేములు" లేని సమ సమాజంలో మాత్రమే మానవజాతికి ముక్తి అన్నాడు. ఈ భావన మార్క్స్ కంటే ముందున్న ఉటోపియన్ సోషలిష్టులను జ్ఞప్తికి తెస్తుంది.

“వేమనది వార్తా కవిత్వం” అంటూ ఇటీవలి "విశ్వదాభిరామ...." గ్రంథకర్త త్రిపురనేని వెంకటేశ్వరరావుగారు, ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించినారు. "వార్తలో నివార్త" అంటే లోకరీతి, లోకనీతి, లోక సందేశము, లోకోక్తి అన్న అర్థాలు గూడ మనకు ధ్వనిస్తాయి. వేమన కవిత్వం సమాజ స్పృహ కలదేకాక సమాజ చైతన్యాన్ని పెంపొందించే ప్రబోధాత్మక, సందేశాత్మక, నీతి కవిత్వమని గూడ అర్థమవుతుంది.

వేమన అనంతర సాహిత్యం

తంజావూరును మహారాష్ట్రులు ఆక్రమించిన తర్వాత అంతకు ముందున్న యక్ష గానాలతోపాటు, త్యాగరాయ కీర్తనలు, జంగం కథలు, గొల్ల సుద్దులు, జముకుల కథలు. మున్నగునవి తామరతంపరగా వెలువడి నూతన సంగీత సాహిత్య కళారూపాలతో తెలుగు భాష వికసించినది. అన్ని కులాలకు, మతాలకు చెందిన కవులు ఈ సజీవ భాషాభావాల ప్రవాహంలో, తెలుగునాట కవితా సృష్టి గావించినారు. నన్నయ శబ్ద చింతామణిని, అప్పకవి ఛందస్సును తుంగలో త్రొక్కి పూర్వ సాంప్రదాయ విరుద్ధంగా విజృంభిస్తున్న ఈ కవితను అడ్డుకోవడానికి, వేమన కాలము నుండి ఈనాటి వరకు సనాతన ఛాందస వర్గము వ్యర్థ ప్రయత్నాలు చేస్తూనే వుంది. ఆంగ్లేయుల పాలనలో బ్రౌన్ లాంటి సహృదయులను అదరించి బెదరించి, వేమన పద్యాలను పాఠశాలల్లో ప్రవేశ పెట్టకుండ అడ్డుకున్నారు. అచ్చు అయిన పద్యాలు వెలువడ కుండ నాశనము చేయడానికి ప్రయత్నించినారు. లార్డు బెంటింక్ కాలం నుండి భారత దేశములో మూఢాచారాలను తొలగించడంలో కొంత కృషిచేసిన బ్రిటీష్ప్రభుత్వము 1857లో విక్టోరియా రాణి ప్రకటన తర్వాత, మత విషయంలో జోక్యం కూడదు" అన్న మిషతో, . ఆ కృషిని విరమించింది. ఈ మధ్యకాలంలో ఛాందస పండితులు వేమన కవిత్వాన్ని, "పామర కవిత్వ" మని దుష్ప్రచారము చేసినారు. చిన్నయసూరి బాల వ్యాకరణ కూడా యిందుకు దోహదము చేసింది. కావలి సోదరులు రచించిన "దక్కను కవులు "చరిత్ర" లో వేమన పేరే లేదు. అభ్యుదయ సాంఘిక సంస్కర్తలుగా పేరొందిన వీరేశలింగం గారి "కవుల చరిత్ర" సంపుటంలో కూడా వేమన ప్రసక్తి లేకపోవడము మరింత ఆశ్చర్యకరము. సంఘసంస్కరణ కోసం కవిత్వాన్ని ఖడ్గసదృశంగా ఝళిపించిన తొలి సంస్కర్త వేమన. విగ్రహారాధన ఖండన, ఏకేశ్వరోపాసన మున్నగు భావాలలో గూడ వీరేశలింగం వంటి వారికి నేనున్నయే ఆదర్శం. పంతులుగారి "స్వీయ చరిత్ర"లో, "తప్పు లెన్నువారు తండోప తండంబు" లన్న పద్య ముదహరించు కున్నారు. వీరి 7వ తరగతి మ్యాక్మిలన్ వాచక పుస్తకములో కూడా వేమన పద్యాలు చేర్చుకున్నారు. దీనిని బట్టి పంతులు గారికి, వేమన బాగా తెలుసుననే తేలుతుంది.

జాషువాగారన్నట్లు. వారు "పురాణ కావ్య రసమత్తులు" కావడం వేమనను కనిగా గుర్తించడానికి అడ్డు వచ్చిందా? వారి "సరస్వతీ నారద సంవాద" రచన నాటికి, బహుశ ఈ మత్తు ఒదిలి వుండవచ్చు కదా! సుప్రసిద్ధ ఆధునిక సాహిత్య విమర్శకులు శ్రీ సి.ఆర్.రెడ్డి గారు తమ సుప్రసిద్ధ కవిత్వ తత్వ విచారము" అన్న గ్రంథములో వేమన్నను సాటిలేని మేటి మహాకవిగా పేర్కొన్నారు.

శ్రీ గురజాడ అప్పారావుగారు ఆధునిక సాహిత్య యుగకర్త. పేరడీని గురజాడ వారే వ్రాసినారని సుప్రసిద్ధ సాహిత్య విమర్శకులు బంగోరే అంటారు. కందుకూరి, గురజాడ లిరువురు ఏ కారణాల వల్లనో వేమన ప్రస్తావన ఎత్తక పోయినప్పటికి, వారి సంఘసంస్కరణ - సాహిత్యోద్యమాలకు పూర్వ రంగం మాత్రం వేమన పద్యాల్లో ఉందన్నది వాస్తవం.సాహిత్యాన్ని ఒక ఉద్యమంగా నడిపిన ***తిరుపతి వెంకట కవుల,***

గీ॥ "శతృవపరాధి యగుగాక శరణ మనుచు,

చరణములమీద బడెగాన శస్త్రమెత్తి,

చంపరాదయ్య ఉపకృతి సలిపివాని,

ప్రాణములతోడ విడుచుటే శాస్తియగును"

అన్న పద్యము-

"చంపదగిన యట్టి శతృవు దనచేత

జిక్కనేని కీడు చేయరాదు,

పాపగ మేలు చేసి పొమ్మనుటే చావు

" అన్న పద్యానికి ప్రతి రూపం గాదా!

పాల్కురికి సోమన రచించిన స్వతంత్ర పురాణాన్ని "పాపహరణ మౌను బసు పురాణంబు" అంటూ వేమన ప్రశంసించినాడు. అట్లే చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి గారు, రామస్వామి చౌదరిగారి స్వతంత్ర పురాణం - సూతపురాణాన్ని "పాతక హరమౌ పూత పురాణం"గా అభివర్ణించినాడు.

ఆంధ్రులలో చరిత్ర పరిశోధనలో ఆద్యులు, మహా ప్రతిభావంతులు అయిన కీ.శ. కొమర్రాజు వేంకట లక్ష్మణరావు గారు వేమన చరిత్రను తొలి సారిగా ప్రచురించి, ఆయనను ఉన్నతాశయాలు గల మహా వ్యక్తిగా తెలుగు దేశానికి పరిచయం చేసినారు. అగ్రవర్ణాలకే పరిమితమైన (వితంతు వివాహాల ద్వారా) సంఘ సంస్కరణను, సర్వ వర్ణ సహ పంక్తి భోజనము, ఆంటీ నాచీ మున్నగు ఉద్యమాల ద్వారా ముందుకు గొని పోయిన రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు, రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ గారిని పిలిపించి వేమనపై ఉపన్యాసాలిప్పించినారు.

"భరత ఖండంబు చక్కని పాడియావు,

హైందవులు లేగ దూడలై యరచుచుండ;

తెల్ల వారను గడుసరి గొల్లవారు,

పితుకు చున్నా రు మూతులు బిగియ బట్టి"

అంటూ కాకినాడ కాంగ్రెసు మహాసభలో జాతీయ చైతన్య శంఖారావాన్ని పూరించిన చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు వేమన కవిత్వం, కావ్య, పురాణ, ప్రబంధ కవిత్వాల కంటే గొప్పదని ప్రశంసించి ఆ కవిత్వపు వెలుగులో తమ కవిత్వానికి మెరుగులు దిద్దుకున్నారు. వారి సుప్రసిద్ధ గయోపాఖ్యాన నాటకంలో -

"కులము నీరు జేసి గురువును వధియింప,

పరగనేను గంత బొంకు బొంకె;

పేరు ధర్మరాజు పెను వేప విత్తయా"

అన్న వేమన్న పద్యాన్ని -

"పేరు ధర్మరాజు పెనువేప విత్తండ్రు

, మాట తేనెతేట మనసు విషము;

నేతి బీరకాయ నీ యుధిష్ఠిర శబ్ద,

మెరుకలేని వాని యెదుట బోగడు"

మని మార్చుకున్నారు.

ఆధునిక సాహిత్య గకర్తలలో గురజాడకు దీటైన వారుగా పేర్కొనబడే శ్రీ సుబ్బారావు గారు భారత, భాగవతాల మీద వేమన్న విమర్శను పోలిన విమర్శ .. నాకు "జడ కుచ్చులు" అన్న ఖండ కావ్యములో చేసినాడు. సురత సుఖాన్ని నిరసించే తీవ్ర వైరాగ్య బోధలూ, స్త్రీ పురుషుల అన్యోన్యాను రాగంతో నిర్వహింపబడే రాజయోగ శ రాయప్రోలు వారి "సురత సంస్పర్శ లేని శుచిమదమలిన శృంగార చర్చకు" పరోక్షంగా దోహదం చేసి వుండవచ్చు.

భావ కవుల్లో అగ్రగణ్యులైన శ్రీ దేవులపల్లి కృష్ణ శాస్త్రి గారు-

"మెరగు కళ్ళ జోడు, గిరిజాలు సరదాలు,

భావ కవికి లేనివేవి లేవు;

కవిత యందు దప్ప గట్టి వాడన్నింట

విశ్వదాభిరామ వినుర వేమ"

అంటూ వేమన పద్యాలకు అనేక ప్యారడీలను రచించినారు. అదే విధంగా -

కం॥ "పన్నీటి జలకమాడే

. మన్నీల కదేల పంది మాంసము రుచి, వే

మన్న మరేమన్నాడో

విన్నావా? ముళ్లపూడి వెంకటరమణా"

అంటూ అబ్బూరి రామక్రిష్ణరావుగారు గూడ వేమనను అనుకరించినాడు! ఆధునిక తెలుగు కవులలో గురజాడ, రాయప్రోలుల తరువాత మూడవ యుగకర్తగా.

సి.నా.రె గారిచే భావింప బడిన వెంకట పార్వతీశ్వర కవులు -

"మాల మాల గాడు మహిమీదనే ప్రొద్దు

, మాటదిరుగు వాడె మాలవాడు,

వాని మాలయన్న వాడెపో పెనుమాల"

అని వేమన్న అంటే

"మమత దప్పిన యాతడు మాలగాక,

మాట దప్పిన యాతడు మాల గాక,

అన్నెమును బున్నె మెరుగని యట్టి మాల,

మాలయే దేవు మెడ పూలమాల గాక"

అంటూ తమ "పంచమాభి వందనము"లో గానము చేసినారు. తెలుగులో రెండు గీతాంజలిగా పేరొందిన "ఏకాంతసేవ" ను రచించిన ఈ మహాకవులు..

సీ॥ అది వర్ణంబులో సంత్యవర్ణంబును

సమకూర్చి పద్యంబు సదివినావు,

దివ్య విభూతిలో తిరుమణి చూర్ణంబు

ఘనయోగముద్రలో కలిపినావు,

అల్లా పటంబున హరి హర బ్రహ్మల

బంచ వర్ణముల జీత్రించినావు..

బ్రహ్మసూత్రంబున ప్రకృతి సూత్రంబును,

బురిపెట్టి త్రాడుగా చేసినావు.

గీ॥ సకల మతముల నొక త్రోవ జరిపినావు,

నిఖిల జాతుల నొకయింట నిలిపినావు,

అఖిల శక్తుల నొకచోట కలిపినావు

, పరమ యోగీంద్ర! వేమ భూపాలచంద్ర!

అంటూ వేమనకు కర్పూరనీరాజనాలర్పించినారు. గాంధీజీ హరిజనోద్ధరణ ఉద్యమాన్ని, బలపర్చిన శ్రీ మంగిపూడి వెంకటశర్మ వంటి కవులు గూడా వేమన్న భావాలను ప్రస్తుతించినారు.

తెలుగునాట బ్రాహ్మణేతరోద్యమానికి, అట్టి కవిత్వానికి గురుతుల్యులైన "కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి గారు" -

ముక్కు మొఖము చెక్కి మూలవిరాట్టుంచు,

ఒక్కరాయి తెచ్చి వుంచి గుడుల

కూడుగుడ్డ లిచ్చి కొల్తురు ప్రజలెల్ల

కొంచె పనులుగావె కుప్పుస్వామి"

అంటూ వ్రాసిన "కుప్పుస్వామి శతకము," "వాస్తవమ్ము నార్ల వారి మాట" అన్న నార్ల వెంకటేశ్వరావు గారి శతకము మున్నగు రచనలపై వేమన ప్రభావ మున్నది. వేమన పద్యాల ప్రభావం తమ రచనల మీద వున్నదని మనం అనుకోక ముందే నార్ల వారే ఆ విషయమై. ఈ విధంగా చెప్పినారు.

"ఆయన (వేమన) పద్యాలను పదే పదే చదువుతూ వచ్చినందు వల్ల ఆయన ప్రయోగాలు నాకు తెలియకుండానే అక్కడక్కడ దొర్లిన వేమో చెప్పలేను. ఇంతే జరిగివుంటే నేను

క్షమాపణకలవలసిన అగత్యం లేదు. మొత్తం పద్యాలన్నీ ఆయన చలువతో వ్రాసినవే" దీనిపై వివరణ

"తొలుత బమ్మ గుడ్డు పరికించి చూడూ

కులములన్ని యందు గూడ బుచ్చె,

అందరొకట గలయ నన్న దమ్ములె గదా!"

అచ్చి పద్య ప్రభావముంది. సమాజ పురోగతికి అడ్డు వచ్చిన "లోభి" విషయం. గూడా ఆ గేయంలో ప్రస్తావించబడింది. లోభులపై వేమన్న చమత్కార నిశిత విమర్శ అందరికీ teliyanidhe.

"మహాప్రస్థాన" రచన ద్వారా అభ్యుదయ సాహిత్య వుద్యమానికి శ్రీకారం చుట్టిన "శ్రీశ్రీ" అభిమాన "కవిత్రయం" లో వేమన ఒకరు. (తిక్కన, వేమన, గురజాడ సామాజిక విప్లవం కోసం వేమన్నకున్న ఆవేదనయే శ్రీశ్రీ "మహా ప్రస్థాన" రచనపై గూడ వుంది! అభ్యుదయ కవుల్లో ముఖ్యుడైన "ఆరుద్ర" వేమన సిద్ధాంత, సాహిత్యాలపైన విమర్శకవ్యాసాలు, వ్యాఖ్యలను పత్రికల్లో, పుస్తకాల్లో మనం చూస్తూనే వున్నాం.

అటు భావ కవులకు, ఇటు అభ్యుదయ కవులకు ప్రేమ పాత్రుడైన తిలక్ గారు "ఆంధ్ర కవితనాది ఆటవెలది" అంటూ తెలుగులో ఆటవెలది ఛందోరూపాని కున్న స్థానాన్ని ప్రశంసించినాడు. భావకవుల గీతాలు, వేమన ఆట వెలదులు, తెలుగు ఛందస్సులో అక్క చెల్లెండ్రు. తెలంగాణా మహాకవి కాళోజి "అభినవ వేమన" బిరుదాంకితుడు.

అభ్యుదయ సాహిత్య ఉద్యమ నిర్మాతలు "కందుకూరి, గురజాడ, గిడుగువార (మూర్తిత్రయము) కిచ్చిన ప్రాముఖ్యత వేమన్న కివ్వలేక పోవడము మిక్కిలి శోచనీయము. సనాతన మత, భాషా ఛాందసులకు వ్యతిరేకంగా ఆనాడు పై "మూర్తిత్రయము" పోరాటము సల్చిన మాట వాస్తవము. కాని బ్రిటిష్ ప్రభుత్వ కాలము నుండి ఈనాటి వరకు గిడుగు పిడుగుకంటే, కందుకూరి, గురజాడల కంటే కూడా వేమన అంటేనే ఛాందసులకు గుండెదడ ఎక్కువ. భారతి, ఆంధ్ర పత్రికలలో వేమనను కవిగా గుర్తించడానికి ప్రసవవేదన పడే కొందరు పాత పండితుల వాదనలను ఈనాటికి మనం చూడవచ్చు. వారిలో కొందరు ఆయన నొక మతసాంప్రదాయానికి ముడిపెట్టి ఆ మతప్రచారము కోసము మాత్రమే కలంబట్టిన "సాధారణ సామర కవి" గా చిత్రిస్తున్నారు.

మధ్య యుగానికి ఆధునిక యుగానికి మధ్య వారధిగా విలసిల్లిన వేమన కవిత్వం అభ్యుదయ సాహిత్యోద్యమానికి పునాది. నాందీ వాచకం, పట్టుగొమ్మ కూడ? ఇంకా కొన్ని వందల యేండ్ల

వరకు అభ్యుదయ శక్తులకు దారి జూపే ఆరిపోని ఏకైక కరదీపిక మన సంస్కృతి విప్లవాన్ని వాంఛించే మేధావులందరూ ఈ వాస్తవాన్ని ఈనాడైనా గుర్తించడం

ఖండ కావ్య రచయితలు, సుప్రసిద్ధ కవివరులగు బాషువాగారు "మరణము వార్ధకము" ని ఆరామ కవిత్వంగా వేమన కవిత్వాన్ని అభివర్ణించి అభినందించినాడు. వేమన కవిత్వంలోని మాధుర్యాన్ని, అందులోని ఔన్నత్యాన్ని గురించి ఆలోచించకుండా అతడు కవియా? యోగియా? అంటూ అతని స్థల కాల నిర్ణయాల చర్చలతో కాలం వెళ్లబుచ్చుతున్న పండితులను జూచి "కరుణశ్రీ" కవిగారు -

"గోచీ పెట్టెను పెట్టలేదనుటకున్ కొట్లాట! తిక్కన్నకున్

ప్రాచీనుండని కాదు తిమ్మనకు నిర్వాచీనుడంచేదియో

పేచీ! ఈ సిగపట్ల గోత్రముల కబ్బే నేను పోలేను, నీ

వాచామాధురి నినిరర్గళ కవిత్వ స్ఫూర్తి గీర్తించెదన్"

అంటాడు. ఇది మొత్తం సాహితీ పరులను, వేమన కవిత్వంపై ఐక్యపరిచే ఏకైక నినాదం!

"పారశీక పండితులు ఖయ్యాము నవగణించినట్లే, ఆంధ్ర పండితులును వేమన్నను కవిగా లెక్కింప లేదు.... ఐన నేమి? పూర్వము ప్రబంధ కవులు రచించిన కావ్యము లెన్నియో విస్మృతములై పోయినవి. వేమన పద్యములు సజీవములై ప్రమాణీకరింపదగిన సూక్తులై, సామెతలై వాడుకలో నుండుటయే వాని యోగ్యతకు ప్రబల నిదర్శనం.." అంటాడు "కవి కోకిల" దువ్వూరి రామిరెడ్డి!

- (ఆంధ్రప్రభ దినపత్రిక - సారస్వతానుబంధం - ఏప్రిల్ 1969)

రాళ్లపల్లి వారన్నట్లు, వేమన కవిత్వము గాలి వంటిది. అది చొరనిచోటు లేదు. వేమన్నయే చెప్పుకొన్నట్లు -

"రవి కననిది కవి యెరుగును,

కవి ఎరుగని చోటు రవియు గానడు భువిలో

రవి కన్న మిగుల నెక్కుడు,

కవియై విలసిల్లు నీవు గానవె వేమా!"

అన్న వాక్యములో అణు మాత్రం అతిశయోక్తి లేదు.

సాహిత్య కవిత్వాలలో రాటుదేలిన వేటూరి ప్రభాకరశాస్త్రి గారి పద్యరత్నముతో ఈ వ్యాసము ముగించుదాం –

"ఏ మేమిన్ బలియింపకే సముదితా హీన ప్రబోధంబునన్,

సామాన్య ప్రజలేని యశ్రమకర స్పష్టాన బోధంబుగా,

వేపూరున్ మననంబు సేయదగునవ్వేదాంత సిద్ధాంతముల్,

వేమారెడ్డి రచించే సద్య ఫణితిన్ విశ్వాభిరామంబుగన్."

కడప జిల్లా రచయితల సమావేశంలో ఉపన్యాసం)

ఆంగ్లేయుల పాలనలో వేమన పద్యాలు

వేమన భావాలు సనాతన మత ఛాందసాన్ని, దురాచారాలను, ధ్వంసము చెయ్యడానికి ప్రయోగింపబడిన పాశుపతాస్త్రాలు, వేల ఏండ్ల నుండి సంస్కృతము నుండి చందో, వ్యాకరణాలంకార శాస్త్ర మర్యాదలకు లొంగని, అచ్చమైన తెలుగు నుడికారంలో ప్రజల భాషలో రచించబడి, సామాన్య ప్రజామోదం పొందిన నిక్కమైన మంచినీలాలు వేమన పద్యాలు. ఇందువల్ల మార్పు నొందని మూఢమతులైన పూర్వాచార పరాయణులైన, ఉన్నతవర్గాల వారికి, సాంప్రదాయ సాహిత్య పద్ధతులపై మూఢనమ్మకం గల "శుష్క, తర్క కర్కశ మతులైన" పండితులకు, ఆ

కవితాధారలు పిడుగుజడి వానగా, కనిపించినవి. బ్రిటిష్ పాలనలో సి.పి. బ్రౌనుదొర వేమన శతకమును ఇంగ్లీషులోనికి అనువాదము చేసినాడు. ఈ పనిచేసిన నేరానికి సనాతన సాంప్రదాయ బద్ధులైన ఛాందసులు తనపై ద్వేషభావం. వెళ్లగ్రక్కినట్లు బ్రౌనుగారు వ్రాసి యున్నారు. 1850 తరువాత క్రైస్తవ మిషనరీలచే, సహాయ సానుభూతులను ఆశించి, హిందూ సమాజముచే నిరాదరణకు గురియైన కొన్ని లక్షల మంది మాల, మాదిగలు క్రైస్తవ మతమును పుచ్చు కొన్నారు. గుంటూరు జిల్లాలో కొందరు రెడ్లు, కమ్మవారు కూడ, ఈ మతములో చేరినారు.

ఈ పరిస్థితులలోనే పాఠశాలలో వేమన పద్యాలను పిల్లలకు బోధించ వలెనను సదుద్దేశముతో బ్రౌనుదొర వేమన పద్యాలను అచ్చు వేయించినారు. ఇది కూడ హిందూ మతాన్ని కించపరచడానికి చేసిన దురుద్దేశంగా, ఛాందస పండితులు భావించినారు. ఆయన దగ్గరనే బ్రతుకుతూ ఆయనకు తెలియకుండానే అచ్చువేయించిన వేమన పద్యాలను చడీచప్పుడు లేకుండా ధ్వంసం చేయగలిగినారు. మార్క్స్ మహాశయుని "కమ్యూనిష్టు మానిఫెస్టో" యూరపులోని దోపిడీ వర్గాలకు ఎంత పెనుభూతంగా కనబడిందో, వేమన పద్యాలు ప్రాచీన అంత భయంకరంగా, కనబడినాయంటే అతిశయోక్తి కాదు.

ఇదే కాలంలో బైబిలు కూడ పాఠ్య గ్రంథంగా నియమించడము పట్ల, మద్రాసులో - 1844లో చెన్న పట్టణ స్వదేశ సంఘము" అను పేరుతో, గాజుల లక్ష్మీ నరసు శెట్టి అధ్వర్యంలో ఒక సంఘము ఏర్పడి 1846 వరకు బైబిల్ను పాఠ్య గ్రంథముగా వుంచడానికి వ్యతిరేకముగా.. ఆందోళన సాగించినారు. 1857 లో భారత స్వాతంత్ర్య సంగ్రామము జరిగిన అనంతరం విక్టోరియా రాణి ప్రకటన వెలువడింది. తరువాత కాలంలో మత విషయంలో జోక్యం కూడ

మిషతో అది వరకు మాదిరి మూఢాచారాలను తొలగించడంలో బ్రిటీష్ ప్రభుత్వము : వెనుకడుగు వేయ సాగింది. ఈ కాలంలోనే చిన్నయ సూరి "బాల వ్యాకరణము" రచించడము, గ్రాంథిక భాషావాదం బలపడడం జరిగింది. ఈ అవకాశమును దొరకించుకొని పండితులు వేమన కవిత్వాన్ని పనికి మాలిన పామర కవిత్వమని, దుష్ప్రచారము చేసినారు. ఈ పద్యాల వ్యాప్తిని అరికట్టడానికి చేయవలసిందంతా చేసినారు. బ్రౌను కూడా వేరును. పద్యాల్లో, కవిత్వము లేదని వ్రాసుకొని వెనుకడుగు వేయవలసి వచ్చింది. వసుచరిత్ర. మనుచరిత్ర, భాగవతము మున్నగు గ్రంథాలను ప్రచురించడం, వాటికి ప్రఖ్యాతపండితులచే వ్యాఖ్యానాలు వ్రాయించడము, మున్నగు కార్యక్రమాలకు బ్రౌనుదొర పూనుకున్నారు. కావలి సోదరులు రచించిన దక్కను కవుల చరిత్రలో వేమన ప్రస్తావన మాటమాత్రంగానైన లేకపోవడం, ఆశ్చర్యకరం. అభ్యుదయ సాంఘిక భాషా సంస్కర్త లనబడే, శ్రీ కందుకూరి వీరేశలింగం గారు, ప్రకటించిన తమ కవుల చరిత్రలో, వేమనప్రసక్తి లేకపోవడం మరింత ఆశ్చర్యకరం. సంఘ సంస్కరణ కోసం పంతులు గారి వలెనే, కవిత్వాన్ని ఖడ్గసదృశంగా ఝళిపించిన మహనీయుడు వేమన. విగ్రహారాధన, ఏకేశ్వరోపాసన మున్నగు భావాలలో పంతులు గారికి, వేమనకు సమానాభిప్రాయాలు వున్నవి. ఆయన తమ స్వీయ చరిత్రలో

"తప్పులెన్నువారు తండోప తండంబు,

లుర్వీజనులకెల్ల నుండు తప్పు;

తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు".

అన్న వేమన్న పద్యాన్ని ఉదహరించినారు గూడ. "1926వ సంవత్సరములో స్కూలు పిల్లలకోసం ఆయన వ్రాసిన" మాక్మిలను కథా వాచకముల వరుసలో 7వ తరగతి పుస్తకములో ఆయన 46 వేమన పద్యాలను చేర్చాడు. ఒకటి, రెండు తప్ప మిగిలినవన్ని వేమన్న ప్రసిద్ధ పద్యాలు కావనేది వేరే సంగతి అంటాడు డాక్టరు గోపి: తన "ప్రజా కవి వేమన" అన్న ఉద్గ్రంథములో (పేజీలు 278, 279)

వీటిని బట్టి వేమన్నను గురించి పంతులు గారికి బాగా తెలుసునని తేలుతుంది. అయినా వారు వేమనను కవిగా గుర్తించలేదు. జాషువా గారన్నట్లు పంతులుగారు "పురాణ

నిమత్తుగారు, నిద్ధాంధ్ర నిర్వచన, నిర్దోష్టు, గర్భ, బంధ చిత్ర కవిత్వ, కురత్తులు కాడ చేసేవారు, తర్వాత సరస్వతి, ఏక విసిగినట్లు కనిపిస్తుంది. నారద సంవాద రచన వాటికి ఈ మత్తులు, కసరత్తుల

కం॥ తెలియదు సుమ్మిప్పుడు నా

పలుకుల యర్థంబు నాకె భావము లేమిన్

వెలసొమ్ములు గాకిని సం

కెలలయి కడు నాదుమేనికిన్ వెత నిచ్చున్."

మీ దయమాలి తుదముట్ట తలకట్లు నిగిడించి

ధీరుడై నన్ను బాధించు నొకడు,

పాదంబు లోపల పాదంబు లిమిడించి

వీరుడై నన్ను నొప్పించు నొకడు,

ప్రావంబుపై పెక్కు ప్రానంబు లదరించి

పోటుబంటయి నన్ను పొడుచు నొకడు,

బెండు పల్కులు గూర్చి నిండైన వగలంచు

దిట్టయై చెవులు వేధించు నొకడు

గీ॥ ఖడ్గ చక్రాది రూపముల్ గానిపించి,

వర్ణముల్ మార్చి నను చిక్కువరచు నొకడు;

కుమతు తొడలెల్ల విరచి ప్రాణముల దీయ,

ఒడలి పసలేక శుష్కించి యున్న దాని"!

కం॥ సుందర బహురస పుష్టి న

మందానందంబు బుధుల మదికిడ దేనిన్,

ఛందో బద్ధంబగు పద

బృందాటోపంబు తా కవిత్వంబగునే!

పంతులు గారు కవిత్వం ఏ విధంగా వుండాలన్నారో, అందుకు అనుగుణంగా వున్న జనరంజకమైన కవిత్వం వేమన్నది. "పైన పటారము లోన లొటారము" అన్నట్లు బాహ్యాడంబరము మాత్రమే కలిగి, సహజ సౌందర్యాన్ని గోల్పోయిన, ఆంధ్ర కవిత్వంలో, తేవలసిన మార్పులను గుర్తించిన తర్వాతనైనా, పంతులుగారు వేమనను కవిగా గుర్తించ

లేదు. ఆయన అంకలో మాత్రం గిడుగువారి వ్యవహారిక భాషావాదాన్ని అంగీకరించాడు. "పుడు చూచిన చెందు మాననట్లు" అంత్యదశలో కూడా, పూర్తిగా ఆ సాంప్రదాయ సంకెళ్ళ నుండి విడివడలేదని చెప్పవచ్చు..

ఆయన జన్మించింది అగ్రవర్ణములో, తన వంశ సాంప్రదాయాలపట్ల బాల్యంలో ఆమెత గౌరవ, గర్వాతిశయం గలవాడు, జపతపముల గురించి కూడా బాల్యంలో ప్రయత్నించినాడు. ఉన్నత వంశీయుడు గాబట్టి, సామాన్య గ్రామీణ క్రిందికులాల వారంటే ఏవగింపు భయం కూడ. అందుకే బ్రహ్మసమాజ ప్రార్థనలను గుప్తంగా జరుపుకొనేవాడు. ఆయన సంఘ సంస్కరణ (వితంతు వివాహాలు) మొదట అగ్రకులాలకే పరిమితం. బ్రహ్మసమాజికుడుగా కూడా ఆయన మారింది ఆలస్యంగానే వితంతు వివాహాల కంటే అన్ని కులాలకు సంబంధించిన స్త్రీవిద్య కోసం కృషితీవ్రతరం చేయవలసిందిగా. ఆంధ్ర నాటక పితామహుడు బళ్లారి రామకృష్ణమాచార్యులు లేఖ ద్వారా ఆయనకు సలహా యిచ్చినారు. ఆయన శిష్యులు రఘుపతి వెంకటరత్నం నాయుడు గారు, సంఘ సంస్కరణోద్యమాన్ని అన్ని కులాల్లోకి (యాంటీనాచి; సర్వవర్ణ సహపంక్తి భోజనం వగైరా) జొప్పించినారు. బ్రహ్మసమాజ ప్రభావం పెరిగేకొద్ది పంతులు గారు జందెము కూడా తెంపివేసినారు. అయినా "తలలు బోడులైన తలపులు బోడులా" అని వేమన చెప్పినట్లు ఆయనలోని బ్రాహ్మణీకం పూర్తిగా పోలేదు.

తెల్లదొరల పాలనపై పంతులు గారికి అచంచల విశ్వాసం. కారణం? ఈయన సంస్కరణోద్యమానికి వారి అండదండలుండేవి. విక్టోరియారాణి పట్టాభిషేక ప్రశంసా పద్య రచన, వాచక పుస్తక రచన ద్వారా, రాజభక్తిని ప్రవేశపెట్టడము, రావు బహద్దూర్ బిరుదు రావడము, ఈ కారణాలన్నింటివల్ల జాతీయోద్యమం విజృంభించిన ఆయన చివరి కాలంలో, దేశ భక్తుల ఆగ్రహానికి గురియైనారు కూడ. వారు రచించిన "రాజశేఖర చరిత్రము" వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు నవలకు తెలుగుదనం సంతరించుకున్న స్వేచ్ఛాను వాదం. వీటన్నిటివల్ల సాంప్రదాయ నవీన విధానాలు కలగాపులగమే, ఆయన భాషా, సంఘ సంస్కరణలు. ఈ పరిస్థితుల తెర మరుగున, పంతులు గారు వేమనను కవిగా గుర్తించే విశాలభావం కనపర్చలేక పోయినాడు. బ్రహ్మసమాజ నిర్మాత రాజారామ మోహనరాయ్లో వీరిని పోల్చడానికి వీలులేదు. ఎందుకంటే రాయ్ ఇంగ్లాండు వెళ్ళినపుడు, సర్వజాతుల సమానత్వాన్ని చాటిన ఫ్రెంచి విప్లవంతో ఆకర్షితుడై, ఫ్రెంచి ఓడలోనే ఎక్కి ప్రయాణం చేసినాడు. స్వదేశంలోనే అన్ని కులాలు, జాతులు, మతాలు ఒక్కటేనని, చాటిన వేమనను, పంతులు గారు సామాన్య కవిగా నైన గుర్తించక పోవడము, విచిత్రములో విచిత్రం.

ఇందులోని రహస్యాలివి:

ఆయన కోస్తా ప్రాంతములో జన్మించిన వాడు; భారతంకంటే కూడా ప్రజాదరణ పొందిన భాగవతాన్ని రచించిన బమ్మెర పోతన నివాసస్థలము గురించి, సనాతన ధర్మ లైనవికొలను సుబ్బారావు గారితో బాహటంగా వివాద పడి, ఓరుగల్లుగా విచారణ చేసినవాడు.

ఆనాడు భారత, భాగవతాల కంటే, బహు జనాదరణ బొందిన వేమన, నివాస స్థలం గురించి కూడ తీవ్రమైన చర్చలు చెలరేగినవి. సనాతన ధర్మ పరాయణులైనప్పటికి, కట్టమంచి వారి సాహచర్యంతో, ఆధునిక విమర్శనా పద్ధతుల్లో రాటు దేలిన రాళ్ళపల్లివారు. నేనునను _యలసీమ వాడని, బలమైన కారణలతో రుజువు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వంగూరు సుబ్బారావు గారు కోస్తా ప్రాంతం వాడని నిరూపించడానికి, అందులో గోదావరి తీరప్రాంతము

వాడని కూడా తేల్చడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సుబ్బారావు గారి వేమనచరిత్ర లోనివి, వేమనవికాని ఆ ప్రధాన పద్యాలను పంతులు

గారు మాక్మిలన్ వాచకము 7వ తరగతి పుస్తకము లోనికి జొప్పించినారు. అప్పటికే పంతులు గారు వేమనను కోస్తావానిగా చెయ్యడానికి ప్రయత్నాలు ప్రారంభించి వారినడానికి ఇది ఒక చిహ్నం. కాని సి.ఆర్.రెడ్డి, రాళ్లపల్లి వంటి వారి ఆధునిక విమర్శనాపటిను ముందు, వృద్ధులైన పంతులు గారు కృతకృత్యులు కావడం కష్టం.

1858 నుండి ఇంగ్లీషువారు ఈ దేశంలో భారతీయ సమాజాన్ని న్యూనపరచే విధానం నుండి వారిని "చీల్చి పాలించే" విధానాన్ని చేపట్టినారు. వేమన పద్యాలు పాఠ్య గ్రంథాల్లో, చేర్చే విషయమై మద్రాసు ప్రభుత్వము వారు నియమించిన, పాఠ్య గ్రంథాల నిర్ణయ కమిటిలో వాటిని వాచకపుస్తకాల్లో చేరిస్తే హిందువులు (అగ్రవర్ణాల వారు) తమ మతంపై జరిగే దాడిగా భావిస్తారనే భయంతో, వాటిని చేర్చకుండా ఆలస్యం చేసినారు. ఈ పరిస్థితులల్లో వారి పాలనపై ఆపార భక్తివిశ్వాసాల ఊబిలో కూరుకొని పోయిన పంతులుగారు, సాహసించి త్వరపడడానికి కూడా అవకాశం దాటిపోయి ఆలస్యం జరిగి ఆయన స్వర్గస్థులైనారు. కారణాలేవైనా కావచ్చు, కానీ తెలుగు దేశమున "నవయుగ వైతాళికుడని, దక్షిణ భారత విద్యాసాగరుడని", శతాధిక గ్రంధకర్త "గద్య తిక్కన", తెలుగు సాహిత్యములో బహువిధ ప్రక్రియలకు ఆద్యులు, తెలుగు కవుల చరిత్ర గ్రంథాలు వ్రాయడంలో తన జీవితంలో ఎక్కువ భాగం వెచ్చించిన వారు పంతులు గారు. అట్టివారు తమ కవులచరిత్రలో "వేమన కవి" అనే అయిదక్షరాలు కూడా రాయక పోవడం, కవుల చరిత్ర గ్రంథాలకే కాదు, ఆయన సాంఘిక సాహిత్య వ్యక్తిత్వానికే మాయనిమచ్చ.

గురజాడ అప్పారావు గారు ఆధునిక సాహిత్య యుగకర్త, వారు సంఘ సంస్కరణ కంటే సాహిత్యోదయానికి అంకితమైన వారు, వారికి గూడ బ్రిటీషువారు "ధర్మపాలన పట్ల అచంచల విశ్వాసం. ఆయన విజయనగర సంస్థాన దివాను. గజపతుల వంశంపైన, కళింగరాజ్యం పైన

ఈగవాలిన సహించడు. అందుకోసమే ఆయన కళింగ దేశచరిత్ర వ్రాసినట్లు, కె.వి. రమణారెడ్డిగారు తెలిపినారు.

గురజాడ వారి "దించులంగరు గేయము.

వచ్చెనిదే బంగారు కాలము, వాంఛలెల్లను దీరు:

సుజనుల కాంగిలేయుల ధర్మరాజ్యము,

జ్ఞానమును స్వాతంత్ర్య మిచ్చుచు :

సంతతము వర్ధిల్లుగావుత"

గురజాడ వారిదే "తోకచుక్క గేయము"

"కన్ను గానని వస్తుతత్వము

కాంచనేరరు ఆంగిరీజులు

కల్ల నొల్లరు వారివిద్యల

గరచి సత్యము నరసితిన్"- అంటూడు గూడ

వేమన్న భావాల ప్రభావం, గురజాడ పై ఎంతో వుంది. అందువల్లనే వేమన్న "మంచి నీలాలను" సానబట్టి తన "ముత్యాల సరాల"లో పొదిగి వాటిని ధగధ్ధగా యమానంగా

తీర్చి దిద్దినాడు. కాని-

"చచ్చి పడిన పశువు చర్మంబు కండలు

పట్టి పెరికి తినును పరగ గ్రద్ధ

గ్రద్ధ వంటి వాడు గజపతికాదోకో

"అల్పుడైన మనుజుడర్థవంతుండైన,

వానిమాట చెల్లు వసుధలోను

గజపతింట నెన్న గవ్వలు చెల్లవా"

అన్న వేమనపద్యాలు గజపతులపై అపార మమకారం గల, గురజాడ వారి గుండెల్లో శూలాలవలె గుచ్చుకొని వుంటాయి. ఆయన "కన్యాశుల్కం" నాటకం. దేశభక్తి గేయం, ఆంధ్రసాహిత్యంలో ఆకాశానికెత్తబడిన దివిటీలు! దీపాల క్రిందనే నల్లని నీడలుంటాయి.

కరువులతో సతమతమౌతూ, పూర్వ ప్రాభవాన్ని తలచుకొని, ప్రస్తుత బాధలకు కారకులైన ఓ బ్రిటీషు పాలకులకు వ్యతిరేకంగా ధ్వజమెత్తిన జాతీయోద్యమాన్ని, పరిహసించే ధోరణి కూడ పై గ్రంథాలలోనే వుంది.

కళింగ రాజ్యంలో పన్నులు కట్టలేక బాధలు పడుతున్న రైతుల గోడు గురజాడవారి ఆ గ్రంథాలలో కనపడదు. "అన్ని జాతులు మతములన్ని కలిసి నడువాలని, చెట్టపట్టాల్ పట్టుకొని దేశస్తులంతా నడువవలెన" ని, బోధిస్తూనే అందుకు ఆటంకమైన బ్రిటీషు పాపికెక్కడ సుఖము కద్దోయ్ - పరులమేల్ తన మేలనెంచే నేర్పరికి మేల్ కొల్లలోయ్" అంటూ ప్రజలను పరోక్షంగా హెచ్చరిస్తాడు. కళింగ రాజ్యంలో వేశ్యయైన "మధురవాణి" కిచ్చిన మర్యాద, తన గురువైన వేమన కివ్వకపోవడ మటుంచి, బైరాగి పాత్ర ద్వారా, అపశృతులు పలికిస్తాడు, తన "కన్యాశుల్కం"లో, ఔనుమరి, వేమనయే చెప్పినట్లు గురువునకును పుచ్చకూరైన నివ్వరు, అరయ వేశ్యకిత్తు రర్థమెల్ల గురువు వేశ్యకున్న గుణహీనుడేమొకో"!

ఇదే కాలంలో జాతీయోద్యమానికి ప్రధాన కేంద్రంగా వుండిన మద్రాసు నగరంలో స్థాపించబడిన "ఆంధ్రపత్రిక", "భారతి", ఆంధ్ర గ్రంథమాలల ప్రచురణలు వేమన ప్రాముఖ్యాన్ని అందుకోలేక పోయినాయి.

"ఆంధ్ర వాఙ్మయ చరిత్ర సంగ్రహము" (వావిళ్లవారి ముద్రణ) అను గ్రంథమును వ్రాసిన కె. వెంకట నారాయణరావు అనువారు ఆ పుస్తకములో ఒక చోట, ఆంధ్ర పత్రికాధిపతులు, వేమన కవిత్వమును "పామర కవిత్వ మని" ఈసడించి నారని పేర్కొనినారు.

జాతీయోద్యమానికి భాషాసేవకు, అంకితులైన దేశోద్ధారకులు "విశ్వదాత" అయిన నాగేశ్వరరావుగారు కృష్ణా జిల్లావారు. వీరు శైవ ఆరాధ్య బ్రాహ్మణులు, లింగధారులు. పాల్కురికి సోమనాథుని బసవ పురాణం, పండితారాధ్య చరిత్రలను ఆంధ్ర గ్రంథమాలలో ప్రత్యేక శ్రద్ధతో అందంగా తీర్చిదిద్ది అచ్చు వేయించినవారు. భగవద్గీతా భాష్యకారులు, శ్రీశైల జీర్ణోద్ధారక సంఘాధ్యక్షులు. "లింగధార్ల కంటే దొంగలు లేరయా" "అరుత లింగముండ నది యెరుంగగలేక, పర్వతంబుబోవు బానిసీడు" అంటూ వేమన్న లింగమతాన్ని శ్రీ శైల యాత్రను దుయ్యబట్టడము, హింస ధర్మమని బోధించిన భగవద్గీతపై గూడ నిశిత విమర్శ సాగించడం, విశ్వదాతకు వెగటుగా తోచి వేమనకవిత్వం "పామర కవిత్వం" ఈసడించి వుండవచ్చు.

ఆంధ్ర సాహిత్యం, సంఘ సంస్కరణ, జాతీయోద్యమము అను మూడు రంగాలలోను పేరెన్నికగన్న ఈ ముగ్గురు మూర్తులు, గుర్తించక పోయినా, "ముగ్గురు మూర్తులకును మొనసి నిల్చినవాడు నీవు గాక వేరు లేరు వేమ" అని వేమనయే చెప్పుకున్నట్లు, ఆయన కవితా దీప్తి తెలుగు దేశము నాలుగు చెరగుల వ్యాపించింది. ఇందుకు కారణాలు- తన అసమాన మేధా సంపత్తితో తెలుగు భాషలో ఆధునిక సాహిత్య విమర్శనా పద్ధతిలో సాటిలేని. ఒరవడి పెట్టినవారు శ్రీ సి.ఆర్. రెడ్డి గారు. తమ సుప్రసిద్ధ కవిత్వ తత్వ విచారము" అన్న గ్రంథములో వేమనను "మహాకవి" అని ఘంటాపథంగా చాటినారు

.

"చెమట కారునట్లు శ్రమచేసి దేహంబు,

గడనచేసి కూడు గుడువవలయు;

తల్లి దండ్రి సొమ్ము తాదింట కారాదు"

అంటూ వందల యేండ్లనాడే "వారసత్వ హక్కును" నిరాకరించిన వేమన పద్య భావం, పై గేయంలో ఉందో లేదో, పాఠకుల నిర్ణయానికే వదలుతున్నాం.

తెలుగులో "తొలి సమాజ కవులు" అన్న గ్రంథం, ఆంధ్ర సారస్వత పరిషత్తు హైదాబాదు వారిచే ప్రచురింప బడింది. భక్తి తత్వకవుల సాహిత్యాన్ని, సమాజ కవుల సాహిత్యంగా పరిశీలించి చెప్పే ఉపన్యాస వ్యాసాలు ఇందులో ప్రచురించబడినవి. దీని సంపాదకులు

కె.కె. రంగనాధాచార్యులు. వారి సంపాదకీయంలో వేమనపై చేసిన వ్యాఖ్యలు ఆధార రహితమైనవి, విచిత్రమైనవి, వివేకహీనమైనవి. ఆ వ్యాసంలో ఆచార్యులవారు వేమన్న పై ఇచ్చిన కొన్ని అంచనాల ఆధారంగా 'వైరుధ్యాల మధ్య వేమన" అన్న వ్యాసోపన్యాసాన్ని 'జ్వాలాముఖి' చేతను, బ్రహ్మంగారిపై డాక్టర్ గోపి చేతను వారిని పురికొల్పి ఉపన్యాసాలిప్పించినట్లుగా తోస్తుంది. ఆచార్యుల వారి అంచనా ప్రకారం "భక్త కవిగాగాక తత్వ కవిగాగాక, యోగిగా వేమన ప్రచారంలో వున్నాడు." తెలుగు దేశంలో వేమన్న తర్వాత తత్వ జ్ఞానులుగా విలసిల్లిన చాలమంది అచల, రాజయోగ తత్వవేత్తలపై వేమన ప్రభావం వుంది. కొందరు ఆయన్ను గురువుగా భావించి ప్రస్తుతించినారు. ఈ అంశాలు ఆచార్యులు వారి దృష్టికి రాలేదా! వచ్చినా ఆయన వాటిని దాటవేస్తున్నారా?

వేమనలో "బ్రాహ్మణాధిక్య ప్రశంస, బ్రాహ్మణదాన ప్రాధాన్యం" అన్న భావాలు గూడ వున్నాయని ఆరోపించడం గొప్ప అసత్యమే. తెలుగు దేశంలో "కులం పాలియ జేసేందుకు" వర్ణ వ్యవస్థను తీవ్రంగా ఖండించిన వారిలో వేమన అగ్రగణ్యుడు. ఈ అంశాన్ని మరుగు పర్చడానికే వేమనలో లేని పై అంశాలను ఆచార్యులవారు కావాలనే వేమనకు అంటగట్టడానికి పూనుకొన్నారు.

"తంత్ర మంత్రములను తారకంబబ్బునా" అన్న వేమనను తంత్రవాదిగా కూడ ముద్రవేయడానికి ప్రయత్నించినారు.

వేమనపై అన్నిటికంటే తీవ్రమైన ఇంకొక అసత్యారోపణ "నీచకులజులపై చిన్నచూపు" 1 అన్నది. అగ్రవర్ణాల అధిక్యతను, ఖండిస్తూ "నీచ కులాల" వారి పూర్వ ఔన్నత్యాన్ని ఎత్తిచూపే పద్యాలు కొల్లలు. వేమన అనంతరం అట్టి పద్యాలను బ్రాహ్మణులతో తగాదాపడిన విశ్వ బ్రాహ్మణులు, శూద్రాది యితర కులాలవాళ్ళు, ఆధునిక కాలంలో కులనిర్మూలన ప్రాధాన్యాన్ని గుర్తించిన బ్రహ్మసమాజ, ఆర్యసమాజ, బ్రాహ్మణేతరోద్యమాల కార్యకర్తలు ఎందరో వాటిని ఉపయోగించుకున్నారు. ఉపయోగించుకుంటున్నారు గూడా.

"శైవేతర మతాల ఖండన" (అనగా వైష్ణువుల ఖండన) మాత్రమే వేమనలో ఉన్నట్లు ఆచార్యుల వారి ఇంకొక చిత్రీకరణ - "బసవ భక్తులకన్న పాపులు లేరని", "లింగ ధార్లకన్న దొంగలు లేరని" శైవంలోని పరమత అసహనోన్మాదాన్ని తూర్పారబట్టిన పదులుకొద్ది వేమన ప్రసిద్ధ పద్యాలు ఆచార్యుల కంటికి అగుపించలేదు.

స్త్రీ జనోద్ధరణ, శ్రమ ప్రాధాన్యాన్ని ప్రముఖంగా పేర్కొన్న బసవన్న "లంజకొడుకు పెట్టిన తండ్రికి చెల్లదు" అన్నందుకు ఆయనపై ఆచార్యులవారు నారినింద మోపినారు. స్త్రీని చులకనగా 'లంజ' గా చూడడం బసవన వంటి వారిలో వుందంటారు. ఆచార్యుల వారు. వీరశైన ప్రాధాన్యము ప్రభావం గలిగిన శివయోగినులను చూడరు వారి వైష్ణవ కళ్ళతో, "లంజ కొడుకు బ్రహ్మ వ్రాతెట్లు వ్రాసెరా" అంటూ స్త్రీని చులకనగా చూచే ఆనాటి ప్యూడల్ వర్గాల 'లంజ' పద ప్రయోగాన్ని వేమన అధిక్షేపించినాడు. సనాతన వైదిక, వైష్ణవ మత వర్గాలు ప్రజలపై తద్ధినాలు, యజ్ఞ యాగాదుల రుద్ధి స్త్రీ జాతిని ఏ విధంగా అవమానించారో 'ఆలి రంకు దెలుప నఖిల యజ్ఞంబులు, తల్లి రంకు దెలుప తద్ధినములు' అనే పద్యంలో బట్ట

బయలు చేసినాడు. పోనీ, బసవనలో ఒకవేళ ఈ భావం ఉందనుకుంటే స్త్రీ జనోద్ధరణలో బసవనకంటె వేమన కాస్త ముందున్నట్లు తోస్తుంది.

"పుణ్య మంత గూడి పురుషుడుగాను, పాపమంత గూడి పడతి" గాను జన్మించినట్లు స్త్రీని పాప కూపంగా వర్ణించడాన్ని వేమన "అయ్యో పాపం" అంటూ నిరసించినాడు. అటి వేమనను భక్త కవులకంటే, తత్వ కవుల కంటే, క్రిందకి లాగడానికి చేసే ఆచార్యుల వారి ప్రయత్నం నీచమైంది.

వేమన కృషీవలుడు. బసవన బ్రాహ్మణుడు. అందువల్ల బసవన కంటే వేమనకు సహజంగా శ్రమ జీవన ప్రాధాన్యం ఒంటబట్టడాని కవకాశమెక్కువ. అందుకే "వెలయ భూమి తల్లి, విత్తనమటు తండ్రి, పంటలరయ సుతులు పాడిపరము, ధర్మమే తన పాలిదైవము తలపోయ" అంటూ శ్రమ. ధర్మానికి మూలమని, ధర్మమే (దాన ధర్మాలు) దైవమని, కృషి జీవనంలో మోక్షాన్ని దర్శించివాడు. ఇందువల్లనే ఆనాటి "బుద్ధి జీవుల" జపతపాలు, సంధ్యానుష్ఠానాలు, యజ్ఞ యాగాది బాహ్య కర్మలు నిరర్థకమని చాటినాడు. కాని "పై బాహ్యాచారాలను, భక్తి మత్తు" లో నిరసించిన అన్నమాచార్యుల కీర్తనలోని భావాలను, వేమన భావాలను, ఒకటిగా పోల్చి అన్నమయ భావాలను వేమన సమకాలికులో తర్వాతి వారో వేమన పద్యాల్లో చేర్చి వుంటారనే "కొండంత అబద్ధాన్ని" రంగనాధాచార్యుల వారు. బనాయించినారు. తిరుపతి అహోబిలక్షేత్రాల మధ్య కాళ్ళరిగేట్టు తిరుగుతూ, ఆ క్షేత్రాలలోని మురికి తీర్థాలలో మునుగుతూ వుండే వైష్ణవ భక్తులెవరో వేమన తర్వాత ఈ వీడ తప్పించుకోడానికి అన్నమాచార్యుల రాగి రేకుల్లోనే, ప్రజామోదం పొందిన వేమన భావాలను ఎందుకు చొప్పించి యుండగూడదు? అని ఊహిస్తే తప్పేమిటి? ఇట్టి వికృతమైన ఊహాపోహల ద్వారా అన్నమయను పైకి, వేమనను క్రిందికి లాగడానికి వారి ప్రయత్నం నిజంగా దుస్సాహసం దుడుకు చర్య

విశిష్టాద్వైత (వైష్ణవ) మతాచార్యులు శ్రీ భగవద్రామానుజాచార్యులు. ఈయన్నే "యతిరాయడని" ఆయన భక్తగణం కీర్తిస్తుంది. ఈయన మతానికే "యతి మత" మని పేరు.

స్త్రీని భోగ సాధనంగా, కామమే మోక్షంగా భావించిన శృంగార మతం ఈ యతి మతం (వైష్ణవం), భాగవతంలో గోపికలతో శ్రీకృష్ణుని రాసక్రీడాభివర్ణనము, సంస్కృతంలో రాధామాధవ సంభోగ శృంగార లీలలు వర్ణించే జయదేవుల అష్టపదులు. తెలుగులో అన్నమాచార్యుల అలిమేలు మంగమాంబా వేంకటేశ్వరుల సంభోగ శృంగార లీలల పదసాహిత్యం, ఆడటం పాడటం, ఈ మతం వారికి భుక్తి ముక్తి ప్రదాయకాలు. దేవదాసీ వ్యవస్థను సృష్టించిన మతం అది.

ఆచరణలో ఈ మతం వారి అవలక్షణాలను, దురాచారాలను గమనించిన అనంతరం దిక్కు తెన్నూ తెలియని తల తిక్కతనానికి పర్యాయ పదంగా నేటికీ గ్రామీణ ప్రజల వాడుకలో "యతిమతం" అన్నమాట నిలిచి పోయింది. "యతిమతపోడు" అంటే గ్రామీణ భాషలో తలతిక్క మనిషి అని అర్థం - ఈ యతి మతానికి గ్రామీణ ప్రజలు తొడిగిన గండపెండేర మిది. కులాల హెచ్చుతగ్గులను, విగ్రహారాధన, బహుదేవతారాధన, తీర్థయాత్రలు, ఆర్థిక అసమానతలు, మూఢనమ్మకాలు, భాషా భేషజాలు మున్నగు వాటిని

నిశితంగా ఇండించడమేగాక, ఆనాటి సమాజ రుగ్మతల పరిష్కారం కోసం, వేదలకు అన్నిరకాలైన నిస్వార్థ దానధర్మాలు, అన్నదానం, రోగ నివారణ, దారిద్ర్య నిర్మూలనం, వెట్టిచాకిరిని తొలగించడం, వేదల మధ్య ఐక్యత మున్నగు తనకు తోచిన పరిష్కార మార్గాలను కూడ చించిన తత్వకవులలో వేమన అగ్రగణ్యుడు. ఆద్యుడు! ఆనాటి సమాజంలోని దురాచారాలను హేతువాద దృష్టితో స్పష్టంగా ఖండించి ఎలుగెత్తి చాటినవాడు.

కాని ఇందుకోసం వేమన మాదిరి తర్కాన్ని కాకుండా భావికాలపు భయోత్పాతాలను కల్పించి, వాటిని ఆధారం చేసుకొని తన భావాలను ప్రచారం చేసినవాడు వీరబ్రహ్మం. ఆయన ఆనాటి సమాజ రుగ్మతలకు పరిష్కార మార్గమేదీ (తత్వజ్ఞానం మినహా) సూచించలేక పోయినాడు.

రాజయోగి వీరబ్రహ్మం విశ్వబ్రాహ్మణుడు. ఆయనకు బ్రాహ్మణుల మాదిరే యజ్ఞోపవీతం, రుద్రాక్షమాలలు, అడ్డుబొట్లు, విభూతిపూత, వీరభద్ర, కాళికాంబల పూజాపునస్కారాలు, ఆయన వేషభాషలు ఒకవిధంగా శైవానివి. "యధా దేవ స్తధా భక్తః" అనికాక ఈయన పుట్టబోయ్యేది వీరభోగ వసంతరాయలుగా, అంటే వీర నారాయణుడుగా వీర వైష్ణవావతారం ఎత్తి దుష్టులను సంహరిస్తాడు. ఆయన భక్తులాయన్ను మహావిష్ణువు అవతారమని, ఆయన శిష్యులు అన్నాజయ్య, సిద్ధయ్యలు బ్రహ్మ, రుద్రుల అవతారమని చెప్పుకుంటారు. పూజా పునస్కారాలు, బోధల మధ్య ఇట్టి వైరుధ్యం బ్రహ్మం గారిది. ఈయన తత్వాలలో అర్థంగాని నిగూఢవేదాంత, కూట వేదాంతా పాలెక్కువ. ఒక విధంగా చూస్తే దిశా, నిర్దేశము లేని తత్వజ్ఞానమంటే వీరబ్రహ్మనిదే గాని వేమనది కాదు. ఎంతో స్పష్టంగా సామాన్య ప్రజలకు దిశానిర్దేశాన్ని సూచించిన వేమనను "వీరబ్రహ్మం కంటే దిశానిర్దేశంలేని. కవిగా" ధ్వనించే వాక్యాలు ఆచార్యులవారు వ్రాయడం కుతంత్రం గాక మరేమిటి?

బ్రహ్మంగారి కంటె గూడా దిశానిర్దేశం లేని, యతిమతానికి చెందిన శ్రీ రంగనాథాచార్యుల దిశానిర్దేశ సూత్రాల ప్రేరణతో, వేమన కంటే వీరబ్రహ్మనికి పెద్ద పీట వెయ్యడానికి ప్రయత్నించిన డాక్టరు గోపి, పోతన అన్నట్లు "కానని వా నూతగొని కాననివాడు విశిష్ట వస్తువుల్, కానని భంగి" తప్పుదారి బట్టినాడు. వారు బాగా ప్రబలుర్తె వున్న వైష్ణవ స్వాముల దురాచారాలను, లోక వంచనను, ప్రజల ముందు చక్కగా చిత్రించడంలో కృతకృత్యుడైనాడు వేమన. అందువల్లనే కాబోలు.. తిరుపతి దేవస్థానం వారికి, "హిందూ" పత్రికకు వేమనపైన ద్వేషం!

అందువల్లనే పరిశీలన పేర వేమనపై అవాకులు చెవాకులు వ్రాసి, వాటిని: సూత్రాలుగా రూపొందించి యిచ్చారు రంగనాథాచార్యులు రాఘవాచార్యులకు, అంతేకాదు, వేమనను వైరుద్యాల మధ్య ఇరికించి "ఫ్యూడల్ కవి" గా చూపించడానికి జ్వాలాముఖిని వాడుకున్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు పరిధరి సందర్భశుద్ధిలేని మారి మాయోయిస్టు పదజాలం వర్ణింపు, గ్రంథాలు రెఫరెన్సులు అన్నీ బూడిదలో బోసిన పన్నీరైనవి. శ్రీ చెప్పులే కాని రొయ్యల బుట్టభార్" అన్నట్లు శ్రామిక విముక్తి కోసం నిర్మించబడిన బుట్టను ఖరాబు చేసి తమ మేధస్సును ఖాళీ చేసుకున్నారు. ఇది "కలయా

వైష్ణవ మాయయా" అని ఆలోచిస్తే కల కాదు "వైష్ణవ మాయయే" అని తేలుతుంది. మార్గదర్శక

వైరుధ్యాలమధ్య వేమన అన్న మూడక్షరాలు తొలగించి రాఘవాచార్యులు ఉరఫ్ 'జ్వాలముఖి' అన్న వ్యాక్షరాలు చేరిస్తే సరిపోతుంది. వీరి సుదీర్ఘ వ్యాసోపన్యాసాన్ని కూలంకషగా పరిశీలిస్తే కుత్సిత బుద్ధి, ప్రాస్పదృష్టితో ఈయన త్రిపురనేని వెంకటేశ్వరరావు గారు రచించిన సమగ్ర స్వరూపంగల 'విశ్వదాభిరామ వినుర వేమ అన్న ఉద్గ్రంధాన్ని ఒక చిన్న దెబ్బ కొట్టబోయి తానే పెద్ద దెబ్బ తిన్నాడనిపిస్తుంది.

"కులము గల్గువారు గోత్రంబు గలవారు,

విద్యచేత విర్ర వీగువారు;

పసిడి గల్గువాని బానిస కొడుకులు"

ఇక్కడ పసిడి అంటే బంగారు. అది గలిగినవాడు వైశ్యుడే. వర్తకుడే భూస్వామిగాడు. పై పద్యం ప్రకారం ఫ్యూడల్ సమాజ దర్పాలైన కులగోత్రాలు, విద్యాగర్వాలు, తమకు పాదాక్రాంతం చేసుకునే దశకు వర్తకులు చేరినారని, ఆనాటి ఆర్థిక పరిస్థితిని తమ అర్థం పర్థంలేని 'అర్థశాస్త్ర' ప్రావీణ్యముతో బేరీజు వేసినారు. ఇంకొక్క గంతేసి శ్రీనాధుని కాలానికే ఇది స్థిరపడిందని, అవచి తిప్పయ్యశెట్టి హరవిలాస ఉదంతాలను ఉదాహరించి విచిత్ర చరిత్ర ప్రామాణ్యతలో వారికున్న "ప్రావీణ్యతను" గూడ బైట బెట్టుకొని బజారున బడ్డారు, బల్ల గుద్దివారు.

జైన, బౌద్ధాలు వర్ణవ్యవస్థ రూపొందుతున్న దశలో పురోహిత రాజవర్గాలతోటి వివాదంలో పుట్టిన మతాలు. పై దశలో పురోహిత వర్గాన్ని ఎదిరించిన రాజకుమారులైన బుద్ధ. మహావీరులను ఆవాటి అన్ని వర్గాల ధనికులూ, వర్తకులూ (ఇందులో వైశ్యులోక భాగం// సమర్థించినారు. కాని వేమన కాలానికి జైనమతం నాశనమైంది. కోమట్లు హిందువులై అన్నని ఆనాటి ధనిక వర్గానికి దాదాపు శూన్యం. వారు తమ వ్యాపార రక్షణకోసం ఫ్యూరల్ నిర్మించుకున్నా రాజులపై ఎంత పలుకుబడి సంపాదించినా, ఫ్యూడల్ శక్తులతో సఖ్యతగానే "రాజులు, పురోహితులు (బ్రాహ్మణులు) తర్వాత మూడవ వర్గంగా జుగా చలామణి అవుతున్నారు. బ్యాధులు, అల్ప కులాల, చేతి వృత్తుల చేసే కంటే కూడ సాంఘికంగా పై అంతస్తులోనే వున్నారు. "కులము వలన కొంత, బలమువలన కొంత, ధనమువలన కొంత దర్పమెక్కి, మంకు చదువు చదివి పెంకెలై పోయి" అంటూ పై మూడువర్గాల వారికి (బ్రహ్మ, క్షత్రియ, వైశ్యులు) సమానంగానే వడ్డించారు వేమన. అదట్లో వుంచుదాం.

యూరపులోని బూర్జువా వర్గం పరిస్థితి ఇందుకు భిన్నమైనది. అక్కడి బూర్జువా వర్గం తన అవసరాల కోసం. ఆనాటి అక్కడి ఫ్యూడల్ వ్యవస్థలోని గ్రామీణ అర్ధబానిసలకు స్వేచ్ఛయిచ్చి ఫ్యూడల్పార్థంతో తలపడింది.

మన దేశంలో వేమనకాలం నాటికి సంగీత, నాట్య, శిల్ప కళలు మాత్రమే అభివృద్ధి అయినవి. కాని శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలు పురోగమించలేదు. శ్రమను తగ్గించే యంత్ర నిర్మాణం సాధ్యపడలేదు. కడకు చైనావారి మాదిరి కాగితం తయారీ ముద్రణ పద్ధతులు కూడ మన దృష్టికి రాలేదు.

కరువు కాటకాలలో ఫ్యూడల్ నిరంకుశ ప్రభువు ఒకప్పుడైనా రైతాంగం నుండి శిస్తు, వసూళ్ళను ఆపి దయగనబరచే వాడు. కాని ఈ "బూర్జువా వర్గం" కరువులోనే ప్రజలను మరింత కొల్లగొట్టేది. "కోమటి మదిగోరు క్షామమే యెల్లెడ", అన్న వేమన పద్యం దీన్నే ఎత్తి చూపింది. కాబట్టి ఈ బూర్జువాలపై ప్రజానీకం ఆగ్రహంతో మండి పడేవారు. "కోమటి కొక్కటీక పదిగొన్నను దోషము లేదు" అను చాటు పద్యం "చెడుగఱపు డొక్కా - ఒరోరి పెట్టికుక్కా" అన్న ఘాటు పద్యం, ఆ కాలంలో వారిపై ప్రజానీకం యొక్క ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తుంది.

ఈ కాలంలో శైవ, వైష్ణవాలు రెండూ భక్తి మతాలే. ఈ మతాలు వర్ణవ్యవస్థను ఇండించినా, నిరసించినా, లేదా వైష్ణవం మాదిరి భక్తి మత్తులో మరపింప జూచినా, వీటి మతాలు సూచించే భక్తికి మూలం. ఇది ఆనాటి సామాన్య మానవుడు, ప్రాపంచిక దుర్భర కష్టాలను మురిపించడానికి సాధనంగా, ఉపయోగ పడింది. కాని మత మతావేశం దాటినపుడు "ఆత్మార్పణ" అన్న పేరుతో పిచ్చి పిచ్చి ఆచారాలు పెరిగి ఆత్మ హత్యలకు కూడా దారితీసే పెర్రి మొర్రి సిద్ధాంతాలుగా మారినవి. వైన మతంలోకి మార్పిడి చెయ్యడానికి తాతాచార్యులు వాతలు పెట్టడం అనే మత సంస్కార పద్ధతి అసహ్యంగా తయారై "ఏది తప్పినా తాతాచార్యుల ముద్ర తప్పదనే" సామెతకు దారి తీసింది. రాయలసీమలోని అహోబిల శ్రీ క్షేత్రంలో చాలా తక్కు స్తంభం పేటు పైకెక్కి, క్రింద నున్న కొండలోయ లోనికి దూకి చచ్చి మొక్కుబడులు చెల్లించే భక్తి సాంప్రదాయం ఇప్పటికి సుమారు 50, 60 ఏళ్ళ క్రిందటి వరకు వైష్ణవంలో ఉండేది. ఆనాటి మతాల ప్రభావంతో, మన గ్రామాలు మూఢాచారాలకు ఆటవిక అలవాట్లకు ఆలవాలమై పోయినవి. హద్దులు

"ఈ చిన్ని చిన్ని గ్రామాలు, వర్ణ భేదాలతో, బానిసత్వంతో, చివికి పోయి, మనిషిని పరిస్థితులకు అతీతుడుగా లేవనెత్తడానికి బదులు, బాహ్య పరిస్థితులకు లొంగి వుండేటట్లు చేశాయి.... మహత్వ శూన్యమూ, జడాత్మకమూ అయిన జీవితము అనాసక్తతా..... దుష్ట విధ్వంస శక్తులకు దారి యిచ్చిందని, హత్యలను ఒక మతకర్మగా మార్చిందనీ మరువరాదు" అన్నాడు. బ్రిటిష్ పాలనకు పూర్వంనాటి ఇండియన్ గ్రామాల గురించి కారల్ మార్క్

వేమన సాహిత్యంలో అంత్యజాతి, హీనజాతి, అన్న పదాలు అల్పబుద్ధి, నీచుడు, అన్న పదాలకు పర్యాయ పదాలుగా కొన్ని చోట్ల వున్నాయి. అందులోని అల్పబుద్ధి అన్న పదాన్ని గూడ "అల్ప జాతి" అని దిద్దిన అగ్రవర్ణ లేఖకులు, గుజిలీ వేమన్న పద్యాల ప్రతులలో అచ్చు వేయించిన కుంభకోణాలుగూడా ఇందులో కొన్ని వున్నాయి. ఇట్టి పదాలను పట్టుకొని "మాలవాని నేల మహిమీద నిందింప నొడల రక్తమాంస మొకటి కాదె" అన్న వేమన్నను అల్పజాతుల వారిని ఈసడించినాడంటూ ఇంకొక నిందను వేసినారు.

"తవదుతల్లి లంజ తనయాలు మాదిగ, తాను బాపడనుట తగునె జగతి"

వసిష్ఠ మహర్షి తల్లి యూర్వశి వేశ్య, ఆయన భార్య ఆరుంధతి మాదిగవాడైన మతంగ మహర్షి పుత్రిక. జన్మరీత్యా వసిష్ఠుడు బ్రాహ్మణుడెట్లయినాడు ? వసిష్ఠ కులజులుగా చెప్పుకునే బ్రాహ్మణులు మాదిగల కంటె ఎక్కువవాళ్ళు కారు. అన్న భావం ఇందులో వెల్లడౌతుంది. వాల్మీకి బోయవాడు. నారదుడు చాకలివాడు. ఈ విధంగా ఋషుల కులగోత్రాలను ఎతి

చూపించి వారి వంశాలకు చెందిన అగ్రవర్ణాల ఆధిక్యతను పటాపంచలు చేసినాడు. వసిష్ఠుడు బ్రాహ్మణుడు కాదనేది" కోశాంబి అభిప్రాయం.

"మాల మాదిగలు గొడ్డుమాంసం తింటారు కాబట్టి, వారు హీన కులజులు" అన్న ది.

. ఆనాటి పున్న త వర్గానికి చెందిన శూద్రుల భావన. వారికి వేమన సమాధానం ఇది:

"కసవునేరి తినెడు పసరము దినువాని,

మాలయండ్రు గాని మహిని జనులు.

"ఉంది, కోడి చిన్న ప్రాజ్ఞులటందురా....."

అంటూ పై తరగతి శూద్రుల అహంకారాన్ని గూడ అధిక్షేపిస్తాడు. అట్టి వేమనను నకులాలను తిట్టినట్టుగా చిత్రింపజూచే "బుద్ధిజాడ్య జనితోన్మాదాన్ని " ఏమనాలో!

మత మౌఢ్యాలతో మత యుద్ధాలు సాగించి అంతులేని విధ్వంస కాండకు మూలమైన మతాలన్నింటిని వేమన నిశితంగా ఖండిస్తూ "వాదమేల? మతవిభేద మేల?" అంటూ హితోపదేశం చేసినాడు.

హిందూ, ఇస్లాం మతాల ప్రజలు కలిసి సహజీవనం చేయవలసిన వాస్తవ పరిస్థితిని వేమన గుర్తించినాడు. పరమతనిందల వీరశైవుల మతోన్మాదం, ఆనాటి పరిస్థితులకు అతకదు. ఈ అంశాన్నే వేమన ఎత్తి చూపినాడు. ఆంధ్రలో విజయనగర రాజుల కాలంలో దేవాలయాల నిర్మాణం మునుపెన్న డూ లేనంత విస్తారంగా జరిగింది. విగ్రహపూజను ప్రోత్సాహించడానికి ప్రభుత్వం అగ్రహారాలిచ్చి పోషించింది. దేవాలయ పోషకులైన ఈ "రాజాధిరాజ రాజపరమేశ్వరులు" తల్లి కోట యుద్ధంలో నాశనమైనారు. వైదిక, శైవ, వైష్ణవ కవులు "రాక్షస పుత్రులుగా పేర్కొనే తురకలు విజయం పొందినారు. వారు విగ్రహాలను పగులగొట్టి దేవాలయాలను ధ్వంసం చేసినారు. ఈ చారిత్రకానుభవాన్ని ఎత్తి చూపుతూ "రాళ్ళు నమ్మియున్న రాజాధిరాజులు, కూటికెడలి భువినిగూలి చనిది. రాళ్ళు పగులగొట్టి రాక్షస పుత్రులు, మాళ్ళు నూళ్ళు గలిగి మనిరి వేమ!" అంటూ వేమన ఈ రాజాధి రాజులను విగ్రహారాధకులనుగా పరిహసిస్తాడు. ప్రజల కళ్ళముందే ఆనాడు అభాసుపాలైన విగ్రహారాధనను అనుభవ పూర్వకంగా వివరించినాడు.

కాబట్టే వేమన "వాదమేల? మత విభేదమేల? అన్నిట పరిపూర్ణుడల్లా మహాత్ముడు" అంటూ మత సామరస్యానికి హిందూ ముస్లిం సఖ్యతకు బీజాలు నాటినాడు. వేమన తర్వాత

వీరబ్రహ్మేంద్రుల వారి శిష్యుడు సిద్ధయ్య "నేనేతురకైతే నా ఆత్మతురకొనా, ఆత్మా తురకైతే పరమాత్మా తురకేనా" అంటూ పై పద్య పాదాలాధారంగా తత్వాన్ని ఆలాపించినాడు. "వేమనవంటి బ్రహ్మని, బ్రహ్మంగారి వంటి గురువు, సిద్ధయ్య గారి వంటి శిష్యుడూ "లేరని" తెలుగునాట ముఖ్యంగా రాయలసీమలో ఒక నానుడి వుంది. తెలంగాణా తత్వకవుల్లి . వియ్యదలీ అనే ఇంకొక ముస్లిం తత్వకవి "పసుల వన్నె వేరు పాలేక వర్ణన అన్న మన్న భావం ఆధారంగా 'గోపుకు రంగులు వున్నవి గానీ, పాలకు రంగులు ఉన్నాయా అంటూ తర్వాన్ని పాడినాడు. ముస్లిం సూఫీ కవిత్వ తత్వచ్చాయలు వేమన్నలో ఉన్నాయని కొందరి. ఆధునిక సాహిత్య పరిశీలకుల అభిప్రాయం. ఇటీవల హైదరాబాదులోని ఒక ముస్లింమేధావు (the Musings of a Mystic)"ఒక మర్మకవి భావ శబలతో" అన్న పేరుతో కొన్ని వేమన. పద్యాలను ఇంగ్లీషులోనికి అనువదించినాడు. కబీరు, వేమనల భావాల పోలికను గురించి హిందీలో విపుల పరిశోధనలు సాగుతున్నాయి. ఈ దశలో మహమ్మదీయ తత్వకవుల్లో మేధావుల్లో ఇంతటి అపార గౌరవం గల వేమనకు "తురక భయం" ఉందనో, 'తురకభయంబూచి'ని చూపినాడనో, జ్వాలాముఖి చిత్రించ బూనుకోవడం "ఊరందరిది. ఒక దారైతే, ఉలిపి పిట్టది ఇంకొకదారి" అన్న సామెతను గుర్తుకు తెస్తుంది. వేమన పద్యాలను స్కూళ్ళల్లో ప్రవేశపెట్టడానికి బ్రౌను అచ్చు వేయించిన పద్యాల ప్రతులను చడీచప్పుడు లేకుండా ధ్వంసం చేయించిన అగ్రవర్ణాల మూగకుట్ర (silent conspiracy)ను, నార్లవంటి విజ్ఞులు బయటపెట్టి ఖండించినారు. "వేమన సామ్రాజ్యవాద ప్రయోజనాల్లో తేలిన కవి" అంటూ ఆ కుట్ర జాతీయాభిమాన ప్రేరితమని, ఆ కుట్రను, చూసేవారు. సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసమే వేమన పద్యాలు అచ్చు వేయబడినాయని, ఈ మూగ కుట్రను నార్లవంటి వారు చూడలేదని, ఎత్తిపొడిచి తన వికృత స్వభావాన్ని వెల్లడించుకున్నారు. "ఎన్ని అపరాధాలు చేసినప్పటికి ఇండియాలో సాంఘిక విప్లవం రావడానికి ఇంగ్లాండు సాధన మవుతుందని" అన్న మార్క్స్ కొటేషన్ను సందర్భ శుద్ధి లేకుండా అతికించినాడు. సహగమనం రద్దు, శారదాబిల్లు, వేమన పద్యాలవంటి సాంఘికాభ్యుదయాన్ని కాంక్షించే రచనల ముద్రణ. వంటి బ్రిటీష్ ప్రభుత్వ చర్యలను ఆనాటి ఫ్యూడల్ మతఛాందస వర్గాలు వ్యతిరేకించినాయి. దీన్నంతా జాతీయాభిమానంగా గుర్తించేదాకా పోవలసిన అవసరం జ్వాలాముఖిగారి కెందుకు వచ్చిందో? కారణం? కడుపులో వున్నది వైష్ణవమతోన్మాదం, పైకి వల్లించేది పడికట్టు రాళ్ళవంటి సందర్భశుద్ధిలేని మార్క్సిస్టు పదజాలం అంటే అది పరమ సత్యం.

యూనిట్-4

4.1 వేమన: భారతీయ భాషలలో వేమన వంటి కవులు.

4.2 వేమన :పద్య నిర్ణయ ప్రయత్నాలు.

4.3 వేమన : విమర్శకులు, పరిశోధకులు - పాశ్చాత్యులు,తెలుగు వాళ్లు.

4.4 వేమన: కవిత్వం నేటి సామాజిక సందర్భం - ప్రాసంగికత.

4.3.

ప్రజాకవిత్వ సంప్రదాయంలో మరికొన్ని మణులు

ఒక్కమాటలో చెప్పాలంటే వేమనలాంటి కవి వేమనే. అనితరసాధ్యమైన విచిత్ర మార్గంలో నడచిన అపూర్వమైన కవి వేమన. తెలుగు సాహిత్యానికి సంబంధించినంతవరకు సంఘ వ్యవస్థలోని కుళ్ళును బయటపెట్టిన ప్రజాకవుల్లో వేమన్న ప్రథముడు.

అయితే వేమన్న పేరు చెప్పగానే వీరు వేమన్నలాగే చెప్తున్నారు అని పేర్కొన్న గలిగిన కవులు కొందరు కనిపిస్తారు. వీరు వేమన్నకు సమకాలికులు కావచ్చును. లేక పూర్వోత్తర కాలాలకు సంబంధించిన కవులు కావచ్చును. అలాగే భారతదేశంలోని ఇతర భాషా కవులలో, విదేశీ భాషలకు సంబంధించిన కవులలో కూడ వేమన్న భావాలకు సామ్యాలు కొన్ని కనిపిస్తాయి. వీరిలో వేమన్నకు సాక్షాత్ ప్రతిబింబాలనదగిన కవులు ఏ ఒకరిద్దరోతప్ప కానరారు.

నేను ఈ ప్రకరణంలో ఆయా కవులను గూర్చి ప్రస్తావన మాత్రంగానే చర్చించాను. వారిలో వేమన్నతో పోల్చదగిన అంశాలు తత్త్వంలోగాని, కవిత్వ సంప్రదాయంలోగాని ఉన్నాయా అనేది ప్రధానంగా నా దృష్టి. ఇతర కవులను గూర్చి నిర్దిష్ట కోణాల్లో పరిశీలించడంవల్ల వేమన్నను గూర్చి మరింత సుస్పష్టంగా చెప్పకోవడానికి వీలు కల్పించడం ఇక్కడ నే నాశించిన ప్రయోజనం. తులనాత్మక పరిశీలన వల్ల రెండు పక్షాలలోని తాత్త్వికాంశాలు స్ఫుటంగా భాసించినప్పటికీ, స్వరూపాలు మరింత స్పష్టరేఖలతో బయటపడినప్పటికీ వేమన్నను గూర్చిన గాఢమైన అవగాహనకోసమే ఇక్కడ నేను ఎక్కువగా ప్రయత్నించాను.

I. లావో మత స్థాపకుడు

వేమన్న తాత్త్విక దృక్పథాన్ని గూర్చి చర్చిస్తూ శ్రీ ఆరుద్ర ఈ క్రింది వాక్యాలు వ్రాశారు:

"చైనాలోని టావో మతస్థుల గీతాలు కూడా వేమన పద్యాల లాగే వుంటాయి. టావో మతం దేహవాద మతం. వేమనగారిదీ అదే. ఈ నూతన పరిశోధనల సాయంతో వేమనగారి మతాన్ని నిర్ణయించాలి."[1]

టావో ఒక చైనీయ దర్శనం పేరు. దీనిని లావోట్జూ అనే తత్త్వవేత్త ప్రతిపాదించాడు. ఇతడు చైనాలోని హోనాన్ రాష్ట్రంలో క్రీ. పూ. 604 లో జన్మించాడు. లావోట్జూ

1. "వేమన – రాళ్ళపల్లి." అనంతరాగం – రాళ్ళపల్లి అభివందన సంచిక, 1977.

కన్‌ఫ్యూసియస్ కన్న 50 ఏండ్లు ముందటివాడు. 'టావో టే చింగ్' అనేది అతని కృతి అని సంప్రదాయం చెప్తుంది.

లావోట్జూ, చౌ ఆస్థానంలో ఉద్యోగిగా (పునరావృత్త లేఖల – archieves – రక్షకుడుగ, లేక కోశాధ్యక్షుడుగా) ఉండేవాడు. చౌరాజ్యం పతనం కానున్నదని గుర్తించి ముందుగానే ఉద్యోగం వదిలివేసి ఏకాంతంగా అజ్ఞాతంగా సన్యాసి జీవితం గడిపాడు. అప్పటినుండి అతని జాడ ఎవరికీ తెలియదు. వెళ్ళడానికి ముందు పర్వతప్రాంత పాలకుడైన ఇన్‌హి అనే వానికి తన మతాన్ని బోధించి, తన కృతి నతని కిచ్చాడు. లావోట్జూ కన్‌ఫ్యూసియన్‌ను రెండుసార్లు కలుసుకున్నాడట. ఇది ప్రాచీనకాలం నుండి వస్తున్న వాడుక కథ. కొందరు ఆధునికులు దీనిని నమ్మరట.

మొత్తం టావో మతం చైనీయులలో బాగా వ్యాపించింది. కొందరు చక్రవర్తుల కాలంలో ఉచ్ఛస్థితినంది, మరికొందరి కాలంలో క్షీణదశనందుతూ వచ్చింది. చింగ్ (మంచూ) రాజ్యవంశ కాలంలో (1644–1911) దానికి మరీ చెడ్డరోజులు వచ్చాయి.

లావోట్జూ రచించిన 'టావో టే చింగ్' కృతి బోధనలు ఈ విధంగా ఉన్నాయి:

టావోకు మార్గమని అర్థం. జనుల జీవిత పథమనీ, ప్రకృతి విధానమనీ, పరమ తత్త్వం యొక్క తీరు అనీ మార్గానికి వ్యాఖ్యానం చెప్పకోవచ్చు.

సమస్త వస్తువుల సహజ స్వభావమూ సారమూ టావో. అంటే ప్రపంచంలో సదసత్తులూ, చావుపుట్టుకలూ చక్రంలాగ నిరంతరం ఒకదాని తర్వాత ఒకటి సంభవిస్తున్నాయి. ఇదంతా టావో. కోరికలు, అహంకారం లేనివారి అంతర్దృష్టికి ఈ రహస్యం కనిపిస్తుంది; తన చేతలలో టావోను అనుసరించేవాడు దానితో తదాత్మ్యం చెందగలడు. విరక్తిచేత, త్యాగంచేత, సన్యాసంచేత టావో సిద్ధిస్తుంది.

టావో ననుసరించి నడుచుకొంటే వానిలో 'టే' ప్రకటితమవుతుంది. 'టే' అంటే సద్వర్తనం, ధర్మం, నైతికశక్తి, ఇతరులకు మార్గదర్శి కాగల ప్రభావం.

సుఖం, దీర్ఘ జీవితం (వీలైతే అమరత్వం), సంపద – సాధారణంగా మనుష్యులు వీటిని కోరుతారు. కాబట్టి వీటిని పొందడానికి టావో మార్గం చూపించింది. తపస్సు వలన, ప్రాణాయామాది (An-Pan) క్రియలవల్ల, మంత్రౌషధులవల్ల, బ్రహ్మచర్యంవల్ల, కొన్ని తాంత్రిక మైథున ప్రక్రియల వల్ల అజరత్వమూ, అమరత్వమూ లభిస్తాయని టావో బోధించింది. టావో మూల సిద్ధాంతాల మీద భారతీయ దర్శన ప్రభావం; అనంతర టావోయిజం మీద పారయోగ, రాజయోగ, తంత్రసాధనల ప్రభావం ఉందని కొందరి ఊహ.

టావో మతం మనిషి యొక్క స్వాతంత్ర్యాన్ని ఉద్ఘాటించింది. విశ్వంతో ప్రకృతితో సామరస్యం పొందడమే ఆనందం. అన్నివిధాలైన సంస్థలు, కట్టడులు మనుష్యుల స్వాతంత్ర్యాన్ని అరికట్టేవే. మనుష్యులందరి స్వభావం ఒకేరకంగా ఉండదు కాబట్టి అందరినీ ఒకేరకంగా, అందరికీ ఒకే రకపు విలువలను, ప్రమాణాలను నిర్ణయించడం అనుచితం.

టావో ప్రకారం ప్రపంచంలో ఉన్నదంతా – అన్ని వస్తువులు, అన్ని ఆచారాలు సమానాలే. ఒకటి మంచిది, మరొకటి చెడ్డది అని నిర్ణయించడానికి ఒకటి సుందరం, మరొకటి కాదు అని నిర్ణయించడానికీ ప్రమాణం లేదు. టావో ప్రకారం అన్ని విధాలైన

అస్తిత్వాలు సమానమే. మరణం, జీవితం, దుఃఖం, సుఖం, అన్నీ వికారాలు. భవన్నీ ఒకటి మరొకటిగా మారుతుంటాయి. సమబుద్ధి కలిగినవాడే బంధం నుండి ముక్తుడవుతాడు. సమస్త వస్తువుల ఏకతమే విశ్వం. ఈ ఏకతను దర్శించి దానితో తాదాత్మ్యం చెందితే, ఆద్యంతాలకు, భేదాలకు, ద్వంద్వాలకు అతీతత్వం కలుగుతుంది. ఇది టావో మతసారం

అయితే తొలిదశలో టావో మతావలంబకులు క్షుద్రలోపోలను బంగారంగా మార్చడం, చావులేకుండా చేసే మూలికలను శోక రసాయనాన్ని కనుక్కోవడం మొదలైన నానావిధ అంధ విశ్వాసాలకు దాసులు కావడం జరిగింది. మరల కొంత కాలానికి ఇటువంటి విశ్వాసాలు నశించి తత్త్వ శోధనలు బయటికి వచ్చాయి.[2]

ఆరుద్రగారు అభిప్రాయపడ్డట్టు టావోయిజం అచ్చమైన దేహవాదంగా కనిపించదు. మనిషి స్వతంత్రంగా, స్వాభావికంగా ఉండాలనే సహజవాదం కనిపిస్తున్నా భౌతికమే టావో మత పారమ్యంగా తోచడంలేదు. ఎందుకంటే టావో మతసారంగా చెప్పబడిన వాక్యాల్లో సమస్త వస్తువుల ఏకత్వమే విశ్వమనీ, ఆ ఏకతను దర్శించి దానితో తాదాత్మ్యం చెందితే, ఆద్యంతాలకు, భేదాలకు, ద్వంద్వాలకు అతీతత్వం కలుగుతుందనీ చెప్పబడింది. ఇది అద్వైత సిద్ధాంతంలాగే కొంతవరకు కనిపిస్తుంది. అయితే ఆరుద్రగారు అభిప్రాయపడ్డట్టు ఈ మతబోధనా సంవిధానంలో భౌతికవాదచ్ఛాయలు కనిపించడం అబద్ధం కాదు.

వేమన్న ఆయా వాదాలను గూర్చి చెప్పేటప్పుడు అతడు చెప్పే విధానంలోని తీవ్రతవల్ల వాటికే చెందుతాడా అని అనిపిస్తుంది. వేమన్న భౌతికవాది కాదు. అట్లాగని వాస్తవ ప్రపంచానికి వీడ్కోలు చెప్పిన శుద్ధవేదాంతీ కాదు. ఇహపరాల్లో వేటినీ ఆయన విడిచిపెట్టలేదు. అధిభౌతిక విషయాల కారణంగా భౌతిక విషయాలకు విఘాతం కలిగితే మాత్రం ఆయన సహించలేదు. వీటికి ఉదాహరణలుగా అనేక వేమన పద్యాలను చూపవచ్చు.

2. తిరువళ్ళువరు

దాదాపు రెండువేల సంవత్సరాల క్రిందట తమిళుల జీవితాన్ని తన రచనల్లో ప్రతిబింబించిన ఒక మహానుభావుడు జన్మించాడు. అతని పేరు తిరువళ్ళువరు. అతడు రచించిన పద్యసంపుటం పేరు 'కురళ్.'

ఇతని అసలు పేరు తెలియదు. 'తిరువళ్ళువ నాయనార్' అనేది సాధారణంగా అందరికీ తెలిసిన పేరు. మాదిగ కులానికి చెందిన భక్తుడని దీనికి అర్థం. (Lit. 'The sacred devotee, priest or soothsayer of the paraya caste'.) అతడు భగవంతుడనే బ్రాహ్మణుడికీ, 'ఆది' అనే చండాల స్త్రీకి పుట్టిన వాడని వాడుక కథలున్నాయి. తిరువళ్ళువరు నేతగాడుగా జీవించాడని కూడ వాడుకలున్నాయి.

కురళ్ 133 అధ్యాయాలుగా విభాగించబడ్డది. ప్రతి అధ్యాయంలో 10 పద్యాల చొప్పున మొత్తం 2660 పాదాల రచనాసర్వస్వం కురళ్. కురళ్ అంటే (Any thing short) చిన్న పద్యం అని అర్థం. తమిళ ఛందస్సుల్లో కురళ్ అన్నింటికన్న చిన్నది. ఇది

2. విజ్ఞాన సర్వస్వము – ఏడవ సంపుటము (దర్శనములు – మతములు). తెలుగు భాషా సమితి, హైదరాబాదు, మద్రాసు, వాల్తేరు. పేజీలు 169–174; 1962.

తెలుగులోని ద్విపద వంటిది. కన్నడంలోని త్రిపది వంటిది. కురళ్ అంటే పొట్టి (కుల్ల) అనే అర్థాన్ని కూడ వ్యవహరిస్తారు. వామనుడు రెండు అడుగులతో భూమ్యాకాశాలను కొలిచినట్లే, తిరువళ్ళువరు కురళ్ పాదాల్లో బ్రహ్మాండమంత భావాన్ని ఇమిడ్చాడు.

విషయాన్ని బట్టి 'కురళ్' మూడు బృహద్విభాగాలు చేయబడింది. అవి – 1. ధర్మం, 2. అర్థం, 3. కామం. తొలి మూడు పురుషార్థాలను గూర్చి రచన చేసిన వళ్ళువరు మోక్షాన్ని ఎందుకో ఉపేక్షించాడు. మోక్షభాగాన్ని గూర్చి రచించిన భాగం దొరకలేదా? లేక లౌకిక ప్రపంచాన్నే కాని పరలోకాన్ని వళ్ళువరు నమ్మలేదా? అనే ప్రశ్నలకు తమిళపండితులకు తృప్తికరమైన సమాధానాలు ఇప్పటికీ లభించలేదు.

అయితే అతని మొగ్గు లౌకిక ప్రపంచం వైపే ఎక్కువగా కనిపిస్తుంది. అతడు కలలు గన్నది లౌకికాతీతమైన ఊహాప్రపంచం కాదు. అతడు తన సమకాలీన సంఘాన్ని చూసి గర్వించాడు అంటే అనాటి సమాజంలో కుటిలురూ కుత్సితులూ లేరని కాదు. కాని అప్పటి సాంఘిక వ్యవస్థ తిరువళ్ళువరుకు సంపూర్ణమైన తృప్తినిచ్చినట్టుగా దానిని మరింత దృఢపరచడానికే అతడు కృషి చేసినట్టుగా కనిపిస్తున్నది. అప్పటి మానవుని నైతికజీవితాన్ని పటిష్టంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నించాడు. అనాడు వివిధ స్థానాల్లో ఉన్నటువంటి మనుష్యుల విధులను స్పష్టంగా నిర్వచించాడు.

తమిళులు "కురళ్"ను తమ అంతర్గత చైతన్యానికి ప్రత్యక్ష ప్రతీకగా గుర్తించి ఆదరించారు. ధర్మం, న్యాయం, నీతి, మానవత్వ సంబంధాలు మొదలైనవాటిని వర్ణించడంలో వళ్ళువరు అమోఘమైన ప్రతిభను కనపరిచాడు.

మానవ ప్రకృతికి విరుద్ధమైన అంధ విశ్వాసాలను ఖండించాడు. తన కాలానికే కాకుండా సార్వకాలికమైన శాశ్వత విలువలను తన రెండు పాదాల చిట్టి పద్యాల్లో సంతరించాడు.

తమిళుల సాంస్కృతిక సంపదలో కురళ్ ఒక తరగని గని. మద్రాసులోని మైలాపూర్ (శాన్–తోమ్)లో నివసించిన నేతగాడు సముద్రాభిముఖంగా కూర్చొని, వచ్చిపోయే కెరటాలను పరికిస్తూ కురళ్‌ను లిఖించాడు. మానవ జీవితానికి సంబంధించిన సర్వవిషయాలు వళ్ళువరుచేతిలో కవి తత్త్వసిద్ధిని పొందాయి.

వేమన్న వలెనే వళ్ళువరు – తన పద్యాల్లో తన్ను తాను సంబోధించుకున్నాడని ఎం. ఎరియెల్ వ్రాశాడు:

"That which above all is wonderful in the kural is the fact that its author addresses himself, without regard to castes, peoples, or beliefs; to the whole community of mankind."[3]

వళ్ళువరు రచనల ద్వారా అతని ఆరాధ్య దేవత లెవరో, అతని మతమేమిటో తెలియడం కష్టం. తన గ్రంథం మొదట్లో ఏ దేవునిపేరు పెట్టి స్తుతించక సృష్టికారకుడైన ఆది భగవానుని ప్రార్థించాడు.

'అకళమ్ ముదల ఎళుత్తు ఎల్లామ్
ఆది భగవన్ ముదర్‌ట్టే ఉలకు'

(అక్షర ప్రపంచానికి "అ" మొదటిదయినట్లు, ప్రపంచానికి భగవంతుడే ఆది.)

3. M Ariel - journal Asiatique (November, December - 1848) As quoted in Tirukkural

తిరువళ్ళువరుకు జైనుల బోధనలు తెలుసు. క్రైస్తవ మత బోధనలతో కూడ సంబంధముండేదని జి. యు. పోప్ వ్రాశాడు. తమిళదేశంలోని వివిధ మతస్థులు 'కురళ్' తమదంటే తమదని వాదులాడుకున్నారు. వళ్ళువరు పద్యాలకు తమ మతసూత్రాలను వర్తింపజేసే వ్యాఖ్యానగ్రంథాలను వెలయించారు. ముఖ్యంగా జైనులు తిరువళ్ళువరును తమ వాడిగా భావిస్తారు. వళ్ళువరు దర్శనాన్ని గూర్చి వ్రాస్తూ జి. యు. పోప్ ఈ క్రింది అభిప్రాయం వెలిబుచ్చాడు:

'...But in as far as it is oriental. Tiruvalluvar's teaching is just such as the study of Hinduism, in the light of Sankara's reforms, combined with that of Jain system in its latter developments, and of Bhagwathgeetha, might have produced.'[4]

వళ్ళువరు పద్యాలు వివాదస్పదమైనవి కావు. వివిధ చారిత్రక యుగాలు అయన పద్యాల్లో ప్రతిబింబించవు.

వళ్ళువరుపద్యాల్లో కవిత్వం ఉన్నత ప్రమాణాలకు చెందినది. ఇవి తీరికగా కూర్చొని నసిపిలు చెక్కిన ముక్తక పద్యాలు. కృష్టత వీటికి ప్రాణం. చందోభంగాలు ఉండవు. అన్నియుగాల వారినీ అలరించిన కవిత వళ్ళువరుది. అన్ని వర్గాల వారికి ఆదరపాత్రమైన దాయన కవిత.

వళ్ళువరుకూ, వేమన్నకూ కొన్నిభావాలలోనే సామ్యమున్నది. కాని మౌలిక స్వభావాన్ని బట్టి వేరువేరు సంప్రదాయాలకు చెందిన కవులు. వేమన్న ఆశుకవితా సంప్రదాయానికి చెందినవాడు. వేమన పద్యాలు ఒక క్రమపద్ధతిలో ఒక్కచోట కూర్చినట్టివి కావు. తిరువళ్ళువరు అట్లా కాదు. ఒకచోట కుదురుగా కూర్చొని శిల్ప సమన్వితంగా అల్లిన పద్యాలాయనవి. గృహస్థాశ్రమ ధర్మాలు, రాజనీతి విశేషాలు మున్నగు అంశాలు ఒక ప్రణాళిక ప్రకారం కూర్చబడ్డాయి.

వేమన్న భావావేశపరుడు. స్వతంత్రమార్గ సంచారి. యధేచ్ఛగా దేశమంతా తిరిగి దురాచారాలను చూచి ఒళ్లుమండి వేడిగా, వాడిగా కవిత్వం చెప్పినవాడు. దానికాయన జీవించిన కాలపరిస్థితులు కూడ కొంత కారణం. కాని స్వభావతః వేమన్న ఉద్రేకి. వళ్లువరు ఋషి వంటివాడు సాత్త్విక భావసంపన్నుడు. తననాటి సంఘ వ్యవస్థలతో ఎక్కువ పేచీ పడకుండా, భావసంయమనంతో నీతి ప్రబోధం చేశాడు. సంప్రదాయకమైన ధర్మశాస్త్ర వాసనలు తిరువళ్ళువరులో మెండు. ధార్మిక బోధనల కాయన పద్యాలు నికషోపలాలు. వేమన్న దృష్టి వేరు. యావత్ సంఘానికీ శ్రేయోదాయకమైన వాటినే ఉత్తమ ధర్మాలుగా ఆయన గుర్తించాడు. ఎంతటి సిరూఢ మార్గాలయినా అవి మానవత్వ వ్యతిరేకమైతే వాటితో రాజీలేని యుద్ధం చేశాడు. వళ్ళువరు ప్రజలు దారి తప్పకుండా వారిలో నైతికాభిరుచులు మొలకెత్తడానికి ప్రయత్నించాడు. వళ్లువరు హేతువును ఉపేక్షించలేదు కాని వేమన్న చేతిలో అదే ప్రధాన ఆయుధంగా మారింది.

అయితే ఇద్దరి గమ్యమొక్కటే – వారు కోరింది విశ్వకళ్యాణం. అసమానతలు లేని ఆదర్శ సమాజాన్ని వారు కాంక్షించారు. ఇద్దరూ సామాన్య ప్రజలకు అర్థమౌతూ, పండితులను మెప్పించే సజీవభాషలో కవిత్వమల్లారు. అలతి అలతి పదాల శుక్తిముక్తాఫలాల వంటి శక్తివంతమైన సూక్తులను ప్రజల లోగిళ్ళలో కుప్పలు వోశారు. వేమన్నకుగాని

4 Tirukkural, Introduction - G. U Pope

వళ్ళువరుకుగాని ఒక దేవుడని లేదు. అన్ని మతాల్లో, సకల దేవతల్లో ఒకే బ్రహ్మాన్ని దర్శించారు. వారి ఈశ్వరుడు ఒక్కడే.

వేమన్నవలె వళ్ళువరు వర్ణ వ్యవస్థను పనిగట్టుకొని తీవ్రంగా ఖండించినవాడు కాదు. కాని విశ్వవిశాల భావముతో కులభేదాలు మంచివి కావనీ, కులంకన్న గుణమే ప్రధానమనే ధోరణిలో పద్యాలు చెప్పాడు.

పిరప్పొక్కుం ఎల్లావుయిర్క్కుం సిరప్పొవ్వా
సైవ్వాలిల్ వేఱుపైయ్యాన్ (972)

All human beings agree as regards birth but differ as regards their characteristics, because of the different qualities of their action.[5]

ఆర్థిక భావాలలో వళ్ళువరుకూ వేమన్నకూ పోలికలున్నాయి. వళ్ళువరుదృష్టిలో కూడ దారిద్ర్యమంత భయంకరమైనది మరొకటి లేదు.

ఇన్మైయిన్ ఇన్నాగదు యూదెనిన్ ఇన్మైయిన్
ఇన్మైమే ఇన్నాదదు (1041)

There is nothing that afficats (one) like poverty.

ఇన్మై ఎనవోరు పావి మరుమైయుమ్
ఇమ్మైయుం ఇంద్రివరుమ్ (1042)

When cruel poverty comes on, it deprives one both the present and future (bliss).

వేమన్న కూడ ధనము లేమిని దావాగ్నితో పోల్చి చెప్పాడు.

ఇరువురు కూడ దారిద్ర్యవిద్రావణానికి ధనవంతులు. వితరణగుణం అలవరచుకోవాలని ప్రబోధించారు. అయితే వేమన మరికొంత ముందుకు వెళ్ళి, దానగుణం లేని లోభులను తూర్పార బట్టాడు. అయితే పాత్రత నెరిగి దానమీయాలని వళ్ళువరు బోధించాడు.

వరియార్క్కొండ్రు ఈవదే ఈగై మట్రెల్లామ్
కురియెదిర్చై మీరతుడైత్తు (221)

To give to the destitute is true charity. All other gifts have the nature of (What is done for) a measured return.

ఇలనెన్నునమ్ ఎవ్వమ్ ఉరయ్యామై ఈదళ్
కులనుడయ్యాన్ కన్నె ఉళ. (223)

(Even in a low state) not to adopt the mean expedient of saying "I have nothing," but to give, is the characteristic of the man of noble birth.

'కోపమునను ఘనత కొంచెమై పోవును' అని వేమన్న చెప్పాడు. అయితే వేమన్న సంఘవ్యవస్థల లోపాల పట్ల తీవ్రమైన కోపాన్ని ప్రదర్శించాడు. కాబట్టి వేమన్న వర్ధంటున్నది వ్యక్తిగత కోపం మాత్రమే. ధర్మాగ్రహాన్ని వెలిగక్కడానికి వేమన్న వెనుకాడలేదు.

---

5 Translation by Rev Drew - Tirukkural

వళ్ళువరు కూడ తన కోపమే తనకు శత్రువనే అర్థంలో పద్యాలు వ్రాశాడు. అయితే ఇది సాత్త్విక స్వభావాన్ని అలవరచుకొమ్మని చేసే ప్రబోధం.

మరత్తళ్ వెగుళియై యూర్ ఎాట్టుమ్ తీయ
తిరుత్తళ్ ఆదనాన్ వరుమ్ (303)

Forget anger towards every one, as fountains of evil spring from it.

నగైయుమ్ వువగైయుమ్ కొల్లుం శిలత్తిన్
పగైయుం ఉళవోపిర. (304)

Is there a greater enemy than anger, which kills both laughter and joy?

అపారమైన మానవతావాది వేమన్న. అసమానతలలోని కనపడని హింసను వెలికీడ్చిన సుమకోమల హృదయుడు. ఇటువంటివాడు జంతువులపట్ల హింసను మాత్రం సహిస్తాడా? జీవహింస చేసేవారికి మోక్షం దక్కదని నిక్కచ్చిగా చెప్పాడు. హింసాత్మక కృత్యాలవలన మానవునిలోని ఇతర సుగుణాలు కూడ మంటగలుస్తాయని వళ్ళువరు బోధించాడు.

అరవిన్నై యాదెనిళ్ కొల్లామై కోరల్
పిరపిన్నై ఎల్లాన్ తరుమ్. (321)

Never to destroy life is the sum of all virtuous conduct. The destruction of life leads to every evil.

వళ్ళువరు సుఖమయమైన గృహస్థ జీవితంతో, పరమ సాధ్వియైన అరుంధతి 'వాసుకి'తో పొందిన ప్రశాంతమయ జీవితం గలవాడు. వేమనకు ఇంటిలోని పోరు ఇంతింతకాదు. వళ్ళువరుకు అన్నివర్గాల తమిళులూ బ్రహ్మరథం పట్టారు. వేమన పరిస్థితి అట్లాంటిది కాదు.

3. కబీరు

కబీరుదాసు పేరు విననివారు ఉత్తర భారతంలోనే కాదు – సమస్త భారత దేశంలోనూ లేరు. ప్రజాకవిగా, సంఘ సంస్కరణాభిలాషిగా లోకంలో ఆయనకున్న స్థానం అమూల్యమైనది.

వేమన్నను కబీరుతో పోల్చడానికి ఉన్నంత వీలు మరే కవితోనూ కనిపించదు. కబీరు వేమన్నవలెనే అశుకవితా సంప్రదాయంనుండి వచ్చినవాడు. వేమన్నకు కనీసపు చదువు సంధ్యలైనా ఉన్నాయి. కాని కబీరుకు అవి కూడ ఉన్నట్టులేదు. కబీరు నిరక్షరాస్యుడు. ఏ గురుసన్నిధిలో కూడ ఓనమాలు దిద్దిన పాపాన పోలేదు. ఈ రాతకోతలు రాని సామాన్య నేతగాణ్ణి హిందీ సాహిత్య విమర్శకులు సరస్వతీపుత్రుని (**వాణీకా వరద్ పుత్ర్**)గా సంభావించడం వింతలలోకెల్ల వింత. అవును, కబీరు సహజకవి. విద్యావివేకవంతులెందరికో శిరోధార్యుడైన మహాకవి.

వేమన్నవలెనే కబీరు కాలం కూడ నిక్కచ్చిగా తేలలేదు. అనేక భేదాభిప్రాయాల మధ్య 14 నుండి 15 వ శతాబ్దం వరకు అతని కాలనిర్ణయాలు వెలువడ్డాయి. ఆశుకవులందరి విషయంలో కాలనిర్ణయం సాధ్యంకాకపోవడం సహజలక్షణమనిపిస్తున్నది.

కబీరు పద్యాలేవి? కానివేవి? అనే పరిస్థితి ఇక్కడకూడ ఉంది. అయితే ఈ శిరోవేదన అలహాబాదు యూనివర్సిటీలోని పరశురాధ్ తివారిగారి విపుల పరిశోధన వలన చాలావరకు తగ్గిందట.[6]

వేమన కొంతకాలమైనా పండితుల అనాదరణకు గురైనాడు. కబీరుకాగతి పట్టలేదు. కాని అతడు జీవించి ఉన్న కాలంలో రామానందుడనే గురువు కబీరు శూద్రుడైన కారణంగా శిష్యునిగా స్వీకరించలేదని చెప్పే వాడుక కథలు ప్రచారంలో ఉన్నాయి. కబీరు చిత్తశుద్ధికి ముగ్ధుడై ఉత్తరోత్తరా శిష్యునిగా అంగీకరించాడట! వేమన రాయలసీమ సర్కారులు, కొంత తమిళ ప్రాంతం పర్యటిస్తే కబీరు ఉత్తరభారత దేశమంతటా సంచరించిన దాఖలాలున్నాయి. వేమన్న శిష్యులను గూర్చి ప్రత్యక్ష సాక్ష్యాలు లేవుగాని కబీరు శిష్యులెందరో చరిత్రకెక్కారు.

కబీరుది శ్రుత పాండిత్యం. సంస్కారజనితమైన ప్రతిభ, లోకవృత్త పరిశీలన మతని అభ్యాసవిద్య. అతని పాండిత్యం ప్రజల భాషకు సంబంధించినదే కాని కావ్యభాషకు సంబంధించినది కాదు. అతడు వాడిన భాషను 'సాధుక్కడి' (దేశ సంచారులైన సాధువులు వాడే మిశ్రభాష) అంటారు.

కబీరు రచనా సర్వస్వాన్ని 'బీజక్' అంటారు. దానిని మూడు భాగాలుగా విభజించవచ్చు.

1. సాఖీ, 2. పద్, 3. రమైనీ.

సాఖీ, సాక్షి అనే మాటకు రూపాంతరం. తాను చెప్పే బోధనలకు సాక్షీభూతుడుగా తనలోనే దేవుడున్నాడని కబీరు తాత్పర్యం. సాఖీ విభాగంలో కబీరు చెప్పిన ద్విపద పద్యాలే (దోహా ఛందస్సు) ఎక్కువగా ప్రజల నోళ్ళకెక్కాయి. దాదాపు వేయి ద్విపదలవరకు చెప్పి ఉంటాడని అంచనా. అతడు అశురచన చేస్తుంటే అతని శిష్యులు వ్రాసిపెట్టిన ద్విపదులే మనకు మిగిలిన పెన్నిధులు. వ్రాతకెక్కక ప్రజలనాలుకల మీద మిగిలిపోయినవెన్నో!

కబీరును కన్న తల్లితండ్రులెవరో తెలియదు. మహమ్మదీయ దంపతులచే పెంచబడినాడనే వాడుక కథలున్నాయి. ఈ కారణంవల్లనే కావచ్చు – అతడు హిందూ ముస్లింల ఐక్యతను తన కవితలద్వారా ప్రబోధించాడు. అల్లా, విష్ణు, కృష్ణ, గోవింద, ఖుదా మొదలైన వాటిని ఒక విర్గుణ బ్రహ్మమును సూచించే వివిధ నామాలుగా కబీరు విశ్వసించినప్పటికీ 'రామ' శబ్దం మాత్రం అతని కత్యంత ప్రీతిపాత్రమైనది. అయితే అతని రాముడు మన రామాయణ రాముడు కాదు. వేదాతీతుడై త్రిలోకాలలోను విలక్షణమైన పరమాత్మ తత్త్వం.

కబీరు భక్తుడు. నిరంతర చింతనచే భగవంతుని చేరుట సాధ్యమని అతడు నమ్మాడు. దేవునియందు లీన మొనరించు హృదయ ప్రాప్తి దాని గమ్యం. కబీరు దానిని భావభగతి (భావభక్తి) అని పిలిచాడు. ఇది వర్ణనాతీతం. అనుభవైకవేద్యం. వేమన అనేక పద్యాలలో వర్ణించిన అద్వైతానుభవం వంటిదే ఇది. ఇతని పైన హఠ యోగుల ప్రభావం ఉన్నట్లు కూడ అనిపిస్తుంది. అద్వైత సిద్ధిని పొందిన అవస్థను కబీరు 'సహజ సమాధి' అని

6 "It is a complicated question as to what are the original works and texts of Kabir. Dr. Tiwari, by his deep and thorough study, has done a commendable job in clearing this confusion." - Dr. Vasudeva Sharan Agarwal's comment. (back cover of Kabir).

పిలిచాడు. కబీరు ప్రకారం కూడ తత్త్వం తనువులోనే పుడుతుంది. కాబట్టి నీలో ఉన్న పరమాత్మను తెలుసుకొమ్మంటాడు.

తేరా సాయీ తుఝ్‌మే రమతా
జో ఫూలాపన్ మే చాస్
కస్తూరీ కా మృగజ్యో
ఢూండై ఫిరి ఫిరి గాస్.

(పువ్వులో సౌరభమున్నట్లుగా దేవుడు నీలోనే ఉన్నాడు. ప్రతి గడ్డిపోచను వాసన చూస్తూ వెతుకుతుంది. కాని, కస్తూరిమృగం తన నుండే ఆ పరిమళం వెలువడుతుందని తెలుసుకోలేదు.)

తనలోనే తత్త్వముండగా అజ్ఞానంతో తీర్థాలను సేవించడం, పుణ్యక్షేత్రాలను సందర్శించడాన్ని కబీరు ఖండించాడు.

పానీ బిచ్ మీన్ పియాసీ
మోహి సున్ సున్ ఆవే హాంసీ
ఘర్ మే వస్తు నజర్ నహీ ఆవత్
బన్ బన్ ఫిరత్ ఉదాసీ
ఆతమ్ జ్ఞాన్ బినాజగా ఝూటా
క్యా మధురా క్యా కాశీ!

(అంతటా జలముంది. కాని చేపకు (ఆత్మ) దాహం తీరదు. అటువంటి వారిని చూస్తే నాకు నవ్వొస్తుంది. నువ్వు వెతుకుతున్న వస్తువు నీ యింట్లోనే ఉందని కానక అజ్ఞానంతో వనాల్లో తిరుగుతావు. ఆత్మజ్ఞానం లేనప్పుడు నువ్వు మధుర, కాశీ మొదలైన పుణ్యక్షేత్రాలకు ఎక్కడికి వెళ్ళినా వ్యర్థమే.)

కబీరు తన కాలంలోని వేషధారులను ఖండించాడు. శాస్త్రాలలోనే అంతా ఉందని ప్రచారం చేస్తూ చిలుక పలుకులు వల్లించే షేకులను పాధువులను విలదీసి మరీ విమర్శించాడు. స్వానుభవమే ముక్తి సాధనమన్నాడు.

తేరా మేరా మన్ వా కైసే ఇక్ హోయిరే
మై కహతాహూ ఆంఖిన్ దేఖా
తూ కహతా కాగద్ కి లేఖీ
మై కహతా సుర్ ఝూవన్ హోరీ
తూ రాఖిమో అరు ఝూయిరే.

(పండితులు, షేక్, సాధువులతో కబీరు ఈ విధంగా అంటున్నాడు: "మీరూ, నేమ ఒకటి ఎట్లా అవుతాము? నేను నా కళ్ళతో చూసింది చెప్తాను. మీరు శాస్త్రాల్లో చదివింది వల్లిస్తారు. నేమ భ్రమలను పటాపంచలు చేస్తాను. మీరు వాటిని అలాగే కాపాడతారు.")

కబీరు ఒక ప్రత్యేకమైన చారిత్రక పరిస్థితులలో ఉద్భవించాడు. మహమ్మదీయ మత ఆగమనం వలన ఆధ్యాత్మిక సాంఘిక రంగాలలో ఏర్పడిన గందరగోళ పరిస్థితిని రూపుమాపడానికి తత్త్వాన్వేషణకు పూనుకున్నాడు. పరశ్‌నాథ్ తివారి రచించిన

'కబీరు' గ్రంధానికి వ్రాసిన ముందుమాటలో కబీరు నిర్వహించిన చారిత్రక బాధ్యతను గూర్చి బి వి. కేస్కర్ ఈ కింది అభిప్రాయాన్ని వెలిబుచ్చారు:[7]

"Amongst the great saints and reformers who created a religious and social transformation in medieval period, Kabir ranks with the most remarkable. A mystic, a sworn enemy of ritualism who tore to shreds rituals and ceremonies by showing the hypocricy and cant involved in them, a bridge between Hindus and Muslims, he is amongst the most renowned saints of that revolutionary age. His thoughts and sayings penetrated practically everywhere in the country and helped in furthering the cause of religious reformation."

కబీరు గొప్ప సంస్కర్త. తన తత్త్వాన్వేషణలో అడ్డువచ్చిన మూఢనమ్మకాలు – అవి హిందూ ముసల్మాను మతాలు అనే భేదం లేకుండా ఖండించాడు. వేషధారితనం, కుల వ్యవస్థ, విగ్రహారాధన మొదలైన పెక్కు అంశాలపైన వేమన్న వలెనే కబీరు దాడి చేశాడు.

నజాన్ సాహెబ్ కైసా హై
ముల్లా హోకర్ బాంగ్ జోదేవే
క్యా తేరా సాహెబ్ బహిరా హై
కీడీ కే పగ్ నేవర్ బాజే
సోబీ సాహెబ్ సున్‌తా హై
మాలాఫేరి తిలక్ లగాయా
లంబీ ఝుటా బడాతా హై
ఆంతర్ తేరీ కుఫర్ కటారీ
వా నహి సాహెబ్ మిల్‌తా హై.

(ముల్లాలతో కబీరు అంటాడు: "దేవుడెట్లా ఉంటాడో మీరెరుగరు. కాని దేవుణ్ణి చూపించగలమని అంటారు. ఉదయం పూట అంత గట్టిగా అరుస్తారేం (నమాజ్)? మీ దేవుడికేమన్నా చెవుడా? దేవుడు చీమకాళ్ళ చప్పుడు కూడ వినగలడు. (సాధువులతో) మీరు రుద్రాక్షమాలలను తిప్పుతారు, తల మీద నామాలు ధరిస్తారు. కానీ మీ హృదయాల్లో కామక్రోధాదులను జయించకుండ ఏ రకంగా దేవుణ్ణి దర్శిస్తారు?")

వేమన్న 'కులము కన్న మిగుల గుణము ప్రధానంబు' అని అంటే కబీరు సాధుపుంగవుల కులమెన్నడం అవివేకం అంటాడు. వారికులం కన్న జ్ఞానమే ప్రధానం.

జాతీ నపూఛో సాధూకే
పూఛ్ లీజియే జ్ఞాన్

(మహాత్ముల కులమెంచరాదు. జ్ఞానమే ముఖ్యం.)

---

7. KABIR. Parasanath Tiwari. Translated by J. P. Uniyal. Forward by B. V. Keskar. National Biography Series, National Book trust of India, New Delhi, 1967.

ఇంకా ఇట్లా విస్తరిస్తాడు:

సంతన్ జాత నపూఛో నిర్గుణీయా
సాధు బ్రాహ్మన్ సాధు క్షత్రియ, సాధై జాతీ బనియా
సాధన్ మా చత్తీస్ కామ్ హై ఓడీ తోర్ పూఛనియా
సాధైనావ్గూసాధై దోబీ, సాధ్ జాతీ హై బరియా
సాధన్ మారయిదాస్ సంత్ హై
ఫిర్ సుపచ్ ఋషీ సోభాంగియా
హిందూ తుర్క్ దుహీయా దీన్ బనే హై
కచూనహీ బపా చనియా.

(గొప్పవారి గోత్రాలను గూర్చి అడగకు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య మొదలైన అన్ని కులాల్లోనూ సాధువులుంటారు. సాధువుల్లో అనేకవృత్తుల వాళ్ళుంటారు. చాకలి, మంగలి, చెప్పులు కుట్టేవాడు అందరిలో సాధువులుంటారు. కాబట్టి కులమెన్నడం వ్యర్థం, అజ్ఞానం.)

కబీరుకూడ మూర్తిపూజను నిరాకరించాడు:

పాహన్ కూ కా పూజియె
జే జనమ్ నదేయూ జాల్
అంధానర్ ఆసాముఖీ
మోహీ కోవై అబ్[8]

(రాతినెందుకు పూజిస్తారు? అది జన్మనిస్తుందా? మాట్లాడుతుందా? మనిషి తన శక్తిని మరచిపోయి అందుడై ఎండమావి (False hope) వెంట పరుగులు తీస్తున్నాడు.)

కబీరు సాహసి. మానవులందరినీ ప్రేమించగలిగిన మహనీయుడు. మానవునిలో మాధవుని దర్శించిన మహిత భక్తుడు.

లాలీ మేరే లాల్ కీ జిత్ దేఖీ తిత్ లాల్
లాలీ దేఖన్ మైచలీ హోగయి లాల్.

(లాలీ=ఎరుపురంగు, అనురాగానికి గుర్తు.)

4. అరుణగిరినాథుడు

అరుణగిరినాథుడు వేమన్నతో కొంతవరకు పోల్చదగిన ద్రవిడకవి అని తమిళ పండితుల్లో ఒక అభిప్రాయముంది. వంగూరివారు కూడ "వేమన్న పోలిక కవులు" అనే శీర్షిక క్రింద అరుణగిరినాథుని గూర్చి కొద్దిగా వ్రాశారు.[9]

---

8 ఈ వ్యాసంలో ఉదాహరించిన పద్యాలు 'కబీరు' అనే గ్రంథం నుండి గ్రహించబడ్డాయి. "హిందీ గ్రంథ రత్నాకర సీరీస్" కబీరుకే వ్యక్తిత్వ, సాహిత్య పర్ దార్శనిక్ విచారోంకీ ఆలోచన – లేఖక్: డా. హజారీ ప్రసాద్ ద్వివేది, డి.లిట్.ప్రకాశక్: హిందీ – గ్రంథరత్నాకర్ కార్యాలయ, బొంబాయి–4, 1963.

9 వేమన – వంగూరి, పేజీ 141.

అరుణగిరినాథుడు 15 వ శతాబ్దానికి చెందినవాడు (క్రీ. శ. 1465). ఇతడు తిరువణ్ణామలైలో జీవించాడు. ఇప్పటికీ అక్కడ అరుణగిరినాథుని పేర ఒక గుడి గోపురముంది.

ఇతని జీవిత విశేషాలను గూర్చి ఒక విచిత్రమైన కథ వాడుకలో ఉంది.

ఉత్తర ఆర్కాటు జిల్లాలో తిరువణ్ణామలై క్షేత్రం పంచభూత క్షేత్రాల్లో తేజోలింగ క్షేత్రం. అరుణాచలేశ్వరుడు అక్కడి అధిష్ఠాన దైవం.

పెద్ద పెద్ద దేవాలయాల్లో దినాని కొక దేవదాసి స్వామికి నాట్య నివాళి అర్పించడం ఆ కాలంలోని ఆచారం. అరుణాచలేశ్వరుని ఆలయాన్ని సేవించుకునే దేవదాసీలలో ముత్తు ఒకతె. దేవదాసికి స్వామియే దయితుడు. బహుశా లౌకిక దయితుని ఉనికిని గుప్తంగా ఉంచుకునేవారేమో!

ముత్తుకొక కుమార్తె. ముత్తుకెటువంటి లోటు లేకుండానే జీవయాత్ర గడుస్తున్నది. ఒకనాడామెకు ఒక కుమారుడుంటే జీవితం ధన్యమవుతుందనే అభిలాష కలిగింది. స్వామిని ప్రార్థించింది. స్వామి ఆమెకు స్వప్నంలో కనిపించి, తానామె కడుపున పుడతానని అనుగ్రహించాడు.

ముత్తుకు కొడుకు పుట్టాడు. అసలే సరళవ్యాధయం. దానికితోడు అరుణాచలేశ్వరుడే ఈ నిసుగని ఆమె నమ్మకం. ఇక ముద్దుముచ్చట్లకు కొదవ లేకపోయింది. కొడుకు పేరు అరుణగిరినాథుడు. కాని, వాడు పెరుగుతున్నకొద్దీ అతనిలో ధూర్త లక్షణాలే మిక్కుటంగా కనిపించాయి. అయితే అతడు తనను పరీక్షించడానికే అట్లా అల్లర చిల్లరగా ప్రవర్తిస్తున్నాడని ముత్తు తలపోసింది.

ముత్తుకు వృద్ధాప్యం, అరుణగిరినాథునికి యౌవనం కలిసి వచ్చాయి. ఆమె కాటికి కాళ్ళు చాచుకొని ఉంది. అతనికి ఎప్పటికప్పుడు నూతన తరుణీ సమావేశ కామ్యంతో కాలు నిలువదు. అయినా, అతడు దైవాంశ అనే ఆ పిచ్చి తల్లి విశ్వాసం. ఆమెకు ఆలయంలో నాట్యం చేసే శక్తి సన్నగిల్లింది. కూతురు వెళ్ళి నాట్యం చేసి వస్తున్నది.

ఆ స్థితిలో ముత్తుకు అవసానం వచ్చింది. కొడుకు దైవాంశ సంభూతుడనీ, అతని కోర్కె దేనినైనా తృణీకరించరాదనీ కూతురును చేరబిలుచుకొని చెప్పింది. కుమార్తె తాను ముత్తులాగానే అరుణగిరినాథునికి వాత్సల్య లోపం లేకుండా సంభావిస్తానని మాట యిచ్చింది. ముత్తు సంతుష్టి చెంది మరణించింది.

అరుణగిరినాథుని అల్లరికి మితిలేదు. అక్క ఏమీ అనదు. కనీసం విసుక్కోదు. ముత్తు కూడబెట్టిన ఆస్తిపాస్తులన్నింటిని కరగదీశాడు. ఒకనాడు డబ్బు కావాలనీ, తెమ్మని అక్క నడిగాడు. ఆమె దగ్గర ఉన్న ధనమంతా అయిపోయింది. లేదని చెప్పడానికి మనసొప్పలేదు. డబ్బెందుకని అడిగింది. "కొత్త పిల్లాకతి వచ్చింది. దానిని అనుభవించాలి" అన్నాడు. "అట్లయితే నేటికి నన్ను కూడి సంతుష్టుడవు కమ్మ"న్నది.

తల తిరిగిపోయింది అరుణగిరినాథునికి. అక్కతో కూడటమా? తానంత భ్రష్టుడ య్యాడా? అక్క ఎంత మాటంది! నిర్విణ్ణుడైపోయాడు. వెంటనే వెళ్ళి అరుణాచలేశ్వర దేవాలయం ముంగిట గల రాజగోపురం మీదికెక్కి తలకిందులుగా దూకేశాడు. అప్పుడు శివుడతణ్ణి అందుకొని రక్షించాడని చెప్తారు. అది మొదలు అరుణగిరినాథుడు శివ సంకీర్తనం చేస్తూ జీవితాన్ని భగవత్ ప్రీతిగా గడిపాడు. లోకాన్ని భగవత్ప్రసాదంగా

సంభావించాడు. తమిళనాడులో నేటికీ అరుణగిరినాథర్ విరచితమైన "తిరుప్పగళ్" గేయాలను భక్తిపారవశ్యంతో గానం చేస్తారు.[10]

వేమన్న జీవితాన్ని కూడ విద్యుదాఘాతంవంటి ఇటువంటి సంఘటనే అనుకోని మలుపు తిప్పినదన్న వాడుక కథ ఉంది. దీనిని నమ్మినా నమ్మకున్నా వేమన్న కూడ తొలి దశలో భోగజీవితాన్ని అనుభవించి అనంతర జీవితాన్ని జ్ఞానమార్గంలో గడిపినట్టు అతనిపద్యాలలోని పరిణామాన్ని పరిశీలిస్తే అనిపిస్తున్నది.

అరుణగిరినాథుడు తన రచనల్లో వేశ్యల మాయలను వర్ణిస్తూ, భగవదనుగ్రహం వల్ల తాను వారి బారినుండి బయటపడ్డానని అర్థం వచ్చే గేయాలు అనేకం వ్రాశాడు. ఇతడు 'తిరుప్పగళ్' అనే కావ్యాన్ని 1600 పదాలతో వ్రాశాడట. 1200 మాత్రం ఇప్పుడు దొరుకుతున్నాయి. ఇతని కృతులు పండిత, పామర రంజకాలు. ఇతడు సుబ్రహ్మణ్యస్వామి భక్తినీ, కౌమార సమయాన్నీ బోధించాడు. ఇతని ఇతరకృతులు:

1. కందరనుభూతి, 2. కందరలంకారము, 3. తిరుపాపు మొ॥వి.

అరుణగిరినాథుని వాక్యాల మాధుర్యాన్ని పండితులు మెచ్చుకున్నారట. 'వాక్కిర్క్కరుణగిరినాథ' అనే నానుడి ఉన్నదట.

వంగూరివారు ఉదాహరించిన అరుణగిరినాథుని పదమొకటి ఈ కింద యిస్తున్నాము:[11]

పంగమే వుంపిఱుప్ పందకారందనిల్
బందపా సందనిల్ – తడుమారీ
పంచపాణం పడప్ పుణ్ పడావంచకప్
పణ్ బిలా డంబరప్ – పొదుమాదర్
తంగళా తింగనక్ కాంగెయూ పొంబడ
సంగెమాల్ కొండిశెత్ – తయరాదే
తండై శూళ్ కిణ్ కిణ్ఫ్ పుండరీ కంతనైత్
తీందునీ యన్ బుయైత్ – తరుళ్వాయే
అంకైవేల్ కాణ్డంక్ కన్పెరదా పంకెదుత్
తండవే తండుముట్ (+) పడవేతాన్
ఆంజవే తిణ్డిఱిల్ కొణ్డలా కణ్డలర్
కండంలో కంకొదుత్ – తరుళ్వాయే
తింకళాల్ కొణ్రైమత్ తంతుళాయ్ తుస్రుపొర్ (+)
చెండడా పంజరత్ – తరుళోపై
చిరితైయేయ్ తెన్రిసైత్ తెన్రిసైత్ తెన్రల్ పీ సుంపాశిల్
సెందిల్ వాల్ సెంతమిళ్ప్ – పెరుమాళే
(తిరు చెందూర్ తిరెప్ పుహళ్)

అర్థం: జన్మ అనే చీకటి చేతా, సంసారమనే పాశం చేతా, మదనుని బాణాల దెబ్బలకు డస్సి; వనితల చేతా, వేశ్యల మోసపు కౌగిళ్ళనూ, ముద్దులనూ వదలలేక నన్ను

10 ఈ కథను నాకు జి. కృష్ణ (ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి) గారు చెప్పారు.
11 వేమన – వంగూరి, పేజీ 142.

నేను మరచియున్న నాకు వేలాయుధుడూ, శూర పద్మ దనుజ సంహారకుడై యింద్రునికి స్వర్గాన్ని అర్పించిన ప్రతాపశాలీ, మయూరవాహనుడూ అయిన సుబ్రహ్మణ్యస్వామే దిక్కు.

వేమన్నకూ అరుణగిరినాథునికీ పోలికలు ఎక్కువగా లేవు. కాని వేమన్నను తలచేటప్పుడు అరుణగిరినాథుడు గుర్తుకొస్తాడు తమిళులకి – అంతే!

5. గురునానక్

గురునానక్ కూడ ఒక ప్రత్యేకమైన సంధికాలంలో మానవతాదృష్టిని ప్రబోధించాడు. ప్రజల మూఢత్వాన్ని పెంచే కర్మకాండల నితడు ఖండించాడు. తత్త్వరహితమైన మోసపుమాటలతో ప్రజలను పక్కదారి పట్టించే స్వాముల బారినుండి సామాన్యులను తప్పించడానికి కృషి చేశాడు. మహమ్మదీయ పరిపాలన ప్రారంభదినాలలో, ఆధ్యాత్మిక సంబంధమైన గందరగోళ పరిస్థితులలో నానక్ తత్త్వావేషణకు పూనుకున్నాడు. నానక్‌నాటి పరిస్థితులను గూర్చి బి. వి. కేస్కర్ ఈవిధంగా వ్యాఖ్యానించాడు:

'One of the outstanding figures of middle ages is Nanak. He came during a period of great social, political and spiritual crisis in the history of India. A few centuries before, Muslim rule had come to India and Babar had just established the Moghal dynasty. The coming of new religion and the political conquest of the country by the victors, naturally, created a spiritual and social upheaval in the country. This led to a spiritual reaction which can be considered a mental conflict and effort to find a new way to answer the challenge posed by the new spiritual thoughts that came with the Muslims.'[12]

నానక్ పంజాబులోని తల్‌వండీ (ఇప్పుడు నాన్‌కనా సాహెబ్) గ్రామంలో 1469లో జన్మించాడు (వైశాఖ మాసంలో ఏప్రిల్ నుండి మే మధ్యవరకు).[13] నానక్ పుట్టగానే అతని మహమ్మదీయ మంత్రసాని, అతడు పుట్టగానే నవ్వాడనీ, గొప్పవాడవుతాడనీ చెప్పింది.

నానక్ చిన్నప్పటి నుండీ స్వతంత్రమైన వ్యక్తిత్వం కలవాడు. ఆధ్యాత్మిక ధోరణి పసిప్రాయం నుండే అలవడింది. దానితోపాటు తర్కం కూడ.

నానక్ తండ్రి అతణ్ణి పశుపాలనలో పెట్టాడు. కాని పశువులను వాటి మానాన వదిలివేసి మర్రిచెట్టు క్రింద కూర్చొని భగవద్ధ్యానం చేసేవాడు. పశువులు పక్కవాడి చేనిలో దూరేవి.

ఉపనయనం వయస్సు వచ్చింది. ఉపనయన మహోత్సవంలో నానక్ జంధ్యం ధరించడానికి ఒప్పుకోలేదు. నేను ధరించే జంధ్యం వేరు అన్నాడు. దానికి కరుణయే దూది, సంతుష్టి దారం, జితేంద్రియత్వం గ్రంధి, సత్యంపురి – ఇటువంటిదే అత్మకు నిజమైన జంధ్యం. నశించే శరీరానికివేసే నూలుపోగు వల్ల లాభంలేదు. పువ్వు పుట్టగానే పరిమళించినట్టు నానక్ సంస్కరణోద్యమం బాల్యంలోనే మొదలైంది.

---

12 B. V. Keskar, Forword to second Edition GURU NANAK - Gopal Singh. National biography series, National Book Trust India, New Delhi, 1967.

13 కాని ఎందుకో గురునానక్ జయంతిని కార్తీక పున్నమి (నవంబర్) నాడు చేస్తారు.

పెండ్లి చేస్తే పిచ్చి కుదురుతుందని సులాఖని అనే కన్యనిచ్చి వివాహం చేశారు. ఇద్దరు కొడుకుల తండ్రైనాడు నానక్. కాని ఫలితం లేకపోయింది.

తండ్రి నానక్‌ని వ్యాపారంలో పెట్టి లాభసాటి వ్యాపారం చెయ్యమని ఉపదేశించాడు. డబ్బంతా పేదలకు దానంచేసి మొదటికే మోసం తెచ్చాడు నానక్. తండ్రి మందలిస్తే ఆర్తులను ఆదుకోవడం వల్ల వచ్చే పుణ్యంకన్నా గొప్పలాభం ఏముంది? అని సమాధానం చెప్పాడు.

తండ్రి వ్యవసాయంలో పెట్టాడు. కాని అది కూడ నిలువలేదు. శరీరమే పొలంగా, ఆత్మయే హలంగా మరో విచిత్ర వ్యవసాయం మొదలుపెట్టాడు నానక్.

ఇంటివైపు దృష్టి మరల్చడానికి ఎందరో ప్రయత్నించారు. తండ్రి బాధపడ్డాడు. తల్లి బతిమిలాడింది. ఊరి పెద్దమనుష్యులు నచ్చచెప్పారు. నానక్ మారలేదు. 'నేను మనుష్యులను రక్షించాలి. అజ్ఞాన జ్వాలల్లో మసికాకముందే కాపాడాలి' అన్నాడు. మతి చెడిందేమోనని వైద్యుణ్ణి పిలిపించారు. వైద్యుడు వచ్చి నానక్ నాడిని పరీక్షించాడు. నానక్ చిరునవ్వు నవ్వి, 'ముందు నీ నాడిని పట్టుకో, నీ గురించి తెలుసుకో' అన్నాడు.

ఈవిధంగా నానక్ గృహస్థ జీవితాన్ని వదిలేసి దేశంమీద పడ్డాడు. అతడు ఉత్తర భారతదేశమంతా పర్యటించాడు. ఆసియాలోని కొన్ని దేశాలకు కూడా వెళ్ళివచ్చాడు. హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా మానవతా సందేశం వినిపించాడు. వర్ణవ్యవస్థ, అస్పృశ్యతల్లో అతనికి నమ్మకం లేదు. "లంగరు"లనే వాటిని స్థాపించి, నానా జాతి సహపంక్తి భోజనం పెట్టించాడు. అతని దృష్టిలో దేవుడొక్కడే. మానవుడొక్కడే (అంటే – మానవులంతా సమానులే). మోక్ష సాధనకు సన్యాసమే సాధనం అనే తన కాలంలోని సన్యాసుల వాదనల నితడు అంగీకరించలేదు. మానవుడు కష్టించి పనిచేయాలనీ, ప్రాపంచిక బంధాలను తెంకోనవసరం లేదనీ, సంసారం ద్వారా దేవుణ్ణే పొందవచ్చునని బోధించాడు. ఇటువంటి బోధనలే కొన్ని ప్రత్యేకతలను సంతరించుకొని ఆధునిక సిక్కుమతంగా రూపుదిద్దుకున్నాయి. లక్షలాదిమంది ప్రజలు నానక్ పంథాను అనుసరించారు.

నానక్ తన రచనలన్నీ ఉత్తర భారతదేశంలో సామాన్య ప్రజల భాషలో చేశాడు. దానిని **"సాధు-భాష"** అంటారు. ఉత్తర దేశంలోని ప్రజలందరికీ ఇది అర్థమౌతుంది.

ఆధ్యాత్మిక సంస్కరణ పూరిత భావాలతో ఉన్న నానక్ రచనల ఇంగ్లీషు అనువాదాలు కొన్ని ఈ కింద ఉదహరిస్తున్నాను: (అనువాదాలు బి. వి. కేస్కర్).

ON GOD:

Blessed is the township of the body in which abide the five great ones - truth, compassion, contentment, discrimination, righteousness - and over them rules the One Detached, wrapped in absolute trance.

(Maru. M.I.)

THE GURU:

The True Guru is one who uniteth one with all. (Sri Rag. M.I.)

GOOD AND EVIL:

Where the deeds are good, there is perfect mind too.
(Sri Rag. M.I. 3:30)

THE PRACTICE OF THE WAY:

We know the Truth if we abide at the pilgrim-station of the self, and as in the Guru's will, so abide (Ibid).

The Yoga's way is of knowledge, of the Brahmins the way is of Vedas, of the Kshatriyas the way is of heroism, of the Sudras of the service of others. The way of ways, however, is the way of the Word. He who knows its mystery, of him Nanak is a slave. Yea, he himself is the manifestation of the immaculate God. (Asa. M.I. Uar Shloka M. 2)

FORMS AND RITUALS:

They read the holy books, perform prayers..... And they worship stocks and stones and then, like the herons, enter into a pseudotrance. In their mouth is falsehood, though their body be decked with piety, and the three lines (of Gayatri) they recite three times a day. Round their necks is a rosary, and on their foreheads the saffron - mark and the unstitched cloth upon their loins, and a cover on their heads. But if they knew the nature of their God, they would know these rituals to be false. (Ibid).

PILGRIMAGES:

Thou goest to bathe at the pilgrim - stations with an evil mind and the body of a thief. So while the one part is washed, the other parts are sullied twice..... (Shloka M.I. Rag. Suchi, Var M. 3)

నానక్ భావాలు అనేక సందర్భాలలో వేమన్నతో సామ్యం వహించినప్పటికీ నానక్‌కు కవిగాగాక మత ప్రవక్తగానే ప్రసిద్ధి వచ్చింది.

6. సర్వజ్ఞుడు

వేమన్నకు దాదాపు ప్రతిబింబ మనదగిన కన్నడకవి సర్వజ్ఞుడు. వేమన, సర్వజ్ఞులను గూర్చి ప్రొఫెసర్ కె. సుబ్బరామప్పగారు ఈ కింది విషయాలు వెల్లడించారు:

"మైసూరు రాష్ట్రమున అన్ని విధాలా వేమనను పోలిన సర్వజ్ఞుడను ప్రజాకవి ఉండినాడు. ఈ త్రిపదులు వేమన ఆటవెలదులవలె జనాదరణ పొంది బహుళ ప్రచారములో ఉన్నవి. ఇంచుమించు వీరిరువురును సమకాలీనులే అని విమర్శకుల భావన. దేశాటనలో ఇరువురు ఒకనెడ కలిసి సంభాషించుకొన్నట్లు 'సర్వజ్ఞ – వేమన సంవాద' అనే చిన్న కన్నడ పుస్తకము ద్వారా తెలియుచున్నది. ఇది పాతకాలపు

ప్రింటు. మైసూరు రాష్ట్రంలో కూడ వేమన పరిచితుడు. వేమన జయంతులు కూడ ధార్వాడ ప్రాంతమున జరిపెదరు."15

రాళ్ళపల్లివారి ఉపన్యాస సప్తకంలో కూడ సర్వజ్ఞునిగూర్చి కూలంకషమైన చిన్న వ్యాసం ఉన్నది. డా॥ గంధం అప్పారావుగారు వేమన, సర్వజ్ఞులను సరిపోలుస్తూ సిద్ధాంత వ్యాసమే వ్రాశారు.16 "సర్వజ్ఞుడు – ప్రజాకవి" అని వారే వ్రాసిన ఒక వ్యాసం వారి పరిశోధనకు చిహ్నంగా నిలిచిపోయింది. వీటి ఆధారంగా కొన్ని విషయాలు చెప్పుకోవచ్చు.

వేమన్నను గూర్చి ఆంధ్ర పరిశోధకులు పడ్డ పాట్లన్నీ సర్వజ్ఞుని కొరకు కన్నడ పండితులు అనుభవించారు. సర్వజ్ఞుని కాలనిర్ణయంలోని చిక్కులు వేమన్న తాతను మించిపోయినవి. సర్వజ్ఞుడు రచించిన "త్రిపది" పద్యాల పారాంతరాలు అసంఖ్యాకం.

సర్వజ్ఞుని జీవిత చరిత్ర కూడ వాడుక కథల పుట్ట. "బసవరసు" అనే ఆరాధ్య బ్రాహ్మణునికీ, అంబలూరు గ్రామంలోని కుమ్మరి వితంతువు "మాశి" అనే స్త్రీకి ఇతడు జన్మించినట్లు ఒక కథ. "సర్వజ్ఞుడు" అనేది అతని అసలు పేరో కాదో తెలియదు, కాని మానవ జీవితానికి సంబంధించిన అసంఖ్యాక విషయాలను గూర్చి రచించడం వలన 'సర్వజ్ఞ' నామధేయం సార్థకం అనిపిస్తుంది.

సర్వజ్ఞుడు రచించిన పద్యాలన్నీ 'త్రిపది' అనే ఛందస్సులో సాగినవి. దీనికి సంగీతానుగుణమైన లయగతి ఎక్కువ. కాబట్టి దీనిని పద్యం అనడం కన్న పాట అనడమే మేలు అని రాళ్ళపల్లి వ్రాశారు. సర్వజ్ఞుడు కూడ ప్రతి పద్యంలో స్వీయ సంబోధనం చేశాడు. పద్యం మూడవ పాదం చివర 'సర్వజ్ఞ' అనే మకుటం ఉంటుంది.

సర్వజ్ఞుడు బసవేశ్వరుడు ప్రతిపాదించిన వీరశైవ మతానికి చెందినవాడు. ఇతడు ఎంతటి దృఢమైన శైవుడంటే – శివపక్షపాతంతో ఇతర దేవతలను అనాదరించగలిగినంత!

వేమన్న మతం ఇతమిత్థంగా నిర్ణయించడం కష్టం. అసలు వేమన్న ఒక మతం పిడికిలిలో ఇమిడినవాడు కాదనీ వెనుక చర్చించాను. వేమన్న శైవులను మెచ్చుకున్న పద్యాలూ, వారిని అపహసించే పద్యాలూ రెండూ లభిస్తున్నాయి. కాబట్టి స్థూల దృష్టికి వేమన్న భావాల్లోని వైరుధ్యాలపరిస్థితి సర్వజ్ఞునిలో కనిపించదు.

వేమన్నవలె సర్వజ్ఞుడు కూడా భావావేశపరుడే. వేమన్నకు కాబట్టని విషయం లేదు. అమానుషమనుకున్న దానిమీద శివమెత్తుతాడు. వెనుకముందులు చూడడు. అతని ధోరణి ఫలానాలక్ష్యం మీద బాంబు విసరడం. అది పేలి, చుట్టూ ఉన్న వ్యక్తులకు వాటి పెంకులు గుచ్చుకుంటే వారి బాధ్యత వేమనకు లేదు.

సర్వజ్ఞుని ఆవేశం అన్నివేళలా లౌకికపు సరిహద్దులు దాటింది కాదు. అవసరాన్ని బట్టి ఎత్తుగడను కొంత మార్చుకునే గడుసుతనం సర్వజ్ఞునికున్నది. ముందు వెనుకలు చూసుకొని కొంత రాజీపడగలిగిన నేర్పు తీర్పులు సర్వజ్ఞునికున్నవి. మానవుడు దంతాల మధ్య నాలుకవలె జాగ్రత్తగా మెలగాలని బోధించాడు:

---

15 ప్రొఫెసర్ కె. సుబ్బరామప్ప: చేబ్రోలు చిన్నయ బ్రహ్మకవి రచించిన 'విశ్వదాభిరామం'నకు పంపించిన పండితాభిప్రాయమిది – 1973.

16 ప్రజాకవులు (Great Poets of the People) University of Madras, Madras - 5, 1974.

దంత పంక్తియు నడువె ఎంతిప్పుదు జిప్పా
నెలవన్ను ముగిలన్ను పోలి వరుంచెందరన
పోలివరు పోలివరెన పేకు
మూర్ఖులి కలపా బెడెంద సర్వజ్ఞ.

(ఈ భూమినీ, ఆకాశాన్నీ కలిపి కుట్టగలిగినవారు ఉన్నారని అంటే 'కుట్టగలరు కుట్టగలరు' అనాలి. మూర్ఖులతో కలవాం వద్దు.)

సర్వజ్ఞుని గృహస్థ జీవితం సంతృప్తికరమైన దనిపిస్తుంది. తన పద్యాల్లో ప్రశాంతమైన గార్హస్థ్యాన్ని వాంఛించాడు. వెచ్చని ఇల్లు, వెచ్చాలకు ధనం, రెండెడ్లు, ఐదుగురు కొడుకులు, ఎప్పుడూ పాలిచ్చే ఆవు, పనిచేసే కోడంద్రు, ఒక ముసలి అవ్వ, మనసెరిగి వర్తించే గుణవతియైన భార్య – ఇదీ సుఖమయ జీవితానికి సర్వజ్ఞుని నిర్వచనం. "ఇవన్నీ ఉంటే స్వర్గానికి నిప్పంటిస్తాడు సర్వజ్ఞుడు" (స్వర్గక్కెకిచ్చు పొచ్చెంద సర్వజ్ఞ) అని అనజాలినవాడు.

వేమన్న కూడ దాదాపు ఇటువంటి జీవితాన్ని కోరుకున్నాడు:

"సుగుణవంతురాలు సుదతియై యుండిన
బుద్ధిమంతులగుచు పుత్రులొప్ప
స్వర్గమేటికయ్య సంసారి కింకను?"

కాని వేమన్న జీవితంలో శాంతి ఒక కలగానే మిగిలిపోయింది. వ్యక్తిగత జీవితంలోని తీవ్రమైన అసంతృప్తి, సంఘజీవితంలోని అవకతవకలూ వేమన్నను అనవసరమైన తపన కలవానిగా, నిరంతర అన్వేషిగా తయారుచేశాయి.

సాంసారిక జీవితంలో కొంత వరకు సుఖశాంతులు పొంది, స్వభావతః కొంత లౌకికం కలిగిన సర్వజ్ఞుని అన్వేషణ కొన్ని పద్యాలలోనే ఆగిపోయినట్టు కనిపిస్తుంది. సర్వజ్ఞుడు అద్వైతానుభూతి పొందిన దాఖలాలేవీ కనిపించడం లేదని రాళ్ళపల్లివారు వ్రాశారు.

అద్వైత కోడాది యుద్దుదను పోగాడి
ఉద్దనే మరద తుదిగేరి, కైజారి
బిద్దు సత్తంతె సర్వజ్ఞ.

(అద్వైతం కొరకు తిరగడం ఉన్నది పోగొట్టుకోవడమే – పాడవైన మాను చివరికెక్కి చేయిజారి పడి చచ్చినట్టు.)

వేమన అద్వైతానుభూతిని గూర్చిన అనేక పద్యాలు రచించాడు.

సర్వజ్ఞుడు జ్ఞానభక్తిని బోధించాడు. జ్ఞానభక్తే మోక్ష సాధనమని నమ్మి, దానికి అడ్డువచ్చే మూఢ నమ్మకాలను ఖండించాడు. వేమన్న చేతిలో వలెనే హేతువాదం ఈయన చేతిలో కొత్త పదునులు తేరినది.

కులభేదాల నితడు వేమనంత తీవ్రంగా ఖండించాడు:

నడెవు దొందె భూమి కుడివు దొందె నీరు
నుడువగ్ని మొందె తిరలు
కులగోత్ర నడువె యత్తణదు సర్వజ్ఞ.

(మనుష్యులందరూ ఒకే భూమి మీద నడుస్తూ, ఒకే నీరు తాగుతూ చివరకు ఒకే నిప్పులో కాలి నశిస్తుంటే ఇక కుల గోత్రాల గొప్ప ఎక్కడిది?)

అవయువ గళెల్లరిగె సమవాగి యిరు తిరలు
భవి భక్త, శ్వపచ శూద్ర వివరింతెంబ
కవన వెత్తణదు సర్వజ్ఞ.

(మానవులందరికీ అవయవాలన్నీ సమానంగా ఉన్నాయికదా! ఇక ఇతడు భవి, ఇతడు భక్తుడు, ఇతడు శ్వపచుడు, అతడు శూద్రుడు అనే భేదమెక్కడినుండి వచ్చింది?)

జాతిహీనన మనెయ జ్యోతి తా హీనవె?
జాతి విజాతి యెన బేడ
దేవ నొలి దాతనె జాత సర్వజ్ఞ

(జాతి హీనునింట వెలిగే జ్యోతి హీనమవుతుందా? జాతి, విజాతి అని అనరాదు. దేవునికి ప్రియమైనవానిదే ఉత్తమ జాతి.)

వేశ్యలను గూర్చి సర్వజ్ఞుడు అనేక పద్యాలు చెప్పాడు. స్త్రీవశీకరణం గురించిన పద్ధతులు కూడ చెప్పాడు. వేశ్యలకు డబ్బు యెగకొట్టి దగా చేసేవాడే జాణ అనేంతవరకు వెళ్ళాడు.

వేమన్న కూడ ఒక దశలో వేశ్యాలంపటములో చిక్కినవాడే. అది అతడు వేశ్యలను తిట్టిన పద్యాల వలన తెలిసిందే కాని వేశ్యావృత్తిని మెచ్చుకొంటూ వేమన చెప్పిన పద్యమొక్కటి కూడ కానరాదు. ఉత్తరోత్తరా వ్యభిచారాన్ని అతడు తీవ్రంగా ఖండించాడు కూడ.

సర్వజ్ఞుడు తన కాలంలో రాజులను మంత్రులను ఆశ్రయించి, వారికి అనుగుణంగా మెలిగినవాడు. స్వామికార్యం కోసం చచ్చి తీరాలి అనే విశ్వాసం కలవాడు. వేమన్న ఈ ప్రవృత్తికి వ్యతిరేకి. 'రాచమూక నమ్మరాదురన్న' అన్న నిర్ణయానికి తొలిరోజుల్లోనే వచ్చినవాడు.

దేవుని యొక్క ఉనికిని గూర్చి సర్వజ్ఞుడు చెప్పిన విధానం పరమ రమణీయంగా ఉంది.

సణ్ణనెయ మళలొళగె నుణ్ణనెయ శిలెయొళగె
లణ్ణిసి బరెద పరదొళగె, ఇరువాత
తన్నల్లి యిరనె సర్వజ్ఞ.

(సన్నని ఇసుకలో, నున్నని రాతిలో, రంగుల పటంలో ఉండగలిగినవాడు, నీలో నాలో మాత్రం ఉండలేడా?)

వేమన్నకు లేని బహు శాస్త్రజ్ఞానం సర్వజ్ఞునిలో కన్పిస్తున్నది.

వ్యక్తీకరణలో వేమన పద్యాలకున్నంత ధారణానుకూల శిల్పం సర్వజ్ఞుని పద్యాలకూ ఉంది. జనసామాన్యం మాట్లాడుకునే సరళమైన భాష, సాఫీగా సాగిపోయే నడక, అందరికి అనుభవంలో ఉన్న పోలికలు, దాపరికం లేని సూటిదనం – ఇవన్నీ సర్వజ్ఞుని పద్యాల్లో ఉన్నాయి.

7. పోతులూరి వీరబ్రహ్మం

ఏదైనా విపరీతం జరిగినప్పుడు "కాలం మారింది - బ్రహ్మంగారు ఏనాడో చెప్పారు" అని తెలుగునాట పెద్దవాళ్ళు స్వంతంగా అనుకోవడమో, ప్రకాశంగా అనడమో కద్దు. ఇప్పటికీ అంధ్రదేశమంతటా బ్రహ్మంగారి కాలజ్ఞాన తత్త్వాలు పాడి పైసలు సంపాదించుకునే చిచ్చగాళ్ళను చూస్తుంటాము.

బ్రహ్మంగారిని వేమన్నతో పోల్చడానికి కాలజ్ఞానతత్త్వం కారణం కారు. వీరబ్రహ్మం వేమన వలనే అచలతత్త్వాన్ని ప్రబోధించాడని రాళ్ళపల్లివారు వ్రాశారు.[17] అయితే వీరబ్రహ్మానికి లోకంలో కలిగిన ప్రసిద్ధి కాలజ్ఞాన సంబంధంగానే కనిపిస్తుంది.

వీరబ్రహ్మం కాలాన్ని గురించి కూడ వేరువేరు అభిప్రాయాలు ఉన్నప్పటికీ 17 వ శతాబ్దం మధ్య భాగంలో జీవించినవాడని రాళ్ళపల్లివారు తేల్చారు. అంటే ఇంచుమించు వేమన కాలంవాడే వీరబ్రహ్మం. ఒకే కాలం వారయినప్పటికీ ఇద్దరూ ఒకరినొకరు కలుసుకున్నారా? వేమనకు వీరబ్రహ్మం శిష్యుడా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగిన సాధనాలు వారిద్దరి రచనల్లోనూ, చరిత్రలోనూ కానరావు.

వీరబ్రహ్మం జీవితచరిత్రను గూర్చి అనేక గ్రంధాలు వెలిశాయి. వాటిలో ఎన్. వి. గోపాల్ అండ్ కో వారు ప్రకటించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి జీవిత చరిత్ర ఒకటి.[18] వేమన్నను గూర్చి ఉన్న విధంగానే అనేకమైన వాడుక కధలు ఇందులో ఉన్నాయి. ఆయనను గురించి వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి:

వీరబ్రహ్మం కమసాలి కులంలో పుట్టాడు. నందికొండ గ్రామ వాస్తవ్యులైన యనమరల వీరభోజాచార్యులు, వీరపాపమాంబ అనే పుణ్యదంపతులకు దత్తపుత్రుడు. బాల్యంలో కర్నూలు జిల్లాలోని బనగానపల్లెలో గరిమరెడ్డి అచ్చమ్మగారి పశువులను మేపుతుండేవాడు. అప్పుడే ఆయన అనేక మహిమలను చూపాడు. తాను మేపుతున్న పశువుల చుట్టూ ఒక గిరి గీయగా అవి ఆ పరిధిలోనే గడ్డిమేస్తూ ఉండేవి. క్రూరమృగాలేవీ ఆ గిరి దాటి వచ్చేవి కావు. ఆ సమయంలో తాను అరణ్యంలోని ఒక గుహలో కూర్చొని తాళపత్రాలపైన కాలజ్ఞాన తత్త్వాలు వ్రాసుకునేవాడు. ఒకనాటికి అచ్చమ్మగారు అతని మహిమలను గూర్చి తెలిసికొని, శరణువేడి అతనికి శిష్యురాలైనది.

అంతేకాక ఆయన ఆ గ్రామంలో ఒక చచ్చిన ఆవును, మరణించిన మనిషిని బ్రతికించాడు. మరోసారి పోలేరమ్మ జాతరకు ఊరి పెద్దలు చందాలిమ్మని అడగగా, అప్పుడు తన దగ్గర ధనం లేదని తర్వాత ఇస్తానన్నాడు. ఊరిపెద్దలు ఊరుకోక రచ్చచేయగా అతడు గుడికెదురుగా తిన్నెపై కూర్చొని చుట్ట ముట్టించుకోవడానికి నిప్పు తెమ్మని పోలేరమ్మను అడిగాడు. వారందరి ఎదుట పోలేరమ్మ ఒక బాలిక రూపం

---

17 వేమన పేజీ. 132.

18 ఇంతేకాక, తాడికొండ రాఘవాచార్యులుగారు 'వీరబ్రహ్మం గారి జీవిత చరిత్ర'ను, జవంగుల వాగభూషణదాసుగారు 'వీరమహేంద్ర స్వాముల చరిత్ర'ను, జక్కుల స్వామినాధయ్య 'బ్రహ్మంగారి జీవిత చరిత్ర'ను వ్రాశారని శ్రీ బాలాంత్రపు రజనీ కాంతారావు 'అంధ్ర వాగ్గేయకార చరిత్రము'లో పేర్కొన్నారు. నేమ వాటిని చూడలేకపోయాను.

రంచి వచ్చి వీరబ్రహ్మం చుట్టకు నిప్పంటించింది. పెద్ద వానలో నిలబడి తడియకుండా వచ్చాడు.

మహిమల సంగతి ఎట్లున్నా విశ్వబ్రాహ్మణ కులంలో పుట్టిన వీరబ్రహ్మం పశువులను కాసేవాడనీ, రాయలసీమ జిల్లాల్లో పర్యటించి సామాన్య ప్రజానీకానికి తత్త్వబోధ చేశాడని చెప్పుకోవచ్చు.

వీరబ్రహ్మం పశుపాలనను గూర్చి పేర్కొంటూ తూమాటి దోణప్పగారు 'వేమన–వీరబ్రహ్మేంద్రుల తాత్త్విక ధోరణులు' అనే వ్యాసంలో ఒక సామాన్య పరిశీలనను ప్రకటించారు:

"ప్రపంచంలోని మత ప్రవక్తలూ సంస్కర్తలూ చాలామంది పశుపాలక వర్గంనించి వచ్చినట్లుగా కనిపిస్తారు. గీతాచార్యుడు ఆలకాపరి, ఏసుక్రీస్తు గొడ్ల కాపరి కొడుకు; గొడ్ల చావడిలో పుట్టినవాడు. జోరస్టర్ మత స్థాపకుడైన జోరాస్టర్ కూడ ఒంటెలకాపరి. వేమన, వీరబ్రహ్మేంద్రులు కూడ ఒకనాడు గొడ్ల కాపరులే. ఈ పసుల కాపరులు గొర్రెదాటు మూర్ఖజనుల కాపుదల కోసం ప్రయత్నించినట్లు కన్పిస్తుంది."[19]

వీరబ్రహ్మం తన ఆశ్రమంలో శైవ, వైష్ణవ దేవతాభేదాలను, హిందూ, మహమ్మదీయ మతభేదాలను, కులభేదాలను పాటించలేదు. బ్రాహ్మణులు మొదలు చండాలుర వరకు అన్ని కులాలవారు, అయనకు శిష్యులైనారు. మహమ్మదీయుడైన దూదేకుల సిద్దయ్య అయనకు ప్రియశిష్యుడు. బ్రహ్మంగారు బోధించిన తత్త్వానికి మూలకారణాలను గూర్చి ఏటుకూరి బలరామమూర్తిగారు ఈవిధంగా అభిప్రాయపడ్డారు:

".....పోతులూరి వీరబ్రహ్మం అను ఒక తత్త్వజ్ఞాని బయలుదేరాడు. కలికాలం వచ్చిందని, లోకం అంతా చెడిపోయిందని, అయితే ఎప్పుడో మంచిరోజులు వస్తాయని కర్మవాదాన్ని ప్రచారం చేశాడు. ఈయన కంసాలి. ఈయన శిష్యులలో ఎక్కువమంది చేనేతవారు. గృహ పరిశ్రమలు విచ్చిన్నం గావటంతో మొట్టమొదట ఏ కులాలు దెబ్బతిన్నవో ఆ కులాలలో నుండి ఈ నిరాశాపూరిత తాత్త్విక ప్రచారం బయలుదేరడం గమనార్హం."[20]

వీరబ్రహ్మం కూడ సంసారమోగాన్నే బోధించాడు. కందిమల్లయ్యపురంలో గోవిందమ్మ అనే కన్యను పరిణయమాడి గృహస్థాశ్రమాన్ని నిర్వహించాడు. సన్యాసులకే కాని సంసారులకు మోక్షములభ్యమనే అంధవిశ్వాసాన్ని వమ్ము చేశాడు వీరబ్రహ్మం.

సమకాలికులు కాబట్టి వేమన – వీరబ్రహ్మేంద్రుల తత్త్వాలకు చారిత్రక నేపథ్య మొకటే. వేమన దృష్టి ప్రత్యేకంగా పడనిదీ, బ్రహ్మంగారు కృషి చేసినదీ అయిన విషయమొకటుంది – అది హిందూ మహమ్మదీయ మత సామరస్యం. అతని ప్రియశిష్యుడు దూదేకుల సిద్దయ్య అని చెప్పుకున్నాం. అతనికి బ్రహ్మం ఉపనిషత్తులూ,

19 వేమన – వీరబ్రహ్మేంద్రుల తాత్త్విక ధోరణులు – ప్రొఫెసర్ తూమాటి దోణప్ప, డాక్టర్ సి.ఆర్. రెడ్డి కళాశాల సిల్వర్ జూబ్లీ సావనీర్, 1977.

20 ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర – పేజీ 213

యోగతత్త్వ రహస్యాలూ నేర్పాడట కడప, కర్నూలు, సిద్ధవటం మొదలగు ప్రదేశాలను సందర్శించి తత్వాలకులైన నవాబులకు మత సామరస్యమును బోధించి, తన మహిమలు చూపి వారిని తమ శిష్యులుగా చేసుకొని మత సమైక్యానికి పునాదులు వేశాడట.21

అచల మతం

యోగానికి సంబంధించిన పద్యాలు వేమన్నలో కనిపిస్తున్నాయి. హఠయోగం, రాజ యోగం మున్నగు వాటిని గూర్చిన పద్యాలు ప్రశంసించేవీ, ఖండించేవీ దొరుకుతున్నాయి. వేమన్న హఠయోగుల గుంపులతో తిరిగి ఉంటాడనీ, యోగసాధన చేసి ఉంటాడనీ అనంతకృష్ణ శర్మగారు వ్రాశారు. యోగసమాధి ద్వారా కైవల్యావస్థను పొందడాన్ని సూచించిన వేమన పద్యాలున్నాయి. ఈ యోగమతానికి మన దేశంలో అచలమతమనే పేరు కూడ వ్యవహారంలో ఉన్నదని రాళ్ళపల్లివారు వ్రాశారు.

కాలజ్ఞాన తత్త్వవేత్తలు, ముఖ్యంగా వారికి శిఖర ప్రాయుడైన వీరబ్రహ్మం, అచలమతాన్ని అనుష్ఠించే విధానాన్ని తేలికైన దేశీయభాషలో తత్త్వాలుగా రచించి సామాన్య ప్రజల పరం చేశారు. సుఖ దుఃఖ సమాన బుద్ధి, ఇంద్రియ నిగ్రహము, అచల సమాధి మొదలైన వాటిని అభ్యసించమని వారు ప్రబోధించారు.

బ్రహ్మంగారి తత్త్వాలు జాతరల్లో, సంతల్లో, రైలు పెట్టెల్లో బిచ్చగాళ్ళు, బైరాగులనోట వెలువడుతూ ఉంటాయి. వీటిని పాడుతూ కొందరు బైరాగులు ఏకనాదం (ఏకతారా) మీటుతూ కనిపిస్తారు.

కాలజ్ఞాన తత్త్వాలు ఒక వీరబ్రహ్మమే కాక ఆయన శిష్యుడు సిద్ధయ్య రచించినవీ, ఆయన మునుమరాలు గోవిందమ్మ రచించినవీ కూడ ప్రచారంలో ఉన్నాయి. కాలజ్ఞాన తత్త్వాల పరంపరలోనివారైన మరికొందరి పేర్లు రజనీ కాంతరావు గారు సేకరించి ప్రకటించారు:

"బ్రహ్మంగారి శిష్యులో ప్రశిష్యులో అయిన పూదోట రామన్నగారు, చిత్తూరు నరసింహదాసు, కాలువ కోటయ్య, కోమళ్ళూరి వీరరాఘవులు, తాడిచెర్ల చలమయ్య, తాడిచెర్ల శేషయ్య, నాసరయ్య, నాసరయ్య దయతో అహోబిలదాసు, సున్నపుగుండ రాఘవులు, మహమ్మదు హుసేను, తరిగొండ భ్రమరాంబా నరహరి గార్లూ, బక్కలేటి కంబగిరి, ఘంటయ్య అనువార్లూ రచించిన తత్త్వాలన్నింటినీ చేర్చి, కాలజ్ఞాన తత్త్వాలు అను పేర పరిమి వీరాచార్లు అనే అచల మతావలంబి, తన రచనలతో కూడా చేర్చి, కూర్చినాడు."22

అయితే కాలజ్ఞాన తాత్త్వికులు బోధించినంత స్పష్టంగా వేమన అచలమతాన్ని బోధించలేదు.

సంస్కరణ దృష్టి

వేమన్న వలెనే వీరబ్రహ్మం కూడ సామాన్య ప్రజల అజ్ఞానాన్ని పారదోలి, వారి కళ్ళు విప్పే ప్రయత్నం చేశాడు నాటి కుహనా వేదాంతుల, గురువుల వంచనాశిల్పాన్ని

---

21 దీక్షాన సచ్చిన్మయము – మొదవ సంపుటము, తెలుగు భాషా సమితి.
22 అంధ్రవాగ్గేయకారుల చరిత్రము – పేజీ, 449

బట్టబయలు చేశాడు. ఇద్దరూ కూడ శాస్త్ర గ్రంధాలలోని చిలుకపలుకులను వల్లించక స్వానుభవం నుండి వెడలిన ప్రత్యక్ష వేదాంతాన్ని ప్రజలకు బోధించారు. వీరబ్రహ్మం భక్తిమార్గాన్ని ఆదరించాడు. వేమన్నకూడ భక్తిని పొగడిన పద్యాలు లభిస్తున్నాయి

మతభేదం పాటించని వీరబ్రహ్మం కులభేదాలను మాత్రం సహిస్తాడా? కుల వ్యవస్థను నిర్ద్వంద్వంగా నిరాకరించాడు.

వీరబ్రహ్మం కూడ విగ్రహారాధనను ఖండించి బోధించాడు:

చిల్లర రాళ్ళకు మ్రొక్కుచు ఉంటే
చిత్తము చెడునురా వారే వారే
చిత్తము నందలి చిన్మయజ్యోతిని
చూచుచు నుండుట సరే సరే
వొక్క ప్రొద్దులని యుండుక నుంటే
వానరగ చెడుదువు వారే వారే

వీరబ్రహ్మం గుహలో కూర్చొని తాటాకులపైన వ్రాశాడని వాడుక కధల్లో ఉన్నప్పటికీ ఆయన తత్త్వాలు వ్రాసిన గేయరీతులు వేమన్నవలెనే ఆశుకవిత సంప్రదాయానికి చెందినవి. కొంత శిష్ట వ్యావహారికంలో, చాలా వరకు గ్రామ్యభాషలో రచించబడిన బ్రహ్మంగారి తత్త్వాలకు వేమన పద్యాలకున్నంత ప్రచారం ఉంది.

అయితే ఎన్ని పోలికలున్నప్పటికీ వేమనకున్నంత స్పష్టమైన సంఘదృష్టి వీరబ్రహ్మానికి కానరాదు. వీర బ్రహ్మం చేసిన సాంఘికపరమైన విమర్శలు నిరాశతో కూడుకొన్నవే కాని వాటిలో ప్రతిఘటన శక్తి కనిపించదు. కాలజ్ఞానం వల్లనే బ్రహ్మంగారికి ప్రసిద్ధి కలిగింది. కాలజ్ఞానమంటే ఏమిటో రాళ్ళపల్లివారు వ్యాఖ్యానించారు: **"కాలజ్ఞానమనగా భూతమును భవిష్యత్తుగా చెప్పుట. జరిగిన దానిని జరుగబోవునదిగా చెప్పి తన కాలమును తానే వెనుక కీడ్చుకొనుట."**[23]

అయితే ఈ వేదాంతం ప్రజలకు ధైర్యోత్సాదకంగా ఉండేదని రజనీకాంతారావు వ్రాస్తున్నారు:

"కలియుగంలో జరుగబోవు వర్ణ సంకరం, పర పరిపాలనం, పరిపాలకుల నిరంకుశత్వంలో అమాయకుల కడగళ్ళు - ఈ విధంగా దుష్టాత్ముల పాడుకృత్యములూ ..... దారిద్ర్య, క్షామ, భూకంప, ప్రజావిప్లవాది దురాకృత ప్రకృతి వైపరీత్యములు జరిగి, తుదకు భూమి నుద్ధరించే అవతారమూర్తిగా వీరభోగ వసంతరాయలను ధర్మాత్ముడవతరించి రామరాజ్యమును స్థాపిస్తాడని వీరబ్రహ్మంగారు బోధిస్తూ వుండేవారు. నిత్యమూ మహమ్మదీయ దండయాత్రలలోను, పరస్పర మత వైషమ్యములలోను కష్టనిష్ఠురముల పాలయి, భయ ప్రకంపితులై శంకాకులిత జీవులై యుండిన అనాటి సామాన్య ప్రజానీకానికి యీ కాలజ్ఞాన బోధ ఆశాజనకంగా, ధైర్యోత్సాదకంగా ఉండేది. గ్రామ గ్రామాలలో బ్రహ్మంగారికి పెద్ద శిష్య పరివారం పెరిగింది."[24]

---

23 వేమన – పేజీ 132.

24 ఆంధ్రవాగ్గేయకారుల చరిత్రము – పేజీ 453.

'ఆశాజనకంగా' అని రజనీకాంతారావు అంటున్నారు కాని బ్రహ్మం గారి కాలజ్ఞానంలో ఆశావాదం ఉందా అనేది అనుమానమే. రాజకీయంగా, సాంఘికంగా, మతపరంగా వస్తూన్న అనేక పరిణామాలను చూసి నిరుత్తరులై నిల్చుండిన సామాన్య ప్రజలకు భవిష్యత్తును మరింత విపరీతంగా, భయంకరంగా చూపించాడు. ఎట్టఎదుట ప్రబలిపోతున్న కురీతులకు వ్యతిరేకంగా వారిని సమాయత్తం చేయకుండా **"అదంతా కాలమహిమ, ముందు ముందింకా మరింత పాడుకాలముంది"** అని జ్యోతిషం చెప్పాడు. బ్రహ్మంగారు చెప్పిన జోశ్యానికి లోకంలో దృష్టాంతాలు కనిపించి బ్రహ్మంగారు చెప్పింది నిజమనే నమ్మకం కలిగింది. నైరాశ్యంలో ఉన్నవానికి లోక నైరాశ్యాన్ని చూపి వాడికి తాత్కాలిక ఉపశాంతి కలిగించడమే కాలజ్ఞానం చేయగలిగింది. లోక నిరాశలో తన నిరాశను దర్శించుకొని తృప్తిపడిన మానవుని ప్రతిఘటనశక్తిని జోలపాట పాడి నిద్రలోకి జార్చింది బ్రహ్మంగారి తత్త్వం.

వేమన్న జీవితంలో నిరాశ లేదు. వేమన్న తన సమకాలీన పరిస్థితులను ఎదుర్కొన్నాడు. శైశిర నిస్తబ్దతను పారదోలేందుకు పద్యాలనెగళ్ళతో చలిమంటలు వేశాడు.

కొన్ని ప్రసిద్ధికెక్కిన బ్రహ్మంగారి తత్త్వాలను ఈ క్రింద ఉదాహరిస్తున్నాను:

చెప్పలేదంటనగ బోయ్యేరు. (అనకబోయ్యేరు కాదు)
నరులార గురుని
చేరి మొక్కితే బ్రతుక నేర్చేరు ॥చె॥

చెప్పలేదంటనక పోయ్యేరు
తప్పదిదుగో గురుని వాక్యము
తప్ప దోవను పోవు వారల
చప్పరించి మ్రింగే శక్తులు ॥చె॥

మొప్పెతనమున మోసపోయ్యేరు
అదిగాక కొందరు
గొప్పతనమున గోసుమీరేరు ॥చె॥

ఱప్పడప్ప డనగరాదు
ఎప్పుడో ఏ వేళనో మరి
గుప్ప గుప్పన దాటేరి
యేడు గుఱ్ఱపడుగులు వీరు పడును ॥చె॥

....
....
జోకలోడుత తల్లి పిల్లలు
జోడు బాసి యడవులందు
కాకి శోకము జేసి ప్రజలు
కాయ గసురుల నమిలి చత్తురు ॥చె॥

ఆకాశము ఎర్ర నౌను
ఆరుమతము లొక్కటౌను
లోకమందు జనులు అందరు
నీరు నిప్పైన మునిగిపోదురు //చె//

....
....
కీడు లైనను కూడనందురు
ఒన గూడినప్పుడు
యేడ జూచిన వాడు కొందరు
వేడుకతో పోతులూరి
వీర భోగ వసంత రాయలు
యేడు దీవులు యేకచక్రము
నేలును బ్రహ్మాండమంత //చె//

8. ఏగంటి లక్ష్మప్ప

వీరబ్రహ్మంగారి తత్త్వాలతో పాటు ఏగంటి వారి తత్త్వాలూ, దూదేకుల సిద్దప్ప గారి తత్త్వాలుకూడ ప్రజల నోళ్ళకెక్కాయి. వీటిలో ఎవరివి ఏవి అన్నంత కలివిడిగా ఇవి ప్రసిద్ధికెక్కాయి. వీరబ్రహ్మంగారి తత్త్వాలు అచ్చువేసేవారు లక్ష్మప్ప తత్త్వాలను పక్కనే చేర్చి ప్రకటించడం కనిపిస్తుంది. అద్వైతాన్ని బోధించే పాటలు "ఏగంటి వారి వచనాలు" అనే పేరుతో మద్రాసు ప్రాచ్యలిఖిత గ్రంధాలయంలో ఉన్నాయనీ, శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు తమకు చూపారనీ రాళ్ళపల్లివారు వ్రాశారు.[25]

బ్రహ్మంగారి పాటలు పాడే వారందరికీ లక్ష్మయ్యగారి పదాలు కూడా వస్తాయి. పల్లెటూరి జనసామాన్యంలో వీటికి చాలా వ్యాప్తి ఉన్నది. పద్యాలు చేయలేని పనిని పాటలు చేస్తాయని వీటికున్న ప్రచారాన్నిబట్టి తెలుస్తుంది. గంభీరమైన తాత్త్విక భావాలను అరటిపండు వొలిచి పెట్టినట్లుగా, అలతి అలతి పదాలతో, ప్రజాసామాన్యపు యాసతో రచించడం వీటి ప్రత్యేకత, ఏగంటివారి తత్త్వాలు కొన్నింటిని ఈ కింద చూడవచ్చు:[26]

ఇల్లు వాకిలి నాది యిల్లాలు నాదనుచు
యేల భ్రమసితయ్య మనసా!
కాలుని వలలోను కానకను జిక్కితిని
కడతేరుటే త్రోవ మనసా!
తనయులు చుట్టాలు తనవారలని నమ్మి
తలపోయకే వెర్రి మనసా!
తనువు విడచి వెళ్ళే సమయంబు లోపల
తనవెంట రారెవరు మనసా!

25 పేమన – పేజీ 134.
26 కాలజ్ఞాన తత్త్వములు – ఎన్. వి. గోపాల్ అండ్ కో, మద్రాసు–1, 1978.

ఆరు మూడేట తేరి ఆపస్తేజము గని
మేటి స్థానములోను మేటి స్థానమునందు
సూటి తప్పక చూడు మనసా!
.....
.....
అంటి అంటని పండు ఆరింట వెలుగుచు
నింటిలో నున్నదే మనసా
ఒంటిగా యోగంటి దానుని మదిలోన
జంట బాయక వుండు మనసా!

ఏగంటివారి పేరుతో కొన్ని ఏలలు కూడ కనిపిస్తున్నాయి. ఇవి ప్రతీకాత్మకాలు:

1. సూర్య సోమా వహ్ని నడుమా
శౌర్య మానె చిలుకా గంటి
సూర్య దేష్టి కాయుచుండగా
యోగంటి లింగా
చూడ చూడ యాశ్చర్య మాయెగ
కంటి నిండా చూడ చూడ
గంటి యుదయగిరి మీదను
పాము చేసే సంజ్ఞ తెలిసితే
యోగంటి లింగా
సారమైన పుట్ట చేరును ॥సూ॥
....
....

2. సన్నంపు దిడ్డి వాకిట
పున్నమ వెన్నెల బైటా
కిన్నరాల నాదమింటిరా
ఓ వినగా వినగ వింతలాయెరా ॥స॥
ఎర్రమాను ఒడ్డు క్రిందెని
మీది ఊడాలున్నవి
ఊడ యూడలెంచి చూచితే
ఓ యుగము జగములందె యున్నవి ॥స॥
నల్లగుంట నట్ట నడుమా
తెల్ల దామర పువ్వున్నది
తెల్ల దామర పువ్వులో
ఓ తెలియపరిచే దేవుడున్నాడు
ఆకాశాన గుంటా నిండా
పంట పండె కుప్పకాలీ అప్పదీరును
ఓ దీని భావము నీకే తెలియును ॥స॥

. ...
... .
రొమ్మున గోరలు మంచి
కమ్మ తేనె పెరుగుండ
నమ్మికతో వేట బోతేను
ఓ తుమ్మెద ఝంకారమాయెరా ॥స॥

మరికొన్ని తత్త్వాల తొలి చరణాలు:

1. జీవుడు తనలో దండిగ నుండగ
   తెలియదాయె మానవ పశువునకు
2. గుణమూ కుదురదు ఏమి సేతు శ్రీరామయ్య
   గుణము కుదురదు ఏమి సేతు
3. ఉదరపోషణ కొరకై వేషములన్ని
   ఉదర పోషణ కొరకై
   యెసగి భక్తిని కుందా రాదనుడైన
   పాండు రంగని వేడించ ॥ఉద॥
4. చదివినందుక మోక్ష సాధనం చేయ
   చదువకుండిన ఘనుడు సాధించలేదా

ఏగంటివారిని గూర్చి వివరాలేమీ తెలియవు. కాని ఇతర రచనలన్నీ వీరబ్రహ్మం గారి మార్గంలోనే ఉండడంవల్ల దూదేకుల సిద్ధయ్యవలె ఇతడు కూడ బ్రహ్మంగారి అనేక శిష్యుల్లో ఒకడై ఉండవచ్చు.

కేవలం వేదాంత విషయాలు పాడేటప్పుడు కూడ నాటి చారిత్రక విషయాలు అప్రయత్నంగా చోటు చేసుకున్నట్లు ఈ కింద తత్త్వాన్ని చూస్తే తెలుస్తుంది:

గండుపిల్లి లోకమెల్ల
గారవించి యేల గాను
కొండ యెలుక లొక్క రెండు
కొలువు చేయనూ ॥గం॥
అండ కొలిచి చిలుక లైదు
అరుగు గాచుచుండ గాను
పండు కోతులొక్క రెండు
ప్రహరి దిరిగెనూ ॥గం॥
.....
.....
గుట్టు తేట తెలివి
గురుతు తెలియ సుజ్ఞానులకును
బట్ట బయటి నుండు దీని
భావమెల్లను. ॥గం॥

నాటి పరిపాలన పరిస్థితులను ప్రతీకలుగా తీసికొని వేదాంతపరంగా అన్వయమేదో చేశాడని గ్రహించవచ్చు. ఇతని తత్త్వాల్లో మార్మికతా ధోరణులు (Mysticism) కనిపిస్తున్నాయి.

9. దూదేకుల సిద్ధప్ప

వీరబ్రహ్మంగారి ప్రియ శిష్యుడు దూదేకుల సిద్ధయ్య. వీరు సాపాటు, అదం బీబీల కలలపంట. మహమ్మదీయుడైనా బ్రహ్మంగారి బోధల చేత ఆకర్షింపబడి అతని శిష్యుడయ్యాడు. ఫలితంగా స్వమతస్థుల చేత అవమానాలు పొందాడు. కోపతాపాలు, కష్టనిష్ఠూరాలను సహించాడు. బ్రహ్మంగారి తత్త్వబోధల వైపు సిద్ధప్ప ఆకర్షితుడు కావడం విచిత్రమైన విషయం. పదిహేడవ శతాబ్దంలోని రాజకీయ పరిస్థితుల్లో ప్రారంభమైన మత సామరస్యానికీ భావాల సర్దుబాటుకీ ఇది ప్రారంభం కావచ్చును. లేక విగ్ర హారాధన నిరాకరించడం, కులభేదాలను పాటించకపోవడంవంటి బ్రహ్మంగారి బోధనలు మహమ్మదీయుడైన సిద్ధప్ప జీవన విధానానికి సమీపంగా వచ్చి ఉండవచ్చును. అంతేకాక రాజకీయంగా మహమ్మదీయులు పాలకులైనప్పటికీ, తాత్త్వికంగా హిందూ, ఇస్లాం మతాలు ఎంత భేదించి, సంఘర్షించినప్పటికీ, కింది వర్గాల్లోని సామాన్య ప్రజానీకంలో కొంత సాంస్కృతిక ఆదాన ప్రదానం జరుగక తప్పలేదు. ఇప్పటికీ ముస్లిం పీర్లమ పూజించడం, దర్గాలను, సమాధులను సందర్శించడం తెలుగు దేశంలోని కొన్ని ప్రాంతాల్లోని హిందూ ప్రజలకు అలవాటు. మొహర్రం పండుగ సంబరాల్లో హిందూ ముస్లిం లిద్దరూ పాలు పంచుకుంటారు.

వీరబ్రహ్మం సిద్ధప్పకు పాడు హిందూతత్త్వాలు వేర్పుతున్నాడని, అతన్ని మత భ్రష్టుణ్ణి చేశాడని మహమ్మదీయులు కొందరు మండిపడి సిద్ధవటం నవాబుకు ఫిర్యాదు చేశారట. నవాబు బ్రహ్మంగారిని అస్థానానికి పిలిపించి, అతని కాలజ్ఞానాది మహిమలకు ఆశ్చర్యపడి తాను కూడ శిష్యుడైనాడని వాడుక.

ఒకనాటి వైశాఖ దశమీ ఆదివారం నాడు వీరబ్రహ్మం సజీవసమాధి చెందాడు. సమాధిగతుడు కావడానికి ముందు సమాధిలో చల్లడానికి పుష్పాలు తెమ్మని బనగానపల్లెకు సిద్ధప్పను పంపాడు. సిద్ధప్ప తిరిగి రాకముందే కందిమల్లయపల్లెలో బ్రహ్మంగారు బ్రహ్మ సాయుజ్యం చెందాడు. తిరిగివచ్చిన సిద్ధప్ప గురువుగారికోసం ప్రాయోపవేశం చేసి దుఃఖించాడు. శిష్యుణ్ణి ఓదార్చడానికి బ్రహ్మంగారు సమాధి నుండి వెలికి వచ్చి అతనికి తన పాదుకలు, రుద్రాక్షతావళం, చెత్తం యిచ్చి అదృశ్యమైనాడట. అపూర్వమైన ఈ గురుశిష్య సంబంధం ఆధారంగా **"బ్రహ్మంగారి వంటి గురుడు లేడు, సిద్ధయ్య వంటి శిష్యుడు లేడు"** అని లోకోక్తి పుట్టింది.

దూదేకుల సిద్ధయ్య చెప్పిన తత్త్వాలు కొన్ని ఈ కింద విధంగా ఉన్నాయి:

1. ఇది సిద్ధయ్య రచించిన తత్త్వాలతో చాలా ప్రచారం పొంది ప్రజల నోళ్ళకెక్కింది.

ఏ కులమని నను వివరమడిగితే
ఏమని చెప్పుదు లోకులకూ
లోకులకు పలుగాకులకు
దుర్మార్గులకు ఈ దుష్టులకూ ॥ఏ॥

పాల భాగమున యాలలు బాడుచు
భావము కన్నది నా కులము ॥ఏ॥
ముట్టున బుట్టేందీకులము
ముట్టంటున పెరిగిందీకులము
ముట్టులో హరుడు ముట్టులో శివుడు
ముట్టులో బ్రహ్మం ముగ్గురు మూర్తులు
మూలము దెలిసిందీకులము ॥ఏ॥
అంగమె మూర్ధామనే బ్రహ్మము
లింగము ముందర బెట్టుక ప్రపంచమంతా
పూజలు నడిపిందీకులము
అంగములోన మేకను బట్టి
లింగముతోనే గొంతుక కోసి
శాస్త్రమనే పాళ్ళు వేసి చతుర్బ్రహ్మలకు
పంచి పెట్టినది నా కులము ॥ఏ॥
ఇంటి లోపలను యిల్లు గట్టుకొని
మంట లోపల రాటం బెట్టుక
కంటిలోపల కదురు బెట్టుకొని
ముక్కు లోపల యేకు బెట్టుకొని
చెవులో బాక చేతికి తీసుక
నారాయణ యను నరము తీసుకొని
అష్టాక్షరి యను తడిక వేసుకొని
పంచాక్షరి యను మంచ దీసుకొని
తధిమితధిమ గుబదెబ గుబదెబ
ఏకినకులమే మా కులము ॥ఏ॥
ఏకులు పిసికిన పిందెలు
లోకమంత నొక పాకము జేసుక
ఏకిన కులమే మా కులము ॥ఏ॥
రొమ్మున లక్ష్మి చీర కట్టుకొని
చక్కగా సిరి పావడ దొడగి
అందమైన వీరబ్రహ్మం
శాల్వ కప్పుకొని నిండి యున్నదే నా కులము
ఒంటరి గాదె నా కులము ॥ఏ॥
గురు జంట తిరుగును నా కులము
అండపిండ బ్రహ్మాండ మెల్లను
నిండి యున్నది నా కులము ॥ఏ॥

అప్పటి హిందువులు కూడ సిద్ధప్ప చుట్టూ చేరి **'నీదే కులం సిద్ధప్పా'** అని ఎద్దేవా చేసి వుంటారు. ఎగిసి వచ్చే రోషాన్ని అణచుకొని, ఎక్కుతున్న కోపాన్ని తొక్కిపట్టి **'ఓరి అజ్ఞానులారా! వినండి నా కులం'** అని వేదాంతపరంగా సమాధానం చెప్పి వారి కళ్ళు విప్పి వుంటాడు.

ఇటువంటిదే మరో పాట పల్లవి:

2. కులమెంచగా నేల
గుణమె కారణము
కుల బిందు కులమాయె కులమెక్కు వేది?
....

10. భద్రాద్రి రామదాసు:

రామదాసు వాగ్గేయకారుల కోవకు చెందుతాడు. రామదాసు రచించిన కీర్తనలు తెలుగునాట మారు మ్రోగాయి. సాహిత్య దృష్టితో పెద్ద ప్రాధాన్యం లేనప్పటికీ, రామభక్తి పూరితమైన భజనలకు పనికివచ్చే రచనలే చేసినప్పటికీ సామాన్య ప్రజాకవిత్వ సంప్రదాయంలో నిలువగలిగిన, పాడడాని కనువైన పాటలు రచించడమే ఆయన ప్రత్యేకత. ఈ కారణంవల్లనే వేమన్న గూర్చి చెప్పకునేటప్పుడు ఏదో ఒక రకంగా జనజీవితంలో కలిసిపోయిన రామదాసును తలచుకోవడం అప్రస్తుతం కాదు.

రామదాసును తలచుకోవలసిన అగత్యం కలగడానికి ఆయన జీవించిన కాలం కూడ ఒక కారణం. రామదాసు క్రీ.శ. 1650 ప్రాంతంలో గొలకొండ సామ్రాజ్యాన్ని అబుల్ హసన్ తానాషా పరిపాలించే కాలంలో ఉన్నాడు. సరిగ్గా ఇదే కాలంలో వేమన్న పద్యాల రచన కొనసాగుతున్నదని భావించవచ్చు. రాజకీయంగా రాయలసీమ పరిస్థితులకు, గోలకొండ పరిస్థితులతో కించిద్భేదం ఉన్నప్పటికీ, మొత్తం మీద రెండు ప్రాంతాలు పరస్పర ప్రభావితం చేసుకుంటున్న దశ అది. రెండు ప్రాంతాల పరిస్థితులను విడదీయడానికి వీలుగాదు.

రామదాసు అసలు పేరు కంచర్ల గోపన్న. ఇతడు నేటి ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లిలో జన్మించాడు. కంచర్ల లింగనమంత్రి, అయన భార్య కామాంబకు రామానుగ్రహంవల్ల జన్మించిన ఏకైక సంతానం. గోపన్నకు చిన్నతనం నుండి కూడ రామభక్తి మెండు. రామతారక మంత్రోపదేశం పొంది సిద్ధిపొందాడు. రామభక్తి కారణంగా గోపన్నకు రామదాసు అనే పేరు రూఢికెక్కింది.

రామదాసు **'దాశరథీ కరుణా పయోనిధీ'** అనే మకుటంతో దాశరథీ శతకాన్ని రచించాడు. ఇందలి పద్యాలన్నీ రామ భక్తి పరమైనవే. ఈ పద్యాల ధారాశుద్ధి ధారాళమై రామదాసు సిద్ధహస్తాన్ని వ్యక్తం చేస్తాయి. శతక సాహిత్యంలో రామదాసు పద్యాలు అనేకం నోళ్ళ కెక్కాయి. **"శ్రీ రఘురామ చారు తులసీ దళదామ"** అనే పద్యం రానివారు అరుదు.

తానీషా గోలకొండ పరిపాలించేటప్పుడు మంచిపేరు తెచ్చుకున్నాడు. ప్రజాహితంగా పరిపాలన చేశాడని చరిత్రకారులు వ్రాశారు. ఇతనివద్ద అక్కన్న అనే సేనాని, మాదన్న అనే ప్రధానమంత్రి ఉండేవారు. వీరిద్దరు అన్నదమ్ములు. కంచర్ల గోపన్న అక్కన్న మాదన్నలకు మేనల్లుడు. గోపన్న భద్రాచలం తహసీల్దారుగా ఉండేవాడు. సర్కారు డబ్బుతో దేవాలయం నిర్మించాడు. శిస్తు చెల్లించనందుకు గోపన్నను పన్నెండేండ్లు తానీషా ఖైదు చేసి, ఆ తర్వాత అతడు గొప్ప భక్తుడని గుర్తించి వదలివేశాడు. బందిఖానాలో అతడు భక్త్యావేశంతో, దుఃఖావేశంతో చెప్పిన కీర్తనలే రామదాసుకీర్తనలుగా ప్రసిద్ధికెక్కాయి.

ఈ కీర్తనలన్నీ దాసభక్తితో ప్రపత్తి ధోరణిలో చెప్పినవే. వీటిలో సాంఘికపరమైన ప్రజల కష్టాలేవీ ఉండవు. అయితే రామదాసు వ్యక్తిగత దుఃఖం పొంగిపోయి కనిపిస్తుంది. ఇది రామదాసు వ్యక్తిగత దుఃఖమే అయినప్పటికీ నాటి కాలంలో రాజకీయ మత రంగాల్లో వ్యాపించిన నైరాశ్యం రామదాసు గొంతులో కొంతవరకు ప్రతిధ్వనించిందని చెప్పుకోవచ్చు. అప్పటి పరిస్థితిని గూర్చి ఏటుకూరి బలరామమూర్తిగారు ఈవిధంగా వ్యాఖ్యానించారు:

"11 వ శతాబ్దము నాటి వీరశైవ ఉద్యమంలో పుట్టిన భక్తి వాఙ్మయం మత ప్రచారం కొరకు, అన్యమతాలను ఖండిస్తూ పుట్టింది. 18 వ శతాబ్దంలో ఆంధ్రలో వ్యాపించిన భక్తి అలాంటిది కాదు. ఇది వైష్ణవ భక్తి. దాస భావంతో, ప్రతిఫలాపేక్ష లేకుండా కేవలం ఆత్మ సంతృప్తికై దేవుని పూజించటం ఇందులో ప్రధానాంశం. పాత సమాజం శిథిలమైపోతున్నది. కొత్త సమాజం ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. ఈ సంధియుగంలో 'భారమంతా నీదే'ననే ప్రపత్తి ధోరణిలో ఈ భక్తి వాఙ్మయం సాగింది. తెలుగులో దాశరథీ, మానసబోధ, వేణుగోపాల మొదలైన భక్తి శతకాలు ఇట్టివాటిలో ముఖ్యమైనవి."27

రామదాసు కీర్తనలు ఈ క్రింద కొన్ని ఉదాహరిస్తున్నాను.28

1. నాదనామ క్రియ రాగం – ఆదితాళం.
   పొయ్యేటప్పుడు వెంటరాదుగా
   పుచ్చిన వక్కయిన
   వెయ్యారులు దాచుకొనియు నద్దుల
   కియ్యలేని లోభులయ్యయో ॥పా॥
   ఇచ్చిన మాత్రం బిచ్చును దైవము
   పెచ్చుడిగిన రాదు
   వచ్చేటప్పుడు వెంటనేమైన
   తెచ్చుకొనగలేదు. ॥పా॥
   ... ...
   ... ...

2. నాదనామ క్రియ రాగం – ఆదితాళం
   ఏ తీరున ననుదయ చూచెదవో
   యినవంశోత్తమ రామా
   నా తరమా భవసాగర మీదను
   నలినదళేక్షణ రామా. ॥ఏ॥

---

27 ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర – పేజీ 212.

28 భద్రాచలం రామదాసు లందిఖానా (పుట్‌పాత్ పుస్తకం)
ప్రకాశకులు: శ్రీలక్ష్మీనారాయణ బుక్‌డిపో, రాజమండ్రి – 1978.

... ...
... ...
క్రూర కర్ములు నేరక చేసితి
నేరము నెంచకు రామా
దారిద్ర్యము పరిహారము సేయవే
దైవ శిఖామణీ రామా. ॥ఏ॥
... ...
... ...

3. ధన్యాసి రాగం – ఆదితాళం
తారక మంత్రం కోరిన దొరకెను
ధన్యుడనైతిని ఓరన్నా
మీరిన కాలుని దూతల పాలిటి
మృత్యువు యని నమ్మకయున్న ॥తా॥
మచ్చికతో నితరాంతంబుల
మాటలలో పడబోకన్న
వొచ్చుగ నూట ఎనిమిది తిరుపతు
లెలమి తిరుగ పని లేదన్న
ముచ్చటగా నా పుణ్యనదులలో
మునుగుట పని యేమిటి కన్న
వచ్చెడి పర్వపు దినములలో సుడి
బడుటయు మానకయున్న ॥తా॥
... ...
... ...

4. ఆనందభైరవి రాగం – రూపక తాళం
కలియుగ వైకుంఠ భద్రాచలం –
నిలయము సేవింతము
అలివేణులార మీరానందముగ వేగ
విలసితమైనట్టి వేడుక చూడరె ॥కలి॥
... ...
... ...
చక్కని స్త్రీ పురుషులు పట్టణమందు
పిక్కటిల్లగ వింతలు, బ్రాహ్మణులు
మక్కువతో పూజలు, వేదశాస్త్ర తార్కిక వైష్ణవులు
గక్కున వారి కన్నుల జూచి
ఎక్కువైన పుణ్యమేమని తెల్పుదు ॥కలి॥

భక్తిపారవశ్యాన్ని కలిగించే కీర్తనలలో రామదాసుది మేలితరాలు. వీటిలో అనేకం తెలుగునాట ఆబాలగోపాలము నోటికెక్కాయి. ప్రత్యేకంగా భిక్షాటనం చేసే దాసరులు వీటిని పాడుతూ తిరుగుతుంటారు. రామదాసు కీర్తనలలో ఇరువది యైదు రాగాలు

ప్రయోగించబడ్డాయి. ఎక్కువ కీర్తనలు నాదనామ క్రియలో ఉన్నాయి. అసావేరి, వరాళి, పున్నాగవరాళి, ఆనందభైరవులలో కూడ కీర్తనలున్నాయి. రామదాసు రచించిన కీర్తనలు పదయమకాలతో ధారాళమైన నడకతో హాయిని గొలుపుతాయి.

11. తుకారాం

తుకారాం శివాజీ సమకాలికుడు. మహారాష్ట్ర ప్రజావాఙ్మయంలో వెలలేని మణి పంటివాడు తుకారాం. ప్రజలపైన ఇతని ప్రభావం దృష్ట్యా వేమన్నతో పోల్చదగిన కవి తుకారాం. మహమ్మదీయుల దండయాత్రల సమయంలో మహారాష్ట్రంనుండి వెడలిన భక్తులందరికన్న తుకారాం గొప్పవాడు.

శివాజీకి ఖడ్గబలమెంత ఉన్నా, హిందూమత పునరుజ్జీవన మహోద్యమంలో, ప్రజలలో జాతీయ చైతన్యాన్ని ఉజ్జీవింపజేసి వారిని ఏకతా సూత్రంలో బంధించజాలిన బోధనలు తుకారాంవి.

తుకారాం పదాలను పలకని నాలుక మహారాష్ట్రంలో కానరాదు. నిత్య జీవిత సందర్భాల్లో తుకారాం సూక్తులు దారిబత్యాల వంటివి. తుకారాం పాటలను వేద వాక్యాలుగా భావించే భక్తులెందరో బయలుదేరారు.

తుకారాం 1608లో జన్మించాడు. పూనా సమీపంలో వున్న **'దేహూ'** అనే గ్రామంలో తుకారాం జన్మించాడు. ఇతడు శూద్ర కులస్థుడు. ధాన్యపు వర్తకం చేసేవాడు. అతనిది భక్తుల కుటుంబం. పండరిపురంలోని విఠోబా భక్తుడు తుకారాం.

శూద్రుడైన కారణంగా తుకారాంకు కూడ నాటి సంఘంలో అనాదరణం తప్పలేదు. ఆతని గొప్పతనాన్ని చూచి ఓర్వలేక ఒకనాడు ఇతడు రచించిన గ్రంథాన్ని, **'దేహూ'** గ్రామం పక్కనగల **'ఇంద్రాయణీ'** నదిలో పారవేయించారట. అయితే దేవుడే దానిని రక్షించాడని వాడుక కథలున్నాయి.

తుకారాం వ్యక్తిగత జీవితం కూడా ప్రశాంతంగా సాగింది కాదు. అతడు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాడు. అతనికి భార్యలు ఇద్దరు. దారిద్ర్యానికి తోడు అతని భార్యలిద్దరిలో ఒకతె చనిపోయి భార్యా వియోగ దుఃఖం కలిగింది. ఆమె చావుకు కారణం ఆకలి. 'అన్నం అన్నం' అంటూనే ఆమె ప్రాణాలు విడిచింది. తుకారాంకు సాంసారిక జీవితంపైన విరక్తి జనించింది.

ఒకనాడు కలలో **'గురుమహారాజ్'** కనపడి **'రామకృష్ణ హరి'** అనే మంత్రము ఉపదేశించాడు. సంసార సాగరాన్ని తరించడానికి **'పాండురంగడ'**నే ఓడను చూపించాడు. ఈ గురువు **'బాబాజీ.'** ఇతడు రాఘవ చైతన్య, కేశవ చైతన్య గురుపరంపరలోని వాడట. దీనిని బట్టి 16 శతాబ్దం మొదట్లో బెంగాలులో బయల్దేరిన చైతన్య మతమూ, వైష్ణవ బోధనలు తుకారాంను ప్రభావితం చేసి ఉంటాయని పండితుల భావన.

తుకారాం సన్యాసాన్ని స్వీకరించడం బతికి ఉన్న భార్యకు దుస్సహమయింది. భౌతిక ప్రపంచంతో సంబంధం లేని నిర్వికార జీవితంలో పడ్డాడు తుకారాం. నామదేవుని వలెనే ఇతడు కూడ గుళ్ళపంచల్లో నివసించేవాడు. తీర్థయాత్రల నితడు నమ్మలేదు. కాశీకి

వెళ్ళే యాత్రికుల నుద్దేశించి ఒక చేదు ఆనపకాయనిచ్చి 'గంగలో ముంచి చూడండి, ఇది తీపి అవుతుందేమో చూద్దాం' అని ఎగతాళి చేసేవాడట. వేమన్నను గురించి కూడ 'రాసికాసు'కు సంబంధించిన వాడుక కథ నొకదానిని చూశాము.

తుకారాం పదాలకుకూడా ప్రక్షిప్తాలపరిస్థితి ఉన్నది. 4600 పదాలు వ్రాసాడని (?) వాడుక. కాని అన్ని పదాలు దొరకడం లేదు. ఇతని పాటలను 'అభంగాలు' అని అంటారు.

వేమన్నకూ తుకారాంకూ వారి మతాలను గూర్చి నిక్కచ్చిగా నిర్ణయించలేకపోవడంలో పోలిక ఉంది. పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు కొల్లలు.

అయితే ఆశుకవితా సంప్రదాయాలలోని వారికిది సహజలక్షణమని వెనక చర్చించబడింది. అద్యేతచ్ఛాయలతో తుకారాంలో అనేక పదాలు కనపడతాయి. అయితే తుకారాంను మానవతావాదినా నిర్ణయించలోవడంలో ఆటంకాలేమీ కలగవు.

తుకారాం జీవితంలో శివాజీ, సమర్థ రామదాసుల దర్శనమొక మధురఘట్టం. ఇతని అభంగ రచనలలో లౌకిక, పారమార్థిక అనుభవాలెన్నో సుందరమైన శైలితో వివరింపబడ్డాయి.[29] కరువుకాలంలో కుటుంబం పడ్డ కడగండ్లు, సాధనలో ఎదురైన యిక్కట్లు, మనోదార్ఢ్యాన్ని పరీక్షించే వివిధ ఘట్టాలు, దారుణమైన నైరాశ్యం, భావనాపటిమ, ఆత్మసాక్షాత్కారం, ఆనందానుభూతి మొదలైన విషయాలన్నీ అభంగాల్లో వస్తాయి. తుకారాం వాక్యాలు మహారాష్ట్ర భాషలో చావులేని చాటువులైనాయి. మచ్చుకు కొన్ని ఉదాహరణలుగా ఇస్తున్నాను:[30]

నిద్రేసి ఆసన్ ఉత్తమ్ పాషాణ
వరీ ఆవరణ ఆకాశాచే
తే ధే కాయకరణే కవణాచీ ఆస్
వాయా హోయ నాశ ఆయుష్యాచా.

(నిద్రించటానికి రాతిపానుపు మేలు. ఉండటానికి ఆకాశమే మంచి కప్పు. కోరికయేల? కోరిక జీవితాన్ని వ్యయపరుస్తుంది మరి!)

యాతిహీన నమే ఏకోజయావేద
తయా దిలే పద వైకుంఠి చే
అతా మీ సర్వధా న్హాస్తేగా దుర్భళ
యాతిహీన కుళ దైన్యవాణ.

(తక్కువ కులంలో పుట్టిన నాకు, వేదాలైనా తెలియని నాకు స్వర్గంలో చోటిచ్చావు నువ్వు. నా ప్రియదైవమా! ఏమైనా నేనిప్పుడు దుర్భలుణ్ణికాను. పుట్టుకవల్లకానీ, వంశంవల్లకానీ తక్కువవాణ్ణి కాను, దుఃఖితుణ్ణి కాను.)

---

29 దక్షిణ భారత సాహిత్యములు– మహారాష్ట్ర సాహిత్య సంగ్రహము: గుండేరావు పార్కారే, పేజీ 182. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1962.

30 TUKARAM (Makers of Indian Literature), by Bhalchandra Nemade, Sahitya Akademi, New Delhi, 1980

దయా తిచే నాప భూతాంచే పాళణ
ఆణీక నిర్దశణ కంటకాంచే

(కనికరం అంటేనే ప్రాణాలన్నింటిమీద సద్భావముందని అర్థం, దుశ్చేష్టితులను దునుమాడటమని అర్థం.)

12. త్యాగయ్య

త్యాగయ్య వాగ్గేయకారుడు. సంగీతప్రపంచంలో ఆయన కృతులు ఆపాతమధురాలు. 18 వ శతాబ్దం ప్రపంచానికి సమర్పించిన (క్రీ. శ. 1767–1847) అనర్ఘ రత్నం త్యాగయ్య. వేమన్న తర్వాత దాదాపు శతాబ్దం తర్వాత త్యాగయ్య తంజావూరులో జీవించి ఉన్నాడు.

ఇతడు గొప్పకవీ, సంస్కర్త అయినప్పట్నికీ మహా సంగీతవేత్త, భక్తుడుగానే రూఢికెక్కాడు. అధ్యాత్మిక దృక్పథంతో, భక్తి పారవశ్యంతో కృతులు రచిస్తూ కాలం గడిపినప్పటికీ త్యాగయ్య రచనల్లో నాటి సాంఘిక పరిస్థితులు చోటు చేసుకోక తప్పలేదు.

త్యాగయ్య తంజావూరు వద్దగల తిరువారూరులో జన్మించాడు. ఇతని తండ్రి కాకర్ల రామబ్రహ్మం, తల్లి సీతమ్మ. కాకర్ల కర్నూలు జిల్లాలోని గ్రామం. రామబ్రహ్మం తాతగారి కాలంలో ఈ కుటుంబం తిరువారూరుకు తరలి వచ్చింది. త్యాగయ్య తాత యక్షగానాలు రచించాడు. తండ్రి రామభక్తుడు. తల్లి రామదాసు కీర్తనలను శ్రావ్యంగా పాడేది. ఆమె తండ్రి గొప్ప సంగీత విద్వాంసుడు. ఇటువంటి కుటుంబనేపథ్యం త్యాగయ్యను సంగీత సాహిత్యాల్లో నిష్ణాతుడ్ని చేసింది. తండ్రి పూజచేసుకుంటూ వుంటే, రామపరమైన కీర్తనలు గానం చేసేవాడట. 'నమో నమో రాఘవాయ' అనేది ఇతని మొదటికృతి అని ప్రతీతి.

త్యాగయ్య రామాంకితంగా **'త్యాగరాజ నుత'** అనే మకుటంతో 24 వేల కృతులు రచించాడని వాడుక. కాని వెయ్యి మాత్రమే దొరుకుతున్నాయి. ఇతడు రాజులనెవరినీ సేవించలేదు – ఉంఛవృత్తితో జీవనం గడిపాడు. ఇతని కృతులనేకం రామునితో ముఖాముఖీ సంభాషణలు జరుపుతున్నట్లుంటాయి.

త్యాగయ్య కొన్ని కృతులను సాహిత్యబంధం నుండి తప్పించి, సంగీతానికే ప్రాధాన్యమిచ్చి రచించాడు. అయితే సాహిత్య గాంభీర్యాన్ని దృష్టిలో పెట్టుకొని రచించిన వెన్నో వున్నాయి. సంగీత ప్రపంచంలో త్యాగయ్య వీర్పరచిన మార్గం వలన గాయకుని మనోధర్మాలు, భావోద్రేకాలు రసవంతంగా వ్యక్తం కావడానికి అవకాశమేర్పడింది.

త్యాగయ్య కాలానికి పాశ్చాత్యుల అలజడి వ్యాపించింది. పాశ్చాత్యుల పోకడలను గ్రహించి కొత్తమెట్లతో **'రమించు వారెవరురా'** **'శ్రీరామపాదమా'** మొదలైన రచనలు చేశాడు.

త్యాగయ్య ఎంత భక్తుడై నివృత్తిజీవితం గడిపినప్పటికీ, ఎంత సంగీత దృష్టితో కృతులు రచించినప్పటికీ అప్పటి మత సాంఘిక పరిస్థితులపట్ల ఉదాసీనవైఖరి నవలంబించలేదు. అతడు అనుపమానమైన రామభక్తుడు. అయితే రాముడిని కేవలం ఒక అలౌకిక భావనగా కాక, ఒక పరిపూర్ణమానవుడిగా అతడు భావించాడు.

"Tyagaraju was a person of great humility and utter self-effacement. He expresses the truths of the Upanishads and the Bhagavadgita in simple and appealing language. He addresses the supreme as Rama. The kingdom of God acquired through devotion is the greatest of all treasures... Tyagaraju speaks of Rama as an integrated person."[31]

శ్రీ డి వి రాఘవన్ త్యాగయ్యపైని తమ సిద్ధాంత గ్రంధంలో త్యాగయ్య "Reformist zeal" అనే అధ్యాయం వ్రాశారు.[32]

త్యాగయ్య ఎంతటి భక్తుడో, సంగీత నిధో అంతటి సంఘసంస్కార ప్రియుడు కూడా. అయితే మొదటి రెంటికి వచ్చినంత లోకప్రచారం మూడవదానికి రాలేదు.

సంఘ దురాచారాలను వివరిస్తూ త్యాగయ్య రచించిన, లోక ప్రచారానికెక్కని రెండు కీర్తనలను మొదట ఉదహరిస్తాను. ఇవి తంజావూరు సరస్వతీ మహల్ లైబ్రరీలో వహీప్రతుల్లో ఉన్నాయి. దేవనాగరి లిపిలో వ్రాయబడి ఉన్నాయి.[33]

I రాగము-గుమ్మకాంభోజి-ఆటతాళము

చదివితేనే జ్ఞాని అమెనా
పదిలమైన వాడే
పరమ జ్ఞాని గాని ॥ధృ॥
నీటికి చేటుగా
నిత్యస్నానములు
పాటించి చేసితే
పరితుద్ధుడాయెనా ॥1॥

మాటికి తిరిగే
మనసు జూచి వొక
చోట నిలిపిన వాడే
శుద్ధుడంతేగాని ॥2॥

భారమంటా యెంచి
పణతుల తనయుల
ఊనక విడిచితేనే
యోగి ఆయెనా ॥3॥

ఆరు దామరల
నంటిన కుండలి
వేరు చేసిన వాడె
వీర యోగి గాని ॥4॥

---

31 Dr S Radhakrishnan Forword to "The spiritual heritage of Tyagaraja", An intraductory thesis by D V Raghavan, Sri Rama Krishna Math, Mylapore, Madras

32 The spiritual heritage of Tyagaraja, P.P 1, 84-108

33 వీటిని గూర్చి నాకు తెలియజేసినవారు అక్కడి తెలుగు పండితులు విశ్వనాధంగారు. ఇవి అమూనత్ బండల్స్‌లో ఉన్నాయి.

సరగులు ఫలములు
సరస కందమూలములు
మురియుచు తింటెనే
ముక్తుడాయెనా ॥5॥

ఆరయ చంద్రమండలినున్న
అమృతపానము జేసి
పర త్యాగబ్రహ్మైన
వాడె ముక్తుడు గాని ॥6॥

2. విటగాళ్ళు తిరిగేరు
వేపుల చందమున
అటూ ఇటూ వెళ్ళాండ్లనె (వెలయాండ్రు)
పొరిణుల వెతకుచు ॥ధృ॥

ఆముకొనిన మోహా
మను గొలుసుల గట్టి
కాముడనే వేట
గాడు ఉసి గొలువగ ॥విటగాళ్ళు॥

చాగుడిచిన వెనుక
సతతము సిగ్గు లేక
చీకటి వేళలనక
సీమాటుల ఇండ్లలోన
ఒకని కొకడు తరుముచు
ఒకనిపై ఒకడు కవయుచు
ఒకడు మార్చి ఒకడు
ఒకతె పైకొనుచు
ఎంగిలి పేట వేశ్యలు
ఇల్లు వెడల గొట్టినా గాని
ముంగిళ్ళు తొంగి చూచెరా
మురియుచు త్యాగాధిరాజ!

మానవత్వం త్యాగయ్య ప్రధాన ఆశయం. రామునితో అతడు చెప్పికొను బాధలన్నీ ప్రజలందరి బాధలవలె అనిపిస్తాయి. 'నాడుపై బలికేరు నరులు' అని వరులు తనను నిందించడాన్ని గూర్చి ఫిర్యాదు చేస్తాడు. తన సమకాలీన పరిస్థితుల్లో త్వరత్వరగా మారుతున్న కాలగతి అతన్ని కలచివేసింది. కాలం విరుద్ధంగా పోతున్నదని బాధపడ్డాడు. చిత్తశుద్ధి గలిగిన భక్తిమార్గం తెలియని డాంబికులు మొదలైవారని కలత చెందాడు. ఎంతటి మధురగాయకుడైవప్పటికీ త్యాగయ్య ఈ చేదును కరిగించుకోలేకపోయాడు. సకల భేదాలను త్యాగయ్య ఖండించాడు:

1 సావేరి – రూపకం

బలము కులము యేల రామ
భక్తి కారణము
వెలయు సకల సిద్ధులెల్ల
వెంట వచ్చుగాని మేను ॥బల॥

నీట కాకి మీను మునగ
నిరతము దయ స్నానమా
తోట కనులు కొంగ గూర్చి
దేవ దేవ ధ్యానమా ॥బల॥

పత్రములను మేయు మేక
బలమైన యుపాసమా
చిత్రపక్షి లెగయ సూర్య
చంద్రులకు సామ్యమా ॥బల॥

గువాల వేసి కోటులుంటే
గుణము కల్గు మౌనులా
గహనమునను కోతులుంటే
ఘనమౌ వనవాసమా ॥బల॥

జంగములు బలుకకుంటే
సంగతి మౌనులా
అంగము ముయ్యని బాలురు
యపుడు దిగంబరులా ॥బల॥

వలచు త్యాగరాజు వరదు
వరభక్తులు సేయుభక్తి
చెలగు సకల జనులకెల్ల
చెల్లిన కాసౌనుగా ॥బల॥

తీర్థస్నానాలను గూర్చి –

1. కోటి నదులు ధనుష్కోటిలో నుండగా
ఏటికి తిరిగేవే ఓ మనసా!

అనే తోడిరాగం, ఆదితాళంలోని కీర్తన చాలా ప్రసిద్ధి కెక్కింది.

వేమన్నంత భావావేశంతో కానప్పటికీ, మధురంగానే అయినప్పటికీ చురకలు వేసేటట్టున్న మరో కీర్తన శ్రీమణి (ఆదితాళం) రాగంలో ఉంది. మంత్ర తత్త్వాన్ని ఎరగనివారు, పొట్టకోసం వేదాంత ప్రవచనాలు చేయడం విచిత్రంగా ఉన్నదని ఆక్షేపించాడు త్యాగయ్య. శ్రీమణి రాగంలో పాడుతుంటే ఆక్షేపణ బాగా ధ్వనిస్తుందట.

ఏ మందునే విచిత్రమును
ఇలలోన మనుజులాడే
నీ మంత్రమహిమ నెరుంగలేక

సామాన్యులై బల్కేరు నీతో
తామసంబు చేత
తత్త్వము బలుకుచు
కామదాసులై
కరుణమాలి మదిని
భూమి సంచరించి
పాట్ల నింపుచును
తామె పెద్దలట
త్యాగరాజ నుత!

కాల పరిస్థితులనెవరూ తప్పించుకోలేరు. పద్దెనిమిదవ శతాబ్దంలోని అస్తవ్యస్త రాజకీయ, మత పరిస్థితుల దృష్టితో పరిశీలిస్తే మనకు మరో త్యాగయ్య కనిపిస్తాడు. అతడు భక్తితత్త్వాన్ని ప్రచారం చేయడానికి కూడా నాటి మత సాంఘిక పరిస్థితులే కారణం.

13. గురజాడ

పరిశీలనలోకి ప్రవేశించకముందే స్థూల దృష్టికి వేమన గురజాడల మధ్య కొట్టవచ్చినట్టు కనిపించే సామ్యమొకటుంది. ఇద్దరిని కూడా కవులుగా అంగీకరించడంలో కొంత జాప్యం, కొంత మొరాయింపూ చేసింది సంప్రదాయక పండిత మండలి. వేమన్న "కవేమిటి" అన్న ఈసడింపు ఒక వర్గంలో కొంత కాలం రాజ్యం చేసినట్టే, గురజాడ 'కవా, అకవా' అనే చర్చలు కూడ జరిగాయి.[34] వేమన – గురజాడ లిద్దరు కూడా తమ పూర్వులకన్న భిన్నమైన పంథా నవలంబించడం చేత అనాదరణ మేఘాలు తొలగిపోవడానికి సహజంగానే కొంతకాలం పట్టింది.

గురజాడ 'కవి కాదా?' అనే చర్చలు జరిగినట్టే 'గురజాడ యుగకవా? కాదా?' అనే చర్చలు కూడ జరిగాయి. డాII సి. నారాయణరెడ్డిగారు గురజాడ, రాయప్రోలు ఇద్దరూ యుగకవులే అని తీర్మానించారు.[35] గురజాడ పైన వ్యాసపరంపరలు వ్రాసిన శ్రీశ్రీ, గురజాడ వ్యక్తిత్వ పరిశోధనలో అనేక విషయాల నిగ్గు తేల్చారు.[36] తన దృష్టిలో ముగ్గురే మహాకవులని – తిక్కన, వేమన, గురజాడలను పేర్కొన్నారు. అయితే ఈ ముగ్గురినే పేర్కొనడానికి వారి ప్రత్యేక ప్రతిభా వ్యక్తిత్వాలే కారణమా? లేక వారి ముగ్గురిలో సామాన్య లక్షణాలు ఏవైనా ఉండడం కూడా కారణమా అనే అంశాలను శ్రీశ్రీ వివరించలేదు.

తిక్కన, వేమన, గురజాడలు ముగ్గురూ మూడు కాలాలకు చెందినవారు. పురాణ కాలానికి చెందిన తిక్కన, వ్యవహారంలో ఉన్న తెలుగుపలుకుబడిని కొంత ఏరుకొని నుడికారపు సొంపుతో ప్రయోగించడం, సాహిత్యేతరమైనప్పటికీ నాటి సమాజ శాంతిని భంగపరిచే శైవ, వైష్ణవ కల్లోలాలను పట్టించుకొని, రాజమార్గంగా హరిహరాభేదంతో సామరస్య తత్త్వాన్ని ప్రతిపాదించడం – ఇవి తిక్కన శ్రీశ్రీ దృష్టిని ఎక్కువగా ఆకర్షించడానికి కారణాలు కావచ్చు. అయితే తిక్కన దృష్టి అప్పటికి అములులో ఉన్న

34 "గురజాడ అప్పారావుగారు" – పొట్లపల్లి సీతారామారావు. జయంతి, జనవరి 1959.
35 ఆధునికాంధ్ర కవిత్వము: ప్రయోగములు – సంప్రదాయము.
36 గురజాడ, శ్రీశ్రీ.

సంప్రదాయానికి భిన్నమైనది కాదు. వేమన, గురజాడలను శ్రీశ్రీ అభిమానించడం సహజమైన సంగతి.

తులనాత్మక పరిశీలన చేయదలచినప్పుడు వేమన – గురజాడలకు కొంత కలుస్తుందేమో కాని తిక్కన విషయంలో మాత్రం అది కుదరదు.

కవీ, విమర్శకుడూ అయిన కే. శే. నూతలపాటి గంగాధరం "గురజాడకు మార్గదర్శి వేమన" అని ఓ వ్యాసం వ్రాశారు. ఆయనే "వేమన వ్యక్తిత్వము" అని మరో వ్యాసం ప్రకటించారు.[37] ప్రజావ్యవహార భాషను ఎన్నుకోవడంలో కొన్ని భావాలలో ఇద్దరికీ సామ్యమున్నదని స్థూలంగా కొన్ని ఉదాహరణలు చూపారు. పైగా తన రచనా వ్యాసంగంలో గురజాడ వేమన్నను ఆదర్శంగా తీసుకున్నాడని గంగాధరంగారు తీర్మానించారు.

ఇద్దరు కవులను, పైగా వేరు వేరు కాలాలకు సంబంధించిన కవులను, సరిపోల్చి చూచేటప్పుడు బాహ్యస్వరూపాలనే కాక తాత్త్వికమైన సామ్యాల్ని కూడ వీలయినంత వరకు పరిశీలించవలసి ఉంది. వారి రచనలకు నేపథ్యం, వారి చైతన్యంయొక్క స్వభావం, వారు నిర్దేశించిన శ్రోతలు (లేక పాఠకులు మొదలైన అంశాలపైన కొంతైనా దృష్టి ప్రసరించవలసి ఉంది.

వస్తుతః గురజాడ మంచి భావుకుడు, సాహిత్యవేత్త. తన కాలంకన్న ముందుకు చూడగలిగిన ప్రగతిశీలి. తనకాలంనాటికి సాహితీప్రపంచం నిర్జీవమైన 'కొయ్యబొమ్మ'ల స్థితికి దిగజారింది. "పుస్తకంబులోని మాట"లే కాకుండా వ్యవహారంలోని మాటల్ని కూడా ఎక్కువగా కలుపుకొని, చదువుకున్న సంగతులే కాకుండా 'అనుభవమ్ముల' నుండి క్రోడీకరించుకున్న తత్త్వంతో రచన ప్రారంభించాడు. గురజాడ రచనలకు 'కోమలుల సొబగు' ఎక్కింది. గురజాడ అనుభవం సమాజ జీవితంలో నిమగ్నం కావడంవల్ల సిద్ధించిన అనుభవమే.

గురజాడ, వేమనల రచనా హేతువులలో మంచి సామ్యంగా చూడగలిగిన మొదటి లక్షణం సమాజ జీవితంలోని నిమగ్నత.

అయితే సమాజనిమగ్నత కలిగిన వాడయినప్పటికీ, ఆ సమాజం నుండి గురజాడ పొందిన చైతన్యానికీ వేమన సమాజం నుండి పొందిన చైతన్యానికీ భేదం ఉంది.

"గురజాడ అప్పారావు కలిగించిన చైతన్యం సాహిత్య సంబంధమైనది" అని వెల్చేరు నారాయణరావుగారు అభిప్రాయపడ్డారు.[38]

వేమన్నకు సాహిత్యపు గొడవలేవీ పట్టలేదు. వేమన్న దృష్టి పూర్తిగా సమాజపరమైనదే. సమాజంలోని పెచ్చుతగ్గుల మోసాల మీదే ప్రధానంగా ఆయన తన పద్య రచనను కేంద్రీకరించాడు.

---

37 సాహిత్య గంగాంపారి – వ్యాససంపుటి, నూతలపాటి గంగాధరం, చిత్తూరు జిల్లా రచయితల సహకార ప్రచురణ సంఘం, చిత్తూరు, మే, 1976.

38 కవితా విప్లవ స్వరూపాలు – పేజి 70.

గురజాడ కవితలోని అశుకవితా లక్షణాలను వెల్చేరు నారాయణరావుగారు తమ సిద్ధాంత గ్రంధంలో సోదాహరణంగా నిరూపించారు గురజాడ రచనలను అచ్చువేసిన తీరులో చూస్తే గతి కుంటుపడినట్లు అనిపిస్తుందనీ, పాడడంలో అది తొలిగిపోతుందని నారాయణరెడ్డిగారు చేసిన సూచనను[39] నారాయణరావుగారు అభినందించారు. సాధారణంగా గురజాడకు రచన చేసేటప్పుడు ధ్వనుల దృష్టేకాని అక్షర దృష్టి లేదని నారాయణరావు అభిప్రాయపడ్డారు[40] వేమన పద్యాల్లోని అశుకవితా లక్షణాలను గూర్చి వెనక చర్చించాను.

అయితే అచ్చంగా వేమన్న వలెనే గురజాడ కూడ అశు సంప్రదాయానికి చెందిన వాడని నిర్ణయించడానికి ఆటంకముంది. ఈ ఇద్దరి అశురీతుల స్వభావంలో భేదముందని నారాయణరావుగారు వ్రాశారు.

"గురజాడ తన కవిత్వాన్ని ప్రధానంగా విద్యావంతులకే ఉద్దేశించారు. మధ్యతర గతిగా రూపొందిన ఆ వర్గంవారు అచ్చుపుస్తక పాఠకులు అయ్యారు. అచ్చుయంత్రం సాహిత్య స్వరూపంమీద అంతకు ముందెన్నడు లేని ప్రభావాన్ని చూపించింది. ఆ ప్రభావపు ప్రథమ ఫలితం, లిఖిత సాహిత్య మార్గానికి వ్యాప్తి రావడం, అందులోనూ పాఠ్యశైలి రూపొందడం."[41]

వేమన్న ప్రత్యక్ష శ్రోతలు చదువు సంధ్యలు లేని సామాన్య జనులే. శ్రోతలను బట్టే వ్యక్తీకరణ వ్యవస్థ మారుతుందన్న న్యాయాన్ని అనుసరించి వేమన్నలో లేని జాగ్రత్త, స్పృహ గురజాడలో కొంత కనిపిస్తాయి. **"నాది ప్రజోద్యమం, ఎవరిని సంతృప్తిపరచడానికోసం దాన్ని వదులుకోలేను"**[42] అని అన్నప్పుడు గురజాడ ఉద్దేశించిన ప్రజలు మధ్యతరగతి ప్రజలే. అది అయన తప్పుకాదు. ఏదో ఒక వర్గాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఎవరూ రచన చేయలేరు. కాబట్టి గురజాడ రచనోత్పత్తిని శాసించిన ప్రజలూ, వేమన్న పద్యాల పుట్టుకకు కారకులైన ప్రేజలూ ఒక్కరు కారు.

అయితే వేమన్న, గురజాడలు ఇద్దరూ సమాజం మారాలనే బలమైన ఆకాంక్షను తమ రచనలద్వారా వ్యక్తపరిచారు.

గాంధీ తన దారిని బుద్ధుని బోధనల్లో వెతుక్కున్నట్టు వేమన నుండి గురజాడ ఉత్తేజం పొందాడని గంగాధరంగారు అభిప్రాయపడ్డారు. కావచ్చును. సంఘ సంస్కరణకోసం అవేదన పడ్డ గురజాడ వేమన్నను గాఢంగా అభిమానించి ఉండవచ్చు.

వేమన్న పద్యాలన్నీ ఆటవెలదిలో సాగినట్టు గురజాడ కవితలు ముత్యాలసరం (పూర్ణమ్మ మినహా) గేయ ఛందస్సులో సాగినవి. ఆటవెలది, ముత్యాలసరం రెండూ విదేశీ ఛందస్సులే. ఆటవెలదిని ఎందరు రచించి ఉన్నప్పటికీ అది వేమన్న సొంతమైంది. ముత్యాలసరానికి ఏ జానపద గేయాలు మూలమైనా అది గురజాడ పేరుతో ముడిపడిపోయింది.

---

39 ఆధునికాంధ్ర కవిత్వము: సంప్రదాయము – ప్రయోగము. పేజీ 230.
40 కవితా విప్లవ స్వరూపాలు – పేజీ 104.
41 తెలుగులో కవితా విప్లవ స్వరూపాలు.
42 ముత్యాలసరాలు పీఠిక.

నిస్సందేహంగా గురజాడ వెలిబుచ్చిన భావాలకు వేమన పద్యాలతో సామ్యం చూపవచ్చు. ఆ పని గంగాధరంగారు చేశారు. వారు చూపిన పోలికలనే ఈ కింద ఉదాహరిస్తున్నాను:

"రాతిబొమ్మ కేల రంగైన వలువలు
గుళ్ళు గోపురములు కుంభములును
కూడుగుడ్డ తాను కోరునా దేవుడు?

అనీ

రాయి దేవుడైన రాసులు మింగదా!

అనీ వేమన్న విగ్రహారాధన నిషేధిస్తే –

"మనిషి చేసిన రాయి రప్పకి
మహిమ కలదని సాగి మొక్కుతు
మనుషులంటే రాయిరప్పల
కన్న కనిష్టం!"

అని పై వేమన్న భావాన్నే గురజాడ ధ్వనిపరుస్తాడు.

గుహాలలోన జొచ్చి గురువుల వెదుకంగ
క్రూర మృగమొకండు తారసిలిన
ముక్తి మార్గ మదియె ముందుగా జూపురా!

అని వేమన్న తన సహజసుందరమైన వ్యంగ్యధోరణితో అంటే, దాన్నే –

'దేవుడెకడో దాగెనంటూ
కొండ కోనల వెతుకులాడే వేలా?'

అని వాచ్యం చేసి, సూటిడ్డెగా, ఘాటుగా అనేస్తాడు గురజాడ.

తనదు నాత్మయందు దైవంబు గలుగంగ
తీర్థ యాత్రల కీల తిరుగు నరుడు
గందపు తునకలను గాడ్డె మోసినయట్లు

అని వేమన్న అంటే –

కన్ను తెరచిన కనబడడో
మనిషి మాత్రుడియందు లేడో
ఎరిగి కోరిన కరిగి ఘూడో – ముక్తి!

అని గురజాడ అంటాడు.

పై ఉదాహృతులందు శరీరాలలో కించిత్తు భేదం కనిపిస్తున్నా, ఆత్మలు మాత్రం ఏకమే ననటంలో ఎవరికి ఏ విప్రతిపత్తి లేదనుకుంటాను."

14. కాళోజీ

వేమన జీవించిన కాలానికి దాదాపు మూడు వందలేండ్ల తర్వాత కాళోజీ జన్మించాడు.[43] కాని వేమన్న ఇప్పుడు పుట్టివుంటే అచ్చం కాళోజీలాగే ఉండేవాడు. ఇతని పూర్తిపేరు కాళోజీ నారాయణరావు. మిత్రులకు, అభిమానులకు కాళన్న.

కాళోజీని గూర్చి వ్రాసేవాళ్ళు అతడు వేమన వంటి వాడు అని వ్రాయడం కద్దు.[44] కాళోజీ 'ఆధునిక వేమన' అని కూడా ఉపన్యాసాల్లో బిరుదులిస్తుంటారు. కాళోజీని ఆధునిక వేమన అని పిలువవలసిన అవసరం లేదు. ఎందుకంటే – వేమన ఇంకా పాతపడలేదు. అద్యతనభావిలో, వేమన్న పాతపడిపోయి, అభినవ వేమనలు పుట్టుకొచ్చే అవకాశం కూడ కనిపించదు.

కాళోజీని చూడగానే విమర్శకులకు వేమన్న గుర్తుకు రావడానికి కారణమేమిటి? కాళోజీ వర్తమానకాలంలోని అన్ని వ్యవస్థల మీద దాడి చేశాడు. ఎక్కడ ఏ అన్యాయం జరిగినా దానిని కవిత్వంతో ఎదుర్కొన్నాడు. చెవులు కిర్రుమనేటట్టు ప్రతిఘటనలు సృష్టించాడు. ఈ లక్షణాలతో స్థూలంగా చూసినా కాళోజీ వేమన్నను స్ఫురింపజేస్తాడు.

అయితే తులనాత్మక పరిశీలన అంటూ మొదలుపెడితే వేమన పద్యాలకు ప్రతిబింబాలనదగిన కవితలేవీ కాళోజీలో మనకు దొరకవు.

వేమన్నలాగే కాళోజీ నాడి పట్టుకొని చూసి వెంటనే నిర్ణయాలకు రాలేము. అయితే వేమన్నకూ, కాళోజీకి ఒక మౌలికమైన సామ్యముంది. అదే వారి ప్రతిస్పందన విధానం (Mode of reaction). అన్యాయాలకు, దుర్మార్గాలకు వారిద్దరూ ఒకేరకంగా స్పందిస్తారు, యాభైల్లాంటి మాటలు విసురుతారు. ఈ విషయాన్ని కొంత వాచ్యంగా చెప్పుకున్నాడు కాళోజీ:

అవనిపై జరిగేటి అవకతవకలు చూచి
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు
పరుల కష్టము చూచి పగిలిపోవును గుండె
మాయ మోసము చూచి మండిపోవును ఒళ్ళు
పతిత మానవు జూచి చితికి పోవును మనసు
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు.

వేమన్న – (మైనస్) మతం = కాళోజీ అని చెప్పవచ్చు. అయితే మతానికి బదులుగా కాళోజీ కవితలో రాజకీయాలు చోటుచేసుకున్నాయి, దానికి కాల పరిస్థితులు కారణం.

ముప్పదేండ్ల క్రితం సిద్ధించిన స్వాతంత్ర్యం వల్ల అనుకున్న ఫలితాలు రాలేదు. దేశసేవ పేరుతో జరిగే మోసాలు, రాజకీయ నాయకుల పదవులవేట, దగా, దోపిడీ, నైతిక విలువల పతనం – ఇవన్నీ కాళోజీని నిరాశకు గురిచేశాయి. కలత చెందించాయి. స్వాతంత్ర్యానికి ముందు నిజాం రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో

---

43 జననం 1911.

44 అరవై యేండ్ల యోధుడు కాళోజీ – షష్టిపూర్తి సంచిక.

ప్రాణాలకు తెగించి పోరాడాడు కనుక అనంతర పరిస్థితులను చూసి కాలరుద్రుడైనాడు. చిత్తశుద్ధి నశించింది. ఎటు చూసినా రెండు నాలుకలు, రెండు రూపాలు.

మాయలోకము మాయ జనుల
మనసులోగల మాట యొకటి
పైకి నుడివెడు పలుకు ఒకటి
చేయదలచిన చేష్ట ఒకటి.

వేమన్న తన కాలంనాటి మతాచార్యుల మాయవేషాలను బట్టబయలు చేస్తే, కాళోజీ వర్తమాన సమాజంలోని రాజకీయనాయకుల గుట్టు రట్టు చేశాడు. ఈ విమర్శలో కాళోజీకి నీ, నా అనే భేదం లేదు. అనేక 'ఇజాల'కు నిలయమైన అధునిక వ్యవస్థలో కాళోజీ ఇజం ఏమిటి అని ప్రశ్నిస్తే సమాధానం దొరకదు. వేమన్నలాగే ఏదో ఒక 'పెడికిలి'లో ఇమిడే తత్త్వం కాదు కాళోజీది. "నిర్వచనానికీ పరిధికీ గిరికీ లొంగని మనిషి కాళోజీ. ఆయన సోషలిస్టా? కాంగ్రెసా? నాస్తికుడా? నక్సలైటా? గాంధేయుడా? అనే ప్రశ్నలు అప్రస్తుతాలు."

కరిన/కరుణాత్ముడు కాళోజీ – సురమౌళి షష్టిపూర్తి సంచిక.

మత ప్రమేయమున్నవారూ, ప్రజాస్వామికులనేవారు, వామపక్షాలవారూ అందరి ఆదరాన్ని ఎప్పుడో ఒకప్పుడు పొంది ఉన్నాడు కాళోజీ. ఏదో ఒక స్పష్టమైన 'నిబద్ధత' కావాలనీ, సాహితీరంగంలో కూడ మురాతత్త్వాలు ప్రబలిపోయిన ఈ కాలంలో కూడా కాళోజీ అందరివాడుగా కనిపించడానికి కారణం ఆయనలో అత్యంత శక్తిమంతంగా పలికే మానవతే. వేమన్నలాగే కాళోజీ ఎవరినీ మభ్యపెట్టడు. తనకు తోచింది, తాను తలచింది నిక్కచ్చిగా, ఎవడన్నా నొచ్చుకుంటాడేమోననే లౌక్యం లేకుండా చెప్తాడు. కాళోజీ ఎంత కటువుగా చెప్తాడో అంత నవనీతంగా కూడా చెప్తాడు.

చెమ్మగిలని కనులు బ్రతుకు
కమ్మదనము చాటలేవు
చెమ్మగిలని కనులు బ్రతుకు
కమ్మదనము చూడలేవు,
దప్పితీర గ్రోలనిదే
విప్పారదు మనసు మబ్బు
తలపులన్ని తీరనిదే
తలుపులేవి తెరచికొనవు.

వేమన్న తనకాలంలోని రాజులను తిట్టాడు. కాళోజీ ఆ రాచరిక వ్యవస్థ పతనానికి కృషి చేశాడు.

కాళోజీ కవితలు సూటిగా, సరళంగా ఉంటాయి. అందరికీ అర్థమయ్యే ప్రజల భాష కాళోజీది. తెలంగాణా మాండలికంలోని అనేక పదాలు కాళోజీ కవితల్లో కొత్త సొలగులు సంతరించుకున్నాయి. వేమన్న రాయలసీమలో పుట్టి ఆ ప్రాంతపు పలుకుబడులతో పద్యాలు రచించినప్పటికీ తెలుగు భాష వెలిగినంత దూరమూ స్థిరకీర్తిని పొందాడు. కాళోజీ తెలంగాణా ముద్రతో కవితలు వ్రాసినప్పటికీ అఖిలాంధ్రకవి అయినాడు.

కాళోజీ కవిత్వం పంక్తులనేకం సాహిత్యాభిమానుల రసనాగ్రాలను సూక్తులై అలంకరించాయి. కాళోజీ లిఖిత సంప్రదాయపు కవి అయినప్పటికీ అశులక్షణాలకు దగ్గరగా కనిపిస్తాడు. కాళోజీ కవిత అచ్చులో చదివినప్పటికంటే చదివించుకున్నప్పుడుగాని లేక ఆయనే చదువుతున్నప్పుడుగాని ఎక్కువగా రక్తి కడుతుంది. కొన్ని కవితలు చదువుకున్నప్పుడు ఒక పాదం పొడవు, ఒక పాదం పొట్టి, ఒకచోట విరిగినట్టు, మరోచోట గతి సారళ్యం కొరవడినట్టు అనిపిస్తాయి. కాని అవే కాళోజీ చదివినప్పుడు భాషయొక్క నిత్యవ్యవహారంలోని జీవమూ నిసర్గ రామణీయకతా ద్యోతకమవుతాయి.

కాళోజీకి ఒక ప్రాంతమని లేదు. దేశమంతా పర్యటించాడు. ఆధునిక కాలధర్మాన్ని అనుసరించి వేలాది సమావేశాల్లో ఉపన్యాసాలు చేశాడు. స్వీయ కవితాగానం కావించాడు. వాటిల్లో అవకతవకలు లేని సమాజంకోసం కలలు కన్నాడు. విశ్వమానవతా సందేశం వినిపించాడు. మనుష్యుల మధ్య సంపూర్ణ సహకారమూ, మైత్రీగల సంఘాన్ని వాంఛించాడు.

కులముతో పనిలేదు, గుణముతోడను లేదు
అందచందాలతో ఆవశ్యకము లేదు.
వయసుతో పనిలేదు, వరుసతోడను లేదు
కలిమిలేములు రెండు కలిసి నయ్యాటాడు
నచ్చజెప్పా చెకాని, రచ్చకీడ్చుటలేదు
మానవత్వము మెరుగు, మర్త్యలోకపు వెలుగు
సంపూర్ణ సహకార సంఘంబు మైత్రి.

అదేవిధంగా తన దృక్పథాన్నిగూర్చి చెప్తూ –

'నానా ఇజాల కడుగున చూడ
నా ఇజానికే అగుపడును జూడ'

అంటాడు. 'నా' అంటే మనిషి. మనిషి ఇజం, మానవత్వమే కాళోజీ కవితకు జీవం, జీవం.

14 మంది వేమన్నను పోలిన కవులను గూర్చి నా అవగాహన కెక్కినంత వరకు చర్చించాను. వారు ఇతర భాషా కవులైనప్పుడు కూడా సామ్యాలు నేను వీరుకున్నవే. వీటిలో కొందరు కవులనుగూర్చి వంగూరివారు, రాళ్ళపల్లి వారు ఇదివరకే చర్చించివున్నారు. వాటిని కొంత నా దృక్కోణానికి అనుకూలంగా మార్చుకున్నాను. కొందరు కొత్త కవులను చేర్చాను. వేమన్నలోని విశిష్ట లక్షణాలను మరింత భాసింపజేయడానికే నేనీ ప్రయత్నం చేశాను. వీళ్ళేకాక 17వ శతాబ్దంలోని మహారాష్ట్ర వేదాంతీ, సంస్కర్తా అయిన సమర్థ రామదాసు, తంజావూరు నేలిన శాహాజీ, తమిళ కవయిత్రి అవ్వాయి, గ్రీకుకవి ల్యూషియన్ మొదలైన వారినికూడ కొన్ని కోణాల్లో వేమన్నతో పోల్చవచ్చు.

ఇతర భాషా కవులగురించి ఎక్కువగా నేను ఇంగ్లీషు పుస్తకాలే చదివాను. కొన్నిసార్లు ఆ భాషీయులైన మిత్రులు దొరకనప్పుడు ఉటంకింపులు ఇంగ్లీషులోనే ఇవ్వవలసి వచ్చింది. ఉదా. గురు నానక్.

ఇంకా వేమన్నతో పోల్చదగిన కవులు అనేకులు మిగిలిపోయారు. ముఖ్యంగా వాగ్గేయకారులైన అన్నమయ్య, క్షేత్రయ్యలు. తెలుగు పలుకుబళ్ళను వాడడంలో వారిని వేమన్నతో పోల్చవచ్చు.

ఈ కవులందరిలో సమానగుణం ఒకటుంది. వీరందరూ దేశంలో విస్తృతంగా సంచారాలు చేశారు. నానా రకాల ప్రజల జీవితాల్లో నిమగ్నమై ప్రజా కవిత్వ సంప్రదాయానికి ఒరవళ్ళు దిద్దారు. వీరందరూ తమ రచనల్లో వాడిన భాష సామాన్యుల కందుబాటులో ఉన్నట్టిదే. ఆయా కాలాల సమకాలీన పరిస్థితులు వీరిలో ప్రతిబింబించినంతగా లిఖితసంప్రదాయపు కవుల్లో ప్రతిఫలించలేదు. వీరిలో ఎక్కువ మంది అలిఖిత సంప్రదాయానికి చెందినవారు; కాబట్టి వీరు నివసించిన కాలాలు, నిర్వివాదంగా నిర్ణయించబడినవి కావు. వీరిని గురించిన వాడుకకథలే ఎక్కువ.

★ ★ ★

ఎందుకంటే 1839లో ద్వితీయ ముద్రణం తర్వాతకూడ మరో సుపరిష్కృత ముద్రణం కొరకు కలలు కన్నట్టుగా తానే వ్రాసుకున్నాడు. ఏమైనా బ్రౌన్ సేకరించిన వేమన పద్యాల అపారనిధులే చాలు ఆయనకు మనం అచంద్రార్కం ఋణపడి ఉండడానికి.

వేమన పద్యాలేవి? కానివేవి?

I. ఉపోద్ఘాతం:

"ఈ పద్యం వేమన చెప్పినదేనా?"
"ఈ పద్యం వేమనది కాదనిపిస్తున్నది."
"ఈ పద్యంమాత్రం అచ్చంగా వేమన చెప్పిందే."

వేమన పద్యాలను గూర్చి మాట్లాడేవాడికి ఇటువంటి ప్రశ్నలూ, వ్యాఖ్యలూ ఎదురుపడడం సర్వసాధారణవిషయం. వేమన దృక్పథాన్ని గురించో, వేదాంతాన్ని గురించో, వివిధ విషయాల మీద వేమన్న అభిప్రాయాలను గూర్చో చెప్పవలసి వచ్చినప్పుడు పండితులు గొప్పచిక్కుల్లో పడిపోతున్నారు. ఒక విషయాన్ని సమర్థించడానికీ, అదేవిషయాన్ని ఖండించడానికి కూడ వేమనలో పద్యాలు దొరుకుతున్నాయి. తమకు నచ్చని పద్యాలను వాదం కోసమైనా వేమనవి కాదనే ప్రమాదం వేమన్న పద్యాల్లో ఉంది. ఇప్పటివరకు వేమన పద్యాలను పరిశీలించిన వారందరికీ ఈ ప్రమాదం తప్పలేదు. అది వారి తప్పా కాదు. నిజానికి అంతకన్న గత్యంతరం కూడ లేదు. ఇక సామాన్య ప్రజానీకానికి ఈ గొడవే పట్టలేదు. వేమన్న పేరుతో ఉండి నోటికి ఒదిగిపోయే ప్రతి పద్యాన్ని వేమనపద్యంగానే మనసారా పాడుకున్నారు. ఇది వేమన పలికిందేనా అనే మీమాంస వారికి కలగనేలేదు. అయితే వేమన పద్యాలేవి? కానివేవి? అనే జటిలమైన ప్రశ్నకు సమాధానమే లేదా? వేమన పద్యాల ద్వారా ఆయన దృక్పథం స్పష్టమైన రేఖలతో వెలువడే అవకాశమే లేదా? అనేవి పరిశోధకుల్ని నిరంతరం వేధించే ప్రశ్నలు కాబట్టి ఈ ప్రశ్నలకు సమాధానాల కొరకు నేను అన్వేషించదలుచుకున్నాను. నా అన్వేషణలో లభించే ప్రమాణాలపునాదుల పైననే నేను ప్రతిపాదించబోయే విషయాలను చెప్పాలనుకుంటున్నాను. నా ప్రమాణాలు నేనే కొత్తగా కనిపెట్టిన చిట్కాలు కాకపోయినా బహుముఖాలుగా సాగిన చర్చలో నిగ్గుతేర్చడానికి ప్రయత్నించాను. నా సాధనాలు నన్ను గమ్యం చేర్చినాయా అనేదానికంటే గహనారణ్య పరిస్థితిలో నాకు మార్గాన్ని మాత్రం ఏర్పరచినాయనీ, వేమనను గూర్చి నేను చేయబోయే వ్యాఖ్యలకు కనీసం ఆసరాగా నిలుస్తాయనే ఆత్మవిశ్వాసంతో ప్రారంభిస్తున్నాను.

II. గతంలో జరిగిన కృషి

ఇప్పటివరకు వేమన్నను గూర్చి పరిశ్రమ చేసిన వారందరినీ 'వేమన పద్యాలేవీ, కానివేవి' అనే యిబ్బంది కలవరపెట్టింది. 1922లో 'వేమన సంపూర్ణ జీవిత చరిత్రము – బోధనలు' అనే గ్రంథాన్ని రచించిన వంగూరి సుబ్బారావుగారు ఈ సమస్యను తాను పరిష్కరించుకున్న విధానాన్ని గూర్చి కొంత చెప్పారు (పుటలు 11–12):

"ఏ గ్రంథముకైన నంతఃపరీక్ష, బాహ్యపరీక్షయని రెండు విధములు. వేమన పద్యములలో గల్పితములనేకములున్నవను వాదముండుటచే నంతఃపరీక్ష బాహ్యపరీక్షలకు భేదమంతగా గనపడదు. అంతఃపరీక్షయనగా గ్రంథస్థ విషయములనే పరీక్షించి సత్యము బుజువుచేయుట. బాహ్యపరీక్ష యనగా గ్రంథమును గూర్చి యితరుల వ్రాతలు, మాటలు, నిదర్శనముల నాధారపఱచుకొని సత్యమును నిర్ధారించుట పైన జూపిన బాహ్యపరీక్ష కనువగు 10 సాధనములను సంఖ్య ననుసరించి యీ గ్రంథమునందు జూపుచుందును.[53] ఇదిగాక గ్రంథమునందున్న వాక్యముల గూడ జూపెదను. కావున పద్యముల గ్రంథప్రతి సరియైనది సాధ్యమైనంత వరకు నిరూపించుకొనవలయును. 1825 సంవత్సరము నాటికి బ్రౌను దొరగారు భిన్నదేశ ప్రతులను సంపాదించి, వాని నకారాదిగా విభజించి సూచిక ప్రకారము భాగముల ప్రకటించి యున్నారు. ఈ ప్రతి యిప్పటికి 100 సంవత్సరముల నాటిది. ఎక్కువగా ప్రతులలో సర్వసామాన్యముగ నున్న పద్యముల జేర్చినది. 100 సంవత్సరములకీవల ప్రకటించిన ప్రతులలో 'గుళాభిమాను' 'అభిరామయ్య కథలు' తదనుగుణమగు పద్యములు చేర్చిన చేర్చి యుండవచ్చును. కొందరు లైరాగి వేదాంతులు కొన్ని పద్యములు జేర్చియుండవచ్చును. కావున నీ విమర్శనమునందు బ్రౌను దొరగారి ప్రతినే నేను వాడియున్నాను. గ్రంథము నందలి పద్యసంఖ్యను గూర్చి చర్చించిన భాగములు జూచిన దీనిపై చర్చ తెలియగలదు. ఓరియంటల్ లైబ్రరీలోని 52 ప్రతులును, పరిషత్తులోని 5 ప్రతులును, పరిశోధక మహామండలిలోని 2 ప్రతులును, ముద్రిత ప్రతులును నేను చూచియుంటిని. ఇందు నేనుదాహరణముగ తీసుకొనిన పద్యములు చాలావరకు తాటియాకు ప్రతులలో నధమము రెండు మూడు ప్రతులలోనైన నున్నవని నేను స్వయముగ జూచినవేయని తెలుపుచున్నాను. కొన్ని పద్యముల వ్రాతప్రతులలో లేనివి యే గ్రంథము నందున్నవో ఆ ప్రతుల సంఖ్య తెలిపియున్నాను."

దీనివలన వంగూరివారు తమ విమర్శన గ్రంథంలో ఉదాహరించిన వేమన పద్యాలకు ప్రామాణికతను సంతరించడానికి కొన్ని ఆధారాలను సాధించారు. 1. అప్పటికి (1922 నాటికి) మూరేండ్లు క్రిందటిదీ, అన్నింటికంటె ప్రాచీనమైనదీ కాబట్టి బ్రౌన్‌దొర తొలిముద్రణం. 2. కనీసం రెండు మూడు ప్రతుల్లో ఉన్న పద్యాలు. 3. వ్రాత ప్రతుల్లో లేని పద్యాలు.

శాస్త్రీయ దృష్టితో పరిశీలిస్తే వంగూరివారు ఏర్పరచుకొన్న ప్రమాణాల్లో తర్కసహం కాని అంశాలు గోచరిస్తాయి. వేమన పద్యాల మొట్టమొదటి ముద్రణం కాబట్టి బ్రౌన్ దొర 1829 నాటి గ్రంథాన్ని ఎన్నుకోవటం సమంజసమే. కాని ఈ ముద్రణంలో ఉన్న పద్యాలన్ని వేమనవే అని విశ్వసించి, లేక తేల్చి ముద్రించినవి కావు. ఎక్కువ ప్రతుల్లో ఉన్న పద్యాలన్నీ ఇందులో చేర్చబడినా, లేని పద్యాలు కూడా అనేకం

53. 1. వేమన చరిత్ర (ద్విపద కావ్యము) 2. క్యాంబెలు దొర ఆంగ్లవ్యాసము 3. బ్రౌన్ తొలి ముద్రణం 4. వేదాంత సిద్ధాంతము 5. బందరు ప్రతి 6. The Age of Vemana 7. వేమనయోగి జీవితము 8. వేమన (రాళ్ళపల్లి) 9. వేమన కవి (చిలకమర్తి) 10. లక్ష్మణరావుగారి అముద్రిత వ్యాసం.

ఉన్నాయి. ఇందులో చేర్చిన పద్యాలు బ్రౌనుకు నచ్చిన పద్యాలే కాని వీటి ఎన్నికలో బ్రౌన్ పాటించిన ప్రత్యేక సూత్రాలేమీ లేవు. ఆయనే ఈ ముద్రణాన్ని గూర్చి 'It is mere selection' అని వ్రాసుకున్నాడు. కాబట్టి బ్రౌన్ ముద్రణం ప్రాచీనమైనదే కాని ఈ విషయంలో ప్రామాణికమైనది కాదు.

ఇక రెండు మూడు ప్రతుల్లో ఉన్నంతమాత్రాన అవి వేమన పద్యాలే అని నిర్ధారణ చేయడంకూడ సమంజసం కాదు. వంగూరివారు చెప్పిన లెక్క ప్రకారమే 59 ప్రతులున్నాయి. ఇన్ని ప్రతులున్నప్పుడు రెండు మూడు ప్రతులపైనే ఆధారపడలేము. పైగా ఆ రెండు మూడు ప్రతుల విలువ యేమిటి? వాటిని ఎన్నుకున్న పద్ధతులేమిటి? అనేవి కూడ విచారణీయాంశాలు. తర్వాత, వ్రాతప్రతుల్లో లేని పద్యాలను కూడ ఏ పద్ధతుల ప్రకారం చేర్చుకున్నారో తెలియదు.

వంగూరి వారికన్న అధికతర స్పృహతో వేమన పద్యాలను గూర్చి శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ 'వేమన' అనే తమ ఏడు ఉపన్యాసాల గ్రంధంలో చర్చించారు. వేమననుగూర్చి వెలువడిన గ్రంధాలలో ఇంతటి మౌలికమైనదీ, విపులమైనదీ మరొకటి లేదు. వేమన్నపై పరిశోధనకొక బలమైన నేపధ్యాన్ని ఏర్పరచి వివృతం కావలసిన అనేక పరిష్కార ద్వారాలను మొదటిసారి తన ప్రశ్నాపరంపరలతో తట్టిన ప్రతిభ రాళ్ళపల్లివారిది.

ఉపోద్ఘాతరూపమైన మొదటి ఉపన్యాసంలో "– వేమన పద్యములను జదివి యందుమూలమున నతని వివిధ సిద్ధాంతములను నిర్ణయించుటకు బూనుకొంటిమేని మనకు కొన్ని కష్టములున్నవి. వానిలో మొదటిది అతని పద్యములేవి, కానివేవి యని నిర్ణయించుట."

"వేమన" గ్రంధ రచనలో శ్రీ రాళ్ళపల్లికి ఉపకరించిన గ్రంధాలు దాదాపు తొమ్మిది ఉన్నాయి. ఆయన ఉదహరించిన పద్యాలన్నీ బందరువారు ముద్రించిన 'వేమనసూక్తి రత్నాకరం' లోనివే. పారభేదాలు సంభవించినప్పుడు మాత్రమే తక్కిన ముద్రితాముద్రిత ప్రతుల్లోని పద్యాలను ఉదహరించారు. ప్రాధమికంగా శర్మగారి 'వేమన' గ్రంధరచనకు బందరువారి ముద్రణమే మూలాధారం. దీనిలో నాలుగువేల పద్యాలున్నాయి. కాని ఈ పుస్తకాన్ని కూడ రాళ్ళపల్లివారు సంపూర్ణంగా విశ్వసించలేదు. నాలుగువేల దాకా పెరిగిపోయిన వేమన్న పేరుతో ఉన్న పద్యసంచయంలో వేమన్న పద్యాలను గూర్చి అయన చేసిన అన్వేషణలో ఈ క్రింది పరిశీలనలు బయటపడ్డాయి:

1. విమర్శించి చూసి అచ్చుప్రతుల్లో నుండి కనీసం వేయి పద్యాలైనా తొలగించివేయవలసి ఉంటుంది.
2. పద్యాల రూపాంతరాలను పారాంతరాలుగా పరిగణించడం వల్ల పద్యసంఖ్య పెరిగింది. కాబట్టి వాటివి వేరుగా లెక్కించరాదు.
3. బలమైన హేతువు లభించనంతవరకు ఆటవెలదులు కాని పద్యాలు – అంటే కందాలు, చంపకాదులైన వృత్తాలు, పాటలు, వచనాలను వేమనకృతాలుగా నమ్మరాదు.
4. మూలపారాన్ని గుర్తించవలసిన అవసరం ఉంది.
5. దిద్దుబాట్లు తొందరవలన అర్థం చెడివుంటుంది. కాబట్టి అర్థభావాల మీద ఆధారపడరాదు. ప్రక్షేపాల నిర్ణయంలో పద్యరచనా స్వరూపంపై ఆధారపడాలి.

మొత్తంమీద అనేక ముద్రితాముద్రిత ప్రతులను సేకరించి, సంప్రదించి సవిమర్శక దృష్టితో పరిశీలిస్తేతప్ప ఏ నిర్ణయమైనా సాధ్యం కాదని భావించినారు. సహేతుకమైన

సాక్ష్యాలు దొరకనంతవరకు కొన్ని నమ్మకాలు ఏర్పరచుకొనక తప్పదు, కొన్ని సందేహాలు వెలిబుచ్చకా తప్పదు అని అభిప్రాయపడ్డారు. వేమన పద్యాలను గూర్చి హేతుబద్ధంగా మౌలిక చర్చ చేసినవారిలో శ్రీ శర్మగారే ప్రథములు. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే – వేమన పద్యాల నిర్ణయంలో సమర్థవంతమైన పై సాధనాలను ప్రకటించిన శర్మగారు తమ గ్రంథరచనలో వీటిని అంతగా పాటించలేదు. ప్రాచ్యలిఖిత భాండాగారంలోని 50 ప్రాతప్రతులను చూసినామని చెప్పినా, 19 సంపుటాల నుండే ఉదాహరణలను ఇచ్చారు.

ఆటవెలదులుకాని పద్యాలను నమ్మలేనన్న శర్మగారే దీనికి విరుద్ధంగా అనేక కందాది పద్యాలను తమ గ్రంథంలో వాడుకున్నారు. మూలపాఠాన్ని నిర్ణయించవలసిన అవసరాన్ని గుర్తించి కూడా ప్రాచీనప్రతి కొరకు ప్రయత్నించలేదు. ఇటీవలి 20వ శతాబ్దపు ప్రారంభంలోని బందరు ముద్రిత ప్రతినే తమ పద్యాలకు ఎన్నుకొని, పాఠాలు విభేదిస్తున్నప్పుడు మాత్రమే ప్రాతప్రతుల్లోని పద్యాలను ఉదాహరించారు. కనీసం వంగూరివారివలె ముద్రితప్రతుల్లో పాతదైన బ్రౌన్‌దొర ముద్రణాన్నికూడ వారు ఎన్నుకోలేదు. బ్రౌన్‌దొర ముద్రణంపట్ల గౌరవం లేక కాదు. వారే దానిని ప్రశంసించారు కూడ. **"కావుననే అందందు యనావశ్యకమైన సవరణలున్నను, చిన్నదైనను, ఇప్పటికిని బ్రౌన్‌దొర ముద్రణమే సర్వోత్తమమని చెప్పటకు సిగ్గుచున్నది"** (పేజీ 20). బ్రౌన్‌దొర ముద్రణంలో సవరణలున్నాయని దానిని నిరాకరించి ఉంటే, కులాభిమాన దృష్టితో ప్రక్షిప్తాలకు గురిచేయబడిందని అన్నవారు, పూర్ణయాచారి బందరు ముద్రణాన్ని కూడ పరిహరించవలసి ఉంది. మొత్తంమీద వాలుగువేలదాకా లభిస్తున్నా వేమన పద్యాలలో మూడు వేలే వేమనవిగా మిగుల్తాయని అభిప్రాయపడుతున్నారు శర్మగారు. ఇది ఉజ్జాయింపు లెక్కే కాని కచ్చితంగా లెక్కపెట్టి చెప్తున్నది కాదు.

III. ముద్రితాముద్రిత గ్రంథాల్లో వేమన పద్యాలకు జరిగిన హాని

(i) అముద్రిత ప్రతులు (తాళపత్ర, కాగితపు ప్రతులు)

బ్రౌన్ తనకు లభించిన తాళపత్ర ప్రతుల పరిస్థితిని ఇట్లా వర్ణించాడు: "They proved to be full of errors of every kind, in orthography, metre and meaning; no two copies followed the same arrangement, and they varied in extent from two to eight hundred epigrams."[54]

వేమన పద్యాల లేఖకులలో చాలామంది పండితులు కారు. కనీసపు భాషాపరిజ్ఞానం లేనివారు కూడ ఉన్నారు. లిపిదోషాలు అసంఖ్యాకం. లేఖకులు సాధారణంగా చేసే దోషాలనుగూర్చి చెప్పే ఓ శ్లోకాన్ని బ్రౌన్ సేకరించి భద్రపరచారు దానిని ఉదహరిస్తున్నాము:

54. Verses of Vemana, C. P. Brown 18-9

బిందు, దుర్గిపి, విసర్గ, దీర్ఘికా
శృంగ, పంక్తి పద – భేద దూషణం,
హస్త వేగజ, మబుద్ధి పూర్వకం,
క్షంతు మహార్హ నిరీక్ష్య సజ్జనాఃll.55

వేమన పద్యాల ప్రతుల్లోని వ్రాత చాలావరకు చక్కనిది. వీటిలో జరిగిన లోపాలు కూడ ఒక క్రమపద్ధతిలో జరిగినట్టు తోస్తున్నది. ఉదాహరణకు 'స' వచ్చినచోటులలో దానికి బదులుగా తరచుగా 'శ'ను వ్రాశారు. పదాది, పదమధ్యం, పదాంతం అనే భేదం లేకుండా ఈ పద్ధతి కనిపిస్తున్నది. పదాదిని అచ్చులైన ఆ, ఇ లకు బదులుగా హల్లులైన యకార, యికారాలను మరియు 'ఉ, ఒ' లకు బదులుగా 'వు, వొ' లు వాడబడినాయి. శకటరేఫం ఎక్కడోకాని ప్రత్యక్షం కాదు. శ, ష లు ఊష్మాలు. వాటికి ఉచ్చారణాసామ్యం అధికం. ఇప్పటికీ కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా తెలంగాణా గ్రామీణ వ్యవహారంలో 'శ'కు బదులుగా 'ష' ఉచ్చరించబడడం కనిపిస్తుంది. పదాదిని అచ్చుకు బదులు హల్లును ఉచ్చరించడం వింటాం. దీనినిబట్టి వేమనపద్యాలను వ్రాసిన వ్రాయసగాండ్ర లేఖనం మీద వారి ఉచ్చారణ ప్రభావం గాఢంగా ఉన్నదని చెప్పవచ్చు. వేమన పద్యాలను వ్రాసినవారు పండితులు కారు అనడానికి దీనినికూడ నిదర్శనంగా చూపవచ్చు.

వేమన పద్యాలలో సీసపద్య గంధిలమైన ఆటవెలదులు అనేకం ఉన్నాయి. ఒక ఆటవెలది పాదం, తర్వాత తేటగీతి పాదం, తర్వాత రెండు ఆటవెలది పాదాలు – ఈ విధంగా పెనవేసుకుపోయి పద్యాలు కోకొల్లలు. అరణ్యంలో గచ్చపొదలలాగా అల్లుకుపోయిన ఈ పద్యాలను వేరుచేసి ఒక ఉద్యానంగా తీర్చిదిద్దవలసి ఉన్నది. ఈ పద్య సాంకర్యం ఈ రెండు పద్యభేదాలతోనే ఆగిపోలేదు. తరలం, మత్తకోకిలలు కూడ కనిపిస్తాయి. పామరులైన లేఖకులు వేమన పద్యాలను "అబుద్ధిపూర్వకంగా" నైనా చాలా చెరిచారు. తమ మిడిమిడి జ్ఞానంతో వేమన పద్యాలను దిద్దడానికి వెనుదీయలేదు. స్థలవిస్తరణ భీతితో ఇక్కడ ఉదాహరణల తోలికి వెళ్ళడంలేదు. నిజానికి ఎన్ని ఉదాహరణలిచ్చినా తక్కువే. చెప్పకోదగిన విషయమేమిటంటే – తమ పరిమిత లేక స్వల్ప పరిజ్ఞానంపట్ల లేఖకులకు కూడ నమ్మకంలేదు. తమ దోషాలపట్ల భయమున్నది. అందుకే గ్రంధాంతంలో –

వ్రాత తప్ప వలన వాచకు లలగక
తప్ప గల్గెనేని తగినయెడల
వలయునక్షరములు వర్ణించి వ్రాయుడీ
సుకవులైనవారు సురుచిరముగా. *(c.1728)*

అని వ్రాసుకున్నారు. మకుటంలేక రక్షింపబడిందిగాని ఈవరకిది వేమన పద్యసంచ యంలో చేరిపోయేదే. లేఖకులు గావించిన ఇటువంటి 'సొంత కవిత్వాలకు' వీటిలో లోటు లేదు. వ్రాస్తూ వ్రాస్తూ ఏ పదునైన వేమన పద్యమో వచ్చినప్పుడు దానికి ప్రతిస్పందనగా తామూ స్వకపోలజనితమైన సరుకును చేర్చడానికి సందేహించలేదు. లేఖకులు ప్రతుల పైన తమ 'హస్తలాఘవా'న్ని చూపే దుస్సంప్రదాయం పరిశోధకులందరికీ అనుభవైకవేద్యమే.

55. D. 3142 C. P. Brown's dictionary notes on Compbell's Dictionary of Telugu language Vol.II. Page 47

తాళపత్ర ప్రతుల్లో జరిగిన అనేక అవకతవకలను గూర్చి సందర్భం వచ్చినచోటులలో నిరూపిస్తాను.

ఇక కాగితపుప్రతుల్లో కొన్నిశ్లోకాలు కూడ ఎంత విచిత్రంగా చేర్చబడ్డాయో ఆశ్చర్యం వేస్తుంది. ఈక్రింది ఉదాహరణ చూడండి:

మహమ్మదు కులానందన తిర్యోజ్యోతి త్రిలోక బహామనీ
తీరతో మక్కా పవిత్రం గోవు మాంస పాపవిమోక్షణం
బలహీల పోయిలతా మహమ్మదు రసులల్లా!
కహో విరపర వేమో. (1725, 92)

ఇటువంటి చెత్తనంతా వేమన పద్యాలలో నుండి ఊడ్చి పారెయ్యవలసి ఉన్నది.

(ii) ముద్రిత ప్రతులు

(ఎ) వావిళ్ళవారి కడపటి ముద్రణం[56]

వావిళ్ళవారి వేమన పద్యాల చిన్నసైజులో ఉన్న లావుపాటి గ్రంధం 1922లో వెలువడింది. ఇందులో 2728 పద్యాలున్నాయి. నాలుగువేల పద్యాలతో వెలువడిన పూర్ణయాచారి బందరు ముద్రణం తర్వాత మూడేళ్ళకు ఇది ముద్రించబడింది. దీనిలో రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారి పీఠికా, శేషాద్రి రమణ కవుల 'వేమన జీవితము' ఉన్నాయి. దీనికి తాత్పర్యం వ్రాసినవారిపేరు లేదు. దీనికన్న ముందు వావిళ్ళవారే అచ్చువేసిన వేమన పద్యాలను పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు పరిష్కరించి తాత్పర్యాలు వ్రాశారు. ఇందులో వేమన పద్యాలు 19 విభాగాలు చేయబడ్డాయి. వేమన పద్యాలను ఇన్ని భాగాలుగా విభజించి ప్రకటించడం ఇదే మొదటిసారి. కాని దీనిని ముద్రించడంలో అనేక లోపాలు జరిగాయి. చాలా పద్యాలకు నెంబర్లే అచ్చుకాలేదు దాదాపు 20 పద్యాలు రెండుసార్లు వేరువేరు విభాగాల్లో వస్తాయి. "ఒక పద్ధతిలో జేరవలసిందింకొక పద్ధతిలో జేరుట, ఇట్లు వ్యత్యయముగలుగకుండ జూచుట కడుంగడు శ్రమావహము" అని పరిష్కర్త చెప్పుకొన్నా, పద్యాలను ఆయా విభాగాల్లో చేర్చేటప్పుడు "గందరగోళము" నకు గురయ్యారు. కాబట్టి ఒక పద్యం రెండుచోట్ల సాక్షాత్కరిస్తున్నది. ఒక పద్యాన్ని రెండుచోట్ల ముద్రించినప్పటికీ రెండో దానిని అదనపు సంఖ్యగా చేర్చుకోవడం అనుచితమైనపని. ఇందులో మొత్తం 2728 పద్యాలు ఉన్నాయని చెప్పినా అది పరిష్కర్త పొరపాటువల్ల ఏర్పడిన సంఖ్య మాత్రమే. నిజానికి ఇందులో 2718 పద్యాలే ఉన్నాయి. అంతేకాక 300 లకు పైగా పద్యాలు కొద్దిపాటి మార్పులతో మళ్ళీ మళ్ళీ వచ్చాయి. పరిష్కర్తల లేక ముద్రాపకుల పొరపాట్లవలన వేమన పద్యసంఖ్య కెట్లా ముప్పు వాటిల్లుతూ వస్తున్నదో చూపడానికిదొక మంచి ఉదాహరణ.

56. వావిళ్ళవారు వేమన పద్యాలను ముద్రించటం ఎప్పుడు ప్రారంభించారు, మొత్తం ఎన్ని ముద్రణలు తెచ్చారు అనేది ఇంకా పరిశోధించవలసి ఉంది. 1879 నాటి 1157 పద్యాల ముద్రణం బహుశా మొదటిది కావచ్చు. కాని ఇది బ్రౌన్ 1839 నాటి వేమన పద్యాలు ద్వితీయ ముద్రణకు నకలు ముద్రణేతప్ప వేరుకాదు. దీనికే 1910, –16, –19, –28 లలో పునర్ముద్రణలు వెలువరించారు. ఇవిగాక 1911, 1917 (దీనికే శ్రీ రాళ్ళపల్లి పీఠిక రాశారు) –22, –25, 55 లలో వివిధ పద్యసంఖ్యల్తో వెలువడినవి కనపడుతున్నాయి.

బ్రౌన్ తొలిసారి 693 పద్యాలతో వేమన పద్యాలను ముద్రించాడు. పదేళ్ళ తరువాత అయన 1164 పద్యాలతో రెండవ ముద్రణాన్ని వెలువరించాడు. బ్రౌన్ రెండవ ముద్రణం తర్వాత 84 ఏళ్ళకు, అంటే 1913లో పూర్ణయాచారి బందరు ముద్రణం నాలుగువేల పద్యాలతో వెలువడింది. అచ్చులో ఎక్కువ పద్యాలతో వెలువడిన మొదటిప్రతి ఇదే. వావిళ్ళవారి ప్రతి బ్రౌన్ ముద్రణంకన్నా ఎక్కువ పద్యాలతో, బందరు ప్రతికన్నా తక్కువ పద్యాలతో ముద్రించబడింది. కాబట్టి పద్యసంఖ్య విషయంలో ఈ ముద్రణం ప్రదర్శించిన ప్రత్యేకత ఏమీ లేదు.

సాయపడిన వారికి కృతజ్ఞతలు చెప్పడం, ఆధారాలను తమ గ్రంథాలలో పేర్కొనకపోవడం మనవారికి అబ్బని మంచిసంప్రదాయాలు. వేయి సంవత్సరాల క్రితం ఆదికవి నన్నయ నారాయణభట్టును తన మహాభారతంలో పేర్కొన్నా, తెలుగువాడి దళసరి చర్మాన్ని అది ఏమాత్రం స్పర్శించలేకపోయింది. వావిళ్ళవారి ప్రతిలోకూడ పద్యాలను యెత్తి వ్రాసుకోవడంలో ఉపకరించిన ప్రతులను పేర్కొనడం జరగలేదు. ఎందుకు పేర్కొనలేదు? దానికి కారణాలేమిటి? అనే వివాదంలోనికి ప్రస్తుతం నేను వెళ్ళదలచలేదు. కాని వారు పేర్కొననిదానిఫలితంగా పరిశోధకుని పరిశ్రమ అధికమయింది. వావిళ్ళవారు పేరు చెప్పకుండా అచ్చువేసుకున్న పద్యాల్లో చాలాభాగం బ్రౌన్ సేకరించిన తాళపత్ర ప్రతులు మరియు ఆయనే వ్రాయించిన కాగితపు ప్రతులలోవివే. ముఖ్యంగా ఓరియంటల్ లైబ్రరీలోని డి.1721, డి.1723, డి.1725, డి.1728, డి.1735 మొదలైన నెంబర్లుగల ప్రతులలోనివే. ఇవేకాక బ్రౌన్ సేకరణలలో లేక బందరు (?) ప్రతిలో ఉన్న పద్యాలు దాదాపు రెండువందల దాకా ఉన్నాయి.

ఈ గ్రంథంలో వేమనపద్యాలను పరిష్కరించినవారు పండితులు. వారి లక్షణ విధేయత, సాంప్రదాయకదృష్టి ఈ పరిష్కరణలో కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి. వేమన పద్యాలకు అరసున్నాలు చేర్చిన ఘనతకూడ వీరికి దక్కుతున్నది. వీరి చేతిదెబ్బలకు వేమన పద్యాలు కాళ్ళు విరిగి కుంటివైపోయాయి. దిద్దుబాట్ల తొందరలో అనవసరమైన కొత్త మార్పులతో వేమన కవిత్వ స్వభావాన్నైనా గమనించకుండా వీరు చేసిన సవరణలు వేమన పద్యాలను నిలువెల్లా చెరిచాయి.

వ్రాతప్రతులను దగ్గరుంచుకొని ఇందులో చేయబడ్డ కొన్ని మార్పులను చూస్తే ఇచ్ఛానుసారంగా ఎట్లా దిద్దిపారేశారో తెలుస్తుంది.

ఆకరాలు	వావిళ్ళ ప్రతి
1. ఈతగిండ వంటి యిసుమంత యోనికి ఆశపడును నరుడు అవనిలోన తోయజాక్షుల మాయ తోయనెవ్వరి వశము (డి.1725)	1. ఈతగిండ వంటి దెరిగియు దానికే యాసపడును మూర్ఖుడవనిలోన దోయజాక్షి జూపి తొలగంగ వశమౌనె. (11)

2. గాడ్డెమేని నిండ గంధంబు బూసిన యేమి యెరుగలేక యెగశి తన్ను నీడుకాని దానికిష్టమీలాగురా (డి.1721)	2. గాడ్డెమేని నిండ గంధంబు బూసిన బూదిలోన బడును బొరలు మరల మోటువారి సాగసు మోస్తరియ్యది సుమా (26)
3. మంత్రమెల్ల మరచి మధురాధరము దల్చు నేవిధమున భక్తుడేమగు నిన్ను యోని జూచి పరమ యోగంబు మరతురా (డి.1721,– 73)	3. మంత్రమెల్ల మరచి మధురాధరము గ్రోలి ఎట్లు మొలకు డొడ నెఱుగగలడు ఉవిద జూచి పరమ యోగంబు మర చును.
4. ఉత్పత్తిశూద్రుండు వుత్తమోత్తము డెటు సతికి శూద్రత్వంబు సర్వదాను తల్లి శూద్రురాలు తానెట్లు బ్రాహ్మడో (డి.1723)	4. ఉదయమందు శూద్రుడుత్తమోత్తము డెటు సతికి శూద్రతనము సత్యమే కద తల్లి శూద్రమయ్యె తానెట్లుబాపడు
5. చార్వాక మతమున జగతిలో భవకోటి శక్తిశైవంబని చెలగియుండి చండాలసేవకు చెలువంది చెడురురు. (1723)	5. చాలాదయ్య యింక చార్వాక మతరతి శక్తిశైవ మనుచు జాలనమ్మి సరశిమిగిలిచెడును చండాలసేవచే (86)
6. వెర్రినక్కలవలెను వేదములు జదివేరు వేదసారమంత వేమన యెఱుగును (1721)	6. వేనవేలు చేరి వెట్టి కుక్కల వలె అర్థహీన వేద మఱచు చుండ్రు కంరశోషకంబె కలిగెడి ఫలమేమి? (115)
7. స్వానుభూతి లేక శాస్త్రవాసనలచే సంశయంబు చెడదు సాధకునకు చిత్రదీపమందు చీకటి చెడనట్లు (1769)	7. స్వానుభూతిలేక శాస్త్రవాసనలందు సంశయంబు లేని సాధనమున చెలగుదీపమట్టు చిత్స్వరూపమునందు (177)
8. ఇంచుకంతయోని కీగెడు జనులు కంచముకడ పిల్లి గాచునట్లు పంచబాణునింట బానిస కొడుకులు (172)	8. ఇంచుకంత సుఖమె యీలేడు జగ ములు కంచమునకు బిల్లి కొలిచినట్లు పంచబాణుబారి బడలుచు (406)
9. పడుచు నిచ్చువాని పద్యమిచ్చినవాని కడుపు చల్లజేసి ఘనతజేసి నడువనేరనివాడు వాబుల్ల గుడవనా (డి.1723)	9. పడుచునిచ్చినతని బత్తెమిచ్చినవాని గడుపు చల్లజేసి ఘనతజేసి నడుప నేర నతడు నాలిముచ్చేగదా (1148)

ఇంకెన్నో ఉదాహరణలు చూపవచ్చు. గ్రంధంలో నాలుగింట మూడువంతులు ఇదే పరిస్థితి. దిద్దబడినవన్నీ వేమన రచించిన పద్యాలే అని ఘంటాపధంగా నేను చెప్పడంలేదు. సలక్షణమైన కొలతలతో చూస్తే వాటిలో భాషాదోషాలు లేకపోలేదు. అశ్లీలపదాలు కూడ దొర్లినవి. కాని వేమనపద్యాలను కొలవడానికి కావలసిన ప్రమాణాలివి కావు. అయినా వావిళ్ళవారు తమ పరిష్కరణంలో అనుసరించిన పద్ధతులు కూడ యేమీ లేవు. ఈ పరిస్థితిని మనసులో పెట్టుకొనే శ్రీ శర్మగారు –

"ప్రాతప్రతుల స్థితి యిట్లుండగా అచ్చుప్రతులు మరింత యసహ్యముగా నున్నవి. అందును 'గుజిలి' ప్రతులకన్నా 'పరిశోధించి' వేసిన నవనాగరకుల ముద్రణములు చాల అశ్రద్ధను వెలిబుచ్చుచున్నవి. వేమన స్వభావము, మతము, కవిత్వ ధర్మము, భాష మొదలగు వానివేమియు గమనింపక, ప్రాతప్రతుల పొరములను విచారింపక, అర్థ భావములకు వచ్చు ననర్థమును లక్ష్యపెట్టక, దిద్ది ముద్రించిన పొరము లనేకములందు గలవు." (వేమన పేజీ 9)

వేమన పద్యాలు అచ్చుకు రాకమునుపే, ప్రాతప్రతుల స్థితిలో ఉన్నప్పుడే, ఈ దురవస్థ మొదలైంది. లేఖకుల అజ్ఞానంతో, దానిలో నుండి పుట్టిన స్వంత కవిత్వంతో బరువైన పండిత హస్తాల తాకిడిలో, తమ అభిరుచులకు వ్యతిరేకమైనప్పుడు పట్టుపట్టి పద్యాల తలలు గొరిగిన స్వార్థబుద్ధులతో వేమన కవితామూర్తి బాహ్యారేఖలు చెరిగి కలగాపులగమైనది.

ఇక "దిద్దుబాట్ల తొందర" ఇట్లా ఉంటే "ప్రక్షేపాల పాపం" ఎట్లా పెరిగిపోయిందో చూద్దాం. వావిళ్ళ ప్రతిలో దాదాపు వందపద్యాలు కొత్తవి చేర్చబడ్డాయి. బ్రౌన్ సేకరించిన 54 తాళపత్ర ప్రతులలోగాని ఆయనే ప్రాయించిన 16 కాగితపు ప్రతులలోగాని ఇవి కనిపించలేదు. అనేక తాళపత్ర ప్రతుల ఆధారంగా తయారైన బందరు ప్రతిలో కూడ ఇవి కానరావు. మచ్చుకు ఒకటి మాత్రం చూపుతాను:

బౌద్ధమతమువారు బుద్ధి దైవంబని
పొచ్చు తక్కువాడి తుచ్ఛమతిని
గాడ్దెల గుమివలె గక్కున బడుదురు (71)

ఏ ప్రతిలోనూ లేనంతమాత్రాన అవి వేమనపద్యాలు కాకుండా పోతాయా, దేశంలో ప్రతులకెక్కక ప్రజలవాడుకలో ఉన్న పద్యాల సేకరణలు కావచ్చుగదా ఇవి? అని వాదించవచ్చు. కాని దానికిట్లు సమాధానం చెప్పవచ్చు. లభ్యమౌతున్న ముద్రితాముద్రితప్రతులనే సరిగా పాడుకోని పరిష్కర్త అంత శ్రమ తీసుకుంటాడని ఎవరూ నమ్మలేరు. పైగా వేమన పద్యాలను గుర్తించడానికి మనం చర్చించలోయే ప్రమాణాలకు అవి ఒదిగితే వాటిని ఒప్పుకోవడంలో అభ్యంతరం ఉండదు.

(బి) బందరు ప్రతి:

'వేమన సూక్తి రత్నాకరము' అనే పేరుతో రాయవరపు పూర్ణయాచారి అనే బందరు వాస్తవ్యుని విశేషకృషి కారణంగా 1913లో వెలువడ్డ గ్రంధమిది. పూర్ణయాచారి డిస్ట్రిక్ట్ పోలీసు ఆఫీసులో క్లర్కుగా చేరి మంచిపేరుతో 1900 సంవత్సరంలో రిటైరయ్యాడు.

"పురాతన గ్రంథములను వెల్లడికి దెచ్చు కోర్కెతో ఇన్‌స్పెక్టర్ ప్రమోషన్ కూడ వదులుకొ"న్న ప్రజాహితశీలి ఈయన. బందరులో శ్రీ శాంతా మల్లేశ్వరస్వామి ఆలయంలో విడిసిన శ్రీ లంక రామయోగిగారి ముఖతః వేమనపద్యాలను వివి ఆకర్షితుడై వేమన పద్యాలసేకరణకు ఉద్యమించాడు. రామయోగిగారి వద్దనే ఒక ప్రతి దొరికింది. 1200 పద్యాలు కలిగిన ఓ బజారు ముద్రిత ప్రతితో[57] దీనిని 'కంపేరు' చేయగా తాళపత్ర ప్రతిలోని పద్యసంఖ్యకంటె ఎక్కువగా తేలింది. బ్రౌన్ సేకరణల్లోగాని, మరే ఇతర తాళప్రతులలోగాని ఇన్ని పద్యాలు కలిగినప్రతి కానరాదు. ఇక ఆఫీసుకు మూడునెలలు సెలవుపెట్టి విజయనగరంలోని మండూరి వీరయోగి, చెన్నపట్టణంలోని పెరంబాకం మునియాచారి, సిద్ధాంత సిద్ధయోగి, మండూరులోని కనగాల వీరయోగుల వద్దకు వెళ్ళి, వారివద్ద ఉన్న అనేక తాళపత్ర ప్రతులలోని వేమన పద్యాలను కాపీ చేసుకున్నాడు. అంతేకాకుండా, కొండవీడు, కర్నూలులలో కూడ కొన్ని ప్రతులను సంపాదించాడు. అన్నింటిని 'కంపైలు' చేయగా 4035 పద్యాలు తేలాయి. ప్రతులసంఖ్య చెప్పబడలేదుగాని బహుశా పదికి తక్కువగాని తాళపత్ర ప్రతుల ఆధారంగా సాధించబడిన పద్యసంఖ్య ఇది. ఒక్కచేతిమీదుగా పూర్ణయాచారి కావించిన గొప్ప పరిశ్రమను పరికిస్తే వేమన పద్యాల సేకరణలో గాని, వాటితో ఆయన పడిన తంటాలలోగాని బ్రౌన్ తర్వాత ఈయన పేరే ఘనంగా చెప్పకోవాలి. ప్రతులను 'కంపైలు' చేసిన పూర్ణయాచారి పరిష్కరణ బాధ్యతను శ్రీ నాదెళ్ళ పురుషోత్తమశాస్త్రులవారికి అప్పగించాడు. 1910లో పని పూర్తయింది. 1913లో తన విశేష కృషిఫలం ప్రజలకంటపడకముందే పూర్ణయాచారి కాలధర్మం చెందాడు. ఆయన వాంఛితార్థాన్ని తెలిసిన ఆయన కుమారుడు రాయవరపు కుమారయ్య అదే సంవత్సరంలో దీనిని అచ్చువేయించి ప్రకటించాడు. ఇది 350 పేజీల గ్రంథం. దీనిలో **'వేమన యోగీంద్ర చరిత్రము'** అనే 30 పేజీల వచన భాగముంది. అందలి విషయాలను గూర్చి సందర్భానుసారంగా చర్చిస్తాను. 5 పేజీల తప్పొప్పుల పట్టిక గ్రంథ ప్రారంభంలో చేర్చబడింది. గ్రంథాంతంలో **'పద్యముల వివరము'** అనే పేరుతో ఇందులో వాడబడిన వివిధ పద్యాలసంఖ్యలు ఇవ్వబడ్డాయి. గ్రంథం మొదలూ చివరా అభిముఖాసీనుడైన వేమన రేఖాచిత్రం ఉంది. 4035 పద్యాలతో వేమన పద్యాలను వెలువరించిన మొట్టమొదటి ఘనత పూర్ణయాచారిదే. ఇంత ఎక్కువ సంఖ్యలో అప్పటివరకు వేమన పద్యాల ముద్రణలు వెలువడలేదు. 1906లో చెన్నపట్టణంలోని ముత్యాల నరసింహ యోగి **'వేమన జ్ఞానమార్గ పద్యములు'** అనే పేరుతో 3002 పద్యాలను ప్రకటించాడు. బందరు ప్రతికి పూర్వం ముద్రింపబడి దాని పద్యసంఖ్యకు సమీపంగా వచ్చిన ప్రతి ఇదొక్కటే. ఇదే పద్యసంఖ్యతో లభ్యమౌతున్న మరో ముద్రితగ్రంథం. టి. గోపాలయ్య (మద్రాసు) ప్రకటించిన **'వేమన పద్యములు.'** 1960లో నేడునూరి గంగాధరం 5000 పద్యాల ముద్రణాన్ని వెలువరించేదాకా బందరు ప్రతిలోని పద్యసంఖ్యయే అన్నింటికన్న మిన్న. ఈ ప్రతిలోని పద్యములు అకారాది క్రమంలో పేర్చబడినవే కాని విషయ విభాగ పద్ధతిలో కూర్చబడినవి కావు. 'పీఠిక' వంటి దానిలో పూర్ణయాచారి చెప్పకొన్నదాన్నిబట్టి వేమన పద్యాలను పరిష్కరించడానికి ఏర్పరచుకోవలసిన దృష్టి కనిపిస్తున్నది: 1. బూతు పద్యములను పరిహరించాలి.

57. బహుశా ఇది 1910లో వావిళ్ళవారు ప్రకటించిన 1173 పద్యాల గ్రంథం కావచ్చును.

2. "వ్రాతప్రతుల పద్యములు అన్ని శుద్ధ తప్పలుగా కూడ ఉండవచ్చు" అని అనుకొని నాదెళ్ళ పురుషోత్తమ శాస్త్రిగారికి పరిష్కరణార్థం ఇచ్చేటప్పుడు తన అభిప్రాయాలను వారికి చెప్పి ఉంటాడు పూర్ణయాచారి.

బందరు ప్రతికి కారకుడు రాయవరపు పూర్ణయాచారి

అదీగాక శాస్త్రిగారికి కూడ దీనికి భిన్నమైన దృష్టి లేదనడానికి గ్రంథమే నిదర్శనం పలుకుతుంది. ఫలితంగా బూతుపద్యాల ఏరివేత కార్యక్రమం నిరాటంకంగా జరిగిపోయింది. ఇక రెండవదానినిబట్టి "శుద్ధ తప్ప"లను "శుద్ధ ఒప్ప"లుగా దిద్ది తీర్చడం కూడ అనాయాసంగా జరిగిపోయింది. శ్రీ రాళ్ళపల్లి ఈ ముద్రణాన్ని గూర్చి వ్రాస్తూ "బందరువారు ముద్రించిన 'వేమన సూక్తి రత్నాకరం'లో అతడు తన చరిత్రమును వ్రాసికొన్నట్లుండు పద్యములు నాకు జూడ వేమనవిగావు. ఇదివరకున్న యనేక ముద్రణములలోగాని, బ్రౌన్ దొర సంపాదించిపెట్టిన సుమారు ఏబది వ్రాతప్రతులలోగాని యవి లేవు."

తీరికగా పరిశీలిస్తే వేమన 'తన చరిత్రమును వ్రాసికొన్నట్లుండు పద్యములు' బ్రౌన్ ప్రతుల్లో కూడ దొరుకుతాయి. కాని బందరు ప్రతిలో ఉన్నంత పెద్దసంఖ్యలో కాదు. అంతేగాక బ్రౌన్‌ప్రతులలో కనిపించక బందరు ప్రతిలో ఉన్న అనేక పద్యాలు 'ఆంధ్ర సాహిత్య పరిషత్తు'లోని తాళపత్ర ప్రతుల (185/9, 172/9)లో కనిపిస్తాయి. కాబట్టి బ్రౌన్ ప్రతులలోకాని, ఇతర ముద్రిత ప్రతులలోగాని లేని అనేక పద్యాలు దేశంలోని ఇతర తాళపత్ర ప్రతులలో ఉండడానికి అవకాశమున్నది. కాని శర్మగారు అభిప్రాయపడ్డట్టు బందరు ప్రతిలోని 'విశ్వకర్మ'లను గూర్చి చెప్పబడ్డ పద్యాలను తప్పకుండ సందేహించవలసిన అగత్యం ఉంది. ఏ తాళపత్ర ప్రతిలోను నాకు అవి నేను చూసినంత వరకు తటస్థపడలేదు. పదులకు పదులే విశ్వకర్మలను గూర్చిన పద్యాలు బందరు ప్రతిలో చేర్చబడ్డాయి.[58] బలమైన సాక్ష్యం లభించేదాకా వాటిని వేమనకృతాలుగా అంగీకరించకుండా ఉండే పొక్కు మనకున్నది. ఆ పద్యాల తీరు కూడా మన అభిప్రాయాన్ని సమర్థిస్తుంది. కాని వంగూరివారు అన్నట్టుగా పూర్ణయాచారి కమసాలి కులస్తుడు కాబట్టి ఇందలి పద్యాలన్నీ కులాభిమానంతోనే చేర్చబడ్డాయని భావించడం మరింత పరిశీలన వలననే తేలాలి.

ఇక ప్రతి తాళపత్ర ప్రతిలో ఉన్నవి, ప్రసిద్ధమైనవి అయిన (i) శివకవులకు నవ కవులకు (ii) శ్రీకరంబుగ వేమన చెప్పినట్టి అనే రెండు పద్యాలను గ్రంథప్రారంభంలో దైవస్తుతి పద్యాలలో చేర్చారు కాని అవి మిగిలిన పద్యాలతోబాటు లెక్కించబడలేదు. ఇంతటి ప్రసిద్ధ పద్యాలకు చోటు లేకుండానే పద్యసంఖ్య యేర్పడింది. వీటితోపాటు ఉన్న మరో పద్యం వేమనది కాదు. గ్రంథానికి ప్రారంభ పద్యమిది:

శ్రీమదుమాపతి యగునా
స్వామికి దాసుండ సంగజములు పాడగన్
వేమన యనెడు ధీరుడు
నేమంబున జెప్పె దీని నిక్కము వేమా.

ఈ పద్యము వేమనది కాదనడానికి సాక్ష్యమేమీ అవసరం లేదు.

IV. కందాది పద్యాలు:

వేమన పద్యం అనగానే ఎవరికైనా శ్రుతిపుటాల్లో వినిపించేది ఆటవెలదే. వేమన కవిత్వానికి ఆటవెలదితో ఉన్నంత అవినాభావ అనుబంధం ఏ కవికీ ఏ వృత్తంలో లేదు. దానికి దాదాపు అయన కవిత్వమంతా ఆటవెలదులలో సాగడం మాత్రమే కాకుండా దానిలో అయన చూపిన అప్రయత్నశిల్పంకూడ కారణం. అసంఖ్యాకమైన వేమన పద్యాలలో ఆటవెలదులేకాక కందం, తేటగీతి, సీసం, ఉత్పలమాల, మత్తకోకిల, ఉత్సాహ, సీసమాలిక, ద్రువకోకిల, మధురగతిరగడ, ద్విపద, పాట (తత్త్వపదము), అంత్యనియమ ఘటిత చిత్రపదము, వచనం మొదలైనవన్నీ ఉన్నాయి.

ఆటవెలదులతో పోలిస్తే వీటిలో ఏ పద్యసంఖ్య కూడ గణనీయమైనది కాదు. కాని

58. పద్యాలు 3543 నుండి 3551 వరకు.

వీటిగురించి ఒక నిర్ణయానికి వచ్చేముందు వీయే ప్రతుల్లో వీటి ప్రాచుర్యాలు వీయే విధంగా ఉన్నాయో పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఆటవెలదులు కాని పద్యాల పరిశీలనకు నేను మూడు రకాల ప్రతులను ఎన్నుకుంటున్నాను: (1) బ్రౌన్ వ్రాయించిన 12 కాగితపు ప్రతులు (2) వావిళ్ళవారి కడపటి ముద్రణం (3) బందరు ప్రతి. దాదాపు దేశంలో లభ్యమౌతున్న తాళపత్ర ప్రతులన్నింటికీ చాలావరకు ఇవి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఆటవెలదుల తర్వాత కందపద్యాలే పెద్ద సంఖ్యలో ఉన్నాయి. కాబట్టి వాటిని ప్రత్యేకంగా ముందు పరిశీలించి తర్వాత మిగిలిన వాటిని చూస్తాను.

బ్రౌన్ కాగితపు ప్రతులు:

బ్రౌన్ కాగితపు ప్రతులు, బ్రౌన్ సేకరించిన తాళపత్ర ప్రతులకు పుత్రికలు కాబట్టి వీటినుండి లభించే ఫలితాలు వాటికే అన్వయించుకొనవలసి ఉంటుంది. ఒక్కొక్క ప్రతిలోని కందపద్యాల సంఖ్యను ఈ కింద చూడవచ్చు:

బ్రౌన్ ప్రతులు:

ప్రతి నెంబరు	మొత్తం పద్యాలు	కందపద్య సంఖ్య
డి 1721	1165	116
డి 1723	1116	159
డి 1724	306	46
డి 1725	869	114
డి 1726	686	8
డి 1727	675	75
డి 1735	1146	56
డి 1736	252	38
డి 1769	936	107
డి 1773	3238	131
డి 1762	1154	26
డి 1770	919	9

ఈ పన్నెండు ప్రతులలో నూటికి పైబడ్డ కందపద్యాలు నాలుగుప్రతుల్లో మాత్రమే ఉన్నాయి. మిగిలిన 8 ప్రతులలోని కందాలు నూటికిలోపే ఉన్నాయి. అన్నిటికన్న ఎక్కువ పద్యాలు (159) డి.1723లో ఉన్నాయి. డి.1770లో 9 మాత్రమే ఉన్నాయి. బ్రౌన్ ప్రతులన్నింటిలో తేలిన పద్యాల సంఖ్య మొత్తం మూడువేలు పైగా ఉంది. వాటిలో మొత్తం కంద పద్యాల సంఖ్య 350 మాత్రమే; అంటే బ్రౌన్ ప్రతులలో దాదాపు 10% మాత్రమే కందపద్యాలు ఉన్నాయి.

ఇక మిగిలిన పద్యాల వివరాలు ఈ కిందివిధంగా ఉన్నాయి:

సీసాలు	–	24
ఉత్పలమాలలు	–	8
చంపకమాలలు	–	4
మత్తకోకిల	–	1
పాటలు	–	5
ద్విపద	–	1
గీతాలు	–	4

ఒకదానిలో ఒకటి పెనవేసుకుపోయిన పద్యాలను వేరుచేసి వీటిలో చేర్చలేదు. కేవలం విడిగా ఉన్నవి మాత్రమే ఈ సంఖ్యలో చేరాయి.

బందరు ప్రతి:

ఈ ప్రతిలో మొత్తం 4035 పద్యాలున్నాయి. వాటిలో 691 కందాలు ఉన్నాయి. దాదాపు 17% కందాలు. మిగిలిన పద్యాల సంఖ్యలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి:

తేటగీతాలు	–	324
సీసములు	–	28
ఉత్పలమాలలు	–	8
చంపకమాలలు	–	8
వచనములు	–	3
మత్తకోకిలలు	–	
ఉత్సాహ వృత్తములు	–	
పాటలు	–	2
అంత్యనియమ ఘటిత చిత్రపదము	–	1
సీసమాలిక	–	1
ధ్రువకోకిల	–	1
మధురగతి రగడ	–	1
తత్త్వపదము	–	1

వావిళ్ళ ప్రతి:

వావిళ్ళ ప్రతిలో మొత్తం 2718 పద్యాలు ఉన్నాయి. వాటిలో 324 కందాలు ఉన్నాయి. మొత్తం పద్యసంఖ్యలో కందాలు 12% . మిగిలిన పద్యాల వివరాలు ఈ క్రింద చూడవచ్చు:

తేటగీతులు	–	156
సీసములు	–	10
ఉత్పలమాలలు	–	2
చంపకమాలలు	–	2
గేయాలు	–	1
మత్తకోకిలలు	–	3

అన్నింటికన్న బందరు ప్రతిలోనే కందాలధికం. కందాలు మచ్చుకైనా లేని ప్రతి ఒక్కటికూడా లేదు. చివరకు అత్యంత ప్రాచీనప్రతి అనడానికి వీలయిన డి. 1733లో కూడ ఆటవెలదులుకాని పద్యాలున్నాయి. (దీనినిగూర్చి ముందు చర్చిస్తాను). కాలట్టి వేమన పద్యాలలో కందాలు మధ్యలో పుట్టినవి కావు.

వేమన పద్యాలలోని కందాలన్నీ వేదాంత విషయపరంగా చెప్పబడినవే. వీటి నడక ధారాళంగా ఉండదు.

'కందాల కవి' కవి చౌడప్పలోని **'నల్లేరుపై బండి నడక'** శైలి కూడా వీటిలో మృగ్యం. వేమన ఆటవెలదులలో సహజంగా ఉండే అప్రయత్నతలేక విశ్రాంతిగా కూర్చొని మననం చేసి రచించినట్లనిపిస్తాయి.

ఈ క్రింది ఉదాహరణలు చూడండి.

దేహాభిమానముండగ
మోహాదులు జననవార్ధిముంచును కలగా
నిహారి విషయభావన
కూహాదులు బోలు మేలుకొన్నను వేమా.

(డి 1721, –17; పారాంతరాలతో డి 1723, –744, డి 1835, – 744)

అవదన్యుడైనగానీ
కువలయపతి నివరమైన కొలువగు మేలే
యీవరాజ్య పట్టమిచ్చిన
నవివేకుల కొల్చు లెల్ల యధమము వేమా. (డి 1727, –113)

చిత్తము ప్రతిమలకైవడి
చిత్తమున వికల్పమరసి స్థిరతరబుద్ధిన్
చిత్తును తెలిసినవాడే
యిత్తరి సుజ్ఞానియండ్రు యిహమున వేమా. (డి.1725, –117)

శ్రీముఖ పతి యంశంబున
తామరసఖు డెండ నెక్కి తగుచను వేళన్
శీమా భూములు దరిగిన
సామజపతి వారి భంగి జనురా వేమా. (డి.1723, 1023)

(పారాంతరాలలో డి 1725, –105)

"బలమైన హేతువు లభించువరకును ఇప్పటి కంద గీతులలో ననేకము అతనివి గావని నేను నమ్ముచున్నాను" (వేమన, పేజీ 13) అని రాళ్ళపల్లి వారన్నారు.

కందాలేగాక వేమన పద్యాలలో చేరిన ఒక మత్తకోకిల కూజితంకూడా వినవస్తుంది:

కంజజుండు ప్రాయ జెల్పు కర్తయందు రంతకున్
కంజయోని నెత్తి శూలికై వెలుంగు జక్కగా
కంజమోని శార్ఙి నెత్తికర్మ ప్రాయు లెల్లురో
కంజ జారడ నాధుదోడుగా నెఱుంగు వేమనే.
(డి 1727. –515, డి 1773, వాల్యూమ్ III. 1353)

ఇది స్వచ్ఛమైన గడ్డిపూలలాంటి వేమన పద్యాలలో జారిపడిన పల్లేరుకాయలాంటిది.

మకుటాన్ని మినహాయిస్తే వేమన్న ఆటవెలదులకు మూడే పాదాలు. సాధారణంగా ఈ మూడు పాదాల్లో అయన చెప్పదలచిన అనంతార్థం విత్తనంలోంచి మట్టిపృక్షం పుట్టినట్టుగా వెలువడుతున్నది. కాని 'వేమా' అనే మకుట శకలంతో కూడ అనేక పద్యాలు కనిపిస్తాయి. నాలుగో పాదం చివర ఈ చిట్టి మకుటాన్ని మినహాయిస్తే $3\frac{3}{4}$ పాదాల పద్యాలు. వేమన పద్యాలలో వీటి సంఖ్య నాలుగైదు వందలకు మించి వుంటుంది. వీటిలో 90% వేమన పద్యాలుగా తోచవు. వేమన్న భావం మూడు పాదాలలో ముగియవలసిందే. ఆటవెలదిపైన వేమనకున్న పట్టు అది. ఈ కింది పద్యాన్ని చూడండి – ఇటువంటి పద్యాలను ప్రక్షిప్తాలుగా అనుమానించవచ్చు.

అప్పృథివి వహ్నిగ గననయ్యాఖ్యలెన్నో
పరగాను ప్రమాణముబట్టి బయలు
కార్మికాణ వమాయకాఖ్యలు దలంప
పరగగాను (9ఎ) ప్రమేయము బయలు వేమా. (డి 1727. –84)

స్వభావరీత్యా వేమన ఆశుకవి కావున, ఆశుకవితా సంప్రదాయంనుండే మనకు హేతువులు లభించవలసి ఉంది. ఈ అంశాల్నిగూర్చి ముందు చర్చిస్తాను. వేమన పద్య నిర్ణయానికి శైలిని ఒక ప్రమాణంగా పరిగణించినప్పుడు కందాదులు వేమనకృతాలో కావో చెప్పడానికి శైలినే ప్రధానప్రమాణంగా గ్రహించడానికి అవకాశం ఉంది. ఆటవెలదుల ద్వారా మనకు సుపరిచితమైన వేమన్నశైలి కందాదుల్లో మనకు వెతికినా కనిపించదు. ఒకే కవికి రెండు రకాల శైలులు ఉండడం సంభవం కాదు. **"శైలి, కర్తయొక్క ముఖం వంటిది"** అన్నారు శర్మగారు. ఏ కారణంవల్లనైనా భేదం కన్పించినా సూక్ష్మంగా పరిశీలిస్తే ఆ రెండింటిలో కవియొక్క సహజముద్ర గోచరించక మానదు. వయస్సు పెరిగినకొద్ది ఆలోచనలో పరిణతి భాషలో పరిణామం ఏర్పడినట్లే శైలిలో కూడ మార్పు కలగకూడదా అనే ప్రశ్న వచ్చినప్పుడు, వయస్సువలన పాండిత్యం, ప్రౌఢత్వం పెరగవచ్చునేమోగాని కవియొక్క స్వభావంతోనే ముడిపడివున్న శైలీవిన్యాసంలో మౌలికమైన భేదాలు కలుగవు అని సమాధానం చెప్పవచ్చును. అంతేకాక వేమన్న శైలిని నిర్ణయించడానికి ఒక శాస్త్రీయమైన పద్ధతిని అనుసరించవచ్చును. వేమన పద్యాలను గూర్చి బ్రౌన్ చేసిన సుదీర్ఘ సాహిత్య మథనంలో అమృతభాండంవంటి ఒక ఫలితాన్ని అందించిపోయాడు. నలభైకి పైగా ప్రతులను సరిపోల్చి చూస్తే ప్రతి ప్రాతప్రతిలో తప్పకుండా ఉన్న పద్యాలు అరవైదాకా తేలినవి. అవి ఏవోకాదు – **"ఉప్ప కప్పురంబు"** మొదలైన, నిత్యం నాలుకల మీద కదలాడే ప్రసిద్ధ పద్యాలే. ఈ పద్యాలు వేమన్నవేనని చెప్పడానికి ఎవరి యుక్తియుక్తవాదాలూ అవసరంలేదు. ఈ పద్యాలలోని శైలియే వేమన్న శైలి. ఈ శైలీ విన్యాసంతో మిగిలిన పద్యాలను కొలువవలసి ఉన్నది. కాబట్టి ఆటవెలదులతోనే వేమన్న వ్యక్తిత్వాన్ని పట్టుకునే ప్రయత్నం చేసినా నష్టంలేదు. కందాదులు వేమన్నవి కావని తోసివేసినా ఆ ప్రజాకవికి పాటిల్లే నష్టం అసలే లేదు.

కందాదులలో కొన్ని పాటలవంటివి కూడా ఉన్నాయి. ఇవి తత్త్వపదాలు. అంత్య ప్రాసల్తో కూడిన గేయాలవంటివికూడా కొన్ని ఉన్నాయి. ఇవిమాత్రం వేమనవేనని తోస్తున్నది వీటిలో వేమన "కైవాడం" ఉన్నది. ఆటవెలదులలోని అప్రయత్న గమనం

వీటికున్నది. ఈ క్రింది ఉదాహరణలు చూడండి:

పాటలు

వేదము లన్నియు వాదము సుమ్మి
వాదుల నోటికి బూదియె సుమ్మి
వేదము గెల్చెను వేమన సుమ్మి
మోదము దెల్పగ ముఖ్యము సుమ్మి *(1725, -567, 1773, -11)*

వేదము శాస్త్రము వాదము సుమ్మి
వేదము నోటికి బూడిద సుమ్మి
వేదాతీతుడు వేమన సుమ్మి
విసువక వెదకిన కందురు సుమ్మి
చెప్పిన యవ్వరు శాయరు సుమ్మి *(1769, -154)*

వేదాతీతుడు వేమనరా! వేమన మాటలు వేదమురా
వేదశాస్త్రము వాదమురా! వాదుల నోళ్ళను బూదియెరా
విసువక చదివిన విందురురా! విన్నవారు కనకెన్నరురా
కన్నని చెప్పగ గడుగడురా! చెప్పిన నెవ్వడు జేయడురా
చేసినవాడే సిద్ధుడురా! సిద్ధుల మాట ప్రసిద్ధమురా
జాతర జాతర జాతరరా! జాతాతీతుడు వేమనరా!

(బందరుప్రతి – 3687)

ఆటవెలది దేశీయచ్ఛందస్సు, పేరుకు గేయంకాకున్నా తాళ లయాద్యమ గుణమైంది. జానపద గేయాలలో అన్వేషిస్తే ఆటవెలదుల నీడలు దొరుకుతాయి. కాబట్టి ఆశుకవితా సంప్రదాయానికి చెందిన వేమన నోటినుండి వెలువడే అవకాశం ఈ పాటలకున్నది. పైగా ఈ పదదర్పణాలలో చేమన్నవదనం స్పష్టంగా కనిపిస్తున్నది.

V. పద్యసంఖ్య

వేమన పద్యాలేవో, కానివేవో నిర్ణయించగలిగితే వేమన పద్యాల సంఖ్య తెలుస్తుంది. బ్రౌన్‌దొర సేకరించిన పద్యాలు 3000ను మించలేదు. కాని ఆయనే ఇంగ్లీషులోనికి అనువదించి ఐదు సంపుటాలుగా విభజించి, వ్రాయించిపెట్టిపోయిన గ్రంధంలో 3238 పద్యాలున్నాయి. కించిద్భేదాలతో పెరిగిన పొనఃపున్యాలవల్లనే ఈ సంఖ్య పెరిగింది. పై గ్రంధం నుండి 693 పద్యాలను ఎంచి 1829లో తొలిసారిగా వేమన పద్యాలను అచ్చు వేయించాడు బ్రౌన్. మళ్ళీ ఒక దశాబ్దం తర్వాత, అంటే 1839లో 1164 పద్యాలతో ద్వితీయ ముద్రణాన్ని ప్రకటించాడు. బ్రౌన్ అనంతరం వెలువడిన ముద్రణలలో అతి ప్రాచీనమైన వేమన పద్యాల పుస్తకాన్ని లండన్ మిషన్ ప్రెస్, విశాఖపట్నం వారు 1843లో అచ్చువేశారు. దీనిలో 201 పద్యాలు మాత్రమే ఉన్నాయి. దీని తర్వాత దేశీయులు ప్రకటించిన వాటిలో మొదటిదైన ముద్రణ మొకటి 1852లో వెలువడింది. దీనిలో

1164 పద్యాలు ఉన్నాయి. ఈ గ్రంధం వేంకట కృష్ణశాస్త్రులు గారిచే పరిష్కరించబడి ప్రభాకర ముద్రాక్షర శాలలో అచ్చువేయబడింది. 1164 పద్యాలు ఉండడంవలన అంటే సంఖ్య సమానమైనప్పటికీ బ్రౌన్ 1164 పద్యాలతో వేయించిన ముద్రణానికి ఇది 'కాపీ' కాదు. 1879లో వావిళ్ళవారు 1172 పద్యాలతో ప్రకటించిన ముద్రణ 1839 నాటి బ్రౌన్ ముద్రణకు 'నకలు.' బ్రౌన్ సేకరణలలోని డి. 1737 నెంబరు తాళపత్ర ప్రతికిది యథామాత్రక. పమ్మి త్యాగరాయశెట్టి కంపెనీ, చెన్నపురివారు 1894లో 1172 వేమనపద్యాలను ప్రకటించారు. క్రిక్కిరిసినట్లు ముద్రించబడ్డ 68 పేజీల గ్రంధంలో వేమన పద్యాలు మూడు విభాగాలుగా చేయబడ్డాయి. 19వ శతాబ్దంలో వెలువడ్డ వేమన పద్యాల గ్రంధసంఖ్య వేళ్ళమీద లెక్కపెట్టదగినదే. 20వ శతాబ్దం ప్రథమ పాదంలోనే వేమనపద్యాలు పుంఖానుపుంఖంగా వెలువడ్డాయి. 1900లో కంభంపాటి వేంకటరత్నం 1172 పద్యాలతో వెలువరించిన ముద్రణ కూడ బ్రౌన్ ప్రతికి కాపీయే. 1903లో 500 పద్యాలతో 'వేదాంత సిద్ధాంతం' వెలువడింది. జ్ఞానానంద యోగి వీటిని సంతరించారు. దీనిలో త్యాగరాయ శెట్టి పీఠిక కూడ ఉంది. 1906లో 'వేమన జ్ఞానమార్గ పద్యములు' అనే పేరుతో ముత్యాల నరసింహయోగి సంపాదకత్వంతో చెన్నపట్టణంలో 3002 పద్యాలతో ఒక గ్రంధం వెలువడింది. ఇందలిపద్యాలు అకారాది క్రమంలో పేర్చబడ్డాయి. బందరుప్రతికన్న ముందు మూడువేల పద్యాలతో ఎక్కువ సంఖ్యలో వెలువడిన తొలిముద్రణమిదే. తర్వాత ఆర్. వేంకట సుబ్బారావు, మైలాపూర్, మద్రాసువారు 1908లో 200 పద్యాలతో, పార్థసారధి అయ్యవారు 1792 పద్యాలతో, 1173 పద్యాలతో 1910లో వావిళ్ళవారు వేమన పద్యాలను ప్రకటించారు. ఇది కూడ మూడు విభాగాలు చేయబడింది. 1916లో వావిళ్ళవారి ద్వితీయ ముద్రణం వెలువడింది. వీటి తర్వాత అపూర్వమైన సంఖ్యతో 4035 పద్యాలతో, 1913లో పూర్ణయాచారి 'వేమన సూక్తి రత్నాకరం' వెలువడింది. బ్రౌన్‌దికాక, పూర్వమైన అన్ని ముద్రణలకన్న ఇది విశిష్టమైనది. ఇదివరకే దీనినిగూర్చి వివరంగా చర్చ జరిగింది. బందరు ప్రతి తర్వాత 1915, 1922లలో సాంబశివరావు,[59], 1915లో కరూరు బంగారయ్య,[60], 1920లో రెంటాల వేంకట సుబ్బారావు,[61], 1921లో పార్థసారధి అయ్యవారు[62] మొదలైనవారు వేమన పద్యాలను ప్రకటించారు. వీరి పద్యసంఖ్యలన్నీ బందరు ప్రతికన్న తక్కువే. నాకు లభించిన ప్రతులలో కొన్నింటికి ఆద్యాలు, కొన్నింటికి అంతాలు, ఒకదానికి అద్యంతాలు శిధిలమవడంవల్ల పద్యసంఖ్యలు తెలియరాలేదు. ఇక 1925లో (?) పద్యాలతో వావిళ్ళవారి ముద్రణం ప్రకటించబడింది. దీనినిగూర్చిగూడ ఈ ప్రకరణంలోనే చర్చించబడింది. దేశంలో ఈ ముద్రణానికి అత్యధిక ప్రాచుర్యం లభించింది. ఇది 1955లో పునర్ముద్రణ పొందింది. వావిళ్ళవారి ప్రతి తర్వాత వారి పద్యసంఖ్యను మించిన గ్రంధం 1960 దాకా

---

59. వేమన పద రహస్యార్థ తాత్పర్య బోధిని (!) వేమన వాక్యార్థానుభవ (?) శిరోమణి
60 వేమనార్య పద్యపద శబ్దార్థము.
61 శతక రత్నావళి (200 పద్యములు – 3000 పద్యములనుండి ఏరినవి).
62 వేమన పద్యములు – పమ్మి త్యాగరాయశెట్టి కంపెనీ, చెన్నపట్టణము.

వెలువడలేదు. 1925 అనంతరం 1928,[63] 1929, 1932,[64] 1933,[65] 1934,[66] 1935,[67] 1956,[68] 1957,[69] 1958,[70] సంవత్సరాలలో వరుసగా 1500, 1277 (?), 1200, 1000, 1200, 3200 (?), 1116 (?) పద్యాలతో గ్రంధాలు వెలువడినాయి. 1960లో శ్రీ వేదుమూరి గంగాధరం 5000 వేమన పద్యాలను ప్రకటించాడు. అద్దేపల్లి అండ్‌కో రాజమండ్రివారు దీని ప్రచురణకర్తలు. ఇంత పెద్దసంఖ్యలో వేమన పద్యాలు ఇంతవరకు వెలువడలేదు.[71] ఇంకా వర్తమాన కాలంలో కూడ అనేకులు వేమన పద్యాలు వెలువరిస్తూనే ఉన్నారు.

పై పరిశీలనవలన బ్రౌన్ ప్రతి, బందరు ప్రతి, వావిళ్ళ ప్రతుల ప్రత్యేకతను గమనించవచ్చు.

1829 నుండి ఇప్పటిదాకా జరిగిన వేమన పద్యాల 'ప్రకాశక' మార్గంలో పైప్రతులను మైలురాళ్ళుగా భావించవచ్చు. ఇవి మైలురాళ్ళేకాని మేలిరాళ్ళుగా పరిగణించనక్కరలేదు. దాదాపు 150 సంవత్సరాలనుండి వెలువడిన వందలాది సంపుటాలలో ఒక్కటి కూడా సుపరిష్కృత ముద్రణంగా రూపొందలేదు. ఒకరకంగా బ్రౌన్ ముద్రణ ఒక్కటే విశిష్టమైనదని చెప్పవచ్చు. **"- కావుననే అందందు కొన్ని యనావశ్యకమైన సవరణలున్నను, చిన్నదైనను, ఇప్పటికిని బ్రౌనుదొర ముద్రణమే సర్వోత్తమమని చెప్పటకు సిగ్గుచున్నది."**[72]

ఒకరిద్దరిని మినహాయిస్తే పై ముద్రాపకులందరిలోగూడ ఒక సామాన్య గుణమున్నది. వీరెవ్వరూ తమ గ్రంధాలకు కారణాలైన ఆకరాలను చెప్పరు. ఆ పద్యాలన్నీ ఆకాశం నుండి ఊడిపడ్డట్టు గుట్టుచప్పుడుకాకుండా అచ్చువేసుకొని అమ్ముకాలు జరుపుకున్నారు. కనీసం వ్యాపారదృష్టిలేని పరిష్కర్తలు కొందరికైనా ఆధారాలను స్మరించాలని తోచలేదు. అనేక వ్యయ ప్రయాసలను సహించి బ్రౌన్ వీర్వరచిపోయిన వేమన పద్యాల వెలలేని నిక్షేపాలను వాడుకొని ఒక ముక్కైనా ఆయననుగూర్చి వ్రాసిన పాపాన పోలేదు. పోనీ

63. వేమన రత్నములు, కాకినాడ ముద్రాక్షరశాల, పసుపులేటి వెంకట్రామయ్య అండ్ సన్స్, రాజమండ్రి
64. వేమనయోగి పద్యరత్నములు, పబ్లిషర్స్ కొండపల్లి వీర వెంకయ్య, శ్రీ సత్యనారాయణ బుక్‌డిపో, రాజమండ్రి.
65. వేమన పద్యములు, పబ్లిషర్స్ పులిపాటి రంగయ్య, శ్రీ రంగా బుక్‌డిపో, చీరాల.
66 ఆర్.వేంకటరమణ శాస్త్రిగారిచే పరిష్కరణ చందా నారాయణశ్రేష్టి పబ్లిషర్.
67. ఎన్.వి. గోపాల్ అండ్ కో, మద్రాసు.
68. కొండా వీరయ అండ్ సన్స్.
69. వేమన నీతిపద్య రత్నావళి, సంపాదకుడు నేదునూరి వెంకటాద్రి, వేంకటరామానుజం, సి. వి కృష్ణా బుక్ డిపో, మద్రాసు
70. తాత్పర్యం, నేదునూరి గంగాధరం, కొండపల్లి వీరవెంకయ్య, రాజమండ్రి.
71. దీనిలో ఎక్కువ పద్యాలు ఉన్నాయి కాని ఈ సంఖ్య పట్టుపట్టి పెంచబడిందే. చిన్న పారాంతరం కలిగినా దానిని వేరే పద్యంగా ముద్రించారు. పద్యాల సంఖ్యను పెంచడమే ధ్యేయంగా పెట్టుకొని ప్రకటించిన గ్రంధమిది. "వ్యుత్పన్నతకన్న ఉత్సాహమే అధికమైన ప్రతి"గా శ్రీ అరుద్ర దీనిని అభివర్ణించాడు. వేదునూరివారి ఈ మంచి ఉద్యమం అభినందించదగినదే కాని, ఈ గ్రంధానికి వారు ప్రామాణికతను సంతరించలేకపోయారు.
72. పేజీ 20, వేమన, రాళ్ళపల్లి.

ఏ ప్రతులసాయము లేకుండా ప్రజల రసనాగ్రాలనుండే వీరుకున్నారంటే – అదైనా చెప్పవచ్చు గదా!

చాలావరకు పై ముద్రిత ప్రతులన్నింటికి బ్రౌన్ తాళపత్ర ప్రతులు, కాకినాడలోని ఆంధ్రసాహిత్య పరిషత్తులోని తాళపత్ర ప్రతులు ఆధారాలు. ఆంధ్రసాహిత్య పరిషత్తులో లభిస్తున్న 7 ప్రతులు బ్రౌన్ ప్రతులకన్న కొంత వేరైనవి తంజావూరులోని 5 ప్రతులు పద్యరాశిలో చిన్నవైనా (ఐదు ప్రతులలోని మొత్తం పద్యాలు వేయిని కూడా మించవు) విలువైనవే. వావిళ్ళవారి ముద్రణానికి ఆధారం కేవలం బ్రౌన్ ప్రతులే కాదు; కాకినాడ ప్రతులలోని పద్యాలుకూడా ఆ ముద్రణలోనికి వచ్చినట్టు కనిపిస్తున్నది. ఇక బందరు ప్రతికి పద్యాలు ధారవోసిన తాళపత్ర ప్రతులు ప్రస్తుతం మనకు అలభ్యాలు. కాని వాటిలోని పద్యాలు అనేకం కాకినాడ ప్రతులలో కనిపిస్తున్నాయి. బ్రౌన్ సేకరించిన 3,000 పద్యాల సంఖ్య ఆయన సేకరణలలోని ప్రతులకే పరిమితం. బ్రౌన్ ప్రతులలో లేని పద్యాలెన్నో ఇతర ప్రతులలో కనిపిస్తున్నాయి. ఉదాహరణకు బందరు ప్రతిలోని అటువంటి కొన్ని పద్యాల నెంబర్లు ఈ క్రింద యిస్తున్నాను:

25	34	37	68
69	73	74	103
266	1112	1169	1211
1212	2784	3539	4035

పై పద్యాలేవీ బ్రౌన్ ప్రతులలో లేవు. వావిళ్ళవారి ముద్రణంలో కూడ ఈ క్రింది నెంబర్లు గల పద్యాలను చూడవచ్చు: 1716, –494, –495, 2507, 2677, 1699, 1399, 1801. ఇవి మచ్చుకు చూపిన ఉదాహరణలు మాత్రమే.

వేమన్న కాలదేశాలను గూర్చి, మహమ్మదీయ పాలననుగూర్చి చెప్పే ప్రసిద్ధపద్యాలేవీ తంజావూరు ప్రతులలో లేవు. **"ఉప్ప కప్పురంబు"** వంటి బహుళప్రచారంలో ఉన్న పద్యాలు ఉన్నా ఇంతవరకు తటస్థపడని పాఠభేదాలతో ఉన్నాయి. 413/408 నెంబరు తాళపత్ర ప్రతిలోని 300 పద్యాలు చుకుటభేదంతో ఉన్నాయి. అందలి మకుటం **"విశ్వదాభిరామ వినురవేమ."** ఇక బ్రౌన్ ప్రతులలోగాని, కాకినాడ ప్రతులలోగాని లేని పద్యాలు తంజావూరు ప్రతులలో క్వాచిత్కంగా కనిపిస్తూనే ఉన్నాయి. అన్ని ప్రతులను పక్కపక్కన ఉంచుకొని పరిపోలిస్తే బ్రౌన్ ప్రతులలో లేని పద్యాలు దాదాపు 500 దాకా తేలుతాయి. వేమన పద్యాలలో తలతోకాలేని పద్యాలు కూడా ఉన్నాయి. రెండున్నర పాదాల పద్యాలూ, రెండు మూడు రకాల పద్యాల మిశ్రమంతో చెడిన పిచ్చి పద్యాలు అనేకం ఉన్నాయి. ఉన్న కొన్ని కుంటిపాదాలలోకూడా అర్థాన్వయం అసాధ్యంగా ఉంది. మరమ్మత్తు చేయలేని నిక్రష్ట స్థితిలో ఉన్న పద్యాలివి. పంటచేనులో కలుపుమొక్కలవలె పెరిగిన ఈ పద్యశకలాలను ఏరివేయక తప్పదు. ఈ పద్యాలన్నీ వేమన పద్యసంఖ్యలో చేరినవే కాబట్టి ప్రస్తుతానికి వీటిని తీసివేసి లెక్కిస్తే వేమన పద్యాలు 2,000ను మించవు. అయితే ఈ లెక్కకూడా ఉజ్జాయింపేకాని దొరికిన ప్రతులన్నింటిని సరిపోల్చి పాఠభేదాలను గుర్తించి, పాఠాలను బహుముఖ చర్చలతో నిగ్గుతేల్చి నిర్ణయించి చెప్తున్నది కాదు. ముద్రాపకుల పొరపాట్లవల్ల పద్యసంఖ్యల్లో ఎటువంటి తేడాలు రావడానికి అవకాశముందో చూపడం నా ఉద్దేశం.

VI. ప్రాచీన ప్రతి:

ఏదైనా కావ్యాన్ని పరిష్కరించేటప్పుడు లభ్యమౌతున్న అనేక ప్రతులలో ప్రాచీనప్రతి కొరకు అన్వేషణ జరపడం పరిష్కర్తలు సాధారణంగా చేసేపని. దానికి కారణాలు రెండు:

1. ఈ అనేక ప్రతులలో కవి స్వహస్త లిఖితమైన లేక కవితో ప్రత్యక్ష సంబంధం కలిగిన ప్రతి ఒకటే ఉండాలి. మిగిలిన అన్ని ప్రతులకన్న సహజంగా ఇది ప్రాచీనమైనది కాబట్టి, అనంతర ప్రతులలో వీర్పడిన ప్రక్షేపాదులు ఇందులో ఉండవు.
2. అచ్చంగా కవి వ్రాసిన గ్రంధం లభ్యం కాకున్నా దొరికిన వాటిలో అతి ప్రాచీన ప్రతిని పరిష్కరణకు ఎన్నిక చేయడం అందరూ పాటించే ఒక శాస్త్రీయ పద్ధతి.

అయితే ఈ ప్రాచీనతానిరూపణకు తోడ్పడే ఆధారాలేవి? ప్రతియొక్క శైధిల్యంపైన ఆధారపడి ఏ సిద్ధాంతం ప్రతిపాదించినా అది సాహసమే అవుతుంది. కాబట్టి ప్రతిలోని అంతరంగిక సాక్ష్యాలే మనకు శరణ్యం. కాని ఆ సాక్ష్యాలు కూడ తరచుగా అసమగ్రంగా లభిస్తుంటాయి. ఆ సాక్ష్యాలు రెండు రకాలు: 1. ప్రతుల చివరిఆకులలో లేఖకులు వ్రాసుకున్న తారీఖులు. 2. ప్రతులను సరిపోల్చి చూసి పండితులు చేసే నిర్ణయాలు. తారీఖులు వ్రాయబడిన ప్రతులు దొరికితే పరిశోధకుని ముందు సిద్ధాన్నమున్నట్లే, కాని వేమన పద్యాలకు సంబంధించి తారీఖులు లేని ప్రతులే ఎక్కువగా దొరుకుతున్నాయి. ఇక రెండవరకం సాక్ష్యాలమ సంపాదించడానికి ఒక మహోద్యమమే సాగించవలసి ఉంది. దేనికదే ఒక ప్రత్యేక బృహత్కార్యం.

ఇటువంటి దృక్కులను వేమనపద్యాల ప్రతులపై ప్రసరింపజేస్తే కొన్ని మౌలిక సమస్య లెదురౌతాయి. వాటిలో ప్రధానమైనది, అసలు వేమన పద్యాలకొక మూలప్రతి ఉండడం సాధ్యమా? అనేది. కారణం – వేమన పద్యాలు నోటికి వచ్చినప్పుడెల్లా ఆశువుగా చెప్పబడినవేకాని ఒక గ్రంధంగా వ్రాయబడినవి కావు. అనేక స్థలాలలో, అనేక కాలాలలో వివిధ వ్యక్తులముందు చెప్పబడి – వారిచేతనో, వేమన్న శిష్యులచేతనో తాటాకులపైన వ్రాయబడితే వీర్పడినవే ఈ ప్రతులు. ఒకచోట చెప్పిన పద్యాలు అదే రూపాలలోనో లేక పాఠభేదాలతోనో పునర్జన్మను పొందాయి. పద్యసంఖ్యలలో కూడ ఎక్కువ తక్కువ లేర్పడ్డాయి. తొలి రోజుల్లో ఇలా జరిగినా అనంతర దినాలలో ప్రతులకు పుత్రికలు, పౌత్రికలను పుట్టించడం జరిగింది. ఇక వేమన పద్యాల లేఖకులలో అత్యధికులు పాండిత్య వాసనలు లేనివారే కాబట్టి వారిలో ఏ కొందరోగాని గ్రంధాలలో తారీకులు వ్రాసిపెట్టుకోలేదు.

ఇటువంటి పరిస్థితులలో ఈ ప్రతులకొక కాలక్రమ నిశ్రేణికను నిర్మించడం సులభసాధ్యమైన పనికాదు. ఇక ప్రతులన్నింటిని సరిపోల్చి నిర్ణయాలు చేసే బృహత్కార్యం ఒకరిద్దరితో జరిగే పనికాదు. ఈ ప్రతులు కూడ వివిధ ప్రాంతాలలో, వేరువేరు కాలాలలో సేకరించినవి కాబట్టి వాటిమధ్య వీదో దూరపుబంధుత్వాన్ని కలుపవచ్చునేమోకాని ప్రత్యక్ష మాతృపుత్రికా సంబంధాన్ని ఆవిష్కరించడం కష్టం ఇక ప్రస్తుతానికి చేయగలిగింది, తారీకులను తగిలించుకున్న ప్రతులమబట్టి ప్రాచీనప్రతిని నిర్ణయించడమే. అంతేకాదు,

ప్రస్తుత పరిస్థితిలో ఈ ప్రతి చాల అమూల్యమైనది. వేమనపద్య నిర్ణయ మహోద్యమంలో ఉపకరిస్తున్న అనేక ప్రమాణాలలో ఒక ప్రమాణంగా నిలబడగలిగిన సత్తా దీనికుంది. అంతేకాదు; వేమన కాలాన్ని మరీ పూర్వానికి లాగే వాదానికి ఇది బాధకంగా నిలుస్తుంది.

మనకు అందుబాటులో ఉన్నంతవరకు వేమన పద్యాల తాళపత్ర ప్రతుల సంఖ్య 63గా తేలింది. వాటి వివరాలు ప్రకరణారంభంలో ఇవ్వబడినాయి. ఈ 63 ప్రతులలో, 7,8 ప్రతులలో మాత్రమే లేఖకులు తారీకులు వ్రాసిపెట్టుకున్నారు. వాటిని ఇక్కడ వాటికి సమానమైన ఇంగ్లీషు తేదీలతోసహా యిస్తున్నాను.

ప్రతి నెంబరు	తెలుగుకాలం	ఇంగ్లీషుకాలం
డి 2950	విరోధి సం॥ భాద్రపద శు॥ 8 ఆదివారం	6, జనవరి 1829
డి 1730	పార్థివ సం॥ మాఘ బ. 14 జయవారం (మంగళ)	7, మార్చి 1826
డి 2949	తారణ సం॥ భాద్రపద బహుళ చవితి భానువారం	12, సెప్టెంబరు 1824
డి 1745	తారణ సం॥ మార్గశిర బ. 9 జయవారము	14, డిసెంబరు 1824
డి 1764	శ్రీముఖ నామ సం॥ కార్తీక శు॥ 15 సోమవారం	8, నవంబరు 1813
డి 1728	సాధారణ నామ సం॥ నిజ ఆషాఢ శు॥ 12 శుక్రవారం	23, జులై 1790
డి 1733	ప్రజోత్పత్తి సం॥ వైశాఖ శు॥ 7 శుక్రవారం	24, ఏప్రిల్ 1691

పై ప్రతులలో నాలుగు 19వ శతాబ్దానికి చెందినవి. బ్రౌన్ వేమన పద్యాలపైన కృషిచేస్తున్న కాలంలో పుట్టినవి. ఐదవ ప్రతి కూడ బ్రౌన్ భారతదేశానికి రావడానికి మూడేళ్ళ ముందు మాత్రమే పుట్టింది. ఇక చివరి రెండుమాత్రమే ప్రాచీనప్రతులు. చివరిది మరీ ప్రాచీనమైనది (డి 1733). ఇప్పటివరకు దొరికిన ప్రతులలో అతి ప్రాచీనమైనదిగా సాక్ష్యాధారాలతో నిరూపించగలిగిన ప్రతి ఇదే. చివరి ఆకుమీద లేఖకుడు ప్రతిని వ్రాసి ముగించిన తారీఖునుబట్టి దీనివయస్సును తెలుసుకొనడం సులభమైంది. ఇది **"బిచా బసప్ప కరలిఖితం."** భౌతికంగా కూడా ఇది అత్యంత శిథిలప్రతి. చాలా అక్షరాలను చెదలు తినేశాయి.

ఈ ప్రతిలోని విశేషాలను పరికిద్దాం: ఇందులో 785 పద్యాలున్నాయి. వాటిలో 74 కందపద్యాలు, సీసాలు 3 (289, 582, 654), ఒక చంపకమాల (103), ఒక ఉత్పలమాల (2597), ఒక పంచచామరం (758), ఒక పాట (248) ఉన్నాయి.

వేమన కాలదేశాలను గూర్చి తెలిపే కీలకమైన మూడు పద్యాలు ఇందులో ఉన్నాయి. కాని ప్రసిద్ధమైన పారాలకు భేదంతో ఉన్నాయి.

ప్రసిద్ధ పాఠం	ప్రాచీన ప్రతిలోని పాఠం
1. ఊరు కొండవీడు ఉనికి పశ్చిమ వీధి మూకచింతపల్లి మొదటి ఇల్లు ఎడ్డెరెడ్డి కులమదేమని తెల్పుదు.	ఊరు కొండవీడు ఉనికి పశ్చిమవీధి మూక చింతపల్లి మొదటి యిల్లు అరణమూడ బయలు అది ముక్తిమార్గమో (19)
2. పరగ రాయని కుల బాచని ధనమెల్ల భటులపాలు కపులపాలు తలప ఒనర హీనజనునిధనము దాయాదులపాలు జారకాంత పాలు వేమ.	పరగ రాయని మంత్రి బాచన్న ధనమెల్ల భటకరి యాచక పరులపాలు పరగ ప్రబంధ కవిపాలు దయాళులపాలు జార స్త్రీల పాలు వేమ (698)
3. మక్కాకు బోనేల మగుడతా రానేల యేకమైన – చిత్తమెందు గలదు అన్నిట పరిపూర్ణుడల్లా మహిమ్మదు.	మక్కాకు బోనేల మరి తిరిగి రానేల యేకమైనకర్తయందు లేదో అన్నింట పరి పూర్ణుడల్లా మహాత్ముండు (110)

VII. నూతన ప్రమాణాల అన్వేషణ

ఆశు కవితా సంప్రదాయం

ఇప్పటివరకు సాగిన చర్చలో రెండు ముఖ్య విషయాలు నిరూపించబడ్డాయి. స్థూలంగా అవి:

1. ప్రక్షిప్త పద్యాలూ, కందాది పద్యాల పరిహరణవల్ల నిర్ణయించగలిగిన పద్యసంఖ్య
2. లభిస్తున్న తాళపత్ర ప్రతులతో అతి ప్రాచీన ప్రతిని వేమనపద్య నిరూపణకు మరొక సాధనంగా స్వీకరించడం.

సాధారణంగా ఏ కావ్యం యొక్క మూలపాఠ నిరూపణకైనా పై ప్రమాణాలు సరిపోతాయి. కాని వేమన పద్యాల విషయంలో మాత్రం సమగ్రతను ప్రదర్శించలేకపోతున్నాయి. వేమన పద్యాలను గుర్తించడానికి ఇవి మనకు కొన్ని ఆధారాలను సంతరించి పెట్టినప్పటికీ వేమన పద్యాల నిరూపణలో ఎదురవుతున్న మౌలికమైన సమస్యలను ఇవి పరిష్కరించలేవు.

అసలు ఈ పరిస్థితి వేమన పద్యాలకే ఎందుకు కలిగింది? ప్రాచీన కావ్యాదుల విషయంలో సత్ఫలితాల నిస్తున్న పైప్రమాణాలు వేమన పద్యాల విషయంలో ఎందుకు తిరుగులేని తీర్పును ఇవ్వలేకపోతున్నాయి?

ప్రక్షిప్తాలు మనకు కొత్తకాదు. ఒక్క వేమన్న విషయంలోనే ఇది జరుగలేదు కాని వేమన్నతో పోలిస్తే ఇతర కవుల రచనలకు పట్టినగతి అంత లెక్కలోనిది కాదు. వేమన్న తన పద్యాలను ఒక కథాకావ్యంగా వ్రాయక, ముక్తకప్రాయమైన పద్యాలుగా రచించాడు కాబట్టి ఈ పరిస్థితి ఏర్పడిందనుకుంటే ముక్తక ప్రాయమైన శతకాల మాటేమిటి? శతక సంప్రదాయంలో పుట్టి వేమన్నలాగే జనసామాన్యంలో ప్రచారానికెక్కిన సుమతిశతకకారుడూ, కవి చౌడప్పలకు ఇటువంటి పరిస్థితి లేదు. ఉన్నా అతిస్వల్పం. భారతం ఇరవైనాలుగువేల శ్లోకాలనుండి లక్ష శ్లోకాలకు పెరిగిందని అంటున్నా అది భారత రచనా ప్రణాళికమూ, ప్రధాన వ్యవస్థమూ కూల్చినట్టు కనపడదు.

పరిమాణం పెరిగిందేమోకాని కథాక్రమం వస్తైక్యం ఎక్కడా దెబ్బతిన్నట్టు లేదు. ఇదే అభిప్రాయాన్ని రాళ్ళపల్లివారు వ్యక్తపరిచారు:

'ఇతరులు వ్రాసిన గ్రంథములలో మన మాటలు దూర్చుట మన అనాదియైన ఆచారము. వేదములు, ఉపనిషత్తులుగూడ నీయవస్థకు లోబడినవే; కావుననే యుందందు వేదవాక్యముల సంఖ్యను నిర్ణయించు వాక్యములు వానిలో చేర్చబడినవి. ఇక పురాణములగతి యడుగ పనిలేదు. కాళిదాసాది కవుల కావ్యములకు కూడ నీయవస్థ దప్పలేదు. అట్లుండ వేమనను మాత్రము మనవారు మన్నించుటకు గారణము లేదు.'73

"వేమనను మాత్రము" అనడంలో వేమన కాళిదాసాదుల కవిత్వ పద్ధతికన్న భిన్నమైన కవి అనే ధ్వని ఉన్నది. ఆ భిన్నత్వం లేక అతని ప్రత్యేకత ఎక్కడ ఉన్నదో వెతకవలసి వున్నది. ఆయన కవిత్వం ప్రాణస్పందన పొందిన ప్రక్రియ యేదో ఆ ప్రక్రియ స్వభావమేదో, దాని మూలహేతువులేవో మొదలైన అంశాలను గూర్చి పునాదులలోనికి దిగి పరిశీలించవలసి వున్నది.

మనకు తెలిసినంతవరకు వేమన కవిత్వం చెప్పినవాడే కాని వ్రాసినవాడు కాదు.

".....మరియు వేమన యొక్క గ్రంథముగా వ్రాసినవాడు కాడని మొదలే చెప్పితిని"74 అని రాళ్ళపల్లివారు వ్రాశారు. వేమనది వాక్కుకందిన పద్యాలేకాని "వ్రాల" కందిన పద్యాలుకావు.75 వేమన పద్యాలను "చెప్పడం"లోనే, నవ్వయాది ప్రాచీన కవులవలె ఒకచోట కుదురుగా కూర్చొని వ్రాయకపోవడంలోనే ఆయన ప్రత్యేకత అంతా ఇమిడివుంది. ఆయన ఆశువుగా పద్యాలు అల్లుతుంటే అతని శిష్యులో, అనుచరులో గుర్తుపెట్టుకొనో, లేక వ్రాసుకొనో వాటి ప్రచారానికి తోడుపడిఉంటారు. ముందు విని, తర్వాత జ్ఞాపకం చేసుకొని వ్రాయడం, లేక వేమనచేత మెల్లమెల్లగా పలికించుకొని వ్రాసుకొని వుంటారు. ఈ ఊహ ముందుకు సాగితే వేమన్న కవిత్వ వ్యక్తీకరణకు సంబంధించిన కొన్ని ప్రాథమికాంశాల నిర్ధారణకు దారితీసే విషయాలపైన చర్చకు అవకాశముంది. అయితే ఇది ఊహ కాదని ఈ చర్చలో వెల్లడయ్యే నిజాలను బట్టి తేల్చడానికి అవకాశముంది."

ఏ సాహిత్యానికైనా వ్యక్తీకరణసాధనం భాష. కాబట్టి ఈ భాష పుట్టుక ఏమిటో వ్యక్తీకరణ సాధనాల్లో భేదాన్నిబట్టి దానిలో ఏర్పడే ప్రత్యేక విభాగాలేమిటో స్థూలంగా తెలుసుకోవాలి.

భాష చాలా ప్రాచీనమైనది. ఎంత ప్రాచీనమైనదంటే మానవ సమాజమంత ప్రాచీనమైనది. గుర్తు తెలియని కాలంనుండి మానవుని స్వరపేటికలోని ధ్వనులు ఒక వ్యవస్థను ఏర్పరచుకొని భాషగా రూపొందాయి. భాషను వ్యక్తం చేయడానికి స్వరపేటిక,

73. వేమన, పేజీ 6.

74. వేమన, పేజీ 6.

75. "వేమన చెప్పిన" పద్యాలు అని "వ్రాలకందని" పద్యాలు అని చాలా పద్యాల్లో రావడమే కాకుండా చెవికి సరిపోయి గణాలు తప్పిన పద్యాలు కనిపిస్తాయి. "మక్కాకు పోనేల మగుడ తారానేల?" అక్షర దృష్టిగల పండితులు "మక్కకు జననేల" అని తర్వాత దిద్దడం కనిపిస్తుంది. ఇటువంటి అనేక ఉదాహరణలను పరిశీలిస్తే వేమన్న పద్యాలు "చెప్పివ"వాడే కాని వ్రాసినవాడు కాడని చెప్పవచ్చు.

తాలువు మొదలైనవి యంత్రసామాగ్రి సాధనాలు. జంతువులకు 'ధ్వని భాష' లేదు. జంతువులు ఒకే ధ్వనిని అనేకసార్లు సృష్టించగలవు కాని మానవుడు అట్లాకాదు. అనంతమైన శబ్దాలను చేయడంలో మానవునికి గల సామర్థ్యంలో భాష రూపుదిద్దుకున్నది. ఒకసారి ఉచ్చరించిన శబ్దాలను మానవుడు మళ్ళీ మళ్లీ ఉచ్చరించగలడు కాని గతంలో పలికిన మాటలను భద్రపరిచే సాధనాలు అతనివద్ద లేవు. మరపు మనిషికి స్వాభావికమైనది. జ్ఞాపకముంచుకోవలసిన అవసరం, మరచిపోవడంవల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు మానవుడు లేఖనాన్ని కనిపెట్టడానికి దారితీశాయి. భాష ఎంతో ప్రాచీనమైనదైనా లేఖనంమాత్రం నాలుగైదు వేల సంవత్సరాలక్రిందటే మొదలైంది.

లేఖనం భాషలోని ధ్వనులకు చిహ్నాలను సమకూరుస్తుంది. మాటకూ, వ్రాతకూ మధ్యన ఉన్నది చిహ్నచిహ్నిత సంబంధమేకాని మరెటువంటి నియత సంబంధం లేదు. అంతేకాక లేఖనం మాట్లాడే భాషతో పోలిస్తే చాలా అసమగ్రమైనది. ఉచ్చారణలోని ఊనిక, స్వరం మొదలైనవాటికి లేఖనంలో సంపూర్ణమైన ప్రాతినిధ్యం లబించకపోవచ్చును. మాట్లాడే భాషకు లేఖనాన్ని ఛాయామాత్ర రూపంగానే మనం భావించవచ్చు. కాని మాతృభాష వ్యవహర్తకు స్వాభావికంగా తన భాషలోని ఉచ్చారణారీతులపైన అధికారం వుంటుంది కాబట్టి లేఖనాన్ని చదువుకునేటప్పుడు ఈ అసమగ్రత అడ్డురాదు.

లేఖనం భాషకన్న సమగ్రమైనప్పటికీ దీనికి లేని సౌకర్యం లేఖనానికి వుంది. మాట్లాడే భాష అప్రయత్న పరిణామశీలం. సమాజంలో ఎవరి ప్రమేయం లేకుండానే భాష మారిపోతూ వుంటుంది. కాని లేఖన విధానం ప్రయత్న పూర్వకంగా ఒకరు మారిస్తేతప్ప మారదు. మాట్లాడిన మాటలు కాలగర్భంలో కలిసిపోయినా వాటి ప్రతినిధులుగా అక్షరాలు కలకాలముంటాయి. లేఖనప్రక్రియ అందరూ చెయ్యలేని పని. అంటే లేఖనాన్ని ప్రత్యేకంగా నేర్చుకోవలసిన ఆగత్యం వుంది. మాట్లాడే భాష అట్లాకాదు. మానవ సమాజ వ్యవహారంలో ఎవరి భాష వారికి వస్తుందే కాని లేఖనం లాగ శిక్షణ (Conscious effort) ద్వారా పొందే నైపుణ్యం కాదు. మాట్లాడే భాష మానవుడికి ఒక సహజమైన సామర్థ్యం. లేఖనం చిరాభ్యసనంవల్ల పట్టుపట్టి నేర్చుకునేది.

భావ వ్యక్తీకరణకు భాష ఒక వాహిక. అది లిఖితభాష కావచ్చును. వాగ్రూపమైన భాష కావచ్చును. దీనినే అలిఖిత భాష అని పిలువవచ్చు. భాష భావవ్యక్తీకరణకు సాధనమైతే ఆ భాషను వ్యక్తీకరించడానికి మానవ ముఖయంత్రం సాధనం. మాట్లాడిన భాషను భద్రపరచడానికి లేఖనం ఆధారమైతే ఆ లేఖనం ఎదుటలేనివారితోగాని, భావితరాలవారితోగాని మాట్లాడే మౌనభాష. కాబట్టి పై అవగాహనతో భాషను రెండు బృహద్విభాగాలు చేయవచ్చు:

1. అలిఖిత భాష
2. లిఖిత భాష.

ఇదేవిధంగా 1. అలిఖిత సాహిత్యం 2. లిఖిత సాహిత్యం అని కూడ విభాగాలు చేయవచ్చు. కాని భాషకు వర్తించే లక్షణాలు సాహిత్యానికి వర్తింపజేయడంలో ఇబ్బందులున్నాయని వెల్చేరు నారాయణరావుగారు వ్రాశారు.[76] భాషకీ, అశు సాహిత్యానికీ (లేక కవిత్వం) సామ్యం చెప్పకునేటప్పుడు ఒక విషయాన్ని దృష్టిలో

76. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం, పేజీ 6.

ఉంచుకోవాలి. నిత్య వ్యవహారంలో భాష అప్రయత్న సిద్ధం. భాషను వ్యవహరించే వాడికి ఆ భాషలోని వ్యాకరణస్పృహ ఉండదు. కాని ఆశుకవిత్వం అప్రయత్నంగా వెలువడేది కాదు. కవితా ప్రక్రియకు సంబంధించిన అనేక విషయాలను అతడు చిరకాల శిక్షణవల్ల నేర్చుకోవాలి. ఆశుకవిత, వ్యాకరణం మొదలైనవి అభ్యాసంవల్ల లేక అలవాటువల్ల రావాలి.

అంతేకాక "లేఖన విద్య కవిత్వానికి అక్షరరూపం ఇచ్చి వూరుకోలేదు. అది కవితా స్వరూపాన్నీ పూర్తిగా మార్చేసింది"77 అని నారాయణరావుగారు వ్రాశారు. కాబట్టి ఆశుదృష్టితో కవిత్వమంటే ఏమిటో తెలుసుకోవలసి ఉంది:

1. ఆశుకవిత్వమంటే కవిత్వ రచనకూ వ్యక్తీకరణకూ మధ్య వ్యవధానం లేకుండా ఉండడం. అంటే ఆశుకవి కవిత్వాన్ని రచిస్తూ చెప్తాడు, చెప్తూ రచిస్తాడు.
2. "ఆశుసాహిత్యంలో పాదం ఒక మూర్తి (Unit). ఏ పాదానికాపాదం వేరుగా విడిపోతుంది. దొంతులు పేర్చినట్టు అలాంటి పాదాలు పేర్చుకుంటూ వెళ్ళడం, సుకరంగా కావ్యం నిర్మితం కావడం ఇందులోని ప్రయోజనం. పదం (Word) అంటే ఆశుసాహిత్యంలో కొన్ని ధ్వనులసంపుటి. అక్షరదృష్టిలేని గాయకుడు ప్రకృతి ప్రత్యయనిర్మితమైన పదాలలో ఆలోచించడు: ధ్వని సంపుటులలో ఆలోచిస్తాడు."78

అదేవిధంగా ఆశుకవిత్వంలోని పాదం విశ్రాంతి స్థానంలో తప్పనిసరిగా విరుగుతుంది. ఆశుకవిత్వంలోని విశ్రాంతి లిఖిత సాహిత్యంలో యతిగా మారిందని నారాయణరావుగారు వ్రాశారు.79

3. "ఆశు సాహిత్యంలో మరొక లక్షణం పాదనిర్మాణంలో పడికట్టు పద్ధతి."80

అంటే ఈ ఆశుకవిత్వ రచనకు తోడ్పడే నియమ సంపుటిలో వైవిధ్యం ఉండదు. ఒకేరకమైన (Stereotype), రచనాసూత్రాలతో ఆశుకవి అనేక పద్యాలు చెప్తాడు. ఈ కావ్యనిర్మాణ పద్ధతి బహుముఖాలతో భాసించే సంప్రదాయ కవిత్వానికన్నా భిన్నమైనది. ఒకసారి చెప్పినమూసలోనే మరో పాట తయారుకావడం ఆశుకవిత్వ ప్రధానలక్షణం. అచంచలమైన ఈ పడికట్టు విధానంలో వచ్చిన మాటలే మళ్ళీ మళ్ళీ రావడం పరిపాటి. అయితే ఈ పధకం (Formula) లేక రచనాసూత్రాలు ఒక్కొక్కరికి ఒక్కొక్కరకంగా ఉంటాయి.

ఇంతవరకు చెప్పినవి ఆశుకవిత్వం యొక్క సామాన్య లక్షణాలు. వీటిని గూర్చి మొట్టమొదటిసారి **"తెలుగులో కవితా విప్లవాల స్వరూపం"** అనే తమ సిద్ధాంత వ్యాసంలో శ్రీ వెల్చేరు నారాయణరావుగారు చర్చించారు. నేనింతవరకు ఆశులక్షణాలను గూర్చి చేసిన పరిశీలన వారి **'ఆశుసాహిత్యం'** అనే వ్యాసం ఆధారంగా చేసింది. వారి చర్చకు మూలమైన ఆల్బర్ట్ సిలార్డ్ రచించిన సింగర్ ఆఫ్ టేల్స్ అనే గ్రంధం కూడా వాకు తోడ్పడింది.

అయితే లిఖిత సంప్రదాయానికి చెందిన కవుల్లో కూడ ఆశువుగా చెప్పే పద్ధతి

77. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం – పేజీ 5.
78. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం – పేజీ 7.
79. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం – పేజీ 8
80. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం – పేజీ 8.

ఒకటుంది (తిరుపతివేంకటకవులు మొదలైనవారు). అదీ ఇదీ ఒకటేనా? దీనికి సమాధానంగా నారాయణరావుగారే మరికొంత ముందుకు వెళ్ళి చర్చించారు:

"ఆశు సంప్రదాయమూ, లిఖిత సంప్రదాయమూ రెండూ రెండు భిన్నవర్గాల వారివి కావడం ప్రపంచంలో చాలా దేశాలలో జరిగింది. కాని తెలుగు దేశంలో అలా జరగలేదు. లేఖనం పెద్ద కులాలవారి విద్య అయినా, అటు పెద్ద కులంవారైన బ్రాహ్మణులూ, ఇటు తక్కువ కులాల వారైన మాలమాదిగలూ కూడ ఆశుసంప్రదాయాన్ని వాళ్ళ వాళ్ళ ప్రత్యేకతలతో కొనసాగించారు. అంచేత దాదాపు ఇంగ్లీషు విద్యా సంస్కారమూ, అచ్చుయంత్ర ప్రభావమూ వచ్చేటంత వరకూ, ఇటు చదవనేర్చినవారూ, అటు చదవనేర్వని వారూ ఒక విధంగా ఆశు సంప్రదాయంలో ఉన్నవాళ్ళే. అందుచేతనే పండిత విమర్శ పరిభాషలో ఉన్న సాహిత్యం, కావ్యం, రచన, గ్రంథం ఇలాంటి మాటలు అటు పండితుల లిఖితకావ్యాలకు ఇటు ప్రజల పుక్కిటి పాటలకీ కూడా వర్తింపజెయ్యడంలో ఇబ్బంది కలుగదు. కాగా ఇంగ్లీషుతో (Literature) అన్న పదము Letter (లిఖితాక్షరము) అన్న మాటనుంచి పుట్టింది. అందుచేతనే వాళ్ళు ఆశుసాహిత్యానికి Oral Literature అని పరస్పర విరుద్ధ పదాలతో ఒక కొత్త పదబంధం సృష్టించుకోవలసి వచ్చింది."[81]

వేమన్న ఆశుకవేనా?

వేమన్నను గూర్చిన అనేక సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నప్పుడే, వేమన్నను కొలవడానికి సాంప్రదాయకమైన (లిఖిత) ప్రమాణాలు పూర్తిగా చాలవేమో అన్న సందేహం కలుగుతుంది. మరేవైనా కొత్త సూత్రాలు వర్తింపజేయాలేమో అని అనిపిస్తుంది.

వేమన పద్యాలతో వచ్చిన చిక్కంతా అవి ఒక స్థిరమైన గ్రంథంగా లిఖించకపోవడం; ఆద్యంత సహితమై, ఒక కచ్చితమైన పద్యసంఖ్య లేకపోవడం.

స్థిరరూప రాహిత్యం ఆశుకవిత్వానికి ఒక ముఖ్య లక్షణం. ఇది మౌఖిక ప్రచారం ద్వారా వ్యాప్తి చెందుతూ వుంటుంది.

మౌఖిక ప్రచార పద్ధతిలో జ్ఞాపకశక్తి బలహీనమవడం వల్ల, లేక పూర్తిగా మరచిపోవడంవల్ల గుర్తుచేసుకొని మళ్ళీ వ్రాయడంతో మూలంతో భేదించే పారాలు పుడతాయి.

వేమన పద్యాల ప్రచారంకూడ మౌఖికంగానే ఎక్కువగా జరిగింది. వేమన పద్యాల ప్రతులు వేమన్న స్వయంగా లిఖించినవి కావు. అతని సమకాలంలోనూ, అనంతరకాలంలోనూ పుట్టి అట్లా పరంపరగా విస్తరించాయి. వేమన పద్యాల ప్రతులు దాదాపు దేశంలో అన్ని ప్రాంతాల్లో దొరకడమే దీనికి నిదర్శనం.

నారాయణరావుగారు చర్చించిన ఆశుకవితాలక్షణాలన్నీ వేమన్నకు వర్తించవు. ఆశుకవితా ప్రమాణాలవరకు చేరుకున్న వేమన పద్యాల పునాదులు నాటి పండితుల లిఖిత సాహిత్య సంప్రదాయంలోనే ఉన్నాయని చెప్పాలి. అతడు వ్రాసినవి పాటలు కాదు. అతనిది ఆటవెలది ఛందస్సు. అయితే అది దేశీయ ఛందస్సు కావడం ఆశుదృష్టికి కొంత బలాన్ని యిస్తుంది. వేమన్న పద్యాలు ఆటవెలదిలోనే 90 వంతులు సాగినాయి. వేమన్న ఆటవెలది ఆశుకవుల మూసలాంటిది. అదే విధంగా, భాషనుబట్టి, పడికట్టు మాటలను బట్టి వేమన పద్యాలలోని ఆశులక్షణాలను ఎన్నింటినో బేరీజు వేయవచ్చు.

---

81. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం – పేజీ 16, 17.

అశుకవుల కాలం, ప్రాంతం మొదలైన కీలకాంశాల నిర్ణయం కూడ కష్టమే. వారు వాడిన భాషను బట్టి ప్రాంతాన్ని కొంత ఊహించవచ్చునేమోగాని, దేశద్రిమ్మరులైన అశుకవుల భాషలో అనేక ప్రాంతాల భాష కలిసిపోయ్యే వీలుంది. అయితే వారు ఎక్కువగా తిరిగిన, ఎక్కువకాలం నివసించిన ప్రాంతాల ప్రభావమే వారిమీద ఉండవచ్చు. అయితే వేమన విషయంలో ఇతర ప్రాంతాల్లో వాడుకలో లేని రాయలసీమ పదాలు ఉండడంవల్ల అతణ్ని ఆ ప్రాంతానికి ముడివేయవచ్చును.

నేను వేమన్నను గూర్చి సామాన్యంగా ప్రసిద్ధమైన పరిశోధక పద్ధతిలోనే పరిశీలించాను. అయితే కొన్ని చిక్కులు ఎటూ తేలనప్పుడు మాత్రమే అశుకవితా సూత్రాలను సమన్వయింపజేసే అవసరాన్ని గుర్తించి కొంత చర్చించాను.

పారాంతరాల విషయంలో కొందరు అశుకవితా పరిశోధకుల సూచనలను నేను అనుసరించలేదు. మూలంతో భేదించే లేక దానికి వ్యతిరేకమైన పారాలు పుట్టినప్పుడు వాటివి మూల పారానికి పుట్టిన పుత్రికలుగా కాకుండా మరో నవ్యసృష్టిగా భావించాలని వారు అభిప్రాయపడ్డారు. అచ్చమైన అశుకవితా సంప్రదాయంలో కంఠస్థం చేసిన దాన్నే వల్లించడం కాకుండా పునఃసృష్టి మాత్రమే జరగడానికి అవకాశముంది. కాబట్టి వాటిని పారాంతరాలు అనడంకన్న బహుపారాలు అనడం సబబు అని వారు వివరించారు.

కాని వేమన్నలో కొట్టొచ్చినట్లు కనిపించే లిఖిత కవితా సంప్రదాయ లక్షణాలు కూడ ఉండడం వలన వేమన్నకు వర్తింపజేయవలసిన ప్రత్యేక సూత్రాలకు మరికొంత స్పష్టత అవసరం అని నేను భావించాను. వేమన్న అశుకవితా సంప్రదాయానికి దగ్గరవాడు అన్నది నిర్వివాదాంశం. అయితే ఎంత దగ్గరివాడు? లిఖిత, అలిఖిత సంప్రదాయాల మధ్య అతని స్థానమెక్కడ? అతడు పైనుండి (లిఖిత) కిందికి (అలిఖిత) వస్తూన్నవాడా? లేక కిందనుండి పైకి సాగుతున్నవాడా అనే ప్రశ్నలకు సమాధానాలు మరింత పరిశోధనల వలననే తేలవలసి ఉంది.[82]

'లిఖిత' దృష్టితోనే ప్రధానంగా నా పరిశీలన జరిగినప్పటికీ, అవసరమైన చోట్ల అశుదృష్టిని సహకారఅంగంగా వాడుకున్నాను. అయితే ఈ రెండు దృష్టులూ కలిసిపోయి సందిగ్ధతను సృష్టించేంత గాఢంగా 'అశు' లోలికి పోలేదు.

ఆ అధ్యాయాన్ని సశేషాలతో, సమస్యలతో, ప్రశ్నలతో ముగించవలసి వస్తున్నది. తాళపత్ర ప్రతుల్లో తలదూర్చిన తర్వాత ఇది ఒక వ్యక్తి పరిమిత కాలంలో చేయగలిగిన కార్యం కాదని తెలిసివచ్చింది. అయితే వేమన పద్యాలపైన బ్రౌన్ చేసిన పరిశ్రమను పరిశీలించడంవల్ల సమస్యలను స్పష్టంగా సాక్షాత్కరింపజేసుకున్నాననే తృప్తి మిగిలింది.

అచ్చుప్రతుల్లో జరిగిన అన్యాయాల సంగతటుంచి తాటాకులదశలోకూడ పారాంతరాలు పుట్టడానికి మరిన్ని కారణాలను అన్వేషించాలి. వేమన్న చట్రాన్ని (అటవెలది) ఉపయోగించుకుంటే తమ పద్యాలు ప్రసిద్ధికెక్కుతాయని బైరాగి, గోసాయి గుంపులు చేసిన పనా ఇది? మనకున్న గ్రంథ పరిష్కరణ మార్గంలో అంటే ప్రతులన్నింటిని సరిపోల్చిచూచి, పొనఃపున్యాలను తీసివేసి, కొత్త పద్యాలను చేర్చుకొని లెక్కలు వేస్తే కూడ ఈ సమస్య నిర్వివాదంగా తెగుతుందని తోచదు. ఈ పద్ధతిలో వేమన పద్యాల

82. ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పవలసిన బాధ్యత నామీద ఉన్నా, విషయంలోకి మరింత లోతుగా వెళ్ళి పరిశీలించే సూత్రాలు నావద్ద లేకపోవడంవల్ల, చేయవలసిన పరిశ్రమభారం తెలిసిన బాధ్యవడంవల్ల ఇక్కడే ఆగిపోక తప్పడంలేదు.

విషయంలో పార నిర్ణయాలకు సామాన్య సూత్రాలను సంతరించే పని నిరపవాదంగా వీలుకాదు. పారాంతరాన్ని మరో పారంగా ప్రతిపాదించే ఆశుకవితా మార్గంలో పరిశోధన జరగవలసి ఉంది

ఇక వేమన పద్యశైలి విషయంలో రాళ్ళపల్లివారి వాదం నాకు సమ్మతంగా ఉంది. కందాది పద్యాలను వేమనకృతాలుగా నేను నమ్మడంలేదు. కారణాలు "వేమన్నశైలి" అనేచోట చర్చించాను.

ఈ గ్రంధంలో ఉదహరింపబడిన పద్యాలన్నీ మనస్సులో స్పష్టాస్పష్టంగా ఉన్న ప్రమాణాలతో కొలిచి (ఎక్కువ ప్రతుల్లో ఉన్న సామాన్య పద్యాలు మొ॥) వేమన కృతాలుగా వాడుకున్నవే. అయితే సామాన్య సూత్రాలను సాధించడానికి కావలసిన సాధనసంపత్తులు ప్రస్తుతానికి చాలకపోవడంవల్ల సోపపత్తిక నిరూపణలు, నిర్ణయాలను నా భవిష్యత్కృషికి వదలిపెడుతున్నాను.

★ ★ ★

వేమన్న కవిత్వం

I. అనాదరణం

అభిరుచులను బట్టి లోకంలో ఒక కవిపట్ల అభిమానమో, వైముఖ్యమో ఏర్పడడం సహజం. అభిమాన కవులను అతిశయోక్తులతో భూషించడం, ఇతర కవులను మినహాయింపులతో ఒప్పుకోవడం, నచ్చని వారిని పెదవి విరిచి నిరాకరించడం ఇవన్నీ సాధారణంగా జరిగే పనులు. కాని ఒక కవిని పట్టుబట్టి అనాదరణకు గురిచేయడం, గుణాలమొత్తం లక్ష్యపెట్టని వ్యతిరేకతను ప్రదర్శించడం వంటి చర్యలు మాత్రం అసాధారణమైనవని ఒప్పుకోక తప్పదు. అభిరుచులను ఎవరూ ప్రశ్నించలేరు. కాని **'వ్యతిరేకతకు మాత్రం'** ప్రత్యేక కారణాలు ఉంటేనే తప్ప అది న్యాయం అనిపించుకోదు.

వేమన్న పట్ల తలెత్తిన ప్రతికూల ధోరణులు గత శతాబ్దంలోనే మొదలైనవి కావు. నాటి సంఘవ్యవస్థల పైన వేమన్న చేసిన దాడివలన, ఆయన మాటలలోని పెలుసుదనం వలన తన జీవిత కాలంలోనే తీవ్రమైన ప్రతిఘటనలను ఎదుర్కొని ఉండవచ్చుననడానికి ఆయన పద్యాలనేకం సాక్ష్యం పలుకుతాయి. అసలు ఆయన కవిత్వంలో దాదాపు సగభాగం ఆయనపై గానీ, బలహీనులపై గానీ జరిగిన అత్యాచారాలకు ప్రతిస్పందనగానే వెలువడినట్టుగా పరిశీలన వల్ల చెప్పడానికి అవకాశం కలుగుతుంది. కాబట్టి వేమన్నపట్ల ఏర్పడిన అనాదరణ నిన్న మొన్నటిది కాదు, అయన పద్యాలు చెప్పడం ప్రారంభించినప్పటినుంచీ ఉన్నది.

కాని నేనిక్కడ ప్రస్తావించేది పండితమండలి ఆయన పట్ల ప్రవర్తించిన విధానం మాత్రమే. అయితే ఈ సందర్భంగా వారి దోషాలను నిరూపించడమే నా ధ్యేయం కాదు. శిష్టసాహితీ ప్రపంచంలో వేమన్నకు గౌరవస్థానం లభించడంలో జరిగిన జాప్యానికి కారణాలను వెతకడం, ప్రతికక్షుల అభిప్రాయాల ఆధారంగా వేమన్న వేదాంతాన్ని గూర్చి, కవిత్వాన్నిగూర్చి మరింత స్పష్టంగా చెప్పుకోవడానికి వీలు కలిగించడం ఇక్కడ నా దృష్టి.

వేమన్నపట్ల వ్యక్తమైన ప్రతికూలతను గూర్చి చెప్పే ఆకరాలు రెండు రకాలుగా ఉన్నాయి: 1. పాశ్చాత్యుల వ్రాతలు, 2. దేశీయుల నిర్లక్ష్య వైఖరి.

I. పాశ్చాత్యుల వ్రాతలు

వేమన్నను గూర్చి మొట్టమొదటిసారి పేర్కొన్నవాడు అబే దుబాయ్ అని చెప్పబడింది. తనకు తెలిసినంతవరకు హిందూమతాన్నీ హిందువుల ఆచారాలనూ విమర్శిస్తూ వేదాంతపరంగా వెలువడిన గ్రంధాలేవీ బ్రాహ్మణులు రచించినవికావని దుబాయ్ వ్రాశాడు. పై పద్ధతిలో వ్రాసిన కవులందరు బ్రాహ్మణేతరులే అని చెప్తూ ఉదాహరణగా పెరియ (Periah) కులానికి చెందిన తిరువళ్ళువరును, వెల్లాల (Vellala) కులానికి చెందిన పట్టనట్టు పిళ్ళై, అగస్త్యులను; లింగాయతుడైన సర్వజ్ఞమూర్తిని, కాపు కులస్తుడైన వేమన్నను

చూపించాడు. బ్రాహ్మణేతర కవుల రచనల పట్ల బ్రాహ్మణులకు సద్భావం లేదని దుబాయ్ తన అనుభవాన్ని వ్రాశాడు.

"Now a days they rage against the authors we have mentioned and speak of their works with contempt. They cannot of course, succeed in destroying them, but they do everything in their power to prevent the reading of them."[1]

1816లో దుబాయ్ వెలిబుచ్చిన పై అభిప్రాయాన్ని, 1887లో దుబాయ్ ఫ్రెంచిభాషలో వ్రాసిన గ్రంథాన్ని ఇంగ్లీషులోనికి అనువదించిన హెన్రీ బ్యూకాంప్, పాదపీఠికలో కొంత సవరించాడు.

"The last sentences of the Abbe's note are misleading, for these authors are held in great respect and are much read by educated Brahmins. These latter must be distinguished from the purely priestly class of Brahmins, whose interest it may be to dissuade people from studying these works."[2]

కేవలం **పురోహిత వర్గానికేకాని** బ్రాహ్మణేతర కవులపట్ల బ్రాహ్మణులందరికీ అసహన భావం లేదనీ, విద్యావంతులు, సంస్కారులు అయిన బ్రాహ్మణులు పై కవులను మిక్కిలి గౌరవిస్తారని బ్యూకాంప్ వ్రాశాడు.

బ్రౌన్ 1829లో వేమనపద్యాల ప్రథమముద్రణాన్ని సెంట్ జార్జి కాలేజీవారి ద్వారా ప్రకటించాడు. బ్రాహ్మణులను పరిహసిస్తూ పద్యాలు చెప్పిన వేమన్నను బ్రౌన్ భుజాన వేసుకోవడాన్ని అక్కడి బ్రాహ్మణ పండితులు హర్షించలేదు. దాని ప్రభావం వేమన పద్యాల ముద్రణప్రతుల మీద కూడా పడింది.

"In 1829 I had printed Vemana; as this author satirized Brahmins they dislike or scorn his volume and at their desire the College Board sheleved it and it was forgotten about 50 copies were given to me, and 450 disappeared. After ten years, I discovered these rolled up as waste paper in the library."[3] (1866)

450 కాపీలు చెత్తలో కలిసిపోగా 50 కాపీలు మాత్రమే బ్రౌన్ దగ్గర మిగిలాయి. వాటిలో నుండి అనేకులకు కాంప్లిమెంటరీ కాపీలు ఇచ్చాడు బ్రౌన్. బ్రౌన్ ఇండియాను విడిచి స్వదేశానికి వెళ్ళేనాటికి ఒక కాపీ మిగిలిందనుకోవాలి. లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియం లైబ్రరీలో ప్రస్తుతం లభిస్తున్న కాపీ, బ్రౌన్ ఆ లైబ్రరీకి వీలునామాగా వ్రాసి యిచ్చిన తన స్వంత గ్రంథాలయంలోనిదే.

కాని బ్రౌన్ నిరుత్సాహపడక 1812 దాకా వేమన పద్యాల మీద కృషి చేస్తూనే ఉన్నాడు. వేమన పద్యాలే కాక అసంఖ్యాకమైన కావ్యప్రతులను సేకరించి పరిష్కరించి ప్రకటించాడు. కాని వేమన్న పట్ల ఆయన శ్రద్ధకు, జంగముల మీద ఆయన వ్రాసిన

---

1 Hindu manners . P.No 274

2 Hindu manners. P.No 275.

3 Vemana through Western eyes.

వ్యాపారాలకు భిన్నంగానే అనాటి బ్రాహ్మణ పండితులు కినుక వహించారని బ్రౌన్ పోల్చుకున్నాడు.

"For the last thirty years I never mixed with the Hindu society, feasts or celebrations and except those who worked with me I had few Hindu acquaintances. I was rarely visited by natives and was considered a deliberate enemy to popular creed. My publishing Vemana's diatribes against Brahmins and my cherishing Jangam literature. Which they shun, proved my antipathy to the Hindu idolatry."[4] (1866)

దుబాయ్ వ్రాసిన గ్రంథాన్ని పరిష్కరించిన డాక్టర్ పోప్ తన అభిప్రాయాలను వెలిబుచ్చాడు. వాటి సారాంశ మీకింది విధంగా ఉంది:

తెలుగు ప్రజానీకంలో వేమన పద్యాలకున్న పలుకుబడి అపారమైనది. కాని ఈ ప్రసిద్ధి శూద్రులంతే పరిమితం. వారిలో కూడ హిందూమతం పట్ల గౌరవ ప్రపత్తులు కలవారికి వేమన్న పట్ల ఉన్నది చిన్నచూపే. వేమన పద్యాలను ప్రభుత్వ పాఠశాలల్లోని పాఠ్యపుస్తకాల్లో చేర్చినప్పుడు ఈ వ్యతిరేకత మరీ కొట్టొచ్చినట్లు కనిపించింది. అధ్యాపకులు, విద్యార్థులూ కూడ గవర్నమెంటు ఆర్డర్‌ను తప్పించుకోవడానికి చేయవలసినదంతా చేశారు. అనేక పర్యాయాలు, అనేక కారణాల మీద ఈ 'చేర్పు' వాయిదా వేయబడింది. చేర్చిన తర్వాత కూడ, మతంమీద దుర్బుద్ధితో కూడిన విమర్శలు ఈ పద్యాల్లో చేయబడ్డాయనే నెపంతో అధ్యాపకులు కొన్ని పద్యాలను స్వచ్ఛందంగా పదిలిపేసేవారు. వేమన పద్యాలను అసహ్యించుకోవడానికి కొందరు బ్రాహ్మణులు వాటిలోని గ్రామ్యధోరణిని, అశ్లీలత్వాన్ని కారణంగా చూపేవారు.

"....Bramins in particular most cordially detest this author and in support of their view often point with triumphant scorn to the vulgarity of his style and the libertine character of his matter."[5]

మ్యాక్‌డొనాల్డ్ కాలంలో (1839) వేమన పద్యాల వివాదమూ, మరికొన్ని ఫిర్యాదులూ ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. మ్యాక్‌డొనాల్డ్ అధ్యక్షతన "Committee for the revision of English, Telugu and Tamil school books in the Madras Presidency"ని ఏర్పాటుచేశారు. ఆ కమిటీ తెలుగు ప్రాంతంలో స్కూళ్ళ ఇనస్పెక్టరుగా పనిచేస్తున్న హెన్రీ బోవర్స్‌ను తెలుగు పాఠ్యపుస్తకాల పైన నివేదికను సమర్పించవలసిందిగా ఆదేశించింది. నివేదికలో, వేమన పద్యాలను పాఠ్యగ్రంథాల నుండి తొలగించాలని బోవర్స్ సిఫారసు చేశాడు. ఈ సందర్భంగా బోవర్స్ చేసిన కొన్ని వ్యాఖ్యలు గమనార్హంగా ఉన్నాయి. వేమన పద్యాలను చేర్చుకోడానికి బోవర్స్ రెండు అభ్యంతరాలు లేవనెత్తాడు:

1. "This language and style are devoid of any poetical merit and on that score, the book is too easy for the third class."

---

4 C. P Brown: Vemana through Western eyes.

5 డాక్టర్ పోప్ అభిప్రాయాన్ని 'నార్లే' ఎడిట్ చేసిన పుస్తకంలో మ్యాక్‌డొనాల్డ్ ఇచ్చిన ఉటంకింపునుండి తీసుకున్నాను.

2. "....but the chief practice and doctrine and on the difficulty which teachers find in explaining the abstruser truths embodied in some of the stanzas."[6]

అంతేకాక మద్రాసు యూనివర్సిటీకి చెందిన ఒక ప్రధానాధ్యాపకుడు బోవర్స్‌కు ఒక సూచన చేశాడు. ఇదివరకు వేమన పద్యాలు మిషనరీల కోరిక మీద చేర్చబడ్డాయని, హిందువుల అభిష్టానికి విరుద్ధమైనచర్యలు, హిందువుల పిల్లలను క్రైస్తవమతంలోనికి మార్చేప్రయత్నాలు జరుగుతున్నాయనే వ్యాఖ్యానాలకు దారితీస్తాయని ఆ సూచన సారాంశం ఆ కాలంలో 80 శాతం (4/5) అధ్యాపకులు బ్రాహ్మణులే కాబట్టి వారి వ్యతిరేకతను తాను అర్థం చేసుకోగలనని బోవర్స్ వ్రాశాడు. కాబట్టి వేమన్న బోధనల్లో అధికభాగంతో తాను ఏకీభవించినప్పటికీ వాటి **'తొలగింపు'**కు సిఫారసు చేయడం తప్ప గత్యంతరం లేదని బోవర్స్ వ్రాశాడు.[7] అనేక వేమనపద్యాలు పిల్లల స్థాయికి పొసగవనికూడ బోవర్స్ అభిప్రాయపడ్డాడు.

"There is also other matter which is not suited to young boys. Many of the verses are too philosophical and some are obscure and almost mystical." వేమన్నను తన కాలంకన్న చాలాముందున్న సంస్కర్తగా (Far in Advance of his age)గా బోవర్స్ గుర్తించాడు.[8] 1890లో వేమన వేదాంతాన్ని గూర్చి లోతుగా చర్చించిన క్యాంబెల్ బ్రాహ్మణులు వ్యతిరేకించినప్పటికీ తెలుగు భాష వ్యాపించి ఉన్నంత దూరం వేమన కీర్తి విస్తరించిందని వ్రాశాడు.

"Wherever the Telugu language is spoken Vemana is known and honoured and although the Brahmans have always been bitterly opposed to his teaching and still speak contemptuously of his writings, the common people idolize him and hold his name in such reverence that a reference to one of his verses is considered quite sufficient to settle any question at issue."[9] (1890)

పాశ్చాత్యుల పై ఉటంకింపులోని అంశాలను పరామర్శించవలసి ఉన్నది. దుబాయ్ పేర్కొన్నట్లు వేమన్న బ్రాహ్మణేతరకవి అయిన కారణం వల్లనే బ్రాహ్మణుల అసహనానికి గురి అయినాడని చెప్పడం పూర్తిగా పొసగదు. సంస్కారవంతులైన బ్రాహ్మణులు వీరిని గౌరవభావంతో చూసేవారని బ్యూకాంప్ దుబాయ్ మాటలను ఖండించాడు. వసుచరిత్ర రచించిన రామరాజభూషణుని ప్రశంసించని బ్రాహ్మణపండితులు మచ్చుకైన కనిపించరు. కాని వేమన్నను బ్రాహ్మణులు వ్యతిరేకించారని పాశ్చాత్యులు ఐక్యకంఠంతో పలికారు. ఇక్కడ వారి చిత్తశుద్ధిని గాని, నిష్పక్షపాత వైఖరిని గాని సందేహించవలసిన అవసరం లేదు. వేమన్నపట్ల అప్పటి బ్రాహ్మణవ్యతిరేకత నిజమే. దీనికి ప్రధాన కారణం వేమన్న హిందూమతాన్నీ, బ్రాహ్మణులనూ విమర్శించాడనేది. కాని ఇక్కడ

---

6 Vemana through Western eyes

7 "My own opinion is in favour of its discontinuance, much as I approve of a good part of Vemana's teaching"

8 Vemana through Western eyes. (1984)

9 Vemana through western eyes.

ఒక విషయం స్పష్టంగా తెలుసుకోవాలి వేమన్న అధిక్షేపం పూర్తిగా ఏ ఒక్క వర్గానికో పరిమితమైంది కాదు ఆయన నోటివాదరకు ఎరకాని ఎ్యపెన్డలు అప్పట్లో అరుదు. తిట్లషంలో ఆయనకు స్వపర భేదం లేదు అప్పటి రంభ జీవితం మీద ఆయన విసిరిన రాళ్ళు బానితో సంబంధమున్న వారందరికీ తగిలాయి కాబట్టి తలలు బొప్పికట్టిన వారందరు ఆత్మ విమర్శ చేసుకోవడం ఉచితం వేమన్న ఏ లోపాలనైతే ఎత్తి చూపాడో అటువంటి లోపభూయిష్టులే వేమన్నను నిరసించారు. భ్రష్టులైన బ్రాహ్మణులే వేమన్నను వ్యతిరేకించారు కాని ఈ వ్యతిరేక గుణాన్ని బ్రాహ్మణులందరికీ ఆపాదించడం తొందరపాటే కాగలదు. ఇక పార్శ్వగ్రంథాల నుండి వేమన్న పద్యాలను తొలగించే విషయంలో హెన్రీ బోవర్స్ నిర్వహించిన పాత్రలో యుక్తి ఉన్నంతగా స్వారస్యం లేదు బోవర్స్ నివేదికలో వెలిబుచ్చిన అభిప్రాయాలను అతని ఛాందసభావాలు, బ్రాహ్మణులను నొప్పించరాదనే ప్రభుత్వ విధానం ప్రభావితం చేశాయి నాటికి ఎనభైమంది బ్రాహ్మణ అధ్యాపకులు ఉన్నారన్న స్పృహేకాని వారందరి అభిప్రాయాలను తెలుసుకొని ఒక నిర్ణయానికి ఎచ్చినట్టు నివేదికలో తెలుపలేదు. కొంతమంది పాక్షికబుద్ధుల ఒత్తిడికి బోవర్స్ లొంగిపోయి, ఆ తప్పును బ్రాహ్మణులందరి మీదికి నెట్టుతున్నాడు.

ఇక బ్రౌన్ 1829 ముద్రణం తాలూకు 450 ప్రతులు చెత్తపాలు కావడానికి కాలేజీ పండితులే కారణమైతే అది వారికి వన్నె తెచ్చేపని కాదు. ఇది కూడ సర్వబ్రాహ్మణ జనీనం కాదని నా అనుమానం పాండిత్య ప్రకర్షతో కళ్ళు మూసుకుపోయి, కరడు గట్టిన భావాలు గలవారు చేసిన పని యిది. ఇక్కడ ఒక సంగతిని మనం విస్మరించరాదు వేమన పద్యాల పరిష్కరణలో బ్రౌన్‌కు కుడిభుజంగా నిలిచిన తిప్పాభోట్ల వేంకటశివశాస్త్రులు, అద్వైత బ్రహ్మయ్యశాస్త్రి బ్రాహ్మణ పండితులే వారి సహృదయత, నిరంతర పరిశ్రమ లేనట్లయితే బ్రౌన్ ఉద్యమం నిరాఘాటంగా సాగివుండేది కాదేమో! కేవలం బ్రౌన్ చెల్లించే డబ్బుకు ఆశపడ్డవారిగానే వారిని పరిగణించలేము.

ఇక వేమన్న మీది నిరాదరణకి రెండవ కారణ సారాంశ మీవిధంగా ఉంది: **వేమన పద్యాల్లో కవితాగుణం లేదు. గ్రామ్య శైలి, అశ్లీలత్వం, మూడవ తరగతి స్థాయికన్నా సులభంగా ఉన్నాయి. మార్మిక పద్యాలు అర్థం కావు.** వేమన్న కవిత్వం, శైలిని గూర్చి తర్వాత చర్చిస్తాను. అశ్లీల పద్యాలు పిల్లలకు నేర్పించడం మంచిదికాదు గాని, వేమన్న బ్రాసినవన్నీ అశ్లీల పద్యాలే కావు. అవి చాలా అరుదు శీలప్రతిపాదకాలైన అంశాలకు వేమన పద్యాలు గొడ్డుపోలేదు. ఇక భాష సులభంగా ఉన్నంతమాత్రాన మూడవ తరగతి స్థాయికి తగిన జ్ఞానం అందులో ఉండదనుకోవడం భ్రమ. ఇది కవితాగుణం తెలిసినవాడన్న మాట కాదు. కారిన్యమే కవిత్వమనుకున్న పండితబుద్ధుల అభిప్రాయమిది. కారిన్యానికి, భాషా జాటిల్యానికి అలవాటుపడిన శుష్క పండితుల అభిప్రాయాన్నే ఇది ప్రతిబింబిస్తున్నది. వేలకొలదిగా లభిస్తున్న వేమన పద్యాల్లో మార్మిక పద్యాల సంఖ్య అత్యల్పం. అవికూడ గంభీరమైన వేదాంత విషయాల సందర్భంలోనే వస్తాయి.

2. దేశీయుల నిర్లక్ష్య వైఖరి

దేశీయ కవులెవ్వరూ వేమనను తమ పీఠికల్లో పేర్కొనలేదు.

మెకంజీకి కైఫీయత్తులు సేకరించడంలో తోడ్పడిన, కావలిసోదరుల్లో ఒకడైన కావలి

వెంకటరామస్వామి 1829లో ఇంగ్లీషులో 'దక్కనుకవుల చరిత్ర' వ్రాశాడు. దక్కనులోని సంస్కృత, తెలుగు, తమిళ, మహారాష్ట్ర కవులుకలిసి మొత్తం 108 మంది రేఖామాత్ర జీవితచరిత్రలు వ్రాశాడు.[10] వారిలో 47 మంది తెలుగు కవులు. వీరిలో వేమన్న లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. 16, 17వ శతాబ్దాలలో రాయలసీమలో జీవించిన కవులను, మహారాష్ట్రలోని కవులను (రామదాస స్వామి, తుక్కోబా, నామదేవ్, శ్రీధరస్వామి) గూర్చి, తమిళుల ఆరాధ్యకవి తిరువళ్ళువరును గూర్చి వ్రాసి (తెలుగువారి ప్రసిద్ధకవిని వదిలి వేయడం వింతలలోకెల్ల వింత.) రామస్వామి వేమన్న పేరే వినలేదంటే నమ్మలేము. ఆయన దృష్టిలో వేమన్న కవి కాడా అనేది కూడా చెప్పలేము. ఎందుకంటే, ఎందరో అతి సాధారణులయినవారిని కవులుగా ఆయన చేర్చుకున్నాడు. బ్రౌన్, వేమన పద్యాలను తొలిసారి ముద్రించిన సంవత్సరంలోనే 'దక్కను కవుల చరిత్ర'ను ప్రకటించిన రామస్వామి వేమన్నను వదలివేయడం తీవ్రమైన లోపం. ఈ విషయం పట్ల మ్యాక్‌డోనాల్డ్ కూడ ఆశ్చర్యం ప్రకటించాడు.[11] 1847లోని రెండవ ముద్రణంలో కూడ వేమన్నను చేర్చలేదు.

1899లో వీరేశలింగం పంతులు వెలువరించిన 'కవుల చరిత్రము'లో కూడ వేమన్నకు స్థానం దొరకలేదంటే ఆశ్చర్యంతోపాటు ఆశాభంగం కూడ కలుగుతుంది. సంస్కరణకే జీవితాన్ని అంకితం చేసిన పంతులుగారు సంస్కరణ భావాలున్న వేమన్నను విస్మరించడానికి కారణం అనూహ్యం. 1917 నాటి ద్వితీయ ముద్రణంలో కూడ ఇదే పరిస్థితి. అయితే వేమన పద్యాలంటే పంతులుగారికి 'వెగటు' అని దీనివల్ల ఒక నిర్ణయానికి రావడం కుదరదు. 1926లో స్కూలు పిల్లల కోసం ఆయనే వ్రాసిన 'మాక్మిలన్ కథా వాచకముల' వరుసలో ఏడవ తరగతి పుస్తకంలో ఆయన 46 వేమన పద్యాలను చేర్చాడు (ఒకటి రెండు తప్ప మిగిలినవన్నీ వేమన్న ప్రసిద్ధపద్యాలు కావనేది వేరే సంగతి).[12]

బ్రౌన్ తర్వాత 1914 దాకా వేమన్నను ఎవరూ పట్టించుకోలేదు. దాదాపు ఒక శతాబ్దం పాటు "ఇందరు తిండికి దండగ తెలుగువారు ఉండి" కూడ వేమన్న అజ్ఞాతవాసం చేశాడు. ఈ పరిస్థితిని శ్రీ నార్ల ఒక "మూగ కుట్ర"గా వర్ణించారు.

"It was an amazing conspiracy of silence for which it would be difficult to find a parallel in any part of world."[13]

"బ్రాహ్మణేతరులైనా వేమనకు గౌరవము కలిగించే ప్రయత్నం చెయ్యాలనే వంగోలు వెంకట సుబ్బయ్యగారి సూచన ఆరోగ్యకరమైనది కాదు. వేమన్న అందరి కవి. ఆయనను

10. Kavali Venkata Ramaswami's Biographical Sketches of The Dekkan Poets (First Published in 1829).

Edited with into and Notes. C. V Ramachandra Rao M.A.Ph.D. Nellore, 1975.

11. వేరువేరు కాలాల్లో (1829, 1847) ఒకే గ్రంధాన్ని ఇద్దరికి అంకితం చేసిన గడుసుతనం రామస్వామిది (Lord Bentinck, Sir Erskine Perry). ఇతని ఈ కర్తృత్వం గురించి కూడ అనుమానాలు వెలువడ్డం నేను విన్నాను. ఇతన్ని సీరియస్‌గా తీసుకోవడం అవసరం అనిపిస్తున్నది.

12. మాక్మిలన్ కథావాచకములు, ఏడవ కథావాచక పుస్తకము, మాక్మిలన్ అండ్ కంపనీ లిమిటెడ్, మద్రాసు, బొంబాయి, కలకత్తా.

13. Introduction, P.No:3, Vemana through Western eyes.

యోగివేమన విశ్వవిద్యాలయం

ఎం.ఏ తెలుగు - రెండవ సెమిస్టర్

పేపర్ 105(ఎ): ఆధునిక తెలుగు సాహిత్యవికాసం

యూనిట్-1 : ఆధునిక తెలుగుసాహిత్యం- పుట్టుక – నేపథ్యం

1.1 19వ శతాబ్ది ఆధునిక సాహిత్యం పుట్టుక - పాశ్చాత్యుల కృషి
1.2 కందుకూరి వీరేశలింగం
1.3 గిడుగు రామమూర్తి

1.4. గురజాడ వేంకట అప్పారావు.

యూనిట్-2 : సంఘ సంస్కరణోద్యమ సాహిత్యం, భావకవిత్వం

2.1 సంఘ సంస్కరణోద్యమ కవిత్వం - గుర్రం జాషువా – గబ్బిలం

2.2. సంఘసంస్కరణోద్యమ కథ బండారు అచ్చమాంబ -స్త్రీ విద్య

2.3. భావకవిత్వ నేపథ్యం - నిర్వచనం, లక్షణాలు, వివిధ శాఖలు

2.4 భావకవిత్వం - కృష్ణశాస్త్రి - స్వేచ్ఛాగానము-1,2

యూనిట్-3 : భారత జాతీయోద్యమ సాహిత్యం

3.1. భారత జాతీయోద్యమ నేపథ్యం

3.2 భారత జాతీయోద్యమ కవిత్వం - గరిమెళ్ల - మాకొద్దీ తెల్లదొరతనము

3.3. భారత జాతీయోద్యమ కథానిక - తాడి నాగమ్మ - ఒక ముద్దు

3.4. భారత జాతీయోద్యమగేయం - రాయప్రోలు - జన్మభూమి

యూనిట్-4 : అభ్యుదయోద్యమ సాహిత్యం

4.1. భారతదేశం - మార్క్సిజం పరిచయం

4.2. అభ్యుదయ సాహిత్యోద్యమ నేపథ్యం - పరిచయం

4.3. అభ్యుదయోద్యమ కవిత్వం - శ్రీశ్రీ -మహాప్రస్థానం

4.4. అభ్యుదయోద్యమ కథానిక - కాళీపట్నం రామారావు – చావు

యూనిట్-1: ఆధునిక తెలుగు సాహిత్యం - పుట్టుక- నేపథ్యం

1.1. 19 వ శతాబ్ధి ఆధునిక సాహిత్యం పుట్టుక - పాశ్చాత్యుల కృషి

సాహిత్యమనేది ఏ భాషలోను ఉన్నట్టుండి ఒక్కసారిగా ఊడిపడి ఉండదు . గడిచిన శతాబ్దంలోని సాహిత్యం తర్వాత కాలాలలో పరిణామం చెందిన తర్వాత కొత్త సాహిత్యమనేది పుడుతుంది. అలాగే తెలుగులో కూడా 19వ శతాబ్దం ఆరంభం నుండి నేటి వరకు ఉన్న సాహిత్యాన్ని ఆధునిక సాహిత్యంగా పిలుస్తారు.” ఆధునిక " అనే పదం కాలాన్ని "కొత్తదనాన్ని" సూచిస్తుంది. ఈ యుగంలోని పలు రకాల విప్లవత్మాకమైన మార్పులు వచ్చాయి భాషలోను, భావంలోను, వస్తువులోని ఈ మార్పులు చోటు చేసుకున్నాయి సంప్రదాయ భావములను తూర్పులు చేర్పులు చేసుకొని ఆధునిక సాహిత్యం నూతన భావజాలముతో కొత్త పుంతలు తొక్కింది.

భారతదేశాన్ని పరిపాలించిన ప్రాశ్చాత్యులలో బ్రిటిషువారు ముఖ్యులు. వారు మన దేశానికి వ్యాపారులుగా వచ్చి వర్తకం చేసుకొనేందుకు 31-12-1600 తేదీన ఈపండియా కంపెనీ ప్రారంభించారు. క్రమక్రమంగా రాజకీయరంగంలో ప్రవేశించారు వారు ఎక్కువ కాలం ప్రాశ్చాత్య సంస్కృతి భారతదేశం పై ఎక్కువ చూపించింది మెకాలె ఆలోచన వలన ఆంగ్ల విద్య చదివిన వార సాంఘికంగా, సాహిత్యంగా, రాజకీయంగా సంస్కరణ వైపు ప్రయాణించారు. రాజ రామ్ మోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, వివేకనందుడు, దాయనంద్ సరస్వతి, అని బీసెంట్ వంటి వారు ఇక్కడ సంస్కృతిలో మార్పులు అవసరమని గ్రహించారు. దానికి అనుగుణంగా సమాజాలు ఏర్పడ్డాయి ఈ కాలంలోనే హిందు కళాశాలలు, విద్యాలయాలు కూడా స్థాపించబడ్డాయి. ఇలాంటి దశలో హిందు పునర్జీవన ఉద్యమం బయలుదేరిందిఅందువలన చాంద స్వభావాలు, మూఢనమ్మకాలు, సనాతత ఆచారాలు బలహీనపడసాగాయి. మొదలైన కారణాల వల ఆధునిక సాహిత్యం ఏర్పడింది.

ఆంగ్ల విద్య :

ఆంగ్లేయ పాలనలో మెకాలె సంస్కరణలతో ఆంగ్ల విద్య భారతదేశంలో పలు ప్రాంతాలలో నెల కొల్పబడి వ్యాపించబడింది. ఇది భారతీయ విద్య విధానం, సంప్రదాయ విద్య, గురుకుల విద్య పై

తిరుగుబాట వచ్చినట్టు భావించవచ్చుఆంగ్ల విద్య పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు క్రైస్తవ మత భోదనానికి శాస్త్ర విద్య భోదన ప్రారంబంగా వున్నభారతీయ విద్య విధానం అనేది ఉన్నత వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉండేది. దీని వల్ల ఎక్కువ లబ్ధి పొందేది. అగ్రవర్ణాలకు చెందిన వారు.

ఈ ఆంగ్ల విద్యా, వ్యాప్తి వలన భారతీయుల ధృక్పధంలో పెద్ద మార్పు వచ్చింది. ప్రాశ్చాత్య సాహిత్య సంస్కృతి ప్రభావం వలన విద్యావిధానంలో విప్లవత్మకమైన మార్పులు వచ్చాయి. స్వదేశీలు చదివే పద్ధతి చాలా మారింది ఇందుకు ముద్రణ కళ కూడా తోడ్పడింది. ముద్రణ వలన విద్యావంతులు దేశ భాషలోని గ్రంథాలను కొనడం తగ్గించి ఆంగ్ల గ్రంథాలను కొనేవారు. ప్రాశ్చాత్య సంపర్కం వల్ల నవన భాషా వికాసానికి భాషా పత్రికలు బాగా తోడ్పడ్డాయి. సుజనరంజని, తత్త్వభోదిని, సకల విద్యాభివృద్ధిని, ఆంధ్రభాషా సంజీవని . వివేకవర్ధిని వంటి ఎన్నో పత్రికలు వెలువడి భావ విప్లవానికి విజ్ఞానానికి ఎంతగానో తోడ్పడ్డాయి. అంతేకాకుండా ఆంగ్ల సాహిత్యంలోని వివిధ

ప్రక్రియలకు విధ్యావంతులు ఆకర్షితులయ్యార అటువంటి ప్రక్రియలను మీరు వీరు చేయబట్టి ప్రయోగాత్మకమైన రచనలు చెస్తూ వచ్చారు.

ఉదా: నవల, నాటకం, కథానిక, వ్యాసాలు, స్వీయచరిత్రలు, జీవిత చరిత్ర మొదలైనవి.

పాశ్యాత్యుల కృషి:

క్రైస్తవ మత ప్రచారం కొరకు మన దేశానికి వచ్చిన మిషనరీలు, ప్రభుత్వ ఉద్యోగులు విదేశీలు అయినప్పటికి దేశ భాషలను నేర్చుకొని వాది అభివృద్ధికిపూనుకున్నారు.

కల్నల్ కాలిన్ మెకంజి (1753 -1821)

తెలుగు వారే కాక భారతీయులందరూ జ్ఞాపకముంచు కోవలసినంతటి గొప్ప కృషి చేసిన మహానుభావుడు. కల్నల్ కాలిన్ మెకండి. ఈయన 1816లో మద్రాసు రాష్ట్రానికి సర్వేయర్ జనరల్గా మెకండి నియమితులయ్యారు. ఈయన భారత దేశమం తటికి సర్వేలు చేసే క్రమంలో ఆంధ్రదేశంలోని కైఫియత్తులు అనబడే స్థానిక చరిత్రను, తాళ పత్రాలను, శిల, తామ్ర శాసనాలను, నాణేలను సేకరించారు. ఈ సేకరణలో అతనికి కావలి సోదర త్రయం (బొర్రయ్య, లక్ష్మయ్య, రామస్వామి). సహాయపడ్డారు కావలి వెంకటరామస్వామి కలకత్తాకు పోయి, పలు విశేషాలు సేకరించి, దక్కను కవుల చరిత్ర రాశాడు. కల్నల్ వెకండి సేకరించిన కైఫవత్తులు దేశ చరిత్రలను, గ్రామాల చరిత్రలు, పురాణాలను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ కైపయత్తులు సరళమైన వ్యవహారిక భాషలో ఉండడం విశేషం. కావలి సోదరులు కృష్ణని మెకంజే మాటలతోనే కృతజ్ఞత తెలుపక తన వీలునావులో ఇచ్చినట్లు రాశాడు.

సి.పి. బ్రౌన్ :

ఆంధ్ర భాషాభివృద్ధి కోసం తన జీవితాన్ని వెచ్చించిన ఉత్తమ క్రోమా శీలి, నిరంతరస్తవ నీయుడు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ . ఆంధ్ర భాషా సాహిత్యాలకు విశేషంగా కృషి చేసిన సి.పి. బ్రౌన్. ఆంధ్ర ప్రాంతాలలో దండనాధికారిగా, విద్య సంఘాది అధికారిగా పనిచేశారు. అప్పుడే తెలుగు నేర్చుకొని పాండిత్యాన్ని కూడా సంపాదించారు. తన పాండిత్యంతో తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషి చేశారు. 1840 లో ఇంగ్లీషువారు తెలుగు నేర్చుకోవడానికి సులభంగా అర్థమయ్యేటట్లు తెలుగు వ్యాకరణాన్ని రచించారు. మూలన పడి ఉన్న కావ్యాలు, తాళపత్రాలను సేకరించి పరిష్కరించి సులభమైన రీతిలో వ్యాఖ్యానాలు రచించారు. అంతేకాకుండా వేమన పద్యాలను సేకరించి పరిశోధనలు చేసిన మొట్టమొదటి వ్యక్తి ఇతనే. వసు చరిత్ర, టీకా, తాతాచార్యలు కథలకుపీఠికలు రాశారు.ఇంగ్లీషు - తెలుగు తెలుగు ఇంగ్లీషు నిఘంటువులనుకూడా రచించారు.

ఎ.డి క్యాంబెల్ : ఈయన కూడా తాళపత్రాలను సేకరించి పరిష్కరించి కావ్యాలకు టీకాలు ప్రచారించారు. 1816లోతెలుగుకు"A grammar of telugu language"అని వ్యాకరణం రచించారు.

1821 తెలుగు – ఇంగ్లీష నిఘంటువు ఆమోదం చేశారు. ఫ్రాన్సన్ వైట్ ఇల్లీస్, విలియం కేరి కూడా తెలుగు భాషా వ్యాకరణం రాశార. వైట్ ఇల్లస్ అనే ఆయన తిరుక్కరళ్ (ద్విపద)ను తెలుగులోనికి అనువదించారు 9.5. taylor నర్సాపురంలో తెలుగు ముద్రాలయాన్ని ఏర్పాటు చేసి తెలుగుకు ఎనలేని కృషిచేశారు.

<u>బిషప్ కాల్డ్వెల్:</u> భాషాశాస్త్ర ప్రకారం ద్రావిడ భాషల స్వారుపు వ్యాకరణాన్ని రాసిన రెవరెండ్ రాబర్ట్ కాలెక్టల్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది క్రైస్తవ మత ప్రచారకుడు గ 1833లో గ దక్షిణ భారతదేశానికి వచ్చి 1841 వరకు మద్రాసులో వుండె తమిళం నేర్చుకొన్నాడు బైబిల్ను అనువదించే సంఘంలో పనిచేసిన కార్వెల్ తెలుగు, కన్నడం మలయాళములను నేర్చుకొని 'కంపారిటివ్ గ్రామర్ ఆఫ్ ద్రవిడియన్ లాంగ్వేజన్' రచించాడు. పాశ్చాత్యులు తమ భాషాభివృద్ధికి ఇంతపాటు పడుతున్నారని గుర్తించినట్లయితే దేశీయులు కూడా ఉత్సాహంగా కృషి చేయగలరని విశ్వసించిన కాల్డ్వెల్ తలచినట్లుగానే ముందు తరాలవారికి అతని గ్రంథం ద్రావిడభాష శాస్త్రానికి వేదం వంటి దయ్యింది. ఈనాటికీ అదిఎంతో ప్రామాణికం, ఇంత మహత్తరకృషి చేసిన కాల్డ్వెల్ 1991లో దివంగతుడైనాడు.

<u>బరో థామన్ (1909 - 1986):</u>

<u>1.2.. కందుకూరి వీరేశలింగం</u>

"వీరేశలింగం పంతులుగారు బహు యోజన శాఖా సంయుతమైన వటవృక్షము వంటివారు " ఆంధ్రదేశమున, ఆధునిక చరిత్రమునందు వారి స్థానము విశిష్టమైనది. నేడీ దేశీయుల యొక్క సాంఘిక చైతన్యమునకు, సారస్వత వైవిధ్య- -మునకు పంతులుగారు తమ కాలమునందు గావించిన గొప్ప కృషియే మూలాధారము. వారితోనే ఆధునిక యుగంప్రారంభము అయిందని చెప్పవచ్చును.. వారికి పూర్వమే ఆయా. సాహిత్య ప్రక్రియలు తెలుగున వెలయుటకు శ్రీకారము చుట్టిన మహానీయులు కొందరున్నను, తెలుగు వారి సాంఘికా- - భ్యుదయమునకై పాటుపడిన పుణ్య పురుషులు కొందరున్నన ఉద్యమువలె, ఆయారంగములందు కృషి చేసిన మేధావి వీరేశలింగం పంతులు గారే. నవ్య సాహిత్య ప్రక్రియల కన్నిటికీ స్థితిని, ప్రాచుర్యమును కల్పించిన వారు పంతులుగారు."

<u>కందుకూరి జీవితం :</u>

వీరేశలింగం పంతులు కుటుంబం ఆచార సంప్రదాయాలకి నిలయం. వీరేశలింగం పంతులు గారు పున్నమ్మ, సుబ్బరాయుడు దంపతులకు 1848, ఏప్రిల్ 16 న జన్మించారు. 1953లో అక్షరాభ్యాసం జరిగినప్పటి నుంచి పంతులు విద్యాభ్యాసం వీధిబడిలోనే జరిగింది. 1861 లో రాజ్యలక్ష్మమ్మ గారితో వివాహమైంది. కేశవ చంద్రసేన్, ఆత్మూరి లక్ష్మీనృసింహం గార్ల ఉపన్యాసాలు, బోధనలు వల్ల కందుకూరి బ్రాహ్మమత ప్రభావితులయ్యారు. 1871లో రాజమహేంద్రవరం దొరతనం వారి మండల పాఠశాలలో సహాయోపాధ్యాయ పదవిలో నియమించబడ్డారు. ఆ తర్వాత కోరంగిలో ఇంగ్లీషు పాఠశాలకి ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారు. 1879లోప్రార్థనా సమాజం నెలకొల్పారు.ఈ సమాజం బీదలకి రాత్రిపాఠశాలలు నడిపింది. 1881 డిసెంబరు 11న ప్రప్రథమంగా వితయా ద్వాహం గావించారు. 1891లో పుర మందిరం కట్టించారు. 1893లో రావు బహద్దూర్ తిరుదు లభించింది. 1897-98లో వితంతు శరణాలయం స్థాపించారు. హితకారిణీ సమాజం నెలకొల్పారు. 1910 - ఆగస్టు 11వ పంతులు ధర్మపత్ని రాజ్యలక్ష్మమ్మ మరణించారు.

<u>కందుకూరి రచనలు:</u>కందుకూరి వీరేశలింగం తెలుగులోకి ఆధునిక ప్రక్రియలలో చాలా మటుకు నేనే మొదట రచించిని ' నని స్వీయచరిత్రలో పేర్కొన్నారు. తొలి స్వీయచరిత్ర, తొలి నాటకం, తొరి ప్రహసనం, తొలి వచన ప్రబంధం, తొలి కవుల చరిత తొరి శాస్త్రీయ గ్రంథాల నిబంధనం -

కందుకూరి రాసినట్లు తెలుస్తున్నా అంతకముందే నాటక రచన, వచనప్రబంధ రచనలేకపోలేదు. అయితే వివిధ ప్రక్రియల్నిచేపట్టి, వాటికిప్రాధాన్యాన్ని, ప్రాచుర్యాన్ని కలిగించింది

కందుకూరి మాత్రమ ఆ దృక్పదంతో ఆధునిక సాహిత్యనిర్మతగా పేర్కొనటం సమంజసమే.

<u>పద్యరచనలు:</u>

వీరేశలింగం తొరి రచనలు పద్యకావ్యాలే అయినా 'కవి' గా ప్రఖ్యాతి రాలేదు. తొలినాళ్ళలో శివకేశవులపై "మార్కెండేయా", "శ్రీ రాజమహేంద్ర వరపర గోపాలా" అనే మకుటాలతో రెండు శతకాలు రాశారు. "శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషదం "అనే మూడు ఆశ్వాసాల కావ్యాన్ని

నలచరిత్రతో రాశారు. కందుకూరి వారి శుద్ధాంధ్ర భాషా ప్రయోగానికి ఉ ఒక ఉదాహరణ. నీతి పద్యాలు, స్త్రీ నీతి.. దీపిక మెదలైనవి రచించారు. పద్యకావ్య రచనమునందు కూడ పంతులు గారు కొన్ని క్రొత్త మార్గములను ప్రవేశ బెట్టరి పంతులుగారి శైలియందు మారు మూల పదములుగాపదములుకాని, కఠిన పదములగాని కడపడవు .

<u>నాటక రచన :</u>

దృశ్య కావ్య ప్రధాన ప్రయోజనమైన 'ప్రదర్శన'కి ప్రాధాన్యం ఇచ్చిన నాటకాన్ని రచించడంలో కందుకూరేప్రథములు. 'ది కామెడీ ఆఫ్ ఎర్రన్స్' నాటకాన్ని చమత్కార రత్నావళి" అనే పేరుతో అనువదించి విద్యార్థులతో ప్రదర్శింపజేశారు. కాళిదాసుని శాకుంతల నాటకాన్ని అనువదించారు. 'రత్నావళి ' అనే సంస్కృత రూపకానువాదం కూడా చేశారు. పౌరాణిక ఇతి వృత్తంతో దక్షిణ గోగ్రహం, 'సత్యహరిశ్చంద్ర' అనే నాటకాలు రచించారు. సాంఘిక రూపకాలను వ్యావహారిక భాషల్లో రాయటం గమనార్హం. సమకాలీన సాంఘిక సమస్యల్ని నాటకాల్లో చిత్రించిన వాళ్ళల్లో వంతులుగారే మొదటి వారనవచ్చు.

<u>నవలా రచన:</u>

కందుకూరి వీరేశలింగం పంతులు నవలారచనలో ప్రథములని చాలామంది అభిప్రాయం. తొలి సాంఘిక నవల "రాజ శేఖర చరిత్ర 'అని అని సోదాహరణంగా,తులనాత్మకంగా వివరించారు. పంతులు గారి నవలలు ఇవి.

1) రాజశేఖర చరిత్ర

2)సత్యరాజా పూర్వదేశయాత్రలు

3) సత్యవతీ చరిత్రము

4) చంద్రమతీ చరిత్రము

ఇందులో మొదటి రెండు నవలలు పురుషుల్ని దృష్టిలో ఉంచుకొని రాయగా, తర్వాతి రెండు నవలలు స్త్రీలవు దృష్టిలో ఉంచుకొని రాశారు. "రాజశేఖర 'చరిత్ర'' నవలకి 1883654 తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం వుంది. స్త్రీలను ఉద్దేశించి పంతులు గారు స్వతంత్రంగా "సత్యవతీ

చరిత్రము" అనే నవల రచించారు. స్త్రీ విద్యాభివృద్ధిని, స్త్రీ ప్రాధాన్యాన్ని ప్రబోధిస్తూ ఈ నవల రాశారు. మత ధర్మాలను నీతి విషయాలను వర్ణిస్తూ, స్త్రీల అభ్యుదయాన్ని ప్రబోధిస్తూ చంద్రమతీ చరిత్రము" అనే మరొక నవల రాశారు. పంతులుగారు తన ఆశయాలను ప్రబోధించటానికే

ఈ నవలలు రచించారు

<u>ప్రహసనాలు:</u>

తెలుగులో ప్రహసనాలకు కందుకూరి వారే ఆంగ్ల సాహిత్య ప్రభావంవల్ల, రాజకీయ సాంఘిక దురాచారాలను వినోదకరంగా, సంభాష ణాత్మకంగా వివరించి మాన్పించాలనే సంఘ సంస్కరణ దృష్టి వల్ల కందుకూరి ప్రవాసనాలు రచించారు. ప్రహసనాలు "హాస్యసంజీవిని' పేరుతో మూడు మాడు భాగాంగా వెలువడ్డాయి. 'పెళ్ళి వెళ్ళిన తరువాత పెద్ద పెళ్ళి, అనే ప్రహసనాలలో 'లోకోత్తర విహహము, వేశ్యాభిమానం, చాదస్తపుటాచారాలు, అజ్ఞానం, అమాయకత్వం సహజంగా చిత్రీకరించబడ్డాయి. 'వినోద తరంగిణి' లో వృద్ధ వివాహం వల్ల నష్టాలు వివరించబడ్డాయి.

<u>కథారచన:</u>

పంతులు కథా రచనని ప్రధానంగా మహిళాభ్యుదయం కోసం చేపట్టారు. స్త్రీ విద్యని ప్రోత్సహించడానికి, సాంఘిక దురాచారాల్ని తెలియజేయడానికి నీతికథతగా రచించారని -పిస్తుంది. స్త్రీల పత్రిక 'సతీహిత భోధిని ' నడిపి ఈ కథల్ని అందులో ప్రచురించేవారు. స్త్రీలకోసం, బాల బాలికల కోసం నీతిబోధ ప్రధానంగా "నీతి కథామంజరి " ని చిత్ర పటాలతో రెండు భాగాలుగా ప్రచురించారు. 'పరోపకారం', 'మూడుతియ్య- 'వెలలేని చిన్న మూలిక 'బాదము కాయ''వరాల చెట్టు 'రొట్టెలు', మొదలైనవి మనోహరమైన చిన్న కథలు.

<u>వ్యాసరచన:</u>

కందుకూరి వారు వివిధ అంశాలపై రచించిన వ్యాసాలు నూట తొంభైదాకా వున్నాయి. సత్యవాదిని, వివేక వర్ధిని, సతీహితబోధిని, చింతామనో, సత్య, సంవర్ధిని, తెలుగు జనానా మొదలైన పత్రికలలో ప్రచురింపబడిన వ్యాసాలు తర్వాత సంపుటా- - లుగా ప్రచురింపబడ్డాయి. కందుకూరి వారి వ్యాసాన్ని - సాంఘికమైనవి, రాజకీయ, ఆర్థికమైనవి, నైతిక పరమైనవి, మతపరమైనవి, స్త్రీ విద్య, సంస్కార పరమైనవి, వివిధ అంశాలకు సంబంధించినవి అనే విధంగా వర్గీకరించవచ్చు ఆనాటి సాంఘిక సమస్యలన్న కనిపిస్తాయి. ఈ వ్యాసాలు కందుకూరి వారిని ఒక అభ్యుదయ వాదిగా, సంఘ సంస్కార పరాయణునిగా,స్త్రీ జనోద్ధారకునిగా నిరూపించి గద్య తిక్కన' అనే బిరుదును సార్థకం చేస్తాయి.

<u>కవుల చరిత్ర:</u>

"వీరేశలింగం పంతులుగారి కవుల చరిత్ర రచనముఆంధ్ర వాఙ్మయచరిత్రము నందు ఒక యుజ్వల ఘట్టము. ఆంధ్ర వాఙ్మయమునకు పంతులుగారి కవుల చరిత్రము వెలలేని భూషణము . అనేక తాళపత్ర గ్రంథాలను పరిశీలించి, శాసన చరిత్రక సంపుటాలను వివిధ గ్రంథాలయాలలోని పుస్తకాలను విశ్లేషించి, శైఫియత్తులను పరామర్శించి - ఆధారాలతో "కవుల చరిత్ర" ను రచించటం విశేషం. 1886 లో మొదటగా కవుల చరిత్రము వివేకవర్ధినిలో ప్రచురించారు.

<u>స్వీయ చరిత్ర:</u>

ప్రధములు.తెలుగులో స్వీయచరిత్రలు రచించిన వారిలో కందుకూరే ఇది ఆంగ్ల సాహిత్య ప్రభావంతో వెలువడిన సాహిత్యశాఖ ఎడువంటి మమకార వికారాలుగానీ, అసత్యాలు గానీ లేకుండా జీవిత చరిత్రను రచించటం, సమకాలికులు జీవించి ఉండగా రచించటం కత్తిమీద సాముపంటిది

కందుకూరి వారుస్వీయ చరిత్రను 1903లో ప్రారంభించారు . 1911లో స్వీయచరిత్ర 1915లోప్రథమభాగం,ద్వితీయభాగం వెలువడినట్లు తెలుస్తోంది. స్వీయచరిత్రను వంతులు తన ధర్మపత్ని రాజ్యలక్ష్మి గారిఅంకితమిచ్చారు.

<u>ముగింపు:</u>

కందుకూరి వీరేశలింగం పంతులు ఆంధ్ర పజాజీవన రంగంలోకి అడుగుపెట్టాడు. ఒక వైప సాహిత్యోద్ధరణం, మరొకవైపు సంఘ సంస్కరణం. ఈ రెంటినీ తన భుజస్కంధాలపై వేసుకొని అభ్యుదయ మార్గంలో బయలుదేరాడు. తనకు ఎదురుపడ్డ హైందవ సమాజంలోని మాఢ విశ్వాసాలను, సంప్రదాయాలను ఎదుర్కొంటూ వీరేశలింగం అత్యంత వేగంతో మందుకు సాగినాడు. ఆధునిక సాహిత్యంలో ప్రక్రియ వైవిధ్యాన్ని మొదటిసారిగా చేపట్టిన వీరేశలింగం సాహిత్య సాధనలోకావ్య దృష్టికంటే సంఘసంస్కరణ దృష్టి ప్రధానం కావడంచేత కవిగా ముందుకు రాలేకపోయాడు. కేవలం సామాజిక ప్రయోజనంతోసాగిన ఆయన రచనలువీరేశలింగంను గొప్ప సంఘసంస్కర్తగారచయితగాను కీర్తింపజేశాయి: 27 మే 1919 లో కీర్తిశేషులయ్యా.

<u>1.3 గిడుగు రామమూర్తి:</u>

బహుముఖ ప్రజ్ఞావంతుడు విభిన్న రంగాలలో విశిష్ట విజయాలను సాధించాడు. తెలుగు భాషకి జవజీవాలు కలిగించడానికి, ప్రజల భాషక సాహిత్య స్థాయిని కల్పించడానికి, సవర భాషాభ్యుదయానికి తన జీవితాన్ని త్యాగం చేసిన పరిశుద్ధులు గిడుగువారు.

<u>గిడుగు వారి జీవితం:</u> శ్రీకాకుళం జిల్లాలో పర్వాతల పేటలో వీర్రాజు, వెంకమ్మల దంపతులకు గిడుగు రామమూర్తి 1863ఆగష్టు 29న జన్మించారు. విక్రమ దేవవర గిడుగువారికి బాల్య సఖులు.నేను సంపాదించిన విద్యరమూల ద్రవ్యమనదగిన భాషాజ్ఞానము, భాషాభిమానము నాకు గలుగ చేసినవారు బొంతల కోడూరు 'శిష్ట' కరణాలు - నైరాగి పట్నాయకులుగారు అని చెప్పుకున్నారు గిడుగువార మహారాజావారి ఇంగ్లీషు పాఠశాలలో విజయనగరంలో విద్యాభ్యాసం చేశారు. గురజాడ, ఆదిభట్ల వీరికి సహపారులు ఆ తర్వాత మెట్రిక్ పాసయ్యారు. కలెక్టరాఫీసులో కొంతకాలం పనిచేసి, పర్లాకిమిడి హైస్కూలులో చేరారు గిడుగు సీతాపతి మొదటి సంతానంగా 1885లో జన్మించారు చిలుకూరి నారాయణరావు గిడుగువారి ప్రియ శిష్యులు, ముక్కుసూటిగా పోయే వ్యక్తిత్వం ఈయనది . వ్యావహారిక భాషావాదాన్ని ప్రారంభించిన గిడుగువారు గ్రాంధిక భాషా ద్వేషి కానేకాదు. ఆయన ప్రాచీన సాహిత్యంలో చదవని గ్రంధంలేదు. తెలియని అర్థంలేదు - పదస్వరూపం లేదు. గ్రాంధిక వాదులందరికన్నా గొప్ప పాండిత్యం,భాషాధికారంగలయిగొప్ప పండితుడాయన. ఈ వాడుక భాషావాదాన్ని చేపట్టినందుకు గిడుగువారు " పండితులతో యుద్ధం చేయవలసి వచ్చింది. దీన్ని గ్రామ్యవాదమనీ, గిడుగువారు గ్రామ్యాచార్యులనీ గ్రాంధిక వాదులు హేశన చేస్తూ పద్యాలూ, వ్యాసాలు రాశారు. జయంతి రామయ్య పంతులు, కాశభట్ల బ్రహ్మయ్యశాస్త్రి, వేదం వెంకటరాయ శాస్త్రి, శ్రీ పాద

కృష్ణమూర్తి శాస్త్రి మొదలైన వాళ్ళతో ఢీ కొనవలసి శ్రీ సాహిత్య పరిశత్తు పరిషత్తు గ్రాంధిక వచ్చింది. ఆంధ్ర భాషావాదానికి అండగా నిలిచిందినిలిచింది. గిడుగువారు 'తెలుగు పత్రిక ద్వారా గ్రాంధిక వాదాన్ని ఖండిస్తూ వ్యావ హారిక వాదాన్ని బలపరిచారు. పండితులే తప్పులు లేకుండా రాయలేని గ్రాంధికం బలవంతాన ఎందుకు ఉద్ధడం అంటూ ఆంధ్ర పండిత భాషక్కులు భాషాభేషణం ప్రచురించారు. తాతా సుబ్బయ్య రాయశాస్త్ర, బందపల్లి అనే పుస్తకం మల్లయ్యశాస్త్రి, పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి, తిరుపతివేంకట కవులు వంటి పండిత ప్రకండలు గొడుగువారినిసమర్దించారు. పత్రిక వల్లాశ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్ర 'ప్రబుద్ధాంధ నవ్యసాహిత్య పరిషత్తువారి 'ప్రతిభ' పత్రికవల్లా, గురజాడ 'కన్యాశుల్కం' వల్లా వాడుకభాష అందలమెక్కింది.

నాగరికతకు దూరంగా కొండల్లో జీవిస్తున్న ఆది మ ప్రజలైన సవరుల కోసం జీవితాన్ని త్యాగం చేశారు. తమ ధనాన్ని వినియోగించారు . సవర భాషలోని పదజాలానికి ప్రకృతి ప్రత్యయం చేసి శోధించి భాషాతత్వాన్ని సాధించారు. రెండు నిఘంటువులు రచించారు. తెలుగువారికి 'తుది విన్నపం' చేస్తూ భాషాభిమానాన్ని ప్రబోధించారు. గిడుగువారి వ్యవహారిక భాషోద్యమం వల్ల ఆధునిక సాహిత్యం కొత్త సొగసులు సంతరించుకుంది. రచనా వైవిధ్యం, వైశిష్ట్యంతో పుష్టి చేకూరింది. విశ్వవిద్యాలయాలలో వాడుక భాష రాజ్యమేలుతోంది. పత్రికలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి . అక్షరాస్యత పెరిగింది. తెలుగు అధికార భాషగా, పరిపాలనా భాషగా కీర్తికెక్కింది. దీని కంతటికీ గిడుగు రామమూర్తిగారే 'మూల కారకుడు.

తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి (ఆగష్టు 29, 1863 - జనవరి 22, 1940) గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చినమహనీయుడు.ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘ సంస్కర్త.. హతువాది గిడుగు రామ్మూర్తి జయంతి ఆగష్టు 29ని తెలుగు భాషా దినోత్సవం" గా

* 1934లో ప్రభుత్వం కైజర్ ఎ హింద్ బిరుదు ఇచ్చి

గౌరవించింది.

*1913లో ప్రభుత్వం రావు సాహెబ్ బిరుదు ఇచ్చింది.

* 1938లో ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు కళాప్రపూర్ణతో'గౌరవించింది.

1.4. గురజాడ వేంకట అప్పారావు

గురజాడ అప్పారావు అక్షరాలా ద్రష్ట స్రజఅచ్చమైన మహాకవిబ్రతికి, చచ్చియు ప్రజల కెవ్వడుశ్రీతి గూర్చునొ అసలైన సంఘ సంస్కర్త వాడె ధన్యుడు." నవ్య కవిత్వానికి నిజంగా గురజాడ ధన్యుడు మనీషి అడుగుజాడ గురజాడ. క్రొత్త పాతల మేలు కలయికతో తెలుగువారి మత్తు వదల గొట్టిన భావ విప్లవకారుడు అప్పారావు.

గురజాడ వారి జీవితం : గురజాడ కౌసల్యమ్మ, వెంకటరామదాసు దంపతులకి విశాఖ జిల్లా యవరంలో ఎలమంచిలి తాలుకా అప్పారావుగారు 21-9-1862న, జన్మించారు. చీపురుపల్లి గ్రాంటు స్కూలులో, విజయనగరం మిడిల్ స్కూల్ లో చదివిన తర్వాత 1982 లో మెట్రిక్ ప్యాసయ్యారు

1882లో ఆ తర్వాత ఎఫ్.ఎ. చదివారు. 1884-86 లో బి.ఏ పూర్తయ్యింది. 1965లోనే వివాహమైంది. ఆయన భార్య పేరు నరసమ్మ. వీరికి ముగ్గురు సంతానం - ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు-- ఆనంద గజపతి సంస్థానంలో కొన్నాళ్ళు సంస్థాన పరిశోధకుడుగా, దేవా రాణి 1898లో చేరారు అంతరంగిక కార్యదర్శిగా మద్రాసు యునివర్సిటీ ఫెలోగా నియమించబడ్డారు. 1915 నవంబరు 30 న మరణించారు.

<u>గురజాడ రచనలు :</u>

1) కన్యాశుల్కం - తొరి కూర్పు- 1897, రెండవ కూర్పు – 1909

2) The minute of Dissent to the Telugu Composition sub committee Report 1914.

3) సారంగధర (ఆంగ్ల పద్యకావ్యం - 1893)

4) దిద్దుబాటు (కథ) - 1910, మీ పేరేమిటి (కథ) – 1910

5) బిల్వదీయం (నాటకం) -1910

6) కాసులు (గేయం) - 1910

7)మనుసు (గేయం) - 1910

8) లవణరాజు కల-1911

9) కన్యక-1911

10) దించు లంగర (గేయం) - 1913

11) ముత్యాల సరాలు (సంపుటి) - 1929 (ప్రచురణ కాలం)

12) సుభద్ర (కావ్యం) = 1929

13) డైరీబ, మాటా మంతీ - 1736 . - ప్రచురణ కాలం

14) కొండు భట్టీయము 1939

15) గురజాడ అప్పారావు గారి గేయములు, చిన్నకథలు - 1950

16) వ్యాస చందిక ప్రథమ ముద్రణ - 1953

17) పూర్ణమ్మ

<u>ప్రాథమిక రచనలు :</u>గురజాడ మొదట్లో సంప్రదాయ రీతిలో పద్యాలు, ఖండకావ్యాలూ రచించారు. మాటల మబ్బులు, మెరుపులు, సుభద్ర, ముతశతకం, పుష్పలావికలు అటువంటి రచనలు, కంద పద్యాలలో రాయబడిన ముతశతకం పూర్తిగా దొరకలేదు. 'సుభద్ర' కావ్యం కూడా పూర్తిగా దొరకలేదు. సుభద్రార్జునుల ఇతివృత్తంగా గల ఈ కావ్యం ప్రబంధ పక్కలో రాసినట్లు దొరికిన డాశ్వాసాలను బట్టి

తెలుస్తోంది. కాని, గురజాడ ఈ పంథా విడిచిపెట్టారు. పాతబాటలో కాకుండా కొత్తబాటలో నడవాలనుకున్నారు. ఆంగ్ల సాహిత్యాధ్యయనం, గిడుగు భాషోద్యమం. అప్పటికే గురజాడను ఆకర్షించాయి. గురుచోడ కొత్తగాలి పీల్చుకొన్నాట- సరికొత్త చైతన్యాన్ని నింపుకొన్నారు.

<u>ముత్యాల సరాలు :</u>

ముత్యాల సరాలు అనే కొత్త ఛందస్సులో కొత్త కథా వస్తువులు - సాంఘిక అంశాలు గలవి తీసుకుని కృత్రిమత్వం లేకుండా తెలుగుభాషకి ప్రాముఖ్యం ఇస్తూ, సహజ వర్ణనలతో, తేన మాటలతో రాయబడిన కవితల, ఖండ కావ్యాల సంపుటి "ముత్యాల సరాలు. లవణరాజు కల, కన్యక, పూర్ణమ్మ, లంగరెత్తుము, కావున్ అలియస్ దేశభక్తి గేయం నీలగిరి పాటలు వంటి గొప్ప కవితలు ఈ పుస్తకంలో ఉన్నాయి. అప్పటి వరకు అగ్రవర్ణాల, ధనికుల, మహా పురుషులను బడేవాళ్ళ గాధలే, ఆ పాత్రలే వుండేవి. గురజాడ సామాన్యులకి, పేదవారికి కూడా పెద్ద పీట వేశారు. 'దించులంగరు ", "లంగరెత్తుము" అనేవి రెండో ప్రపంచ యుద్ధ సమయంలో రచించినవి. యుద్ధ వైముఖ్యాన్ని వీటిల్లో గమనిస్తాం. ఈ విధంగా గురజాడ కవిత్వంలో మానవతా వాదం, సంఘసంస్కరణ దృష్టి అపూర్వ వర్ణనా ప్రతిభ, తెలుగుదనం, విశ్వమానవ ప్రేమ, దేశభక్తి పుష్కలంగా ఉన్నాయి. ఆధునిక తెలుగు కవిత్వానికి దిక్సూచి గురజాడ.

<u>గురజాడ అద్భుత సృష్టి - "కన్యాశుల్కం" :</u>

కన్యాశుల్కం నాటకం 1892 ఆగష్టు 13వ విజయనగరంలో ప్రదర్శింపబడింది. అయితే విజయనగర సంస్థానాధీశులు.జగన్నాథ విలాసినీ సభవారిచే 1897 లో ఇది ప్రచురింపబడి ఆనందగజపతికి అంకితం ఇవ్వబడింది. 1909లో రెండవసారి ప్రచురించి 'క్లాసిక్' రూపం తీసుకొచ్చారు.. విజయనగం ప్రాంతాల్లో ఆరోజుల్లో కన్యాశుల్కం అనే సాంఘిక దురాచారం వుండేది. ఏటా దాదాపు 344 బాల్యవివాహాలు జరుగుతున్నట్టు రాజా వారి సర్వే ద్వారా తెలుసుకున్నాడు. గురజాడ. పుత్తడి బొమ్మల్ని కాటికి కాళ్ళు బాబే వృద్ధులకచ్చి డబ్బుకోసం పెళ్ళిళ్ళు చేసేవారు. ఈ సమస్యను గురజాడ ఒక సమస్యా నాటకంగా గొప్ప సాంఘిక నాటకంగా చిత్రీకరించారు. ఇతివృత్తం స్వీకరణలోగానే, నిర్వహణలోగానీ, హాస్య రసపోషణలో గానీ, పాతోసాలనంలో గానీ, భాషాప్రయోగ పరంగా గానీ, సంభాషణలు పరంగా గానీ కన్యాశుల్కం నాటక సాహిత్యానికి 'విజ్ఞాన సర్వస్వం' లాంటిదని చెప్పినా తప్పులేదు.

చివరగా కన్యాశుల్కం గురించి పి.వి. రమణ మాటలు: "నాటి సాంఘిక వ్యవస్థ వినాశకర స్థితిని హేయమైన మానవ నైజాలను, జీవచ్ఛవల్లా బ్రతుకులు వెళ్ళ మార్చే బాల వితంతువులు, సారా మత్తులో యోగ రహస్యాలు తెలుసుకునే బైరాగులు, దొంగ సాక్షులు, మళ్ళీ పరిస్తేనే గానే మాట్లాడని రాయర్లు, బ్రాహ్మడంటే మండిపడే డిల్టికలెక్టర్ ... ఇట్లా ఒకరనేవిటి? ఒకటనేమిటి? ఆనాటి సమాజ సమగ్ర స్వరూపాన్ని ఫోటోగ్రఫీ తీసి మనముందు పెడతాడు గురజాడ. ఈ రోగిష్టి సమాజానికి, మనసు చచ్చిన ముని మనుషులకి, శస్త్రచికిత్స కన్యాశుల్కం.

కొం చెం ప్రోత్స హవృత్తంగు తలో గనమూడ రెండం ములంమమతా రాజభానసలగం

2. సంఘ సంస్కరణోద్యమ సాహిత్యం, భావ కవిత్వం :

2.1. సంఘ సంస్కరణోద్యమ కవిత్వం - గుర్రం జాషువా – గబ్బిలం

సంఘ సంస్కర ణోద్యమ కవిత్వం:-

సమాజాన్ని సంస్కరించి దానికి తగు రీతిలో మరువృత్తు చేయడంలో సాహిత్యం సముచిత బాధ్యత స్వీకరించాలని ఆధునిక యుగం భావించింది. సమాజ, సాహిత్యాల మధ్య ఏర్పడిన సన్నిహిత సంబంధ బాంధవ్యాలు ఇందుకు ప్రధానంగా, కారణమయ్యాయి. అయితే తెలుగు సాహిత్య చరిత్రలో సంస్కరణ ధోరణాలు గత కాలంలో ఏ మాత్రం కనిపించలేదనం- -దుకు కూడా వీలులేదు. తొలిసారిగా ఈ స్వరంతో గళమెత్తిన తెలుగు కవి వేమన. ఆయన సమాజంలోని దురాచారాల్ని తన ఆటవెలదుల్లో ఖండించారు. దురాచారాల పునాదుల్ని చూసి అసహ్యించుకున్నారు. జాతీయస్థాయిలో ప్రారంభమైన సంఘ సంస్కరణోద్యముల ప్రభావం సహజంగానే తెలుగు ప్రజల సామాజికోద్యమాలపై, తాత్విక భావధారలపై ప్రగాఢంగా డింది. సంఘసంస్కరణోద్యమ భావాలను

ప్రచారం చేస్తున్న కవిత్వాన్ని సంఘ సంస్కరణ 'కవిత్వం' గా పరిగణిస్తున్నాం. ఇదొక ప్రత్యేకమైన సాహిత్యధోరణిగా వెలువడనప్పటికీ, తెలుగునాట తలెత్తిన ప్రధానమైన సామాజిక, సాహిత్యోద్యమాలన్నింటిలోనూ అంత- -ర్వాహినిగా ఇది ప్రవహిస్తూనే ఉంది. సమాజంలోని రుగ్మతలకూ, లొసుగులనూ, దుర్మార్గాలనూ, దుర్నీతినీ నిశితంగా ఖండిస్తూ సమసమాజ నిర్మాణ కాంక్షతో పురోగమిస్తున్న సాహిత్య స్రవంతి సంఘ సంస్కరణ కవిత్వం.

జాషువా జీవిత పరిచయం :-

జాషువా 1895, సెప్టెంబరు 28న వినుకొండలో. గుర్రం వీరయ్య లింగమాంబలకు జన్మించారు. జాషువా కవి కావటానికి అనుకూల పరిస్థితులు లేని వ్యవస్థను ఎదుర్కొని నిలబడి, మహాకవిగా పేరుపొందాడు. జాషువా తల్లిదండ్రులు వేరువేరు కులాలకు చెందినవారు. తండ్రి యాదవ. తల్లి మాదిగ. ఈ ఒక్క విషయం చాలు, 3 మూఢాచారాలతో నిండిన సమాజంలో అవమానాలు, ఛీత్కారాలు, ఎదుర్కోడానికి, బాల్యం వినుకొండ గ్రామంలో పచ్చని పొలాల మధ్య హాయిగానే సాగింది . చదువుకోడానికి బడిలో చేరిన తర్వాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయి.! ఉపాధ్యాయులు తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన వలసి వచ్చింది. అయితే జాషువా ఊరుకునేవాడు. కాదు. తిరగబడేవారు. అ 1910లో మేరీతో జాషువా వివాహం జరిగింది. అష్టకష్టాలు పడి ఉభయ భాషా ప్రవీణ పట్టా పొందాడు. మొదట ప్రాథమికోపాధ్యాయనిగా ఉద్యోగం ప్రారంభించాడు. తరువాత 1942లో మొదటి ప్రపంచ యుద్ధం యుద్ధ ప్రచారకుడిగా పనిచేశాడు 1971 జూలై 24న గుంటూరులో గుర్రం జాషువా కీర్తిశేషులయ్యారు.

జాషువా రచనలు.

ఏం జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికల రాశాడు. అనాధ - స్వప్నకథ, గబ్బిలం, కాందిశీకుడు, నేతాజ స్వయంవరం, రాష్ట్ర పూజ, కొత్తలోట, ముసాపరులు, నాగార్జున సాగర్ వంటి ఖండకావ్యాలుగానూ, ఫిరదౌవి, 'గిజిగాడు, ముంతాజ్‌మహల్, క్రీస్తుచరిత్ర, లఘుకావాల

కుశలవోపాఖ్యానం, చిన్న నాయకుడు, గద్య కృతులుగానూ, సత్యహరిశ్చంద్ర, రుక్మిణీ కళ్యాణం, చిదానంద ప్రభాతం ధ్రువ విజయం, వీరబాబు, తెరబాటు దృశ్యకావ్యాలు గాను 'నా కథ' 1952లో వచ్చిన పద్యరూప స్వీయ చరిత్ర మొదలగు రచనలు రచించినారు.

<u>జాషువాను వరించిన బిరుదులు అవార్డులు:</u>

జాషువా ఎన్నో బిరుదులు, సత్కారాలు, అవార్డులు అందుకున్నారు. కవికోకిల, కవితా విశారద, మధుర శ్రీనాధ, నవయుగ విశ్వకవి సామ్రాట్ చక్రవర్తి || మొదలైన బిరుదులు పొందారు. కళాప్రపూర్ణ పద్మ భూషణలచే సత్కరించపడ్డారు. 'క్రైస్తచరిత్ర' కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది గండపెండేరం ధరించి, కనకాభిషేకాలు పొంది, గజారోహణము చెరకు, పగటి దివిటీల పల్లకీలో ఊరేగారు: గుంటూరు పట్టణం స్వేచ్ఛా పౌరసత్వమిచ్చి గౌరవించింది జాషువా 'గబ్బిలం' సామాజిక దృక్పధం 20వ శతాబ్ది తెలుగు కవులలో ఉన్నత స్థానాన్ని అధిరోహించిన కవి జాషువా ఈయన రాసిన 'గబ్బిలం' అందరికీ సుపరిచతమైన ఖండకావ్యం. ఎంతో వాస్తవికంగా, సృజనాత్మకంగా వెలసిన కావ్యం గబ్బిలం. జాషువా స్వయంగా సామాజిక అన్యాయాల్ని అనుభవించినవారు భారతీయ సమాజంలోని వర్ణవ్యవస్థను ఆయన గట్టిగా విమర్శించారు. అస్పృశ్యుల చీకటి బ్రతుకుల్ని గురించి ఆవేదన చెందారు. గబ్బిలం కావ్యంలోని పద్యాలు ఈ పద్యాల్లోని సూటిదనం జాషువా కవిలోన సంస్కర ణాత్మక వైఖరికి అద్దం పడతాయి.. గబ్బిలం కావ్య నాయకుడు అరుంధతీసుతుడు. ఇతడు క్షుధాగ్ని పీడితుడు ఈ కావ్యంలో దళితుడి వ్యధార్థ జీవితాన్నిజాషువా కళ్ళకు కట్టినట్లు చిత్రించాడు.

"ముప్పు ఘటించి లేని గలిమిన్ గబళించి దేహమున్నిపి ర భరత వీరుని పాదము కందకుండగా. చెప్పులు గుట్టి జీవనము సేయును గాని నిరాకరింప రే దెప్పుడు నప్పు పడ్డది సుమీ భరతావని దీని సేవకున్ "-సామాజిక జీవన వాస్తవికతను కళ్లకు కట్టించిన పద్యం ఇది. ఈ పద్యం వల్ల జాషువాలోని అంతర్మథనం ఆవేదన అర్థమవుతుంది. భారతదేశంలోని కులవ్యవస్థ ఆయనని ఎంతగా పీడించిందో తెలుస్తుంది..

'వాని చెక్కుల కష్టంబులేని నాడ

సస్యరము పండింప సంశయించు

వాడు చెమ్మటలోడ్చి ప్రపంచమునకు

భోజనము బెట్టు వానికి భుక్తి లేదు"-

దళితుడు ఉక్క పొలాల్లో కష్టించి పని చేసి ప్రపంచానికి భోజనం పెడుతున్నాడు. అటువంటి కష్టజీవికి తిండిలేదు. అస్పృశ్యత అనే దురాచారాన్ని ఈతులపై రుద్ధి వారి కష్టాన్ని అనుభవించారు అగ్రవర్ణం వారు.. ఇది ఒక సామాజిక వాస్తవం.

వారి తలమీద బులిమిన పంకిలమును

కడిగి కరుణింపలేదయ్యె గగన గంగ.

వాని నైవేద్యమున నంటుపడిననాడు

మూడు మూర్తులకు గూడ కూడలేదు'.

. అని తీవ్ర స్వరంతోనే హెచ్చరించాడు.

" ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి

నగజెల తల్లి జీవనము సేయు

గరి కొట్టు నాతని గాలిసోక

నాల్గు పడగల హైందవ నాగరాజు "

హిందూ వర్ణవ్యవస్థ దళితుల్ని పాములాగా కాటేస్తుంది. ఆ అభాగ్యుని శ్రమని దోచుకొనే, విశ్రాంతి వర్గం జీవనం కొనసాగిస్తుంది .

"ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయించుగాని దుఃతమతులైన పేదల ఫకీరుల శూన్యములైన పాత్రలన్ మెతుకు విదల్పదే భరతమేదిని ముప్పది మూడు కోట్ల దే వత లెగబడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్త లాఱునే "

జాషువా సామాజిక దృష్టికి నిలువెత్తు దర్పణం ఈ. పద్యం. ఈ సమాజంలో ఎంతో మంది పేదలు తిండిలేక బాధపడుతున్నారు. అటువంటి సజీవమైన వనుఫలను పట్టించుకోకుండా బొమ్మల దేవుళ్లకి అనవసరంగా ఖర్చుపెడుతున్నారు.

"ధర్మమునకు చిరికితన మెన్నడును లేదు.

సత్యవాక్యమనకు చావు లేదు.

వెలువనేల నీకు విశ్వనాథుని మ్రోల

సృష్టి కర్త తాను సృష్టి నీవు ""

గబ్బిలంలో కవి గబ్బిలం చేత తన మనోగతాన్ని చెప్పిస్తాడు. జాషువా ఎంతటి దృఢ నిశ్చయం గలవాడో పద్యం తెలుపుతుంది.

"నాడు కన్నీటి కథ సమన్వయము సేయ

నా హృదయంబు గూడఁ గొంతవసరంబు

అన్న జాషువా కర్మసిద్ధాంతాన్ని, కులవ్యవస్థనూ, సామాజిక అణచివేతనూ తీవ్రంగా ఖండించాడు. అనుభూతి, ఆవేదనల వ్యక్తీకరణమే జాషువా కవిత్వం. బావంలోని తీవ్రత జాషువా కవిత్వంలో

ప్రధాన లక్షణం. ఏ విషయం మీద వర్ణించినా జాషువా దృష్టి అమానుష మీద, అసమసహజం. మీదే వుంటుంది. ఎవరు చూడని చీకటి కోణాల్ని చూడగల క్రాంత దర్శి జాషువా.

ముగింపు:-

ఈ విధంగా చెప్పుట కుట్టి జీవించువాని జీవన విధానము, ఆ వృత్తితో బ్రతుకీడ్చుచున్న వాని శ్రమను దోచుకొని అంటరానివానిగా పరిగణించు వ్యవస్తను జాషువా నిరసించిరి. జాషువా " గబ్బిలం" ఒక మానవతా వాదా సంకేతము. ఒక సందేశ కావ్యము, తన సంస్కరణోద్యమ - -ములో, మానవతా వాద ప్రచారములో నిష్పక్షపాతమైన వైఖరి అవలంబించారు. సగటు మానవుని దారిద్ర్యపు స్థితి గతులమధ్య పంచమని సామాజిక జీవన స్థితిని కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు నవయుగ కవి చక్రవర్తి జాషువా.

2. 2. సంఘ సంస్కరణోద్యమ కథ- బండారు అచ్చమాంబ- స్త్రీ విద్య

సంఘ సంస్కరణోద్యమం:

సమాజాన్ని సంస్కరించి దానికి తగిన రీతిలో మరమ్మత్తు చేయడంతో సాహిత్యం సముచిత బాధ్యత స్వీకరించాలని ఆధునిక యుగం భావించింది. సమాజ, సాహిత్యాల మధ్య ఏర్పడిన సన్నిహిత సంబంధ బాంధవ్యాలు అందుకు ప్రధానంగా కారణమయ్యాయి. మధ్య యుగాల నాటి భక్తి ఉద్యమ కవిత్వం, వేమన వంటి శతక కవుల సామాజిక సంస్కరణ భావజాలం తెలుగు కవిత్వానికి సంఘసంస్కరణ పూర్వరంగాన్ని ఏర్పరిచి ఉన్నాయి. 20వ శతాబ్దారంభం వాటికి కందుకూరి 'సంఘసంస్కరణోద్యమం', గిడుగు భాషా సంస్కరణోద్యమం, గురజాడ 'సాహిత్య సంస్కర ణోద్యమా'ట తెలుగు సాహిత్యంలో కొత్త కవాటాలు తెరిచాయి. సామాజిక, భాషా, సాహిత్య భాంద స వాదాలను కేవలం నిరసించడంతో ఆగిపోని ఈ వైతాళికుల కృషి తెలుగు సాహిత్యంలో భావ విప్లవాన్ని, భాషా విప్లవాన్నీ రగిలించింది. వివన్న సాహిత్య ప్రక్రియల, విలక్షణ సాహిత్య ధోరణులు, విభిన్న అభివ్యక్తులు తెలుగు సాహిత్యాన్నిసుసంపన్నం చేయడానికి మార్గ నిర్దేశం జరిగింది.. భారతదేశ సామాజిక చరిత్రలోనూ, సాహిత్య చరిత్రలోనూ ' పందొమ్మిదవ శతాబ్దం ఒక సంధి దశ విద్యాలయాలు, విశ్వవిద్యాలయాల స్థాపన, ఆంగ్ల విద్య, పాశ్చాత్య సాహిత్య ప్రభావం, పత్రికలు, ప్రచురణ సంస్థలు, వార్తా సాధనాలు, రవాణా సౌకర్యాలు, పెట్టుబడిదారి తనం మొదలైన అంశాలు. ఇక్కడి జన జీవితం మీద, ఆలోచనా ధోరణి మద · క్రమక్రమంగా ప్రభావాలు వేయడం ప్రారంభయ్యింది.

భారతీయ సంస్కృతికి మౌలికమైన పునాదులైన చతుర్విద పురుషార్థాలు, చతురాశ్రయాలు, పూర్వజన్మ- పువర్జన్మ భావనలు. కర్మసిద్ధాంతం, వర్ణాశ్రమ ధర్మం నుంచి రూపొందిన కులవ్యవస్థ అంటరానితనం మొదలైన అంశాలపై క్రమంగా నిరసన ప్రారంభమయింది. బాల్యవివాహాలు, సతీసహగమనం, వితంతు పునర్వివాహనిరాకరణం వంటి సాంఘిక రుగ్మతలపై వ్యతిరేకత వ్యక్తం కావడం మొదలైంది భారతీయ సమాజంలో వేలాది సంవత్సరాలుగా కొనసాగుతున్న మూఢ విశ్వాసాలనూ, మూర్ఖపు కట్టుబాట్లనూ, సామాజిక అసమానతం, ఖండిస్తూ, జాతీయ ధైతన్య స్ఫూర్తిని కలిగించడానికి 'బ్రహ్మ సమాజం' కృషిచేసింది.జాతీయ స్థాయిలో ప్రారంభమైన సంఘ

సంస్కర ణోద్యమాల ప్రభావం సహజంగానే తెలుగు ప్రజల సామాజికోద్యమాలపై, తాత్మిక భావధారం పై ప్రగాఢంగా పడింది. ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణోద్యమాలకు పర్యాయపదంగా నిలిచినవాడు. కందుకూరి వీరేశలింగం పంతులు 'గద్య తిక్కన' గౌరవింపబడిన కందుకూరి రాజమండ్రిలో 'సంఘసంస్కరణ సమాజాన్ని ' స్థాపించాడు. కందుకూరి సంఘ సంస్కరణోద్యమాల

ప్రభావంతోనే గురజాడ రచించిన 'కన్యాశుల్కం నాటకం తెలుగు సాహిత్య చరిత్రలో సుస్థిరస్థానం సంపాదించుకుంది. అస్పృశ్యులుగా పరిగణింపబడుతున్న అభాగ్యుల ఆక్రందలను ప్రతిభావంతంగా చిత్రించిన మహాకవి గుర్రం జాషువా సాంఘిక అసమానతలను, అణచివేతలనూ ఎత్తి చూపడమే కాదుమరో ప్రపంచం మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచిందం' టూ ఒక కొత్త ప్రపంచం కోసం స్వప్నించారు శ్రీశ్రీ గారు.

గత దశాబ్దకాలంగా తెలుగు సాహిత్యంలో ప్రకంపనలు సృష్టిస్తున్న ధోరణి స్త్రీవాద సాహిత్యం. చరిత్రకు, సంస్కృతిని, సాహిత్యాన్ని స్త్రీల దృక్కోణం నుంచి విశ్లేషిస్తున్న స్త్రీవాద సాహిత్యం సమాజంలోని వివక్షతలను ప్రశ్నిస్తున్నది. స్త్రీల అణచివేతను, పీడననూ ప్రతిఘటిస్తున్నది. పురుషుల సమానత్వం ప్రాతిపదికగా గల మానవ సంబంధాలను అణచివేతలకు తావులేని నూతన విలువలనూ ఆకాంక్షిస్తున్నది వరకట్న దురాచారాన్ని, మహిళలపై జరుగుతున్న అమానుషమైన దాడుల్ని నిరసిస్తున్నది. సమాజంలో స్నేహ పూర్వక సంబంధాలు గల కొత్త వ్యవస్థను అభిలాషిస్తున్నది. క్షణక్షణ రాజీపడుతూ సాంసారిక జీవిత సర్వపరిష్వంగంలో మృత్యు - - పర్యంతం బతుకీడిస్తున్న సగటు స్త్రీల ఆవేదనను స్త్రీవాద కవిత్వం వ్యక్తం చేస్తున్నది.

"బాల్యంలో బొమ్మకు అమ్మనయ్యానని సంతోషించాను ఇప్పుడు అమ్మను నేనే! బొమ్మనూ నేనే (అంజన) అంటున్న స్త్రీవాద ఆవేదన సామాజిక వేదనా గీతిక. న్యాయమైన దాప్యానికి బలైపోయిన నేను భారత స్త్రీని ' (జిల్లా) అనడంలోని ఆక్రందన, కేవలం ఆక్రందనకు పరిమితం కాకుండా ప్రతిఘటన చైతన్యంతో పురోగమించడం నేటి స్త్రీవాద సాహిత్య పరిణామం, కొండేపూడి నిర్మల, కె. గీత, కుప్పిలి పద్మ, మహెజబీన్, పాటిబండ్ల రజని, వివుల మొదలైన వందలాది స్త్రీ వాద రచయిత్రులు సమాజరుగ్మత -లపై కవితాస్త్రాలను సంధిస్తున్నారు. కొత్త వ్యక్తీకరణలతో కొత్త పద బంధాలతో సవకాలీన తెలుగు కవిత్వాన్ని సంపద్వంతం చేస్తున్నారు.

<u>బండారు అచ్చమాంబ -స్త్రీ విద్య.</u>

<u>బండారు అచ్చమాంబ జీవితం- విశేషాలు:</u>

అచ్చమాంబ 1874వ సంవత్సరంలో కృష్ణా జిల్లా నందిగామ దగ్గర పెనుగంచిప్రోటలో కొమర్రాజు వెంకటప్పయ్య గంగమ్మ దంపతులకు పుట్టింది. ఈమెకు ఆరేళ్ళ వయసున్న - ఏడే తండ్రి చనిపోయాడు. 10వ ఏటనే ఈమెకు పెళ్ళయ్యింది. పెళ్ళయ్యే నాటికి అచ్చమాంబ ఏమి చదువుకోలేదు. ఆమె తల్లి, తమ్ముడు కూడా ఆమెతో పాటే ఉండేవారు . ఆమె తమ్ముడికి చదువు చెప్పించారు కానీ ఈమెను ఎవరూ ప్రోత్సహించా -లేదు. ఎమ్.ఏ. చదివిన తమ్ముడితో పాటు కూర్చుని తానే చదువుకుంటూ తెలుగు, హిందీ నేర్చుకున్నది. ఆమెకు ఇంగ్లీవు గుజరాతీ భాషలలో కూడా ప్రవేశం ఉంది. చిన్న వయసులో కుమారుడు, కుమార్తె మరణించడం ఆమెకు తీవ్రమైన దుఃఖాన్ని కల్గించింది. 1905 జనవరి 18వ తేదీన ముప్పై ఏళ్ళకే మరణించింది.

విశేషాలు:

బండారు అచ్చమాంబ తొలి తెలుగు కథా రచయిత్రి . ఈమె ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం కూర్చిన. కొమ్మరాజు వేంకటలక్ష్మణరావుకు అక్క

* అచ్చమాంబ గురజాడ అప్పారావు కన్నా పదేళ్ళ ముందే 1902 నవంబరు నెలలో రాసన కథ 'ధన త్రయోదశి'ని 'హిందూ సుందరి' పత్రికలో ప్రచురించారు.

* ప్రథమ స్త్రీవాద చరిత్ర కారణి. అయితే ఈ కథ గ్రాంధిక భాషలో వుంది మహిళాభ్యుదయానికి తొలి విదూషీణి ..

*1902లో ఓరుగంటి సుందరీ రత్నమాంబతో కలిసి మచిలీప- -- ట్నంలో మొదటి మహిళా సమాజం "బృందావన స్త్రీల సమాజం " ను స్థాపించింది..

* తమ్ముడు ఎంతో సమాచారాన్ని, పుస్తకాలను సేకరించి తోడ్పడగా అచ్చమాంబ అబలా సచ్చరిత్ర రత్నమాల అనే

గ్రంథాన్ని రచించింది. ఇందులో సుమారు 1000 సంవత్సరాల కాలంలో ప్రసిద్ధికెక్కిన భారత స్త్రీల కథలున్నాయి. ఈ గ్రంథాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు తమ చింతామణి ములయంలో ప్రచురించాడు.

ఇతర రచనలు :

ధనత్రయోదశి, గుణవతియగు స్త్రీ, లలితా శారదులు, జానకమ్మ దంపతుల ప్రథమ కలహము, సత్పాత్ర దానము, స్త్రీ విద్య, భార్యా భర్తల సంవాదము, బీద కుటుంబము, ప్రేమ పరీరక్షణము (అలభ్యం)

23. భావకవిత్వ నేపథ్యం నిర్వచనం, లక్షణాలువివిధ శాఖలు

భావ కవిత్వ నేపథ్యం:

1799 - 1832 మధ్య పాశ్చాత్య దేశాలలో కాల్పనిక వాదం ఉద్యమరూపంగా వ్యాప్తికెక్కింది. ఈ కాల్పనిక వాదం ముందుగా ప్రాము, జర్మనీ దేశాంలోనూ, ఆ తర్వాత ఇంగ్లాండులోను విస్తరించింది. ఆంగ్ల సాహిత్యంలో వెలువడిన 'రొమాంటిక్ 'పొయట్రీ'ని తెలుగులో కాల్పనిక కవిత్వంగా ఆ తర్వాత భావకవిత్వంగా పిలిచారు. ఆంగ్లంలో దీన్ని 'లిరికల్ పొయటి ' అని కూడా పరిచారు. 1910 నుంచి 1935 వరకు భావ కవిత్వం ఒక ఉద్యమంలా కొనసాగింది. భావ కవుల తోటకు తొలి తోటమాలి రాయప్రోలు సుబ్బారావు. ఈయన తాను రచించిన తృణకంకణంలో అమలిన ప్రేమతత్వాన్ని ప్రతిపాదించాడు. . ఇతడు ప్రారంభించిన కవిత్వాన్ని భావకవిత్వం. అన్నారు. తెలుగు నాట పల్లెసీమలను, ప్రకృతి చిత్రాలను తన ఖండ కావ్యాల్లో ప్రవేశబెట్టి, స్త్రీని భోగ్య వస్తువుగా కాకుండా పూజనీయమైన వస్తువగా భావించి ఆమెకు ఉన్నత స్థానాన్ని కల్పించారు. రాయప్రోటు రాసిన రమ్యాలోకం, మాధురీ దర్శనం విలక్షణమైన రచనలు. భావ కవితప్రధాన లక్షణం ప్రకృతిని ఆరాధించడం, ఉపాసించడం, దాన్ని మానవ జీవనానికి అన్వయించుకుని అనుభవించడం. భావకవిత్వం అనే పదాన్ని మొదట గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఉపయోగించినట్లు తెలుస్తుంది..

భావ కవిత్వ నిర్వచనాలు:

ఆంగ్ల కాలనిక కవిత్వానికున్నట్లే భావ కవిత్వానికేవిభిన్న నిర్వచలున్నాయి..

విశ్వనాథ సత్యనారాయణ:

"కవి యొక్క అవి స్పష్టవారభా- -కురము, ఒక అంతర్ని గూఢతాపము ఒక చిన్న కావ్యమంలో ఊదబడినచో అది భావకవిత్వమనవచ్చు. అన్నారు.

కవి కొండల వెంకట్రావు గారు: 'భావము యొక్క కవితా స్వభావం భావకవిత్వం అంటారు.

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు: "భావ ప్రధానమ" నే అభిప్రాయాన్ని పాట వెల్లడిస్తారు.

శ్రీశ్రీ:

శ్రీశ్రీ నిర్వచనం ప్రకారం కవి హృదయంలో తటిల్లతలాగా అప్రయత్నంగా మెరిసిపోయిన భావాల అక్షరాకృతి భావకవిత అని తెలుస్తోంది.

పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి:

"ఏదో ఒక భావాన్ని ఆధారం చేసుకొని అల్పావకాశంతో పూర్ణంగా రససిద్ధిని చేకూర్చే యత్నం" భావగతనికవితను నిర్వచించారు.ఈ నిర్వచనాలన్నిటి వల్ల కావ్య ప్రధానాంగాలైన వస్తు, భావరచనలలో భావానికే ప్రాధాన్యాన్నిచ్చి రచించే కవిత్వానికే భావకవిత్వమనే పేరుందనే విషయం సుస్పష్టమనతుంది.

లక్షణాలు:

ఈ భావకవితలో ప్రకృంద్రీతి స్వేచ్ఛా ప్రియత్వం. 3) ప్రణయం 4) భక్త 5) దేశభక్తి 6) సంఘసంస్కరణాభిలాష 7) మార్మికత - సూఫీతత్వం 8) స్త్రీ ఉదాత్త చిత్రణ 9) మానవ సామాజిక స్పృహ 19స్మృతి - సంస్తుతి వంటి లక్షణాలతోకూడిన కావ్యాలు ద్యోతకమవుతాయి. కనుక వాటిని పైన పేర్కొన్న పదిశాఖలుగా విభజింపవచ్చునని విమర్శకుల, అభిప్రాయం:

1) **ప్రకృతి కవిత:** భావకవులలో ప్రకృతిప్రీతి, ప్రకృతిని ఆరాధించే ప్రధానలక్షణాలు ప్రాచీన సాహిత్యం నుండే కాక కాల్పనిక కవితా సంప్రదాయం నుంచి కూడా స్వీకరించడం జరిగింది. ప్రకృతి భావకవిత్వంలో ఒక విశిష్టస్థానాన్ని పొందింది. ప్రకృతి కన్నతల్లిలా ఒడిలోకి తీసుకుని లారించేది, గురువులా ఉద్బోధించేది, దేవతలా దేవెనలిచ్చేది,స్నేహితుడిలా న్ని తెలిపేది..
   ఉదా: నిరజాడ గారి "నీలగిరి పాటలు", విశ్వనాథవారి "కన్నెరసాని"

2) **స్వేచ్ఛాప్రయత్నం:** భావకవిత్వం సంప్రదాయ కవిత్వప'రోకటిపాటకు' తిరుగుబాటుగా ఆవిర్భవించింది. సాహిత్యంలోనూ, సామాజిక జీవితంలోనూ ఉన్న సంకెళ్ళు తెంచుకుని స్వచ్ఛందంగా | గొంతువిప్పాలనే తపన భావకవిత్వానికి రూపకల్పన గావించింది. అందువల్లే. భావకవి యువ హృదయాలకు ప్రతిపాత్రమై తీవ్ర సంప్రదాయవాదుల నిరసనకు, అవహేళనకు

పాత్రమైంది. భావకవి సమాజంలోని అస్వతంత్రతను, మూఢాచారాలను, కులమత తత్వాలను, బంధనాలను నిరసిస్తాడు. స్వేచ్ఛగా ప్రకృతిలోని స్వేచ్ఛా ప్రయత్వాన్ని తాను వాంఛిస్తాడు.

ఉదా: దేవులపల్లి వారి స్వేచ్ఛాగానం (1-2), రాయప్రోలు వారి మేలుకొలుపు గీతాలు మొదలైనవి.

2)ప్రణయ కవిత్వం:

ఆంగ్ల కాల్పనిక కవల ప్రేమగీతాలు, సొనెట్ను మొదలైను చదివి ముగ్ధులైన యువకవులు ప్రణయ కవిత్వం వైపు "ఆకర్షితులై ఊహా ప్రేయని నైనా సృష్టించుకొని ఆమె చుట్టూ కావ్యాల వల్ల సాగారు. ఆమె అలభ్యం కావడంతో విషాదవిరహ గీతాల నాలపించసాగారు.
ఉదా: దేవులపల్లి కృష్ణశాస్త్రి - ఊర్వశి.
విశ్వనాథ సత్యనారాయణ - కన్నెరసాని పార్టీలు

4) **మార్మికత - భక్తి - మధుర భక్తితత్వం :-**

ఆంగ్ల కాల్పనిక కవుల చేత mystic poety గా భావింపబడిన ఈ మార్మిక కవిత్వాన్ని మన భావకవులెందరో అత్యున్న.. పథంలోకి తీసుకునిపోయారు ..

ఉదా: వెంకట పార్వతీశ కవులు . "ఏకాంత సేవ " బంధాల వారు "ఉదయశ్రీ"లోని 'కరుణామయి:; ''బసవరాజు' గీతాలు.

5) **మార్మికత- సూఫీ తత్వం**:

పారశీక సాహిత్యంలోని సూఫీతత్వ ప్రభావంతో ఉమర్ ఖయామ్ రుబాయీలు మొదలైన వాటిని అనువదింది, అనుసరించి మత్వాన్ని తెలుగుసాహితీ జగత్తులోకి తెచ్చారు. ఆనాటి భావకవల్లో కొందరు..

ఉదా: దువ్వూరి రామిరెడ్డి- పాఠశాల .

రాయప్రోట సుబ్బారావు - "మధుకలశం "

6) **సంఘ సంస్కరణాభిలాష:**

నాటి బ్రహ్మ సమాజ ప్రభావంతో కందుకూరి, వెంకటరత్నం నాయుడు వంటి సంఘ సంస్కర్తలకృషి ఫలితంగాను తెలుగునాట సంఘ సంస్కరణాభిలాష ప్రబలింది.

ఉదా: గురజాడవారి 'పూర్ణమ్మ', కందుకూరి వారి రచనలు రాయప్రోలు - స్నేహంత

7) **స్మృతి - సంస్తుతి కవిత్వం:**

ఆంగ్లకవులు ఆత్మాశ్రయ కవిత్వంలో 'ఎలిజీ'గా 'పర్కొనబడి కవిత్వమిది. ఆచార్య స నారాయణరెడ్డి గారు తమ సిద్ధాంత గ్రంథంలో చనిపోయినవారిని గురించి స్మృతిపరంగా రచించిన వాటనే స్మృతి కావ్యాలుగా పరిగణించే వీలుందని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. దీనిలో దేశనాయకస్మృతి, సతీసుతాదిక స్మృతి, ఆప్తస్మృతి మొదలైన ఆంతర విభేదాలవి. కూడా పేర్కొన్నారు.

ఉదా: నాయని సుబ్బారావు - "మాతృగీతాలు" దువ్వూరి వారి - "శిశువియోగము "

8) **స్త్రీ ఉదాత్త చిత్రం:**

మధ్యయుగపు సామాజిక వ్యవస్థలో అనేకానేక కారణాల వల్ల కేవలం పురుషుల విలాసవస్తువుగా మారిపోయింది.. కవుల చిత్రంలోనూ ఈ భావమే ప్రతిఫరించింది. ఈ విధంగా నాటి భావకవితలో 'స్త్రీ' ని అత్యుదాత్తంగా చిత్రించడం జరిగింది..

వివిధ శాఖలు :

1) ప్రణయ కవిత్వం

2) ప్రకృతి కవిత్వం

3) ఆధ్యాత్మిక కవిత్వం

4) దేశభక్తి కవిత్వం

5) సంఘ సంస్కరణ కవిత్వం

6)మానవవాద కవిత్వం

7) స్మృతి కవిత్వం

8) బాలగేయ కవిత్వం.

లక్షణాలు :

1) ఆత్మాశ్రయత

2) ప్రకృతి ప్రతి

3) స్వేచ్ఛా ప్రియత్వం.

4) ప్రణయం

5) దేశభక

6) సంఘ సంస్కరణాభిలాష

7) బై ఉదాత్త చిత్రణ

8) మానవ సామాజిక స్పృహ

9). మార్మికత

10) స్మృతి

ఆత్మాశ్రయత :

(subjectivity) పాశ్చాత్య కాల్పనిక కవిత్వం ప్రాయికంగా ఆత్మాశ్రయమైనది. కళాకారుని ఆత్మానుభూతి. ఆవిష్కరణమే ఇందులో ప్రధానంగా చేపిస్తుంది. కాల్పనిక కవి లక్షణాలకు, కట్టుబాట్లకు ప్రాధాన్యమివ్వకుండా తన స్వచ్ఛందమైన రూపకల్పన చేస్తాడు. ఆచార శృంఖలాబద్ధమైన.. కవి ఆత్య విముక్త ఇది. లక్షణిక సూత్రాలను నుసరించడం. ఆత్మానుభూతా కంటే కవి ప్రాధాన్యమిస్తాడు..

2.4. భావకవిత్వం - కృష్ణశాస్త్రి - స్వేచ్ఛాగానము -1,2

భావ కవిత్వం

తెలుగులో భావ కవిత్వానికి ఆద్యుడు రాయప్రోలు 5. సుబ్బారావు తొలి తెలుగు భావ కవితా రచన రాయప్రోలు రాసిన లలిత (1909) ...

భావ కవిత్వాన్ని వివిధ కవులు వివిధ పేర్లతో పిలిచారు

(1) రాయప్రోలు సుబ్బారావు - ఆ అభినవ కవిత

2) దేవులపల్లి కృష్ణశాస్త్రి- కాల్పనిక కవిత్వం

3) నోరి నరసింహశాస్త్ర -నవ్య కవిత్వం.

4) దువ్వూరి రామిరెడ్డి-గీత కవిత్వం.

* భావ కవిత్వం అనే పదాన్ని గాడిచర్ల హరిసర్వోత్తమ రావు ఆంధ్రపత్రిక సహాయ సంపాదకులుగా ఉన్నప్పుడు సృష్టించారని డాక్టర్ గిడుగు సీతాపతి 'హిస్టరీ ఆఫ్ 'తెలుగు లిటరేచర్' అనే గ్రంథంలో పేర్కొన్నారు.

* ఆంగ్లంలోని 'లిరికల్ పోయెట్రీ 'నే తెలుగులో 'భావ కవిత్వం' అని పిలుస్తున్నారు.

*'అరిక్ 'అంటే 'గానగుణం అమరిన రచన అని అర్థం

* భావకవులు వియోగ శృంగారానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు.

* భావ కవిత్వానికి నవ్య మార్గ ప్రవక్తగా కట్టమంచి రామలింగా రెడ్డిని పిలుస్తారు.

* తెలుగులో భావ కవిత్వానికి మూలం కాల్పనికవాదం దీనికి మూల పురుషుడు రూసో ఆధునిక కాల్పనికతకు న్యాయనిర్ణేత .

* కాల్పనికోద్యమ పితామహునిగా రూసోను (1712-88)పాశ్చాత్యులు అంగీకరించారు..

4. రొమాంటిసిజంనే ఆంగ్ల సాహిత్యంలో లిరికల్ పోయెట్రీ" నాగా | పిలుస్తారు. 'లిరికల్ పోయెట్రీని తెలుగులో ఆత్మాశ్రయ కవిత్వం అంటారు. కాల్పనికోద్యమానికి మూల సూత్రం - ఆత్మాశ్రమ . సిద్ధాంతం. భావకవిత్వోద్యమం మూడు (1910-40) దశాబ్దాల పాట విలసిల్లింది.

కాల్పనిక కవి తన అనుభూతుల్ని, ఆదర్శాల్ని, ఆత్మీయతస్తే, వాంఛల్ని వ్యక్తం చేస్తాడు. తను వర్ణించే వాటితో తాదాత్మ్యం' చెందుతాడు. అంతశ్చేతనకే కాల్పనిక వాదంలో ప్రాధాన్యం. ఈ విధంగా పాశ్చాత్య సాహిత్యవేత్తలు కాల్పనికవాద కవులైన బైక్, గ్రే, బైరన్, షెర్ల, మొదలైన కవులు ఛందస్సులో శైలిలో గణనీయమైన మార్పులు తెచ్చారు. మానవతా వాదాన్ని " ప్రతిపాదించారు. ఈ కాల్పనిక వాద ప్రభావమే తెలుగులో భావకవిత ఉద్యమానికి నాంది పలికింది. లిరిక్ లక్షణాలను చేర్చుకొని కాల్పనిక వాదం తెలుగులో భావకవిత్వంగా, ప్రణయ కవిత్వంగా, శాఖోప శాఖోపశాఖలుగా విస్తరిల్లింది.

<u>దేవుల పల్లి కృష్ణశాస్త్రి:</u>

తెలుగు షెర్లగా పేరున్న దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు. ఇంవ శతాబ్ది తెలుగు కవిత్వంలో అసాధారణ కవితా సాంద్రతన సాధించిన అరుదైన కవి కృష్ణశాస్త్రి.

<u>బాల్యం, విద్యాభ్యాసం:</u>

దేవులపల్లి పిఠాపురం దగ్గర చంద్రంపాలెంలో పండిత కుటుంబంలో తమ్మన్న శాస్త్ర, సీతమ్మకి 1897 నవంబరు ఒకటో తేదీన జన్మించారు. కూచి నరసింహం పంతులు, బ్రహ్మర్షి రఘుపతి వేంకటరత్నం నాయుడు గార్ల శిష్యులు కృష్ణశాస్త్ర. విజయనగరం కాలేజీ బి.ఎ. పట్టభద్రుల య్యారు.

<u>జీవితం:</u>

కొంతకాలం పెద్దాపురం మిషనరీ హైస్కూల్లో అధ్యాపకుడిగా చేరారు.. ఉద్యోగం వదిలి బ్రహసమాజ కార్యక్రమాల్లో మునిగిపోయారు. బాల్యంలో వివాహమాడిన భార్య చనిపోవటంతో రెండో పెళ్ళి చేసుకున్నారు.నవ్యకవుల కవితల్ని గానం చేస్తూ నలమూలలా తిరుగుతూ. భావ కవిత్వోద్యమ ప్రచారకుడిగా గడిపారు. శాంతినికేతన్ దర్శించుకొని మరింత ప్రతిభావంతులయ్యారు. హరి జనుల్ని వెంటేసుకొని హరిజనాభ్యుదయ గీతాలు పాడుతూ తిరిగేవారు. 1930లో పిఠాపురంలో వేశ్యావివాహ సంస్థ స్థాపించి వేశ్యలకు వివాహం చేపించారు. తాత, తండ్రులు సంపాదించిన్న ఆస్తిని ఈ విధంగా విచ్చలవిడిగా ఖర్చుచేశారు. కాకినాడ పి.ఆర్. కాలేజీలో పదేళ్లపాటు ట్యూటర్గా పనిచేశారు.

నవ్యసాహిత్య పరిషత్ అధ్యక్షుడయ్యారు. హైదరాబాద్ ఆకాశవాణిలో సాహిత్య ప్రయోక్తగా ఉన్నారు. 1964 నుంచి మద్రాసు చేరి సనీగేయ రచయితగా స్థిరపడ్డారు. కంఠానికి క్యాన్సర్ రావడంతో స్వర పేటిక తీసేశారు. 1963 నుంచి మూగవాడయి. కాగితాల మీదే మాట్లాడేవారు. 1980 ఫిబ్ర వరి 24న మద్రాసులో దివంగతులయ్యారు.

<u>దేవులపల్లి రచనలు:-</u>

<u>ఖండకావ్యాలు :</u> కృష్ణపక్షం, ప్రవాసం, ఊర్వశి, నిశ్రేణి,

<u>బ్రహ్మసమాజ కృతులు:</u> మహతి, పద్యావళి, ఋశ్వధి (అనువారు)

<u>అనువాదం:</u> తిరుప్పావు.

<u>గేయనాటికలు:</u> శర్మిష్ఠ, కృష్ణాష్టమి, యమునా విహారి, ఏడాది పొడుగునా, గౌతమి, వేణు కుండం, ధనుర్దాసు సంపుతి.

<u>యక్షగానం:</u> శ్రీ విప్రనారాయణ..

<u>గీత సంహిత:</u> లలిత గీతాలు, సనగతాలు సంపది- 'మేఘమాల'

<u>సంగీత రూపకాలు:</u> అతిధిశాల, కొత్తకోవెల, రాజఘట్టం, చౌరస్తా ఋతుచక్రం..

<u>వచన రచనలు:</u>

'అపుడుపుట్టి ఉంటే ' (వ్యాససంపుటి), ఏకాంతసేవ పేరిక, పాతిక సంవత్సరాల తెలుగు కవిత్వం (భారతిలో ప్రచురితం), బసవరాజు అప్పారావు మధురస్మృతి (వ్యాసం), అన్నమాచారి, బహుకాల దర్శనం (సంపుటి), పుష్పలావికలు (సంపుటి) .

<u>కవితా పరిశీలన;</u>

"ఎవ్వరె మాన్నా భావకవిత్వమనే దానికి రూపమించి పెంపొందించినవాడు కృష్ణశాస్త్రి." అని విశ్వనాథ గారు చెప్పారు. భావకవికి పర్యాయపదం దేవులపల్లి అయితే దేవులపల్లికి పర్యాయ పదాలు మూడు- కృష్ణపక్షం, ప్రవాసం, "ఊర్వశి" అని తమ సిద్ధాంత వ్యాసంలో నిరూపించారు. నిర్మలాదేవి. కృష్ణశాస్త్రి కవిత్వంలో దుఃఖూపాలు ఎక్కువేనన్న అభిప్రాయం కూడా వాస్తవమే. అందుకే చలం "కృష్ణశాస్త్రి బాధ" ప్రపంచానికి బాధ అని వ్యాఖ్యానించారు. కృష్ణశాస్త్ర తొల రచన కృష్ణపక్షం. నిజానికి ఇదొక క్లాసిక్. కృష్ణశాస్త్రి కవి శక్తి లోలోతుల్ని తెలుసుకోగలిగే వారు తప్పనిసారిగా చదవాల్సిన కావ్యం. ఖండకావ్యం గొప్ప తనాన్ని, కాల్పనికోద్యమంలో దాని ప్రక్రియా ప్రాశస్త్యాన్ని విప్పి చెప్పిన రచన ఇది.

'**<u>ముగింపు</u>**):

కృష్ణ శాస్త్ర అచ్చమైన 'రోమాంటిక' కవి. కృష్ణశాస్త్రి ఆధువకతను ఆహ్వానించారు. కవిత్యాన్ని కవిత్వంగా రచించాలని తన రచనల ద్వారా ఉద్బోదించిన కవితా తమ స్వీ

యూనిట్ - 3

భారత జాతీయోద్యమ సాహిత్యం

3.1: భారత జాతీయోద్యమ నేపథ్యం :

తెలుగువారికి సాద్యమ స్ఫూర్తిని పరిచయం చేయడం సాహిత్యం తన వంతు దోహదం చేసింది. జాతీయోద్యమ నేపథ్యంలో పలు ప్రక్రియా రూపాల్లో రచనలు వెలువడ్డాయి. ఇవి విస్తృతస్థాయి ప్రచారాన్ని పొందాయి. మేధావులు ఉపన్యాసాలకన్నా కవుల గేయాలు ఎక్కువగా కదిలించాయి. వీటిలో కొన్ని చిరస్థాయిగా నిలిచిపోయాయి. జాతీయోద్యమ సాహిత్యాన్ని సృజించిన పలువురు రచయితలు కవులు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. ఉద్యమాలు నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మస్థానాలకు వెళ్ళి వచ్చారు. 1885-19050 మధ్య యావద్భారత దేశం వలెనే ఆంధ్ర దేశంలోనూ స్తబ్ధుగా ఉండే వాతావరణం ఏర్పడింది. అదంతా మితవాదులు యుగం. బెంగాల్ విభజన కాంగ్రెస్లో కొత్త సైద్ధాంతిక -మీకరణలకు కారణమైంది. రాలాలజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్ర పాల్ ఆల్- బాల్ పాల్) ఈ ముగ్గురు అగ్రనేతలు యావద్భారత దేశాన్ని ఉర్రూతలూగించారు. ఈ ముగ్గురు ఏ ప్రాంతాల్లో గొప్పగా ఉంచారు. ఈ క్రమంలో 1907 లో రాజమండ్రిలో పాత ఉపన్యాసం ఏర్పాటైంది. ఆయన ఆంగ్లంలో మాట్లాడారు. ఆ ప్రసంగాన్ని ప్రసిద్ధ రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం అనువదించారు. ఇది అత్యుత్తమ కవితాత్మ- -కమైన రీతిలో రూపొందింది. తెలుగులో వచ్చిన తొలి జాతీయోద్య రచన ఇదే. తొరి జాతీయోద్యమ సాహితీవేత్త చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు. ఆ కవిత

"భరత ఖండంబు చక్కని పాడియావు.

హిందువులు లేగదూడలై యేడ్చుచుండ

తెల్లవారను గడసరి గొల్లవారు

పితుకుచున్నారు మూతులు బిగియబట్టి "...

నవల, కథ, ఆత్మకథ, వ్యాసం నాటకం వంటి పలు 'ప్రక్రియల్లో ప్రతిభను చాటుకున్న చిలకమర్తి గొప్పకవిగా హనూ నిలబడ్డారు. అనంతర కవులకు పరోక్ష స్థాయిలో మార్గదర్శకులయ్యారు. జాతీయోద్యమాన్ని ప్రేరిపించే సాహిత్యం వ్యావహారిక భాషలోనే వెలువడాలని భావించిన.ఆ తరం కవులు, రచయితలు అదేరీతిలో ముందుకు కదిలారు. ఇదివరకే పేర్కొన్నట్టు దేశితనాన్ని సంతరించుకున పాటలు పుట్టాయి. అవి గొప్ప ప్రచారాన్ని పొందాయి. శణ అనే గేయాన్ని సీతారామాంజనేయులు "దండాలు దండాలు భారతమాతా, అవి అందుకుని దీవించు భారతమాతా....." రచించారు. ఇది విస్తృత ప్రచారాన్ని సాధించింది. భావకవి బసవరాజు అప్పారావు "కొల్లాయి గట్టితేనేమి మా గాంధి"... అనే గీతాన్ని రచించారు. జాతీయోద్యమ కాలంలో చిరస్మరణీయమైన సాహితీ సృజన సాగించిన రామరాజు .పండరీకాక్షుడు గాంధీజీపై మంగళారతి రచించారు. ఈ గాంధీ యుగంలోనే ఎక్కువ సంఖ్యలో జాతీయోద్యమ గేయాలు వచ్చాయి.

" ఆంధ్రదేశంలో గత మూడు శతాబ్దాలలో ప్రజాసామాన్యములో జరుగుతున్న రాజకీయ ప్రబోధమునకు వేలకొద్ది నాయకులిచ్చిన ఉపన్యాసములకంటే వారి పాటలే ఎక్కువ కారణమనుట నిర్వివాదమైన అంశం " అన్న విమర్శకుల అ అభిప్రాయం నూరుపాళ్ళు నిజమైనదే..

<u>కొనసాగింపు:</u>

_జాతీయోద్యమ సాహిత్య పరంపర 1947 ఆగస్ట్ 15తో ఆగిపోలేదు. అటు తర్వాత కూడా అట్లాగే సాగింది. అయితే అప్పటికీ అటు తర్వాత కాలానికీ సంకరాల్లో తేడాలున్నాయి.

జాతి తన అరవై సంవత్సరాలు స్వతంత్ర జీవనంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొన్నది. ఈ నేపథ్యంలో పలు అంతర్గతమైన సంఘర్షణలు చోటు చేసుకున్నాయి. బయటి శత్రువులు దాడులు చేశారు. ఈ నేపథ్యంలో జాతి జీవనంలో ఉద్రిక్తతలు నెలకొన్న ప్రతి సందర్భంలోనూ కవులు తమ గళాన్ని ఎల్పించారు. ఈ ధోరదని జాతీయోద్యమ సాహిత్యపు కొనసాగింపుగానే గుర్తించాలి. 1962లో చైనా మనపై, దురాక్రమణ జరిపింది ఈ స్థితిలో కాళోజీ వంటి పలువురు కవులు . స్ఫూర్తివంతమైన గీతాలు రాశారు. ఇవి జాతీయోద్యమ కాలం నాటి. గీతాలతో పోల్చదగినవి. అటుతర్వాత 1965 లో ఒకసారి, 1970లో మరోసారి పాకిస్తాన్ మన దేశం పై దాడికి సాహసించింది. రెండు సందర్భంల్లోనూ ఆ దేశం పరాజయం పాలైంది. ఈ యుద్ధాల నేపథ్యంలో మన కవులు, రచయితలు అనేక దేశభక్తి గీతాలు రచించారు. నాటకాల్ని రచించి ప్రదర్శించారు. బుర్రకథలతో ప్రబోధించారు. ఈ రకంగా వెలువడ్డ వాఙ్మయాన్ని యుద్ధకాలపు సాహిత్యంగా కొట్టివేసేందుకు వీల్లేదు. అవి జాతి గౌరవం, అస్తిత్వాన్ని, సార్వభౌమత్వ కాంక్షను ప్రతిబింబిస్తాయి. ఎందరో ప్రసిద్ధులు, వర్ధమాన సాహితీ వేత్తలు తమ రచనలతో భారత నవతరానికి స్ఫూర్తిని ఇచ్చారు.

<u>3.2: భారత జాతీయోద్యమ కవిత్వం గరిమెళ్ల - మా కొద్దీ తెల్ల దొరతనము.</u>

<u>జాతీయోద్యమ కవిత్వం :</u>

"జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసే అనే సూక్త రామాయణంలో ఉంది.

జాతీయత అంటే ఒక జాతి ఆత్మగౌరవానికి, ఔన్నత్యానికి సంబంధించిన స్థితి. జాతి సంస్కృతి, సంప్రదాయాలను, సహజత్వాన్ని ప్రవహింప చేసే జీవనది జాతీయత. గురజాడతారు. "దేశభక్తి" గీతం జాతీయతకు వివరదే. ఒకే మనుగడు ఒకే విశ్వాసంగల మానవ సమాహపు భావజాలమే జాతీయత భిన్నత్వంలో ఏకత్వమే జాతీయత్- "హాన్కాన్" రాసిన "nationalism - It meaning and History (1965) పుస్తకంలో జాతీయతను చక్కగా నిర్వచించడం జరిగింది.

తన జన్మభూమికి ఎప్పుడూ వినయంగా ఉండి అవ్యాజమైన ప్రేమ కలిగి ఉండటం, ఆ నేలను, అక్కడి సంప్రదాయాలను, చారిత్రకతను అభిమానిస్తూ గాఢమైన అనురాగం. ఉండటం ఇదే జాతీయత."

"వనమంతా ఒక్కటే" అనే భావమే జాతీయత అవుతుంది. జాతీయ భావానికి మనసు ముఖ్యం.

<u>గరిమెళ్ళ సత్యనారాయణ:</u>

గరిమెళ్ళ శ్రీకాకుళం జిల్లా నరసన్న పేట తాలూకా గోనెపాడు, 14న తల్లి సూరమ్మ, తండ్రి వెంకట నరసింహం.. గ్రామంలో 1893లో జన్మించారు . గీబి.ఎ. పాసయిన తర్వాత కొన్నాళ్లు గంజాం జిల్లా కలెక్టరు కార్యాలయంలో గుమస్తాగా, ఆ తర్వాత విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేశారు. గరిమెళ్ళ స్వతంత్ర ప్రవృత్తి గలవారు. అందుక పట్టుమని పది కాలాలు. ఏ ఉద్యోగంలోనూ లేదు. జాతీయోద్యమంతో ఆ పాల్గొనడం వల్ల కూడా ఉద్యోగానికి స్థిరత్వం లేకుండా పోటుంది. గరిమెళ్లే దారిద్ర్యం అనుభవించారు. వావిళ్ళ వారు, కాశీనాథుని నాగేశ్వరరావు చాలా వరకు సహాయం చేశారు. పత్రికా రచనల వల్ల కొంత సంపాదించేవారు. 'అమృతాంజనం' వ్యాపార ప్రకటనికి పద్యాలు కూడా రాయవలసివచ్చింది. డబ్బుకోసం కుటుంబంలో ఎన్నో బాధలు పడ్డారు. 1952 డిశంబరు 18న మరణించిన ."ఈ త్యాగమూర్తిని జాతీయ నాయకులు గుర్తించలేరు”

గరిమెళ్ళ వ్యాసాలు ఆయన వివుర్శనాశక్తికి, సామాజిక_అవగాహనా నైపుణ్యానికి నిదర్శనాలు. 1932లో గరిమెళ్ళ రాసన "సాంఘిక నవల " "వ్యాసం ఉత్తమ విమర్శన చెందుతుంది. కృష్ణా పత్రికలో రాసిన "నూతన సాహిత్య విజృంభణము" అనే వ్యాసంలో ఆధునిక సాహిత్య సమీక్ష, భాషావివాదాలు సవివరంగా చర్చించారు. భావకవిత్వం, గేయ కవిత్వం. అనే వాటిని తులనాత్మకంగా వివరించారు. సాంఘిక, రాజకీయ వ్యాసాలు గరిమెళ్ళ దేశభక్తిని మరింత చాటిచెప్తాయి. తన రచనలు గరిమెళ్ళ శ్రీ శారదా గ్రంథమాల తరఫున ప్రచురించారు. 'పల్లెటూళ్ళలో' అనే రష్యన్ నాటకానువాదాన్ని ముర్గండ - విశ్వసాహిత్యమాలవారు ప్రచురించారు.

"గరిమెళ్ళ సామాజిక దృక్పథం వ్యక్తమయ్యేలా, స్వేచ్చా ప్రవృత్తి, ప్రకృత్యారాధన స్పష్టమయ్యే విధంగా భావగీతాన్ని రాశాడు. శ్రోతలతో కలిసి ప్రబోధించే లక్షణం, కర్తవ్యం కంటే రచనా ఉద్దేశానికి ప్రాముఖ్యాన్నివ్వడు అనేవి ఉద్యకు కవిగా, వ్యక్తిగా గరిమెళ్ళ అభివృద్ధిని తెల్పేవి" అని గరిమెళ్ళని చక్కగా అంచనా వేసి, వారి అలభ్య రచనలను, సేకరించి ప్రచురించారు కె. ముత్యం.

1) రాట్నలక్ష్మి నవ్వు రంజిల్లు మోముతో పాడుచున్నది. నోటినిండా
   కఱువు మీద చున్నది దాని అండ
   స్వేచ్ఛ తిరుగుచున్నది దాని గుండా
   ఆ దొరల తేజంబెల్లి కూల్చే జండాయుండి.

<u>మా కొద్దీ తెల్లదొరతనము – గేయం:</u>

1) మా కొద్దీ తెల్లదొరతనము, దేవ
   మా కొద్దీ తెల్ల దొరతనము |
   మా ప్రొడలపై పొంచి మానాల హరియించే
   మా కొద్దీ తెల్ల దొరతనము ..

2) పన్నెండు దేశాలు పండుచున్నగాని, పట్టెడన్నము లోపమండీ,

   ఉప్పు ముట్టుకుంటే దోస మండే

నోట మట్టి గొట్టి పోతడంచే

అయోకుక్కలతో పోరాడి కూటా అంటామండే ॥ మా॥

3) ధనమా కోసంవాడ, దారిచేసికోని,

కల్లు సారాయమ్ముావాడు

మాటా మల్లెయు దోచుతాడు. ఆరి మెళ్లో పూసలు తెంచుతాడు

మాంట్లో దుమ్మెశాడు. కాటికేదరి చేర్చాడు । మా॥

4) కోర్టులంటూ పెట్టి పార్టీలు పుట్టించి, స్నేహభావము చంపినాడు.

ద్రవ్యదాహాము కడపెంచినాడు.

చెడ్డవూహలు కల్పించినాడు.

మా। ఆహారములు గ్రుంచి 'హెూ హెూ అనిపించాడు ॥ మా॥

5) గాంధీ టోపి పెట్టి పాఠశాలకు రావద్దు రావద్దంటాడు.

రాట్నంబడిలో పెట్టి వద్దంటాడు.

టోపితోసి వీపులు బాదుతాడు.

రాజద్రోహమంతా రాట్నములో యున్న దట ॥ మా॥

8) ఏడాదికేడాది ఎక్కువ శిస్తేసి, ఈ భూమి నాదేనన్నాడు,

మమ్మకూలికి దున్నమన్నాటు..

కడుపు మంటతో చావమన్నాడు .

బానిసలకూ వాడు ప్రభువౌతాతన్నాడు.

9) పంట పోయినగాని పన్నులు విడువక, రెంటి కరణాల్వ,వుతాడు

వెనుక తహసీలు దారూ పంపతాడు

వెళ్ళవంచే ఉద్యోగం తీస్తాడు, హీనులంటూ జీతం తగ్గిస్తాడు,

మా యింటిలోపం నిట్లు ఇరుమూలు పెడతాడు || మా |

10) కయ్యాలకి ముందు కాలుదువ్వి వెనక దయ్యమై మేము మింగుతాడు

"వాడు నెయ్యము చెడగొట్టుతాడు..

సేవకయ్యో పాపను గట్టుతాడు !

యేం పోలీసు విధులు మరిపిస్తాడు. ॥ మా॥

6) వాడి తాతగారి ముల్లె దాచిపెట్టినట్లు - ఢాబే చేస్తాడే దేశమును

పోరాటమాడుతాడు పైన

మోమాటము పడదు గుంతైన

వాడి పాటు పాడైపోను మాట చెపితె వినడు గ మా ॥

"మా కొద్దీ తెల్ల దొరతనము - దేవ

మాకొద్దీ తెల్లదొరతనమూ

వూ ప్రాణాలపై పొంచి - మానాలు హరియించె ॥మా కొద్ది॥

పన్నెండు దేశాలు –పండుచున్నాగాని

పట్టెడన్న మెటోపముండి

ఉప్పు ముట్టుకుంటే దోషముండి.

నోట మట్టి కొట్టి పోతాడండి. ॥మా కొద్ది ॥

7) మారు నలుబది నాల్గు - నాటికి.తగిలించి మాటలాడిన ద్దంటాడు.

మమ్మ! పాట పాడ వద్దంటాడు

తనను దాటి వెళ్ళవద్దంటాడు.

అయ్యో చేటు తెచ్చుకొమ్మ చెడిపోవమంటాడు ॥మా కొద్ది ॥

అంటూ సాగే సుమారు 120 పంక్తుల గేయంలో తెల్లదొరల ఆక అకృత్యాలు, భారతీయుల కడగండ్లు విశదంగా కళ్ళకు కట్టించినట్లుంటాయి.

తెలుగులో జాతీయోద్యమ కవిత్వం అనగానే గరిమెళ్ళ.సత్యనారాయణ గారిని ప్రత్యేకంగా స్మరించాల్సి ఉంది. తమ యావజ్జీవితాన్ని దేశానికి ధారపోసిన ధీరుడు, విరుడు తమిళజాతీయకవి సుబ్రహ్మణ్య భారతితో సమానుడైన గరిమెళ్ళ రచించిన ఈ గేయం జనాన్ని ఉద్రేకపరచింది పిడికిలి బిగించేలాచేసింది . ప్రతి ఇంటా మంత్రంలా జీవించబడింది. తెల్లదొరల గుండెల్లో గుబులు

పుట్టించిన, తెలుగువారిని జాగృతం చేసిన - ఉష్ణోతలూగించిన వీరరస ప్రధానమైన ఆ గేయం ఇది. ఈ గేయం ద్వారా సామ్రాజ్యవాద పాలన అన్యాయాలనూ, విభజించి పాలించిన బ్రిటిష్ వారి కుట్రనూ మామూలు భాషలో ప్రజల్ని ఉత్తేజ పరుస్తూ వివరించినందుక ప్రతిచోటాగానం చేసినందుకు గరిమెళ్ళ మూడున్నర సంవత్స జైలు శిక్ష అనుభవించవలసి వచ్చింది.

'గరిమెళ్ళ సామాజిక దృక్పథం వ్యక్తమయ్యేలా, స్వేచ్ఛా ప్రవృత్తి, ప్రకృత్యారాధన స్పష్టమయ్యే విధంగా భావ గీతాన్ని రాశాడు. శ్రోతలతో కలిసి ప్రబోధించే లక్షణం, కర్తత్వం కంటి రచనా ఉద్దేశానికి ప్రాముఖ్యాన్నివ్వడం అనేవి ఉద్యమ కవిగా, వ్యక్తిగా గరిమెళ్ళ అభివృద్ధిని తెల్పేవి . సమసమాజ భావన బీజమాత్రంగానైనా లేని కాలంలో దీన ప్రజలైన కార్మికులు, కర్షకుల గురించి, వారినే ఉద్దేశించి రాయడం ఒక సాహసం.

స్వరాజ్యోద్యమ గీతములలో జాతీయోద్యమ చిత్రాలు ప్రతిబింబిస్తాయి. మాతృస్తవం, ఆర్థిక దోపిడీ, మద్యపాన వ్యసనం, అస్పృశ్యతా నివారణ, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, రైలు జీవితం, చీరాల ప్రాంతంలో పన్నుల నిరాకరణోద్యమం, జలియన్ వార్ బాగ్, ఖిలాఫత్, బ్రిటిష్ దమన నీతి వంటిఅంశాలు, ఘట్టాలు గరవెళ్ళు కవితా వస్తువులయ్యాయి..

"నూట నలుబది నాల్గు నోటికి తగిలించి మాటలాడు వద్దంటాడు. వంటి సిసలైన గేయం. ఒతీయోద్యమం కోసం వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని తా "త్యాగం చేసినవాడు. ఆయన తన కవిత్వంలో భారతదేశంలోని దారిద్ర్యాన్ని దయసేయంగా చిత్రించారు. దానికి కారణం బ్రిటిష్ పాలనే అని గుర్తించారు. దేశ స్వాతంత్ర్యోద్యమంలోకి దూకారు స్వాతంత్ర్యానికి ముందూ తరువాత దారిద్యంలోనే జీవించారు.

<u>ముగింపు</u> :

జాతీయోద్యమ సాహిత్యంలో గరిమెళ్ళ సత్యనారాయణ ఒక ధృవ నక్షతం వలె విలిచి ఉంటాడు. జాతీయోద్యమానికి స్పందించారు. తన కవిత్వం ద్వారా దానికి స్ఫూర్తినిచ్చాడు. కానీ స్వాతంత్ర్య ఫలాన్ని ఆయన అనుభవించలేదు. బతకడానికి అటక్కోవాల్సిన పరిస్థితి కూడా ఒక దశలో అతనికి ఏర్పడింది ఈ సమాజంలో నీతి, నిజాయితీలకు లభించే ప్రతిఫలం ఇది.

<u>3.3. భారత జాతీయోద్యమ కథానిక- తాడి నాగమ్మ ఒక ముద్దు.</u>

<u>భారత జాతీయోద్యమ కథానిక :</u>

సమాజం పరిణామశీలం గలది మార్పును ఆహ్వానిస్తూ వుంటుంది. సాంఘిక, రాజకీయ, మతోద్యమాలు ఆవిర్భవించడం మనకి తెలిసిందే. పాల్కురికి సోమన వీరశైవ ఉద్యమం, తిక్కన సమన్వయోద్యమం, అన్నమయ్య జానపదోద్యమం మొదలైనవి ప్రాచీన కవిత్వంలో కనిపిస్తాయి. అయితే ఆధునిక కవిత్వంలోని ఉద్యమాలు వాటికంటే తీవ్రమైనవి పాశ్చాత్య విద్య ప్రభావంవల్ల ఆధునిక సమాజంలో మార్పులు వెంట వెంటనే సంభవించాయి.

'ఉద్యమం' అనే పదాన్ని ఇంగ్లీషులో Movement అనే దానికి సమానార్థకంగా వాడుతున్నాం. "ఉద్యమం " అంటే పెద్దగా స్వాధీనంలో ఉంచుకొను అని అర్థం.

భారతదేశాన్ని జాగృతం చేసిన ఈ జాతీయోద్యమం ప్రజలలో దేశీయాభిమానాన్ని పెంచింది. ప్రజలలో జాతీయోద్యమ భావాలు గాఢంగా నాటుకున్నాయి. గాడిచర్ల హరిసర్వోత్తమరావు, కొమఱ్ఱాజు లక్ష్మణరావు, ముట్నూరి కృష్ణారావు, అయ్యదేవర కాళేశ్వరరావు మొదలైన ప్రముఖ విద్యావంతులు బిపిన్ చంద్రా పాల్ ఉపన్యాసాలకు ప్రభావితులై జాతీయోద్యమాన్నిమరింత తీవ్రం చేశారు. భారతదేశంలో జరిగిన జాతీయోద్య - మాన్ని దేశంలోని పలు భాషల కవులు తమతమ సాహిత్యంలో రచయితలు ప్రతిబింబించారు. అలాగే మన తెలుగు కవులు కూడా ఎన్నో రచనలు చేశారు. ఇవన్నీ కూడా ఆనాడు జాతీయోద్యమ స్ఫూర్తితో రచింపబడినవే.

<u>తాడి నాగమ్మ:</u>

తాడి నాగమ్మ తొలి దళిత క తెలుగు కథారచయిత్రి.ఆధునిక భావాలతో ... కథలు, వ్యాసాలు రాసింది . దశాత స్త్రీవాద సాహిత్యానికి తొలి మెట్టు వేసిందామె తాడి నాగమ్మ పుట్టిననాటికే అక్కడ కొంత దళిత చైతన్యం పురుడు పోసుకున్నది. అయితే అది చాలా పరిమితంగానే ఉండేది .

<u>జననం :-</u> 6-7-1908

<u>తల్లి దండ్రులు</u> - మహాలక్ష్మమ్మ, పుల్లయ్య,

<u>నివాసం:</u> తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదురు మండలం, మారివారిపాలెం లో జన్మించింది భర్త
<u>భర్త:-</u>తాడి వెంకన్న

<u>తొలికథ :-</u> ఇంకొక్కడి జయ జయము

<u>మరణం</u> - 13-9-1990.

<u>జీవిత విశేషాలు</u>:

దళితురాలైన నాగమ్మ అప్పట్లో స్కూలుకు వెళ్లడమనేది సాధారణ విషయం కాదు. బడిలో పంతుళ్ల నుంచి అవమానాలు ఎదుర్కొన్నది. పట్టు విడవకుండా చదువు సాగించిన ఆమె విద్యాభ్యాసం 1925-30 ప్రాంతంలో సాగింది. 1925లో మామిడికుదురు మండలం దొడ్డవరం గ్రామానికి చెందిన తాడి వెంకన్నను వివాహం చేసుకున్నారామె. నాగమ్మకు ఇద్దరు సంతానం ఒక కుమారుడు, ఒక కుమార్తె. ఆమె భర్త 1985 లో రంగూన మరదించగా మచిలీపట్నంలో వేమూరి రాంజీరావు గారి దళితుల . హాస్టలులో తన పిల్లల్ని చేర్పించింది. ఆ కాలంలో ఉత్త ఉపాధ్యాయిని అవార్డు కూడా అందుకున్నది. పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ పదవిధాలుగా సమాజ సేవ చేసింది. <u>ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ</u> గారు తన 'ఆంధ్ర కవయిత్రు ఆమె కథా రచయిత్రిగా పేర్కొన్నది. ఆమె 1930లో గాంధీజీ సభల్లో పాల్గొన్నది. ఆమె కుసుమధర్మన్న లాంటి దళిత కవులు, ఆది ఆంధ్ర మహాసభలు, హరిజన్ సేవక్ సంఘ్ లాంటి సంస్థల పరిచయంతో కథలు రాయడం మొదలు పెట్టింది. పాలెంలో లేబర్ స్కూల్ లో టీచర్ గా పనిచేసింది. ప్రతి గుడి పక్కన లైబ్రరీలు పెట్టింది. ప్రాథమిక వైద్య సదుపాయాలు. ఏర్పాటు చేసింది. భజన, బుర్రకథ, నాటకం లాంటి జనరంజక మాధ్యమాలను చేపట్టింది.

<u>కథలు:</u> ఆమె రాసిన తొలి కథ 'ఇంకెక్కడి బయము' 1934లో 'గృహలక్ష్మి' పత్రికలో ప్రచురితమయ్యింది ఒక ధృత వనిత రాసిన తొలి తెలుగు కథ అది. దాంతో పాటు భారతి పత్రికలో కూడా ఆమె కథలు అచ్చయ్యాయి. ఇది మాములు విషయం కాదు. ఇలా ఆమె సామాజిక సమస్యలు, స్త్రీల సమస్యలు, మనుష్యుల మధ్య సంబంధాలు, ఈర్ష, అసూయ, ద్వేషాల గురించి మంచి అవగాహనతో రచనలు చేసింది ఒక మద్దు, ప్రేమ సమస్యలు, సమాధులపై సాధం నిర్మించవద్దు, 'స్త్రీ కన్నీరు, ప్రపంచఘోష మానవ విప్లవం, ప్రేమ సమస్య లాంటి రచనలు చేసింది.

<u>గుర్తింపు:</u>

తొలి దళిత కథా రచయిత్రి గా తాడి నాగమ్మను గుర్తించి, ఎంతగానో శ్రమించి ఆమె రచనలను, ఆమె జీవిత విశేషాలను సేకరించి పుస్తక రూపంలోకి సంగిశెట్టి శ్రీనివాస్ తీసుకువచ్చాడు. ఆ పుస్తకం పేరు 'తాడి నాగమ్మ కథలు - రచనలు":

<u>ముగింపు:</u> తెలుగు కథాసాహిత్యంలో దొరి తెలుగు రచయిత్రి తాడి నాగవ్వ. జాతీయోద్యమ కాలంలో స్వాతంత్ర భావనలతో సమాజాన్ని చైతన్యపరచిన రచయిత్రి నాగన్న. సంస్కరణ కార్యక్రమాలతో,

సాంస్కృతిక కళారూపాలతో పేద ప్రజల్ని, వ్యవసాయ కూలీలను, దళిత బహుజనులను జాగృత పరచడానికి జీవితమంతా కృషిచేసింది. జన జీవన సమస్యలను ఇతివృత్తాలుగా మలిచి సాహిత్యాలన్ని ప్రజా ప్రయోజన తీర్చి దిద్దిన రచయిత్రి ఆమె .

<u>తాడి నాగమ్మ - ఒక ముద్దు</u>

అప్పటి కింకను గాంధీ ఇర్విన్ సంధి జరుగలేదనే వాక్యముతో 'ఒక ముద్దు' కథ ప్రారంభమవుతుంది. అంత్య 1930ల ముందటి సంగతి అన్న మాట. శాసనోల్లంఘనలో భాగంగా విదేశీ వస్తు బహిష్కరణ కొనసాగుతుంది . ఒక పద్దెనిమిది ఏళ్ల యువతి అంకిత భావంతో ఆ ఉద్యమంలో పాల్గొని ప్రచారం చేస్తుంటుంది. ఒక పట్టణంలో బహిష్కర దాస్తము పని చేయడం లేదని ఆ యువతి అక్కడికి బయలుదేరుతుంది. అక్కడ కనిపించిక విలాస యువకుడికి విదేశ దృములు కొనవద్దని, వాటి లాభ నష్టాల గురించి వివరిస్తుంది. దానికి ఆ యువకుడ విలాసంగా, ఎగతాళిగా నీవు ఒక ముద్దిచ్చినచో, నేను స్వదేశీ దీక్షను అవలంబించంటాడు. దానికి ఆ యమ్మ "నాకు ఇద్దరు అన్నట ఉన్నారు. అనుదినము నన్ను ముద్దదకుని ఆశీర్వదించి శాంతి సమరమునకు పంపుతున్నారు. విదేశీ వస్తు వ్యామోహంలో పడి కొట్టుకుపోతున్న సోదరులురక్షించాల్సిన అవసరముంది. నీవు నా మూడవ తోబుట్టువువు గొనుము అనడంతో ఆ యువకుడు నిశ్చేష్టకై అన్నా! రమ్మ ఒకటి కాదు వలపన్ను పోతాడు. ఉద్యమ కారుకు వండాల్సిన సమయస్ఫూర్తిని, త్యాగనిరతిని ఈ కథ తెలియజేస్తుంది.

భారత జాతీయోద్యమ కాలంలో ఒక కార్యకర్తకు ఎదురైన విచిత్ర అనుభవానికి నాగమ్మ చిత్రించిన కథ ఒక ముద్దు స్వతంత్ర్యం మాకు అక్కర లేదనే సంపన్న మేధావులకు, జాతీ ఆత్మగౌరవ కోసం ఉద్యమించే సా స్వతంత్ర ప్రచారకులకు మధ్య జరిగిన సంవాదాన్ని చాకచక్యంగా పరిష్కరించిన కథ తాడి నాగమ్మ రచించిన కథ 'ఒక ముద్దు' జాతీయోద్యమంలో పాల్గొన్న స్త్రీలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు అటువంటి సమస్యలను ఎంతో చాకచక్యంగా.

3.4 భారత జాతీయోద్యమ గేయం - రాయప్రోలు –జన్మభూమి

భారత జాతీయోద్యమ గేయం:

ఆధునిక యుగం ప్రారంభమైన తరువాత అనేక ధోరణులు, ఉద్యమాలు తెలుగు కవిత్వంలో చోటుచేసుకున్నా -యి. కొన్ని ధోరణులు వరకే ఆగిపోతే మరికొన్ని ఉద్యమాలు గా ముందుకెళ్ళాయి. కావ్యాలు, శతకాలేకాద్, గేయాలు, దండకాలు, హరికథలు కూడా ప్రజలను దేశభక్తులుగా, ఉద్యమశీలురునిగా ప్రరేపించాయి.

జాతీయోద్యమ కవిత్వంలో మాతృస్తుతి - దేశసంస్తుతి ఒక భాగం. దేశాభిమానం కలిగించటానికి దేశ వైభవాన్ని కీర్తించాలి 'జన్మభూమి' అన్న భావం నరనరాల్లో ప్రవహించడానికి ఈ కవిత్వం తోడ్పడింది. ఇందులో పూర్వవైభవ ప్రసక్తి ఉంటుంది. దేశభక్తి ఉండటవెం అంటే దైవభక్తి ఉండటమే అన్న సందేశం ఉంటుంది..

జాతీయోద్యమ కాలంలో విస్తృత రీతిలో గేయసాహిత్యం వచ్చింది. ఈ గేయాలు ప్రజల్లో విస్తృతంగా వ్యాపించినాయి. ఇది ఆనాటి గేయ కవుల సంస్కరణాభిలాషను వ్యక్తం చేసే గీతం ' తొలిదశలో జాతీయోద్యమ గీతాలు -సంఘసంస్కరణ కవిత్వం. వేర్వేరు పాయల్లో పయనించాయి. అనంతరం ఇవి రెండూ విలీనమయ్యాయి. మన విద్యలు, కళలు, ధార్మికత, వీరత్వం మళ్లీ పునురుజ్జీ వింప చెయ్యాలని సందేశమిస్తూ అనేకానేక కవితలు వెలువడ్డాయి.

జాతీయోద్యమంలో సహాయనిరాకరణం, మద్యపాన - నిషేధం, హరిజనోద్ధరణ, క్విట్ ఇండియా, ఉప్పుసత్యాగ్రహం వంటి ఘట్టాలు చిరస్కరణీయాలు. ఇవి పూరావ్యసోపానాలు. ఈ వీరోచిత సన్నివేశాలకు, ఇతర సంఘటనలకు స్పందిస్తూ తెలుగు కవులు కవిత్వం వెలువరించి హితబోధ చేశారు. ప్రజలను కదన వీరులుగా చేశారు. కవన రంగం. కదనరంగం ఒకటేనని రుజువుచేశారు. కత్తి కన్న కలం మిన్న అవి చాటి చెప్పారు.

రాయప్రోలు సుబ్బారావు

రాయప్రోలు జీవితం:-

రాయప్రోలు సుబ్బారావు బాపట్ల తాలూకా గార్లపాడులో 13-3- 1872 న జన్మించారు. మేనమామ అయిన అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి దగ్గర సంస్కృతాంధ్రాలు నేర్చుకొన్నారు.

చదువు కోసం రాజమండ్రి వెళ్ళినపుడు చిలుకూరి వీరభద్రరావు, అత్తిలి సూర్యనారాయణ వంటివారి సహకారం లభించింది. గుంటూరు, కాకినాడ, హైదరాబాదులలో విద్యనభ్యసించి, శాంతినికేతనంలో గురుకుల వాసం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంధ్రశాఖకి ఆచార్యులై, కళాశాల అధ్యక్షులై, ఆంధ్ర సాహిత్య అకాడమీ. కార్యవర్గ సభ్యులై తన - కవితా పరిమళాలను గుబాళింపజేసినవారు రాయప్రోలు సుబ్బారావు. ఎందరో కవుల్ని, విమర్శకుల్ని తయారుచేసి 'ఆచార్యదేవోభవ' అనిపించుకున్న ధన్యజీవులు. సుదీర్ఘమైన ఆదర్శవంతమైన జీవితం గడిపిన రాయప్రోటవారు 1984. జూన్ 30న స్వర్గస్థులయ్యారు.

<u>రాయప్రోలు రచనలు:</u> రాయప్రోలు వారి రచనల్ని పల్లా దుర్గయ్యగారు మూడు విధాలుగా విభజించారు:- 2) స్వతంత్ర కావ్యాలు లక్షణకావ్యాలు లేదా 1) అనువాదాలులఘుకథాకావ్యాలు, ఖండకావ్యాలు. లలిత అనుపతి అనువాద లఘుకథా కావ్యాలు . మధుకలశం, ఉమరుఖయ్యాం. పారసీక రుబాయీలకి అనువాదం కాగా సంస్కృతం నుండి భజగోవిందం, సౌందర్యల హరి ఆంధ్రీకరించారు. వాల్మీకి రామాయణం సుందకాండను గేయరూపంగా తెనిగించారు ..

తృణకంకణం, కష్టకమల, స్నేహలత, స్వప్నకుమారం,రాయప్రోలు వారికి భావకవితా ఆచార్యునిగా కీర్తి తెచ్చి పెట్టే కావ్యాలు. ఆంధ్రావళి, జడకుచ్చులు, వనమాల, మంజరి ఖండ కావ్యాలు. రమ్యాలోకం, మాధురి దర్శనం అనేవి కవిత్వం. గురించి, ర సాలంకారాదులు గురించి పద్యాలలో వివరించబడిన లక్షణ గ్రంథాలు. రూప నవనీతం అనే గ్రంధం ఒక స్త్రీ మనస్తత్వాన్ని ప్రతిపాదించే తత్త్వప్రతిపాదన గ్రంథం.

'లలిత' అనే కావ్యం 1909లో గోల్డ్ స్మిత్ రచించిన Henil ఆధారంగా రాయబడింది. చె కొవ్వెన్నిసను వ్రాసిన 'డోరా' కావ్యాన్ని ఆంధ్రీకరించి 1710లో ""అనుమతి" కావ్యాన్ని ప్రకటించారు.

<u>జన్మభూమి" – గేయం:</u>

ఏ దేశమేగినా ఎందు కాలిడినా

ఏ పీఠ మెక్కినా, ఎవ్వరేవునిన

పొగడరా నీ తల్లి భూమి భారతిని

నిలపరా నీ జాతి నిండు గౌరవము.

ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగ బలమో

జనియించినాడు ఏ స్వర్గ ఖండమున

ఏ మంచి పూవులన్ ప్రేమించినావో

నిను మోసి నా తల్లి కనక గర్భమున.

లేదురా ఇటువంటి భూదేవి యెందు

లేరురా మనవంటి పౌరులింకెంద

సూర్యుని వెలుతురుల్ సోకునందాక

బీడుల జెండాలు ఆడునందాక

అందాల ఈ అనంత భూతలని.

మన భూమివంటి చల్లని తల్లి లేదు.

పాడరా నీ తెల్లు బాలగేతములు

పాడరా నీ వీరు భావ భారతము

తమ తపస్సులు ఋషుల్ ధారవోయంగ

శౌర్యహారము రాజచంద్రులర్పింప

భావము కవి ప్రభువు లల్లింగ

రాగ దుగ్ధము భక్త రత్నముల్ పదుక

దిక్కుల దన్ను తేజమ్ము, వెలుగ

రాళ్ళు తేనియలూరు రాగాలు సొగ

ముగించు మగతనం బెగయు

సౌందర్యమెగబోయు సాహిత్యమలర

వెలిగినదీ దివ్య విశ్వంబు పత్ర

దీపించె నీ పుణ్యదేశంబు పత్ర

పొలముల రత్నాలు మొలచెరా యిచట

వార్ధాలో ముత్యాలు పండెరా యిచట

పృధివి దివ్యౌషధుల పిడికెరా మనకు

కానల కస్తూరి కాచెరా మనకు

అవమానమేలరా? అనుమానమేలరా ?

భారతీయుడనంచు భక్తితో పాడరా.

రాయప్రోలు వారి పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే గేయం ఇది. గత వైభవాన్ని స్మరణకి తెస్తూ

""అవమానమేలరా, అనుహన వేల

భారతీయుడనంచు భక్తితో పాడి"

అని ఎలుగెత్తి చాటిన జాతీయకవి రాయప్రోలు, పూర్వపుణ్యం, వల్ల, యోగబలం వల్ల ఈ స్వర్గఖండంలో జన్మించావని సందేశమిచ్చారు.

యూనిట్ -4 : అభ్యుదయోద్యమ సాహిత్యం

4.1. భారతదేశం - మార్క్సిజం పరిచయం:

మార్క్సిజానికి గతి తార్కిక భౌతికవాదం (ialect meterialism) ఆధారం హెగెల్ అనే జర్మన్ తత్త్వవేత్త గతితార్కిక సిద్ధాంతానికి పునాది వేశాడ. "శాస్త్రీయ దృక్పథంతో ప్రపంచంలోని ప్రతి వస్తువు మార్పు చెందుతుందనీ, పరస్పర సంబంధం లేని ప్రాణాలు, పదార్థాలు, సంఘటనలు లేవనీ, అనవరత పరిణామ శీలకమైన ప్రపంచానికి మూలం భావం అన్నది హెగెల్ సిద్ధాంతసారంగా నారాయణ రెడ్డి వివరించారు. మార్కులు, ఎంగెల్సులు హెగెల్ లోని భావవాద ధోరణులు కాదని, అతని గతితార్కిక పద్ధతినే స్వీకరించి "గతితార్కిక భౌతికవాదం" ప్రతిపాదించాలి. దీన్నే మార్క్సిజం అంటారు. హెగెల్ అభిప్రాయంలో మనో భావమే వాస్తవు జగత్తు. కాని మార్క్స అభిప్రాయంలో వాస్తవ జగత్తు యొక్క ప్రతిబింబమే మనోభావం. అది ఆలోచనల రూపంలో బహిర్గతం అవుతుందంటాడు. "భౌతిక శక్తుల ప్రభావం మన ఆలోచనల పై ప్రసరించి పక్కుట నే మనము ప్రపంచము మార్పులకు ప్రయత్నించును. ప్రపంచము పదార్థ నిర్మితమ మానవును స్వస్తావయవములు, పదార్థ నిర్మితములే. ఆత్మయన్నది లేదు.. 'మెదడు' కీలకమైనది. దానిని నడిపించునవి ప్రకృతి శక్తులే కాని దైవక శక్తులు కావు. మానవని జీవితము దాని ద్వంద్వ శక్తుల సంఘర్షణ ఫలితముగా రూపు దిద్దుకొనుచుండవు" అని మార్క్సిజాన్ని పినారె వివరించారు. మార్క్స గతితార్కిక భౌతికవాదం అన్వయ క్రమాన్ని ఈ విధంగా వివరించాది..

1) పరస్పర విరుద్ధ శక్తుల మధ్య సంఘర్షణ

2) విరోధ వైరుధ్య సూత్రం (Negation of the Ngation)

3) రూపాంతర పరిగ్రహణం.

ఆర్థికశక్తులే చరిత్ర గతిని నిర్ణయిస్తారుని మార్క్స చెప్పాడు చెబు. సాంఘిక సంబంధాలను ఉత్పత్తి విధానం నిర్ణయిస్తుంది. ఉత్పత్తి విధానాన్ని బట్టి ఆర్థిక పరిస్థితులు, ఆర్థిక పరిస్థితుల బట్టి సమాజ సంబంధాలూ మారుతూ వుంటాయి. మార్పు రెండు ప్రధాన వర్గాలను పేర్కొని ఆ వర్గ సంఘర్షణ (class struggles వల్ల నూతన వ్యవస్థ ఏర్పడుతుందన్నాడు.

భూస్వామ్య వ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థల్ని మార్క్సిజం నిరపస్తుంది. మార్క్సిజం మరొక ప్రతిపాదన : "Men make their own history, but they do not make it just as hey please; they do not make it under circumstances chosen by themselves, but under arcumstances directly encountered, gives andtransmitted from the past (Koul Marks- Capatal).

కమ్యూనిష్టు పార్టీకి మార్క్సిజం ఒక ప్రధాన భూమిక అయింది. అభ్యుదయ సాహిత్యోద్యమానికి మార్క్సిజం పునాది అయింది. మార్క్సిస్టు అయినవాడే అభ్యుదయ వాద అనికూడా అన్నారు. సామ్యవాద సమాజం ఆశించటమే. మార్క్సిజమని నమ్ముతున్నారు. శ్రీశ్రీ 'మహాప్రస్థానం' లో- మార్క్సిజం బాగా కనబడుతుంది. మానవజాతి చరిత సమస్తం వర్గ సంఘర్షణ ఫలితమే అన్న మార్కె శ్రీశ్రీ రచించిన " ఆలోచన, మహాప్రస్థానం. దేశచరిత్రలు" అనే గేయంలో ప్రతిబింబిస్తుంది. 'ప్రతిజ్ఞ' అనే గేయంలో శ్రామిక వర్గ చైతన్యం ప్రకటించాడు. శ్రమశక్తికి విలువ కట్టాలని, పరితపించాడ

సామ్యవాద సమాజకాంక్ష కనబడుతుంది. దాశరధి, అనిపెట్టి, కుందుర్తి, సోమసుందర్, రెంటాల, మొదలైనవారు కవిత్వంలో మార్క్సిజాన్ని ప్రదర్శించారు. మహీధర రామమోహన్ రావు వంటివారు నవలల్లో ప్రవేశపెట్టారు.

4.2 - అభ్యుదయ సాహిత్యోద్యమ నేపథ్యం – పరిచయం:

19వ శతాబ్దాంతానికి తెలుగు సాహిత్యంలో పురాణ, ప్రబంధ యుగాలు అంతరించసాగాయి.కందుకూరి వీరేశలింగం | సంతులుగారి 'సంఘసంస్కరణోద్యమం' తెలుగునాడు భావ విప్లవానికి పునాదులు వేసింది.

20 వ శతాబ్దారంభంలో గడుగు 'భాషా సంస్కరణోద్ధను గుర 'సాహిత్య సంస్కరణోద్యమం' తెలుగు సాహిత్య స్వరూపు స్వభావాలను సమూలంగా మార్చివేయడం ప్రారంభమయింది. విద్యాలయాలు, విశ్వవిద్యాలయాల స్థాపనతో విద్య అన్ని వర్ణాలక వర్గాలకు అందుబాటులోకి వచ్చింది. ఆంగ్ల విద్యావ్యాప్త వల్ల కేవలం ఆంగ్ల సాహిత్యంతో మాత్రమే కాదు. ఇతర పాశ్చాత్య దేశాల సాహిత్య ప్రక్రియలతో, ధోరణులతో తెలుగు ప్రజలకు పరిచయం ఏర్పడింది. పత్రికలు, ప్రచురణ సంస్థల ఏర్పాటుతో తెలుగు సాహిత్యం కొత్తదారులు వెదుక్కోవడం ప్రారంభమయింది. ఇన్ని పరిణామాల మూలంగా. క్రమంగా ప్రబంధ క్షీణ ధోరణులపై తిరుగుబాటు మొదలైంది.

అభ్యుదయ సాహిత్య నేపథ్యం:-

1917 నాటి రష్యన్ అక్టోబర్ సోషలిస్టు విప్లవం నెల కొల్పిన శ్రామిక వర్గ సమసమాజ నిర్మాణం ప్రపంచ వ్యాప్తంగా -కవులనూ, కళాకారులనూ ప్రభావితం చేసింది. ఒక కొత సామాజిక నమూనాను రచయితలకు ఆదర్శంగా నిలిచింది. ఫలితాలు 1919లో ముగిసిన మొదటి ప్రపంచ యుద్ధ తీవ్ర ఆర్థిక సంక్షోభాలనూ, సాంస్కృతిక సంక్షోభాల ప్రమాదాలనూ మానవాళికి సూచించాయి ..

ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన 1930 దశకం ము' 'ఆకలి దశాబ్దు 'గా గుర్తింపు పొందింది. ఆర్థిక సంక్షోభాన్ని రుచి చూపింది. 1934 నాటికి జర్మనిలో హిట్లర్ నియంతృత్వం జాతీయ దురహంకారపు నీలి నీడల్ని ప్రసరింప సాగింది. సంస్కృతి పరిరక్షణకోసం 1935 ప్రథమార్ధంలో పారిస్ అంతర్జాతీయ రచయితల సరస్సు జరిగింది. 1936 రాజన్ ఏప్రిల్ 9,10 తేదీల్లో లక్నోలో మున్షీ ప్రేంచంద్.

అధ్యక్షతన అఖిల భారత అభ్యుదయ రచయితల ప్రథమ మహా సభలు ' జరిగాయి. 1936 నాటి స్పెయిన్ అంతర్యుద్ధంతో వివిధ దేశాల కవులూ, కళాకారులూ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. 1936 సెప్టెంబర్లో పైజపూర్లో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభల సందర్భంగా 'రచయితల ఇష్టాగోష్టి సమావేశం' సరోజినీనాయుడు అధ్యక్షతన జరిగింది. జాతీయోద్యమంలో క్రమంగా అతివాద భావాలు గల యువకుల క్రియాశీల ప్రమేయం పెరగసాగింది .

ఇన్ని పరిణామాల నేపథ్యంలో 'అభ్యదయ రచయితలు సంఘం 1936 లో ఏర్పడింది.. ఈ సంస్థ సభ్యులైన కవలు సృష్టించిన కవిత్వం 'అభ్యుదయ కవిత్వం 'గా ప్రచారమయింది.

భారత అభ్యుదయ రచయితల సంఘం ప్రణాళిక 'భారతదేశంలో మౌలికమైన మార్పులు వస్తున్నాయి. మార్పులేని భావాల మీద, పాత నమ్మకాల మీద, పూర్వ సామాజిక రాజకీయ వ్యవస్థల

మీద జనం తిరగబడుతున్నారు .ప్రస్తుత ఘర్షణలు, గందరగోళల్లోంచి నవసమాజం ఉద్భవిస్తోంది. శిధిల జీర్ణ జీవచ్ఛవ తిరోగామి కాయకల్ప చికిత్సకోసం ఆయత్త మవుతోంది.

నేడు భారతీయ జన జీవ నంలో వస్తున్న మార్పులను చిత్రించడం. రచయితల కర్తవ్యం. దేశాభ్యుదయానికి తోడ్పడం వారి బాధ్యత పూర్వ సంస్కృతి విచ్ఛిన్నం అయిన తరవాత పుట్టిన సాహిత్యంలో జీవిత వాస్తవాలకు భీతల్లే భ్రష్టనష్టవైఖరి ప్రబలింది. వాస్తవాల నుంచి వైదొలిగి ఆధ్యాత్మిక ఆదర్శవాదాల్లో తలదాచుకోవడాకి యత్నిస్తోంది ప్పలితంగా కఠిన రూపవాదం, వక్రభావజాలం. పడుతోంది. మన సాహిత్యంలో మార్మికతనూ, భక్తి పారవశ్యాన్ని పరికించండి. ప్రచ్ఛన్న కామవాంఛను గమనించండి. హేమ విరుద్ధం భావావేశాల్ని చూడండి గత రెండు శతాబ్దాలుగా పుట్టుకొస్తూన్న సాహిత్యం ఇలాంటిదే. చరిత్రలో నిజంగా ఇది విషాదయుగం. ఒక మాల భూస్వామ్య పూడల్ వ్యవస్థ శిథిలమవుతూ ఉంటే మరోవల నుంచి దుర్భర దారిద్ర్యం పెరుగుతూ వచ్చింది. భారతీయులందరికీ అదొక దుర్దశ'

మన సాహిత్యమూ కళలూ ఇంతవరకు యాదక పండిత శ్రేష్ఠ వర్గాల చేతుల్లో పడి నలుగుతూ వచ్చాయి.

వాటిని ఉద్ధరించి, ప్రజలకు సన్నిహితం చేసి, జీవిత వాస్తవాయ చిత్రించే సాధనాలుగా భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా పలిచడు మన సంఘ ఆశయం.

భారత నాగరికతలోని ఉత్తమ సంప్రదాయాలకు వారసులం వున్న కనుక దేశంలోని తిరోగామి రాజకీయ ఆర్థిక సాంస్కృతిక అంశాలన్ని... -టినీ నిర్దాక్షణ్యంగా విమర్శించాలి. మనదేశ నవజీవన సాధనకు తోడ్పడేయటం అనువుగా దేశ విదేశ వనరులను కూడదీసుకుని సవిమర్శక సృజనాత్మక వ్యవసాయం చేయాలి. ఈనాడు ప్రధానంగా ఉన్న ఆకలి, దరిద్రం, సాంఘిక అసమానతలు, రాజకీయ. పరాధీనత లాంటి సమస్యల మీద మనం కొత్త రచనలు చేయాలి. అప్పుడే మనం సమాజ సమస్యలను అవగతం చేసుకుని కార్యాచరణకు దిగగలుగుతాము.

ఈ' ఆశయం సాధన కోసం కింది తీర్మానాలు చేస్తున్నాం..

1) భారతదేశంలోని ప్రతిభాషా ప్రాంతానికి మన రచయితల సంఘాల నిర్మాణం, 'పత్రికలం, కరపత్రాల ప్రచురణ, మహాసభల నిర్వహణ ద్వారా ఈ సంఘాల మధ్య సమన్వయం.

2) మన సంఘ ఆశయాలతో వైరుధ్యంలేని ఇతర సాహిత్య సంఘాలతో సహకారం.

3) సాంస్కృతిక తిరోగమనాన్ని ఎదుర్కోవడం కోసం ఉదాత్త శిల్పం గల అభ్యుదయ సాహిత్య అనువాదం. తద్వారా భారత స్వాతంత్ర్య సామాజిక పునరుజ్జీవాలకు తోడ్పాటి.

4) ఉన్నడ భాష (హిందుస్తానీ, ఉమ్మడి తిపి (ఇండోరోమాన్) వ్యాప్తి కోసం కృషి.

5) రచయితల ప్రయోజనాల రక్షణ, వారి కృతుల ప్రచురణకు సహాయం.

6) భావ ప్రకటన, అభిప్రాయ ప్రకటనల స్వేచ్ఛకోసం పోరాటం : ఈ ప్రధాళిక మీద సంతకాలు చేసినవారు : డా|| ముల్కరాజు ఆనంద్, డా. కె.ఎస్. భట్ ఎం.డి. దాసరి, సయ్యద్ పూర్ణా॥జిస. ఘోష్, డా॥ ఎస్. సినా ఎం.డి. తానీర్, జహేర్.

4.3. అభ్యుదయోద్యమ కవిత్వం - శ్రీశ్రీ. మహాప్రస్థానం

'అభ్యుదయోద్యమ కవిత్వం':

'అభ్యుదయం' అనే మాటకు మంగళం, శుభ్రం అనే వైఘంటికార్థాలు ఉన్నప్పటికీ ఆధునిక సందర్భంలో 'ప్రోగ్రెస్' అన్న ఆంగ్ల పదానికి సమానార్థకంగా అభ్యుదయం' అన్న పదాన్ని వాడుతున్నాం. పురోగమనం, ప్రగతిశీలమనే స్థూలార్థాన్ని గ్రహిస్తున్నాం. తెలుగు సాహిత్యంలో సామాజిక చైతన్యం, శ్రామికజన పక్షపాతం, వాస్తవికత, పీడితజనపక్షం, సమసమాజ నిర్మాణం మొదలైన అంశాలను అభ్యుదయ కవిత్వం ప్రవేశపెట్టింది.

ఊహాలోకాల్లో విహరిస్తున్న ఆధునిక కవిత్వాన్ని భూమార్గం పట్టించింది. సామాన్య మానవుణ్ణి సాహిత్యానికి మకుటధారు చేసిందే అభ్యుదయ కవిత్వం, శిష్ట్లా, పఠాభి, పురిపండా, అబ్బూరి, శ్రీశ్రీ రోణంకి, నారాయణబాబు, ఆరుద్ర, దాశరథి, కాళోజీ మొదలైన కవులు తమ తమ పద్ధతుల్లో కాల్పనిక కవిత్వం పై తిరుగుబాటు చేశారు. కవిత్వంలో అతి నవ్య ప్రయోగాలు చేశారు .

శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది. లేనేలేదని ప్రకటించిన అభ్యుదయ కవిత్వం, కార్మిక లోక కళ్యాణానికి, శ్రామికలోకి సౌభాగ్యానికి సాధనంగా సహస్రవృత్తుల నిలిచింది. కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం, జాలరి పగ్గం, సాలెల మగ్గం, కొడవలి, గొడ్డలి, రంపం, నాగలి, సమస్త చిహ్నాలనూ అభ్యుదయ కవిత్వం తన భావంగా, భాగ్యంగా, ప్రాణంగా, ప్రణవంగా స్వీకరించింది.

అభ్యుదయ ఉద్యమానికి 'మార్క్సిజం' పునాది . జమిందారీ వ్యతిరేక పోరాటంలో, తెలంగాణా ఉద్యమంలో కమ్యూనిస్టులు పాల్గొనటం వల్ల యువకులు ఉత్తేజం పొందారు. సోషలిస్టు భావాలు వ్యాప్తి చెందాయి. 1933-34 లోనే అభ్యుదయ కవిత్వం తెలుగునాట మొదలైంది. భారత అభ్యుదయ రచయితల మహాసభలో "నా దృష్టిలో జీవితాని విమర్శించేది సాహిత్యం: ఏ రూపమైనా కావచ్చు . జీవితాన్ని తప్పనిసరిగా వ్యాఖ్యానించాలి. భాష్యం చెప్పాలి - రచయితలు దళితులు, పీడితుల పక్షం వహిస్తారు. అని ప్రకటించారు.

శ్రీశ్రీ పరిచయం:

20వ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి. శీతా (ఏప్రిల్ 30, 1910 - జూన్ 15, 1993) శ్రీరంగం శ్రీనివాసరావు శ్రీశ్రీగా ప్రసిద్ధుడయ్యాడు. విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వాడిగా, . అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా అతను ప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది, నాస్తికుడు మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందాడు. మహాప్రస్థానం అతను రచించిన కావ్యాల్లో ప్రసిద్ధమైనది.

జననం : ఏప్రిల్ 30, 1910, విశాఖపట్నం.

మరణం : జూన్ 15. 1983, మద్రాసు .

మరణకారణము :- క్యాన్సరు వ్యాధి.

ఇతర పేర్లు : శ్రీశ్రీ

వృత్తి: సినిమా పాటల రచయిత

ప్రసిద్ధి : విప్లవ కవి

భార్య :వెంకట రమణమ్మ, సుభద్రమ్మ (సరోజు)

పిల్లలు : ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె తల్లి అప్పలకొండ

తండ్రి : శ్రీరంగం వెంకటరమణయ్య.

శ్రీశ్రీ రచనలు:

తొలి రచన ప్రభవ. అటు తర్వాత మహాప్రస్థానం (1950) వెలువడింది. అనంతరం శ్రీశ్రీ అభ్యుదయవాదాన్ని దాటి అధివాసవికతలోకి ప్రవేశించారు. ఖడ్గసృష్టిని రచించారు. వైపు పయనించి అక్కడి నుండి కార్టూన్ కవిశ్వం. "సిల "(సిరిసిరిమువ్వ, ద్రౌపక్రీడలు, అమరిక్కులు) రచించారు. తన జీవన చరమాంకంలో విప్లవ దోర వైపు ఆకర్షితులయ్యారు. "మరో ప్రస్తానం" రచించారు. ఆయన చివరిదశలో రచించిన గీతాల్లో 'భూమ్యాకాశాలు' ఎంతో విశిష్టమైనదని అంటారు. "మన గురజాడ" వంటి రచనలు ద్వారా రీతిలోని విలక్షణ విమర్శకుదు అర్థమవుతాడు ..

"చరమరాతి" "చైనా యానం" అనేది మాతా సాహిత్య రచన - తన స్వీయ చరితను. "అనంతం" గా రచించాడు. శ్రీశ్రీ పత్రికలలో ఇచ్చిన (ప్రశ్నలు- జవాబులు' (ప్ర-ఓ' పేరుతో అచ్చయ్యాయి. అనువాద కథలు, నవలలు ఉన్నాయి. విరసంచారం "వారం వారం", శ్రీశ్రీ వ్యాసాలు, "వ్యాలు - రివ్యూలు ప్రచురించారు. ఏమైనా శ్రీశ్రీ అంటే మహా ప్రస్థానమే.

ముగింపు: "మానవుడే నా సందేశం, మనుష్యుడే నా సంగీతం " అని ఎలుగెత్తి చాటిన మహాకవి శ్రీశ్రీ. 1931 లో బి.ఏ. పూర్తి చేసిన శ్రీశ్రీ - ఏ.వి. యన్. కాలేజీలో డిమాన్ స్టేటరుగా మద్రాసు ఆంధ్రప్రభలోలేబరేటరీ అస్టంటగా వివిధ ఉద్యోగాలు చేసినా, తన సొంత భావాల కారణంగా దేనిలోనూ ఇమడలేక సనీరంగంలో స్థిరపడ్డారు.

ఆయన సాహితీ తపస్సుకు గుర్తింపుగా 'ఖడ్గసృష్టి' కావ్యానికి 1966లో సోవియట్ భూమి నెహ్రూ అవార్డు, 1973లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 1979లో శ్రీ రాజా లక్ష్మి ఫౌండేషన్ వారి మొదటి అవార్డు అందుకున్నారు.

తెలుగు కవిత్వాన్ని ఖండించి, దీవించి, ఊగించి, శాపించి, రక్షించిన మహాకవి శ్రీశ్రీ 1983 జూన్ (కన మహా ప్రస్థానమొందారు. శ్రీశ్రీ ప్రజాకవి. అంతర్జాతీయ కవి అభ్యుదయ సాహిత్య రధసారధి అనితర సాధ్యం అతని మార్గం.

శ్రీశ్రీ - మహా ప్రస్థానం:

"మరో ప్రపంచం

మరో ప్రపంచం

మరో ప్రపంచం పిలిచింది

పదండి ముందుకు

పదండి త్రోసుకు

పోదాం, పోదాం పైపైకి

కదం తొక్కుతూ

పదం పాడుతూ

హృదంతరాళం గర్జిస్తూ

పదం పోదాం

వినపడలేదా

మరో ప్రపంచపు జలపాతం "

అని ప్రారంభమైన మహా ప్రస్థాన గేయం ఒక సమర గీతలా నడిచింది. ఇదొక వీరగానం, మహాప్రస్థానం అంటే గొప్ప ప్రయాణం. ఈ దోపిడి వ్యవస్థ నుంచి, ఈ పీడిత సమాజం నుంచి సామ్యవాద వ్యవస్థకి, సమసమాజ వ్యవస్థకి పయనించటమే మహాప్రస్థానం. అభ్యుదత పధం వైపు ప్రస్థానం సాగించాలన్నది శ్రీశ్రీ ప్రబోధం అప్పటికి రష్యాలో సామ్యవాద వ్యవస్థ అనే 'మరో 'ప్రపంచం' ఏర్పడింది కూడా.

"కథం ద్రొక్కుతూ పదం పాడుతూ హృదంతరాత గరిస్తూ ప్రజలను ముందుకు నడవ వలసిందిగా చెప్పిన శ్రీశ్రీ మొదటి క్రియతో గుర్రాల వరి ఉత్సాహంతో పరుగు తీయవలసిందనీ, రెండవ క్రియతో యాంత్రికంగా కాక ఆవేశ పూరితంగా సమిష్టిగా కదలవలసిందనీ, మూడవ క్రియతో గుర్రాల వలె ఉత్సాహంతో పరుగు సింహాలవలె గర్జిస్తూ పీడకవర్గం మీద విరుచుకు పడవలసిందనీ సూచించాడు. నిత్య ప్రవాహశీలమూ, స్వచ్ఛందమూ ధ్వని బంధురమా శక్తిమంతమూ అయిన జలపాతాన్ని జనచైతన్యానికి ప్రతీకగా తీసుకున్నాడు.

బాటసారి, భిక్షు వర్షయస్, ఉన్నాది, సంధ్యా సమస్యలు, శైశవగీతి, మానవుడా, మిథ్యావాది అనే ఖండికలలో వస్తు నవ్యత కనిపిస్తుంది. ఇనుప తెరల వెనుక నలిగిపోతున్న జీవిత సత్యాల్ని శ్రీశ్రీ కవితా వస్తువులుగా గ్రహించడం గొప్ప విప్లవం. భిక్షు వరేయసి " లో

దారి పక్క చెట్టు క్రింద,

ఆరిన కుంపటి విధాన

కూర్చున్నది ముసల్డకి తె

మూలుగుతూ, ముసురుతున్న

ఈగలతో వేగలేక

ముగ్గు బుట్ట వంటి తలా

కాంతిలేని గాజు కళ్ళు,

గాజు కన్నులు గల ముసలిది, కుక్క, ఎంగిలాకు కవితా వస్తువులు, విద్యార్థి, ఉద్యోగి, పేదవాడు 'సంధ్యా సమస్యల లో కనిపిస్తారు. వేదాంతుల్ని, కర్మవాదుల్ని అధిక్షేపిస్తూ "మధ్యవాది రచించాడు. నూతన సృష్టిని, తిరుగుబాటును కొత్త వస్తువులతో ధ్వనింపజేయడం శ్రీశ్రీకే చెల్లింది.

"కుక్క పిల్లా, అగ్గిపుల్లా, సబ్బు బిళ్ళ

హీనంగా చూడకు దేన్న

కవితామయమేనోయ్ అన్నీ "

అంతేకాదు “కాదేదే కవిత కనర్వం అని కొత్త సిద్ధాంతం. ప్రతిపాదించాడు. కవిత్వమొక తీరని దాహంగా ఉండటమే అవసరమన్నాడు..

దేశ చరిత్రలు" అనే గేయం గతితార్కిక భౌతిక వాదానికి నిలువుటద్దం అన్నారు. యుద్ధాలు, విజయాలు, రాజ్యకాంక్షలు. ఇదే చరిత్ర అని చరిత్రకారులు, సంప్రదాయ వాదులు నమ్మింపజేశారు. వాటిని నిరసిస్తూ అంటాడు శ్రీశ్రీ

" ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం

వరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్యం"

రాజ్య విస్తరణ కాంక్ష, స్వార్థం గల రాజుల చరిత్ర చరిత్ర కాదు. దానివల్ల జాతి గౌరవం, ప్రతిష్ట కలగవు అని మార్క్సిజం చెప్తుంది.

“ఏ యుద్ధం ఎందుకు జరిగెనో

ఏ రాజ్యం ఎన్నాళ్ళుందో

తారేఖులు దస్తావేజులు

ఇవి కావోయ్ చరిత్రకరం "

అని శ్రీశ్రీ మార్క్సిస్టు దృక్పథాన్ని కవితీ్వకరించాడు. చరిత్ర అంటే ఏమిటి? ఏ ప్రశ్నలు వెయ్యాలి? - శ్రీశ్రీ చెప్పాడు.

"నైలు నదీ నాగరికతలో, సామాన్యుని జీవనమెట్టిది?

తాజ మహలు నిర్మాణానికి రాళ్ళొత్తిన కూలీలెవ్వరు?

ప్రభువెక్కిన పల్లకి కాదోయ్, అది మోసిన బోయీలెవ్వరు?"

వీటికి సమాధానమే చరిత్ర అవుతుంది. చరిత్రలోకి ఎక్కిన రాజులంతా నరహంతకులే! ప్రజల్ని కాల్చుకు తిన్నవారే ! దరిద్రుల, సామాన్యుల శవాలమీద సింహాసనం అధిష్ఠించిన వారే! అని విప్లవశంఖం ఊదినవాడు. మహాకవి శ్రీశ్రీ. ఇంతకీ కవిత్వం అంటే ఏమిటో తెలుసా? కవిత్వానికి

అర్థం మారిపోయింది అని ఇశ్రీ మేలుకొలుపు పొడుతున్నాయి వినండి.

“ కదిలేదీ కదిలించేదే

మారేదీ మార్పించేదే

పాడేదీ పాడించేదీ

పెమనిద్దర వదిలించేదే

మునుముందుకు సాగించేదే.

పరిపూర్ణపు ఎందుకిచ్చేరీ "

'అదే కవిత్వమంటే ' అని శ్రీశ్రీ గొప్ప నిర్వచనం ఇచ్చాడు.

అభ్యుదయ కవిత్వానికి అవశ్యకమైన వస్తువుకీ, ప్రజాకవితకో మార్క్సిజానికే స్థూల రేఖల్ని అగ్ని రేఖలుగా చూపించడమూ, అనేక విచిత్ర మానసికావస్థల్ని స్వచ్ఛ అనుభూతి రూపంగా చెప్పడమూ (జయభేరి, సాహస, గంటలు, ఒక రాత్రి, 'కవితా! ఓ కవితా! మొ||వి) పదాలనిండా కాల్పనిక 'సౌందర్యాన్ని విలయాల్లోని ప్రయోగాత్మకతనీ నింపడమూ, ప్రాచ్య, పాశ్చాత్య కవితా శిల్పాలెన్నో అడుగడుగునా కనిపించడమూ, అధునాతనాంధ్ర సాహిత్యదో మహాప్రస్థానం యొక్క విశిష్టత.

శ్రీశ్రీ మహాప్రస్థానం, అన్నివర్గాల వాళ్ళకే ప్రాచీన సంస్కారం కలవాళ్ళకీ, నవ్యత కోరేవాళ్ళకి, అభ్యుదయ పైన వివరించబడను వాదులకీ, మార్క్సిస్టులకీ, అందరికీ నచ్చడానికి కారణాలు . శ్రీశ్రీ కాలం ఒక యుగ సంధి. దానికి తగిన వ్యక్తిగా అప్పుడ శ్రీశ్రీ వికసించాడు. కవిత్వం ఎన్నో కొత్త మలుపులు పొంది పురోగమించింది. ఏమైనా శ్రీశ్రీకి ఆంధ్ర సాహిత్య చరిత్రలో అభ్యుదయ ఆధునిక వస్తు నిర్మాణంలో "నాదబ్రహ్మ"గా విశిష్టస్థానం వుంటుంది.

4. 4. అభ్యుదయోద్యమ కథానిక - కాళీపట్నం రామారావు- చవు

అభ్యుదయోద్యమ కథానిక :

తెలుగు తెలుగునాట అభ్యుదయ ఉద్యమానికి మార్క్సిజమే పునాది. భారతదేశంలో మౌలికమైన మార్పులు వస్తున్నాయి. మార్పులేని భావాల మీద, పాత నమ్మకాల మీద, పూర్వ సామాజిక రాజకీయ వ్యవస్థల మీద జనం తిరగబడుతున్నారు. ప్రస్తుత ఘర్షణలు, గందరగోళాల్లోంచి నవసమాజం ఉద్భవిస్తోది శిథిల జీర్ణ జీవచ్ఛవ తిరోగామి తత్వం కాయకల్ప చికిత్సకోసం ఆయత్తమవుతుంది. నవల, కవిత్వాలతో పోల్చినప్పుడు అభ్యుదయాంశంతో వెలువడిన కథల సంఖ్య కొంత తక్కువగానే కనిపిస్తుంది. అయితే కథ ఒక శక్తివంతమైన ప్రక్రియ: అందువల్ల కొన్ని చిన్న కథలు సైతం పెద్ద నవలల స్థాయి ప్రభావాన్ని చూపగలిగాయి.

కథానిక :

కథానిక అంటే చిన్న కథ. క్లుప్తత, సరళత, పాత్రలకు తగిన సంభాషణలు ఆకట్టుకునే కథనం కథాని ప్రత్యేకత కధానిక అంటే మళ్ళీ మళ్ళీ చదివాలనిపించి వచన ఖండ కావ్యం మానవతా విలువలు, మానవుని విజయాలు, వైఫల్యాలు, మానవ సంబంధాలలోనివిలక్షణతలు, వాస్తవిక జీవితంలోని సంఘటనలు, సంఘర్షణలు ఆధునిక కథానికలోని భాగాలు,

కాళీపట్నం రామారావు –పరిచయం:

కారా మాస్టారు గా ప్రసిద్ధి పొందిన కాశీపట్నం రామారావు సరళ భాషా రచయిత, కథకుడు, విమర్శకుడ

జననం - నవంబరు 9, 1924. శ్రీకాకుళం జిల్లా

నివాస ప్రంతం - శ్రీకాకుళం

వృత్తి ఉపాధ్యాయులు

ప్రసిద్ధి :

సరళ భాషా రచయిత, కథకుడు, విమర్శకుడు.

రచనలు-

యజ్ఞం (నవల), అభిమానాలు, రాగమయి, జీవధార, రుతుపవనాలు (కథా సంకలనం) కారాకథలు, కథకథనం, కథాయజ్ఞం..

పురస్కారాలు - బొమ్మిడాల కృష్ణమూర్తి ఫౌండేషన్ వారి స్ఫూర్తి -2015,

- ఎన్టీఆర్ జాతీయ పురస్కారం ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రాన

-కొండేపూడి శ్రీనివాసరావు సాహితీ సత్కారం.

ఇతర విశేషాలు:

ఈయన తెలుగు కథకు శాశ్వతత్వాన్ని చేకూర్చే దిశగా విశేషకృషి చేశాడు. 2008 జనవరి 1 లోకనాయక్ ఫౌండేషన్ వారు డా.వై. లక్ష్మీప్రసాద్ అద్భుర్భంలో విశాఖపట్నంలో కారా మాష్టారిని సన్మానించారు. తనకి వచ్చిన పురస్కారం అంతటినీ వెచ్చించి శ్రీకాకుళంలో ఫిబ్రవరి 27, 1997 సంవత్సరంలో కథానాలయన్ని స్థాపించారు. తెలుగులో రాయబడ్డ ప్రతి కథనీ ఈ గ్రంథాలయంలో భద్రపరచాలని స్థాపకుల ఆకాంక్ష

చావు – కథానిక:

ప్రధాన పాత్రలు:

1) సమృధి (అక్క)	మేస్త్రీ నాయుడు, నారయ్య
2) దాలి (చెల్లి)	దెబ్బ సూరమ్మ, చింతమ్మ, పోలమ్మ
3) పెంటిగాడు (తమ్ముడు)	నారెమ్మ, అంకెలు, కిన్నయ్య
4) ఎరుకయ్య, పావాలు (భార్య, భర్తలు)	- సూరయ్య, రాజయ్య
5) ముసలమ్మ (నాలు)	అప్పారావు, సీతయ్య,
6) కోటమ్మ (స్నేహితురాలు)	సుబ్బరాయుడు, పందిరి అప్పయ్య.
7) నీలమ్మ (స్నేహితురాలు)	

కథాంశం:

చావు కథ - కాళీపట్నం రామారావు (కారా):

నిరుపేద కుటుంబంలోని వారి జీవన విధానాలు, మూడ విశ్వాశాలు, ఆ కాలంలో ఎంత బలంగా మనసులో నాటుకు పోయాయి అని వారి మన కళ్ళముందు కన్పించే విధంగా "బావు కథ " ద్వారా మనకు తెలియజేశాడు. కాళీపట్నం రామారావు గారు.

కాళీపట్నం రామారావు కథలు - సామాజిక దృక్పథం ఉపోద్ఘాతం:-

తెలుగు కథల్లో సామాజిక వాస్తవికతకు సముచిత స్థానం కల్పించిన ఉత్తమ రచయితల్లో కాళీపట్నర రామారావు ముఖ్యులు. 5. రాగా ప్రసిద్ధుడైన కాశీపట్నం రామారావు గారు. తాను నమ్మిన మార్కెష్ట రాజకీయ సిద్ధాంతాల్లో తనకున్న నిబద్ధతను తన కథల ద్వారా చెప్పడానికి గట్టిగా ప్రయత్నించారు. సాదాసీదాగా నడిఏ తన కథల్లో, పాత్రల. స్వరూప స్వభావాలను, వారి పరిసరాలను చిత్రించడం ద్వారా వారి సమస్యలను ప్రస్తావించి వాటికి పరిష్కార మార్గాలను చూపడానికి ప్రయత్నించారు.

కాళీపట్నం రామారావు గారు శ్రీకాకుళం జిల్లా పొందూరు గ్రామంలో 1924 నవంబరు 9న భ్రవురాంబ, ఎర్రాజు. దంపతులకు జన్మించారు. వారి స్వస్థలం శ్రీకాకుళం జిల్లా మురపాక గ్రామం. బాల్యమంతా గ్రామీణ వాతావరణంలోనే. గడవడం, తండ్రి కరదీకపు లెక్కల్లో సాయపడడం చేశారు.

ఆనాటి గ్రామాల్లో భూములు చేతులు మారడం పంటలో మార్పులు రావడం, చెడిపోతున్న వారు కొందరైతే, బాగుపడత వారు కొంతమంది అవడం మొ||న విషయాల పట్ల రామారావు గారికి ఆసక్తి ఆలోచనలు రావడం మొదలైంది.ఉద్యోగరీత్యా విశాఖపట్నంలో స్థిరపడిన కథలు దాదాపు 30 దాకా ఉన్నాయి. కారా గారి

<u>కారా-రచనలు:</u>

తన తొలిదశ రచనల్లో (1946-50) రామారావ గారు తానెరిగిన గ్రామీణ జీవితాన్ని యధాతధంగా చిత్రించారు. అలాంటి కథల్లో 'అభిమానాలు, అభిశిస్తులు, అశిక్ష- అవిద్య, పలాయితుడు' అనే కథలు ముఖ్యమైనవి. ఈ సమయంలో విశాఖ పట్నంలో మార్కిస్టు భావజాలం పెరుగుతూ, రావిశాస్త్రి లాంటి బలమైన రచయిత చేతిలో గొప్పరచనలు వస్తున్నాయి. అంతవరకు ప్రపంచాన్ని నడుపుతున్నది కొన్ని సెంటిమెంట్లేనని అనుకున్న కాళీపట్నం రామారావు గారికి అసలు సంగతి అర్థం. కావడం మొదలైంది. ఆర్థిక వ్యవస్తే ఈ సమాజాన్ని, ప్రపంచాన్ని నడుపుతున్నదనే సంగతి అర్థమైంది. ఇది రావిశాస్త్ర గారితో స్నేహంగా మారి, ఎంతో చైతన్యానికి దారి తీసింది.

unit-1

భాష స్వరూప స్వభావాలు - నిర్వచనం - భాషావిర్భావం - వివిధ సిద్ధాంతాలు

పాఠ్యాంశ నిర్మాణ క్రమం

1.1 భాష

12 1.3 భాషా శాస్త్రం. స్వరూప స్వభావాలు

1.4 నిర్వచనం

1.5 జంతువులలో వార్తా ప్రసారం

1.6 మనిషి ఆలోచనలను బహిర్గతం చేసే ప్రక్రియ భాష

1.7 భాషా విధానం - లక్షణాలు

1.8 వివిధ సిద్ధాంతాలు

లక్ష్యం:- భాషా నిర్వచనాన్ని స్వరూపాలను భిన్న సిద్ధాంతాలను గురించి తెలుసుకుంటారు.

1.1 **భాష :**

భాషించేది భాష సంస్కృతంలో 'భాష్' అనే ధాతువుకు మాట్లాడటం అనే అర్థం ఉంది. మాట్లాడటం అనే మనోగత భావాల్ది కంఠధ్వనుల ద్వారా అభివ్యక్తం చేయడాన్ని భాష అనవచ్చు. ఆకలి, దాహం, ఉద్రేకం, కోపం, భయం వంటి చర్యల వల్ల మనిషి మెదడులో పుట్టే ఆలోచనల్ని బహిర్గతం చేసే ప్రక్రియే భాష

1.2 భాషాశాస్త్రం :

భాషను అభివర్ణించే శాస్త్రాన్ని భాషాశాస్త్రమంటారు. భాష సహజమైన వ్యవస్థ. అంటే కట్టుబాటు. ఇది స్థిరమైనది. పరిణామశీలం కలిగినటువంటి వ్యవహారంలో సజీవంగా ఉంటుంది. ఇలాంటి దీని స్వరూప స్వభావాలను ఎలాంటి పూర్వాభిప్రాయాల మీద ఆధారపడకుండా పరిశీలనే ప్రధానంగా నిర్ణయించే శాస్త్రం భాషాశాస్త్రం,

1.3 స్వరూప స్వభావాలు :

మానవుడికున్న అమూల్యమయిన శక్తి భాషను మాట్లాడగలగటం. భాష మాట్లాడలేని మానవుడు లేనట్లే భాష మాట్లాడగలిగిన మానవేతర ప్రాణి ఏదీ లేదు. మెదడులో గాని, ముఖ యంత్రంలో గాని లోపాలున్న కొద్ది మందికి తప్ప మిగిలిన మాలవులందరికీ మాట్లాడేశక్తి ఉంది. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాలని బహిర్గతం చెయ్యడానికి నోటి ద్వారా చేసే ధ్వనులే భాష మనకు తెలియని భాష ఒకరు వ్యవహరిస్తున్నప్పుడు మనం వినేవి ఆ వ్యక్తి నోటి ద్వారా చేసే రక రకాల ధ్వమలే. ఆ భాష తెలిసిన వారికి ఆ ధ్వముల అర్థం బోధపడుతుంది..

తెలియని వారికి వాటి అర్థం బోధపడదు. కాబట్టి భాష అంటే కొన్ని ధ్వనుల సముదాయమేనని దీని వల్ల తెలుస్తుంది. కోతులు, పశుపక్ష్యాదులు కూడా భయం, ప్రేమ,

కోపం, ఆకలి మొదలయిన భావాలను సూచించడానికి అరుపులు అరుస్తాయి. అయితే మానవ భాషకీ, పశు పక్ష్యాదుల అరుపులకీ మధ్య ఎంతో భేదం ఉంది. జంతువుల అరుపులలో ఏడెనిమిది లేదా పది, పన్నెండు కన్నా ఎక్కువ రకాలు ఉండవు. కాని మానవ భాషలో రకరకాల ధ్వనులు కలిసి అర్థవంతమయిన మాటలుగా ఏర్పడటం, రకరకాల మాటలు రకాలు వాక్యాలు ఏర్పడటంఉంది. దీనిని బట్టి జంతువుల అరుపులలో కంటే మానవ భాషలో వైవిధ్యం ఎక్కువగా కన్పిస్తుంది.

ప్రతి మానవుడికి భాష మాట్లాడి. అర్థం తెలుసుకోగల శక్తి పుట్టుకతో వస్తుంది. కాని ఏ భాషా పుట్టుకతో మాత్రం రాదు. పుట్టిన బిడ్డ మొదట అవ్యక్త ధ్వనులు చేస్తూ పెరుగుతున్న కొద్దీ తన చుట్టూ ఉన్న వ్యక్తులు చేసే ధ్వనులు వింటూ అవి సూచించే అర్థాలు తెలుసుకుంటూ భాష మాట్లాడటం, అర్థం చేసుకోవటం చేస్తుంటాడు. నెలల బిడ్డని నిర్జన ప్రదేశంలో వదిలి వేస్తే ఆ బిడ్డ పెరిగి పెద్దయినా ఏ భాషా రాదు. అలాగే ఒక భాష మాట్లాడే తల్లిదండ్రుల పసి బిడ్డని మరొక భాష మాట్లాడే వారు తీసుకెళ్ళి పెంచుకుంటే ఆ బిడ్డ ఎదిగేక మాట్లాడేది తను పెరిగిన ప్రదేశంలోని భాషే గాని అసలు తల్లిదండ్రుల భాష కాదు. దీని వల్ల భాష జన్మ వల్ల సంక్రమించదు. కేవలం అభ్యాసం వల్లే వస్తుందనేది స్పష్టం.

1.4 నిర్వచనం :

ప్రపంచంలో ఉన్న అనేక భాషలను పరిశీలించి భాషా శాస్త్రవేత్తలు భాషకు కొన్ని నిర్వచనాలనిచ్చారు. ఎడ్వర్డ్ సపీర్

"Language is a purely human and non-instinctive method of communicating ideas, emotions and desires by means of a system of voluntary produced symbols"(Language P-8) "మానవుడు తన మనసులోని భావాలను, ఉద్రేకాలను, కోరికలను సహజ ప్రవృత్తి ద్వారా కాకుండా స్వేచ్ఛా ప్రాదుర్భావ చిహపద్ధతి ద్వారా ప్రకటించే పరణే భాష" మానవేతర ప్రాణి కోటి కూడా తమకు కలిగే బాధల్ని, కోరికల్ని, ఉద్రేకాన్ని సహజ ప్రవృత్తుల ద్వారా ప్రకటిస్తాయి. మానవుడు తన అభిప్రాయాల్ని, భావాల్ని, కోరికల్ని, ఉద్రేకాన్ని కేవలం సహజ ప్రవృత్తుల ద్వారా మాత్రమే కాకుండా ధ్వని చిహ్నాల (భాష) ద్వారా ప్రకటిస్తాడు.

సైమన్ పాటర్ వక్త తన ముఖ యంత్రం సాయంతో కావించే ధ్వనుల పరంపర - పక్ష భావాన్ని శ్రోత శ్రవణేంద్రియ ద్వారా గ్రహిస్తాడు - పక్ష శ్రోతల మధ్య నాడీ మండలంతో మేధతో పలు విధాల సహకరించుకొంటూ కొనసాగే సంక్లిష్ట సూత్రాల వలయ భాష" అని అంటాడు.

బ్లాక్ & ట్రైగర్ "A Language is a system of arbitrary vocal symbols by means of which a social group co-operate (An outline of lingustic Analysis) అంటారు. అంటే సంఘ సమూహం పరస్పర వ్యవహారం కోసం ఉపయోగించుకొనే స్వచ్ఛం మౌఖిక చిహ్నాల వ్యవస్థ భాష' అనేది వారి అభిప్రాయం. ఇది ఎక్కువ మంది ఆమోదాన్ని పొందింది. Fhabits" సి.ఎఫ్. హాకెట్ "A Language is a complex system of liabits" - (A course in Modem Linguistics P. 137) అం అలవాట్ల సంక్లిష్ట వ్యవస్థే భాష అని నిర్వచించాడు..

పైన పేర్కొన్న భాషా వ్యస్థ 5 ప్రధాన ఉప వ్యవస్థలుగా పేర్కొనవచ్చు.

1. వ్యాకరణ వ్యవస్థ : పదాంశాల సముదాయం, వాటి వరుస క్రమం.

2. ధ్వనాత్మక వ్యవస్థ :వర్ణాల సముదాయం, వాటి వరుస క్రమం.

3. సంధి వ్యవస్థ :వాక్యంలో రెండు పదాలు లేదా పదాంశాలు సంహితలో ఉన్నప్పుడు ధ్వమలలో జరిగే మార్పు లేదా మార్పులు.

4.అర్థ సంబంధి వ్యవస్థ :ప్రకరణాన్ని బట్టి పదాంశాలకు ఉన్న అర్థాన్ని వివరించే పద్ధతి. ఒకే పదం అరపకరణ భేదం వల్ల అర్థ భేదం కలిగి ఉంటుంది.

5. ధ్వని వ్యవస్థ :ఒక ధ్వని లేదా వర్ణం వ్యక్తి భేదాన్ని బట్టి ఉచ్చారణ భేదం కలిగి ఉంటుంది.

పైన పేర్కొన్న వాటిలో మొదటి మూడు వ్యవస్థలు ప్రధానమైనవి. ఈ మూటిని ఆధారంగా చేసుకొనే చాలా మంది భాషా

వ్యవహార్తలు భాషను నిర్వచించారు. 4.5 వ్యవస్థలు భాషా సంబంధులు కావని పలువురు భావించారు. శబ్ద ప్రాధాన్యాన్ని భావించిన పాశ్చాత్యులలో కొందరి భావాలు ఈ విధంగా ఉండగా శబ్దార్థాలు రెండూ ప్రధానాలే అని భారతీయులు భావించారు.

"వాగర్థావివ సంపృత్తా వాగర్థ ప్రతి పత్తయే

జగతః పితరౌవన్దే పార్వతీ పరమేశ్వరౌ" (రఘువంశః 1-1)

అవి కాళిదాసు వాక్కు, అర్థాల రెంటి ప్రాముఖ్యాన్ని రఘు వంశంలో పేర్కొన్నాడు.

ప్రతి వ్యక్తి సంఘంలో సభ్యుడిగా ఉంటాడు. ఒకని కంటే ఎక్కువ సంఖ్యలో వ్యక్తులున్నప్పుడే భాషా వ్యవహారం సాధ్యం. భాషా వ్యవహారం లేకుండా సంఘ జీవనం సాధ్యం కాదు. భాష లేకుండా సంఘం ఉండదు. భాష వల్ల సంఘ సభ్యులు తమ భావాలను పరస్పరం తెలుసుకోగలుగుతారు.

జంతువులలోని వార్తా ప్రసారం

పశువులు, పక్షులు, కీటకాదులలో కూడా వార్తా ప్రసారం ఉంది. ఒక రకం ఎండ్రకాయలలో ఒకటి ఇంకొక దానిని భయ పెట్టడానికి ముందుకాలు గాని, వెనుకకాలు గాని ఎత్తుతుంది. ముందుకాలు ఎత్తటం వెనుకకాలు ఎత్తటం కంటే శత్రువుని పారదోలడానికి ఎక్కువ సమర్థమయినదని పరిశోధనలలో తేలింది.

స్టికిల్ బేక్సు అనే ఒక రకం చేపలలో వసంత కాలంలో తమ ప్రాంతంలోకి ఇతర ప్రాంతాల లోని చేపలు రాకుండా రక్షించుకొంటాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే చేపల పొట్టా, గొంతుకలలో ఎర్రరంగుని చూసి అవి వాటి సంతతికి సంబంధించినవి కావని గ్రహించి వెంటనే వాటిని పారదోలటానికి ప్రయత్నిస్తాయి. ఒక ప్రాంతంలో దొరికే ఆహారం అక్కడ ఉన్నవాటికీ, వాటి పిల్లలకూ సరిపోయేలా చూడటానికి అవి అలా చేస్తాయి.

పక్షులూ, కోతులూ అనురాగం, భయం కలిగినప్పుడు అరుపులు అరుస్తాయి. భయం కలిగినప్పుడు అరుపులు పెద్ద ధ్వనితో ఉంటాయి. అనురాగ ప్రదర్శన సమయంలో అరుపులు ప్రతి మార్పులు కలిగి ఉంటాయి. ఇవి విన్న ఆయా జాతి పక్షులూ, కోతులూ పరిస్థితిని గ్రహించి దూరంగా పారిపోవడమో, దగ్గరగా చేరడమో చేస్తాయి.

కోతులలో వెర్వెట్ అనే తెగ కోతులు కనీసం ఆరు వివిధ రకాల అరుపులు అరుస్తాయి. వీటికి ఆపాయం కలిగించే చిరుతపులులు, పాములు, గద్దలు లాంటి ఒక్కో రకం జంతువును చూసినప్పుడు ఒక్కో రకం అరుపు ఇవి అరుస్తాయి. ఈ ఆరుపులలో ఈత లను బట్టి మిగిలిన కోతులు వచ్చిన ప్రమాదకరమైన జంతువు ఏదో తెలుకొని తదనుగుణంగా ప్రవర్తిస్తాయి. అయితే అరుపులు అరిచే కోతి దగ్గరకు వచ్చిన జంతువు కలిగించిన భయం స్థాయి వల్ల రక రకాలుగా అరుస్తుండవచ్చు. కాబట్టి ఆ కోతి మిగిలిన కోతులకి ఫలానా జంతువు వచ్చిందనే వార్త చెప్పే ఉద్దేశంతో రకరకాలుగా అరుస్తుందని చెప్పలేం. అది ఉత్పత్తి చేసే ధ్వని దాని మనస్సులో ఏర్పడిన భయానికి ప్రతిఫలం మాత్రమే.

చీమలలో రసాయనిక సంకేతాలున్నాయి. చీమలు ఆహారం ఉన్న చోటును కనుక్కొని పుట్టకు తిరిగి వచ్చేటప్పుడు వాసన రసాయన పదార్థాన్ని దోవి పొడుగునా వదులుకుంటూ పోతాయి. మిగిలిన చీమలు ఈ పదార్థం ఉన్న దోవలో వెళ్ళి ఆహారాన్ని చేరుకొంటాలు అదే విధంగా పావురాలకు కూడా రసాయనిక సంకేతాలున్నాయి.

తేనె టీగలలో స్పర్శ సంకేతం ఉంది. తేనెను చూసిన తేనెటీగ తేనెపట్టు దగ్గరకు వచ్చి నాట్యం చేస్తుంది. తన నృత్యం ద్వారా మిగిలిన తేనె టీగలకు తేనె ఎక్కడ ఉందో, ఏ దిక్కులో ఎంత దూరంలో ఉందో తెలియజేస్తుంది. నాట్యం చేస్తున్న తేనెటీగ తోక ఉన్న వైన తేనె ఉన్న దిక్కు అని అర్థం. తేనెటీగ తన నిర్ణీత నాట్య భ్రమణాల సంఖ్య ద్వారా దూరాన్ని తెలుపుతుంది. తేనెను సంపాదించే తేనెటీగకు తేనెను సూచించే శక్తితో పాటు ఇటువంటి సూచనలను గ్రహించే శక్తి కూడా సహజ ప్రవృత్తి వల్ల ఉంటుంది. ఇటు వంటి జ్ఞానం ఒక చెప్పటం వల్ల గాని, మరో ప్రాణి నేర్చుకోవటం వల్ల గాని రాదు. ఈ జ్ఞానం జీన్సు ద్వారా పుట్టుకతోనే సంక్రమిస్తుంది. తేనెటీగ తేనెను గురించి మాత్రమే చెప్పగలదు. తేనెను గురించి మాత్రమే తెలుసుకోగలదు. అందువల్ల తేనెటీగల వార్తా ప్రసార సామర్థ్యం మిక్కి పరిమితమైనది. ఇంతే గాక ఈ విధమైన పరిజ్ఞానం జీన్సు ద్వారా సంక్రమిస్తుందే తప్ప నేర్పడం వల్ల గాని నేర్చుకోవటం వల్ల గాని రాదుం

పైన పేర్కొన్న ఉదాహరణల వల్ల మానవేతర జీవులలో కూడా కొన్ని సంకేతాలు వార్తా ప్రసరణకు ఉపయోగపడుతున్నాయి: తెలుస్తోంది. మనో భావాలను అప్పటికప్పుడు అసంకల్పితంగా సహజ ప్రవృత్తుల వల్ల తోటి ప్రాణులకు తెలపటానికి వెలువడ్డ ధ్వనులే కాని భూతకాలమను భూతులను భవిష్యత్కాల కార్యక్రమ ప్రణాళికా రచనకు కాని వెలువరించిన ధ్వని సంకేతాలు కావు. మానవ భాషకు పశుపక్ష్యాదులొనరించే పై విధమైన ధ్వనులకు హస్తిమశకాంతరం ఉంది. భాషోత్పత్తి క్రమ పరిశోధనకు పశు పక్ష్యాదుల ధ్వని సంకేతం విజ్ఞానం ఈ కారణంగా ఏ విధంగానూ ఉపయోగపడదు.

1.6.మనిషి ఆలోచనల్ని బహిర్గతం చేసే ప్రక్రియ భాష :

వ్యక్తి పంచేంద్రియాల సహాయంతో సృష్టిలోని వివిధ వస్తువుల్నీ, వాటి గుణగణాల్ని గ్రహించ గలుగుతున్నాడు. దీనిని గ్రాహకం (Perception) అంటారు. అలా గ్రహించిన విషయాన్ని, దానికి సంబంధించిన విషయేతరాలనీ కలగలిపి ఒక చోట చేర్చి వాటిని మెదడులో తిరిగి ముద్రించుకొనే విధానాన్ని భావుకత (Conception) అంటారు. మెదడులో

ఆయా సమయాల్లో ముద్రించబడే అనేక గ్రహణాం (Percepts)ను ఎప్పుటికప్పుడు గుర్తుంచగలుగుతూ వాటిని సంశ్లేషణ, విశ్లేషణల చేత భావనలు (Concepts) గా మార్చే నిరంతర చర్య ఆలోచన. భాష అనేది ఈ రకమైన ఆలోచనల వల్ల ఉత్పన్నమైన శక్తివంతమైన ప్రక్రియ. ఈ ఆలోచనా శక్తి పశు పక్ష్యాదులకు లేదు.

మనిషి మెదడులో రూపు చెందే భావనల్ని రెండు విధాలుగా వెల్లడి చేయగలడు. అవి (1). భాషా విధానం (2), భాషేతర విధానం. ఈ రెంటిలో భాషేతర విధానమే ముందు పుట్టింది.

భాషా విషయాలను చర్చించుకొనేటప్పుడు భాషేతర విధానాన్ని పరిశీలించడం సరైనదా అని అనిపించవచ్చు. భాషేతర విధానానికి

గాని, భాషా విధానానికి గాని ధ్యేయం ఒక్కటే. అది భావనలను వెల్లడి చేయటం. అదీగాక, ఏ భాషకైనా, అది ఎంత పరిణత స్థితిలో ఉన్నా

దానితో అంగ విక్షేపం (Gesture) జత గూడే ఉంటుంది. ఎవరయినా ఒక ప్రశ్న వేస్తే, వక్త అవునని చెబుతూనే తోడుగా తల కూడా

కదుపుతాడు. రమ్మంటూ చేతులు ఊపటం, కోపం వచ్చినపుడు కళ్ళు ఎర్రగా మారి ముఖం వికృతం చేసుకోవడం అంగ విక్షేపాత్మక

తొలి దశలో మానవుడు నోటినీ, ముక్కునూ కేవలం తిండి తినడానికీ, గాలి పీల్చడానికి మాత్రమే ఉపయోగించాడు. భాషోత్పాదన ఆ అంగాలకు తరువాత కాలంలో అలవడిన లక్షణం. అందువల్ల తొలినాట భాషేతర విధానమే అభిప్రాయ నివేదనకు ఉపయోగపడుతుండేది. అదే ఈ నాటికి భాషకు సహాయకారిగా నిలుస్తూ ఉంది. అందువల్ల ఈ విధానాన్ని గురించి తెలుసుకోవడం కూడా అవసరమే. భాషేతర విధానంలో భావ వ్యక్తీకరణకు బొమ్మలు, రంగులు, వెలుతురు, శబ్దం మొదలైనవి ప్రధాన భూమిక నిర్వహిస్తాయి.

ఎ), బొమ్మలు: ఆది మానవుని గుహా చిత్రాలు, అక్షరాలకు బదులుగా సంకేతాలుగా ముళ్ళు వేసి తాళ్ళు, చెక్కబద్దల వంటి బొమ్మలు ఆ వాడు భావ వ్యక్తీకరణ చేస్తుండేవి. ఈవాడు కూడా రోడ్డు నియమాలు పాటించడానికి బొమ్మలే ఆధారంగా నిలుస్తున్నాయి. పరిగెత్తే పిల్లవాడి బొమ్మ పాఠశాలనూ, రైలు బండి బొమ్మ లెవెల్ క్రాసింగ్ను తెలియజేస్తాయి. అక్షరాస్యత పూర్తిగా ఉండి, బాగా అభివృద్ధి

చెందిన అమెరికా వంటి దేశాలలో కూడా బొమ్మల వాడకం ఉంది. (బి), రంగులు : శత్రువు తో సంధి సూచనగా ఎగరవేసే తెల్లని జెండా ఆనాడు అభిప్రాయ నివేదనం చేయగలిగింది. రైలు గేటు దగ్గర ఎర్ర దీపం ఈనాడు వాహన గమనాన్ని ఆపుతుంది. పచ్చ జెండా నిలుచున్న రైలు బండిని కదిలిస్తుంది.

(సి). వెలుతురు : అడవుల మధ్య రగిల్చిన అగ్ని జ్వాలలు ఆనాటి మానవులకు ప్రత్యేక సమాచారాన్ని అందించేవిగా ఉండేవి. ఈనాడు లైట్ హౌస్ వెదజల్లే కాంతి రేఖలు తీరస్త జనావాసాన్ని తెలియజేస్తాయి.

(డి). శబ్దం : ప్రాచీన మానవుడు పెట్టిన పోలికతో విజయగర్వం వెల్లడించబడేది. ఈనాడు ఎడతెగక మోగే సైరన్ మోత కర్మాగారాల ప్రారంభ, విరామ సమయాలను తెలియజేస్తుంది.

పైన పేర్కొన్న సందర్భాలలో ఎక్కడా భాష వాడుక లేదు. కాని భావ వ్యక్తీకరణ జరుగుతోంది. ఈ పద్ధతే గాక, ధ్వని విరహితాలయిన తలను ఊపటం, చేతుల కదలిక, కనుబొమ్మల ఎగురవేత వంటివి కూడా ఎదుట మనిషికి నిర్దిష్టాభిప్రాయాన్ని అందించేవే. వీటినే అంగవిక్షేపం అని పిలుస్తారు. ఆంగిక చాలనం ద్వారా అభిప్రాయాన్ని అందించడమనేది ఆది మానవుడిలోనే గాక పశు పక్ష్యాదులలో కూడా కన్పిస్తుంది. ముక్కులు రాచుకుంటూ ప్రేమను వెల్లడించుకునే పక్షులు, రకరకాల చేష్టల ద్వారా యజమాని పట్ల తమ విశ్వాసాన్ని చాటుకునే కుక్కలు, పిల్లులూ మొ॥ జంతువులను మనం నిత్యం గమనిస్తూనే ఉంటాం. పశుపక్ష్యాదులలో కనిపించే ఈ గుణాన్ని మనిషి జంతు దశ నుండి తన వెంట తెచ్చుకొని దాని ద్వారా అభిప్రాయ నివేదనం ఈనాటికీ చేస్తూనే ఉన్నాడు.

శాస్త్రజ్ఞులు ఆంగిక చాలనాన్ని శాస్త్ర బద్ధంగా వివరించడానికి పూనుకున్నారు. ఒక విషయాన్ని మెదడు గ్రహించగానే ఆ గ్రహణ చర్యతోపాటు సమానంగా బహిరింద్రియాలలో చాలక చర్య (motor action) ఆరంభమవుతుంది. ఇది కొంత వరకు అసంకల్పిత చర్య (Involimtary Action) ఉదాహరణకు తప్పు చేసిన పిల్లవాడు తల్లిని ఎదురుగుండా చూడగానే కాళ్ళకు బుద్ధి చెప్పి పరుగెత్తుకుపోతాడు. ఇక్కడ తల్లిని చూడటం అనేది గ్రహణం. ఆవిడకు పట్టుపడకుండా ఉండాలనే భావం మెదడులో స్థిరపడ్డాక బహిరింద్రియాలైన కాళ్ళలో చాలక చర్య ఆరంభమవుతుంది. వెంటనే పిల్లవాడు పరుగెత్తి పోతాడు. పారే వాగులో నీటి చల్లదనం అనుభూతం కాగానే అనుకోకుండానే చేతులు నీటిలో మునిగి ఆ నీటిని వెదజల్లటం, తొలి చినుకుల వల్ల భూమి తడిసి మట్టి వాసన చుట్టుకోగా నోరు తెరచి గట్టిగా ఊపిరి లోపలికి పీల్చుకోవటం - ఇవన్నీ చాలక చర్యలే. ఇదే విధంగా ముఖేంద్రియ భాగాలైన గొంతు, పెదవులు, నాలుక, దౌడలు, దంతాలు మొదలైనవి మెదడులో గ్రహణం జరిగినపుడు చాలక చర్యలు ఆరంభించటంతోనే భాష తొలి అవస్థకు నాంది వాచనం జరిగింది. ఇదే భాష తొలి అంగంగా భాసించే అంగ విక్షేపాత్మక భాష (Gestural Language). దీని తరువాత రూపు చెందిన మరొక పద్ధతి చిత్ర లిపి భాష (Pictographic Language). ఇది ఎదుట లేని వారికి భావ వ్యక్తీకరణం చేసే పద్ధతి. మరో విధంగా చెప్పాలంటే ఇది లేఖన పద్ధతి.

చిత్రలిపి భాషకీ, సాంప్రదాయికమైన లేఖన శాస్త్రానికీ (Traditional Orthography) చాలా భేదం ఉంది. లేఖన శాస్త్రం ఏ భాషకైనా కొన్ని వేల సంవత్సరాల తర్వాత ఏర్పడుతుందని శాస్త్రవేత్తల అభిప్రాయం. అంటే వాగ్వ్యవహారం ముందూ, దాని లేఖన రూపం తర్వాత పరిణామ క్రమంలో ఏర్పడతాయి. ఇది హృదయగత భావనకు లిఖిత రూపమైన సంకేతమే కాని ధ్వని రూపమైన వాగ్వ్యవహారాన్ని తెలియజేసేది కాదు.

లేఖన శాస్త్రం (Orthography) వాగ్వవహారంలో ఏ ధ్వములు భావస్ఫోరకాలయి ఆవిష్కృతమవుతాయో ఆ ధ్వనుల్ని అక్షర రూపంలో తెలియ జేస్తుంది. అనగా చిత్రలిపి పద్ధతిలో లేఖనం భావనకు సంకేతం కాగా, లేఖన పద్ధతిలో చేర్చబడిన అక్షరాలు వాగ్వవహారంలోని ధ్వనులకు సంకేతం. చిత్రలిపి పద్ధతి ముందూ లేఖన పద్ధతి దానికి వెనుకా ఉద్భవించాయనడంలో సమంజసం ఉంది. ప్రతి అభిప్రాయ

వేదనానికి ఈ రెండు రకాలైన లేఖన పద్ధతులూ ఉంటాయి. ఇందులో మొదటిది బాషేతర విధానానికి చెందగా, రెండోది భాషా విదాన్యా చెందుతుంది.

1.7 భాషా విధానం లక్షణాలు

ముఖ యంత్రాంగాలు ఉత్పాదించే ధ్వని క్రమంగా వర్ణాలు గాన, పదాలుగానూ ఏర్పడి, పదాల మధ్య ఒక నియతి ఏర్పు నేరు బాషా విధానం రూపు దిద్దుకొంది. ముఖ యంత్ర సహాయం వల్ల ఒక భాషలో వర్ణాలుగా గుర్తింపబడిన ధ్వనినే శాస్త్రజ్ఞులు భాషా స్వహా, అంగీకరించటం జరిగింది.

మానవ జాతి తనకు సన్నిహితమైన గిబ్బన్లు, చింపాంజీ, ఏప్ మొదలైన కోతి జాతుల నుంచి సుమారు ఒకటిన్నర సంవత్సరాలు పూర్వమే విడివడింది. భాష మాత్రం కేవలం 25 లేక 30 వేల సంవత్సరాలకు పూర్వమే ఆవిర్భవించిందనేది శాస్త్రవేత్తం ఆ చెబుతున్నారు. మానవుడి మెదడు అభివృద్ధి చెంది భాషా సంస్కృతి ప్రసారాలు ప్రారంభమయ్యాయి. గాలి, నీరు, ఆహారం వలె ధ్యా కూడా మనిషికి ఎంతో అవసరం. అవసరమైన దాని కంటే మనిషి ఎక్కువగా మాట్లాడతాడు. చాలా సందర్భాలలో అనవసరంగా కూడా మాట్లాడతాడు. కొన్ని సందర్భాలలో లేని విషయాలను కల్పించి వార్త వలె చెప్పి మనిషి సంతోషపడతాడు. ఇటువంటి విషయాలను గమనించటం వల్ల మానవునికి భాష ఎంత ముఖ్యమో తెలుస్తుంది. భయం కలిగినప్పుడు, ఆకలి వేసినప్పుడు, ఆహారం కోసం, లైం వాంఛ కలిగినప్పుడు మానవేతర ప్రాణులు కొన్ని ధ్వనులు చేస్తాయే తప్ప అనవసరంగా, ఆసందర్భముగా, అసత్యంగా మానవ సంభాషం వంటి ధ్వనులు చేయవు. మానవ, మానవేతర వార్తా ప్రసార విధానం (Communicative System) లో చాలా తేడా ఉంది.

మానవ భాషకు 7 ప్రత్యేక లక్షణాలున్నాయి. ఈ ఏడు లక్షణాలు కలిగి ఉన్న మరి ఏ మానవేతర ప్రాణీ లేదు. అవి

(ఎ) ద్వైవిధ్యం (Duality)

(బి). ఉత్పాదకత (Productivity)

(పి). స్వచ్ఛందత / శబ్దార్థ సంబంధ సిద్ధి (Arbitrariness) (డి). పరప్పర విషయ వినిమయం (Interchangeability)

(ఇ) ప్రత్యేకత (Specialization)

(ఎస్). ప్రేరణ దూరత / స్థాన దూరత (Displacement)

(జి), సాంస్కృతిక ప్రసరణ (Cultural Transmission)

(ఎ). ద్వైవిధ్యం :

మానవ భాషలో రెండు రకాల నిర్మాణం ఉంది. కొన్ని ధ్వనులు కలసి ఒక పదంగా ఏర్పడటమూ, కొన్ని పదాలు కలసి ఒక వాక్యంగా ఏర్పడటమూ అన్ని భాషలలోనూ ఉన్నాయి. ఏ భాష వర్ణాల నిర్మాణ క్రమం ఆ భాష నీ రెండు భాషలూ ఒకే వర్ణ నిర్మాణ పద్ధతి కలిగి ఉండవు.

ప్రతి భాషలోనూ పదాలు క్రమ పద్ధతిలో కలసి వాక్య నిర్మాణం జరుగుతుంది. 1. వర్ణాత్మక వ్యవస్థ (Phonological Synterne 2. వ్యాకరణ వ్యవస్థ (Grammatical System) అనే రెండు వ్యవస్థలు ప్రపంచంలోని ప్రతి భాషలోనూ ఉన్నాయి. వీటినే ద్వైవిధ్యమంటారు

. వర్ణాల క్రమం అర్థ భేదకతను సాధిస్తుంది. వ్యాకరణ వ్యవస్థ వల్ల సంపూర్ణ సందేశం అందుతుంది. అర్థవగతికి వ్యాకరణ వ్యవస్థ దోహదం చేస్తుంది. మానవేతర ప్రాణులలో నిర్వం లేదు. తేనెటీగల నాట్య క్రమంలోని మార్పుల వల్ల తేనె ఎంత దూరంలో ఉంది లేదా ఎంత దగ్గరలో ఉంది తెలుస్తుంది. కాబట్టి తేనెటీగల వార్తా ప్రసరణలో కొంత ద్వైవిధ్యమున్నట్లు చెప్పవచ్చు.

(బి), ఉత్పాదకత : భాషా సముపార్జనానంతరం ఒక వ్యక్తి అంతకు పూర్వం ఎప్పుడూ వినని, తానెప్పుడూ పలకని వాక్యాలను కూడా నిర్మించగలడు. ఇతని వాక్యాలను శ్రోతలు పూర్తిగా అర్థం చేసుకోగలరు. ఈ నూతన వాక్య నిర్మాణానికి కారణం సామ్యం (Anology) మానవుడు మాట్లాడేటప్పుడు దేనినో ఒక దానిని అనుకరించటమో లేదా సామ్యం ద్వారానో అనేక నూతన పదాలను నేర్చుకుంటాడు. చిన్న పిల్లలు భాషను నేర్చుకోవడం ఈ శక్తి వల్లనే సాధ్యమవుతుంది.

(సి) స్వచ్ఛందత / శబ్దార్థ సంబంధ సిద్ధి : శబ్దానికి, అర్థానికి ఉన్న సంబంధం ఒక భాషకు చెందిన వ్యక్తులు

ఏర్పరచుకొన్న సంకేతమే తప్ప మరేమ కాదని ఈ స్వచ్ఛందతా లక్షణం తెలుపుతుంది. మాటలో ఉన్న శబ్దాలకు అర్థానికి ఏమీ సంబంధం లేదు. ఉచ్చరిత శబ్దానికి అర్థానికి సంబంధం ఉండి ఉంటే ప్రపంచంలో ఇన్ని భాషలు ఏర్పడి ఉండేవి కాదు. స్వల్ప సంఖ్యాకమైన అనుకరణ శబ్దాలలో తప్ప శబ్దానికి అర్థానికీ సహజ సంబంధం లేదు.

(డి). పరస్పర విషయ వినిమయం : ప్రతి వ్యక్తికీ మాట్లాడ గల శక్తి, ఇతరులు మాట్లాడింది అర్థం చేసుకోగల శక్తి -

తేనెటీగల నాట్యం లోనూ, కోతుల అరుపులలో కూడా కొంత వరకు ఈ లక్షణం ఉంది.

ఉన్నాయి.

(ఇ). ప్రత్యేకత : వార్తా ప్రసరణ ప్రేరణ, ప్రతిక్రియ రెండూ ఉంటాయి. ప్రేరణకు ప్రతిక్రియకు సహజ సంబంధం లేకపోతే ఆ వార్తా ప్రసరణలో ప్రతిక్రియ ఉన్నట్లుగా భావించవచ్చు. ప్రేరణ ప్రతిక్రియలకు సన్నిహిత సంబంధం ఉంటే ప్రత్యేకత లేనట్లుగా, ప్రత్యేక సంబంధం లేకపోతే ఆ వ్యవస్థలో ప్రత్యేకత ఉన్నట్లుగా భావించాలి. ఆ వ్యవస్థల్లో

ప్రత్యేక నిర్దిష్ట సమయంలో గృహిణి భోజనాల గదిలో పాత్రలను సర్దుతున్నట్లు చప్పుడు విన్న గృహస్థు చేతులు కడుక్కొని. భోజనాల గదికి వస్తాడు. భోజనాల గదిలోని పాత్రల చప్పుడు భోజనానికి ప్రేరణ అవుతుంది. ఈ పాత్రల చప్పుడే 'గృహస్థుకు భోజనం సిద్ధమయింది, సిద్ధం కండి' అనే ప్రేరణను కలిగిస్తోంది. పాత్రల సర్దుబాటుకు భోజనం సిద్ధం అవటానికి పరస్పర సన్నిహిత సంబంధం ఉంది. కాబట్టి ఇక్కడ ప్రత్యేకత లేదు. ఏ చప్పుడు లేకుండా 'భోజనం సిద్ధమయింది' అనే వాక్యం ద్వారా తెలిపినప్పుడు ప్రత్యేకత ఉంది. ఇక్కడ కేవలం శబ్దజాలం శక్తివంతంగా పని చేసింది. టేబులు సర్దుబాటు ఏ కారణం చేత జరిగినా అపార్థాలకు దాదాపు ఆస్కారం లేదు. భాషలోని వాక్యాలు విన్నవారికి కలిగే ప్రతిక్రియ సాంకేతికమయిన శబ్దార్థ సంబంధమయినది కాబట్టి ప్రత్యేకత ఉంది. గృహిణి వ్యవహరించిన భాష తెలియని వారి విషయంలో ఏ విధమైన ప్రతిక్రియ వ్యక్తం కాకపోవటాన్ని గమనించవచ్చు. మానవేతర జీవులు వేటిలోనూ ఈ ప్రత్యేకత లేదు.

(ఎఫ్). ప్రేరణదూరత / స్థాన దూరత: మానవుడు భూతభవిష్యత్తు వర్తమానాలను గురించి తోటి వారితో సంభాషించగలడు. మానవేతర జీవులు భూత, భవిష్యత్కాలాలకు సంబంధించిన ఏ విధమైన సమాచారాన్ని కూడా తెలపలేవు. తేనెటీగలు కూడా తాము చూపిన తేనె గురించి కొన్ని గంటల నిరామం తర్వాత తెలప లేవు. ఇంతేకాక మానవేతర ప్రాణులు మానసికోద్రేకాన్ని పొందినప్పుడు సహజ ప్రవృత్తుల ద్వారా మాత్రమే కొన్ని పరిమిత విషయాలను గురించి వార్తా ప్రసారాన్ని అందించగలవు..

(జి). సాంస్కృతిక ప్రసరణ మానవులు ఇతర ఆచార వ్యవహాలు లాగే భాష కూడా ఒకరి నుంచి మరొకరు నేర్చుకుంటారు. అంతేగాక భాష ఒక తరం వారి నుంచి ఇతర తరాల వారికి నేర్చుకోవడం ద్వారా సంక్రమిస్తుంది. ఇది మానవులకున్న అనుకరణ శక్తి వల్ల సాధ్యమవుతుంది. చిన్నపిల్లలు పెద్దలను అనుకరించి భాష, నేర్చుకోవడం, పిల్లలు మాట్లాడే తప్పులు సవరించి పెద్దలు భాష నేర్పడం సర్వ సాధారణం, కోతులలో అనుకరణ శక్తి ఉన్నా వాటిలో సాంస్కృతిక ప్రసరణ ఉన్నదా అనే విషయం సందేహమే. ఈశాలక్షణం వల్లనే మానవ నాగరికత అభివృద్ధి చెందింది. అంతవరకు జరిగిన అభివృద్ధి నేర్చుకొని పురోభివృద్ధికి మానవుడు పాటుపడుతున్నాడు. దీనికి మానవుని జ్ఞాపకశక్తి దోహదం చేస్తోంది. మిగిలిన జీవరాశికి సహజ ప్రవృత్తులు మాత్రం ఉండగా మానవుడికి అపార జ్ఞాపకశక్తి, మౌలిక ఆలోచనా పద్ధతి ఉంది.

1.8 వివిధ సిద్ధాంతాలు :

ఎంతో వైవిధ్యమున్న భాషా విధానం మానవ జాతికి లభ్యమైన పద్ధతిని గురించి ఇంచుమించు అన్ని జాతుల ప్రాచీన విశ్వాసాలలోనూ ఊహాలు చెలరేగాయి. మత విశ్వాసాలన్ని సృష్టిని తీర్చిదిద్దిన వాడు భగవంతుడనీ, అతడే భాషను కూడా మానవుడికి ధారాదత్తం చేశాడనీ అభిప్రాయపడ్డాయి. హిందూమతం, హైందవ సాంప్రదాయాన్ని బట్టి భాషకు అది దేవత సరస్వతి, ఆ వాగ్దేవి. తొలి మత గ్రంథాలయిన వేదాలు సృష్టికర్తకు నాలుగు ముఖాలు. సంస్కృతం దేవతలు మాట్లాడే భాష, అదే విధంగా, మహమ్మదీయులు అరబ్బీ భాషను, క్రైస్తవులు హిబ్రూ భాషను దేవ భాషలుగా పేర్కొన్నారు.

ఈ | నిర్ణయించారు. రానురాను భష పుట్టుకను గురించి తాత్విక చర్చలు ఎన్నో జరిగాయి. మన దేశంలో నైయాయికులు. పదానికి చిత్తమయిన శక్తి ఉన్నదనీ, పదానికీ అర్థానికి ఉండే ఈ సంబంధం ఈశ్వరేచ్ఛా కల్పితమనీ అభిప్రాయపడ్డారు. స్ఫోటవాదులు శబ్ద బ్రహ్మమనీ దానికీ పరబ్రహ్మకూ స్వరూపమొకటే అనీ, పదానికి అర్థానికీ ఉండే సంబంధం నిత్యమూ, అనాద్యమూ న్యాకరణవేత్తలు మాత్రం పదానికీ అర్థానికీ మధ్య ఉండే సంబంధం మానవ సంకేత జనితమే అని నిర్ణయించుకొన్నారు.

మీమాంసకుల్లో ఒక తెగవారు శబ్దార్థ సంబంధాలను బోధించే అభిదా లక్షణ వ్యంజన శక్తులతో పాటు తాత్పర్య శక్తిని కూడా నిర్ణయించి దీనికే శబ్దార్థాలను కలిపి ఉంచే శక్తి ఉన్నదని వివరించారు. భారతదేశంలో ప్రాచీన లాక్షణికుల మతం ఇలా ఉండగా పాశ్చాత ప్రపంచంలో డార్విన్ ముఖ యంత్రాంగాలు అంగ విక్షేపాలను అసంకల్పితంగా అనుకరించటం వల్ల భాష ఉద్భవించిందని చెప్పాడు. గ్రీకు తాత్వికులు పైథాగరస్, ప్లేటోలు ఇద్దరూ భాష పుట్టుకకు కారణంగా స్వభావాన్ని (Theory of in herent necessity;

ప్రతిపాదించారు. మానవులు నాగరికత మయిపుకు పయనిస్తున్న కొద్దీ అవసరాన్ని బట్టి సహజంగా, అనాయాసంగా భాషను తనకి

తానుగా ఏర్పరచుకొన్నాడని ఈవాద సారాంశం.

డెమొక్రటీస్, అరిస్టాటిల్లు ఇద్దరూ అన్వయవాదాన్ని (Theory of Agreement) ప్రతిపాదించారు. అవసరార్థులైన అది మానవుల గుంపులు గుంపులుగా ఒక చోట చేరి ఈ భావానికి ఈ ధ్వని రూపమైన సంకేతముండాలని అన్వయాన్ని స్థిర పరచుకున్నట్లుగా ఈ వారు ప్రతిపాదించింది. అయితే కేవలం సమావేశ సమయాల్లో మాత్రమే అటువంటి సంకేతాలు ఎలా రూపు చెందాయన్నది సమాధానం లేని సందేహం.

ఇలాగే భాషాధ్వనులకూ, భావాలకూ లంకె ఎలా ఏర్పడిందనే విషయం మీద ఎన్నో భాషా సిద్ధాంతాలు వెలుగులోకి వచ్చాయి.

అందులో ప్రధానమయినవి :

(అ). బౌ‌నౌ సిద్ధాంతం (The Bow-Wow Theory) (ఆ). పూపూ సిద్ధాంతం (The Pooh Pooh Theory)

(ఇ). డింగ్-డాంగ్ సిద్ధాంతం (The Ding Dong Theory)

(ఈ), యో-హే-హో సిద్ధాంతం (The Yo-He-Ho Theory) (ఉ). సంజ్ఞా సిద్ధాంతం (The Gesture Theory)

(ఊ). సంగీత సిద్ధాంతం (The Musical Theory)

(ఋ), సంసర్గ సిద్ధాంతం (The Contact Theory) (ౠ), సంపాదన సిద్ధాంతం (The Acquisition Theory)

(ఎ), స్వతస్సిద్ధ సిద్ధాంతం (The Innate Theory)

(ఏ), సింగ్ సాంగ్ సిద్ధాంతం (The Sing-Song Theory)

(10). టాటా సిద్ధాంతం (The Ta-Ta Theory)

భాష మానవుల సంఘ జీవనానికి దోహదకారిగా ఉంది. పద పదార్థ సంబంధం కలగటం మానవ భాషలోని వైచిత్రి. దీనికి బంధించిన ఒక్కో సిద్ధాంతాన్ని పరిశీలించుదాం.

అ. బౌ-నా సిద్ధాంతం: దీనికి మరో పేరు ధ్వన్యనుకరణ సిద్ధాంతం. సృష్టిలోని సహజ ధ్వనులను అనుకరిస్తూ పదాలు

ఏర్పడ్డాయని ఈ సిద్ధాంత సారాంశం. జంతువులు, పిట్టల ధ్వనులను అనుకరించి వాటికి ఆయా పేర్లను అది మానవుడు పెట్టాడని ఈ బౌ- నా సిద్ధాంత ప్రవక్తలు ప్రతిపాదించారు. కుక్కలు బౌ-వా అని అరుస్తాయి. ఆ అరుపుకు బౌ-వా అని పేరు పెట్టారు. వాస్తవానికి కురకురలాడే, కొక్కిరించే కోళ్ళూ ఉన్న చోట మాత్రమే ఈ సిద్ధాంతం పని చేస్తుంది గాని, వాటిని దాటి అవతలికి పోతే అంతా వ్యర్థమే అని హేళనాత్మకంగా * దీనికి పై పేరును స్థిర పరచారు.

పై సిద్ధాంతాన్ని నిలబెట్టే ప్రముఖాంశం అనుకరణం. సృష్టిలో ప్రతి ప్రాణికీ అనుకరించే గుణం ఉంటుంది. ప్రకృతిలో ఉన్న కాకా అనే పక్షికి ఒక సహజ ధ్వనుల్ని అనుకరించి మానవుడు భావ ప్రకటన కోసం భాషను నిర్మించుకొన్నాడన్నది ఈ సిద్ధాంత సారాంశం. భాషలో సంకేతం కాకి కాగా మరో భాషలో కాకం. కూకూ అనే పక్షిన ఆంగ్లంలో ककू అంటారు.

అదే విధంగా భే అనేది భేకం, మే అనేది మేక, మియావ్ అనేది పిల్లి. ఈ అరుపులన్నీ ఆయా భాషల్లో ఆయా జంతువులకు ఏర్పడిన పేర్లు. బౌ- నౌ అనేది కుక్కకు సంకేతం కాబట్టి ఈ సిద్ధాంతానికి పేరు వచ్చింది.

ఈ సిద్ధాంతం లోని లోపాలు :

1. సృష్టిలో ఉన్న వస్తు భయమంతాధ్వని పూర్వకమైనది కాదు. గోడ, ఇల్లు, కర్ర, నేల వంటి ఎన్నో శబ్దాలకు ధ్వనితో సంబంధం లేదు. వీటికి సంబంధించిన సంకేతాలు ఈ సిద్ధావిధంత బలంతో పుట్టాయని చెప్పడం కదరదు.

2. సృష్టిలో ఉండే ధ్వనులు అందరికీ ఒకే రకంగా వినిపించకపోవచ్చు. ఒకరికి కొక్కరోకో అని వినిపించే కోడి కూత మరొకరికి 'చచ్చిరి చీ' అని వినిపించవచ్చు. ఒక్కొక్కరికి ఒక్కో విధంగా వినిపించే ధ్వమల్ని ఆధారంగా చేసుకొని అందరికీ సమ్మతాలై సంకేతాలను ఏర్పరచుకోవటం ఎంత వరకు సమంజసమనే ప్రశ్న తలెత్తక మానదు.

ఆ. పూపూ సిద్ధాంతం : దీనికి ఆశ్చర్య వాదం (The Interjectional Theory) అని మరో పేరుంది. ఇది మానవ

మనస్తత్వ విశ్లేషణ మీద ఆధారపడ్డ సిద్ధాంతం. సృష్టిలో ఒక్కో వస్తువుకు ఒక్కో భావానికి, ఒక్కో ధ్వనికి మనం అన్ని వేళలా వివరించడానికి వీలులేని సంబంధం ఉంటుందని, ఆ ధ్వనే ఆయా వస్తువులకు సంకేతాలేర్పడేటప్పుడు భాషలో ప్రాధాన్యం వహిస్తుందనీ ఈ సిద్ధాంత పారాంశం. ఉదాహరణకు చకార ధ్వనికీ చెడ్డతనానికీ తెలుగులో సంబంధముందని చెప్పవచ్చు. చెడ్డ, చేటు, చెడు, చెట్ట, ఛా, ఛీ పదాల ఉత్పత్తికి ఈ సంబంధమే కారణం. అదే విధంగా బకార ధ్వనికీ గోళాకార వస్తువులకూ సంబంధాన్ని సూచించవచ్చు. ఈ ధ్వనిని ఉచ్చరించేటప్పుడు పెదవులు రెంటినీ వలయాకారంలో అతికి, బుగ్గల్ని కొద్దిగా బూరిటిల్ల జేసి గాలిని ప్పోటనం చేయవలసి వస్తుంది. అప్పుడు బుగ్గలు, పెదవులు పొందిన ఆకారాన్ని పోలి గుండ్రంగా బూరిటిల్ల గలిగే వస్తువులకన్నిటికీ ఆ ధ్వని సంకేతం అవుతుందని చెప్పడం యుక్తి సహజమైన విషయమే. బుట్ట, బూరె, బుంగ, బంతి, బుద్ధి, బుడగ, బోలె, బోడి వంటి తెలుగు పదాలే కాక, బాస్కెట్, బాల్, బాగ్, బౌల్ బన్, బండిల్ వంటి ఆంగ్లపదాలు కూడా వేయి పద్ధతి వల్ల ఉత్పన్నమయ్యాయని చెప్పవచ్చు.

ఈ అంశాన్ని వివరిస్తూ జార్జి విల్లీస్ అనే భాషావేత్త ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అమాయకులూ, నిష్కపటులూ అయిన పసి,సిల్లలు కేరింతలు కొడుతూ చేసే 'గీ' అనే ధ్వని నుండి Good, God అనే పదాలు ఉద్భవించి ఉంటాయని, నిశ్శబ్దాన్ని మాచిస్తూ పదవులు బిగించటం వల్ల అవించే మకార ధ్వని Mute, Mystery, Myme వంటి సంకేతాలు జనించడానికి కారణమయిందనీ వివరించాడు. ంస్కృతంలోని మూల శబ్దమూ తెలుగు మూగ శబ్దమూ కూడా వేయి పట్టికలో చేరడానికి అర్హత కలవి అవుతాయి.

(ఏ), సింగ్ సాంగ్ సిద్ధాంతం (The Sing-Song Theory)

(10). టాటా సిద్ధాంతం (The Ta-Ta Theory)

భాష మానవుల సంఘ జీవనానికి దోహదకారిగా ఉంది. పద పదార్థ సంబంధం కలగటం మానవ భాషలోని వైచిత్రి. దీనికి బంధించిన ఒక్కో సిద్ధాంతాన్ని పరిశీలించుదాం.

అ. బౌ-నా సిద్ధాంతం: దీనికి మరో పేరు ధ్వన్యనుకరణ సిద్ధాంతం. సృష్టిలోని సహజ ధ్వనులను అనుకరిస్తూ పదాలు

ఏర్పడ్డాయని ఈ సిద్ధాంత సారాంశం. జంతువులు, పిట్టల ధ్వనులను అనుకరించి వాటికి ఆయా పేర్లను అది మానవుడు పెట్టాడని ఈ బౌ- నా సిద్ధాంత ప్రవక్తలు ప్రతిపాదించారు. కుక్కలు బౌ-వా అని అరుస్తాయి. ఆ అరుపుకు బౌ-వా అని పేరు పెట్టారు. వాస్తవానికి కురకురలాడే, కొక్కిరించే కోళ్ళూ ఉన్న చోట మాత్రమే ఈ సిద్ధాంతం పని చేస్తుంది గాని, వాటిని దాటి అవతలికి పోతే అంతా వ్యర్థమే అని హేళనాత్మకంగా * దీనికి పై పేరును స్థిర పరచారు.

పై సిద్ధాంతాన్ని నిలబెట్టే ప్రముఖాంశం అనుకరణం. సృష్టిలో ప్రతి ప్రాణికీ అనుకరించే గుణం ఉంటుంది. ప్రకృతిలో ఉన్న కాకా అనే పక్షికి ఒక సహజ ధ్వనుల్ని అనుకరించి మానవుడు భావ ప్రకటన కోసం భాషను నిర్మించుకొన్నాడన్నది ఈ సిద్ధాంత సారాంశం. భాషలో సంకేతం కాకి కాగా మరో భాషలో కాకం. కూకూ అనే పక్షిన ఆంగ్లంలో కకూ అంటారు. అదే విధంగా భే అనేది భేకం, మే అనేది మేక, మియావ్ అనేది పిల్లి. ఈ అరుపులన్నీ ఆయా భాషల్లో ఆయా జంతువులకు ఏర్పడిన పేర్లు. బౌ- నౌ అనేది కుక్కకు సంకేతం కాబట్టి ఈ సిద్ధాంతానికి పేరు వచ్చింది.

ఈ సిద్ధాంతం లోని లోపాలు :

1. సృష్టిలో ఉన్న వస్తు భయమంతాధ్వని పూర్వకమైనది కాదు. గోడ, ఇల్లు, కర్ర, నేల వంటి ఎన్నో శబ్దాలకు ధ్వనితో సంబంధం లేదు. వీటికి సంబంధించిన సంకేతాలు ఈ సిద్ధావిధంత బలంతో పుట్టాయని చెప్పడం కదరదు.

2. సృష్టిలో ఉండే ధ్వనులు అందరికీ ఒకే రకంగా వినిపించకపోవచ్చు. ఒకరికి కొక్కరోకో అని వినిపించే కోడి కూత మరొకరికి 'చచ్చిరి చీ' అని వినిపించవచ్చు. ఒక్కొక్కరికి ఒక్కో విధంగా వినిపించే ధ్వమల్ని ఆధారంగా చేసుకొని అందరికీ సమ్మతాలై సంకేతాలను ఏర్పరచుకోవటం ఎంత వరకు సమంజసమనే ప్రశ్న తలెత్తక మానదు.

ఆ. పూపూ సిద్ధాంతం : దీనికి ఆశ్చర్య వాదం (The Interjectional Theory) అని మరో పేరుంది. ఇది మానవ

మనస్తత్వ విశ్లేషణ మీద ఆధారపడ్డ సిద్ధాంతం. సృష్టిలో ఒక్కో వస్తువుకు ఒక్కో భావానికి, ఒక్కో ధ్వనికి మనం అన్ని వేళలా వివరించడానికి వీలులేని సంబంధం ఉంటుందని, ఆ ధ్వనే ఆయా వస్తువులకు సంకేతాలేర్పడేటప్పుడు భాషలో ప్రాధాన్యం వహిస్తుందనీ ఈ సిద్ధాంత పారాంశం. ఉదాహరణకు చకార ధ్వనికీ చెడ్డతనానికీ తెలుగులో సంబంధముందని చెప్పవచ్చు. చెడ్డ, చేటు, చెడు, చెట్ట, ఛా, ఛీ పదాల ఉత్పత్తికి ఈ సంబంధమే కారణం. అదే విధంగా బకార ధ్వనికీ గోళాకార వస్తువులకూ సంబంధాన్ని సూచించవచ్చు. ఈ ధ్వనిని ఉచ్చరించేటప్పుడు పెదవులు రెంటినీ వలయాకారంలో అతికి, బుగ్గల్ని కొద్దిగా బూరిటిల్ల జేసి గాలిని పోటనం చేయవలసి వస్తుంది. అప్పుడు బుగ్గలు, పెదవులు పొందిన ఆకారాన్ని పోలి గుండ్రంగా బూరిటిల్ల గలిగే వస్తువులకన్నిటికీ ఆ ధ్వని సంకేతం అవుతుందని చెప్పడం యుక్తి సహజమైన విషయమే. బుట్ట, బూరె, బుంగ, బంతి, బుద్ధి, బుడగ, బోలె, బోడి వంటి తెలుగు పదాలే కాక, బాస్కెట్, బాల్, బాగ్, బౌల్ బన్, బండిల్ వంటి ఆంగ్లపదాలు కూడా వేయి పద్ధతి వల్ల ఉత్పన్నమయ్యాయని చెప్పవచ్చు.

ఈ అంశాన్ని వివరిస్తూ జార్జి విల్లీస్ అనే భాషావేత్త ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అమాయకులూ, నిష్కపటులూ అయిన పసి,సిల్లలు కేరింతలు కొడుతూ చేసే 'గీ' అనే ధ్వని నుండి Good, God అనే పదాలు ఉద్భవించి ఉంటాయని, నిశ్శబ్దాన్ని మాచిస్తూ పదవులు బిగించటం వల్ల అవించే మకార ధ్వని Mute, Mystery, Myme వంటి సంకేతాలు

జనించడానికి కారణమయిందనీ వివరించాడు. ంస్కృతంలోని మూల శబ్దమూ తెలుగు మూగ శబ్దమూ కూడా వేయి పట్టికలో చేరడానికి అర్హత కలవి అవుతాయి. అదే విధంగా ఆశ్చర్యాన్ని, అసహ్యాన్ని, కోపాన్ని సూచించడానికి ఏర్పడ్డ సంకేతాల్లో 'ఫ కార ధ్వని వినిపిస్తుంది. Fire, Frien 1.10 Foul or వంటి పదాలు ఆ రకంగా జనించినవేననీ విల్లీస్ భావించటం చేత ఈ సిద్ధాంతానికి పూపూ సిద్ధాంతమని పేరు స్థిరపడింది.

ఇ యోహే హెూ సిద్ధాంతం: దీనికీ, పూపూ వాదానికి దగ్గిర పోలికలున్నాయి. 19 శతాబ్దికి చెందిన నోరే (Now ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. రాతిని పెళ్ళగించేటప్పుడు గాని, చెట్టును పెకలించేటప్పుడు గాని మనుషుల గుంపు చేసే శ్రమ ము నించే ధ్వనుల వల్ల భాష ఉద్భవిస్తుందని ఈ సిద్ధాంతం ప్రతిపాదిస్తోంది. కష్టమయిన పనులు చేసేటప్పుడు మనం అసంకల్పితంగా ధ్వనుల్ని చేస్తామనేది అనుభవ సిద్ధ విషయం. శ్రమ కలిగినప్పుడు ఊపిరి గట్టిగా లోపలికి పీల్చుకొని వాద తంత్రుల ద్వారా కంఠం నుం బయటికి గాలిని పంపేటప్పుడు స్పర్శ వర్గాలతో పాటు అచ్చులు కూడా వెలువడతాయి. ఇటువంటి మౌఖిక ధ్వనుల సమాహారం మ హెచ్ (Heave), రెస్ట్ (Rest), లిస్ట్ (Lif) మొదలయిన పదాలు ఏర్పడి ఉంటాయి. ఈ సిద్ధాంతంలో రెండు ముఖ్య భాషా లక్షణాలున్నాయి కాలంతో భాష సామూహిక ప్రయత్న సాధ్యమనీ, విధి పూర్వకమనీ (Commands) ఇది తెలుపుతోంది. మానవుడు భాష పుట్టటానికి పూర్వం వేయి జీవి కాని కారణంగా ఈ సిద్ధాంతం పరికాదని కొందరు భావించారు. కాని మానవుని సంఘజీవి విధానం భాషావిర్భావం ఏక జరిగాయని భావించటం సమంజసం. ఎ.ఎస్. డైమండ్ (A.S. Diamond) విధి పూర్వక వాక్యాలే భాషావిర్భావ సమయంలో మొద ప్రయోగించబడేవనీ ఇవి కొట్టు (Strike), పగల కొట్టు (Breal), నరుకు (Cut) మొదలైన వాక్యరీతులలో ఉండేవనీ భావించాడు. వేటాడేటప్పుడు చెట్లను పడగొట్టేటప్పుడు, పనిముట్లను తయారు చేసుకొనేటప్పుడు మానవులకు పరస్పరం సహకారం అవసరమవుతుండేది.

ఈ. డింగ్ డాంగ్ సిద్ధాంతం : ఇది మాక్యుముల్లర్ స్వయంగా ప్రతిపాదించిన సిద్ధాంతం. దీనికి నిదాన సిద్ధాంత (Pathogenic Theory) అవి మరొక పేరు కూడా ఉంది. ప్రకృతిలో ఉండే ప్రతి వస్తువులోనూ, అంతర్నిహితంగా ఒక విధమైన లయ (Rhythm ఉంటుంది. దాని వలన ఆయా వస్తువులు మనసుల్లో ఒక రకమైన సంచలనాన్ని కలుగజేసే శక్తిని పొంది ఉంటాయి. మనుష్యుడు I పంచలనానికి అనుగుణమయిన సంకేతాలనే ఆ వస్తువులకు కల్పించుకొంటాడు. అంటే జడమూ, చేతనా రహితమూ అయిన రా బండలో కూడా ప్రకంపనాలుంటాయని మనం నమ్మవలసి ఉంటుంది. అప్పుడే ఈ సిద్ధాంతానికి సార్థక్యం ఉంటుంది.

గంట మోగితే దానిలోని ప్రకంపనాలు మనుష్యుడి మనస్సులో డింగ్ డాంగ్ అనే సంకేతాల్ని సృష్టించవచ్చు. అయితే గిన్నె బాగా మెరుస్తుంటే చూపేవాడికి తన మనస్సులో 'తళతళ' అనే సంకేతాన్ని సృష్టించగల ప్రకంపనాల్ని కలిగి ఉంటుందని అనగలమా? కనక ధగధగ, భగభగ, ధనధన వంటి ధ్వన్యనుకరణ శబ్దాలూ, పెద్ద పెద్ద బండలు, మంచి మంచి పళ్ళు అనే చోట్ల వచ్చే పునరుక్తులూ = సిద్ధాంతం వివరించవచ్చునేమో కాని భాష లోని సమస్త పదజాలాన్ని ఈ సిద్ధాంతం వివరించలేదు.

ఉ. సంజ్ఞా సిద్ధాంతం: భాషకు పూర్వం మానవుడు హస్తాద్యయన సంజ్ఞల ద్వారా తన భావాలను వ్యక్తీకరించే వాడ కొందరు భాషా శాస్త్రజ్ఞులు భావించారు. నేటికీ మనిషి మాట్లాడేప్పుడు అంగ విక్షేపం చేస్తూనే ఉంటాడు. జంతువలతో పాటు ఆదిమబా వారు అంగ విక్షేపాలను అధికంగా చేస్తారు. భిన్న భాషలకు చెందిన రెడ్ ఇండియన్లు (Red Indians)

తాము సంప్రదించుకొనేటప్పుడ సంజ్ఞలనే పూర్వం ఉపయోగించేవారు. ఆదిమ మానవుడు సంజ్ఞలను భాషకు ఏక కాలంలో ఉపయోగించి ఉండవచ్చు. సంజ్ఞా భాష సిద్ధాంతంలో కొన్ని లోపాలున్నాయి. మనిషికి చేతులు ఖాళీగా ఉన్నప్పుడే సంజ్ఞలను చేయగలడు. చేతులతో పనులు చేసేటప్పుడు వాల్ని వ్యక్తీకరించలేడు. కాబట్టి భాషలాగా ఇది సమగ్రమయినది కాదు. చీకట్లోనూ, చెట్లూ మొదలయినవి అడ్డు వచ్చినప్పుడు సంబరా పనికిరావు. ఈ అన్ని కారణాల వల్ల మానవుడికి భాషను కనిపెట్టవలసిన అవసరం కలిగింది. మన మానవ భాషకు కూడా ముఖ సంఘ జనితాలే అని పర్ రిజర్డ్ పేజిట్ (Sir Richard Pajet) పేర్కొన్నాడు. చేతుల దైవికావసరాలు అధికమైన కారణంగా మౌలిక సంస్థల ద్వారా సమగ్ర భాషను మానవుడు సృష్టించుకొన్నాడని ఈ సిద్ధాంతం చెబుతోంది. ఆంగ్లంలోని 'Sir, Sup' వంటి పదాలు ఈ సిద్ధాంతాన్ని కొర వరకు బలపరుస్తున్నాయి.

ఊ. సంగీత సిద్ధాంతం: సంగీతం, భాష ఏకకాలంలో ఆవిర్భవించాయని ఆటో జస్పర్సన్ (Otto Jes Pension) భావించారు. ఆదిమ భాషలు స్వర ప్రాధాన్యమున్నవనేది ఈయన సిద్ధాంతం.

(భాషా శాస్త్రి పరిచయం WONCA 1.11 భాష స్వరూప స్వభావాలు.

వైదిక సంస్కృత భాషా పరిశీలన ఈ సిద్ధాంతానికి ఉపబలకంగా ఉంది. మొదట ప్రేమాది భావాల్ని అది మానవుడు సంగీతం ద్వారా వ్యక్తం చేసే వాడనేది ఈ వాద సారం. అయితే ఈవాదంలో కొంత వరకు వాస్తవం లేకపోలేదని కొందరి భావన.

ఋ. సంపర్క సిద్ధాంతం: మానవుడు తన సహచరులతో సంసర్గాన్ని పెంపొందించుకోవాలని భాషను సృష్టించుకొన్నాడని జి. రెవెబ్ (G. Revesz) ప్రతిపాదించాడు. మొదట ధ్వనుల ద్వారా తర్వాత కేకల ద్వారా ఆ తర్వాత భాష ద్వారా మానవుడు తన భావాలను ్యక్తం చేశాడని ఈ సిద్ధాంతం చెబుతోంది. వీళ్ళు సంసర్గానికి ప్రాధాన్యమిచ్చారే కాని భాష ఏ విధంగా పుట్టిందో చెప్పటానికి మాత్రం అంత ప్రాధాన్యతనీయలేదు.

ఌ. సంపాదన సిద్ధాంతం: విజ్ఞానం జన్మ సిద్ధం కాదనీ, అనుభవమే విజ్ఞానానికి మూలమని తెలిపే అనుభవ సిద్ధాంతం (Empericism) ఈ సంపాదన సిద్ధాంతానికి మూలం. మనస్సు శూన్యంగా ఉంటుందనీ దాని పై అనుభవం ముద్ర వేస్తుందనీ అనుభవవాదుల అభిప్రాయం. పుట్టుకతో భాషా వాసన మానవ మస్తిష్కంలో ఉండదనీ, భాషను పెద్దలను చూసి అనుకరించి, అభ్యసిస్తాడనీ ఈ సిద్ధాంత కర్తలు చెబుతారు. సైకిలు తొక్కటం దీనికి ఉదాహరణగా పేర్కొంటారు. ఇంద్రియాల ద్వారానే జ్ఞానాన్ని సంపాదిస్తామనీ, సరస్పర స్పందన వల్ల ఏర్పడ్డ అలవాట్లే (Resists) జ్ఞానానికి, భాషా సముపార్జనకు కారణమని బి.ఎఫ్. స్కిన్నర్ మొదలైన మనస్తత్వ శాస్త్ర పరిశోధకుల అభిప్రాయం.

(ఎ). స్వతస్సిద్ధ సిద్ధాంతం అనుభవవాద పురస్కృతమయిన సంపాదన వాదాన్ని ఖండించి హేతువాద (Rationalism) సహితమైన స్వతస్సిద్ధ వాదాన్ని (Innate Theory) భాషాశాస్త్రంలో భాషోత్పత్తికి గాను కనిపెట్టిన వ్యక్తి సుప్రసిద్ధ భాషా శాస్త్రవేత్త నోమ్ చామ్స్కి(Noam Chomsky). స్వతస్సిద్ధంగా మానవుడికి జీన్సు (Genes) ద్వారా భావాలు, భాష ఉంటాయనీ పరిసర ప్రాంత వాసుల భావాలు, భాష వీటికి ఉద్దీప్తిని మాత్రం కల్పిస్తాయని హేతువాదులు భావిస్తున్నారు. భాషను మాట్లాడే శక్తి జన్మతః జీన్సు ద్వారా మానవుడికి సంక్రమిస్తుందవేది నేడు భాషా శాస్త్రజ్ఞులు అంగీకరించిన సిద్ధాంతం.

ఏ. సింగ్ సాంగ్ సిద్ధాంతం ఈ సిద్ధాంతం భాషలో ఉండే పదజాలమంతా ఆదికాలపు మంత్రోచ్చారణ మీద ఆధారపడి ఉద్భవించిందని నిర్ణయిస్తుంది. అయితే ఈ మంత్రాలు

ఉద్భవించడానికి అవసరమైన చరిత్రము ఈ సిద్ధాంతం స్పష్టం చెయ్యదు. దీనికి బలమైన ఉదాహరణలు కూడా అన్ని భాషల నుంచి సేకరించడం కష్టం.

ఐ. : ఇది చార్లెస్ డార్విన్ అభిప్రాయాన్ని అనుసరించి పుట్టిన సిద్ధాంతం. భాషలో ఉండే పదజాలమంతా ముఖ యంత్రం వల్ల ఉత్పన్నమవుతుంది. అయితే ముఖయంత్రాంగాలన్నీ అంగ విక్షేపాలను అసంకల్పిత చర్యగా అనుకరించడం వల్ల ధ్వన్యాత్మకాలైన వర్ణాలనూ, వాటి వల్ల పదాలనూ ఉత్పన్నం చేటడానికి సమర్థాలవుతున్నాయనేది ఈ సిద్ధాంతం చెబుతోంది.

ఉదాహరణకు వక్త ఎదుట వ్యక్తిని పొమ్మని నిర్దేశించడానికి తన చేతిని అది ఉన్న స్థానాన్నుండి ముందుకు విసురుగా కదిలిస్తాడు. ఆ కదలికను అనుకరిస్తూ పెదవుల దగ్గర స్పోటనం చెందే గాలి పెదవుల్ని విడిచి ముందుకు దూసుకుపోయినప్పుడే 'పో' అనే ధ్వని ఉద్భవించి అది భాషాధ్వనిగా మారుతుంది. అదే రమ్మన్నప్పుడు చేతి కదలిక, అది ఉన్న స్థానాని కంటే బాగా వెనక్కు కదులుతుంది. 'రా' అన్న ధ్వనిని ఉచ్చరించేటప్పుడు రకారంతో కూడిన 'అ'కార స్థానం ముఖ యంత్రంలో బాగా వెనకగా ఉంటుంది. దీనిని బట్టి ఉచ్చారణకూ, అంగిక చాలవానికీ సంబంధం ఉన్నదనే నిర్ణయించవచ్చు. అందువల్ల ఈ వాదం కొంతలో కొంత యుక్తి సహమైనదిగా కనిపిస్తుంది.

ఈ విధంగా పైన పేర్కొన్న భాషా సిద్ధాంతాలన్నీ వేటికవి సమగ్రాలు కావు. ఒక్కో వాదం కొన్ని రకాల పదోత్పత్తికి కారణాలు చెప్తుంది. కాని మొత్తం భాష కంతటికీ సమగ్ర వ్యాఖ్యానం ఏ ఒక్క సిద్ధాంతం చెయ్యలేదు. అయితే భా అనేది మానవుడికి క్రమానుగతంగా లభించిన అభ్యస్త విషయమే గాని భగవద్దత్తమైనది మాత్రం కాదని ఈ సిద్ధాంతాలన్నీ నిర్ణయించ గలుగుతున్నాయి.

సమీక్ష:- భాషా అంటే ఏమిటో, భాషా ప్రసారం, భాషలోని భిన్న వాదాలను పరిశీలించాం.

ప్రశ్నలు

1. భాష అనగానేమి? భాష స్వరూప స్వభావాలను - లక్షణాలను ఆవిర్భావ వికాసాలను తెలపండి. 2. వివిధ భాషోత్పత్తి వాదాలను గూర్చి చర్చించండి.

3. భాషా నిర్వచనంలోని భేధాభిప్రాయాల్ని తెలిపి సరైన నిర్వచనాన్ని నిరూపించండి.

ఆధార గ్రంథ పట్టిక

1. Bloomfield, Leonard, 1933. Language, New York Holt

2. Hockett. Charles F, 1958 A Course in Modern Linguistics, New York, Macmillan.

3. సుబ్రహ్మణ్యం పి. ఎస్. 1984 ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్-4.

ప్రపంచ భాష వర్గీకరణ - భౌగోళిక వర్గీకరణ

పదాంశాను గుణ వర్గీకరణ

పాఠ్యాంశ నిర్మాణ క్రమం

4.1 ప్రపంచ భాషలు - వర్గీకరణ

4.2 భౌగోళిక వర్గీకరణ

4.3 పదాంశ/రూపాశ్రిత/నిర్మాణాశ్రిత/ లక్షణాత్మక విభజన

4.4 పదాంశ విభజనలోని లోపాలు

లక్ష్యం:- ప్రపంచ భాషా వర్గీకరణాన్ని, రకాలను, భౌగోళిక, పదాంశ వర్గీకరణలను గూర్చి తెలుసుకుంటారు.

4.1 ప్రపంచ భాషలు - వర్గీకరణ ఇప్పుడు ప్రపంచంలో మొత్తం ఎన్ని భాషలున్నాయో ఖచ్చితంగా చెప్పలేం. చెప్పగలగడం అంత తేలికయిన పని కూడా కాదు. కొన్ని వేల సంవత్సరాల నుంచి అసంఖ్యాఆలయిన భాషలు వాడుకలో ఉన్నాయి. కొన్ని భాషలు ఉన్నట్లుగా వినికిడే గాని తద్భాషా వ్యవహర్తలు ఒక్కరు కూడా లేనివి ఉన్నాయి. ఆయా భాషలకు లిపి లేక పోవటం వల్ల కనీసం ప్రాచీన సాహిత్యాధారాలు కూడా లభ్యం కావు.

ఏ భాష అయినా అది స్వతంత్ర భాషా, లేక ఏ భాషకైనా మాండలికమా అనే విషయం చెప్పటం కూడా అంత తేలికయిన విషయం కాదు. ఉదాహరణకు సార్డివియన్ భాష స్వతంత్ర భాష అవి కొందరూ, కాదు ఇటాలియన్ భాషా మాండలికమని కొందరూ వాదించారు. వాస్తవానికి అది స్వతంత్ర భాషా లేక మాండలికమా అనేది చెప్పగలగటం అంత సులభమయిన పని కాదు. అలా వేరు చేసి చెప్పడానికి వలసిన పద్ధతులను కూడా అన్వేషించవలసి ఉంది.

ఇలాంటి సమస్యలకు ఏదో రీతిగా సమాధానపడి పరిగణనం చేస్తే ప్రపంచంలో సుమారు స్వతంత్ర భాషలు కాని, మాండలికాలు కాని కలసి సుమారు 5 నుంచి 6 వేల వరకూ ఉన్నట్లుగా ఒక అంచనా. ఇవి ధ్వని, వర్ణ, పదాంశ, వాక్య నిర్మాణాదుల్లో కొన్ని భాషలతో పోలికలు మరికొన్ని భాషలతో పోలికలు లేకుండామా ఉన్నాయి.

అయితే ఒక్కో భాషకు లక్షణాలు ఒక్కో విధంగా ఉంటాయి. ఏ రెండు భాషలూ ఒకే విధంగా ఉండవు. అన్ని వేల భాషల లక్షణాలు: వేరు వేరుగా అధ్యయనం చేయటం అంత సులభమయిన పని కూడా కాదు. అందుచేత ఈ భాషలను ఏదో ఒక విధంగా శాస్త్రీయంగా విభజించు కొని భాషాధ్యయనం చేయవలసి ఉంటుంది. పలు భాషలు రూపొందే పద్ధతిని భాషా శాస్త్రవేత్తలు రెండు విధాలుగా విభజించారు.

(ఎ). వంశ వృక్షవాదం (Treester Theory)

(బి). తరంగ వాదం (Wave Theory)

ఒక వృక్షానికి శాఖోపశాఖలు విస్తరించే విధంగా, వృక్ష కాండం వంటి మౌలిక భాషను ఆధారంగా చేసుకొని మరికొన్ని భాషలు శాఖల్లా పెరుగుతాయని వంశ వృక్షవాదం ప్రతిపాదిస్తోంది.

ప్రశాంతంగా ఉన్న చెఱువులో రాయి విసిరితే తరంగాలు ఏర్పడి ఒడ్డును తాకిన విధంగా మవులిక భాషలో అనేక కారణాల ప్రాబల్యం వల్ల కొన్ని భాషలు అలలు అలలుగా విజృంభిస్తాయని తరంగవాదం చెబుతోంది.

భాషల్ని ఒకే ఒక సామాన్య సూత్రం వల్ల భిన్న వర్గాలుగా ఖచ్చితంగా వేరు చేయడం కుదరని పని. దానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రతి భాషలో నిర్మాణ విషయంలో రెండు భాగాలు ఉంటాయి. అవి:

(ఎ). బాహ్య నిర్మాణం (బి). అంతర నిర్మాణం.

(ఎ) బాహ్య నిర్మాణం : భాషలో ఉండే వర్ణాలూ, పదాలూ బాహ్య నిర్మాణానికి చెందినవి. ఏ భాష అయినా మరో భాషా ప్రభావం చేత తనలో ఉన్న వర్ణాలలోనూ, పదాలలోనూ వేగంగా మార్పు తెచ్చుకొని ఆ మార్పుల్ని జీర్ణం చేసుకొంటుంది. అంటే ఇతర భాషా ప్రభావానికి త్వరగా లోనవుతాయన్నమాట.

(బి) అంతర నిర్మాణం : పదానికీ పదానికీ మధ్య గల సంబంధం, వాక్యరచన అంతర్నిర్మాణానికి చెందినవి. ఇందులో ఇతర భాషల ప్రభావం ఎంతో అరుదుగా తప్ప ఎక్కువ ఉండదు. అందుచేతనే ఒక భాషలో మరో భాషా ప్రభావితం వల్ల వర్ణాలూ, పదాలు ఎక్కువగా వచ్చి చేరతాయి కాని వాక్య నిక్మాణం, కారక ప్రక్రియ అంతగా ప్రభావం చూపినట్లు కనిపించదు. ఒక వేళ ప్రభావం ఉన్నా చాలా స్వల్పాతిస్వల్పంగా ఉంటుంది.

భాషలలో ఇతర భాషల ప్రభావం వల్ల బాహ్య నిర్మాణాన్ని మార్చుకునే లక్షణం ఉండటం చేత ఒక భాషను మరో భాషను వేరుచేసి చెప్పగలగడం కష్టసాధ్యమవుతుంది. ఇక్కడ ఒక భాష తనకంటే విరుద్ధ నిర్మాణ స్వభావం కలిగిన మరో భాషనుంచి కూడా బాహ్య నిర్మాణంలో పోలికల్ని తెచ్చుకుంటుంది. ఈ లక్షణం మూలంగానే భారతదేశంలో దేశీయభాషలన్నిటికి తల్లి సంస్కృత భాష అని భావించారు.

వీటిని దృష్టిలో ఉంచుకొని భాషల్ని వేరు వేరు విభాగాలుగా చేసే ముందు వాటి అంతర నిర్మాణానికి ప్రాముఖ్యం ఇవ్వవలసి

ఇప్పటికీ ప్రపంచ భాషలకు శాస్త్రీయమయిన విభజన జరిగిందని చెప్పలేం. కొన్ని అమెరికన్-ఇండియన్ భాషలు, ఆఫ్రికాలోని నీగ్రోల భాషలు, ఆస్ట్రేలియాలో ఉన్న కొన్ని గిరిజనాది భాషలు - ఇప్పటికీ శాస్త్రీయ విభజనకు నోచుకోలేదు. ఇప్పటికి యూరప్ లోని భాషలు, ఆసియా ఖండంలోని భాషలు, మధ్యధరా ప్రాంత భాషలు మాత్రమే శాస్త్రీయ విధానానికి పాల్పడి తృప్తికరమయిన పరిశోధనకు లొంగ గలిగాయి.

అయితే కొంత మంది భాషా శాస్త్రవేత్తలు ప్రపంచంలో ఉన్న భాషలన్నీ ఒకే మౌలిక రూపానికి చెందినట్లుగా నిరూపించడానికి ప్రయత్నం చేశారు. 'ఎన్ ఫెరాన్తో" అనే ఒక ప్రపంచ భాషను తయారు చేయడానికి ఒక ప్రయత్నం కూడా జరిగింది. కాని ఆ ప్రయత్నాలు ఫలవంతం కాలేదు. అంతే కాదు, ప్రపంచంలో ఉన్న అన్ని భాషలు ఒకే మూల భాష నుంచి ఉత్పన్నమయ్యాయని నిరూపించి చెప్పడం కుదరదు కూడా. మొదట్లో

కొంత మంది భాషా శాస్త్రవేత్తలు అన్ని భాషలూ ఒకే మూల భాష నుంచి పుట్టాయని అభిప్రాయపడినా పరిశోధన వృద్ధి చెందిన కొద్దీ ఈ అభిప్రాయాన్ని ఉదాహరణలతో నిరూపించడం సాధ్యం కాదని స్పష్టమయింది.

అయిన భాషల విషయంలో ఈ పరిశోధనల వల్ల లాభమే జరిగింది. జరిగిన శాస్త్రీయ పరిశోధనల వల్ల ప్రపంచంలోని భాషలను భాషా శాస్త్రజ్ఞులు మూడు విధాలుగా విభజించారు.

1. భౌగోళిక వర్గీకరణ (genetic classification)

2. పదాంశ లేదా రూపాశ్రిత లేదా నిర్మాణాశ్రిత లేదా లక్షణాత్మక విభజన (Morphological or typoligical classification) 3. జన్యాత్మక లేదా జన్మాత్మక లేదా జాత్యాశ్రిత లేదా వంశానుగుణ వర్గీకరణ (Geneological or genetic classification)

వీటి గురించి వివరంగా తెలుసుకుందాం.

4.2 భౌగోళిక వర్గీకరణ:

ప్రపంచ పటాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక్కో ఖండంలో ఉన్న భాషల్ని ఒక్కో వర్గం కింద వేరు చేశారు. ఈ విభజనలో ఈ సంబంధించిన జాతికి గానీ, నిర్మాణానికి గానీ ప్రాధాన్యం ఉండదు. కేవలం ఆయా భాషల భౌగోళిక స్థితికి మాత్రమే ఇక్కడ ప్రాముఖ్యం ఉంటుంది. దీనిని బట్టి ప్రపంచంలో ఉన్న భాషలను అయిదు విభాగాలుగా విభజించారు.

(ఎ), అమెరికా ఖండభాషలు.

(బి). ఆఫ్రికా ఖండభాషలు.

(5).యూరప్ ఖండభాషలు

(డి). ఆసియా ఖండభాషలు

(ఇ).ఆస్ట్రేలియా ఖండభాషలు

భాషల గురించి తెలుసుకోవాలనే జిజ్ఞాస కలిగిన తొలి రోజుల్లో జిజ్ఞాసువులయిన కొంత మంది చేసిన విభాగమిది. అయితే ఒక్క ఖండంలో జన్యాత్మక, లక్షణాత్మక విభాగాలకు చెందిన భాషలు ఉండటాన్ని తదనంతర పరిశోధకులు గ్రహించారు.

ఉదాహరణకు భారతదేశంలో ఉన్న భాషలన్నీ ఆసియా ఖండ విభాగానికి చెందుతాయి. అయితే ఇక్కడ ఇండో యూరోపియన్కు చెందిన భాషలూ, ద్రావిడ భాషలూ పరస్పరం విరుద్ధ భాషలయినా అధిక సంఖ్యాకులు మాట్లాడతారు. అంతేకాక చైనా-టిబెట్కు సంబంధించిన భాషలూ, ఆస్ట్రో-ఆసియాకు చెందిన భాషలు కూడా ఉన్నాయి.

ఇండో-యూరోపియన్ కుటుంబంలో ఉపకుంటుంబానికి చెందిన హిందార్య భాషా వర్గానికి చెందిన భాషే సంస్కృతం, దాని

మంచి ప్రాకృతాలు, వాటి నుంచి ఉత్తర హిందూస్థానీ భాషలు ఉత్తర భారతదేశమంతా వాడుకలో ఉన్నాయి.

ఇక దక్షిణ భారతదేశమంతా ద్రావిడ భాషలున్నాయి. ఇవి మొత్తం 25కు పయిగా ఉండటమేగాక ఉత్తర ద్రావిడ భాషలు, దక్షిణ ద్రావిడ భాషలు, మధ్య ద్రావిడ భాషలని ప్రధానంగా మూడు ఉప కుటుంబాలుగా వాడుకలో ఉన్నాయి.

ఏది ఏమయినా భాషా కుటుంబ వర్గీకరణకు సంబంధించినంత వరకు భౌగోళిక వర్గీకరణం అంత శాస్త్రీయమయిన వర్గీకరణ అనిపించుకోదు.

4.3 పదాంశ / రూపాంశ్రిత/నిర్మాణాశ్రిత/లక్షణాత్మక విభజన (Morphological or Typeological Classification);

పదాల పుట్టుకను బట్టి కాకుండా పద నిర్మితిని, వ్యాకరణాంశాల్ని, వివిధ పదాంశ స్వభావాన్ని బట్టి భాషల్ని విభజించే పద్ధతిని పదాంశ విభజన లేదా రూపాశ్రిత విభజన లేదా నిర్మాణాత్మక విభజన లేదా లక్షణాత్మక విభజన అంటారు.

భౌగోళిక విభజన కంటే ఇది శాస్త్రీయమయినదని భావిస్తారు. చారిత్రక భాషా శాస్త్రం అభివృద్ధి అయ్యే కొద్దీ ఈ విభజనకు అధిక ప్రాధాన్యం వచ్చింది.

ఆగష్ట్ వాన్ ష్లెగెల్ (August Von Schlegal) క్రీ.శ. 1818లో ఈ లక్షణాత్మక విభజనను ప్రతిపాదించాడు. ఈయన ప్రపంచంలో ఉన్న భాషలన్నింటిని వాటి లక్షణాలను ఆధారం చేసుకొని రెండు విధాలుగా వర్గీకరించాడు.

1. విశ్లేషణాత్మక లేదా ప్రత్యయరహిత భాషలు (Root languages)

2. సంశ్లేషణాత్మక భాషలు, ప్రత్యయాత్మక భాషలు (Inflectional languages)

3. సంయోజనాత్మక/వికరణాత్మక భాషలు (Agglutinative or affixing languages)

(ఎ). విశ్లేషణాత్మక/ప్రత్యయరహిత భాషలు: చైనీస్, అన్నమీన్ లాంటి ప్రత్యయరహిత భాషలు,

(బి), సంశ్లేషణాత్మక భాషలు: లాటిన్, సంస్కృతం లాంటి ధాతువులు మార్పు చెందే సంస్కృతం లాంటి భాషలు, (పి), సంయోజవాత్మక లేదా వికరణాత్మక భాషలు: బర్మిన్ స్వాహిత్, ద్రావిడ భాషణ వంటివి.

పైన పేర్కొన్న విభజన కూడా సరికాదని ఫ్రాంజ్ బాప్ ప్రపంచ భాషల్ని మరో మూడు విధాలుగా విభాగించాడు. 1. ధాతువులు మాత్రమే ఉండి, ధాతుప్రత్యయ సంయోగం లేని చైనీస్ వంటి భాషలు. ఈ భాషల్లో వాక్యంలోని పదాల సంబంధం వాటి ఉనికి పైనే ఆధారపడి ఉంటుంది.

2. ఏకాచ్క ధాతువులు కలిగి, వ్యాకరణ నిర్మాణం అంతా ధాతు ప్రత్యయ సంయోగం మీదనే ఆధారపడ్డ భాషలు. 3. ద్వ్యచ్క ధాతువులు కలిగి ప్రతిపదంలో మూడు హల్లులు కలిగి ఉన్న సెమెటిక్ భాషలు.

అయితే తరువాత కాలంలో లాటిన్, గ్రీకు, సంస్కృతాల కంటే ఇంకా క్లిష్టతరమయిన నిర్మాణం ఉన్న కొన్ని అమెరికన్- ఇండియన్ భాషలు వెలుగులోకి వచ్చాయి. ఇలాంటి భాషల్ని అతి సంశ్లేషణాత్మక భాషలు (Polysynthetic Languages) అన్నారు. ఈ విభాగం ఒక భాష సాధారణ లక్షణాన్ని సూచించినా ఇది నిర్దుష్టం కాదు. ఒకే భాష కొన్ని సందర్భాలలో ప్రత్యయరహితంగానూ, మరి కొన్ని సందర్భాలలో ప్రత్యయ సహితంగానూ ఉండవచ్చు.

చైనీస్లో తక్కువ సంఖ్యలోనే అయినా కొన్ని ప్రత్యయాలు లేకపోలేదు. అదే విధంగా వికరణాత్మక భాషలలో కొన్ని పద నిర్మాణాలు మిగిలిన వాటి కంటే క్లిష్టతరంగా ఉంటాయి. కొందరు పండితులు సంశ్లేషణాత్మక భాషలే మానవ భాష ఉచ్ఛ స్థితికి చెందినవని అపోహపడ్డారు. వీటన్నింటి గురించి క్రమంగా తెలుసుకుందాం.

(ఎ), విశ్లేషణాత్మక/ప్రత్యయరహిత భాషలు:

1. విశ్లేషణాత్మక భాషల్లో భావ ప్రకటన అచ్చంగా వికారం పొందని శబ్దాలచేతనే జరుగుతుంది. ఆ శబ్దాలు ఏ విధమయిన వ్యాకరణ కార్యాలకూ లోనుగావు. అంటే ఈ భాషల్లో శబ్ద విభాగం (Parts of Speach) నామాలు, క్రియలు, ఇశేషణాలు అనేవి ఉండవు. 2. ఈ భాషలు అధికంగా ఏకాచ్కాలయిన ధాతువుల్ని కలిగి ఉంటాయి. ఇవి ఆపరివర్తనాలు. ఈ ధాతువులు భిన్న స్వరాలతో ఉచ్చరించబడతాయి.

3. సమస్వరంగా (level tone) ఉచ్చరిస్తే, ఒక అర్థం, ఉదాత్తంగా (Rising tone) ఉచ్చరిస్తే ఇంకో అర్థం, అనుదాత్తంగా అంటే ఆరోహణంగా (Eipping tone) ఉచ్చరిస్తే వేరొక అర్థం, నీచంగా (Falling tone) ఉచ్చరిస్తే అన్యార్థం వస్తుంది. ఎలాంటి స్వరం పలికితే అన్నిటి కంటే భిన్నార్థం వస్తుంది.

ఉచ్చారణ స్వర సంఖ్యలో భేదం ఈ వర్గానికి చెందిన భాషల్లో వేరు వేరుగా ఉండవచ్చు. ఒక భాషలోని మాండలికాల్లోనూ భేదాలుండవచ్చు. కంటోనీస్, చైనీస్, సయామీన్ భాషలలో ఆరు రకాల స్వర భేదాలున్నాయి. బర్మీస్ భాషలో రెండు రకాల స్వర భేదాలున్నాయి. ఉన్న ఆఫ్రికన్ భాషలు ఈ వర్గంలోనివి.

సినో-టిబెటన్ భాషా కుటుంబంలోని భాషలు విశ్లేషణాత్మక భాషలు. ఇంచుమించుగా 500 నుంచి 700 వరకు అసంఖ్యాకంగా

పద క్రమమే ఈ భాషలకు వ్యాకరణం (Word order in the grammar ఉదా చిన్ చిహ్ నేను చిహ్ చిన్)

ఆమె (నేను ఆమెను చూశాను)

ఆమె చూడు నేను (ఆమె నన్ను చూసింది) As your

రాజు రక్షించు ప్రజలు (రాజు ప్రజల్ని రక్షిస్తాడు) మిన్ పో వాంగ్

ప్రజలు రక్షించు రాజు (ప్రజలు రాజును రక్షిస్తారు).

ప్రత్యయాత్మక భాష అయిన ఆంగ్లంలోనూ ఈ విశ్లేషణాత్మక భాషా లక్షణాలు అక్కడక్కడా కనిపిస్తాయి.

సంయోజనాత్మక భాష అయిన తెలుగులో కూడా ఇలాంటి లక్షణాన్ని చూడవచ్చు.

గాలి వీచెను చల్లగా వీచెను చల్లగా గాలి

చల్లగా వీచెను గాలి

గాలి చల్లగా వీచెను చల్లగా గాలివీచెన

వీచె గాలి చల్లగా

ఈ విధంగా ఒక వర్గానికి చెందిన భాషా లక్షణాలు అన్యవర్గానికి చెందిన భాషల్లోనూ కనిపిస్తుండటం చేత ఈ విభాగం పూర్తిగా నిర్దుష్టమయినది కాదంటారు.

(బి), సంయోజనాత్మక భాషలు:

వేరు వేరు అర్థాలున్న వివిధ శబ్దాలు (ప్రకృతులు, అనుబంధాలు, ప్రత్యయాదులు) గొలుసు కొక్కాల వలె, రైలు పెళ్ళెల వలె ఒక దానికొకటి చేరి ప్రత్యేక అర్థాన్నిస్తాయి. వీటినే సంయోజనాత్మక భాషలంటారు.

ప్రకృతికి చేరే ప్రత్యయాల్ని బట్టి (Affixes) ఈ వర్గంలోని భాషల్ని మూడు విధాలుగా విభజించవచ్చు.

1. పరానుబంధ సంయోజనాత్మక భాషలు (Suffix Agglutinative languages)-

ద్రావిడ భాషలు: తెలుగు - పెర్

పెర్ + ఉ

పేరు + గు

పెరుగు + చు

పెరుగుచు + ఉన్న

పెరుగుచున్న ఆది పెరుగుచున్నది

టర్కిష్ Oda (గది)

Odalar (గదులు)

Odadan (గది నుంచి)

Odalardan (గదుల మంచి)

యూరప్ - ఆల్టాయిక్ భాషలు, జపనీస్ భాషలు, బాస్క్ భాషలు ఈ వర్గానికి చెందినవి.

2. పూర్వానుబంధ సంయోజనాత్మక భాషలు (nPrefix agglutinative languages) ధాతువుకి పూర్వం ప్రత్యయాన్ని చేర్చటం. దక్షిణాఫ్రికాలోని బంటూ కుంటుంబానికి చెందిన భాషలో

గండ(ప్రజలు) లుగండ (భాష)

బగండ (జాతి) ఉగండ (దేశం)

సంస్కృతం- వి + హార విహార

సం + హార - సంహార

పరి + హార - పరిహార

ఉప + హార - ఉపహార

3. అంతరామబంధ సంయోజనాత్మక భాషలు (Infix agglutinative languages) ధాతువుల మధ్యలో ప్రత్యయాలు చేరే భాషలు,

సంతాలి - దల్ (కొట్టు)

దపల్ (కొట్టించు) అరబీ్బ క్ట్బ (రాయటం)

కిబ్(పుస్తకం) లన్ (వాలుక)

లిపన్ (భాష)

వేర్ (దర్శించు)

నజర్(చూపు)

పజిర్ (పర్యవేక్షకుడు)

నజరానా (బహుమతి)

Kanal turnejo"

ప్రకృతి ప్రత్యయాల్ని వేరు చేయటానికి వీలుగా సంయోజనాత్మక భాషా రూపాలుంటాయి. ప్రత్యయాత్మక భాషలో ఆ రీతిగా

సులభంగా విభజించలేం.

ఉదా -

టర్కీ లాటిన్

ప్రథమావిభక్తి సు ఆక

షష్టి

ద్వితీయ

పసు-నుమ్ ఆక్వే -యు ఆక్వమ్ సు-దన్ఆక్వా

లాటిన్ భాషలో పంచమి, షష్ఠి విభక్తుల్లో ప్రత్యయాలు బాగా సంసక్తమయ్యాయి. ప్రకృతులతో, చారిత్రక పరిజ్ఞానంతో కాని వాటిని వేరు చేయటానికి వీలుపడదు. అందుచేతే 19వ ఈ భాషావేత్తలు ప్రత్యయాత్మక దశ సంయోజనాత్మక దశ నుంచి పరిణమించిందని భావించారు. సంయోజనాత్మక భాషా గత వాక్యాలలోని పదాలు వ్యాకరణ కార్యాలకు లోనవుతాయి.

ఉదా - రాముడు ఇంటికి వెళ్ళాడు.

కృష్ణుడు రాముడింటికి వెళ్ళాడు.

రాముడు రావణుణ్ణి చంపాడు.

(3) సంశ్లేష, విశ్లేషణాత్మక భాషల కంటే సంయోజనాత్మక భాషలే అధిక సంఖ్యలో ఉన్నాయి. ప్రస్తుతం నశించిన ప్రాచీన సుమేరియన్ సాహిత్య భాష, వీలమయిట్ భాష, యూరల్-ఆల్టాయిక్ భాష, కకేషియన్ భాష ద్రావిడ భాషలు- ఈ వర్గానికి చెందినవి. ఫసిఫిక్ భాషలైన పాపస్ మొదలయినవి. ఆ స్ట్రేలియన్ భాషలు, సుడనీస్, హెూట్టట్లో - బుష్మన్ మొదలయిన భాషలు, అమెరికన్ భాషలు, బాస్క్ భాషా కుటుంబానికి చెందిన భాషలు కూడా సంయోజనాత్మక భాషా విభాగానికి చెందినవే.

ఈ భాషలలోని ప్రత్యయాలు చాలా వరకు విజ్ఞాత చరిత్ర కలవే.

ఆఫ్రికన్

(బి) సంశ్లేషణాత్మక భాషలు: లాటిన్, సంస్కృతం లాంటి ధాతువులు మార్పు చెందే సంస్కృతం లాంటి భాషలు, (సి). సంయోజనాత్మక లేదా వికరణాత్మక భాషలు: టర్కిష్, స్వాహిత్, ద్రావిడ భాషల వంటివి.

పైన పేర్కొన్న విభజన కూడా సరికాదని ఫ్రాంజ్ బాప్ ప్రపంచ భాషల్ని మరో మూడు విధాలుగా విభాగించాడు.

1. ధాతువులు మాత్రమే ఉండి, ధాతుప్రత్యయ సంయోగం లేని చైనీస్ వంటి భాషలు. ఈ భాషల్లో వాక్యంలోని పదాల సంబంధం వాటి ఉనికి పైనే ఆధారపడి ఉంటుంది.

2. ఏకాచ్క ధాతువులు కలిగి, వ్యాకరణ నిర్మాణం అంతా ధాతు ప్రత్యయ సంయోగం మీదనే ఆధారపడ్డ భాషలు.

3. ద్వ్యచ్క ధాతువులు కలిగి ప్రతిపదంలో మూడు హల్లులు కలిగి ఉన్న సెమెటిక్ భాషలు.

అయితే తరువాత కాలంలో లాటిన్, గ్రీకు, సంస్కృతాల కంటే ఇంకా క్లిష్టతరమయిన నిర్మాణం ఉన్న కొన్ని అమెరికన్- ఇండియన్ భాషలు వెలుగులోకి వచ్చాయి. ఇలాంటి భాషల్ని అతి సంశ్లేషణాత్మక భాషలు (Polysynthetic Languages) అన్నారు. ఈ విభాగం ఒక భాష సాధారణ లక్షణాన్ని సూచించినా ఇది నిర్దుష్టం కాదు. ఒకే భాష కొన్ని సందర్భాలలో ప్రత్యయరహితంగానూ, మరి కొన్ని సందర్భాలలో ప్రత్యయ సహితంగానూ ఉండవచ్చు. చైనీస్లో తక్కువ సంఖ్యలోనే అయినా కొన్ని ప్రత్యయాలు లేకపోలేదు. అదే విధంగా వికరణాత్మక భాషలలో కొన్ని పద నిర్మాణాలు మిగిలిన వాటి కంటే క్లిష్టతరంగా ఉంటాయి. కొందరు పండితులు సంశ్లేషణాత్మక భాషలే మానవ భాష ఉచ్చ స్థితికి చెందినవని ఆపోహపడ్డారు. వీటన్నింటి గురించి క్రమంగా తెలుసుకుందాం.

(ఎ). విశ్లేషణాత్మక/ప్రత్యయరహిత భాషలు:

1. విశ్లేషణాత్మక భాషల్లో భావ ప్రకటన అచ్చంగా వికారం పొందని శబ్దాలచేతనే జరుగుతుంది. ఆ శబ్దాలు ఏ విధమయిన వ్యాకరణ కార్యాలకూ లోనుగావు. అంటే ఈ భాషల్లో శబ్ద విభాగం (Parts of Speach) నామాలు, క్రియలు, ఇశేషణాలు అనేవి ఉండవు. 2. ఈ భాషలు అధికంగా ఏకాచ్కాలయిన ధాతువుల్ని కలిగి ఉంటాయి. ఇవి అపరివర్తనాలు. ఈ ధాతువులు, భిన్న స్వరాలతో ఉచ్చరించబడతాయి.

3. సమస్వరంగా (level tone) ఉచ్చరిస్తే, ఒక అర్థం, ఉదాత్తంగా (Rising tone) ఉచ్చరిస్తే ఇంకో అర్థం, అనుదాత్తంగా అంటే ఆరోహణంగా (Eipping tone) ఉచ్చరిస్తే వేరొక అర్థం,

నీచంగా (Falling tone) ఉచ్చరిస్తే అన్యార్థం వస్తుంది. ఎలాంటి స్వరం లేకుండా పలికితే అన్నిటి కంటే భిన్నార్థం వస్తుంది.

ఉచ్చారణ స్వర సంఖ్యలో భేదం ఈ వర్గానికి చెందిన భాషల్లో పేరు వేరుగా ఉండవచ్చు. ఒక భాషలోని మాండలికాల్లోనూ భేదాలుండేవచ్చు. కంటోనీస్, చైనీస్, సయామీన్ భాషలలో ఆరు రకాల స్వర భేదాలున్నాయి. బర్మీస్ భాషలో రెండు రకాల స్వర భేదాలున్నాయి.

సినో-టిబెటన్ భాషా కుటుంబంలోని భాషలు విశ్లేషణాత్మక భాషలు. ఇంచుమించుగా 500 నుంచి 700 వరకు అసంఖ్యాకంగా ఉన్న ఆఫ్రికన్ భాషలు ఈ వర్గంలోనివి.

పద క్రమమే ఈ భాషలకు వ్యాకరణం (Word order in the grammar)

ఉదా- వో

నేను

చిహ్

చూడు ఆమె (నేను ఆమెను చూశాను)

చిహ్

చిన్

ఆమె

చూడు

నేను (ఆమె నన్ను చూసింది)

ల (భాషా వారు పరిచయం) లాల

రక్షించు ప్రజలు (రాజు ప్రజల్ని రక్షిస్తాడు)

మిన్ పో

వాంగ్

ప్రజలు రక్షించు రాజు (ప్రజలు రాజును రక్షిస్తారు)

ప్రత్యయాత్మక భాష అయిన ఆంగ్లంలోనూ ఈ విశ్లేషణాత్మక భాషా లక్షణాలు అక్కడక్కడా కనిపిస్తాయి.

I Love Fish

Fish I Love

సంయోజనాత్మక భాష అయిన తెలుగులో కూడా ఇలాంటి లక్షణాన్ని చూడవచ్చు.

గాలి వీచెను చల్లగా వీచెను చల్లగా గాలి చల్లగా వీచెను గాలి

గాలి చల్లగా వీచెను చల్లగా గాలివీచెను

వీచెను గాలి చల్లగా

ఈ విధంగా ఒక వర్గానికి చెందిన భాషా లక్షణాలు అవ్యవర్గానికి చెందిన భాషల్లోనూ కనిపిస్తుండటం చేత ఈ విభాగం పూర్తిగా నిర్దుష్టమయినది కాదంటారు.

(బి), సంయోజనాత్మక భాషలు:

వేరు వేరు అర్థాలున్న వివిధ శబ్దాలు (ప్రకృతులు, అనుబంధాలు, ప్రత్యయాదులు) గొలుసు కొక్కాల వలె, రైలు పెట్టెల వలె ఒక దానికొకటి చేరి ప్రత్యేక అర్థాన్నిస్తాయి. వీటినే సంయోజనాత్మక భాషలంటారు.

ప్రకృతికి చేరే ప్రత్యయాల్ని బట్టి (Affixes) ఈ వర్గంలోని భాషల్ని మూడు విధాలుగా విభజించవచ్చు.

1. పరానుబంధ సంయోజనాత్మక భాషలు (Suffix Agglutinative languages)-

ద్రావిడ భాషలు: తెలుగు పెర్

పెర్ + ఉ

పేరు + గు

పెరుగు + చు

పెరుగుచు ఉన్న

పెరుగుచున్న+అది

పెరుగుచున్నది.

టర్కిష్ Oda (గది)

Odalar (గదులు)

Odadan (గది నుంచి)

Odalardan (గదుల మంచి)

యూరప్ ఆల్టాయిక్ భాషలు, జపనీస్ భాషలు, బాస్క్ భాషలు ఈ వర్గానికి చెందినవి.

2. పూర్వామబంధ సంయోజనాత్మక భాషలు (BPrefix agglutinative languages) ధాతువుకి పూర్వం ప్రత్యయాన్ని చేర్చటం. దక్షిణాఫ్రికాలోని బంటూ కుంటుంబానికి చెందిన భాషలో

గండ (ప్రజలు) లుగండ (భాష)

బగండ (జాతి) ఉగండ (దేశం)

సంస్కృతం- వి + హార విహార

సం + హార - సంహార

పరి + హార - పరిహార

ఉప + హార - ఉపహార

NO.1 NOWCANCION ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం CAME

3. అంతరామబంధ సంయోజనాత్మక భాషలు (Infix agglutinative languages) ధాతువుల మధ్యలో ప్రత్యయాలు చేరే భాషలు,

సంతాలి - దల్ (కొట్టు)

దపల్ (కొట్టించు) అరబీ్బ క్ల్బ (రాయటం)

కిబ్(పుస్తకం) లన్ (వాలుక)

లిపన్ (భాష)

వేర్ (దర్శించు)

నజర్(చూపు)

పజిర్ (పర్యవేక్షకుడు)

నజరానా (బహుమతి)

ప్రకృతి ప్రత్యయాల్ని వేరు చేయటానికి వీలుగా సంయోజనాత్మక భాషా రూపాలుంటాయి. ప్రత్యయాత్మక భాషలో ఆ రీతిగా

సులభంగా విభజించలేం.

ఉదా -

టర్కీ లాటిన్

ప్రథమావిభక్తి సు ఆక

షష్ఠి

ద్వితీయ

పసు-నుమ్ ఆక్వే -యు ఆక్వమ్ సు-దన్ఆక్వా

లాటిన్ భాషలో పంచమి, షష్ఠీ విభక్తుల్లో ప్రత్యయాలు బాగా సంసక్తమయ్యాయి. ప్రకృతులతో, చారిత్రక పరిజ్ఞానంతో కాని వాటిని వేరు చేయటానికి వీలుపడదు. అందుచేతే 19వ ఈ భాషావేత్తలు ప్రత్యయాత్మక దశ సంయోజనాత్మక దశ నుంచి పరిణమించిందని భావించారు. సంయోజనాత్మక భాషా గత వాక్యాలలోని పదాలు వ్యాకరణ కార్యాలకు లోనవుతాయి.

ఉదా - రాముడు ఇంటికి వెళ్ళాడు.

కృష్ణుడు రాముడింటికి వెళ్ళాడు.

రాముడు రావణుణ్ణి చంపాడు.

(3)సంశ్లేష, విశ్లేషణాత్మక భాషల కంటే సంయోజనాత్మక భాషలే అధిక సంఖ్యలో ఉన్నాయి. ప్రస్తుతం నశించిన ప్రాచీన సుమేరియన్ సాహిత్య భాష, వీలమయిట్ భాష, యూరల్-ఆల్టాయిక్ భాష, కకేషియన్ భాష ద్రావిడ భాషలు- ఈ వర్గానికి చెందినవి. ఫసిఫిక్ భాషలైన పాపస్ మొదలయినవి. ఆ స్ట్రేలియన్ భాషలు, సుడనీస్, హెూట్టట్లో - బుష్మన్ మొదలయిన భాషలు, అమెరికన్ భాషలు, బాస్క్ భాషా కుటుంబానికి చెందిన భాషలు కూడా సంయోజనాత్మక భాషా విభాగానికి చెందినవే.

ఈ భాషలలోని ప్రత్యయాలు చాలా వరకు విజ్ఞాత చరిత్ర కలవే.

ఆఫ్రికన్

జి (భాషా శాస్త్రి పరిచయం

(సి) సంశ్లేషణాత్మక లేదా ప్రత్యయాత్మక భాషలు:

ఈ భాషలలో పదాలు పని చేసే తీరుము వ్యాకరణ శాస్త్రం వివరిస్తుంది. పదాలు పని చేసే తీరు వాటి మీద చేరే ప్రత్యాయాల పై ఆధారపడి ఉంట ది. ప్రత్యయమంటే (affic), పూర్వ ప్రత్యయమంటే (Prefix), అంతర్ ప్రత్యయమంటే (Infix) అంత ప్రత్యయం అంటే (Suffilis) అని అర్థం.

ప్రత్యయాలు చేరేటప్పుడు అంతరంగికమయిన సంధి మార్పులు (Internal Changes) జరగవచ్చు. నామాలకు విభక్తులు చేరేటప్పుడు కలిగే మార్పుల్ని నామ వికరణమని (declension), ధాతువులకు క్రియా విభక్తులు చేరేటప్పుడు కలిగే మార్పుల్ని ధాతు వికరణమని

(Conjugation) అంటారు.

ఈ భాషలలోని ప్రత్యయాలు చాలా వరకు అవిజ్ఞాత చరిత్ర కలవి.

ఈ భాషలలోని ధాతువులు నిర్మాణాన్ని బట్టి రెండు విధాలు.

1. ఉద్వర్తవ క్షమాలు: మార్పుకు లోనయ్యే ధాతువులున్న సంస్కృతాది భాషలు, బుర్ బోర్

గమ్ - గచ్ఛ మొ॥వి.

2. అంతర్వ్యపరిణామ ధాతు భాషలు (Intermutative languages);

ఇవి హల్ ప్రధానమయిన భాషలు. ఉదాహరణకు అరబ్బీ, హిబ్రూ మొ॥న భాషలు.

నాలుక భాష

అభిభాషకుడు

అసనియత్- భాషాశాస్త్రం.

వ్యవహారంలో తెలుగు సంయోజనాత్మక దశ నుంచి ప్రత్యయాత్మక దశలోకి వచ్చినట్లుగా కనిపిస్తుంది.

వచ్చుచున్నవాడు వచ్చుచున్నాడు - వస్తున్నాడు.

చేయవలయును - చేయాలి.

తినవిమ్మో- తిననీ మొ||వి.

ప్రత్యయాత్మక షల సంఖ్య, సంయోజనాత్మక భాషల సంఖ్య కంటే చాలా తక్కువ. కాని ఇండో-యూరోపియన్ భాషలు, సెమెటిక్ భాషలు ఈ వర్గానికి చెందినవే.

కాని అనేక ప్రత్యయాత్మక భాషలలో విశ్లేష, సంయోజనాత్మక లక్షణాలు కనిపిస్తుండటం చేత ఈ విభజనలో కొంత అస్పష్టత చోటు చేసుకొంది.

(డి) అతి సంశ్లేషణాత్మక భాషలు (Poly - Synthetic Languages):

వాక్యంలోని అనేక పదాలు ఒకే పదంగా కలసిపోవటం లేదా కుదించుకుపోవటం. అమెరికాలో రెడ్ ఇండియన్లు మాట్లాడే భాషలు ఈ కోవలోకి వస్తాయి.

ఒవీదా (Oneida)= నేను గ్రామం కోసం చూస్తున్నాను.

మాంటిజామా (Montezuma) = నాయకుడు ఆగ్రహిస్తే స్వర్గానికి పోయేటట్లు కాలుస్తాడు మొ||వి.

ఫింక్ (Finck) అనే భాషావేత్త ప్రపంచంలోని భాషల్ని ఈ విభజనలో 8 వాధాలుగా విభాగించాడు. అయితే ఇది అంత ప్రాచుర్యం

కాలేదు. అవి:

1. ధాతు విశ్లేషణాత్మకాలు (root-isolating) చైనీస్.

2. ప్రాతిపదిక విశ్లేషణాత్మకాలు (Stem isolating) సమోన్

3. ధాతు సంశ్లేషణాత్మకాలు (root-inflected) అరబిక్ 4. ప్రాతిపదిక సంశ్లేషణాత్మకాలు (stem-inflected) - so 5. సమూహ సంశ్లేషణాత్మకాలు (group-inflected)- జార్జియన్

6. పర్యా వర్తి సంయోగాత్మకాలు (juxtaposing agglutinative) సుబియా

7. సంయోజనాత్మకాలు (agglutinative)- టర్కిష్

8. అతి సంషేశణాత్మకాలు (poly-synthetic) - ఎస్కిమో

మరి కొంత మంది భాషలలోని ధ్వనులను బట్టి భాషా విభజనను చేశారు. దీనిని "ధ్వని సంబంధ విభజన' అన్నారు. (Phonologi- cal Classification) ఇవి:

1. త్రిస్వర భాషలు: అరబిక్ మొ॥వి

2. పంచ స్వర భాషలు : తెలుగు మొ||వి

3. సప్త స్వర భాషలు: ఆధునిక లాటిన్ మొ॥వి

మొత్తం మీద భాషావిభజనని మూడు స్థాయిల్లో చేయవచ్చు.

(i) ధ్వని సంబంధి విభజనం (ponological classification) (ii) పదాంశ సంబంధి విభజనం (morphological classification)

(ii) వాక్యసంబంధి విభజనం (syntactical classification

పై మూడు స్థానాలలోనూ పదాంశ సంబంధి విభజన మేలయినదనేది లేమన్ అనే భాషా శాస్త్రవేత్త అభిప్రాయము. (of the three linguistic levels, for which classification has been attempted, that for the morphological level is clearly the most success- ful-"Lehmann" Historical linguistics - An introduction, P-60)

4.4 పదాంశ విభజనలోని లోపాలు:

1. ఇది పాత విభజన, ఎందుకంటే ఇప్పుడు విశ్లేషణాత్మక భాషగా పరిగణించిన చైనీస్ భాష ఒకప్పుడు సంయోజనాత్మక భాషగా ఉన్నట్లు తెలుస్తుంది.

2 చైనీస్ భాష కేవలం ఏ కాచ్యం కాదు. ఇందులో ద్వచ్చ శబ్దాలతో కూడిన సమాసాలు ఉన్నాయి.

3 సిపో-టిబెటన్ కుటుంబానికి సంబంధించిన అనేక భాషలు పాక్షికంగా సంయోజనాత్మక భాషలు, పాక్షికంగా విశ్లేషణాత్మకాలు

4. ఇండో - యూరోపియన్ కుటుంబానికి చెందిన అనేక భాషలు ప్రత్యయాత్మక స్థితి లేక సంశ్లేషణాత్మక స్థితి నుంచి విశ్లేషణాత్మకతను అధిగమిస్తున్నాయి. ఆంగ్ల భాష ఈ విషయంలో ముందున్నది.

ఉదా :. We love fish, drive slow.

5. ప్రత్యయాత్మకమయిన ఆంగ్ల భాషలో సంయోజనాత్మకత ఉండటం విశేషం.

6 ఒకే భాష సంయోజనాత్మకానికీ, ప్రత్యయాత్మకానికి కూడా ఉదాహరణగా నిలబడుతుంది. లేదా ప్రత్యయాత్మకం అతి సంశ్లేషణాత్మకం అవుతోంది. లేదా అతి సంశ్లేషణాత్మకం విశ్లేషణాత్మకం అవుతోందని సఫీర్ అనే భాషవేత్త అభిప్రాయపడ్డాడు. అంటే కచ్చితమయిన నియతి లేదని స్పష్టమవుతుంది.

7 ప్రత్యయాత్మకమయిన సంస్కృత భాషలో వ్యతిరేకార్థం స్వతంత్ర పదం చేత అభివ్యక్తం అవుతుంది. అంటే సంయోజనస్థితి అన్నమాట. సంయోజనాత్మకాలయిన తెలుగు మొదలయిన ద్రావిడ భాషల్లో అంతః ప్రత్యయంతో ఈ అర్థం వస్తుంది. అంటే ప్రత్యయాత్మకతను అందుకొండటుందని అర్థం.

ఉదా: సంస్కృతం తెలుగు

వక్షోచతి, శోకించడు కాంక్షించడు నౌకాంక్షతో

8 విశ్లేషణ, సంశ్లేషణ, అతిసంశ్లేషణ మొదలయిన పదాలు భాషల్లోని పరిణామ తరంగాల్ని (drifts) సూచించేవే కాని, ఒకానొక నిర్దిష్టస్థితిని తెలపవని సఫీర్ అభిప్రాయపడ్డాడు.

9 వీదయినా భాష బాగా మార్పుచెంది చెంది విశ్లేషణ స్థితినయినా అందుకోవచ్చు. లేదా ఘనీభవించి విశ్లేషణాత్మక స్థితి నుంచి అతి సంశ్లేషణాత్మక స్థితిని అందుకోవచ్చునని సఫీర్ భావించాడు.

10 farmer, goodness, thicker thickest, books booking మొదలయిన ఆంగ్ల పదాలలో సంయోజనాత్మక లక్షణాన్నే చూడవచ్చు. -er, -ness, --est, -s, -ing మొదలయిన పదాంశాల్ని సులభంగా విడదీయవచ్చు. కాని man - men, deep-depth మొదలయిన వాటిలో పై రీతిగా పదాంశాల్ని విడగొట్టడం సాధ్యం కాదు. మొదట పేర్కొన్న వాటిలో ప్రత్యయాలు అంతాగమాలు. man - men మొదలయిన వాటిలో ప్రత్యయాలు సమవాక్యాన్ని పొందాయి. ఇలాంటి ఉదాహరణలలోనే సంశ్లేషణాత్మక ఆంగ్లభాష అంటే సరిపోతుంది. ఈ రకంగా మొత్తం మీద కొన్ని దోషాలున్నా, భాషల్ని పరిశీలించటానికి భాషా శాస్త్రంలో ఈ పరిగణన అనివార్యమయింది. Gerpla sulgator) 000 Cool (1)

సమీక్ష:- భాషా వర్గీకరణము, అందులోని భౌగోళిక, పదాంశా, గుణ వర్గీకరణ, దాని లోపాలను సమీక్షించారు. బడ

ప్రశ్నలు

1. ప్రపంచ భాషా వర్గీకరణను తెల్పి, అందు భౌగోళిక వర్గీకరణను గూర్చి రాయండి.

2. పదాంశాను గుణ వర్గీకరణను గూర్చి సవిస్తరంగా 'రాయండి.

ఆధార గ్రంథ పట్టిక

1. Bloomfield, Leonard 1933, Language. New York : Holt

2. Lehmann Winfred P. 1962 Historical Linguistics : An Introduction New York: Holt

3. సుబ్రహ్మణ్యం పి.ఎస్. 1984. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయము, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ 4.

4. సుబ్రహ్మణ్యం పి.ఎస్. 1984, ద్రావిడ భాషలు 1977 పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్.

ధ్వని శాస్త్రం - ఉచ్చారణాత్మక ధ్వని శాస్త్రం - ధ్వని తరంగాత్మక ధ్వని శాస్త్రం - శ్రవణాత్మక ధ్వని శాస్త్రం ముఖ యంత్రం ఉచ్చారణావయవాలు

పాఠ్యాంశ నిర్మాణ క్రమం

6.1 ధ్వని శాస్త్రం - నిర్వచనం 6.2 ధ్వని విజ్ఞానం - ప్రయోజనం

6.3 భాషా ధ్వనుల ఉత్పత్తి

6.4 భాషా ధ్వని అవస్థలు

6.5 ఉచ్చారణాత్మక ధ్వని శాస్త్రం

6.6 ధ్వని తరంగాత్మక ధ్వని శాస్త్రం రాత్రి దల్పులు

6.7 శ్రవణాత్మక ధ్వని శాస్త్రం

6.8 ఉత్పత్తిని బట్టి బాషా ధ్వనుల వర్గీకరణ

6.9 వాగింద్రియాల అనువర్ణవం

లక్ష్యం:- ధ్వని శాస్త్ర నిర్వచనాన్ని భేదాలను ముఖయంత్ర - ఉచ్చారణ అవయవాలను గురించి తెలుసుకుంటారు.

6.1 ధ్వని శాస్త్రం - నిర్వచనం

ధ్వనుల ఉచ్చారణాన్ని అభివర్ణించి, అవి ఏ వర్గానికి చెందుతాయో, అలాంటి ఉచ్చారణకు ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ తోడ్పడే మానవ శరీరావయవాలు ఎలాంటివో నిరూపించేది ధ్వని శాస్త్రం లేదా ధ్వని విజ్ఞాన శాస్త్రం (Phonetics). ఒకానొక భాషలోని ధ్వనుల్ని, వాటితో ఏర్పడ్డ వర్ణాల్ని, వర్ణక్రమాన్ని వివరించే దానిని ధ్వని విజ్ఞాన శాస్త్రం (Phonology) అంటారు.

మానవుడి సంపూర్ణాభిప్రాయం వాక్యం మూలంగా ప్రకటితమవుతుంది. శాబ్దికులీ వాక్యం నుంచి పదాల్ని ఉద్ధరిస్తారు. పదాల నుంచి వర్ణాలను ఉద్ధరిస్తారు. వర్ణంలో ఒకటి గాని, అంతకంటే ఎక్కువగాని ధ్వనులుంటాయి. కాబట్టి భాషలో ఉన్న అతి కనిష్టాంశాన్ని ధ్వని (Sound) అని అనవచ్చు. అయితే మానవుల ఏడ్పులు, నవ్వులు, ఈలలు మొదలయినవి భాషా ధ్వనులు కావు. వాటి వల్ల కొంత భావ ప్రకటన జరగవచ్చు. అయినా అవి ఈ పరిధిలోకి రావు.

భాషా శాస్త్రాధ్యయనం చేసే వాళ్ళకు ఈ ధ్వని పరిజ్ఞానం చాలా అవసరం. ధ్వని పరిజ్ఞాన ప్రాతిపదిక పైనే వారి భాషా శాస్త్ర పాటవం ఆధారపడి ఉంటుంది. అందుచేత ధ్వని పరిజ్ఞానానికి శిక్షణ అత్యంతావశ్యకం.

ప్రాచీనకాలంలో సాహిత్యానికే ప్రాధాన్యం ఉండేది. అందుకోసం వ్యాకరణాలు విరివిరిగా వచ్చేవి. ఇప్పుడు వ్యవహారంలో ఉన్న భాష, దాని మాండలిక భేదాలు, అందులోని

ఉచ్చారణా భేదాలు, ధ్వనుల్లో నియతంగా కలిగే మార్పులు, భాషా వ్యవస్థ అవగాహనానికి బాగా తోడ్పడతాయి.

62 ధ్వని విజ్ఞానం - ప్రయోజనాలు

ధ్వని విజ్ఞానం వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. అవి:

1. పరిశోధనలు చేసి ఇంతకు పూర్వం గుర్తించని అనేక ధ్వని భేదాల్ని గుర్తించవచ్చు. అవి ప్రధాన ధ్వనులో, అప్రధాన ధ్వనులో నిర్ణయించవచ్చు.

2. భాషా ధ్వనుల పరివర్తనాన్ని బట్టి వర్ణ నిర్ణయం చేయవచ్చు.

3. భాషా ధ్వనుల వర్గీకరణం మీదనే లిపి నిర్ణయం ఆధారపడి ఉంటుంది. ప్రధాన ధ్వనులకే ప్రత్యేక లిపి చిహ్నాలు అవసరం. అప్రధాన ధ్వనులకు లిపి చిహ్నాల అవసరం ఉండదు.

4. భాషా బోధనకు, భాషా వ్యాప్తికి తోడ్పడుతుంది.

5. వర్ణనాత్మక వ్యాకరణ రచనకే కాక చారిత్రక, తులనాత్మక వ్యాకరణాలకు కూడా ఈ విజ్ఞానం తోడ్పడుతుంది.

6. సాంకేతిక శాస్త్రజ్ఞులకు ధ్వని విజ్ఞానమెంతగానో సహకరిస్తుంది. షార్టుహ్యాండు, టైపు రైటింగు, కంప్యూటర్లు, నిస్తంత్రీ సంకేతాలు నిర్ణయించటంలో ఈ విజ్ఞాన అవసరం ఎంతయినా ఉంది.

6.3 భాషా ధ్వనుల ఉత్పత్తి

మానవ శరీరంలోని వాగింద్రియాల తోడ్పాటు వల్ల భాషా ధ్వనులు ఉత్పన్నమవుతాయి. వీటినే ధ్వని లేక వాక్ లేక ఉచ్చారణోత్పత్తి అవయవాలంటారు.

ఊపిరితిత్తుల నుంచి పెదవుల వరకు ఉన్న ఈ విభాగాన్ని ధ్వన్యుత్పత్తి అవయవ విభాగమంటారు. వాగింద్రియాల ప్రధాన వ్యాపారం వాగుత్పత్తి కాదు. ఊపిరి పీల్చటం, ఆహార స్వీకారాదులు వీటి ముఖ్య వ్యాపారం. ఇది జంతు కోటికంతకూ వర్తించే లక్షణం. ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తూనే మానవుడి విశిష్ట లక్షణాన్ని కూడా నిర్వహిస్తున్నాడు.

వాగుత్పత్తి లేకుండా కూడా మానవుడు మనగలుగుతాడు. మూగవాళ్ళను మనం చూస్తూనే ఉంటాం. అత్యంత ప్రాచీన కాలంలో మానవులంతా జంతువుల లాగానే ధ్వనులు చేస్తూ ఆహార సముపార్జనాదులు కావిస్తూ చెట్ల తొర్రలలో, కొండగుహలలో జీవిస్తుండే వాళ్ళనీ, క్రమంగా భాష ఆ తర్వాత నాగరికతా అలవడ్డాయని అంటారు. భాష సంక్రమిత వ్యాపారమని, శ్వాసనాదులు సహజ వ్యాపారాలని కొందరు భావిస్తారు.

గాలిని లోపలికి పీల్చిన తరువాత అది బయటికి నిర్గమించేటప్పుడు,ఆ ప్రవాహగతిలో స్వభాగ అవయవాలు కదలించటం లేక చేయటం వల్ల ధ్వనులు ఉత్పన్నమవుతాయి. కాబట్టి శ్వాస ప్రవాహం గట్టిగా ఉంటేనే భాషా ధ్వన్యుత్పత్తి సంభవం.

మార్పు

ధ్వని అమూర్త పదార్థం. వినగలగటమే గాని చూడగలగటం కష్టం. దీని ఉత్పత్తికి ఆధారమయిన కొన్ని అవయవాలు మాత్రమే కనిపిస్తాయి.

6.4 భాషా ధ్వని అవస్థలు

-భాషా ధ్వనికి ప్రధానంగా మూడు అవస్థలున్నాయి.

1. ఉత్పత్తి

2. తరంగ రూపం

3. శ్రవణం

(ఎ). ఉత్పత్తి

వక్త వాగుత్పత్తి అవయవ చలనం వల్ల ధ్వని ఉత్పన్నమవుతుంది. ఈ ఉత్పాదన క్రమం దృశ్యా దృశ్యం.

(బి). తరంగ రూపం

ఉచ్చరితమయిన ధ్వనులు పెదవుల్ని దాటి గాలిలో కలసిపోతాయి. అవిశ్రోత చెవికి చేరే లోపల శబ్దం తరంగరూపంలో

ఉంటుంది.

(సి). శ్రవణం

చెవికి సోకిన ఈ వాయు తరంగాలు శ్రోత కర్ణేంద్రియాల్లో ఉన్న కర్ణభేరి లోపలి భాగం చేత స్వీకరించబడి, అందులోని సందేశ వాహకాలయిన నరాల ద్వారా మెదడుకు చేరతాయి. ఈ శ్రవణావస్థ అగోచరం.

పై మూడు అవస్థలలో ఏ అవస్థనయినా ఆధారంగా స్వీకరించి భాషా ధ్వనుల్ని వర్గీకరించవచ్చు.

6.5. ఉచ్చారణాత్మక ధ్వని శాస్త్రం (Articulatory Phonetics)

ఒక ధ్వనిని ఉచ్చరించేటప్పుడు ముఖ యంత్రంలోని అవయవాలు ఏ విధంగా ప్రవర్తిస్తున్నాయని చెప్పేది ఉచ్చారణాత్మక ధ్వని శాస్త్రం. ధ్వన్యోచ్చారణ జరిగేటప్పుడు ముఖ యంత్రంలో జరిగే మార్పుల్ని గురించి పరిశీలించే ధ్వని శాస్త్ర శాఖని ఉచ్చారణాత్మక ధ్వని శాస్త్రమంటారు.

6.6. ధ్వని తరంగాత్మక ధ్వని శాస్త్రం (Acoustic Phonetics)

మనం ధ్వనులని ఉచ్చరించేటప్పుడు అవి గాలిలో కలిగించే విభిన్న ధ్వనులని ఉచ్చరించేటప్పుడు అవి గాలిలో కలిగించే విభిన్న ధ్వని తరంగాలని యంత్రాల ద్వారా నమోదు చేసి వాటిలో ఉన్న భేదాలని పరిశీలించవచ్చు. ఈ విధంగా పరిశీలించి, పరిశోధన చేసే శాఖని ధ్వని తరంగాత్మక ధ్వని శాస్త్రం అంటారు. దీనికి ప్రయోగ ధ్వని శాస్త్రం (Laboratory Phonetics) అనీ, యాంత్రిక ధ్వని శాస్త్రం (Instrumental Phonetics) అనీ, ప్రయోగాత్మక ధ్వని శాస్త్రం (Experimental phonetics) అనీ భిన్న వ్యవహారాలున్నాయి. అయితే పయిన పేర్కొన్న ఈ పరిశోధనకి యంత్రాలతోనూ అవి పని చేసే తీరుతోనూ భౌతిక శాస్త్రం తోనూ పరిచయం అవసరం. కాబట్టి ఇది ఈ శాఖలో ఈ పరిశోధన చేసే వారికే సాధ్యం. దీని వల్ల మన చెవులకి వినపడని సూక్ష్మభేదాలు తెలుస్తాయి. అయినా ధ్వని

శాస్త్రాన్ని గురించిన సామాన్య జ్ఞానానికి ఉచ్చారణాత్మక శాఖతో పరిచయం సరిపోతుంది. ఉచ్చారణాత్మక శాఖలో ముఖ యంత్రంలోని అవయవాల కదలికని మనం చూడటానికీ, అనుకరించి పరిశీలించడానికీ అవకాశం ఉంది. కాబట్టి ఉచ్చారణాత్మక శాఖని గూర్చి ముందు క్షుణ్ణంగా తెలుసుకోవటం అవసరం.

6.7. శ్రవణాత్మక ధ్వని శాస్త్రం (Auditory Phonetics):

ఉచ్చరితాలయిన ధ్వనుల వాయు తరంగాలు చెవిలోకి ప్రవేశించి అవి కర్ణభేరి, దానికి సంబంధించిన ఎముకల మీద ఎలాంటి మార్పులు కలిగిస్తాయనే దాన్ని పరిశీలించవచ్చు. అంటే వినికిడిని బట్టి ధ్వనుల్ని వర్గీకరించే విధానాన్ని శ్రవణాత్మక ధ్వని శాస్త్రమంటారు. అయితే ఇది కష్ట సాధ్యం. భాషా శాస్త్రానికి మిగిలిన రెండు శాఖల వల్ల తెలిసే జ్ఞానమే సరిపోతుంది. కాబట్టి భాషా శాస్త్రజ్ఞులు ఈ శాఖలో అంత ఎక్కువ పరిశోధన చెయ్యలేదు.

6.8. ఉత్పత్తిని బట్టి భాషా ధ్వనుల వర్గీకరణ:

ఊపిరితిత్తుల నుంచి పెదవుల వరకు గల మానవ శరీరం లోని వాగుత్పత్తి అవయవాలను రెండు రకాలుగా విభజించారు.

అవి :

బాలా నాగార్జున విశ్వవిద్యాలయం

1. ప్రత్యక్ష భాగస్వాములు

2. పరోక్ష భాగస్వాములు

ఎ. ప్రత్యక్ష భాగస్వాములు (Direct Participants)

ఇవి పెదవుల నుంచి కృకాగ్రం వరకు శరీర భాగమందు విస్తరించి ఉన్న అవయవాలు.

1. కృకాగ్రం లేక కాకలకం

2. స్వరపేటిక

3. నాదతంత్రులు లేక స్వర తంత్రులు

4. సప్తపథ

5. సప్తపథ కుడ్యం

6. లంబిక

7. మృదుతాలువు లేక స్నిగ్ధతాలువు

8. మూర్ధం

9. కఠిన తాలువు

10. దంతమూలం

11. పై ముందు పళ్ళ వరుస

12. పై పెదవి

13. కింది పెదవి

14. కింది పండ్ల వరుస

15. నాలుక కొన

16. జిహ్వాగ్రం

17. జిహ్వా మధ్యం

18. జిహ్వా మూలం

19

20.జిహ్వా పృష్ఠ

21. నాసికాంతర్భాగం

బి. పరోక్ష భాగస్వాములు (Indirect Participants)

ఊపిరితిత్తులు, శ్వాసకోశాలు, మెదడు, మెదడు నుంచి జ్ఞానేంద్రియాల వరకు ఉన్న నాడీమండల నిర్మాణం.

ధ్వనికి అత్యంత ప్రధానమైనది శ్వాస ప్రవాహం. ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు సరిగా లేకపోతే ధ్వమ్యుచ్చారణమే సరిగా ఉండదు. దీనికి సంబంధించని ధ్వనులు ప్రపంచంలో ఏ భాషలోనూ లేవు.

మెదడు ఆదేశం లేనిది వాగింద్రియాలు గాని, ఇతర అవయవాలు గాని పనిచేయవు. నరాలు కూడా పని చేయవు. సందేశ వాహకాలయిన నరాలు ధ్వన్యుచ్చారణకు సంబంధించినవి కాకపోయినా ఇవి లేనిదే ఉచ్చారణ లేదు.

పరోక్ష భాగస్వాములు కేవలం నేపథ్యంలో ఉండి వాగుత్పత్తికి ఉపయోగపడతాయి.

ఆ పై పేర్కొన్న ఈ ఆవయవాల్ని శాస్త్రకారులు స్థానం, కరణం అని రెండు విధాలుగా వింగడించారు. స్థానాలంటే ఉచ్చారణా స్థానాలు (Points of articultaion) కరణాలంటే ఉచ్చారణ కావించేవి (Articulators). స్థానాలు ప్రాయికంగా కదలనివి. కరణాలు కదలిక కలవి. నోటిలో పై భాగంలో ఉన్నవి స్థానాలు. కింది భాగంలో ఉన్నవి కరణాలు. సప్తపథ, నాసికారంధ్రాలు కూడా స్థానాలే. స్వరపేటికలో ఉన్న తంత్రులు మాత్రం స్థాన, కరణాలు రెండూ అవుతాయి.

ఏ అవయవాలకు, ఏ అవయవాంతర స్పర్శ వల్ల ధ్వన్యుత్పత్తి కలుగుతుందో చెప్పాలి. శ్వాస ప్రవాహగతిలో మార్పు కలిగించినపుడే ఉచ్చారణ ఏర్పడుతుంది. స్థాన కరణాలకు సంపూర్ణం గానో, అసంపూర్ణం గానో స్పర్శ ఉంటేనే ధ్వమ్యుచ్చారణ సంభవమవుతుంది. ప్రాచీన భారతీయులు స్థానానికి ప్రాధాన్యమివ్వగా, ఆధునిక భాషా శాస్త్రం మాత్రం స్థాన, కరణ, ప్రయత్నాదులకు అన్నింటికీ తుల్య ప్రాధాన్యాన్ని ఇస్తుంది.

6.9 వాగింద్రియాల అనువర్ణనం (Descriptim of Organs of Speech)

ఎ. పెదవులు

వాగుత్పత్తికి కింది పెదవి, పై పెదవి అత్యవసరాలు, శిశువు మొట్టమొదట వాగుత్పత్తికి ఈ అవయవాలనే ఉపయోగిస్తుంది. పాలు పీల్చటం (Milk Sucking) చేత పెదవులు గట్టిపడి అప్ప, అమ్మ లాంటి శబ్దాల ఉచ్చారణలో ఇవి తోడ్పడతాయి. పెదవుల నిర్మాణంలో లోపముంటే ఉచ్చారణ స్పష్టంగా ఉండదు.

బి. ఉచ్చరితమయ్యే ధ్వనులు

పెదవులు సంపూర్ణ స్పర్శమున్నప్పుడు ప ఫ బ భ మ' అనేధ్వనులు ఉచ్చరితమవుతాయి. వీటిని 'ఒష్ట్యాలు' అంటారు. ప్రాచీన వైయాకరణులు 'ఓష్ఠజా'లన్నారు.

పెదవుల్ని గుండ్రంగా చేయటం వల్ల 'ఉ ఊ ఒ ఓ'లు ఉచ్చరితమవుతాయి. ఆధునికులు వీటిని ఓష్ఠజాలంటారు. ఇవి ఆస్య పృష్ఠ భాగంలో ఉచ్చరితాలు కాబట్టి వీటిని పశ్చాదచ్చులు (back vowels) అంటారు.

సంస్కృతంలో 'వ' దంతోష్ఠ్యం (labio-dental), అంతస్థం. ఆంగ్లంలో 'ఫ్' దంతోష్ఠమే. పై దంతాల వెనుక భాగం స్థానం కాగా కింది పెదవి కరణం. ఆంగ్లంలో ఫ, వలు దంతోష్ఠ్యాలే కాక ఊష్మాలు కూడా.

మకారం ఉభయోష్ఠ్యాన నాసికం (Bilabial-nasal). కొన్ని భాషల్లో దంత్యోష్ఠ్యాను నాసిక 'మ' ఉంది.

ఇ, ఈ, ఎ, ఏలను ఉచ్చరించేటప్పుడు పెదవులు చెవుల వైపు విస్తరిస్తాయి. కాబట్టి వీటిని విస్తారిత స్వరాలంటారు. పి. ఉభయ దంత శ్రేణి

ఇవి మొత్తం 32. వీటిలో ముందు పళ్ళు మాత్రమే ఉచ్చారణకు ప్రధానం. వీటినే భేదక దంతాలు లేక కొరకుడు పళ్ళు అంటారు. వీటిలో అగ్రచ్ఛేదక దంతాలు నాలుగు (పైవి 2 కిందివి 2) వీటి పక్కల కింది, పైన, కుడి, ఎడమల నాలుగు పార్శ్వచ్ఛేదక దంతాలున్నాయి. వీటి పక్కనున్న వాటిని కోర పళ్ళంటారు. ఇవి కింద, పైన, కుడి, ఎడమల్లో ఉంటాయి. మిగిలినవి తిరుగలిపళ్ళు. (molar teeth) ఇవి మూడు. మూడోదాన్ని జ్ఞాన దంతం (wisdom tooth) అంటారు.

దంతాలు స్థానంగా ఉచ్చరితమయ్యే ధ్వనులు దంత్యాలు (dentals). ఉ. తెలుగులోని ప, ఫలు దంత్యోష్ఠ్యాలు. ఉభయదంత శ్రేణిలో నిమిత్తం ఉన్న ధ్వనుల్ని (Inter dental frications) అంతర్దం త్యోష్మాలంటారు. ఆంగ్లంలోని 'think, thank' వంటి లాలతో

పదాలలోని ఆది ధ్వనిని తీటా అని, though, this, that వంటి పదాలలోని ఆది ధ్వనిని 'డెల్టా' అనీ అంటారు. 202 డి. దంత మూలం/వర్త్యం (teeth ridge or alveolar ridge)

Op Bob odoo SCC Bouchoices Ce este comoo

ఇది కఠినతాలు భాగానికి, పై దంతాలకు మధ్య నుండే భాగం. అంటే పై దంతాల వెనుక ఉబ్బెత్తుగా ఉండే భాగం. ధంత మూలం స్థానంగా ఉచ్చరితమయ్యే ధ్వనుల్ని దంతమూలీయాలు లేక వర్త్యజాలు (alveolar sounds) అంటారు. తెలుగులో 5, 6, ల, చ, నలు ఈ కోవలోకి వస్తాయి.

తెలుగులో ఉన్న దంత్య నకారం దంత్య స్పర్శాలకు ముందు వచ్చినప్పుడు సలు దంత్యాలు ఆంగ్లంలో t, d, n, 1, 1, s లు దంత మూలీయాలు.

ఇ. కఠినతాలువు (hard palate)

మూర్ధానికి, దంత మూలీయానికి మధ్య గల ఉబ్బెత్తు భాగం. కఠిన తాలుపు స్థానంగా ఉచ్చరితమయ్యే ధ్వనులు తాలవ్యాలు.. సంస్కృతంలో చ వర్గం, ఇ, ఈ, ఏ, య, శలు తాలవ్యాలు. తెలుగులోని చ జ లు తాలవ్య స్పష్టాష్మాలు (Palatal affiricates). ఎఫ్. మూర్ధం (dome region)

F పక్ర వివరోపరి భాగంలో అత్యున్నత స్థానం. ఇది స్థానంగా ఉచ్చరితమయ్యే ధ్వనులను మూర్ధన్యం లేదా మూర్ధజాలంటారు. సంస్కృతంలో ఋ, ౠ, ట, ఠ, డ, ఢ, ణ, ర, ష, లు మొదలైన వాటిలోని 'ష'లు మూర్ధన్యాలు మూర్ధన్య స్పర్శాలయిన ట ఠ డ ఢ ణ లు భారతీయ భాషల్లో తప్ప మిగిలన ప్రపంచ భాషల్లో లేవు.

జి. స్నిగ్ధ తాలువు లేక హమమూలం (Velar)

మూర్ధన్యానికి, లంబికకు మధ్య గల తాయి భాగం ఇక్కడ ఉత్పన్నమయ్యే ధ్వమల్ని హమమూలీయా (Vellar) అంటారు. తెలుగులో క, గ, జ ఆంగ్లంలో k, g, సంస్కృతంలో కె.ఇ. గ, ఘ, జలను కంఠ్యాలంటారు.

హెచ్. లంబిక / కొండ నాలుక (uvula)

దీనిని 'అధిజిహ్వ' అని కూడా అంటారు. ఇది మృదు తాలువు విస్తృత భాగం (extension of velum). లంబిక సరిగా పని చేయకపోతే అనునాసిక, నిరనునాసిక భేదం తెలియదు. కంఠం నుంచి వచ్చే గాలి నాసిక ద్వారా వెళ్తే అనునాసికాలు ఉచ్చరితాలవుతాయి. కొండనాలుక నాసికా ద్వారాన్ని మూస్తే చిరమునాసికాలుచ్చరిత మవుతాయి. అనునాసిక, నిరనునాసిక భేదాన్ని కలిగించేది కొండ నాలుక.

అరబిక్ భాషలో క, గలు హనుమూలీయాలే కాక (Velar sounds) జిహ్వామూల కారణంగా కొండ నాలుక స్థానంగా ఉచ్చరితాలు. వీటినే పరహనుమూలీయ ధ్వనులు (uvular or postvelar sounds) అని అంటారు.

బి. జిహ్వ (Tongue):

ధ్వన్యుత్పత్తిలో అన్ని అవయవాల కంటే అత్యంత ప్రధానమైనది. కొన్ని భాషల్లో Tongue' అంటే కేవలం నాలుక అని అర్థమే గాక 'భాష' అనే అర్థంకూడా ఉండటాన్ని బట్టి నాలుకకు ఎంతటి ప్రాముఖ్యముందో ఊహించవచ్చు. ఉదాహరణకు ఉండింది.

రవిద్యాకేంద్రం

NON నాగార్జున విశ్వవిద్యాలయం జిహ్వను కరణం (articulator) అంటారు. అంటే చలించే స్వభావం కలది. పెదవుల నుంచి సప్తపథ వరకూ ఉన్న ధ్వమ్యుత్పత్తి అవయవాలతో దీనికి సంబంధం ఉంది. ఇది ఆస్య భాగమంతా వ్యాపించి ఉంది. జి

అయిదు భాగాలు. అవి.

1.(blade of the tongue)

2. జిహ్వా బరం (tip of the

ఉంది. జిహ్వాబర్సం (కొన) పెదవుల వరకు వస్తుంది. ఇది

3. జిహ్వామధ్యం (middle of the tongue)

4. చజిహ్వా మూలం (back of the tongue)

5. జిహ్వా సృష్టం (root of the tongue)

దండ విద్యాంధ్ర నది on లను తిన

నాలుక కొనను 'apex' అని కూడా అంటారు. దీని తోడ్పాటుతో ఉత్పన్నమయ్యే ధ్వనులు specal sounds. స్థాన కరణాల రెంటిని కలిపి వర్ణిస్తే దంత్యాలను apeco-dentals అంటారు.

జిహ్వను 'dorsum' అని కూడా అంటారు. ఇది కరణంగా గల ధ్వనుల్ని 'dorsal sounds' అంటారు. జిహ్వామూలం కరణం, హనుమూలం స్థానం గా గల ధ్వనుల్ని 'dorso-velar sounds' అంటారు.

వాలుక ప్రమేయం అత్యధికంగా ఉన్న ధ్వనులు ల, ళలు. 'ల' దంతమూలీయం, 'లో మూర్ధవ్యం. వీటిని ఉచ్చరించేటప్పుడు

నాలుకకు ఇరుపక్కల నుంచి గాలి నిర్గమిస్తుంది. అందుచేత వీటిని పార్శ్వికాలు (literals) అంటారు.

అచ్చులను ఉచ్చరించటంలో నాలుక ఎత్తును బట్టి అమెరికన్ భాషా శాస్త్రజ్ఞులు ఈ విధంగా వర్గీకరించారు.

ఉన్నత స్వరాలు (high vowels) ఇ, ఈ, ఉ, ఊవిన్న స్వరాలు (low vowels) ఆ, ఆ మొత్తం ఏడు ఎత్తుల్ని వారు చూపించారు.

నాలుకతో సంబంధం లేని ధ్వనులు - ఓష్యాలు. నాదతంత్రులలో ఉత్పన్నమైన ధ్వనులకు నాలుకతో పని లేదు.

జె. నాసికాంతర్భాగం (Nasal Cavity) orted Souఖండ

రూపం అంతా అనునాసిక ధ్వన్యుచ్చారణలో తొంబయి శాతం గాలి నాసిక నుంచి వెళ్ళుతుంది. నాసిక ద్వారా శ్వాస నిర్గమనం ఉన్న ధ్వనుల్ని అనునాసికాలంటారు. వర్గ ధ్వనుల లాగా స్థాన, కరణ సంయోగానంతరం వర్గ పంచమాక్షరాలైన జి.ఇ. ణ, న, శ్రీ లను

అనునాసికాలంటారు.

కె. కంఠమూలం

ఇక్కడ ఉచ్చరితమయ్యే ధ్వని హ. ఇది కంఠమూలీయోషం.

ఎల్. సప్తపథ

జిహ్వా పృష్ఠానికి, గళ వివర కుడ్య భాగానికి మధ్య ఉన్న దానిని సప్తపథ అంటారు. ఇది ఉచ్చారణావయవం కాకపోయినా ఉచ్చారణకు తోడ్పడుతుంది.

ఎమ్. గళబిలం(glottis)- కృకాగ్రం లేక స్వరపేటిక (sound box)

ఈ నాద

ఇది కృకాగ్రంలోని అవయవం. ఇందులో నాద తంత్రులతో కూడిన రెండు పెదవుల వంటి కండరాలుంటాయి. తంత్రులు ఒక దానికొకటి దగ్గరగా వచ్చి ద్వారాన్ని మూయటం, లేక కొంత మూయటం, లేక పూర్తిగా దూరంగా ఉండటం సంభవిస్తుంది.

నాద తంత్రులు రెండూ స్థాన కారణాలే. వాయు స్తంభనానంతరం స్ఫోటనం చేస్తే ఒక విధమైన ధ్వని పుడుతుంది. దీనిని glottal stop (?) అని అంటారు. ఈ ధ్వని తెలుగులో అచ్చుల్ని చదివేటపుడు హ్రస్వ దీర్ఘాల మధ్య వస్తుంది.

ఉదా. ఆ?ఆ, ఇ? ఈ. కొన్ని మధ్య ద్రావిడ భాషలలో ఈ ధ్వని ప్రత్యేక వర్ణం.

ఎన్. ప్రయత్నం (manner or method of articulation)

ధ్వన్యుత్పత్తికి స్థాన కరణాలతో పాటు ప్రయత్నం కూడా ఎంతో ముఖ్యం. స్థాన, కరణ సంయోగం ఎలా జరుగుతుందో వివరించటమే ప్రయత్నం..

ప్రాచీనులు ప్రయత్నాన్ని అభ్యంతర ప్రయత్నం, బాహ్య ప్రయత్నం అని రెండు విధాలని చెప్పారు.

1. అభ్యంతర ప్రయత్నం: పెదవుల నుంచి జిహ్వా మూలం వరకు ఉన్న అస్యభాగంలో జరిగే ప్రయత్నం. ఇది నాలుగు విధాలు.

1. స్పృష్టం

2. ఈషత్ స్పృష్టం

3. సంవృతం 4. వివృతం

2. బాహ్య ప్రయత్నం: ఆస్య బహిర్భాగంలో జరిగే ప్రయత్నం. జిహ్వా మూలం నుంచి కృకాగ్రం వరకు ఉన్న భాగాన్ని ఆస్య బహిర్భాగమంటారు. ఇవి 11 విధాలు.

1. శ్వాసం

2.నాదం ·

3. అల్పప్రాణం 4. మహాప్రాణం

5. సంవారం

6. వివారం

7. ఘోషం

8. ఆఘోషం

9. ఉదాత్తం

10. అనుదాత్తం

11. స్వరితం

కాగా ఆధునికులు ప్రాచీనులు పేర్కొన్న బాహ్య, అభ్యంతర ప్రయత్నాలకు సంబంధించని కొన్ని ప్రయత్న భేదాల్ని చెప్పారు.

అవి ఆరు.

1. అనునాసిక ప్రయత్నం

2. పాత్విక ప్రయత్నం

3. తాడిత ప్రయత్నం

4. కంపిత ప్రయత్నం 5. ఉష్ణ ప్రయత్నం 6. అంతస్థ ప్రయత్నం

ముఖ యంత్రం:



ఉచ్చారణావయవాలు ·

1.నాసికా ద్వారం

2. నాసికాంతర్భాగం

3. పెదవులు

4. పళ్ళు

5. వర్త్యం

6.కఠినతాలువు

7. మృదుతాలువు

8.కొండనాలుక

9.జిహ్వాసాగ్రం

10. జిహ్వామధ్యం

11. జిహ్వామూలం 12. సప్తపథ

13. కంఠ బిలం

14. నాదతంత్రులు

15. జిహ్వాగ్రం

ఉచ్చారణావయవాలు

ఉచ్చారణాత్మక ధ్వని శాస్త్రానికి పునాది వేసిన వారు మన ప్రాచీన సంస్కృత వైయాకరణులు. పాణినికి ముందు కాలంలోనే వారు శిక్షా, ప్రాతిశాఖ్యలలో సంస్కృత భాషలోని ధ్వనులు ఎలా ఉత్పత్తి అవుతాయో శాస్త్రీయంగా వివరించారు. వాటి ఆధారంగా ఇటీవలి కాలంలో పాశ్చాత్య పండితులు అన్ని భాషలకి వర్తించేటట్లు ధ్వని శాస్త్రాన్ని విస్తృత పరచి పరిష్కృతం చేశారు.

మనం ధ్వనుల్ని ఉత్పత్తి చేసేందుకు ఉపయోగించే అవయవాలు నోటిలో భాగాలూ, గొంతుకి, ముక్కు కాని ఈ అవయవాల ముఖ్య విధి ధ్వనులని ఉత్పత్తి చెయ్యడం కాదు. నోరు తినడానికి, ముక్కు, గాలి పీల్చడానికి, గొంతుక ఆహారమూ, గాలి లోపలికి పోవడానికి ఉద్దిష్టమయినవి. ఇతర జంతువులలో ఈ అవయవాలు మాట్లాడటానికి గాక, పైన చెప్పిన వ్యాపారాలకి మాత్రమే ఉపయోగించటం వల్ల ఈ విషయం స్పష్టమవుతుంది. మానవుడు మాత్రం ఈ అవయవాలని భాషా ధ్వనుల్ని ఉత్పత్తి చెయ్యడానికి కూడా ఉపయోగించుకొనే నేర్పు సంపాదించుకొన్నాడు.

సాధారణంగా ధ్వనులు ఊపిరితిత్తులలో నుంచి బయటకు వచ్చే గాలి గొంతుకలోనూ, వోటిలోనూ పీడనకు లోనవడం వల్ల పుడతాయి. ఒక్కొక్క ధ్వని పుట్టడానికి ఈ గాలి ఒక్కొక్క రకంగా మార్పుకు లోనవుతుంది. కాబట్టి ప్రతి ఒక్క ధ్వని ఏ విధంగా పుడుతుంది అనేది మనం గమనించవచ్చు. మనం విభిన్న ధ్వమలని ఉచ్చరించగలగటం ముఖ్యంగా మూడు విషయాల మీద

ఆధారపడి ఉంది. అవి:

1. స్వరపేటిక (larynx) లో కలిగే మార్పు.

2. గొంతుకలో గాని, నోటిలో గాని గాలి నిరోధించబడే సాఅథనం దీనిని ఉచ్చారణ స్థానం (Point of articulation) అంటారు. 3. గొంతుకలో గాని, నోటిలో గాని గాలిని నిరోధించే వ్యాపారంలో భేదం. దీనిని ఉచ్చారణ ప్రయత్నం (Manner ofarticulation) అంటారు.

ధ్వనుల విభజనకి ఈ మూడు మూల ఆధారాలు అయినా కొన్ని ధ్వనుల విషయంలో ఆనుషంగికోచ్చారణ (Secondary articulation) కూడా ఉంటుంది.

స్వరపేటికలో నాదతంత్రులు (Vocal cords) ఉంటాయి. ఇవి వేళ్ళాడే పొరలు లేక తెరలుగా గాలిపోయే మార్గానికి చెరొక వైపునా ఉంటాయి. వీటికి సాగే స్వభావం ఉంది. కాబట్టి ఇవి వాయు మార్గాన్ని పూర్తిగా కాని, కొంచెంగా కాని నిరోధించ గలవు. ఇవి కొంచెంగా వాయు మార్గాన్ని నిరోధించినప్పుడు కంపించడం వల్ల ధ్వనికి నాదత (Voicing) అనే గుణం వస్తుంది. నాదత ఉన్న ధ్వనుల్ని నాద ధ్వనులు (Voicad sounds) అంటారు. ఇవి కంపించకుండా వాయు మార్గాన్ని పూర్తిగా తెరచి ఉంచినప్పుడు పుట్టే ధ్వనుల్ని శ్వాస ధ్వనులు (Voicaless sounds) అంటారు. కచటతపలు శ్వాస ధ్వనులు. గజడదబలు నాద ధ్వనులు. నాద ధ్వనుల్ని ఉచ్చరించేటప్పుడు నాదతంత్రుల కంపనం మనం గొంతు మీద చెయ్యి పెట్టుకుని చూస్తే తెలుస్తుంది. మాద తంత్రులు వాయు మార్గాన్ని కొంత సేపు పూర్తిగా నిరోధించి, తరువాత వదిలితే అట్టే ధ్వనిని కంఠమూలీయ స్పర్శం (Glottal stop) అంటారు. దీనిని ఉచ్చరించేటప్పుడు వాయు మార్గ నిరోధం ఎక్కడా ఉండదు.

నాద తంత్రులు వాయు మార్గాన్ని అసమగ్రంగా నిరోధించినప్పుడు 'హ' అనే ధ్వని పుడుతుంది. గుసగుస ధ్వనులు (whisper sounds) కూడా వాద తంత్రులు వాయు మార్గాన్ని ఆసమగ్రంగా నిరోధిస్తాయి. గట్టిగా ఆరపడం, వేరొకరి గొంతుకతో మాట్లాడటం. మొదలయిన వాటిలో కూడా నాద తంత్రుల చలనం ప్రధానపాత్ర వహిస్తుంది.

ఊపిరితిత్తులలో నుంచి నోటిలోకి వచ్చిన గాలి సాధారణంగా ఏదో ఒక చోట నిరోధించబడుతుంది. ఈ నిరోధం పై భాగంలోని స్థానాన్ని, కింది భాగంలోని ఏదో ఒక కదిలే అవయవం (నాలుక లేదా కిందిపెదవి) తాకటం వల్ల గాని, సమీపించటం వల్ల గాని ఏర్పడుతుంది. ఈ నిరోధం ఏర్పడిన స్థానాన్ని స్థానం అనీ, దాన్ని తాకిన లేక సమీపించిన అవయవాన్ని కరణం అని అంటారు. ఈ విరోధం హల్లుల ఉచ్చారణలోనే ఉంటుంది. కాని అచ్చుల ఉచ్చారణలో ఉండదు. ఈ నిరోధంలో వైవిధ్యం వేరువేరు రకాల హల్లుల ఉచ్చారణను కలిగిస్తుంది. కాబట్టి హల్లులలో అంతర్విభజనకి స్థాన కరణ ప్రయత్నాలు మూడూ ఉపయోగిస్తాయి.

హల్లుల ఉచ్చరితాలయ్యే స్థానాలలో ముఖ్యమయినవి పై పెదవి, దంతాలు, దంతమూలం, తాలువు అగ్రభాగం, తాలువు మధ్య భాగం. తాలుపు మధ్య భాగం (Centre of the hard palate) స్థానంగా ఉచ్చరితాలయ్యే ధ్వనుల్ని మూర్ధన్యాలు (Retroflexes) అనీ వ్యవహరిస్తారు. మృదుతాలువు స్థానంగా ఉచ్చరితాలయ్యే ధ్వమల్ని కంఠ్యాలు (Velans) అంటారు. మృదు తాలువు చివరి భాగం స్థానంగా ఉచ్చరితాలయ్యే ధ్వనుల్ని పశ్చాత్ కంఠ్యాలు (uvulars) అంటారు. కంఠమూలం స్థానంగా ఉచ్చరితాలయ్యే ధ్వనుల్ని కంఠమూలీయాలు (Glottals) అంటారు.

కరణాలు కింది పెదవి, నాలుక భాగాలయిన జిహ్వాగ్రం, జిహ్వాసాగ్రం, జిహ్వా మధ్యం, జిహ్వామూలం.

కింది పెదవి, పై పెదవి కలియటం వల్ల కలిగే ధ్వనులు ఒష్ఠ్యాలు. కింది పెదవి, దంతాలూ కలియటం వల్ల కలిగే ధ్వనులు దంత్యోష్ఠాలు. జిహ్వాగ్రమూ, దంతాలూ కలియటం వల్ల తలిగే ధ్వనులు దంత్యాలు, జిహ్వాగ్రమూ, దంతమూలం కలయడం వల్ల కలిగే ధ్వనులు దంతమూలీయాలు. నాలుక మడతబడి తాలువు మధ్య భాగంలో కలియటం వల్ల కలిగే ధ్వనులు మూర్ధన్యాలు. జిహ్వాపాగ్రం, తాలుపు అగ్రభాగంలో కలియడం వల్ల కలిగే ధ్వనులు తాలవ్యాలు, జిహ్వామధ్యం మృదు తాలువుతో కలియడం వల్ల కలిగే ధ్వనులు కంఠ్యాలు, జిహ్వా మధ్యం మృదు తాలువు చివరి భాగంతో కలియడం వల్ల కలిగే ధ్వనులు పశ్చాత్కంఠ్యాలు,

పైన పేర్కొన్న స్థానాలు కాక కొన్ని భాషలలో మరికొన్ని భాగాలు కూడా ఉపయోగంలో ఉన్నాయి. ఉదాహరణకి ఇంగ్లీషులో పై పళ్ళ చివరలకీ, నాలుకకీ మధ్య నుంచి గాలి పయనించటం వల్ల ఏర్పడే ధ్వనులు (Q.F) ఉన్నాయి. వీటిని అంతర్దంత్యాలు (Inter-dentals) అంటారు. అలాగే అరబిక్ భాషలో సప్తపథ దగ్గర పుట్టే ధ్వనులు కూడా కొన్ని ఉన్నాయి.

సమీక్ష ధ్వని నిర్మాణం - శాస్త్ర విషయం - భాషా ధ్వమ్యుత్పత్తి విశేషాలు - ముఖయంత్రం వర్గీకరణాదులను పరిశీలించారు. ప్రశ్నలు

1. ధ్వని శాస్త్రం అంటే ఏమిటి? భేదాలను వర్గీకరించి వివరించండి.

2. ముఖయంత్ర పటాన్ని గీసి, భాగములను గుర్తించి వివరించండి. 3. భాషా ధ్వనులను వర్గీకరించి వివరించండి.

ఆధార గ్రంథ పట్టిక

1 Gleason (Jr.) H.A. 1961 An Introduction to Descriftive Linguistics, New York

: Holt

2. సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 1984 ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ 4.

3. సోమయాజి జి.జె. 1947 ఆంధ్ర భాషా వికాసము ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం – 3

ధ్వనుల ఉత్పత్తి, ప్రాచ్య పాశ్చాత్యుల ధ్వనుల వర్గీకరణ - అంతర్జాతీయ ధ్వని పట్టిక సంక్షిప్త చరిత్ర - అంతర్జాతీయ పట్టిక (ఐ.పి.ఏ) ఆవశ్యకత - ధ్వని సంకేతాల అనువర్తన

పాఠ్యాంశ నిర్మాణ క్రమం

7.1 ధ్వనుల ఉత్పత్తి

7.2 ప్రాచ్య పండితుల ధ్వనుల వర్గీకరణ 7.3 ఆభ్యంతర ప్రయత్న భేదాలు 7.4 బాహ్య ప్రయత్న భేదాలు

7.5 బాహ్య ఆభ్యంతర ప్రయత్నాల పట్టిక 7.6 పాశ్చాత్య పండితుల ధ్వనుల వర్గీకరణ 7.7 స్వరాలు

7.8 ధ్వనుల వర్గీకరణ - భిన్న దృక్పథాలు

7.9 అంతర్జాతీయ ధ్వని పట్టిక - సంక్షిప్త చరిత్ర

లక్ష్యం:- ధ్వని భేదాలను 6 ఉత్పత్తి క్రమాన్ని ప్రాచ్య పాశ్చాత్తుల కృషిని - అంతర్జాతీయ ధ్వని పట్టికల గూర్చి తెలుసుకుంటారు.

7.1 ధ్వమల ఉత్పత్తి:

మానవ శరీరంలో ధ్వనులన ఉత్పత్తి చేసేటందుకు ఉపయోగించే అవయవాలు:

1. నోటిలో ఉన్న భాగాలు

2. గొంతుక

3. ముక్కు

వాస్తవానికి పైన పేర్కొన్న అవయవాల ముఖ్యమయిన పని ధ్వనులను ఉత్పత్తి చెయ్యడం కాదు. నోరు తినడానికి, గొంతుక ఆహారమూ, నీరూ, గాలీ లోపలికి పోవడానికీ, ముక్కు గాలి పీల్చడానికీ, వదలటానికీ ఉద్దిష్టమయినవి. ఇతర జంతుజాలంలో ఈ అవయవాలు కేవలం పైన పేర్కొన్న పనులకు మాత్రమే ఉపయోగపడుతున్నాయి. మానవుడు మాత్రం ఈ అవయవాలను భాషా ధ్వనులను ఉత్పత్తి చెయ్యడానికి కూడా ఉపయోగించుకొనే నేర్పు సంపాందించుకొన్నాడు.

ధ్వనులు గాలిని ఊపిరితిత్తులలోకి తీసుకునేటప్పుడు గానీ లేదా ఊపిరితిత్తులలో నుంచి గాలి బయటకు వచ్చేటప్పుడు గానీ గాలి గొంతుక లోనూ, నోటిలోనూ పీడనకు గురి కావటం వల్ల పుడతాయి. భారతీయ భాషలలోనూ, ప్రపంచంలో అత్యధిక భాషలలోనూ ఊసిరితిత్తులలో నుంచి గాలి నిర్గమించేటప్పుడే ధ్వనులు పుడుతున్నాయి.

ఒక్కొక్క ధ్వని పుట్టటానికి ఊపిరితిత్తులలో మంచి బయటకు వెళ్ళే గాలి ఒక్కో రకంగా మార్పుకు లోనవుతుంది. అలా మార్పుకు లోనయినప్పుడు అక్కడ ధ్వన్యుత్పత్తి జరుగుతుంది. దీని వల్ల ప్రతి ఒక్క ధ్వనీ ఎలా పుడుతుందనేది మనం గమనించవచ్చు. మానవుడు విభిన్న ధ్వనులను ఉచ్చరించ గలగడం ముఖ్యంగా మూడు విషయాల మీద ఆధారపడి ఉంటుంది.

1. స్వర పేటికలో కలిగే మార్పు

2. గొంతుకలో గాని, నోటిలో గాని గాలి నిరోధించబడే స్థానం

3. గొంతుకలో గాని, నోటిలో గాని గాలిని నిరోధించే వ్యాపారంలో భేదం.

ఊపిరితిత్తులలో నుంచి నోటిలోకి వచ్చిన గాలి సాధారణంగా ఏదో ఒక చోట నిరోధానికి గురవుతుంది.

ఈ నిరోధం పయి

భాగంలోని స్థానాన్ని కింది భాగంలోని ఏదో ఒక కదిలే అవయవం తాకడం వల్ల గాని, సమీపించడం వల్ల గాని ఏర్పడుతుంది. ఈ వాయు నిరోధం ఏర్పడిన స్థానాన్ని స్థానం అనీ, దానిని తాకిన లేదా సమీపించిన అవయవాన్ని కరణం అనీ అంటారు.

వాయు నిరోధంలోని వైరుధ్యాన్ని ప్రయత్నమంటారు. ధ్వన్యుత్పత్తికి స్థాన కరణాలతో పాటు ప్రయత్నం కూడా ముఖ్యం.

స్థానకరణ సంయోగం ఏ రీతిగా జరుగుతోందో వివరించేది ప్రయత్నం.

1. స్థానాలు(Points of articulation):

1. పై పెదవి

2. దంతాలు

3. దంతమూలం

4. తాలువు అగ్ర భాగం

5. తాలువు మధ్య భాగం

6. మృదు తలుపు

7. మృదు తాలువు చివరి భాగం

8. కంఠ మూలం

2. కరణాలు (Articulators):

1. కింది పెదవి

2 జిహ్వాగ్రం

3. జిహ్వోపాగ్రం మొదలయినవి.

4. మధ్య

5.జిహ్వా మూలం

6. జిహ్వా పృష్ఠం

3. ప్రయత్నాలు (Manners of Methods of Articulation):

1. అభ్యంతర ప్రయత్నం

ఆ. స్పష్టం

ఆ. ఈషత్ స్పష్టం

ఇ. సంవృతం

ఈ. వివృతం

బల (భాషా శాస్త్ర పరిచయం

2. బాహ్య ప్రయత్నం

శ్వాసం

నాదం

అల్ప ప్రాణం

మహాప్రాణం

సంవారం

వివారం

ఘోషం

ఉదాత్తం

అనుదాత్తం

మొదలయినవి.

7.2 ప్రాచ్య పండితుల ధ్వనుల వర్గీకరణ:

ధ్వనుల ఉత్పత్తికి స్థాన, కరణాలతో పాటు ప్రయత్నం కూడా ఎంతో ముఖ్యం. స్థాన, కరణాల విషయంలో ప్రాచ్య పండితులకు, పాశ్చాత్య పండితులకు భేదమంతగా కనిపించదు గాని ప్రయత్నం విషయంలో భేదాలున్నాయి.

ప్రాచ్య దేశాల లాక్షణికులు ప్రయత్నాన్ని రెండు విధాలుగా పేర్కొన్నారు.

1. అభ్యంతర ప్రయత్నం.

2. బాహ్య ప్రయత్నం

(ఎ) అభ్యంతర ప్రయత్నం: పెదవుల నుంచి జిహ్వామూలం వరకు ఉన్న అప్య భాగంలో జరిగే ప్రయత్నం. ఇవి నాలుగు విధాలు.

ఈషత్ స్పష్టం

సంవృతం

వివృతం'

(బి) బాహ్య ప్రయత్నం ఆస్య బహిర్భాగంలో జరిగే ప్రయత్నం. జిహ్వ మూలం నుంచి కృకాగ్రం వరకు గల భాగం ఆసం

బహిర్భాగం.

శ్వాసం

అల్పప్రాణం మహాప్రాణం

సంవారం

వివారం

ఘోషం అఘోషం

అనుదాత్తం

7.3 ఆభ్యంతర ప్రయత్న భేదాలు:

ఎ. స్పష్టం: స్పర్శ ప్రయత్నమే స్పష్టం. ఇందులో స్థాన, కరణాల సంపూర్ణ స్పర్శ ఉంటుంది. మొదట వాయు స్తంభనం ఆ తరువాత వాయు స్ఫోటనం జరుగుతుంది. ఇక్కడ ప్రధానముగా స్పర్శమే చెప్పబడింది. ఈ లక్షణాలు గల ధ్వనుల్ని స్పర్శాలు (Contact Sounds) అంటారు. ఇవి క చ ట త ప లకు చెందిన అయిదు వర్గాలకు సంబంధించిన వర్గా అక్షరాలు (5x5=25).

బి. ఈషత్ స్పష్టం: కొద్దిపాటి స్పర్శ కలిగిన ధ్వములివి. వీటిని దుస్స్పృష్టాలని కూడా అంటారు. 'దుస్పష్టమీషన్ స్పష్టమిత్యరః' స్పర్శ ఉండీ ఉండనట్లుంటుంది. స్థానకరణాలకు కొద్దిపాటి స్పర్శ ఉన్నప్పుడు వెలువడే ధ్వనులు య ర ల వ లు (Loose Contact Sounds). కాగా శ ష స హ లు అర్ధ స్పష్ట ధ్వనులు (Half Contact Sounds). అచ్చులు అస్పృష్టాలు (Non-Contact Sounds). స్థాన కరణాలు చాలా దగ్గరగా వస్తాయే గాని తగలవు. ప్రాచీనులు అర్ధ స్పష్టాలను, అస్పృష్టాలను పేర్కొనలేదు.

సి. సంవృతం (Closed Sounds): దీనికి ఆవరింపబడినదని అర్థం. ఆస్యం సంపృతమయినప్పుడు ఉచ్చరితాలయ్యే ధ్వనులు నాలుక లోని ఏ భాగమయినా వక్రోపరి తలానికి వీలయినంత దగ్గరగా వెళ్ళటాన్ని సంవృతం అంటారు. అలాంటప్పుడు ఉత్పన్నమయ్యే ధ్వనులను సంవృతాలంటారు. ఇ ఈ ఉ ఊ లు సంవృత స్వరాలు (Closed Vowels).

ఇ, ఈ: నాలుక మధ్య భాగం కఠిన తాలువు వైపుకు పోతుంది. అగ్రస్వరాలు (Front Vowels), తాలవ్య స్వరాలు (Palatal Vowels) అనే వాటిలో ఇవి చేరతాయి.

ఉ. డిం జిహ్వామూలం స్నిగ్ధ తాలుపు వైపుకు వెళ్ళినప్పుడు ఇవి ఉచ్చరించబడతాయి. నాలుక పశ్చాద్భాగాన్ని కప్పటం చేత వీటిని పృష్ఠోచ్చులని (Back Vowels) అంటారు. రెండు పెదవులూ వీటి ఉచ్చారణలో గుండ్రం కావటం చేత వర్తుల స్వరాలు (Round Vowels) అనీ,

రెండు పెదవుల ద్వారా గాలి నిర్గమించటం చేత ఓష్ఠ్య స్వరాలు (Bilabial Vowels) అనీ వ్యవహరిస్తారు.

ఈ. వివృతం (Open sounds): ఆస్యం వివృతమయినప్పుడు ఈ ధ్వనులు ఉచ్చరితమవుతాయి. ఏ ఇతర ధ్వనుల ఉచ్చారణలోను ఆస్యమింతగా వివృతం కాదు. నాలుక యథాస్థానంలో - అంటే కింది పలు వరుస స్థాయిలో ఉంటుంది. ఆస్యాన్ని సంపూర్ణంగా వివృతం చేసే ప్రయత్నం వివృత ప్రయత్నం. ఇక్కడ ఆ, ఆ అనే స్వరాలు ఉచ్చరితాలవుతాయి.

ప్రాచీనులు 'వివృత మూష్మాణాం, స్వరాంత' అన్నారు. అయితే అన్ని స్వరాలు వివృతాలు కావు.

7.4 బాహ్య ప్రయత్నాలు- భేదాలు

శ్వాసం (Unvoicing): నాద

తంత్రులు వీలయినంత దూరంగా ఉన్న స్థితిలో జరిగే ప్రయత్నాన్ని శ్వాసమంటారు. క చ ట త ప, ఖ ఛ ఠ థప, శ ష స హ లను శ్వాసాలంటారు. వీటిని తెలుగులో పరుషాలు అంటారు. వర్గ ప్రథమాక్షరాలనే పరుషాలన్నారు. ఆంగ్లంలో వీటిని Hard Consonants అంటారు. c, f, h, t, p. 4, 8, 1, x, th మొll శ్వాస ప్రయత్నం వల్ల ఉచ్చరితాలు.

వాడం (Velicing): నాద తంత్రులు స్పర్శించుకోకుండా సమీప స్థితిలో ఉన్నప్పుడు గళబిలం (Glottis) ద్వారా నిర్గమించే శ్వాస ప్రవాహానికి కంపనం సంక్రమిస్తుంది. వాద తంత్రుల కంపన ఫలమే నాదత. ఈ లక్షణం గల ధ్వనులే నాదాలు (Voiced Consonants). వర్గ తృతీయ, చతుర్థ పంచమాక్షరాలు, అంతస్థాలు, స్వరాలు నాదాలవుతాయి. వీటిని మృదు వ్యంజనాలు (Soft Consonants) అని అంటారు. అంతేగాక నాదాక్షరాలు (Sonants) అని కూడా అంటారు.

తెలుగులో గ జ డ ద బ లను మాత్రమే సరళాలన్నారు. ఆంగ్లంలో B, b, d, 6, 8, 1, 1, m, m, o, r, u, v, w, y, z, that లో ఉన్న

లను నాదాలంటారు.

ఆంగ్లంలో a, b, c, d, e, g, i, j, k, l, m, n, o, p, q, r, s, t, u, v, w, x, y, z, that లో 'ద'లను అల్ప ప్రాణాలంటారు.

తెలుగు సంస్కృతాలలోని సకారం ఆధునికుల దృష్టిలో అల్పప్రాణం. ఉదుత ప్రయత్నాన్ని బట్టి సంస్కృతాభిజ్ఞులు మహాప్రాణంగా

పరిగణించారు.

పి. మహాప్రాణం (Aspiration): నిర్ణీతమయిన వాయు పరిమాణం కంటే అధిక పరిమాణంలో ఉచ్చరితాలయ్యే ధ్వములను మహాప్రాణాలంటారు. వాయు పరిమాణం ఎక్కువగా ఉండటం చేత మహాప్రాణత కలుగుతుంది.

వర్గ ద్వితీయ, చతుర్థాక్షరాలు మహాప్రాణాలు శ ష స హల విషయం వివాదాస్పదం. అయితే సంస్కృతంలో ఇవి

డి. సంవార, వివారాలు: ఇవి గళ భాగ సంకోచ వ్యాకోచాలకు సంబంధించినవి. సంవారమంటే తక్కువ గాలి ఉండటం, వివారమంటే ఎక్కువ గాలి ఉండటం తటస్థిస్తుంది.

ఘోషాఘోషాలు: ఇవి గళ భాగంలోని అవయవాలు అంటే సప్త పథాగ్రం, కృకాగ్రం, జిహ్వాపృష్ఠం బిగింపు వల్ల ఘషం, సడలింపు వల్ల అఘోషం కలుగుతుంది. అయితే ప్రాచీనులు సంవార, వివారాలను, ఘోషాఘోషాలను స్పష్టంగా వివరించలేదు. ఉదాత్తం; ఇది వైదిక సంస్కృతంలోనూ, గ్రీకు భాషలోనూ ప్రాధాన్యం వహించింది. స్వరం (Tone)లో ఇది ఒక విధానం. వాలుగు వేదాల్లోనూ, ఆరణ్యకాలలోనూ ఈ స్వర భేదం పాటించబడుతుంది. అష్టాధ్యాంలో 'ఉ చెరుదాత్త' స్వరోచ్చారణ స్థానాలయిన ఆయా తాల్వాది స్థానాల్లో ఊర్ధ్వ భాగంలో ఉచ్చరిస్తే దానిని ఉదాత్తమంటారు.

ప్రయత్న ప్రేరితమయిన వాయువు తాల్వారి స్థానాలలో ఊర్ధ్య భాగాన్ని స్పృశించి అచ్చును పుట్టిస్తే ఆ అచ్చుని ఉదాత్తమంటారు. జి. అనుదాత్తం: నీ చైరమదాత్త ప్రయత్న ప్రేరితమయిన వాయువు తాల్వాది స్థానాలలో అధో భాగాన్ని స్పృశించినపుడు పుట్టిన అచ్చును అనుదాత్తమంటారు.

ఎఫ్. స్వరితం: సమాహార స్వరితః'. సమానంగా ఉచ్చరించటం. అంటే ఉదాత్తమదాత్తాలనే ధర్మాలు రెండూ ఏ అచ్చులో కలిసి ఉంటాయో ఆ అచ్చు స్వరితం, తాల్వాది స్థానాల ఊర్ధ్వ, అధోభాగాన్ని క్రమంగా స్పృశించే వాయువు చేత ఉత్పన్నమయ్యే అచ్చును స్వరితమంటారు.

బాహ్యాభ్యంతర ప్రయత్నాల పట్టిక

ఆ.ప్ర	స్పృష్టం స్పర్శాలు				ఈషత్ స్పృష్టం అంతస్థాలు	వివృతం ఊష్మాలు	స్వరాలు	సంవృతం హ్రస్వాకారం
	క	ఖ	గ-ఙ	ఘ	య	శ	అ	
	చ	ఛ	జ-ఞ	ఝ	ర	ష	ఋ	ప్రయోగం లోని
	ట	ఠ	డ-ణ	ఢ	ల	స	ఌ	అ కారం
	త	థ	ద-న	ధ	వ	హ		
	ప	ఫ	బ-మ	భ				
	అ.ప్రా	మ.ప్రా	అ.ప్రా	మ.ప్రా	అ.ప్రా	మ.ప్రా	అ.ప్రా	అ.ప్రా
బా.ప్ర	వివారం శ్వాసం అఘోషం		సంవారం నాదం ఘోషం		సంవారం నాదం ఘోషం	వివారం శ్వాసం అఘోషం	వివారం నాదం ఘోషం	సంవారం

(శ్రీ ముదీ శరదాగమం లోపిది)

7.6 పాశ్చాత్య పండుతుల ధ్వనుల వర్గీకరణ:

ప్రాచ్య పండితులు పేర్కొన్న బాహ్య, అభ్యంతర ప్రయత్నాలకు సంబంధించని కొన్ని కొత్త ప్రయత్న భేదాలను పాశ్చాత్య ఆధునిక పండుతులు పేర్కొన్నారు. అవి:

ఎ. అనునాసిక ప్రయత్నం (Nasalisation):

నాసికకు అనుకూలమయిన ప్రయత్నం. ధ్వమ్యచ్చారణ కాలంలో నాసికాంతర్భాగం మంచి శ్వాస నిర్గమించటాన్ని అనునాసిక్య మంటారు.

జిహ్వామూల హనుమూలీయాను నాసికం (Dorsovelarnasa) దీనికి మృదు తాలుపు స్థానం, జిహ్వామూలం కరణం,

అల్పప్రాణం, నాదం, స్పర్శం, అనునాసిక్యం.

తాలవ్యాను నాసికం (Paletal nasal) దీనికి కఠిన తాలుపు స్థానం, జిహ్వామధ్యం కరణం తెలుగులో స్పష్టోష్మ ప్రయత్నంతో

(Fricative) పాటు అదనంగా అనునాసికం.

మూర్ధన్యానునాసికం (Retrofilex Nasal) దీనికి మూర్ధం స్థానం, పరివేష్టిత జిహ్వాగ్రం కరణం.

దంతమూలీయాను నాసికం (Alveolar nasal) దంతమూలం స్థానం, నాలుక కొనకరణం, నాదం, అల్పప్రాణం, అనునాసికం, ఉభయోస్యాను నాసికం (Bilingual Nasal) దీనికి స్థానం పై పెదవి, కరణం కింది పెదవి, అల్పప్రాణం, స్పర్శం, వాదం,

అనునాసికం.

మ దంతోష్ఠ్యాను నాసికం (Labio-dental nasal) దీనికి స్థానం పై దంతాల కింది భాగం, కరణం కింది పెదవి, నాదం, అల్పప్రాణం, స్పర్శాను నాసికం. ఇది ఆఫ్రికన్ భాషల్లో ఉంది.

ఫ్రెంచి, పోర్చుగీస్, స్పానిష్ కొంత వరకుబెటాలియన్ భాషల్లో స్వరాలు, అనునాసిక, నిరసనాపిక భేదాలతో ఉన్నాయి. బి. పార్శ్వక ప్రయత్నం: శ్వాస జిహ్వా ఉభయ పార్శ్వాల నుంచి నిర్గమించటం. ల, ళ లను ఉచ్చరించేటప్పుడు ఈ ప్రయత్నం గోచరిస్తుంది. ఈ ధ్వనులనే పార్శ్వక ధ్వనులు (Lateral Sounds) అంటారు.

3. తాడిత ప్రయత్నం: తాడనం చేయటమంటే ప్రహరించటం, నాలుక కొన దంతమూలాన్ని తాడవం చేస్తుంది. ఇలాంటి తాడిత ప్రయత్నంతో ఉచ్చరితమయ్యే ధ్వని రేఫ (Flap).

డి. కంపిత ప్రయత్నం: కంపనం ఉన్నది. నాలుక కొన దంత మూలాన్ని తాడవం చేయటంలో కంపనం కలుగుతుంది. కంపిత ధ్వఏ (Trill Sound) తెలుగులో శకట రేఫు. ఆధునికంగా శకటరేఫ ద్విత్వ స్థితిలోనే ఉచ్చరించబడుతుంది.

ఇ. ఊష్మ ప్రయత్నం: స్థాన కరణాల సమీపావస్థలో ఏర్పడ్డ ఇరుకైన సందుగుండా శ్వాస ప్రవాహ ఒత్తిడితో నిర్గమించటం. ఈ ఉష్మ ధ్వనులకే Spirants అని, Sibiliants అని వ్యవహారం.

శ్వాసం.

సంస్కృతంలో శ ష స హ లు ఊష్మాలు, మహా ప్రాణాలు. ఆంగ్లంలో 'వ' ఊష్మం, నాదం, అల్పప్రాణం, ఫ మహాప్రాణోష్మం,

ష - ద్రోణి కోష్మం (Groove Fricative). నాలుక చిన్న దోసెలాగా అవుతుంది.

దంతమూలీయోష్మం (Alveolar Slitfricative)

ఎఫ్. అంతస్థ ప్రయత్నం ఈషత్ స్పష్టాలయిన య, వ లు మాత్రమే అంతస్థ ప్రయత్నం కలిగినా రేఫ రకారాన్ని కూడా చేరుస్తుంటారు. స్పృష్టా స్పష్టాలకు మధ్య జరిగే ప్రయత్నం అంతస్థ ప్రయత్నం.

NO (భాషా శాస్త్ర పరిచయం)

ప్రపంచ భాషలన్నింటిలో విశేషంగా ఈ య, వ లు అనుసంధాన ధ్వనులు (glides-జారేవి అని అర్థం)గా ఉపయుక్తమవుతుంటాయి.

7.7 స్వరాలు:

స్వయంగా ప్రకాశించేవి స్వరాలు. ఇవన్నీ నాద ధ్వనులు (Sonarants) వీటిననుసరించి ధ్వనించేని లేక వీటిచే వ్యజింపబడేవి వ్యంజనాలు (Consonants). స్వర వ్యంజన సంయోజనం 'మణిహారం' వంటిదిగా అభివర్ణితం. అచ్చులు, హల్లులు అనేవి పాణినీయ ప్రత్యాహార సంజ్ఞలు. అయినా వీటి వ్యాప్తి అధికంగా ఉంది.

అచ్చులు - స్థానకరణ స్పర్శ, రాపిడితో వాయు నిర్గమనం, ఈషత్ స్పష్టం అనే మూడు లక్షణాలు లేనటువంటివి అచ్చులు.

అక్షర నిర్మాణంలో (Syllable) స్వరాలే ప్రధానాలు. వ్యంజనాలు అప్రధానం. స్వర్గాని, స్వరంతో గూడిన వ్యంజనం గాని 'అక్షర' మవుతుంది. స్వర సహాయం లేనిదే వ్యంజనానికి అక్షరత్వం లేదు.

స్వరోచ్చారణ ముఖ్యంగా రెండు విధాలుగా జరుగుతుంది.

1. సంవృత ప్రయత్నం - ఆస్యం సంవృతంగా ఉన్నప్పుడు నాలుక అంగిలికి చాలా దగ్గరగా వస్తుంది. అలాంటప్పుడు ఇ. ఈ, ఉ, ఊలు ఉచ్చరించబడతాయి. సంక్ర

2. వివృత ప్రయత్నం - ఆస్యం వివృతంగా ఉన్నప్పుడు ఉచ్చరించబడే అ, ఆలు.

సంస్కృత వ్యాకర్తలు చేసిన ఈ విభజనాన్ని జర్మన్, ఆంగ్ల పండితులు అంగీకరించారు. అయితే పైన పేర్కొన్న రెండింటికి మరి రెండింటిని చేర్చారు. అవి కడలు కట్టి

3 అర్ధ సంవృతం (Half-Closed) ఎ, ఏ, ఒ, ఓ లు

4. అర్ధ వివృతం (Half-Open) ఎ ఏ

ఆయస్ గ్రండ్

10. నాలుక స్థితిని బట్టి, పెదాల వర్తులా వర్తుల స్థితిని బట్టి స్వరాల విభజనాన్ని పాశ్చాత్యులు చేశారు. వారి సిద్ధాంతాన్ననుసరించి తెలుగులో స్వరాల్ని ఈ కింది విధంగా విభజించవచ్చు.



ఒష్ఠ (Round), నిరోష్ఠ్య (Unround) భేదాల్ని బట్టి జిహ్వా భాగాల్ని బట్టి ఆరు విధాలయిన స్వరా లేర్పడతాయి. పెదాలు నెలవుల వైపు విస్తరించేటట్లు ఉచ్చరించబడేవి విస్తారిత స్వరాలు (Spread Vowels). ఇవి ఇ, ఈ, ఎ, ఏ లు,

ప్రపంచంలో కొన్ని భాషల్లో ఇ, ఈ లు ఓష్యాలు గాను (Round) ఉ, ఊ, ఒ, ఓ లు విస్తారితాలు (Spread) గాను ఉచ్చరించబడతాయి. అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఒ, ఓ లు సమన స్వరాలు (Simple Vowels). ఐ, ఔ లు సంధ్యక్షరాలు (Compound Vowels or

తెలుగు మొదలయిన ద్రావిడ భాషల్లో ఏ, ఓ లు సంధ్యక్షరాలు కావు. ఎ. ఒల దీర్ఘ రూపాలు. సంస్కృతంలో ఏ, ఓలు . సంధ్యక్ష కి ఐ ఔలు తిలతండుల న్యాయంలో కలిసిన సంధ్యక్షరాలు కాగా ఏ, ఓలు క్షీర నీర న్యాయంలో కలసినవని అంటారు. ఒక అచ్చును ఉచ్చరించటానికి ప్రయత్నించేటప్పుడు రెండో అచ్చు కూడా ఉచ్చరించబడితే అది సంయుక్త స్వరం

(Disphthbug) అవుతుంది. ఉచ్చారణను బట్టి ఇవి రెండు విధాలు.

1. నత సంధ్యక్షరాలు (Falling diphthongs). అయి, అవు మొ||వి.

2. ఉన్నత సంధ్యక్షారాలు (Raising diphthongs) ఐంది, ఔతుంది మొ||వి.

ఆధునికులు ఏ, ఓలను సంధ్యక్షరాలుగా అంగీకరించరు. కారణం అందులో రెండో అచ్చు ఉచ్చరించబడదు.

ఋు, ఋూ,

లేక సంధ్యక్షరం లు కేవలం స్వరాలు కావు. కేవలం వ్యంజనాలు కూడా కావు. స్వరవ్యంజన ధర్మ సమ్మిశ్రిత విశేష ధ్వనులు. ఆధ్యంతాలలో స్వర ధర్మాలు, మధ్యలో వ్యంజన ధర్మాలు ఉన్నాయని శాస్త్రజ్ఞుల ఊహ. ఆధునికులు వీటిని నిర్జీవ స్వరాలు (Neutral Vowels) గా పేర్కొంటున్నారు.

7.8 ధ్వనుల వర్గీకరణ - భిన్న దృక్పథాలు :

1. అమెరికన్ దృక్పథం (Americal School):

అమెరికన్ భాషా శాస్త్రవేత్తల ప్రకారం ధ్వనులన్నీ పరిగణనీయం కావు. ప్రధాన ధ్వనులే పరిగణనీయం. అవే వర్ణాలు. ఆప్రధాన ధ్వనులన్నీ ఏవో కొన్ని ప్రధాన ధ్వనులకు అంతర్భాగంగా ఉంటాయనేది వీరి సిద్ధాంతం. వీరి ప్రకారం అర్థానికి ప్రాముఖ్యం లేదు. అర్థ భేదం గల ధ్వని లక్షణాన్ని బట్టి వర్ణ నిర్ణయం చేస్తే

2. ప్రేగ్ దృక్పథం (Prague School):

సరిపోతుందంటారు వీళ్ళు...

వీరిలో జాకోబ్ సన్ మొ॥ వారు ప్రసిద్ధులు. వీళ్ళు ధ్వనుల కంటే వ్యాకరణానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. వ్యాకరణంలోని మార్పు మూలంగా ధ్వనిలో మార్పులు వస్తాయంటారు. స్విస్ భాషావేత్త ససూర్ ప్రభావం ఈ మతానుయాయుల మీద ఉంది.

లండన్ లేక బ్రిటీష్ దృక్పథం (Landon or British School):

వీరి దృక్పథంలో కూడా ధ్వనికే ప్రాధాన్యముంది. ధ్వని విజ్ఞానమే సమస్త సిద్ధాంతాచరణాత్మక భాషా శాస్త్రాధ్యయనానికి ప్రాతిపదిక. వీళ్ళకు ప్రాచ్య భాషా వ్యాకర్తల మీద వారి కృషి మీద అధిక విశ్వాసముంది. వీళ్ళుధ్వనికి, వ్యాకరణానికి, నైఘంటిక రచనకు అధిక - ప్రాముఖ్యమిస్తారు. వీళ్ళలో అగ్రగణ్యుడు ఫర్త్.

4. కోపెన్ హాగన్ దృక్పథం (Copenhagen School):

ఇందులో కూడా ధ్వనికే ప్రాధాన్యమిచ్చారు. అర్థంతో గానీ, మనస్తత్వ శాస్త్రంతో గాని, సాంఘిక పరిస్థితులతో గాని నిమిత్తం లేదు. శాబ్దిక నిర్మాణమే భాషా గతమయిన సర్వస్వం. అదే పరిగణనీయం, అన్య ప్రమేయం అనవసరమని ఈ దృక్పథానికి చెందిన హెమ్యలేవ్ అభిప్రాయం. వీళ్ళను నిర్మాణ వాదులు (Structuralists) అంటారు.

భిన్న దృక్పథాలున్న ఈనాడు అమెరికన్ దృక్పథమే ప్రబలంగా ఉంది.

7.9 అంతర్జాతీయ ధ్వని పట్టిక సంక్షిప్త చరిత్ర (International Phonetic Alphabet Chart) ఆవశ్యకత:

ఏ భాషలో అయినా ఆ భాషా లిపి దానిలోని ధ్వనులన్నింటినీ సమగ్రంగానూ, నిర్దుష్టంగానూ సూచించదు. లిపి ఏర్పడిన తర్వాత భాషలో కొన్ని ధ్వనులు నశించడం, కొత్తవి రావడం సహజం. అదే విధంగా లిపి ఏర్పడ్డప్పుడే అది ఆ భాషలో ధ్వనులని అనుసరించి ఉండకపోవడం లాంటి కొన్ని కారణాలుంటాయి. పయిగా ప్రపంచంలో చాలా గిరిజన భాషలకి ఇప్పటికీ లిపులు లేవు. కాబట్టి భాషా శాస్త్రజ్ఞులకి ఏ భాషలో నయినా ఉన్న ధ్వనులను నిర్దుష్టంగా సూచించగలిగే ప్రామాణిక లిపి అవసరం ఒకటుందని భాషా శాస్త్రజ్ఞులు గుర్తించారు.

1.భాషా శాస్త్ర పరిచయం

బయు ధ్వనుల ఉత్పత్తి ప్రాచ్య-

మొట్టమొదటి లేఖన పద్ధతుల్లోని దోషాలను నివారించటానికి జాస్పర్ట్ అనే ఆయన చార్టును తయారు చేశారు. అవ్య బోధించటానికి, చదవటానికి ఆచార్టు కొంత వరకు ఉపయోగపడింది.

స్థాన కరణ ప్రయత్న భేదాలను బట్టి రాబర్టు రాబిన్ సన్ ధ్వనుల్ని విభజించాడు. స్వరోచ్చారణను సూచించే చిత్ర నిర్మాణం ఈతని ప్రతిభకు నిదర్శనం. స్వరోచ్చారణలో నాలుక స్థితి (Position)ని ఈ చిత్రాలు చూపించాయి.

సంధ్యక్షరాలకు (Diphthongs), ఊష్మాలకు ప్రత్యేక లిపి సంకేతాల్ని విలియం హోల్డర్ ఏర్పాటు చేశాడు. ఫంగారంత 19వ శతాబ్దానికి చెందిన ధ్వని శాస్త్రజ్ఞులు పిట్మన్, ఎలీస్, స్వీట్ మొ॥ వారు ధ్వని సంకేతాలను గురించి విశేష కృషి చేశారు.

1885లో పాల్్పరి అంతర్జాతీయ ధ్వని పట్టికకు పునాది వేశాడు. 1886లో ఫ్రాన్సులో ఉన్న కొద్ది మంది అధ్యాపకులుఒక సంఘాన్ని ప్రారంభించి ధ్వన్యనుకూల లేఖనాన్ని ప్రచురం చేశాడు. ఈ సంఘం పేరు Phonetic Teachers Association. వీళ్ళు ఒక పత్రికను కూడా నెలకొల్పారు. అదే సంవత్సరం 'International Phonetic Teachers Association' అనే పేరుతో అంతర్జాతీయ సంఘం ఏర్పడింది.

ఈ కాలంలోనే ఆటో జెప్పర్సన్ అనే ఆయన అన్ని భాషలకు అనువర్తించే రీతిగా ఒక ధ్వని మాలను నిర్మించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. మొత్తం మీద అంతర్జాతీయ ధ్వని శాస్త్రజ్ఞుల సంఘం ఏర్పాటు చేసిన లిపిని అంతర్జాతీయ ధ్వని మాల లేదా అంతర్జాతీయ ధ్వని పట్టిక (International Phonetic Alphabet Chart) అన్నారు.

అయితే అమెరికాలోని భాషా శాస్త్రజ్ఞులు వాడే ధ్వన్యాత్మక లిపి దీని కంటే కొంచెం భిన్నంగా ఉంటుంది. అయినా ఈ రెండు రకాలకీ యూరోపియన్ వర్ణమాల లోని సంకేతాలే ఆధారభూతాలు, యూరోపియన్ వర్ణమాలలో లేని ధ్వనులని సూచించడానికి వాటికి దగ్గరగా ఉన్న అక్షరానికి ఒక గుర్తు చేర్చడమో లేక రెండు అక్షరాలను కలపడమో లేక దాని పెద్దక్షరాన్ని (Capital Letter) వాడడమో చేస్తారు.

ఎ. అంతర్జాతీయ ధ్వని పట్టిక ప్రాథమిక సూత్రాలు:

1. ప్రతి ధ్వనికి ప్రత్యేకమయిన చిహ్నం ఉండాలి.

2. ఇతర భాషల్లో ఉన్న విశిష్ట ధ్వనుల సంకేతాల్ని స్వీకరించాలి.

3. కొద్ది మార్పులతో రోమన్ లేఖన విధానాన్ని అనుసరించాలి.

4. కొత్తగా ఏర్పాటయిన ధ్వని సంకేతాలు పాత సంకేతాల నుంచి పరిణమించినవయినా కావాలి లేదా పాత వాటిని జ్ఞప్తి చేసేవయినా

కావాలి.

5. వీలయినంత వరకు గీతలు (Diaeratic Marks) వాడకూడదు.

బి. కొన్ని నియమాలు:

ఒక పదాన్ని ఇంకో పదం నుంచి వేరు చేయటానికి కారణభూతమయిన ధ్వనిని ప్రత్యేక ధ్వనిగా గుర్తించి దానికో సంకేతాన్ని ఏర్పాటు చేయవచ్చు.

పన్నిహితోచ్చారణ ఉన్న ధ్వనుల్ని ఒకే సంకేతంతో నిరూపిస్తూ దాని నెత్తిపై గానీ, కింది కానీ ఒక అడ్డగీత చేత గాని (), పక్కన రెండు చుక్కలు (1) ఉంచి గాని నిరూపించవచ్చు. లేదా దీర్ఘాలకు అదే గుర్తు రెండు సార్లు పెట్టవచ్చు.

కొత్తగా ఏర్పాటు చేసే ధ్వని సంకేతాలు గ్రీకు / రోమన్ సంకేతాలకు దగ్గరగా ఉండాలి.

సమీక్ష:- ధ్వని ఉత్పత్తి - పండితుల కృషి ప్రయత్న భేదాలు స్వర భేదాలు. అంతర్జాతీయ ధ్వని పట్టికలను గూర్చి పరిశీలించండి.

2. స్వరమనగా నేమి? స్వర భేదాలను గూర్చి సవివరంగా రాయండి.

3. ధ్వని సిద్ధాంతాలలో ప్రాచ్య-పాశ్చాత్యుల అభిప్రాయాలను చర్చించండి,

ఆధారగ్రంథ పట్టిక

1. Hall, Robert A. Jr, 1964 Introduction Linguistics, Priladelflia : Lilton

2. Gleason Jr. H.A. 1961 An Introduction to Descriptive Linguistics, New York

Holt

3. సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 1984 ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పబ్లిక్ గార్డెన్స్,

Unit-2

'ధ్వని విజ్ఞాన శాస్త్రానికి, వర్ణ విజ్ఞాన శాస్త్రానికి

కల భేదం - ధ్వని - వర్ణం, వర్ణాలలోని రకాలు - ధ్వన్యాత్మక లిపిలో ధ్వనుల్ని ప్రయోగాత్మకంగా గుర్తించటం

పాఠ్యాంశ నిర్మాణ క్రమం

8.1 ధ్వని విజ్ఞాన శాస్త్రానికి - వర్ణ విజ్ఞాన శాస్త్రానికి గల భేదం

8.2ధ్వని విజ్ఞాన శాస్త్ర ప్రయోజనాలు

8.3ధ్వని - వర్ణం

8.4వర్ణం - సవర్ణం

8.5 వర్ల నిర్ణయ విధానం- ధ్వనుల గుర్తింపు

లక్ష్యం:- ధ్వని విజ్ఞాన వర్ణ విజ్ఞాన శాస్త్రములను గురించి వివరంగా తెలుసుకుంటారు.

8.1 ధ్వని విజ్ఞాన శాస్త్రానికీ, వర్ణ విజ్ఞాన శాస్త్రానికి గల భేదం

ఏ భాషకయినా దాని ముఖ్య రూపం ధ్వన్యాత్మకంగానే ఉంటుందనీ, ఈ ధ్వనులకి అసంపూర్ణంగా మాత్రమే సూచించే లిపి ముఖ్యమనీ మనకు తెలుసు. ఇతరులు మనకు తెలియని భాష మాట్లాడేటప్పుడు మనం వినేది కొన్ని ధ్వనుల సముదాయం మాత్రమే. వాటి అర్థం మనకు తెలియదు. దీనిని బట్టి భాష ముఖ్య రూపం ధ్వనుల సముదాయమని స్పష్టమవుతుంది. కాబట్టి భాషల స్వరూప స్వభావాలను గురించి తెలుసుకోవాలంటే ధ్వనుల స్వభావాన్ని, వాటి ఉత్పత్తిని తెలుసుకోవడం ఎంతయినా అవసరం. ధ్వనుల ఉచ్చారణాన్ని అభివర్ణించి, అవి ఏ వర్గానికి చెందుతాయో, అలాంటి ఉచ్చారణకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తోడ్పడే మానవ శరీరవయవాలు ఎలాంటివో నిరూపించే దానిని ధ్వని విజ్ఞాన శాస్త్రం (Phonetics) అంటారు.

మనం మాట్లాడే భాష ధ్వనులమయం. అయితే ఈ ధ్వనులలో కొన్ని ముఖ్యమయినవి, మరికొన్ని అముఖ్యమయినవి. ముఖ్యమయిన ధ్వనులే వర్ణాలంటారు. అలాంటి వర్ణాలను, వర్ణాల క్రమాన్నీ వివరించే దానిని వర్ణ విజ్ఞాన శాస్త్రం (Phonology)

అంటారు.

వర్ణంలో ఒకటి గాని, అంతకన్నా ఎక్కువ గాని ధ్వనులుంటాయి. కాబట్టి భాషలోని అతి కనిష్ఠాంశం ధ్వని అవుతుంది. అయితే మానవుల ఏడ్పులు, నవ్వులు, ఈలలు మొదలయిన వాటిని భాషా ధ్వనులనరు. వాటి వల్ల కొంత భావ ప్రకటన జరిగినా అవి భాషా ధ్వనుల పరిధిలోకి రావు.

భాషా శాస్త్ర విద్యార్థికి ధ్వని విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞానం, వర్ణ విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞానం ఎంతో అవసరం. ఈ విజ్ఞానాల ప్రాతిపదికపయినే భాషా శాస్త్ర విద్యార్థి ప్రజ్ఞ పాటవాలు ఆధారపడి ఉంటాయి.

8.2 ధ్వని విజ్ఞాన శాస్త్ర ప్రయోజనాలు

1. పూర్వం గుర్తించని అనేక ధ్వని భేదాల్ని గుర్తించి అవి ప్రధాన ధ్వనులో, అప్రధాన ధ్వనులో గుర్తించవచ్చు.

2. భాషా ధ్వనుల పరివర్తనాన్ని బట్టి వర్ణ నిర్ణయం చేయవచ్చు.

3. భాషా ధ్వనుల వర్గీకరణ మీదనే లిపి నిర్ణయం ఆధారపడి ఉంటుంది. ప్రధాన ధ్వనులకే ప్రత్యేక లిపి చిహ్నాలవసరం. అప్రధాన ధ్వనులకు లిపి చిహ్నాలవసరం ఉండదు.

4. భాషా బోధనకు, భాషా వ్యాప్తికి తోడ్పడుతుంది.

5. వర్ణనాత్మక వ్యాకరణ రచననే కాక మిగిలిన చారిత్రక తులనాత్మక వ్యాకరణాలకు కూడా విజ్ఞానం తోడ్పడుతుంది.

6. సాంకేతిక శాస్త్రాలకు కూడా ఇది ఎంతగానో సహకరిస్తుంది.

ఇక అక్షరమంటే రెండు గాని అంతకు ఎక్కువ గాని వర్ణాల సమ్మేళనం. ఇందులో ఒక్క వర్ణమయినా స్వరం కావాలి. కేవలం స్వరం కూడా వర్ణం కావచ్చు. స్వతంత్రోచ్చారణ కలిగిన స్వరాన్ని మాత్రం వర్ణమని గాని, అక్షరమని గాని అనవచ్చు. కేవలం హల్లులు వర్ణాలే గాని అక్షరాలు (Syllable) కావు. అంటే వర్ణాలన్నీ అక్షరాలు కావు. అక్షరాలన్నీ వర్ణాలే.

సమాన హల్లుల కలయికకు ద్విత్వమని, భిన్న హల్లుల కలయికను సంయుక్తమని అంటారు. తెలుగు మొదలయిన భాషలలో ద్విత్వాలు, సంస్కృతాది భాషలలో సంయుక్తాక్షరాలు అధికం.

ప్రాతిశాఖ్యులలో ధ్వనికీ, ధ్వనికీ మధ్య భేదం ఏర్పడటానికి అయిదు కారణాలు చెప్పారు.

"అనుప్రదానాత్ సంసర్గాత్ స్థానాత్ కరణ విన్యయాత్

జాయతే వర్ణ వైశేష్యం పరిమాణాచ్చ పంచమాత్

ధ్వనుల మధ్య భేదం

- తైత్తరీయ ప్రాతిశాఖ్య

1. అము ప్రదానం (శ్వాసం, నాదం) 2. సంసర్గం (మహాప్రాణం, అనునాసిక్యం) 3. స్థాన

4. కరణ విన్యయం (స్పృష్టం, వివృతం లాంటివి)

5. పరిమాణం (హ్రస్వ, దీర్ఘ, ప్లుత భేదం)

అని అయిదు రకాలని వివరంగా చెప్పారు.

నిశ్వాస వాయువు శ్వాసకోశం నుంచి వాయు నాళం ద్వారా అభిప్రాయ వేదిక శబ్ద ప్రయోగేచ్ఛా సహకృతమై వచ్చేటప్పుడు కలిగే బాహ్యాంభ్యంతర ప్రయత్నాదుల చేత ధ్వని

వైవిధ్యం సంభవిస్తుంది. క, ఖ లు రెండూ కంఠ్యాలే, శ్వాసాలే. కాని ఒకటి అల్ప ప్రాణం, రెండోది మహాప్రాణం. ఈ భేదం వల్ల రెండూ వేరు వేరు వర్ణాలు. ఇలాగే తక్కినవి కూడా. అయితే ఇందులో వర్ణ నిర్ణయం లేదు. ఏది ప్రధాన ధ్వనో, ఏది అప్రధానమో కూడా నిర్ణయించే సూచనలు లేవు.

ప్రాకృత వైయాకరణులు, వరరుచి మొదలయిన వారు సంస్కృత, ప్రాకృత వర్ణ నిర్ణయంచేయగా, చింతామణి కర్త వాళ్ళననుసరించి సంస్కృత ప్రాకృతాంధ్ర భాషలకు వర్ణ నిర్ణయం చేసాడు. అంతేగాని వర్ణనిర్ణయాన్ని ఎలా చెయ్యాలో మన వ్యాకరణాలు సూచించలేదు. ప్రతి భాషలోనూ కొన్ని మాటలలో ఒకే ఒక చోటులో స్వల్పమయిన భేదం ఉన్న రెండు విభిన్న ధ్వములను వాడడం వల్ల ఆ మాటల అర్థం మారి పోతుందని మనకు తెలుసు. ఉదాహరణకు కింది జంటలను పిరశీలించండి.

కంప చుట్టు

గంప

జుట్ట

టోకు - డోకు

తగ్గు దగ్గు

పాట

కల

బాట

కళ

పయిన పేర్కొన్న ఉదాహరణలలో కచటతపలు శ్వాస స్పర్శాలు, గజడదబలు నాద స్పర్శలు. ఒక్కొక్క జంటలో ఈ ధ్వనులలో శ్వాస, నాద భేదమే తప్ప వేరే భేదం లేదు. అలాగే కల కళ అన్న దానిలో ల దంతమూలీయ పార్శ్వికం, ళ మూర్ధన్య పార్శ్వికం. క - గ మొదలయిన జంటల మధ్య భేదం అతి స్వల్పమే అయినా ఈ భేదం వల్ల అవి ఉన్న మాటలలో అర్థ భేదం కలుగుతోంది. కాని ఒక భాషలో ఉన్న అన్ని ధ్వనులకీ అవి ఉన్న మాటలలో ఇలా అర్థ భేదాన్ని కలిగించే శక్తి ఉండదు. దీనికి ఉదాహరణగా తెలుగులో దంతమూలీయ చ కారాన్నీ, తాలవ్య చకారాన్నీ తీసుకోవచ్చు. తత్సమేతారాలయిన తెలుగు పదాలలో చకారం అగ్రాచ్చుల ముందూ, చకారం అనగ్రాచ్చుల ముందూ ఉంటాయి.

ఉదా-

చల్లు

చిల్లు చీర

చుట్టం - చెట్టు .. ఆడు తొలగు

చూడు - చేమ

చెప్ప + చోటు

కాబట్టి చే, చల మధ్య భేదం తెలుగులో అర్థ భేదన సమర్థం కాదు. జె.జల మధ్య భేదం కూడా ఇలాంటిదే. కాబట్టి ప్రతి భాషలోనూ కొన్ని ధ్వనుల మధ్య భేదం అర్థ భేదన సమర్థమనీ, మరికొన్ని ధ్వనుల మధ్య భేదం అర్థ భేదన సమర్థం కాదనీ మనం గ్రహించాలి. కాని ఒక భాషలో ఏయే ధ్వనుల మధ్య భేదం అర్థ భేదన సమర్థం, ఏయే ధ్వనుల మధ్య భేదం అర్థ భేదన సమర్థం కాదనే విషయం ఆ భాష మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఈ విషయం ఆ భాషతో పరిచయం లేకుండా ముందుగా నిర్ణయించటం సాధ్యం కాదు. ఉదాహరణకి కగ మొదలయిన స్పర్శాలలో శ్వాస, నాద భేదం తెలుగు, కన్నడం, హిందీ, ఆంగ్లాది అనేక భాషలలో : అర్థ భేదవ సమర్థం. అయితే తమిళ భాషలో ఈ భేదంఅర్థ భేదన సమర్థం కాదు.

హిందీలో అనునాసికాచ్చులకీ, అనునాసికాలు కాని అచ్చులకీ మధ్య భేదం అర్థ భేదన సమర్థం. సమర్థం కాదు. హిందీ, తెలుగు మొదలయిన భాషలలో మహాప్రాణ స్పర్శం, అల్ప ప్రాణ స్పర్శం

కలిగిస్తుంది.

ఉదా - కరం

ఖరం

కాని తెలుగులో ఇది అర్థ భేదన

వీటి

మధ్య భేదం అర్థ భేదం

అయితే ఆంగ్ల భాషలో ఈ భేదం అర్థ భేదం కలిగించదు. ఆంగ్లంలోk,ఓ, p లను పదాదిన మహాప్రాణాలుగా (k,,p) ఉచ్చరిస్తారు. కానీ తర్వాత పది మధ్యంలో గాని, పదాంతంలో గాని అల్ప ప్రాణం గానే ఉచ్చరిస్తారు. (Skin, Spin, Steal).

అరబిక్ భాషలో కంఠ్య కకారం, పశ్చాత్ కంఠ్య కకారం (9) అర్థ భేదన సమర్థాలు. ఆంగ్లంలో కూడా పశ్చిమాచ్చు ముందు k పశ్చాత్ కంక్యంగానే ఉచ్చరించబడుతుంది. కాని పశ్చిమాచ్చుముందు K కి కంఠ్యోచ్చారణ లేదు. కాబట్టి ఈ రెండూ ఆంగ్లంలో అర్థ భేదన సమర్థాలు కావు. పయిఉదాహరణల వల్ల ఏయే ధ్వనులు అర్థ భేదన సమర్థాలు అనే విషయంలో భాషకీ, భాషకీ మధ్య భేదం ఉంది అనే విషయం స్పష్టమవుతుంది. ఒక భాషలో అర్థ భేదన సమర్థాలయిన ధ్వనులు ప్రత్యేక వర్ణాలు (Phonemes). అర్థ భేదన సమర్థాలు కాని సన్నిహిత ధ్వనులు ప్రత్యేక వర్ణాలు కావు. రెండో రకపు ధ్వనులని ఒకే వర్ణానికి చెందినవిగా పరిగణించవచ్చు. అర్థ భేదన సామర్థ్యాన్ని భేదకత్వం (contrast) అని కూడా అంటారు.

భేదక

కంప - గంప లాంటి ఒకే స్థానంలో సన్నిహితాలయిన భిన్న ధ్వనులు ఉండటం వల్ల ఆర్థ భేదం కలిగి ఉన్న జంట మాటలని కనిష్ట యుగ్మం (minimal pair) అంటారు.

కనిష్ఠ భేదక యుగ్మాలు ఒక భాషలో వర్ణాలని నిర్ణయించడానికి ఉపయోగపడతాయి. కాని ప్రతి రెండు వర్ణాలకీ కనిష్ఠ భేదక యుగ్మాలు ఉండాలనే నియమం లేదు. కనిష్ఠ భేదక యుగ్మాలు దొరకనప్పుడు రెండు స్థానాలలో స్వల్ప భేదమున్న యుగ్మాలను (కోట-గోడ) కూడా వర్ణ నిర్ణయానికి ఉపయోగించవచ్చు. ఇటువంటి వాటిలో ఒక ధ్వని వల్ల దాని పక్క ధ్వని ప్రభావితం కాకుండా ఉండటం ముఖ్యం.

ఒక వర్ణానికే చెందిన సన్నిహిత ధ్వనులను సవర్ణాలు (allophones) అంటారు. సవర్ణాల మధ్య భేదకత్వం ఉండదు. కాబట్టి ఇవి సాధారణంగా భిన్న పరిసరాల (diffrent environments)లో ఉంటాయి.

8.4 వర్ణం సవర్ణం

ఒక భాషలో అర్థ భేదన సమర్థాలయిన ధ్వనుల్ని వర్ణాలనీ, అర్థ భేదన సమర్థాలు కాని సన్నిహిత ధ్వనుల్ని ఒకే వర్ణంగా పరిగణించవచ్చనీ ఇప్పటి వరకు చూశాం. పయిన చెప్పిన నిర్వచనం ఆరపకారం తెలుగులో క - గ, చ - జ, ట డ, త - ద, ప - బ, ల - ళ లు ప్రత్యేక వర్ణాలు.

చ, చలకి భేదకత్వం లేదు కాబట్టి అవి ప్రత్యేక వర్ణాలు కావు. వీటిని ఒకే వర్ణానికి సంబంధించిన సవర్ణాలుగా గ్రహించాలి. వీటిలో చ అనగ్రాచ్చుల ముందూ, చ అగ్రాచ్చుల ముందూ మాత్రమే వస్తాయని ముందు చూశాం. కాబట్టి చ। అనే వర్ణానికి త llచ అనే రెండు సవర్ణాలున్నాయని చెప్పవచ్చు. అలాగే B.

చ|

(3)

(చ)

1231

() (జ)

(వర్ణాలను ఏటవాలు గీతల మధ్యా, సవర్ణాలను) బ్రాకెట్టు లాంటి గీతల మధ్య రాయటం భాషా శాస్త్రంలో సంప్రదాయం) ఒక వర్ణాన్ని రాతలో సూచించడానికి దాని కున్న సవర్ణాలలో ఏ ఒక దాని గుర్తునయినా వాడవచ్చు. సాధారణంగా రాయడానికి లేదా అచ్చులో ఏ గుర్తు సులభమో దానిని వాడతారు. వర్ణం అనేది భాషా నిర్మాణంలో అంశం. ఒక వర్ణం ఒక ధ్వని చేతనే సూచించబడాలనే నియమం లేదు కాబట్టి అది ధ్వని నిర్మాణంలో అంశంకాదు. అని వేరే చెప్పనక్కర లేదు. లిపి భాషని రాయడానికి ఉపయోగించే సాధనం మాత్రమే. ఈ సాధనం ఏ బాషకీ సమగ్రమయినది కాదు. వర్ణం రూపరహితం. ఒక భాషలో ప్రతి వర్గమూ ఆ భాషలో మిగిలిన అన్ని వర్ణాల కన్నా భిన్నమయినదిగా ఉంటుంది. ఒక వర్ణానికి ధ్వని నిర్మాణంలో ప్రతీకగా ఒక

నాగార్జున విశ్వవిద్యాలయ .. ధ్వని ఉండవచ్చు లేక ఒకటి కన్నా ఎక్కువ ధ్వనులుండవచ్చు. ఉదాహరణకి తెలుగులో క వర్గానికి ప్రతీకగా ఒకే ధ్వని ఉంది. అంటే దానికి ఒకే సవర్ణం ఉందన్నమాట. కాని చ వర్ణానికి రెండు సవర్ణాలు ఉన్నాయి. కాని ధ్వని శాస్త్రజ్ఞులు ఒకే మాటని మనం ఒకటి "కంటే. ఎక్కువ సార్లు ఉచ్చరించినప్పుడు ఆ మాటలో ధ్వనులు ఒకే రీతిగా ఉచ్చరించబడక సూక్ష్మమయిన భేదాలతో ఉచ్చరించబడతాయని

అంటారు. ఈ భేదాలు యంత్రాలకే గోచరిస్తాయి. కాని మన చెవులకు వినపడవు. కాబట్టి ఒకే సవర్ణం ఉంది అని మనం అనుకొంటున్న వర్ణానికి కూడా ఉచ్చారణలో భిన్న కాల పరిస్థితులలో సూక్ష్మ భేదాలు ఉన్న సవర్ణాలు ఉండవచ్చు. కాని ఈ భేదాలు మనకు వినపడవు. కాబట్టి వీటిని మనం పరిగణనలోకి తీసుకోం.

వర్ణ నిర్ణయం అన్ని భాషలలోను ఒకే రీతిగా ఉండదు. ఒక్కొక్క భాషలో ధ్వనుల మధ్య భేదకత్వం ఒక్కొక్క విధంగా ఉండటమే దీనికి కారణం. ఉదాహరణకి తెలుగులో క చ ట త ప లకీ గ జ డ ద బ లకీ మధ్య భేదకత్వం ఉంది. కాబట్టి తెలుగులో ఇవి ప్రత్యేక వర్ణాలు. కాని తమిళంలో వీటి మధ్య భేదకత్వం లేదు. రెండు అచ్చుల మధ్య క చ ట త ప లు కాబట్టి తమిళంలో (క) (గ) ఒకే వర్ణానికీ సవర్ణాలు. వాటిని ఇలా చూపించవచ్చు.

గ జ డ ద బ లుగా ఉచ్చరిస్తారు.



పయి జంటలలో శ్వాస ధ్వని పదాదినీ, ద్విరుక్తంలోనూ ఉంటుంది. నాద ధ్వని అచ్చుల మధ్య అద్విరుక్తంగానూ, అనునాసికానికి

తరువాతా ఉంటుంది.

పయి జంటలలో శ్వాస ధ్వని పదాదినీ, ద్విరుక్తంలోనూ ఉంటుంది. నాద ధ్వని అచ్చుల మధ్య అద్విరుక్తంగానూ, అనునాసికానికి

తరువాతా ఉంటుంది.



సాధారణంగా ఒక భాషని వ్యవహరించే వారు ఆ భాష లోని వర్ణానుసారంగా ధ్వని భేదాలని విభజించి మనస్సులో గ్రహిస్తూ ఉంటారుఅంటే రెండు ధ్వనుల మధ్య భేదకత్వం ఉంటే . రెండు ధ్వనుల మధ్య .వాటి భేదాన్ని ప్రయత్నరహితంగానే గుర్తించగలుగుతారు అటువంటి .భేదకత్వం లేకపోతే వాటి మధ్య భేదం చెవులకు వినపడుతున్నా గుర్తించలేరు

రెండు ధ్వనులనీ ఒకటిగానే పరిగణిస్తారు. భేదకత్వం లేని ధ్వనుల మధ్య ఉచ్చారణ భేదాన్ని గుర్తించడం ఆ భాషా వ్యవహర్తకి ధ్వని శాస్త్రంలో ప్రావీణ్యముంటేనే సాధ్యమవుతుంది. కాబట్టి ఆంగ్ల భాషా వ్యవహర్త అల్పప్రాణ, మహాప్రాణ భేదాన్ని తాను ఆ ధ్వనులని ఉచ్చరిస్తున్నప్పటికీ గుర్తించడు. కాని హిందీ వ్యవహర్త ఈ భేదాన్ని అతి సులభణగా గుర్తించగలడు.

తెలుగు వాళ్ళు చే చల మధ్య ఉచ్చారణ భేదం గుర్తించటం కష్టం. భాషా వ్యవహర్తలు ఈ రెంటిలో భేదాన్ని గుర్తించలేరు. కాబట్టి ప్రతి భాషా వ్యవహర్త ఇతర భాషని నేర్చుకునేటప్పుడు తన భాషలో ఉన్న వర్ణ విభజన సంప్రదాయం ప్రకారం ఆ కొత్త భాషలో మాటల్ని ఉచ్చరిస్తాడు. ఇది ఆ కొత్త భాష మాట్లాడే వారికి వింతగా ఉండి అంగీకార యోగ్యం కాదు. తమిళ భాషా వ్యవహర్త తన అలవాటు ప్రకారం తెలుగులో 'పంతులు' అనే మాటను 'పందులు' అని ఉచ్చరిస్తాడు. అలా ఉచ్చరించటం వల్ల అర్థం మారిపోయి హాస్యపాత్రుడవుతాడు. ఇలా స్వభాషా ప్రభావాన్ని అన్య భాష మీద పడకుండా చేసుకోవడం సుశిక్షుతులయిన వారికి మాత్రమే సాధ్యమవుతుంది.

ఇప్పటి వరకు పరిశీలించిన వాటిలో భేదకత్వం లేని సన్నిహిత ధ్వనులు ఒకే వర్గానికి సవర్ణాలని చూశాం. ఒకే వర్గానికి చెందిన వర్ణాల మధ్య రెండు రకాల సంబంధం మాత్రమే ఉంటుంది. అలాంటివి

1. భిన్న పరిసరాలలో ఉంటాయి.

2. స్వేచ్ఛగా ఉంటాయి.

భిన్న పరిసరాలలో ఉన్న స్థితిని పరిపూరక ప్రవృత్తి అనీ, స్వేచ్ఛగా ఉంటే స్వేచ్ఛా ప్రవృత్తి అనీ అంటారు. వీటిని ఇలా చెప్పుకోవచ్చు. 8.5 వర్ణ నిర్ణయ విధానం- ధ్వనుల గుర్తింపు

1. భేదక ప్రవృత్తి (Contrative Datribution): అర్థ భేదక సామర్థ్యం కలిగి ఉండటాన్ని భేదక ప్రవృత్తి అంటారు. అంటే

కంప [Kampa]

గంప [gampa]

క - గ గా మారడం వల్ల అర్థంలో భేదం వచ్చింది. కాబట్టి ॥క॥ ఢగ లు రెండు భిన్న వర్ణాలని చెప్పవచ్చు. educ 2. పరిపూరక ప్రవృత్తి (Complimentary Distribytion)

భిన్న పరిసరాలలో ఉండి అలా ఉండటానికి గల కారణాలు చెప్పటానికి వీలవుతాయి.

చెట్టు చేమ

చేప

పయి ఉదాహరణలలో చ చలు ఎక్కడ వస్తాయో చెప్పవచ్చని ముందు పేజీలలో చూశాం. ఇ, ఈ, ఎ, ఏ ల ముందు చ తాలవ్యమనీ, అ, ఆ, ఉ, ఊ, ఒ, ఓ ల ముందు చకారం దంత్యమనీ చెప్పగలం. కాబట్టి ఇవి ఒకే వర్గానికి సవర్ణాలు. దీనిని పరిపూరక ప్రవృత్తి అంటారు. దీనిని ఇలా చూపించవచ్చు.

- (చ) - ఇ ఈ ఎ ఏ ల ముందు

(చ) - అ ఆ ఉ ఊ ఒ ఓ ల ముందు

3. స్వేచ్ఛా ప్రవృత్తి (Free Variation)

ధ్వని భిన్నంగా ఉండి, భిన్న పరిసరాలలో ఉన్నా ఆ మాటలలో అర్థ భేదాన్ని కలిగించే సామర్థ్యం ఉండదు. దక్షిణ ద్రావిడ భాష అయిన కోత (నీలగిరి కొండలలో ఉంది. ఇక్కడే తొడ, ఇరుళ భాషలు కూడా మాట్లాడతారు.) భాషలో చనలు స్వేచ్ఛా ప్రవృత్తిలో ఉంటాయి. అంటే ఏ మాటలో అయినా వ్యవహర్తలు చ స లను స్వేచ్ఛగా ఉచ్చరిస్తారు. కాబట్టి ఆ భాషలో చఃస llలు ఒకే వర్గానికి అదే విధంగా ఇటాలియన్ భాషలో [s] [z] లు అచ్చుల మధ్య స్వేచ్ఛా ప్రవృత్తిలో ఉంటాయి.

నవర్గాలు.

సవర్గాలు స్వేచాఅచ ప్రవృత్తిలో కన్నా పరిపూరక ప్రవృత్తిలో ఉండడం సర్వ సాధారణం. ఒక సవర్ణం ఒక ప్రత్యేక స్థానంలోనూ, మరొక సవర్ణం వేరొక స్థానంలోను ఉండడాన్ని పరిపూరక ప్రవృత్తి అంటారు. తెలుగు చ అనగ్రాచ్చుల ముందూ, చ ఆగ్రాచ్చుల ముందూ ఉంటాయి. కాబట్టి ఇవి పరిపూరక ప్రవృత్తిలో ఉన్నాయని చెప్పవచ్చు. అలాగే తెలుగులో జ జల విషయం కూడా. సవర్ణాల పరిసర నిర్ణయ విధానం అనేక రాకలుగా ఉంటుంది. వాటిలో ముఖ్యమయినవి.

1. అవ్యవహితంగా ముందు గాని, వెనుక గాని లేక రెండు స్థానాలలోనూ వచ్చే ధ్వనులు, బడి తెరవం 2. వ్యవహితంగా (అంటే మధ్యన ఒకటి రెండు ధ్వనులుండి) ముందు గాని, వెనుక గాని ఉన్న ధ్వనులు. సాధారణంగా అచ్చులు ముందు అక్షరంలో గాని, వెనుక అక్షరంలో గాని ఉన్న అచ్చుల వల్ల ప్రభావితం అవుతాయి.

3. పదంలో గాని అక్షరంలో గాని ఒక సవర్ణం ఉన్న స్థానం. అంటే పదాది, పద మధ్యం, పదాంతం లాంటివి.

4. ఉదాత్తత, దీర్ఘత, శ్రుతి వంటి లక్షణాలలో భేదం.

5. పయిన చెప్పిన అంశాల మేళనం.

free do

పరిసర నిర్ణయం ఒక ప్రత్యేక ధ్వని మీద గాని, ఒక ధ్వని సముదాయం మీద గాని ఆధారపడి ఉండవచ్చు. అంటే ఒక సవర్గానికి పరిసరంగా ఏ అచ్చయినా, హల్లయినా కావచ్చు. లేక ఆర్గఆచ్చులు అన్నీ కావచ్చు లేక స్పర్శాలు అన్నీ కావచ్చు లేక కేవలం ఒక ధ్వని - మాత్రమే కావచ్చు. ఆంగ్లభాషలో మహాప్రాణ స్పర్శం పదాదినీ, అల్పప్రాణ స్పర్శం పదమధ్యంలోనూ పదాంతంలోనూ ఉంటుంది.

తెలుగు భాషలో కోస్తా మాండలికంలో మకారానికి ఉభయోష్ట్య స్పర్శాను నాసికమూ (మ), ఉభయోష్ట్య ఈషత్ స్పష్టానునాసికమూ (వ) అనే రెండు పవర్ణాలు ఉన్నాయి. వీటిలో మొదటిది పదాదినీ (మాట, మలుపు, మాను), ద్విరుక్తంలోనూ (అమ్మ. బొమ్మ. తుమ్మ), ఒష్ట్య స్వరాల ముందూ (గంప, చెంబు, తుంబుర), నకారం ముందూ (ఆమ్మాయం), యకారం ముందూ (రమ్యం), రేఫ ముందూ (సామ్రాజ్యం, మ్రాను) వస్తుంది. రెండోది అచ్చుల మధ్యా (మాను, చమురు), వ, శ, స, హ ల ముందూ (సంవత్సరం, సంశయం, సంసారం, సింహం), పదాంతంలోనూ (మేం, మనం, పాలం) వస్తుంది.

రు), వే, శ, స, హ ల మొంది

తెలుగులో అచ్చుల తరువాత అక్షరంలో ఆకారం ఉన్నప్పుడు కొంచెం కిందగా ఉచ్చరించబడతాయని ఇంతకు ముందే చూశాం. చుట్టలో ఉన్న ఉకారం, చుటుటలో ఉన్న ఉకారం కంటే కొంచం కిందగా ఉచ్చరించబడుతుంది. ఇది రెండో అక్షరంలో అచ్చు మొదటి అచ్చును ప్రభావితం చేస్తుంది అవడానికి ఉదాహరణ. సంస్కృతంలో హ్రస్వ ఆకారం నిమ్నతర మధ్యమం లేక ఈష న్నిమ్నం (దీనిని ప్రాచీనులు సంవృతమన్నారు.) దీర్ఘ ఆకారం నిమ్నం (దీనిని ప్రాచీనులు వివృతమన్నారు). కాని సంస్కృతంలో హ్రస్వ దీర్ఘాచ్చులకి (ఏ, ఓలు తప్ప) భేదకత్వం ఉంది కాబట్టి ఇవి ప్రత్యేక వర్ణాలే కాని సవర్ణాలు కావు. కాని ఈ రెండూ మరొక భాషలో సవర్ణాలు కావచ్చు.

రెండు ధ్వనుల్ని సవర్ణాలుగా పరిగణించడానికి అవి పరిపూరక ప్రవృత్తిలో గాని, స్వేచ్ఛా ప్రవృత్తిలో గాని ఉండటమే గాక వాటి మధ్య సన్నిహితత్వం అంటే ఉచ్చారణలో సారూప్యం కూడా ఉండాలని పయిన చూశాం. ఉచ్చారణ సారూప్యం స్థానకరణ ప్రయత్నాల మీద ఆధారపడి ఉంటుంది. వీటిలో కొంత వరకు భేదం ఉండవచ్చు. కాని ఎక్కువ భేదం ఉండకూడదు. ఉదాహరణకి ఓష్ఠ్య. ధ్వనినీ, కంఠ్య ధ్వనినీ అవి పరిపూరక ప్రవృత్తిలో ఉన్నా సరే ఒక వర్ణానికి సవర్ణాలుగా తీసుకోలేం కాని ఉభయోష్ఠ్య దంత్యోష్ఠ్యాలూ, దంత్య దంతమూలీయాలూ, స్పర్శ ఈషత్ స్పష్టాలూ, ఆల్పప్రాణ మహాప్రాణాలూ, శ్వాసనాదాలూ వంటి స్వల్ప భేదం గల ధ్వనులు ఒకే వర్ణానికి సవర్ణాలుగా ఉండే అవకాశం ఉంది. సాధారణంగా సవర్ణాల మధ్య భేదం పరిసరాల ప్రభావం వల్ల ఏర్పడేదిగా ఉంటుంది. ఉదాహరణకి అచ్చులు నాదాలు కాబట్టి రెండు అచ్చుల మధ్య మొదట్లో శ్వాసంగా ఉన్న కకారం తరువాత కాలంలో నాద గకారంగా అయిన కోత (నీలగిరి కొండలలో ఉంది. ఇక్కడే తొడ, ఇరుళ భాషలు కూడా మాట్లాడతారు.) భాషలో చనలు స్వేచ్ఛా ప్రవృత్తిలో ఉంటాయి. అంటే ఏ మాటలో అయినా వ్యవహర్తలు చ స లను స్వేచ్ఛగా ఉచ్చరిస్తారు. కాబట్టి ఆ భాషలో చఃస॥లు ఒకే వర్ణానికి అదే విధంగా ఇటాలియన్ భాషలో [s] [z] లు అచ్చుల మధ్య స్వేచ్ఛా ప్రవృత్తిలో ఉంటాయి.

నవర్ణాలు.

సవర్ణాలు స్వేచాఅచ ప్రవృత్తిలో కన్నా పరిపూరక ప్రవృత్తిలో ఉండడం సర్వ సాధారణం. ఒక సవర్ణం ఒక ప్రత్యేక స్థానంలోనూ, మరొక సవర్ణం వేరొక స్థానంలోను ఉండడాన్ని పరిపూరక ప్రవృత్తి అంటారు. తెలుగు చ అనగ్రాచ్చుల ముందూ, చ ఆగ్రాచ్చుల ముందూ ఉంటాయి. కాబట్టి ఇవి పరిపూరక ప్రవృత్తిలో ఉన్నాయని చెప్పవచ్చు. అలాగే తెలుగులో జ జల విషయం కూడా. సవర్ణాల పరిసర నిర్ణయ విధానం అనేక రాకలుగా ఉంటుంది. వాటిలో ముఖ్యమయినవి.

1. అవ్యవహితంగా ముందు గాని, వెనుక గాని లేక రెండు స్థానాలలోనూ వచ్చే ధ్వనులు, బడి తెరవం 2. వ్యవహితంగా (అంటే మధ్యన ఒకటి రెండు ధ్వనులుండి) ముందు గాని, వెనుక గాని ఉన్న ధ్వనులు. సాధారణంగా అచ్చులు ముందు అక్షరంలో గాని, వెనుక అక్షరంలో గాని ఉన్న అచ్చుల వల్ల ప్రభావితం అవుతాయి.

3. పదంలో గాని అక్షరంలో గాని ఒక సవర్ణం ఉన్న స్థానం. అంటే పదాది, పద మధ్యం, పదాంతం లాంటివి.

4. ఉదాత్తత, దీర్ఘత, శ్రుతి వంటి లక్షణాలలో భేదం.

5. పయిన చెప్పిన అంశాల మేళనం.

పరిసర నిర్ణయం ఒక ప్రత్యేక ధ్వని మీద గాని, ఒక ధ్వని సముదాయం మీద గాని ఆధారపడి ఉండవచ్చు. అంటే ఒక సవర్ణానికి పరిసరంగా ఏ అచ్చయినా, హల్లయినా కావచ్చు. లేక ఆర్ణఆచ్చులు అన్నీ కావచ్చు లేక స్పర్శాలు అన్నీ కావచ్చు లేక కేవలం ఒక ధ్వని - మాత్రమే కావచ్చు. ఆంగ్లభాషలో మహాప్రాణ స్పర్శం పదాదినీ, అల్పప్రాణ స్పర్శం పదమధ్యంలోనూ పదాంతంలోనూ ఉంటుంది.

తెలుగు భాషలో కోస్తా మాండలికంలో మకారానికి ఉభయోష్ట్య స్పర్శాను నాసికమూ (మ), ఉభయోష్ట్య ఈషత్ స్పష్టానునాసికమూ (వ) అనే రెండు పవర్ణాలు ఉన్నాయి. వీటిలో మొదటిది పదాదినీ (మాట, మలుపు, మాను), ద్విరుక్తంలోనూ (అమ్మ. బొమ్మ. తుమ్మ), ఒష్ట్య స్వరాల ముందూ (గంప, చెంబు, తుంబుర), నకారం ముందూ (ఆమ్మాయం), యకారం ముందూ (రమ్యం), రేఫ ముందూ (సామ్రాజ్యం, మ్రాను) వస్తుంది. రెండోది అచ్చుల మధ్యా (మాను, చమురు), వ, శ, స, హ ల ముందూ (సంవత్సరం, సంశయం, సంసారం, సింహం), పదాంతంలోనూ (మేం, మనం, పొలం) వస్తుంది.

రు), వే, శ, స, హ ల మొంది

తెలుగులో అచ్చుల తరువాత అక్షరంలో ఆకారం ఉన్నప్పుడు కొంచెం కిందగా ఉచ్చరించబడతాయని ఇంతకు ముందే చూశాం. చుట్టలో ఉన్న ఉకారం, చుటుటలో ఉన్న ఉకారం కంటే కొంచం కిందగా ఉచ్చరించబడుతుంది. ఇది రెండో అక్షరంలో అచ్చు మొదటి అచ్చును ప్రభావితం చేస్తుంది అవడానికి ఉదాహరణ. సంస్కృతంలో హ్రస్వ ఆకారం నిమ్నతర మధ్యమం లేక ఈష న్నిమ్నం (దీనిని ప్రాచీనులు సంవృతమన్నారు.) దీర్ఘ ఆకారం నిమ్నం (దీనిని ప్రాచీనులు వివృతమన్నారు). కాని సంస్కృతంలో హ్రస్వ దీర్ఘాచ్చులకి (ఏ, ఓలు తప్ప) భేదకత్వం ఉంది కాబట్టి ఇవి ప్రత్యేక వర్ణాలే కాని సవర్ణాలు కావు. కాని ఈ రెండూ మరొక భాషలో సవర్ణాలు కావచ్చు.

రెండు ధ్వనుల్ని సవర్ణాలుగా పరిగణించడానికి అవి పరిపూరక ప్రవృత్తిలో గాని, స్వేచ్ఛా ప్రవృత్తిలో గాని ఉండటమే గాక వాటి మధ్య సన్నిహితత్వం అంటే ఉచ్చారణలో సారూప్యం కూడా ఉండాలని పయిన చూశాం. ఉచ్చారణ సారూప్యం స్థానకరణ ప్రయత్నాల మీద ఆధారపడి ఉంటుంది. వీటిలో కొంత వరకు భేదం ఉండవచ్చు. కాని ఎక్కువ భేదం ఉండకూడదు. ఉదాహరణకి ఒష్ట్య. ధ్వనినీ, కంఠ్య ధ్వనినీ అవి పరిపూరక ప్రవృత్తిలో ఉన్నా సరే ఒక వర్ణానికి సవర్ణాలుగా తీసుకోలేం కాని ఉభయోష్ట్య దంత్యోష్ట్యాలూ, దంత్య దంతమూలీయాలూ, స్పర్శ ఈషత్ స్పష్టాలూ, ఆల్పప్రాణ మహాప్రాణాలూ, శ్వాసనాదాలూ వంటి స్వల్ప భేదం గల ధ్వనులు ఒకే వర్ణానికి సవర్ణాలుగా ఉండే అవకాశం ఉంది. సాధారణంగా సవర్ణాల మధ్య భేదం పరిసరాల ప్రభావం వల్ల ఏర్పడేదిగా ఉంటుంది. ఉదాహరణకి అచ్చులు నాదాలు కాబట్టి రెండు అచ్చుల మధ్య మొదట్లో శ్వాసంగా ఉన్న కకారం తరువాత కాలంలో నాద గకారంగావ్యవధానాల్ని పద సంహిత అంటారు. కాబట్టి పద సంహిత కూడా అర్థ భేదాన్ని కలిగించగలదని చెప్పవచ్చు.

శ్రుతి (Pitch)

పద సంహిత లాగానే శ్రుతి కూడా వాక్యంలో ధ్వనులలో మార్పు లేకపోయినా అర్థభేదం కలిగించగలదు. ఇవి మూడు విధాలు.

1. ఆరోహస్థాయి (Rising Pitch)

2. అవరోహ స్థాయి (Falling Pitch)

3. సమస్థాయి (Level Pitch)

శ్రుతి క్రమంగా ఎక్కువ కావడం

శ్రుతి క్రమంగా తక్కువ కావడం

శ్రుతి సమస్థాయిలో ఉంచడం.

రారా! ఒరేయ్ రామూ! ఇటు

రారా V

రేపు మీరు వస్తారా? ధారా ?

ఊనిక (Stress)

ఊది పలకటం, నొక్కి పలకటం, అధికంగా కంఠస్వరాన్ని ఉపయోగించటం - ఊనిక లక్షణాలు. ఆంగ్లంలో కొన్ని పదాలు పదాది ఊనిక వల్ల నామాలవుతాయి. అపదాదిలో ఊనిక వల్ల క్రియలవుతాయి.

నామం

కన్వెక్ట్

క్రియ ప్రెసెన్ట్

కాకువు

కాకువంటి జిప్ప అని అర్థం. జిహ్వ వ్యాపార సంపాద్యమయినందున కాకు వ్యవహారం.

ఇది శిరో విష్పన్న తారనాదమని, కంఠస్థాన నిష్పన్న మధ్యమ స్వరమని, ఉరస్సముత్పన్న మంద్రనాదమని త్రివిధాలు.

దేవుని ఎదుట నిల్చి నిజం చెప్తాను.

దేవుని ఎదుట నిల్చి నిజం చెప్తాను.

మంద్ర స్థాయిలో కంఠస్వరాన్ని మార్చడం వల్ల అర్థంలో మార్పు వస్తుంది.

ధ్వన్యాత్మక లిపిలో ధ్వనుల్ని ప్రయోగాత్మకంగా గుర్తించటం

ఏదయినా ఒక భాషలోని పదాల్ని, వాక్యాన్ని రాసేటప్పుడు ప్రతి ధ్వనికి ఒక సంకేతాన్ని ఏర్పాటు చేసుకోవాలి. దీన్నే ధ్వన్యాత్మక లేఖనం (Phonetic transcription) అంటారు. ఈ లేఖనంలో సాధ్యమయినంత వరకు అంతర్జాతీయ ధ్వని పట్టిక గుర్తులే వాడటం

మంచిది.

సేకరించిన పదజాలం మంచి అర్థ భేదక సామర్థ్యం ఉన్న కనిష్ట పద యుగళాల్ని (Minimal Pains) మార్చగలగాలి. వీటిని వర్ణ క్రమంలో ఏర్పాటు చేస్తే వర్ల స్థాపన జరుగుతుంది. ఇవన్నీ అసంక్లిష్ట వర్ణాలు / విభక్త వర్గాలు (Segmental Phopemes), వివిధాలయిన వాక్యాలను రికార్డు చేసి వాటి ఆధారంతో ఆ భాషలో ఉన్న Prosodical Features నిర్ణయించి, సంక్లిష్ట వర్ణాన్ని (Supra-Segmental Phonemes) ఏర్పరచాలి.

ప్రధాన భేదక ధ్వనులేవో (Distrinctive Features), ఆప్రధాన ధ్వనులేవో (Non-Distinctive Features) అందులో పరస్పరా భావ ప్రవర్తక ధ్వనుల్ని (Non-Dinstinctive Phones), స్వేచ్ఛా పవర్తిత ధ్వమల్ని (Free Variation) నిర్ణయించటం చాలా కష్టం. అప్రధాన ధ్వనులకు ప్రత్యేక లేఖన చిహ్నాల్ని పరిహరించవచ్చు. వర్ణాలకే ప్రత్యేక లేఖన చిహ్నాలు ఏర్పాటు చేయాలి. అసంక్లిష్ట వర్ణాలకు గుర్తులు ఏర్పాటు చేస్తే సరిపోతుంది. వీటన్నింటితో కూడిన దానిని వర్ణాత్మక లేఖనం (Phonemic Transcription) అంటారు. దీనిని రెండు ఏటవాలు గీతల// మధ్య గుర్తించాలి. ధ్వనుల్ని [ ] గుర్తుల మధ్య గుర్తించాలి.

సమీక్ష:- ధ్వని - వర్ణ విజ్ఞానాలను గురించి, వర్ణ - ధ్వని నిర్ణయ విధాలను గురించి పరిశీలించారు.

1. ధ్వని - వర్ణ విజ్ఞానాల భేదాన్ని వివరించండి.

ప్రశ్నలు

2. ధ్వని - వర్ణం - సవర్ణంలను నిర్వచించి ఉదాహరణాత్మకంగా వివరించండి. 3. వర్ణ నిర్ణయ విధానాన్ని తెలుపండి..

ఆధారగ్రంథ పట్టిక

Gleason Jr. H.A. 1961 An Introduction to Descriptive Linguistics, New York : 2._Hockett, Charles F. 1958 A Course in Modern Linguistics New York, Macmillan Holt

3. సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 1984 ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్- 4.

పదాంశ నిర్వచనం, నవదాంశ నిర్వచనం పదాంశాలను గుర్తించే విధానం

పదాంశ భేదాలు

పాఠ్యాంశ నిర్మాణ క్రమం

9.1

పదాంశ - సపదాంశ నిర్వచనాలు

9.2

పదాంశాలను గుర్తించటం

9.3

పదాంశ భేదాలు

లక్ష్యం:- పదాంశ సపదాంశాలను వాటి భేదాలను

ఉదాహరణాత్మకంగా తెలుసుకుంటారు.

9.1

పదాంశ - సపదాంశ నిర్వచనం

అర్థ భేదక సామర్థ్యం కల భాషా కనిష్టాంశం వర్ణం అని మనం ఇతః పూర్వమే తెలుసుకున్నాం. ఇటువంటి వర్ణాల సంఖ్య భాషలోనైనా పరిమితంగానే ఉంటుంది. ఈ సంఖ్య 100కు మించదు, 12కు తగ్గదు. ఇక పదాంశాల సంఖ్య వేలలో ఉంది. పదాంశం అనే మాటను ఇంగ్లీషులోని 'morfreme' అనే పదానికి అనువాదంగా వ్యవహరిస్తున్నాం. 'దీన్ని పదం అనీ అర్థకం అనీ కొందరు వ్యవహరించారు. పదాంశ నిర్వచనాన్ని తెలిపే ముందు పదాంశ నిర్మాణాన్ని కొంత పరిశీలించాలి.

తెలుగు భాషలో త్, అ, ల్, అ అనే వర్ణాలకు ప్రత్యేకంగా అర్థం లేదు. కాని వీటిని కలిపి అవ్యవధానంగా ఉచ్చరిస్తే 'తల' అనే మాట ఏర్పడి 'శిరస్సు' అనే అర్థం తెలుగు వారికి తెలుస్తుంది. ఇదే విధంగా మ్, ఎడ్, అ అనే వర్ణాలను విడిగా ఉచ్చరిస్తే ఏ అర్థమూ స్ఫురించదు. కాని కలిపి 'మెడ' అని ఎడం లేకుండా పలికితే 'కంఠం' అనే అర్థం దోతకమవుతుంది. పదాలన్నింటిలోను వర్ణక్రమం (order of ponermes) కూడా ముఖ్యం.

సంస్కృత భాషలో జ్, ఆ, ల్, అ అనే వ్యస్తాక్షరాలకు నీ అర్థమూ లేకున్నా కలిపి సక్రమంగా అవ్యవధానంగా పలికినప్పుడు 'జల' అని ఉచ్చరించబడి 'పేరు' అనే అర్థం స్ఫురిస్తుంది. ఇదే విధంగా క్, ల్, త్, లా అనే శబ్దాలను విడిగా ఉచ్చరించినప్పుడు ఏ అర్థమూ స్ఫరించిప్పటికీ 'కలా' శబ్దంగా ఉచ్చరించినప్పుడు, చతుపుష్టి కళలూ స్ఫురిస్తాయి. (లేదా వాటిలో వారికి ఇష్టమయిన కళ స్ఫురిస్తుంది.)

హిందీలో ట్, ఐల్ వర్ణాలు విడిగా ఉన్నప్పుడు ఏ అర్థాన్ని ఈయవు, కాని కలిపి చదివినప్పుడు 'బైల్'గా ఉచ్చరితమై 'ఎద్దు' అనే అర్థాన్ని ఇస్తాయి. మ్, ఆ, ర్ అనే

అక్షరాలకు హిందీలో విడివిడిగా ఉచ్చరించబడ్డప్పుడు ఏ అర్థమూ లేదు, కాని అవ్యవధానంగా ఉచ్చరించబడితే 'మార్ శబ్దం విప్పిన్నమై కొట్టు' అనే అర్థం హిందీ వచ్చిన వారికి తెలుస్తుంది.

ఇంగ్లీషులో p, e, n అనే విడి అక్షరాలకు అర్థం లేదు. కాని వాటిని క్రమంగా కలిపి చదివితే 'pe' శబ్దం ఏర్పడి 'కలం' అనే అర్థంస్ఫురిస్తుంది. ఇదే విధంగా 6, 10, 13 అనే అక్షరాలకు 'gun' అని చదివితే 'తుపాకి' అనే అర్థం వెంటనే స్ఫురిస్తుంది.

"ఈయ కలా" శబ్దాలు, హిందీలో

- తెలుగు భాషలోని తల, మెడ పదాలు సంస్కృత భాషలోని "జల, కలా" హిందీలోని "బైల్, మార్" మాటలు, ఇంగ్లీషులోని "pen, gun" పదాలు ఏ విధంగా విడగొట్టినా ఆయా అర్థాల్ని ఈయ లేవు. అంటే ఈ పదాలన్నీ ఆయా భాషలలో అర్థవంతాలయిన భాషాననిష్టాంశాలని అర్థం.

"భాషా వచనాలలోని అర్థవంతమయిన ప్రత్యేకంగా ఉండే భాషా కనిష్టాలు పదాంశాలు"

C.F. హాకెట్ నిర్వచనం ఇదే:

"Morphemes are the smallest individually meanngful elements in the utterences of a language".

(A course in the modern linguinties ఈ నిర్వచనానికి వారిచ్చిన ఉదాహరణ 123)

"John treats his older sisters very ricely."

ఈ వాక్యం భాషా కనిష్టాంశం కాదు. నిర్మాణ భేదం లేకుండా ఈ క్రింది వాక్యాలను నిర్మించవచ్చు.

"He is older than I"

"The older of the two is a girl"

"I do declare, I'm getting older every dam!"

వాక్యం

లో ఉన్న మాటలను ఇంకా లఘు పదాలుగా అర్థ భంగం లేకుండా విభజించాలి. "Order" అనే పదాన్ని ఆంగ్ల భాష తెలిసిన మనం "Old", "er" అనే రెండు పదాంశాలుగా విభజించగలం. ఇవి రెండూ రెండు భిన్నాలయిన పదాంశాలు అనటానికి అనేకోదాకరణలు ఆంగ్లంలో ఉన్నాయి.

"He is an old man" అనే వాక్యాన్ని బట్టి "old" ను ప్రత్యేక పదంగా గుర్తించవచ్చు.

"You should learn to enjoy the finer things of life" అనే వాక్యాన్ని బట్టి "-er" ను ప్రత్యేక పదాంశంగా గుర్తించవచ్చు.

ఈ విధంగా "John treats his older sisters very sinerly"

1. John

2. treat

3. -s

4. hi

5. -8 6. old

7. -er 8. sister

9. -S

10. very 11.nine

12.-ly

13. 4

వాక్యాన్ని

13 పదాంశాలుగా విభజించవచ్చు అని సి.ఎఫ్. హాకెట్ గారు నిరూపించారు. తెలుగులోని "అమ్మలు పిల్లల్ని ప్రేమిస్తారు"

ఈ అనే వాక్యాన్ని తీసుకుంటే ఈ వాక్యంలో తొమ్మిది పదాంశాలున్నట్లు గుర్తించవచ్చు.

1. అమ్మ

2. -లు (బహువచనం)

3. పిల్ల

4. -ల్ (బహువచనం)

5. ని (ద్వితీయా విభక్తి కర్మాకార్థకం)

6. ప్రేమ

7. -న్ (-ఇంచు) (స కర్మకార్థకం)

8. -తా (తద్ధర్మార్థకం)

9.-రు (మనష్య బహువచన క్రియార్థకం)

స్థూల దృష్టికి మూడు పదాలుగా గోచరించిన "అమ్మలు పిల్లల్ని ప్రేమిస్తారు" అనే వాక్యంలో 9 పదాంశాల్ను నట్లు గమనించాం. హెచ్.ఏ. గ్లేషన్ గారు తమ వర్ణనాత్మక భాషాశాస్త్ర ఉపోద్ఘాత (An introduction to descriftive linguistics) గ్రంథంలో పదాంశాన్ని గురించి విపులంగా వివరించారు. భాషా నిర్మాణంలోని అర్థవంతమయిన కనిష్టాంశాలను పదాంశాలుగా నిర్వచించవచ్చు. (Some morphemes can be usefully described as the smallest meaningful units in the structure of the language - isid p.53) అని. తెలిపారు. Pod ntning) tagg

నేపదాంశం

సపదాంశం ఎప్పుడూ ఒకే రూపంలో అంటే ఒకే రకం ధ్వని సముదాయంతో ఉండదు. సందర్భానుగుణంగా ఒక పదాంశం వేరు పదాంశాలతో కలిసినప్పుడు అందులో ఉన్నప్పుడు ధ్వనులు మారటం లేదా కొన్ని పూర్తిగా లోపించటం జరుగుతూంటుంది. ఒక్కోసారి పదాంశం పూర్తిగా మారిపోతుంది. "ఒక పదాంశానికి కొన్ని సందర్భాలలో వచ్చే రూప భేదాన్ని సవదాంశం" అని నిర్వచించవచ్చు. తెలుగులో బహువచన ప్రత్యయంగా 'లు' ఉంది. దీనికి రూపాంతరాలున్నాయి.

ఏ.వ.

గోడ

కాకి

గుడి

రాత్రి

కొడవలి

బ.వ గోడ-లు

కాకులు

గు-ళ్ళు

రాత్రిళ్ళు

ళ్ళు

గోళ్ళు కొడవళ్ళు

పై ఉదాహరణలలో ఉన్న బహు వచన ప్రత్యయాలయిన 'లు, ళ్ళు' ఒకే అర్థాన్ని (బహువచనాన్ని) సూచిస్తాయి. కాబట్టి వీటిని అన్నింటికి ఒకే పదాంశం యొక్క రూపాంతరాలుగా భావించాలి. ఈ రూపాంతరాల్ని సవదాంశాలు అని వ్యవహరిస్తారు. గోడ, తల, మెడ, మేడ మొదలయిన శబ్దాలలో బహువచనం పదమయినప్పుడు ఏ మార్పూ ఉండదు. అప్పుడు పదాంశానికి సపదాంశానికి భేదం ఉండదు. కాకి, గుడి, రాత్రి, ఊరు, గోరు, కొడవలి శబ్దాలకు బహువచనం పదమయినప్పుడు రూప భేదం కల్గటం మనం గమనించాం. ఈ రూప భేదాలను సపదాంశాలుగా పేర్కొనవచ్చు.

ఈ గ్రిమ్ సూత్రానికి కొన్ని అపవాదాలు కన్పిస్తున్నాయి. ప్రాచీన ఇండో - యూరోపియన్ భాషలలోని ప, త, క లు జర్మానిక్ భాషలలో ఫ, ధ, కలుగా కన్పించకుండా ప, త, కలుగానే ఉన్న సందర్భాలు అనేకం కన్పించాయి.

ఇటువంటివి గ్రిమ్ సూత్రానికి అపవాదాలు కావా ? అని కొందరు ప్రశ్నించారు. పై ఉదాహరణలన్నిటిలో శ్వాసోష్మాలయిన 'ష'లు పూర్వం అవ్యవహితంగా జర్మానిక్ పతకలు ఇతర ఇండో-యూరోపియన్ భాషలలోని పతకాలతో సమానమని చెప్పవచ్చు. కాబట్టి గ్రిమ్ సూత్రానికి ఆపవాదం లేదని చెప్పవచ్చు.

గ్రిమ్ తృతీయ సూత్రం ప్రకారం జర్మానిక్ భాషలలో బదగలుంటే సంస్కృతంలో భ ధ మ లు, గ్రీకులో ఫ ధ భ లు క్రమంగా ఉండాలి. కాని కొన్ని చోట్ల సంస్కృతంలో బ ద గ లు గ్రీకులో పతకలు క్రమంగా ఉన్నాయి. వీటిని గూర్చి చర్చించవలసి వుంది.

సంస్కృతం

బోధామి

దీనికి హెర్మన్ గ్రాస్మన్ (Hermann Grassmann 1809 71 జవాబిచ్చాడు. సంస్కృతంలో కాని గ్రీకులో కాని మహాప్రాణాలయిన రెండు స్పర్శవర్గాలు అచ్చులతో కూడి ఒక పదంలో ఒకదాని తర్వాత ఒకటి వస్తే దాంట్లో మొదటి హల్ వర్ణం మహాప్రాణతను కోల్పోతుంది. దీన్నే గ్రాస్మన్ అంటారు. కాబట్టి ధ్వని సూత్రాలకు ఆపవాదాలు లేవని నిరూపించినట్లయింది.

ఇప్పుడు ద్రావిడ భాషలలోని తాలవ్వీకరణ సూత్రాన్ని పరిశీలించి ధ్వని సూత్రాలకు అపవాదాలు ఉన్నాయో లేవో పరిశీలిద్దాం. మూలద్రావిడ పదాది జిహ్వామూల హనుమూలీయ శ్వాసాల్పప్రాణ స్పర్శం (unvoleed unaspirated dorso-velar plorive) (క-) తాలవ్యస్పృష్టోష్మాల్ప ప్రాణ శ్వాసం (unvoiced unaspirated palatal Zfricate) (చ-) గా తాల వ్యాచ్చులు (ఇ, ఈ, ఎ, ఏ) పరమయినప్పుడు ఆంధ్ర తమిళ మలయాళ భాషలలో మారుతుంది.

ము.ద్రా	తెలుగు	తమిళం	మళయాళం	కన్నడం
కెయ్	చేయి	చెయ్	చెక్క	కెయ్/గెయ్

తమిళంలో కిళి, కెటు మొదలయిన పదాలున్నాయి. చీ, చెటు పదాలుగా ఇవి తమిళంలో మార్పు పొందలేదు. తాలవ్యీకరణ సూత్రానికి ఇవి ఆపవాదాలు కాదా ? అని స్థూలదృష్టికి అనిపిస్తుంది. "మూల ద్రావిడ క-కారం తర్వాత ఉన్నతాల వ్యాచ్చుకు వరంగా మూర్ధన్యవర్ణముంటే తమిళమళయాళాలలోని క- కారం, చ-కారంగా మారుదు" అనేదీ ధ్వని సూత్రాలకు అపవాదం లేదనటానికి సమాధానం.

తెనుగులోని కిట్టు, కినియు, కెడయు, కెరలు మొదలయిన పదాలు కన్నడం నుంచి తెలుగులోకి వచ్చిన ప్రతిదేయ పదాలు. ఇవి ధ్వని సూత్రానికి అపవాదాలు కావు.క్రిందు, క్రేవ మొదలయిన పదాలు తెలుగులో ఉన్నాయి. ప్రాచీన కాలంలో తెలుగులో పదాది సంయుక్త వర్ణాలు లేవు. కిట్ + ఇ + - తు - క్రింది; కెట్ + అవ్ అనే మూలద్రావిడ పదాలు తెలుగులో క్రమముగా క్రిందు, క్రేవలుగా మారాయి. మూ.ద్రా. కిట్ తెలుగులో చిట్టీ ఎందుకు మారలేదు. మూ.ద్రా. కెజ్ తెలుగులో 'చెజ్' గా ఎందుకు మారలేదు ? ఇవి ధ్వని సూత్రాలకు అపవాదం కాదా ? ఈ ప్రశ్నకు సమాధానం ఈ క్రింది విధంగా చెప్పవచ్చు.

Geoer తమిళ శిలాశాసనం (క్రీ.పూ. 300)లో 'చేరమాన్' అనే పదం కనిపిస్తోంది. ఈ పదం కేరళ పుత్ర సంబంధి 'కేరళ' పదం తమిళ భాషలో 'చేర'గామారింది. ద్రావిడ భాషలలో తాలవ్యీకరణం క్రీ.పూ. 300 నాటికే జరిగి ఉంటుంది. అందువల్లనే 'కేరళ' పదం తమిళంలో చేరగా మారింది. తాలవ్వీకరణం జరగటానికి పూర్వమే తెలుగులో కొన్ని పదాలలో వర్ణవ్యత్యయం జరిగి ఉంటుంది. తెలుగులో వర్ణవ్యత్యయం క్రీ.పూ. 300 సంవత్సరాలకు ముందే జరిగి ఉంటుంది. వర్ణ వ్యత్యయం తర్వాత తాలవ్వీకరణం తెలుగు, తమిళ ప్రాంతాలలో జరిగి ఉంటుంది. మొదటే తాలవ్వీకరణం జరిగినట్లు భావిస్తే కిత్ మొదలయిన ప్రాచీన తెలుగు పదాలలో తాల వ్యాకరణం జరగలేదని భావించవలసి వస్తుంది. ధ్వని సూత్రాలకు అపవాదాల్ని అంగీకరిచినట్లవుతుంది. ఇది సరి కాదు కదా. క్రిందు, క్రేవ మొదలయిన పదాలు తాలవ్యీకరణం జరగటానికి పూర్వమే వర్ణవ్యత్యయం కారణంగా (క్రీ.పూ. 300 సంవత్సరాలకు ముందే) ఏర్పడ్డాయని శాస్త్రీయంగా ఊహించవచ్చు.

A	B	C	D	E
క---> చ- ఆంధ్ర తమిళ వ్యూహకర్తల ప్రాంతం		300B.C	క - తర్వాత ఇ, ఈ, ఎ, ఏ, లలో ఏదైనా అచ్చు ఉండాలి.	

ఈ తాలవ్యీకరణానికి ఆపవాదాలుగా కన్పించేవి నిజానికి ఆపవాదాలు కావని, సూక్ష్మదృష్టితో పరిశీలిస్తే వీటికి కూడా కొన్ని

నియమాలు వున్నాయని తెలుస్తుంది.

సమీక్ష:- ధ్వని సూత్రాలు - మార్పులు - కారణాలు - ఆపవాదాలు - స్వరభేదాలను గూర్చి సమీక్షించారు.

ప్రశ్నలు

1. ధ్వని అంటే ఏమిటి? ధ్వనుల మార్పుకు గల కారణాలను రకాలను పేర్కొనండి. 2. ధ్వని సూత్రాలకు గల అపవాదాలను గూర్చి విశదీకరించండి.

ఆధారగ్రంథ పట్టిక

1. Bloomfield, Leonard. 1933 Language, New York

2.

Hockett, Charles F. 1958 A Course in Modern Linguistics New York, Macmillan

నాగార్జున విశ్వవిద్యాలం

Holt

3. చక్రధరరావు, లకంసాని 1968, భాషాశాస్త్ర వ్యాసములు, తెలుగుశాఖ ఆంధ్రాయూనివఇటీ, విశాఖపట్నం - 3

3.3

38. అర్థ పరిణామం

1. భాష (Language)

1. సకల జీవరాశిలోనూ మానవుడొక్కడే తన భావాల్ని వాగ్రూపంలో వ్యక్తం చేయగలడు. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాల్ని బహిర్గతం చేయడానికి ముఖావయనంతో చేసే అర్థ వంతమైన ధ్వనుల సముదాయం భాష, భాష (To Speak) అనే ధాతువు నుంచి వచ్చిన 'భాష' అనే పదానికి మాట్లాడబడేది అని అర్థం. 'భాష్యతే ఇతి భాషా భాషింపబడేది భాష. మనిషికి వున్న ఒక అద్భుతమైన శక్తి మాటలాడడం. మానవుని జంతువు నుంచి వేరు చేసి అతని మేధాశక్తిని పెంపొందించేది భాష. విశ్వసృష్టిలో మాటలాడ గలిగిన శక్తి వున్న ఏకైక ప్రాణి మానవుడు. మానవుడు పరిణామ జీవి.

2. భాషా పరిణామం (Change in Language) :

భాషలో రెండు ప్రధానాంగాలు వుంటాయి. ఒకటి శబ్దం. రెండు అర్థం. మనిషి పరిణామశీలి. అందువల్ల అతని ఆలోచనా రూపమైన భాష కూడా మారుతుంటుంది. కాబట్టి మార్పు అనేది భాషకు సహజ లక్షణం. కాలాన్ని బట్టి భాష మారుతుంది. ప్రపంచంలో ఏ భాష లోనయినా ఈ మార్పు తప్పకుండా ఒక క్రమానికి లేదా ఒక నియమానికి లోబడి వుంటుంది. దీన్నే 'భాషా పరిణామం' (Change in Language) అంటున్నారు.

భాషా సంబంధమైన రెండు అంశాల్లో మొదటిది శబ్దం. అర్థం మారకుండా శబ్దరూపం మారవచ్చు. రెండోది అర్థం. శబ్దం మారకుండా అర్థం మారవచ్చు. వీటినే భాషా శాస్త్రజ్ఞులు ఇలా పేర్కొన్నారు. 1. ధ్వని పరిణామం (Phonetic Change) 2. అర్థ విపరిణామం (Semantic Change).

1. ధ్వని పరిణామం (Phonetic Change) :

భాషకు బాహ్యరూపమైన శబ్ద స్వరూపంలోనూ, నిర్మాణంలోనూ జరిగే మార్పునే 'శబ్ద పరిణామం' లేక 'ధ్వని పరిణామం' అని అంటారు.

ఉదా|| : భక్తి - బత్తి,

ఇక్కడ శబ్దంలో రెండు మార్పులు జరిగాయి. ఒకటి మహాప్రాణం (Aspirated Stop) అల్పప్రాణం (Unaspirated Stop) గా మారింది. రెండు సంయుక్తం ద్విత్వంగా మారింది. (Assimilation).

. **అర్థ విపరిణామం (Semantic Change) :**

విపరిణామం అంటే మార్పు, భాషలో వర్ణాలూ, ధ్వనులూ, వాక్య నిర్మాణమూ, వ్యాసణ నిర్మాణమూ ఒకటేమిటి ప్రతీదీ మారినట్లుగానే అర్థాలు కూడా సూరుతుంటాయి. ఇలా ఆయా పదాలకు సంబంధించిన అర్థాల్లో కాలక్రమంలో కలిగిన మార్పులేచ్చె 'ఆర్థ పరిణామం' అని అంటారు. అర్థ బోధను వివరించేది "Semantics", ప్రతీ పదానికి కూడా చరిత్ర వుంది. (Every word has its own history.)

ఒక మాటకు ఒకే అర్థం వుంటుందని అనుకోవడం పొరపాటు. ఒక మాటకు ఒకే అర్థం వుండనవసరం లేదు. అలాగే ఒకే అర్థం వుండటం కూడా మంచిది కాదు. మీదు మిక్కిలి వీలుపడదు కూడా, కొత్తకొత్త భావాలు, ఆలోచనలు, అవసరాలు వచ్చినప్పుడు వున్న పదాలనే కొత్త సందర్భాల్లో వాడటం వల్ల వాటికి కొత్త అర్థాలు ఏర్పడటం ప్రతి భాషలోనూ సహజంగా జరుగుతుంటుంది.

ఉదా॥ : ప్రాచీన కాలంలో 'ఇల్లు' అంటే 'పూరిల్లు' అనే అర్థం వుంటుంది. ఆధునిక కాలంలో 'ఇల్లు' అంటే తాబాకు ఇల్లు కావచ్చు, పెంకుటిల్లు కావచ్చు, డాబా కావచ్చు, మేడ కావచ్చు, అపార్టుమెంటు (Apartmen) కావచ్చు. ఇలా శబ్దార్థంలో కలిగే పరిణామాన్ని 'అర్థ పరిణామం' అంటారు.

3. అర్థ విపరిణామం-నిర్వచనం :

1. ఆంగ్లం :

(i) "Innovations which change the Lexical meaning rather than the Grammatical function of a form, are classed as change of meaning or Semantic Change".

- Bloomfield

II. తెలుగు :

ఒ పదజాలానికి సంబంధించినట్టి అర్థంలో కలిగే మార్పును 'అర్థ పరిణామం ! (Semantic Change) అని అంటారు.

ఆచార్య జి.ఎన్. రెడ్డి భాష కాలక్రమాన మారే స్వభావం కలది కాబట్టి ఒక భాషలో కాలక్రమాన వర్ణాలు, వ్యాకరణ నిర్మాణమూ మారినట్టుగానే పదాల అర్థాలు కూడా మారతాయి. ఒక భాషలో పదాలలో కల అర్థాలలో వచ్చిన మార్పుని "అర్థ విపరిణామం* (Semantic Change) అని అంటారు.

. అర్థ విచారం ప్రాచ్య, పాశ్చాత్య విద్వాంసుల కృషి :

1. ప్రాచ్యులు :

శబ్దార్థానికి సంబంధించి భారతదేశంలో ఎంతో విపులమైన చర్చలు, విశేషమైన పరిశోధనలు జరిగాయి. ఇలాంటి కృషి చేసిన వారిని స్థూలంగా రెండు వర్గాలుగా విభజించవచ్చు.

5. ప్రచీన భాషా వేత్తల కృషి

ii. భారతీయ ఆలంకారికుల కృషి

i. ప్రచీన భాషావేత్తల కృషి :

భారతదేశంలో ప్రాచీనకాలంలో వైయాకరణులు, మీమాంసకులు, తార్కికులు, ఆలంకారికులు అర్థ విషయానికి సంబంధించి విశేషమైన చర్చలు జరిపారు.

పాణిని, యాస్కుడు, భర్తృహరి, పతంజలి మొదలైన ప్రాచీన భాషా పండితులు దానికి వుండే అర్థాన్ని గూర్చి విపులంగా చర్చించారు.

సంస్కృత భాషకు ప్రామాణికమైన వ్యాకరణం రాసినవాడు పాణిని. మాటల అర్థాలకు వ్యుత్పత్తుల్ని తీర్చిదిద్దింది యాస్కుని 'నిరుక్తం'. శబ్దమనేది ఒక అర్థాన్ని తెలియపరచడానికి పుట్టిన అంశం మాత్రమే కాని, కేవలం దాన్ని కొన్ని ధ్వనుల సమూహంగా విభజించి పరిశీలించడానికి, పరిశోధించడానికి అవకాశం లేదని చెప్పింది 'స్ఫోటవాదం'. ఇది భర్తృహరి 'వాక్యపదీయం' లోది. ధ్వని అనేది శబ్దానికి వుందని చెప్పింది పతంజలి 'మహాభాష్యం'. పై గ్రంథాలన్నీ పదానికి వుండే అర్థాన్ని గూర్చి తెలియచెప్పేవన్న విషయాన్ని మనం మరచిపోకూడదు.

ii. **భారతీయాలంకారికుల కృషి :**

ఆనందవర్ధనుడు, అభినవగుప్తుడు, మమ్మటుడు, విశ్వనాథుడు మొదలైన భారతీయాలంకారికులు అర్థ పరిణామాన్ని గూర్చి కృషి చేశారు. వీరు అర్థాల్ని మూడు విధాలుగా విభజించారు.

1. వాచ్యార్థం. 2. లక్ష్యార్థం. 3. వ్యంగ్యార్థం.

భారతీయాలంకారికులు శబ్దానికి అర్థబోధనానుకూల వ్యాపారాలు మూడు

వున్నాయని చెప్పారు.

1. అభిధ (Conceptual Meaning)

2. లక్షణ (Connotative Meaning)

3. వ్యంజన (Suggestive Meaning)

వీటిచేత క్రమంగా వాచ్య, లక్ష్య, వ్యంగ్యార్థాలు ద్యోతకమవుతాయనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు వీరు.

మన ఆలంకారికులు ముఖ్యార్థాన్ని అభిధ అనీ, గౌణ (అప్రధాన - Indirect) అర్థాన్ని ' లక్షణ' అనీ వ్యవహరిస్తారు. వ్యంజన (ధ్వని) అనేది అభిడ, లక్షణ ఈ రెండింటికి అంతర్వాహినిగా వుండి అర్థం స్ఫురింపజేస్తుంది

ఉదా|| 'ఆడది' అనే పదానికి 'మగవాడు కాని మనిషి' అనే అభిద్ధార్థమే కాక, దయకలది, ధైర్యం లేనిది, బలం లేనిది, లోకానుభవం లేనిది, అలంకార ప్రియత్వం కలది. మొదలైన అనేక లక్షణార్థాలున్నాయి.

శబ్దానికున్న శక్తుల్లో మూడోది వ్యంజనా శక్తి. ఇది బోధించే అర్థం వ్యంగ్యం, దీన్ని బోధించే శబ్దాన్ని వ్యంజకం అంటారు. అభిధాశక్తి ప్రకరణార్థం మాత్రమే బోధిస్తుంది. లక్షణశక్తి ప్రకృతార్థానికి అనుపపత్తి కలిగినప్పుడు వాచ్యార్థ సంబంధ మున్న వేరొక అర్థాన్ని బోధిస్తుంది. ప్రకరణికార్థాన్ని, అప్రాకరిణికార్థాన్ని కూడా బోధించే శక్తి వ్యంజన కుంది. అది బోధించే అర్థాంతరమే వ్యంగ్యం.

వ్యంగ్యార్థం ప్రకరణ, వక్త, బోడ్ధవ్య మొదలైన భేదాల్ని బట్టి అనేక రూపాలుగా వుంటుంది.

ఉదా|| 'ప్రద్దుకుంకింది..

దీనికి అభిధాశక్తిచేత ఒక్క 'సూర్యాస్తమ' యార్థమే అందరికీ గోచరిస్తుంది. ఇదేవాక్యం ఒక కూలివాడు మరో కూలివానితో అంటే 'పని ఆపేద్దాం' అని అర్థం. తల్లి, పిల్లవాడితో అంటే చీకటి పడుతుంది దూరంగా / బయట తిరగడానికి/ వెళ్ళవద్దు అని వ్యంగ్యార్థం. పశువుల కాపరి మరో పశువుల కాపరితో అంటే పశువుల్ని ఇంటికి త్వరగా తోలుకుపోదాం అని వ్యంగ్యార్థం. ఒక ప్రేయసి అనుకుంటే ఇంకా ప్రియుడు రాలేదని అని వ్యంగ్యార్థం. ఇలా అనేకార్థాలు వ్యంగ్య రూపంలో వ ఎక్కడ ప్రతీయమానాలౌతాయో అదేఇలా భారతీయులు అర్థపరిణామాల్ని గూర్చి కాకపోయినా, అర్థద్యోతకతను గూర్చి, దానిలోని భేదాల్ని గూర్చి విపులమైన చర్చలు చేశారు

. 2. పాశ్చాత్యులు :

అర్థాన్ని గూర్చి, అర్థ పరిణామాన్ని గూర్చి, అర్థ నిర్మాణాన్ని గూర్చి హాకెట్,

బ్లూమ్ఫిల్డ్, లీచ్, బ్రియల్ మొదలైన పాశ్చాత్యులు ఎంతగానో కృషి చేశారు. *

5. అర్థ పరిణామం పరిశోధన ఆచార్య జి.ఎన్. రెడ్డి

అర్థ పరిణామం అనే విషయం మీద ప్రముఖ భాషాశాస్త్రజ్ఞులు ఆచార్య జి.ఎన్. రెడ్డి గారు చేసిన కృషి పలువురి ప్రశంసల్ని పొందింది. వీరు "A Study of Telugu Semantics" అనే

అంశంపై పరిశోధన చేసి మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి 1964లో పిహెచ్.డి. డిగ్రీ పొందారు. ఇది గ్రంథ రూపంలో 1966లో వచ్చింది. తెలుగు భాషలో అర్థ పరిణామం మీద వచ్చిన మొట్టమొదటి పరిశోధన గ్రంథం ఇది. ఇంకా అర్థ పరిణామంపై ఆర్. రాజగోపాలరావు, టి. ఉషారాణి, కె. సూర్య నారాయణ, కందాళ కనకమహాలక్ష్మి మొదలైన వారు పరిశోధనలు చేశారు.

6. అర్థ పరిణామం - హేతువులు:

'అర్థ పరిణామం' అనేది మానవుని బుద్ధిబలంపై ఆధారపడి వుంటుంది. ప్రతి మనిషికి ఒక పుర్ర వుంటుంది. ఒక్కొక్క పుర్రెకు ఒక్కొక్క బుద్ధి వుంటుంది. అంటే ఒకే విషయంపై అందరి బుద్ధి ఒకేరకంగా వుండదన్నమాట. అందువల్ల అర్థ పరిణామం జరగడానికి ఇవి కారణాలని ఖచ్చితంగా చెప్పడానికి వీలుపడదు. ఒక భాషలో జరిగే ఆర్థ పరిణామ విధానాల్ని గుర్తించవచ్చు గాని, అర్థ పరిణామ హేతువుల్ని నిర్ణయించటం చాలా కష్టం. ఏది ఏమైనప్పటికీ అర్థ పరిణామం జరగడానికి ప్రధానమైన కొన్ని హేతువులున్నాయి. అవి ఇవి -

1. నాగరికతలో మార్పు రావడం వల్ల -

2. ప్రసిద్ధమైన చారిత్రక కారణాల వల్ల కొన్ని పదాలు ప్రసిద్ధిలోకి వచ్చి అర్థాంతరంలో వాడడం వల్ల -

3. ఆలంకారిక ప్రయోగాల వల్ల -

4. పరిసరాల్లో మార్పు రావటం వల్ల - 5. భావాభివ్యక్తిలో వినయం, గౌరవం ప్రకటించాలనే కోరిక వల్ల

5. లలితోక్తి తత్పరత వల్ల -

6.అర్థగోపనంలో వుండే ఇచ్ఛ వల్ల -

7. వ్యంగ్య, వ్యాజస్తుతుల పట్ల ఆసక్తి వల్ల భావావేశ ప్రదర్శనా ప్రయత్నం వల్ల -

8. భ్రాంతి, అజ్ఞానం, అమాయకత్వం వల్ల పదాల్ని ఉదాసీనంగా వాడటం వల్ల .

9. అస్పష్టార్థాలు గల పదాల్ని వుపయోగించటం వల్ల -

10. వ్యక్తి భేదాన్ని అనుసరించి అర్థభేదం కలగటం వల్ల .

11. కారుకార్యాలు, ఆధారభేయాలు అంగాంగులు అనే వాటి అర్థాలు తారుమారవటం..

12. ఒక భాషలోని భావాలు మరో భాషలోకి వెళ్ళడం వల్ల -

13. ధార్వాదులకు ధాతువులు చేరి విలక్షణ మైన అర్థాన్ని బోధించడం వల్ల - నీటిని వ్యాకర్తలు శబ్ద పల్లవాలు అన్నారు.

ఉదా|| తలపెట్టి, తలపోయు.

14. ఒక పదాన్ని అవ్యవహితంగా పునరుక్తి చేయటం వల్ల విశిష్టార్థం. సిద్ధించటం వల్ల

ఉదా|| వాడ వాడ, పొడి పొడి

15. పదాల కున్న సహజార్థాన్ని మరుగు పరచి విలక్షణమైన అర్థంలోప్రయోగించడంతోఏర్పడేపదబంధాలు, జాతీయాల వల్ల - ఉదా॥ టోపీవేయు, అందె వేసిన చేయి.

7. అర్థాల్లో మార్పులు వచ్చే పద్ధతులు :

ఒక మాటకు ఒకే కాలంలో వేరువేరు అర్థాలు వుంటాయి. అలాంటి పరిశీలనను 'ఏక కాలిక అర్థపరిణామం (Symeronics Semantics) అంటారు. అలా కాక, ఒక మాటకు వేరు వేరు కాలాల్లో పేరు పేరు అర్థాలు కూడా వుంటాయి. ఆ అర్థాలు పరిణామాన్ని 'అనేక కాలిక ఆర్థ పరిణామం' (Dia Chronics Semantics) అని అంటారు.

అర్థాల్లో మార్పులు వచ్చే పద్ధతులు అనేక విధాలు :

1. ప్రకరణాలు

2. నానార్థాలు

3. శ్లేషార్థాలు

4. నైఘంటికార్థాలు

5. వ్యాకరణార్థాలు

6. పలుకుబడులు

7.బహ్వర్థక పదాలు

8.సారూప్య పదాలు

9. పర్యాయ పదాలు

1. స్వచ్ఛ సర్యాయ పదాలు (Pure Synonyms)

. **ప్రకరణార్థాలు (Contextual Meanings) :**

ఒక పదానికి ఒకటి కంటే ఎక్కువ అర్థాలుండవచ్చు. అలాంటి చోట ప్రకరణాన్ని బట్టి ఒక అర్థాన్ని మాత్రమే సరియైన అర్థంగా గ్రహిస్తాం. దీన్నే ప్రకరణార్థం అని అంటారు. సందర్భాన్ని (Context) బట్టి పదానికి అర్థం చెప్పడం.

ఉదా||

'Bank' అనే ఆంగ్ల పదం ఉదా ll గా తీసుకుందాం.

Bank = ఆర్థిక లావాదేవీలు జరిగే వ్యాపార సంస్థ.

Bank = నదిగట్టు

Book Bank, Question Bank, Blood Bank.

మొదలైన చోట్ల 'నిల్వచేసేచోటు' లేదా 'నిల్వ' అనే అర్థం వస్తుంది.

మరో ఉదాహరణ :

ఒకే పదం అనేక పదాల్లో సమసించినప్పుడు ఆ పదం సందర్భాన్ని బట్టి విశేషార్థాన్ని కలుగుజేస్తుంది. 'మంచి' అనే పదం తీసుకుందాం..

మంచిది Yes

మంచివాడు Good fellow

మంచి మనసు Kind heart

మంచి వేళ Opportune time

మంచి నీళ్ళు Drinking Water

మంచి సరుకు quality goods

మంచి నూనె Gingel Oil

ఇక్కడ 'మంచి' అనే పదానికి గల ఈ విధమైన వ్యాప్తిని 'అర్థక్షేత్రం'(Semantic Field) అని అంటారు.

2. నానార్థాలు (Mult Meanings) :

సామాన్యంగా ఒక మాటకి ఒకే అర్థం వుంటుంది. అయితే సందర్భాన్ని బట్టి వాడేకొద్దీ, ఉద్దేశ్యం బట్టి ఒక మాటకు చాలా అర్థాలు వుంటాయి.

ఒక పదానికి వేరువేరు అర్థాలుండటాన్ని నానార్థాలు అంటారు.

'హరి' అనే శబ్దానికి అనేకార్థాలున్నాయి.

ఉదా: విష్ణువు, ఇంద్రుడు, చంద్రుడు, సూర్యుడు, యముడు, సింహం, గుర్రం, కోతి, పాము, కప్ప, చిలుక, గాలి, కిరణం, పచ్చనిది, బంగారు రంగు

'శ్రీ' అనే శబ్దానికి అనేకార్థాలున్నాయి..

ఉదాః లక్ష్మి, సిరి, సంపద, ఐశ్వర్యం, శోభ, వృద్ధి, బుద్ధి, అలంకరణం, కీర్తి,

సరస్వతి - ఒక రాగం మొనవి.

11. 'స్త్రీ' అనే శబ్దానికి అనేక అర్థాలున్నాయి.

ఉదా: అబల, నారి, వనిత, మహిళ, సీమంతిని, అంగన, కామిని, కాంతి, మానిని, లలన, రమణి, మగువ, సుదతి, పడతి, నాతి, ఇంతి, నవల, అతివ, కొమ్మ, వెండి, ఆలు, మొదలైన వాటికి / ఆడది / అని అర్థం.

3. శ్లేషార్థాలు (Double Meanings) :

పదానికి లేదా పదబంధానికి వున్న వేరువేరు అర్థాలతో చేసే చమత్కారాన్ని 'శ్లేష'

అని అంటారు.

ఉదా:: సుకవులకు సరసుల పట్ల ఆదరమధికం. సుకవులు - మంచి కవులు మంచినీటి పక్షులు అని అర్థం. సరసులు అంటే మంచి హృదయం కలవారు అని, చెరువులు అని అర్థం. మరో ఉదాః

'అయ్యారే - చెలువెక్కడ'. (చెలువు ఎక్కడ; చెలువ ఎక్కడ) అనే

విరుపులో చెలువు, చెలువ అనే శబ్దాలకు వరుసగా అందం, స్త్రీ అనే అర్థాలున్నాయి. 4. వైఘంటికార్థాలు (Lexical Meanings) :

నామవాచకాలు, క్రియలు, విశేషణాలు మొదలైన వ్యాకరణానికి సంబంధించిన పదాలకి వున్న అర్థాలు నిఘంటువుల్లో సూచించబడతాయి. ఇలాంటి అర్థాన్ని నైఘంటికార్థాలు అంటారు.

1. కలం :

విశ్లేష్యం /నామవాచకం/

1. లేఖిని, వ్రాతకుపయోగించే సాధనం.

2. బాణ విశేషం.

హిందీ, ఉర్దూ, పారశీకం - కలమ్

ఉర్దూ, కలమ్,

ii. కోరు : 1. వాంఛించు, కామించు, నరించు

2. ప్రతీక్షించు, నిరీక్షించు, ఎదురుచూరు.

5. వ్యాకరణార్థాలు (Grammatical Meanings) :

వైఘంటికార్థం కన్నా భిన్నమైంది వ్యాకరణార్థం. నైఘంటికార్థాన్ని ఆధారంగా చేసుకుని వ్యాకరణాంశాల సహాయంతో చెప్పే అర్థమే వ్యాకరణార్థం.

ఉదా॥

ఆయన భార్య కొత్త కుర్చీలు కొంది. ఆయన కొత్త భార్య కుర్చీలు కొంది.

ఇక్కడ మొదటి వాక్యంలో 'కొత్త' అనేది 'కుర్చీలు'కి విశేషణంగా వుంది. రెండో వాక్యంలో 'కొత్త' అనేది భార్య కి విశేషణంగా వుంది. ఇలాంటి విశేషణ, విశేష్య సంబంధం అనేది వ్యాకరణార్థంలో ఒక రకం.

మరో ఉదా॥

సీత కలంతో పరీక్ష రాసింది.

ఇక్కడ కరణార్థకం. (Instrumental Meaning)

సీత జ్వరంతో పరీక్ష రాసింది.

ఇక్కడ 'తో'కి సహార్థకం (Sociative Meaning)

వ్యాకరణార్థంలో మూడు రకాలున్నాయి. అవి ఇవి –

1. ప్రత్యేక ప్రయోగ యోగ్యత లేని అవ్యయాలు / ఏ / వాడే /, ఓ / వాడో, ఏడో / మొ॥ ప్రత్యయాలు. / బహువచన ప్రత్యయం, విభక్తి ప్రత్యయం, కాలప్రత్యయం మొ॥ / వంటి వాటికున్న అర్థం.

2. వాక్యంలో పదబంధాలకి వున్న కర్త, కర్మ, విశేషణం మొదలైన వాటి అర్థాలు.

3.నిశ్చయకం. విధి, ప్రశ్న మొదలైన వాక్య భేదాలకు వున్న అర్థాలు.

ఒక వాక్యంలో అంగాలుగా వున్న పదాల అర్థాలు నైఘంటిక వ్యాకరణార్థాలు

కలియటం వల్ల ఆ వాక్యార్థం స్ఫురిస్తుంది. 6. పలుకుబడులు (Idiomatic Expressions)

పదబంధాల్లో పదాలు ఇచ్చే సామాన్య అర్థానికీ శ్రోత ఆపదబంధాన్ని విన్నప్పుడు గ్రహించే సామూహికార్థానికీ (Total Expression) ఏ మాత్రమూ సంబంధం వుండదు. అంటే పదబంధాల్లో ప్రయోగించేటప్పుడు పదాల అర్థాలు మారతాయి.

ఉదా||

పొయ్యిలో పిల్లి లేవలేదు వంట చేయలేదు.

తీవ్రమైన వైరం వాళ్ళిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మంటుంది.

ఉప్పు, కారం తినని మనిషి పరమాసదువు

ఇక్కడ ఏ ఒక్క పదానికో వున్న అర్థ విశేషాన్ని కాక, మొత్తం వాక్యాన్నంతా లెక్కలోకి తీసుకోవలసి వుంటుంది. అప్పుడే ఆ వాక్యానికి సరైన అర్థం వస్తుంది.

7. బహ్వర్థక పదాలు (Polynyms) :

కొన్ని పదాలకు తమకు సహజంగా వున్న అర్థమే కాక, ఆ అర్థాన్ని అనుసరించి అనేక ఛాయార్థాలు పుడతాయి. ఇలాంటి పదాల్ని 'బహ్వర్థక పదాలు' అని అంటారు. వీన్నే అనేకార్థక పదాలు అని కూడా అంటారు.

ఉదా||

i.నాటకం:

'నాటకం' అనే పదానికి అసలు సిసలైన అర్థం ప్రదర్శనకు యోగ్యమైన ప్రక్రియ

అని, 'నాటకం' అనే పదం నుంచి అనేక ఛాయార్థాలు పుట్టుకొచ్చాయి. వంచన, మోసం, దగా, నిజాన్ని మభ్యపెట్టడం, తగవు పెట్టు, ఇద్దరిమధ్య ద్వేషం కలిగించు, నటించు, నృత్యం కపటోపాయం మొ||నవి.

ii. కమ్మ :

పత్రిక, జాబు, మట్టి, కాడ, తాటి ఆకు, తాటాకు మీద రాసిన లేఖ, ఏలేఖఅయినా, తాటాకుతో చేసిన కర్ణాభరణం, ఏ లోహంతో చేసిందయినా మొ||నవి.

8. సారూప్య పదాలు (Homonyms) :

కొన్ని పదాలు రూపంలో ఉచ్చారణలోను సమానంగా వున్నప్పటికీ వాటి అర్థాలు భిన్నంగా వుంటాయి. వీటినే సమరూప పదాలు అని కూడా అంటారు.

ఉదా॥ :

నాడు దినం దేశం - ప్రదేశం

పన్ను పన్ను నోటిపన్ను - ఇంటిపన్ను - ఆస్తి పన్ను

పాడి క్షీరం ధర్మం - న్యాయం

కాచు వేడిచేయు - రక్షించు

నీరు నీలు - జలం - నశించు

ఇవేకాక ఇతర భాషల నుంచి తెలుగులోకి వచ్చిన సారూప్య పదాలు కూడా వున్నాయి.

వీటికి మూలం కంటే భిన్నమైన వ్యుత్పత్తి ఏర్పడుతుంది. వీటిని స్థూలంగా మూడు విధాలుగా విభజించవచ్చు.

1. సంస్కృతాంధ్ర సారూప్య శబ్ద ఆర్థభేదాలు

ii. ఆంగ్లాంధ్ర సారూప్య శబ్ద అర్థభేదాలు

అరబిక్ ఆంధ్రసారూప్య శబ్ద అర్థభేదాలు

1. సంస్కృతాంధ్ర సారూప్య శబ్ద అర్థభేదాలు :

ఉదా :

సంస్కృతం తెలుగు

కల/కళ, ఆర్ట్ కల/స్వప్నం

చారు (అందం) చారు (రసం)

నామం (పేరు) నామం (బొట్టు)

ii. ఆంగ్ల, తెలుగు సారూప్య శబ్ద అర్థభేదాలు :

ఉదా : ఆంగ్లం తెలుగు

లేడి (Lady) లేడి / ఆడజింక / జంతువు

కారు (car) పంటకాలం / ఋతువు

pump పంపు / పంపడం / ఆజ్ఞ

il. అరబిక్ ఆంధ్ర సారూప్య శబ్ద అర్థభేదాలు :

అరబిక్ తెలుగు

కలం / లేఖిని / కలం | కాలమానం /

9. పర్యాయ పదాలు (Synonyms) :

ఒకే పదానికి అనేక అర్థాలున్నప్పే ఒకే అర్థంలో పెక్కు మాటలు వాడుకలో వుంటాయి. ఒక భావాన్ని చెప్పడానికి సామాన్యంగా ఒకమాట వాడుతుంటాం కాని ఎల్లవేళలా, అన్ని సందర్భాల్లోనూ అందరూ ఒకే భావానికి ఒకే మాటని వాడరు. అంటే వేర్వేరు వ్యక్తులు వేర్వేరు పదాల్ని వాడడం లోకంలో మనం చూస్తూ వుంటాం. ఇలా ఒకే అర్థం గల రకరకాల పదాల్ని పర్యాయపదాలు అంటారు. శబ్దాకృతి భిన్నంగా వున్నప్పటికీ అర్థం మాత్రం సమానంగా వున్న పదాల్ని సమానార్థకాలు అంటారు. ఇవి రెండు విధాలు.

. స్వచ్ఛ పర్యాయ పదాలు (Pure Synonyms)

ii. పర్యాయ పదతుల్యాలు (Quasi Synonyms)

1. స్వచ్ఛ పర్యాయపదాలు (Pure Synonyms) :

వీటిని ఒకదాని స్థానంలో వేరొకదాన్ని వుపయోగించవచ్చు. ఒక భాషలోని మాండలిక భేదాల్ని బట్టి ఇలాంటివి గుర్తించవచ్చు.

ఉదా||

చెక్కలు - వక్కలు పప్పు బేడలు

నాగలి - మడక వంద నూరు

కపిల - మోట గేదె - ఎనుం - బట్టి

- గుంట సాగు - సేద్యం - వ్యవసాయం

ii. పర్యాయ పద్ధతుల్యాలు (Quasi Synonyms) :

కొన్ని పదాల్ని వాడడానికి ఇష్టంలేకపోవడం వల్ల కానీ, ఇతరేతర కారణాల వల్ల కానీ వాటికి పర్యాయపదాలు వాడటం,

చూచ దర్శించు

బువ్వ / కూడు భోజనం

రాత్రిళ్లు ' ఉప్పు' అనే పదాల్ని వుపయోగించడం అశుభసూచకంగా చాలా నుంది. భావిస్తారు. అలా భావించడం వల్ల ఆ సమయంలో 'ఉప్పు' అనే పదాన్ని పలుకక 'ఉప్పు' అనే అర్థం

వచ్చేటటువంటి మరో పదాన్ని ప్రయోగిస్తారు. రాత్రిళ్లు 'ఉప్పు' అనరాదని రుచి అనో, లవణమునో, బుట్టలోనిదనో అంటారు. ఇలాంటివే పర్యాయ పదతుల్యాలవుతాయి.

8. అర్థ పరిణామం రకాలు :

ఒక పదానికి ప్రాచీన కాలంలో ఒక అర్థం వుండగా అనంతర కాలంలో ఆ అర్థంలో మార్పు రావచ్చు. అలా వచ్చే ఈ మార్పుల్ని కొన్ని రకాలుగా భాషా శాస్త్రజ్ఞులు వర్గీకరించారు.

1897లో ఫ్రెంచి భాషావేత్త మైఖేడ్ బ్రెయిల్ (Michael Breal) అనే అతడు "La Semantique" అనే గ్రంథాన్ని ప్రచురించాడు. అర్థ విజ్ఞానానికి సంబంధించిన మొట్టమొదటి గ్రంథం ఇది. ఇతడు భాషలో జరిగే అర్థ పరిణామాల్ని కొన్ని భాగాలుగా విభజించాడు. బ్రెయల్ చెప్పిన ఆర్థ పరిణాము రీతుల్ని ఆధారంగా తీసుకొని తెలుగుభాషలో జరిగిన అర్థ పరిణామాల్ని భాషావేత్తలు స్థూలంగా ఇలా వర్గీకరించారు. అవి ఇవి:

1. అర్థ వ్యాకోచం

2.అర్థ సంకోచం

3.అర్థ సౌమ్యత

లేదా

అర్థ గౌరవం

లేదా

4.అర్థ గ్రామ్యత

5.సభోక్తి

6.మృదుక్తి

7.లక్ష్యార్థాలు

8.కేవలం సంకెరటాలు

9.వాస్తు పరిమాణం

10.అలంకారిక ప్రయోగం

11.లోక విరక్తి

1.అర్థవ్యాకోచం,

అర్థం, వ్యాకోచం అవడమే అర్థవ్యాకోచం. అంటే మొదట పరిమితార్థాన్ని బోధించేటటువంటి ఒక పదం కాలక్రమంలో విస్తృతార్థాన్ని బోధించేటట్లయితే అది

అర్థవ్యాకోచం,

'అర్థ వ్యాకోచాన్ని ఆంగ్లంలో "Semantic Extension" అనీ "Extension of meaning" "Expansion of meaning "Widening of meaning'Generalisation of meaning' అని అంటారు.

1. చెంబు

2. నూనె

3. గుమ్మ

4. ధర్మరాజు

5. భీముడు

6. నారదుడు

7. మహారాజు

8. రాక్షసుడు

9. . అష్టకష్టాలు

1o. అశ్వాలు

11 తైలం,

చెంబు :మూలద్రావిడ ధాతువు కెమ్. 'చెంబు' అనే పదానికి 'ఎరుపు' అనే అర్థం వుంది. ఎర్రని వస్తువుతో రాగి లోహంతో. చేసిన చిన్న పాత్ర, రాగి పాత్రకి వాచకమైన ఈ పదం. కాలక్రమేణా ఏ లోహంతో చేసిన పాత్రను తెలియజేయడానికైనా వాడబడుతోంది.

ఉదా :

ఇత్తడి చెంబు, కంచు చెంబు ప్లాస్టిక్ చెంబు

వెండి చెంబు, స్టీల్చెంబు

నువ్వుల నూనెకు మాత్రమే వాచకమైన 'నూనె' శబ్దం నేడు

సామాన్యవాచిగా వాడబడుతుంది.

ఉదా|| : వేరుశనగ నూనె, కిరస నూనె, కొబ్బరి నూనె, విప్పనూనె, వేపనూనె

కమ్మ

''కమ్మ' శబ్దం తాటికమ్మతో చేసిన ఆభరణ విశేషంగానేమొట్టమొదట వ్యవహరించబడింది. చెవులకు ధరించే ఆభరణం అని అర్థం.

ఉదా|| : వజ్రపు కమ్మలు, ముత్యాలకమ్మలు.

ధర్మరాజు

"ధర్మరాజు" అనే పదం వ్యక్తి వాచకం. కాని నేడు ఈ పదం 'మంచివాడు' అనే అర్థంలో వ్యవహారంలో వుంది. ఇది సామాన్య వాచి అయింది.

'భీముడు'

అనే పదం వ్యక్తి వాచకం. నేడు ఇది 'బలవంతుడు'అనే అర్థంలో ప్రయోగించబడుతుంది. ఇదీ సామాన్యవాచిఅయింది.

'నారదుడు'

అనే పదం వ్యక్తి వాచకం. నేడు ఈ పదానికితగవులు పెట్టేవాడనీ, తంటాలు పెట్టేవాడని, చాడీలు

చెప్పేవాడని అర్థం. ఇది సామాన్యవాచి అయింది.

'మహారాజు'

అంటే రాజులకు రాజు అని అర్థం. అంటేరారాజు అన్నమాట. నేడు వ్యవహారంలో 'ధనవంతుడు' అనీ

గొప్పవాడు అనీ, స్థితిపరుడు అనీ అర్థ విస్తృతి పొందింది.మారాజు / మహారాజు (రాజు) శ్రీ' అని ఉత్తరాల్లో సంభోదించడం మనకు తెలిసిందే...

రాక్షసుడు

'రాక్షసుడు' అనే పదం జాతి వాచక శబ్దం. నేడు ఈ పదం క్రూరకర్ముడనే అర్థంలో వ్యవహారంలో వుంది. మంచి పట్టుదల గలవాడు అనే అర్థంలో కూడా ఈ పదం వాడబడుతుంది.

. అవధాని

'అవధాని' అంటే అవధానం చేసే వ్యక్తి అని అర్థం. నేడు ఈ పదం వ్యక్తుల పేర్లలో కులసూచికార్థ విస్తృతిని పొందింది

. ఉదా॥ : దివాకర్ల వేంకటావధాని ఇలాంటివే సోమయాజి : గంటిజోగి సోమయాజి, జె.వి. సోమయాజులు. 'గంగ' అంటే భాగీరథి అని అర్థం. కానీ ఇది నేడు సామాన్య జలవాదకమైంది

అష్టకష్టాలు "

అష్టకష్టాలు' అంటే 8 రకాలైన కష్టాలు అని అర్థం. 5. శత్రుస్నేహం

1. దేశాంతర గమనం
2. భార్యావియోగం
3. ఆపత్కాల బంధు దర్శనం
4. పరాన్న ప్రతీక్షణం
5. అప్రతిష్ఠ
6 ఉచ్ఛిష్ట భోజనం

దారిద్ర్యం

నేడు వ్యవహారంలో అష్టకష్టాలన్నప్పుడు ఎక్కువ కష్టాలని, సంఖ్యా పరిమితి లేనికష్టాలని సామాన్యమైన అర్థం.

. అసైశ్వర్యాలు : 'అసైశ్వర్యాలు' అంటే 8 రకాలైన ఐశ్వర్యాలు అనిఅర్థం.

1. దాసి
2. ధనం
3. భృత్యువు
4 ధాన్యం
5 వస్త్రం
6 బంధువు

7. సుతుడు

8. వాహనం

ఈ ఎనిమిది ఐశ్వర్యాలకే కాక, ఏవదాన్ని వాడుతున్నాం.ఐశ్వర్యానికైనా మనం

తైలం :

'తైలం' అనే పదానికి 'తిలల (నువ్వుల) నుంచి తీయబడింది! అని అర్థం. కేవలం నువ్వుల నూనెకు మాత్రమే ఇది వాచకం కావాలి.కానీ నేడు తైలం విశాలమైన వ్యవహారంతో. తైలం అంటే 'లంచం' అనే అర్థం కూడా హారంలో పురు మందార తైలం, భృంగరాజు తైలం మొదలైన విధంగా సామాన్యార్థంలో వాడుతున్నాం.

. గ్లాసు : గాజుతో చేసింది మొదట గ్లాసు. నేడు ఏ లోపాలతో గ్లాసు గానే పిలుస్తున్నారు.

II. అర్థ సంకోచం :

అర్థం, , సంకోచం చెందడమే అర్థసంకోచం. అంటే విశాలమైన అర్థాన్ని బోధించే ఒక పదం కుంచితార్థాన్ని లేక తక్కువ అర్థాన్ని బోధిస్తే అది అర్థ సంకోచం.

'అర్థ సంకోచా'న్ని ఆంగ్లంలో "Semantic Narrowing" అనీ, "Rection of meaning" అనీ "Reduction of meaning" అనీ, "Specialisation of meaning" అనిఅంటారు.

ఉదా :

1. చీర

2 ఆరాధ్యుడు

3సంభావన

4 శ్రాద్ధం

5 కోక

6 సాంవత్సరీకం

7 నెయ్యి

8. మధుపర్కాలు

9. పెద్ద

10. సాహెబు

11 వస్తాడు

12. వ్యవసాయం

13 వాడీ

14 సందూక

15. ఉద్యోగం

16. మృగం

17. పత్రం

18. తద్దినం

చీర :

ఆ ఋషి పుత్రుడు గట్టిన

చీరలు మృదులములు

హారులు నాతని మృదు క

భారంబున నొక్క కనక పట్టము వ్రేలున్ (భార. ఆరణ్య. 3-104)

అని నన్నయ చీర శబ్దాన్ని వస్త్ర సామాన్యవాదిగా ప్రయోగించాడు. నేడు స్త్రీ విశేషంగా మాత్రమే అర్థం. అర్థ సంకోచానికి ఇది ఒక మంచి ఉదాహరణ.

* 'విరాజతనయుండు... తల చీర యల వరించి కొని... " * 'చీర్ల లేని నగని చెలువ తావీక్షించి... '

[మొదలైన ప్రయోగాల్లో వీర స్త్రీ పురుష సామాన్య వృత్తింగా ప్రయోగించబడింది. ప్రాచీన కాలంలో ఈ పదం స్త్రీ పురుషులెవరు ధరించిన వస్త్రాన్నైనా సూచించేది. నేటి వ్యవహారంలో చీర అంటే స్త్రీలు ధరించే వస్త్రమని అర్థం వచ్చింది. ఇక్కడ అర్థం సంకోచం చెందింది.

కోక :

* కుల్లాయుంచితి కోక చుట్టితి మెయిం గూర్వాసనముందొడ్డితిన్ వెల్లుల్లింది అప్పిమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపఁగాఁ జంబలి ద్రావితిన్ రుచులు దోసంబంచుఁ బోనాడితిన్ దల్లీ! కన్నడ రాజ్యలక్ష్మీ! దయలేదా ? నేను శ్రీనాథుఁడన్'(శ్రీనాథుని చాటువు)స్త్రీలు మాత్రం కట్టుకొనే వస్త్రు విశేషానికే "?? అని నేటి వ్యవహారం. అన్ని విధాలా చీరవంటిదే కోక, చీర శబ్దం సంస్కృతం కాగా 'కోకు తెలుగు మాట. రెండింటిలోనూ అర్థ సంకోచమే.

నా కొడుకును నా కోడలు ....

కోక లెరుంగన్ పారిన

మొదలైన ప్రయోగాలు ప్రాచీన కాలంలో స్త్రీ పురుషులు ఇద్దరూ ధరించే వస్త్ర సామాన్యవాచి, నేడు కోక అంటే స్త్రీలు ధరించే వస్త్రం అని అర్థం పరిమితమైంది.

. మధుపర్కాలు :

పూర్వం 'మధుపర్కాలు' అంటే 'తియ్యని పానీయాలు' అని నేడు వ్యవహారంలో ఈ పదానికి 'తెల్లని వస్త్రాలు' అని అర్థం వచ్చింది.

వస్తారు : (పర్షియ - ఉస్తాద్)

'ఉపాధ్యాయుడు' అని ఈ పదానికి అర్థం. కొంతకాలం తర్వాత ఈ పదానికి కుస్తీలు పట్టే విద్యను నేర్పే ఉపాధ్యాయుడని అర్థం వచ్చింది. కాలక్రమేణా కుస్తీలు పట్టువాడు. లేక మల్లుడనే అర్థపరిణామం జరిగింది.

ఉద్యోగం :

'ఉద్యోగం' అంటే ఒకప్పుడు ప్రయత్నం అనే అర్థం వుంది. ఉదా॥ పాండవోద్యోగం, కాని నేడు ఉద్యోగం పదాన్ని ఆంగ్లంలోని జాబ్ కి సమానార్థకంగా వాడుతున్నాం.

పత్రం :

'పత్రం' అంటే ఆకు, పర్ణం అని అర్థం. అర్థసంకోచం కలిగి తాటియాకు, కాగితం, అనే అర్థాలు కూడా దీనికి ఏర్పడ్డాయి. నేటి వ్యవహారంలో 'ఋణపత్రం' అనే అర్థం కూడా వచ్చింది.

ఆరాధ్యుడు :

'పూజనీయుడని ఈ పదానికి అర్థం. ' కానీ శైవుల్లో ఒక తెగును మాత్రమే సూచించే పదంగా తెలుగులో దీనికి పరిమితార్థం ఏర్పడింది.

సంభావన :

'పూర్వం 'సంభావన' అంటే గౌరవించటం. నేడు 'దక్షిణ' అనే అర్థం లో ప్రయుక్తమౌతోంది.

పెద్ద :

నన్నయ ప్రయోగాల్లో ' పెద్ద' అనే పదానికి అనేక అర్థచ్ఛాయలున్నాయి. నేడు ఈ

పదం 'జ్యేష్ఠ' అనే అర్థంలో వాడబడుతుంది.

.వ్యవసాయం :

'వ్యవసాయం' అనే పదానికి 'పని' అని అర్థం. నేడు ఈ పదం పాలంలో చేసే పనికి మాత్రమే పరిమితమైంది.

మృగం :

ఇది జంతు సామాన్య వాచకమైంది. /వేటాడబడేది/ మృగం అంటే 'జింకా' అనే అర్థం.

తద్దినం

తద్దినం /తత్ + దినం/ అంటే ఆరోజు ఆ దినం అనే అర్థం. (Death Anniversary) నేడు అశుభకర్మ అనే అర్థంలో ఈ పదం జన వ్యవహారంలో చోటుచేసుకుంది.

. **శ్రాద్ధం :**

శ్రద్ధతో చేసే దానిని 'శ్రాద్ధం' అని అంటారు. కాని నేడు ఈ శబ్దం అర్థసంకోచం. పొందింది. సాంవత్సరీకానికి తర్వాత జరిగే తద్దినాన్ని ' శ్రాద్ధం' అని అంటున్నారు నేడు.

సాంవత్సరీకం :

సాంవత్సరిక పదానికి సంవత్సరానికి చెందిందని అర్థం కాగా వ్యక్తి చనిపోయిన సంవత్సరకాలానికి జరిగే అశుభకర్మ అనే అర్థంలో వాడబడుతుంది.

నెయ్యి : నూనె సామాన్య వాచి, నేడు ఈ పదం కేవలం ఘృతవాచకం. అనగా పిండినసారం (Juice) అని అర్థం

సాహెబు :

ఈ పదానికి చెలికాడు, సహచరుడని అర్థం. నేటి వ్యవహారంలో 'సాహెబు 'అంటే మహమ్మదీయుడని అర్థం.

చాడీ :

మరాఠీ పదమైన 'చాడీ' కి 'నింద' అనే అర్థం వుండగా, తెలుగులోకి ఆదానపదం(Loan Word) గా గ్రహించబడే ఈ పదానికి 'కొండెం' అనే అర్థం మాత్రమే స్థిరపడింది.

Sodor:

సందుకా అనే పదం 'సందూక్' అనే ఉర్దూ పదం నుంచి వచ్చింది. ఈ పదానికిపెళ్ళె అని అర్థం. ఈ పదానికి రత్న పేటిక అని అర్థం.

III. అర్థ సౌమ్యత :

ప్రచీన కాలంలో నిందార్థంలో వాడబడిన పదాలూ, సామాన్య అర్థంలో వాడబడిన పదాలు కొన్ని నేడు గౌరవార్థాన్ని సంతరించుకున్నాయి. ఇలా మారడాన్ని 'అర్థ సౌమ్యతలేక 'అర్థోత్కర్ష' అంటారు. ''ఈ 'అర్థసౌమ్యత' ను ఆంగ్లంలో "Evaluation of Meaning" అనీ, "AmeliorativeExtension" అని అంటారు.

ఉదా|| :

1. సభికులు

2. ముహూర్తం

3. మర్యాద

4. వైతాళికుడు

5. అదృష్టం

6. అంతస్తు

మొ||నవి.

1. సభికులు :

పూర్వం 'సభికులు' అనే పదానికి జూదం ఆడేవారు జూదగాండ్రు అని అర్థం. నేడు 'సభికులు' అనే పదానికి వేరే అర్థాలున్నాయి. సభలోని వారని ఒక అర్థం. రాజుగారి కొలువులోని వారు అని మరో అర్థం కూడా వుంది.

2. **ముహూర్తం :**

'ముహూర్తం' అంటే నిమిషకాలం. తక్కువ కాలం, అల్పకాలం, స్వల్ప కాలం. అని అర్థం. అమరంలో 12 క్షణాల కాలం 'ముహూర్తం' అని వుంది. నేడు శుభకార్యాలకు నిర్ణీతమైన పవిత్రమైన కాలం అనే అర్థం ఏర్పడి ఈ పదానికి అర్థగౌరవం కలిగింది.

3. మర్యాద

"మర్యాద' అనే పదానికి 'హద్దు' అనే అర్థముంది. నేడు 'మర్యాద' అనే పదానికి'గౌరవం' అనే అర్థం వచ్చింది.

4. వైతాళికుడు :

ప్రచీన కాలంలో రాజుల్ని మేలుకొలిపే వారిన వైతాళికులు అనేవారు. నేడు వైతాళిక పదం ప్రజల్ని అజ్ఞానం నుంచి, అమాయకత్వం నుంచి, సనాతన మూఢాచార సంప్రదాయాల నుంచి, మేలుకొలిపి, హిరబోధల ద్వారా జాగృతి చేసినవాడనే అర్థంలో వాడబడుతోంది.

ఉదా॥ వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, శ్రీశ్రీn మొవారు నైతాళికులు.

5. అచ్చష్టం!

దీనికి చూడబడనిది, ఎరుగబడనిది, కర్మజన్యములై సుఖదుఃఖ హేతువులగు ధర్మాధర్మాలు అనే అర్థాలు సంస్కృతంలో వున్నాయి. తెలుగు భాషలో భాగ్యం, మేలు, అనే వున్నాతార్థాలు వచ్చాయి. ఉదా|| వాడు అదృష్టజాతకుడు.

6. అంతస్తు:

దీనికి రహస్యం, మరుగుచోటు, మేడపైభాగం అని అర్థం. అయితే 'అంతస్తు'.అనే పదానికి తెలుగుభాషలో మేడపైభాగం అనే అర్థంతో పాటు గౌరవం, పరువు, హోదా అనే అర్థాలు కూడా వ్యవహారంలో చోటు చేసుకున్నాయి. ఉదా: వాళ్ళు మన అంతస్తును

తగినవారు కాదు. IV. అర్థ గ్రామ్యత :

జన వ్యవహారంలో వున్న మౌలిక అర్థానికి నష్టం కలిగి, /బాధ కలిగి/ పరిహాసార్థంలో కానీ, నిందార్థంలోకానీ, విరూర్థంలో కానీ పదం వాడితే దాన్ని 'అర్థ గ్రామ్యత' అని అంటారు..

పాతకాలంలోని అర్థం కన్నా తర్వాత కాలంలో అర్థం నీచమైందీ, చెడు అయిందీ

అయితే దాన్ని 'అర్థాపకర్ష' అంటారు. 'అర్థ గ్రామ్యత' కి ఆంగ్లంలో "Degradation of meaning" అనీ "Pejorative. extension" అని అంటారు.

ఉదా॥

. దేవదాసి

కర్మ

ఛాందసుడు

వ్యంగ్యం

కళావంతులు

కైంకర్యం

ముంద

గ్రహచారం

పజ్యం

కంపు

సన్యాసి

స్వాహా

అసహ్య

నిండుకొన్నవి.

శనిగ్రహం

. సాని

. విధన

. కర్మ అనే పదానికి కార్యం, పని అని అర్థం. నేడు ఈ పదం

పితృకర్మకు రూఢి అయింది.

ఛాందసుడు

ఈ పదానికి 'వేదవేత్త' అని అర్థం. నేడు లోకజ్ఞానం లేనివాడనే నిందార్థం ఏర్పడింది.

వ్యంగ్యం:

భిన్నమైన అర్థవిశేషాన్ని తెలిపేది వ్యంగ్యం. నేడు వ్యంగ్యం అనేది వేళాకోళం, ఎత్తిపొడుపు అనే చెడు అర్థాల్లో

. కంపు

పూర్వకాలంలో 'కంపు' పదానికి ' సుగంధం / సువాసన అనే అర్థముంది. నేడు ఈ శబ్దానికి 'దుర్గంధం' / దుర్వాసన / అనే

. సన్యాసి

అర్థం వచ్చింది. : 'సన్యాసి' అంటే రంగు, రుచి, వాసన లేకుండా ఇహలోక సంబంధ బాంధవ్యాల్ని విడిచిపెట్టిన మోక్షగామి అని అర్థం. నేడు ఎందుకు పనికిరానివాడు, ఎందుకు కొరగానివాడు అనే అర్థంలో 'సన్యాసి' అనే పదాన్ని వాడుతున్నారు.

స్వాహా

యజ్ఞ సమయంలో అగ్నికి ఆజ్యాన్ని సమర్పిస్తూ మంత్రోచ్చారణ సమయంలో పలికే మాట ఇది. అయితే నేడు దిగమింగు, దొంగలించు, చోటుచేసుకున్నాయి. అపహరించు' అనే నినార్థాలు

దేవదాసి

దేవాలయాల్లో పూజ కైంకర్యాల్లో నృత్యగానాదుల్ని నిర్వహించ డానికి నియమించబడే భక్తురాలు అని ప్రాచీన అర్థం. నేడు ఈ పదం అర్థన్యూనతను పొంది, 'వేశ్య'' కు పర్యాయ పదమైంది.

కళావంతులు: పూర్వం 'కళావంతులు' పదానికి నృత్య సంగీతాది కళల్ని అభ్యసించిన స్త్రీలు అనే అర్థముండేది. నేడు ఈ పదానికి వేశ్యలు భోగంవాళ్ళు అనే అర్థం రూఢమైంది.సేవ, పూజ అని ప్రచీన అర్థం. నేడు ఈ పదం దొంగిలించు,అపహరించు, మోసగించు అనే చెడు అర్థాల్లో వాడ బడుతోంది.

కైంకర్యం

సహింపరానిది, సాధ్యంలేనిది అనేవి సామాన్యార్థాలు అయితే ఈ పదానికి తెలుగులో చెడ్డ, నీచం, అనిష్టం, లోత అనే న్యూనార్థాలు ఏర్పడ్డాయి. 'సాని' అనే పదానికి 'రాణి' అనే అర్థం నన్నయ కాలంలోవుంది.

ఉదా॥ దొరసాని, మేదరసాని, నేడు 'సాని' అనే పదం.

విధవ 'విధవ' అనే పదానికి వితంతువు అనే అర్థం వుంది. నేడు ఈపదం నిందార్థకంలో వాడబడుతోంది. - అనే అర్థాల్లో వున్న ముండ మండనం చేయబడిన స్త్రీ. వితంతువు

'ముండ పదం నేడు చెడు అర్థంలో తిట్టుగా వుంది.-జుత్తు కత్తిరింపబడిన విధవ

ముండ-ఒక తిట్టు (ఎందుకూ పనికి రానివాడు

. గ్రహచారం : దీనికి గ్రహాల గమనం అనే సామాన్యార్థం వుంది. ఈ పదం దురదృష్టం అనే అర్థ వికృతిని పొందింది. ఇందులో మాండలికాలు కూడా వున్నాయి. రాయలసీమ మాండలికంలో దీనిని 'గాచారం' అనిఅంటారు.

. పూజ్యంపూర్వం దీని అర్థం పూజింపదగింది. కానీ నేడు దీని అర్థం శూన్యమని.

నిండుకుంది

నిండుగావున్నది అనే అర్థంలో ఈ పదం నేడు అయిపోయింది. అనే అర్థంలో వాడబడుతుంది.

శనిగ్రహం : నవగ్రహ దేవతల్లో ఒక దేవత. కానీ నేడు వదిలించు కోవలసిన పేద అనే అర్థంలో వుంది. శనిదేవత అని కూడా అంటారు.

v. సభ్యోక్తి :

సభలో కానీ, కొందరి సమక్షంలోకానీ, సంఘంలో కానీ ప్రత్యక్షంగా వాద్యం చేయడానికి వీలుకాని పదాల అర్థాన్ని, పరోక్షంగా కానీ, నూతన పదబంధ కల్పనవల్ల కానీ తెలియచేసే విధానాన్ని 'సభ్యోక్తి' అని అంటారు.

సభ్యోక్తిని ఆంగ్లంలో "Euphemism" అని అంటారు.

ఉదా|| ::

1. చనిపోవు

2. మూత్రవిసర్జన, మల విసర్జన

3. మలం

4. మల విసర్జనా ప్రదేశం

5. కులాల పేర్లు

6. కడుపుతో వుంది.

1. చనిపోవు :

అశుభ సూచకంగా భావించబడే మరణం అనే పదాన్ని తెలుపడానికి అనేక సభ్యోక్తులువాడుతున్నారు.కన్నుమూశాడు, కాలమగు, కాలధర్మం చెందాడు. కీర్తిశేషుడయ్యాడు. కైవల్యం పొందాడు, గతించాడు, తనువు చాలించాడు, తుది శ్వాసవిడిచాడు,దివంగతుడగు, దీర్ఘనిద్ర, నూకలు చెల్లాయి. పరమ పదించాడు, పోయాడు,పైకెళ్ళాడు, పంచత్వం చెందాడు, బాల్చీ తన్నాడు, మృతి చెందాడు, శివసాయుజ్యం చెందాడు, శివైక్యం పొందాడు, స్వర్గస్తుడయ్యాడు.

2. మూత్ర విసర్జన, మల విసర్జన :

అశ్లీలంగా భావించబడే మూత్రవిసర్జన, మలవిసర్జనను తెలిపే పదాలు చాలా వున్నాయి. వీనిలో మాండలిక భేదాలు కూడా చోటు చేసుకున్నాయి.

ఉదా॥ : ఒంటికి, రెంటికి, లఘుశంక, గురుశంక, దొడ్డికెళ్ళు, చెఱువుకెళ్ళు, కాల్వకు పోవు, చెంబట్టికెళ్ళు, బయటకుపోవు, బహిర్భూమికి పోవు.

3. మలం

మలం అని చెప్పడానికి బదులు వ్యవహారంలో 'అశుద్ధం' అని వాడుక వుంది. 4.
4.**మలవిసర్జనా ప్రదేశం** : మల విసర్జన చేసే ప్రదేశాన్ని పాయిఖానా, దొడ్డి, మరుగుదొడ్డి అనేపదాలతోపిలుస్తారు.
5. కులాల పేర్లు :ఆయా కులాల్ని కులాల పేర్లుతో కాక గౌరవ ప్రదంగా సంస్కృతీకరించటం నల్ల సభ్యోక్తులు ఏర్పడతాయి.

చాకలి

మంగలి

కంసాలి .

నాయీ బ్రాహ్మణ

విశ్వబ్రాహ్మణ

6. కడుపుతో వుంది :

ఆవిడ నీళ్ళు పోసుకుంది. ఉత్తి మనిషికాదు, నెల తప్పింది. అనే పదబంధాల ద్వారా గర్భవతి' అనే అర్థం సూచించబడుతుంది.

VI. మృదూక్తి :

కఠినమైన భావాల్ని, దుఃఖ స్పోరకమైన అభిప్రాయాల్ని మృదువైన రీతిలో చెప్పటమే

ఉదా॥ దీపం కొండెక్కింది. దీపం ఆరిపోయింది.

సూత్రం పెరిగిపోయింది. తెగిపోయింది

నల్లపూసలు పెరిగిపోయాయి - తెగిపోయాయి

VII. లక్ష్యార్థాలు :

భాషలోని అనేక పదాలు లక్ష్యార్థాల్లో రూఢికెక్కడం సహజం. ఈ లక్ష్యార్థాలకు

అనేక మూలాలు వుంటాయి. ఆధారం - ఆధేయం, కార్యం కారణం, కార్యం కర్త, ఉపమానం - ఉపమేయం, అంగం- అంగి, ఏకదేశం- అన్యదేశ్యం మొదలైన జంటల్లో

ఒకట ఇంకొకడానికి వాచకమై కాలక్రమేణా వ్యవహరించబడుతుంటాయి. ఆంగ్లంలో దీన్ని "Transfer of meaning" అని అంటారు.

ఉదా॥ : 1. ముష్టి 2. దాహం 3. సూది
1. ఆధార (Supporter) ఆధేయ (Supported) సంబంధం:

"పిడికిలి.

పిడికిలి అనే అర్థమున్న 'ముష్టి' పదానికి ఆధారాధేయ సంబంధం వల్ల 'భిక్షం' అనే అర్థం వచ్చింది. ఇక్కడ 'భిషం' పరిణామార్థకం

2. కార్యకారణ సంబంధం :

దాహం -దహించుట, తపించుట.

-దప్పిక, పానీయం

దహించుట, తపించుట అనే అర్థముండే దాహం అనే పదానికి కార్యకారణ సంబంధం వల్ల దప్పిక, పానీయం అనే అర్థాలు ఏర్పడ్డాయి. ఇక్కడ దప్పిక, పానీయం పరిణామం వల్ల సంభవించిన అర్థాలు.

3. లక్ష్యలక్షణ సంబంధం :

సూది -బట్టలు కుట్టే సూది

-డాక్టర్లు మందును పేషెంట్ల శరీరంలోకి ఎక్కించడానికి వుపయోగించే సూదివంటిపరికరం.

ఇక్కడ లక్ష్యలక్షణ సంబంధం వల్ల అర్థపరిణామం జరిగింది.

8.కేవల సంకేతార్థాలు

వీటిని 'కులవమాండలికాలు' గా భావించవచ్చు. ఈ రకమైన అర్థాలు భాషా వ్యవహర్తలు, అందరికీ అర్థం కావు. ఇలాంటివి సాధారణంగా వ్యక్తుల్లోనూ, కొన్ని

సంఘాల్లోనూ స్థిరపడతాయి.

ఉదా॥ వైదికులు వేదాల్లో వున్న మంత్రభాగాల్లోని పదాల్ని, కొన్ని ప్రత్యేక అర్థవిశేషాల్లో వాడతారు. 'వయందేవస్య' ఎక్కడ ? అంటే భోజనం ఎక్కడ అని భావం. 'వయందేవస్య భోజనమ్' అనేది వేదమంత్ర భాగం. దీనిలోని 'భోజనం'

పదాన్ని మరుగు పరచి 'భోజనం ఎక్కడ?' అనే అర్థంలో 'వయందేవస్య ఎక్కడ?' అని సంకేతించి అడుగుతారు. కాబట్టి ఇది 'కేవల సంకేతార్థం'..

A. అర్థసంకేతం :

ఒక పదం జనవ్యవహారంలో ఒక అర్థమిస్తూ వుండగా, ఏదో ఒక వృత్తినో, విజ్ఞానరంగాన్నో అంటిపెట్టుకొన్న వారికి ఆ పదం ఒక ప్రత్యేక అర్థాన్ని స్తే, దాన్ని 'అర్థసంకేతం' అని అంటారు.

ఉదా॥ : 1. వాయువు 2. ద్రవ్యం 3. ఇంధనం 1. వాయువు :

'వాయువు' అంటే 'గాలి' అని సామాన్యమైన అర్థం. ఇదే పదానికి పశువైద్య శాస్త్రంలో పశువులకు వచ్చే ఒక రకమైన వ్యాధి అని అర్థముంది. దీనికే ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో గ్యాస్ (Gas) అని అర్థం.

చఅంటే 'ధనం' / డబ్బు/ అనే సామాన్యమైన అర్థం. ఇదే పదానికి ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో 'పదార్థం' అని అర్థం.

3. ఇంధనం :

* బంధనం' అంటే చిరుగు, వంటచెఱకు అని సామాన్యమైన అర్థాలున్నాయి. దీనికే ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో ఉష్ణశక్తిని ఇచ్చే చమురు, బొగ్గు, కొట్టె మొదలైన అర్థాలున్నాయి.

IX. వస్తు పరిణామం :

ఒక పదం అది సూచించే వస్తురూపం, నిర్మాణం మొదలైన వాటిలో కాలక్రమేణా వ్యవహారంలో ఎంతో భేదాన్ని సంతరించుకుంది. దీన్నే ఆంగ్లంలో "Subreption" అని

ఉదా॥ : 1. లక్కపిడతలు 2. ఆయుధం

1. లక్కపిడతలు :

పిల్లలు ఆడుకునే బొమ్మల్ని 'పూర్వం లక్కలో వేయడం వల్ల వాటికి

లక్కపిడతలు' అనే పదం రూఢి అయింది. ఇప్పుడు కర్రతో చేసిన వాటిని కూడా ఆపేరుతోనే వ్యవహరిస్తున్నారు.

2. ఆయుధం :

'ఆయుధం' అనే పదం సూచించే పరికరంలో, పాతకాలానికీ ఇప్పటికీ ఎంతో భేదం వచ్చింది. విల్లు, గద, కత్తి, తోమరం మొదలైనవి ప్రాచీన ఆయుధాలు. తుపాకి, రైఫిల్, రివాల్వర్, ఫిరంగి, బాకు మొదలైనవి నేటి ఆయుధాలు.

X. అలంకారిక ప్రయోగం:

అలంకార ప్రయత్నంతో అలంకారికంగా చెప్పటం వల్ల, పోలికలు చేర్చటం వల్ల కూడా అర్థపరిణామం జరుగుతుంది.ఆంగ్లంలో దీనిని "Figurative Use' అని అంటారు.

ఉదా: ఆమె రంభ, వాడు మన్మధుడు, వాడు నారదుడు.

ఇలాంటి వాక్యాల్లో ఉపమానానికి ఉపమేయార్థం సంక్రమించింది. వీటిని '

ఆలంకారిక ప్రయోగానికి ఉదాహరణగా తీసుకోవచ్చు.

తీపి మాటలు, చేదునిజం, పచ్చి అబద్ధం వంటి వాక్యాల్లో తీపి, చేదు, పచ్చి అనే పదాలకి ఆలంకారికార్థం కలిగింది. 'ఎండ నిప్పులు చెరుగుతుంది' వాడు 'సిసింద్రీ', చలాకీ మనిషి, కడుపులో చిచ్చుపెట్టి పోయాడు, కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నది. గుండె చెరువు అవుతోంది లాంటివి కూడా ఆలంకారిక ప్రయోగాలే. XI. లోకనిరుక్తి :

కొంతమంది తనకు బాగా పరిచయమైన పదాల్ని తనకు పరిచయం లేని పదాల స్థానంలో చేర్చి వ్యవహరిస్తారు. తర్వాత తర్వాత అపరిచితమైన పదమే సామాన్య జనవ్యవహారంలో బహుత ప్రాచుర్యాన్ని పొందుతుంది. అంటే కొత్తగా ఆపదం కల్పించబడుతుందన్నమాట. ప్రజలు తమకు వున్న జ్ఞానంతో ఆ పదంలోని అక్షరాల్ని కొద్దిగా అటూ ఇటూ మారుస్తారు. ఇలాంటి మార్పుని 'లోకనిరుక్తి' అని అంటారు. దీన్నే 'జననిరుక్తి' అని కూడా అంటారు. 'లోకనిరుక్తి' ని ఆంగ్లంలో Folk Etymology అని అంటారు.

1. Over Oiling

3. మధురవాడ

2. నారదసింహాచలం

4. బోరన్ మిఠాయి

5. మొక్కజొన్న

6. చక్రకేళి

1. Over Oiling:

"Over Hauling", "Over Oiling" గా మారింది అంటే ఒక యంత్రాన్ని విప్పి దానిలోని భాగాలకు నూనెవేసి శుభ్రపరచటం. ఈ పదం తెలియనివారు "Hauling" ని Oiling గా మార్చారు. వ్యవహారంలో Oiling పదమే స్థిరమైంది.

2. నారద సింహాచలం:

జన వ్యవహారంలో "North Simhachalam" 'నారదసింహాచలం' గా మార్పు చెందింది. "North Simhachalam" ఒక రైల్వేస్టేషను పేరు. "North" (నార్త్) పదం తెలియని వారు 'నారద' గా మార్చారు. అంతేకాక ఈ పదానికి వ్యుత్పత్తిని కూడా కల్పించారు. నారదుడు ఆకాశం నుంచి దిగి, కొండ మీదకు నడచి వెళ్ళాడని, అంచేతనే నారదుడు దిగిన సింహాచలం కాబట్టి ' నారద సింహాచలం' అయిందని జనవ్యవహారంలో వుంది.

3. మధురవాడ :

ఈ శబ్దం మధుర-వాడ. 'మధుర' అంటే నగరానికి ఆనుకొని వున్న చిన్న గ్రామం అని అర్థం. ఈ పదం మీద అవగాహన లేని వారు 'మధుర' శబ్దం తప్పుగా భావించి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన 'మధుర'తో చేర్చి 'మధురవాడ ' అని వాడారు.

4. బోరన్ మిఠాయి :

'బోరన్ విటా' పొడి తియ్యగా వుంటుంది. 'విటా' పదం తెలియని వారు. దాని రుచిని బట్టి ' విటా'ను 'మిఠాయి'గా మార్చడం జరిగింది.

5. మొక్కజొన్న

'మక్కా జొన్న''మొక్క జొన్న' అయింది. 'మక్కా' నుంచి భారతదేశానికి దిగుమతి అయింది 'మక్కా జొన్న'. ఇది తెలియనివారు 'మక్కా' పదం తప్పు అనుకొని దానికి బదులుగా 'మొక్క' వాడారు.

6. వక్రకేళి :

'శర్కర కేలి" 'చక్రకేళి' అయింది. దీనికి తియ్యని అరటి పండు అని అర్థం. ఇక్కడ 'శర్కర' కు బదులుగా 'చక్ర' వాడారు. ఇలాంటిదే అరుంధతి > అరంజోతి. అర్థ పరిణామ స్వరూప స్వభావాలు, తీరుతెన్నులు ఇవి. భాష అనేక ముఖాలుగాఅభివృద్ధి చెందుతుందనటానికి,

వ్యవహర్త భాషా ప్రయోగంలో ఎప్పటి కప్పుడు సూర్చత్వాన్ని అన్వేషిస్తాడనటానికీ, అర్థపరిణామం సాక్ష్యంగా నిలుస్తోంది. నేడు భాషా శాస్త్రంలో ఒక ప్రత్యేక శాఖగా వెలుగొందుతూ పరిశోధకుల దృష్టిని ఆకర్షిస్తున్న విభాగం "అర్థపరిణామం'

ఆదానప్రదానాలు

1. ఆదానప్రదానాలు :

మానవుడుసంఘజీవి. అతడుతనఅభిప్రాయాల్ని అనుభూతుల్ని, ఆవేదనల్ని, ఆలోచనల్ని, భావాల్ని అభివ్యక్తంచేయడానికిసృష్టించుకున్నమహత్తరసాధనం. భాష. సంఘజీవిఅయినమానవునికితనజీవితప్రస్థానంలోసాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, భౌగోళిక, వ్యాపారసంబంధాదిఇతరేతరకారణాలవల్లభిన్నజాతులతో, భిన్నవర్గాలతో, భిన్నభాషావ్యవహర్తలతో, భిన్నసంస్కృతులతోపరిచయంకలగడంసహజమైనవిషయం. ఇలాఒకభాషావ్యవహర్తకుఇతరభాషలతోసంపర్కంఏర్పడేటప్పుడుఆరెండుభాషలమధ్యఆ దానప్రదానాలుజరుగుతాయి.

2. అన్యభాషాపదప్రయోగం:

తెలుగుసాహిత్యంలోఅభివృద్ధిచెందినవాఙ్మయవిశిష్టతల్లోఅన్యభాషాపదప్రయోగంముఖ్య మైంది. ప్రయోజనాత్మకమైంది. విలువైందికూడా. ఒకభాష. ఇతరభాషలతోపరస్పరసంబంధంకలిగినకొద్దీఆయాభాషలపదాలువచ్చిచేరడంఆయాభాష లలోనికితమపదాలుచొప్పించబడడంపరిపాటి. ఒకభాషలోనిపదాల్నిక్షుణ్ణంగా, సునిశితంగా, పరిశీలించి, పరిశోధించిఇతరభాషాపదజాలంతోపోల్చిచూస్తేఆభాషాపదజాలానికిసహజమైనమూలరూ పంఏమిటోతేటతెల్లమవుతుంది.

ఉదా॥పుచ్చలశౌరీమందిర్.

ఇందులో-తెలుగుపదం

శారీ -ఆంగ్లపదం

మందిర్-హిందీపదం

ఏభాషలోనిపదాలనైనాప్రధానంగారెండురకాలుగావిభజించవచ్చు.

1. దేశ్యపదాలు (Indegenous Words)

2. అన్యదేశ్యపదాలు (Non-Indegenous Words)
ఏభాషాకుటుంబంనుంచిభాషపుడుతుందోఆభాషాకుటుంబంమూలభాష(Proto-Language) నుంచినిసర్గంగా (సహజంగాసంక్రమించినపదాలు. "దేశ్యపదాలు". అలాకాకవివిధకాలాల్లోబహుముఖభాషలనుంచిభిన్నభిన్నకారణాలవల్లఇతరభాషల్లోకిప్రవే

శించేపదజాలాన్ని"అన్యదేశ్యపదాలు"అంటారు. వీటినే"ఎరువుపదాలు" (Loan Words) అనికూడాఅంటారు.

ఒకభాషవేరొకభాషనుంచిపదాలుస్వీకరించడాన్నిభాషాశాస్త్రజ్ఞులు"వీరవు". తెచ్చుకోవడంఅనిఅంటారు.
ఒకభాషవేరొకభాషనుంచిపదాల్ని"ఎరువు"తెచ్చేటప్పుడుస్వభాషావర్ణనిర్మాణానికిఅనుకూలమైనపద్ధతిలోపదాల్నిమార్చుకొని. తనలోనిబిడీకృతంచేసుకుంటుంది.

3. తెలుగుభాష - అన్యభాషలప్రభావం :

తెలుగుభాషపైఅన్యభాషలప్రభావంమొదటినుంచిబాగాకన్పిస్తుంది.
ఒక్కమాటలోచెప్పాలంటేఅన్యభాషలప్రభావంలేనిభాషఅంటూఏదీఈప్రపంచంలోలేదు.
ప్రపంచంలోదాదాపు 5,000 భాషలున్నాయనిభాషావేత్తలఅంచనా.
ప్రతీభాషపైఅన్యభాషలప్రభావంకొట్టవచ్చేటట్లుకన్పిస్తుంది.
ఏభాషదీనికిమినహాయింపుకాదు. ఎంతఎక్కువగాఅన్యభాషాపదాలసంపర్కంవుంటే. అంతగాఆభాషప్రపంచభాషల్లోఅభివృద్ధిచెందిందనిభాషావేత్తలఅభిప్రాయం.
దీనికిప్రపంచంలోబహుళప్రచారంపొంది, అంతర్జాతీయభాషగా (International Language) గుర్తింపుపొందినఆంగ్లభాషనుఉదాహరణగాపేర్కొవచ్చు.ఒకజాతివేరేజాతిపైరాజకీయంగా, సాంస్కృతికంగా, సాంఘికంగా, మతపరంగా, ప్రభావంచూపినట్లే.
ఒకభాషపైమరోభాషాప్రభావంస్పష్టంగాకన్పిస్తుంది.

4. ఆదానప్రదానాలు - నిర్వచనాలు :

(A) ఆదానం (Borrowing) :

ఒకభాష, ఇతరభాషలనుంచిపదాల్నిస్వీకరించడాన్ని"ఆదానం"అనిఅంటారు.

(B) ప్రదానం (Lending) :

ఒకభాషతననుంచిఇతరభాషలకుపదాల్నిఇచ్చినట్లయితేప్రదానం"అనిఅంటారు.ఆదానపదాలు, ప్రధానపదాలురెండూఇవ్వటాన్నిబట్టి,
తెచ్చుకోవడాన్నిబట్టిఆయాభాషల్లోఅన్యదేశ్యాలుఅవుతాయన్నవిషయంమనంమరచిపోకూడదు.

ఉదా|| దుఃఖం, ఖడ్గం, ఘటం, చక్రం, ఝరం, కంఠం, ఢక్క, రథం, ధరణి, ఫణం, భయం, పజ్కం, ఆజ్ఞ, శరం, షండం,
మొదలైనవిసంస్కృతభాషనుంచితెలుగుభాషలోకివచ్చినపదాలు.
అంటేసంస్కృతానికిఈపదాలుప్రదానాలు. మనకుఆదానపదాలు (అన్యదేశ్యాలు).

అలాగేదండ, పిండ, పుష్ప, పూజ, బల,
మయూరమొదలైనద్రావిడపదాలుసంస్కృతభాషల్లోప్రవేశించాయనిపరిశోధకులుఅభిప్రాయపడుతున్నారు. అంటేమనకుఅవిప్రదానాలు. సంస్కృతానికిఆదానాలు (అన్యదేశ్యాలు).

A .ఆదానపదాలు

5. **ఆదానపదాలు-కారణాలు :**

1. చార్లెస్హాకెట్ఆదానపదాలుకారణాలు.

11. ఆచార్యపి.యస్. సుబ్రహ్మణ్యంఆదానపదాలు

1. చార్లెస్హాకెట్ఆదానపదాలుకారణాలు.

చార్లెస్యఫ్. హాకెట్ (Charles P. Hocket) ప్రముఖభాషాశాస్త్రజ్ఞుడు.
ఏభాషలోనైనాఆదానపదప్రవేశానికికారణాలురెండుంటాయనిపేర్కొన్నాడు. అవి

1. ఆవశ్యకతాపూరణం (Need-Filling Motive). 2. ప్రతిష్టాత్మకపూరణం (Prestige Motive).

1. ఆవశ్యకతాపూరణం (Need-Filling Motive) :

ఒకభాషమాట్లాడేవారికిఅంతకుపూర్వంపరిచయంలేనిభావంతోకానీ,
వస్తువుతోకానీఇతరభాషాసంపర్కంవల్లపరిచయంఏర్పడితేదానికిఒకకొత్తపదరూపంఅవసరమవుతుంది.
సాధారణంగాఅలాంటప్పుడునూతనపదాన్నికల్పించుకోవడంకన్నాపరభాషలోదాన్నిసూచించేపదాన్నే "ఎరువు"తీసుకోవడంజరుగుతుంటుంది.
దీన్నే "ఆవశ్యకతాపూరణం"అనిఅన్నాడుహాకెట్.కేవలంఅవసరంకోసంతెలుగుభాషలోఅనేకసంస్కృత, పారశీక, ఉర్దూ, పోర్చుగీసుఆంగ్లభాషాపదాలుచోటుచేసుకున్నాయి.

(i) (అ) అవశ్యకతాపూరణం:

కోసంతెలుగులోచేరినసంస్కృతపదాలు :

ఉదా॥రాజు, న్యాయం, ధర్మం, ఆత్మ, భవనం, పరిపాలన, గణితం

మొదలైనపదాలు,

(అ) తెలుగులోచేరినసంస్కృతప్రత్యయాలు :

ఉదా॥పనిమంతుడు.

ఇబ్బందికరం

మేలుతరం.

ఇక్కడమతు, కరం, తరప్రత్యయాలుసంస్కృతాలు

(10) తెలుగులోచేరినపారసీప్రత్యయాలు:

ఉదా|| జమీన్దార్ ఖూనీకోర్

వ్యవసాయదారుడు అబద్ధాలకోర్

(అ) ఉర్దూనుంచివచ్చినపదాలు :

ఉదా: పసందు, షరతు, హాజరు, దర్యాప్తు,
రొట్టెమొదలైనవందలకొలదిపదాలుతెలుగులోకివచ్చిచేరాయి.

"పూజారివారికోడలు

తాజాజగబిందెజాజీడబ్బునబడియెన్

మైజారుకొంగుదడిసిన

బాజారేతిరిగిచూచిఫక్కుననవ్వెన్"

ఇక్కడఉర్దూపదం..

(iv) పోర్చుగీసునుంచివచ్చినవదాలు:

ఆంగ్లేయులకన్నాముందేపోర్చుగీసువారుమనదేశంలోప్రవేశించిదక్షిణభారతరాజకీయాల్లోబాగాజోక్యంచేసుకున్నారు.
వారుపాలకులుకావడంవల్లవారిభాషనుంచికూడాకొన్నిపదాలుతెలుగుభాషలోకివచ్చిచేరాయి.

ఉదా|| అల్మార, అనాస, బొప్పాయి, బాల్చీ, కమీజు, ఇస్త్రీ, మేస్త్రీ, అల్పీమొదలైనపదాలు.

(v) తెలుగులోచేరినఆంగ్లపదాలు :

ఉదా॥రోడ్డు, రిక్షా, జీపు, కారు, బస్సు, లారీ, రైలు, పెన్ను, బాల్పెన్ను, పెన్సిలు, టీ.వీ., రేడియోమొదలైనవి..

(vi) జాతీయాలు :

అన్యభాషలప్రభావంవల్లస్వభాషలోలేనికొత్తకొత్తజాతీయాలు (Idioms) కూడాఏర్పడతాయి.

""Cold Looks” అనేదిఆంగ్లజాతీయం.
ఆంగ్లేయులుఈజాతీయాన్ని"చెడ్డ"అర్థంలోవుపయోగిస్తారు.
ఆంగ్లప్రభావంవల్లతెలుగువారుకూడా"శీతకన్ను”అనేపదాన్నికూడా"చెడు"అర్థంలోవాడుతున్నారు.

2. ప్రతిష్టాత్మకపూరణం (Prestige Motive) :

అన్యభాషాపదప్రయోగంగౌరవప్రదమనేభావంతో,
తమభాషలోతగినపదాలువున్నప్పటికీవాటిస్థానంలోఅన్యభాషాపదాల్నివుపయోగించడం.
"ప్రతిష్టాపూరణం"అనిఅంటారు.

సంఘంలోఉన్నతస్థానంలోవున్నవారిభాషనుగౌరవంకోసం, ప్రతిష్ఠకోసం..
ఇతరులుఅనుకరించడం, అనుసరించడంసహజంగాజరుగుతుంటుంది.
ఇలాఉన్నతస్థాయిలోవున్నవారుతమభాషకాకుండావేరేభాషమాట్లాడేవారుఅప్పుడప్పుడుపాలకులుగారావచ్చు. అలాంటప్పుడుపాలకులభాషలోనిపదాల్ని, నుడికారాల్ని,
జాతీయాల్నిపాలితులుతమభాషలోకియథాతథంగాతీసుకోవడంజరుగుతుంది.
ఇదిప్రతిష్టాత్మకపూరణం.

ప్రతిష్ఠకోసంపాలకులభాషాపదాల్నిపాలితులుఅనుకరిస్తుంటారు. రాజభాష (Official Language)
నుప్రాంతీయభాషావ్యవహర్తలుఅనుసరించడంఅనుకరించడంకూడాసర్వసాధారణమైనవిషయమే.

(i) స్కాండినేవియన్భాషనుంచిఆంగ్లంలోకివచ్చినపదాలు :

తొమ్మిది, పదకొండుశతాబ్దాలమధ్యఇంగ్లండుపైడెన్మార్కుదేశస్థులుదండయాత్రలుజరిపారు.
ఈకారణంగాఆంగ్లభాషలోకిడెన్మార్కుదేశీయులభాషఅయినస్కాండినేవియన్నుంచిఅనేకపదాలువచ్చిచేరాయి.

ఉదా॥ They, Them. Their, Are, Call, Egg, Law, Skirt, Skin, Sky..

(ii)ఫ్ర0చిభాషనుంచిఆంగ్లంలోకివచ్చినపదాలు :

పన్నెండు. పద్నాలుగుశతాబ్దాలమధ్యఫ్రెంచివారుఇంగ్లండును. పరిపాలించారు.
ఈకాలంలోవందలకొలదీఫ్రెంచిపదాలుఇంగ్లీషులోకివచ్చిచేరాయి.

ఉదా॥ Chamber, Annual, Cordial.

పాలితులు, పాలకులభాషలనేకాకఆచారవ్యవహారాల్నికూడాఅనుకరిస్తారు. ఆచారవ్యవహారాల్లోఉన్నతుల్నిఅనుకరించడంవల్లేభాషలోఆదానంజరుగుతుందనిచెప్పవచ్చు.

ఫ్ర0చిభాషాప్రభావంవల్లఇంగ్లీషులోఆహారంగావుపయోగించేజంతువులుమాంసానికిఫ్రెంచిపేర్లువచ్చాయి. ఇంగ్లీషుమాటలుజంతువులపేర్లుగామాత్రమేమిగిలాయి.

ఉదా||

Ox - Beef

Calf - Veal

Swine - Pork Sheep Mutton

ఈజంటల్లోరెండోపదంఫ్రెంచిపదం.

(ii) ప్రతిష్ఠకోసంతెలుగులోచేరినపదాలు :

శాతవాహనులపరిపాలనాకాలంలోప్రాకృతం, మహమ్మదీయులపరిపాలనాకాలంలోఉర్దూ, పారసీ, అరబిక్,
ఆంగ్లేయులపరిపాలనాకాలంలోఆంగ్లంరాజభాషఅయినకారణంగాఆయాభాషాపదాల్నిప్రతిష్ఠకోసంమనఆంధ్రులుస్వీకరించారు.

తెలుగు anglam

అమ్మ (Mummy)

నాన్నడాడీ (Daddy)

"అమ్మ"అనడానికిఆంగ్లంలో"మమ్మీ"అనీ, "నాన్న"అనడానికి"డాడీ"అంటారు.

ఇలాఆంగ్లపదాల్నిప్రతిష్ఠకోసంవాడుతుంటారు.

"దారి"అనేతెలుగుపదంవాడుకలోనుంచిభ్రష్టంకాగా"రోడ్డు"
(Road)అనేఆంగ్లపదమేవాడుతున్నాం.

ఆంధ్రులుప్రతిష్ఠకోసంపారశీపదం “రోజ్"ను “రోజు"గావాడుతున్నారు.
తెలుగుకవులుదీర్ఘసంస్కృతసమాసాల్నిప్రయోగించడంకూడాప్రతిష్టాత్మకపూరణంకారణంచేతనేఅనిచెప్పవచ్చు. ఉదాహరణకు –

1 .మదమాతంగతురంగకాంచనలసన్మాణిక్యగాణిక్యసం
పదలోలింగానివచ్చియిచ్చిముదమొప్పంగాంచిసేవించిర
య్యుదయాచలసేతుశీతనగమధ్యోర్వీపతులసంతతా
భ్యుదయున్ధర్మజుదత్సభాస్థితుజగత్ప్రార్థప్రతాపోదయున్

2. రయవిచలత్తురంగమతరంగములన్మదనాగనక్రసం
చయములసంచలచ్చటులసైనికమత్స్యములన్భయంకరం
బయియదువృష్ణిభోజకుకురాంధకవాహినియుంగలంగెని
ర్ధయతరరోషమారుతనితాంతసమీరితమైక్షణంబునన్
అద్భావాగ్భబుదమ్మహోవచనకవ్యాహారమాహావచ
స్సిద్ధమ్మాకృతతాంగతఃకలిరితిశ్రీసూక్తివిద్యాధర
మిత్యమయంహికుధియామిత్థంవదల్కిన్నర
మ్మరాగ్రణిగెల్భుటత్సవమునందయ్యెన్నభమ్మంతయున్
అముక్తమాల్యద - 4, 6.

4. అటజనికాంచెభూమిసురుడంబరచుంబిశిరస్సరజ్జురీ
పటలముహుర్ముహుర్లురదభంగతరంగమృదంగనిస్స్వన
స్ఫుటనటనానుకూలపరిపుల్లకలాపకలాపిజాలమున్
గటకచరత్కరేణుకరకంపితసాలముశీతశైలమున్

-- మనుచరిత్ర 2.3,

5. కలడుల్లోకమహామహోగ్రహతభుగాలావళీనిర్జల
స్థలంభోనిధిలక్ష్యమైమదతపక్షక్షోదదకోరుది
దుర్భరభేరికాభయదభాంకారైకసంప్రీణితా.
చలవైరస్తుతకీర్తిసాంద్రుడువసుక్మాపాలచంద్రుండీలన్

- వసుచరిత్ర - 2, 102.

II. ఆచార్యపి.యస్. సుబ్రహ్మణ్యం - ఆదానపదాలుమరికొన్నికారణాలు:

చార్లెస్ఫాకెచ్చెప్పినకారణాలేకాకమరికొన్నికారణాలవల్లకూడాతెలుగులోపదాలువచ్చిచేరడానికిఅవకాశంవుందనిఆచార్యపి.యస్. సుబ్రహ్మణ్యంగారు.
"ఆధునికభాషాశాస్త్రసిద్ధాంతాలు"అనేగ్రంథంలోచెప్పారు..

1.ప్రతిష్ఠకోసమేకాకుండాసభ్యతనుసూచించేఉద్దేశంతోకూడామనంఇతరభాషపదాల్నివాడుతాం.

ఉదా|| "ఉచ్చ"అనడానికిబదులుసంస్కృతపదమైన"మూత్రం"కానీ,
ఇంగ్లీషుపదమైన"urine"కానీవాడుతున్నాం. ఇలాంటివే, సంభోగం, మలంమొదలైనపదాలు.

2. ఉన్నతస్థాయిలోవున్నవారుఇతరభాషావ్యవహర్తలుకాక,
దేశభాషావ్యవహర్తలైనప్పుడువారిమాండలికంలోనిపదాలుఇతరమాండలికాలలోకివ్యాప్తిచెందుతాయి.

ఉదా|| తిండి, కూడు, బువ్వ (దేశ్యపదాలు)

అన్నం, భోజనం (సంస్కృతపదాలు) ఇంటివద్ద, ఇంటికాడ, ఇంటిదగ్గర (తెలుగుపదాలు)

3. సభల్లోనూ, సంభాషణల్లోనూ, ఉపన్యాసాల్లోనూ, విద్యావిషయకచర్చల్లోనూ,
ప్రతిష్ఠాపూరకమైనఇతరభాషపదాల్నిదేశ్యపదాలకుబదులుగావాడుతారు. ఉదా||
మిమ్మల్నిచూడటానికివచ్చానుతమదర్శనార్థంవచ్చాను..

పిలుపు - ఆహ్వానం

పెళ్ళి వివాహం

6. ఆదానవదాలురకాలు :

బ్లూమ్ఫీల్డ్ఆదానపదాలురకాలు

II. ఆధునికభాషాశాస్త్రజ్ఞులుఆదానపదాలు – రకాలు

1. బ్లూమ్ఫీల్డ్ఆదానపదాలురకాలు:

సుప్రసిద్ధభాషావేత్తబ్లూమ్ఫీల్డ్ (Bloomfield)
1933లోముద్రించినతన"Language"అనేగ్రంథంలోఆదానాల్నిమూడురకాలుగా (Three Types of Borrow..ing) గావర్గీకరించాడు

1. సన్నిహితఆదానం (Intimate Borrowing)

2. సాంస్కృతికఆదానం (Cultural Borrowing)

3. మాండలికఆధానం (Dialect Borrowing)

1. సన్నిహితఆదానం (Intimate Borrowing) :

భౌగోళికసాన్నిధ్యంవల్లజరిగేఆదానంసన్నిహితఆదానం. ఒకేభౌగోళికప్రాంతంలో (Geographical area)
రాజకీయకారణాలవల్లఆప్రదేశానికిసంబంధించినభాషతోపాటుఇతరభాషలుకూడావ్యవహరించేటప్పుడు. ఇతరభాషలలోని. పదాలు,
స్థానికభాషలోకిప్రవేశించడాన్ని"సన్నిహితాదానం"అనిఅంటారు. తెలుగువాళ్ళకుతమిళ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సామొదలైనప్రాంతాలతోభౌగోళికంగా,
రాజకీయంగాసన్నిహితసంబంధముంది. ఈకారణాలవల్లతెలుగుభాషలోకితమిళ, కన్నడ, మరాఠీఒరియాభాషల్లోనిఅనేకపదాలు.ప్రవేశించాయి.

(i) తమిళపదాలు :

చిత్తూరు.
నెల్లూరుజిల్లాలుతమిళనాడుకిదగ్గరగావుండడంవల్లఆజిల్లాల్లోనితెలుగుభాషలోతమిళపదాలుచేరాయి.

ఉదా||

సాంబారు, సాపాటు, వడ

(ii) కన్నడపదాలు :

అనంతపురం, కర్నూలు,
మహబూబ్నగర్జిల్లాలుకర్ణాటకరాష్ట్రానికిసరిహద్దుప్రాంతాల్లోవున్నాయి.
కాబట్టిఆజిల్లాల్లోనితెలుగుభాషలోకన్నడపదాలుచేరాయి.

ఉదా॥పుంటికూర (గోంగూర) బాలేపండు (అరటిపండు)

బాడుగ (అద్దె)

(iii) మరాఠీపదాలు :

అదిలాబాద్, నిజామాబాద్జిల్లాలుమహారాష్ట్రసరిహద్దులోవున్నాయి.
అందుకేమరాఠీపదాలుతెలుగుభాషలోకివచ్చిచేరాయి.

ఉదా॥కులకర్ణి, చెకడాబండి, గెడంచు.

(iv) ఒరియాపదాలు :

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంజిల్లాలుఒరిస్సారాష్ట్రానికిసరిహద్దులోవున్నాయి.
అందుకేఅనేకఒరియాపదాలుతెలుగుభాషలోప్రవేశించాయి.

ఉదా||

బేప్ (కుక్క)

పెయ్య (దూడ)

కంబారి (నౌకరి)

బుగత (యజమాని)

ఉభాలు (ఊడ్పులు)

2. సాంస్కృతికఆదానం (Cultural Borrowing) :

ఇతరప్రాంతీయులసంస్కృతితోసాన్నిహిత్యంఏర్పడినపుడుఆసంస్కృతిగొప్పదనేభావంతో దాన్నిఅనుసరించడం, అనుకరించడంసహజం.
అలాంటప్పుడుఆసంస్కృతికిసంబంధించినవారిపదజాలాన్ని "ఎరువు"గాతెచ్చుకోవడంజరుగుతుంది. దీన్నేబ్లూమ్ఫీల్డ్ "సాంస్కృతికఆధానం"అనిఅన్నాడు.

మతం, న్యాయం, పరిపాలన, నాగరికవేసం, కళలు,
యాంత్రికతమొదలైనఅంశాలన్నీసంస్కృతికిసంబంధించినఅంశాలు.
వీటికిసంబంధించినభాషాంశాలు.
ఇరుగుపొరుగుభాషల్లోపరస్పరంమార్పులుపొందేఅవకాశంకలిగివుంటాయి.
ఇరుగుపొరుగుభాషలైనతమిళం, కన్నడం, మరాఠీ,
ఒరియాభాషల"సాంస్కృతికపదాలు"అనేకంతెలుగులోచేరాయి.

1.తమిళంనుంచివచ్చినసాంస్కృతికపదాలు

ఉదా॥తిరుచూర్ణం, ఆళ్వారు, ఏళ్తై-

(11) కన్నడంనుంచివచ్చినసాంస్కృతికపదాలు

ఉదా॥హంగు, హొయలు, హాళిగలు, బేడలు,

(iii)మరాఠీనుంచివచ్చినసాంస్కృతికపదాలు

ఉదా|| పీట, లోటా, డేరా.

(iv) ఒరియానుంచివచ్చినసాంస్కృతికపదాలు

ఉదా॥పన్నె (దువ్వెన), రేక (చేద), భోగట్టా (సమాచారం)

ఉర్దూ,
ఆంగ్లభాషలనుంచికూడాతెలుగుభాషలోకిసాంస్కృతికఆదానపద్ధతిలోఅనేకపదాలుప్రవేశించాయి.

(0 ఆంగ్లంనుంచితెలుగులోకిచేరినసాంస్కృతికపదాలు

ఉదా॥డ్యాన్సు, ఫ్యాషన్, సినిమా.

ఉర్దూనుంచితెలుగులోకిచేరినసాంస్కృతికపదాలు

ఉదా|| కలం, కాగితం, కమీజు,

ఇదేవిధంగాసాంస్కృతికాదానంవల్లఅరబిక్, పారసీ, పోర్చుగీసు,
ఫ్రెంచిపదాలుతెలుగులోచేరాయి.

ఉదా|| మసీదు, నవాబు, అల్లా, అమీరు

3. మాండలికఆదానం (Dialect Borrowing) :

ఒకేభాషకుచెందినమాండలికాలమధ్యజరిగేఆదానాన్ని"మాండలికాదానం"అంటారు.

ఉదా॥గల్లీ, నల్లా, నాస్తా, ఫికర్వంటిపదాలుతెలంగాణామాండలికపదాలు.
ఈతెలంగాణామాండలికపదాల్నిసముద్రప్రాంతంవారుకూడాకొంతమందివాడుతుంటారు.
[11:31 am, 27/04/2023] Mpcs Mca:

సముద్రతీరంనుంచిరాయలసీమకువలసపోయినవారుమోట
(కపిల)వంటిపదాల్నివ్యవహరిస్తారు.

ఉదా॥చేసిండు - (తెలంగాణా) చేసినాడు (రాయలసీమ)

మండలంస్త్రీలుపురుషులు

రాయలసీమ అమ్మమ్మజేజినాయన,

II. ఆధునికభాషాశాస్త్రజ్ఞులుఆదానవదాలు - రకాలు :

ఆధునికభాషాశాస్త్రజ్ఞులునిశితంగాపరిశీలించిఆదానపదాల్నికొన్నిరకాలుగవర్గీకరించారు.

(ఎ) సామాన్యపదాలు (Simple Words):

సామాన్యపదాలుఅంటేవ్యక్తరూపాలు. ఇవిమరలరెండువిధాలు. ఒకటి

వస్తువులపేర్లకుసంబంధించినవి. రెండుభావాలకుసంబంధించినవి.

- **వస్తువులపేర్లకుసంబంధించినవి :**

ఉదా|| రేడియో, టి.వి., సైకిల్, ఫేస్మోదలైనవి.

(ii) భావాలకుసంబంధించినవి :

ఉదా|| వేల్యుయేషన్, కాంట్రాక్టుమొదలైనవి..

(బి) సమస్తపదాలుమరియుపదబంధాలు :

(Compound Words and Phrases)

I ఉచ్చారణసంబంధమైనఆదానం (Pronunciation Borrowing) :

భిన్నభాషాసమాజాలు,
కొన్నికారణాలవల్లఒకేసమాజంగామారినప్పుడువిదేశీయులుదేశీయపదజాలాన్ని,
దేశీయులువిదేశీపదజాలాన్నితమకుతోచినవిధంగాఉచ్చరిస్తుంటారు.
దీన్నేఉచ్చారణసంబంధమైనఆదానంఅంటారు.

(i) విదేశీయులుదేశీయపదాలు :

ఉదా॥విదేశీయులుదేశీయపదమైన"తిరుచిరాపళ్ళి"ని"ట్రిచ్చి"అనీ, "తిరునెల్వేలి"ని "టిన్నెవెల్లి"అనిఉచ్చరిస్తున్నారు. ఇలాగే"కాకినాడ"ని"కోనా"అనిఅంటారు.

(ii) స్వదేశీయులువిదేశీపదాలు :

ఉదా॥స్వదేశీయులువిదేశీపదాల్ని "రోడ్" (Road) ని"రోడ్డు"అనీ, "హాస్పిటల్" (Hospital) ని"ఆసుపత్రి"అనీ, "స్కూల్" (School) ని"ఇస్కూల్"అనిఉచ్చరిస్తున్నారు.

F"అనేధ్వనితెలుగులో"ప"కారంగాఉచ్చరించడంజరుగుతుంది.

ఆంగ్లం	తెలుగు
FEEZE	ఫీజు
Coffee	కాఫీ

II. (Lexical Borrowing) :

అన్యదేశ్యాల్నితమభాషకుసహజమయ్యేటట్లుమూలభాషకిసమీపఉచ్చారణతోఉచ్చరించ డం"పదాదానం"అంటారు.

ఉదా|| ఆంగ్లంతెలుగు

Exercise Book	ఎక్సర్సైజ్పుస్తకం	
Linguistics Text Book	లింగ్విస్టిక్స్పాఠ్యగ్రంథం
Government Hostpital	గవర్నమెంటువైద్యశాలహోటల్భోజన

III. ఆదానవిక్షేపాలు (Loan Shifts)

భాషలోవున్నఒకపాతపదానికికొత్తఅర్థంకల్పించివాడడాన్ని"ఆదానవిక్షేపం"అనిఅంటారు. వీటినే"ఆదానపరివృత్తాలు"అనికూడాఅంటారు..
ఉదా॥"విద్యుత్తు"అనేపదానికిఅసలుఅర్థం"మేఘాల్లోపుట్టేమెరుపు"దీన్నిఇప్పుడు"Electricity" అనేఅర్థంలోవాడుతున్నారు.

"ఆకాశవాణి"అనేపదానికిఅసలుఅర్థం"ఆకాశంలోఎవరోదేవతపలికేపలుకులు". అవిఇప్పుడురేడియోద్వారావిన్పించేధ్వనులకుపర్యాయంగావాడుతున్నారు.

"'సూది"అనేపదాన్నిఆంగ్లభాషాప్రభావంవల్లదేశీయార్థమైన
"నిట్టింగ్నీడిల్అనేఅర్థంతోబాటు"ఇంజక్షన్"అనేఅర్థంలోకూడావాడుతున్నారు.
"సూది"అనేపదానికిమొదట్లో"నీడిల్"అనేఅర్థంవుండేది. అదిఆంగ్లభాషాప్రభావంవల్ల

"ఇంజక్షన్"అనేఅర్థాన్నికూడాసంతరించుకుంది. కాబట్టిఇదిఆదానవిక్షేపం..

"ప్రసారం"అనేపదాన్ని"Radio
Broadcast"అనేఅర్థంలోప్రయోగిస్తున్నాం.కాబట్టిఇదికూడాఆదానవిక్షేపమే

"రైలు" (Rail) ఆంగ్లంలోపట్టాలకువాడినపదం.
తెలుగులోఆపట్టాలమీదనడిచేబండికివాడుతున్నారు. ఇలాగేమరికొన్న

•

కాగితంఅగ్రిమెంట్

తీగపైమ్మొదలైనవి.

బెల్కొట్టేగంట

IV. వికృతరూపఆదానాలు/సమీకృతఆదానాలు (Assimilated Lean Words) :

ఇతరభాషలనుంచివచ్చినపదస్వరూపంపలుమార్పులకులోనైప్రవేశించినవి.
వికృతరూపఆదానాలు. వీటినే"సమీకృతఆదానాలు' అనిఅంటారు

.

ఆంగ్లంతెలుగు

Hospitalఆసుపత్రి

V. సహజరూపఆదానాలు/అసమీకృతఆదానాలు(Unassimilated Loan Words) :

ఎలాంటిమార్పులు, చేర్పులులేకుండాసహజంగాఇతరభాషలనుంచి.
వచ్చినపదాలుసహజరూపఆదానాలు. వీటినే “అసమీకృతఆదానాలు"అనిఅంటారు.
ప్రాచీనవ్యాకర్తలతత్సమాలుఇలాంటివే.

ఉదా||

ఆంగ్లంతెలుగు

Doctorడాక్టరు

Policeపోలీసు

VI. ఆదానఅనువాదాలు/అనూదితఆదానాలు (Loan Translation) :

ఒకభాషనుంచిమరోభాషలోకిఅనువదించేటప్పుడువచ్చేఆధానాన్ని"ఆదానఅనువాదాలు"అ
నిఅంటారు. వీటినేఅనూదితఆధానాలుఅని"ఆధారభాషాంతరీకరణం"అనికూడాఅంటారు

ఉదా||

ఆంగ్లంతెలుగు

Round Table Conferenceగుండ్రనిబల్లసమావేశం

Summit Talksశిఖరాగ్రసమావేశాలు

Black Marketనల్లబజారు

Black Moneyనల్లడబ్బు, నల్లధనం

Televisionదూరదర్శిని

Telephoneదూరశ్రవణం

అనువాదఆదానాల్నితిరిగిమూడురకాలుగాభాషాశాస్త్రజ్ఞులు విభజించారు.

1. సక్రమాదానఅనువాదాలు (Proper Loan Translation)

2. ఆదానభావానువాదాలు (Loan Renditions)

3. ఆదానసృష్టాలు (Loan Creatives)

1. సక్రమాదానఅనువాదాలు (Proper Loan Translation) :

2. ఒకభాషనుంచిమరోభాషలోకిఅనువాదంసక్రమంగాజరిగితేఅది"సక్రమాదానఅనువాదం"

ఉదా||

ఆంగ్లం తెలుగు

United Nations Organization ఐక్యరాజ్యసమితి

(U.N.O) (ఐ.రా.స)

Waste Paper Basket చిత్తుకాగితాలబుట్ట

2. ఆదానభావానువాదాలు (Loan Renditions) :

మూలభాషలోనిపదార్థాన్నిమాత్రమేగ్రహించిఏభాషలోకిఆపదంఅనువదించవలసివుందోఆ భాషకిసంబంధించినసమానార్థకాల్నితయారుచేయడం

"ఆదానభావానువాదం"అవుతుంది.

ఉదా॥

ఆంగ్లంతెలుగు

Cooling Glassesచలువజోళ్ళు

Printing Mistakes- ముద్రారాక్షసం

పై వాటిలో సగభాగం పదానువాదం. తక్కిన భాగం స్వతంత్రానువాదం. Cooling అంటే చలువ. ఇక్కడ "Cooling" అనువదించబడింది. "Glasses" అనే ఆంగ్లపదానికి తెలుగుపదం సృష్టించబడింది. ఇలాగే తక్కినవి గ్రహించాలి.

3. ఆదాన సృష్టాలు (Loan Creatives) :

భిన్న భాషా ప్రభావాలవల్ల భిన్న భాషలకి సమానమైన నూతన పదరూపాలు ఆయా భాషల్లో సృష్టిస్తే వాటిని "ఆదాన సృష్టాలు" అని అంటారు.

ఉదా||

ఆంగ్లం	తెలుగు
Match Box	అగ్గిపెట్టె,
White Paper	తెల్ల కాగితం (శ్వేతపత్రం)

|| Match = అగ్గి, Box = పెట్టె, “Match" అనే పదానికి తెలుగులో "అగ్గి" అనే సమానార్థకముంది. ఇది సరైన సమానార్థకం కాదు. శబ్దానువాదం కాక అర్థానువాదాన్ని పాటించడం వల్ల "అగ్గి" అనే సమానార్థకాన్ని ఇవ్వడం జరిగింది. కాబట్టి ఇది ఆదాన సృష్టం..

White = తెల్ల, Paper = పత్రం. ఇక్కడ "Paper" అంటే "పత్రం" అనే అర్థం వుంది. "పత్రం" అంటే పూర్తి వివరణతో కూడిన అధికార పత్రమని అర్థం. "తెల్లని కాగితం" అనేది ప్రతి పదానువాదమవుతుంది. దీన్నే "పాలకాగితం" అని కూడా అంటారు. అందువల్ల ఇది ఆదాన సృష్టమవుతుంది. సంస్కృతభాషా ప్రభావంవల్ల "శ్వేతపత్రం' అని పిలుస్తాం. ఇలాగే మరికొన్ని.

ఉదా||

ఆంగ్లం	తెలుగు
Scholarship	ఉపకార వేతనం
Rocket	రోదసీ నౌక
Golden Jubilee	స్వర్ణోత్సవాలు
Local Boards	స్థానిక సంస్థలు

VII ఆదాన సంకర పదాలు (Hybrid forms) :

దేశ్య, అన్యదేశ్య భాషాపదాల కలయికతో ఏర్పడే సమస్తరూపాలు ఆదానసంకర పదాలు అవుతాయి. వీటినే "ఆదానమిశ్ర రూపాలు" అని అంటారు. మన పూర్వ వైయాకరణులు చెప్పిన వైరి సమాసాలు ఇలాంటివే. ఇవి మరల

మూడురకాలు.

1. అన్యభాషా పదాలు పరమందు చేరే పదాలు

2. అన్యభాషా పదాలు పూర్వమందు చేరే పదాలు

3. అన్యదేశ్యపదం, దేశీపదం ఒకే అర్థంలో ప్రయోగించే పదాలు

1. అన్యభాషా పదాలు పరమందు చేరే పదాలు :

ఉదా||

మట్టిరోడ్డు	కుట్టుమిషన్
ఇనుపగేటు	మంచిగిరాకి
తలపిన్ను	తలపాగా.
నీళ్ళ	పండగరోజు

2. అన్యభాషా పదాలు పూర్వమందు చేరే పదాలు

ఉదా||

కరెంటుదీపం	కరెంటు స్తంభం
టీ అంగడి	నోటుపుస్తకం
ఖజానా పెట్టి	కసాయిదొడ్డి
రేడియోనాటిక	జండాగుడ్డ
గర్భగుడి	మైలురాయి

3. అన్యదేశ్యపదం, దేశీపదం ఒకే అర్థంలో ప్రయోగించే పదాలు

ఒకే పదం రెండు పర్యాయాలు పునరుక్తి అయితే ఇలాంటి రూపాల్ని "ఆదానపునరుక్తులు" అని అంటారు. అన్యదేశపదం, దేశీపదం ఒకే అర్థంలో ప్రయోగించబడ్డసమస్త రూపాలు.

ఉదా||

గేటువాకిలి	పక్క సైడు

రైలుకమ్మలు బేగ్ సంచి

B. ప్రధాన పదాలు

7. ప్రదాన పదాలు - రకాలు :

ఆధునిక భాషా శాస్త్రజ్ఞులు క్షుణ్ణంగా పరిశోధన చేసి ప్రదానపదాల్ని కొన్నిభారతీయ భాషల నుంచిఆంగ్ల భాషలోకి చేరిన పదాలు

ప్రదాన పదాలు - రకాలు

తెలుగుభాష నుంచి ఇతర భాషల్లోకి చేరిన పదాలు

తెలుగు నుంచి. తెలుగు నుంచి మరాఠీ

భాషలోకి ప్రవేశించినపదాలు

ఆంగ్లంలోకి

ప్రవేశించిన

పదాలు

ప్రదాన పదాలు (Lended Words) :

ఇంతవరకు మనం ఇతర భాషల నుంచి తెలుగుభాషలోకి చేరిన పదాల్ని (ఆదాన పదాల్ని) పరిశీలించాం. ప్రస్తుతం తెలుగుభాష నుంచి ఇతర భాషల్లోకి ప్రవేశించిన పదాల్ని (ప్రదాన పదాల్ని) గూర్చి పరిశీలిద్దాం.

తెలుగుభాష నుంచి ఇతర భాషల్లోకి చేరిన పదాలు.

భారతీయ భాషల నుంచి ఆంగ్లభాషలోకి చేరిన పదాలు.

1. తెలుగుభాష నుంచి ఇతర భాషల్లోకి చేరిన పదాలు :

1. తెలుగు నుంచి ఆంగ్లంలోకి ప్రవేశించిన పదాలు :

ఉదా||

ఆంగ్లం	తెలుగు
bandi	బండి
Bandicoot	పందికొక్కు

2. తెలుగు నుంచి మరాఠీభాషలోకి ప్రవేశించిన పదాలు :

ఉదా॥

తెలుగు	మరాఠీ
ఆటపాట	ఆటపాట
ఎలమ్మ,	యలమ్మా

II. భారతీయ భాషల నుంచి ఆంగ్లభాషలోకి చేరిన పదాలు :

తెలుగుభాష నుంచేకాక భారతీయ భాషలైన సంస్కృతం, హిందీ నుంచి కూడా అనేక పదాలు ఆంగ్లభాషలోకి వెళ్ళాయి.

భారతీయ భాషలనుంచి ఆంగ్లంలోకి సుమారు 2,000 పదాలు ప్రవేశించాయని భాషా పరిశోధకులు చెప్పుతున్నారు.

R.E. Hawkins గారు "Common Indian Words in English" అనే వ్యుత్పత్తి నిఘంటువును ప్రామాణికంగా రాశారు. దీన్నే 1984లో Oxford University Press. London వారు ముద్రించారు.

1. సంస్కృతం నుంచి ఆంగ్లభాషలోకి చేరిన పదాలు :

ఉదా॥

సంస్కృతం	ఆంగ్లం
అభినయ	Abhinaya
అద్వైత	Advaita
భారత్	Bharat
బ్రహ్మచర్య	Brahmacharya

2. హిందీ నుంచి ఆంగ్లభాషలోకి చేరిన పదాలు :

హారతి	Aarati
ఆయారామ్ గయారామ్	Ayaram gayaram
మా	Ma
మహారాజ్	Maharaj
గురుకుల్	Gurukul

ఇంతవరకు మనం ఆదాన ప్రదాన పదాలు గూర్చి సునిశితంగా పరిశీలించాం. ఒక భాషలో ఆధాన పదాలు తక్కువ, ఎక్కువ అనేది ఆ భాషా వైశిష్ట్యాన్ని విస్తృతత్వాన్ని సూచిస్తుంది.

ప్రపంచంలోని ప్రతి భాషలోనూ ఆదాన ప్రదాన పదాలు వుంటాయి. ఆదానం వల్ల భాష పరిపుష్టం అవుతుంది. ప్రదానంవల్ల భాష బహు ప్రాంత వ్యాప్తమవుతుంది. కాబట్టి ఆదాన ప్రదానాలు భాషాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు.

Unit-4

32. మాండలికాలు

భాష వాగ్రూపమైంది. భావ ప్రకటన సాధనాల్లో భాష అతి ముఖ్య మైంది. అత్యంత సామంతమైంది కూడా. సమాజంలో మానవులు తమ భావాల్ని ఇతరులకు, తెలియజేయడానికి, ఇతరుల భావాల్ని తాము తెలుసుకోవడానికి నిత్యం వ్యవహరించే ఉచ్చారణ సాధనమే భాష. ప్రపంచంలో భాషలేని మానవ సమాజం లేదు. ఇంచుమించు ప్రపంచంలో 5000 భాషలు వున్నట్లు భాషాశాస్త్రజ్ఞుల అంచనా. అసలు మానవ సమాజంలో సాంఘిక జీవనం భాషవల్లే సాధ్యపడుతుంది. మనిషి భాషను సహజంగానే నేర్చుకుంటాడు. ఒక వ్యక్తి ఏ భాషా సమాజంలో పుట్టి, పెరిగి, అభివృద్ధి చెందుతాడో ఆ సమాజానికి అనుగుణంగా ఆ భాష అలవడుతుంది. ఆ భాషలోనే తన ప్రతిభా ప్రజ్ఞా పాటవాల్ని చూపిస్తాడు. అయితే ప్రత్యేకమైన అధ్యయనం వల్ల ఇతర భాషల్ని శుణ్ణంగా నేర్చుకుంటాడు. సమాజంలో భిన్న సంస్కృతికి చెందినవారు, భిన్న కులాల, మతాల వారు కలిసి మెలిసి జీవిస్తారు. వీళ్ళందరినీ ఒకటిగా చేసి సాంఘిక జీవనంలో సన్నిహితుల్ని చేసేది భాష ఒకటి మాత్రమే.

భాష నిత్యం పరిణామం చెందుతూనే వుంటుంది. భాష సజీవ వ్యవస్థకు చెందింది. కాబట్టి మార్పు అనేది భాషకు సహజం. ప్రాంతీయ, సామాజిక, చారిత్రక, వృత్తి, కాల భేదాల్ని బట్టి ఒకే భాష విభిన్న రకాలుగా వ్యవహరించ బడితే, ఆ భాషలో మాండలికాలు ఏర్పడతాయి. ఈ విధమైన మాండలికాలు ప్రపంచ భాషలన్నింటిలోనూ వుంటాయి.

1. మండలమంటే ఏమిటి ?

మండలమంటే దేశ భాగమని అర్థం. ఒకజాతి ప్రజల్నికానీ, సంఘాన్ని కానీ, మండలమని పిలుస్తారు. మండలానికి 'జిల్లా', 'రాశి', 'సమూహం', 'గుంపు' అనే అర్థాలు కూడా వున్నాయి. నిర్ణీత జనసముదాయానికి లేదా పరిమిత వ్యవహార ప్రాంతానికి మండలమని పేరు, 'మండలం' అనేది సంస్కృత పదం.

2. మాండలికమంటే ఏమిటి ?

మండల సంబంధమైంది మాండలికం. ఒకే భాషకు చెందిన భిన్న భిన్న ప్రాంతాల్లోని భేదాల్ని మాండలికాలుగా పిలుస్తారు. ఒకే భాషకు ప్రజల వ్యవహారంలోనూ, పదాల్లోనూ, వాటి ఉచ్చారణలోనూ, ప్రత్యయాల్లోనూ, పదాల అర్థాల్లోనూ, వ్యాకరణంలోనూ వాక్యరచనలోనూ, భేదాలు వుంటాయి. ఒకే భాషకు వున్న ఇలాంటి భేదాల్ని 'మాండలికాలు' అని అంటారు.

శబ్దరత్నాకరం, సూర్యరాయాంధ్ర నిఘంటువుల్లో మాండలికం' అనే పదం చోటు చేసుకోలేదు. కాబట్టి ఈ పదాన్ని ఆధునిక పదంగా మనం భావించవచ్చు. " సూందలికం"ను వేదం వేంకటరాయశాస్త్రి గారు 'మాండలిక భాష' అని వ్యవహరించారు. గిడుగు రానుమూర్తి పంతులు గారు 'మాండలీకం', 'మాండలీయక భాష' అని అన్నారు. మొత్తం మీద మాండలిక భాష అంటే నిర్ణీతమైన మండలంలో ప్రధాన భాషలో భాగమై, ఆ భాష కంటే కొంత మే వెలుగొందేది. భాష విశాలమైంది. మాండలిక భాష పరిమితమైంది.

భాషా వ్యవహర్తల్లో ఎక్కువ స్థాయిలో వున్నవారి మాండలిక భాషను " ప్రామాణిక మాండలికం" (Standard Dialect) అని అంటారు. తక్కువ స్థాయిలో వున్నవారి మాండలిక భాషను "న్యూనప్రామాణిక మాండలికం" (Sub-Standard Dialect) అని అంటారు. దీనికి సంబంధించి కొందరు భాషాశాస్త్రవేత్తల అభిప్రాయాలు పరిశీలిద్దాం.

1**. హేమనీ :**

"Sub divisions of a language are referred to as dialects"

- Historical Linguistics an Introduction, P.

*భాషలోని ప్రాంతీయ భేదాల్ని మాండలికాలని అంటారు.

2. ఆచార్య పి.యస్.సుబ్రమణ్యం :

ఒకే భాషకు ప్రజల వ్యవహారంలో పదాలలోనూ, వాటి ఉచ్చారణలోనూ, ప్రత్యయాలలోనూ, పదాల అర్థాలలోనూ, భేదాలు వుండి ఆ భాషలో రకాలు వుంటాయి. ఒకే భాషకు వున్న ఇలాంటి రకాల్ని "మాండలికాలు" (Dialects) అని అంటారు.

- ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు పులు

3. మాండలిక భాష - పర్యాయపదాలు .

మాండలిక భాషకు 'ఉపభాష', 'ప్రాదేశికభాష', 'ప్రాంతీయభాష' అనే పర్యాయపదాలు (Synonyms) కూడా వున్నాయి. మాండలిక భాషను ఆంగ్లంలో 'డైలర్ (Dialect) అని అంటారు. భాషలో వుండే ప్రాంతీయమైన భేదాల్ని అధ్యయనం చేయడాన్ని Dialectology అని అంటారు. ఈ "Dialect" అనే ఆంగ్ల పదం ఫ్రెంచి "Dialecte" అనే పదం నుంచి

ఏర్పడింది. ఫ్రెంచి "Dialecte" అనేపదం లాటిన్ 'Dialectus' నుండి వచ్చింది. "Dialectus" లాటిన్ పదం 'Dialektos' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది.

4. మాండలిక భాష పరిశోధన :

పాశ్చాత్య దేశాల్లో ప్రారంభంలో 1881 లో జర్మనీ భాషకు చెందిన భాషా భేదాల్ని గూర్చి జార్జ్ వెంకర్ అనే ప్రముఖ భాషావేత్త మొదటిగా కృషి చేశాడు. అయితే ఆయన అధ్యయనం శాస్త్రీయ రీతిలో కొనసాగలేదు. పెక్కుమంది భాషావేత్తల కృషి ఫలితంగా 1943 నాటికి విదేశాల్లో మాండలిక భాషలపై విశేష పరిశోధన జరిగింది. తర్వాత మాండలిక పటాలు ప్రకటించ బడ్డాయి.

ప్రపంచ భాషల్లో మాండలిక భాషా పరిశోధన ఎక్కువగా ఇంగ్లాండులో జరిగింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మాండలిక పరిశీలన జరిపిన ఘనత కేరళ రాష్ట్రానికి దక్కుతుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లోనూ, ఇతర ప్రాంతాల్లోనూ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ మాండలికాల మీద పరిశోధన జరిగింది. జరుగుతుంది.

5. మాండలికాలు - ప్రధాన లక్షణాలు :

1. ప్రధాన భాషలో, ప్రామాణిక భాషలో భాగంగా వుండటం.

2. భాషా వ్యవహర్తల మధ్య పరస్పర అవగాహన (Intelligibility) క్షమత్వం కోల్పోకుండా వుండడం.

3.పరిమిత ప్రదేశంలో అంటే నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే వ్యవహరించడం.

4.ముద్రించిన ప్రామాణిక సాహిత్యం లేకపోవడం.

5. న్యూనప్రామాణికం (Sub-standard) గా వుండడం.

6. కొన్ని పదాల్లో క్రియారూపాల్లో ప్రాంతీయ వైలక్షణ్యం పాలు ఎక్కువగా వుండడం

7. పరిసర భాషల్లోని పదాల్ని గ్రహించి, ప్రామాణిక పదాలకు బదులుగా వాడడం,

8.క్రమక్రమంగా ప్రధాన భాషతో అంటే ప్రామాణిక భాషతో దగ్గరకు రావడానికి ప్రయత్నించడం.

6. మాండలికాలు ఏర్పడేతీరు :

మాండలిక భాషలు ఆవిర్భావానికి కాలక్రమంగా భాషల్లో కలిగే మార్పులు, భాషా వ్యవహర్తలు వలసపోవటం, ప్రధాన కారణాలుగా కన్పిస్తున్నాయి. మాండలిక భాషలు ప్రదేశాన్ని బట్టి, కాలాన్ని బట్టి ఏవిధంగా ఏర్పడ్డాయో ఇండో- యూరోపియన్ భాషల్ని, ద్రావిడ భాషల్ని పరిశీలించిన తర్వాత మనకు అర్థమవుతుంది.

మూలభాషల (Proto-Languages) లోని మాండలికత వల్లే భిన్న భాషలు ఏర్పడ్డాయని భాషాశాస్త్రజ్ఞుల అభిప్రాయం. ద్రావిడ భాషా వ్యవహర్తలు క్రీ.పూ. 3000 సంవత్సర కాలం నుంచి ఉత్తర భారతదేశం నుంచి మధ్య భారతదేశానికి తర్వాత దక్షిణ భారతదేశానికి వచ్చారు. మూలద్రావిడ భాషలో ప్రధానంగా ఉత్తర ద్రావిడ భాషలు, మధ్య ద్రావిడ భాషలు, దక్షిణ ద్రావిడ భాషలు అనే మూడు మాండలికాలు ఏర్పడ్డాయి. ఒకే భాషా కుటుంబానికి చెందిన భాషలైనప్పటికీ ఇద్దరు వ్యక్తుల మధ్య మాట్లాడేటప్పుడు ఏ - మాత్రమూ అవగాహన లేకపోతే వారు మాట్లాడే భాషల్ని భిన్న భాషలు గానే భావించాలి. ఈ రీతిగా ఒకే భాష పలుభాషలుగా మారడానికి అవకాశం వుంది. శబ్దార్థ పరిణామాలు భిన్నభాషణ ఆవిర్భావానికి కారణాలయ్యాయి. ఈవిధంగా ఏర్పడిన ఈ కింది ద్రావిడ భాషల్ని చూడండి.

ఎ. ఉత్తర ద్రావిడ భాషలు :

1. బ్రాహ్మీయి, 1. కుడుఖ్, 3. మాల్తో

బి. మధ్య ద్రావిడ భాషలు:

1. తెలుగు, 2. గోండీ, 3. కొండ, 4. పెంగ్, 5. ముండ,6. కూయి, 7.కువి, 8. కోలామీ, 9. నాయకీ, 10. పర్జీ, 11. గదబ, 12. ఒల్లారి.

పి. దక్షిణ ద్రావిడ భాషలు:

1. తమిళం, 2. కన్నడం, 3, మలయాళం, 4. కొడగు, 5. తుళు, 6. కోత, 7. తొట్ల, 8. బడగ.

ఒకే మూలద్రావిడ భాష కాలక్రమేణా మాండలికాలుగా విడివడిన కారణంగా 23 ద్రావిడ భాషలుగా ఏర్పడడం ప్రత్యేక విశేషం. భాషలో మాండలికాలు ఏర్పడడానికి కొన్ని ప్రధానమైన కారణాలున్నాయి. అవి ఇవి:

1. వ్యవహర్తల సంఖ్య పెరగడం.

2.వ్యవహార ప్రాంతం పెరగడం. వ్యవహార ప్రాంతం విస్తృతి వల్ల భాషా వ్యవహర్తల మధ్య భాషా

వైరుధ్యం కలిగి, భిన్న మాండలికాలు ఏర్పడతాయి.

3.మాతృ భాషా ప్రాంతం నుంచి దూరం అవడం.

4. కొత్తగా విస్తరించిన ప్రాంతాల్లో కొత్త భాషలతో కలియడం.

5. నూతన ప్రాంతాల్లోని వాతావరణం, శీతోష్ణస్థిత్యాది పరిస్థితుల్లో భేదాల వల్ల కొత్త భావాల్ని బోధించే పదాల్ని కొత్తగా సృష్టించడం లేక స్థానిక భాషల్లోని పదాల్ని ఆదానం చేసుకోవటం,

లేక పాత మాటలనే కొత్త అర్థాలతో వుపయోగించడం. మొదలైన ప్రయత్నాల వల్ల కొత్త కొత్త పదాలు ఏర్పడడం.

6. నగరాలు, రాజధానులుగా ఏర్పడడం, ఆ నగర భాష ప్రామాణికం కావడం.

7.ప్రజల విద్యా సంస్కారాదుల్లో భేదం వుండడం.

8. ఒకే భాషా ప్రాంతం రాజకీయంగా భిన్న సీమలుగా విడగొట్టబడడం వల్ల కూడా మాండలికాలు ఏర్పడ్డాయి.

ఉదాహరణకు రాయలసీమ, సర్కారు, తెలంగాణా ప్రాంతాలు.

9. భిన్న వర్తుల్ని అవలంబిస్తూ వుండడం.

10. వ్యవసాయ, చేనేత, జాలరి, కుమ్మరి, కమ్మరి మొదలైన వృత్తుల వారు పనిముట్లనూ, చేసే పనులనూ, బోధించే పదాలు ఆయా వృత్తులకూ, ఆయా ప్రాంతాలకూ పరిమితమై వుండడం..

11. బ్రహ్మాండమైన పర్వత శ్రేణులు, నదులు, అడవులు మొదలైనవి రాకపోకలకు ప్రతిబంధకాలై భాషా వ్యవహారంలో భేదాలకు కారణం అవడం.

12. ఆంధ్రదేశానికి పొరుగున వున్న తమిళనాడు, మహారాష్ట్ర, ఒరిస్సా, కర్ణాటక దేశాలతో భౌగోళికమైన సరిహద్దులు స్పష్టంగా లేకపోవడం.

13. ఒకే ప్రాంతంలోని ప్రజలు విభిన్నమైన సాంఘిక, ఆర్థిక పరిస్థితులకు చెందిన వారై వుండడం.

14. ప్రాచీన కాలంలో రాకపోకలకు సరైన సదుపాయాలు లేకపోవడం కారణంగా భాషా వ్యవహర్తల పరస్పర సంబంధాలు సన్నగిల్లి భాషా వ్యవహారంలోని సమరూపత లోపించి మాండలికాలు ఏర్పడతాయి.

15. ఒక ప్రాంతానికి వలసవెళ్ళి, స్థిరపడితే పరిస్థితులకు అనుగుణంగా భాష నూరుతుంది. భాషా వ్యవహర్తలు వలస వెళ్ళేటప్పుడు ఆయా ప్రాంతాల్లో వేరే విధంగా వున్న వాతావరణం, జంతువులు, పక్షులు, చెట్లు స్వీయ భాషను ప్రభావితం చేస్తే మాండలికాలు ఏర్పడ్డాయి.

16. భాష మార్పుకులోనుకావడం సహజం. భాషలో శబ్దార్థాలు మార్పులు చోటుచేసుకుంటాయి. భిన్న ప్రాంతాల ప్రజల భాషలో శబ్దార్థాల పరిణామం చెందిన కారణంగా ఒకే భాషలో భిన్న మాండలికాలు ఏర్పడతాయి.

17. రాజకీయ కారణాల వల్ల కూడా మాండలికాలు ఏర్పడతాయి. నిజాం పాలకుల పరిపాలన వల్ల తెలంగాణా ప్రాంతంలో నసీబు, జమానా, గల్లీ, దోస్తి లాంటి పదాలు చేరడం వల్లే తెలంగాణా మాండలికాలు ఏర్పడ్డాయి.

18. ఇప్పుడు మనకు వున్న రేడియోలు, టి.వి.లు, వార్తాపత్రికలు, సినిమాలు, టెలిఫోన్లు మున్నగు ఆధునిక సౌకర్యాలు పూర్వం లేవు. కాబట్టి సమాచారం చేరవేతలోని (Distance) అసౌకర్యాల వల్ల కూడా మాండలికాలు ఏర్పడతాయి.

7. మాండలికాలు - ప్రయోజనాలు :

మాండలికాల వల్ల అనేక ప్రయోజనాలున్నాయి.

- మాండలికాలు భాషకు సజీవ చిహ్నాలు. జీవభాషకు మార్పులు సహజం. కాబట్టి ఈ మార్పు వల్ల భాషా రూపాన్ని గ్రహించడమే మాండలికాల ప్రత్యేకంగా చెప్పవచ్చు.
- భాషా స్వరూపాన్నే కాక భాషాచరిత్రను కూడా మాండలికాల వల్ల తెలుసుకోవచ్చు.

3. మాండలిక పరిశోధన వల్ల ప్రత్యేక నిఘంటు నిర్మాణం చేయవచ్చు.

4. ఒకే పదానికి గల ఉచ్చారణ, అర్థభేదాల్ని సులభంగా గుర్తించవచ్చు.

5. ఒక కాలంలో ఏకరూపంగా వున్న పదాలు కాలక్రమంలో భిన్న రూపాలుగా స్థిరపడతాయన్న విషయాన్ని తెలుసుకోవచ్చు.

6.మాండలికాల వల్ల ప్రాచీన గ్రంథాల్లో వచ్చిన పదాలకు స్పష్టార్థ నిరూపణ సాధ్యమవుతుంది.

7 ప్రాచీన కవి రాసిన రచనల్లోని పదాల్ని ఆధారంగా చేసుకొని ఆ కవి ఏ ప్రాంతానికి

చెందినవాడో స్పష్టంగా తెలుసుకోవచ్చు. కవులు వాడిన మాండలికాల్ని బట్టి వారు ఏ ప్రాంతానికి

చెందిన వారో నిర్ధారించవచ్చు.

ఉదాహరణకు 'గునపం', 'గెడ్డపార' పదాలు పింగళి సూరనకు ముందున్న కవులు ఎవ్వరూ ప్రయోగించలేదు. ఇవి గోదావరి మాండలిక పదాలు. తిక్కన, భారతంలో 'మోట' అనే అర్థంలో 'కపిల' అనే పదాన్ని వాడాడు. 'కపిల' పదం నెల్లూరు ప్రాంతంలో వ్యవహారంలో వుంది.

8. మాండలిక పదాల్ని బట్టి ప్రజలు ఏయే దిక్కులుగా వలస పోయింది మనం ఊహించవచ్చు. 8.

ఉదా॥ భాగవతకర్త పోతనలో రాయలసీమ పదాలు కన్పించడం.

9.ఒక ప్రాంతంలో వ్యవహారంలో లేని పదాల్ని మాండలిక వ్యవహార ప్రాంతం నుంచి సమకూర్చుకోవడం ద్వారా ప్రధాన భాషను సుసంపన్నం చేయవచ్చు.

10. మాండలికాల ద్వారా సాంఘిక, రాజకీయ చరిత్రకూ భాషకూ వున్న పరస్పర సంబంధాన్ని తెలుసుకోవచ్చు. మాండలిక పద వ్యాప్తిని అనుసరించి సాంఘిక రాజకీయ హేతువుల్ని కూడా గ్రహించవచ్చు.

11. గ్రాంథిక రూపాలు మాండలికాలు గానూ, మాండలికాలు గ్రాంథిక రూపాలుగానూ మారుతాయి.

12. రానురాను మాండలికాలు, ప్రామాణిక భాషలో ప్రవేశించాక కాలక్రమేణా నశిస్తాయి.

13. మాండలిక పరిశీలన వల్ల భాషకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ మాండలికాలు

భాషకు, వైవిధ్యాన్ని, సౌందర్యాన్ని పెంపొందిస్తాయి.

8. మాండలికాలు - పరిశీలనా పద్ధతులు :

మాండలిక పరిశీలనా పద్ధతులు ఇవి:

A.ఏదో ఒక పదాన్ని తీసుకొని ఆ అర్థంలో మిగిలిన ప్రాంతాల వారు ఏమని వాడుతున్నారో అని పరిశీలించడం.

B. దేశమంతటా ఒకే శబ్దం ఉచ్చారణ భేదాలతో వున్న వాటిని గ్రహించడం.

C. వ్యాకరణ ప్రక్రియల్ని వాటి విశేషాల్ని సేకరించడం.

ఎ.ఏదో ఒక పదాన్ని తీసుకొని ఆ అర్థంలో మిగిలిన ప్రాంతాల వారు ఏమని వాడుతున్నారో అని పరిశీలించడం:

ఒకే అర్థం తీసుకొని మిగిలిన ప్రాంతాల్లో ఆ పదానికి ఏ మాట వాడుతారో ప్రతీతి. పల్లెకి తిరిగి సేకరించడం. 'నాగలి' అంటే పొలం దున్నే పనిముట్టు. దీనికి నాంగలి, నాగెలు, నాగేలు 'మడక' అనే పదాలు వ్యవహారంలో వున్నట్లు పరిశోధన వల్ల తేటతెల్ల మవుతుంది. పైన చెప్పిన మాటల్లో 'మడక' అనే పదం తప్ప మిగిలిన పదాలన్నీ ఇంచుమించు రూపాంతరాలు. అంటే చారిత్రకంగా ఒకే ప్రాచీన శబ్దం నుంచి ఏర్పడినవని నిర్ధారించవచ్చు. 'నాంగేల్' అనేది ప్రాచీన రూపం. 'మడక' దానికి పర్యాయపదం.

మాండలిక భాషా భేదాలు సాధారణంగా శబ్దార్థాల్లోని పరిణామాల్ని బట్టి కొత్త రూపాన్ని పొందుతుంటాయి. ఒకే పదం భిన్న కాలాల్లో భిన్న మండలాల్లో అర్థపరిణామం చెందుతుంది. ఉదాహరణకు 'కంపు' అనే పదానికి 'సుగంధం' అని ప్రాచీన అర్థం అయితే నేడు 'సుగంధం' అనే అర్థంలో కాక 'దుర్గంధం' అనే అర్థంలో వాడబడుతుంది.

'చీర' అంటే వస్త్రమని ప్రాచీన అర్థం. నేడు ఆడువారు మాత్రమే కట్టుకొనే

'కోక' అని నవీనార్థం.

'తగవు' అనే మాటకు న్యాయమని, ధర్మమని ప్రాచీన అర్థం. నేడు న్యాయం కోసం జరిగే పోట్లాట అనీ, ధర్మనిర్ణయం కోసం జరిగే వివాదమనీ అర్థం.

'రేపు' అంటే ప్రాతఃకాలమని ప్రాచీన అర్థం. నేడు 'రేపు' అంటే 'మరుసటి రోజు' అని అర్థం.

'వగలు' అంటే రీతులు అని ప్రాచీన అర్థం. నేడు 'ఒయ్యారం' అని అర్థం. 'చేను' అంటే 'పైరు' లేక 'పంట' అని తీర ప్రాంతపు వారు వ్యవహరిస్తున్నారు. 'పొలం* అని పశ్చిమాంధ్రవారు వాడుతారు.

'పప్పులు' అంటే పప్పుధాన్యాలని కోస్తావారు వ్యవహరిస్తారు. 'వేయించిన సెనగ పప్పు' అనే అర్థంలో గ్రామీణులు వాడుతున్నారు. కంది, పెసర, మినప మొదలైన వాటిని 'పప్పు' అని ఉత్తరమండలాల వారు వ్యవహరిస్తున్నారు. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో ఇదే వ్యవహారం వుందని తెలుస్తుంది. 'బేడ' లు అంటే రాయలసీమలో 'పప్పులు' అని అర్థం.

'బేడలు' అంటే నయాపైసలు రాకపూర్వం వుండే మానం రెండణాలు అని సర్కారు. మండలాల వారి వ్యవహారం. రూపాయలు, అణాలు, కాసులు, దమ్మిడీలు, వుండే మానం. ఇప్పుడు వ్యవహారంలో లేదు.

భి. ఆంధ్రదేశమంతటా ఒకే పదం ఉచ్చారణ భేదాలతో వున్న వాటిని గ్రహించడం:

1. పన్నీ - పన్నె వన్య - పైన
2. నాగలి నాగల నాంగలి - నాగెలి నాగేలి నాగేలీ

3. బొత్తం - బొల్తాను - బొత్తం - బొత్తాయి.

4. తిరగమోత తిరగమాత తిరగబోత తిరగణాత

సి. వ్యాకరణ ప్రక్రియల్ని వాటి విశేషాల్ని సేకరించడం :

1. క్రియారూపాల్లో మాండలిక భేదం గుర్తించడం

2. వ్యతిరేకార్థకంలో భిన్న మండలాల్లో భిన్న రూపాలు చాలా స్పష్టంగా కన్పిస్తున్నాయి.

3. భావార్థకాల్లో గుంటూరు ప్రాంతానికి ఇతర ప్రాంతానికి చాలా తేడాలు కన్పిస్తున్నాయి.

4. ఇంకా నామవాచకాల్లో, సర్వనామాల్లో, అవ్యయాల్లో భిన్న మండలాల్లో భేదం కన్పిస్తుంది.

పైన చెప్పిన మాండలిక పరిశీలనా పద్ధతుల ద్వారా భిన్న మండలాల్లో వున్న ఒకే పదం ఏయే రూపాల్లో వుందో తెలుసుకోవడానికి అవకాశం వుంది. మాండలిక పరిశీలన వల్ల భాషకు ఎనలేని మేలు జరుగుతుంది.

9. వ్యవహార భేదకరేఖలు (Isoglosses) :

తెలుగుభాషలో జరిగిన మాండలిక పరిశీలన ఇప్పటివరకు ప్రధానంగా పదాల వాడుక లక్ష్యంగా జరిగిందే కాని భాషా మండలాలు నిరూపించే ఉద్దేశంతో చేసింది కాదు. వృత్తుల్లో వున్న పదాల్ని కోశస్థం చేసే దృష్టితో చేసింది. కాబట్టి మాండలిక పరిశీలన స్థూల దృష్టితో చేసింది మాత్రమే అనే విషయం మనం గుర్తుంచుకోవాలి. ఈ రీతిగా గీసిన పటాల్లో వాడుక మారిన ప్రతిచోట గుర్తులు మార్చాలి. ఇలాంటి గుర్తులన్నింటినీ ఒకవైపుకు వచ్చేటట్లు ప్రత్యేకంగా వేరుచేసి పటంలో గుర్తించి, గీసిన గీతనే 'వ్యవహార భేదకరేఖ' (Isogloss) అని అంటారు. ఒక విలక్షణ ఉచ్చారణ లేక పదమో వ్యాపించిన ప్రాంతాల నుండి వేరుచేసే రేఖనే 'వ్యవహార భేదకరేఖ' అని అంటారు.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ పటంలో 'పేడ'ను 'పెండ' అని వ్యవహరించే తెలంగాణా ప్రాంతాన్ని ఒక గీత వల్ల మిగిలిన ప్రాంతాల నుంచి వేరుచేసి చూపించవచ్చు. ఇది ఒక వ్యవహార భేదక రేఖ.

ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారి ఆధ్వర్యంలో రూపొందించబడిన వృత్తి పదకోశం తెలుగులో వ్యవహార భేదకరేఖల్ని (Isoglosses) గుర్తించడానికి వుపయోగపడుతుంది. వ్యవహారభేదక రేఖలు భాషా స్వరూపాన్ని తెలుసుకోవడానికి పనికి వస్తాయి.

10. మాండలిక పటాలు (Dialect Atlas):

ప్రాంతీయ భేదాల్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మాండలికాల్ని జాగ్రత్తగా గుర్తించి, ఏదో ఒక వర్గానికి చెందిన వారి వాడుకకు సంబంధించిన పదాల వివరాలు, ఒక పద్ధతి ప్రకారం సేకరించాలి. ఇలా సేకరించిన వాడుక పదాలకు ఒక్కొక్క దానికి ఒక్కొక్క సంకేతం పెట్టుకొని, ఆంధ్రప్రదేశ్ పటంలో గుర్తించాలి. వాడుక మారిన చోటు, తప్పనిసరిగా సంకేతం మారుతుంది. ఈ రీతిగా సిద్ధం చేసుకున్న పటాల్ని మాండలిక పటాలు (Dialect Atlas) అంటారు. మాండలిక పటాలు వృత్తి పదకోశాల్లోనూ, "తెలుగు భాషా చరిత్ర లోనూ చోటుచేసుకున్నాయి.

పదాలు ప్రధానంగా గీచిన పటాల్ని 'Word Atlas' అనీ, ధ్వనులు ప్రధానంగా చిన పూల్స్ని "Phonotic Atlas' అనీ, వ్యాకరణ విశేషాలు లక్ష్యంగా గీచిన పటాల్ని, Grammatical Atlas' అని అంటారు.

11. తెలుగు భాష- వ్యావహారిక మండలాలు- ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి:

ప్రముఖ భాషాశాస్త్రజ్ఞులు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు 'తెలుగునాడు' ను వివిధ వృత్తిపరమైన పదకోశ పరిశోధన ఆధారంగా, నాలుగు భాషా వ్యావహారిక మండలాలుగా విభజించారు.

ఎ.పూర్వమండలం / కళింగ ప్రాంతం /

బి. మధ్యమండలం / కోస్తా ప్రాంతం /

సి. దక్షిణమండలం / రాయలసీమ ప్రాంతం /

డి. ఉత్తరమండలం/ తెలంగాణా ప్రాంతం /

ఎ. పూర్వమండలం/ కళింగ ప్రాంతం:

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలు 16వ శతాబ్దం వరకు కళింగ రాజ్యంలో భాగంగా వున్నాయి. కలింగుల దేశం కాబట్టి దీనికి కళింగ దేశమని పేరు వచ్చింది. కళింగ ప్రాంతాన్ని పూర్వ మండలంగా పిలుస్తారు. ఈ జిల్లాల్లోని భాష ఈనాటికీ మిగిలిన తెలుగుదేశంలోని జిల్లాల్లోని భాష కంటే విలక్షణంగా వుంటుంది. దీనికి కారణం ఒరియా భాషా ప్రభావం ఎక్కువగా వుండడమే.

పూర్వమండలంలోని భాష ఇతర మండలాల్లోని భాషకన్నా, విలక్షణంగా ప్రత్యేకంగా వుంటుంది. కళింగ ప్రాంతంలో 'తూము' అనే మాటకు బదులుగా 'మదుం' అని వ్యవహరిస్తారు. 'కాడి' ని 'పూజ/పూరు' అని అంటారు. 'కర్రు' ను 'నక్కు' అని అంటారు. 'సజ్జల'ను 'గంటి/గంటి అని అంటారు. పశువుల్ని ఈ ప్రాంతంలోని వారు 'సొమ్ములు' అని అంటారు. 'సొమ్ము' అంటే ఐశ్వర్యం, ధనం అనే అర్థాలు ఇతర మండలాల్లో వున్నాయి. ప్రాచీన కాలంలో ద్రావిడులకు పశుసంపదే మూలం. 'సొమ్ము'లు అనే విషయం మన అందరికీ తెలిసిందే. కాబట్టి సొమ్ములు అంటే పశువులనే అర్థం నేటికీ పూర్వమండలంలో వుంది. 'కలుపు' ను కలింగ ప్రాంతంలో 'గాబు' అని వ్యవహరిస్తారు. తలుపుకు వేసుకొనే గొళ్లం/గొళ్ళెం/ను 'గొలుసు' అంటారు. 'నేను'కు చుట్టూ వేసే కంచెను 'ఎలుగు' అంటారు. "దువ్వెన ను పూర్వమండలంలో పైన/పన్ని/పన్నె అని అంటారు. ఇలా పూర్వమండలానికి ఇతర మండలాలకు తేడాలు చాలా స్పష్టంగా కన్పిస్తాయి.

1. క్రియాపదాలు :

కళింగ ప్రాంతంలో క్రియాపదాల్లో మాండలిక భేదం సుస్పష్టంగా కన్పిస్తుంది..

ఈ మండలంలోని మాండలిక పదాలకు ఇతర మండలంలోని పదాలకు తేడా పరిశీలించండి.

ఉదా॥ పూర్వమండల భాష (కళింగ జిల్లాల భాష)	**మధ్యమండల భాష (కోస్తా జిల్లాల భాష)**
వెళ్లొచ్చేశాడు/వచ్చేశాడు.	వచ్చేడు.
తెచ్చేశాడు.	తెచ్చేడు.
ఇచ్చేశాడు.	ఇచ్చేడు.
చేసేశాడు.	చేసేడు.
కట్టేశాడు.	కట్టేడు

2. ధ్వనుల మార్పులు :

ఉదా॥ మన్వరాలు	మనవరాలు
పిల్లేదు	పిలవలేదు
కడత	కణత
మిర్వకాయ	మిరపకాయ
కల్లేదు.	కలవలేదు
సేలా	చాలా
వడుకు	వణుకు

3.పిలుచు, కలుసు క్రియలు కొందరి వ్యవహారంలో వ్యతిరేకార్థక ప్రత్యయంలో పిల్, కల్లా వుంటాయి.

ఉదా॥ పిల్- లేదు	పిలవలేదు
కల్ –లేదు	కలవలేదు
పిలను	పిలవను.
కలను	కలవను
పిలొద్దు	పిలవొద్దు
కలొద్దు.	కలవొద్దు

4.పూర్వమండలంలో ఆవశిష్ట రూపాలు చోటుచేసుకున్నాయి.

ఉదా॥ మట్టు	తొక్కు
నూలు	నువులు

5.కళింగ ప్రాంతంలోని మాండలిక పదాలు పరిశీలిస్తే కొన్ని ప్రత్యేకతలు స్పష్టంగా కన్పిస్తాయి.

ఉదా॥

ఎ. పూర్వమండలంలో దూరాన్ని సూచించడానికి 'అక్కడ' అని అంత దగ్గర సూచించడానికి 'ఇల్లిక్కడ' అని వ్యవహరిస్తారు

. బి. కళింగ ప్రాంతంలో 'ఆవల' అనడానికి 'అవతల' అని అంటారు. 'అనడానికి 'ఇవతల' అని వ్యవహరిస్తారు.

సి. సంఖ్యా వాచకాల్లో 'వంద'కు బదులుగా 'నూరు' అనే పదాన్ని వారి 'నూరు' అనేది అచ్చ తెలుగుపదం.

డి. కళింగ ప్రాంతంలో 'నేను' అనే సర్వనామానికి 'నాను' అని వా

ఇ. ఈ మండలంలో ద్వితీయ విభక్తికి బదులుగా షష్ఠీ విభక్తిని వారి

ఉదా॥ నీకు రమ్మన్నారు / నిన్ను రమ్మన్నారు /

దేవుడికి ఎంత ప్రార్థించినా / దేవుణ్ణి ఎంత ప్రార్థించి

6.పూర్వ మండలంలోని పదాల్ని, పదబంధాల్ని పరిశీలిస్తే చాలా వింతగా వు ఇతర మండలాల్లోని వారికి ఈ పదాలు అర్థం కావు.

ఉదా॥ పూర్వమండల పదం	అర్థం
మెతుకులు, బువ్వ	అన్నం
మార్పులు	పెద్ద చేపలు
మిట్టల	చిన్న చేపలు
చితకలు, నీసు	మాంసం
ఈ రకత్తి	వియ్యపురాలు
పల్లకో	మాట్లాడకు
నెయ్యిలు	పేలాలు
జిబ్బి	అన్నం వార్చేటప్పుడు వుపయోగించేవెదురుపుల్లలతో అల్లిన వెడల్పాయిన మూకుడు
పెన(డ)క	ఇంటి పైభాగం
కంప	కొబ్బరి చీపురు
కమాను	కేంపు
కునికెయ్యడం	చచ్చిపోవడం
గల్లా	కిరోసిన్ పంప్

గొల్లు	అల్లరి
దుక్కి పూయు	బండికి ఎడ్లు కట్టడం
నాగులు	చెవులకు పెట్టుకునే ఆభరణం
పలకర్ర	పళ్ళు తోముకొనే పుల్ల
వలం	లావు
" అప్పు	అక్క
అప్పడం తీయు తీయడం	పొలంలో నీరు పోవడానికి కాలువ
అరక	మంచం
ఇందల	ఇందులో
ఇకటం	పరాచికం
ఇడుకొను	ఉంచుకోవడం
ఊజు	చేపలు పట్టుకొనే ఊత
ఎడ్లు	గొడ్లు/ఎద్దులు

7. పూర్వమండలంలో ఒరియా పదాలు :

పూర్వమండల ప్రాంతం ఒరిస్సా రాష్ట్రానికి దగ్గరగా వుండడం వల్ల అనేక ఒరియా పదాలు ఈ ప్రాంతంలో చేరాయి.

ఉదా॥ కంబారి, బుగత, భోగట్టా మొదలైన పదాలు ఈ విధంగా చేరినవే.

బి. మధ్య మండలం / కోస్తా ప్రాంతం :

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, జిల్లాలోని తెలుగుభాషను మధ్యమండల భాషగా వ్యవహరిస్తారు.

ఉదా||

వచ్చేడు, ఇచ్చేడు, కొచ్చేడు, కాడి, ఏడికర్ర, ఆనప/బ/కాయ, మోట తూము, కాడి, నాగలి, కర్రు, పేడ, చక్రం, గోంగూర, కలుపు, దువ్వెన, పప్పులు, పునాది, పశువులు, గేదె / బర్రె మొదలైన పదాలు ఈ మండలానికి చెందినవే.

ఈ ప్రాంతం తెలుగుదేశంలో సుభిక్ష ప్రాంతమై సస్యశ్యామల శోభితమై సిరి సంపదలతో వెలుగొందుతున్న కారణంగా ఈ మాండలిక భాష తెలుగుదేశం లో ప్రామాణిక భాషగా వెలుగొందుతుంది. ఈ మాండలిక భాషలోని పదాలు, పద సంపుటాలు, చలనచిత్రాల్లోనూ, టి.వి.ల్లోనూ, వార్తాపత్రికల్లోనూ, కథల్లోనూ, నవలల్లోనూ, వుపయోగించబడుతున్నాయి. ఈ మండల భాషపై సంస్కృత భాషా ప్రభావం బాగా కన్పిస్తుంది. తెలుగులో తొలి అనువాద కవి అయిన నన్నయ ఈ ప్రాంతానికి చెందినవాడే. అంటే మహాభారతం మధ్యమండలం నుంచి వచ్చిందన్నమాట. ఇతర మాండలిక భాషా వ్యవహర్తల కంటే ఈ మండలంలోని భాషా వ్యవహర్తల వ్యవహారంలో సంస్కృత పదాల ప్రాచుర్యం ఎక్కువగా కన్పిస్తుంది.

1. క్రియా రూపాలు :

ఉదా||

మధ్యమండలం	ఇతర మండలం
తిన్నాడు.	తిట్టినవాడు/ తిట్టినాడు.
పోయేడు	పోయినాడు.
కొన్నాడు	కొట్టినాడు
తెచ్చేడు.	తెచ్చినాడు.
చేసేడు	చేసినాడు.
గెంతేడు	గెంతినవాడు/గెంతినాడు

2. బహువచన రూపాలు:

రోకలి + లు - రోకండ్లు

పుండు+లు - పుండ్లు

తిరగలి + లు- తిరగండ్లు

మొదలైన బహువచన రూపాలకు బదులుగా రోకళ్ళు, పుళ్ళు, బళ్ళు, తిరగళ్ళు అనే రూపాలు

మధ్య మండలంలో కన్పిస్తాయి.

3. అచ్చతెలుగు పదాలు :

తూర్పుమండలంలో బాల్చీ, బాల్టీ అని వాడుతుండగా మరికొన్ని మండలాల్లో బొక్కెన అని వ్యవహరిస్తుండగా, ఈ మధ్య మండలంలో 'చేద' అనే అచ్చ తెలుగు పదాన్ని వాడుతారు.

సి. దక్షిణ మండలం / రాయలసీమ ప్రాంతం /

అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్ని దక్షిణ మండలంగా పిలుస్తారు. తెలుగుదేశంలోని దక్షిణ మండలాన్ని శ్రీకృష్ణదేవరాయలు పరిపాలించిన కారణంగా 'రాయలసీమ' అని వ్యవహరిస్తారు.

రాయలసీమ ప్రాంతంలో 'మోట'ను 'కుల' గా వ్యవహరిస్తారు. 'కాడి'ని 'కాడిమాను/ కాడి' మానుగానూ, 'నాగలి'ని 'నాగేలి / మడక' గానూ, ఏడికర్రను నొగ/ నగ గానూ, సజ్జలను సద్దలుగానూ, పప్పులను 'బేడ'లుగానూ, గోంగూరను గోగాకుగానూ, పునాదిని గునాది/బునాదిగానూ, గొళ్ళాన్ని చిలుకుగానూ, గేదెను ఎనుముగానూ, పులిహోరను చిత్రాన్నంగానూ వ్యవహరిస్తారు.

1. బహువచన రూపాలు**:**

ఈ మండలంలోని బహువచన రూపాలు ప్రామాణిక తెలుగు కంటే ప్రత్యేకమైన విశిష్టమైన లక్షణాలు కలిగి వుంటాయి.

ఉదా||

ప్రామాణిక తెలుగు	**దక్షిణ మండలం**
ఏరు+లు> ఏళ్ళు.	ఏర్లు
ఊరు + లు > ఊళ్ళు	ఊర్లు
ఇల్లు + లు > ఇళ్ళు	ఇండ్లు
చెల్లెలు + లు > చెల్లెళ్ళు.	చెల్లెండ్రు

2. సంఖ్యావాచకాలు :

ఉదా॥

ప్రామాణిక తెలుగు	**దక్షిణ మండలం**
1000 వెయ్యి	వేయి / వెయ్యి
500 అయిదొందలు	జనూరు
400 నాలుగొందలు	ననూ్నరు
300 మూడొందలు	మునూ్నరు
200 రెండొందలు.	ఇనూ్నరు

3. దక్షిణ మండలంలో భేదం పాటించకుండా ఇంచుమించు సకారంగానే

వ్యవహరిస్తారు.

ఉదా||

ప్రామాణిక తెలుగు	దక్షిణ మండలం
శీతాకాలం	సీతాకాలం
శుక్రవారం	సుక్రవారం
శనివారం	సెనివారం

4. నూరు - 100 :

మధ్య మాండలికంలో 'వంద' అని వ్యవహరిస్తుండగా ఈ దక్షిణ మండలంలో'నూరు' అని వాడతారు.

5. క్రియా రూపాలు :

ఉదా||

వెళ్ళినాడు.	కట్టినాడు.
నవ్వినాడు	చూపినాడు.
పోయినాడు.	తెచ్చినాడు
వచ్చినాడు	చేసినాడు

6. దక్షిణ మండలంలో

వ్యతిరేక క్రియారూపాలు	అర్థం
ఉదా||	
లేకుండా వుండింది	లేదు
చెప్పబడితే	చెప్పాల్సిన అవసరం లేదు.
చెప్పంది ఏమీ లేదు	చెప్పకూడనిది ఏమీ లేదు.
లేకుండా పోతే	లేకపోతే
తినేది కాదు	తినడం కాదు

7. పదప్రయోగాల్లో దక్షిణమండలంలోని ప్రత్యేకత:

ఉదా||

పొద్దు	రోజు, దినం

విసురుతాయి / విసుర్రాయి

మారుములు పనిముట్లు

చిన్న గుడిసె

8. దక్షిణ మండలంలోని పదాలు ఇతర మండలం వ్యవహర్తలకు అర్థం కావు.

ఉదా||

దక్షిణమండలంలోని పదాలు	అర్థం
సాబాగా	సరిగా
కువ్వాడం	పక్షపాతం
సిరిక	చేజారు
శరాయింపు	విరక్తి
కడ్యాయం	తప్పనిసరి
సంగ్యాలు	ఆచారాలు
ములాజ	సిఫార్సు
అల్లాడించు	బాగాతిను

9. నైసర్గికంగా ఈ ప్రాంతం సన్నిహితం కాబట్టి దక్షిణమండలంపై తమిళ కన్నడ భాషా ప్రభావం బాగా కన్పిస్తుంది.

i. **<u>తమిళ పదాలు</u>** :

సివిల్ కేసెస్ వచ్చి నేను చూస్తాను / తెలుగు/

సివిల్ కేసెస్ నందునాన్ సాప్పేన్ / తమిళం /

ii. **<u>కన్నడ పదాలు</u>** :

ఉదా|| కన్నడ పదం	దక్షిణమండల భాష	అర్థం
బేడ	బేడ	పప్పులు
కెలస	కెలసనం	పని
బీగం	బీగ	తాళం
కంబర	కంబార	కమ్మర
హొూన్	హొున్ను	బంగారం

డి. ఉత్తర మండలం / తెలంగాణా ప్రాంతం :

ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, మహబూబ్నగర్, మెదక్, వరంగల్,ఖమ్మం, హైదరాబాదు, నల్గొండ జిల్లాల భాషను ఉత్తర మండలంగా పేర్కొంటారు. తెలంగాణా జిల్లాల్లోని తెలుగుభాష ఉర్దూ ప్రభావానికి లోనై, ప్రత్యేక మాండలిక భాషగా రూపుదిద్దుకుంది. ఉదాహరణకు పెండి/పేడ/, దుబ్బనేల /ఇసకనేల/ పుంటికూర/ గోంగూర

1. క్రియారూపాలు :

ఉత్తర మండలంలోని క్రియా పదాలు ప్రామాణిక తెలుగు క్రియా పదాల కంటేభిన్నంగా వుంటాయి.

ఉత్తర మండలంలోని క్రియారూపాలు ఉదా||	ప్రామాణిక తెలుగు క్రియారూపాలు
కట్టిండు	కట్టేడు.
వచ్చిండు	వచ్చేడు.
తెచ్చేడు.	తెచ్చిండు

2. వర్తమానార్థక క్రియలు :

ఉదా||వస్తాడు / వస్తండు	/ వాడు/

వస్తానం / వస్తన్నాం /మేం/

వస్తాన్నాయ్ / వస్తన్నాయ్

3. నామవిభక్తులు

ఉదా||

అందుకొరకు

ఎక్కడ నుంచి

వాని దగ్గరకు

వండ్ల వరకైనా

3. తద్ధర్మ భవిష్యదర్థక క్రియల్లోని రూపభేదాలు :

4.

ఉదా||

వస్త వస్తరు

వస్తడు వస్తది

5. ఉత్తర మండలంలో అపదాది దీర్ఘాచ్చు చాలా వరకు హ్రస్వం అవుతుంది:

ఉదా||

అంటారు అంటరు

6. ఉత్తరాంధ్ర జానపదుల భాష :

ఉదా||

వాన ఆన

ఇప్పుడు యిప్పుడు

7.తెలంగాణా పదాలు ప్రామాణిక తెలుగు

ఉదా||

కాని	కాడి
తమిదె	చోడి
గారె / గిర్త	చక్రం
పుంటికూర	గోంగూర
మేడి	పేడ

8.ఉత్తర మండలంలో నిజాం నవాబుల పరిపాలన చాలాకాలం జరిగింది.ఆ కారణంగా ఉత్తర మండలంలో అనేక ఉర్దూ పదాలు చేరాయి.

ఉత్తర మండలంలో / తెలంగాణా ప్రాంతం / వాడుకలో వున్న ఉర్దూపదాలు

ఉదా||

సలామ్	నమస్కారం
కాఫిర్	నాస్తికుడు
గులామ్	బానిస
ఆఫీకు	నల్లమందు

ఈవిధంగా తెలుగుభాషలో నైసర్గిక, రాజకీయ, సామాజికాది విషయాల వల్ల ఏర్పడిన మాండలికాల స్వరూపం, భాషలో వైవిధ్యం తెలుస్తుంది.

12.మాండలికాలు- భేదాలు:

ఒకే భాష అది వ్యవహరించబడే భౌగోళిక స్థితిగతుల్నిబట్టి, దాన్ని వ్యవహరించే మనుష్యుల వివిధ స్థాయిల్ని బట్టి భిన్నత్వాన్ని సంతరించుకోగా, ఆ భిన్నత్వాన్ని పరిశీలించే శాస్త్రమే మాండలిక భాషా విజ్ఞానం. ఒక మండలం లోని భిన్న జనుల స్థాయి, స్త్రీ పురుషుల, వయస్కుల, పిల్లలు నేర్చుకునే ప్రారంభ దశ వారి భాష, వృత్తి, సంఘపరమైన వ్యావహారిక పదాల్ని మాండలిక భాషా భేదాల్ని అధ్యయనం చేయడమే మాండలిక భాషా విజ్ఞాన లక్ష్యం.

తెలుగు భాషను మాతృభాషగా సుమారు ఎనిమిదికోట్ల మంది మాట్లాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్కు చెందిన అన్ని ప్రాంతాల్లోనూ నేడు ప్రధానంగా మాట్లాడబడేది ఒకే (తెలుగు) భాష అయినప్పటికీ ఇందులో ఏక రూపత లేదు. వ్యాకరణంలో, వాక్యనిర్మాణంలో, పదాల్లో, పదాల అర్థాల్లో, ప్రత్యయాల్లో, ఉచ్చారణలో, ఒకటేమిటి అన్నింటిలోనూ, అనేక భేదాలు

కన్పిస్తున్నాయి. ఒకే పదార్థాన్ని సూచించడానికి భిన్న మండలాల్లో వేర్వేరు మాటల్ని వుపయోగిస్తున్నారు. ఈ భిన్న పదాలు ఒకటి కంటే ఎక్కువగా వుండవచ్చు. భాషా వ్యవహర్తల్లోని భిన్న భిన్న వృత్తుల్ని బట్టి ప్రాంతీయ భేదాల్ని బట్టి స్త్రీ పురుష భేదాల్ని బట్టి, సంఘంలోని స్థాయిని బట్టి, చదువును బట్టి, సంస్కారాన్ని బట్టి, ప్రాంతీయ భేదాలు ఏర్పడి మాండలికాలు ఏర్పడతాయి.

మాండలికాలు - భేదాలు :

1. వివిధ ప్రాంతాల్లోని మాండలిక భేదాలు

2. క్రియారూపాల్లో మాండలిక భేదాలు

3. భావార్థక "ట" ప్రత్యయం "డ" గా మారడం ఒకే భావాన్ని సూచించడానికి ప్రయోగించే భిన్న పద సముదాయాన్ని బట్టి కూడా

4.మాండలికాల భేదాల్ని గుర్తించవచ్చు.

5.ఒకే శబ్దం ఉచ్చారణ భేదాల్లో వుండడం .

6.వ్యతిరేకార్థంలో మాండలిక భేదాలు.

7. సమానార్థకంలో వాడుతున్న పర్యాయపదాల వల్ల కూడా మాండలిక భేదాలు ఏర్పడతాయి.

8.పరిసర భాషా ప్రభావం వల్ల కూడా మాండలిక భేదాలు ఏర్పడతాయి.

1. వివిధ ప్రాంతాల్లోని మాండలిక భేదాలు :

పూర్వమండలం	దక్షిణ మండలం	ఉత్తర మండలం	మధ్య మండలం
కళింగ ప్రాంతం	రాయలసీమ ప్రాంతం	తెలంగాణాప్రాంతం	ఇతర కోస్తా జిల్లాలు

1. వ్యవసాయ పదాలు :

లాంగలం.	నాగలి	నాగేలి/మడక	నాగలి
మోట	కపిల	మోట	మోట
మదుం	తూము	తూము	తూము
సొమ్ములు	నగలు	పశువులు	నగలు/డబ్బు

గేదె	ఎనుము	పశువు	గేదె/బర్రె/గొడ్డు

11. చేనేత పదాలు :

రాట్నం	రాట్నం/రాటకం	రాట్నం	రాట్నం
పోము	పోగు	పోగు	పోగు

iii. ఇల్లుకు సంబంధించిన పదాలు :

గొలుసు	చిలుక
గునపం	గడ్డపార
గడ్డపార	గడ్డపార/గునపం/ గడ్డపలుగు
పునాది	గునాది/బునాది

2.క్రియా పదాల్లో మాండలిక భేదాలు :

పూర్వమండలం	దక్షిణ మండలం	ఉత్తర మండలం	మధ్య మండలం
కళింగ ప్రాంతం	రాయలసీమ ప్రాంతం	తెలంగాణాప్రాంతం	ఇతర కోస్తా జిల్లాలు
వచ్చేశాడు	వచ్చినాడు	వచ్చిండు	వచ్చేడు
తెచ్చేశాడు	తెచ్చినాడు	తెచ్చిండు	తెచ్చేడు
ఇచ్చేశాడు	ఇచ్చినాడు	ఇచ్చిండు	ఇచ్చేడు

3. భావార్థక "ట" ప్రత్యయం "డ" గా మారడం :

భావార్థక "ట" ప్రత్యయం గుంటూరు మండలంలో విన్పిస్తూ వుండగా "డ". గా మిగిలిన ఆంధ్రప్రాంతాల్లో పిలుస్తున్నారు ఈ రకమైన భేదం చాలా స్పష్టంగాకనబడుతుంది.

గుంటూరు మండలం	**ఇతర ఆంధ్రప్రాంత మండలాలు**
తినటం	తినడం

కనటం	కనడం
చూడటం	చూడడం
చెప్పటం	చెప్పడం
నడవటం	నడవడం
పోవటం	పోవడం

4.ఒకే భావాన్ని సూచించడానికి ప్రయోగించే భిన్న పద సముదాయాన్ని బట్టి కూడా మాండలికాల భేదాల్ని గుర్తించవచ్చు:

భిన్న మాండలికాల వారు ఒక సమానార్థకాన్ని తెలియజేయడానికి వేరు వేరు పదాలువుపయోగిస్తారు.

ఉదా॥ అల్లుని తోలుకొని వస్తా (తెలంగాణా)

అల్లుని తీసుకుని వస్తా (ఇతర ఆంధ్రప్రాంతం)

5.ఒకే శబ్దం, ఉచ్చారణ భేదాల్లో వుండడం :

ఉదా||

1. గుండీ-బొత్తం - బొత్తం బొత్తాను బొత్తాయి

2. బకెట్ - బకెట్టు - బాల్టీ - బాల్సా - బాల్చీ - బాల్టు

3. దువ్వెన - పన్ని పన్నం - పన్య – పైన

కట్టబోక

6. వ్యతిరేకార్థంలో మాండలిక భేదాలు:

ఉదా॥కట్టకు, చెప్పకు, తినకు, వినకు, రాకు

1. కట్టకు : కట్టబాక- కట్టబాకు

   కట్టబోక-కట్టబోకు

   కట్టమాక-కట్టవాక

2. చెప్పకు:చెప్పబాక-చెప్పబాకు

   చెప్పబోక-చెప్పబోకు

   చెప్పమాక-చెప్పవాక

చెప్పాక-చప్పాకు

iii. తినకు:తినబాక-తినబాకు

తినబోక-తినబోకు

తినాక-తినాకు

iv. వినకు:వినబాక-వినబాకు

వినబోక-వినబోకు

వినమాక-వినమాక

v. రాకు :రాబాక-రాబాకు

రాబోక- రాబోకు

రాక-రాకు

<u>7.సమానార్థకాల్లో వాడుతున్న పర్యాయపదాల వల్ల కూడా మాండలిక భేదాలు గుర్తించవచ్చు :</u>

ఉదా||

దేవాలయం - కోవెల -గుడి -మందిరం

పాదరక్షలు - చెప్పులు - జోళ్ళు - పాంకోళ్ళు

గేద - ఎనుం - ఎనుంగొడ్డు -బట్టి

8. పరిసర భాషా ప్రభావం వల్ల కూడా మాండలిక భేదాలున్నాయి :

ప్రతిభాష పైనా పరిసరభాషా ప్రభావం స్పష్టంగా కనబడుతుంది. ఇందులో ఏ భాషకు మినహాయింపు లేదు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఐదు రాష్ట్రాలున్నాయి. దక్షిణాదిన తమిళనాడు, పడమర కర్ణాటక, ఉత్తరాదిన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలున్నాయి. తెలుగు భాషకు తమిళం, కన్నడం, మరాఠీ, ఒరియా భాషలు పరిసరభాషలు, తెలుగు భాష మీద పరిసర భాషల ప్రభావం బాగా కనబడుతుంది.

1. తమిళపదాలు :

చిత్తూరు, నెల్లూరు జిల్లాలు తమిళనాడుకి దగ్గరగా వుండడం వల్ల ఈ జిల్లాల్లోని తెలుగుభాషలో తమిళ పదాలు చేరాయి.

ఉదా||

సాంబారు(పులుసు) తలకాని(దిండు, తలగడ)

సాపాటు (భోజనం) వరుమానం (ఆదాయం, రాబడి)

పోకిరి(వెధవ) వాయాడి(వదురుబోతు)

కంజాం(పిసినారి) ఎక్కచక్కెం(అధికంగా, ఎక్కువగా)

ii. కన్నడ పదాలు :

అనంతపురం, కర్నూలు, మహబూబ్నగర్ జిల్లాలు కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతాలు కాబట్టి తెలుగు భాషలో చాలా కన్నడపదాలు చేరాయి. కన్నడ ప్రభావం,ఉచ్చారణలో, పదజాలంలో, పదబంధాల్లో చివరికి వాక్యరచనలో

ఉదా॥

పుంటికూర(గోంగూర) ఉద్దర, ఉద్దులు(మినుములు)

బాలేపండు(అరటిపండు) మడక(నాగలి)

అంగడి (కొట్టు)

iii. మరాఠీ పదాలు :

అదిలాబాద్, నిజామాబాదు జిల్లాలు మహారాష్ట్ర సరిహద్దుల్లో వున్నాయి. కాబట్టి మరాఠీ పదాలు తెలుగులోకి వచ్చాయి.

ఉదా||

గిరిక(బావిగిలక)

జానెం/జాడు(గడ్డికుప్ప)

v. ఒరియా పదాలు :

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు ఒరిస్సా రాష్ట్రానికి సరిహద్దుల్లో వున్నాయి. కాబట్టి అనేక ఒరియా పదాలు ఆ ప్రాంతంలోని తెలుగు భాషలో ప్రవేశించాయి,

ఉదా||

కంబారి (కింకరి, పాలేరు)

ఉబాల(ఊడ్పులు)

భోగట్టా (సమాచారం)

పకాలి(వేడిగంజి అన్నం)

కోనారి (యాదవ/గొల్ల)

పరుడు(నిచ్చెన)

ఈ విధంగా పరిసరభాషల ప్రభావం వల్ల తెలుగు భాషలో అనేక మాండలికాలు చేరాయి.

13. మాండలికాలు - వర్గీకరణ :

ఒక ప్రాంతాన్ని సమగ్రంగా నిశితంగా పరిశీలించాలంటే ఆ ప్రాంత భౌగోళిక, చారిత్రక, సాంఘిక భాషా మాండలిక విషయాల్ని తెలుసుకోవాలి. మాండలికాల్ని ప్రాంతీయ, సామాజిక, చారిత్రక, జీవశాస్త్రానుసారాలు (వయో, లింగ, భేద) అనే నాలుగు విధాలుగా వర్గీకరించవచ్చు.

1. ప్రాంతీయ మాండలికం (Regional Dialect) :

ప్రజల మధ్య వ్యవహార ప్రాబల్యం సన్నగిల్లడం వల్ల ప్రాంతీయ (ప్రాదేశిక) మాండలికాలు ఏర్పడతాయి. వీటినే స్థలమాండలికాలు అని కూడా అంటారు. వ్యక్తులు పుట్టి, పెరిగిన ప్రాంతాల ఆధారంగా ఏర్పడిన మాండలికాలు స్థలమాండలికాలు. ఈ స్థల మాండలికాలు భౌగోళిక కారణాల వల్ల ఏర్పడతాయి. రాజకీయ, సాంస్కృతిక, వాణిజ్యాదిరంగాల్లో ఏర్పడిన కొన్ని పదాలు రవాణా సౌకర్యాల వల్ల నగరాలకు, గ్రామాలకు చేరుతాయి. ప్రకృతి సహజసిద్ధమైన పర్వతాలు, నదులు వంటి అవరోధాలున్న ప్రాంతాలకు రాకపోకలు లేకపోవడం వల్ల ఆ ప్రాంతాల్లో కొత్త పదాలు చేరే అవకాశం లేదు. అలాంటి ప్రాంతాల్లో ప్రాచీన కాలంలోని పదాలే వుంటాయి. అంటే సర్వసాధారణమైన సామాజిక భాష కంటే భిన్నమైన భాష వుంటుందన్న మాట. ఇలాంటి వాటినే స్థలమాండలికాలంటారు. వాటిని ఇలా పరిశీలించవచ్చు.

పూర్వమండలం దక్షిణ మండలం ఉత్తర మండలం మధ్య మండలం

కళింగ ప్రాంతం రాయలసీమ ప్రాంతం తెలంగాణాప్రాంతం ఇతర కోస్తా జిల్లాలు

సజ్జ/సొద్దగోంగూర |జనపకూర

పుంటికూర- ఆనపకాయ-సొరకాయ/ఆనబకాయసొరకాయ/ఆనపకాయ

II**. సామాజిక మాండలికం (Social Dialects) :**

సాంఘికంగా ప్రతిబింబించే భాషా భేదాల్ని సాంఘిక భేదాలు అంటారు. సాంఘికంగా ఏర్పడిన ఈ భాషాభేదాల్ని సాంఘిక వ్యవహార భేదాలు అంటారు. ఈ సాంఘిక వ్యవహార భేదాలనే సాంఘిక మాండలికాలు అని వ్యవహరిస్తారు. సాంఘిక మాండలికం అని కూడా దీన్ని అంటారు. వ్యక్తుల సముదాయమే సంఘం. సాంఘికంగా ప్రతిబింబించే సామాజిక వ్యవహార భేదాలనే సామాజిక మాండలికాలుగా పిలుస్తారు. జీవద్భాషకు మార్పు సహజం. ఈ మార్పు కారణంగా బహురూపత, వైవిధ్యం ఏర్పడతాయి. సాంఘిక మాండలికాల్లో సామాజిక వ్యవస్థలో వున్న ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరమైన మార్పులు వ్యవహారపు మాటల్లో ప్రతిఫలిస్తాయి. భాషా వ్యవహారాల్ని చక్కగా పరిశీలిస్తే వ్యవహర్తల సాంఘిక హోదాని నిర్ధారించవచ్చు. ఈ సామాజిక మాండలికం మూడు విధాలుగా విభజించవచ్చు

1. వర్గమాండలికం, 2. కుల / వర్ణమాండలికం, 3. వైయక్తిక మాండలికం.

1. **వర్గమాండలికం (Class Dialects):** ఒక వర్గానికి సంబంధించిన వ్యవహారాల్లో ఈ మాండలికాలు వుంటాయి.

ఇవి మరల నాలుగు రకాలు. 1. ఆదాయాన్ని బట్టి మాండలికం, 11. విద్యను బట్టి మాండలికం, 11. నిరక్షరాస్య మాండలికం, V. వృత్తిని బట్టి మాండలికం.

1. **ఆదాయాన్ని బట్టి మాండలికం :**ఆదాయాన్ని బట్టి మాండలికాలు రెండు రకాలు. ఎ. అధికారాన్ని బట్టి మాండలికం, బి. అల్పాదాయాన్ని బట్టి మాండలికం.

ఏ అధికారాన్ని బట్టి మాండలికం:

దీనికి సంబంధించి అధికార భాషను ఎక్కువగా వాడతారు. సమాజంలో నాగరికులుగా చలామణి అవుతారు. పరిభాషలో ఆంగ్ల పదాలు విరివిగా చోటు వేసుకుంటున్నాయి.

ఉదా॥ పార్టీ, లంచ్, డిన్నర్, కిచెన్, మటన్, కర్రీ, టిఫిన్, మీలు

బి. ఆదాయాన్ని బట్టి మాండలికం:

సాధారణంగా చిన్న రైతులు, కూలీలు, రిక్షా తొక్కే వాళ్ళు ఈ మాండలికాన్ని వాడుతారు.

సందమామ	చందమామ
రిచ్చా	రిక్షా
లచ్చ	లక్ష
బిచ్చం	బిక్షం
కోక	చీర

రైక	రవిక
బువ్వ	భోజనం

11. విద్యము బట్టి మాండలికం:ఈ మాండలికాలు రెండు రకాలు. ఎ. విద్యాధికుల మాండలికం , బి. విద్యార్థుల మాండలికం

ఎ. విద్యాధికుల మాండలికం

ఉన్నత విద్యను అభ్యసించిన తర్వాత చాలా మందిలో భాష మారుతుంది.

ఉదా: అమూల్యం, శిఖరాగ్రం, ఓ.కే. అచ్చా, హృదయం, ఉన్నతం.

బి. విద్యార్థుల మాండలికం:

విద్యార్థులు తమ తోటి విద్యార్థులతో మాటలాడినప్పుడు ప్రత్యేకమైన కొన్ని మాటల్ని వుపయోగిస్తారు.

ఉదా॥ అంతసీన్లేదు, కాకా, బట్టి, బోర్, ఐరన్ లెగ్.

III. నిరక్షరాస్యతను బట్టి మాండలికం:

ఉదా||

కూటర- స్కూటర్

ఇసక -(ఇసుక)

ఎంటిక- (వెంట్రుక)

ఇస్కూల- (స్కూలు)

కూకో -(కూర్చో)

iv. వృత్తిని బట్టి మాండలికం :

కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, వ్యవసాయం మొదలైనవారు వృత్తికి సంబంధించిన అనేక పదాల్ని వాడుతారు.

అ. వ్యవసాయవృత్తిగా గల వాళ్ళ మాండలికం :

ఉదా|| మెట్ట-మెట్టపొలం

ఆ. కమ్మర, వడ్రంగి వృత్తిగా గలవాళ్ళు కొయ్యబండిలో వాడిన వివిధ భాగాల్ని వివిధ మాండలిక మాటలతో పిలుస్తారు:

ఆకులు - బండిచక్రం మధ్యలో గుండ్రంగా వుండి ఆకులు అంటారు.

కుండ-బండిచక్రానికి బద్ధల్లావున్న. అమరి వుండే గుండ్రని కొయ్యను 'కుండ' అనిఅంటారు

2.కుల/వర్ణ మాండలికం (Caste Dialect) :

వ్యక్తులు పుట్టి పెరిగిన కులాలు ఆధారంగా ఏర్పడిన మాండలికాలు కుల మాండలికాలు. మానవుడు సంఘజీవి. సంఘాన్ని విడిచిపెట్టి మానవుడు తన జీవితాన్ని కొనసాగించలేడు. వీలుపడదు కూడా. నేడు మన సమాజంలో అనేక కులాల వారు, వృత్తుల వారు నివసిస్తున్నారు. ఒక్కొక్క కులానికీ, ఒక్కొక్క వృత్తికీ తనకంటూ ఒక ప్రత్యేకమైన జీవరసరణి వుంటుంది. అందువల్ల వాళ్ళు మాటలాడేటప్పుడు ఇతర కులాల వారు వాడని ప్రత్యేకమైన మాండలికాలు వాడతారు. ఆ మాండలిక పదాలు ఇతర వర్గాల వారికి అర్థం కావు కూడా.

భారతదేశంలో కుల వ్యవస్థ వుండడం వల్ల కుల మాండలికాలు చోటు చేసుకున్నాయి. ప్రపంచంలో ఏ భాషలో కూడా కుల మాండలికాలు లేవు ఒక్క భారతదేశంలో తప్ప, అయితే ఉత్తర భారతదేశంలో మాండలికాల విభజన పేరు. దక్షిణ భారతదేశంలో మాండలికాల విభజన పేరు. ఉత్తర భారతదేశంలో అగ్రవర్ణాల మాండలికం, దళితజన మాండలికం అనే రెండు మాండలికాలు వున్నాయి. దక్షిణ భారతదేశంలో బ్రాహ్మణ, బ్రాహ్మణేతర, దళితజన అనే మూడు మాండలికాలు చాలా స్పష్టంగా కన్పిస్తున్నాయి.

ఒకే ప్రాంతానికి చెందిన వ్యక్తుల వ్యవహారంలో కుల వృత్తులకు సంబంధించిన భేదాలు ఉచ్చారణలోనూ, పదప్రయోగాల్లోనూ కన్పిస్తాయి. మనదేశంలో అనేక కుల, మత, వర్గ భేదాలున్నాయి. తెలుగుదేశంలో విభిన్న కులాల, వర్గాల వారి వల్ల కొన్ని ఆచారాలు, కట్టుబాట్లు అవాంతర భేదాలతో ఆయా కుల వర్గాల వారి వ్యవహారంలో భిన్నత్వం ఏర్పడింది. ఇలా ఏర్పడే వాటిని మాండలికాలంటారు. భిన్న కులాల్లో పుట్టినవారు భిన్న రీతుల్లో మాట్లాడతారు. కొన్ని కులాల వారు మాట్లాడితే ఇతర కులాల వారికి అర్థం కాదు. బ్రాహ్మణుల భాషా వ్యవహారానికీ, ఇతరుల భాషా వ్యవహారానికీ చాలా భేదాలు కన్పిస్తాయి.

వైదిక బ్రాహ్మణులు 'వయం దేవస్య' ఎక్కడ ? అంటే మిగిలిన కులాల వారికి తెలియదు. 'వయం దేవస్య' పదానికి భోజనం అని అర్థం. ఇంకో బ్రాహ్మణునికి (పురోహితులు) మాత్రమే ఈ అర్థం గోచరిస్తుంది. ఇది కేవలం సాంకేతికమైన భాష.

ఇరువురు వైదిక బ్రాహ్మణుల సంభాషణ ఇలా వుంటుంది.

"వయం దేవస్య" ఎక్కడ?

"దేవావై" లో

"తేజోవా" ఏమన్నా వుంటుందా ?

"ప్రక్రాంతం" కదూ ! తప్పకుండా వుంటుంది.

పై సంభాషణలోని నాలుగు వాక్యాల్లో నాలుగు సాంకేతిక శబ్దాలు చోటుచేసుకున్నాయి. "వయందేవస్య భోజనమ్" అని శ్రుతి. 'దేవావై సత్రమాసత" అని నిగమం. 'తేజోవా ఆజ్యం" అని సంహిత. "ప్రక్రాన్తమ్ శ్రాద్ధకర్మ కరిష్యే" అని తద్దిన మంత్రం. ఈ నాలుగు వాక్యాలు సాధారణంగా జన వ్యవహారంలో ఈ రీతిగా వుంటాయి.

"భోజనమెక్కడ"

"సత్రంలో"

"నెయ్యి ఏమన్నా వుంటుందా?"

శ్రాద్ధకర్మ (తద్దినం) కదా! తప్పనిసరిగా నెయ్యి వుంటుంది.

బ్రాహ్మణుల తిల్లలో ఇతర కులాల తిల్లలో గల భేదాలు చాలా స్పష్టంగా కన్పిస్తాయి. బ్రాహ్మణులు అప్రాచ్యపు వెధన, త్రాష్టుడా, శుంత లాంటి పదాలు వాడతారు. ఇదే విధంగా కమ్మరి, వడ్రంగి, బెస్త, చర్మకారులు, స్వర్ణకారులు మొదలైన వృత్తిపని వాళ్ళ భాషలో చాలా ప్రత్యేకతలు కన్పిస్తాయి.

తెలుగుభాషలోని కుల మాండలికాల్ని మూడు రకాలుగా విభజించవచ్చు:

1. బ్రాహ్మణ మాండలికం . బ్రాహ్మణేతర మాండలికం III. దళితజన మాండలికం.

1. బ్రాహ్మణ మాండలికం:

మన సమాజంలో కొన్ని వేల సంవత్సరాల నుంచి బ్రాహ్మణులు అగ్రవర్ణాలుగా పిలవబడ్డారు. అందువల్లే వారి మాండలికాలు తక్కినవారి కన్నా భిన్నంగా వుంటాయి.

ఉదా||

. ఉదయం, తీర్థం, తద్దినం, దద్దోజనం, పులిహోర, వేడినీళ్లు, ఈ రోజు మడి, జంధ్యం, పోపు, ఊరగాయ, ఇంటి వద్ద / దగ్గర.

ii **బ్రాహ్మణేతర మాండలికం :**

బ్రాహ్మణులు కాని వారు బ్రాహ్మణేతరులు. వీరి మాండలికాల్లో అబ్రాహ్మణ మాండలికాలు వుంటాయి.

ఉదా॥

ఇంటికాడ	ఉడుకు నీళ్ళు
ఇయ్యాల	పొద్దున
మధ్యాన్నం	రాతిరి
తాలింపు	పచ్చడి

iii. దళిత జన మాండలికం:

దళిత జనులు మాట్లాడేభాషలో అనేక మాండలికాలు వున్నాయి.

ఉదా||

కౌసు (మాంసం)

యాశకాలు (వేషాలు) ·

కూర (అంటే మాంసం అని అర్థం)

అరంజోతి (అరుంధతి)

ఎకసెకం (ఎగతాళి)

ఆసికం (హాస్యం)

ఆరె (చెప్పులు కుట్టే సాధనం)

3. వైయక్తిక మాండలికం (Individual Dialect) :

కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఒక వ్యక్తి భాష మిగిలిన వ్యక్తుల భాష కన్నా వేరుగా వుంటుంది. ఒక్కొక్క వ్యక్తికి వుండే ప్రత్యేకమైన భాషని లేదా మాండలికాల్ని వైయక్తిక మాండలికాలంటారు. అంతేకాక పిల్లలతో, వైద్యులతో, అధికారులతో, అనధికారులతో,మిత్రులతో, స్త్రీలతో, నౌకర్లతో భిన్న విధాలుగా మాట్లాడుతారు. దీనికి మూలకారణం ఆ వ్యక్తి నివసిస్తున్న సాంఘిక పరిస్థితులు అన్న విషయం మనం మరచిపోకూడదు. అవన్నీ ఆ వ్యక్తి యొక్క విభిన్న మాండలికాలుగా గుర్తించవచ్చు. సంతోషం, కోపం, ఆశ్చర్యం మున్నగు సందర్భాల్లో వైవిధ్యాన్ని బట్టి, వ్యక్తుల వయో, లింగ, గౌరవ, ప్రతిష్ఠాది స్థాయిని బట్టి, వైయక్తిక మాండలికాలు ఏర్పడతాయి.

*వైయక్తిక మాండలికాలు పుట్టుకకు అనేక కారణాలు కన్పిస్తున్నాయి.. వ్యక్తిగతమైన ఉచ్చారణ లోపం,

*భిన్న ప్రాంతాల్లో వున్న భిన్న భాషలతో సంసర్గం కలిగి వుండడం లేదా భిన్న భాషా లక్షణాలున్న స్వీయ భాషా వ్యవహర్తలతో సంపర్కం కలిగి వుండటం.

*ఒక వ్యక్తి అన్యభాషా ప్రాంతాల్లో దీర్ఘకాలం వుండి తిరిగి మాతృభాషా ప్రాంతానికి రావటం.

*వ్యక్తి జీవన స్రవంతికి కలిగే మార్పు.. వైయక్తిక మాండలికాలు కూడా స్థిరంగా వుండవు.

ఉదా||

1.పిల్లల్ని పిల్చే సందర్భంలో –

ఒరే చిన్నా, భోజనానికి రా.

2.పెద్దల్ని పిల్చే సందర్భంలో –

నాన్నగారూ భోజనానికి రండి.

3. నయాన చెప్పే సందర్భంలో -

కాలం వృధా చేయక చదువుకో మంచి మార్కులొస్తాయి.

IV. మందలింపుగా పలికే సందర్భంలో-

కాలం వృధా చేయకు. బాగా చదివితేనే మంచి మార్కులొస్తాయి.

ఈవిధంగా వ్యక్తుల స్థాయిని బట్టి, సందర్భాన్ని బట్టి, ప్రతి మనిషి మాట్లాడే వైయక్తిక భాషలో మాండలికాలు వుంటాయి.

III. చారిత్రక మాండలికం (Historical Dialect)

చారిత్రక ఆధారాల్ని బట్టి ఒకే కాలంలో వున్న రూపాలకు కాలాంతరంలో ఏర్పడ్డ తుల్య రూపాలకు మధ్య చాలా తేడాలున్నాయి. ఈ భేదాలు ప్రాచీన భాష నుంచి ఆధునిక భాష వరకు ఎలా పరిణమించాయో తెలుసుకోవచ్చు. ఈ భేదాలనే మాండలికాలు అంటారు.

ఉదాహరణకు 'వాడు' అనే పదం అవన్ను నాస్టు- నాండు, వాడుగా రూపాంతరం చెందింది.

'తూర్పు' అనే పదం తూఱుపు, తుఱుగు, తూపునే, తూర్పుగా రూపాంతరం చెందింది.

IV. జీవశాస్త్రానుసార మాండలికం :

ఈ మాండలికం రెండు రకాలుగా వుంటుంది. 1. వయస్సును బట్టి ఏర్పడ్డ మాండలికం. 2. లింగభేదం బట్టి ఏర్పడ్డ మాండలికం.

1. **వయస్సును బట్టి ఏర్పడ్డ మాండలికం:**
   పిల్లలు, యువకులు, వృద్ధులు మాట్లాడే భాషలో అనేక మాండలికాలు వున్నాయి.

1. పిల్లల మాండలికం:

ఉదా||

బువ్వ / అన్నం/ పాచి/పాలు/, లాల/నీళ్లు/

II. యువకులు మాటలాడే మాండలికం:

ఉదా||

ఫిగర్ బాగుంది, లైవేశాడు, మొనగాడు, సోగ్గాడు బీటుకొడుతున్నాడు అంతనులేదు.

iii. వృద్ధులు మాట్లాడే మాండలికం:

ఉదా||

దుడ్డుకర్ర, గోసి, పిల్లకుంక, పిల్లకాకి,

2. **లింగభేదం వల్ల ఏర్పడ్డ మాండలికం:**
   పురుషుల భాషకు, స్త్రీల భాషకు చాలా తేడా కన్పిస్తుంది.

1. పురుషులు మాట్లాడే మాండలికం:

ఉదా||

నా జోలికి రాకు

ఎన్ని గుండెలు వాడికి

అంత మొనగాడా?

వాడి అంతు చూస్తా.

ii. స్త్రీలు మాట్లాడే మాండలికం :

ఉదా||

నిండు మనిషికావడం(నెలతప్పడం)

నీ ఆకు చించ(తిట్టు)

జిమ్మపడిపోను(తిట్టు)

ఈ విధంగా తెలుగులో మాండలికాల్ని వర్గీకరించి అధ్యయనం చేయ

31. వ్యావహారిక భాషా పరిణామం

* దేశభక్తి అంటే మా దృష్టిలో భాషమీద
అభిమానమే. మాట్లాడుతున్న భాషను
కాదని, మృత భాషను పూజించటం
ఎలాంటిదంటే, ఆకలితో మాడి చస్తున్న
సాటిమనిషికి అన్నం పెట్టకుండా,
చనిపోయిన వారి పేరుతో బ్రాహ్మణులకి
శ్రాద్ధ భోజనం పెట్టడం లాంటింది".

- గిడుగు
వేంకటరామమూర్తి

వ్యావహారిక భాష అనగానే మనకు గుర్తుకు వచ్చేది గిడుగు రామమూర్తి పంతులు (29-08-1863 - 22-01-1940) గారు. సాహితీ వ్యాసంగంలోనూ, నూతన విద్యారంగంలోనూ, గ్రాంథిక భాషను వాడకుండా వ్యావహారిక భాషను వాడాలన్న మహోద్యమానికి తమ జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి గిడుగువారు. వాడుక భాషోద్యమానికి సారథ్యం వహించిన మహానుభావుడు ఆయన. ప్రారంభంలో రామమూర్తి గారు సంప్రదాయ పండితులతో, గ్రాంథిక భాషావాదులతో ఎన్నో తగాదాలు పడ్డారు. అవమానాలు భరించారు. వాడుక భాషలోనే ప్రజల వ్యవహారాలన్నీ జరగాలనేది గిడుగు వారి లక్ష్యం. చివరకు రామమూర్తిగారు తాను అనుకున్న పనిచేసి విజయం సాధించారు. ప్రముఖుల మన్ననల్ని ప్రశంసల్ని అందుకున్నారు. అందరితో 'శభాష్' అనిపించుకున్నారు. గిడుగువారు 'పిడుగు' అయ్యారు.

1. భాష :

సకల జీవరాశిలోనూ మానవుడొక్కడే తన భావాల్ని వాగ్రూపంలో వ్యక్తం చేయగలడు. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాల్ని బహిర్గతం చేయడానికి ముఖావయవంతో చేసే అర్థవంతమైన ధ్వనుల సముదాయం భాష, "భాష" (To Speak) అనే ధాతువు నుంచి వచ్చిన 'భాష' అనే పదానికి మాట్లాడబడేది అని అర్థం. మనిషికి వున్న ఒక అద్భుతమైన శక్తి మాటలాడటం. మానవుని జంతువు నుంచి వేరుచేసి, అతని మేధాశక్తిని పెంపొందించేది భాష, విశ్వసృష్టిలో మాటలాడ గలిగిన శక్తి వున్న ఏకైక పాణి మానవుడు, భావ వ్యక్తీకరణమే భాష ఆశయం

2. జీవద్భాష :

'జీవద్భాషకు నియమకారుడు

''రచయితే కాని, లాక్షణికుడూ,

వ్యాకరణకర్తా కాడు.

- గిడుగు రామమూర్తి

ఒకరి భావాలు మరొకరికి తెలియచెప్పే విధానం భాష. సాధారణంగా భాషలో మార్పులు జరుగుతూ వుంటాయి. మార్పులు జరగడం భాష యొక్క సహజలక్షణం. మార్పు అనేది ప్రపంచంలోని ప్రతి భాషలోనూ వుంటుంది. వివిధ రంగాల్లో ఎప్పటి కప్పుడు చాలా పరిణామాలు జరుగుతూ వుంటాయి. ఇదేవిధంగా భాషలో కూడా పరిణామాలు వస్తూ వుంటాయి. ఈ పరిణామా లన్నింటినీ స్వీకరిస్తూ సమకాలీన సమాజానికి అనుగుణంగా అద్దం పట్టేది జీవద్భాష.

3. 20వ శతాబ్దంలో భాషావాదాలు :

ఇరవయ్యో శతాబ్దపు అతను దశాబ్దంలో వ్యావహారిక భాషోద్యమం తలెత్తింది. ఈ శతాబ్దంలో గ్రాంధికభాష, వ్యావహారిక భాష అనే రెండు భాషా భేదాలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు భాషావాదాలు తీవ్ర వాదోపవాదాలకు దారి తీశాయి. కావ్యభాష మారదని, దాన్ని మార్చరాదని, గ్రాంథిక భాషావాదుల వాదం, భాష ఎప్పటికప్పుడు నూరుతుంటుందని, శిష్టవ్యవహారంలో వున్న భాషనే అంటే ప్రజల వాడుకభాషనే వాడాలని వ్యావహారిక భాషావాదుల వాదం. ఈ విషయంలో ఆంధ్రదేశంలో పండితులు రెండుగా చీలిపోయారు. ఎవరి వాదాన్ని వాళ్ళు బలపరిచారు.

వ్యావహారిక పదజాలం ఉదాత్త విషయాల్ని తెలపడానికి పనికి రాదని గ్రాంధిక వాదులు గుడ్డిగా వాదించారు. వ్యావహారిక భాషావాదులు దీన్ని తీవ్రంగా ఖండించారు. వ్యావహారిక భాషా వికాసానికి నవ్య కవిత్వోద్యమం కూడా చాలా వరకు దోహదపడింది. ఖండకావ్యాలు, నవలలు, రావడంతో ఆధునిక సాహిత్యంపై వ్యావహారిక భాషా ప్రభావం బాగా పడింది. గేయ రచయితలందరూ వ్యావహారిక భాషవైపు మొగ్గుచూపారు. విద్యార్థులు.. తమ అభిప్రాయాల్ని, తెలియజేయడానికి వ్యావహారిక భాషే ఎక్కువగా వుపయోగపడు తుందని వ్యావహారిక భాషావాదులు వాదించారు. పూర్వం వున్న లక్షణ గ్రంథాల్ని కానీ, వ్యాకరణ గ్రంథాల్ని కానీ, తూలనాడడం వ్యావహారిక భాషావాదుల అభిమతం కాదు. ఒక భానాన్ని తెలియజేయడానికి కాలానుగుణంగా భాషలో మార్పులు వస్తాయని వారి వాదం. ఆంధ్రదేశంలో అన్ని రంగాల్లో వాడుక భాషను తప్పనిసరిగా వాడాలన్నది వీరి అభిప్రాయం.

కాన్యభాషకూ, వ్యావహారిక భాషకూ చాలా తేడా వుంది. కావ్య భాష కొన్ని లక్షణాలకీ, నియమాలకీ కట్టుబడి వుంటుంది. వ్యావహారిక భాష జీవనదివలె, నిత్యం మార్పుకు లోనవుతుంది. గ్రాంథిక భాషావాదులు ఈ విషయాల్ని గుర్తించాలి. 20వ శతాబ్దంలో భాషా వాదోపవాదాలకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహామేధావి గిడుగు వేంకట రామమూర్తి గారు, తెలుగు భాషా సాహిత్యాలకు కొత్త ఒరవడిని దిద్దిన ఆదర్శమూర్తి ఆయన.

4. వ్యావహారిక భాష నిర్వచనం :

వాగ్వ్యవహారంలో వుండి, కావ్యాల్లో లేఖన రూపంలో లేని భాషా రూపాల్ని 'వ్యావహారికం' అని అంటారు. నేడు వాగ్వ్యవహార, లిఖిత వ్యవహారాలు రెండూ కలిగిన భాష 'వ్యావహారిక భాష'.

5. గ్రాంథిక భాష - నిర్వచనం :

గ్రంథస్థమైనదంతా 'గ్రాంథికం'. నన్నయ నుంచి చిన్నయసూరి వరకు కావ్యరచనలో ఉపయుక్తమైన భాషాభేదమే 'గ్రాంథిక భాష' అని పండితులు భావించారు.

6. వ్యావహారిక భాషోద్యమం - పూర్వ రంగం :

ఆంగ్లేయులు భారతదేశాన్ని సుమారు 200 సంవత్సరాలు పరిపాలించారు. ఆంగ్లేయుల ప్రభావం భారతదేశంలోని అన్ని రంగాలపైన పడింది. ముఖ్యంగా

భారతదేశంలోని విద్యారంగంపై ఎక్కువ ప్రభావం కన్పిస్తుంది. ఆంగ్లేయుల ప్రభావం వల్ల సార్వజనికమైన విద్యావిధానం వచ్చింది. 1857లో భారతదేశంలో మద్రాసు, బొంబాయి, కలకత్తా ప్రధాన నగరాల్లో విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయి. అన్ని వర్గాల ప్రజలు బాగా చదువుకొని, దేశంలో విద్యావ్యాప్తికి దోహదం చేస్తారని ప్రభుత్వం ఆశించింది. అయితే కథ ఇక్కడ అడ్డం తిరిగింది. దీనికి కారణం ఆంగ్లం పరభాష కావడం వల్ల దేశభాషలోని ప్రాంతీయ భాషలు అభివృద్ధికి నోచుకోలేదు. ప్రభుత్వం కోరిక నెరవేరలేదు.

1901లో అప్పటి గవర్నర్ జనరల్ గా వున్న లార్డ్ కర్జన్ సిమ్లాలో ఒక సమావేశాన్ని ఏర్పరచి, విద్యావిషయానికి సంబంధించిన అనేక సమస్యల్ని వివరంగా విపులంగా చర్చించారు. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు పరిష్కరించవలసిన అనేక అంశాల్ని గుర్తించి, ఆ సమావేశంలో 150 తీర్మానాల్ని ఆమోదించారు. వీటి ఆధారంగానే భారతదేశంలో 'కర్జన్ విద్యావిధానం' రూపొందింది. మాతృభాషలో వ్యాసరచనల్ని, నిర్బంధంగా పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలనీ, అంతేకాకుండా ఆంగ్లంలో వున్న మంచి నుంచి పుస్తకాల్ని ప్రాంతీయ భాషల్లోకి అనువదించాలనీ నిర్ణయించారు. ఇంకా అనువాదకులకు మంచి శిక్షణ ఇవ్వాలనీ కూడా తీర్మానించారు. ప్రభుత్వం ప్రాంతీయ భాషాభివృద్ధికి కంకణం కట్టుకుంది. ప్రాంతీయ భాషాభివృద్ధి భారతదేశానికి ఎంతగానో తోడ్పడింది. కూడా.

1903లో ప్రభుత్వం ఒక నిపుణుల సంఘాన్ని నియమించి, భారతీయ భాషలు ఎంతవరకు ప్రగతిని సాధించాయో చూడమని కోరింది. ఈ సంఘం వారు రెండేళ్ళ. పాటు భారతీయ భాషల్ని నిశితంగా పరిశీలించారు. యూరోప్ లో వృద్ధి పొందుతున్న ఆధునిక శాస్త్రపరిజ్ఞానాన్ని భారతీయ భాషల ద్వారా సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకురావాలని సిఫార్సు చేసింది. ఈ ప్రాంతీయ భాషాభివృద్ధి కోసం ప్రభుత్వం చాలా మంచి అధికారుల్ని నియమించింది. ఇందులో జె.ఏ. ఏడ్స్ ఒకరు.

7. వ్యావహారిక భాషా ఉద్యమ ప్రేరకుడు - ఏట్స్ :

1906 ప్రాంతంలో విశాఖపట్నం కేంద్ర స్థానంగా గంజాం, విశాఖపట్నం, గోదావరి జిల్లాలకు పర్యవేక్షణాధికారిగా విద్యావిచారణాధికారిగా జె.ఏ. ఏట్స్ వచ్చారు. ఈయన తెలుగు భాష మీద వున్న మమకారంతో అభిమానంతో తెలుగు భాషను నేర్చుకొన్నారు. తాను నేర్చుకొన్ని తెలుగు భాష, పుస్తకాల్లో వున్న తెలుగు భాష, ఒకటి కాదని తెలుసుకున్నాడు. పండితులు తరగతి వెలుపల మాట్లాడే తెలుగు ఒక విధంగానూ, తరగతిగదిలో పండితులు మాట్లాడే తెలుగు పేరుగానూ వుండడం విల్స్ గుర్తించాడు. విద్యార్థులు గ్రాంధిక రూపాన్ని అర్థం కాకపోయినా గుడ్డిగా బట్టీ పట్టడం గమనించారు. రాసే భాషకూ, మాట్లాడే భాషకూ తేడా వుండడం సహజమే. అయితే ఈ భేదాలు మరీ ఎక్కువైతే భాషా ప్రయోగ వ్యవస్థలో సంక్షోభం వస్తుంది. తెలుగుభాషలోనూ ఇదే జరిగింది.

"ఊరి బయట చిన్న చిన్న గుడిసెలే, కడజాతి వాళ్ళ బడులు. అక్కడే

వాళ్లు అక్షరాలు నేర్చుకోవాలి. వాళ్ళకు లేని అణాలు లెక్క పెట్టడానికి

కూడా గ్రాంథిక భాషే నేర్పుతున్నారు. గొప్ప కులాల్లో సైతం చదువుకోని..

వాళ్ళు గానీ, చదువుకున్న వాళ్ళు గానీ ఎన్నడూ వాడని భాష ఆ కడ

` జాతి వాళ్ళకు ఎందుకు నేర్పుతున్నారో నాకు అర్థం కాదు. వాళ్ళకు

నేర్పడానికి ఆధునిక భాష పనికిరాదా?" అని ఏట్స్ అంటాడు.

ఇలాంటి స్థితి ప్రపంచంలో ఎక్కడా లేదని తెలుసుకున్నాడు. ఈ విషయం అర్థంకాక పిట్స్ దొర విశాఖపట్నంలోని మిసెస్ ఎ.వి.యన్. కళాశాల ప్రిన్సిపాల్ అయిన పి.టి. శ్రీనివాస అయ్యంగారి దగ్గరికి వెళ్ళాడు. శ్రీనివాస అయ్యంగారికి తెలుగుభాష మీద పట్టు వుంది. తాను చెప్పవలసిందంతా పిచ్చీ దొర గారికి చెప్పాడు. అంతేకాక నాకంటే ఎక్కువ పాండిత్యం గలవారు ఇద్దరున్నారు వారిని అడిగితే ఇంకా కొన్ని విషయాలు తెలుస్తాయని మంచి సలహా ఇచ్చారు. ఆ ఇద్దరిలో ఒకరు విజయనగరంలో వున్న గురజాడ అప్పారావు గారు. రెండో వ్యక్తి పర్లాకిమిడిలో వున్న గిడుగు రామమూర్తిపంతులు గారు. పిట్స్ వీళ్ళిద్దరికని ఉలుసుకున్నాడు. ఏకు గ్రాంధిక, వ్యావహారిక భాషలపై పున్న అనుమానాలు పూర్తిగా తీరాయి.

ఏట్స్ దొరగారు ప్రతి ఏడూ ఉపాధ్యాయ వార్షిక సమావేశాలు ఏర్పాయి చేసి బోధనా పద్ధతుల్ని గూర్చి, పెద్దపెద్ద వాళ్ళ నేత ఉపన్యాసాలు ఇప్పించేవారు. 1907 మొదలు 1910 వరకు ఈ విధంగా జరిగిన ఉపాధ్యాయ వార్షిక సమావేశాల్లో గిడుగు రామమూర్తి వెంతులుగారు. "జీవచ్చాన" ప్రాస్త్యాన్ని వివరిస్తూ పాఠశాలల్లో విద్యార్థులకు బోధనాభాషగా శిష్టవ్యావహారికం ఎందుకు వుంచాలో అనేక ఉపపత్తులతో నిరూపిస్తూ ప్రసంగం చేశాడు. సంప్రదాయ పండితులకు గిడుగు వారు వాడుక భాష గూర్చి ఉపన్యాసాలు ఇవ్వడం ఇష్టం లేదు. గ్రాంథిక భాషా వాదులు చాలా బాధకు గురయ్యారు కూడా. కనీసం ఇంగ్లీషు వాడికి వున్న లోకజ్ఞానం కూడా మన గ్రాంథిక భాషావాదులకు లేదు. రాదు కూడా. ఇది విచారించదగ్గ విషయం. ఈవిధంగా 1910, 1911 సంవత్సరాల్లోనే వ్యావహారిక _భాషోద్యమానికి పూర్వరంగం సిద్ధమైంది.

8. వ్యావహారిక భాష - గిడుగు వారి కృషి :

"గడుగు వేంకట రామమూర్తి పంతులుగారు సామాన్య ఎత్తు.

అది గిడుగు కాదు పిడుగు అన్నట్టుంటారు. ఆయనకుండే

పట్టుదల అంతా మొహం మీదే కనిపిస్తుంది. ఎరుపు ఛాయ,

తలపాగా, కోటు, పంచే అన్నీ తెల్లటివే ధరించేవారు"..

- కేకుమళ్ళ
కామేశ్వరరావు

"Some are bom great

Some achieve greatness, and

Some have greatness thrust upon them".

- షేక్స్పియర్

పుట్టుకతోనే కొందరు గొప్పవారుగా పుడతారు. మరికొందరికి పరిస్థితుల ప్రభావం పిల్ల గొప్పవారు అవుతారు. కొందరు స్వయంకృషి చేత జీవితంలో గొప్పతనం సాధిస్తారు.

గడుగు వారు స్వయంకృషి చేతనే మహానుభావుడయ్యాడు. అప్పటి పరిస్థితులు కూడా ఆయనకు అనుకూలించాయనే చెప్పాలి. మహాపురుషులు తమ సమకాలీనుల మీద తమ ప్రభావం చూపుతారు. అంతేకాదు తర్వాత తరాల మీద కూడా వారి ప్రభావం బాగా కన్పిస్తుంది. దీనికి నుంచి ఉదాహరణ గిడుగు రామమూర్తి గారు.

గిడుగు రామమూర్తిగారి ప్రభావం ఆయన సమకాలీనుల్లో ప్రముఖుల మీద పడింది. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పి.టి. శ్రీనివాస అయ్యంగారు, సీమనపల్లి రామయ్య పంతులు, పైడి ఘంటం చిన్నపంతులు, బుట్ట పార్వతీశం పంతులు, విండ్ల చెరువు సోలయ్య, పర్లాకిమిడి యువరాజా శ్రీ చంద్ర మహారాజు, కల్లేపల్లి లక్ష్మీనరసింహం, చాగంటి సాంబశివరావు, బుజ్జా శేషగిరిరావు, | జగన్నాథస్వామి, విలుకూరి పారనంది. నారాయణరావు లాంటి ఎందరో ప్రముఖులు గిడుగు వారి ప్రభావానికి లోనైనవారే.

గరుగువారికి గ్రాంధిక భాషపై చేరణం కానీ, చిన్న చూపుకానీ లేదు. గ్రాంధిక భాష పరిమితులు, ప్రయోజనాలు వేరులనీ, ఎప్పటికప్పుడు భాష మారుతుందనీ దానికి అనుగుణంగా వ్యావహారిక భాష వుంటుందని నొక్కి వక్కాణించాడు. చదువు, సంధ్యలూ అన్నీ వ్యావహారిక భాషలో కొనసాగాలన్నది గిడుగు వారి వాదన. "వ్యావహారిక భాష తల్లి వలె నాడు ప్రేమ పాత్రం, ప్రాచీనాంధ్ర భాష మూలపుటమ్మ వరి నారు పూజ్యారాలు" అని రామమూర్తి గారు పేర్కొన్నారు.

స్కూళ్ళ ఇన్స్పెక్టరైన జె.ఏ. ఏట్స్ల పరిచయం, పి.టి.శ్రీనివాస అయ్యం గారు అనే ప్రిన్సిపాల్ స్నేహం, గురజాడ అప్పారావుతో వున్న సాన్నిహిత్యం, రామమూర్తిగారిని ఉద్యమ నాయకుడిగా తీర్చిదినాయి. ఆ స్ఫూర్తితో వ్యావహారిక భాషోద్యమాన్ని 1910 నుంచి 1914 దాకా కొనసాగించారు.

గిడుగు రామమూర్తి గారి వాదంలో సిద్ధాంత రీత్యా ముఖ్యమైన విశేషాలు నాలుగు వున్నాయని 'వ్యావహారిక భాషా వికాసం'లో డా. బూదరాజు రాధాకృష్ణ ఇలా చెప్పారు.

అవి ఇవి :

1. విద్యా వసతులు ఇప్పుడు మునుపటిలాగా, ఏ కొందరికో పరిమితం కావు. కాబట్టి సామూహిక విద్యా సౌకర్యాలకు కావ్యభాష ఉపయోగించదు. ఆధునిక శాస్త్రీయ బోధకు ఆధునిక భాషా రూపమే కానీ, ప్రాచీన కావ్య భాష పనికి రాదు. అందువల్ల బోధనా మాధ్యమంగా, రచనా మాధ్యమంగా, శిష్టవ్యవహారమే ఉండాలి.

2. తతిలాంటి ఆధునిక విద్యాబోధన పద్ధతుల్ని అవలంబిస్తే సరస, పాఠనాల్లో సౌలభ్యం కలుగుతుంది.

3. గ్రాంథిక భాష అనేది కొక్కొండ వేంకట రత్నం పంతులు, కందుకూరి వీరేశలింగం, వేదం వేంకటరాయశాస్త్రి లాంటి మహామహులకే . లేదు. వారిలో వారు అన్యోన్యం నిందించుకుంటున్నప్పుడు సామాన్యులకిది కొరుకుడుపడేది కాదు. ఒకనాటి భాషావిశేషం ఈనాటి వ్యవహారానికి దూరమైంది. కాబట్టి సౌలభ్య దృష్టిలో వ్యావహారికమే ఉపాదేయం,

4. పరంపరాగతంగా చూసినా వ్యావహారిక రచనా సంప్రదాయం ముఖ్యంగా వచన వాళ్ళయంలో కన్పిస్తుండగా చిన్నయసూరి కారణంగా పూర్వ గ్రంథాల్ని పరిష్క ర సంస్కరణల పేరిట గ్రాంధీకరించి వికృతీకరించటం జరిగింది. ఇది మనపూర్వులకు మనమే చేసిన అపచారం. చారిత్రకంగా భాషలో మార్పు రావటం సహజ పరిణామం. కాబట్టి వెయ్యేళ్ళు నాటి కావ్యభాష నేటి శాస్త్ర బోధనకు గానీ, వచన రచనలకు గానీ పనికిరాదు.

విద్యావ్యాప్తి గూర్చి దాని ప్రాధాన్యతను గూర్చి వివరిస్తూ గిడుగువారు –

* సంఘంలో నిరక్షరాస్యులు ఎక్కువగా

ఉన్నంతకాలం, సంఘం వృద్ధిలోకి రాదు. సౌఖ్యమన్నది

సంఘంలోని భాగ్యవంతులు, పెద్దలతో పాటు సామాన్య జనాలు

కూడా అనుభవించవలసిందే కాని, తామొక్కరే అనుభవించవలసినది.

కాదు. ప్రజలలో విద్యావ్యాప్తి వస్తేకాని, సంఘం వృద్ధిలోకి రాదు.

మాతృభాషా మాధ్యమంలో అందునా వ్యావహారికంలో బోధన

కొనసాగించాలని" స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు.

రామమూర్తిగారు. అంతేకాక "దేశభాష ద్వారా విద్యను బోధిస్తే

కానీ ప్రయోజనం లేదు. శిష్ట జన వ్యావహారిక భాష లోకంలో

సదా వినబడుతూ ఉంటుంది. అది జీవితంలో కళకళలాడుతూ

ఉంటుంది. గ్రాంథిక భాష గ్రంథాలలో కనబడేదే కాని వినబడేది.

కాదు ప్రతిమ వంటిదని”

పేర్కొన్నారు. గ్రాంథిక భాష వల్ల అటు ప్రజలకు కానీ, ఇటు విద్యార్థులకు కానీ ప్రయోజనం లేదు. మీదు మిక్కిలి గ్రాంథిక భాష మహా మహా పండితులకే అర్థంకాదు. అని అన్నారు.

"గ్రాంథికాంధ్రము పెద్దపెద్ద పండితులకే సరిగా

తెలియనప్పుడు అది చిన్న చిన్న బడిపిల్లలకు విధించడము

కార్యమవునా కాదా మీరే ఆలోచించండి. లోకంలో ఏదైనా ఒక

వృత్తి అవలంబించి బతుకుదామని ఆలోచించి కాస్త చదువూ,

వ్రాతా నేర్చుకొని తమకు కావలసిన విషయము బోధించే పుస్తకాలు

చదువుకొందామన్న సామాన్యుల చేత దారీ తెన్నూ లేని ఈ గ్రాంథిక

భాషలో రచించిన వాచకాలు చదివిస్తే ఏమి ఫలితం

అని వున్నది వున్నట్లు విడమరిచి చెప్పారు.

వ్యావహారిక భాషోద్యమాన్ని గ్రాంథిక భాషావాదులైన జయంతి రామయ్య పంతులు, కొమర్రాజు వెంకటలక్ష్మణరావు, వేదం వెంకటరాయశాస్త్రి, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి మొదలైనవారు ఎందరో గుడ్డిగా వ్యతిరేకించారు.

గ్రాంథిక భాషావాదుల చేత వచన రచనకు వ్యావహారిక భాషనుపయోగించడం అన్ని విధాలా ఉచితమని ఒప్పించడానికి గిడుగువారు రెండు విధాలైన ఉపపత్తుల్ని చెప్పారు.

1. పూర్వకాలంలో కూడా కావ్యాల్లో తప్ప ఆనాటి కవులూ, పండితులూ, టీకలూ, టిప్పణులూ, వ్యాఖ్యానాలూ, శాసనాలూ మొదలైన వాటిలో ఆ కాలం నాటి తమ వ్యావహారిక భాషనే వాడారని నిరూపించడం. ఇందుకోసం గిడుగువారు ఎన్నో తాళపత్ర గ్రంథాల్ని పరిశీలించి సాక్ష్యాధారాల్ని సేకరించారు. వీటినే 'బాల కవి శరణ్యం', 'గవ్వ చింతామణి' లాంటి గ్రంథాల్లో ప్రచురించారు.
2. చిన్నయసూరి వ్యాకరణానికి అనుగుణంగా పని చేస్తున్నామని చెప్పుకొనే పండితులూ, కవులూ, ఆ భాష తమకు సహజమైంది కానందు వల్ల ఎన్నెన్ని లక్షణ విరుద్ధమైన ప్రయోగాలు చేస్తున్నదీ చూపించడం. తిరుపతి వేంకట కవులు 'రెండు బాసలకు మేమె కవీంద్రులమంచు" గర్వంగా చెప్పుకున్న ఈ కింది పద్యంలోనే గిడుగువారు. వ్యాకరణ దోషం వుంది అని ఎత్తి చూపారు.

"దోసమటం చెరింగియును దుందుడు కొప్పగ పెంచినారమీ

మీసలు రెండు బాసలకు మేమె కవీంద్రుల మంచు తెల్పగా..

రోసము కల్గినన్ కవి వరుల్ మము గెల్వుడు, గెల్చిరేని ఈ

మీసలు తీసి మీపదసమీపమునన్ తలలుంచి మ్రొక్కమే?" ||

ఈ పద్యంలో 'కవివరులు మము గెల్వుడు' అని మధ్యమ పురుష క్రియ వాడి, 'గెల్చితిరేని' అని ఆ తర్వాత కూడా మధ్యమ పురుష క్రియనే వాడడానికి మారుగా ''గెల్చిరేని' అని ప్రథమ పురుష క్రియను వాడడం దోషం అని చెప్పారు.

ఒక్క తిరుపతి వేంకట కవుల రచనలోనే కాదు, ఆనాటి పండితులైన వేదం వేంకట రాయశాస్త్రి లాంటి ఉద్ధండుల రచనల్లో కూడా వ్యాకరణ దోషాల్ని గిడుగువారు ఎత్తి చూపించి ప్రముఖుల మన్ననల్ని పొందారు.

రామమూర్తి గారు తాను సేకరించిన అనేక సాక్ష్యాధారాల్ని తాళపత్ర గ్రంథాల్ని, వెంట తీసుకొని వెళ్ళి, తెలుగుదేశంలోని అన్ని ప్రధాన పట్టణాల్ని సందర్శించి, అక్కడి విద్యాలయాల్లోని ఆచార్యుల్ని, ఇతర పండితుల్ని కలుసుకొని తన వాదాన్ని చాలా విపులంగా చెప్పేవారు. మన పూర్వులు వ్యావహారిక భాషను నిరసించలేదని, సాక్ష్యాధారాలు చూపిస్తూ,

వారితో చాలా చక్కగా చర్చించే తన వాదాన్ని వినిపించే వారు. చర్యానంతరం వారి అభిప్రాయాల్ని లిఖిత పూర్వకంగా రాయించి తీసుకొనేవారు. అలా సేకరించిన వారి అభిప్రాయాల్ని 'తెలుగు' పత్రికతో ముద్రించేవారు.

ఆధునిక తెలుగు భాషా స్వరూపాలు ఎలా వుంటే బాగుంటుంది అనే అంశం తీసికొని 'ఎ మెమోరాండం ఆన్ మోడరన్ తెలుగు ప్రోజ్' అనే గ్రంథం రాశారు. 1914లో గురజాడ అప్పారావు గారు 'డిసెంట్ పత్రం' ప్రకటిస్తే, గిడుగు రామమూర్తి గారు "స 'నిజమైన సంప్రదాయం' ప్రకటించారు. గిడుగువారు 1916లో కొవ్వూరులో జరిగిన బ్రహ్మాండమైన పండిత సదస్సులో ' జీవచ్ఛాన్ని' గూర్చి విస్తారంగా వివరించారు. రామమూర్తిగారి ప్రభావంతో చాలా మంది పండితులు వ్యావహారిక భాషలో మంచి మంచి గ్రంథాలు, వ్యాసాలు రాశారు.

"మనకు తెలిసినంతవరకు భారతీయుల్లో కానీ,

యూరోపియనుల్లో కానీ, తెలుగుభాషను వైజ్ఞానిక నేపధ్యంతో

పరిశోధించాడని చెప్పగల ఒక్క పండితుడూ లేదు. అలా

చెప్పగలిగినవాడు గిడుగు రామమూర్తి పంతులు గారొక్కడే.

శాస్త్రీయ పద్ధతుల్లో భాషా విశ్లేషణ చెయ్యడానికి బహుకాలంగా

శ్రమించిన పండితుడు ఆయన తప్పా మరొకడు లేడు"

అని నొక్కివక్కాణించారు గురజాడ వారు.

అంచేతనే రామమూర్తిగారి అభిమాని ఒకరు ఆంధ్రవిశ్వకళాపరిషత్లకు ఒక లేఖ రాస్తూ రామమూర్తి గారిని 'రీడర్' గా నియమించాలని కోరారు. ఆ పని జరగలేదు. ఇందులో కూడా రాజకీయాలు చోటు చేసుకున్నాయి. సంప్రదాయ పండితులు గ్రాంథిక వాదులు గిడుగువారిని విశ్వవిద్యాలయంలోకి రానివ్వలేదు. ఎందుకంటే సంప్రదాయ పండితుల ఆగడాలు రామమూర్తిగారు సాగనివ్వరు. రామమూర్తి గారు అన్నా, వ్యావహారిక భాష అన్నా, గ్రాంథిక భాషావాదులకు భయం. గడుగు అంటే వాళ్ళకు సింహస్వప్నం. రామమూర్తి గారు ఏది రాసినా, ఏమి మాటలాడినా, సమగ్రత, స్పష్టత, నిర్దుష్టత, ఋజుత్వం తొణికిసలాడేది. అదే రామమూర్తి గారి ప్రత్యేకత. విశిష్టత కూడా.

9. వ్యావహారిక భాషావాదులు రాసిన గ్రంథాలు, వ్యాసాలు :

* పెట్టి లక్ష్మీనరసింహం గారు 'గ్రీకు పురాణ కథలు' అనే కథల్ని సరళ గ్రాంథిక భాషలో రాశారు. ఈ గ్రంథాన్ని స్కూల్ ఫైనల్ క్లాసుకి పాఠ్య గ్రంథంగా నిర్ణయించారు. గ్రాంథిక భాషావాదులు ఈ గ్రంథం పాఠ్యగ్రంథంగా నిర్ణయించడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

* పి.టి. శ్రీనివాస అయ్యంగారి 'బీజగణితం' వ్యావహారిక భాషలో సాగింది. ఈ గ్రంథం కూడా పాఠ్య గ్రంథంగా నిర్ణయించబడింది.

* వేదం వేంకటాచలమయ్యగారు రాసిన 'విధిలేక వైద్యుడు? వ్యావహారిక రచన.

* 1912లో 'మెమొరాండమ్ ఆన్ మోడర్న్ తెలుగు ప్రోజ్' అనే పేరుతో గిడుగువారు. ప్రభుత్వానికి ఒక పత్రం అందచేశారు. తర్వాత 1913లో ఈ పత్రాన్ని పుస్తకరూపంలో ప్రచురించి పండితులకు పంచిపెట్టారు. జయంతి రామయ్య పంతులుగారి 'ఏ డిఫెన్స్ ఆఫ్ లిటరరీ తెలుగు' దీనికి సమాధానంగా వెలువడింది.

* గిడుగు రామమూర్తి పంతులుగారు రాసిన 'నిజమైన సంప్రదాయం! వ్యావహారిక రచన.

* తాతా సుబ్బరాయశాస్త్రి గారు రాసిన 'ఆంధ్రభాషా సంస్కరణ' అనే గ్రంథం వ్యావహారిక భాషలో నడిచింది. దీనిలో ఆధునిక శిష్ట ప్రయోగాల్ని అనుసరించి తెలుగు వ్యాకరణాల్ని సంస్కరించాలని ఆయన సూచించారు.

* వజ్ఝల చినసీతారామశాస్త్రి గారు వ్యావహారిక భాషను సమర్థిస్తూ 'ఆంధ్రభాష' అనే వ్యాసం రాశారు.

* గురజాడ అప్పారావు గారు రాసిన 'కళింగ దేశ చరిత్ర' వ్యావహారిక భాషలో సాగింది.

* బ శేషగరరావు రాసిన 'విమర్శదర్శం' మొదలైనవి వ్యావహారిక భాషలో సాగాయి,

ప్రభుత్వం మెట్రిక్ బదులు స్కూల్ ఫైనల్ పరీక్షలు, ఎఫ్.ఏ. బదులు రెండేళ్ళ ఇంటర్మీడియట్ ప్రవేశపెట్టింది. ఈ సమయంలో మాతృభాషలో వ్యాసరచనకు,

అనువాదానికి ఎన్నుకోవలసిన పాఠ్యాంశాల గూర్చి, గ్రాంథిక, వ్యావహారిక భాషా వాదుల మధ్య చాలా గందరగోళం, గొడవలు జరిగాయి. గిడుగువారు తమ సిద్ధాంతాల్ని ఏకరువు పెట్టారు. వ్యావహారిక భాషా గొప్పతనాన్ని, జీవిభ్యాషా ప్రాముఖ్యాన్ని పునరుద్ఘాటించారు. పి.టి. శ్రీనివాస అయ్యంగారు "లాంగ్వేజ్ లైఫ్ అండ్ డెత్" అనే దాన్ని ప్రచురించారు. రామమూర్తిగారు అధికారులకు, పండితులకు తన వాదాన్ని, తన సిద్ధాంతాన్ని నచ్చచెప్పే విధంగా చెప్పారు.

విశాఖపట్నం మిసెస్, ఎ.వి.యన్. కళాశాల ఆంధ్రోపన్యాసకులు నరసింహంగారు. గ్రీకు పురాణ కథలు వసంత సేన' అనే గ్రంథాల్ని అర్ధ గ్రాంధిక భాషలో, వ్యావహారిక భాషలో రాశారు. స్కూల్ ఫైనల్ పరీక్షకు 'గ్రీకు పురాణ కథలు ఉపవాచకంగా నిర్ణయించారు. ఈ గ్రంథానికి శ్రీనివాస అయ్యంగారు నుంచి పీఠికను రాశారు. ఇందులోని గాంధికభాషను 'మాతృభాష' అనీ, ఆధునిక భాషను 'జీసద్భాష' అని పేర్కొన్నారు. దీన్ని గ్రాంధిక భాషావాదులు వ్యతిరేకించారు. ఈ గ్రంధం పాఠ్య గ్రంథంగా వుండడానికి వీలులేనిని వాదించారు. సంప్రదాయ పండితులు, గ్రాంధికభాషావాదులు సంస్థానాధీశుల్ని ధనవంతుల్ని, జమిందారుల్ని, సానుభూతిపరుల్ని ఆశ్రయించి వ్యావహారిక భాషను వాదపడదని ఆజ్ఞాపించాలని కోరాడు. 'గ్రీకు పురాణ కథలు" పార్వ్యగ్రంధంగా పెట్టడంతో పండిత లోకంలో పెద్ద సంచలనం చెలరేగింది. తెలుగుభాషకు తీవ్రమైన అపచారం జరుగుతోందని గ్రాంథిక భాషావాదులు తెగబాధపడ్డారు. తెలుగు భాష చెడిపోయిందని రోడ్డు మీద పడ్డారు. సభలు, సమావేశాలు జరిపారు. వ్యావహారిక భాషావాదులపై రెచ్చిపోయి అనూని మాటలు అన్నారు. పండితులు, బట్టీపట్టి తమకున్న తక్కువ జ్ఞానంతో 'పిడివాదం' చేశారు. చివరకు తమ వాదం తప్పు అని తెలుసుకొని ‘చెంపలు' వేసుకొన్నారు.

విద్యాలయాల్లో ప్రాచీన కావ్యభాషను కాకుండా శిన వ్యావహారిక భాషను నాణాలనీ, ఆ భాషలోనే విద్యార్థులు ప్రశ్నలకు జవాబులు రాసే అవకాశం కల్పించాలనీ, స్కూల్ మైనర్ ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ఆంగ్లానికి తెలుగు అనువాదాన్ని, వ్యాస రచనకు విద్యార్థులు శిష్ట వ్యాస భాషలోనే రాసే అవకాశం వుంచాలనీ, వ్యావహారిక భాషోద్యమం ప్రతిపాదించింది. గ్రాంథికవాదులు దీన్ని తిరస్కరించారు.

గ్రాంథిక, వ్యావహారిక భాషావాదులు ఇద్దరూ ఎవరి వాదాన్ని వారు గొప్పగా చెపుతూ, వారి వాదాన్ని బలపరుస్తూ బలంగా వాదించుకునేవారు. చివరకు ప్రభుత్వం ఆదేశం ప్రకారం మద్రాసు విశ్వవిద్యాలయం వారు 1911 సెప్టెంబరు 8వ తేదీన గ్రాంథిక వ్యావహారిక భాషా శైలులు వివాదాన్ని చక్కగా పరిశీలించి విద్యార్థులకు ఏ శైలి మంచిదో ఏ శైలి ఉపయోగపడుతుందో, ఏ శైలి ఉచితమో నిర్ణయించడానికి ఒక సంఘాన్ని నియమించారు. ఇందులో ఒక తటస్థ అధ్యక్షుడు, నలుగురు గ్రాంథిక భాషావాదులు, నలుగురు వ్యావహారిక భాషావాదులు వున్నారు. 'కాంపోజిషన్ కమిటీ సంఘానికి అధ్యక్షుడు మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల అధ్యాపకుడు రంగాచార్యులు గారు. గ్రాంథికవాదుల తరుపున జయంతి రామయ్య పంతులు, వేదం వేంకటరాయశాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, కొమర్రాజు లక్ష్మణరావులూ, వ్యావహారిక భాషావాదుల తరపున గిడుగు రామ్మూర్తి, గురజాడ

అప్పారావు, బుజ్జా శేషగిరిరావు, పి.టి. శ్రీనివాస అయ్యంగార్లు ఆ కమిటీలో సభ్యులుగా వున్నారు.

వీరందరూ అనేక సమావేశాలు జరిపి చివరకు ఆ కమిటీ వాడుకలో వున్న పదాల్ని, క్రియారూపాల్ని, సమాసాల్ని, విభక్తి రూపాన్ని, విద్యార్థులు వ్యాసరచనలో పుపయోగించవచ్చునని తన నివేదికలో పేర్కొన్నారు. వాడుకలో వున్న ఎలాంటి పదాల్ని, సమాసాల్ని, క్రియారూపాల్ని, విభక్తుల్ని, వాడవచ్చునో వివరిస్తే అలాంటి కొన్ని పదాల పట్టికల్ని కూడా ఆ నివేదికకు అనుబంధంగా ఆ కమిటీ చేర్చింది. చివరకు వ్యావహారిక భాషావాదులు విజయం సాధించారు. గిడుగువారు 'పిడుగు' అయ్యారు. ఈ పరిణామం చూసి గ్రాంథికవాదులు చాలా బాధపడ్డారు. ప్రాచీన కావ్య భాషాభిమానులు, సంప్రదాయ పండితులు అందరూ ఏకమయ్యారు, వ్యావహారిక భాషావాదుల్ని అడ్డుకోవడానికి తమ శక్తి యుక్తుల్ని, బలాన్ని, ధనాన్ని, ధారపోశారు. గ్రాంథిక భాషావాదుల్ని బలపర్చడం కోసం "ఆంధ్ర సాహిత్య పరిషత్తు"ను స్థాపించారు. శిష్ట వ్యావహారిక వాడాల్ని చాలా తీవ్రంగా నిరసించారు. ఈ విషయంలో గ్రాంథికవాదులు చేయరాని పనులు కూడా చేశారు. మంచి చెడ్డలు మరచిపోయారు. నీతి, నియమాలకు తిలోదకాలిచ్చారు.

గ్రాంథిక వాదులు కవుల్ని, పండితుల్ని, రచయితల్ని కలుసుకొని, అందరినీ కలుపుకొని ఊరూర తిరిగి, సభలు సమావేశాలు జరిపి, చివరకు సంతకాలు సేకరించి ఒక మహోద్యమంగా నడిపాడు. ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించారు. పాత నివేదిక పట్ల తీవ్ర అసమ్మతిని తెలియజేశారు. వ్యావహారిక భాషాశైలి విద్యార్థులకు ఏ మాత్రం పనికిరాదనీ, దీనివల్ల విద్యార్థులకు ప్రయోజనం వుండదని వాదించారు. విద్యాశాఖ మీద గ్రాంథిక భాషావాదులు తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు.

ఇది ఇలా జరుగుతుండగా మద్రాసు విశ్వవిద్యాలయంవారు నియమించిన ఉపసంఘం వారు తెలుగులో నాన, సర్వనామ, క్రియాపదాల ప్రాచీన, ఆధునిక రూపాల్ని వర్గీకరించడం కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించారు. దీనికోసం ముగ్గురు సభ్యుల్ని నియమించారు. ఇందులో వేదం వెంకటరాయ శాస్త్రి, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, గురజాడ అప్పారావు గార్లని సభ్యులుగా నియమించారు. ఈ ముగ్గురిలో ఇద్దరు గ్రాంథిక భాషావాదులు ఒకరు వ్యావహారిక భాషానాది. గురజాడ వారు చెప్పింది వారు పెద్దగా.. పట్టించు కోలేదు. గురజాడ అప్పారావు గారు ఒంటరి అయ్యారు. వేదం వెంకటరాయ శాస్త్రి, కొమర్రాజు లక్ష్మణరావుగార్లు ఇద్దరూ, స్వాంతో వ్యవహరించాడు. ఈ పట్టిక తయారీలో వ్యావహారిక రూపాల్ని పెద్దగా పెట్టించుకోలేదు. అంతేగాక వ్యావహారిక గ్రాంథికాల్లో సమాన రూపంలో వున్న ఏ రెండు మూడింటినో తప్ప తక్కిన వాటి నన్నింటిని గ్రాంథిక భాష నుంచి తీసుకొని అవే ఆధునిక రూపాలని గుడ్డిగా వాదించారు. ఈ విధంగా గ్రాంథిక వాదులు ముందు ఆమోదించిన తీర్మానాన్ని తమకు కావలసిన విధంగా అర్థం చెప్పుకొని, వ్యావహారిక భాషావాదాన్ని వీరుకార్చారు. వ్యావహారిక భాషా ప్రయోజనాన్ని భగ్నం చేశారు. చివరకు విద్యాశాఖ వారు చేసేది ఏమి లేక వ్యావహారిక భాష వాడడానికి అనుమతి ఇస్తూ లోగడ

జారీచేసిన జి.ఓ.ను ఉపసంహరించు కుంటూ 1914లో మరో జి.ఓ.ను జారీ చేశారు. గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి, మొదలైన వ్యావహారిక భాషావాదులు దీన్ని తీవ్రంగా ఖండించారు.

గ్రాంధిక భాషావాదుల బలంతో 'కాంపోజిషన్ కమిటీ నిర్ణయాల్ని తిరగదోడడంతో గ్రాంధిక వాదులదే పైచేయి అయింది. చివరకు గ్రాంథిక భాషావాదులు విజయం సాధించారు. అంతేకాక వీరు తాము అనుకున్న పని జరిగిందని ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు కూడా. ఈ సమయంలో వడ్డాది సుబ్బరాయ కవి లాంటి వారు. 'జయంతి రామయ్యోక్తి గెలిచె' అని అన్నారు. పానుగంటి లక్ష్మీనరసింహరావు 'రామమూర్తి ఇంక నీ గంజాం చేశారు. జిల్లాకు 'గో' (వెళ్ళు) అని అంటూ రామమూర్తి గారిని పరిహాసం చేసారు.

ఇలా జరుగుతుండగా కొందరు రాజకీయ నాయకులు విద్యా విషయాల్లో కూడా రాజకీయ నాయకుల ప్రవేశం వుండాలని వాదించారు. ఈ కారణంగా విశ్వవిద్యాలయం నియమించిన ఉపసంఘంలో రాయలసీమకు ప్రాతినిధ్యం కల్పించారు. కోలాచలం శ్రీనివాసరావు, డి. శంకరలింగం పిచ్చి, నాగపూడి కుప్పుసామయ్య, బారిస్టర్ కె. సుబ్బారెడ్డి గార్ల నియమాకం ఈ విధంగా జరిగిందే. వీరందరూ వ్యావహారిక భాషా వ్యతిరేకులు. అంచేత మెజారిటీ మెంబర్లు గ్రాంథిక భాషనే సపోర్టు చేశారు. ఈ సమయంలో గురజాడ అప్పారావు గారు "డిసెంట్ పత్రం" (Minute of Dissent) రాశారు. ఇదేకాలంలో రామమూర్తి గారు "A Memorandum on Modern Telugu Prose" అనే వ్యాసాన్ని, జయంతి రామయ్యగారు "A Defence of Literary Telugu" అనే వ్యాసాన్ని రాశారు.

వ్యావహారిక భాషా గొప్పతనాన్ని గూర్చి గిడుగువారు చెపుతూ....

"స్వభాష స్వగృహం వంటిది'. స్వేచ్ఛగా మనము మన ఇంటిలో

వున్న ప్రతి వస్తువు ఎక్కడ ఏ మూల వున్నదో చీకటి లోనైనా

తెలుసుకోగలిగినట్టే స్వభాషలో మన అభిప్రాయములు మన

ఊహలు స్వేచ్ఛగా తెలియజేయగలము",

అని వెల్లడించారు. వ్యావహారిక భాష అపరిమిత ప్రయోజనం కలది. నవ్య సాహిత్యం లేకుంటే లోక సంగ్రహం జరగదు. లోకం వృద్ధి పొందదు. ఉత్సాహం తో పనిచేయండి విజయం తప్పదని ఉద్యమాన్ని నడిపిన మహామనిషి ఆదర్శమూర్తి గిడుగు రామమూర్తి పంతులుగారు.

విద్యాలయాల్లో వ్యావహారిక భాషను బోధనా భాషగా చేయాలనే గిడుగువారి ప్రధాన లక్ష్యం ఆయన జీవితకాలంలో నెరవేరలేదు. మరో వారం రోజుల్లో చనిపోతారు.అనగా 1940 జనవరి 15వ తేది సాయంత్రం 5 గంటలకు మద్రాసులోని 'ప్రజామిత్ర' కార్యాలయంలో పత్రికా రచయితల్ని సమావేశపరచి గిడుగువారు తమ చివరి సందేశాన్ని తెలియజేశారు. ఈ సభకు తాపీ ధర్మారావు, న్యాపతి నారాయణమూర్తి లాంటి ప్రముఖ పత్రికా సంపాదకులు

హాజరయ్యారు. ఆ సభలో విశ్వవిద్యాలయాల వారి చేత, వ్యావహారిక భాషను అంగీకరింపజేసే బాధ్యతను, గిడుగు వారు పత్రికా ప్రతినిధులకు అప్పచెప్పారు. ఈ సభలో రామమూర్తి గారు సుమారు రెండు గంటలపాటు, తక్కువ స్వరంతో ఉపన్య సించారు. తాను ప్రారంభించిన వ్యావహారిక ఉద్యమం ఫలితాన్ని తన జీవితకాలం లో తాను చూడలేకపోతున్నానని విచారాన్ని వ్యక్తం చేశారు.

' ప్రజామిత్ర' ఆఫీసులో 15-1-1940లో తెలుగు లోకానికి 'తుది విన్నపం! వేశారు గిడుగు వారు.

"యూనివర్సిటీలున్ను ప్రభుత్వ విద్యాశాఖ వారున్ను

మాత్రం ఇంకా అనుగ్రహించలేదు. 25 సంవత్సరములు క్రిందట

ఈ రెండు సంస్థల వారున్ను, వాడుక భాష గ్రహించవలెనని.

చూచినప్పుడు నా వాదం తెలుగువారు గ్రహించలేకపోవడం చేతను,

అలజడి ఎక్కువయింది. అందుచేత ఆ సంస్థలు వారు దానిని

గ్రహించలేదు, ఇప్పుడు తెలుగువారు నా వాదం గ్రహించినారు

కనుక ఆ సంస్థల వారు గ్రహించి ఆమోదించేట్లున్ను, ఆచరణలో

పెళ్ళేటట్లున్ను చేయవలసిన భారం మీది. ఆ పని మీకు అప్పగించి.

నేను విరమిస్తున్నాను సెలవు".

అని చివరి ఉపన్యాసం ఇచ్చారు.

ఈ సభకు హాజరైన సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు వ్యావహారిక భాషావాద లక్ష్యాల్ని నూటికి నూరుపాళ్లు విజయవంతం అయ్యేలా చూస్తామని, అంతేకాక దీని కోసం తమ శక్తియుక్తుల్ని, వినియోగించి కృషి చేస్తామని గిడుగు రామమూర్తి గారికి హామీ ఇస్తూ ఒక శపథం చేశారు. అయినప్పటికీ 30 సంవత్సరాల తర్వాత అంటే 1973 సంవత్సరం నాటికి పూర్తిగా ఆంధ్రప్రదేశ్లో అన్ని రంగాల్లో వ్యావహారిక భాష వాడడం జరిగింది. 1973 నాటికి అన్ని విశ్వవిద్యాలయాలు వ్యావహారిక భాషను విద్యార్థులు వుపయోగించవచ్చునని. తీర్మానించడంతో గిడుగువారు లక్ష్యం సంపూర్ణంగా నెరవేరింది. గిడుగువారు సత్యాన్వేషిగా, నాకయుద్ధాలు చేశారే తప్ప ఆయనకు శత్రువులు ఎవ్వరూ లేరు. ఆయన అందరికీ మంచి మిత్రులు, ఆయన అజాతశత్రువు. సహృదయ సార్వభౌముడు, ఆదర్శమూర్తి,

1955లో మద్రాస్ విశ్వవిద్యాలయంలో 'తెలుగు బోర్డు ఆఫ్ స్టడీస్'వారిక భాషా పదప్రయోగాన్ని అంగీకరించారు. 1965 వరకూ ఆంధ్రప్రదేశ్లోని విశ్వవిద్యాలయాలు వ్యావహారిక భాషవైపు చూడనైనా లేదు. ఇది విచారించదగ్గ విషయం. 1945లోనే విశ్వవిద్యాలయం పాఠ్యగ్రంథాల్లోని శైలి వ్యావహారిక భాషలో వుంచవచ్చునని. భద్రిరాజు కృష్ణమూర్తి గారు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఏకాభిప్రాయం కోసం పింగలి

లక్ష్మీకాంతం గారి అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. రాను రాను వ్యావహారిక భాష అన్ని రంగాల్లోను చోటు చేసుకుంది. పి. హెచ్.డి. చేసే విద్యార్థులు తమ పరిశోధనా ప్రధాన్ని వ్యావహారిక భాషలో రాయడానికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు 1969లో అనుమతించారు. 1973లో ఆంధ్ర విశ్వకళా పరిషత్ వారు వ్యావహారిక భాషను ఆమోదించారు. వ్యావహారిక భాషను ఆమోదించే విషయంలో ఆంధ్రప్రదేశ్లోని విశ్వవిద్యాలయాలను 1955వ సంవత్సరంలో మద్రాస్ విశ్వవిద్యాలయం ఆదర్శంగా నిలిచింది. 1911 లో గిడుగు రామమూర్తిగారు ప్రారంభించిన వ్యావహారిక భాషోద్యమం 1973 నాటికి విజయవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వమూ, రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల కృషి వల్ల మహోద్యమంగా నడిచిన వ్యావహారిక భాషా వివాడానికి 1973 నాటికి తెయపడింది. సూతన పండితులు, సంప్రదాయ వాదులు, గ్రాంథిక భాషావాదులు ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. మార్పును ఎవరు వ్యతిరేకించినా, ఎందరు వ్యతిరేకించినా, కాలప్రవాహాన్ని, భాషా ప్రవాహాన్ని ఎవరూ ఆపలేదు. ఆపడం ఎవరి తరమూ కాదు. గ్రాంథిక భాషావాదులు అజ్ఞానంతో వాదించారు. అది కేవలం "పిడివాదం" మాత్రమే. అంచేతనే వారి వాదం కాలప్రవాహంలో కొట్టుకుపోయింది. వాళ్లు కూడా తమ వాదం తప్పు అని తెలుసుకొని తలవంచు కున్నారు. చివరకు పశ్చాత్తాప పడ్డారు కూడా.

10. సాహిత్య భాషగా వ్యావహారిక భాష :

అనువాద ఆది కవి నన్నయ మొదలుకొని, నేటి వరకు వచ్చిన తెలుగు సాహిత్య పరిణామ వికాసాన్ని జాగ్రత్తగా విశ్లేషిస్తే మనకు ఒక విషయం చాలా సుష్టంగా తెలుస్తుంది. ప్రజలు నిత్యం వ్యవహారాల్లో మాట్లాడుకొనే భాషకు భిన్నంగా దీర్ఘ సమాసాల్లో సంస్కృత పదభూయిష్టంగా తెలుగుభాష, ప్రారంభమైంది. మన కావ్యాల్లో కమైన గ్రాంధికభాష చోటుచేసుకుంది. ఒక్క మాటలో చెప్పాలంటే "గొడ్డు గ్రాంధిక భాష" కావ్యాల్లో వుంది. ఇలాంటి గ్రాంధిక భాష క్రమక్రమంగా సరళ గ్రాంధిక భాషగా మారింది. తర్వాత ప్రజలు నిత్యం మాటలాడుతున్న వ్యావహారిక భాష చోటుచేసుకుంది.

మొదలు వ్యావహారిక భాషను వ్యతిరేకించిన మహామహాపండితులు క్రమక్రమంగా నిజాన్ని నిలకడగా తెలుసుకొని వ్యావహారిక భాషను సమర్థించడం ప్రారంభించారు. అంతేకాకుండా వ్యావహారిక భాషలో రచనలు చేయడం మొదలుపెట్టారు. ఇలా రచనలు చేసినవారిలో మొదట చెప్పుకోదగ్గవారు కందుకూరి వీరేశలింగంగారు. వీరు 1918 నాటికి గరుగువారితో అనేక విషయాలు కూలంకషంగా చర్చించి వారి వాదాన్ని ఆమోదించారు. 1919 ఫిబ్రవరి 28వ తేదీన "వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజానికి అధ్యక్షస్థానం. స్వీకరించారు. ఇదేవిధంగా చెపిళ్ళ వెంకటశాస్త్రి, అక్కి రాజు ఉమాకాన్తం, మొదలైనవారు వ్యావహారిక భాషను సపోర్టు చేయడమే కాక రచనలు కూడా చేసి ఉద్యమానికి ఊపిరి పోశారు. తాపీ ధర్మారావు గారు గిడుగువారి శిష్యుడు. ప్రారంభంలో ధర్మారావు గారు గ్రాంధికవాది. గిడుగు ప్రభావంతో వ్యావహారికవాది అయ్యారు. వ్యావహారిక భాషలో రచనలు చేశారు. "జనవాణి" పత్రికలో వ్యావహారిక భాషను మొట్టమొదట ప్రవేశపెట్టిన ఘనత తాపీ ధర్మారావు గారికి దక్కుతుంది. గుడిపాటి వెంకటాచలం, విశ్వనాథు సత్యనారాయణ, అడివి బాపిరాజు, కృష్ణశాస్త్రి, చింతా దీక్షితులు, మల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్

మొదలైనవారు నవలలు, కథలు వ్యాసాలు, చక్కని వ్యావహారిక భాషలో చేసి ప్రజల మెప్పులను పొందారు.

గురజాడ అప్పారావు గారు మాండలికభాషలో కన్యాశుల్కం" అనే అద్భుతమైన నాటకాన్ని రాశారు. తెలుగు సాహిత్యంలో ఈ నాటకం పెద్ద సంచలనం రేకెత్తించింది. ఈ నాటకంపై విమర్శలు, ప్రతి విమర్శలు వచ్చాయి. ఏది ఏమైనా ప్రజల వాడుక భాషలో నాటకం రాసిన గురజాడ అప్పారావు గారు మొనగాడు. విజయనగరం జిల్లా మాండలికం. ఈ నాటకంలో చోటుచేసుకుంది. "ముత్యాల సరాలు** "నీలగిరి పాటలు" లాంటి ద్వారా అప్పారావు గారు కవిత్వ భాషగా కూడా వ్యావహారిక భాషకు వున్న శక్తిని నిరూపించారు.

నండూరి సుబ్బారావు గారు అచ్చమైన గ్రామీణ వాతావరణంతో, చక్కని గ్రామీణ భాషలో "ఎంకి పాటలు" రాశారు. ఈ పాటలు కూడా సాహిత్య లోకంలో పెద్ద వివాదాన్ని రేకెత్తించాయి. సుబ్బారావుగారు ఉదాత్త ప్రణయ కావ్యాన్ని అందరికీ అర్థమయ్యేవిధంగా బ్రహ్మాండంగా రాశారు. మాధవపెద్ది గోఖలే, పోరంకి దక్షిణామూర్తి, రావిశాస్త్రి, మొదలైనవారు మాండలిక భాషలో నవలలు, కథలు రాసి, వాటికి సాహిత్య భాషా గౌరవాన్ని తెచ్చిపెట్టారు.

వివిధ విశ్వవిద్యాలయాలు వ్యావహారిక భాషను చాలా ఆలస్యంగా ఆమోదించాయి. అదైనా చాలాబాధతో, దీనికి కారణం ఆయా విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికీ చక్కని వ్యావహారిక భాషలో రాయలేని ఆచార్యులు వున్నారు. ఇది విచారించదగ్గ విషయం. గిడుగువారి ప్రభావంతో పత్రికలు, రేడియోలు, సినిమాలు వ్యావహారిక భాషను ఆమోదించాయి. చాలా మంది రచయితలు, కవులు, తమ గ్రంథాల్ని వ్యావహారిక భాషలో రాశారు. ఒక్క మాటలో చెప్పాలంటే విశ్వవిద్యాలయాల్లో బోధనా భాష కావడానికి ముందే, వ్యావహారిక భాష తెలుగులో సాహిత్యభాషగా స్థిరపడింది. ఇది హర్షించదగ్గ విషయం.

11. జాతిని చేసిన గిడుగు వారి 'తెలుగు' :

వియ సూరి సూత్రముల జిక్కి, కశించి విషాదమొందుతూ

ఉన్న తెనుంగు, గౌరబలము, సుఖంబుగ మేడ మీదగూ

వున్నది. సూరకాంతిగమమన్నది, హాయిగ నేడు సంచరి

స్తున్నది. రామమూర్తి విబుధోత్తమ విశ్రమికటన్

\- భోగరాజు నారాయణమూర్తి.

సంపాదకత్వంలో వున్నత శిఖరాలు అధిరోహించిన ప్రముఖ పత్రికా సంపాదకుల్లో గడుగు రామమూర్తి పంతులుగారు అగ్రగణ్యులు, అద్వితీయులు, తన కలాన్ని కత్తిగా ఉపయోగించి ప్రజల్లో నవచైతన్యాన్ని కలిగించి, "తెలుగు" పత్రిక ద్వారా తెలుగు దేశంలో సంచలనం సృష్టించిన సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు గిడుగువారు.

తాను చెప్పదలచుకున్న భావాల్ని, తాను నమ్మిన సిద్ధాంతాల్ని, సూత్రాల్ని, సాహితీ విలువల్ని, తూ.చ. తప్పకుండా సూటిగా, అరమరికలు లేకుండా, నిక్కచ్చిగా, నిర్మొహ మాటంగా, నిర్భయంగా, ప్రచారం చేసిన ఘనత గిడుగు వారికి మాత్రమే దక్కుతుంది. కాకారాయునకు జేజేలు కొట్టడం కానీ, భజనపరులకు దాసోహం కావడం కానీ ఆయనకు అలవాటులేదు. అసలు ఆయనలో రాజమనస్తత్వం భూతద్దం పెట్టి వెతికినా కన్పించదు. పున్నది వున్నట్లు ఢంకా పగలు కొట్టినట్లు చెప్పడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.

రచయితగా, పత్రికా రచయితగా, పత్రికా నిర్వాహకులుగా, ఎనలేని పేరు ప్రఖ్యాతులు పొందారు గడుగువారు. అంతకు మించిన పేరు పత్రికా సంపాదకులుగా గడించారు. తెలుగువారు సగర్వంగా "మావాడు" అని చెప్పుకోదగ్గ ఉత్తమ పత్రికా సంపాదకుల్లో గడుగువారు ఒకరు. ఇలాంటి వాడు ఆంధ్రప్రదేశ్ పుట్టడం తెలుగువారి అచ్చొష్టం.

గంజాం జిల్లాలోని (ఇప్పటి శ్రీకాకుళం జిల్లా) పర్లాకిమిడి నుంచి గిడుగువారి సంపాదకత్వంలో 1919 సెప్టెంబరులో వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజం పక్షాన "తెలుగు" అనే మాసపత్రిక వెలువడింది. ఈ పత్రిక బరంపురంలోని వేగుచుక్క ప్రింటింగ్ వర్క్స్ 32 పులుల 1/8 డమ్మీ లో లంచంగా ముద్రించబడింది. సంవత్సరం చండా నాలుగు రూపాయలు. వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజసభ్యులకు మూడు రూపాయలకే లభ్యమయ్యేది.

1919 సెప్టెంబరులో ప్రారంభమైన "తెలుగు" పత్రిక సంవత్సరంపాటు దిగ్విజయంగా నడిచి 1920 ఆగస్టు నెలతో ఆగిపోయింది. 1919 సెప్టెంబరు, అక్టోబరు, నవంబర్, డిశంబర్ వరకు ప్రతి నెల క్రమం తప్పకుండా ఈ పత్రిక వెలువడింది. పద్ధతి ప్రకారం ప్రతి నెలా ఒక సంచిక రావాలి. అలా నాలుగు నెలలు మాత్రమే వచ్చాయి.

1920 సంవత్సరం నుంచి జనవరి, ఫిబ్రవరి నెలలు రెండూ కలిసి 5, 6 సంచికలు గానూ, మార్చి ఏప్రిల్ 7, 8 సంచికలుగానూ, మే - జూన్ 9, 10 సంచికలుగానూ జులై- ఆగష్టు 11, 12 సంచికలుగానూ ముద్రించడం జరిగింది.

"తెలుగు" పత్రిక ముఖపత్రం పై సరస్వతి బొమ్మ ముద్రించబడింది. దాని రాజశేఖరుని "కావ్యమీమాంస" లోని శ్లోకం వుంది. దాని కింద

* కవులయుక్తి విశేషమే కావ్యమగును !

భాష ఏదైన నదియెకావచ్చు గాక!!

అనే సూక్తిని కూడా ముద్రించేవారు.

తెలుగు పత్రికారంగంలో ఈ పత్రిక పుట్టి ఒక మహత్తర అధ్యాయానికి నాంది పలికింది. పత్రికలు అంటే ఇలా వుండాలి సుమా అని చాటి చెప్పింది ఈ పత్రికే.. ఆంధ్రదేశంలో అత్యున్నతమైన పత్రికను నడిపిన కీర్తి గిడుగువారికి మిగులుతుంది.

అసలు "తెలుగు" పత్రిక ముద్రించడానికి కారణాలు ఏమిటి ? దాని ప్రాముఖ్యం ఏమిటీ ? ఇతర పత్రికల వల్ల నెరవేరనిది ఈ పత్రిక ద్వారా పొందదలచిన ప్రయోజనం ఏమిటి ? అనే విషయాల్ని గూర్చి గిడుగు వారు క్లుప్తంగా మొదటి సంచికలోనే తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం చెప్పుకోదగ్గ విషయం. అవి ఏమంటే వ్యావహారిక భాష - దాని ప్రపత్తి, దాని ఉపయోగాలు, దాని గౌరవం, దాన్ని ఉపేక్షించడం వల్ల దేశానికి కలుగుతున్న నష్టాల్ని విపులంగా వివరించారు.

తమ పత్రిక ధ్యేయాన్ని గూర్చి గిడుగువారు ఇలా చెప్పారు.

* తెలుగువారి విద్య, వారిభాష, వారి సారస్వతము వీటిని గురించే

కాని యితర విషయముల జోలికి మేము పోము. తెలుగువారి

విద్యకు ఆటంకములు కాకుండా ఉంటే రాచకార్యములతో గాని,

మరముతోగాని, జాతితోగాని, మరి దేనితో గాని, మాకు పనిలేదు.

భాషా సారస్వతముల విచారణలోనైనా సత్యమంటే మాకు పట్టుదల

గాని, వాదుల యెడలను, ప్రతివాదుల యెడలను ద్వేషముండదు.

అందరున్ను మిత్రులే. ఇది మా సంకల్పము"".

అని తెలియజేశారు.

"ఇంగ్లీషులో ఇంగ్లీషు, ఫ్రాన్సులో ఫ్రెంచి ఎలా ఉన్నాయో,

అలాగే తెలుగు దేశములో పెద్దలు నోటను వాడే నేటి తెలుగు

భాషకు సాధ్యమయినంత దగ్గరగా తెలుగు వ్రాత తెచ్చి

నోటిమాటా, చేతి వ్రాతా ఒకదానికొకటి పోషకములుగా చేసి,

రెండింటికి సమముగా ప్రవృత్తి కలిగించి, వ్రాత సార్థకముగాను.

సులభముగాను చేసి , తెలుగువారు వ్రాసేదేకాక మాట్లాడేది కూడా

సభ్యభాషే అనే గౌరవము దేశమునకు సంపాదించడమేగా

అది "తెలుగు" పత్రిక ప్రయోజనాన్ని నొక్కి వక్కాణించారు గిడుగువారు.

రామమూర్తిగారు అపరిమితమైన భాషాభిమానంతో ఈ పత్రిక పెట్టారు. పర్లాకిమిడి లాంటి మారుమూల ప్రాంతం నుంచి ఈ పత్రిక నడపడం గడుగు వారి ధైర్యసాహసాల్ని

మనం కొనియాడవచ్చు.

వ్యావహారిక భాషోద్యమానికి ఆసరాగా "తెలుగు" పత్రికను స్థాపించారు. దాని మ్యానిఫెస్టోలో ఎన్నో అంశాలు స్పష్టంగా ప్రకటించారు. అవి ఇవి

1. తెలుగు మాటలు సాధుత్వ, అసాధుత్వాల నిర్ణయం, అసాధువులను కొన్ని అనేక శబ్దాలు, సాధువులుకోవడానికి ప్రమాణాలు.
2. నన్నయ భారతంలోని పదాల పట్టిక,
3. తెలుగు పదాల రూపాంతరాలు,
4. సంస్కృత పదాల రూపాంతరాలు.
5. అంత్యవర్ణాల్ని బట్టి ఆకారాంతాదిగా ఏర్పరిచిన తెలుగు మాటల పట్టిక.
6. గ్రంధాల్లో పాఠాంతరాలు.
7. తెలుగు భాషా చరిత్రకు కావలసిన సామగ్రి
8. వేటి తెలుగుభాషకు లక్షణం ఏర్పరచడానికి కావలసిన సామగ్రి..
9. మనపూర్వులు రాసిన వచన రచనకు ఉదాహరణలు.
10. తెలుగులో చేరిన అన్యదేశ్యాలు.
11. తెలుగు మాటల వ్యుత్పత్తి.
12. తెలుగు నిఘంటువుల్లోని లోపాలు,
13. తెలుగు వ్యాకరణాల్లోని లోపాలు.
14. తెలుగు ఛందస్సు,
15. దేశం, జాతి, వృత్తి మొదలైన వాటి భేదాన్ని బట్టి తెలుగు భాషలో కలిగిన భేదాలు.
16. సర్వజన సామాన్యమైన విషయాలు బోధించే పుస్తకాలు.
17. నేడు తెలుగు గ్రంధాల్లో వాడుతున్న భాష.
18. సారస్వత విమర్శ
19. భాషాతత్త్వం.
20. అన్యదేశ్యాల సారసత్వం
21. విద్యార్థి వృద్ధి,

ఈ పత్రిక సంవత్సరం పాటు నడిచినప్పటికీ భాషా సాహిత్యాలకు ఎనలేని చేసింది. ముఖ్యంగా వ్యావహారిక భాషోద్యమానికి ఈ పత్రిక చేసిన సేవ నిరుపమానమైంది. ఈ పత్రికలో కేవలం భాషా విషయాలు మాత్రమే చోటుచేసుకున్నాయి. సమీషం. విమర్శలు, కవితలు, నవలలు, కథలు, మొదలైనవి ఏవీ ఇందులో లేవు. గిడుగువారు వ్యావహారిక భాషోద్యమాన్ని తీవ్రతరం చేయడం కోసం ఈ పత్రికను బ్రహ్మాండమైన ఒక వేదికగా వుపయోగించుకున్నారు. అంచేతనే ఈ పత్రికలో భాషా విషయాలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి.

గిడుగువారు వేదం వేంకటరాయశాస్త్రి గారిపై రాసిన "ఆంధ్రపండిత భిషక్కుల భాషా భేషజం" అనే వ్యాసం ఈ పత్రికలోనే మొదట ముద్రించబడింది. ఈ వ్యాసం పండితుల విమర్శకుల ప్రశంసల్ని అందుకొంది.

కొక్కొండ వెంకటరత్నం పంతులు గారి " ఆంధ్రప్రసన్న రాఘవము" నాటకంలో వాడిన చన్నులు, గొప్పతన్నులు, గొప్పకొప్పు, పెద్ద పిఱుచులు, బుగ్గలు, చెంపలు, పండ్లు, కాళ్ళు, అది, ఇది, వాడు, వీడు మొదలైన ప్రయోగాల్ని వేదం వెంకటరాయశాస్త్రి గారు, అప్పకవి శాస్త్రాన్ని ఆధారంగా చేసుకొని ఆసాధువులని అధిక్షేపించారు. తప్పు ప్రయోగాలని నిందించారు. చివరకు నిషేధించారు కూడా. గిడుగువారు "ఆంధ్ర పండిత భిషక్కుల భాషాభేషణం" అనే వ్యాసంలో వేదం వారిని నిశితంగా విమర్శించి వెంకటరత్నం పంతులుగారి ప్రయోగాలన్నీ సాధువులే అని సోపపత్తికంగా విపులంగా నిరూపించారు.

ఇచ్చి పుచ్చి, విజృంభణనన్ననువు, అంగములన్నిడు, వాఁడున్నా, సభికులు, వల్ల, గంధము, ఎక్కడ బడదయ్యెడు, అది తెలుఁగు, భావింపు చున్నాడు, ముందు, ఎందుకు అనే ప్రయోగాలు లోకంలో సుప్రసిద్ధమై వుండడమే కాకుండా భాషా స్వభావానుగుణంగా వున్నాయని గిడుగువారు తేటతెల్లం చేశారు. ఈ ప్రయోగాలన్నీ అసాధువులు కావు సాధువులని చాలా తీవ్రంగా ఖండించి అనేక మంది ప్రాచీన కవుల గ్రంథాల్లోని పలు ప్రయోగాల్ని సోపపత్తికంగా వివరించి తన ప్రతిభాపాండిత్యాన్ని ప్రదర్శించి, ప్రముఖపండితుల దగ్గర శభాష్ అనిపించుకున్నారు. గిడుగు పిడుగు" అయ్యాడు.

గిడుగువారి కుమారుడు గిడుగు వెంకట సీతాపతి గారి వ్యాసాలు కూడా "తెలుగు" పత్రికలో ప్రచురించబడ్డాయి. సీతాపతి గారు రాసిన అనే వ్యాసం 1919 అక్టోబర్ సంచికలోనూ, "అఖండుడి" వ్యాసం మే జూన్ సంచికలోనూ ముద్రించబడింది. ఈ వ్యాసంలో "అఖండవడి" అగ్రాహ్యం కాదు / గ్రాహ్యమని నిరూపించారు. వీరు రాసిన "చందో రహస్య దర్పణము" అనే వ్యాసం కూడా ఈ పత్రికలోనే ముద్రించబడింది.

"ఈ పత్రికలో ప్రకటించిన వ్యాసములలోని విషయములు చాలా

శ్రమతో విమర్శించి తెలుసుకొన్నవి గాని సాధారణమయినవి కావు.

వాటి విలువ వివేకం గలవారు విమర్శకులు ఎన్నగలరని

కమ్మెతున్నాను".

అని గిడుగువారు అన్నారు.

వాడుకభాషను వ్యాపించచేయడానికి గిడుగువారు పడరాని పాట్లు పడ్డారు. ఆయన డబ్బు సంపాదించడం కోసం పత్రిక పెట్టలేదు. జాతిని జాగృతి చేయడం కోసం కంకణం కట్టుకున్నారు. అందుకే గిడుగువారు ఇలా అంటారు.

"ఈ పత్రిక ప్రకటించుట వల్ల నాకు ధన లాభము ఏమి

కలుగలేదు. కలుగుతుందని ఆశపడలేదు. నష్టమురాదను.

కొన్నానుగాని, వచ్చినది. ధనవంతుడను కాను గనక దుర్భరముగా

వుంటుంది. అయితే నేను చేయాలనుకొన్న భాషాసేవ దేశమునకు

ఉపకారమయినదని తెలుసుకొని ధనవంతులయిన దేశాభిమానులు

ఎవరయినా తగిన సాయము చేస్తారని ఆశపెట్టుకొని వున్నాను.

వ్యావహారిక భాషకు ఉండవలసిన గౌరవము సంపాదించుట ప్రథను

కస్తవ్యముగా ఎంచి, దాని సాధుర్య సిద్ధాంతము చేయవలసి వచ్చినది.

భాషాతత్త్వము, సారస్వతము మొదలయిన విషయములు

విమర్శముగా విచారించులుకు ప్రయత్నము చేస్తున్నాను??

అని గిడుగువారు తన అభిప్రాయాల్ని తెలియజేశారు.

ఉత్తమ ఆదర్శాలకు, ఉన్నత ప్రమాణాలకు, విశ్వాసాలకు, తిలోదకాలివ్వక, ఎత్తనులకు ఎంతమాత్రం తలవకు, తాను నమ్మిన భావాల్ని, వ్యాప్తి చేయడం కోసం రాజీపడని పరిశోధనాత్మక పత్రికా సంపాదకుడు గిడుగువారు. తెలుగు పత్రికా ప్రపంచంలో గిడుగువారి స్థానం శాశ్వతమైంది. ప్రముఖమైంది. విశిష్టమైంది. విలువైంది కూడా.

గిడుగు వారి సారధ్యం వల్ల, పట్టుదల వల్ల, వ్యావహారిక భాషావాదుల వల్ల,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన పింగళి లక్ష్మీకాంతం గారి కమిటీ విశ్వకళాపరిషత్ నియమించిన ఎమ్.ఆర్. అప్పారావు గారి కమిటీ వల్ల, ఆంధ్ర వల్ల, వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారి విద్యావిషయక మండలివల్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి ప్రాచ్య భాషా పండిత పరిషత్ వల్ల, ఇంకా పలువురు రచయితల వల్ల, సుప్రసిద్ధ పత్రికా సంపాదకుల వల్ల, ప్రసిద్ధ ప్రచురణ సంస్థల వల్ల, తెలుగు పత్రికల వల్ల, ఆకాశవాణి వల్ల, సినిమా రంగం వల్ల, అనేక అభ్యుదయ సంఘాల వల్ల, నేడు అన్ని రంగాల్లోనూ, అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ, చివరకు చిన్న పిల్లల వాచకాల రచనల్లోనూ వ్యావహారికభాష బాగా చోటుచేసుకుంది. ఈ భాషా పరిణామం హర్షించదగ్గది. ఇంతటి విజయానికి మూలస్తంభమైన వ్యావహారిక భాషోద్యమకర్త మహామేధావి గిడుగు రామమూర్తి పంతులుగారు చిరస్మరణీయులు.